# సూర్య ఆదివారం

sunday@suryaa.com 02 జనవరి 2011





# క్రికెట్ రారాజు

# కొత్త సంవత్సరం అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి...

## - నందిని జుమానీ

గత వారం తన వీడియో... 'క్రేజీ కూల్ కట్ బీన్ బజాకే' విడుదలవడంతో నందిని జుమానీ డిమాండ్ హెచ్చుస్థాయిలో పెరిగింది. కొత్త సంవత్సరం వేడుకల్లో ప్రదర్శనలిమ్మని అవకాశాలు వెల్లువెత్తాయి. ఏ అవకాశానికి అంగీకరించాలో దేన్ని వద్దనాలో అన్న మీమంసతో సతమత మవుతోందట. మలైకా అరోరా ఖాన్, ప్రియాంకా చోప్రా, కత్రినా కైఫ్ కు



వచ్చినట్టు కోట్ల రూపాయల పారితోషికం అవకాశాలు రాకపోయినప్పటికీ వచ్చిన అవకాశాల సంఖ్య రీత్యా నందిని వీరిని తలదన్నిందని చెప్పవచ్చు. చివరికి హైదరాబాదు లో ఒక చోట ప్రదర్శన ఇవ్వడనాకి అంగీకరిం చింది. తన హావభావాలు, ఒంపు సొంపులు, నాట్య భంగిమలు ఒలకబోయడానికి ఆమెకు రూ 25.లక్షలు ముట్టనుంది. ఆమెకు ఇప్పటి వరకూ వచ్చిన పారితోషికాల్లో ఇదే అతి భారీ మొత్తం కావడంతో ఆమె ఆనందానికి పట్టపగ్గాలు లేవు.



ఈ వారం తారలు

# అనుష్కా నేను మంచి స్నేహితులం...

## - రణ్వీర్ సింగ్

"బ్యాండ్ బాజా బారాత్" హాస్యచిత్రంలో అనుష్కా శర్మ సరసన నటించిన కొత్త నటుడు రణ్వీర్ సింగ్... అనుష్క తాను మంచి స్నేహి తులం మాత్రమేనని అంటున్నాడు. వారి మధ్య ప్రేమ వ్యవహారాన్ని పుకార్లుగా కొట్టి పారేస్తున్నాడు. "మేం ఇద్దరం చాలా మంచి స్నేహితులం ఎవరు ఏం అనుకున్నా మేం పట్టించుకోం" అని కుండబద్దలు కొడుతున్నాడు. "నేను పనిలో ఎంతగా తలమున కలవుతున్నానంటే ఈ గాలిక బుర్లు గురించి ఆలోచించే తీరికే లేదు. బాగా నటించి మంచి నటుడిగా పేరు తెచ్చువాలన్నదే నేను బాగా నటించాలన్నదే ఏకైక నా లక్ష్యం. నిజానికి నేనొక అమ్మాయితో డేటింగ్ చేస్తుండగా యష్‌రాజ్ నాకు ఫోన్ చేశారు. ఆ



పిలుపు నా జీవితాన్నే మార్చేసింది. ఇంత వరకూ ఎవరితోనూ ప్రేమ బాంధవ్యం కుదరలేదు. ఇప్పుడిప్పుడే నా నటజీవితం మొదలైంది" అంటున్నాడు రణ్వీర్. "మేమి రువురం చిత్రనిర్మాణంలో రెండు భిన్న ధోరణులకు చెందినవాళ్ళం. నేను సుశిక్షుతుడినైన నటుడిని. అనుష్క ఎలాంటి లాంఛనమైన తర్ఫీదు పొందలేదు. నటనకు పూర్వం మోడల్‌గా ఆమె అనుభవం గడించింది. 'బ్యాండ్ బాజా బారాత్' ముందు రెండు సినిమాల్లో నటించింది. రిహార్సల్స్ బాగా చేయాలని భావించేవాడిని నేను. ఈ విషయం అంటే అనుష్కకుకోపం. ఎందుకంటే ఆమె మొదటి టేకే అత్యుత్తమమైంది. మేము కలిసి పనిచేయడానికి అలవాటుపడే ముందు మధ్యేమార్గం అన్వేషించాల్సివచ్చింది. వెనక్కు మళ్ళి చూస్తే అవసరమైనదానికంటే ఎక్కువగానే రిహార్సల్స్ చేసేవాడిని. ఎందుకంటే ఇది నా తొలి చిత్రం. స్వతసిద్ధంగా మసులుకోవడం నేను ఆమె దగ్గర నేర్చుకున్నాను. నటన పట్ల మాకున్న భిన్న దృక్పథాల వల్ల సెట్‌లో ఎప్పుడూ కీచులాడుకునేవాళ్ళం. సినిమాలో పాత్రల మధ్య వున్న విరోధాన్ని అభినయిం చడానికి ఇది ఎంతగానో తోడ్పడింది. బ్యాండ్ బాజా బారాత్ తర్వాత పూర్తిగా భిన్న మైన పాత్రలో నటించవలసిన అవసరంవుం దని



నాకనిపిస్తోంది" అని అంటున్నాడు. ఈ కొత్త నటుడు పడిగాపులుకాసే దశఇప్పటికే దాటాడు. ఇతడు చిత్ర పరిశ్రమలోకి బయటి నుంచి ప్రవేశించినవాడు. అక్షయ్‌కుమార్, జాన్ అబ్రహాం తర్వాత ఇంతవరకూ హీరోగా నటించినవారు లేరు. ఇంతగా సానుకూలమైన స్పందనా రాలేదు. అనుష్కతో ముడిపెడుతూ వచ్చిన జిగుప్సాకరమైన పుకార్లు యష్‌రాజ్‌వారి సినిమాలో ఒకే హీరోగా నటించాన్నన్న రణ్వీర్ ఆనందాన్ని నీరుగార్చాయట. "నా అంతట నేను నటుడినయ్యాన్న మా నాన్న, మాకుటుంబం వారి గర్వం మా తల్లిదండ్రులు చిత్రనిర్మాణానికి పెట్టబడి పెట్టారని పుకార్లు పొక్కడంతో సన్నగిల్లిపోయింది. నా చిన్ని విజయం జావ కారిపోయినట్లయింది. ఇప్పటికే రంగంలో ఒక రణ్వీర్ ఉన్నాడని ఈ రణ్వీర్ తన పేరు మార్చుకోవాలనుకోలేదు. పేరు మార్చుకోనందుకు సంతోషంగా ఉంది. ఇది నా పేరు. ఇదే నా భవితవ్యం. నాకెంతో సంతోషంగా ఉంది" అంటున్నాడు రణ్వీర్.



# ఎడిటర్‌తో... ముఖాముఖి

రాష్ట్ర జనాభాలో బీసీలు ఎంత శాతం ఉంటారు? 35 శాతం అని కొందరు చేస్తున్న ప్రచారం ఎంత వరకూ నిజం?

– వి.కామేశ్వర రావు, గుంటూరు

1931 తర్వాత దేశంలో గాని, మన రాష్ట్రంలో గాని కులాల వారీ జనాభా లెక్కల సేకరణ జరగలేదు. ప్రస్తుతం జరుగుతున్న 2011 జనాభా లెక్కల సేకరణలో దానిని చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం అతి కష్టంమీద అంగీకరించింది. బీసీలు రాష్ట్ర జనాభాలో 35 లేదా 36 శాతం అని జరుగుతున్నది దుష్ప్రచారం మాత్రమే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎక్కడా, ఎప్పుడూ ఇంటింటికీ వెళ్ళి కులాల వారీ జనాభా లెక్కల సేకరణ జరగలేదు. ఎన్ఎస్ఎస్ఓ సర్వే పేరిట, బిపిఎల్ సర్వే పేరిట వెలువడిన ఓబీసీల శాతం లెక్కలన్నీ అంచనాలే. వాస్తవానికి 1931లో దేశ జనాభా లెక్కలలో తేలిన ఓబీసీల శాతాన్ని బట్టి మండల్ కమిషన్ వారి జనబలాన్ని 52 శాతంగా తేల్చింది. ఇప్పుడు దేశంలోను, మన రాష్ట్రంలోను వారి జనాభా శాతం అంతకంటె ఎక్కువ ఉండే అవకాశాలే మెండు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంటే ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఏర్పడేవే. అయితే తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులపై పెట్టిన పోలీసు కేసుల్ని ఎత్తివేయాలంటూ అధికార పక్ష ఎంపీలు దీక్షలకు దిగడం ఆ ప్రాంత ప్రజల సానుభూతి పొందడానికే తప్ప నిజంగా కేసులు ఎత్తివేయించడం కోసం కాదనిపిస్తున్నది. కేసులే ఎత్తి వేయదలచుకుంటే ప్రభుత్వంలో భాగమైన వీరు రోడ్లు ఎక్కవలసిన అవసరం ఉన్నదా?

– సి.కుసుమా రెడ్డి, నెల్లూరు

రాజకీయం సర్వాంతర్యామి. అది ఒక చోట ఉన్నది, మరో చోట లేదు అని విడదీసి చెప్పలేము.

రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న ప్రత్యేక రాష్ట్ర, సమైక్య రాష్ట్ర ఉద్యమాల నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ కమిటీ సమర్పించబోయే నివేదికను గోప్యంగా ఉంచడమే జరిగితే ఇక ఆ కమిటీ ఏర్పాటు వల్ల, దాని నివేదిక వల్ల ప్రయోజనం ఏమిటి? ఈ కమిటీ ఏదో న్యాయం చేస్తుందన్న ఆశతో చూస్తున్న అన్ని రకాల ఉద్యమకారుల, పార్టీల ఆందోళనలు మళ్ళీ మొదటికి రావా?

– దండె కల్పన, మరిపెడ, వరంగల్ జిల్లా

సమాచార హక్కు చట్టం అమలులో ఉన్నది.

ఇటీవలి వరదలు, వర్షాలతో నష్టబోయిన రైతాంగానికి పరిహారం ఇప్పించే విషయంలో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు, కాంగ్రెస్ అసమ్మతి నేత జగన్ చేపట్టిన ఆందోళనలకు ప్రభుత్వం స్పందించిన తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉంది. ప్రభుత్వం స్వయంగా ప్రకటించిన ప్యాకేజీ సైతం ఎక్కడా అందుతున్నట్టు లేదు. పైగా రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వరద బాధితులు, పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు గత్యంతరం ఏమిటి?

– ఒడపల్లి చంద్రశేఖర్, రామన్న పేట, వరంగల్

రాష్ట్రంలో ప్రతి రోజు పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులందరూ చిన్న రైతులు, కౌలు రైతులే. రాజకీయ నేతలకు, పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఈ రైతుల శ్రమకు లాభదాయకమైన ప్రతిఫలం అన్ని సందర్భాలలో గ్యారంటీగా లభించేలా తగిన వ్యవస్థాగత సవరణలు తక్షణం తీసుకురావాలి.

జియావోబోకు శాంతి బహుమతిని ప్రదానం చేయడం ద్వారా నోబెల్ శాంతి సంఘం తమ దేశ అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకుంటోందని చైనా దుర్భాషలాడుతున్నా అగ్రదేశాలు నోరు మెదపకపోవడం విచిత్రంగా ఉంది.

– ఎం. కనకదుర్గ, విశాఖపట్నం

నోబెల్ శాంతి బహుమతి ఆది నుంచి పెట్టుబడిదారీ కమ్యూనిస్టు వ్యవస్థల మధ్య స్వప్రయోజన రాజకీయ పాచికగానే పని చేస్తున్నది. నోబెల్ బహుమతి ప్రదాన వ్యవస్థ అమెరికా, పాశ్చాత్య పెట్టుబడిదారీ ప్రపంచం వైపు పక్షపాతం వహించేదనే సంగతిని మరువరాదు. నాడు సోల్జెనిత్సిన్‌కు నేడు జియావోబోకు నోబెల్ ఇవ్వడంలోని ప్రధాన దృష్టి ఒక్కటే.

ఎడిటర్‌తో... ముఖాముఖి

సూర్య ఆదివారం,
సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22,
రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్'ఫ్' | 5 |
| హ్యూమరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| హెల్త్‌గైడ్................ | 9 |
| సిని'మాయా'లోకం......... | 10 |
| శతమానం భవతి........... | 11 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ........... | 16 |
| సంఖ్యాలజీ...... | 21 |
| వాత్సాయనం...... | 22 |
| తెలుసుకోండి'లా'...... | 24 |
| జిహ్వ... వహ్వా... | 25 |
| ఈ వారం కథ.... | 26 |
| క్రైంస్టోరీ........... | 27 |
| భవిత............... | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


## ప్రతివారం విందు భోజనమే...

వారం వారం విందు భోజనంలాంటి సమాచారాన్ని అందించే 'సూర్య ఆదివారం' అనుబంధానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ వారం కవర్ పేజీలో మానవ సంబంధాలు ఎంత హైటెక్ రూపును సంతరించుకుంటున్నయో బాగా వివరించారు. అదే విధంగా 'సిని'మాయా లోకంలో విశ్వనాథ్ గారి తొలి సినిమా అనుభవం, 'హెల్త్‌గైడ్', 'చరిత్రలో ఈ వారం', అభిమానుల ప్రశ్నలకు ఎంతో ఓపిగ్గా సమాధానాలిచ్చే 'ఎడిటర్‌లో ముఖాముఖి' మాకు చాలా బాగా నచ్చాయి.

– ఎం.లక్ష్మారెడ్డి కుంభంపల్లి,
మల్హర్, కరీంనగర్ జిల్లా

## హాయ్...

==============================

## క్రైంస్టోరీస్ బాగుంటున్నాయి...

ప్రతివారం క్రైంస్టోరీ శీర్షికలో యర్నాగుల సుధాకరరావు గారు రాస్తున్న క్రైంస్టోరీస్ చాలా బాగుంటున్నాయి. ముఖ్యంగా డిసెంబర్ 26 సంచికలో ప్రచురితమైన 'లాడ్జిలో తెగపడిన చేతులు' డిటెక్టివ్ కథలాగా అలరించింది. అలాగే 'వింతలు-విశేషాలు' శీర్షికలో ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలియజేస్తున్నారు. ఈవారం ప్రచురితమైన 'వింతగొలిపే వాస్తవాలు – ఈ రక్తపాతాలు', 'క్లీనింగ్ ఎట్ హై ఎండ్', 'రెండు కాళ్ళ వరాహం' గురించి చదివి ఎంతో ఆశ్చర్యానికి లోనయ్యాం. ఇవేకాకుండా రెగ్యులర్ శీర్షికలు కూడా ఎంతో బాగుంటున్నాయి. ఇలాంటి కొత్త కొత్త విశేషాలు మరికొన్ని ప్రచురిస్తే... బాగుంటుంది.

– వీరలక్ష్మి,
కొత్తగూడెం, ఖమ్మం జిల్లా




## కవర్‌స్టోరీ బాగుంది...

రెండవ పేజీలో 'ఈవారం తారలు' మొదలు కొని, చివరిపేజీ 'తూర్పు-పడమర', అలాగే బ్యాక్‌పేజీ 'భళారే చిత్రం' వరకు సూర్య ఆదివారం అనుబంధంలో వచ్చే ప్రతీ శీర్షిక మా ఇంటి ల్లిపాదికి ఎంతో ఇష్టం. సూర్య ఆదివారం అనుబంధాన్ని నవరసాల మేలు కలయికగా చెప్పవచ్చు. కొత్త సంవత్సరం నేపథ్యంలో వచ్చిన కవర్‌స్టోరీ 'తీపిగురుతుల సంబరం – కొత్త ఆశల సౌరభం' ఎంతో బాగుంది. బిజీ లైఫ్ షెడ్యూళ్ళతో నానాటికీ అంతరించిపోతున్న గ్రీటింగ్ కార్డ్స్, గిఫ్ట్ కల్చర్లు... నేటి ఆధునిక ఇంటర్నెట్ టెక్నాలజీ ముందు వెలవెలబోతున్న తీరును చాలా చక్కగా వర్ణించారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో జరిగే నూతన సంవత్సర వేడుకల గురించి చాలా చక్కగా వివరించారు. అంతేకాకుండా 'కొత్తపోకడలు – 2011' ద్వారా ఈ సంవత్సరంలో ఫ్యాషన్, పార్టీ కల్చర్, ఆటోమొబైల్ రంగంలో కొత్త కార్ల ఆవిష్కరణలు వంటి విషయాలు చాలా ఆకట్టుకున్నాయి.

– నారాయణరావు,
విద్యానగర్, హన్మకొండ

## స్వాగత గీతిక

కొత్త కొత్త ఆశలు
కొత్త కొత్త ఊహలు
కొత్త వసంతం
కొలువులో
కొత్తగా చెలరేగే కోర్కెలు
కొత్త స్నేహాలు
వికసించాలని
కొత్త బంధాలు
విరజిల్లాలని
కొత్త అనుభూతుల
మరపుల్లో
కొత్త లోకాలని
ఆవిష్కరించాలని
కొత్తగా కోరే హృదయంలో
కొత్తగా వచ్చే ఉదయం లో
కొత్త పాటల కోయిల పాడే
కొత్త సంవత్సర స్వాగత
గీతిక... కొత్త భావనల ఈ
మహేంద్రుడు పలికే
కొత్త తపనల ఈ కవితా
వీచిక



– బొడ్డు
మహేందర్
చెన్నూర్,
ఆదిలాబాద్ జిల్లా

## జనవరి వచ్చిందోయ్

నేను చెబుతున్నా, హాయ్ ఫ్రెండ్స్ హ్యాపీ న్యూఇయర్.. ఆంగ్ల సంవత్సరాది ఆరంభం ఇది.. ఆనందాల హోరిది.. అందరూ ఆనందపడే రోజిది.. గగన తారలు ఉలిక్కిపడేలా బాణాసంచాలు.. చందమామ నివ్వెరపోయేలా

### నవకవిత్వం

కాంతి పుంజాలు.. వైట్‌హౌస్ లలో రాజపుత్రు ల ఆహ్లాదాలు ఒక పక్క.. లాంతరు వెల్తురులో వెతల పుత్రుల విచార ధోరణి మరోపక్క.. ఇది సంపన్నుల దేశం కాదు.. సంపద కోసం ఆరాటపడుతున్న దేశం.. మందు బాటిల్స్‌లో నిక్షిప్తమై వున్న ఆనందం.. ఒక్కోసారి ఎగిసి పొంగుతుంటే.. నిద్దురరాని నిర్భాగ్యుల జీవితం.. నిండు కుండలా తొణక్కుండా కూర్చుంది.. క్యాలెండర్ చివరిపేజీ రెపరెపలు తిరగపడ్డ పేజీ..
కరిగే మన ఆయుష్షును గుర్తుచేస్తోంది
పెరిగే బాధ్యతలు మనసుకొచ్చాక...
గుండె ఒక్కక్షణం ఆగినట్టు అనిపించింది.
డిసెంబరు 31.. అర్థరాత్రి పన్నెండు గంటలు
నల్లమందు పేలుడు.. ఉలిక్కి పడ్డ ఊరు
ఇది ఆరాటమా? గగుర్పాటా?
తెల్లవారితే తెల్లవాళ్ళకు విందు
దీపం అక్కడ
ధూపం ఇక్కడ
ఇది సంపన్నుల దేశం కాదు
సంపద కోసం ఆరాట పడుతున్న దేశం

– నరెద్దుల రాజారెడ్డి
సెల్: 9502000094

# ఫన్..ఛ్


ప్రభుత్వానికా, రైతులకా సార్!
రైతు ఆత్మహత్యలపై కౌన్సిలింగ్ సెంటర్లు
CM


ఏమండీ, ఇవాళ క్యారేజీ దీక్షాస్థలం దగ్గర కాక నిమ్స్ దగ్గర పంపమంటారా!
నేతల నిరాహార దీక్షలు


హేపీ న్యూ ఇయర్
2011
2011
నారు

# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

### బస్సులు వణుకుతున్నాయి..!

ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడూ లేనంతగా ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. గత 46 సంవత్సరాలుగా ఇంత తక్కువగా పడిపోవడం మళ్లీ ఇదేనంటూ వాతావరణ శాఖ లెక్కలేసి చెబుతోంది. సాధారణంగా ఇటువంటి పడిపోయిన ఉష్ణోగ్రతలకు మానవమాత్రులేకాకుండా జంతువులు, చెట్లు కూడా విలవిలలాడిపోతుంటాయి. అలాంటిది మన రాష్ట్రంలో కొత్తగా ఇప్పుడు ఆర్టీసీ బస్సులు వణికిపోతున్నాయి. పొద్దున్నే డ్యూటీ ఎక్కడానికి వచ్చిన డ్రైవర్ యాదగిరి ఈ విషయం మొట్టమొదటిసారిగా కనిపెట్టి తన పై అధికారులకు కంప్లైంట్ ఇచ్చాడు. అధికారులంతా అతనికి ఏదో దెయ్యం పట్టిందంటూ హేళన చేశారు. అవసరమైతే ఓ వారం రోజులు డ్యూటీకి సెలవు పెట్టు అంతేగానీ ఇటువంటి అర్థం పర్థం లేని సొల్లు మాటలు చెప్పొద్దంటూ అతనిని నిందించారు. సరిగ్గా అదే వేళకు మరో డ్రైవర్ నరసింహం కూడా వచ్చి సేమ్ కంప్లైంట్ ఇచ్చాడు. ఈసారి ఆశ్చర్యపోవడం ఆర్టీసీ అధికారుల వంతయింది. వెంటనే మెకానిక్‌లను తీసుకుని ఈ వింతను చూసేందుకు తరలి వెళ్లారు. ఒక్కసారిగా డిపోలోని బస్సులన్నీ వణికిపోతున్నట్లుగా ఊగిపోతున్నాయి. డ్రైవర్ లేకుండా, బండి స్టార్ట్ చేయకుండా ఇలా వణికిపోవడం ఏంటబ్బా... బహుశా చలికి ఏమైనా వాతావరణంలో మార్పులు వచ్చి ఈ రకంగా వణుకుతున్నాయేమో అనుకున్నారు కొందరు. మరికొందరైతే ఇదేదో చేతబడి అయివుంటుంది. చంద్రముఖి, నాగవల్లి చిత్రాలలో ఇటువంటి సన్నివేశాలే ఉన్నాయి అంటూ ఎవరికి తోచిన కబుర్లు వాళ్లు చెప్పుకుంటున్నారు. ఇదేదో కలియుగం అంతమయ్యే సూచన కనిపిస్తోందని... లేదు లేదు సునామీ వచ్చే ముందు ఇలానే ఉంటుందంటూ అంతా తలా ఓ మాట చెబుతున్నారు. ఆ నోట... ఈ నోట వ్యాపించి టీవీ చానళ్లలో లైవ్ కార్యక్రమం కూడా చోటుచేసుకుంది.. బస్సులన్నీ అలానే ఊగిపోతున్నాయి. చివరికి ఒకరోజంతా బుర్రలు బద్దలు కొట్టుకుని ఆలోచిస్తే తేలిందేమిటంటే... జనవరిలో ఉధృతమయ్యే తెలంగాణ ఉద్యమానికి లేక సీమాంధ్ర ఉద్యమానికి బలయ్యేది మొట్టమొదటిసారిగా బస్సులే అని... ఆందోళనకారులు రువ్వే రాళ్ల దెబ్బలకు అద్దాలు పగిలిపోయి... పెట్రోలుతో బస్సు బాడీ మొత్తాన్ని తగలబెట్టేసి తమ ఉనికికే ప్రమాదం తీసుకువస్తారని... ఇకపై తాము డ్యూటీలు ఎలా చేయాలని బస్సులన్నీ ప్రశ్నిస్తున్నాయి. 'ఒకప్పుడు ప్రైవేట్ బస్సులు మా ఆర్టీసీ బస్సులు అనుభవించే సుఖాలను చూసి కుళ్లుకునేవి. ఇప్పుడు అన్ని విధాలా మాకన్నా బాగున్నాయి అవి. ఇప్పుడు మా పరిస్థితే మాకు అర్థం కాకుంది' అంటూ బస్సులన్నీ కళ్ల నీళ్లు పెట్టుకుంటుంటే నిట్టూర్పు విడిచారు ప్రజలంతా!

– నందూరి రవిశంకర్

## పేరడీ-గారడీ

### స్వర్ణకమలం చిత్రంలో 'కొత్తగా రెక్కలొచ్చెనా' పాటకి పేరడీ

ప॥ కొత్తగా దురదలొచ్చెనా...
కోతి మార్కు సబ్బుబిళ్లతో...
టీవీలో చూసినా... దాని యాడ్ చూసి
మోసపోయా...
చర్మవ్యాధి వచ్చి సొమ్మసిల్లా...
॥కొత్తగా దురదలొచ్చెనా॥

చ॥ కోతి మార్కు సబ్బుతోటి ఉన్న రంగు
పోయింది...
ఎర్రగున్న సబ్బుబిళ్లతో ఒళ్లు అరిగిపోయింది...
అహహ.. అహహ.. అహహ... అహహ...
ఆహాహాహాహా...
బర్రెలను రుద్దేటి గడ్డిదాని కన్నా నయం...
బండలను కడిగేటి స్పాంజికన్నా ఘోరం...
మాకు డబ్బులే వదిలాయి... జబ్బులే మిగిలాయి
కొనకండి బాబులూ కొత్తకొత్త సబ్బులు
॥కొత్తగా దురదలొచ్చెనా॥

చ॥ పండగొచ్చిపోయింది...
అల్లుడొచ్చి వెళ్లాడు...
కొత్త సబ్బు రుద్దాడు...
బాగుందని మురిశాడు...
అహహ.. అహహ.. అహహ... అహహ...
ఆహాహాహాహా...
ఊరుకెళ్లి గోకడం మొదలుపెట్టాడు చూడు
చర్మమే బయటకొచ్చి రక్తమొచ్చింది నేడు...
మమ్మల్ని తిట్టాడు...అమ్మాయిని కొట్టాడు...
నెత్తినోరు తెగ బాదేసుకున్నాడు...

– నందూరి

### 'పొదుపు'మంత్రం...

"పెళ్ళికాకముందు మా అమ్మాయి బాగా పొదుపు చేస్తుందని మా మామగారంటే... మంచిదే కదా అని సంతోషించాను" అన్నాడు స్నేహితుడు హరితో గిరి. "మరి ఇప్పుడేమైందిరా" అన్నాడు హరి. "గెడ్డాన్ని బ్లేడ్‌తో కాక కత్తిపీటతో గీసు కొమ్మం టుందిరా మా ఆవిడ" అని వాపోయాడు గిరి.



థియేటర్... బొమ్మలు- మధు

### 'తాజా'గా వర్ధిల్లు!

**రమ:** అదేమిటే! మీ ఆయన పది నిమిషాల కొకసారి నీ నెత్తిమీద నీళ్ళు చల్లుతున్నాడు.

**రాణి:** నా నెత్తిమీద కాదు. నేను పెట్టుకున్న పూలమీద. ఆయన పూల కొట్లో పనిచేస్తా డులేవే!!






# రామావతారం

(గతవారం తరువాయి)

అంగదుడు యువరాజయ్యాడు. "కార్తీకమాసంలో రావణ సంహారం గురించి ఆలోచించండి" అని రాముడు సుగ్రీవుడితో చెప్పి లక్ష్మణుడితో కలిసి ప్రసవణ గిరి పైకి వెళ్ళాడు. రాముడి మాటలు శిరసావహించి సీతమ్మ ఎక్కడున్నదో తెలుసుకుని రమ్మని సుగ్రీవుడు వానరులను ఆజ్ఞాపించాడు. వానరులందరూ సముద్రతీరంలో చేరి రావణుడెక్కడున్నాడో తెలీక ఆలోచిస్తున్నారు. ఆ సమయంలో జటాయువు సోదరుడు సంపాతి వచ్చాడు. అతని ద్వారా రావణుడి ఉనికిని వానరులు తెలుసుకున్నారు. లంకకు



చేరుకోవడానికి సన్నద్ధులయ్యారు. ఉత్సాహంతో ఉన్నారు. కానీ భయంకరమైన అలలతో సముద్రాన్ని చూడగానే విఫలమనోరథులై నిలబడిపోయారు. అప్పుడు జ్ఞాన వయోవృద్ధుడైన జాంబవంతుడు హనుమంతుడి వద్దకు వచ్చి "ఆంజనేయా నువ్వు బలవంతుడవు, బుద్ధిమంతుడవు, పరాక్రమశాలివి సముద్రాన్ని దాటడానికి ఎందుకు సంకోచిస్తున్నావు? నీవు సునాయాసంగా సముద్రాన్ని దాటగలవు, ఈ సాగరాన్ని నువ్వు అలవోకగా దాటగలవు" అని జాంబవంతుడు హనుమంతుడితో అన్నాడు. జాంబవంతుడితో ఏకీభవించిన హనుమంతుడు వెంటనే బయలుదేరి మహేంద్రపర్వతానికి చేరుకున్నాడు. తన శరీరాన్ని అమాంతం పెంచాడు. తూర్పుదిక్కు తిరిగి తన తండ్రి వాయుదేవుడికి నమస్కరించాడు. పెద్దల అనుమతితో ఆశీస్సులతో చేసే కార్యక్రమాలు ఎప్పుడూ శుభాన్నే చేకూరుస్తాయి. హనుమంతుడు తన శక్తితో ఎగరడానికి సిద్ధపడ్డాడు. తన పాదాలతో కొండను నొక్కిపెట్టాడు. అలా నొక్కడం వలన గిరి చలించగా కొండపై పూచిన పూలు చెట్టునుండి రాలి కొండను చక్కగా అలంకరించాయి. ఆ దృశ్యం చూడ్డానికి చాలా సుందరంగా ఉంది. అది పూలపర్వతమా అన్నట్లుంది. హనుమంతుడు ఎగరడానికి సిద్ధపడి వానర వీరులతో "రామబాణం ఎలా వాయువేగంతో ముందుకు వెళుతుందో అదే వేగంతో నేనూ లంకను చేరి తిరిగివస్తాను" అని అన్నాడు (ఇదే హనుమంతుడి శరణాగతిలోని సౌందర్య విశేషం). రామబాణానికి ఎదురులేదు. కారణమేమిటి? అది శరీరం వైభవం కాదు. ఇది కేవలం రాముడి వైభవం అని భావించాడు. రామబాణానికి అపజయం లేనట్లు తాను చేపట్టిన ఈ బృహత్కార్యాం కూడా సఫలంకాక తప్పదని తెలుపుతున్నాడు. హనుమంతుడి గమన వేగానికి పెద్దపెద్ద చెట్లు కూలిపోయాయి. పక్షులు జంతువులు నేలరాలాయి. హనుమంతుడు సముద్రం దాటాడు. ఇంతటి గొప్ప కర్మనాచరించి కూడా శ్రమ ప్రయాసలకోర్చి ఎగిరినా హనుమంతుడు రవ్వంతైనా అలసిపోలేదు. శతయోజనాల వెడల్పున్న సాగరాన్ని దాటినా కూడా మహాబలవంతుడైన ఆంజనేయుడు దీర్ఘశ్వాస తీసుకోలేదు అని రామాయణంలో సుందరకాండ ద్వారా తెలుస్తోంది. ఆంజనేయుడు సాగరాన్ని దాటి లంకాపురి చేరుకున్నాడు. హనుమంతుడు రామాయణంలో ఆచార్యుడుగా తెలియవస్తాడు. జీవుడిని దేవునితో కలిపే ప్రయత్నం చేసే ఆచార్యుడే ఆంజనేయుడు. అతను భవసాగరాన్ని అనాయాసంగా దాటాడు. ఆంజనేయుడు లంకను చేరుకున్నాడు. కట్టుదిట్టమైన లంకానగరాన్ని చూసి వానరులు ఈ లంకను జయించగలరా? దేవతలకు సైతం ఇది సులభసాధ్య మైన పనికాదు అని భావించాడు. సాయంత్రం చీకట్లు ముసిరాయి. హనుమంతుడు లంకలోకి ప్రవేశించాడు. రావణుడి సౌధమంతా తిరిగి సీతను వెతికాడు. కానీ సీత జాడతెలియలేదు. అయినా నిరాశచెందలేదు. ఇదే సాధకుడికి ఉండలసిన ఉత్తమ లక్షణం. హనుమంతుడు సీతాదేవిని వెతుకుతున్నాడు. కానీ సీతా దేవి జాడ తెలియలేదు. అయినా హనుమంతుడు నిరాశ చెందలేదు. రెట్టించిన ఉత్సాహంతో సీతను అన్వేషిస్తానని నిర్ణయించుకున్నాడు. లంకలో రావణుడి రహస్య ప్రదేశాలను, ఇంతవరకూ చూడని ప్రదేశాలను కూడా చూశాడు. హనుమంతుడు తనలో తాను చర్చించుకుంటున్నాడు. సత్యాన్వేషణలో నిరాశ పనికిరాదు. సాధన ఫలప్రదం కానప్పుడు ప్రయత్నాన్ని సాధకుడు ఉత్సాహంతో తీవ్రతరం చేయాలి. ఆంజనేయుడు సీతను అన్వేషిస్తూ అశోకవనం చేరుకున్నాడు. అక్కడ రాక్షస స్త్రీల మధ్య కూర్చుని ఉన్న ఒక సాధ్విని చూశాడు. నిరంతరం ఉపవాసం వల్ల ఆమె ఎంతో కృశించిపోయింది. ఆమెను చూడగానే ఈ సాధ్వే సీతమ్మ అయివుంటుందని హనుమంతుడు భావించాడు. ఆమె రామధ్యానంలో మునిగివుంది. ఇదే సమయంలో రావణుడు అక్కడికి వచ్చాడు. అది చూసి ఆంజనేయుడు చెట్ల ఆకుల మధ్య దాక్కున్నాడు. రావణుడు సీతమ్మతో పలికిన కఠోర వాక్యాలను విన్నాడు. ఆ తర్వాత రావణుడు అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ఆ సమయంలో సీతమ్మ తల ఎత్తి భక్తి ప్రపత్తులతో కదలిపోతున్న హనుమంతుణ్ణి చూచింది.



హనుమంతుడి రాకను చూసిన సీత సంతోషించింది. హనుమంతుడి ద్వారా రాముడి క్షేమం సమాచారం తెలుసుకుని సంతోషించింది. హనుమంతుడు శ్రీరామచంద్రు డిచ్చిన ఉంగరాన్ని సీతకిచ్చాడు. ఆ ఉంగరం తీసుకుని రాముడిని దర్శించినట్లే అని భావించి సీతమ్మ పరవశించింది. సీతమ్మ దుఃఖం చూసిన హనుమంతుడు "తల్లీ నీవు ధైర్యంగా ఉండు. శ్రీరామచంద్రుడు గొప్ప వానరసైన్యం వెంట పెట్టుకుని అతి త్వరలో ఇక్కడికి వచ్చి, రావణుడిని వధించి నీకు ఆనందం కలిగిస్తాడు" అని చెప్పాడు.

"హనుమా నేను స్వతంత్రం లేని దాన్ని, రాముడికి సంపూర్ణ శరణాగతురాలిని. రాముడి ఆజ్ఞలేనిదే ప్రాణం విడిచే హక్కు సైతం నాకు లేదు. అందుచేత బతికున్నానే గానీ బతుకులో రుచి కనబడి కాదు" అని సీతమ్మ బాధాపూరిత విషయాన్ని వివరించింది. సీతాదేవి మాటలకు హనుమంతుడు ధుఃఖపడ్డాడు. హనుమంతుడు ఆ సమయంలో సీతాదేవితో "తల్లీ పుత్ర సమానుడిని తన భుజాలపై కూర్చుంటే రాముడి సన్నిధికి చేరుస్తా నని హనుమంతుడన్నాడు. ఆ మాటలకు సీతమ్మ అంగీకరించలేదు. అది రాముడి పని అని చెప్పింది. హనుమంతుడు అక్కడ్నుంచి బయలుదేరుతూ "రామలక్ష్మణులకు ఏమి తెలియజేయమంటావు" అని అడిగాడు.

(ఇంకావుంది)

- సిద్ధాంతి డా॥ వి.జి.శర్మ

సెల్: 9440944132

## నేటి రామాయణం
### యుద్ధకాండ

(గతవారం తరువాయి)

దుష్ట శకునాలు షరా మామూలే. యుద్ధానికి భయలుదేరే సమయంలో కుంభకర్ణుడికి కూడా భూమి కంపించి నక్కలు కూసాయి. ఆయన మీద గద్ద వాలింది. ఇలా అపశకునాలు ఎదురవుతున్నా... అవి



'అపశకునాలు' అని తెలిసినా లెక్క చేయకుండా కుంభకర్ణుడు ప్రయాణం సాగించాడు. కుంభకర్ణుడు దేవేంద్రుణ్ణి కూడా గడగడలాడించినందువల్ల దైవాంశంలో వ్యతిరేకాంశ కలవాడు. కానీ మృత్యువును ఆపగలవారెవరు? పద ముందుకు అంటూ తోసేశాడు. దున్నపోతు స్వామి యముడు. అయితే ఆయన కుంభకర్ణుడిని ముందుకు తోయగా... యముడికి ప్రతిరూపంగా ఉన్న కుంభకర్ణుణ్ణి చూసిన వానరులు పరుగులు తీశారు. అడుగుల ధ్వనికి తట్టుకోలేక భూదేవి వణికిపోతూ ఉంటే, శూలాయుధాన్ని కదిలిస్తూ యముడికే భయం కలిగేలా కనులు తిప్పుతూ నినాదాలు చేస్తూ వస్తున్న

## కుంభకర్ణ-వానర యుద్ధం



కుంభకర్ణుడిని చూడగానే వెనుదిరిగి పరుగులు తీస్తూ తొట్రుబాటు వల్ల పడిపోయిన వారు, తోపులాటలో నలిగి పోయిన వారు వానరుల్లో చాలామంది ఉన్నారు. ఈ దుస్థితిలో ముందుకొచ్చిన అంగదుడు హితబోధ చేస్తూ... "వానరులారా! మీరు ఇక్కడికి వచ్చింది యుద్ధం చేయడానికా? యుద్ధం చేయలేక, శత్రువును జయించలేక పారిపోవడానికా? యుద్ధపద్ధతిలో ముందుకు పోవడమే తప్ప వెనుతిరగడం, మడమ తిప్పడం, వీపు చూపడం ఉండదు" అని కుంభకర్ణుణ్ణి చూచి పరిహసిస్తూ... "మనతో యుద్ధం చేసి గెలవడానికి వచ్చిన ఇతడు

## దైవం



రాక్షసుడు కాదు. భారీ శరీరంతో మనల్ని భయపెట్టడానికి వచ్చిన దిష్టి బొమ్మ ఈ కుంభకర్ణుడు. రాక్షసులు మన మీదికి విభీషికని పంపారు. తరిమి కొట్టి తుదముట్టించాలి. రండి ముందుకు రండి. ధైర్యం కూడా గట్టుకుని రండి" అంటూ... వానరులను ఉత్తేజపరిచే విధంగా అంగదుడు మాట్లాడగానే... భయం భయంగానే ముందుకొచ్చిన వానరులు కుంభకర్ణుడి దేహం మీదికి పెద్ద పెద్ద మానులతోను, బండరాళ్ళతోనూ విరుచుకుపడ్డారు. అంతలోనే భయంతో హడలిపోయి గుంపులు గుంపులుగా పరుగుతీస్తూ సముద్రంలో కొందరు, పై కట్టిన సేతువు మీద పోతూ నెట్టుకోవడం వలన సముద్రంలో మరి కొందరు ఇలా పడి పరుగులు తీశారు వానరులు.

(సశేషం) - క్షేమేంద్ర

## శ్రీమదాంధ్ర మహాభారతం



### ఆదిపర్వం - చతుర్థ్వాశాసము



"నేను మహారాజును. నువ్వు సామాన్య రుషి కన్యవు. నేను నిన్ను ఎప్పుడూ చూడలేదు. ఆడవారు అబద్ధాలు ఆడతారనే మాట సార్థకం చేస్తున్నావు. ఎత్తుగా, బలంగా కనపడుతున్న ఇతడిని నా కొడుకు అని చెపుతున్నావా. ఇలాంటి అబద్ధాలను నేను అంగీకరించను. నీవు నీ ఆశ్రమానికి తిరిగిపో" అన్నాడు దుష్యంతుడు. "మహారాజా నాకు ఈ తిరస్కారాలు కొత్త కాదు. పుట్టిన నాడే తల్లిదండ్రుల చేత విడువబడ్డాను. ఇప్పుడు భర్తచేత విడువబడ్డాను. నేను నోచిన నోములు అంతే అని సరిపెట్టుకుంటాను. ఇంత కన్నా ఏమీ కాదు కదా. ఇంక నాకు ఆ భగవంతుడే దిక్కు" అంటూ కొడుకును తీసుకుని వెనక్కు తిరిగి వెళ్ళబోయింది. అప్పుడు ఆకాశం నుంచి ఒక వాక్కు వినిపించింది. "ఓ దుష్యంత మహారాజా! శకుంతల నిజమే చెప్పింది. ఈ శకుంతల నీ భార్య. ఈ భరతుడు నీకు శకుంతలకు పుట్టిన వాడు. వీరిని స్వీకరించుము" ఇది విని లేచిన దుష్యంతుడు ఇలా అన్నాడు. "సభాసదులారా. ఆ రోజు నేను ఈ శకుంతలను గాంధర్వ విధిన వివాహం చేసుకున్నాను. నాకు ఈమె తప్ప వేరే ఎవరికీ తెలియదు. లోక నిందకు భయపడి ఇప్పటి దాకా ఈమె నాకు తెలియదని అన్నాను. కానీ ఇప్పుడు ఆకాశవాణి అందరికీ నిజం తెలియచేసింది. నేను నా భార్యాపుత్రులను స్వీకరిస్తున్నాను" అని పలికి శకుంతలను, భరతుడిని సాదరంగా స్వీకరించాడు.



భరతుని యువరాజుగా చేశాడు. కొంత కాలం రాజ్య సుఖాలు అనుభవించి కుమారుడైన భరతుడిని రాజ్యం అప్పగించి, భార్యతో తపోవనానికి వెళ్ళిపోయాడు. భరతుడు ఈ సువిశాల సామ్రాజ్యాన్ని, జనరంజనకంగా పాలించాడు. భరత వంశానికి కర్త అయ్యాడు. అటు వంటి భరతుడికి భుమన్యుడు జన్మించాడు. భుమన్యుడి కొడుకు సుహోత్రుడు. సుహోత్రుడి కొడుకు హస్తి. అతని పేరు మీదనే హస్తినాపురం వెలిసింది. అదే కౌరవుల రాజధాని అయింది. హస్తి కొడుకు వికుంఠనుడు. వికుంఠనుడి కొడుకు అజమీఢుడు. అజమీఢుడికి 124 మంది కుమారులు. అందులో సంవరణుడు సూర్యుడి కుమార్తె తపతిని వివాహం చేసుకున్నాడు. వారికి మరొక వంశ కర్త అయిన కురు జన్మించాడు. అతనిపేరు మీదనే కురు వంశం మొదలైంది. భారత యుద్ధం జరిగిన ప్రదేశం కూడా అతని పేరు మీదనే కురుక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. కురుడికి విదూరథుడు పుట్టాడు. విదూరథుడి కొడుకు అనశ్వుడు. అనశ్వుడి కొడుకు పరీక్షిత్. పరీక్షిత్ కొడుకు భీమసేనుడు. భీమసేనుడి కొడుకు ప్రదీపుడు. ప్రదీపుడి కొడుకు ప్రతీపుడు. (ఇంకావుంది)

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిజిఎల్

హెల్త్ గైడ్

# మర్దన చికిత్స (మసాజ్‌థెరపీ)

నొప్పి, అసౌకర్యం, పట్టుకుపోవడం వంటి బాధలను నివారించడం కోసం మెత్తటి కణజాలాన్ని మర్దన చేయడంతో కూడుకున్నదే మసాజ్ థెరపీ లేక మర్దన చికిత్స. ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఒత్తిడిని తగ్గించడానికి ఈ చికిత్స ఎంతోదోహదపడుతుంది. ఈ చికిత్సా విధానాన్ని 'అమెరికన్ మసాజ్ థెరపీ అసోసియేషన్'... చేతులతో మెత్తటి



కణజాలాన్ని మర్దన చేసే ప్రక్రియగా అభివర్ణించింది. ఈ వృత్తిలో ప్రాక్టీషనర్ శారీరకమైన, మెళకువలను, సంబంధిత వైద్య విధానాలను ఉపయోగించి ఆరోగ్యాన్ని చేకూర్చే ప్రక్రియగా కూడా మర్దన చికిత్సను నిర్వచించారు. శరీరం మీద థెరపిస్టు చేతులు కదిలిస్తూ వివిధ శరీరపరమైన ప్రభావాలను కలిగించడం మర్దనలో వున్నాయి. కండరాలను, లిగమెంట్లను, టెండన్లను, ఫేషియాను వివిధ కదలికలు భౌతికంగా సాగదీయ గలవు. కణజాలంలో రక్తప్రసారం మెరుగవుతుంది. కండారాల నొప్పులు తగ్గి నాడీమండల వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. నిద్రను ప్రసాదిస్తుంది. చికిత్సాపరమైన మర్దన రక్తప్రసారం, కండరాలు, ఎముకులు, నాడీమండల వ్యవస్థల పనితీరును మెరుగుపరుస్తుంది. గాయాల నుంచి, జబ్బునుంచి దేహం కోలుకునే క్రమాన్ని వేగవంతం చేస్తుంది. వివిధ రకాల స్ట్రోకులు, తైలాలపై మసాజ్ థెరపీ ఆధారపడివుంది. ఇవి ఒత్తిడి పేరుకుపోయిన భాగాలపై పనిచేసి మనసుకు శరీరానికి విశ్రాంతిని ప్రసాదిస్తాయి. వెన్ను మర్దన, మెడ భుజాల మర్దన, ఛాతీ మర్దన, పొట్ట మర్దన, ముఖం, తల మర్దన, చేతుల మర్దన, కాళ్లు, పాదాల మర్దన పిల్లలకు... పసికందులకు మర్దన గర్భిణీల మర్దన... ఇలా మసాజ్ థెరపీలో ఎన్నో విభాగాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా థెరపిస్టులకు తెలిసిన 200 పైగా మెళకువలను ఉపయోగించి మర్దన చేయవచ్చు. ఇక్కడ మనం కొన్ని రకాల మర్దనల గురించి తెలుసుకుందాం...

★ క్రీడల మసాజ్
★ స్వీడిష్ మసాజ్
★ థాయ్ మసాజ్
★ ఇన్ఫెంట్ మసాజ్
★ రిలాక్సేషన్ మసాజ్
★ జీరో బ్యాలెన్సింగ్

ఇవే కాకుండా... ఆక్యుప్రెషర్, షియాటుస, లోమి లోమి, జిన్ షిన్ జిట్సు, అమ్మ థెరపీ, చినే ట్సాంగ్ వగైరా ప్రాచ్య పద్ధతులు మసాజ్‌లో చికిత్సా విధానాలుగా ఉన్నాయి. అనేక అనుబంధ థెరపీల్లో అనేక మర్దన మెళకువలు కూడా చేర్చారు. అరోమా థెరపీ, రెఫ్లెక్సాలజీ, రికీ, హెల్లెవర్క్, ఆస్టియోపతీ వీటిలో ముఖ్యమైనవి.

**మర్దన చికిత్స వల్ల ఎన్నో లాభాలు...**

వీటిలో ప్రతి మర్దన చికిత్సకు ఎన్నెన్నో లాభాలున్నాయి. చెప్పాలంటే... సమగ్ర ఆరోగ్యం ఫలితం... మర్దన చికిత్స. ఇది బాడీవర్క్ రక్త ప్రసారాన్ని పెంచుతాయి. కనుక దేహం అధికంగా ప్రాణవాయువును, పోషకాలను కణాల్లోకి, ప్రధానాంగాల్లోకి పంప్ చేస్తుంది. థెరపిస్టు చేసే మాసాజ్ వల్ల లింఫ్ వ్యవస్థకు ఉత్తేజం లభిస్తుంది. శరీరం సహజ సిద్ధమైన రక్షణ వ్యవస్థ. బలోపేతమై మన ఆరోగ్యంపై దాడిచేసే టాక్సి ఇన్వేడర్సును సమర్థంగా ఎదుర్కోగలుగుతాం. ఉదాహరణకు, రొమ్ము క్యాన్సర్ రోగులకు చేసే మసాజ్ వల్ల కాన్సర్‌ను నిరోధించే కణాలు పెరుగుతాయి. శరీరంలోని సహజసిద్ధమైన నొప్పి నివారణ పదార్థం ఎండోర్ఫిన్స్‌ను విడుదల చేయడానికి దోహదపడుతుంది. ఉదాహరణకు మసాజ్ టెక్నిక్ అయిన ఆక్యుపంక్చర్ థెరపీ నొప్పి తగ్గించే ఎండోర్ఫిన్స్ ఉత్పత్తి చేసేట్టు శరీరాన్ని ఉత్తేజపరచగలదు. ఆక్యు పంక్చర్ చికిత్స నొప్పితగ్గించే ఓపియడ్స్ అనే పదార్థాలను కూడా విడుదల చేస్తుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దీర్ఘకాలిక వ్యాధులు, గాయాలు, ఆపరేషన్ నుంచి కోలుకోవడం, నొప్పి తగ్గించడం వంటి చికిత్సలో ఆక్యుపంక్చర్‌ను చేర్చినట్లు తెలుస్తోంది. మైగ్రేయిన్ తలనొప్పిని తగ్గించి మందులు అంతగా అవసరం లేకుండా సహాయపడుతుంది. తల్లులు కాబోయేవారికి నొప్పులు తగ్గిస్తుంది. మందుల అవసరాన్ని తగ్గిస్తుంది. డిప్రెషన్, ఆందోళనను ఆసుపత్రిలో ఉండవలసిన కాలాన్ని తగ్గిస్తుంది. బిగుసుకుపోయిన ఉద్రిక్త కండరాలకు విశ్రాంతినిస్తుంది. దిగువ వీపు నొప్పి, మెడ నొప్పిని చికిత్సగా మసాజ్ థెరపిస్టు తరచూ మసాజ్ చేస్తాడు. మొత్తం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. కోర్టిసాల్ వంటి స్ట్రెస్ హార్మోన్ల స్థాయి తగ్గించి శరీరం ఒత్తిడిని ఎదురుకోవడానికి సహాయపడుతుంది. ఆర్థరైటిస్, టెండినైటిస్ వంటి వాపు పరిస్థితులకు చికిత్సగా కూడా మర్దన చికిత్సను ఉపయోగించవచ్చు. కండరాల ఉద్రిక్తత, బిగుసుకు పోవడానికి వైద్యంగా తోడ్పడుతుంది. దెబ్బతిన్న కండరాలకు బెణుకుపట్టిన లిగమెంట్లు సత్వరం మానడానికి తోడ్పడుతుంది. కండరాలు బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కీళ్లకు వెసులుబాటును, కదలికలను ప్రసాదిస్తుంది. క్రీడల్లో సామర్థ్యాన్ని పెంచుతుంది, క్రీడల్లో, పనిలో అయ్యే గాయాలను మాన్పుతుంది. రక్తపోటు (బిపి) తగ్గిస్తుంది. ఉద్రిక్తతకు సంబంధించిన తల నొప్పులనుంచి, కంటి



అలసట నుంచి ఉపశమనం కలిగిస్తుంది. భంగిమల్ని మెరుగుపరుస్తుంది. శరీరం రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కండరాలు- ఎముకల వ్యాధులను నయం చేస్తుంది. ఆపరేషన్, గాయాలయిన తర్వాత కోలుకోవడానికి తోడ్పడుతుంది.

(మిగతా 28 పేజీలో)

# సిని 'మాయా' లోకం

ఓ పల్లెటూరు... అక్కడో తాటాకు కొంప, అందులో ఓ పాలిగాడు... పక్కనే ఉన్న పెంకుటింట్లో ఓ గారాల చిట్టిచెల్లి..అరుగు బైట నిలిచి ఉన్న ఓ రిక్షావోడు... ఇంకో ఆటోవాడు..వీళ్లందరినీ తన తెలివితేటలు, కుయుక్తులతో మోసంచేసి బతికే ఇంకో మెకము..! ఓ మనెమ్మ, ఓ ముసలమ్మ, ఇంకో వెంకటలక్ష్మి..వీళ్లందరిపై ఓ పెద్దోడి దందా... దాన్ని వ్యతిరేకించే విప్లవభావాల కుర్రాడు... రాజకీయగద్దల దౌర్జన్యం, దాష్టీకం... ఇవన్నీ కలగలిసిన ఏకైక తెలుగు సినిమా ఊహించుకోండి! ఇలాంటివి తీసేవారెవరో చెప్పండి. అతడే దర్శకనటుడు, నిర్మాత ఆర్.నారాయణ మూర్తి. ఇవేమీ లేకుండా సినిమాలో కేవలం కమర్షియాలిటీ రాజ్యమేలుతున్న ప్రస్తుత సమయంలో అతగాడి గురించి ఓ మారు గుర్తు చేసుకుంటే తప్పేం లేదు... ఆర్.నారాయణమూర్తి నటజీవిత విశేషాలు ఆయన మాటల్లోనే...

మాది తూర్పుగోదావరి జిల్లా, మల్లంపేట గ్రామం. అమ్మ రెడ్డి చిట్టెమ్మ, నాన్న రెడ్డి చిన్నయ్యనాయుడు. మాది అతి సాధారణ రైతు కుటుంబం. మా అమ్మానాన్నలు నాకిచ్చిన పెద్ద వరం నన్ను బి.ఎ చదివించడం. మా ఊరునుంచి బి.ఎ చదివింది నేను ఒక్కడినే ఆరోజుల్లో.

# వెండితెరపై విప్లవ ధ్వజం...

# ఆర్.నారాయణమూర్తి



బి.ఎ ఓ ఎత్తయితే, సినిమా ఇంకో ఎత్తు! నాకు చిన్నప్పట్నుంచి సినిమాలంటే మహాపిచ్చి. అలానే విద్యార్థి దశలోనే వామపక్ష సిద్ధాంతాలవైపు ఆకర్షితుడిన య్యాను. ఇప్ప టికీ నా భావాల్లో ఏ మాత్రం మార్పు లేకుండా నమ్మిన సిద్ధాంతాలకి కట్టుబడి జీవిస్తున్నాను. నా కాలేజీ చదువు పెద్దాపురం ఎం.ఆర్.కాలేజీలో సాగింది. హైస్కూల్ నుంచీ క్లాస్ లీడర్‌గా, కల్చరల్ కమిటీ సెక్రటరీగా.. ఏదో ఒక పదవిలో ఉంటూ తోటి విద్యార్థు లని ముందుకు నడిపించడంలో ముఖ్యపాత్ర పోషిస్తూ ఉండేవాడిని. సినిమా పిచ్చితో 1972లోనే ఇంటర్మీడియట్ పరీక్షలవ్వగానే ఎలాగైనా పరీక్షలో తప్పేది ఖాయం అనుకుని మద్రాసు వెళ్లిపోయాను. అప్పుడు18ఏళ్ల వయసు. మహానగరంలో ఎవరూ తెలియదు. మనసులో ఉందల్లా సినిమాల్లో వేషాలు వెయ్యాలని అంతే! పక్కా సినిమా కష్టాలు మొదలయ్యాయి. తిండి లేదు. వసతి లేదు. ఐనా ఏదో ఆశ. అక్కడక్కడ తింటూ, లేని రోజు పస్తుంటూ..రోడ్డు పక్కనే ఏ చెట్టుకిం దనో పడుకుంటూ... రోజులు గడుస్తుండాగా, ఒకరోజు హఠాత్తుగా పేపర్‌లో పరీక్షా ఫలితాలు చూసి ఇంటర్మీడియట్ పాసయ్యానని తెలుసుకున్నాను. సరే ఇక్కడా ఏమీ అవకాశాలు రావడం లేదు కదా.. పాసయ్యాను కాబట్టి వెనక్కి వెళ్లి బి.ఎ చదువుదామని నిర్ణయించుకుని తిరిగి పెద్దాపురం వెళ్లిపోయాను. సినిమా పోస్టర్లలో ఎన్.టి.రామా రావు బి.ఎ అని చూసినప్పుడల్లా ఎలాగైనా బి.ఎ డిగ్రీ చదివి ఆ తర్వాత సినిమాల్లోకి వెళ్లాలని అనుకునేవాడిని. ఆ విధంగా పెద్దాపురం కాలేజీలోనే బి.ఎ చదవడం మొదలుపెట్టాను. కళాశాల సాంస్కృతిక కార్యకలాపాల్లో మహా చురుకుగా పాల్గొనేవాడిని. కాలేజీలో ఏ కార్యక్రమం జరిగినా మా బృందం కార్యక్రమం ఒకటి ఉండాల్సిందే. మరోపక్క కమ్యూనిస్టు పుస్తకాలు కూడా బాగా చదువుతుండే వాడిని. సినిమా పిచ్చి మాత్రం ఒక పక్క లోపల తొలుస్తూనే ఉండేది. బి.ఎ పూర్తికావడమే తరువాయి..మద్రాసు ప్రయాణం కట్టాను.

ఎప్పుడో మూడునాలుగేళ్ల క్రిందట వచ్చిన అనుభవమే.. ఐతే ఈసారి బి.ఎ డిగ్రీ ఉంది కాబట్టి నాకు వేషాలు చాలా ఈజీగా దొరుకుతాయి. ఏముందీ ఎవరుపడితే వాళ్లు పిలిచి నాకు హీరో వేషం ఇస్తారు అనుకుంటూ మద్రాసులో అడుగుపెట్టాను. పరిస్థితిలో ఏమీ మార్పు లేదు. ఎవ్వరూ నన్ను పలకరించిన పాపాన పోలేదు. ఎందుకు పలకరించాలీ.. నేనేమంత గొప్ప పర్సనాలిటీనా..? ఐనా వయసు, సినిమా మత్తు అలాంటివి. పంపు నీళ్లే కడుపు నింపేవి. పాండీ బజార్ చెట్టే రాత్రిపూట ఆశ్రయమిచ్చేవి. అలా కష్టాలు పడుతూనే రోజూ స్టూడియోల చుట్టూ తిరిగితే ఒకటి అరా జూనియర్ ఆర్టిస్టుగా అవకాశాలు దొరికాయి. పొలాల్లో పనిచేసే వాళ్లలో ఒకడిగా, కాలేజీ స్టూడెంట్స్‌లో ఒకడి గా, ఊరేగింపులో వెనకాలా.. ఇలా అన్నీ గుంపులో గోవిందం వేషాలే..అవి కూడా షూటింగురోజు మాత్రమే తిండి పెట్టగలిగేవి. ఆ రోజుల్లోనే దాసరి నారాయణరావుగారి పరిచయం నా బ్రతుకుని ఒక మలుపు తిప్పింది. ఆ మహానుభావుడు నాలోని కళాతృష్ణని ఎలా కనిపెట్టగలిగారో కానీ పరిచయం కాగానే రమేష్‌బాబు హీరోగా ఆయన తీస్తున్న 'నీడ' చిత్రంలో నాకు ప్రాధాన్యం వున్న వేషం ఇచ్చారు. రామినేని సాంబశివరావు, డాక్టర్ రామకోటేశ్వరరావు గార్లు నిర్మాతలు. నన్ను చాలా ఆత్మీయంగా చూసుకునే వారు. ఆ సిని మాలో పాత్ర నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది. తరువాత రామానాయుడుగారు, జయకృష్ణ గారు.. లాంటి వారు ఆదరించి వారి సినిమా ల్లో చిన్నచిన్న పాత్రలిచ్చి ప్రోత్సహిచారు. అదే రోజుల్లో మళ్లీ దాసరి గారే తను తీసిన 'సంగీత' సినిమాలో హీరోకి సరితూగే వేషాన్నిచ్చారు. ఆ సినిమా బాగానే ఆడింది. కానీ ఎందుకో నాకు గుర్తింపు వున్న



## 'అ'సామాన్యుడు...

అనగనగా టాలీవుడ్. అక్కడ ఓ సామన్యుడు. అందరూ గుర్తించేలా ఉంటాడు. అందరిలో ఒకడిగా..చాలా సాదాసీదాగానే కనిపిస్తాడు. కార్పొరేట్ జనం కోసం కార్పొరెట్ నవ్వులు చిందించడు. వారి కోసం తను బతకడు. తన పంథాను బతికించుకోవడం కోసం బతుకుతాడు. సమాజం..అనేసరికి ఎందరి పెద్దలున్నా ఉద్వేగాన్ని ఆపుకోడు. చెప్పేది సూటిగా చెప్పేస్తాడు. మాటల కుంభవృష్టిని తనదైన కోణంలో కురిపిస్తాడు. దర్శకుడిగా, నటుడిగా, నిర్మాతగా ప్రజాఉద్యమంలో ఓ హంసతుల్యుడుగా..అతడు సుప్రసిద్ధుడు.

– ఆర్.నారాయణమూర్తి వీరాభిమాని.. వెంకయ్య

వేషాలు రాలేదు. సినిమా ల్లో వేషాలు వేసినన్ని రోజులూ ఫర్వాలేదు కా నీ లేని రోజుల్లో వస్తు లు మామూలే అయ్యా యి. మళ్లీ చిన్న, చిన్న వేషాలు వేయబుద్ధి కాలేదు. అలాగని పెద్ద వేషాలు రావడం లేదు. ఇంటికి తిరిగి వెళ్దామా అంటే మొహం చెల్ల లేదు. పూట గడవడమూ కష్టంగా ఉంది. ఏమి చెయ్యాలా అని ఆలోచించాను.

ఎలాగైనా హీరోగా నిలబడాలంటే..నేనే డైరెక్ట ర్నైతే బావుంటుందని ఆలోచన వచ్చింది. జేబులో చిల్లిగవ్వలేదు. డైరెక్షన్ డిపార్ట్‌మెంట లో కూడా ఎక్కడా పనిచేయ లేదు. ఏం చె య్యాలీ..ఎలా సాధించాలీ..? నిర్మాతగా ఎవరు ముందుకొస్తారు. సరే నేనే నిర్మాతని అవుదామని 1984లో స్నేహచిత్ర బేనర్‌ని ప్రారంభించి మిత్రుల సాయంతో పరిశ్రమలో కొంతమంది పెద్దల సహకారంతో కొంత పెట్టుబడిని సమకూర్చుకుని నేనే నిర్మాత, దర్శకుడు, హీరోగా మొదటి సినిమా మొద లెట్టాను. అప్పట్లో నా సాహసానికి చాలా మంది నివ్వెరపోయారు. నేను సినిమా పూర్తి చేస్తానన్న నమ్మకం ఎవరికీ లేదు. గురువు దాసరి నారాయణరావు గారి పనితనాన్ని గమ నించిన జ్ఞానం, ఆదుర్తి సుబ్బారావు, కె.వి.రెడ్డి గార్ల సినిమాలు విపరీ తంగా చూసిన అను భవంతో దర్శకత్వానికి పూనుకున్నాను. కథాంశం విషయానికొస్తే.. ముందే చెప్పినట్టు ప్రజా ఉద్యమాలన్నా, వామపక్ష సిద్ధాంతాలన్నా ఆస క్తి, అనుభవం ఉన్నవాడిని కాబట్టి ప్రజలకి దగ్గరగా ఉండే కథనే సినిమాగా తీయాలని నిర్ణయించుకుని, నక్సల్బరీ ఉద్యమం నేపథ్యం లో 'అర్ధరాత్రి స్వతంత్రం' మొదలుపెట్టాను. ప్రారంభం అయితే జరిగింది కానీ, ఒక్కో దశని దాటు కుంటూ సినిమా పూర్తిచేయ డానికి ఒక సంవత్సరంన్నర పాటు పట్టింది. సెన్సార్ కత్తెర నుంచి బయటపడడానికి 6 నెలలు పట్టింది. ఇందు కో సం ఎంతోమంది నాకు సహాయం చేశారు. సినిమా 1986 నవంబర్‌లో విడుదలైంది. ఈ సినిమాకి ప్రజ లు బ్రహ్మరథం పట్టారు. పరిశ్రమలో పెద్దలు



కూడా నన్ను అభినందించారు. ఐతే రిలీజ్ అయిన కొత్తల్లో కొన్ని రోజులు సినిమా కథ నక్సలైట్ ఉద్యమాన్ని బలపరిచేలా ఉందని చా లా విమర్శలు వచ్చాయి. విమర్శలను తట్టుకొ ని సినిమా దాదాపు సంవత్సరం పాటు ఆడిం ది. కొంతమంది ఆంధ్రా సత్యజిత్ రే అని పిలి చేవాళ్లు. అదీ నా మొదటి సినిమా అనుభవం. నా మీద నమ్మకంతో నాకు ఆర్థిక సహకారం అందించిన మిత్రులూ, పరిశ్రమ లోని పెద్దల ని మాత్రం ఎప్పటికీ మర్చిపోలేను. గత 20 సంవత్సరాలుగా మధ్య మధ్యలో కొన్ని సిని మాలు దెబ్బతిన్నా, ఏమాత్రం నా ఆశయాలని వదులుకోకుండా, అవే భావాలతో సినిమాలు నిర్మిస్తూ... వస్తున్నాను. ప్రేక్షకులు ఆదరించి నంత కాలం నా సినీప్రస్థానం కొనసాగుతూనే ఉంటుంది.

(...కౌముది సౌజన్యంతో)

## అతడో సైన్యం...

★ అతడి మాటలు తూటాలు! బీదవాడి ఆకలినుంచి పుట్టే ఉద్వేగ బాణాలు...
★ అతడి సినిమాలు సిసలైన ప్రజా సమస్యలు..పేరుకుపోయిన పేదల బతుకు సిత్రాలు..
★ అతడి ఉద్వేగం..పట్టెడు మెతుకుల కోసం అలమటించే చిరుజీవరాసుల నుంచి పుట్టేది..
★ అతడి పోరాటం..ఎన్నటికీ సంకెళ్లు తెంచుకోని బానిస బతుకుల విముక్తి కోసం..
★ అతడి జీవన శైలి..ఎందరికో ఆదర్శమార్గం..డాబు దర్పం లేని నిరాడంబర వ్యక్తిత్వం..
★ అతడి పేరే ఆర్.నారాయణ మూర్తి..తెలుగువాడు సగర్వంగా చెప్పుకునే దర్శకనిర్మాత, నటుడు, సిసలైన ప్రజా హీరో.
★ కమర్షియల్ సినిమానా..తూనా బొడ్డూ అని విసిరికొట్టే ఏకైక విలక్షణ వ్యక్తిత్వం..
★ సామాజిక ప్రయోజనం కోసమే సినిమా అని నమ్మిన ప్రత్యేక సిద్ధాంత కర్త..ఆధునిక టాలీవుడ్ సత్యజిత్‌రాయ్!
★ అతడి పయనంలో వైఫల్యం..మారిన ప్రేక్షకుడి దృక్పథానికి ప్రతిరూపం మాత్రమే..అతడు ఆశించిన ప్రయోజనానికే ఓటమన్నదే లేదు
★ అతడి కాలిగోటికి వందమంది కమర్షియల్ నిర్మాతల ఆలోచనలు సమానం..
★ ప్రజల..మనిషి గురించి ఎంత చెప్పినా తక్కువే!

**– ఆర్.నారాయణమూర్తి వీరాభిమాని అంబు**

## సినీజ్ఞానీ...

ప్రపంచ చరిత్రను మానవ కోణంలో చెప్పగలడు. కమ్యూనిజం మనదేశానికి ఎందుకు అవసరమో ప్రాక్టికల్‌గా చూపించగలడు. ఎన్టీఆర్, ఏఎన్నార్ నుంచి సత్యజిత్‌రాయ్, శ్యామ్‌బెనగల్ వరకూ..అందరినీ అవలోకించగలిగే సినీ జ్ఞాని ఆర్.నారాయణమూర్తి.

**– ఓ కుర్ర సినీజర్నలిస్ట్ సత్యం**

# శతమానం భవతి



మా బాబు **పొన్నం శివచరణ్ గౌడ్** ఇటీవల (డిసెంబర్ 12న) తన 2వ పుట్టిన రోజును అంగరంగ వైభవంగా జరుపుకున్నాడు. మా బాబు ఇలాంటి పుట్టిన రోజుల మరెన్నో జరుపు కుంటూ... ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో, విజ్ఞాన ప్రపంచంలో ఉన్నత శిఖరా లను అధిరోహించాలని దీవిస్తూ...

**తల్లిదండ్రులు:** పొన్నం రాజయ్య గౌడ్, నీలమ్మ
**అన్న-అక్క:** సత్యం, సౌదామిని
**నాయనమ్మ-అమ్మమ్మ:** వెంకటమ్మ, లచ్చమ్మ



ఇటీవలే (డిసెంబర్ 31న) 9వ పుట్టిన రోజును జరుపుకున్న మా ఏకైక పుత్రుడు చి॥ **మనీష్ కులకర్ణి** కి జన్మదినం శుభా కాంక్షలు తెలియ జేస్తూ... మా బాబు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదిస్తూ...

**అమ్మానాన్నలు:** మంజుల, కృష్ణకుమార్ కులకర్ణి **అక్కలు:** భావన, రచన **తమ్ముడు:** భవాని వరప్రసాద్ **తాతయ్య:** బలవంతరావ్
**చిన్నాన్న-చిన్నమ్మలు:** విజయలక్ష్మి – ఉదయ్‌కుమార్ కల్పన – మోహన్

# చరిత్రలో ఈ వారం

**లూయీ బ్రెయిలీ జయంతి (జనవరి 04):** తల్లిదండ్రులు పనికి ఉపయోగించే సాధనం గుచ్చుకోవడం వల్ల ఒక కన్ను, ఆ తరువాత మరో కన్ను పోవడం వల్ల మూడేళ్ళలోపే పూర్తిగా అంధుడైనాడు. హవే అనే వ్యక్తి 1784లో అంధులకు ప్రత్యేక పాఠశాలను స్థాపించాడు. కాగితం పై ఉబ్బెత్తు అక్షరాలను రూపొందించాడు. దీనిని 'లైన్‌టైప్' అనేవారు. బ్రెయిలీ 1819లో ఈ పాఠశాలలో చేరాడు. 15 ఏళ్ళ వయసులో తాను చదివిన పాఠశాల లోనే ఉపాధ్యాయుడిగా చేరాడు. చార్లెస్ బార్బి







యర్ అనే సైనికాధికారి, సైనికులు రాత్రిపూట సమాచారాన్ని తెలుసుకునేందుకు ఉపయో గించే 12 ఉబ్బెత్తు చుక్కల ప్రత్యేక లిపిని తయారు చేశాడు. అంధులు చేతివేళ్ళతో తేలికగా అక్షరాలను గుర్తుపట్టేందుకు వీలుగా లూయీ బ్రెయిలీ ఆ 12 చుక్కలను ఆరు చుక్కలకు కుదించాడు. 1832లో ఆరు చుక్క లతో కొత్త లిపిని రూపొందించాడు. ఈ లిపికి అధికారిక గుర్తింపుకోసం చాలా శ్రమపడ్డాడు. 1852లో క్షయవ్యాధికి గురై మరణించాడు. బ్రెయిలీ లిపికి ఒక శతాబ్దం తరువాత గుర్తింపు లభించింది. నేడు ప్రపంచంలోని అనేక భాషల్లో బ్రెయిలీ లిపిని అంధుల విద్యాబోధనకు వినియోగిస్తున్నారు.

**కపిల్ దేవ్ జన్మదినం:** జనవరి 6, 1959 సం॥లో కపిల్‌దేవ్ చండీఘర్‌లో జన్మించాడు. 1978లో భారత క్రికెట్ జట్టులో ప్రవేశించా డు. 1994లో విరమణను ప్రకటించాడు. 434 టెస్ట్ వికెట్లను సాధించి 431 రిచర్డ్ హ్యా డ్లీ రికార్డును అధిగమించాడు. 129 టెస్టులు ఆడి 5,227 పరుగులు చేశాడు. ఇందులో 8 సెంచరీలు ఉన్నాయి. 400 వికెట్లు, 5 వేల పరుగులు సాధించిన ఏకైక ఆల్‌రౌండర్ కపిల్ దేవ్. వన్‌డే పోటీల్లో 253 వికెట్లు సాధించిన కపిల్ నెలకొల్పిన రికార్డును ఆ తరువాత వసీ మ్ అక్రమ్ అధిగమించాడు. 1983లో జంబా బ్వేతో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల నష్టానికి 17 పరుగులు ఉన్న సమయంలో బ్యాటింగ్‌కు దిగిన కపిల్ 175 పరుగులు చేసి భారత్‌ను గెలిపించాడు. ఈ విజయం 1983 ప్రపంచ కప్‌లో భారత్ ఫైనల్‌కు చేరడానికి దోహదప డింది. గాడ్స్ డిక్రీ (ఆత్మకథ), క్రికెట్ మై స్టైల్ అనే పుస్తకాలు రాశాడు. 'హర్యానా' హరికేన్ గా గుర్తింపుపొందిన కపిల్‌కు భారత ప్రభు త్వం 'పద్మభూషణ్' బిరుదునిచ్చి సత్కరించింది.

**ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త, స్టీఫెన్ విలియం హాకింగ్ జన్మదినం:** బ్రిటన్‌లో తేది 08-01-1942 సం॥లో జన్మించాడు స్టీఫెన్ హాకింగ్. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్‌డి పొందాడు. యవ్వనదశలోనే నాడీ వ్యవస్థకు సంబంధించిన మోటార్ న్యూరాన్ వ్యాధి సోకింది. శరీరమంతా చచ్చుబడిపో యింది. నిలబడలేడు, సరిగ్గా కూర్చోలేడు, మాట్లాడలేడు. స్పీచ్ సింథసైజర్ సహాయం తోనే మాట్లాడగలుగుతాడు. కళ్ళతో చూడడం, చేతులతో కంప్యూటర్ ఆపరేట్ చేయడం, ఆలోచించడం తప్ప శరీరంలోని ఏ అవయ వమూ సహకరించని స్థితిలో సుమారు 20 ఏళ్ళపాటు సకల సౌకర్యాలు ఉన్న వీల్‌చైర్‌కే పరిమితమై పరిశోధనలు కొనసాగిస్తున్నాడు. ఈయన ఎక్కువగా విశ్వానికి సంబంధించిన ప్రాథమిక విషయాలను పరిశోధించడానికే కృషి చేశాడు. బ్లాక్‌హోల్స్ (కృష్ణబిలాలు), బిగ్‌బ్యాంగ్ థియరీ నేపథ్యంలో సాగిన ఈయన పరిశోధనలు గొప్ప పేరు ప్రఖ్యాతల తీసుకొచ్చాయి. 'బ్లాక్‌హోల్స్ అండ్ బేబీ యూనివర్స్' అనే గ్రంథం రాశాడు. ఈయన మరో గ్రంథం 'ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్' 40 భాషల్లోకి అనువదించబడింది. నోబెల్ బహు మతి తరువాత అంతటి ప్రతిష్టాత్మకమైనదిగా పరిగణించబడే 'ఐన్‌స్టీన్' పురస్కారాన్ని







అందుకున్నాడు. ఇంగ్లండ్ రాణి 'కంపానియన్ ఆఫ్ ఆనర్'తో సత్కరించింది. అనేక విశ్వ విద్యాలయాల గౌరవ డాక్టరేట్‌లను బహూకరించాయి.

### చరిత్రలో మరికొన్ని...

**జనవరి 02:**

2007: ప్రముఖ తెలుగు సాహితీ విమర్శకుడు వల్లంపాటి వెంకటసుబ్బయ్య మరణించాడు.

1757: రాబర్ట్ క్లైవ్ సిరాజ్-ఉద్-దౌలా నుండి కలకత్తాను స్వాధీనం చేసుకున్నాడు.

**జనవరి 03:**

1945: హరికథాపితామహుడు, ఆదిభట్ల నారాయణదాసు మరణించాడు.

1985: రవిశాస్త్రి ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు సాధించి ఈ ఘనత పొందిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు.

**జనవరి 04:**

1915: ప్రముఖ చిత్రకారుడు పాకాల తిరుమల్ రెడ్డి జన్మించాడు.

2007: ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యుడు కోరాడ నరసింహారావు మరణించాడు.

**జనవరి 05:**

1855: సేఫ్టీ రేజర్‌ను కనపెట్టిన కింగ్ క్యాంప్ గిల్లెట్ అనే శాస్త్రవేత్త జన్మించాడు.

1957: భారతదేశంలో అమ్మకపు పన్ను చట్టం అమల్లోకి వచ్చింది.

1971: మొట్టమొదటి ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ పోటీ జరిగింది - ఆస్ట్రేలియా, ఇంగ్లండుల మధ్య.

**జనవరి 06:**

1947: అఖిల భారత కాంగ్రెసు కమిటీ భారత విభజనను అంగీకరించింది. విభజనకు అనుకూలంగా 99 ఓట్లు, వ్యతిరేకంగా 52 వచ్చాయి.

1847: ప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగయ్య మరణించాడు.

**జనవరి 07:**

1935: భారత జాతీయ సైన్సు అకాడమీని కలకత్తాలో నెలకొల్పారు.

**జనవరి 08:**

1642: టెలిస్కోప్‌ను కనిపెట్టిన గెలీలియో గెలిలీ మరణించాడు.

1941: స్కౌట్ ఉద్యమనేత బేడెన్ పోవెల్ మరణించాడు.

1025: సుల్తాన్ మహ్మద్ ఘజనీ సోమనాథ్ దేవాలయాన్ని దోచుకొని నేలమట్టం చేయించాడు.

1962: లియోనార్డో డావిన్సీ అద్భుతసృష్టి 'మోనాలిసా' పెయింటింగ్‌ను అమెరికాలో తొలిసారి ప్రదర్శనకు పెట్టారు.

1965: అమెరికన్ మ్యూజియం ఆఫ్ నేచురల్ హిస్టరీ నుంచి చోరీకి గురైన ప్రపంచ ప్రసిద్ధ వజ్రం 'స్టార్ ఆఫ్ ఇండియా' తిరిగి లభ్యమైంది.

# వింతలు విశేషాలు

## ఎలుగుబంటు, సింహం, పులి మధ్య అసాధారణ స్నేహం

అమెరికాలోని ఒక జంతుశాలలో ముగ్గురు అసాధారణ స్నేహితులున్నారు. వీరిని ముద్దుగా బి.ఎల్.టి గా పిలుస్తారు. ఎనిమిదేళ్ళ క్రితం రెండేళ్ళ వయసున్న ఎలుగుబంటు, సింహం, పులి పిల్లలను ఈ జంతుశాల వాళ్ళు కాపాడారు. ఈ వన్య త్రిమూర్తులను ఒకే చోట పెంచడంతో వాటిమధ్య విడదీయరాని బాంధవ్యం పెనవేసు కంది. బాలు (ఎలుగుబంటు), లియో (సిం హం), షేర్‌ఖాన్ (పులి) గా వాటికి నామకర ణం చేశారు. 2002లో ఒక డ్రగ్‌డీలర్ ఇంటిని సోదా చేసినపుడు ఈ ప్రాణులు దొరికాయి. అప్పటి నుంచి ఈ త్రిమూర్తులు 'నోవాస్ ఆర్క్ ఎనిమల్ రిహాబిలిటేషన్ సెంటర్ ఎండ్ చిల్డ్రన్స్ కేర్ హోం'లో పెరిగి పెద్దవయ్యాయి. అన్నట్టు వీటికి ఫేస్‌బుక్‌లో అభిమానుల పేజీ కూడా ఉందండోయ్! అవి ప్రతిరోజు ఎంతో





ఆప్యాయతతో మెలగుతాయి. అమెరికా భారీ నల్ల భల్లూకం బెంగాల్ పులిని వాటేసుకోగానే పులి పెంపుడు పిల్లలా కౌగిలించుకోవడం వంటి దృశ్యాలు చూస్తే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. ప్రజలు ఈ జంతుశాలను సందర్శించవచ్చు. కానీ ముందుగా తెలియజేస్తే ఈ అపూర్వ మిత్రులు బయట సంచరించేట్లు చేయగలుగు తారు. దత్తతకిచ్చే జాగిలాలు కొన్ని నోవాస్ ఆర్క్‌లో ఉన్నాయి. అరుదైన ప్రాణులకు నివాసమే కాక 24 మంది బాలలకు 18 ఏళ్ళ వయసు వరకూ పిల్లలకు రక్షణ గృహాన్ని కూడా నోవాస్ ఆర్క్ నడుపుతోంది. ఈ జంతుశాలలో 1,000 దాకా ప్రాణులు తలదాచుకున్నాయి.

## లిజీ వెలస్కా... 60 మీల్/డే

ఎవరైనా ఏం పనీ పాటా లేకుండా తింటూ తిరిగితే... మన పెద్దవారు 'రోజుకు ముప్పూటలా తినడం తప్ప వేరే పనేమీ లేదు' అని తిడతారు. అదే రోజుకు 60 సార్లు భోంచేస్తే... ఏంటి ఆశ్చర్యపోతు న్నారా? అవును రోజుకు 60 భోజనాలు చేసే వారు కూడా ఉన్నారు. టెక్సాస్‌లో నివసించే 21 ఏళ్ళ లిజీ వెలాస్కె గురించి తెలుసుకుంటే మీ అను మానం పటాపంచలవుతుంది. అయితే ఇది ఆమె ఏదో కావాలని చేస్తున్న పని కాదు. రోజుకు 60 సార్లు తినకపోతే... ఆమె కుదుట పడ లేదు. ఇదొక నమ్మశక్యంకాని కథ. ఆమె పరిస్థితులను చూసి డాక్టర్లు ఇప్పటికీ నివ్వెరపో తున్నారు. రోజుకు 60 సార్లు తింటుంది కదా ఓ




రెండు క్వింటాళ్ళ బరువు ఉంటుందనకుంటే పొరపాటే... ఆమె బరువు కేవలం 56 పౌండ్లు (25 కిలోలు). ఎత్తు 5 అడుగుల 2 అంగుళాలు. ఆమె ప్రతిరోజు 60 చిరు భోజనాలు తప్పకుండా చేయాలి. అంటే ప్రతి 15-20 నిమిషాలకు 5000-8000 కాలరీల ఆహారం సేవించాలి. ఇంత తింటున్నా... ఆమె శరీరంలో కొవ్వు రవ్వంతైనా లేక పోవడం విడ్డూరం. "ఒంటి బరువు ఒక్క పౌండు పెరిగినా తనకు తత్తరపాటు కలుగుతుందం"టోంది లిజీ. అయితే ఆమె సోదరుడు క్రిస్, సోదరి మెరీనా అందరిలా మామూలుగానే ఉండడం గమనార్హం. లిజీ నాలుగు వారాలు ముందుగా పుట్టింది. అప్పుడామె బరువు 2 ఎల్‌బి (1.2 కిలోలు) పిల్లల బట్టలు ఆమెకు మరీ పెద్దవవుతాయి కనుక లిజీకి బొమ్మల బట్టలు కొన్నారని ఆమె తల్లిదండ్రులు చెబుతున్నారు.

## భక్తి పదబంధం-24



అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదును తో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గీ3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెండు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి.

మా అడ్రస్:
**భక్తి పదబంధం**
సూర్య ఆదివారం, సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

**భక్తి పదబంధం - 23 సమాధానం**



సమాధానం: శంకరయ్య, చెల్పూర్

# చిన్నారి

## బాల సాహితీ శిల్పులు-38



# బాలల అభ్యున్నతికి... బాలసాహిత్యమే దగ్గరి దారి

"నా చిన్న తనం నుండి సాహిత్యం రాస్తున్నాను. ఇంచుమించు అన్ని సాహిత్య ప్రక్రియలు రాశాను. కానీ, బాల సాహిత్యంలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చింది" అంటారు బాల సాహిత్యంలో రాష్ట్ర అవార్డు గ్రహీత రాగోలు శంకర రావు.

విజయనగరం జిల్లా పార్వతీపురం మండలం జగన్నాథపురంలో శ్రీమతి పార్వతమ్మ, శ్రీచంద్రుడు దంపతులకు జులై 25, 1966న జన్మించారు. బి.ఏ, చదివారు. వృత్తిరీత్యా వ్యవసాయం, వ్యాపారం చేస్తున్నారు. ప్రస్తుతం జగన్నాథపురంలోనే స్థిరపడ్డారు.

శంకర రావు బాలల కోసం కథలు, గేయాలు, పద్యాలు, నవలలు, చిన్న చిన్న నాటికలు రాశారు. వీరి రచనలు అన్ని ప్రముఖ పత్రికల్లనూ ప్రచురితమయ్యాయి. విశాలాంధ్ర వంటి ప్రముఖ సంస్థలు వీరి పుస్తకాలు ప్రచురించాయి. ప్రకృతి పరిశీలన, రచన, ఆధ్యాత్మిక ప్రసంగాలు, నాటకాల రచన, నటన వీరికి ఇష్టమైన ప్రక్రియలు.

శంకరరావు ఉయ్యాల, జీవన సూత్రాలు, జంతువుల మర్రి, కోతీబావకు పెళ్ళంటా, బంటి స్నేహం మొదలైన పుస్తకాలు వీరికి మంచి గుర్తింపు తెచ్చాయి. 'చైతన్యవాహిని' కలం పేరుతో కూడా కొన్ని రచనలు చేశారు. పిల్లల కోసం జంతుపాత్రలతో అనేక గేయాలురాశారు. జంతువుల పేర్లతోనే శీర్షికలు పెట్టారు. ఏనుగు, పిల్లిమామ, టక్కరి నక్కబావా! పులిగిలి, చిలిపిచేపపిల్ల ఇలావుంటాయి. జంతుపాత్రలతో గేయాలు, కథలు చెబితే పిల్లలకు చక్కగా అర్థమవుతుంది. ఆసక్తి కలుగుతుంది. నిజానికి వీరికి పిల్లలన్నా, జంతువులన్నా, ప్రకృతి అన్నా చాలా ఇష్టం.



- రాగోలు శంకరరావు

శంకర రావు బాల సాహిత్యమే కాకుండా ఆధ్యాత్మిక, హాస్య రచనలు కూడా అద్భుతంగా రాయగలరు. 'జీవన సూత్రాలు' బాలల నవల వీరికి మంచి పేరు తీసుకొచ్చింది. చిన్నతనంలోనే బాలలను 'మంచి'గా మార్చి 'మంచి' ప్రపంచాన్ని సృష్టించవచ్చు. దీనికి బాల సాహిత్యమే దగ్గరిదారి' అని అభిప్రాయపడే శంకరరావు జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా॥ సి.నారాయణ రెడ్డి గారి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి బాల సాహిత్య అవార్డు అందుకున్నారు. లెక్కకు మించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో సన్మానాలు అందుకున్నారు. ఎంతోమంది పిల్లల్ని అభిమానులుగా పొందారు. సినీ, టీవీ స్క్రిప్ట్ రైటర్స్ అసోసియేషన్ విజయనగరం శాఖ అధ్యక్షులుగా ఉన్న వీరిని మన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ రచయిత (బాలసాహిత్యం) గా గుర్తింపు కార్డు ఇచ్చింది. ప్రస్తుతం 'బాల ప్రపంచం' పేరిట బాలల సంస్థను ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు.



- పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

రచయిత చిరునామా...
రాగోలు శంకర రావు
కోసూరువారి వీధి,
పార్వతీపురం, విజయనగరం
జిల్లా - 535 501.
సెల్: 95739 12796

## దారి కనుక్కోండి




## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-24

## ఆధారాలు

### అడ్డం

2. ముఖం మీద కళ... హిందీలో (3)
4. 'జమాల్‌గఢ్' యథాలాపంగా... చెదిరింది (5)
7. రుబ్బే సాధనం... చివరన తలకట్టు తగిలించుకుంది (3)
9. బాలీవుడ్ భామ... చెదిరింది (4)
11. 'చివాలున' చెదిరింది (4)
13. 'ట్రాన్స్ సైబీరియన్ రైల్వే' ఈ దేశంలో ఉంది (3)
14. కనీసం ఈ సాయమైనా చెయ్యాలంటారు కదా! (3)
15. 'నాథులా కనుమ' ఇక్కడే ఉంది... అటునుండి (3)
16. మ్యాథ్స్‌లో ఇదో శబ్దం... అటుగా (4)
18. భూమార్గాల ద్వారా అత్యధికంగా వేగవంతంగా రవాణా చేసేందుకు అనువైన మార్గమిది... అటుగా (4)
19. కూతురు... అటుగా శూన్యంతో వచ్చింది (3)
22. రవాణామార్గంలో అతి చవకైన మార్గమిది... అటునుండి (5)
23. 'కొందరు'కి వ్యతిరేకపదం (3)



### నిలువు

1. జంతువులు మాట్లాడే ఓ సినిమా... పైకిపొకింది (3)
2. ప్రపంచంలో ప్రయాణీకులు అత్యధికంగా ఈ మార్గం ద్వారానే ప్రయాణిస్తారు (4)
3. కలకత్తా నుండి పెషావర్‌ను కలిపే రోడ్డు... క్రిందుగా (4)
5. గతించిన (3)
6. హిమాద్రి, పేర్ పంజాబ్ శ్రేణుల మధ్యగల ప్రసిద్ధ లోయ ఇది (5)
8. ప్రభుత్వానికి అధిక బడ్జెట్ తెచ్చే మార్గం (5)
9. తింటే నోరు మండేది (3)
10. వింధ్యాపర్వతాలు ఈ రకానికి చెందినవి (3)
12. 'కవితలు' ఆంగ్లంలో భిన్నంగా... క్రిందినుండి (3)
17. 'వింటాము'కి వ్యతిరేకపదం (3)
20. లోపలి కథ... క్రింది నుండి (4)
21. ప్రపంచంలో అత్యధిక పొడవైన రైలు మార్గాలు ఈ దేశంలో ఉన్నాయి (4)
24. సముద్రమార్గాలన్నింటిలోకీ అత్యంత రద్దీ అయిన సముద్ర మార్గమిది. '...అట్లాంటిక్ మార్గం' పూరించండి (3)

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్,
హైదరాబాద్, సెల్: 8143616342

# సై ఆట



గతవారం తారా 'పదం' → సమాధానాలు

# ప్రాస-పదనిస : 23

పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్లపదాలతో గడులను పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలను కలిపితే... దోమల వల్ల మలేరియా వ్యాధి వస్తుందని కనగొని నోబెల్ పురస్కారాన్ని అందుకున్న ప్రపంచ ప్రఖ్యాత జీవశాస్త్రవేత్త పేరు దర్శనమిస్తుంది.




రూపకర్త:
బొడ్డు మహేందర్
చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా,
సెల్: 9963427242

## ప్రాస-పదనిస-22 సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| బాణం | | A | R | R | O | W | |
| కోణం | | A | N | G | L | E | |
| రుణం | | L | O | A | N | | |
| ప్రాణం | | L | I | F | E | | |
| కణం | | C | E | L | L | | |
| రణం | B | A | T | T | L | E | |
| భ్రూణం | E | M | B | R | Y | O | |
| వ్రణం | | S | O | R | E | | |
| తృణం | | S | T | R | A | W | |
| కారణం | R | E | A | S | O | N | |
| గుణం | V | I | R | T | U | E | |

Answer: ANNIE BESANT

# క్రికెట్ రారాజు

సచిన్ టెండూల్కర్... ఈ పేరు వింటేనే ప్రతి ఒక్క భారతీయుడి ఒళ్లు గర్వంతో పులకించిపోతుంది. క్రికెట్ క్రీడను ప్రేమించే వారైతే అతడిని దేవునిగా ఆరాధిస్తారు. రెండు దశాబ్దాల సుధీర్ఘమైన క్రికెట్ కెరీర్, లెక్కలేనన్ని రికార్డులు... అనేక ఘనతల్ని తన సొంతం చేసుకున్న సచిన్ ఖాతాలో కొద్ది రోజుల క్రితం (డిసెంబర్ 19, 2010) మరో చారిత్రాత్మక ఘనత వచ్చి చేరింది. 133 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఎవ్వరూ సాధించని సరికొత్త రికార్డును మాస్టర్ సాధించాడు. టెస్టు క్రికెట్‌లో 50 శతకాలు పూర్తి చేసిన తొలి క్రికెటర్ అయ్యాడు. ప్రపంచ క్రికెట్‌లో ఏ క్రికెటర్‌కు కూడా ఇప్పటివరకు సాధ్యంకాని అనితర సాధ్యమైన రికార్డును సాధించి కూడా... '50వ సెంచరీ అనేది నా గణాంకాల్లో చేరిన మరో అంకె మాత్రమే' అని చెప్పడం అయిన సచిన్‌కే చెల్లింది. అందుకే అతను క్రికెట్ క్రీడకు రారాజు.. క్రికెట్ ఎవరెస్టు అయ్యాడు. అసలు సచిన్ ఇంత గొప్ప క్రికెటర్‌గా రూపాంతరం చెందడానికి ఏఏ అంశాలు తోడ్పడ్డాయి అనేది ఒకసారి విశ్లేషిస్తే...



సన్నీతో.. మాస్టర్ బ్లాస్టర్...

## నిత్య విద్యార్థి...

తన కెరీర్లో ఎన్నో రికార్డుల్ని తన అక్కున చేర్చుకున్న సచిన్ ఇప్పటికీ కూడా నిత్య విద్యార్థే... క్రికెట్ సంబంధించి ఏ విషయాన్నైనా అతను తదేకమైన దీక్ష, అంకురిత భావంతో నేర్చుకుంటాడు. ఇప్పటికీ కూడా తనకంటే జూనియర్ల నుంచి సలహాలను స్వీకరించడానికి అతను సిగ్గుపడడు. నెట్స్‌లో ప్రాక్టీసు చేస్తున్నప్పుడు.. తాను ఎలా షాట్లను ఆడుతున్నానని... ఆ షాట్లలో ఏమైనా తప్పులు ఉన్నాయా అన్న విషయాల్ని... తన సహచరులతో అడిగి తెలుసుకునే ప్రయత్న సచిన్ చేస్తుంటాడు. ఇలాంటి గుణం సమకాలీన క్రికెటర్లలో కనిపించడం చాలా అరుదు.



డాన్ బ్రాడ్‌మన్‌తో సచిన్ టెండూల్కర్

## క్రికెటే లోకం...

టెండూల్కర్ ఈ రోజు ఈ స్థాయిలో ఉండడానికి కారణం క్రికెట్ పట్ల అతనికున్న మోజు, ఏకాగ్రత, అంకితభావం, అంకురిత దీక్ష అలాంటిది. అతను ఆడే ప్రతి షాట్లో ఇది మనకు కనబడుతుంది. ప్రొఫెషనల్ క్రికెట్ ఆడడం ప్రారంభించిన తొలినాళ్లలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అతను మైదానంలో క్రికెట్ ఆడుతూనే గడుపుతూ ఉండేవాడు. ఇంతటి ఏకాగ్రత అంకురిత భావం మాస్టర్ తన ఆటపై చూపెట్టాడు కాబట్టే.. ఈ రోజు ప్రపంచ రికార్డులన్నీ అతనికి దాసోహమంటున్నాయి. క్రీజులో అతను చేసే అతిచిన్న కదిలిక కూడా... వంద శాతం ఖచ్చితత్వంతో కూడుకుని ఉంటుంది. 'సంప్రదాయం కోసం ఉపయోగించే ఫుట్‌వర్క్‌ను నేను నమ్మను. ఎందుకంటే టెస్టు క్రికెట్‌కు అవసరమైన ఆటతీరు... పుస్తకాల్లో తెలిపిన విధంగా ఉండదు' అని సచిన్ ఒక సందర్భంలో అన్నాడు. ఈ ఒక్క ఉదాహరణ టెండూల్కర్‌కు క్రికెట్‌పై ఉన్న పిచ్చి ప్రేమను చాటి చెబుతుంది. మాస్టర్‌లోని ఈ క్వాలిటీయే అతనిలో అన్ని రకాల షాట్లను ఆడగలిగే సత్తా సాధించేలా చేసింది. బయట సచిన్ ఎలాఉన్నా... ఒక్కసారి క్రీజులోకి వచ్చాడంటే... అతను పూర్తిగా మారిపోతాడు. బయటి ప్రపంచానికి బదులు కేవలం క్రికెట్ మాత్రమే అతని లోకంగా మారుతుంది. ఈ క్రీడ పట్ల సచిన్‌కున్న ఏకాగ్రత, క్రికెట్‌పట్ల అతనికున్న అంకురిత భావం, మోజు... అతను ఆడే ప్రతి షాట్లోను ప్రతిఫలిస్తుంది.

ఆడేది ఏ రంజీ మ్యాచ్ అయినా... గల్లీ క్రికెట్ అయినా... టెస్టు మ్యాచైనా... వన్డే మ్యాచైనా... పూర్తిస్థాయి ఏకాగ్రత, అంకిత భావంతో ఆడడం సచిన్‌కున్న ప్రత్యేకత అని చెప్పవచ్చు. తాను ఆడేది ఏ మ్యాచైనా ప్రజలు తనను గమనిస్తున్నా రనే భావన అతనిలో ఎప్పుడూ ఉండడమే దీనికి ప్రధానమైన కారణం. ఒక బాలుడు ప్రతీ కొత్త విషయాన్ని నేర్చుకోవడానికి ఎలాంటి ఆసక్తిని చూపెడతాడో అదే విధమైన కుతూహలాన్ని చూపెట్టడంతో పాటు... ఆడే ప్రతి మ్యాచులో కూడా తన అత్యుత్తమంగా రాణించాలనే గట్టి పట్టుదల అతన్ని ఇంత గొప్ప క్రికెటర్‌గా మార్చింది. 21 ఏళ్ల సుధీర్ఘ కాలం నుంచి ఆడుతున్నా... ఇప్పటికీ కూడా సచిన్‌కు క్రికెటే లోకమని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అంతేగాకుండా... ఇతర కెప్టెన్ లాంటి ఇతర బాధ్యతల్ని తలకెత్తుకోకుండా... కేవలం బ్యాటింగ్‌పైనే మాస్టర్ తన పూర్తి స్థాయిలో దృష్టిని సారించడం కూడా అతన్ని గొప్ప క్రికెటర్‌ను చేసింది. అర్ద సెంచరీలు, సెంచరీలు సాధించాలనే ఏకైక లక్ష్యమే అతడిని ఎన్నో బ్యాటింగ్ రికార్డులు నెలకొల్పేలా చేసింది.



అలుపెరగని యోధుడు...

### వ్యక్తిగత వివరాలు...

| | |
|---|---|
| పూర్తి పేరు | : సచిన్ రమేశ్ టెండూల్కర్ |
| పుట్టిన తేది | : ఏప్రిల్ 24, 1973 |
| జన్మస్థానం | : బాంబే (ప్రస్తుతం ముంబాయి), మహారాష్ట్ర |
| ఎత్తు | : 5 అడుగుల 5 అంగుళాలు |
| ముద్దుపేరు | : టెండిల్యా, లిటిల్ మాస్టర్, మాస్టర్ బ్లాస్టర్ |
| ఆడిన జట్లు | : భారత్, ఏషియా ఎలెవన్, ముంబాయి, ముంబాయి ఇండియన్స్ |
| బ్యాటింగ్ స్టైల్ | : రైట్-హ్యాండ్ బ్యాటింగ్ |
| బౌలింగ్ స్టైల్ | : రైట్-ఆర్మ్ ఆఫ్ బ్రేక్, లెగ్ బ్రేక్ |
| టెస్టు ఆరంగేట్రం | : నవంబర్ 15, 1989, పాకిస్థాన్ పై |
| వన్డే ఆరంగేట్రం | : డిసెంబర్ 18, 1989 పాకిస్థాన్ పై |
| ట్వంటీ20 | : డిసెంబర్, 2006 దక్షిణాఫ్రికా పై |

### మాస్టర్ గొప్పతనం... క్రికెట్ దిగ్గజాల మాటల్లోనే...

★ అతని (సచిన్)కి టెస్టు మ్యాచ్ అనేది రెండు రోజుల ముందుగానే తాను చేసే ప్రాక్టీసుతోనే ప్రారంభమౌతుంది. నెట్స్‌లో కూడా సాధ్యమైనంత ఎక్కువ బంతులు ఎదుర్కోవడానికి సచిన్ ఎప్పుడూ తపిస్తుంటాడు. నెట్స్‌లో కూడా అతను ఒక్క చెత్త షాట్‌ను ఆడడం కనిపించదు

**– గ్యారీ కిర్‌స్టన్, భారత క్రికెట్ జట్టు కోచ్**

★ అతని (సచిన్)కి అతడే ఒక చాలెంజ్

**– శ్రీలంక కెప్టెన్ కుమార సంగక్కర**

★ మేము క్రికెట్ ఆడే రోజుల్లో సునీల్ గవాస్కర్ నెలకొల్పిన రికార్డును ఎవరూ బ్రేక్ చేయలేరు అనుకునేవాళ్లం. ఎవ్వరూ కూడా టెస్టుల్లో 50 వ సెంచరీని సాధించే దిశగా ఆలోచన కూడా చేయరని అనుకునేవాళ్లం. ఇది (సచిన్ సాధించిన 50 వ శతకం) ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సాధించిన గొప్ప ఘనత అని చెప్పగలను.

**– కపిల్ దేవ్, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్**

★ సచిన్ వికెట్ దక్కాలని కోరుకోని జట్టు ప్రపంచలో ఏది ఉండదు. ఎందుకంటే ఆ (సచిన్) వికెట్ దక్కితే... ఆ జట్టు మ్యాచ్‌ను దాదాపు గెలిచినట్లే మరీ

**– మ్యాథ్యూ హేడెన్, ఆసీస్ మాజీ ఓపెనర్**

★ అతడు (సచిన్) ఆడే ప్రతీ మ్యాచ్‌ను చూసే ప్రయత్నం చేస్తాను.. ఎందుకంటే.. అతని లాంటి సహజ సిద్ధమైన టెక్నిక్ కలిగిన బ్యాట్స్‌మన్ మరొకరు లేరు. అతని కఠోర శ్రమ, అంకితభావం వల్లే ఇది సాధ్యమైంది.

**– మొహమ్మద్ హనీఫ్, పాక్ మాజీ క్రికెటర్**

★ ప్రపంచ క్రికెట్‌లో 20 ఏళ్ల సుధీర్ఘ కాలం పాటు కూడా ఒకరు ఆడగలరని నేనే ఎప్పుడూ అనుకోలేదు.

**– గేమ్ పొలాక్**

★ ఇంత సుధీర్ఘకాలం పాటు ఒక టాప్ క్రీడాకారునిగా ఎలా ఉండగలిగాడో నేను అతడిని అడుగుతాను... అంతేగాకుండా... అలా ఉండడానికి ఇతరులకు అతనిచ్చే సలహా ఏమిటని కూడా అడుగుతాను

**– ఉసైన్ బోల్ట్, ప్రపంచ ఫాస్టెస్ట్ అథ్లెట్**

★ నేను ఈ రోజు క్రికెటర్‌గా మారడానికి కారణం సచిన్ టెండూల్కర్. అతడే లేకపోతే నేను అసలు బ్యాట్‌ను కూడా పట్టేవాడినే కాదు.

**– వీరేంద్ర సెహ్వాగ్, భారత క్రికెట్ జట్టు సభ్యుడు**



## సచిన్‌కున్న క్రేజ్...

సచిన్ క్రీజులోకి వచ్చిన ప్రతిసారి వేల సంఖ్యలో కళ్లు అతని ప్రతీ కదలికను గమనిస్తూ ఉంటాయి. అతను బ్యాటింగ్‌కు దిగిన ప్రతిసారి కూడా తనకు తానే ఉదాహరణగా సచిన్ కనబడుతాడు. మాస్టర్ బ్యాటు నుంచి పరుగులు జాలువారుతున్నంత సేపు... అతన్ని గమనిస్తున్న... వేల మందికి లెక్కకు మించిన ఆనందం లభ్యమౌతుంది. అదే అతను ఔటయితే... మొత్తం స్టేడియం నిశ్శబ్దంగా మారిపోతుంది. టెండూల్కర్ ఔటయితే... ఎందుకు అతను ఎలా ఔటయ్యాడనే దానికంటే... ఏ పరిస్థితులు అతను ఔటయ్యేలా చేసాయనే దానిపై విశ్లేషకులు ఆలోచిస్తారు. అయితే టెండూల్కర్ మాత్రం వీటన్నింటిని పట్టించుకోకుండా... తన ఆటను ఎలాంటి ఆలోచనలు లేకుండా ఆడుతూనే ఉంటాడు. 'జెంటిల్‌మెన్' టెండూల్కర్ ఎప్పుడు విఫలం కాడు. ఇక్కడ ముఖ్యమైన ప్రశ్న ఏంటంటే... 'అతడిని భయంకరమైన వసీం అక్రమం, వఖార్ యూనిస్, ఖదీర్ లాంటి వాళ్ల బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు జట్టులోకి ఎంపిక చేయాలా వద్దా? అనేది ఇప్పుడు మనముందున్న ముఖ్యమైన ప్రశ్న' అని కేవలం 16 ఏళ్ల వయస్సున్న సచిన్‌ను పాకిస్థాన్ పర్యటనకు తొలిసారిగా జాతీయ జట్టులోకి ఎంపికచేసిన సెలెక్టర్ నరేన్ తమాన్హె అన్న మాటలివి. తమాన్హె చేసిన ఈ వ్యాఖ్యలు సచిన్‌లో ఆయన చూసిన ప్రతిభకు ప్రతిరూపాలుగా నిలుస్తాయి. అంతేగాకుండా... సచిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆరంగేట్రం చేసేనాటికే ఒక మేలి క్రికెట్ వజ్రంగా రూపాంతరం చెందాడనే... వాస్తవానికి సాక్ష్యాలుగా నిలుస్తాయి.

మిగతా 18వ పేజీలో....

17వ పేజీ తరువాయి...

### మచ్చలేని మనిషి...

టెండూల్కర్‌ది మచ్చలేని వ్యక్తిత్వం. రెండు దశాబ్దాల సుధీర్ఘ కాలం నుంచి అంతర్జాతీయ క్రికెట్ ఉన్న సచిన్ వ్యక్తిత్వంపై ఎలాంటి మచ్చ



### అద్భుతమైన జ్ఞాపకశక్తి...

సచిన్‌ది అద్భుతమైన జ్ఞాపకశక్తి. తన కెరీర్లో ఆడిన దాదాపు అన్ని మ్యాచులకు సంబంధించిన ముఖ్యమైన వివరాల్ని అతను ఖచ్చితంగా చెప్పగలడు. తానిచ్చిన అనేక ఇంటర్వ్యూల్లో ఈ విషయం మనకు స్పష్టంగా కనబడుతుంది.

పడలేదు. తన వ్యక్తిత్వాన్ని హరించే ఎలాంటి చిన్న పనిని కూడా సచిన్ చేయ లేదు. తన కెరీర్‌గా ఎంచుకున్న రంగానికిగల ప్రాధాన్యత, సమాజంలో తనకుగల స్థానాన్ని గుర్తించి అతను మసలుకున్నాడు. సాధారణంగా

### సచిన్ మెచ్చినవి...

★ ఆసీస్ క్రికెట్ దిగ్గజం సర్ డాన్ బ్రాడ్‌మన్ చేసిన ప్రశంస

★ ఈ ఏడాది (2010) టెస్టుల్లో 14 వేల పరుగుల మైలురాయిని అందుకోవడం

★ వెస్టిండీస్ గ్రేట్ బ్రియాన్ లారా రికార్డును అధిగమించడం

అంతర్జాతీయ స్థాయి క్రికెట్ ఆడిన దాదాపు ప్రతి ఒక క్రికెటర్ కూడా తన ఆట ద్వారా ఏదో ఒక రకమైన పేరును సంపాదిస్తారు. ఇయాన్ బోథమ్ ఇరోల్ ఫ్లైయిన్ ఆఫ్ క్రికెట్‌గా, సర్ వివియన్ రిచర్డ్స్ మార్టిన్ లూథర్ కింగ్, షేన్ వార్న్ మార్లిన్ మాన్రోగా, ముత్తయ్య మురళీధరన్ హోబిట్‌గా పేరును సంపాదించారు. అయితే టెండూల సెక్యులర్ సేయింట్ (ఋషి)' అనే పేరును సంపాదించాడు. అటువంటి వ్యక్తిత్వం సచిన్ సొంతం.

### బౌలింగ్‌లోనూ దిట్ట...

బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లోను సచిన్‌కు మంచి ప్రతిభ ఉంది. క్రికెట్ దిగ్గజం గ్యారీ సోబర్స్ మాదిరిగా కాకున్నా... అతనితో పోల్చదగ్గ సత్తా సచిన్‌లోనూ ఉంది. సోబర్స్ లాగానే టెండూల్కర్ బంతిని రెండు రకాలుగా స్వింగ్ చేయగలడు. చాలా మంది బౌలింగ్ స్పెషలిస్టుల్లో కూడా ఈ సత్తా అరుదుగా కనబడుతుంది. అంతేగాకుండా అద్భుతమైన లెగ్ బ్రేక్ బంతుల్ని వేయడంతో పాటు... మణికట్టును బాగా తిప్పగల చాలామంది స్పిన్నర్లకు కూడా సాధ్యంకాని గుగ్లీలను సరైన ప్రాంతంలో వేయడంలో కూడా సచిన్ దిట్ట అనడంలో



గానకోకిల లతామంగేష్కర్‌తో...

సందేహం లేదు. ఆఫ్‌స్పిన్‌ను వే యడంలో కూడా సచిన్‌కు మంచి ప్రవేశం ఉంది. ఒక రకంగా చెప్పాలంటే... తన బ్యా టింగ్‌కు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా... జట్టు అ వసరాలను దృష్టిలో ఉంచుకుని సచిన్ పార్ట్ టైం బౌలర్‌గా తన సేవలను అందిస్తు న్నా డు. అం తేగాకుండా ఒక ఫీల్డర్‌గా స్లిప్స్‌తో పాటు, డీప్ థర్డ్ మ్యాన్ ప్రాంతంలో సచిన్ బాగా రాణించాడు.

### రిజర్వ్‌డ్ పర్సనాలిటీ...

టెండూల్కర్‌ది చాలా రిజర్వ్‌డ్ వ్యక్తిత్వం. క్రొత్తవారితో కలుపుగోలుగా మాట్లాడటం గాని... తన అభిప్రాయాల్ని పంచుకోవడం

## అవార్డులూ... రికార్డులూ...

**అవార్డులు...**

2010 : ఐసీసీ అవార్డు- సర్ గ్యారీఫీల్డ్ సోబర్స్ ట్రోఫీ ఫర్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్

2010 : అక్టోబర్‌లో... ది ఏషియన్ అవార్డ్స్‌లో భాగంగా ఇచ్చే ఔట్‌స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ స్పోర్ట్స్ అండ్ ద పీపుల్స్ చాయిస్ అవార్డు

2008 : పద్మ విభూషణ్

2004-07 : ఐసీసీ వరల్డ్ ఎలెవన్

2005 : రాజీవ్ గాంధీ అవార్డు (క్రీడలు)

2003 : వరల్డ్ కప్ క్రికెట్ టోర్నీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్

2001 : మహారాష్ట్ర రాష్ట్ర అత్యున్నత పౌర పురస్కారం మహారాష్ట్ర భూషణ్ అవార్డు

1999 : పద్మశ్రీ

1997-98 : రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న

1997 : విజ్డెన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్

1994 : అర్జున అవార్డు



**రికార్డులు...**

★ అత్యధిక టెస్టు శతకాలు (50)

★ అత్యధిక వన్డే శతకాలు (46)

★ అత్యధిక అంతర్జాతీయ శతకాలు (టెస్టులు, వన్డేలు కలుపుకొని-96)

★ టెస్టుల్లో అత్యధిక పరుగుల సగటు (56.54)

★ అత్యధిక టెస్టులు ఆడిన రికార్డు (176)

★ భారత్ వెలుపల అత్యధిక పరుగులు (56.85 సగటుతో) 96 టెస్టుల్లో 7959 పరుగులు)

★ భారత్ వెలుపల అత్యధిక సెంచరీలు (28)

★ 100 కు పైచిలుకు భాగస్వామ్యాలు (81)

★ భారత్-దక్షిణాఫ్రికా ల మధ్య జరిగిన టెస్టు మ్యాచుల్లో అత్యధిక పరుగులు సాధించిన తొలి క్రికెటర్ (1500)

★ భారత్-దక్షిణాఫ్రికా ల మధ్య జరిగిన టెస్టుల్లో అత్యధిక సెంచరీలు సాధించిన క్రికెటర్ (6)

## మాస్టర్ గురించి చాలామందికి తెలియని కొన్ని విషయాలు...

★ చిన్ననాటి స్నేహితుడు వినోద్ కాంబ్లీతో స్కూల్ స్థాయిలో జరిగిన హారిస్ మెమోరియల్ చాలెంజ్ షీల్డ్ టోర్నీలో కలిసి సచిన్ చేసిన 664 పరుగుల రికార్డు భాగస్వామ్యం గురించి అందరికి తెలుసు.. అయితే ఈ మ్యాచ్ అనంతరం జరిగిన టోర్నీ ఫైనల్ మ్యాచులో సచిన్ సాధించిన 346 నాటౌట్ స్కోరు గురించి చాలామందికి తెలీదు.

★ ఆడిన తొలి రంజీ టోర్నీ మ్యాచుతో పాటు దులీప్ ట్రోఫీ మ్యాచులో సచిన్ సెంచరీలు సాధించిన విషయం అందరికి తెలుసు.. అతను సాధించిన ఆ శతకాల సహాయంతోనే జట్టు గట్టెక్కిన విషయం చాలామందికి తెలీదు.

★ ఆడిన తొలి టెస్టు మ్యాచులో పాక్ పేసర్ వఖార్ యూనిస్ వేసిన ఒక బంతి తాకి ముక్కు నుంచి రక్తం కారిన విషయం అందరికి తెలుసు.. అయితే ఆ మరుసటి బంతినే మాస్టర్ బౌండరీకి తరలించిన విషయం చాలామందికి తెలీదు.

గాని అతను చేయడు. తనకు తెలిసిన కొద్ది మంది మిత్రుల సమక్షంలోనే... మనసువిప్పి మాట్లాడటాన్ని అతను ఇష్టపడతాడు.

**క్రికెట్ దిగ్గజాల మేలు కలయిక...**

ప్రపంచ క్రికెట్‌లో దిగ్గజాలుగా పేరొందిన అనేక గొప్ప క్రికెటర్లు తమలో ఉన్న ఏదో ప్రత్యేకత ద్వారా... పేరు ప్రతిష్టలు సంపాదించగా... టెండూల్కర్ మాత్రం ఈ క్రికెట్


చిన్ననాటి మిత్రుడు కాంబ్లీతో...

దిగ్గజాల మేలుకలయికగా టెండూల్కర్‌ను పేర్కొనవచ్చు. వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా విధ్వంసకర బ్యాటింగ్ శైలి.. ఈ ఏడాది ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికా జట్టుతో గ్వాలియర్‌లో వన్‌డే మ్యాచ్‌లో సచిన్ సాధించిన డబుల్ సెంచరీని చూస్తే... అందరికీ ఇట్టే అర్ధమౌతుంది. అదే విధంగా... మైదానంలో సర్ వివియన్ రిచర్డ్స్ కదిలే తీరు (2003 క్రికెట్ వరల్డ్ కప్‌లో భాగంగా సెంచూరియన్

**విదేశీగడ్డపై...**

సచిన్ ఆడిన తొలి 21 టెస్టుల్లో 20 టెస్టులు విదేశీ గడ్డపై ఆడినవే కావడం విశేషం. ఈ 21 టెస్టుల్లో కూడా సచిన్ 38 సగటుతో నాలుగు శతకాలు, ఐదు అర్ధ శతకాల్ని అతను సాధించాడు. ఈ టూర్లలో పాకిస్థాన్, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాలు పర్యటనలు ఉన్నాయి.


బీసీసీఐ మాజీ చైర్మన్ జగ్మోహన్ దాల్మియాతో...

లో పాకిస్థాన్ జట్టుపై సచిన్ సాధించిన 98 పరుగులు), సునీల్ గవాస్కర్ టెక్నిక్, పట్టుదల (1999లో చెన్నైలో పాక్‌తో జరిగిన టెస్టులో సచిన్ సాధించిన 136 పరుగులు), ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్ వా నియంత్రణ, ఒత్తిడిని తట్టుకుని చివరివరకు పోరాడే తత్వం (2004 లో ఆసీస్‌తో జరిగిన సిడ్నీ టెస్టులో సచిన్ సాధించిన అజేయ 241 పరుగులు) అతనిలో ఉన్న బహుముఖ ప్రజ్ఞను చాటి చెప్పాయి.

**దాతృత్వ గుణం...**

సచిన్‌లో ప్రత్యర్థులను చీల్చి చెండాడే అరివీర భయంకర బ్యాట్స్‌మన్‌తో పాటు... విశాల హృదయం గల మానవతామూర్తి కూడా ఉన్నాడు. ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో టెండూల్కర్ పాల్గొన్నాడు. అంతేగాకుండా... తనవంతుగా ప్రతి ఏడాది 200 మంది పిల్లల చదువులకయ్యే ఖర్చులను సచిన్ భరిస్తున్నాడు.

**మాస్టర్ హాబీలు...**

క్రికెట్‌నే తన సర్వస్వం అనుకున్న సచిన్ తీరిక దొరికినపుడు ఏం చేస్తుంటాడు అని క్రికెట్ అభిమానుల్లో సహజంగా ఉదయించే ప్రశ్న. క్రికెట్ కాసేపు ప్రక్కనబెడితే మోటారు రేసులు ఫాస్టు కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మంచి ఆహారం అంటే సచిన్‌కు ఎంతో ఇష్టం. మాస్టర్ తనకు ఎప్పుడు తీరిక దొరికినా... తనకు ఇష్టమైన మోటరు రేసులను తిలకించడాన్ని ఇష్టపడతాడు. అందుకే అతను చాలా సందర్భాల్లో మోటరు రేసులకు ప్రసిద్ధమైన యూరోపియన్ దేశాలకు వెళ్లి... అక్కడ ఫార్ములా వన్ మోటారు రేసులను ప్రత్యక్షంగా చూసి ఆస్వాదిస్తుంటాడు. ఇలా గతంలో జర్మన్, స్పానిష్ గ్రాండ్ ప్రీతో పాటు..సిల్వర్‌స్ట్రోక్ మోటారు రేసులను టెండూల్కర్ వీక్షించాడు.

**మాస్టర్‌నే భయపెట్టించిన బౌలర్...**

ప్రపంచ క్రికెట్‌లోని దాదాపు అందరు విధ్వంసకరు బౌలర్లకు తన బ్యాటింగ్ తఢాఖా చూపెట్టిన సచిన్ టెండూల్కర్‌ను కూడా భయపెట్టిన బౌలర్ ఉన్నాడంటే నమ్ముతారా! అభిమానులు నమ్మినా... నమ్మకపోయినా.. సచిన్ మాత్రం అవుననే అంటున్నాడు. అయితే సచిన్ తన కెరీర్లో దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ హాన్సీ క్రానే బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో తాను ఇబ్బంది పడ్డానని మాస్టర్ వెల్లడించాడు. దక్షిణాఫ్రికన్ బౌలర్లు ఆలన్ డొనాల్డ్, షాన్ పొలాక్ బౌలింగ్‌లలో కంటే.. హాన్సీ బౌలింగ్‌లోనే తాను ఎక్కువసార్లు ఔటయ్యానని... సచిన్ పేర్కొన్నా డు. క్రానే వేసిన బంతి నేరుగా ఫీల్డరు చేతిలోకి


దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా... మాజీ కెప్టెన్ అజహారుద్దీన్, మిస్టర్ డిపెండెబుల్ రాహుల్ ద్రావిడ్‌లతో...

**ఆయా స్థానాల్లో మాస్టర్ సాధించిన సెంచరీలు...**

| బ్యాటింగ్ ఆర్డర్ | ఇన్నింగ్స్ | శతకాలు |
|---|---|---|
| 1 | 1 | 0 |
| 4 | 236 | 44 |
| 5 | 27 | 4 |
| 6 | 20 | 2 |
| 7 | 4 | 0 |

వెళుతున్నట్లు కనబడేది అని సచిన్ ఇటీవల ఇచ్చిన ప్రఖ్యాత గార్డియన్ పత్రికకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొని నిషేధానికి గురైన క్రానే.. 2002లో జరిగిన ఒక విమాన ప్రమాదంలో మృతి చెందాడు. తానెదుర్కొన్న అత్యుత్తమ బౌలర్లలో ఆస్ట్రేలియన్ బౌలర్ మెక్‌గ్రాత్ అత్యుత్తమ బౌలరని ఈ ఇంటర్వ్యూ సందర్భంగా అతను ఖితాబిచ్చాడు.

**బాల్యం...**

ఏప్రిల్ 24, 1973లో ముంబాయిలో సచిన్ రమేశ్ టెండూల్కర్ జన్మించాడు. అతడి బాల్యం ఎక్కువగా... సాహిత్య సహవాస్ అనే రైటర్స్ కో-ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీలో గడచింది. బాల్యంలో తన సొసైటీలోని స్నేహితులతో కలిసి సచిన్ క్రికెట్‌ను ఆడేవాడు. ఆ సమయంలో సచిన్ కంటే వయస్సులో11


తొలినాళ్ళలో లిటిల్ మాస్టర్...

ఏళ్లు పెద్దవాడైన అతడి అన్న అజిత్ టెండూ ల్కర్ సచిన్‌ను క్రికెట్ ఆడడంలో బాగా ప్రోత్సా హించాడు. సచిన్ ఈ రోజు ఈ స్థాయిలో ఉండడానికి కారణం అతన్ని అన్న అజిత్ ఇచ్చిన ప్రోత్సాహమే అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈ విషయాన్ని సచిన్ కూడా ఎన్నో సందర్భాల్లో వెల్లడించాడు.

## బ్యాటింగ్ గణాంకాలు...

| | మ్యాచులు | ఇన్నింగ్స్ | నాటౌట్ | పరుగులు | అ.సో. | సగటు | సెం. | అ.సెం. |
|---|---|---|---|---|---|---|---|---|
| టెస్టులు : | 176 | 288 | 31 | 14532 | 248 | 56.54 | 50 | 59 |
| వన్డేలు : | 442 | 431 | 41 | 17598 | 200 | 45.12 | 46 | 93 |
| ఫస్ట్ క్లాస్ : | 278 | 438 | 47 | 23406 | 248 | 59.86 | 77 | 105 |
| ట్వంటీ20 : | 44 | 44 | 5 | 1516 | 89 | 38.87 | 0 | 11 |

(నోటు: అ.సో: అత్యధిక స్కోరు, సెం: సెంచరీలు, అ.సెం: అర్ధ సెంచరీలు)



వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం గ్యార్‌ఫీల్డ్ సోబర్స్‌తో

**తొలి అడుగులు...**

11 ఏళ్ల ప్రాయం వరకు కూడా సచిన్ ప్రొఫే షనల్ క్రికెట్‌లో ఉపయోగించే బంతిని అసలు చూడలేదు. తన సొసైటీలో కేవలం టెన్నిస్ లేక రబ్బరు బంతితో క్రికెట్‌ను ఆడడం మాత్ర మే అతనికి తెలుసు. ప్రొఫెషనల్ గురువు రమాకాంత్ ఆచ్రేకర్ వద్దకు తోడ్కొని వెళ్లాడు. సచిన్‌ను తొలిసారి చూసిన ఆచ్రేకర్ అతనికి ప్రొఫెషనల్ క్రికెట్‌లో ఉపయోగించే బంతితో ఆడిన అనుభవం ఉందా అని ప్రశ్నించాడు. అయితే సచిన్ ఇచ్చిన సమాధానం ఆచ్రేకర్‌కు ఏమాత్రం నిరుత్సాహపరచలేదు. ఆయన ఒక్కసారి తదేకంగా సచిన్ వైపు చూశాడు. వెంటనే తాను శిక్షణ ఇచ్చే జట్టులో నాలుగవ స్థానానికి అతన్ని ఎంపికచే శాడు. అంతే అప్పుడే ప్రపం చ క్రికెట్‌లో ఒక మహాను భావుడి రాకకు నాంది పడింది. అనంతరం శారదా శ్రమ్ విద్యా మందిర్ స్కూల్ తరపున 12 ఏళ్లకే తొలి సెంచరీని సాధించి సచిన్ అందరి దృష్టిని ఆకర్షించాడు. అనంతరం అండర్-17 విభా గంలో నిర్వహించే హారిస్ మెమోరియల్ చాలెంజ్ షీల్డ్ టోర్నీలో సహచరుడు తర పున చిన్ననాటి స్నేహి తుడు వినోద్ కాంబ్లీతో కలిసి 14 ఏళ్ల వయస్సులో సచిన్ నెల కొల్పిన 664 పరుగుల రికా ర్డు భాగస్వామ్యం అందరికి గుర్తుండే ఉంటుంది. ఏ ఫార్మాట్ క్రికెట్‌లో కూడా ఇది ఇప్పటికీ ఒక రికార్డే. అనంతరం ఇదే టోర్నీ ఫైనల్ మ్యాచులో మరో 346 పరుగుల భారీ స్కోరుతో అజేయంగా సచిన్ నిలి చాడు. ఈ టోర్నీలో మొత్తం ఐదు ఇన్నింగ్స్‌లు ఆడిన టెండూల్కర్ 207, 329, 346 పరుగులతో చెలరేగాడు. ఆచ్రేకర్ శిష్యరికంలో సచిన్ ఆడిన తొలి రెండు మ్యాచుల్లో కూడా అతను పరుగులేమి చేయకుండానే వెనుది రగడం గమనార్హం. ఆచ్రేకర్ ఎంపిక చేసిన నాలుగవ స్థానంలోనే సచిన్ తన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అదే స్థానంలో ఆడాడు. సచిన్ రంజీ ట్రోఫీ, ఇరానీ ట్రోఫీల్లో ఆడిన తొలి మ్యాచు ల్లోనే సెంచరీల్ని సాధించాడు. ముంబై జట్టు ఓటమి కోరల్లో ఉన్నప్పుడు తీవ్రమైన ఒత్తిడి లో ఉండి కూడా సచిన్ ఈ శతకాల్ని సాధించడం విశేషం.

16 ఏళ్ల 205 రోజుల వయస్సున్నప్పుడు నవంబర్ 15, 1989 లో పాకిస్థాన్ జట్టుతో కరాచీలో జరిగిన మ్యాచ్‌తో అతను టెస్టుల్లో ఆరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో పాక్ పేసర్ వఖార్ యూనిస్ వేసిన ఒక బంతి తాకి ముక్కు నుంచి రక్తం కారింది. అయితే దాని వల్ల అతని ఏకాగ్రత, మొక్కవోని దీక్ష ఇసు మంతైనా దెబ్బతినలేదు. ఆ మరుసటి బంతినే బౌండరీకి తరలించి... తాను క్రికెట్ ప్రపం



ఓపెనింగ్ సరిజోడి సెహ్వాగ్‌తో...

చాన్ని ఏలడానికి వచ్చానని పరోక్షంగా చాటా డు. ఆ సిరీస్‌లో అంతగా రాణించకున్నా... తర్వాత జరిగిన ఇంగ్లండ్ పర్యటనలో ఓల్డ్ ట్రాఫర్డ్ స్టేడియంలో జరిగిన టెస్టు మ్యాచులో తన కెరీర్ తొలి సెంచరీని మాస్టర్ సాధించా డు. అంతేగాకుండా తన బ్యాటింగ్ సాయంతో ఆ మ్యాచ్‌లో జట్టుకు చక్కటి విజయాన్ని అం దించాడు. సచిన్ తన తొలి సెంచరీని మరో 31 రోజులు ముందు సాధించిన ఉంటే... టెస్టు క్రికెట చరిత్రలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా అతను రికార్డును సృష్టిం చేవాడు. అనంతరం 1991-92లో ఆస్ట్రేలి యా పర్యటన సందర్భంగా... సిడ్నీ... పెర్త్ స్టేడియాల్లో రెండు సెంచరీల్ని సాధించాడు. ఇప్పటికీ మాస్టర్ సాధించిన ఆ సెంచరీలు క్రి కెట్ అభిమానులందరికీ గుర్తుండి పోతాయి. 23 ఏళ్ల చిరుప్రాయంలోనే భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా అప్పటి కెప్టెన్ మహ మ్మద్ అజహరుద్దీన్ స్థానంలో సచి న్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ బాధ్య తల్ని తన బ్యాటింగ్‌కు ఇచ్చి న అంకితభావం, అంకురిత దీక్షతో సచిన్ గనుక నెరవేరుస్తానని చెప్పి ఉంటే అంతకంటే కొన్నేళ్ల ముందే అతను భారత జట్టుకు కెప్టెన్ అయి ఉండేవాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచులో సచిన్ తొలిసారిగా కెప్టెన్‌గా వ్యవహ రించాడు. ఆ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 10, రెండో ఇన్నింగ్స లో డకౌట్‌గా మాస్టర్ వెనుదిరిగి నా... మ్యాచును మాత్రం భారత జట్టు కైవసం చేసుకుంది.

– ఎం.డి. ఇంకేషాఫ్ అహ్మద్

## ఏఏ దేశాలపై ఎన్ని సెంచరీలు...

| ప్రత్యర్థి | సెంచరీలు |
|---|---|
| ఆస్ట్రేలియా | 11 |
| శ్రీలంక | 9 |
| ఇంగ్లండ్ | 7 |
| బంగ్లాదేశ్ | 5 |
| దక్షిణాఫ్రికా | 6 |
| న్యూజిలాండ్ | 4 |
| వెస్టిండీస్ | 3 |
| జింబాబ్వే | 3 |
| పాకిస్థాన్ | 2 |
| ★ తొలి ఇన్నింగ్స్‌లో | 29 |
| ★ రెండో ఇన్నింగ్స్‌లో | 21 |
| ★ స్వదేశంలో | 22 |
| ★ విదేశాల్లో | 28 |



# సంఖ్యాలజీ

నా పేరు నరసింహ. పుట్టిన తేదీ 20-5-1989. నేను జీవితంలో ఎంతో ఎదగాలనుకుంటున్నాను. నా పేరులో మార్పు సూచించండి.

– నరసింహ, కొత్తపేట

నరసింహ అనే మీ పేరులో కలిసిరాని నంబర్లు ఉన్నాయి. దాని వలన మీకు అన్నీ సమస్యలే. మీరు అనుకున్నవి ఏవీ సవ్యంగా... అనుకూలంగా జరగవు. మీరు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలంటే... వెంటనే మీ పేరులో ఉన్న ఆంగ్ల అక్షరాలను సంఖ్యాశాస్త్రం ప్రకారం మార్పులు చేసుకుంటే... మీకు కలిసివస్తుంది. మీ కష్టాలు తొలగి ముందు ముందు ఉన్నత పదవులు పొందే యోగం పొందుతారు. ముందు మీ పేరును G. NARASIMHAW గా మార్చుచేసుకోండి. దాని మొత్తం నెంబర్ 32గా మార్చుచేయడం జరిగింది. ఇది అత్యంత ప్రభావవంతమైన నంబర్. దీని ప్రభావంతో మీరు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు. 2,7,8 మీ లక్కీ నెంబర్లు. మీరు ఈ పేరును 32 రోజులు 32 సార్లు 5 కోర్సులుగా రాసుకోండి. తిరుగులేని జాతకులు అవుతారు.

★★★

నా పేరు కార్తీక్. నేను ఎంటెక్ చేశాను. డేట్ ఆఫ్ బర్త్ క్లియర్‌గా లేదు. కంప్యూటర్ ప్రోగ్రాంలో ట్రయినింగ్ చేశాను. రెండేళ్ల నుంచి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాను. నా ప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయి. నాకు తీవ్రమైన నిరుత్సాహంగా ఉంది. పరిష్కార మార్గం చూపించండి.

– కార్తీక్, విజయవాడ

కార్తీక్ అనే మీ పేరులో వ్యతిరేక ప్రభావం చూపే 6, 3, నంబర్లు ఉన్నాయి. ఇవి దేవతలు, రాక్షసుల వంటి నంబర్లు. వాటి ప్రభావం వలననే మీకు ఉద్యోగం రావడం ఆలస్యం అవుతోంది. మీరు మీ పేరును KARTTIEK అని వాడండి. మీ లక్కీక నంబర్లు 8, 3. మీరు మీ ఇంటిపేరును పూర్తిగా వాడండి. మార్పుచేసుకున్న పేరుతో జాబ్స్‌కి అప్లైచేయండి. వెంటనే ఉద్యోగావకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.

★★★

మా పాప పేరు నవిత. 20-8-2005. మా పాప పేరులోని న్యూమరాలజీ ప్రకారం తగిన మార్పులు సూచించగలరు.

– విఘ్నేష్, మందమర్రి

మీ పాప పేరు NAWATHA అని మార్చుచేసుకున్నట్లయితే... జీవితాంతం ఆమెకు అదృష్టం, ఐశ్వర్యం, సంతోషంతో జీవితాంతం సంతోషంగా ఉంటుంది. ఈ పేరును రోజుకు 23 సార్లు చొప్పున 23 రోజులు 5 కోర్సులు వ్రాయాలి. పాప లక్కీ నెంబర్లు 8, 5. ఇలా చిన్నతనంలోనే పేరును సరిచేయించడం చాలా మంచిది.

★★★

మా బాబు పేరు గోవింద్. డేట్ ఆఫ్ బర్త్ 2-4-1998. ఎటువంటి మార్పులు చేయాలో తెలపండి.

– ప్రకాష్, హైదరాబాద్

ఇందులో ఫ్యామిలీ క్వారల్ నంబర్ 18 ఉంది. అందుచేత ఎప్పుడూ టెన్షన్, యాంగ్జైటీ ఉంటుంది. చదువుకూడా అంతంతమాత్రంగానే సాగుతుంది. మీ బాబు పేరును GOVVIND గా మార్చుచేయిస్తే అతనికి అన్నివిధాలుగా బాగుంటుంది. 7, 5, 6 మీ బాబు అదృష్ట సంఖ్యలు.

★★★

నా పేరు భరత్ రాకేష్, పుట్టిన తేదీ 22-8-1987. నన్ను భరత్, బారు, రాకేష్, రాకీ అని ఇంట్లో, బయట పిలుస్తుంటారు. ఇంటర్ వరకు బాగా మార్కులు తెచ్చుకున్న నేను మూడు సంవత్సరాలనుండి డల్ అయిపోతున్నాను. అపజయాలపాలవుతున్నాను. పరిష్కారం చెప్పండి.

– రాకేష్, పాలకొల్లు

మీ పేరులో సంఖ్యాశాస్త్రం ప్రకారం 16వ నంబర్ ఉంది. వయసు పెరిగే కొద్దీ దీని ప్రభావం వ్యతిరేక ఫలితాలను ఇస్తుంది. వరల్డ్ ట్రేడ్ సెంటర్ 1980లో కట్టారు. అయి తే అది సెప్టెంబర్ 11న బ్లాస్ట్ అయింది. దాని నెంబర్ బ్లాస్టింగ్ నెంబర్. అయితే బారు అనే పేరులో రివర్స్ నెంబర్, రాకీలో డిలే నెంబర్, రాకేష్‌లో ఆరు ఇన్‌టూ మూడు, ఇలా అన్నీ చెడు ప్రభావం చూపే అంకెలే ఉన్నాయి. మొత్తానికి అన్ని పేర్లలోనూ నెగెటివ్ ప్రభావమే ఉంది. మీరు భారతంలో కర్ణుని వలె ఆరు శాపాలకు గురైనట్లు మీకు ఏ పేరులోనూ అనుకూలించే అంశం లేదు. అందుకని మీ పేరులో సూచించిన రాకేష్ అనే ఆంగ్ల అక్షరాలను RAAKESSH గా 22 సార్లు 22 రోజులు 5 కోర్సులుగా చేయండి. ఈ పేరుతో విజయుడవై జీవితాంతం విజయాలను సాధిస్తారు. 4,8,2,5 మీ అదృష్ట సంఖ్యలు.

## కేసీయార్ సంఖ్యాలజీ



తెలంగాణ అంశానికి సుదీర్ఘ విరామం తర్వాత వేడి పుట్టించి, రాజకీయ పార్టీలను తెలంగాణ చుట్టూ తిప్పించిన నాయకుడిగా తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావుకు పేరుంది. 2001 ముందు వరకూ మరుగున పడిపోయిన తెలంగాణకు పదునుపెట్టి... దానిని రాజకీ యమార్గం పట్టించిన కేసీఆర్ వ్యూహ రచన, ఎత్తుగడ ఫలితంగా తొలిసారిగా రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అంశం ప్రస్తావనకు తీసుకువచ్చేలా చేసిన ఘనత ఆయనది. అదేవిధంగా 2004 ఎన్నికల్లో సమైక్యవాదం నినాదంతో ఎన్నికలకు వెళ్లి తెలుగు దేశం పార్టీతో తెలంగాణ అనుకూల తీర్మానం చేయించిన వ్యూహరచయితగా ఆయనకు పేరుంది. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉన్న తెలంగాణా రాష్ట్రసమితిలో 2009 ఎన్నికలు పెను ప్రకంపనలు సృష్టించాయి. ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి చివరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై ప్రకటన చేసే విధంగా పురికొల్పాడు. దీని ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ కోసం కేంద్రం శ్రీకృష్ణ కమిటీ ని కూడా నియమించింది. టీఆర్‌ఎస్‌లో అన్నీ తానై తెలంగాణలో తిరుగులేని నాయకుడయ్యాడు. తెలంగాణ కోసం మడమతిప్పని పోరాటం చేస్తున్నారు. ఎత్తుగడలో నిష్ణాతుడు, మాటల మరాఠీగా పేరున్న టీఆర్‌ఎస్ అధిపతి. కల్వకుంట్ల చంద్రశేఖరరావు. ఆస్తమించే దశలో ఉన్న ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి తిరిగి జీవం పోసిన వ్యక్తిగా కేసీఆర్‌ను చెప్పుకోవచ్చు.

17వ తేదీన పుట్టినవారు లక్ష్యసాధనలో ముందుంటారు. ఇతరులకు సహాయపడే తత్వం వీరిలో చాలా ఎక్కువ. పెద్ద పెద్ద ప్రాజెక్ట్‌లు చేపడతారు. ప్రాక్టికల్‌గా ఆలోచిస్తారు. మంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పుట్టినతేదీ కూడా 17 కావడం విశేషం. కేసీయార్ డెస్టినీ నెంబర్ 2 కావడం వల్ల వీరికి అత్యంత ప్రజాదరణ లభిస్తుంది. అలాగే వీరి పేరులో మొత్తం సంఖ్య 7. ఇది అదృష్టసంఖ్య. ఇందులో 16వ నెంబర్ కూడా ఉండడం వల్ల కొంత వ్యతిరేకత కూడా ఉంటుంది.

KCR అని పిలవడం వీరికి మంచి చేస్తుంది. ఇందులో మంచి నాయకత్వ నంబరు, మంచి Vibration కలిగి ఉన్నది.

K. Chandrasekhara Rao అనే పేరులో ఉన్న 16 ఓవర్స్ వ్యతిరేక ప్రభావం పూర్తిగా సమసిపోయి సానుకూలత ఏర్పడుతుంది.

408, ఉదయ వెన్సర్ అపార్ట్‌మెంట్స్, టి.సి.ఎస్ (మీనాక్షి ఇ పార్క్) వెనక, కొండాపూర్, హైటెక్ సిటీ, హైదరాబాద్-84.
సెల్: 9392426726
9703335056



పి.ఎస్.నెహ్రూ
న్యూమరాలజిస్ట్,




# శృంగార 'యోగ'ం

(గతవారం తరువాయి)

**వ్యాయామం-3**

1) పాదాలను ఎడంగా వుంచి, నిలబడండి. కుడికాలిని ముందుకు జరపండి. పాదాన్ని సరళరేఖపై వుంచండి. మీ ఎడమపాదాన్ని ఈ సరళరేఖకు లంబదిశగా వుంచండి. చేతుల ను వెనక్కి మడిచి నమస్కరిస్తున్న భంగిమలో మీ అరచేతులను జోడించండి. దీంతో మీ ఛాతి పైభాగం, పొట్ట ముందుకు వస్తాయి. మీ భుజాలను క్రిందికి దిగి వుండే విధంగా జాగ్రత్తపడండి. ఒకవేళ మీ అరచే తులను ఈ విధంగా జోడించి వుంచడం కష్టం గా వుంటే, మీ చేతుల మణికట్టును బంధించండి. మీ వీపు క్రింది భాగానికి ఆన్చి వుంచండి.



2) గాలిని పీల్చండి, వీలైనంత వెనక్కి వాలండి. మీ మెడ, ముఖ కండరాలను వదులుగా వుంచండి.

3) ఇప్పుడు నెమ్మదిగా శ్వాస బయటకు వదులుతూ క్రమంగా ముందుకు వంగండి. మీ నుదురు కుడి మోకాలిని తాకేంతవరకు వంగండి. ఈ దశలో బ్యాలెన్స్ తప్పకుండా వుండేందుకు మీ ఎడమకాలిని తిన్నగా వుంచండి. ఎడమకాలి కండరాలను మోకాలి చిప్పపైకి లాగి వుంచండి.

4) మీ శరీర బరువు రెండు కాళ్లకు సమానంగా పంపిణీ అయ్యే విధంగా వుంచండి. మామూలుగా శ్వాసిస్తూ... మీ కుడి మోకాలిని వంచండి. మీ తలను మాత్రం అక్కడు వుంచాలి. మీ కుడి కాలి మడమ, మోకాలి చిప్ప లంబంగా ఒకే సరళరేఖపై వుండేలా జాగ్రత్తపడండి.

5) ఇప్పుడు మీ చేతులను విడదీయండి. ఎడమ చేతిని నడుం వద్ద పెట్టుకోండి. కుడిచేతిని క్రిందికి పెట్టండి. వేళ్ళతో నేలను



ఆనుకొని, మీ కుడివేలు ఎక్కడా వంగకుండా వూహించుకుని, దానివంకే చూస్తూ వుండండి.

6) ఇప్పుడు మీ కుడికాలిని తిన్నగా జరపండి. గాలిని పీలుస్తూ... ఎడమ కాలిని వెనక్కి గాలిలో లేపండి. మీ ఎడమకాలి మడమ, మీ వెన్నెముక ఒకే సరళరేఖలో వుండే విధంగా పెట్టండి. 10 సెకన్లపాటు ఇలా ఉండి నెమ్మదిగా ఎడమకాలిని క్రిందికి దింపి 5వ స్థానానికి రండి. తరువాత ఇదే మాదిరిగా ఎడమవైపు చేయండి.

**వస్తికసాగు (పెల్విస్ స్ట్రెచ్)...**

పొత్తికడుపు క్రిందిభాగాన్ని, మూత్రపిండాలు, తదితర సున్నితమైన అవయవాలు, సున్ని తమైన కండరాలు కలిగిన అస్థిపంజరపు భాగాన్ని పెల్విస్ అంటారు. దీనిని తెలుగులో వస్తికం అంటారు. ఈ ప్రదేశాన్ని సాగదీయ డం, విస్తృతంగా చేయడం, మెలిపెట్టడం తది తర వ్యాయామాలు సెక్స్‌కు చాలా ఉపయోగ కరం. కిడ్నీలు బాగా పనిచేస్తాయి.



అట్లాగే జీర్ణశక్తికి కూడా ఇది చాలా మంచిది. వెన్నెముకకు ఈ వ్యా యా మం ఉత్తేజా న్ని కలిగిస్తుం ది. ప్రసవానం తరం లేదా వయసు మళ్లే దశలో స్త్రీలలో చాలామంది ఈ ప్రదేశంలో స్తబ్దతను ఎదుర్కొంటారు. పొత్తికడుపు క్రింది కండరాలు జవజవలాడిపోవడం, యోని కండరాల్లో బిగి తగ్గిపోవడం ఫలితంగా రతిలో బిగువైన స్పందన కొరవడడం వంటి ఇబ్బందులనెదు ర్కొంటారు. అందుకే ఈ ఎక్సర్‌సైజులు.

1) మోకాళ్ళ మీద నేలపై కూర్చోండి. మీ మోకాళ్ళను దగ్గరగా చేర్చి వుంచండి. పాదాలను వెనక్కి పెట్టండి. మీరు మొండాన్ని తిన్నగా పెట్టి కూర్చోవాలి. అరచే తులను పటంలో చూపిన విధంగా తెరిచి వుంచి నేలమీద ఆన్చండి.

2) ఇప్పుడు నెమ్మదిగా వెనక్కి వాలండి. మోకాళ్ళు దగ్గరగా చేర్చి వుంచే చేయాలి. మీ చేతులను వెనక్కి వంచి, మోచేతులను నేలమీద ఆన్చి, అరచేతులతో మీ పాదాలను పట్టుకొని వెనక్కి వంగండి. మీ పాదాలు, మడమలు, మోకాళ్ళు, తొడలు, పొత్తికడుపు అన్నీ సాగదీయబడుతున్న అనుభూతి మీకు కలుగుతుంది. ఇది మీకు సౌకర్యవంతంగా అనిపిస్తుంటే...

3) నేల మీద ఇంకా వెనక్కి వంగండి. మీ చేతులను విడదీసి, తలమీదుగా పైకి జరపండి. అక్కడ వాటిని మీ చేతుల వద్ద మడవండి. గాఢంగా ఊపిరిపీల్చండి. మీరు ఊపిరిని బయటకు వదులు తున్నప్పుడల్లా, మీ శరీరమంతటా సాగదీస్తున్న ఫీలింగ్ ఏర్పడు తూ వుంటుంది. దీనివల్ల రక్తప్రసరణ పెరుగు తుంది. కాసేపటికి మీకు ఎంతో హాయిగా, రిలాక్స్‌డ్‌గా మత్తుగా వుంటుంది. ఈ భంగిమలో కాసేపు వుండి తిరిగి (2)వ స్థానానికి రండి. తరువాత (1)వ స్థానానికి రండి.

4) కాసేపు రిలాక్స్ అవ్వండి. మీ అరచేతులను నడుముకు ఇరువైపులా వదులుగా వుంచి, మీ మోకాళ్లను పైకి పెట్టి మీ తలను నేలమీద సరళరేఖలో నుంచి ప్రశాంతంగా కాసేపు గడపండి.

5) గాలిని పీల్చండి. మీ రెండు అరచే తులతో మీ కాలి మడమలను పట్టుకోండి. పిదప మీ నడుముని పైకి ఎత్తండి. మీ వస్తిక ప్రదేశంలో కండరాల మీద, లైంగిక అవయవాల మీద మీ దృష్టిని కేంద్రీక రించి, వీలైనంత ఎత్తుకు నడుమును లేపండి. 10 సెకన్లపాటు ఈ విధంగా వుంచి నెమ్మదిగా నేలమీదకు దిగండి. ఈ వ్యాయామాన్ని పూర్తిగా రెండుసార్లు చేయండి.





పైభాగాన్ని పైకి లేపండి. రిలాక్స్ అవ్వండి.

4) మీ కుడికాలిని నేలమీద నుండి 30 సెం.మీలు పైకి లేపండి. మామూలుగా గాలిని పీల్చండి. తరువాత రెండు కాళ్ళను పైకి లేపండి. నడుము పైకి ఎత్తుతూ... లంబదిశగా పైకి లేపండి. తరువాత మీ తలను నేలమీద నుండి పైకి లేపి, మీ చేతులతో ఎడమకాలి మడమను పట్టుకోండి. ఈ దశలో 5 సెకన్లు వుంచండి. ఇదేవిధంగా కుడికాలితో కూడా చేయండి.





వస్థికసాగు (కొనసాగింపు)...

1) వెల్లకిలా పడుకోండి. నుదుము పైకి ఎత్తండి. మోకాళ్ళను ఛాతి వద్దకు తెచ్చుకోండి. అక్కడ పద్మాసన భంగిమలో మోకాళ్ళ వద్ద మడవండి. మీ రెండు పాదాలను వీలైనంత ఎక్కువగా చెరోవైపు బయటకు సాగదీసి వుంచండి. కాలి బొటనవేళ్ళను చేతివేళ్ళతో గట్టిగా పట్టుకోండి.

2) గాలిని పీల్చండి. మోకాళ్ళను పద్మాసన భంగిమలోనే నేలమీదకు దింపండి. కాలిబొటనవేళ్ళను పట్టుకొని వుండటాన్ని మాత్రం వదలొద్దు. గాలిని వదిలిపెట్టి 5 సెకన్లు గడపండి.

3) నెమ్మదిగా మీ తలను వెనక్కి వంచండి. మీరు మీ తలవైపు వున్న వస్తువులను చూడటానికి గాను తలను తిప్పినట్లుగా సాధ్యమైనంత ఎక్కువగా తలను వుంచండి. ఈ క్రమంలో మీ వీపు







## సమస్యలు సమాధానాలు

నాకు ఇటీవల జాండిస్ వచ్చాయి. ఆ సమయంలో సెక్స్‌లో పాల్గొనకూడదని నా స్నేహితులు అన్నారు నిజమేనా?

– ప్రసాద్, హైదరాబాద్

నిజమే జాండిస్ వచ్చినపుడు సెక్స్‌లో పాల్గొనకుండా ఉంటేనే మంచిది. మీరు శృంగారంలో పాల్గొన్నపుడు ముద్దుల ద్వారా, వీర్యం ద్వారా జాండిస్‌కు సంబంధించిన వైరస్ ఒకరినుండి ఒకరికి వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తే ఇద్దరికీ మంచిది.

★★★

నాకు పెళ్లయి చాలాకాలం అయ్యింది. అయితే సెక్స్‌లో మాత్రం ఎలాంటి ఫీలింగ్స్ కలగడం లేదు. ఏదో అవసరానికి అనే విధంగా మా ఆయనతో కలవడం చేస్తున్నాను. మావారు కూడా ఈ విషయంలో నన్ను ఏ మాత్రం ఇబ్బంది పెట్టరు. కానీ నాకు కూడా సెక్స్‌లో ఎంజాయ్ చేయాలని ఉంది. నేను సెక్స్‌లో ఎంజాయ్ చేయాలంటే ఏం చేయాలి?

– నీరజ, వనస్థలిపురం.

సెక్స్ పట్ల కొందరికి కొన్ని రకాల అభిప్రాయాలు ఉంటాయి. మీరు సెక్స్‌ను ఒక శారీరకపరమైన అంశంగా మాత్రమే భావిస్తున్నారు. అందుకే మీరు సెక్స్‌లో అనుభూతిని పొందలేక పోతున్నారు. ఇప్పటికైనా మీరు నష్టపోతుందేమి లేదు. మీ వారికి మీరు ఎలా ఉండడం ఇష్టమో తెలుసుకోండి. మానసికంగా కూడా మీరు సెక్స్‌కు సిద్ధంకండి. అంతేకాదు. సెక్స్ పుస్తకాలు చదవడం, సెక్స్




పరమైన విషయాలు చర్చించడం ద్వారా సెక్స్‌ను ఎంజాయ్ చేయవచ్చు. అలాగే మీలోని బాహ్యజననంగాలను ప్రేరేపించడం ద్వారా సెక్స్‌లో ఉత్తేజాన్ని పొందవచ్చు.

★★★

నాకు ఇటీవలే పెళ్లయింది. ఆయనతో సెక్స్‌లో పాల్గొన్నపుడు నా యోనివద్ద విపరీతమైన నొప్పి వస్తుంది. దీంతో సెక్స్ అంటేనే భయం పట్టుకుంది. మావారు ఫోర్‌ప్లే చేసినంతా వరకు బాగానే ఉంటుంది. ఆయన అంగం నా యోనిలో పెట్టగానే నొప్పి మొదలవుతుంది. దీంతో ఆయనతో సెక్స్‌లో పాల్గొనలేకపోతున్నాను. నా ఈ పరిస్థితికి కారణం ఏమిటీ?

– ఆర్.వి.ఎస్, పరకాల

కొంతమందికి శృంగారం అంటే ఒక విధమైన భయం ఉంటుంది. దీంతో యోని కండరాలు బిగుతుగా తయారై అంగప్రవేశం సమయంలో నొప్పి వస్తుంది. అలాగే కొత్తగా పెళ్లయివాళ్లలో కన్నెపొర చిరగడంవల్ల రక్తం వచ్చే అవకాశం దీంతో వారికి మరింత భయం పట్టుకుంటుంది. అదే భయంతో సెక్స్‌లో పాల్గొనడం వల్ల ఇలాంటి సమస్యలే వస్తాయి. ఈ సమస్యనుండి భయటపడడానికి వివిధరకాలైన జెల్ ఉపయోగపడతాయి. సెక్స్‌లో పాల్గొనే ముందు యోనిలోపల రాసుకోండి సులువుగా అంగప్రవేశం అవుతుంది.

★★★

నావయసు 20 సంవత్స రాలు. నా పురుషాంగం పూర్వ చర్మం వెనుకకు వెళ్లడం లేదు. దీంతో హస్తప్రయోగం చేసుకున్న ప్రతిసారి విపరీతమైన నొప్పితో బాదపడుతున్నాను. నా సమస్యకు పరిష్కారం చూపండి.

– వి.జె.ఎమ్, రేణిగుంట

మీది పెద్ద సమస్యేమీకాదు. చాలా చిన్నసమస్య చాలా మందిలో ఉండే సమస్య. దీనికి బాధపడవలసిన అవసరంలేదు. మంచి డాక్టర్‌ను సంప్రదిస్తే చిన్న సర్జరీ చేయడం ద్వారా మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు. దానివల్ల ఎలాంటి ఇబ్బంది కూడా ఉండదు.


డా॥ హిప్నో కమలాకర్

ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి

సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్



మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిషిత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

ఫోన్: 040-27623310, 27623320, సెల్: 98491 30141

## తెలుసుకోండి 'లా'

# మహిళా రక్షణే ధ్యేయంగా...
# గృహహింస చట్టం

నాకు నలుగురు మామలు. 2వ వాడు కొంత ఆర్థికంగా వెనుకబడ్డాడు. ఇతనికి వ్యాపారం కోసం నేను సహాయం చేశాను. తరువాత అతనికి పెళ్ళికాకపోవడంతో సంపాదనలో కొంత డబ్బు ఫిక్స్ డిపాజిట్ చేశాడు. దీనికి నామినీ కింద నా పేరు పెట్టాడు. తరువాత అనివార్య కారణాల వల్ల చనిపోయాడు. ఇప్పుడు నా పేరు నామినీగా పెట్టిన డిపాజిట్ ఎవరికి చెందుతుంది?

– ఐ.లక్ష్మీనారాయణ, ఎ.వి.బి.పురం, కూకట్‌పల్లి, హైదరాబాద్

మీరు రాసిన విషయాలన్నీ బాగానే వున్నాయి. కానీ కొన్ని చట్టాలు నామినీ అనగా ఏజెంటు



మాత్రమే అని పేర్కొంటాయి. కోల్‌కతా కోర్టు 1991 సంవత్సరంలో, సుప్రీం కోర్టు 2005 సంవత్సరంలో ఇచ్చిన తీర్పు ప్రకారం వారసులకు అంటే తల్లి, తండ్రి మాత్రమే. హక్కు లేదా నామినీ కింద మీ పేరు ఉన్నదని చెప్పారు. ఇంకా కొన్ని ఆర్.బి.ఐ సర్క్యులర్ ప్రకారం డిపాజిట్ చేసిన వ్యక్తి చనిపోయినపుడు నామినికి ఇవ్వాలి అనే కొన్ని కేసులు సుప్రీం కోర్టులో పెండింగులో ఉన్నాయి.

★★★

నా భర్త చాలా దుర్మార్గుడు. మానసికంగా, ఆర్థికంగా నన్ను ఇబ్బందులు పెడుతున్నాడు. ఇంట్లోనుంచి బయటకు వెళ్ళగొట్టాడు. ఈ సమస్యల నుండి బయటపడడానికి పరిష్కారం చెప్పగలరు.

– లలిత, బోరబండ, హైదరాబాద్

మీ భర్త ఎందువల్ల దుర్మార్గానికి పాల్పడుతున్నాడో మీరు చెప్పలేదు. మీ పెళ్ళి పెద్దలు చేసిందా లేక ప్రేమ వివాహమా, మీ భర్త తల్లిదండ్రులు ఇతరులు సహకరించారా లేదా తెలియజేయలేదు. మీ అత్తమామలు అన్నదమ్ములు సహకరిస్తున్నట్లయితే అందరిపై గృహ హింస కేసు పెట్టవచ్చు. వరకట్నం వేధింపులయితే ఆ కేసు పెట్టవచ్చు. మీమ్మల్ని గాయపరిచి, మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పెట్టినట్లయితే మీరు కోర్టు ద్వారా సెక్షన్ కింద 22 గృహహింస చట్టం కింద జరిగిన అన్యాయానికి నష్టపరిహారం రాబట్టుకోవడానికి అవకాశం ఉంది. ఒక మంచి న్యాయవాదిని సంప్రదించి కేసుపెట్టండి.

★★★

నా భార్య నాపై కోర్టులో కేసు వేసింది. ఆ కేసు తాలూకా సమన్లు నాకు అందాయి. కేసులో కారణాలేమిటో తెలీదు. నేనొక న్యాయవాదిని సంప్రదిస్తే కోర్టులో ఉన్న పత్రాలు తీసుకోవడానికి ఖర్చులకుగా రూ.500 అడుగుతున్నాడు. పరిష్కారం చెప్పగలరు.

– మల్లయ్య, వారాసిగూడా, సికింద్రాబాద్

మీకు కోర్టు సమన్లు వచ్చినప్పుడు దానితో కోర్టులో వేసిన కాగితాలని ఉచితంగా జిరాక్స్ కాపీతో ఇవ్వవలసింది. కానీ ఇవ్వలేదన్నారు. కనుక మీరు సమన్లలో ఉన్న తేదీ ప్రకారం వాయిదాకు కోర్టుకు వెళ్ళి జడ్జిగారికి చెబితే పూర్తి పేపర్లు ఇప్పిస్తారు. పోలీసు ద్వారా కేసయితే స్టేషనులో అయినా ఉచితంగా పేపర్లు తీసుకునే అధికారం మీకుంది.

★★★

ప్రభుత్వం వారు నాకు 20 సంవత్సరాల క్రిందట రెండు ఎకరాల పట్టాభూమిని స్వాధీనం చేశారు. అయితే దానిని నా ఆర్థిక పరిస్థితులు బాగోలేక మా గ్రామంలో ఒక వడ్డీ వ్యాపారి దగ్గర ఆ భూమి పట్టా సర్టిఫికెట్ ఇచ్చి ఒక లక్షా యాభైవేల రూపాయలు అప్పుగా తీసుకున్నాను. అయితే ఆ వ్యాపారి ఇప్పుడు నా వద్ద తాకట్టుగా తీసుకున్న భూమిని వేరే వాళ్లకు అమ్మేశాడు. నేను అడిగితే తన వద్ద ఏమీ లేదంటున్నాడు. నిర్లక్ష్యంతో సమాధానం చెబుతున్నాడు. ఇప్పుడు నా పరిస్థితి ఏమిటి? నా పట్టా భూమిని ఇతరులు అలా అమ్ముకోవచ్చా? నా పట్టా భూమి నాకు తిరిగి వచ్చేదెలా? పరిష్కార మార్గం తెలపండి... వారం వారం మీ సమాధానాలు సూర్య ఆదివారం సంచికలో చదువు తున్నాను. చాలా బాగుంటున్నాయి. ఎందరికో మీరు పరిష్కార మార్గం సూచిస్తున్నారు. నా సమస్యకు కూడా మీరు తగిన మార్గం సూచించండి.

– వివేకానంద, వరంగల్

మీరు ఆర్థిక పరిస్థితుల గురించి వివరంగా చెప్పలేదు. మీరు తీసుకున్న అప్పు కూడా ఎలాంటిదో చెప్పలేదు. మీరు మీ పట్టా సర్టిఫికెట్‌ను తాకట్టు పెట్టిన విధానం కూడా చెప్పలేదు. వెంటనే మీరు ఆలస్యం చేయకుండా మీ జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయండి. అప్పుడు మీ సమస్యకు కొంత వరకైనా పరిష్కారం లభించగలదు. వివరాలు సరిగ్గా రాయకుంటే ఇంతకన్నా నేను ఎటువంటి పరిష్కారమార్గాన్ని సూచించలేను. సమాధానాలు మీకు అనుకూలంగా




రాయాలంటే మీరు పంపించే ప్రశ్నల వివరాలు కూడా సవ్యంగా ఉండాలి. అప్పు తీసుకున్నాను అని చెబుతుంటారు. అది ఎటువంటి అవసరాల నిమిత్తం అని మీరు రుణపత్రంపై రాసి ఉన్నారు? అలాగే ఎన్నాళ్లలో తీర్చేస్తానని చెప్పారు. మీరు లిఖితపూర్వకంగా గడువులోగా చేసిన అప్పును తీర్చకపోతే... మీ భూమి వాళ్ల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోమని ఏదైనా రాసి ఉన్నారా? ఇటువంటి సున్నితమైన విషయాలను చాలా జాగ్రత్తగా తెలియజేయండి.


జి. బాల బ్రహ్మచారి

బి. కామ్ ఎల్.ఎల్.బి

సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్

ఫోన్: 9553908959, 9391163502



# జిహ్వా వహ్వా



## స్వీట్ వెజిటెబుల్ బాత్

**కావలసిన పదార్థాలు...**

**కాలీఫ్లవర్ పువ్వు చిన్నది** - 1
**బీన్స్ (తాజావి)** - 50
**కాప్సికమ్ బెంగుళూరు మిర్చి** - 1
**ఉల్లిపాయ చక్రాలు** - 2
**పైనాపిల్ స్లైసెస్** - 5
**రైస్‌ఫ్లోర్** - రెండు టీ స్పూన్లు
**రిఫైండ్ ఆయిల్** - 50 గ్రా॥
**ఉప్పు** - రుచికి సరిపడినంత
**చిన్న క్యారెట్లు** - 2
**టోమాటో కెచప్** - రెండు టీ స్పూన్లు
**చిల్లీసాస్** - రెండు టీ స్పూన్లు
**ఆరెంజ్ జ్యూస్** - రెండు టీ స్పూన్లు
**చింతపండు రసం** - ఒక టీస్పూన్లు

**తయారు చేయు విధానం...**

కాలీఫ్లవర్ పూలను కొద్దిగా కాడతో తుంచుకోవాలి. వాటిని ఉప్పునీటిలో కాని వేడి నీటిలో వేసుకుని పావు గంట సేపు ఉంచాలి. తర్వాత వాటిని బయటకు తీసి పావు గంట ఆరబెట్టాలి. క్యారెట్ ముక్కలు చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఉల్లిపాయలను రౌండ్ గాకట్ చేసుకోవాలి. కాప్సికమ్‌ను కూడా చిన్నవిగా పొడవుగా కట్ చేసుకోవాలి. కార్న్‌ఫ్లోర్ మూడు టీ స్పూన్లు కొంచెం వేడి నీటిలో కలుపుకుని పేస్టులా తయారు చేసుకోవాలి. స్వీట్ పేస్ట్ కొంచెం చేయాలి. అందులో స్టౌపై పాన్ వుంచి అందులో 2 స్పూన్ల ఆయిల్ వేసి వేడి చేసి అందులో కట్ చేసుకున్న వెజిటబుల్స్ అన్నీ వేసి అందులో ఈ స్వీట్ పేస్ట్‌ని వేసి కలుపుకోవాలి. కొంచెం ఉప్పు వేసుకోవాలి. అన్నింటిని సన్నని సెగ మీద వేగనివ్వాలి. పావు గంట తరువాత దించుకుని చల్లారనివ్వాలి. స్వీట్ వెజిటబుల్ పేస్ట్ బజారులో దొరుకుతుంది. అది ఈ మగ్గిన కూరగాయలతో, కార్న్‌ఫ్లోర్ పేస్ట్ వేసి కలపాలి. మళ్లీ అన్నింటిని కలిపి ఒక గిన్నెలో వేసుకుని మూడు నిమిషాలు మూతపెట్టి ఉడకనివ్వాలి. ఉడికిన తరువాత దించుకుని పైన చెప్పి స్వీట్ పేస్ట్ వేయాలి. టమోటాకెచప్, చిల్లీసాస్, ఆరెంజ్‌జ్యూస్, పైనాపిల్ జ్యూస్, చింతపండు రసం వీటన్నింటినీ కలిపి ఒక గిన్నెలోపోసుకుని బాగా కలుపుకోవాలి. కూరలు ఉడికిన తర్వాత దించుకుని అందులో పైన చెప్పిన వాటన్నింటినీ కలిపేసుకుని స్టౌమీద పెట్టుకోవాలి. 2 లేదా మూడు నిమిషాలు అలా వుంచేసి దించేసుకోవాలి. ఒక వెడల్పాటి గిన్నె తీసుకుని అందులో పదార్థాన్ని వేయాలి. దానిపైన స్వీట్ పేస్ట్‌ని కొద్దిగా వేసుకోవాలి. ఇది తియ్యగా, కారంగా, పుల్లగా ఎంతో టేస్ట్‌గా వుంటుంది.

## బొబ్బర్ల వడలు

**కావలసిన పదార్థాలు...**

బొబ్బర్లు - అరకిలో
తోటకూర - రెండు కట్టలు
ఉల్లిపాయలు - రెండు
కరివేపాకు - ఒక కట్ట
వెల్లుల్లి పేస్ట్ - నాలుగు స్పూన్లు
ఉప్పు - తగినంత
పచ్చిమిరపకాయలు - ఆరు
వంటసోడా - చిటికెడు
నూనె - వేయించడానికి సరిపడినంత



**తయారు చేయు విధానం...**

ముందుగా బొబ్బర్లను ఒక గంట పాటు నానబెట్టుకోవాలి. తరువాత వాటిని మెత్తగా రుబ్బుకోవాలి. అందులో తోటకూరను, ఉల్లిపాయలను సన్నగా తరిగి వేసుకోవాలి. కరివేపాకు, పచ్చిమిర్చి కూడా వేసుకోవాలి. వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, వంటసోడా వేసి కలుపుకుని ముద్దలాగా చేసి పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాత్రలో నూనె వేసి కాస్త వేడి అయ్యాక బొబ్బర్ల మిశ్రమాన్ని చేతిపైన వేసుకుని వడల మాదిరిగా చేసుకుంటూ నూనెలో దోరగా వేయించుకోవాలి.

## సోయా రస్‌వాలా



**కావలసిన పదార్థాలు...**

**అనపకాయ** - 1
**శెనగపిండి** - 100 గ్రా॥
**వంటసోడా** - చిటికెడు
**ఆవాలు** - 2 గ్రా॥
**అల్లం వెల్లుల్లి** - ఒకటిన్నర స్పూన్
**కొబ్బరి** - 1 చెక్క
**పచ్చిమిర్చి** - 6
**ఇంగువ** - చిటికెడు
**కారం** - 1 టీస్పూను
**నువ్వులు** - 20 గ్రా॥
**ఎండుమిర్చి** - 3
**కొత్తిమీర** - 2 కట్టలు
**నూనె, ఉప్పు** - తగినంత

**తయారు చేయు విధానం...**

అనపకాయను చెక్కు తీసి తురుముకొని కొంచెం ఉప్పు కలిపి అరగంట వదిలేయండి. ఈ తురుములోని నీరంతా ఇంకి పోతుంది. కొబ్బరి చెక్కను కూడా తురిమి ఉంచుకోవాలి. ఒక బాణలిలో కొబ్బరికోరు, శెనగపిండి, తినేసోడా, పచ్చిమిర్చి అనపకాయను చెక్కు తీసి తురుముకోవాలి. కొంచెం ఉప్పు కలిపి అరగంట వదిలేయాలి. ఈ తురుములోని నీరంతా ఇంకి పోతుంది. కొబ్బరి చెక్కను కూడా తురిమి ఉంచుకోవాలి. ఒక బాణలిలో కొబ్బరికోరు, శెనగపిండి, తినేసోడా, పచ్చిమిర్చిముక్కలు, అల్లం వెల్లుల్లి కలిపి వేయించండి. ఇందులో అనపకాయ తురుము, కారం కలపాలి. ఈ మిశ్రమాన్ని వుండలుగా కానీ, వెజ్‌బుల్లెట్ల మాదిరిగా కానీ చుట్టుకుని నూనెలో వేయించాలి. వీటిని ముటియాలు అంటారు. బాణలిలో కాస్త నూనె పోసి ఆవాలు, ఇంగువ, నువ్వులు, ఎండుమిర్చితో తాలింపు ఇచ్చి ముటియాలు కలిపి, కొత్తిమీర చల్లాలి. ముక్కలు, అల్లం, వెల్లుల్లి కలిపి వేయించాలి. ఇందులో అనపకాయ తురుము కారం కలపండి. ఈ మిశ్రమాన్ని ఉండలుగా కానీ, వెజ్ బుల్లెట్ల మాదిరిగా కానీ చుట్టుకుని నూనెలో వేయించండి. వీటిని 'ముటియాలు' అంటారు. బాణలిలో కాస్త నూనె పోసి ఆవాలు, ఇంగువ, నువ్వులు, ఎండుమిర్చితో తాలింపు ఇచ్చి ముటియాలు కలిపి, కొత్తిమీర చల్లండి.

ఈ వారం కథ

# అమాయక చంద్రం...

– ఉండ్రాల రాజేశం

సరిగ్గా ఉదయం 5 గంటలకు సెల్‌ఫోన్ మోగుతుంది. చంద్రం నిద్రలోంచి లేచి ఫోన్ రిసీవ్ చేసుకున్నాడు. “చంద్రం నేను నాయనను మాట్లాడుతున్నా... నాయనమ్మకి సీరియస్‌గా ఉంది. త్వరగా ఊరికి రా” అవతలి నుండి వాళ్ళ నాన్న. “సరే నాన్నా” అని చెప్పి ఆఫీస్‌లోని తన తోటి ఉద్యోగి శంకర్‌కి ఫోన్ చేసి “ఈరోజు ఊరెళుతున్నాను. ఆఫీస్‌కు రాలేన”ని చెప్పాడు.



డ్రెస్ బ్యాగులో సర్దుకొని బాత్రూంలోకెళ్ళి స్నానం చేస్తుండగానే మళ్లీ ఫోన్... గబగబా స్నానం చేసి ఫోన్ ఎత్తాడు. “ఏరా చంద్రం వస్తున్నావా... నాయనమ్మ కలవరిస్తోందిరా” ఈసారి అమ్మ. “అమ్మా నేను బయలుదేరుతున్నా... నాయనమ్మకు ఏమీకాదు. టెన్షన్ పడకండి” అని ఫోన్ పెట్టేసి బస్టాండ్ చేరుకొని బస్సుకోసం ఎదురు చూస్తే... బస్సు ఎంతకూ రాదు.

చంద్రం ఊరు అనంతగిరికి ఒకే ఒక్క బస్సు తిరుగుతుంది. అది కాస్తా రిపేరుకు గానీ వస్తే ఇక బస్సులే ఉండవు. కానీ, నర్సింగాపురం వెళితే... రెండు కిలోమీటర్ల కాలినడకతో ఇంటికి చేరుకోవచ్చు. ఇక నర్సింగాపురమైనా వెళ్ళాలనుకున్నాడు. అంతలోనే బస్సు వచ్చింది. చంద్రం బ్యాగు తీసుకొని డోర్ వద్దకు రాగానే బిలబిలమంటూ జనం గుమిగూడారు. బస్సులోంచి కండక్టర్ “ఎత్తండి సార్, ఎత్తండి” అని అరిచాడు. చంద్రం కు అర్థం కాక, ముందున్న ముసలావిడను ఎత్తమంటున్నాడేమోనని నడుం పట్టి ఎత్తాడు. ముసలావిడ వెనక్కి తిరిగి చంద్రం చెంప చెల్లుమనిపించి తిట్టుకుంటూ లోపలికెళ్లింది.

ఆవిడ ఎందుకు కొట్టిందో అర్థం కాలేదు. సాయానికెళితే ఏదో అయ్యిందన్నట్టు... అనుకుంటూ బస్సెక్కాడు. లోపల ఒకతను కండక్టర్‌కు ‘నత్తి’ అని చెప్పాడు. అప్పుడు గానీ చంద్రానికి అర్థం కాలేదు. అయన అన్నది ‘ఎత్తండి’ కాదని, ‘ఎక్కండి’ అని. చంద్రం కు తాను చేసింది తప్పనిపించింది.

నర్సింగాపురానికి టిక్కెట్ తీసుకున్నాడు. అంతలోనే మళ్లీ ఫోన్ “ఏరా చంద్రం వస్తున్నావా... ఎక్కడున్నావు” ఈసారి బసవన్న మాట్లాడాడు. చంద్రం కోపంతో... “కొద్ది గంటల్లో ఇంట్లో ఉంటా మళ్లీ ఫోన్ చెయ్యకండ”ని గద్దించాడు.

చంద్రం జేబులో పెట్టుకొని బస్సులు జనం ఎక్కువగా ఉండడం చేత పైన రాడ్‌ను పట్టుకొని నానమ్మ చిన్నప్పుడు అన్నం తినిపించిన సంఘటనలు, స్కూల్‌కు పంపిన సన్నివేశాలు గుర్తు చేసుకుంటుండగానే బస్సు ముందు లారీ అడ్డంగా ఆగడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు.

చంద్రం పట్టు సడలి ఎదురుగా నిలుచున్న ముసలావిడపై మళ్లీ పడ్డాడు. ఆవిడ కిందపడింది. పైన చంద్రం ఉన్నాడు. రెండు చేతులతో చంద్రంను గట్టిగా తోసింది. మెల్లగా కళ్ళు తెరిచి “డ్రైవర్ ఏం నడుపుతావు బస్సు” అన్నాడు. బస్సులోని వాళ్ళు “డ్రైవర్, లారీకి ఢీ కొట్టాలా ఏంటి. నీవు బస్సులో సరిగ్గా నిల్చో, బుద్ధి లేదా నీకు” అని చంద్రంను తిట్టారు.

ఇక చంద్రం మారుమాట్లాడకుండా నిలుచున్నాడు. అంతలోనే రామడుగు గ్రామం వచ్చింది. బస్సులోంచి కొందరు దిగారు. తన పక్క సీటు ఖాళీ అవడంతో తాను కూర్చోబోయాడు. అంతలో చంద్రం చేయి పట్టి లాగి ముందుకు తోశారు. ఎవరా అని చూస్తే... మళ్లీ ఆ ముసలావిడే. “ఏమైంది నా వెంట పడ్డావు. నేను కూర్చోవద్దా” అన్నాడు చంద్రం.

“ఇది ఆడవాళ్ళ సీటు, చదువుకోలేదా” అన్నది ముసలావిడ. చంద్రం కోపంతో... “మగవాళ్ళ సీట్లలో ఆడవాళ్ళను లేపు మరి” అన్నాడు.

“నీకేమైనా పిచ్చా! మతి భ్రమించిందా!!” అని మళ్లీ చంద్రంను ప్రయాణీకలందరూ తిట్టారు.

ఇక చేయాలో అర్థం కాలేదు చంద్రానికి. కళ్ళు మూసుకొని మౌనంగా నిలుచున్నాడు. అంతలోనే నర్సింగాపురం గ్రామం రాగానే బస్సు ఆగింది. ఇక దిగాలని బ్యాగు తీయబోయాడు. అంతలోనే మళ్లీ ఆ ముసలావిడ బస్సు దిగుతుంది.

అమ్మో! నేను గనుక ఇక్కడ దిగితే నాతో ఎందుకు దిగుతున్నావని ముసలావిడతో గొడవెందుకని బస్సు దిగక, బస్సు కొద్ది దూరం పోగానే, “ఆపండి, నేను దిగాలి” అన్నాడు.

బస్సులోని ప్రయాణీకులు “నీవు ముసలావిడ వెనకాలే దిగుతున్నావు. ఏంటి సంగతి. బస్సు పోనివ్వండి” అన్నారు. “లేదండీ! టికెట్ నర్సింగాపురం కు తీసుకున్నాను. మా గ్రామం ‘అనంతగిరి’” అన్నాడు. అప్పుడు బస్సు ఆపారు. బ్యాగు తీసుకొని చంద్రం బస్సు దిగాడు. ‘చూస్తే... కిలోమీటర్ దూరం ఉంది నర్సింగాపురం. మళ్లీ రెండు కిలోమీటర్లు వెళ్ళి అనంతగిరికి వెళ్ళాలి’ అనుకుంటూ బాధతో నడుస్తున్నాడు. చంద్రం ఎదురుగా వస్తున్న తెలిసిన గ్రామస్తులు “బాగున్నావా చంద్రం” అంటే... “బాగున్నాను” అని బదులిస్తూ... గ్రామంలోకి వెళ్ళాడు.

ఇంటి వద్ద ‘చంద్రం వస్తాడా? రాడా?’ అని అన్నయ్య ఆందోళన మళ్లీ ఫోన్ చేస్తే... కోప్పడతాడేమోనని భయం వ్యక్తం చేస్తుండగా... ‘నేను రమ్మన్నాగా వస్తాడని, అమ్మ మాట వింటాడని’ అమ్మ అంటుండగానే చంద్రం వాకిట్లోకి వచ్చాడు.

జనం ఇంట్లో నిండుగా ఉన్నారు. చంద్రం కంగారుగా నానమ్మని కలవాలని లోనికి వస్తున్నాడు. అంతలో గట్టి అరుపుతో “ఏరా! వెధవ మళ్లీ ఇక్కడికి వచ్చావా గాడిదా, నిన్ను చంపుతా” అంటూ ఒకావిడ ముందుకొచ్చింది. చంద్రం ఠక్కున బ్యాగు వదిలి గజగజా వణుకుతూ ఆమె వైపు చూశాడు. ఆవిడి బస్సులోని ముసలావిడే.

ఆవిడను అందరూ ఆపి ఏమైందన్నారు. ఆవిడ “బస్సులో నా నడుము పట్టుకున్నాడు. నామీద పడ్డాడు. నన్నే చూశాడు. మళ్లీ నాకోసం ఇంటికి వచ్చాడు” అన్నది.

అది విని అందరు నవ్వుతూ... “మీరు ఎదరు చూస్తున్న చంద్రం ఇతనే” అనగానే... కర్రదించి ముసలావిడ “నా పేరు రాములమ్మ, ఏమనుకోకు చంద్రం. మంచి అమాయకుడిలా ఉన్నావు. ఎదురు మాట్లాడలేవు. నీవు మాకు బాగా నచ్చావు. మా మనవరాలు స్వాతికి సరైన జోడువి” అన్నది.

ఆ మాటలకు చంద్రం తేరుకొని “మీరెవరు, స్వాతి ఏమిటి? నానమ్మా అంటూ లోనికెళ్ళాడు. నేను బాగానే ఉన్నాను. నీ పెళ్ళి చూసి చచ్చిపోతా బిడ్డా” అన్నది. అంతలో కలావతి

(మిగతా 28వ పేజీలో)

## నిజం
It's True
CRIME STORY

# డాబర్‌మన్ డాగ్

"ఆ రోజు వేకువజామున శ్రీధర్ చంపడం నేను కళ్లారా చూశాను. ఆ హత్యలో హంతకుడు, సాక్షుల కోసం పోలీసులు జల్లెడ పట్టినా దొరకలేదు. కనీసం ఆచూకీ కూడా లభించలేదు. చూసినవారు లేనందున కేసు నత్తలా అయిపోయింది. అసలు హంతకుడు ఎవరికి తెలియకుండాపోయాడు. ఇక్కడ పెద్ద విశేషమేమిటంటే... హత్యకు గురైన మార్వాడి ధనిక్‌లాల్ కుటుంబీకులు హంతకుడైన శ్రీధర్‌నే అసలు హంతకుడని నమ్ముతున్నారు. అతడిని తీసుకొని పోలీసుల వద్దకు పదేపదే వెళుతున్నారు. శ్రీధర్ కూడా పోలీసులకు... అయ్యా తేల్చండి. హంతకున్ని పట్టుకొని ఉరితీయండి అని కృత్రిమ నటనతో డిమాండ్లు చేస్తున్నాడు. తలుచుకుంటే ఎంతో బాధగా ఉంది" చెప్పాడు సునీల్.

"రేయ్ సునీల్, నీకు చాలాసార్లు చెప్పాను. నీవు పొగమంచులో చూసిన హత్య నీకు తప్ప వేరెవ్వరికీ కని పించకపోవచ్చు. రోడ్డు మీద జరిగిన హత్య. శ్రీధర్‌నే నీవు చూశావు. ఎందుకంటే మనకళ్లెదుటే తిరిగేవ్యక్తి. అతడు ఎలా ఉన్నా నీవు ఇట్టే పోల్చుకోగలవు. కానీ, శ్రీధర్ చంపాడని నీవు పోలీసులకు చెబితే చాలా ప్రమాదం. అతడి కుటుంబం చాలా తేడా మనుషులు. ఏ చిన్న తగువు అయినా కత్తులు, బాకులతో దిగిపో తారు. వాళ్లంటేనే కాలనీలో అందరికీ భయం. నిన్ను, నన్ను కలిపి చంపేస్తారు. వాడి విషయం ఎక్కడా చెప్పకు. మరోసారి వాడి పేరు ఎత్తితే ఊరుకోను" తండ్రి కోపంగానే చెప్పాడు.

"పోలీసులే ఈరోజు కాలనీకి వచ్చి... ఆరోజు మార్నింగ్‌వాక్ వెళ్లిన వాళ్లను మరోసారి అడిగారు. నన్ను కూడా అడిగారు. నేను వాకింగ్ చాలాకాలంగా మానుకున్నానని చెప్పాను. శ్రీధర్ విషయం ఎత్తనేలేదు".

"అన్నట్లు ఈముసలి డామర్‌మన్‌డాగ్‌ను ఎక్కణ్నించో తెచ్చి పెంచుతున్నావంట ఎందుకురా. ఎవర్నైనా కరిస్తే లేనిపోని గొడవలు. దాన్ని వదిలేసి రా. మనకెందుకురా అంతపెద్ద కుక్కలు. వాటిని పోషించలేం. అంతగా కుక్కలపై మోజుంటే జూలు కుక్కను పట్టుకురా!"

సునీల్ తన చేతిలో గొలుసును గుంజుకుంటున్న డాబర్‌మన్‌ను ఈడ్చుకుంటూ రోడ్డు ఎక్కాడు. అప్పుడే కారులో మార్వాడి భార్య, కొడుకు వెళుతూ కనిపించారు. పక్కనే కారు ఆగింది. "బేటా ఎవరైనా కుక్కను పెంచితే చిన్న పిల్లగా ఉన్నప్పుడు తెచ్చి పెంచుతారు. మరి నీవు ఏంటి ఇలా చావుకు దగ్గరైన ముసలి కుక్కను పెంచుతున్నావు" మార్వాడి ధనిక్‌లాల్ భార్య అడిగింది.

"మాం! ఇది ఎందరో హంతకులు, దొంగల్ని పట్టుకుందట. పోలీస్ డ్యూటీలో రిటైర్ అయిపోయిందని హోమ్‌కి పంపేశారు. నేనడిగితే నాకిచ్చేశారు. దీనికి పలు ట్రైనింగ్‌లు ఇచ్చి ఉన్నారు. వాటిని మనం అధ్యయనం చేస్తే వేరే కుక్కలకు నేర్పవచ్చు".

ఆమె నవ్వేసింది. "నువ్వు ఏదో ఒకరోజు ఏదో ఒకటి సాధిస్తావు. నీ చదువు, నీ ర్యాంకులు ఊరకపోవుకదా!" ఆమె మెచ్చుకుంటుండగానే కారు కదిలిపోయింది. కారు కనుమరుగయ్యేవరకు చూశాడు సునీల్. 'ధనిక్‌లాల్ అచ్చా ఆద్మీ, ఆయన భార్య హస్రత్ బహుత్ అచ్చా. వారికి న్యాయం చేయాలి. అందుకే ఈ ముసలి కుక్క' అని గొణుక్కుని లోలోపల నవ్వుకున్నాడు.

డాబర్‌మన్‌ను వదిలేసి వచ్చేయమని తండ్రి నిత్యం పోరుతూనే ఉన్నాడు. దాన్ని తానుగా గొలుసు వదిలేస్తే పారిపోతుంది. కానీ, సునీల్ తప్పితే వేరెవ్వరినీ దగ్గరికి రానీయడం లేదు. అదో సమస్యగా మారింది.

"రేయ్ ఏదో జాబ్ చూసుకోకుండా కుక్కలు, నక్కలు పెంచడం ఏమిట్రా? అన్నట్లు నువ్వు కాలనీ డస్ట్‌బిన్‌లో ఉండే పారేసిన వస్తువులు తెచ్చి ఈ దిక్కుమాలిన కుక్కకు వాసన చూపించి వదిలితే అది ఆ డస్ట్‌బిన్ వద్దకు వెళుతోందట, మీ అమ్మ చెప్పింది. ఎందుకొచ్చిన పనులు వదిలేయ్‌రా! దాని అరుపు కర్ణకఠోరంగా ఉంది" తండ్రి వేకువజామునే కొడుకుపై కారాలు మిర్యాలు నూరసాగాడు. అంతలోనే పోలీసులు వచ్చారు.

"ఇక్కడ సునీల్ ఎవరు? మీ వద్ద మా పోలీస్ కుక్క ఉందట. దాన్ని ఒకసారి చూపించండి" అని బిలబిలమని లోపలికి వచ్చారు. సునీల్ కుక్కను పోలీసులకు అప్పగించాడు.

"నువ్వు మాతో బయల్దేరు. ఇది ధనిక్‌లాల్ హత్యకేసులో హంతకుడిని పసిగట్టలేకపోయింది. ముసలిది అయిపోయింది. దీన్ని విధుల నుంచి తప్పించేశాం. నువ్వు ముచ్చటపడి తెచ్చావు. అయితే దీనిని మా కానిస్టేబుల్ గమనించాడట. ఇది తరుచూ మార్వాడి ఇంటి వైపు చూసి పదే పదే అరుస్తోందట. ఇదేమైనా పసిగట్టిందేమోనని వచ్చాం" గుక్కతిప్పుకోకుండా చెప్పాడు ఇన్‌స్పెక్టర్.

"మార్వాడిని చంపినవాడు కూడా మార్వాడి ఇంట్లో ఉన్నాడా సార్?" సునీల్ అయోమయంగా చూస్తూ అడిగాడు.

"ఒకసారి కుక్కను వదులు" అని చెప్పి ఇన్‌స్పెక్టర్ కుక్క గొలుసు విప్పించాడు. అంతే ఆ కుక్క పరుగులు తీసింది. దాని వెంటపడ్డారు పోలీ సులు. అక్కడికి చేరువలో ఉన్న మార్వాడి ఇంటికి దూసుకొని వెళ్ళి అక్కడే ఉన్న శ్రీధర్‌పై పడింది. వెంటనే సునీల్ కుక్కను పట్టుకుని వెనక్కి లాగాడు. కుక్క మీదపడడం, పోలీసులు రావడం ఇవన్నీ చూశాక శ్రీధర్ వారిని తోసుకుని బయటికి పరుగులు తీశాడు. వెంటనే పోలీసులు శ్రీధర్‌ను పట్టుకొని వ్యాన్ ఎక్కించారు. కొద్దిపాటి ఇంటరాగేషన్‌తో మార్వాడిని ఎందుకు చంపాడో ఒప్పేసుకున్నాడు. కేవలం డబ్బుకోసం పదిలక్షల బ్యాగ్‌తో ట్రైన్ దిగి వస్తున్న మార్వాడి... వాకింగ్‌లో శ్రీధర్ కనిపిస్తే పట్టుకోమని ఇచ్చాడు. పొగ



మంచు కారణంగా వెంటనే రోడ్డు పక్కన పడున్న విరిగిన సీసాను మార్వాడి గొంతులో పొడిచి నేలమీద పడదోశాడు. అతడు అక్కడికక్కడే పడిపోయాడు. ఆ దారిలో వెళ్లే సునీల్ చూశాడు. అప్పటికే శ్రీధర్ పారిపోయాడు.

సునీల్‌ను కూడా పోలీసులు ప్రశ్నించారు. "నిన్న రాత్రి ఫోన్‌లో చెప్పిన అజ్ఞాతవ్యక్తిని నేనే. నా కళ్లముందే శ్రీధర్ చంపడం చూశాను. అతడు నన్ను చూడలేదు. అతడిని పట్టివ్వడానికి మా ఇంట్లో వారు... ఈ వ్యవహారం కక్షలకు దారి తీస్తుందని ఒప్పుకోలేదు. నేను ముసలిదైన పోలీస్ కుక్కను తెచ్చి పెంచాను. శ్రీధర్ గడ్డం గీసుకునేటప్పుడు అయిన చిన్న గాయాలను దూదితో అద్దేవాడు. ఆ రక్తపు దూది పింజలను తెచ్చి మార్వాడి ఇంట్లో మార్వాడి వాడిన బూట్లపై పెట్టి కుక్కకు వాసన చూపేవాడిని. అలాగే మార్వాడి శవం పోస్టుమార్టమ్ అయ్యాక చుట్టబడిన రక్తపు మరకల బ్యాండేజిలు కొన్ని అప్పట్లో సేకరించాను. అందుకే మార్వాడి ఇంటికి శ్రీధర్ ఎప్పుడు వచ్చినా... కుక్కకు ఆ వాసన ఏమాత్రం దాని ముక్కుకి సోకినా అరుస్తుండేది. నేను క్రిమినాలజీలో పీజీ చేశాను" అని చెప్పాడు. మార్వాడి ధనిక్‌లాల్ హత్యకేసు ముడి వీడిపోయింది.

- యర్నాగుల సుధాకరరావు
సెల్: 9985265313

9వ పేజీ తరువాయి



**మర్దన చికిత్స వల్ల ఒనగూరే భావోద్రేకపరమైన లాభాలు...**

★ మానసిక అప్రమత్తతలో విశ్రాంతిని పెంపొందిస్తుంది.
★ ప్రశాంతంగా ఆలోచించే సామర్థ్యాన్ని సృజనాత్మక శక్తిని పెంచుతుంది.
★ సంరక్షణ అవసరాలను తీరుస్తుంది.
★ ఆరోగ్యంగా ఉన్నామన్న అనుభూతిని పెంపొందిస్తుంది.
★ ఆందోళన స్థాయిని తగ్గిస్తుంది.
★ శరీరం గురించి అవగాహన పెంపొందిస్తుంది.
★ మనసు-శరీరాల మధ్య లింకు గురించి అవగాహన పెంపొందిస్తుంది.

**మర్దన తైలం...**

చరిత్రలో మర్దన తైలం మర్దన చికిత్సలో అంతర్భాగంగా ఉంటూవచ్చింది. తైలం పూసి నొప్పి తగ్గించడానికి రుద్దడం గురించి ప్లాటో, సోక్రటీస్ ఆనాడే తమ రచనల్లో పేర్కొన్నారు. క్రీ॥పూ॥ 1000 నాడే మర్దన చేయడానికి తైల పదార్థం గురించి హోమర్ రాశాడు. మర్దన చేయించుకునే వారి చర్మంపై సున్నితంగా నాజూకుగా జారడానికి మర్దనలో తైలం వాడుతారు. వివిధ రకాలుగా ఉపయోగపడే ఎన్నో తరహాల తైలాలు ఈనాడు అందుబాటులో ఉన్నాయి. చర్మాన్ని శుద్ధిచేసి పోషణనివ్వడానికి వివిధ రకాల తైలాల్లో పోషకాలున్నాయి. మొక్కలు, చెట్లు, మూలాలు, విత్తనాల నుంచి తీసిన సుగంధ తైలాలు (ఎసెన్షియల్ ఆయిల్స్) మర్దన చికిత్సల్లో మెరుగైన ఫలితాలకోసం ఈ తైలాలను వినియోగిస్తారు. ఇవే అరోమా థెరపీగా ప్రసిద్ధి చెందాయి. మూలికల్లో ఉండే మందుగుణాలు ఎసెన్షియల్ తైలాల్లో ఉన్నాయి, వీటికి ఏంటీసెప్టిక్ గుణముండి ఒకవ్యక్తి మూడ్‌ను ఆల్ఫాక్టరీ నరాల ద్వారా సరిదిద్దు తాయి. ఎసెన్షియల్ ఆయిల్స్ ఎంతో చిక్కనయిన వైనప్పటికీ సరిగా వాడితే ఎలాటి చెడు ప్రభావాలు కలగవు.

మర్దనలో వాడే మర్దన తైలాలు, వాటి ముఖ్యమైన గుణాల పట్టిక ఈ కింద ఇచ్చారు. స్వీట్ ఆల్మండ్ ఆయిల్ తేలికైంది, తియనైంద కాస్త కరుకుగా ఉండే తైలం. ఇది వాపులకు వాడే తైలం. లోపలకు చొచ్చుకుపోయి చర్మానికి పోషణ అందిస్తుంది. ఈ తైలం కారియర్ ఆయిల్స్ ప్రముఖమైందిగా కూడా ప్రసిద్ధి చెందింది. చెమ్మనిచ్చి, పోషించి, పునఃజవసత్వాలను ప్రసాదించే గుణాలు ఆప్రికాట్ ఆయిల్‌కు ఉన్నాయి. ఎండిపోయిన, సున్నితమైన చర్మానికి ఎంతో మంచిది. వాపులకు కూడా ఈ తైలం పనిచేస్తుంది.

అవొకాడో ఆయిల్... పొడి చర్మం, ఎగ్జిమా, సోరియాసిస్ లేక అలాంటి చర్మ వ్యాధులతో బాధపడేవారు తరచూ ఈ తైలం వాడుతారు. ఎండ వాతావరణం వల్ల దెబ్బతిన్న చర్మం, పగిలిన చర్మానికి, పోషణలేని చర్మానికి కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుంది. చర్మానికి జీవంపోసి మెత్తపరుస్తుంది.

జొజొబా ఆయిల్ అన్ని రకాల చర్మానికి మంచిది. ఎలాటి ఇబ్బందులు లేకుండా మచ్చలు పడ్డ చర్మానికి ఈ తైలాన్ని వాడవచ్చు. ఇది మొటిమల్ని నియంత్రించడానికి తోడ్పడుతుంది. జొజొబాను అరోమా థెరపీలో కారియర్ ఆయిల్‌గా కూడా వాడతారు. ఇది సులువుగా చర్మాన్ని చొచ్చుకుపోతుంది. జొజొబా క్రిమిసంహారిణి పూడుకుపోయిన రంధ్రాల్లో సెబమ్‌ను తొలిగించడానికి సహాయపడుతుంది.

వీట్ జెర్మ్ ఆయిల్‌లో ఎక్కువ మోతాదులో విటమిన్-ఇ ఎసెన్షియల్ ఫాటీ ఆసిడ్స్ ఉన్నాయి. అరోమాథెరపీ మసాజ్‌లు కలిపిచేసే చికిత్సలో దీన్ని విస్తారంగా వినియోగిస్తారు. మెత్తనైన, యవ్వనంతో తొణికిసలాడే చర్మాన్ని పెంపొందిస్తుందని తెలుస్తోంది. గాయం మానిన మచ్చలు, సాగిన మచ్చలు మాన్పడానికి సహాయపడుతుంది.

హాజెల్‌నట్ ఆయిల్ తైలం మెత్తగా ఉంటుంది. చర్మానికి చెమ్మనిచే గుణాలు న్నాయి. చర్మాన్ని టోన్ చేసి గట్టిపరచడానికి



ఈ తైలం సహాయపడుతుంది. కాపిలరీస్‌ను బలోపేతం చేయడానికి కణాలు పునరుజ్జీవింపచేయడానికి తోడ్పతుంది.

సిసేమ్ ఆయిల్ అన్ని తరహాల చర్మానికి మంచిది. రింగ్‌వర్మ్, స్కాబీస్, ఫంగల్ చర్మవ్యాధులను నిర్మూలిస్తుంది. దీన్ని ఏంటీసెప్టిక్‌గా భావిస్తారు. చెడకుండా ఎక్కువకాలం మన్నుతుంది.

హోలీ ఆయిల్ మంచి కారియర్ ఆయిల్‌గా పరిగణిస్తారు. ఎసెన్షియల్ ఆయిల్స్‌ను చర్మం లోతుల్లోకి చొచ్చుకుపోయేలా తోడ్పడుతుంది. మంచి సుకుమారమైన, వాసనలేని హైపో ఎలర్జిక్ ఆయిల్.

---

26వ పేజీ తరువాయి

వదిన వచ్చి "నీవు ఎన్నిసార్లు పెళ్ళి చేసుకోమన్నా, చేసుకోవటం లేదు. అందుకే ఈ ప్లాన్ వేశాం" అన్నది. "ఈ అమ్మాయిని చూడు. ఈమె పేరు స్వాతి, మాకు బాగా నచ్చింది" అని అమ్మ ఫొటో ఇచ్చింది. చంద్రం ఫొటో చూస్తే మతిపోయింది. 'ఈ అమ్మాయిని చాలా సార్లు చూశాను. ఇలాంటి అమ్మాయి ని పెళ్ళి చేసుకోవాలనుకున్నా' అని మనసులో అనుకొని "అమ్మా... నీ ఇష్టం" అన్నాడు. అందరు పెళ్ళి ముహూర్తం నిర్ణయించి ఇక బయల్దేరారు. ఇంతలో చంద్రం రాము లమ్మను పిలిచి "మీ మనవరాలు స్వాతి, మీలానే కొడుతుందా?" అన్నాడు. అందరూ నవ్వుతూ "పెళ్ళి పదిరోజులే ఉంది. పనులు త్వరగా కావాలి" అనుకుంటూ వెళారు. ఇక పెళ్ళి రోజు రానే వచ్చింది. చాలా వైభవంగా చంద్రం, స్వాతిల వివాహం జరిగింది. సాయంత్రం విందు వినోదాలతో చంద్రం, స్వాతిలను అనంతగిరిలో నూతన వధూవరులను అందరూ ఆశీర్వదించారు. మరుసటిరోజు ఉదయం నిద్ర లేవగానే చంద్రం వద్దకు "బాబాయ్" అంటూ పింకి వచ్చింది. చంద్రం, పింకితో "కాఫీ కావాలి" పిన్నీ ఏది అన్నాడు. "స్వాతి పిన్ని వాకిట్లో ముద్దు లు పెడుతుంది" అన్నది. చంద్రం గుండె ఒక్కసారి ఆగినట్లే అయ్యింది. తరువాత తేరు కొని "ముద్దులా?, వాకిట్లోనా? ఎవరికి" అంటూ అరుచుకుంటూ వాకిట్లోకి వెళ్ళి స్వాతిని చూసి ఆశ్చర్యపోయాడు. ఇంట్లో అంద రూ నవ్వుతున్నారు. అసలు స్వాతి వాకిట్లో ముదలు పెట్టడం లేదు. ముగ్గులు పెడుతుంది. ఇక చంద్రం బయటికి నవ్వుతూ, లోన దిగులు పడుతూ లోనికెళ్ళి 'నేను ఇంత అమాయక చంద్రాన్నా?' నవ్వించాడు.

# భవిత

# ద్వాదశ రాశులు అనారోగ్యం-జాగ్రత్తలు


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com




*(గతవారం తరువాయి)*

**ధనుస్సు...**

ప్రమాదాలకు గురికావడం, తొడలు, పిరుదులు, నరాలకు సంబంధించిన అనారోగ్యం, వ్రణాలు, గాయాలు, రక్తదోష బాధలతో పాటు చర్మవ్యాధులు, స్థూల శరీరం వల్ల కలిగే ఇబ్బందులు, ఊపిరితిత్తుల సమస్యలు, మధుమేహం మొదలైన వ్యాధులతో బాధపడే అవకాశం ఉన్నది.

**జాగ్రత్తలు:** 1) వ్యాయామం, ప్రాణాయామం చేయడం. 2) తగిన మోతాదులో ఆహారం తీసుకోవడం. 3) మొలకెత్తిన శెనగలు, అపక్వాహారం భుజించడం. 4) ఎక్కువ బాధ్యతలు తలపై వేసుకోకుండా మానసిక ప్రశాంతత కోసం ధ్యానం చేయడం మంచిది. 6) ఈ రాశివారికి సైలీషియా అనే హోమియో మందు మంచి ఫలితాన్నిస్తుంది.

**మకరం...**

అజీర్ణం, రక్తదోషాలు, కీళ్ళనొప్పులు, చర్మవ్యాధులు, జలుబు, ఉన్మాద రోగాలు, వాతసంబంధ అనారోగ్యం, మలమూత్ర వ్యాధులు, చెవుడు, వెన్నెముక వ్యాధి, కేన్సర్, పక్షవాతం మొదలగు వ్యాధులు కలిగే అవకాశం ఉంది.

**జాగ్రత్తలు:** 1) ఒంటికి నువ్వుల నూనె పట్టించుకోవడం. 2) నువ్వుపొడి ఆహారంలో వాడడం. 3) ప్రాణాయామం, సూర్యనమస్కారాలు చేయడం. 4) అపక్వాహారం తీసుకోవడం చేయాలి. 5) కాల్కేఫాస్ అనే హోమియో మందును వాడాలి.

**కుంభం...**

నంజువ్యాధి, కళ్ళు, నరాల జబ్బు, రక్తప్రసార దోషాలు, గుండె జబ్బు, బెణుకు నొప్పులు, కాళ్ళ చీలమండల వ్యాధులు, అంటువ్యధులు, జలోధరం, మలేరియా, నిద్రలేమి, రక్తపోటు మొదలగు అనారోగ్యాలకు అవకాశం ఉన్నది.

**జాగ్రత్తలు:** 1) మకరరాశి వలె వీరు కూడా నువ్వుల నూనెతో మసాజ్ చేసుకోవాలి. 2) ఆహారంలో నువ్వుపొడి వాడాలి. 3) సూర్యనమస్కారాలు చేయ్యాలి. 4) నేత్రం మూరు వాడడం మంచిది. 5) ప్రతిపనిలోనూ చురుకుదనం అలవరుచుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన శక్తిని సమకూర్చుకోగలరు.

**మీనం...**

భావోద్రేకం, బలహీనత, కీళ్ళనొప్పులు, పాదాలు, కాలివేళ్ళకు సంబంధించిన వ్యాధులు, నీరుపట్టడం, మద్యపానాల వల్ల వచ్చే అనారోగ్యం, కణుతులు, మలకోశం, ఆమకోశం మొదలగు వ్యాధులు కలుగవచ్చు.

**జాగ్రత్తలు:** 1) మొలకెత్తిన శెనగలు, మితాహారం తీసుకోవాలి. 2) ఆహారంలో పసుపు వాడాలి. 3) కవితారచనతో భావోద్వేగాలను అదుపుచేసుకోవాలి. 4) ఫెర్రంఫాస్ అనే హోమియో మందును వాడితే మంచింది.

---

**పుట్టిన తేది- 11-09-88. సమయం- 12.50ని॥. నేను టి.టి.ఐ (ఇ.ఎల్), బి.ఏ పూర్తిచేశాను. నాకు ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుందా? నేను ఏ రంగంలో స్థిరపడతాను తెలియజేయగలరు.**

**- మోహన్‌రావు, కోరుపల్లి**

మీది వృశ్చిక లగ్నం, ధనుస్సు రాశి, మీకు 2011 నవంబర్ తరువాత బాగుంది. ఈలోగా కెంపు, పుష్యరాగం కలిసి ఉన్న... సుమారు రెండు సెంట్ల రత్నాన్ని కుడిచేతి ఉంగరం వేలికి ధరించండి. వాయువ్యం పనికిరాదు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు తక్కువగా ప్రైవేటుగానే స్థిరపడతారు.

★★★

**నా ఆరోగ్య స్థితితో పాటు... నేను తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయండి. నా పుట్టినతేది- 01-10-33. సమయం- 8.42ని॥**

**- కమ్మిలి సత్యనారాయణ, అవనిగడ్డ**

మీది శతభిష నక్షత్రం, కుంభరాశి, తులా లగ్నం. ప్రస్తుతం అష్టమ శని నడుస్తున్నందున ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఆదివారం దేవాలయ సందర్శన, కుడిచేతి మధ్యవేలికి ఇంద్రనీలం ధరించాలి. తూర్పు వాకిలి మంచిది కాదు.

★★★

**జూన్ 12, 1972వ సంవత్సరంలో ఉదయం 7 గ॥ 30 ని॥లకు పుట్టాను. జీవితంలో స్థిరత్వం లేదు. నేను ఎలాంటి వ్యాపారం చేస్తే మంచిది. ధరించాల్సిన రత్నం గురించి చెప్పండి.**

**- జె.బి.మోహన్, పలమనేరు**

మీది మిథునరాశి, మిథున లగ్నం, మీరు డైమండ్ 11 సెంట్లు ఎడమచేతి మధ్యవేలికి ధరించండి. మీరు ఈశాన్య ద్వారం ఉన్న ఇంట్లో ఉండకూడదు. గురువారం దేవాలయాన్ని సందర్శించండి.

---

భవిత పేజీ పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. వేలాదిగా వస్తున్న ఉత్తరాలకు ఈవారం నుండి సమాధానాలు ఇస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం

**- ఈడుపుగంటి పద్మజారాణి**

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : ..............................

**పుట్టిన తేదీ** : ..............................

**పుట్టిన సమయం** : .......................

**పుట్టిన వూరు (మండలం)** : .............

**ప్రశ్న** : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...


'భవిత'
'సూర్య' ఆదివారం
*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*
*ఫ్యాక్స్: 040 2360 0024*
sunday@suryaa.com



02-01-2011 నుండి 08-01-2011

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com

# రాశి-వాసి




## మేషం
అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

నూతన వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకుంటారు. బహుమతులు, పార్టీల పేరుతో ఎక్కువగా ఖర్చుచేస్తారు. మీవద్ద పని చేయువారి మేలు కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పోటీల్లో విజయం లభిస్తుంది. ముఖ్యమైన బంధువులను కలుసుకుంటారు. రాజకీయాల్లో ఉన్న వారికి ఊహించని అభివృద్ధి. దేవాలయాలు సందర్శిస్తారు.




## వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

ప్రయత్నం చేయకుండానే అవకాశాలు కలిసివస్తాయి. స్థిరాస్తులపైన ఆదాయం లభిస్తుంది. చిట్‌ఫండ్, ఇన్సూరెన్స్‌ల నుండి రావాల్సిన ధనం చేతికందుతుంది. సన్నిహితులను కలుసుకుంటారు. విందువినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలకు విలువైన కానుకలు లభిస్తాయి. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతాయి. నిరుద్యోగులకు నూతన అవకాశాలు లభిస్తాయి.




## మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

వృత్తివ్యాపారాల అభివృద్ధి కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఎటువంటి సమస్యనైనా మీ ఆలోచనలతో సులువుగా పరిష్కరిస్తారు. నూతన పరిచయాలు లాభిస్తాయి. స్త్రీలకు వారి ప్రతిభకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తుంది. విలువైన వస్తువులు లభిస్తాయి. విందువినోదాల్లో పాలుపంచుకుంటారు. కుటుంబంలో ఒకరి అనారోగ్యం వల్ల కొంత ఆందోళన చెందుతారు.




## కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

నూతన వ్యాపార ప్రయత్నాలు ఫలిస్తాయి. దైవభక్తి పెరుగుతుంది. అనారోగ్యం సమస్యల నుండి బయటపడతారు. పోటీల్లో విజయం లభిస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారం అవుతాయి. సన్నిహితులను ప్రేమపూర్వకంగా కలుసుకుంటారు. నిరుద్యోగులు శుభవార్తలు వింటారు. దీర్ఘకాలిక పెట్టుబడులపై ఆదాయం లభిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.




## సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

వృత్తి, వ్యాపారాల అభివృద్ధి కోసం మార్పుకు ప్రయత్నిస్తారు. ఆర్థిక పరిస్థితి సహకరించనప్పటికీ, కుటుంబసభ్యులను ఆదుకునే ప్రయత్నం చేస్తారు. కుటుంబ పెద్దల సూచనల మేరకు కొంత ధనం వెచ్చించాల్సివస్తుంది. రాజకీయ నాయకులకు గుర్తింపు, గౌరవం పెరుగుతుంది. బాధ్యతలు పెరుగుతాయి. ప్రభుత్వ ఉద్యోగులకు స్థానచలనం కలుగవచ్చు. వ్యసనాలపై ఆసక్తి ఏర్పడుతుంది.




## కన్య
ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. చాలాకాలంగా వేధిస్తున్న సమస్యలకు పరిష్కారం కుదురుతుంది. నష్టాల్లో నడుస్తున్న వ్యాపారాలను అభివృద్ధి వైపు ప్రయాణించేలా ప్రయత్నం చేస్తారు. గతంలో మీ నుండి లాభం పొందినవారు పరోక్షంగా మీ పతనానికి కృషిచేస్తారు. తల్లి ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాల్సివస్తుంది.




## తుల
(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. క్రమక్రమంగా ఖర్చులు పెరుగుతాయి. దంపతుల మధ్య అన్యోన్యత పెరుగుతుంది. వ్యాపార అభివృద్ధి కోసం అదనపు పెట్టుబడి పెట్టాల్సివస్తుంది. చిన్న చిన్న విషయాలే వివాదాలకు దారితీసే అవకాశం ఉన్నది. విందువినోదాలు, కానుకల పేరుతో ఖర్చులు అధికంగా ఉంటాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.




## వృశ్చికం
(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

ఆత్మీయులు అయిన సన్నిహితులతో ఆనందంగా గడుపుతారు. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది. విద్యార్థులు అనుకున్న లక్ష్యం పూర్తిచేస్తారు. సంతానం కోరుకునే దంపతులు శుభవార్తలు వింటారు. ఉద్యోగ, వ్యాపారస్థులకు అదనపు ఆదాయం లభిస్తుంది. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల సమస్యలు వస్తాయి. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.




## ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

గత కొంతకాలంగా వేధిస్తున్న సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. ఆత్మీయులు, సన్నిహితులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. స్థిరాస్తులకు సంబంధించి ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి. విద్యారంగంలో ఉన్నవారికి అభివృద్ధి. ఆధ్యాత్మిక సేవారంగంలో ఉన్నవారికి గౌరవం పెరుగుతాయి చిరకాల వాంఛలు నెరవేరే సమయం ఆసన్నమైంది. స్త్రీలు అనారోగ్య సమస్యల నుండి బయటపడతారు.




## మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

జీవితంలో అభివృద్ధి కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. మేధావుల సలహాలు పాటిస్తారు. పెరిగిన ఖర్చులు అనుకోకుండా చెల్లించాల్సిన బిల్లుల వల్ల ఆర్థిక సమస్యలు ఏర్పడతాయి. వృత్తిరీత్యా వచ్చిన సమస్యలు పరిష్కారం అవుతాయి. విందువినోదాల్లో బహుమతుల పేరిట ధనం దుబారా అవుతుంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పాత మిత్రులను కలుసుకుంటారు.




## కుంభం
(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

కుటుంబసభ్యుల అభివృద్ధికి కృషిచేస్తారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. పాతబాకీలు వసూలు అవుతాయి. స్త్రీలకు అనారోగ్యం, వైద్యసేవలు తప్పవు. సన్నిహితులు, ఆత్మీయులతో ఆనందంగా గడుపుతారు. సంతానం గురించి ధనం ఖర్చు చేయాల్సివస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో అదనపు ఆదాయం లభిస్తుంది. అధికారులను కలుసుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు.




## మీనం
(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. చేపట్టిన పనులు అనుకున్న విధంగా పూర్తవుతాయి. సన్నిహితులు, స్నేహితులతో ఉల్లాసంగా గడుపుతారు. అవసరాలకు దాచి ఉంచిన ధనం అనవసరంగా ఖర్చు చేస్తారు. స్త్రీలకు విలువైన కానుకలు ఇస్తారు. దాంపత్య సౌఖ్యం, మానసిక ప్రశాంతత పొందుతారు. తల్లి తరుపు బంధువులతో విరోధం వస్తుంది.

తూర్పు-పడమర

# వాస్తు-గృహాలంకరణ

ఇంటిని అలంకరించుకోవడానికి వాస్తు శాస్త్రం కొన్ని మార్గదర్శకాలను అందిస్తుంది. ఇంటిని అలంకరించడానికి ఇంట్లో వివిధ ప్రదేశాలను అవగాహన చేసుకోవడం ఎంతో ముఖ్యం. ఇవి రెండు రకాలైనవి. అనుకూల ప్రదేశాలు, ప్రతికూల ప్రదేశాలు. ప్రతికూల ప్రదేశాలతో పోలిస్తే సానుకూల ప్రదేశాలను తేలికగా ఉంచాలని వాస్తు స్పష్టం చేస్తోంది. భారీ ఫర్నిచర్, ఇతర వస్తువులు ప్రతికూల ప్రదేశాల్లో అమర్చాలి. తేలికైన ఫర్నిచర్‌ను సానుకూలమైన ప్రదేశాల్లో అమర్చాలి. ఉత్తరం, తూర్పు, ఈశాన్యం సానుకూల ప్రదేశాలు లేదా తేలికైన దిక్కులు కాగా, మిగితావి ప్రతికూల ప్రదేశాలు.

**ఫర్నిచర్ ఎక్కడ అమర్చాలి?**



★ గదిలో దక్షిణాన కానీ పశ్చిమ భాగాన కానీ సోఫాను ఉంచాలి. సోఫాలో కూర్చునే వారు ఉత్తరం లేక తూర్పు దిక్కుగా కూర్చోవాలి.

★ నైరుతి మూల ఖాళీగా వుంచి నైరుతి దిక్కుగా బెడ్‌ను ఉంచాలి.

★ విలువైన వస్తువులు నగలు ఉన్న బీరువాను నైరుతి మూలన కొంచెం ఖాళీగా వదిలేసి అక్కడే ఉత్తర ముఖంగా అమర్చాలి.

★ వంటగది, లివింగ్‌రూం లేక డైనింగు రూంలో వాయవ్య దిశలో డైనింగు టేబులు అమర్చాలి.

★ గదిలో ఉత్తరానగానీ తూర్పున గానీ చదువుకునే బల్లను అమర్చాలి.

★ ఉత్తరం లేక తూర్పు లేక ఈశాన్య దిశలో అక్వేరియం ఉంచితే మంచిది. ఉత్తరం, తూర్పు ఈశాన్యం నీటిని ఉంచే దిక్కులు.

**పెయింటింగులు, ప్రతిమలు...**

సూర్యోదయం, జలపాతం వంటి ప్రతిమలు ఇంట్లో వాడితే మంచిదని వాస్తు సూచిస్తోంది. యుద్ధం, హింసను ప్రతిబింబించే చిత్రాలను ఉపయోగించకూడదు. పడకగదిలో దేవతామూర్తులను ఉంచకూడదు. వినాయకుడి బొమ్మలను అలంకార సామగ్రిగా వాడడం బాగా ప్రజాదరణ పొందింది. దేవతా విగ్రహాలను పూజ గదిలో ఉంచండి. గదిలో ఇంట్లో ఈశాన్య దిశలో భారీ విగ్రహం ఉంచరాదు.

**విద్యుత్ పరికరాలు...**

విద్యుత్ పరికరాలను కూడా సరైన దిక్కున ఉంచాలి. గ్యాస్, ఓవెన్‌ల, మైక్రోవేవ్ వంటి వేడిచేసే పరికరాలు ఆగ్నేయం దిశల్లో అమర్చుకోవాలి. గీజర్ కూడా బాత్‌రూమ్‌లో ఆగ్నేయ దిశలో అమర్చుకోవాలి. కూలర్, ఏ.సి, ఫ్రిజ్... గదిలో వాయవ్యంలో అమర్చుకోవాలి. గదిలో ఉత్తరం, తూర్పు లేక ఆగ్నేయంలో టీవీ పెట్టుకోవచ్చు. గది ఈశాన్యంలో విద్యుత్ పరికరాలు ఉంచవద్దు.



**కర్టెన్లు...**

బెడ్‌రూంలో తేలికరంగు కర్టెన్లు అమర్చు కోండి. పడకగదిలో ఎరుపు నల్లరంగు కర్టన్లు వాడవద్దు. లివింగ్ రూంలో ముదురురంగు కర్టెన్లు వాడవచ్చు.

**అద్దాలు...**

గదిలో ఉత్తరం లేక తూర్పు గోడకు అద్దాలు అమర్చాలని వాస్తు సూచిస్తోంది. చదువుకునే గదిలో, బెడ్‌రూంలో పక్కకు ఎదురుగా అద్దం ఉంచవద్దు.

**ఇంట్లో మొక్కలు...**

గృహాలంకరణలో ఇండోర్ మొక్కలు ఎంతో ప్రజాదరణ పొందాయి. బ్రహ్మజెముడు, ముళ్ళ మొక్కలు ఇంట్లో ఉంచవద్దు. ఇంట్లో ఈశాన్యంలో పెద్ద మొక్కలు ఉంచవద్దు.

**పెయింట్ రంగులు...**

వాస్తు ప్రకారం లేత రంగు పెయింట్ మంచిది. లేత నీలం, ఆకుపచ్చ, గులాబీ, గోధుమ రంగులు గదులకు వేయండి. ఎరుపు, నల్ల రంగులు ఇంట్లో వాడవద్దు.

**నేల...**

నేలకు మొజాయిక్, సెరామిక్ టైల్స్, పాలరాయి మంచిది. గదుల్లో తెల్ల పాలరాయి వాడవద్దు. దీన్ని పూజ గదులకు మందిరాలకు శుభప్రదమైందిగా భావిస్తారు.

**కప్పు...**

నివాస గృహాలకు కప్పు చదునుగా ఉండడం మంచిది. గది కప్పు ఎత్తున ఉండకూడదు.

**దీపాలు...**

దీపాలు కాంతివంతంగా ఉండాలి. ఇంట్లో ఉండేవారికి మసక చీకటి అనుకూలమైంది కాదు.

# భళారే చిత్రం





## నవయుగ సౌధాలు

అదరహో! ఆధునిక నిర్మాణాలు... ఒలకబోస్తున్నాయి ఒయ్యారాలు...
అడుగడుగునా కనిపిస్తున్నాయి... ఇంజనీర్ల నైపుణ్యాలు...
తల్లక్రిందులుగా కట్టినా... పటిష్టమైనవి వాటి పునాదులు...
సమాధి సైతం సరికొత్తగా కనిపించాలనే మానవుని ఆలోచనలు...
ఉసిగొల్పుతున్నాయి నవీన సాంకేతిక సౌధాలకు మార్గాలు...
నవయుగానికి ఇవి వినూత్న సంకేతాలు...
ప్రకృతి ప్రళయానికి తట్టుకోవాలి ఈ భవనాలు...












## ఫొటోకు కామెంట్



### గతవారం ఫొటోకు కామెంట్



కృత్రిమ జలపాతాల్లో మీ సరస సల్లాపాలు సరి సరి ఆ కనిపిస్తున్న మొసలి నిజమైనదైతే మీ ప్రాణాలు హరి హరీ!

– ప్రతాప వెంకట సుబ్బరాయుడు, సైనిక్‌పురి, సికింద్రాబాద్ – 94
సెల్: 93939 81918

మా చిరునామా:
**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com
(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

సూర్య

# ఆదివారం

sunday@suryaa.com    09 జనవరి 2011




# చలి రక్షణ కవచాలు...

# స్వెట్టర్లు

# ఈ వారం తారలు

# డొలొరెజ్ కోసం... వేయికళ్ళతో...



పంకజ్ కపూర్‌కు తెలీదు. కానీ అతని కొడుకు షాహిద్... త్వరలో విడుదల కానున్న 'హాప్పీ' నిర్మాతలతో సహా కలిసి ఒక ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేయబోతున్నారు. ఈ సినిమాలో పంకజ్ కపూర్ చార్లీ చాప్లిన్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తాడు. 'హాప్పీ' లో... ఒక ప్రతికూల నగరంలో సంచరిస్తున్న సగటు వ్యక్తి పాత్ర పోషిస్తున్నాడు పంకజ్. నిశ్శబ్ద చిత్రాల్లో చాప్లిన్‌లా ఈ సినిమాలో కూడా పంకజ్ అసలు మాట్లాడనే మాట్లాడడు. పంకజ్ పాత్ర రూపురేఖలు, జీవిత విశేషాలు చాప్లిన్‌కు ఎంత సన్నిహితంగా వున్నాయంటే నిర్మాతలు ఒక ప్రత్యేక చాప్లిన్ చిత్రోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ చిత్రోత్సవానికి చాప్లిన్ కూతురు గెరాల్డిన్‌తో పాటు మనవరాలు డొలొరెజ్ చాప్లిన్ (గెరాల్డిన్ మేనకోడలు) హాజరు కాబోతున్నారు. 32 ఈ హాలీవుడ్ నటి ఇప్పటివరకు దాదాపు 20 ఫ్రెంచ్, మరికొన్ని ఇతర భాషా చిత్రాల్లో నటించింది. ఈ నేపథ్యంలో సహజంగానే షాహిద్ దృష్టినాకర్షించింది. 'హాప్పీ' నిర్మాత శీతల్ తల్వార్ నిర్వహిస్తున్న చాప్లిన్ చిత్రోత్స వం షాహిద్‌ను ఎంతో ఉత్సాహపరు స్తోంది. ఇందులో అతడెంతో ఆసక్తి చూపుతున్నాడు. ఎందుకంత ఆసక్తి చూపుతున్నాడంటే... తన తండ్రి పంకజ్... చాప్లిన్ తరహా హీరో పాత్ర పోషించడమే కాక, చాప్లిన్ మనవరాలు డొలొ రెజ్ ఈ వేడుకకు హాజరు కాబోతోందట. చక్కని సౌందర్యవతి అయిన డొలొరెజ్‌ను కలుసుకోనుండడంతో షాహిద్ ఆనందానికి అవధుల్లే కుండా పోయాయి. తన తాత సినిమాలను ఈ చిత్రోత్సవంలో తిలకించడానికి డొలొరెజ్ చాప్లిన్ జనవరి 22 నుంచి ముంబైలో ఉండనున్నది. ఈ పరిణామాలను ధృవీకరిస్తూ... చాప్లిన్ చిత్రోత్సవం నిర్వహిస్తున్నట్లు, గ్రేట్ డిక్టేటర్, సిటీ లైట్స్, ది కిడ్ అండ్ మాడర్న్ టైమ్స్ తో సహా చాప్లిన్ ఉత్తమ చిత్రాలను ప్రదర్శించనున్నట్లు, ఈ ఉత్సవానికి చాప్లిన్ కుటుంబ సభ్యులు హాజరుకానున్నట్లు 'హాప్పీ' దర్శకురాలు భావనా తల్వార్ తెలియజేస్తున్నారు. ✦



# నా భర్త... నాకు అండగా నిలుస్తాడు...

## - చిత్రాంగదా సింగ్

గోల్ఫ్ ఆటగాడైన తన భర్త జ్యోతి రాంధవకు తన నటజీవితంతో ఎలాంటి సమస్యలు లేవని అంటోంది చిత్రాంగద. తన నట జీవితం వల్ల వారి దాంపత్యంలో తగాదాలు తలెత్తాయని వార్తల్ని ఆమె కొట్టిపారేసింది. 3 ఏళ్ళ విరామం తర్వాత చిత్రాల్లో నటిస్తున్న చిత్రాంగద మళ్లీ రంగప్రవేశం చేయడంతో వివాదాలకు తెరదించింది. "జ్యోతి నన్నెంతగానో ప్రోత్సహిస్తున్నాడు. ఎంతో ఉన్నత లక్ష్యాలున్న వ్యక్తి భర్తగా దొరకడం నా అదృష్టం. అతను నా ఆకాంక్షలను అర్థం చేసుకుంటాడు. భగవంతుడు ప్రసాదించిన దాంతో ఏదైనా సాధించాలన్న కోర్కెను అతడు అర్థం చేసుకున్నాడు. ప్రతిభ వుంటే దాన్ని వినియోగించాలి. ఈ విషయంలో ఆయన పూర్తిగా సానుకూలంగా వున్నాడం"టోంది 34 సంవత్సరాల నల్లకలువ చిత్రాంగద. కొన్ని సందర్భాల్లో కొన్నింటిని మేనేజ్ చేయాలంటే చాలా కష్టం. ఎందుకంటే ఆమెకు 3 ఏళ్ళ కొడుకున్నాడు. అయినా చిత్రాంగద పట్టుదలతో కృషి చేస్తోంది. "ఉద్యోగం చేసే ఇతర మహిళల్లాగా ఓ కుటుంబం, ఓ వృత్తి వున్నట్లే నేనూ పనులు చేసుకుపోవాలి. కొన్ని సార్లు కొన్ని విషయాలు మనకు సవాల్‌గా మారుతాయి. ఏదేమైనా... నటన పట్ల నాకు మక్కువ వుంది. కనుక ఈ పరిశ్రమలో ఇంత కాలంగా ఉన్నాను. ఈ వృత్తిని ఇలాగే కొనసాగించాలనుకుం టున్నాను" అంటోంది చిత్రాంగద. ఆమె చివరిసారి 2008లో 'సారీ భాయ్' చిత్రంలో తెరమీద కనిపించింది. ఇప్పుడు పరిశ్రమలో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి చిత్రాంగద సిద్ధంగా ఉంది.





ఫిబ్రవరి 4న విడుదల కానున్న సుధీర్ మిశ్రా 'యె సాలీ జిందగీ' లో ఆమె పునర్దర్శనం ఇవ్వనుంది. "ఇక ప్రేక్షకులు నాకోసం ఎక్కువ కాలం నిరీక్షించక్కరలేదు. ఒకదాని తర్వాత మరొకదాంట్లో వరుసగా నటించనున్నాను" అంటోంది చిత్రాంగద. దివంగత నటి స్మితా పాటిల్ పోలికలున్న ఈమె కొత్త సినిమాలో తన పాత్రను వివరిస్తూ... "సంగీతవేత్తగా నిలదొక్కుకోవడానికి పోరాడుతున్న అమ్మాయి పాత్ర పోషిస్తున్నాను. ఆ పాత్ర తన లక్ష్యం సాధించడానికి క్లబ్బుల్లో కొన్ని ప్రదర్శనలిస్తుంది" అని తెలియసింది. ✦



# ఎడిటర్‌తో... ముఖాముఖి

రాష్ట్రంలో ఇంత రాజకీయ శూన్యత, అనిశ్చితి నెలకొన్న దశలో కూడా బీసీ ఉద్యమం, బీసీ సంఘాలు, నాయకులు ఈ పరిస్థితిని ఉపయోగించుకుని రాజకీయంగా కీలక దశకు చేరుకోవడంలో ముందడుగు వేయలేకపోతున్నారు. పార్టీలకు అతీతంగా బీసీ ప్రజాప్రతినిధులు, నేతలు ఇప్పటికైనా ఏకమై రాష్ట్ర అధికారంలో తగిన స్థానం చేజిక్కించుకోవడానికి ఇటువంటి పరిస్థితే తగిన సందర్భమని నా అభిప్రాయం. మీరేమంటారు?

– కుమ్మరి రాజారావు, కరీంనగర్

నేనూ అదే అంటాను. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల ప్రజలందరినీ ఒక్క త్రాటిమీదికి తెచ్చి వారి ఓటు బలంతో రాజకీయాధికారంలో సామాజిక న్యాయం సాధించాలన్న ఆశయంతో 'సూర్య' అక్షర కృషి సాగిస్తున్నది. అంది వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్నీ అందుకోవడమే విజ్ఞత అనిపించుకుంటుంది.

**శ్రీకృష్ణ కమిటీ తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం, ఈ విషయమై అఖిల పక్ష సమావేశాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం వంటి వార్తల తాకిడితో రాష్ట్రంలో వరద బాధిత రైతాంగ సమస్యలు, వాటి పరిష్కార యత్నాలు పక్కదారి పట్టినట్టే కనుపిస్తోంది. ఇటీవలి వర్షాలకు దాదాపు 30 లక్షల టన్నుల ధాన్యం రంగు మారగా, అందులో 2.48 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేయడం మిగతా రైతుల్ని నిరాశకు గురిచేస్తోంది.**

**– కోనేరు సరస్వతి, విజయవాడ**

రైతు శ్రమ దళారీలకు పాయసంగా, పంచభక్ష్య పరమాన్నంగా అమరుతున్నది. వారికి తోడ్పడడమే పనిగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. పులికి బలి జంతువు జాడ చూపించే వరదులు మన పాలకులు.

కృష్ణాజలా ట్రిబ్యునల్ తీర్పు మనకు ప్రయోజనకరమైనదని కొందరు, కాదు నష్టదాయకమని మరికొందరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ తీర్పు ప్రభావం మన రాష్ట్రంపై ఎలా ఉంటుందంటారు?

– సుంకర గణేశ్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా

మిగులు జలాలను నికర జలాలుగా మార్చి మరి 190 టిఎంసిల నీటిని మనకు పంచిఇచ్చినందున ఆ మేరకది ప్రయోజనకరమే. అదే సందర్భంలో ఎగువ రాష్ట్రాలకు అదనపు నికర జలాలు– అంటే ఇప్పటివరకూ మిగులు జలాలుగా మనకు మాత్రమే వినియోగ స్వేచ్ఛ ఉన్న వాటిలో వాటా లభించడం వల్ల ముందు ముందు అవి ఆ మేరకు ప్రాజెక్టులు కట్టుకుంటే దిగువకు వచ్చే జలాలు తగ్గి మనకు కొరత ఏర్పడవచ్చు. 75 సంవత్సరాల ప్రవాహాన్ని లెక్కించడానికి బదులు 65 సంవత్సరాల నీటిని లెక్కలోకి తీసుకున్నందున మనకు నష్టం జరిగిందని నిపుణులు వాదిస్తున్నారు. ముఖ్యంగా ఆల్మట్టి ఎత్తు పెంచుకోవడానికి ట్రిబ్యునల్ అనుమతి ఇవ్వడం మనకు ఆందోళన కలిగించే అంశం.

**తోలు బొమ్మలాటలు, బుడబుక్కలు, గంగిరెద్దుల ఆటలు వంటి మన ప్రాచీన కళా రూపాలు అంతరించకుండా నిలబెట్టుకోవాలనేది పలువురి ఆకాంక్ష. కానీ ఈ అత్యాధునిక సాంకేతిక యుగంలో ఈ కళలపట్ల జనాదరణ మళ్ళీ కల్పించడం సాధ్యమా?**

**– ఇందుకూరి ప్రశాంతి, విశాఖపట్నం**

తలచుకుంటే సాధ్యమే. ప్రభుత్వాల సాంస్కృతిక శాఖలు, స్వచ్ఛంద సంస్థలు అంతరించి పోతున్న ఈ కళలను కాపాడడానికి దీక్ష పూనాలి. సిడిలు, డివిడిలు, డిజిటల్ రూపాలలో వాటికి ప్రాచుర్యం కలిగించి వాణిజ్య పరమైన గిరాకీని పెంచాలి. అమెరికాలో ఇతర విదేశాలలోని ప్రవాసులను ఆకట్టుకునేలా వాటిని తీర్చి దిద్దాలి. వచ్చిన ఆదాయంతో ఆ కళాకారులను పోషించాలి. వారిని గుర్తించి వారి పిల్లలకు ఉన్నత సాంకేతిక విద్యలు ఉచితంగా నేర్పించాలి. ఇంకొకవైపు ఈ కళలకు గిరాకీ పెరిగిన మేర వాటిల్లో శిక్షణనూ ఇప్పించాలి. భరతనాట్యం, కూచిపూడి నృత్య రీతులను ఆధునిక సమాజం ఆదరించడం లేదా?

ఎడిటర్‌తో... ముఖాముఖి

**సూర్య ఆదివారం,**
**సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22,**
**రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,**
**హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్‌'ఛ్' | 5 |
| హ్యూమరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| దర్శనం........ | 9 |
| సిని'మాయా'లోకం......... | 10 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ........... | 16 |
| సంక్రాంతి స్పెషల్..... | 19 |
| పల్లె............ | 20 |
| హెల్త్‌గైడ్...... | 21 |
| వాత్సాయనం...... | 22 |
| తెలుసుకోండి'లా'...... | 24 |
| జిహ్వ... వహ్వా... | 25 |
| క్రైంస్టోరీ........... | 26 |
| ఈ వారం కథ.... | 27 |
| సంఖ్యాలజీ.... | 28 |
| భవిత............... | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


# హాయ్...

## కవర్‌స్టోరీ స్ఫూర్తిదాయకం...

ఈవారం సచిన్ టెండూల్కర్‌పై ఇచ్చిన కవర్‌స్టోరీ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నది. టెస్టుల్లో 50 సెంచరీలు సాధించడం భవిష్యత్తులో మరెవరికైనా సాధ్యపడుతుందంటే... అది అతిశయోక్తే అవుతుంది. భారతీయులకే కాదు క్రికెట్ ప్రపంచానికే చక్రవర్తి సచిన్ టెండూల్కర్. క్రికెట్‌లో ఓనమాలు నేర్చుకుంటున్న ప్రతి ఆటగాడికి సచిన్ టెండూల్కర్ జీవితం ఓ మార్గదర్శిని లాంటిది. ఇలాంటి మంచి మంచి కవర్‌స్టోరీ అందిస్తున్న సూర్య ఆదివారం అనుబంధానికి కృతజ్ఞతలు. అంతేకాకుండా అన్ని శీర్షికల మేలుకలయితో... నవరసభరింతా ఉంటోంది సూర్య ఆదివారం. ముఖ్యంగా ఎడిటర్‌తో ముఖాముఖి శీర్షికలో పాఠకుల సందేహాలకు ఎడిటర్ గారు ఇచ్చే సమాధానాలు ఆలోచింపజేయడమే కాకుండా ఎంతో స్ఫూర్తిదాయకండా ఉంటున్నాయి. ఇందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇలాంటి మంచి మంచి స్టోరీలు మరిన్ని రావాలని ఆశిస్తూ... మీ అభిమాన పాఠకుడు.

– చైతన్యప్రసాద్, హన్మకొండ.

==============================

## వంటల శీర్షిక బాగుంటుంది...

'జిహ్వ-వహ్వా' శీర్షికలో మీరందించే సరికొత్త వంటకాలు ఎంతో బాగుంటున్నాయి. ఈవారం 'స్వీట్ వెజిటెబుల్ బాత్', 'బొబ్బర్ల వడలు', 'సోయా రస్‌వాలా' చాలా బాగున్నాయి. ఇవి మా ఇంట్లో ట్రై చేశాం. చాలా చక్కగా కుదిరాయి. మా ఇంటిల్లిపాది ఎంతో రుచిగా ఆస్వాదించారు. అంతేకాకుండా గతవారం న్యూ ఇయర్ స్పెషల్‌గా అందించిన 'న్యూ ఇయర్ కేకులు కూడా చాలా బాగున్నాయి. ప్రతివారం ఇంకా కొత్త కొత్త వంటకాలు అందిస్తారని ఆశిస్తూ...

– రాగిణి, సిద్దిపేట, మెదక్ జిల్లా




==============================

## ఆధ్యాత్మికత ఉట్టిపడుతుంది...

మరే పత్రికలో లేని విధంగా సూర్య ఆదివారం అనుబంధంలో ఆధ్యాత్మిక శీర్షికలు సింహభాగం కేటాయించడం అభినందనీయం. 'వందేవిష్ణుం' విష్ణుమూర్తి అవతారాలు, 'నేటిరామాయణం', 'శ్రీమదాంధ్ర మహాభారతం' వంటి శీర్షికలు పాఠకుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందింపజేస్తున్నాయి. అలాగే వారం వారం కొత్త కొత్త దేవాలయాల వివరాలను అందిస్తున్న 'దర్శనం' శీర్షిక బాగా అలరిస్తోంది. ఇవేకాకుండా మిగతా శీర్షికలు పల్లె, సినిమాయాలోకం, చిన్నారి, సంఖ్యాలజీ, తెలుసుకోండిలా, భవిత, తూర్పు-పడమర వంటి శీర్షికలు కూడా బాగుంటున్నాయి. ఇలాంటి మంచి మంచి శీర్షికలు అందిస్తున్న సూర్యకు కృతజ్ఞతలు.

– వసంతలక్ష్మి, రాజమండ్రి

# నవకవిత్వం

## సమిధలు

సహజీవన సంస్కృతీ సింధువులు
శ్రమైక జీవన వన సుమాలు
నిత్య సంచార జీవులు
క్రమశిక్షణలో చలిచీమలు
ఐకమత్యానికి అడవి కాకులు
నిండు సంస్కృతీ సంరక్షక జీవులు
పరిశోధకుల నుండి ప్రకృతి
ప్రేమికులవరకూ
వర్తకుల నుండి కర్షకుల దాకా
మీ ఉనికి మీ శ్రమ జీవనం
రచయితల నుండి రంగుల
బ్రహ్మలు
భూలోక త్రినేత్రులు ఒకరా
ఇద్దరా?
అందరికీ మీ
ప్రతి కదలిక
అద్భుత
'బహుమతి'
నీకై సాగిన అక్షర పరిశోధనలు
నువ్వెప్పుడైనా చదివావా?
నీ అమాయకపు సొగసరి
చిత్రాలు
నీ కళ్ళలో చూసుకున్నావా?
చెట్లెప్పుడూ తమ మూలాలు
చూసుకోలేవు.. అడవి బిడ్డలూ
అంతే!!
ఆఖరికి అడవి రాజుల
అమ్ముల పొదిలో అమరిపోతున్న
గురితప్పని అమాయక బాణం
అనునిత్యం
అందరికి నీ
అవసరం
అయినా ఎవరికీ పట్టదు నీ
బ్రతుకు భారం!!

## చుక్కల మందు

నేరానికి కోణాలు వేనవేలు
నేరం చేయించేది మాత్రం ఒక్కటే
నైతిక విలువలు నశించగా
సోకిన పోలియోవ్యాధి.
దానికి వైద్యం పూజ్యం
నివారణే మార్గం!
బాల్యంలో వేయాల్సిన నైతిక
విలువల
'చుక్కల మందు' లోపంతో
బరితెగిస్తున్నారు నేటి జనాలు
కామం కళ్ళతో మాతృత్వానికి
తెచ్చే మచ్చలు. కీచక గురువుల
అరాచకాలు ప్రేమోన్మాదపు
మృగాళ్ళు ఆర్థిక అధికారాలే
అవసరంగా బతుకుతున్న
జబ్బులు
వాళ్ళ చావులతోనే చస్తాయి!!
కనీసం... రాబోయే తరమైనా
విలువల ఆరోగ్యాలతో
తులతూగాలంటే
నేటిపిల్లలకైనా అందించాలి
నైతిక విలువల 'చుక్కల మందు'

– అమ్మిన శ్రీనివాసరాజు
సెల్: 94413 17694

# ఫన్..ఛ్


తెలంగాణా ఇస్తేనా...,
ఇవ్వక పోతేనా...
నక్సలైట్ల అజెండా అమలు చేస్తాం — కేసీఆర్


జగన్, రోశయ్యలు రెడీగా ఉన్నారట సార్!
CM
పరిపాలనలో ఎవరైనా సలహాలు ఇవ్వొచ్చు — సీఎం కిరణ్


జగన్‌తో వెళ్లకుండా ఏర్పాటు చేశారట సార్!
11న ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఢిల్లీలో దీక్ష చేస్తా: జగన్

# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

### రామ రామ... కృష్ణ కృష్ణ

ఒకప్పుడు రామనామమన్నా... కృష్ణనామమన్నా ఎంతో భక్తిప్రపత్తులు పొంగిపొర్లేవి. ఉత్తరాదిన శ్రీకృష్ణుడిని ఎంతగానో ఆరాధిస్తే... దక్షిణాదిన రామనామం అంతకన్నా ఎక్కువగా జనం నోళ్లలో మార్మోగిపోయేది. రామాలయం లేని గ్రామం మన రాష్ట్రంలో లేదంటే అతిశయోక్తికాదేమో... అలాంటిది ఇప్పుడు అందరూ రామనామం... కృష్ణ నామం తలవాలంటే భయపడే స్థితికి వచ్చేసింది. జనం కూడా ఉలిక్కిపడుతున్నారు. మీడియా పుణ్యమా అని జనాలందరికీ జడుపు జ్వరాలు పట్టుకున్నాయి. మీడియాలలో ప్రతినిత్యం చూసే క్రైం కథలకన్నా కూడా ఇప్పుడు జనం ఈ నామాలకు భయపడిపోతున్నారు. గతంలో ఎప్పుడో బాబ్రీమసీదును కూలగొట్టిన కేసులో సుప్రీంకోర్టు తీర్పునివ్వనుందని గత కొంతకాలం క్రితం కేంద్రప్రభుత్వం దేశం మొత్తం మీద అత్యంత సున్నితమైన ప్రాంతాలను ఎంపికచేసుకుని వాటిల్లో అదనపు బలగాలను ఒక వారం రోజుల ముందునుంచే మోహరింపజేసింది. దీనికితోడు మీడియాతోడై జనాలను మరింత భయపెట్టేసింది. జనాలంతా గుండెలు చేతులతో పట్టేసుకుని ఎంతో ఉత్కంఠతకు లోనై ఆ రోజు ఆఫీసులు, స్కూళ్లు కూడా మానేసి ఇంటిపట్టునే ఉండి టీవీలో కోర్టుతీర్పును వీక్షించారు. దేశం మొత్తం మీద ఎటువంటి హింసాత్మక సంఘటన జరగకపోవడం గమనార్హం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా డిసెంబర్ 31న ఏదో జరగబోతోందని శ్రీకృష్ణ నివేదిక ఇవ్వనుందని గత కొంతకాలంగా జనాలను మీడియాపరంగా ఎంతగానో భయపెట్టేశారు. చివరకు డిసెంబర్ 31 వచ్చింది... అలాగే వెళ్లింది. జనం అంతా అనుకున్నట్లు ఏమీ జరగలేదు. కాకపోతే రామజన్మభూమి అంశంలో రాముడు... శ్రీకృష్ణ నివేదిక అంశంలో శ్రీకృష్ణుడు మాత్రం జనాలను భయపెట్టేసే దేవుళ్లుగా మారారు మన అత్యుత్సాహ మీడియా పుణ్యమా అని...

– నందూరి రవిశంకర్

## పేరడి-గారడి

### 'జీవనతరంగాలు' చిత్రంలోని 'ఈ జీవనతరంగాలలో...' పాటకు పేరడీ...

ప॥ ఈ రాజకీయ తరంగాలలో... ఆ
పదవుల చదరంగంలో...
ఎవరికి ఎవరూ పోటీ... ఎంతవరకీ లూటీ...
॥ఈ రాజకీయ॥

చ॥ ప్రజలకోసం పుట్టిందొకడు.. పార్టీ
టికెట్టు ఇచ్చేదొకడు..
తగాదా కొరివి పెట్టేదొకడు.. ఆపై బయటకు
వచ్చేదెవరు..
॥ఈ రాజకీయ॥

చ॥ పదవే మనిషి ఆశ కాదా.. బాధపడి
తెంచుకు విడిపోయినా..
పదవులు పాశం వెంటబడి.. కక్ష
తీర్చుకోమంటుంది..
వేరే పార్టీ పెట్టుకోమంటుంది..
॥ఈ రాజకీయ॥

చ॥ టికెట్టు ఇచ్చిన లీడర్ లేడని..
తరలించుకుపోయే నీ రాతమారదూ..
పార్టీ – పార్టీ మార్చకమానదు.. ఈ ప్రజలకు
కష్టాలు తప్పవూ..
ఈ నిత్యవసర వస్తు ధరలు మండక
మానవు..
॥ఈ రాజకీయ॥

– సంపంగివారి జయచంద్రారెడ్డి,
బాపట్ల

### గుడ్ కాండక్ట్...

"నా కాండక్ట్ మంచిదని సర్టిఫికెట్ పెట్టినా... ఉద్యోగం ఇవ్వలేదురా" దీనంగా చెప్పాడు సూర్యం.

"ఇంతకు ఆ సర్టిఫికెట్ ఎవరిచ్చారేమిటి" అడిగాడు చంద్రం.

"సెంట్రల్ జైల్ వాళ్ళు" బదులిచ్చాడు సూర్యం.

– కామిడి సతీష్ రెడ్డి



### జస్ట్ టెస్టింగ్ అంతే...



రాము: ఈ రాత్రికి నువ్వు మా ఇంటి రావాలోయ్!

సోము: ఎందుకు

రాము: అబ్బే ఏం లేదు. నేను కొత్తగా కుక్కను కొన్నాను. అది దొంగల్ని పసి కడుతుందో లేదో చూద్దామని...

### ఆప'ధర్మం'

జడ్జి: మీ ఇద్దరికీ విడాకులు మంజూరు చేయడమైంది.

క్లైంట్: మరో భార్య వచ్చేవరకు ఈమెనే ఆపద్ధర్మ భార్యగా కొనసాగమని చెప్పండి సార్.

– నేమాన సుభాష్ చంద్రబోస్

థియేటర్... బొమ్మలు- మధు ఆఫ్ఘర్...



# వందే విష్ణుం

# రామావతారం

(గతవారం తరువాయి)

ఆ మాటలకు సీతమ్మ దుఃఖం కట్టలు తెంచుకుని ప్రవహించసాగింది. "సుమనస్విని అయిన కౌసల్యాదేవి కన్న జగత్ప్రభువయిన ఆ రాముడు సుఖంగా ఉన్నాడా? అని నేనడిగినట్లు చెప్పు" అని సీతమ్మ అన్నది. రాముడి సన్నిధికి వెళుతున్న హనుమంతుడికి సీతమ్మ చూడామణి అందించి గుర్తుగా రాముడికిమ్మన్నది. దాన్ని తీసుకుని బయలుదేరి తన పరాక్రమం చూపించి సీతమ్మకు ఓదార్పు



అందించడానికి అశోకవనం బహిర్ద్వారాన్ని పిండి చేశాడు. సీతాదేవి హనుమంతుడి ద్వారా చూడామణి పంపడంలో విశేషార్థముంది. చూడామణి తలలో ధరిస్తారు. అటువంటి చూడామణి రాముడికి పంపింది. ఆమె మస్తిష్కం నుంచి కదిలే ప్రతి సంకల్పం రాముడిదే అని తెలియజేయడమే అందులో అంతరార్థం. ఇదే అనన్య చింతనం. సంపూర్ణ శరణాగత భావం. హనుమంతుడు అశోకవనాన్ని ధ్వంసం చేశాడు. రావణుడికి ఈ విషయం తెలిసింది. ఎందరో రాక్షసులను



పంపి హనుమంతుణ్ణి పట్టుకురమ్మని ఆజ్ఞాపించాడు. వారందరూ హనుమంతుడి చేతిలో ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు తన వద్దవున్న అయిదుగురు సేనాధిపతులను పంపించాడు. వారే విరూపాక్షుడు, యూపాక్షుడు, దుర్ధరుడు, ప్రఘసుడు, బాసకర్ణుడు. ఈ అయిదుగురు సేనాధిపతులను కూడా హనుమంతుడు వధించాడు. ఆ తర్వాత ఏడుగురు మంత్రి కుమారులను పంపగా వాళ్ళను కూడా ఆంజనేయులు సంహరించాడు. రావణుడి కుమారుడైన అక్షుడు తండ్రి ఆజ్ఞ శిరసావహించి రథమెక్కి యుద్ధభూమికి బయలుదేరాడు. హనుమంతుడు అక్షకుమారుణ్ణి పట్టుకుని గరుత్మంతుడు గొప్ప సర్పాలను పట్టుకుని తిప్పినట్టు తిప్పి భూమిమీద పడవేయడంతో అక్షకుమారుడు మరణించాడు. ఈ వార్త రావణుడిని బాధపెట్టింది. రావణుడు తీవ్రంగా కలత చెందాడు. గొప్ప అస్త్రాలను ప్రయోగించి హనుమంతుడిని పట్టితెమ్మని ఇంద్రజిత్తును పంపించాడు. ఇంద్రజిత్తు వెళ్ళి బ్రహ్మాస్త్రం ప్రయోగించాడు. బ్రహ్మాస్త్రానికి నమస్కరించి హనుమంతుడు లొంగిపోయాడు.

హనుమంతుడిని పట్టుకువచ్చి రావణుడి ముందు నిలబెట్టారు. హనుమంతుణ్ణి బ్రహ్మాస్త్రం కూడా ఏమీ చేయలేదు. నిజానికి తన ఇష్టానుసారమే హనుమంతుణ్ణి బంధించి రావణుడి ముందు నిలబెట్టారు. రాముడి పరాక్రమ వైభవం గురించి రావణుడి ఎదుట హనుమంతుడు గానం చేశాడు. రావణుడిని దూషించాడు. రాముణ్ణి ఎదుర్కొనే శక్తి దేవతలకు కూడా లేదని నిర్ధారణ చేశాడు. రాముడికి కీడు చేస్తే సాక్షాత్తు దేవేంద్రుడు కూడా సుఖం పొందలేదు. ఇక నీలాంటి అన్యుల సామాన్యుల విషయం వేరుగా చెప్పాలా? అని హనుమంతుడన్నాడు. హనుమంతుడి మాటలు రావణుడికి బాధకలిగించగా, ఈ వానరుడిని వధించండి అని రావణుడు బిగ్గరగా కేక వేశాడు. ఆ మాటలు ఆలకించిన విభీషణుడు కలత చెంది సోదరా! రాక్షసరాజా! హనుమంతుడు తను రామదూతనని చెప్పుకున్నాడు. దూతను వధించడం సరికాదు. నీ కీర్తికి భంగం వాటిల్లుతుంది. అని చెప్పగానే విభీషణుని హితవచనాలు రావణుడికి ప్రియంగా కనిపించాయి. అట్లయితే కపివరులకు అత్యంత ప్రీతికరమైన తోకకు నిప్పంటించండి అని రావణుడన్నాడు. రాక్షసులు ఆంజనేయుడి తోకకు గుడ్డలు చుట్టి నిప్పంటించారు. ఈ విషయం విన్న సీతాదేవి శోకవదనురాలై తన బిడ్డడైన హనుమంతుడికి ఏవిధమైన అపకారం జరగకూడదని అగ్నిదేవుణ్ణి ప్రార్థించింది. హనుమంతుడు పైకెగిరాడు. మండుతున్న తోకను తిప్పుతూ లంకా నగరాన్నంతటినీ దగ్ధం చేశాడు. ఆ తర్వాత సీతమ్మకు ప్రత్యక్షంగా ప్రణామాలర్పించాడు. శ్రీరాముడిని దర్శించడానికి ఆకాశమార్గాన ఉత్తర దిక్కుగా వాయువేగంతో బయలుదేరాడు. హనుమంతుడు శ్రీరాముడిని సమీపించాడు. సీతమ్మ ఇచ్చిన చూడామణిని రాముడికిచ్చాడు. చూడామణిని చూసి రాముడు చంటి పిల్లవాడిలా విలపించాడు.

"ఈ చూడామణిని మహేంద్రుడు జనక మహారాజుకివ్వగా దాన్ని వివాహం సందర్భంగా సీతకు ఇచ్చాడు" అని శ్రీరాముడు సుగ్రీవుడితో చెప్పాడు. "హనుమా ఇంక ఏఏ మృదువచనాలు సీత పలికింది?" అని శ్రీరాముడు ఆంజనేయుడిని అడిగాడు. హనుమంతుడు శ్రీరాముడితో "ఓ రాఘవా సర్వదా సర్వ కాలాల్లో వైదేహి మీ నామాన్నే నాలుకపై ధరించి ఉన్నది. తను నెల రోజుల కన్నా ఎక్కువ కాలం బతకలేననీ, మిమ్మల్ని వెంటనే లంకాపురికి బయలుదేరి రమ్మని చెప్పింది" అని హనుమంతుడు శ్రీరాముడికి వివరించాడు. వెంటనే రాముడు హనుమంతుడితో "హనుమా! సీత నెల రోజులు జీవించగలుగుతుందా? అయితే ఆమె చిరంజీవినియే



నేను సీతను చూడకుండా క్షణ కాలం బతకలేను" అని రాముడు భోరున కన్నీరు మున్నీరయ్యాడు. వెంటనే సుగ్రీవుడితో కలిసి శ్రీరాముడు సముద్రతీరానికి చేరుకున్నాడు. సముద్రతీరాన మూడు రాత్రులు నివసించి సాగరుడిని ధ్యానించాడు. మూర్ఖత్వాన్ని జోడించుకున్న సాగరుడు రాముడి ఎదుట ప్రత్యక్షము కాలేదు. సముద్రుడి ప్రవర్తన రాముడి హృదయాన్ని గాయపరిచింది. లక్ష్మణుడితో "ఓ లక్ష్మణా గర్వంతో ఈ సాగరుడు మతిభ్రష్టునిలా ప్రవర్తిస్తున్నాడు. మన మంచితనాన్ని మన బలహీనతగా భావిస్తున్నాడు. గుణహీనులు ఎప్పుడూ మంచితనాన్ని అసమర్థతగానే భావిస్తారు" అని చెప్పి సముద్రుడిపై కోదండాన్ని ఎక్కుపెట్టాడు.

(ఇంకావుంది)

- సిద్ధాంతి డా|| వి.జి.శర్మ
సెల్: 9440944132

# నేటి రామాయణం
## యుద్ధకాండ



(గతవారం తరువాయి)

"వానరులారా! మీరు యోధులా? యోధులని చెప్పుకునే వానరులా? మరలండి, మనస్సును మరలించండి. యుద్ధభూమి నుండి వీపు చూపి పరుగెత్తిపోయిన సైనికుడిని చూచి పెళ్ళాలు కూడా నవ్వుతారు తెలుసా? పౌరుషంగల జాతి మనది. మీరు చేసేది... పిరికి పందలు చేసే పని అదే వెన్ను చూపి పరిగెత్తడం. ఇక్కడికి బయలుదేరే ముందు మీరంతా పలికిన ప్రగల్భాలు ఏమయ్యాయి? ఆ మాటలు గుర్తుచేసుకోండి. యుద్ధభూమిలో అపజయం ఎదురవుతుంటే జయపతాక ఎగురవేసే దిశగా దృఢమౌతూవుంటుంది సైనికుడి మనసు. సాధారణంగా ప్రేమ ఫలించనపుడో వ్యాపారంలో కలిసిరాకో ప్రాణి జీవితం చాలిస్తాడు. ఇక్కడ అలాకాదే! ఎదురొడ్డి నిలిచి శత్రుసైనికుడితో 'నువ్వా-నేనా' అన్నట్లుగా పోరాడుతూ, ఓ దశలో శత్రువు వదిలిన తుపాకి గుండు

### అంగదుని హితబోధ



దెబ్బకు భూమాత ఒడిలో ఒరిగిపోతాడు వీర సైనికుడు. దేశం కోసం దేశ భద్రతకోసం ప్రాణాలు విడుస్తారు. యుద్ధభూమిలో ప్రవేశించే యోధుడికి రెండే మార్గాలు ఉన్నాయి. 1. శత్రువుని జయించి కీర్తి సంపాదించడం, 2. ఎదురెదురుగా పోట్లాడి శత్రువు చేతుల్లో చనిపోయి వీరస్వర్గాన్ని అలంకరించడం. ఇక మూడవ మార్గం

# దైవం



స్త్రీ-పురుషుడు కాని మార్గమే. అతిపెద్ద, భయంకరంగా ఉన్న బొమ్మ (కుంభకర్ణుడు) మిమ్మల్ని శలభాగ్ని - ఫలభ్రాంతి ఏమి చేయగలదయ్యా! అది ఒక ఆకారపుష్టి నైవేద్య నష్టి. రాముడు అగ్నిహోత్రుడు. ఆ పెద్ద బొమ్మ ఒక మిడత, కణకణలాడుతున్న నిప్పుకణికను చూచి పండు అనుకొని పట్టుకోబోతున్నది. ఆ సెగతగిలి కాలిపోయి బూడిద కాబోతోంది కూడా. వానరులారా! ఇంకొక విషయం లక్షలాది మంది ఉన్న వానర సేనలో కొద్దిమందిగా ఉన్న మీరు, భయపడి పారిపోతే సేనానాయకుడికి అప్రతిష్ఠ వస్తుంది. కనుక మరలిరండి" అని అంగదుడు రౌద్రంగా అరిచాడు.

(సశేషం) - క్షేమేంద్ర

# శ్రీమదాంధ్ర మహాభారతం
## ఆదిపర్వం - చతుర్థ్వాశాసము

ప్రతీపుని కుమారుడు శంతనుడు. శంతనుడకి గంగాదేవికి దేవవ్రతుడైన భీష్ముడు పుట్టాడు. శంతనుడికి యోజన గంధి అయిన సత్యవతికి చిత్రాంగదుడు, విచిత్ర వీర్యుడు అనే ఇద్దరు కొడుకులు పుట్టారు. అప్పుడు జనమేజయుడు వైశంపాయనుని చూచి "వైశంపాయన మహర్షీ, శంతన మహారాజుకు, గంగా దేవికీ ఎలా కలిసింది. వారికి భీష్ముడు ఎలాపుట్టాడు. వివరించండి" అని అడిగాడు. "పుత్రులు తండ్రి కుడి తొడపై కూర్చుంటారు. నువ్వు నా కుడి తొడపై కూర్చున్నావు. కాబట్టి నా కొడుకును వరించి పెళ్ళి చేసుకో" అని అన్నాడు ప్రతీపుడు. గంగాదేవి అక్కడ నుంచి వెళ్ళిపోయింది. ప్రతీపుడికి, అతని భార్య అయిన సునందకు, మహాభిషుడు, బ్రహ్మవాక్కు ప్రకారం శంతనుడు అనే పేరుతో జన్మించాడు. ప్రతీపుడు శంతనుడికి రాజ్యాన్ని అప్పగించాడు. "కుమారా, ఒక రోజు, గంగానది తీరాన ఒక కన్యను చూచాను. "నా కొడుకుకు భార్య కమ్మని అడిగాను. ఆమె దానికి అంగీకరించింది. నీవు ఆమెను వివాహం చేసుకో. ఆమెను గురించి వివరాలు ఏమీ అడగ



కుండా ఆమె కోర్కెతీర్చు" అని చెప్పాడు. శంతనుడు సరే అన్నాడు. తరువాత ప్రతీపుడు తపోవనానికి వెళ్ళిపోయాడు. శంతనుడు రాజ్యం చేస్తున్నాడు. ఒక రోజు శంతనుడు వేటకు వెళ్ళాడు. గంగానదీతీరంలో, ఒక అందమైన కన్య (గంగ) ను చూశాడు. ఆమె అందానికి ముగ్ధుడై ఆమెనే చూస్తున్నాడు. ఆమె కూడా శంతనుడి ని అందానికి పరవశించి అతనినే చూస్తూ ఉంది. శంతనుడు ఆమెను చూచి "నువ్వు ఎవ్వరు? ఒంటరిగా ఇక్కడ ఎందుకు ఉన్నావు?" అని అడిగాడు. దానికి ఆమె "ఓ రాజా, నీకు నన్ను భార్యగా స్వీకరించాలి అనే కోరిక ఉంటే నన్ను ఏమీ అడక్కు. నేను ఏమి చేసినా అడ్డు చెప్పకు. నా మనసు నొప్పించకు. అలా గైతే నేను నీకు భార్యనై నీ కోరికలు తీరుస్తాను" అని చెప్పింది. తండ్రి చెప్పిన మాట గుర్తుకు వచ్చింది శంతనుడికి. పైగా ఆమె మీద మనసుపడ్డాడు శంతనుడు. అందుకని ఆమె చెప్పిన వాటికి ఒప్పుకున్నాడు. గంగను



వివాహం చేసుకున్నాడు. గంగకు శంతనుడికి, వసువులు ఒకరి వెంట ఒకరు కుమారులుగా జన్మించారు. గంగ వారందరిని పుట్టిన వెంటనే గంగా నదిలో పడవేసింది. శంతనుడికి మనసులో బాధగా ఉన్నా అనుకున్న మాట ప్రకారం ఏమీ అనే వాడు కాదు. అలా ఏడుగురు వసువులూ పుట్టారు చనిపోయారు. అష్టమ వసువు ప్రభాసుడు జన్మించాడు. ఈసారి శంతనుడు ఊరుకోలేదు. "ఇప్పటి దాకా పుట్టిన వారందరినీ గంగలో వేశావు. నాకు ఈ కొడుకును వదలడం ఇష్టం లేదు. నేను ఇవ్వను" అన్నాడు.

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిఇడి




# అతి సుందర పూరాతన ఆలయం...
# జైనథ్ లక్ష్మీ నర్సింహస్వామి

అతిపురాతన ఆలయాల్లో ఒకటిగా జైనథ్ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం వెలుగొందుతున్నది. ఈ ఆలయాన్ని దర్శించిన భక్తులకు కోరిన కోరికలు నెరవేరుతాయన్న నమ్మకం ఉంది. ఎంతో మంది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శించి వారి కోరికలను తీర్చుకున్నారు. కొన్ని శతాబ్దాల క్రితం నిర్మించిన ఈ ఆలయం మారుమూల ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్‌లో ఒకటి కాగా, శ్రీశైలంలో మరో ఆలయం


లక్ష్మీ నర్సింహ స్వామి విగ్రహం

ఉందని వేదాంతులు చెబుతుంటారు. శ్రీశైలంలో ఉంది సూర్య దేవాలయం కాగా ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్‌లో ఉన్న దేవాలయం సూర్యునిచే పూజింపబడుతున్న నారాయణుని ఆలయం అని వేద పండితులు స్పష్టం చేస్తున్నారు. ఎంతో ప్రాశస్త్యం గల ఈ ఆలయాన్ని రాష్ట్రవ్యాప్తంగా కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడ అనేక మంది భక్తులతో పాటు ప్రముఖులు కూడా సందర్శించి పునీతులు అయ్యారు. జిల్లాలోని అత్యంత ప్రాచీన ఆలయాల్లో ఇది ఒకటి. ఉన్నత శిఖరం కలిగి అద్భుతమైన శిల్ప కళ సంపదతో ఉట్టిపడే ఈ ఆలయం జిల్లాలోనే ప్రసిద్ధి చెందింది. 60 చదరపు గజాల ఎత్తు, 40 చదరపు గజాల వైశల్యంతో అష్టకోణాక మండపంతో ఉన్న ఈ ఆలయం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి కేవలం 17 కిలోమీటర్ల దూరంలోనే ఈ దేవాలయం ఉంది.

### ఆలయ చరిత్ర...

ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలో ఉన్న ఈ లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయాన్ని క్రీ॥శ॥ 11, 13వ శతాబ్దంలో నిర్మించినట్లుగా చరిత్ర చెబుతోంది. శాతవాహన వంశ తొలిరాజులైన జైన మతస్తులు శ్రీ ముఖ శాతవాహనులు కోటి లింగాల ప్రాంతాన్ని గణ తంత్ర రాజ్యంగా పాలిస్తూ సైన్యాన్ని సమకూర్చుకున్నాడు. ఆదిలాబాద్ జిల్లా ప్రాంతాన్నంతటినీ స్వాధీనపరుచుకొని మహారాష్ట్ర ప్రాంతాన్ని సైతం జయించాడు. జైనమతానికి చెందిన రాజు కావడంతో జైనులకు సంబంధించిన ఆలయాన్ని నిర్మించడంలో ఈ ప్రాంతం క్రమేణా జైనథ్‌గా మారిపోయిందని చరిత్ర చెబుతోంది. కొందరు ఇది పల్లవుల కాలం నాటి ఆలయం అని భావిస్తున్నారు. కాని వాటికి ఆధారాలేమీ ఇప్పటి వరకు లభ్యం కాలేదు. ఈ ప్రాంతం శాతవాహనుల కాలంలో జైనమత కేంద్రంగా వర్ధిల్లింది. ఇక్కడ లభించిన శిలా శాసనాల పై దేవ నాగర లిపితో చెక్కబడి ఉన్న శాసనాలు దర్శనం ఇస్తాయి. ఈ శాసనాల్లో సూర్య భగవానున్ని స్మరించే శ్లోకాలు ఉన్నాయి. అందుకే ఈ ఆలయాన్ని సూర్య దేవాలయంగా కూడా పిలుస్తున్నారు. కాని వేద పండితులు మాత్రం సూర్యునిచే ఆరాధింపబడే నారాయణుని ఆలయంగా భావిస్తున్నారు. ఈ ఆలయానికి వాడిన రాయి మహారాష్ట్ర సమీపంలోని పాండ్ర కవడ నుంచి తెచ్చినట్లుగా భావిస్తున్నారు. ఆలయం ముందు భాగంలో 20 ఎకరాల విస్తీర్ణంలో జలాశయం ఉంది. ప్రస్తుతం ఈ జలాశయం కొంత నిరాదరణకు గురైంది. ప్రతి యేటా సెప్టెంబర్, అక్టోబర్, మార్చి, ఏప్రిల్ నెలల్లో సూర్యుని కిరణాలు లక్ష్మీ నారాయణ స్వామి విగ్రహం పాదాలను తాకుతున్నట్లు ఉదయిస్తాయని ఈ కిరణ ప్రసారాన్ని వీక్షిస్తే సకల శుభాలు కలుగుతాయని ఇక్కడికి వచ్చే భక్తులు భావిస్తుంటారు. జలాశయం మధ్యలో డోలారోహణ మండపం ఉంది. ఈ మండపాన్ని చేరేందుకు గతంలోనైతే వారధి వంటి నిర్మాణం ఉండేదని స్థానికులు చెబుతుంటారు. ప్రస్తుతం ఆ వారధి కనుమరుగు అయింది. ఈ ఆలయానికి పురాతన కథ సైతం లేక పోలేదు. ఒక రాక్షస ప్రభువు అనేక మంది శిల్పులను పిలిపించి ఒకే రోజులో ఆలయం నిర్మించాలని ఆదేశించాడట. ఆలయం నిర్మాణం జరుగుతుండగానే తెల్లవారి పోవడంతో ఆవరణలో ఉన్న మరో రెండు దేవాలయాలు అసంపూర్తిగా వదిలేసి వెళ్లినట్లు కథనం ప్రాచుర్యంలో ఉంది.

### ఆలయ ప్రత్యేకతలు...

ప్రతియేటా కార్తిక శుద్ధ ద్వాదశి రోజు స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. ఆ రోజున స్వామి ప్రసాదం స్వీకరిస్తే ఏడాది లోగా సంతాన వంతులవుతారని భక్తుల నమ్మకం కార్తిక మాసంలో పౌర్ణమి నాటికి పూర్తయ్యే విధంగా ఐదు పౌర్ణమిలకు ఐదు సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తే అనుకున్న పనులు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో గత 50 ఏళ్లుగా నిరంతరంగా వెలుగుతున్న అఖండ జ్యోతిని దర్శిస్తే దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కారం అవుతాయని ఇక్కడి భక్తుల విశ్వాసం. ఆలయ విశిష్టతను అనుసరించి కార్తిక శుద్ధ ఏకాదశి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. కార్తీక శుద్ధ ద్వాదశి రోజున కళ్యాణోత్సవం, కార్తీక బహుళ పంచమి రోజున రథోత్సవం జరుపుతుంటారు. నలుపురాతి దుఖానికి చిహ్నమని భగవంతున్ని ప్రార్థిస్తే దుఃఖం పోతుందని భక్తుల విశ్వాసం. ఇలాంటి దేవాలయమే ఈ పరిసర ప్రాంతంలోని బేల మండలం సదల్ పూర్‌లో మరో ఆలయాన్ని


జైనథ్‌లో నల్లరాతితో నిర్మించిన అతి పూరాతన లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయం

కూడా నిర్మించారు. దీంతో పాటు తలమడుగు మండలం ఝరి గ్రామంలో రాజారాజేశ్వరి ఆలయాన్ని కూడా ఆనాటి కాలంలోనే నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. జైనథ్ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం నుంచి చూస్తే జైనథ్ రాజరాజేశ్వరి ఆలయం పై వెలుగుతున్న దీపం కనిపించేదని ఇక్కడి భక్తులు చెబుతుంటారు. అతి పురాతన ఆలయం అయిన జైనథ్ మండల కేంద్రంలోని లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి కోరిన కోరికలు భక్తులు నెరవేర్చుకుంటారని ఆశిద్దాం.

– వెలుగు లింగన్న,
మేజర్ న్యూస్ ప్రతినిధి, ఆదిలాబాద్

## సిని 'మాయా' లోకం

# మానవ సంబంధాలను... తెరపై చూపిన బాలచందర్

**సినిమా జీవితాన్ని ప్రతిబింబించాలి. మనస్తత్వాల్లోని వైచిత్రిని వెలికితీయాలి. మానవ సంబంధాల్లోని విభిన్నకోణాలను చూపగలగాలి. గుండె లోతుల్లోని ఆర్ద్రతను స్పృశించగలగాలి. అలాంటి సినిమాలు తీసే అతికొద్ది మంది దర్శకుల్లో కె.బాలచందర్ ఒకరు. ఆయన ఇటీవల అత్యంత ప్రతిష్టాత్మకమైన 'అక్కినేని అంతర్జాతీయ పురస్కారం' అందుకున్నారు. అందుకు ఆయన పూర్తి అర్హుడు అని చెప్పే... ఆయన సినిమాల కథల గురించి ఈ చిరు రివ్యూ...**

విప్లవాత్మక ఆలోచనా ధోరణి, మనసు అంతరంగాలను దర్శించగల సునిశిత దృష్టి కె.బాలచందర్‌ని వెండితెరపై మరపురాని చిత్రాల దర్శకుడిగా చేశాయి. అతడి పేరు వింటేనే చాలు ఎన్నో జీవితాల కళ్లముందు కదలాడుతాయి. ఎందుకంటే ఆయన సినిమాలు కథలు కావు. అనుక్షణం మన కళ్లముందు కదులుతున్న జీవితాలు. వాటినే ఆయన తీరికగా చెక్కాడు. జీవితంలోని వాస్తవాన్ని ఆయన ఆవిష్కరించినట్లుగా మరే ఇతర దర్శకుడూ ఆవిష్కరించలేదంటే అతిశయోక్తి కానేకాదు. స్త్రీ అంతరంగాన్ని లోతుగా చదివిన దర్శకుడాయన. వివాహ బంధంలో ఉన్న పురుషాధిపత్యాన్ని తన సినిమాల్లో కళ్లకు కట్టిన యదార్థవాది బాలచందర్.

సత్యజిత్ రే, మృణాల్ సేన్, శ్యాంబెనగల్ లాంటి సృజనాత్మక దర్శకులు పూర్తి ఆర్ట్ సినిమాలు తీస్తున్న తరుణంలో అటు కమర్షియల్ పంథాకి, ఇటు సమాంతర సినిమాల పంథాకీ మధ్య తనదైన మార్క్ సినిమాలు తీశారాయన. మహిళా ప్రధాన చిత్రాలు తీసినా, ప్రేమకథా చిత్రాలు తీసినా.. సందేశాత్మక చిత్రాలు తీసినా...ఆయన భారతీయ సినిమాపై తనదైన ముద్ర వేశారు.

కొన్ని సినిమాలు చూస్తాం. బావున్నాయనుకుంటాం. కాలక్రమంలో మర్చిపోతాం. మరికొన్ని సినిమాలు అలా కాదు. సినిమా చూస్తున్నంత సేపూ గొప్ప అనుభూతికి లోనవుతాం. చూసిన తర్వాత కూడా ఆ పాత్రలు, ఆ కథ, సన్నివేశాలు మనల్ని వెంటాడుతూనే ఉంటాయి. మనం మళ్లీ మళ్లీ చూడాలనుకుంటాం. మర్చిపోలేం. కొన్ని రోజులు కాదు. నెలలు కాదు..ఎన్ని ఏళ్లయినా..అవి మన మనసులో అలానే స్థిరంగా ఉండిపోతాయి. అలాంటి అద్భుత కళాఖండాలు తీసిన దర్శకులలో ముఖ్యమైన దర్శకుడు కె.బాలచందర్. ఆయన కొన్ని సినిమాలు పరిశీలిస్తే...

### ఇది కథ కాదు...

ప్రేమ పెళ్లి విఫలమయ్యాక ఓ స్త్రీకి మళ్లీ పాత ప్రియుడు ఎదురవుతాడు. మళ్లీ మనసులో ఆశ చిగురిస్తుంది. పెళ్లి చేసుకోవాలనుకుంటుంది. సరిగ్గా ఇప్పుడే చెడ్డవాడైన భర్త మంచి వాడిగా మళ్లీ తన జీవితంలోకి వస్తానని అంటాడు. మాజీ భర్త మాజీ ప్రియుడు..ఈ రెండిటి మధ్యా నలుగుతున్న ఓ స్త్రీ హృదయాన్ని చూపిస్తూ... సాగుతుంది సినిమా.

కె.బాలచందర్ సినిమాలు చూసిన ప్రతిసారీ ఏదో ఓ కొత్తకోణం కనిపిస్తుంది. గొప్ప సినిమాకు ఉండే లక్షణాలలో ఇదొకటి.



అలాంటి ఓ గొప్ప సినిమా ఇది కథకాదు. జయసుధ, శరత్‌బాబు, కమల్‌హాసన్, చిరంజీవి ప్రధానపాత్రలుగా వచ్చిన ఈ సినిమాలో అడుగడుగునా పరితపించే స్త్రీ హృదయాన్నీ, తరతరాలుగా పురుషుడు స్త్రీని బానిసగా చేస్తున్న సమాజాన్ని చూపించాడు. సినిమా ప్రారంభంలో రచయిత చలం రాసిన ఓ పుస్తకంలోని కొటేషన్ వేశారు బాలచందర్. తమిళవాడైన బాలచందర్ తెలుగు రచయిత చలంని కోట్ చేయడాన్ని బట్టే సమకాలీన రచనలు, రచయితల పట్ల ఆయనకున్న నాలెడ్జ్ ఏ పాటిదో అర్థమవుతుంది.

జీవితంలోని ప్రతి సమస్యకూ చావే పరిష్కారమైతే... ఇప్పటికి నేను ఎన్నిసార్లు చావాలో అని లెక్కగట్టుకుంటున్నాను... అని జయసుధతో చెప్పించి తన కథను చెప్పటం ప్రారంభిస్తాడు. తన కథ చూస్తుంటే జీవితం అంటే ఇంత కాబోలు అనిపిస్తుంది. కొన్ని ఆశలు వెంటనే అడియాశలైపోవడం, కోరుకున్నది దొరకక మామూలు జీవనంలో పడితే ఊహించని ప్రమాదాలు ఎదురవడం..ఆ ప్రమాదాన్ని వదిలించుకున్నాక మళ్లీ కొత్త ఆశ చిగురించడం... అది కాస్తా తీరే సమయానికి ఊహించని ప్రమాదం... జయసుధ కథ అంతా ఇలాగే కొనసాగుతుంది. తన కథను ఎవరైనా సినిమాగా తీస్తే ఇది కథ కాదు. కథానాయిక ఎక్కడా ఏడవనే ఏడవటం లేదు అని తిప్పి కొడతారు అని తన పాత్ర గురించి తనతోనే చెప్పిస్తాడు కె.బాలచందర్.

అడుగడుగునా మారుతున్న పరిస్థితులకు సున్నితమైన స్త్రీ హృదయం ఎలా స్పందిస్తుందో గుండె లోతట్టు భావలను తట్టి లేపేలా చెప్పాడు బాలచందర్. ఇది కథ కాదులోని ప్రతి సన్నివేశంలో స్త్రీల మానసిక, సామాజిక పరిస్థితిని వివరించడానికి పెద్ద పీట వేశాడు బాలచందర్. నేను రాసిన ఉత్తరాలకు సమాధానం ఎందుకివ్వలేదు అనే ప్రశ్నకు శరత్‌బాబు తన చెల్లి భర్త చనిపోయిన తర్వాత ఒకలా ప్రవర్తిస్తోందని, సంతోషంగా ఉన్న ఏ జంటనూ చూసిన ద్వేషించడం మొదలు పెట్టింది. తను చనిపోయిన తర్వాత తన రూంలో ఉత్తరాలు కనిపించాయని చెబుతాడు. ఉత్తరాలు మిస్ అయిపోవడానికి ఇలాంటి కారణాన్ని చెప్పటంలోనే బాలచందర్ గొప్పతనం అర్థం చేసుకోవచ్చు.

అందివచ్చిన అవకాశాన్ని వదులుకుని జీవితంలో రాబోయే మలుపుకోసం ఎదురు చూస్తోందా అన్నట్టు ఉంటుంది ఆపాత్ర తత్వం. జీవితం నేర్పిన పాఠాలు ఆమెని అలా ఒంటరిగా సాగమనే చెప్పాయి అన్నట్టుగా ముగిస్తాడు సినిమాని బాలచందర్.

### అంతులేని కథ...

కె.బాలచందర్ తీసిన మరో ఆణిముత్యమిది. జీవితంలో ఎంత సంక్లిష్టత ఉందో ఆ సినిమా కథలోనూ ఆ పాత్రల్లోనూ అంత సంక్లిష్టత ఉంటుంది. పైకి కఠినంగా కనిపించే జయప్రద





పాత్ర మనసులో ఎంత సున్నితమో చెబుతాడు బాలచందర్. కుటుంబం కోసం త్యాగాలు చేస్తూ..తన ఆశలను చంపేసుకుం టూ బతుకుతున్నా... విధి అనేక రకాలుగా తనతో ఆడుకుంటూ ఉంటే ఏమీ చేయలేక, దీనికో అంతం లేదు అని వదిలేస్తాడు బాలచందర్.

విధవరాలైన చెల్లెలు, పెళ్లి కావలసిన మరో చెల్లెలు, గుడ్డి తమ్ముడు, తాగి తందనాలు ఆడే అన్నయ్యా, అన్నయ్య పిల్లలు...వీళ్ల భారాన్నం తా మోస్తూ... పెళ్లి కావాల్సిన వయసులో త్యా గాలు చేసే ఓ స్త్రీ జీవితం ఈ సినిమా. తను ప్రే మించిన అబ్బాయిని సైతం తనచెల్లి కోసం త్యా గం చేస్తుంది. తనని పెళ్లి చేసుకోవడానికి సిద్ధం గా ఉన్న వాడిని మరో చెల్లికిచ్చి పెళ్లిచేస్తుంది. అంతులేని కథలో ఉన్న మరో కోణం... ఫటా ఫట్ జయలక్ష్మి పాత్ర. ఈ సినిమాలో త్యాగా లు చేసే ఓ పాత్రను ఒకవైపు, జీవితాన్ని ఎం జాయ్ చేస్తున్న పాత్రని ఓ వైపు చూపిస్తూ... రెండు వేరు వేరు లైఫ్ స్టైల్స్‌ని చూపి స్తాడు. చివరకు తప్పులు చేసిన పాత్రకు సైతం పెళ్లి జరిగి సుఖాంతం అవుతుంది. కానీ ఈ మధ్య తరగతి బంధనాల్లో చిక్కుకున్న ఈ అమ్మాయి జీవితం మాత్రం అలానే ఉంటుంది.

అంతులేని కథ సినిమాలోని ఔట్‌డోర్ సన్నివేశాలన్నిటినీ వైజాగ్‌లో చిత్రీకరించారు. బాలచందర్ వైజాగ్‌లో షూట్ చేసిన మొదటి సినిమా ఇది. బాలచందర్ తమిళ్‌లో తీసిన ఓ హిట్ సినిమాకు రీమేక్‌గా వచ్చిన అంతులేని కథ తెలుగులో సూపర్ హిట్ అయింది. దీంతో ఈ సినిమా నిర్మాత ఆ తర్వాత బాలచందర్‌తో తెలుగు స్ట్రెయిట్ చిత్రం మరోచరిత్ర నిర్మించారు.

## గుప్పెడు మనసు...

ఈ చిత్రంలో ఓ స్త్రీ హృదయమంతా పరిచి ఉంది. గుప్పెడంత మనసులో సహజంగా చెలరేగిన సరికొత్త ఆశని చూపించి చివరకు ఈ సమాజం కోసం ఆ మనసును కాస్తా చంపేస్తాడు బాలచందర్. సుజాత, సరిత, శరత్‌బాబులతో బాలచందర్ తీసిన సినిమా ఇది. ఎప్పుడూ జీవన చైతన్యం తొణికిసలాడే ఓ యువతి..అనుకోకుండా తనకంటే పెద్ద వాడైనవాడితో శారీరకంగా కలుస్తుంది. ఇప్పుడిప్పుడే చిగురుస్తున్న మనసులో ఆ వ్యక్తిపట్ల ఓ ఆరాధనాభావం ఏర్పడుతుంది. దాంతో ఆ భావం ఏర్పడటం ఎంతో సహజం అని చెప్పిన బాలచందర్ ఆ పాత్రని చంపేసి.. సమాజం కోసం తప్పదంటాడు. సున్నితమైన ఈ కథలో ఉన్న మరోకోణం...సుజాత పాత్ర. అభ్యుదయ భావాలున్న ఓ రచయిత్రిగా, ఓ మామూలు ఆడదానిగా ఆ పాత్ర పడిన సంఘర్షణని అద్భుతంగా చూపిస్తాడు బాలచందర్.

## ఆకలిరాజ్యం...

దేశంలో దరిద్రాన్ని చూపిస్తూ... ఆకలి బాధను చెప్పే ప్రయత్నంగా తీసిన సినిమా ఇది. ఎమ్మేలు చదివినా ఏ ఉద్యోగం లేక ఆకలి బాధను నీళ్లతో తీర్చుకుంటూ గడుపుతున్న నలుగురు యువకుల విషాద గాథ ఆకలిరాజ్యం. అప్పటి దేశ పరిస్థితికి అద్దం పట్టిన సినిమా ఇది.

ఈ చిత్రం చూసిన ప్రతి ఒక్కరికీ ఆకలి బాధ ఎలా ఉంటుందో అనుభవంలోకి వస్తుంది. ఈ చిత్రంలో కమల్‌హాసన్‌కి, కమల్‌హాసన్ తండ్రి పాత్రకి మధ్య ఆలోచనా విధానంలోని అంతరాన్ని బాలచందర్ చెప్పిన తీరు అద్భు తం. ఈ సినిమాలో శ్రీశ్రీ కవితలు వినిపి స్తాయి. శ్రీశ్రీ పుస్తకాలు చదువుతూ ఉండే కమల్ చివరికి ఒకానొక సందర్భంలో డబ్బుల కోసం ఆ పుస్తకాలనే అమ్ముకుంటాడు. అదీ కేవలం రెండు రూపాయలకి. అప్పటి పరిస్థి తిని ఇంతకంటే గొప్పగా చెప్పటం అసాధ్యం. కమల్‌హాసన్ బురదలో మునిగిపోతున్న ఆపిల్‌ను చూడడం... ఆకలికి తాళలేక అక్కడి కి పరిగెత్తి అబగా దానిని అందుకోవడం.. తినటానికి ఏమీ లేకపో యినా అన్నీ తింటున్నట్లు నటించే సన్నివేశం... ఇలా వివరిస్తే.. హృదయం ద్రవించే సన్నివేశాలెన్నో.

ఈ సినిమాలో శ్రీదేవి తండ్రి డబ్బుల కోసం దొంగతనాలు



చేస్తుంటాడు. ఈ పాత్ర ద్వారా కూడా ఆకలి రాజ్యాన్ని చూపే ప్రయత్నం చేశాడు బాలచందర్.

## రుద్రవీణ...

మెగాస్టార్ చిరంజీవితో కె.బాలచందర్ తీసిన సినిమా ఇది. ఏ ప్రయోజనం లేని కళాసేవ కన్నా తోటివారికి సాయపడడం గొప్పవిష యం అని చాటి చెప్పిన సినిమా ఇది. బాల చందర్ ఈ సినిమాలో బ్రాహ్మణ కుటుంబాల లో ఉండే ఛాందస భావాలను ఖండించాడు. మానవ త్వపు విలువతో పాటు సమాజంలోని మార్పు కు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సందేశా న్నిచ్చాడు. అడుక్కుతినే వాడి ఆకలి అరుపుల కన్నా... సంగీత సాధన ఏమంత ముఖ్యం కాదు అని చెప్పాడు బాలచందర్. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చిన బాల చందర్ బ్రాహ్మణ కుటంబపు సంప్రదాయా లలో ఉన్న మూర్ఖత్వాన్ని గట్టిగా ఖండించాడు.

ప్రేమికులు చనిపోయినా బీచ్ బండల మీద, కూలిపోతున్న గోడల మీద వాళ్లపేర్లను రాయించి ప్రేమ బతికే ఉందనీ ఇది సరికొత్త చరిత్ర అంటూ బాలచందర్ మలిచిన ప్రేమ కథా చిత్రం మరోచరిత్ర. ప్రేమ కథాచిత్రలలో ఓ సంచలనం ఈ సినిమా. అప్పటికి ఇది ఓ విప్లవాత్మకమైన సినిమా. చాలా అడ్వాన్స్‌డ్ మూవీ ఇది అన్నారు అందరూ. ప్రేమకు జా తి, భాష, ప్రాంతం ఇవేమీ అడ్డంకి కావు అని చెబుతోంది సినిమా. ఈ సినిమా విషాదాంతం అవటం పట్ల సినీ విమర్శకులు ఎందరో అభ్యంతరాలు చెప్పారు. చివరకు వాళ్లిద్దరినీ చంపవలసిన అవసరమే లేదనేది వీరి వాదన. అయితే సినిమాలో ఆ రెండు పాత్రలను నిశి తంగా పరిశీలిస్తే కొన్ని కారణాలు కనిపించక మానవు. కమల్‌హాసన్ క్యారెక్టర్‌లో ఉన్న ఆవే శం. హీరోయిన్‌ని తప్పుగా అర్థం చేసుకో వటం..ఇంకో అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవడం వరకూ వెళ్లడం..ఇలా చూస్తే కమల్‌హాసన్‌ను చంపినందుకు ఓ అర్థం కనిపిస్తుంది. ఇక సరిత విషయానికొస్తే.. నిజానికి ఆ అమ్మాయిని కథలో చంపేయ టానికి చిన్న చిన్న కారణాలు తప్ప బలమైన కారణాలు పెద్దగా కనబడవు. ఏది ఏమైనా ప్రేమకథా చిత్రాలలో ఓ వైవిధ్యం మరో చరిత్ర అనిచెప్పవచ్చు. వాళ్లిద్దరి మధ్య ప్రేమ చిగురించాక దానిని దృశ్యరూపంలో చెప్పిన విధానం సైతం బ్రిలియంట్ అని అనాలి.

## అపూర్వ రాగంగల్ (తూర్పు పడమర)...

కె.బాలచందర్ తమిళంలోతీసిన అపూ ర్వ రారంగల్ కథావస్తువు పరంగా ఓ పెద్ద సంచలనం సృష్టించింది. తండ్రీ కొడుకులు ఇద్దరూ వారి వారి వయసులకి ఎంతో తేడా ఉన్న వారితో ప్రేమలో పడతారు. చివరిలో కొడుకు ప్రేమించే అమ్మాయి తండ్రి ప్రేమించి న అమ్మాయికి తల్లి అవుతుంది... అని రివీల్ చేస్తాడు. ఇంత సంక్లిష్టమైన కథను ఎంచుకో వడంలోనే బాలచందర్ గొప్పతనం అర్థమవు తుంది. ఇలాంటి కథావస్తువును డీల్ చేయ డం అందరికీ సాధ్యమయ్యేది కాదు. ఈ సిని మాను తెలుగులో దాసరి నారాయణరావు 'తూర్పు పడమర' గా తీశారు.

ఇటీవల బాలచందర్... బాలకృష్ణ హీరోగా నటించిన 'పరమవీరచక్ర' ఆడియో ఆవిష్కరణ వేడుకకు విచ్చేశారు. అక్కడ దాసరితో తనకున్న అనుబంధాన్ని ఓమారు గుర్తు చేసుకున్నారాయన. కార్యక్రమంలో దాసరి చేతులమీదుగా సన్మానం అందుకున్నారు. దిగ్దర్శకుడికి తెలుగు వాడు చేసిన చిరు సత్కారమది.

# చరిత్రలో ఈ వారం

**జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి):** జనవరి 12, 1863వ సంవత్సరంలో కలకత్తాలో జన్మించారు స్వామి వివేకానంద. వీరి అసలుపేరు నరేంద్రనాథ్ దత్. తల్లిదండ్రులు భువనేశ్వరీ దేవి, విశ్వనాథ్ దత్. వివిధ మత సిద్ధాంతాలను ఆకలింపు చేసుకున్న ఆయన కొంత కాలం బ్రహ్మసమాజం ప్రభావంలో గడిపాడు. రామకృష్ణ పరమహంస మరణానంతరం సన్యాసం స్వీకరించి వివేకానందుడయ్యాడు. హిమాలయాలకు వెళ్ళి ఆరేళ్ళపాటు ధ్యానంలో గడిపాడు. 1893లో చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనానికి హిందూమత ప్రతినిధిగా హాజరయ్యాడు. ఆ తరువాత ఇంగ్లాండ్, శ్రీలంక, స్విట్జర్లాండ్ మొదలైన దేశాలు పర్యటించి ఉపన్యసించాడు. ఇంగ్లాండ్‌లో ఆమె శిష్యురాలిగా మారి ఇండియాకు వచ్చిన మార్గరెట్ నోబుల్ ఆ తరువాత సిస్టర్ నివేదితగా మారింది. రామకృష్ణమిషన్ అనే సంస్థను స్థాపించాడు. 'రాజయోగం' మొదలైన గ్రంథాలను రచించాడు. కలకత్తా సమీపంలోని బేలూరులో జులై 4, 1902వ సంవత్సరంలో మరణించాడు.







**దూరదర్శన్ తెలుగు ప్రసారాలు ప్రారంభం:** 1987: దూరదర్శన్ తెలుగు ప్రసారాలు పూర్తిస్థాయిలో హైదరాబాద్ నుంచే ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని 16 ప్రాంతాలలో ఉన్న ట్రాన్స్‌మిటర్లను ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రానికి అనుసంధానించారు. అంతకు ముందు ఢిల్లీ నుంచి ప్రసారమయ్యే హిందీ కార్యక్రమాలను, హైదరాబాద్ కేంద్రం నుంచి రోజులో కొద్దిసేపు మాత్రమే ప్రసారమయ్యే తెలుగు ప్రసారాలనే ప్రేక్షకులు చూసేవారు. నవంబర్ 14, 1983న తెలుగు వార్తా ప్రసారాలు ప్రారంభమయ్యాయి.

## చరిత్రలో మరికొన్ని...

**జనవరి 09:**

1922: నోబెల్ బహుమతి గ్రహీత హరగోవింద్ ఖురానా జననం. ప్రస్తుతం (2007) ఆయన మస్సాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు.

1982: భారత శాస్త్రవేత్తల బృందం మొదటిసారి అంటార్కిటికా చేరింది.

**జనవరి 10:**

1863: లండన్‌లో తొలి భూగర్భరైల్వే ప్రారంభం.

1894: ప్రసిద్ధ తెలుగు కవి పింగళి లక్ష్మీకాంతం జన్మించాడు. 1972లో ఇదే తేదీన మరణించారు.

1920: నానాజాతి సమితిలో భారత్ సభ్యత్వం పొందింది.

1946: ఐక్యరాజ్యసమితి సాధారణ సభ తొలి సమావేశం లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ సెంట్రల్‌హాల్‌లో జరిగింది.

**జనవరి 11:**

1613: సూరత్‌లో వ్యాపారం చేసుకొనేందుకు అర్థించిన ఈస్టిండియా కంపెనీకి మొఘల్ చక్రవర్తి జహంగీర్ అనుమతులిచ్చాడు.

1922: మధుమేహ రోగులకు ఇన్సులిన్ వాడకం ప్రారంభించిన రోజు.




1958: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏర్పడింది. 1932లోనే నిజాం ప్రభుత్వం సుమారు నాలుగు లక్షల రూపాయల పెట్టుబడితో 27 బస్సులు, 166 మంది సిబ్బందితో ట్రాన్స్‌పోర్ట్ సంస్థను నెలకొల్పినా అది నిజాం రైల్వేలో భాగంగా ఉండేది.

1966: భారత దేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి నాటి రష్యా లోని తాష్కెంట్ నగరంలో ఒప్పందం మీద సంతకాలు చెయ్యడానికి వెళ్ళి అక్కడే మరణించాడు.







**జనవరి 12:**

1895: ప్రముఖ వైద్య శాస్త్రవేత్త, యల్లాప్రగడ సుబ్బారావు జన్మించాడు.

1896: అమెరికాకు చెందిన డా॥హెన్రీ.ఎల్. స్మిత్ మొట్టమొదటి ఎక్స్-రే తీశాడు.

**జనవరి 13:**

1879: 'లయన్స్‌క్లబ్' స్థాపకుడు మెల్విన్ జోన్స్ జన్మదినం.

1930: వాల్ట్‌డిస్నీ సృష్టించిన కార్టూన్ పాత్ర 'మిక్కీ మౌస్' కామిక్ స్ట్రిప్ తొలిసారి ఓ పత్రికలో ప్రచురితమైంది.

1938: శాస్త్రసాంకేతిక విషయాలను చర్చి పెద్దలు అంగీకరించని కాలంలో డార్విన్ ప్రతిపాదించిన జీవపరిణామ సిద్ధాంతానికి చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్ ఆమోదం లభించింది.

**జనవరి 14:**

1760: ఫ్రెంచి వారి అధీనంలో ఉన్న పాండిచ్చేరిని బ్రిటిష్ కెప్టెన్ ఐరీకూట్ స్వాధీనం చేసుకున్నాడు.

1969: మద్రాసు రాష్ట్రం పేరును తమిళనాడుగా మార్చారు.

1998: గానకోకిల ఎమ్మెస్ సుబ్బులక్ష్మికి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు.

**జనవరి 15:**

★ భారత సైనిక దినోత్సవం. 1949లో ఇదేరోజున మొదటిసారి ఓ భారతీయుడు (కె.ఎం.కరియప్ప) ఇండియన్ ఆర్మీ చీఫ్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏటా జనవరి 15ను సైనికదినోత్సవంగా జరుపుకొంటున్నాం.

1943: ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయ భవనం 'ది పెంటగాన్' (అమెరికా రక్షణశాఖ ప్రధాన కార్యాలయం) నిర్మాణం పూర్తయింది.

1998: పూర్వ తాత్కాలిక ప్రధానమంత్రి గుల్జారీలాల్ నందా మరణించాడు.

1988: చెన్నైలోని చిదంబరం స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్‌మ్యాచ్‌లో భారత లెగ్ స్పిన్నర్ నరేంద్ర హిర్వాణి తానాడిన తొలిటెస్టులోనే 16 వికెట్లు (16/136, 8/61 మరియు 8-75) తీసుకొని రికార్డు సృష్టించాడు.

## అద్భుతం... ఆజాదీ టవర్

హొస్సేన్ అమానత్ అనే ఆర్కిటెక్ట్ టెహ్రాన్‌లోని ఆజాదీ కల్చరల్ కాంప్లెక్స్‌లో... సస్సానిద్, మహమ్మదీయ వాస్తు ప్రత్యేకతలను మేళవించి నిర్మించ తల పెట్టిన... ఒక స్థూపాన్ని రూపకల్పన చేసే అవకా శాన్ని చేజిక్కించుకున్నాడు. ఇందు కోసం జరిగిన కాంపిటీషన్‌లో ఆయన గెలిచాడు. టెహ్రాన్‌లోని ఆజాదీ స్క్వేర్‌లో ఉన్న ఆజాదీ కల్చరల్ కాంప్లెక్స్‌లో అంతర్భాగంగా ఈ స్థూపం రాబోతోంది. ఆజాదీ స్క్వేర్ మొత్తం 50,000 చ॥ మీ॥ విశాల ప్రదేశం. టవర్ చుట్టూ ఎన్నో ఫౌంటేన్లున్నాయి. అండర్‌గ్రౌండ్‌లో ఓ మ్యూజియం కూడా ఉంది. మాన్యుమెంట్ దె మార్టైర్స్ ఇన్ అల్జియర్స్ (1982లో నిర్మితం) డిజైన్ పరంగా, దాని వివరాల రీత్యా దీని బలీయమైన ప్రభావాన్ని కలిగివుంది. ఎస్ఫహాన్ ప్రాంతపు తెల్ల పాలరాతితో కట్టిన ఈ స్థూపంలో 8 వేల రాతి బ్లాకులున్నాయి. గనుల గురించి అద్వితీయమైన అనుభవమున్న ఘన్బర్ రాహిమి ఈ ఈ రాళ్ళను సరఫరా చేసి అమర్చాడు.



# వింతలు విశేషాలు

ఇతను "సుల్తాన్-ఎ-సంగ్-ఎ-ఇరాన్" గా ప్రసిద్ధుడు. ఈ బ్లాకుల్లో ప్రతి ఒక్కదాని ఆకారాన్ని కంప్యూటర్‌తో కొలిచారు. బిల్డింగు పని కోసం అన్ని ఆదేశాలను ప్రోగ్రాం చేశారు. ఇరాన్‌లోని అత్యంత నిష్ణాతుడైన రాతి-తాపీ నిపుణుడు గఫర్ దవర్పన వర్నోస్ఫదెరని స్థూపం నిర్మాణ బాధ్యతను నిర్వహించాడు. 5 వందల ఇరానీ పారిశ్రామికవేత్తల బృందం స్థూపం నిర్మాణానికి నిధులందించింది. 1971 అక్టోబరు 16 న స్థూపాన్ని ఆవిష్కరించారు.

## ఐక్యూ... నెం.1 కిమ్



1962లో జన్మించిన కొరియాకు చెందిన కిమ్ ఉంగ్-యోంగ్ తన 4 ఏట విశ్వవిద్యాలయానికి హాజరయ్యాడు. 15 ఏట పి.హెచ్‌డి పట్టా పుచ్చుకున్నాడు. ఈనాడు అనూహ్యమైన స్థాయిలో తెలివి తేటలున్న వ్యక్తి ఇతడే. ఈ ధరిత్రిపై అత్యధిక స్థాయి ఐక్యు (తెలివితేటలు) వున్న వ్యక్తిగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించింది. 4 ఏళ్ళ చిరుత ప్రాయంలోనే జపనీస్, కొరియన్, జర్మన్, ఇంగ్లీషు భాషలు చదవగలిగాడు. తన 5వ పుట్టిన రోజు నాటికి సంక్లిష్టమైన ఢిఫరెన్షియల్ ఇంటిగ్రల్ క్యాలిక్యులస్ (అవకలన-సమా కలన కలనగణితం) సమస్యలు పరిష్కరించగలి గాడు. ఆ తర్వాత జపనీస్ టెలివిజన్‌లో చైనీస్, స్పానిష్, వియత్నమీస్, టాగలోగ్, జర్మన్, ఇంగ్లీ ష్, జపనీస్, కొరియన్ భాషల్లో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించాడు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అత్యధిక స్థాయి ఐక్యు (తెలివితేటలు) జాబితాలో కిమ్ ను పేర్కొంది. పిల్లవాడి స్కోరును 210 పైన బుక్ అంచనా వేసింది. తన 3 వ ఏటి నుంచి 6 ఏళ్ళ వయసు వరకు కిమ్ హాన్యాంగ్ విశ్వవిద్యాలయంలో అతిథి విద్యార్థిగా భౌతిక శాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. అతని ఏడవ ఏట నాసా అమెరికాకు ఆహ్వానించింది. విశ్వవిద్యాలయం చదువు పూర్తిచేసుకుని 1974లో తన 15 ఏట కొలరాడో స్టేట్ యూనివర్శిటీలో భౌతికశాస్త్రంలో పి.హెచ్‌డి పట్టా పొందాడు. యూనివర్శిటీ చదువుల కాలంలోనే నాసాలో తన అధ్యయన కృషిని ప్రారంభించాడు. 1978లో కొరియాకు తిరిగి చేరుకునేంతవరకూ ఈ కృషి కొనసాగించాడు. ఆ తర్వాత సివిల్ ఇంజనీరింగ్‌కు మారాడు. చివరికి ఈ రంగంలో కూడా డాక్టరేటు పొందాడు. కొరియాలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన విశ్వవిద్యాలయాల్లో చదువుకునే అవకాశాలు కిం కు వచ్చాయి. వాటిని కాదని ఒక ప్రాంతీయ విశ్వవిద్యాలయంలో చదువుకున్నాడు. 2007 నాటికి చుంగ్‌బక్ జాతీయ విశ్వవిద్యాలయంలో అనుబంధ అధ్యాపకుడుగా సేవలందిస్తున్నాడు.

## అత్యంత భయంకరమైన రెస్టారెంట్



బెల్జియంలో ఇదో అత్యంత భయంకరమైన రెస్టారెంట్. ఈ రెస్టారెంట్ పేరు 'టి స్పూక్ హైస్' రెస్టారెంట్. ఇది దెయ్యాల బార్ అనీ, ఇక్కడ 1,000 దెయ్యాలు ఉంటాయని చెబుతారు స్థానికులు. ఈ రెస్టారెంట్‌కు రావడానికి కస్టమర్లు హడిలిపోతారట. అందు వల్ల 2008 నుండి ఈ రెస్టారెంట్ మూసేశారు.



## భక్తి పదబంధం-25



అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదును తో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గీ3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెండు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి.

మా అడ్రస్:
**భక్తి పదబంధం**
**సూర్య ఆదివారం, సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,**
**జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

**భక్తి పదబంధం - 24 సమాధానం**



సమాధానం:నామాల రాధాకృష్ణ, కాజీపేట

## చిన్నారి

### బాల సాహితీ శిల్పులు-39

# పిల్లల్ని సన్మార్గులను చేయటమే ధ్యేయం

"నాకు చిన్నపిల్లలకు కథలు చెప్పటమన్నా, వారి కోసం కథలు రాయటమన్నా ఇష్టం. నేటి బాలలే రేపటి పౌరులు. వారికై నీతివంతమైన కథలు రాసి సన్మార్గులుగా చేయటం నా ఉద్దేశం" అంటారు ప్రముఖ బాలల రచయిత వాసాల నరసయ్య. కరీంనగర్ జిల్లా చాలమద్దిలో శ్రీమతి లక్ష్మమ్మ, శ్రీవెంకటయ్య దంపతులకు జనవరి 26, 1942న జన్మించారు. మెట్రిక్యులేషన్, హిందీ భూషణ్ చదివారు. వృత్తిరీత్యా స్కూలు మాస్టర్గా, పోస్ట్మాస్టర్గా పనిచేశారు. పదవీ విరమణ చేసి ప్రస్తుతం మెట్పల్లిలో స్థిరపడ్డారు. వాసాల నరసయ్య బాలల కోసం అనేక కథలు, గేయాలు వ్యాసాలు, కవితలు, నాటికలు రాశారు. వీరి రచనలు అన్ని ప్రముఖ దిన, వార, పక్ష, మాస పత్రికల్లోనూ, అన్ని బాలల మాస పత్రికల్లోనూ ప్రచురితమయ్యాయి. కొన్నింటిని పుస్తక రూపంలో కూడా ప్రచురించారు. అందులో 'చిట్టిపొట్టి కథలు', 'కథల కదంబం', 'వాసాల బాలగేయ సుమాలు', 'కార్డులు-కబుర్లు', 'స్ఫూర్తి కథలు', 'విజ్ఞాన పొడుపులు-విడుపులు', 'తపాలా ప్రపంచం' వీటితోపాటు 2010లో వీరు ప్రచురించిన 'తెలంగాణాలో బాలల రచయితలు - రచయిత్రులు' పుస్తకం వీరికి గుర్తింపు తీసుకువచ్చాయి. ఇప్పటివరకు మొత్తం 20 పుస్తకాలు ప్రచురించారు.



– వాసాల నరసయ్య

పోస్టల్ శాఖలో పనిచేసిన అనుభవంతో బాలలకు 'తపాలా ప్రపంచం' పుస్తకాన్ని అందించారు. ఈ పుస్తకంలో పోస్టల్ సర్వీస్ ప్రపంచంలో ఎప్పుడు ప్రారంభమయిందో చెబుతూ ఆ శాఖకు సంబంధించిన ఎన్నో వింతలు, విడ్డూరాలూ ప్రస్తావించారు. 'స్ఫూర్తి కథలు' పుస్తకంలో మొత్తం 32 కథలున్నాయి. ఈ కథలు బాలలకు ఎంతో స్ఫూర్తినిస్తాయి. ఈ కథలు వార్త దినపత్రిక మొగ్గ పేజీలో ప్రచురితమయ్యాయి. వాసాల నరసయ్య రచనలు ఆకాశవాణి హైదరాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ కేంద్రాల నుండి ప్రసారమయ్యాయి. వీరు పెద్దల కోసం కూడా రచనలు చేశారు. వీరు రాసిన సాంఘిక కథలు 'జాగృతి', 'స్రవంతి', 'యోజన', 'సైనిక్ సమాచార్' ... ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి పత్రికల్లో ప్రచురితమయ్యాయి. వృత్తిరీత్యా తను పనిచేసిన తపాలా శాఖ కార్మికుల సమస్యలు, జీవితాలు, కష్టాలను ఆధారంగా చేసుకుని కథలు రచించి భేష్ అనిపించుకున్నారు. నరసయ్య సాహిత్య సేవను గుర్తించి పలు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఘనంగా సత్కరించాయి. 1992లో తెలుగు వెలుగు సమాఖ్య, నిజామాబాద్ వారి సాహిత్య పురస్కారం, 2006లో ఆంధ్ర సారస్వత సమితి, మచిలీపట్నం వారి బాల సాహిత్యంలో శ్రీ ముదిగొండ సాహితీ పురస్కారం, జగన్నాథ సాహితీ సమాఖ్య, నల్లజర్ల పశ్చిమ గోదావరి జిల్లా వారి బాలసాహిత్య పురస్కారం 2007లో లభించాయి. అదే సంవత్సరం నేషనల్ బుక్ ట్రస్ట్- ఇండియా న్యూఢిల్లీ వారి బాలసాహిత్య సన్మానం ఘనంగా జరిగింది. బాలల కోసం వీరు రాసిన కథల సంపుటి 'చిట్టిపొట్టి కథలు'కు 2007 తెలుగు విశ్వవిద్యాలయం వారి సాహిత్య పురస్కారం 2009 మార్చి 31న లభించింది. ఈ పురస్కారం కింద రూ.20,116, జ్ఞాపిక అందజేశారు. అంతే కాదు 2009లోనే ప్రముఖ బాలసాహితీ సంస్థ బాల సాహిత్య పరిషత్ వారి సన్మానం, కరీంనగర్కు చెందిన సాహితీ గౌతమి వారి సత్కారం అందుకున్న బాలసాహితీ శిల్పి నరసయ్యగారు. ఇన్ని అవార్డులు, బిరుదులు, సత్కారాలు, సన్మానాలు అందుకున్న నరసయ్య కూడా 2009 నుంచి బాల సాహిత్యంలో విశిష్టసేవచేసిన రచయితకు రూ.1116లతో వాసాల నరసయ్య బాలసాహిత్య పురస్కారం అందజేస్తున్నారు. మొదటి పురస్కారం ప్రముఖ బాలల రచయిత టి.వేదాంత సూరి అందుకున్నారు.

రచయిత చిరునామా...
రాగోలు శంకర రావు
కోసూరువారి వీధి,
పార్వతీపురం, విజయనగరం
జిల్లా - 535 501.
సెల్: 95739 12796



- పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

## దారి కనుక్కోండి



## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-25



## ఆధారాలు

### అడ్డం

2. 'బలహంట్'లో చివరలుప్తం (3)
4. 'రుబారుబీ' మరోలా (5)
7. నదికీ, సముద్రానికి కంపల్సరీ (3)
9. ఈ కీర్తనలు అజరావురం అటుగా (4)
11. సుగంధ ద్రవ్యాల్లో ఒక రకానికి చెందినవి (4)
13. పొయ్యి వంటిదే అటుగా (3)
14. 'షార్ట్ మెమరీ లాస్' అనే అంశం మీద వచ్చిన సినిమా (3)
15. పశ్చిమ కనుమలకు గల మరోపేరు (3)
16. గోండ్వానాలాండ్ ఈ యుగంలో విభజన చెందినది (4)
18. 'ఇంకోమాట' మరోలా అటుగా మాట్లాడండి (4)
19. 'పరాయి'ని యాసలో అటుగా (3)
22. 'వ్యాలీ ఆఫ్ ఫ్లవర్స్' లోయ ఈ రాష్ట్రంలో కలదు (5)
23. మునిగే చర్య చెదిరింది (3)

### నిలువు

1. బ్రహ్మకలం కిందుగా (3)
2. కాశ్మీర్‌ను మిగిలిన భారత దేశంలో కలుపుతున్న కనుమ ఇది (4)
3. ఎల్లవేళలా క్రిందుగా (4)
5. వర్ణం పైకొచ్చింది (3)
6. వింధ్య పర్వత శ్రేణిలో ప్రధానంగా ఈ శిలలు కనిపిస్తాయి 'షేల్.....?' (5)
8. నాథులా కనుమ ఈ పర్వత శ్రేణిలో ఉంది... పైకిరండి (5)
9. 'కొయ్యకు' యాసలో చెదిరింది (3)
10. 'లెహ్'ను చేరుకోవడానికి గల రహదారి ఇది '....కనుమ?' (3)
12. 'గరం....' మధ్య దీర్ఘలుప్తంగా వచ్చింది క్రిందనుండి (3)
17. 'ఉజురాము'లో చివరన పోయి చెదిరింది (3)
20. పెద్దరికం వెలగబెట్టేది (4)
21. 'ఖాంన్ ఖాన' యథాలాపంగా అస్తవ్యస్తమైంది (4)
24. కుండ మరోలా (3)

## సై ఆట



గతవారం తారా 'పదం' → సమాధానాలు

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్, హైదరాబాద్, సెల్: 8143616342

# ప్రాస-పదనిస : 24



పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్లపదాలతో గడులను పూరించండి. రంగువేసిన గళ్ళ లోని అక్షరాలను కలిపితే... ఒక ఆంగ్ల సామెత వస్తుంది.

రూపకర్త: బొడ్డు మహేందర్
చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా, సెల్: 9963427242

## ప్రాస-పదనిస-23 సమాధానాలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| పరుగు | | R | U | N | | | |
| జరుగు | | M | O | V | E | | |
| ఎరుగు | | K | N | O | W | | |
| నురుగు | | F | O | A | M | | |
| కరుగు | | M | E | L | T | | |
| అరుగు | D | I | G | E | S | T | |
| తిరుగు | | T | U | R | N | | |
| చిరుగు | | T | O | R | N | | |
| మెరుగు | P | O | L | I | S | H | |
| మురుగు | | S | T | I | N | K | |

Answer: RONALD ROSS

# చలి రక్షణ కవచాలు... స్వెట్టర్లు






**రుతు చక్రంలో చలికాలం ఒక ప్రధానమైన మలుపు. గజగజ వణికించే చలిని తన వెంట తీసుకువస్తుంది. మారిన రుతువుకనుగుణంగా మన దుస్తులు మారాలి. మారితేనే మనం మన దైనందిన జీవనాన్ని యథావిధిగా కొనసాగించ గలుగుతాము. ఈ క్రమంలో మనకు వెచ్చదనాన్నిచ్చే ఉన్ని, కాష్మిలాన్ తదితర బట్టలు కీలక పాత్ర వహిస్తాయి. వెచ్చటి దుస్తులు ధరించి మన సుఖవంతంగా కాలక్షేపం చేయడమేకాక శీతాకాలంలో వచ్చే వ్యాధులను బారినుండి కాపాడుకోవడానికి కూడా ఉన్ని దుస్తులు ఎంతో తోడ్పడతాయి. ముఖ్యంగా స్వెట్టర్లు ఈ కోవలోకి వస్తాయి. చలికాలం రాగానే ఈ స్వెట్టర్లకు, శాలువాలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడుతుంది. అన్ని ప్రధాన నగరాల్లో నేపాలీ షాపులు అమ్మకాలతో కిటకిటలాడుతాయి. అయితే... స్వెటర్ల అమ్మకమే తమ జీవనోపాధిగా జీవిస్తున్న నేపాలీల జీవన చిత్రం బహుకొద్దిమందికి మాత్రమే తెలుసు. ఈ నేపథ్యంలో భాగ్యనగరంలో స్వెట్టర్ వ్యాపారుల జీవనశైలిపై, స్వెట్టర్ల చరిత్ర, చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూర్య ప్రత్యేక కథనం...**

చలికాలం రావడంతో హైదరాబాద్ నగరంలో చలి దుస్తుల అమ్మకాలు ఊపందుకున్నాయి. ఒకవైపు బ్రాడెండ్ కంపెనీల వింటర్‌వేర్ వస్త్రాల షోరూంల కు మరోవైపు రహదారుల పక్కన ఫుట్ పాత్‌లపైన ఏర్పాటైన షాపులలో సైతం స్వెట్టర్లకు నేడు మంచి డిమాండ్ ఏర్పడింది. గజగజ వణికించే చలిపులిని తట్టుకునేందుకు ప్రజలు తప్పని సరిగా ఉన్నితో తయారైన వింటర్‌వేర్ వస్త్రాలను కొనుగోలుచేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ లోని కోఠి, సుల్తాన్‌బజార్ ప్రాంతాలతో పాటు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఏర్పాటైన స్వెట్టర్ల షాపులకు మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నగరంతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున ఈ షాపులకు వచ్చి తమకు నచ్చిన చలి వస్త్రాలను కొనుగోలుచేస్తున్నారు. ఇక ఈ ప్రాంతాల్లో స్వెట్టర్ల షాపులను ఉత్తర భారత దేశం నుంచి వచ్చిన వారితో పాటు రాష్ట్రవాసులు కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ స్వెట్టర్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది.

ఈ నేపథ్యంలో ఫుట్‌పాత్‌లపై స్వెట్టర్ల విక్రయదారులతో పాటు కొనుగోలుదారులతో 'మేజర్‌న్యూస్' ప్రతినిధి మాట్లాడారు...



### లాభసాటి సీజనల్ బిజినెస్...
**– విక్రమ్‌సింగ్, స్వెట్లర్ల విక్రయదారుడు**

మా స్వస్థలం ఢిల్లీ. అక్కడ నుంచి స్వెట్టర్లను హైదరాబాద్‌కు తీసుకువచ్చి విక్రయిస్తున్నాను. గత ఏడు సంవత్సరాలుగా ఈ నగరానికి వచ్చి కోఠి ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై షాపును ఏర్పాటుచేస్తున్నాను. నాతో పాటు భార్య, పిల్లలు, సోదరుడిని సైతం హైదరాబాద్‌కు తీసుకువచ్చాను. అందరం కలిసి స్వెట్టర్లను విక్రయిస్తాము. అక్టోబర్ నెలాఖరులో షాపును ఏర్పాటుచేసి ఫిబ్రవరి వరకు కొనసాగిస్తాము. ఇక హైదరాబాద్‌లో ఉన్నన్నీ రోజులు గౌలిగూడలోని ఓ లాడ్జింగ్‌లో నెలసరి అద్దెకు నివాసముంటున్నాము. స్వెట్లర్ల విక్రయమనేది మాకు లాభసాటి సీజనల్ బిజినెస్. నాలుగు నెలల పాటు స్వెట్టర్లను విక్రయిస్తే వచ్చే డబ్బుతో మాకు సంవత్సరమంతా గడుస్తుంది. ఢిల్లీలో ఉన్నన్నీ రోజులు స్థానికంగా చిన్న,చిన్న ఫుట్‌పాత్ వ్యాపారాలు చేస్తాను. అక్కడ పెద్దగా సంపాదన ఉండదు. హైదరాబాద్‌లో నాణ్యమైన స్వెట్టర్లను విక్రయిస్తున్నాను. షోరూంలలో లభించే బ్రాండెడ్ కంపెనీల స్థాయిలో మా స్వెట్టర్లు ఉంటాయి.



### స్వెట్టర్ల విక్రయమే జీవనోపాధి...
**– రూపేష్, స్వెట్టర్ల విక్రయదారుడు**

మాది ఆగ్రా సమీపంలోని ఓ గ్రామం. నేను ప్రతి ఏటా హైదరాబాద్‌కు స్వెట్టర్ల విక్రయం కోసం వస్తున్నాను. గత మూడు సంవత్సరాల నుంచి ఇక్కడికి వచ్చి కోఠి ప్రాంతంలో ఫుట్‌పాత్ పక్కన షాపును ఏర్పాటుచేస్తున్నాను. ఢిల్లీలో తయారైన స్వెట్టర్లను కొనుగోలుచేసి ఇక్కడికి తీసుకువస్తున్నాను. మూడు, నాలుగు నెలల పాటు స్వెట్టర్ల విక్రయమే మా జీవనోపాధి. మిగతా రోజుల్లో మా గ్రామంలో వ్యవసాయం చేస్తుంటాను. వ్యవసాయంపై పెద్దగా సంపాదన ఉండదు. హైదరాబాద్‌లోని వ్యాపారమే మాకు జీవనోపాధి. ఇక్కడ వచ్చే డబ్బుతో నా భార్య, నలుగురు పిల్లలను పోషిస్తున్నాను. ఈ మధ్యన కోఠిలో ఫుట్‌పాత్ వ్యాపారానికి కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయి. స్థానిక ట్రాఫిక్ పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులతో సమస్యలు ఎదురవుతున్నాయి. స్వెట్లర్ల వ్యాపారంలో కొన్ని సాధకబాధకాలు ఉన్నప్పటికీ గత్యంతరం లేక ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాను.







### వ్యాపారంలో పోటీ పెరిగింది...
**– మహ్మద్ అబ్దుల్, స్వెట్టర్ల విక్రయదారుడు**

ఫరీదాబాద్‌కు చెందిన నేను గత తొమ్మిది సంవత్సరాలుగా హైదరాబాద్‌లో స్వెట్టర్లను విక్రయిస్తున్నాను. చాదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద స్వెట్టర్లను విక్రయిస్తు న్నా ను. మూడు సంవత్సరాల క్రితం ఈ వ్యాపారం మంచి లాభసాటిగా ఉండేది. కానీ ఆ తర్వాత ఈ వ్యాపారంలో పోటీ బాగా పెరిగింది. నాలాగే ఉత్తర భారతదేశం నుంచి పలువురు స్వెట్టర్లను విక్రయించేందుకు నగరానికి వస్తున్నారు. దీంతో పోటీ మూలంగా తక్కువ లాభానికే స్వెట్టర్లను విక్రయించాల్సి వస్తోంది. ఇక స్థానిక మున్సిపల్, ట్రాఫిక్ పోలీసు అధికారుల నుంచి వేధింపులు సరేసరి. వీటన్నింటిని తట్టుకొని వ్యాపారం చేయాల్సి వస్తోంది.

## ఉన్ని దుస్తులు, మాయిశ్చరైజర్లను ఏమేరకు ఉపయోగించాలి...

**చలికాలంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? చర్మ సంరక్షణకోసం ఎటువంటి దుస్తులు ధరించాలి? ఎలాంటి మాయిశ్చరైజర్లను వాడాలి? అనే విషయాలపై ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డా॥ ఎ.ఎస్.రవికుమార్ గారు అందిస్తున్న సలహాలు...**

### అసలు... చలికాలం ఉన్ని బట్టలు వాడవచ్చా?

ప్రపంచమంతటా నూలు బట్టలే వేసుకోవడానికి ఇష్టపడతారు. మన ఒంటికి సుఖాన్నిచ్చేది, చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచేది నూలే(కాటన్). కానీ చలికాలం వెచ్చటి దుస్తులు ధరించాల్సిన అవసరం తలెత్తినపుడే అసలు సమస్య ఎదురవతుంది. ఉన్ని (వూల్), లేక కాష్మిలాన్ తదితర సింథటిక్ వెచ్చదనాన్నిచ్చే బట్టలు నేరుగా చర్మాన్ని తాకితే అసౌకర్యంగా ఉంటుంది. ఎలర్జీ వచ్చే అవకాశం ఉంది. గొర్రె బొచ్చు (ఎనిమల్ ఫైబర్) చర్మాన్ని ప్రకోపింపచేస్తుంది (ఇర్రిటేట్). ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం కూడా లేకపోలేదు. అలా వచ్చే ఎలర్జీకి వైద్యం కూడా అవసరమవచ్చు. కనుక లోదుస్తులుగా నూలు (కాటన్) దుస్తులు వేసుకుని వాటిపై ఉన్ని లేక సింథటిక్ దుస్తులు ధరించాలి. జిడ్డు చర్మం మీద సింథటిక్ దుస్తులు ధరిస్తే స్టాటిక్ ఎలెక్ట్రిసిటీ ఉత్పన్నమై ఎలర్జీకి దారితీస్తుంది.

### చలికాలం చర్మానికి మాయిశ్చరయిజర్స్ పూయాలా?

చలికాలం మన శరీరంలో సహజంగా ఉత్పత్తి అయ్యే ఆయిల్ సరిపోక చర్మం ఎండిపోయినట్లువుతుంది. అంటే పగులుతుంది. మన బామ్మలు చేసిన వైద్యమే అన్నికంటే శ్రేష్టమైనది. అదే తైల స్నానం. స్నానం చేసే కాసేపు ముందు ఒంటికి నాణ్యమై నూనె రాసుకుని గోరువెచ్చటి నీళ్ళతో స్నానం చేయాలి. స్నానం పూర్తయిన తరువాత కాస్తంత నూనె తాలూకు స్పర్శ ఒంటిపై (రెసిడ్యూ ఆఫ్ ఆయిల్) మిగిలిపోవాలి. అదే చర్మానికి చెమ్మను చేకూరుస్తుంది. మరీ వేడినీళ్ళతో స్నానం చేయడం, హద్దుమీరి పదేపదే సబ్బుతో రుద్దడం వల్ల చర్మం వడలిపోతుంది. పగిలిపోతుంది.



మార్కెట్లో లభ్యమవుతున్న మాయిశ్చరయిర్స్ అన్నింటిలోకీ పెట్రోలియం జెల్లీ నాణ్యమైన, శ్రేష్ఠమైన మాయిశ్చరైజర్.

మిగతా వాణిజ్యపరమైన మాయిశ్చరైజర్స్ జాగ్రత్తగా చూచి ఎంపిక చేసుకోవాలి. లినోలిన్(వూల్ ఫ్యాట్) చర్మానికి హానికరమైంది. గొర్రె చర్మం కండరాలకు మధ్య వుండే కొవ్వు దుర్వినియోగం జరుగుతున్నట్టు వినికిడి. ఈ కొవ్వును మాయిశ్చరయిజర్స్‌లో వాడడేకాక వంట నూనెల్లో కూడా కలుపుతున్నట్లు వార్తల్లో వచ్చింది. మనం ఇలాంటి ఉత్పత్తుల బారిన పడకుండా ముందజాగ్రత్త తీసుకోవాలి. ఈ కొవ్వుతో తయారయ్యే మాయిశ్చరయిజర్స్ ఎలర్జీ, ఇతర చర్మ వ్యాధులకు దారితీయవచ్చు.

**– డా॥ ఎ.ఎస్.కుమార్**
ప్రొఫెసర్ ఆఫ్ డెర్మటాలజీ, ఒవైసీ హాస్పిటల్ అండ్ రిసర్చ్ సెంటర్,
కన్సల్టెంట్, అపోలో హాస్పిటల్స్,
విక్రమ్ పురి, సికింద్రాబాద్
సెల్: 94400 50004

## ఫ్యాషన్ రకాలు కూడా లభ్యం...

**- రిధీష్, కొనుగోలుదారుడు**



హైదరాబాద్‌లో ఫుట్‌పాత్‌లపై విక్రయిస్తున్న స్వెట్టర్లు కొన్ని ఫ్యాషనబుల్‌గా సైతం ఉంటున్నాయి. ఇటీవలే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఒక జాకెట్, గ్లవ్స్ కొనుగోలు చేశాను. ఇక్కడ ఊలు, సింథటిక్ వింటర్‌వేర్ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. మహిళలకు విత్‌క్యాప్ లాంగ్ వింటర్ వేర్, స్కార్ఫ్‌తో కూడిన ఊలు దుస్తులు వీనెక్, పోలో, రౌండ్ నెక్, స్టెప్స్ తదితర రకాలలో లభ్యమవుతున్నాయి. ఇక యువకులు ధరించేందుకు ప్రింటెడ్ స్టైలిష్ జాకెట్స్, కోట్స్, కార్ డ్రె షర్ట్స్, కార్ డ్రె బ్లేజర్స్, స్వెట్టర్ జాకెట్స్, స్లీవ్‌లెస్ స్వెట్టర్ల రకాలు దొరుకుతుండడం విశేషం. అంతేకాకుండా మల్టీ పర్పస్‌గా ఉపయోగించే షార్ట్ జీన్స్ కోట్స్, జర్కిన్లు, లెదర్ జాకెట్లకు మంచి గిరాకీ ఉంది. షోరూంలతో పోల్చుకుంటే ధరలు తక్కువ కావడంతో ఫుట్‌పాత్‌పై స్వెట్టర్ల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి.

## నాణ్యమైనవి కావు...

**- వేద్ మెహతా, కొనుగోలుదారుడు**



ఫుట్‌పాత్‌లపై లభించే స్వెట్టర్లు పెద్దగా నాణ్యమైనవి కావు. ఏవో కొంతకాలం పాటు ఇవి పనికివస్తాయి. చౌకగా లభించే వీటి నాణ్యత కూడా అదే విధంగా ఉంటుంది. తక్కువ ధరలలో లభిస్తున్నాయనీ అందరూ కొంటారు తప్పితే వాటి నాణ్యత గురించి జనాలు పట్టించుకోరు. షోరూంలలో లభించే బ్రాండెడ్ కంపెనీల స్వెట్టర్లు ఎక్కువ కాలం పాటు రంగు, రూపు చెదరకుండా ఉంటాయి.

## స్వెట్టర్ల ధరలు చౌక...

**- ఆరతి గదియా, కొనుగోలుదారురాలు**

షోరూంలలో లభించే స్వెట్టర్ల కంటే కోఠిలోని ఫుట్‌పాత్ లపై లభించే చలి వస్త్రాల ధరలు చా లా తక్కువ. ఇక్కడ కూడా నాణ్యమైన స్వెట్టర్లు లభిస్తున్నాయి.



కొంచెం తిరిగి షాపులలో వెతి కితే మనకు కావాల్సినవి ఇక్కడ దొరుకుతా యి. నాతో పాటు మా అబ్బాయికి కూడా ఇక్కడే స్వెట్టర్లు కొనుగోలుచేశాను. నాణ్యమైనవి తక్కువ ధరకు లభించాయి. ఇక కొత్త రకాలు సైతం ఇక్కడ లభ్యమవుతున్నాయి.

# శీతాకాలంలో చర్మసంరక్షణ

శీతాకాలం రాగానే వాతావరణం చల్లబడు తుంది, చర్మం పొడిబారుతుంది. పర్యవ సానంగా పర్యావరణం నుంచి చర్మాన్ని కాపాడ్డానికి కాస్త అదనంగా జాగ్రత్త తీసుకోవాల్సివుంటుంది. కొన్ని సందర్భాల్లో వాతావరణం చాలా చురుగ్గా మారుతుం టుంది. ఈ మార్పును ఎదుర్కొనడానికి మనం సిద్ధంగా ఉండాలి. లేనట్లయితే శరీరంలోని వివిధ భాగాల్లో అంటే చేతులు, ముఖం, పెదవులు పొడిబారుతుంది, చర్మం బీటలు వేస్తుంది. గరుకుగా తయారవు తుంది. కనుక ఉష్ణోగ్రతల్లో మార్పు వచ్చి నప్పుడు రోజువారీ చర్మసంరక్షణలో కూడా మార్పు చేయడం అవసరం. శీతాకాల పరిస్థి తులు చర్మంపై ఎలా ప్రభావం చూపుతాయో కాస్త గమనించండి. మీ రోజువారీ చర్మసం రక్షణలో కాస్త మార్పులు చేయండి. ఫలితంగా చలికాలంలో మీ వర్చస్సు, మీ చర్మం ఆరోగ్యం మెరుగుపడతాయి.

రోజూ వేడినీటితో స్నానం చేయడం చర్మ పరిశుభ్రత దృష్ట్యా ఎంతో ముఖ్యం. చలికాలంలో కూడా మీరు తప్పక వేడినీటితో స్నానం చేయాలి. స్నానం చేసేముందు ఈ శీతాకాల చర్మ సంరక్షణ సూచనలు మనసులో ఉంచుకోండి. చలికాలం రంగు, పరిమళాలు, ఏంటీబాక్టీరియల్ తదితర కరుకైన సబ్బులు వాడకూడదు. సున్నితమైన,పొడిబారనివ్వని సబ్బులు వాడాలి. స్నానం చేయగానే తువాలుతో తుడుచుకున్న వెంటనే చెమ్మకలిగించే క్రీం (మాయిశ్చరైజింగ్ క్రీం) పూయండి. అది చర్మంపై వున్న చెమ్మను లాక్ చేసి పదిలం చేస్తుంది.

### మాయిశ్చరైజర్ల వాడకం...

నిజంగా మంచి మాయిశ్చరయిజర్‌ను ఎంపిక చేసుకోండి. శీతాకాలం చర్మసంరక్షణ సూచనల్లో ఇది అత్యంత ప్రధానమైంది. పగటిపూట పూసుకునే క్రీంలలో ఎస్‌పిఎఫ్



30రక్షణనిచ్చే జింక్ ఆక్సైడ్ వుండే క్రీంను వాడండి. మంచి మాయిశ్చరైజర్లు పర్యావరణం, దాని శక్తుల నుండి కాపాడే రక్షణ కవచంగా పనిచేయాలి. నీరు తైలాల సమ్మిశ్రమమైన క్రీములను ఎంపిక చేసుకోండి. చలికాలంలో మీ చర్మం తీవ్రంగా ప్రకోపించవచ్చు. మంచి చిక్కటి మాయిశ్చరైజింగ్ క్రీం మీ వెంట ఉండాలి. శరీరంలో చికాకు కలిగించే ప్రాంతాల్లో రాసుకోవడానికి ఇది మీకు అవసరమవుతుంది.

### పెదవులను కాపాడుకోండి...

మీ పెదవుల్ని అశ్రద్ధ చేయవద్దు. చలికాలం లో పెదవులు సులువుగా పగులుతాయి. ఇది సర్వసాధారణమైన, కనిపించే సమస్య. శీతాకాలం పొడవునా వాటిని మెత్తగా ఉండేట్లు పోషించండి. పెదవులు వడలిపోయి, పగుళ్ళువారకుండా లిప్‌బామ్ వాడండి. మంచి లిప్‌బాం లక్షణాలు. వాతావరణం ప్రభావం చూపకుండా కాపాడాలి. ఇందులో విటమిన్ ఇ ఉండాలి. పెదవులపై పొక్కులు వస్తుంటే చిక్కటి మాయిశ్చరయిజింగ్ మాత్రమే సరిపోదు. మైనం వంటి వస్తువులు పెదవులను పునరుజ్జీవింప చేయలేవు. పోయిన చెమ్మను మరల సరఫరా చేయలేవు. ఎహెచ్‌ఎ ఉండే వస్తువు ఎంపిక చేసుకోండి. రాత్రి పూట పెదవుల్ని మృదువు చేసుకోండి. పెదవులపై పూసినట్లయితే ఇది చికిత్సాపరమైన ఫలితాన్నిస్తుంది.

## శతమానం భవతి



మా బాబు **భూమగౌడోల్ల అరుణ్ గౌడ్** ఈ నెల 12వ తేదీన 8వ పుట్టినరోజు జరుపుకుంటున్న శుభసందర్భంగా మా బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని దీవిస్తూ...

**తల్లిదండ్రులు:** నవీత, సురేందర్ గౌడ్.. **చెల్లెలు:** స్పందన, **అన్నయ్యలు:** అనూష్, అన్వేష్, అజి.. **అక్కలు:** నూతన, నితిష్మ, అఖిల... **పెద్దమ్మ-పెద్దనాన్నలు:** శారద-బోజగౌడ్, స్వర్ణలత-శ్రీనివాస్, లతశ్రీ-నరేందర్... **నాయనమ్మ:** బోజమ్మ, **అమ్మమ్మ:** సత్తెవ్వ, **తాతయ్య:** గంగాగౌడ్

# భోగభాగ్యాల... భోగి

సంక్రాంతి పండుగ మొదలయ్యిందంటే చాలు. ఇంటింటా పండుగ వాతావరణం వెల్లివిరుస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ పండుగను అత్యంత ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. అయితే గ్రామాలతో పోల్చుకుంటే... పట్టణాల్లో సంక్రాంతి సంబరాల జోరు తక్కువే అని చెప్పవచ్చు. ఎందుకంటే ఇది ముఖ్యంగా రైతుల పండుగ. మూడు రోజులపాటు జరిగే ఈ పండుగలో మొదటి రోజు భోగి. మన సంస్కృతీ సాంప్రదాయాల్లో భోగికి ఎంతో విశిష్టత ఉంది. భోగి పళ్ళు, బొమ్మల కొలువు, భోగి మంటలు... ఇలా ఈ రోజు మనం చేసుకునే ప్రతి చర్య వెనుక ఎన్నో సాంప్రదాయ విలువలు, దైవీయమైన నేపథ్యం దాగి ఉన్నాయి. యాంత్రిక జీవనానికి అలవాటుపడిన మనిషి రాను రాను ఇలాంటి సాంప్రదాయాలను మరిచిపోతున్నాడు. అయితే ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో ఈ సాంప్రదాయాలను ఆచరిస్తున్నారు. అయితే ఈ భోగి ఉత్సవాలు ఒక్కోవిధంగా జరుపుకుంటారు.





### భోగి మంటలు-విశిష్టత...

మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే ఈ పండుగలో భోగికి ఎంతో ప్రాధాన్యత ఉంది. భోగి అనగానే మనకు టక్కున స్పురణకు వచ్చే ది భోగి మంటలు. చలికాలంలో వచ్చే సంక్రాంతి పండుగకు తొలిరోజే భోగి. చలిని పారద్రోలడానికి భోగిమంటలు వేసుకొని చిన్నా పెద్దా అంద రూ కలిసి మంటల చుట్టూ నిలబడి పాటలు పాడుకుంటారు. ఇంట్లో ఉండే పాత చీపుర్లు, తట్టలూ, విరిగి పోయిన బల్లలూ వగైరాలు వదిలేసి, కొత్తవాటితో నిత్య నూతన జవితం ఆరంభించడానికి గుర్తుగా కూడా ఈ రోజు న భోగిమంటలు వేస్తారు. ముఖ్యంగా ఊరిలోని నాలుగు మార్గాల కూడలిలో ఈ గ్రామస్తులంతా కలిసి పెద్ద భోగి మంటలు వేస్తారు. ఈ భోగిమంటలకంటే ఇంకా ఎక్కువ వేడితో ఉత్తరాయణంలో సూర్యుడు రాబోతున్నాడనేదానికి కూడా ఈ భోగి మంటలను చెప్పుకుంటారు. దక్షిణాయణంలో ఉండే నిద్రమత్తును భోగి మంటల్లో దగ్ధం చేయాలనే సంకల్పంతో చీకటి తోనే భోగిమంటలు వేయడం సాంప్రదాయం. ఇం దులో కేవలం ఇంట్లో ఉండే పా త కలప సామానులు, వస్తువులు, ఎండు కొమ్మలు లాంటివి భోగి మంటలో వేసి తగులబెడతారు. వీటన్నిటినీ దారిద్ర్య చిహ్నాలుగా భావించి తగులబెట్టే డం పరిపాటి.

### భోగిమంటలు-పురాణగాథ...

దేవతలకు రాజు, మేఘాధిపతి అయిన దేవేంద్రుడిని భోగిపండుగ నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీ. విస్తారంగా వర్షాలు కురిపించి పాడిపంటలు చల్లగా ఉండాలని రైతులంతా ఇంద్రున్ని వేడుకుంటారు. అన్ని పండుగల్లాగే భోగి పండుగకు కూడా విశిష్టత ఉంది. యాదవులు దేవేంద్రున్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. దీంతో దేవతలకు అధిపతి అయిన దేవేంద్రునికి విపరీతమైన గర్వం పెరిగిపోతుంది. ఇది గమనించిన శ్రీ కృష్ణుడు ఎలాగైనా ఇంద్రుని గర్వం అణిచివేయాలని సంకల్పిస్తాడు. దాంతో ఎప్పటిలాగే భోగి పండుగనాడు యాదవులంతా ఇంద్రున్ని పూజించడానికి సమాయత్తవుతారు. ఈ విషయం తెలిసిన శ్రీ కృష్ణుడు ఇంద్రుని గర్వం అణిచివేయాలని యాదవుల పూజను అడ్డుకుంటాడు. దాంతో వారు దేవేంద్రున్ని పూజించడం మానేస్తాడు. ఇది చూసిన ఇంద్రుడు పట్టరాని కోపంతో విపరీతంగా వర్షాలు కురిపిస్తాడు. అయితే ఆ వర్షం దాటి నుండి కాపాడానికి శ్రీ కృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని తన చిటికనవేలుపై ఎత్తి యాదవులకు గొడుగుగా పడతాడు. దీంతో ఇంద్రునికి గర్వభంగం కలిగి ఆశ్రిత జన రక్షకుడైన శ్రీ కృష్ణున్ని వేడుకుంటాడు. అప్పటినుండి మళ్లీ యాదవులంతా భోగి పండుగనాడు ఇంద్రున్ని పూజించడానికి అనుగ్రహిస్తాడు. దాంతో ఇంద్రుడు కూడా సకా లం వర్షాలు కురిపించి పాడిపంటలను సంరక్షించి ప్రజలకు భోగభాగ్యాలను ప్రసాదిస్తాడు. అందువలన ఈ పండుగకు 'భోగి' అనే పేరు వచ్చిం దని పురాణగాథ.

### భోగి పళ్ళు...

భోగి పండుగ అంటే సూర్యభగవానునికి ఎంతో ఇష్టమైన పండుగ. భోగి పండ్లు అంటే రేగుపండ్లు. ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన ఫలం. సూర్యుని రూపం, రంగు, పేరు కలిగిన రేగుపళ్ళతో నాణేలను కలిపి పిల్లల తలపై పోస్తారు. దీనినే భోగి పళ్ళు పోయడం అంటారు. సూర్యభగవానుని అనుగ్రహం పిల్లలపై ప్రసరించి ఆరోగ్యం కలగాలనే సంకేతంతో భోగిపళ్ళు పోస్తారు. అమ్మమ్మలు, తాతయ్యలు, తల్లిదండ్రులు, పెద్దమ్మ, పెద్ద నాన్న, అత్తా, మామ ఇలా ఇంటిల్లిపాది అంతా కలిసి భోగిపళ్ళతో చిన్నారులను దీవిస్తారు. సకల సౌభాగ్యాలతో, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భోగి పళ్ళు పోస్తూ... పాటలు పాడతారు.

### బొమ్మల కొలువు...

ఇక భోగిరోజు జరిగే మరో ఉత్సవం బొమ్మల కొలువు. మానవుని యాంత్రిక జీవన విధానంలో మన సంస్కృతులు, సాంప్రదాయాలు, పండుగలు రోజురోజుకూ కనుమరుగై పోతున్నాయి. అలాంటి వాటిలో సంక్రాంతి, దసరా తదితర పండుగలప్పుడు చిన్నపిల్లలు ఏర్పాటు చేసే బొమ్మల కొలువు కూడా ఒకటి. సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు. భోగి రోజు నుండే చిన్న పిల్లలు ఈ బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తారు. దాదాపు పది రోజుల ముందునుండే బొమ్మల కొలువులో పెట్టే బొమ్మలను సేకరించడంలో చిన్నపిల్లలు నిమగ్నమవుతారు. దీనికోసం కొన్ని చోట్ల సంవత్సర పొడవునా ఈ బొమ్మలు సేకరిస్తారంటే అతిశయోక్తికాదు. ఎన్ని ఎక్కువ బొమ్మలను, ఎంత అందంగా అమరిస్తే అంత గొప్ప మరి. చెక్కతో, మట్టితో తయారుచేసే ఎన్నో బొమ్మలు ఈ కొ లువుల్లో కనువిందు చేస్తుంటాయి. కొయ్యతో చేసిన పెళ్ళివారి బొమ్మలు, పెళ్ళి దుస్తులతో వరుడు, వధువు బొమ్మలకు పెళ్లి చేయడం ఒకప్పటి తరానికి బాల్యక్రీడగా మరిచిపోలేని అనుభవమే.

అయితే ఇటీవలికాలంలో ఈ బొమ్మల కొలువు నే ఏర్పాటు చేసే సాంప్రదాయం కనుమరుగవుతోంది. ఒకప్పుడు గ్రామాల్లో ఎంతో ఆనందోత్సాహాల మధ్య బొమ్మల కొలువును ఏర్పాటు చేసి పిల్లలతో సహా పెద్దలు కూడా సంబరాలు జరుపుకునేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తి భిన్నంగా మారిపోయాయి. బతుకుదెరువుకోసం పట్టణాలకు వలసవచ్చిన చాలామంది ఈ సాంప్రదాయాన్ని మరిచిపోతున్నారు.

గ్రామాలంటే రాజకీయాలు, గ్రూపులు, వర్గాలు మామూలే. అధికార, ప్రతిపక్ష పార్టీల హహా ఉండనే ఉంటుంది. దీంతో గ్రామాలలో సమస్యలు షరామామూలే. అయితే వీటన్నింటికీ దూరంగా... అందరికీ ఆదర్శంగా... అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతోంది ఈ గ్రామం. అభివృద్ధి పని ఎలాంటిదైనా... మేమున్నామంటూ గ్రామస్తులంతా ముందుకు వస్తారు. ఈ గ్రామస్థులనందరినీ ముందుకు నడిపించే నాయకుడు ఒక్కడే కావడం విశేషం. ఇక్కడ అతను చెప్పిందే వేదం. అతను ఏం చెబితే అది జరగాల్సిందే. అతను ఏం చెప్పినా గ్రామ శ్రేయస్సుకోసమే చెబుతారని గ్రామస్తుల నమ్మకం. ఆ 'మంచి' పల్లెటూరే నిజామాబాద్ జిల్లా నందిపేట మండలంలోని సిద్దాపూర్.




- ★ రాష్ట్రంలోనే తొలి ఇంటర్నెట్ గ్రామం
- ★ 21 ఏళ్ళుగా ఏకగ్రీవ ఎన్నికలే
- ★ గ్రామపెద్ద మాటే వేదం

జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా పేరు తెచ్చుకొన్న సిద్దాపూర్ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు కోట్లలోనే.

# వెల్లివిరిసిన గ్రామస్వరాజ్యం... సిద్దాపూర్




గ్రామపంచాయితీ భవనం

కేవలం 300 కుటుంబాలు ఉండే ఈ గ్రామానికి దాదాపు 20 నుండి 30 సంవత్సరాలుగా తనవాళ్ళని నమ్ముకుంటూ గ్రామస్థులకు సేవలు అందిస్తున్నారు దత్తాత్రేయగౌడ్. 1989 వన్నెల్ (కె) గ్రామపంచాయితీ నుంచి సిద్దాపూర్ వేరుగా గ్రామపంచాయితీగా విడిపోయింది. గోదావరి నది ఒడ్డున ఉండే ఈ గ్రామానికి వెళ్ళాలంటే కొన్నేళ్ళ కిత్రం కాలనడకన వెళ్ళాల్సిందే. అదికూడా అత్యంత కష్టంగా. గోదావరి నది పొంగితే గ్రామంలోకి నీటితో


రామాలయం

పాటు చేరే విష సర్పాలు, తేళ్ళుతో సహవాసం చేసేవారు ఈ గ్రామస్థులు. ప్రజాప్రతినిధుల కంటిచూపు కరువై... ఎన్నికలు వస్తేనే వచ్చే రాజకీయ పార్టీల వారంటే వారికి గుర్తు. ఇలాంటి గ్రామంలో గుడిసెలే అధికం. ఎక్కడో పెంకుటిళ్ళు కానవచ్చేవి. ఈ గ్రామం గురించి గ్రామ పెద్ద దత్తాత్రేయ గౌడ్ ప్రతినాయకుడిని పిలిచి తమ బాధలు చెప్పుకునే వారు. చివరికి కె.ఆర్.సురేష్‌రెడ్డి కొత్తగా ఎమ్మెల్యేగా గెలుపొందడంతో గ్రామస్థుల కల నెరవేరింది. ఆయన ఈ గ్రామాన్ని ముంపు గ్రామంగా గుర్తించి... సర్వే చేయించి ప్రభుత్వంతో గ్రామస్థులకు 1994-95లో నష్టపరిహారం ఇప్పించి ఆదుకోన్నారు. అంతేకాక వన్నెల్ (కె) గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమిని వీరికి ఇళ్ళ స్థలాలుగా కేటాయించి కొత్త గ్రామాన్ని నిర్మించుకునేలా ప్రయత్నించగా... అప్పటి నుంచి పక్కా ప్లాన్ ప్రకారం రోడ్లు వేయించి ఇళ్ళు నిర్మించారు. మురికి కూపం మధ్య ఉన్న అప్పటి గ్రామస్థులు నేడు సిమెంట్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్‌ల మధ్య తమ కొత్త జీవనం కొనసాగిస్తున్నారు. దీనికి గ్రామస్థుల ఐక్యత గ్రామపెద్ద మాట నిలబెట్టడం ముఖ్యకారణాలు. గ్రామపంచాయితీ భవనం, గ్రంథాలయం, పశువుల దవాఖాన, మూడు మంచినీటి ట్యాంకులు, సిమెంట్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, రామాలయం, వ్యవసాయ గిడ్డంగి, కళ్యాణ మండపం గ్రామంలో ఇలా అన్ని హంగులతో ప్రస్తుతం ఆదర్శ గ్రామంగా వెలుగొందుతోంది.

## 21 సంవత్సరాలుగా సర్పంచ్ ఏకగ్రీవమే...

వన్నెల్ (కె) గ్రామంను విడిపోయినప్పటి నుండి నేటి వరకు ఈ గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు జరగలేదు. ప్రతి సంవత్సరం వార్డుసభ్యుల నుండి సర్పంచ్ వరకు ఏకగ్రీవమే. గ్రామస్థులందరూ కూర్చుని తమ నాయకుడిని ఎన్నుకోవడం ఈ గ్రామానికే చెల్లింది. చాలా సంవత్సరాలుగా సర్పంచ్ గా కొనసాగిన దత్తాత్రేయగౌడ్ తర్వాత రిజర్వేషన్లు రావడంతో ఆ ప్రకారమే గ్రామస్థులు సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతూనే ఉంది. గ్రామంలో ఏ పనిచేయాలన్నా సమిష్టి నిర్ణయం తీసుకుంటారు. ఇదే ఆ గ్రామంలో ఐకమత్యంను చాటిచెబుతుంది. ఈ గ్రామం నుంచి ఒక్క పోలీస్ కేసు కూడా పోలీస్టేషన్‌కు వెళ్ళలేదంటే గ్రామస్థులు ఎంత క్రమశిక్షణతో ఉంటారో అర్థం చేసుకోవచ్చు.

## పార్టీలకతీతంగా అభివృద్ధి...


దత్తాత్రేయగౌడ్

ఈ గ్రామంలో పార్టీలకతీతంగా అభివృద్ధి జరుగుతుంది. కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచిన ఈ గ్రామానికి అంతే పెద్ద మొత్తంలో నిధుల వరద వస్తుంది. గత ఎన్నికలలో కొందరు తెరాస పట్ల మొగ్గుచూపినా ఇప్పటికీ ఐకమత్యం విడనాడరు.

## గ్రామపెద్ద... విరాళాలదాత...

సిద్దాపూర్ గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవడానికి గ్రామపెద్ద దత్తాత్రేయగౌడ్ ప్రధాన కారణం. అందరి సలహాలు తీసుకుంటూ తనదైన శైలిలో అభివృద్ధికి బాటలు వేస్తూ రాజకీయ పావులు కదిపే ఈయన ఎవరికి సాటిరారు. గ్రామంలో 1.55 లక్షలతో తన వంతు విరాళాలు అందచేసి ఫ్లోరైడ్ రహిత నీటిని అందిస్తున్నారు. అంతేకాక తనకు ఉన్న మూడు ఎకరాల పంట పొలంలో పండిన పంటను గ్రామంలో జరిగే అన్నదాన సత్రాలకు విరాళంగా అందచేసి తన పెద్ద మనసును చాటుకున్నారు. ఆయనంటే గ్రామస్థులకు ఎనలేని ప్రేమ, భయం. అందుకే ఈ గ్రామం ఆదర్శంగా గ్రామంగా పలుమార్లు ప్రభుత్వం నుంచి బహుమతులు అందుకుంది.

## తొలి ఇంటర్నెట్ గ్రామం...

రాష్ట్రంలోనే తొలి ఇంటర్నెట్ గ్రామంగా సిద్దాపూర్ పేరు నిలిచిపోయింది. గ్రామస్థుల విరాళాలతో కొనుగోలు చేసిన కంప్యూటర్, ఇతర పరికరాలను 1997-98లో మాజీ స్పీకర్ కె.ఆర్.సురేష్‌రెడ్డి ప్రారంభించారు. ఇంటర్నెట్‌లో వ్యవసాయ పంటల రేట్లు తెలుసుకోవడం, ప్రభుత్వానికి వినతిపత్రాలు పంపడం వంటి పనులు చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ వార్త దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం కలిగించి ప్రభుత్వం జిల్లాకు ఒక్క గ్రామాన్ని ఇంటర్నెట్ గ్రామంగా ఎంపిక చేసింది.

– పి.వెంకటేశ్వర్లు,
నందిపేట, నిజామాబాద్

# హెల్త్ గైడ్

# ఎలక్ట్రో థెరపీ

విద్యుత్ పరికరాల వినియోగం, డెల్టాయిడ్ కండరాలను పునరుజ్జీవింపచేయడానికి వాడే గాల్వినిజం... వైద్యంలో విద్యుత్‌శక్తిని వాడడమే ఎలెక్ట్రోథెరపీ. వివిధ జబ్బులను నయం చేసేందుకు ఎలెక్ట్రోథెరపీ వినియోగిస్తారు. న్యూరోలాజికల్ వ్యాధులకు వాడే డీప్ బ్రెయిన్ స్టిమ్యులేటర్‌స వంటి విద్యుత్ పరికరాలు వీటిలో ఉన్నాయి. గాయాలు త్వరగా మానడం కోసం విద్యుత్ వాడడానికి కూడా ప్రత్యేకించి ఈ పదాన్ని వినియోగించారు. ప్రత్యామ్నాయ వైద్య పద్ధతులు, చికిత్సలకు కూడా ఎలెక్ట్రోథెరపీ లేక ఎలెక్ట్రోమాగ్నెటిక్ థెరపీని వినియోగించారు. అయితే ఎముకల చికిత్సల్లో ఈ చికిత్స అనుకున్నంతగా ఉపయోగపడడంలేదని తెలుస్తోంది. కానీ, మిగతా చికిత్సల్లో ఇది పర్ఫెక్ట్‌గా పనిచేస్తుంది.

## ఎలక్ట్రోథెరపీ చరిత్ర...

కండరాల సమస్యల నివారణకు వాడే ఎలక్ట్రోథెరప్యూటిక్ ట్రిగ్గరింగుకు ప్రత్యక్షంగా విద్యుత్తు నివ్వడంకంటే ఆల్టర్నేటింగ్ నాణ్యమైన పద్ధతని ఎలెక్ట్రో థెరపీని రూపొందించిన గిలామ్ డుషెన్ ప్రకటించాడు. డైరెక్టు కరెంట్ల “వార్మింగ్ ఎఫెక్ట్” చర్మానికి హాని కలిగిస్తుందంటాడాయన. బిగుసుకుపోయిన కండరాలకు హెచ్చు స్థాయి వోల్టేజీలో విద్యుత్తు ఇచ్చి నందువల్ల చర్మం పై పొక్కులు ఏర్పడతాయి. ఇంకా డిసి వల్ల ప్రతి బిగుసుకుపోయిన కండరానికి కరెంటు ఇచ్చి నిలిపేసి మళ్ళీ ప్రారంభించాలి. కండరం పరిస్థితి ఎలావున్నా ఏసీ కరెంట్ వల్ల కండరాలు గట్టిగా పట్టేయడానికి దారితీయవచ్చు. గాయాలు త్వరగా మాన్పడానికి ఎలక్ట్రోథెరపీ ఉపయోగపడవచ్చని 1999లో జరిపిన మెటా-ఎనాలిసిస్ నిర్ధారించింది.



## ఫిజియోథెరపీలో ఎలక్ట్రోథెరపీ ప్రాముఖ్యం

చురుకైన ఫిజియోథెరపీ చికిత్సా విధానంలో భాగంగా విద్యుత్తును వినియోగించడమే ఎలక్ట్రోథెరపీ. రోమ్ కాలం నాటినుంచి ఎలక్ట్రోథెరపీ వివిధ రూపాల్లో కొనసాగుతూవస్తోంది. ఫిజియోథెరపీ వైద్యవిధానంలో ప్రతిష్టాత్మక పాత్ర పోషిస్తోంది. మర్దన, కదలికలతో కూడుకున్న వ్యాయామాలు, వేడి ఐస్‌ప్యాక్‌లను వినియోగించడం వంటి ఫిజియోథెరపీ వైద్య పద్ధతులతో పాటు ఎలక్ట్రోథెరపీ విధానాలను వినియోగిస్తారు. ఫిజియోథెరపీకి కీలకమైన అనుబంధ వైద్యంగా ఎలక్ట్రోథెరపీ వినియోగించినట్లయితే రోగికి ఫలప్రదమైన ఫలితాలు చేకూరుతాయి.

### ట్రాక్యుటేనియస్ ఎలక్ట్రికల్ నెర్వ్ స్టిమ్యులేషన్ (టెన్స్)...

జేబులో పట్టేంత సైజులో ఉండే ఈ పరికరం రోగి సులువుగా వినియోగించవచ్చు. చర్మం ద్వారా నరాలను కండరాలను ఉత్తేజపరిచి నొప్పినుంచి ఉపశమనం పొందడానికి ఇది తోడ్పడుతుంది. మెదడులో ఉండే సహజసిద్ధమైన నొప్పినివారకాల (పెయిన్ రిలీవర్స్-ఎండోర్ఫిన్స్) ఉత్పత్తికి దోహదపడుతుంది. ఎక్కడ శక్తిమంతంగా పనిచేస్తాయో అక్కడ ఎలెక్ట్రోడ్స్‌ను ఉంచవచ్చు. నొప్పిగా ఉన్న ప్రాంతంలో లేక అక్కడ ఉండే నరం మీద లేక శరీరానికి వ్యతిరేక దిక్కున ఉంచవచ్చు. ఉత్తేజం సరఫరా తీవ్రతను (ఇంటెన్సిటీ) పేషంటు అవసరాన్ని బట్టి మార్చవచ్చు. తక్కువ స్థాయిలో ఇచ్చే విద్యుత్ ఉత్తేజం అసౌకర్యంగా ఉన్నప్పటికీ దీర్ఘకాలిక ఉపశమనం ఇస్తుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.



### గాల్వనిక్ స్టిమ్యులేషన్ (జీఎస్)...

కండరాల పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ కండరానికి ఏసీ సరఫరా చేసినప్పుడు కండరంలో బలమైన మెలికలు పుడతాయని ఎలక్ట్రో థెరపీ విధానాన్ని కనిపెట్టిన గులావుమ్ డుషనే తెలుసుకున్నాడు. ఈ చికిత్స కండరాలు క్షీణించకుండా నివారిస్తుందని గాయాలు, పుండ్లు మానిన తరువాత కండరం పెరగడానికి తోడ్పడుతుందని రెండవ ప్రపంచ యుద్ధకాలంలో కనుగొన్నారు. హైవోల్టేజి... జీఎస్ కండరాలు పట్టుకుపోవడాన్ని, మెత్తటికణజాలం వాపును తగ్గిస్తుంది. కనుక నొప్పి తగ్గుతుంది. ఐస్, వేడి, కదలికలు, బలమిచ్చే వ్యాయామాలవంటి ఇతర రూపాల్లో వున్న ఫిజియోథెరపీతో కలిపి చేసినట్లయితే వైద్యం తొలిదశలో ఇది శక్తిమంతమైందని తెలుస్తోంది.

### ఇంటర్‌ఫెరెన్షియల్ కరెంట్ (ఐఎఫ్‌సి)...

ఈ విధమైన ఎలక్ట్రోథెరపీ టెన్స్ వంటిది. తక్కువ అసౌకర్యం కలిగిస్తూ చర్మాన్ని మరింత లోతుగా చొచ్చుకుపోతుంది. ఎండార్ఫిన్ ఉత్పత్తిని ఉత్తేజపరిచి నరాల ద్వారా నొప్పి సంకేతాల ప్రసారాన్ని నిలువరిస్తుంది. టెన్స్ వల్ల ఫలితం దక్కని తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్నవారికి ఐఎఫ్‌సి తరచూ ఉపశమనం కలిగిస్తుంది.

### అల్ట్రాసౌండ్...

ఈ విధమైన ఎలక్ట్రోథెరపీ శక్తిమంతంగా కీళ్ళనొప్పులు, కండరాల కణజాలం నొప్పుల నుంచి ఉపశమనమిస్తుంది. లోతైన వేడి మెత్తబరిచి కణజాలాన్ని విస్తరింపజేస్తుంది. ఫలితంగా కీళ్ళు పూర్తిగా బాగుపడతాయి. దిగువ వీపు నొప్పికి వెన్నెముకకు సంబంధించి అల్ట్రాసౌండ్ శక్తిమంతమైన చికిత్స. క్రమంగా కండరాన్ని సడలించడం, వ్యాయామానికి అనుబంధంగా దీన్ని వాడినట్లయితే ఇదెంతో బాగా పనిచేస్తుంది.

### చెడు ప్రభావాలు, ముందు జాగ్రత్తలు...

చెడుప్రభావాలు అరుదే కానీ టెన్స్ లేక ఐఎఫ్‌సి యూనిట్స్ వాడిన తరువాత అప్పుడప్పుడూ తాత్కాలికంగా నొప్పి కలగవచ్చు. యూనిట్లపై వుండే అథెసివ్ ప్యాడ్ల వల్ల చర్మం ప్రకోపించవచ్చు. టెన్స్ ప్యాడ్లు కానీ ఐఎఫ్‌సి లేక జీఎస్ లీడులు కానీ గుండెపై లేదా పేస్‌మేకర్‌పై పెట్టకూడదు. అలా చేసినట్లయితే కార్డియాక్ ఎర్రిథిమియాకు దారితీయవచ్చు. ప్యాడ్లను గొంతుపై అమర్చినట్లయితే రక్తపోటు పడిపోతుంది. గర్భిణీ గర్భసంచీపై ఉంచినట్లయితే గర్భస్థపిండానికి హాని కలుగవచ్చు. ఇలాంటి కొన్ని జాగ్రత్తలు పాటించినట్లయితే ఎలక్ట్రోథెరపీ విధానం మంచి సత్ఫలితాలను ఇస్తుంది.



డా॥ హిప్నో కమలాకర్

ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి

సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్

మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

ఫోన్: 040-27623310, 27623320, సెల్: 98491 30141




# శృంగార 'యోగ'ం

## కోబ్రా అండ్ బో...

వెన్నెముకను ఎప్పుడు శక్తివంతంగాను, వృద్ధాప్యంలో కూడా యవ్వనంతో వుండే విధంగా ఈ వ్యాయామం చేస్తేంది. నడుం నొప్పులు ఎగిరిపోతాయి. కటి ప్రదేశం







శక్తివంతమవుతుంది. వస్తిక ప్రదేశంలో వుండే లైంగికానుభవాలను ఎప్పుడూ ప్రసరణ పెరిగి, అక్కడ నాడులు శక్తివంతమవుతాయి. కణధాతువులు బలంగా వుంటాయి. ఈ వ్యాయామం వల్ల మోకాళ్ళు, తొడలు, పిరుదులు, కొవ్వు కరుగుతుంది. పెద్ద పేగుల్లో రక్త ప్రసరణ పెరుగుతుంది. జీర్ణక్రియలో జీర్ణగ్రంథుల స్రావాన్ని తటస్థ పరుస్తుంది.

(1) బోర్లా పడుకోండి. మీ మోచేతులను మడవండి. రెండు మోచేతులను అంసఃఫలకులకు (షోల్డర్ బ్లేస్) దగ్గరగా, దిగువగా చేర్చి వుంచండి. ఈ దశలో మీ చేతివేళ్ళు అన్నీ సాగదీయబి తిన్నగా, బయటకు సూచిస్తూ వుండాలి. అదే విధంగా మీ పాదాలు రెండూ సరిగ్గా చిత్రంలో చూపబడినట్లుగా తిరగేసి, నేలమీద మీ పాదాల పై భాగం పూర్తిగా అనుకుని వుండాలి. మీ కాలి వేళ్ళు కూడా వ్యతిరేకదిశలో సూచిస్తూ వుండాలి.

(2) అరచేతులను ఆసరాగా పెట్టుకుని నెమ్మదిగా మీ మొండాన్ని పైకి లేపండి. తలను బాగా వెనక్కి వాల్చండి. బస్కీలు తీస్తున్నట్లుగా, క్రిందికి పైకి రెండుసార్లు చేయండి. అట్లా బస్కీలు తీసేటప్పుడు ప్రతిసారీ గాలిని పీల్చి వదల్తూ 10 సెకన్లు గడపండి.

(3) బోర్లా పడుకోండి. కాస్సేపు రిలాక్స్ అవ్వండి. తరువాత మీ చేతులను వెనక్కి పెట్టి మీ మోకాళ్ళను కూడా వెనక్కి మడవండి. సరిగ్గా మీ మడమల వ్ద పాదాలను చేర్చి పట్టుకోండి. గాఢంగా ఊపిరి పీల్చివదుల్తూ 10 సెకన్లు గడపండి.

(4) మీ చేతులతో మీ పాదాలను పట్టుకుని మోకాళ్ళను నేలమీద నుండి పైకి లేపుతూ, అదే సమయంలో మీ నడుంని వెనక్కి వంచి, తలను పూర్తిగా వెనక్కు వాల్చి , మెడను కర్ణదిశగా సాగదీస్తూ, మొండాన్ని పైకి లేపండి. (ఇది చాలా శ్రమతో కూడుకున్న వ్యాయామం అందుచేత మొదలుపెట్టిన తొలిదశలోనే పెర్‌ఫెక్ట్‌గా మీ శరీరం వెనక్కి వి,ఇచి వంచడానికి ప్రయత్నించకండి. వెనక్కి వంచడం అన్నది క్రమంగా పెంచుకుంటూ ప్రాక్టీసు చేయాలి) సాధ్యమైనంతవరకు పైకి లేపిన పిమ్మట నెమ్మదిగా మామూలు స్థితికి రండి. గాలిని మామూలుగా పీల్చివదుల్తూ బోర్లాపడుకునే భంగిమకు రండి. మీ తలను నేలమీద పూర్తిగా ఒక ప్రక్కకు పెట్టి రిలాక్స్ అవ్వండి.

## కూర్చుని సాగడం...

ఈ యోగా వ్యాయామంలో వస్థిక ప్రాంతంలో పూర్తిస్థాయిలో ఉత్తేజం ఏర్పడుతుంది. రక్త ప్రసరణ అధికం అయి, నాడీ కండరాలు చైతన్యవంత మవుతాయి. ఈ వ్యాయామం వల్ల ఋతుస్రావ నొప్పులు పోతాయి. పిక్కలు, తొడలు, ఇతర కీళ్ళు, వద్ద కణధాతువులు







బలాన్ని పుంజుకుంటాయి. ఈ వ్యాయామం లైంగిక అవయవాలను చైతన్యవంతం చేయడమే కాక, దంపతుల లైంగిక సామర్థ్యాన్ని పెంచుతుంది. వీర్య సమస్యలకు, స్త్రీలలో అండాల విడుదలకు, గర్భాశయ నాళాల చైతన్యానికి ఇది చాలా



విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ

ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీగ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

08051768266, 09708054912, 08986128295

మంచి వ్యాయామమని యోగాసనాల పిపుణులు అంటారు.

(1) నేల మీద కూర్చోండి. మీ రెండు కాళ్లను సాధ్యమైనంత (ప్రాక్టీసు మీద వస్తుంది) మీ కాళ్ళు ఈ భంగిమలో రెండు వ్యతిరేకదిశలో









ఒకే సరళరేఖలో ఈ క్రింది విధంగా వుండాలి. మోకాళ్ళ వద్ద వంగకూడదు.

(2) ఇపుడు మీరు మీ శరీరాన్ని కుడివైపుకు పంచండి. ఎడమచేతిని తిన్నగా పెట్టి మీ తల మీదుగా పైకి లేపి మీ తలను వంచి, కుడివైపుకు సాగదీసి వుంచండి. పాదాలలోను, నడుం వద్ద, చేతులలోను, సాగుదలను ఫీలవుతూ 10 సెకన్లు వుండండి. తరువాత కండరాలను వదులు చేసి (1) వ స్థితికి రండి. తరువాయి ఇదేవిధంగా ఎడమవైపు చేయిండి.

(3) కాళ్ళను సాగదీసివుంచండి. లోపలికి గాలి పీల్చుకొని నేలమీదకు ముందుకు వాలండి. మీ నుదురు నేలని తాకిస్తూ మీ రెండు అరచేతులతో రెండు పాదాల మడమలను పట్టుకోండి. ఇలా 10 సెకన్లు గడపండి.

(4) మీ చేతులను ముందుకు పెట్టి ఇదే భంగిమను కొనసాగిస్తూ చేతులను క్రమంగా సాధ్యమైనంత ముందుకు జరపండి. 10 సెకన్లపాటు రిలాక్స్ అవ్వండి.

**ప్రాణాయామ...**

శ్వాస నియంత్రణా విజ్ఞానాన్నిన ప్రాణాయామ అని అంటారు. ఈ టెక్నిక్‌ను అలవర్చుకుంటే శారీరక ఆరోగ్యంతో బాటు మానసిక ఆరోగ్యం కూడా చేకూరుతుంది. యోగాసనాలను వేసే సమయంలో ఉదరవేతనంతో శ్వాసించడం జరుగుతుంది. ఇలా చేయడం వల్ల ఊపిరితిత్తులకు నిండుగా గాలి సరఫరా అవుతుంది. ఎక్కువ మొత్తంలో ఆక్సిజన్ అందుతుంది. రక్తప్రసరణలో ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది. రక్తప్రసరణలో ఎక్కువ ఆక్సిజన్ మొత్తం చేరి పలు కణధాతువులకు కావాల్సిన ప్రాణశక్తి అందుతుంది. ఆక్సిజన్‌నే మనం ప్రాణవాయువు అంటాం. ప్రాణశక్తి ఇది ఎంత అవసరమో ఈ పేరునుబట్టి మనం అర్థం చేసుకోవచ్చు. శరీరంలోని స్త్రీపురుష తత్వాలను ఇది మరింత ఉత్తేజపరుస్తుంది. దంపతులిద్దరూ ప్రాణాయామం చేస్తే వారిద్దరి మధ్య ఒద్దిక మరింత పెరుగుతుంది. వారి వారి శరీరాల్లో స్త్రీ పురష తత్వాలు చైతన్యవంతం కావడం వల్ల



ఉత్తేజపూరితమైన అనుబంధం ఏర్పడటానికి అవకాశం ఏర్పడుతుంది. అలాగే ప్రతి మనిషి (ఆడైనా, మగైనా) స్త్రీ, పురుష తత్వాలు మిళితమై ఉంటాయి. వీటి మధ్య వస్తుతః వుండే తులనాత్మకత నిరంతరం కొనసాగడం చాలా ముఖ్యం. అందుకు ప్రాణాయామ వ్యాయామం బాగా ఉపయోగపడుతుంది.

(1) నిటారుగా వెన్నును వుంచి పద్మాసనం వేసుకుని కూర్చోండి. బొటనవేలిని, చూపుడు వేలిని కలిపి వేంచి మీ చేతులను నిటారుగా సాగదీసి, మోకాళ్ళ మీద అన్చి వుంచండి. మీ అరచేతులను తెరిచి వుంచి, ప్రశాంతంగా రిలాక్సుడుగా వుండండి. మీ దృష్టిని పూర్తిగా మీ శ్వాసక్రియ మీద కేంద్రీకరించండి.

గాఢంగా లోపలికి గాలి పీల్చండి. అలాగే పీల్చిన గాలిని పూర్తిగా బయటకు వదలండి. ఈ విధంగా 10 సార్లు చేయండి. 60 సెకన్ల పాటు గడపండి. ఈ భంగిమలో మీరు పూర్తిగా శ్వాసక్రియపై దృష్టి మోపండి కాసేపు అలాగే ఉండండి.

(2) మీ కుడిచేతి బొటనవేలిని చిటికెనవేలిని మాత్రమే తెరిచి ఉంచి మిగిలిన వేళ్ళను లోపలికి మడవండి. చిటికెన వేలితో మీ ఎడమ నాసికను అదిమిపట్టి మూసి వేయండి. కుడి నాసిక ద్వారా గాలిని బాగా లోపలికి పీల్చుకోండి. మీ ఊపిరితిత్తుల నిండా గాలి నింపుకోండి. ఈ శ్వాసక్రియ ఎప్పుడూ ఒకే విధంగా వుండేలా జాగ్రత్తలు తీసుకోండి. 60 సెకన్ల పాటు శ్వాస కొనసాగించండి.

(3) ఇప్పుడు చిటికెన వేలి ఒత్తిడిని వదిలిపెట్టి, బొటనవేలితో మీ కుడి నాసికను మూయండి. ఎడమ నాసిక ద్వారా శ్వాసిస్తూ 10 సెకన్లు గడపండి.

(4) ఇదివరకటి లాగానే ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా 3 సెకన్లపాటు శ్వాసించండి. తరువాత గాలిని





అదిమిపట్టండి. 3 సెకన్లపాటు ఆ విధంగా గాలిని లోపల వుంచుకున్న పిదప కుడి నాసికను మూసి, ఎడమ నాసిక ద్వారా గాలిని వదలండి (5 లేదా 6 సెకన్లు టైం తీసుకోండి). తరువాత ఎడమ నాసిక ద్వారా గాలిని లోపలికి పీల్చుకోండి. ఈ వ్యాయామాన్ని కనీసం 10 సార్లు చేయండి.

## తెలుసుకోండి'లా'

# నామిని పేరు ఎన్నిసార్లైనా మార్చవచ్చు



నామినీ పేర్లను, తగు కారణాలు చూపించి ఎవరైనా ఎన్నిసార్లైనా మార్చుకునే



బాలబ్రహ్మచారిగారికి నమస్కారం. తమరితో మనవి చేయునది ఏమనగా నేను మహిళామండలి సభ్యురాలిని. నాకు ఒక సందేహం కలిగింది. దానిని నివృత్తి చేస్తారని భావిస్తున్నాను. సమస్య ఏమిటనగా... ఆడపిల్ల పుట్టగానే తల్లిదండ్రులు ఎల్ఐసి, ఇతర పాలసీలు చేసి నామినీగా తల్లి పేరు లేదా తండ్రి పేరు గాని పెట్టుకొని అమ్మాయి పెళ్లి చేయడం జరుగుతుంది. పెండ్లి చేసుకొన్న భర్త కూడా భార్యపై పాలసీలు చేయడం నామినీగా భర్త పేరు మార్చుకోవడం లేదా తల్లిదండ్రుల నామినీ బదులు భర్త పేరు మార్చుకోవడం తరువాత భార్యను చంపడం పాలసీలకు నామినీగా ఉన్నందున పాలసీ మొత్తాన్ని భర్త స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నది. దీనికి పరిష్కారం చెప్పగలరని కోరుచున్నాను.

– అవని, వరంగల్

మీరు ఒకవైపు మహిళామండలి ద్వారా స్త్రీలకు సేవ చేస్తూ... మరో పక్క వారికి జరుగుతున్న అన్యాయాల గురించి న్యాయ సలహాలను అడగడం అభినందనీయం. సమస్య విషయానికి వస్తే... చట్టం దృష్టిలో స్త్రీ, పురుషులు, పిల్లలు అందరూ సమానమే. చట్టప్రకారం నామినీ పేరును మార్చుకునే అవకాశం ఉన్నది. సాధారణంగా భారత దేశంలోని స్త్రీలు వివాహం తరువాత భర్తల పేరుమీద నామినీని మార్చుకోవడం అలవాటుగా వస్తోంది. అదేసమయంలో భర్తల యొక్క పాలసీల నామినీ భార్యపేరు మీద మార్చుకొని భర్తలను హతమార్చి పాలసీల డబ్బులు డ్రా చేసుకున్న ఉదంతాలు కూడా లేకపోలేదు. ఏదేమైనా వెసులుబాటు చట్టంలోనే ఉన్నది. అయితే ఈ విషయంలో స్త్రీల ఆలోచనా విధానంలో మార్పురావాలి. ముఖ్యంగా స్త్రీలు వివాహం అయిన తరువాత తమ పేరు మీద (తల్లిదండ్రు లు నామినీగా ఉన్న) పాలసీలను వెంటనే భర్త పేరు మీదికి మార్చుకో వాల్సి అవసరం లేదు. కొన్ని సంవత్సరా లు కాపురం చేసిన తరువాత భర్త తనను సక్రమంగా చూసుకుంటు న్నాడని నిర్ధారించిన తరువాత నామినీ పేరును తల్లిదండ్రుల నుండి భర్త పేరుకు బదిలీ చేయించుకోవచ్చు. ఒక వేళ పెళ్ళైన వెంటనే నామినీ భర్తపేరు మీద బదిలీ చేయించినా... అతని ప్రవర్తన అభ్యంతర కరంగా ఉంటే... ఆధారంతో సహా పాలసీ ఆఫీస్ అధికారికి దరఖాస్తు ద్వారా తెలియజేయుచు నామినీని తమకు నమ్మకం ఉన్న పేరు మీద మార్పించుకోవచ్చు. ఈ విషయంలో పాలసీదారుకు మాత్ర మే పూర్తి హక్కులు ఉంటాయి. కావున నిర్భ యంగా మీ పాలసీ నామినీని మార్చు కోవచ్చు.



★★★



సూర్య దినపత్రిక వారికి నమస్కారములు. అలాగే తెలుసుకోండి'లా' శీర్షిక ద్వారా న్యా యసలహాలను అందజేస్తున్న బాల బ్రహ్మచారి గారికి కృతజ్ఞతలు. నేను 1995వ సం॥ములో పెద్దల అంగీకారంతో పెండ్లి చేసుకున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. వారి వయస్సు 16, 18 సం॥లు. నా భార్య దాదాపు 5, 6 సం॥ముల నుండి పరాయి వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకొని నన్ను చాలా రకాలుగా ఇబ్బంది పెడుతూ... నాపై అక్రమ కేసులు పెడతానని అం టున్నది. దీనికి పరిష్కారం చెప్పగలరు.

– కిశోర్, కొత్తగూడెం

కిశోర్‌గారూ... ఇటీవలి కాలంలో ఇలాంటి కేసులతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి సమస్యలు చెప్పుకోవడానికి చాలామంది ముందుకురారు. కనుక మీ సమస్య చాలా ముఖ్యమైనదిగా భావిస్తున్నాను. మీ సమస్య గురించి పూర్తి వివరాలు ఇవ్వలేదు. ఇప్పుడు మీ భార్య మీతో ఉన్నదా? లేదా? వివాహేతర సంబంధం మీ భార్య తల్లిగారి ఇంటి దగ్గరా? మీ ఇంటి దగ్గరా? తెలుపలేదు. మీ భార్యకు వివాహేతర సంబంధం ఉన్నట్లు మీదగ్గర సరైన ఆధారాలుంటే... మీ భార్య మిమ్మల్ని ఏ విధంగా ఇబ్బంది పెడుతోందో పూర్తి వివరాలతో తెల్ల కాగితముపై వ్రాసి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో గృహహింస రక్షణ చట్టం–2005, రక్షణాధికారికి దరఖాస్తు చేసుకోగలరు. లేనిచో కోర్టు లేదా, పోలీసుల ద్వారా ఫిర్యాదు చేయండి. ఈ విషయంలో ఆడవాళ్లకు ఎంత అధికారం ఉందో మగవాళ్లకు కూడా అంతే అధికారం ఉన్నది. చట్టము దృష్టిలో అందరూ సమానమే.


జి. బాల బ్రహ్మచారి

బి. కామ్ ఎల్.ఎల్.బి

సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్

ఫోన్: 9553908959, 9391163502




# జిహ్వా వహ్వా



## టొమాటో మసాలా బజ్జీ

**కావలసిన పదార్థాలు...**

టొమాటోలు - అరకిలో
బంగాళాదుంపలు - అరకిలో
నూనె - వేయించేందుకు సరపడా
గరంమసాలా - 2 టేబుల్ స్పూన్లు
కొత్తిమీర - ఒక కప్పు
పెసరపప్పు - 4 టేబుల్ స్పూన్లు
ఉల్లిపాయలు - 3
పచ్చిమిర్చి - 4
శనగపిండి - ఒక కప్పు

**తయారు చేసే విధానం...**

టొమాటోలను ఒకే సైజుగా ఉండేటట్లు కట్ చేసి పక్కన పెట్టుకోవాలి. పెసరపప్పు, బంగాళాదుంపల మిశ్రమంలో గరం మసాలా, ఉప్పు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు, కొత్తిమీర తరుగులను కలిపి ముద్దగా చేసుకోవాలి. ఈ ముద్దను కొద్ది కొద్దిగా తీసుకుని టమాటాల్లో కూరాలి. ఈ టమాటాలను జారుగా కలిపి ఉంచిన శనగపిండి మిశ్రమంలో ముంచి కాగుతున్న నూనెలో వేసి బ్రౌన్ కలర్ వచ్చే దాకా వేయించి తీసివేయాలి. అంతే టమాటా మసాలా బజ్జీ రెడీ. వీటికి గ్రీన్ చట్నీ కాంబినేషన్ చాలా బాగుంటుంది.

## స్పైసీ ఎగ్ కుర్మా



**కావలసినవి...**

ఉడికించిన కోడిగుడ్లు - నాలుగు
ఉల్లిపాయలు - రెండు
పచ్చిమిర్చి - ఆరు
పాలు - ఒకటిన్నర కప్పు
జీలకర్ర - 3 టీ స్పూన్లు
ఆవాలు - ఒక టీ స్పూన్
కొత్తిమీరపొడి - 2 టీ స్పూన్లు
ధనియాలు - ఒక టీ స్పూన్
గరంమసాలా పొడి - రెండు టీ స్పూన్లు
నూనె - తగినంత
ఉప్పు - సరిపడా

**తయారు చేసే విధానం...**

ముందుగా పచ్చిమిర్చి, జీలకర్రలను కలిపి కాసిన్ని నీళ్లుచేర్చి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. స్టవ్‌పై బాణలి ఉంచి, నూనె పోసి, వేడయ్యాక ఆవాలు, ధనియాలు వేసి రంగు మారే దాకా వేయించి, ఉల్లిపాయ ముక్కల్ని కూడా వేసి వేయించాలి. తరువాత అందులోనే పచ్చిమిర్చి ముద్దను కూడా చేర్చి 5 నిమిషాలు ఉడికించాలి. ఆపై అందులో పాలుపోసి కలియబెట్టాలి. ఈ మిశ్రమం ఉడుకుతుండగా అందులో ఉడికించిన కోడిగుడ్లు వేసి మూతపెట్టి సన్నటి సెగపై ఉడికించాలి. కూర దగ్గరవుతుండగా, అందులో తగినంత ఉప్పు, గరంమసాలా పొడి, కొత్తిమీర పొడి వేసి కలపాలి. అలాగే మరో ఐదు నిమిషాలు ఉడికించి దించేయాలి. అంతే రుచికరమైన స్పైసీ ఎగ్ కుర్మా తయారైనట్లే..!

## కోవా క్యారెట్ డిలైట్



**కావలసినవి...**

క్యారెట్ ముక్కలు (సన్నగా తరిగినవి) - మూడు కప్పులు
క్యారెట్ తురుము - అరకప్పు
కోవా - 100 గ్రా॥
పంచదార - రెండు కప్పులు
పాలు - 100 గ్రా॥
నెయ్యి - అరకప్పు
పచ్చి కొబ్బరి తురుము - ఒక కప్పు
జీడిపప్పు - పది పలుకులు
చెర్రీస్ - పది
యాలకుల పొడి - అర టీ స్పూన్
కుంకుమ పువ్వు - చిటికెడు

**తయారు చేసే విధానం...**

క్యారెట్ తురుము, క్యారెట్ ముక్కలకు కొద్దికొద్దిగా పాలు జతచేస్తూ విడివిడిగా ఉడికించుకోవాలి. ఉడికిన క్యారెట్ ముక్కలను మాత్రమే గ్రైండ్ చేసుకోవాలి. ఒక పాత్రలో నెయ్యి వేసి జీడిపప్పును వేయించి పక్కన పెట్టుకోవాలి. తరువాత ఉడికిన క్యారెట్ తురుముని, గ్రైండ్ చేసుకున్న మిశ్రమాన్ని వేసి ఐదు నిమిషాల పాటు వేయించుకోవాలి. తరువాత పంచదార కలిపి అడుగంటకుండా కలియబెడుతూ ఉండాలి. ఈలోపు కోవా, పచ్చి కొబ్బరిని గ్రైండ్ చేసుకొని అందులో వేసి కలుపుకోవాలి. మిగిలిన పాలు వేసి కొద్దిసేపు ఉడికించుకోవాలి. చివరగా యాలకుల పొడి, జీడిపప్పు, కుంకుమ పువ్వుతో గార్నిష్ చేసుకోవాలి. అంతే... కోవా క్యారెట్ డిలైట్ రెడీ.

## గసగసాల పాయసం



**కావలసినవి...**

గసాలు - ఒక గ్లాసు
గోధుమపిండి - ఒకటిన్నర గ్లాసు
బియ్యం పిండి - రెండు స్పూన్‌లు
యాలకులు - రెండు
పంచదార - రెండున్నర గ్లాసులు
నెయ్యి - ఒక స్పూన్
నీరు - ఐదు గ్లాసులు

**తయారు చేసే విధానం...**

ముందుగా ఒక గ్లాసు నీరు పోసి గసాలను మెత్తగా రుబ్బి పెట్టుకోవాలి. గోధుమపిండిని చపాతి పిండి మాదిరిగా తడిపి పెట్టుకోవాలి. పిండి అరగంట పాటు నానిన తరువాత సేమ్యా మాదిరిగా లావుగా తాల్చాలి. ఇప్పుడు ఒక పాత్రలో నాలుగు గ్లాసుల నీరు పోసుకోవాలి. నీరు మరిగాక అందులో తాల్చిన సేమ్యా వేసుకోవాలి. కాసేపు మరిగాక పంచదార, రుబ్బిన గసాల పేస్టు వేసుకోవాలి. తరువాత మిగిలిన నీరు పోసి చిన్న మంటపై ఉడికించుకోవాలి. చివరగా బియ్యం పిండిని నీళ్లలో కలిపి పోయాలి. తరువాత నెయ్యి, యాలకులు వేసి దింపుకోవాలి. అంతే... గసగసాల పాయసం రెడీ.

నిజం It's True CRIME STORY

# ఆ పగ వెనుక...

ఆ గ్రామంలో ఉన్న బ్రాంచి పోస్టాఫీసుకు అర్ధరాత్రివేళ ఫోన్ వచ్చింది. నిద్రపోతున్న పోస్ట్‌మాస్టర్ చేత్తో తడుముతూనే రిసీవర్ అందుకొని కళ్ళు తెరవకుండానే చెవికి అదుముకున్నాడు.

"సర్, నేను పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి మాట్లాడుతున్నాను. మత్తయ్ గ్రామానికి వచ్చినట్టు తెలిసింది. మీ పోస్టాఫీసుకు ఏమైనా రిజిస్టర్ పోస్ట్ లెటర్స్ అతడిపేరు మీద వచ్చాయా?" అవతల నుంచి ఒకింత ఆత్రంగా అడిగాడు.

"ఓహో మీరా! నిన్ననే ఒక కవర్ వచ్చింది. రేపు ఉదయానికి ఇక్కడికి వస్తున్నాడు మత్తయ్" నిద్రమత్తును తరిమేస్తూ... అలర్ట్ అయిపోయి బదులిచ్చాడు.

"రేపు అతడిని అరెస్ట్ చేస్తాం. మీరు తప్పకుండా సహకరించాలి. మీకు లోగడ చెప్పాను. మీరు అప్పుడు అవునన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మత్తయ్ మిస్ కాకూడదు" పోలీస్ గొంతులో ఒకరకమైన అర్థింపు ధ్వనించింది.

"సార్ అతడిని పట్టించడానికి నావంతు కృషి నేను చేస్తాను. కానీ, ఒక విషయం నేను ఇందులో ఉన్నట్టు తెలియకూడదు."

"ష్యూర్... వచ్చింది నేనొక్కడినే. అతడిని వెంబడించి వచ్చి అరెస్ట్ చేసి వ్యాన్ ఎక్కించుకుని పోతాను. మీ ప్రమేయం ఉన్నట్టే ఉండదు." అవతలి నుంచి చెప్పి ఫోన్ పెట్టేశాడు.

గ్రామ పోస్టాఫీస్ ముందు ఉదయాన్నే కారులో దిగాడు మత్తయ్ (60). అతడి వెనుక ఇద్దరు గన్‌మెన్‌లు దిగారు. వారితో కలిసి మత్తయ్ పోస్టాఫీస్‌లోకి వెళ్లాడు. అప్పటికే రాత్రి పోలీసునని ఫోన్‌లో చెప్పి విషయం తెలుసుకున్న పోలీస్ కూడా అక్కడే ఉన్నాడు. బ్రాంచి పోస్ట్‌మాస్టర్‌కు మత్తయ్‌ను చూడగానే భృకుటి ముడిపడింది.

"ఒంటరిగా వస్తానని చెప్పి గన్‌మెన్‌లతో వచ్చావేంటి మత్తయ్" అని అడిగాడు. అప్పటికే గన్‌మెన్‌లిద్దరు స్టెన్‌గన్‌లు పోలీస్ అనే వ్యక్తికి గురిపెట్టి చేతులు ఎత్తించారు.

గన్‌మెన్‌ల వైపు కొరకొరా చూస్తూనే ఆ పోలీస్ "మీరు తప్పు చేస్తున్నారు. పోలీసులపై గన్‌లు గురి పెడుతున్నారు. మీకు మంచిది కాదు" అని చెబుతుండగా మత్తయ్ చాచికొట్టి నేలమీద తోశాడు. అతడి తలకు గన్ గురిపెట్టాడు గన్‌మ్యాన్.

"ఏరా నీవు పోలీసువా? నేను పోస్ట్‌మాస్టర్‌నా నీవు చెప్పినదంతా నమ్మేందుకు. నన్ను వేసేయమని ఈ ఊళ్ళో ఉన్న నా శత్రువు నిన్ను నియమించాడు. నువ్వు కిరాయి హంతకుడవు" చెప్పి అతడి జేబులో ఉన్న పిస్తోలు లాక్కొని దాన్ని గురిపెట్టాడు.

తనకు వచ్చిన రిజిస్టర్ కవర్ తీసుకున్నాక "పోస్ట్‌మాస్టర్ ఇలా ఎవరు నా గురించి వాకబు చేసినా నీవు సీన్‌లో లేకుండా పట్టించాలనుకోవడం చాలా తప్పు. ఇది నీ తొలి తప్పుగా వదిలేస్తున్నాను. ఈసారి ఇలా జరిగితే నిన్ను చంపేస్తాను" తీక్షణంగా చూస్తూ హెచ్చరించాడు.

"రేయ్ కిరాయి గూండా ఇదో ఫ్యాక్షన్ గూండాయిజంతో కూడిన గ్రామ బలిపీఠం. ఇక్కడ నీలాంటి కిరాయిగాళ్ళకు చోటులేదు. మాతో మమేకం అయినవారికే మమ్మల్ని చంపడానికి అవకాశం ఉంటుంది. నువ్వు అనవసరంగా డబ్బుకు కక్కుర్తిపడ్డావు" చెప్పి చేతిలో రివాల్వర్‌తో కాల్చేశాడు.

క్షణాల్లో మత్తయ్, అతని గన్‌మెన్‌లు వ్యాన్ ఎక్కి దూసుకుపోయారు.

అప్పటికే మత్తయ్ శత్రువులు రానేవచ్చారు.

పోస్టాఫీస్ గుమ్మంలో చచ్చిపడున్న గూండా శవాన్ని ఎత్తుకుని వెళ్లిపోయారు. అక్కడ పోస్ట్‌మాస్టర్‌కు ఏమి చేయాలో పాలుపోలేదు. జరిగిన హత్య గురించి పోలీసులకు చెప్పకుండా ఉంచకూడదు. ఇప్పటికే గ్రామంలో చాలామంది చూశారు. ఎవరో ఒకరు పోలీసులకు చెప్పకపోరు అని అనుకుంటుండగానే ఫోన్ మోగింది. రిసీవర్ ఎత్తాడు.

"ఏమిటి పోస్టాఫీసా లేక మనుషులు చంపుకునే అడ్డానా? ఎవడో చంపేస్తే... వేరెవ్వడో వచ్చి శవాన్ని ఎత్తుకుపోతుంటే మీరు చోద్యం చూస్తుంటే ఎలా?" పోలీసులు అడగనే అడిగారు.

పోస్ట్‌మాస్టర్ ఏమీ చెప్పాలో పాలుపోక ఏవేవో వివరణలు ఇచ్చాడు. హత్య జరిగిన ఆనవాళ్ళు నేలమీద రక్తపు చుక్కల రూపంలో ఉన్నాయి. ఒక బుల్లెట్ తప్పపోయి గోడకు పెచ్చులు లాగేసిన గుర్తులున్నాయి. తలపట్టుకుని కూర్చున్నాడు. కొద్దిసేపటికి పోలీసులు వచ్చి పడ్డారు. వారితోబాటు రెండు కుక్కలు కూడా ఉన్నాయి. హత్య జరిగిన విధానం తెలుసుకున్నారు. నేలమీద




రక్తపు చుక్కల్ని సేకరించారు. కుక్కల్ని వదిలితే అవి ఊరవతల పడున్న శవాన్ని కనుగొన్నాయి. కానీ, గ్రామంలో ఒక్కడూ నోరుమెదిపి హత్య వివరాలు వెల్లడించడానికి సాహసించలేదు. సాయంత్రం వరకు పోలీసులు పడరాని పాట్లు పడ్డారు. అదో ఫ్యాక్షన్ గ్రామం. అక్కడ రెండు కుటుంబాల నెత్తుటి దాహం తీరకుండా అలా సాగిపోతోంది. మత్తయ్, నల్లతంబి నాలుగు తరాల శత్రుత్వంతో సాగిపోతున్నారు. నల్లతంబివైపు మగ పురుగు లేదు. వారిలో మిగిలినవాడు ఒక్క నల్లతంబి. అతడు వృద్ధుడైనందున కిరాయి గూండాతో శత్రువును చంపేందుకు రంగం సిద్ధం చేశాడు.

మత్తయ్ చేసిన హత్యలకు పోలీసులు

మిగతా 27వ పేజీలో

ఈ వారం కథ

# నివృత్తి

– కలియుగం హుమాయున్ సంఘీర్

“నేను ఇంటికొస్తే చాలు ఆయన తీరే మారిపోతుంది. బుంగమూతి పెట్టుకొని ఎలా ఉన్నారో చూడవే” అంది సారమ్మ... మెట్టినింటి నూటాయాభయ్యోవ సారి అడుగుపెడుతూ... భర్త ఏగొండ సాయబులు ఆమె కంచుకంఠాన్ని వినలేక మోకాళ్ళమధ్య చెవుల్ని బిగబట్టుకొని పళ్ళు పటపటమని నూరుతున్నాడు. “అదేం లేదమ్మగోరు. మీరాయన్ని ఊర్కినే అపార్థం సేసుకుంటున్నారు” అంది ఆయన తరుపున వకాల్తా పుచ్చుకుంటూ పనిమనిషి పెంచలమ్మ.

‘ప్రతిదానికీ తగుదునమ్మా అని మా ఆలుమగల మధ్య దూరుతుంది. ఈ పాదు పెంచులొకద్దీ’ లోలోన ధుమధుమలాడింది సారమ్మ. ఏగొండ సాయబులు, సారమ్మలు స్వయానా బావామరదళ్ళు కావడంతో వాళ్ళు పుట్టినప్పటినుంచే వాళ్ళిద్దరికీ పెళ్ళి చేయాలని ఆనాడే ఇరువర్గాలు మాటిచ్చిపుచ్చుకున్నాయి. ఏగొండ సాయబులుకు పుట్టు నత్తి ఉంది. దానికి తోడు ఆవేశం కూడా మహా ఎక్కువే! ఈ నత్తిగలాయనకి కోపం వచ్చినప్పుడు సీరియస్ డైలాగ్‌లు రాక ఆపసోపాలు పడుతుంటే... అతనితో తలపడే ప్రత్యర్థిసైతం ఈ వ్యవహారశైలిని చూసి నవ్వుకుంటాడు!! ఇక చూసేవారికిదేదో కామెడీ దొమ్మీ యుద్ధంలా, కామెడీ యాక్టర్‌ని చూసినంత సంబరమే. పెళ్ళి కాకముందు ఆయన ప్రేమ పురాణం సుగుణమ్మతో సాగింది కానీ, ముదిరి పాకాన పడలేక కుళ్ళి, కృశించి పోయింది. లబోదిబోమంటూ... తప్పదన్నట్టు మరదలు సారమ్మను పెళ్ళి చేసుకొని ‘నాతిచరామి’ అనక తప్పలేదు. మెట్టినింట కుడికాలు పెట్టినప్పుడే పనిమనిషిగా పెంచలమ్మ కూడా సేమ్ అదే ముహూర్తానికి ఆ ఇంట్లో అడుగుపెట్టింది.

పెంచలమ్మ తల్లి రావులమ్మ వాళ్ళ తల్లి సామలమ్మ ఇలా... పిడిలివారిగా ఆ ఇంట వారసత్వ పనిమనుషులుగా సాగిపోతున్నారు వాళ్ళు. పెంచలమ్మ కొంచెం ఎక్కువ డోసు మాటకారి. ప్రస్తు తం ఆ ఇంట ఆమె పిడి నడు స్తోంది. ఆ భార్యా భర్తల నడుమ కల్పించుకొని మరీ... ఏవేవో తనకు తోచిన సలహాలు, సూచనలు




ఇస్తుంటుంది. తన సొంత భర్తని వెనకేసుకొచ్చినట్టు ఆయనవైపు నిలబడి ఆయనకి పూర్తి మద్దతుగా మాట్లాడి భార్యగా సారమ్మ స్థానానికెన్నోసార్లు భంగం కలిగించింది.

ఆయనముందు ఆమెని కరివేపాకును చేసింది. అది సహించలేక ఆయమ్మి పీడావిరుగుడు కోసం చాలా రకాల జిత్తులే వేసింది. కానీ, అవి అత్తగారి అతి మంచితనం ముందు ఫలించలేకపోయాయి. “పిల్లలు పుట్టీ, పెరిగీ పెద్దవారే అయ్యారు. మనవలూ, మనవరాండ్లు కూడా కలిగారు. ఇంకేంటి ఈ వయసులో కూడా అనుమానాలు, అపార్థాలు అనుకొని చాలాసార్లు సారమ్మ పెంచలమ్మ విషయంలో సర్దుకుపోతూనే వచ్చింది. భార్య కీచుగొంతు వింటే ఏగొండ సాయబులుకి వెర్రికోపం వస్తుంది. కానీ, అది బయటపెట్టడానికి ఆయన నత్తి గొంతు సరిగా సహకరించదు పాపం. పళ్ళు నూరడం తప్ప చేసేదేమీ లేకపోయింది. అనక, అనక ఆ రోజు పెంచలమ్మ ఏగొండ సాయబులును ‘అన్నా’ అని అన్నది. అది విన్న సారమ్మకి ఎక్కడ లేని ఆనందం కలిగింది. చాన్నాళ్ళకి ఓ మంచి మాట పెంచలమ్మ నోట విన్నాననే ఆనందంలో ఉక్కిరిబిక్కిరైపోయింది సారమ్మ!!

ఆ ఆనందాన్ని తట్టుకోవ టం తనతరం కాక మొదటిసారి పెంచలమ్మ మీద మోస్తరుని మించిన మోస్తరు ఆనందంతో గుమ్మటంలా ఉన్న తను కొయ్యబద్దలా వున్న పెంచలమ్మని ఎత్తి గిరాగిరా తిప్పింది. జీవితకాలపు అనుమానం ఒక్క పిలుపుతోనే నివృత్తి అయ్యిందని ఆమె మనసు ప్రశాంత నిలయంగా మారింది పాపం!!!

26వ పేజీ తరువాయి

వెతుకులాటలో ఉన్నందున అతడు ఊరు వదిలి పారిపోయాడు. అప్పుడప్పుడు వస్తుంటాడు. అతడికి ఎక్కడో పట్టణంలో ఉన్న ఒక పెద్ద భవనం అద్దె డబ్బు రిజిస్టర్ పోస్ట్‌లో ఏడాదికొకసారి వస్తుంది. దానికోసం వస్తుంటాడు. అతడికి గ్రామ చిరునామా తప్పితే వేరే చిరునమా లేదు. ఊళ్లు పట్టుకుని తిరుగుతు న్నాడు. నల్లతంబి ఇంట్లో చేసిన మూడు హత్యలు పీకకు చుట్టుకున్నాయి. పరారీలోనే నాలుగేళ్లుగా జీవిస్తున్నాడు.

పోలీసులు నల్లతంబిని కలుసుకొని అడిగితే తాను అనారోగ్యంతో ఉన్నానని, ఏమీ చెప్ప లేను అని పొమ్మన్నాడు. హత్యకు గురైన కిరాయి గూండా ప్యాంట్ జేబులో దొరికిన సెల్‌ఫోన్ పదేపదే మాట్లాడిన ఫోన్ నెంబర్ నల్లతంబిది కావడంతో ఆ దిశలో ఆరాతీసి నల్లతంబిని నిలదీశారు. చివరికి ఒప్పుకోక తప్పలేదు. నల్లతంబి మీద కేసు పెట్టి కోర్టులో నిలిపారు. మత్తయ్ మీద కేసు మరింత బిగుసుకుంది. అతడిని గాలించి పట్టుకుని బోనులో నిలపాలని కోర్టు పోలీసులకు ఆదేశించింది.

మత్తయ్ ఎక్కడ తలదాచుకుంది నల్లతంబికి తెలుసని పోలీసులు ఎంత అడిగినా అతడు తల అడ్డంగా తిప్పడమే తప్ప నోరు విప్ప లేదు. కారణంగా పోలీసుల చేతికి చిక్కక ముందే తానే ఎలాగైనా నల్లతంబిని అంతం చేయాలనేది అతడి అంతరాల్లో ఉన్న ఆలోచన.

ఇది ఫ్యాక్షనిస్టుల పగలూ ప్రతీకారాల కథనం...

– యర్నాగుల సుధాకరరావు,
సెల్: 99852 65313

# సంఖ్యాలజీ

నాపేరు రజని. పుట్టినతేదీ: 06-02- 1970. పెళ్ళైనప్పటి నుండి భర్తతో సమస్యలు. నిత్యం ఎన్నో బాధలను అనుభవిస్తున్నాను. అవమానాలు, అనారోగ్యం పాలవుతున్నాను. విముక్తి మార్గం తెలియజేయ ప్రార్థన.

రజని అనే పేరులో 31వ నంబర్ ఉన్నది. ఈ నంబర్ ప్రభావం వలన జీవిత భాగస్వామితో తగవులు, అనారోగ్యం పాలగుట సహజం. RAZZANE అని 28 పర్యాయాలు, 28 రోజులు వ్రాయండి. అలా 5 కోర్సులు పూర్తి చేయండి.

**లక్కీ నంబర్స్:** 1, 5, 7

**లక్కీ డేట్స్:** 1, 5, 7, 10, 14, 16, 19, 23, 25, 28

**లక్కీ కలర్స్:** పసుపు, నీలం

**లక్కీ స్టోన్:** కనకపుష్యరాగం (రెండు క్యారెట్లకు పైగా) కుడి చేతి చూపుడు వేలికి ధరించాలి. ఈ స్పెల్లింగ్‌ని మీ పేరులో వాడున్నంతకాలం మీ జీవితం నిత్య కళ్యాణం పచ్చతోరణంలా ఉంటుంది.

★★★

**నాపేరు Yeturi Srinivasa Rao. పుట్టినతేదీ: 18-08-1973. జీవితంలో అన్నీ కష్టాలే ఎదురవుతున్నాయి. ఖర్చు ఎక్కువ. పిల్లలు కలుగలేదు. నా సమస్యలకు పరిష్కారం చూపండి.**

మీ పేరులో 12 అక్షరాలు ఉన్నాయి. వాటి యొక్క మొత్తం నామసంఖ్య 33 అనగా 6వ సంఖ్య వస్తుంది. అక్షరకోణం 1+2=3 అనగా దేవతల గురువును సూచిస్తుంది. నామ సంఖ్య 6 అనగా రాక్షస గురువు శుక్రాచార్య ను సూచిస్తుంది. ఇవి రెండు బద్ధ శత్రువులు. అందువలన ఆదాయాన్ని మించి ఖర్చవుతుంది. జరగకూడని సంఘటనలు జరుగుచున్నవి. Yeturi Srinivas Rao (Srinivas'a' నుండి 'a' అక్షరాన్ని తొలగించి) అని 32 పర్యాయాలు, 32 రోజుల పాటు వ్రాయండి. దీనిని ఒక కోర్సు అంటారు. ఇలాంటివి 5 కోర్సులు వ్రాయండి. అంతా మంచే జరుగుతుంది. మీకు సంతానం కూడా కలుగుతుంది.

**లక్కీ నంబర్స్:** 2, 5

**లక్కీ డేట్స్:** 2, 5, 11, 14, 20, 23, 29

**లక్కీ కలర్స్:** క్రీమ్, యాష్‌గ్రే

**లక్కీ స్టోన్:** చంద్రకాంతమణి (3 క్యారెట్లకు పైగా/బంగారంతోగాని, వెండితోగాని) కుడి చేతి చూపుడు వేలికి ధరించాలి.

★★★

**నాపేరు వల్లభోయిన సునీత. పుట్టిన తేదీ: 01-12-1974. పెళ్ళై 6 నెలలు కాకముందే నా భర్త నన్ను వదిలేశాడు. తల్లిదండ్రులు నిరుపేదలు. నా చదువు +2. ఎలా జీవితం గడపాలో తెలియడం లేదు. ఏ ఉద్యోగం చేయాలన్నా దొరకడం లేదు.**

sunitha అనే పేరులో ఓవల్స్ a, u, i ఉన్నాయి. ఇవి మూడు కలిసి 13వ నంబర్ ను కలిగిస్తాయి. ఆ నంబర్‌తో భర్తతో తెగతెంపులు చేసుకునే నంబర్. ఆర్థిక దుస్థితి తగాదాలకు నిలయం. మీ పేరును sunithaaw అని మార్చుకుని రోజు 32 పర్యాయాల చొప్పున 32 రోజుల పాటు వ్రాయండి.

**లక్కీ నంబర్స్:** 5, 8, 9

**లక్కీ డేట్స్:** 5, 8, 9,14,17,18, 23, 26, 27

**లక్కీ కలర్స్:** బూడిద, నలుపు, ఎరుపు రంగులు

## 2011... ప్చ్..! ఏం బాగోలేదు..!!

సంఖ్యాశాస్త్ర ప్రకారం ఈ సంవత్సరం అత్యంత నిరాశాజనకమైన ఫలితాలను మిగల్చనుంది. ఎందుకంటే... 2011 మొత్తం కూడితే... 4వ నెంబర్ వస్తుంది. దీనిని రాహు సంఖ్య అంటారు. దీని ప్రభావంతో ఈ సంవత్సరం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విపరీత ఆందోళనలు చోటు చేసుకోనున్నాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు భయంకర రూపు దాల్చ నున్నాయి. గూండాయిజం, రౌడీయిజం, హత్యలు పెరిగే అవకాశాలు కూడా లేకపోలేదు. సంవత్సరం




ప్రారంభంలోనే (జనవరి 3) మద్దెల చెరువు సూరి హత్య జరిగింది. రాష్ట్రంలో పరిస్థితులు ఏ విధంగా ఉండబోతున్నాయో చెప్పడానికి ఇది ఉదాహరణ మాత్రమే. అలాగే... తెలంగాణ, సమైక్యాంధ్ర, రాయలసీమ ఇలా వివిధ రకాల ఆందోళనలు మరింత ఉధృతమయ్యే ఛాన్స్ ఉంది.

మన రాష్ట్రం విషయానికి వస్తే... ANDHRA PRADESH అనే పేరులో 63వ నెంబర్ ఉన్నది. 6 రాక్షసుల గురవు, 3 దేవతల గురువు. ఈ రెండు సంఖ్యలు పరస్పర వ్యతిరేక స్వభావం కలిగిన సంఖ్యలు. అందువల్ల 63వ నెంబర్‌తో ఉన్న ఏ సంస్థగానీ, వ్యక్తి గానీ సజావుగా ఉండవు. వ్యతిరేక ఫలితాలు చవిచూస్తాయి. ZULFIKAR ALI BHUTTO (ఉరితీయబడిన పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు), P.NAGA VAISHNAVI (విజయవాడలో హత్యకు గురైన ముక్కుపచ్చలారని చిన్నారి) పేర్లలో కూడా ఇదే నెంబర్ ఉన్నది. కావున ఆంధ్రప్రదేశ్ విధ్వంసాలకు నిలయంగా మారింది. ఈ పేరును AMDHRA PRAUDESH గా మారిస్తే ఇందులో 51 నెంబర్ (అనుకూల సంఖ్య) వస్తుంది కాబట్టి... రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారు.

ఇక మన రాజధాని హైదరాబాద్ విషయానికి వస్తే... గ్రేటర్ సిటీగా మారినప్పటి నుండి GREATER HYDERABAD అని పిలుస్తున్నారు. ఈ పేరులో అత్యంత ప్రమాదకరమైన 16వ నెంబర్ ఉన్నది. అందువల్ల ఎప్పుడూ గొడవలకు, ఆందోళనలకు, కక్ష్యలకు, కార్పణ్యాలకు వేదికగా ఉంటుం. LUMBINI PARK, GOKUL CHAT, MECCA MASJID, WORLD TRADE CENTRE లలో కూడా 16 నెంబరే ఉన్నది. వీటి విషయంలో ఏం జరిగిందో ప్రజలందరికీ తెలిసిందే. GREATER అనే పదాన్ని తొలగించి ఎప్పటిలాగే... HYDERABAD గా పిలిచినట్లయితే... అత్యద్భుతమైన ఫలితాలు వస్తాయి. లేదా GREATER HYDERABAD లో ఒక 'G' అక్షరాన్ని కలిపి GGREATER HYDERABAD గా పిలిస్తే... 17 అక్షరాలు వచ్చి చెడు ప్రభావం తొలగిపోతుంది. జంట నగరాలు ప్రశాంతంగా ఉంటాయి.

బాణసంచా తయారీకి పేరుగాంచిన తమిళనాడు లోని SIVA KASI లో రెండేళ్ళ ముందువరకు బాణసంచా అంగళ్ళలో పేలుళ్ళు సంభవించి ఎంతో ఆస్తి, ప్రాణనష్టం సంభవించేది. ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ జీవించేవారు. ఇందులో 16వ నెంబర్ ఉన్నదని తెలుసుకున్న కొంతమంది ప్రజలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పేరును SIVA KAASI గా మార్పించారు. అప్పటినుండి అక్కడ ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. మన ప్రభుత్వం కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని రాష్ట్రం, అలాగే రాజధాని పేర్లలో సూచించిన మార్పు చేసినట్లయితే... అంతా శుభం జరుగుతుంది.



హైదరాబాద్




పి. ఎస్. నెహ్రూ
న్యూమరాలజిస్ట్,
408, ఉదయ వెన్సర్ అపార్ట్‌మెంట్స్, టి.సి.ఎస్ (మీనాక్షి ఐ పార్క్) వెనక, కొండాపూర్, హైటెక్ సిటీ, హైదరాబాద్-84.
సెల్: 9392426726
9703335056

# భవిత


**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

**జ్యోతిష్య వాస్తు పండితురాలు**

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




**నా పుట్టినతేది 08-02-69. సమయం 7-15 ని॥ నేను గత 18 సంవత్సరాలుగా ఆర్థిక పరిస్థితి బాగోలేక బాధపడుతున్నాను. ఏ రత్నం ధరిస్తే మంచిదో తెలియజేయగలరు.**

**- నాగరాజు, పెనుగొండ**

మీది స్వాతి నక్షత్రం. ఏలిన్నాటి శని నడుస్తున్నది. దక్షిణ ద్వారం పనికిరాదు. కుడిచేతి చూపుడు వేలికి పుష్యరాగం 1 క్యారెట్ ధరించాలి.

★★★

**నేను 02-05-75వ తేదీన ఉదయం 3-45 ని॥లకు పుట్టాను. నాకు 05-05-2008న ఉదయం 11-33 ని॥లకు వివాహం జరిగింది. నేనో రిపోర్టర్‌ని. కొందరు రౌడీలు వెంబడించటం వల్ల మావారు వెంటనే హడావుడిగా తాళి కట్టేశారు. దానికి కొన్ని నిమిషాల ముందే మెన్సస్ అయ్యింది. అప్పటి నుండి అన్నీ కష్టాలే. ఏ పని తలపెట్టినా సక్సెస్ కావడం లేదు. డబ్బు, బంగారం పెట్టిన చోట ఉండడం లేదు. మా వైవాహిక జీవితం బాగుపడాలంటే ఎలాంటి పరిహారాలు పాటించాలి. దయచేసి సూచించగలరు.**

**- నాగమణి, విజయనగరం**

మీది ఉత్తరాషాఢ నక్షత్రం, 2వ పాదం, మీనలగ్నం. నడుస్తున్న దశ రాహు/రవి. 2015 నుండి బాగుంటుంది. 2008 నుండి 2010 మే దాకా బాగోలేదు. అందుకే అన్నీ ఇబ్బందులు, నష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చింది.

**పరిష్కారాలు:** 1) ముత్యం (1 క్యారెట్ పైగా) కుడిచేతి ఉంగరం వేలికి ధరించండి.
2) ఉత్తర ముఖ ద్వారం వదిలేయాలి.
3) 16 వారాల పాటు ప్రతి బుధవారం రామాలయం సందర్శించాలి. ఇలా చేస్తే... మీ వైవాహిక జీవితం, వృత్తి, ధనలాభం అన్నీ బాగుంటాయి.

★★★

**నేను సొంతిల్లు ఎప్పుడు కట్టుకుంటానో చెప్పండి. ఏ దిశ బాగుంటుంది. నా పుట్టిన తేది 01-02-56.**

**- జన్యావుల నాగరత్నమణి, ఏలూరు**

మీరు పుట్టిన సమయం సరిగ్గా ఇవ్వలేదు. మీరు హస్త 3వ పాదం, కన్యారాశి, మకరలగ్నంలో పుట్టారు. మే 2011 లోపల అనుకూలంగా ఉంది. మీకు పశ్చిమం, ఉత్తరం అనుకూల దిశలు. దక్షిణద్వారాన్ని వదిలేయండి.

★★★

**నేను 13-12-86వ తేదీన ఉదయం 11-40 ని॥ లకు పుట్టాను. నాకు వివాహం ఎప్పుడు జరుగుతుందో చెప్పండి. ఉద్యోగం కూడా వచ్చే సమయం చెప్పగలరు. మంచి పరిష్కారాలను తెలియజేయండి.**

**- ఎస్‌డి. హుస్సేన్, కావలి**

మీది భరణి 4వ పాదం, కుంభలగ్నం. కుజ/బుధ దశ నడుస్తోంది. 2011 అక్టోబర్ దాటాక మంచి సమయం. ఆగ్నేయ దిశ మీకు మంచిది. నీలం+పచ్చ కలిపి చేతి మధ్యవేలికి ధరించాలి. ప్రతి శనివారం దేవాలయ సందర్శన చేయడం మంచిది.

★★★

**తాడేపల్లిగూడెంలో తేదీ 26-09-42న రాత్రి 10-30 ని॥ లకు జన్మించాను. ఈనాటి నుండి తుదిశ్వాస వరకు నా భవిష్యత్తు, ఆర్థికంగా ఎలా ఉండబోతోందో తెలుపగలరు. నాకు సొంతింటి యోగం ఉన్నదా? దయచేసి చెప్పగలరు.**

**- జూలూరు సూర్యప్రభాకర జగన్నాథరావు, కాజీపేట**

మీది వృషభ లగ్నం, అశ్వినీ నక్షత్రం, 2వ పాదం. ప్రస్తుతం గురు/శని దశ నడుస్తున్నది. మీకు ఇక ముందు ఎలాంటి ఆర్థిక ఇబ్బంది ఉండదు. జీవిత చరమాంకంలో జన్మస్థల నివాసయోగం ఉన్నది. అయితే మీరు మే 2011 లోగా ప్రయత్నిస్తే... సొంతింటి అవకాశాలు ఉన్నాయి. శని మీ లగ్నానికి బాధకుడే కాక యోగ కారకుడు కూడా. మీకు పడమర ముఖం గాని, కాకి నీలం గాని పడవు. మీరు పచ్చ 2 రెండు క్యారెట్లు కుడిచేతి చిటికెన వేలికి ధరించి ప్రతి శనివారం నవగ్రహ దేవాలయ సందర్శన చేస్తే... చాలా మంచి ఫలితాలు పొందగలరు. మీకు పట్టుదల జాస్తి, కొంచెం పట్టువిడుపు అవసరం. అది అలవర్చుకోండి.

★★★

**నేను 26-06-50న ఉదయం 4-10 ని॥లకు తిరుపతిలో జన్మించాను. నా భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పండి.**

**- సి.బాలభాస్కర వర్మ, తిరుపతి**

మీది స్వాతి నక్షత్రం, 4వ పాదం, మీకు ఏలిన్నాటి శని 2009లో ప్రారంభమైంది. వృషభ లగ్నంలో పుట్టారు. కేతు/గురు దశ నడుస్తున్నది. దాదాపు 2017 వరకు ఉంటుంది. ఈ సమయంలో మీరు ఆరోగ్యపరమైన, లీగల్ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటారు. రక్త సంబంధీకుల ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. ఆందోళన, చికాకు పడతారు. మీరు పడమర దిశను వదిలి, నీలం, పచ్చ కలిపి కుడిచేతి మధ్య/చిటికెన వేలికి ధరించండి. ఆశాభంగాలు, విరోధాలు ఎదురవుతాయి. మంచికి వెళ్ళినా చెడు ఎదురవుతుంది. కావలిసిన వారితో విరుద్ధ అభిప్రాయాలు వస్తాయి. స్థిరాస్తులు కొనటం, ఉన్న ఆస్తులు అమ్మడం, నష్టాలు చవిచూడడం వంటివి ఉంటాయి. 2012 మే నుంచి 2013 మే దాకా చాలా ఇబ్బందులుంటాయి.

---

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : ..............................

**పుట్టిన తేదీ** : ..............................

**పుట్టిన సమయం** : ........................

**పుట్టిన ఊరు (మండలం)** : ..............

**ప్రశ్న** : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

**'భవిత'**

**'సూర్య' ఆదివారం**

*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*

*ఫ్యాక్స్: 040 2360 0024*

sunday@suryaa.com

---

**విజ్ఞులైన పాఠకులకు మీ పద్మజారాణి మనవి...**

ముందుగా... ఈ శీర్షికను విశేషంగా ఆదరిస్తున్న మీకు కృతజ్ఞతలు. చాలామంది పాఠకులు ఫోన్ చేసి పూర్తి జాతకం అడుగుతున్నారు. పూర్తి వివరాలు లేకుండా ఇప్పటికిప్పుడు నా భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలపమని అసంఖ్యాకంగా మాకు ఫోన్లు వస్తున్నాయి. పూర్తి వివరాలు లేకుండా ఫోన్ ద్వారా జాతకం చెప్పడం సాధ్యపడదు. ఈ విషయం ఈ శీర్షిక ద్వారా పాఠకుల పలుమార్లు తెలియజేసి ఉన్నాం. మీకు పూర్తి జాతకం కావలంటే పక్కనే ఇచ్చిన కూపన్ నింపి పంపించండి. ఫోన్‌లో చెప్పడం సాధ్యపడదని పాఠకులు గమనించాలి. రోజూ వచ్చే ఫోన్ కాల్స్‌తో ఇబ్బందికి గురవుతున్నాము. దయచేసి ఫోన్‌లో జాతకం అడగకూడదని మరోసారి మనవి చేస్తున్నాను.



# రాశి-వాసి

**09-01-2011 నుండి 15-01-2011**

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్ః 8143383814,
www.padmajaastro.com




## మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

అభివృద్ధి కోసం కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. శుభకార్యాల కోసం ధనం ఎక్కువగా ఖర్చు చేస్తారు. రాజకీయ నాయకులకు ప్రజల ప్రోత్సాహం లభిస్తుంది. సంఘంలో పేరు ప్రతిష్టలు, గౌరవం పెరుగుతాయి. స్థిరాస్తుల కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉన్నత విద్యనభ్య సించాల నుకునే విద్యార్థుల కోరిక నెరవేరుతుంది. దూరపు బంధువుల నుండి రావాల్సిన ధనం చేతికందుతుంది.




## వృషభం

కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

ఎంతో శ్రమించి మీ వృత్తి ఉద్యోగాల్లో అభివృద్ధికి ప్రయ త్నిస్తారు. నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. పెద్దమొత్తంలో ధనం చేతికందుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. వ్యవసాయదారులు నూతన పద్ధతులు పాటించి అదనపు ఆదాయం పొందుతారు. స్త్రీలకు విలువైన బహుమ తులు లభిస్తాయి. ప్రభుత్వ అధికారులతో కష్టాలు, వ్యసనాల పట్ల ఆసక్తి కలుగుతుంది. జూదంలో పాల్గొంటారు.




## మిథునం

మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

వ్యాపార భాగస్తులతో విబేధాలు, భార్యతో ఎడబాటు. చెడు సహవాసం. దైవ సంబంధ కార్యాల్లో పాల్గొంటారు. గృహ సంబంధ విషయాల్లో అసంతృప్తి. వృత్తిలో అదనపు బాధ్యతలు. ఋణదాతల నుండి ఒత్తిడి. విద్యార్థులకు ఇతర విషయాలపై ఆసక్తి. అవివాహితుల వివాహ ప్రయత్నాలు వాయిదా పడతాయి. నూతన వ్యక్తులతో పరిచయం. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.




## కర్కాటకం

పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

అనవసర విషయాలలో తలదూర్చి సమస్యలను తెచ్చు కుంటారు. కోర్టుకు సంబంధించిన సమస్యలు పరిష్కా రం అవుతాయి. విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. స్నేహితుల వల్ల సమస్యలు వస్తాయి. ప్రేమికులు వివాహ విషయంలో అంగీకారానికి వస్తారు. రహస్య కార్యకలాపాలు సాగిస్తారు. మాతృవర్గం వారితో విరోధం.




## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

మానసిక ఆందోళనకు గురవుతారు. సంతానం గురించి జాగ్రత్త అవసరం. షేర్ మార్కెట్ చేసేవారు జాగ్రత్తగా నిర్ణ యా లు తీసుకోవాలి. ఇష్టమైన వారు దూరం అవుతారు. పాత స్నేహితులు తిరిగి దగ్గరవుతారు. తల్లికి అనారో గ్యం. అవివాహితులకు వివాహ ప్రయత్నాలు వాయిదాపడతాయి. అధి కారంలో ఉన్నవారికి విరోధం. స్త్రీలకు విలువైన బహుమతులు లభిస్తా యి. అజీర్ణ సంబంధ వ్యాధుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు.




## కన్య

ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

ఇతరులకు కష్టాల్లో ఉన్నవారికి సహాయపడతారు. విద్యా ర్థులు అనుకున్న లక్ష్యం కోసం ఎక్కువగా కష్టపడాల్సి వస్తుంది. ప్రభుత్వ అధికారుల వల్ల ఇబ్బందులు. కొన్ని వ్యవహారాలు ఆర్థిక సమస్యల వల్ల వాయిదాపడతాయి. కుటుంబసభ్యులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలకు అభివృద్ధి, ఋణ సమస్యలు పరిష్కారం అవుతాయి.




## తుల

(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

గతంలో పొదుపు చేసిన ధనం ఖర్చు చేయాల్సివస్తుంది. గృహ అవసరాలకు తగిన ధనం సమకూరుతుంది. విలు వైన వస్తువులు సమకూరుతాయి. శుభకార్యాలు, విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రేమానుబంధాలు బలపడ తాయి. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు జరుగుతాయి. బ్యాంకింగ్ రంగంలో వారికి అభివృద్ధి, వాహన, వస్త్రలాభం కలుగుతాయి.




## వృశ్చికం

(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

ముఖ్యమైన వ్యక్తులతో సమావేశం జరపుతారు. మిత్రుల తో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రేమాను బంధాలు బలపడతాయి. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. కోర్టు వ్యవహా రాలు లాభిస్తాయి. వ్యాపారాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుతాయి. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. స్నేహితులు సహాయపడతారు.




## ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

దీర్ఘకాలిక పెట్టుబడులపై లాభాలు ఆర్జిస్తారు. భార్య అనారో గ్యం వల్ల వైద్యులను సంప్రదిస్తారు. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీల నుండి సహకారం లభిస్తుంది. గృహంలో శుభకార్యాలు జరుగుతాయి. తండ్రి తరుపు బంధువులకు ఆపద కలుగుతుంది. దూరమైన మిత్రులను తిరిగి కలుసుకుంటారు. విద్యారంగంలో వారికి గుర్తింపు లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పై అధికారుల నుండి సమస్యలు వస్తాయి.




## మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

సహకార సంస్థలు, బ్యాంకుల నుండి ఆర్థిక సహకారం లభిస్తుంది. పాత బాకీలు వసూలు అవుతాయి. ఆధ్యాత్మిక ప్రసంగాల్లో పాల్గొంటారు. చెడువార్తలు వింటారు. విలు వైన వస్తువులు పోగొట్టుకుంటారు. బంధుమిత్రులతో కలిసి విందువినోదాల్లో పాల్గొంటారు. అపరాలు, కూరగాయల వ్యాపా రం చేసేవారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. కుటుంబ అభివృద్ధికి కృషిచేస్తారు. నూతన వస్త్ర లాభం.




## కుంభం

(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

కొత్త ఆలోచనలు అమలుచేస్తారు. గతంలో చేసుకున్న ఒప్పందాలు రద్దుచేసుకుంటారు. ఆర్థికలాభం కలుగు తుంది. ఆధ్యాత్మిక ప్రసంగాల్లో పాల్గొంటారు. కొత్త వ్యాపారాలు ప్రారంభించడం లేదా భూమి కొనుగోలుకు ప్రయత్నిస్తారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న మిత్రులకు సహకరిస్తారు. నూతన వస్త్ర లాభం. పాత మిత్రులను కలుసుకుం టారు. ఆత్మీయులను దూరం చేసుకుంటారు.




## మీనం

(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

దనం నష్టం. మిత్రులతో కలిసి విహారయాత్రలో పాల్గొం టారు. వృత్తిరీత్యా అభివృద్ధి వస్తుంది. కుటుంబంలో స్త్రీల కు అనారోగ్యం కలుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు అధి కారల నుండి సమస్యలు ఎదురవుతాయి. స్త్రీల ద్వారా ఆర్థికలాభం కలుగుతుంది. వ్యాపార భాగస్తులతో ఉన్న సమస్యలు పరి ష్కారం అవుతాయి. స్త్రీలకు విలువైన వస్తువులు బహుమతిగా లభిస్తాయి.

తూర్పు-పడమర

# గర్భధారణలో వాస్తు ప్రాధాన్యత

**శక్తుల సమీకరణ...**

కొన్నేళ్ళుగా భారతదేశంలోనే కాక ప్రపంచ మంతటా వాస్తుకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని మనం గమనించాం. విశ్వంలోని వివిధ పదార్ధాలనుంచి వెలువడుతున్న విశ్వజనీన శక్తులపై వాస్తు శాస్త్రం ఆధారపడవుంది. ఈ శక్తులు... భూమ్యాకర్షణ, సౌర, అయస్కాంత, ఉష్ణ, విద్యుత్తు, యాంత్రిక ఇంకా ఎన్నో తెలీని (ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి) రూపాల్లో ఉన్నాయి. బ్రహ్మస్థానం (స్థలం లేక ఇంటి కేంద్ర స్థానం) భ్రంశం అయినప్పుడు అనివార్యంగా కుటుంబసభ్యుల్లో కలహాలు (ఆఫీసైతే ఉద్యోగుల మధ్య) చోటుచేసుకుంటాయి. ఇక్కడ భూమ్యాకర్షణ శక్తులను గమనించినట్లయితే... ఉత్తరంలో గాని పశ్చిమంలో గాని తల ఉంచకూడదని సలహా చెప్పినపుడు



మన పూర్వీకులు అయస్కాంత, ఉష్ణ శక్తులను పరిగణనలోకి తీసుకున్నారని భావించవచ్చు. ఈశాన్యాన్ని దైవస్థానంగా ప్రస్తావించి ధ్యానం వగైరాకు సిఫార్సు చేశారంటే, దక్షిణ-తూర్పు భాగాన్ని ఆగ్నేయంగా ప్రస్తావించి హోమం చేయాలని సిఫార్సు చేశారంటే మన పూర్వీకులు బహుశా సౌరశక్తి గురించి అధ్యయనం చేసి ఉంటారని చెప్పవచ్చు.

**దిశాపరమైన మార్గదర్శకాలు...**

ఇక గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన వాస్తు నియమాలను పరిశీలించినట్లయితే... ఆధునిక వైద్యశాస్త్ర సూత్రాలు దృష్టిలోకి తీసుకోవడమే కాక ఇక్కడ ప్రస్తావిస్తున్న కొన్ని సులభమైన వాస్తు సూత్రాలు కాబోయే తల్లులు ఆరోగ్యవంతమైన బిడ్డను కనడానికి సహాయపడతాయి. ప్రసవం అయ్యేంత వరకూ (36వ వారం వరకు) రెండు వారాలకొకసారి... ఆ తర్వాత వారానికొకసారి చెకప్ చేయించుకోవాలని వైద్యశాస్త్రం సలహా చెబుతుంది. ప్రతి సారీ బిపి రికార్డు చేస్తారు, షుగర్, ప్రొటీన్ కోసం మూత్ర పరీక్ష చేస్తారు. పాదాలు, మొహం వాపు వచ్చిందా అని పరీక్షించడానికి తల్లి పెరిగిన బరువును పరిశీలిస్తారు. గర్భధారణకాలంలో రక్తపోటు, మధుమేహం వచ్చాయేమో పరీక్ష చేస్తారు. పిల్లల కోసం ప్రయత్నిస్తున్నవారు గర్భధారణ జరిగే వరకు వాయవ్య గదిని వినియోగించాలి. తల్లి కాబోయేవారు ఈశాన్యం గదిలోకి మారవచ్చు. ఒక స్థలం ఆగ్నేయం అగ్ని లేక అగ్ని చోటు కనుక ఇక్కడ గర్భిణీ స్త్రీలు నివసించకూడదు. వేడి గర్భంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అందరికీ తెలిసిన వైద్యపరమైన సత్యమే. ఒక స్త్రీ మౌలిక శరీర ఉష్ణోగ్రత పెరిగినట్లయితే, పుట్టుకతో వచ్చే, ముఖ్యంగా మొదటి 3 నెలల్లో పిండం ప్రధాన అవయవాలు రూపుదిద్దుకుంటున్నప్పుడు పుట్టుకతో వచ్చే లోపాలు తీవ్రమవుతాయి.

**ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం...**

సాధారణంగా ఒక మహిళ గర్భవతిగా ఉన్నపుడు మౌలికమైన శరీర ఉష్ణోగ్రత హెచ్చు స్థాయిలో ఉంటుంది. కనుక టెలివిజన్‌కు, కంప్యూటర్ వంటి ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రో మేగ్నెటిక్ శక్తులు విడుదల చేసే అగ్ని పరికరాలకు దూరంగా ఉండాలి. ఈ విధంగా గర్భవతి తనకు తెలీకుండానే అంతర్గత ఉష్ణోగ్రత ప్రమాదకరమైన స్థాయికి పెరగకుండా జాగ్రత్త తీసుకోవచ్చు. సాధారణంగా చర్మం, ఊపిరి పీల్చుకోవడం ద్వారా స్త్రీ ఒంటివేడిని తొలిగించుకుంటుంది. సాధారణంగా పెరిగే గర్భస్థ పిండం తల్లికంటే కాస్త ఎక్కువ ఉష్ణోగ్రత కలిగి వుంటుంది. ప్లాసెంటా ద్వారా తల్లి రక్తప్రసారం ద్వారా ఆ వేడిని తొలిగించుకుంటుంది. మౌలిక ఉష్ణోగ్రత పెరిగిన తర్వాత తల్లిగానీ లేక పిండంగానీ త్వరగా చల్లబడకపోతే పిండానికి నష్టం వాటిల్లవచ్చు. కంప్యూటర్లు వాడుతున్న మహిళల్లో ఎన్నోరెట్లు గర్భస్రావం అవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నట్లు కొన్ని ఫిన్‌లాండ్‌కు చెందిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కంప్యూటర్లు సాధారణంగా హెచ్చుస్థాయి అయస్కాంత క్షేత్రాలను సృష్టిస్తాయి. ఒక భవంతి ఆగ్నేయం ప్రాంతం, ఒక గది ఆగ్నేయ ప్రాంతాన్ని గర్భవతి వినియోగించకూడదు. నాల్గవ నెల పూర్తయ్యేసరికి పిండం ప్రధాన అవయవాలన్నీ రూపొందుతాయి. మెదడు, కాళ్ళు చేతులు రూపొంది బలపడనారంభిస్తాయి. చాలావరకు బిడ్డ పుట్టబోయే ముందు చోటుచేసుకునే లోపాలు ఈ కాలంలోనే తలెత్తుతాయి. ఈ ఎంబ్రియో-జెనిసిస్‌గా అందరికీ తెలిసిన ఈ కాలం ప్రత్యేక అవయవానికి నష్టం కలిగించవచ్చు. కానీ గర్భకాలంలో మెదడు పెరుగుదల కొనసాగుతుంది.

**థర్మల్ వేడి...**

థర్మల్, నాన్ థర్మల్ ఎలక్ట్రో అయస్కాంత క్షేత్రాల ప్రభావాలపై చేసి పరిశోధన విద్యుత్తుతో వేడిచేసిన వాటర్‌బెడ్‌లపై పడుకునే గర్భవతుల్లో 50 శా తం గర్భం పోయిన సంఘటనలు చోటు



చేసుకున్నాయి. కనుక థర్మల్ వేడి గర్భధారణను ప్రభావితం చేసే మరో అంశంగా గుర్తించాలి.

**లాభదాయకమైన అతినీలలోహిత కిరణాలు...**

గర్భిణి ఈశాన్యం గదిలో పడుకోవచ్చు. వాస్తు... ఈశాన్య దిశను ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యమున్న ప్రాంతంగా పేర్కొంటుంది. అలాగే సూర్యకిరణాలు 7 + 2 రంగులుగా విడిపోతాయన్నది తెలిసిన విషయమే. మానవులు నివసించడం (మనుష్యాలయ) అనేది పరమసాయిక మండలం పై ఆధారపడి ఉంది. ఈ పథకం ప్రతి దిక్కును 9 భాగాలుగా విభజిస్తుంది. ఈశాన్య. తూర్పు దిక్కున మొదటి భాగంలో అతినీల లోహిత కిరణంగా ప్రారంభమై సూర్యుడి లాభదాయక కిరణాలు వయిలెట్, ఇండిగో, నీలం, ఆకుపచ్చ, పసుపు, నారింజ, ఎరుపు రంగులు ఇన్‌ఫ్రారెడ్ గా ఆగ్నేయాన విడిపోతాయి. వర్ణపటంలో అతినీలలోహిత చల్లటి రంగులు శరీరానికి మెత్తటి ప్రభావాన్నిస్తాయని అంటారు. కనుక కాబోయే తల్లులకు ఈశాన్యం గది సూచిస్తారు. నీలానికి చల్లదనాన్నిచ్చి శుభ్రపరిచే గుణం వుంది కనుక రాత్రి గదిలో జీరో వాట్ బల్బు వెలుగుతుండడం మంచిది. గర్భధారణ కాలంలో వయిలెట్, ఇండిగో కూడా మార్చిమార్చి వాడవచ్చు. నొప్పులపుడు ఇండిగో మంచి మత్తుమందుగా పనిచేస్తుంది, ఇది నొప్పిని తగ్గిస్తుంది. ఎముకల పెరుగుదలకు వయిలెట్ మంచిందటారు.

# భళారే చిత్రం





## వేలాయుధులు

ఒక్కోసారి మన వేలు మన కన్నునే పొడుస్తుంది... అదే వేలు మన చేత వేలకు వేల పనులూ చేయిస్తుంది...

నాడు అన్నమయ్య, త్యాగయ్య, రామదాసులు వేలకు వేల కీర్తనలు...

రాయగలిగింది వాళ్ల వేళ్లకున్న శక్తితోనే యుక్తిగా రాశారు...

వేలమాటలెందుకు... ఇక్కడి ఫొటోలలో కనిపించే వేలాయుధన్‌లు అవసరమొస్తే ధనాధన్ పంచ్‌లు ఇస్తారు... మల్లయుద్ధ యోధుల్లా పోరాడతారు... ఒలింపిక్ గేములాడేస్తారు... మయూరమై నాట్యమాడుతారు... కుక్కుటమై కూతపెడతారు... తమని ఎవరూ కనిపెట్టకుంటే చాలు అదే పది'వేలు' అనుకుంటారు....





## ఫొటో కామెంట్



### గతవారం ఫొటోకు కామెంట్



కారులో షికారు
కొచ్చిన మయూ
రమా... టైరు
కింద కొచ్చినావు...
వయ్యారమా?!
నెత్తి మీద పడితే
ఓ నెమలీ...
కమిలిపోయి
కంగుతింటావ్
కుమిలి కుమిలి...

– జగన్మోహన్‌రావు, అనంతారం, నల్గొండ జిల్లా

మా చిరునామా:

**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com

(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

# సూర్య

# ఆదివారం

23 జనవరి 2011 sunday@suryaa.com




# వైబ్రంట్ మోడి

# ఈ వారం తారలు

# హాలీవుడ్‌లో గుల్ పనాగ్?!



నటిగా మారిన పూర్వాశ్రమ అందాలరాణి గుల్ పనాగ్... బ్రిటన్‌లో స్థిరపడ్డ ఇటాలియన్ సంతతికి చెందిన దర్శకుడు ఓవిడియో సలాజర్‌తో కలిసి అంతర్జాతీయ చలనచిత్రాన్ని నిర్మించనున్నది. ఇందులో ఈమె నటించబోతోంది కూడా. రష్యాలో జరిగిన చిత్రోత్సవంలో జ్యూరీలో కలుసుకున్న తన స్నేహితుడు ఓవిడియో సలాజర్‌తో ఒక చిత్రం రూపకల్పన చేయ దానికి ప్రయత్నిస్తున్నట్లు 31 ఏళ్ళ గుల్ వెల్లడించింది. అంతర్జాతీయ రంగంలో సహనిర్మాతలు లేరని, కార్యనిర్వహణ నిర్మాతలు చిత్రాన్ని ప్రతిపాదిస్తారని నిధులు వేరే మార్గం ద్వారా సమకూరుతాయని ఆమె అంటోంది. ఇటలీ దేశస్థుడైన ఓవిడియో అమెరికాలో నివసించాడు. ఇప్పుడు బ్రిటన్‌లో ఉంటున్నాడు. కనుక తీయబోయే సినిమా హాలీవుడ్డో బ్రిటిష్ అనాలో గుల్‌కే సరిగా తెలియదు. 2012 లో నిర్మాణం ప్రారంభమవుతుంది. “అది అంతర్జాతీయ సినిమా, అందులో నేను నటించనున్నాను కూడా, అతడు బ్రిటన్‌లో స్థిరపడ్డ అమెరికన్ దర్శకుడు. మేము ఇద్దరం కలిసి తలపెట్టిన ఈ చిత్రనిర్మాణం 2012 ప్రారంభంచాలని ఆశిస్తున్నాం, ఇదెంతో ఖరీదైన సినిమా. అమెరికన్ సినిమానా లేక బ్రిటిష్ సినిమానా మాకు తెలలీదు. మొత్తం మీద అది మాత్ర ఇంగ్లీషు సినిమా. ఓవిడియో ఇటాలియన్ సంతతి వాడు. ఇటాలియన్, అమెరికన్ ఇప్పుడు బ్రిటిష్. అతడు 20 ఏళ్ళ క్రితం ఇస్లాం మతం పుచ్చుకున్నాడు” అని వివరిస్తోంది గుల్. డోర్ (2006), మనోరమ సిక్స్ ఫీట్ అండర్ (2007) వంటి కళాత్మక చిత్రాల్లో నటించి తనదైన ముద్ర వేసుకున్న గుల్ ఓవిడియో సినిమాలో మిశ్రమ భారతీయ సంతతి పాత్ర పోషిస్తున్నట్లు ప్రకటిస్తోంది. స్క్రిప్టు రాసుకుని తనను కలిసినపుడు తన సినిమా ఇతివృత్తానికి తను సరిపోతానని తానే నటించాలని అతడు కోరాడట. చూడ్డానికి భారతీయురాలిగా ఉండి, కాస్త మిశ్రమ గుణాలుండే నటికోసం అన్వేషిస్తున్న ఓడియోకు గుల్ సరిగ్గా సరిపోతుందనిపించిందట. ఎప్పుడైనా స్క్రిప్టు రాద్దామని కానీ దర్శకత్వం వహించాలని గానీ భావిస్తున్నారా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఇలాంటి పనులెప్పుడూ చేయదలుచుకోలేదని స్పష్టం చేసింది గుల్. ■

# గానం...నటన రెండూ ఇష్టమే...

## - ఆతిఫ్ ఇస్లాం



అబ్బురపరిచే గాత్రమున్న ఆతిఫ్ ఇస్లాంకు అంతే మొత్తంలో ఆత్మవిశ్వాసం కూడా వుంది. హాస్యరసం తొణికించగలడు కూడా. తను సూపర్‌స్టార్ అవడాన్ని విమర్శించే వారిని మొదలుకుని ఏ విషయంపైనైనా ఛలోక్తులు విసరగలడు. డిసెంబరు 30న డ్రీమ్ అడ్వర్‌టైజింగ్ దుబాయ్‌లో నిర్వహించిన ‘సలామ్-2011’లో ఉస్తాద్ రాహత్ ఫతే అలీ ఖాన్‌తో కలిసి తన గాన మాధుర్యం పంచాడు. ఇటీవల... తెరపై తనను చూసుకోవలానుకుంటున్న తన కోరికను మీడియాతో పంచుకున్నాడు. ఆ వివరాలు...

***సలాం 2011 పట్ల దుబాయ్ ప్రేక్షకులు ఎలా స్పందించారు? ఉస్తాద్ రాహత్ ఫతే అలీ ఖాన్‌తో కలిసి చేసిన కార్యక్రమం ఎలా అనిపించింది?***

మళ్ళీ దుబాయ్‌లో ప్రదర్శన ఇవ్వడం ఎంతో గొప్ప అనుభవం. డెజర్ట్ ఫ్యూషన్‌లో ఇంతకు పూర్వం చేసిన ప్రదర్శన బెస్ట్ కన్సర్ట్ అవార్డు గెలుచుకుంది. ఖాన్‌తో ఇది నా తొలి కార్యక్రమం.

***ఖాన్ కాక మీకిష్టమైన గాయకులు సంగీతవిద్వాంసులెవరు? ఎవరితో కలిసి పనిచేయడానికి మీరు ఇష్టపడతారు?***

నన్ను విమర్శించే వారందరూ నాకిష్టమైన వారే శంకర్ ఎహసాన్ లాయ్, ఎ.ఆర్ రెహ్మాన్, ఉస్తాద్ నుస్రత్ ఫతే అలీ ఖాన్‌ల సంగీతమంటే నాకిష్టం. ప్రీతం మిథున్‌లతో కలిసి పనిచేయడం నాకెప్పుడూ ఇష్టమే.

***హీరోగా నటించడానికి టిప్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారా?***

టిప్స్‌తో ఒప్పందంపై సంతకం చేశాను. వాళ్ళు కొన్ని స్క్రిప్టులు చూపించారు. కానీ నాకేదీ నచ్చలేదు. చాలా మంచి స్క్రిప్టు కనుక షోయబ్ మన్సూర్ సినిమా ‘బోల్’ కు సంతకం చేశాను. ఇందులో సామాజికాంశాలున్నాయి. చాకొలేట్ హీరోగానో తదుపరి సూపర్‌స్టార్‌నో అవ్వాలనుకోవడం లేదు. నాకు ముఖ్యమనిపించే విషయాలపై నా అభిమానులకు సందేశాలిచ్చేవిగా నా సినిమాలుండాలని నేను కోరుకుంటాను.

***బోల్ ఎప్పుడు విడుదలవుతోంది?***

నాకు తెలీదు. బహుశా 2011 మార్చిలో విడుదలవుతుంది. కానీ అది నిజంగా షోయెబ్ ఇష్టం.

**నటనలో అత్యంత కష్టసాధ్యమైన విషయమేమిటి?**

నిజానికి షూటింగ్ కాలంలో నేనెంతో హాయిగా ఉన్నాను. కనుక తొలి అనుభవంలో ఏదీ అంత కష్టమనిపించలేదు.

**‘తేరే బిన్ లాడెన్’ చూశారా? అలీ జఫర్ గురించి మీ అభిప్రాయం?**

ఆ సినిమా నేను చూశాను. అలీ జఫర్ కామెడీ యాక్టర్. అతన్ని గాయకుడిగా కంటే మంచి నటుడని నేను భావిస్తున్నాను.

**మీ తదుపరి కార్యక్రమం?**

రణబీర్ కపూర్ ప్రపంచ పర్యటనలో పాల్గొబోతున్నాను. ‘గన్స్ అండ్ రోజెస్’ లో పని చేయబోతున్నాను. కొంత కాలంగా ఆల్బమ్ రాలేదు. ఒక ఆల్బమ్ కూడా రూపొందించాలన్నది భవిష్యత్ కార్యక్రమంలో ఉంది. ■



# ఎడిటర్‌తో... ముఖాముఖి

**రాష్ట్రంలో నెలకొన్న ప్రాంతీయ, సమైక్య ఉద్యమాలను పరిష్కరించే విధంగా రాజకీయ నిర్ణయం తీసుకోవడానికి శ్రీకృష్ణ కమిటీ నివేదిక ఎంత మేరకు తోడ్పడుతుందనుకుంటున్నారు?**

**– డా॥ వడ్లమనూరు ఆదిలక్ష్మి, హైదరాబాద్**

2007-08 నాటి నెలవారీ తలసరి వినియోగ ఖర్చు (ఎంపిసిఇ) గణాంకాల ప్రకారం తెలంగాణ ప్రాంతంలో అగ్రవర్ణాల తలసరి ఖర్చు 1846 రూపాయలు కాగా, ఒబిసిల ఎమ్‌పిసిఇ 889 రూపాయలని, ఎస్సీ, ఎస్టీలది 734 రూపాయలని, అన్ని మైనారిటీ వర్గాలదీ కలిపి 1101 రూపాయలని, ముస్లింలది 876 రూపాయలని శ్రీకృష్ణ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. తెలంగాణతో పోల్చుకుంటే కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని అగ్రవర్ణాల ఆదాయం తగ్గిందని, అదే సమయంలో తెలంగాణ ప్రాంతంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఆదాయం, జీవన పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని కమిటీ గణాంక వివరాలతో సహా స్పష్టం చేసింది. తెలంగాణలోని బడుగు వర్గాల దయనీయ స్థితి కారణంగానే నెరవేర్చడానికి వీలున్న, వీలు లేని వాగ్దానాల వలలు విసిరి వారిని రాజకీయ ఆందోళనలలోకి సమీకరించగలుగుతున్నారన్న వాదనకు ఈ వాస్తవాలు బలం చేకూరుస్తున్నాయని కమిటీ అభిప్రాయ పడింది. రాష్ట్రం కలిసి ఉన్నా, విడిపోయినా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పరిస్థితి మెరుగు పడాలి. రాజ్యాధికారంలో వారికి తల వాటా లభించాలి.

**సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణ వార్డెన్ల శక్తికి మించిన భారంగా మారింది. ఎమ్మార్వో, ఎంపీడీఓ, జడ్‌పీపీ, ఎంపీపీ, గ్రామ సర్పంచ్‌లకు మేం లంచాలు ఎక్కడనుంచి తేవాలి? అనారోగ్యానికి గురైన హాస్టల్ పిల్లలకి వైద్యం చేయించాలి. ఎక్కడ? ప్రభుత్వ ఆసుపత్రిలో చూపుతే తగ్గదు. ప్రైవేట్‌లో చూపితే వెంటనే తగ్గుతుంది. అందుకు డబ్బు ఎవరు ఇస్తారు? లైట్లు, పంపులు బాగుచేయించవలసింది వార్డెన్లే. ఎక్కడ తేవాలి, మా జీతం ఎంత?**

**– ఠాగూర్, హైదరాబాద్**

పైవారి అవినీతికి కిందివారి అవినీతి సమాధానం కాదు. వార్డెన్లు తాము నిజాయితీగా ఉండి పైవారి గడ్డి మేతను బహిర్గతం చేయడం ద్వారా ప్రజాధనాన్ని కాపాడి బడుగుల పిల్లల బాగుకు తోడ్పడాలి.

**దాదాపు అన్ని వార్తా చానెళ్ళలో రోజూ వివిధ వార్తాంశాలపై వివిధ అభిప్రాయాలు కల నిపుణులతో చర్చలు నిర్వహిస్తున్నారు. కానీ వీరు పరస్పర వాదనలు వినిపించి వీక్షకుల్ని ఆలోచింప చేయడం కాక ఒకరిపై ఒకరు రాజకీయంగా దుమ్మెత్తి పోసుకుంటూ గందరగోళం మాత్రమే సృష్టిస్తున్నారు. చివరికి ఎవరు ఏం చెబుతున్నారో కూడా బోధపడడం లేదు. మరి వీటి ఉపయోగం?**

**– పి.ఎస్. శైలజానాథ్, ఒంగోలు**

వెలుగు వల్ల చీకటి తొలగి జ్ఞానం కలుగుతుంది. వేడి వల్ల ఉన్నది కాలి బూడిద అవుతుంది. సమాచార సాధనాలు వెలుగు ప్రసరించాలే కాని వేడి పుట్టించరాదు.

**దేశానికి కాషాయ తీవ్రవాదం వల్ల పెను ముప్పు పొంచి ఉందని రాహుల్ గాంధీ చేసిన ప్రకటన, త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాలలో ఎన్నికల నేపథ్యంలో ఒక మతం వారి మెప్పును పొందే రాజకీయమేనా?**

**– సి.హెచ్.సాయి ఋత్విక్, సూర్యాపేట, నల్లగొండ**

రాజకీయం కాదనుకోవడం అమాయకత్వం.

ఎడిటర్‌తో... ముఖాముఖి

**సూర్య ఆదివారం,**
**సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22,**
**రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,**
**హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


ఈవారం తారలు....... 2
ఎడిటర్‌తో ముఖాముఖి.... 3
హాయ్........... 4
ఫన్‘ఫ్’ 5
హ్యూమరథం........ 6
వందే విష్ణుం...... 7
దైవం............. 8
దర్శనం........ 9
సిని‘మాయా’లోకం......... 10
శతమానంభవతి......... 10
చరిత్రలో ఈవారం....... 12
వింతలు-విశేషాలు....... 13
చిన్నారి......... 14
సై-ఆట....... 15
కవర్‌స్టోరీ........... 16
తెలుసుకోండి‘లా’...... 21
హెల్త్‌గైడ్...... 22
వాత్స్యాయనం...... 24
క్రైంస్టోరీ........... 26
ఈ వారం కథ.... 27
సంఖ్యాలజీ.... 28
భవిత............... 29
రాశి-వాసి......... 30
తూర్పు-పడమర.... 31


## హాయ్...

### ఆధ్యాత్మికానందం పొందుతున్నాం...

మరే ఇతర పత్రిక ఇవ్వని విధంగా సూర్య ఆధ్యాత్మిక భావాలకు పెద్దపీట వేస్తోంది. ‘వందేవిష్ణుం’, ‘దైవం’, ‘దర్శనం’ వంటి శీర్షికల ద్వారా యువత నానాటికీ మరిచిపోతున్న ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేందుకు కృషి చేస్తుండడం అభినంద నీయం. ‘వందేవిష్ణుం’ శీర్షిక ద్వారా విష్ణుమూర్తి అవతారాలను క్షుణ్ణంగా వివరిస్తున్న సిద్ధాంతి వి.జి.శర్మగారికి కృతజ్ఞతలు. అలాగే... రామాయణ మహాకావ్యాన్ని నేటి పరిస్థితులకు అన్వయించి రాస్తున్న క్షేమేంద్ర, శ్రీమదాంధ్ర మహాభారతాన్ని అందిస్తున్న మొడాలి వెంకట సుబ్రహ్మణ్యం అభినందనీయులు. మిగతా శీర్షికల విషయానికి వస్తే... ఏ శీర్షికకు ఆ శీర్షిక ప్రత్యేక విశిష్టతను సంతరించుకొని పాఠకలోకాన్ని అలరిస్తున్నాయి.

**– కృష్ణప్రసాద్, పరకాల, వరంగల్ జిల్లా**

### పాఠకులకు గమనిక:

జనవరి 9వ తేదీ ఆదివారం అనుబంధంలో బాలసాహితీ శిల్పులు శీర్షికలో ప్రచురితమైన రచయిత చిరునామా బదులు పాత చిరునామా ప్రచురితమయ్యింది. ఆ చిరునామా స్థానంలో ఈ క్రింది చిరునామాను అన్వయించుకుంటారని ఆశిస్తున్నాం...

వాసాల నరసయ్య
ఇం.నెం.: 2-1-110,
రామ మందిర్ రోడ్, మెట్‌పల్లి,
కరీంనగర్ జిల్లా - 505 325.
సెల్: 94909 77459




### సూర్య మా కుటుంబంలో భాగం...

మొదటి పేజీలో ‘ఈవారం తారలు’ మొదలుకొని చివరిపేజీ ‘తూర్పు-పడమర’ వరకు ఏ శీర్షికకు ఆ శీర్షిక ఎంతో ప్రత్యేకం. ప్రతి ఆదివారం మా ఇంటిల్లిపాదినీ ఆనందింపజేసే సూర్య ఆదివారం కోసం అందరం ఆతృతగా ఎదురుచూస్తుంటాం. బడుగుజీవితాల అభ్యున్నతికి పాటుపడే సూర్య పత్రిక ఇలాగే పదికాలాలపాటు కొనసాగాలని ఆశిస్తున్నాం. ఎడిటర్‌తో ముఖాముఖి పేరుతో పాఠకుల సమస్యలు సమాధానాలు అందజేస్తున్న ఎడిటర్ సూర్యప్రకాశరావు గారికి కృతజ్ఞతలు. సూర్య పత్రికలో వారం వారం ప్రచురితయ్యే కవర్‌స్టోరీలు ఎంతో టైమ్లీగా ఉంటాయి. గతవారం వచ్చిన ‘చలి రక్షణ కవచాలు స్వెట్టర్లు’ పేరుతో వచ్చిన కవర్‌స్టోరీ ఎంతో బాగుంది. చలికాలంలో స్వెట్టర్ల ప్రాముఖ్యతను వాటిని కొనుగోలు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ కాలంలో వచ్చే చర్మవ్యాధులు, జాగ్రత్తల గురించి చాలా చక్కగా వివరించారు.

**– సత్యనారాయణ, పాలకొల్లు**

## నవకవిత్వం

### ప్రస్థానం

ప్రజలు వెఱ్ఱివాళ్లనీ,
ప్రస్ఫుటంగా కనిపించే
కుట్రలనూ, కుతంత్రాలనూ-
అవలోకించలేని అంధులనీ
అపోహపడేవారినందరినీ
పిచ్చివాళ్ళనీ, గ్రుడ్డివ్వానీ
అంటాను।
చట్టాలలోని లొసుగులను
చట్టబద్ధం చేసుకుంటున్న
జిత్తులూ,
వక్రభాష్యాలపాలవుతున్న
రాజ్యాంగబద్ధ నిబంధనలూ,
హాస్యాస్పదమైపోతున్న
‘ఆత్మసాక్షి’
ప్రమాణాలూ,
విలువ
కోల్పోతున్న ‘విధిసాక్షి’
ప్రతిజ్ఞలూ-
ఎన్నెన్ని మహాకుంభకోణాలకు
కారణమవుతున్నాయో
అవగాహన చేసుకోలేని
అజ్ఞానులు కారు ప్రజలు!
బాహాటంగా జరుగుతున్న
బహురూప జాదూలనూ,
పందిని నంది చేస్తున్న పకడ్బందీ
చాతుర్యాలనూ,
పరిశీలించలేని అర్భకులు కారు
ప్రజలు!
అంతర్యాన్ని
ఆహార్యం
మాటున
దాచేసే నటనలనూ,
మాయమాటలనే
సుభాషితాలుగా వచించగల
బుద్ధికుశలతనూ,
ప్రజాసేవ చాటున ఊడలు దాల్చి
వాడలు ఆక్రమిస్తున్న
స్వార్థపరుల శక్తియుక్తులనూ
అర్థం చేసుకోలేని
అవివేకులు కారు
ప్రజలు!
★★★
సమాజాన్ని పీల్చి
పిప్పిచేస్తున్నవారికి
సమాధి కట్టడానికి
సంఘటితమవుతున్నారు
ప్రజలు!
సమరం కోసం
సన్నద్ధమవుతున్నారు!
ముట్టడి కోసం ముహూర్తం
చూస్తున్నారు!
వారు ప్రశస్తప్రజా ప్రభుత్వ
స్థాపనకోసం ప్రస్థానిస్తున్నారు!



**– ఎరుకలపూడి గోపీనాథరావు,**
సెల్: 98482 93119

# ఫన్..ఛ్


రాష్ట్రపతి పాలన!
మధ్యంతర ఎన్నికలు
టీవీ చూస్తే గుండెపోటు


ఓదార్పు
జగన్
కాంగ్రెస్
పీఆర్పీ
టీడీపీ


హమ్మయ్య, ఫిబ్రవరి నుంచి నేను వంట చేయనక్కర్లేదన్న మాట!
ఫిబ్రవరిలో సహాయ నిరాకరణ — కేసీఆర్

# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

### కృష్ణార్పణం...

ఆ మధ్య రజనీకాంత్ నటించిన ఓ చిత్రం కథలో అతని తండ్రి రజనీకాంత్‌కు రూ.30 కోట్లు ఇచ్చి నెల రోజుల్లో చట్టబద్ధంగా, ఎవరికీ దానం ఇయ్యకుండా న్యాయమార్గంలో ఆ డబ్బును ఖర్చుపెట్టగలిగితే అతనికి మూడువేల కోట్ల రూపాయల ఆస్తి లభించేలా విల్లు రాసి చనిపోతాడు. అయితే రజనీ కాంత్ ఆ ముప్పయికోట్ల సొమ్మును నెల రోజుల్లో ఖర్చుపెట్టేద్దామనుకుంటే మరింత వచ్చిప డుతూ ఉంటుంది. అయితే అదంతా సినిమా... అదే ఇప్పటి మన నాయకులకు ఆ పని అప్ప గించినట్లయితే ఒక్క గంటలో 30 కోట్లు ఖర్చుపెట్టి మరీ చూపిస్తారు. సరిగ్గా శ్రీకృష్ణ కమిటీ నివేదిక సంవత్సర ఖర్చులు చూస్తే సంవత్సర కాలంగా వాళ్లు రూ.10 కోట్లు ఖర్చుపెట్టి ఆంధ్ర ప్రదేశ్ భౌగోళిక అంశాలు మరియు చరిత్ర అనే ఒక మహాగ్రంథాన్ని సర్వే చేసి మరీ రచించి దానికి మధ్యేయమార్గంగా ఆరు మహా అధ్యాయాలను క్రోడీకరించి ఎంచక్కా తమ చేతులు దులిపేసుకున్నారు. వాళ్ల నివేదికలు ఎలాగున్నా గుడ్డిలో మెల్ల అన్న చందాన శ్రీకృష్ణ కమిటీ సభ్యులు ఏదో రూ.10 కోట్లతో సరిపెట్టేశారు. అదే ఆ కమిటీలో మన రాజకీయ నాయకులను కూడా చేర్చినట్లయితే సంవత్సర కాలంలో రూ.10 వేల కోట్ల ఖర్చులు చూపించేసేవారు. మరీ అవసరం అనుకుంటే నివేదిక తయారు చేయడం కోసం మరో రెండు లేక మూడు సంవత్స రాల సమయం కూడా తీసుకునేవారు. దాంతో అటు కేంద్రానికి...ఇటు రాష్ట్రానికి కూడా తల నొప్పులు తగ్గేవి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి పది కోట్లు వదిలించుకున్నా మళ్లీ సమస్య మొద టికే వచ్చింది. ఇప్పుడు బాలు తమ కోర్టులోనే కోరి మరీ తెచ్చుకున్నారు. ఈ మాత్రం ఆలో చన వాళ్లకి ముందుగానే వచ్చివుంటే తలా ఓ రాజకీయ పార్టీనుంచి ఒక్కో సభ్యుని శ్రీకృష్ణ కమిటీలో చేర్చివుండేవారు. మరింత సమయం వాళ్లకి దొరికేది. అలా సాగదీసుకుంటూ పోయి 2014 ఎన్నికల దాకా తీసుకుపోయేవారు.

– నందూరి రవిశంకర్

### నాన్ స్టాప్

**జడ్జి:** నువ్వు డ్రైవ్ చేస్తున్న బస్ క్రిందపడి నమిలికొండలో రాధ అనే ఆడ మనిషి చచ్చిపోయింది అవునా?

**ముద్దాయి:** చిత్తం! నిజమేనండి.

**జడ్జి:** ప్రమాదం జరిగిన తరువాత జనం అరుస్తున్నా బస్సు ఆపకుండా వెళ్ళిపోవడం పెద్ద నేరం తెలుసా?

**ముద్దాయి:** నిజమే కాని నేను నడుపుతున్న బస్సు నాన్ స్టాపండి, నమిలికొండలో ఆపకూడదు.



## పేరడీ-గారడీ

### 'జరిగిన కథ' చిత్రంలో భలే మంచి రోజు... పాటకు పేరడీ

ప॥ భలే మందు రోజు... నిషాగున్న రోజు...
ఎంతో కిక్కు ఎక్కిందీరోజు... ఆ...
ఎంతో లక్కు మనకీరోజు...
॥భలే॥

చ॥ దోస్తుగాడి పుట్టినరోజు... బకరాలే నవ్వినరోజు...
వాడి జేబు ఖాళీ రోజు... బేవార్సుగా తాగేరోజు...
డబ్బులన్ని బాటిల్లోన కలిపికలిసి తాగే రోజు...
॥భలే॥

చ॥ బారులోన బీరుకంతా రెక్కలొచ్చి ఎగిరేనంట...
అదిచూసిన దోస్తుకేమో తిక్కరేగిపోయెనంట...
ఏడ్పుగొట్టు మొహమే పెట్టి... ఉంగరాలె తాకట్టుపెట్టెనే...
॥భలే॥

చ॥ నెలజీతం ఒక్కనాడే ఖర్చుపెట్టినాడంట...
ఇంటి అద్దె కట్టక ముఖం చాటుచేశాడంట...
స్నేహం కోసం, గొప్ప కోసం బ్యాంకు లూటీ చేస్తాడంట...
॥భలే॥

– నందూరి



### ఓ... అదా!

**గోవింద్:** ఏరా అరవింద్! ఇప్పుడు నువ్ ఏ సెల్ యూజ్ చేస్తున్నావ్?

**అరవింద్:** ఎప్పుడైనా నేను నిప్పో సెల్ యూజ్ చేస్తాను. మంచి బ్రాండ్ కదా!

**గోవింద్:** నేను అంటున్నది ఆ సెల్ గురించి కాదు.

**అరవింద్:** ఓహో! ఎవరెడీ సెల్ గురించా? ఆ సెల్ కూడా బాగానే ఉంటుంది లే.

**గోవింద్:** నేను మాట్లాడుతున్నది సెల్‌ఫోన్ గురించి.

**అరవింద్:** అలాగా! కానీ సెల్‌ఫోన్‌లో బ్యాటరీ కదా యూజ్ చేస్తారు? ఈ సెల్స్‌తో పనేంటి?!

– ఎస్.వేణుగోపాల్, కరీంనగర్

థియేటర్... లాఫింగ్...
బొమ్మలు- మధు

### యాక్సిడెంట్

"హల్లో ఇన్‌స్పెక్టర్ గారేనా? మీరు అర్జెంటుగా రావాలి. ఇక్కడ ట్రాఫిక్‌లో యాక్సిడెంట్ అయ్యింది సార్" చెప్పాడు దానయ్య.

"అక్కడ ఉన్న బీట్ కానిస్టేబుల్‌కు చెప్పవచ్చు కదయ్యా!" కోపంగా అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"యాక్సిడెంట్ అయ్యిందే ఆయనకు, త్వరగా రండి సార్" మరింత కోపంగా అన్నాడు దానయ్య.



– కామిడి సతీష్ రెడ్డి, వరంగల్

## వందే విష్ణుం



# రామావతారం

(జనవరి 9 సంచిక తరువాయి)

సూర్యుడిలా తీక్షణమైన శరం ధనుస్సుపై ఉంచి గురిచూసి లాగాడు. వెంటనే సముద్రుడు ప్రత్యక్షమయ్యాడు. రాముడికి నమస్కరించాడు. క్షమాపణ కోరిన తరువాత తక్షణ కర్తవ్యాన్ని రాముడికి తెలియజేశాడు. "రామభద్రా విశ్వకర్మ కుమారుడు నలుడనే వాడు మీ సైన్యంలో ఉన్నాడు. అతడు నాపై వారధి నిర్మించగలడు నేనా వారధిని ధరించి భరిస్తాను" అన్నాడు. రాముని శరణు జొచ్చాడు. రాముడు సముద్రుడికి అభయమిచ్చాడు. నలుడు వానరుల సహాయంతో చక్కగా వారధిని నిర్మించాడు. శ్రీరాముడు లంకకు చేరుకున్నాడు. రాముడు సాగర తీరం చేరుకున్నాడు. రావణుడు లంకలో సభ ఏర్పాటు చేశాడు. మంత్రులను సలహా అడిగాడు. రాముడి సైన్యాన్ని క్షణంలో హతం చేయగలమని రాక్షసులు అతిభాషణం చేశారు. విభీషణుడు లేచినిలబడి "సోదరా లంకాధీశా మీరు శ్రద్ధతో వినండి రాముడితో శత్రుత్వం వాంఛనీయం కాదు. రాముణ్ణి ఎదిరించడం సాధ్యమయ్యేపనికాదు. అతడి భృత్యుడొకడు వచ్చి లంకనంతటినీ చిందరవందర చేశాడు. కుంభకర్ణుడు గానీ ఇంద్రజిత్తుగానీ ఎవ్వరూ రాముడి ఎదుట నిలువలేడు. జరిగిన తప్పిదాన్ని గుర్తించి పశ్చాత్తాపంతో రాముణ్ణి శరణు వేడడమే తక్షణ కర్తవ్యం అని నా అభిప్రాయం" అన్నాడు. రావణుడు వెంటనే విభీషణుడితో "ఓ దుష్టుడా నా ఎదుటే నా శత్రువైన రాముణ్ణి పొగుడుతావా, నీవు ద్రోహివి, వంచకుడవు, నిన్ను క్షమించకూడదు" అంటూ ఆగ్రహోదగ్రుడై విభీషణుడిని బలంగా తన్నాడు. విభీషణుడు లేచి "ఓ సోదరా నీవు జ్యేష్ఠ భ్రాతవు పితృసమానుడవు నీవు తన్నినందుకు బాధలేదు. భగవానుడైన రాముడుతో విరోధం మంచిది కాదు లంకాపురినంతా నాశనం చేసే ఈ శతృత్వం మానుకో" అని రావణుడితో అన్నాడు. విభాషణుడి మాటలు రావణుడికి నచ్చలేదు.



రావణుడు విభీషణుడిని అవమానించి లంక నుండి వెళ్ళగొట్టాడు. ఆ తర్వాత లంకాపురి అంతటా పతనం ప్రారంభమవుతుంది. విభీషణుడు శరణార్థియై రాముడి దగ్గరకు వెళ్ళాడు. 'రాముడు నన్ను భక్తుడిగా అనుగ్రహిస్తాడా? రావణుడి సోదరుడినని అవమానిస్తాడా? రాక్షసుడినని నిరాకరిస్తాడా? రాముడు సర్వసాక్షి సర్వాంతర్యామి, అతడు నా మనోభావాలను అర్థం చేసుకుంటాడు. నన్ను అనుగ్రహిస్తాడు' అని రాముడిని స్మరిస్తూ సాగరతీరానికి చేరుకున్నాడు. సుగ్రీవుడు విభీషణుడిని శంకిస్తాడు. ఆంజనేయుడు విశ్వాసాన్ని ప్రకటిస్తాడు. ఆశ్రయించినవారిని తిరస్కరించడం నా ధర్మం కాదంటాడు రాముడు. శ్రీరాముడి కళ్యాణగుణాల్లో ఆశ్రిత జనరక్షణ అత్యుత్తమమైంది. "ఎవరు నన్ను శరణుపొంది, రక్షణ కోరుతాడో వారిని సర్వ ప్రాణుల నుండి అభయం అనుగ్రహిస్తాను" అని శ్రీరాముడు సుగ్రీవుడితో చెప్పాడు. విభీషణుడు ధర్మాత్ముడు, భక్తుడు. అందుచేత ఎంతమంది వద్దన్నా వినకుండా శ్రీరాముడి విభీషణుడికి అభయమిచ్చాడు.

**వివరణ:** భగవానుడు అంతర్యామి. మన మనస్సులో జరిగే ప్రతివిషయం ఆయనకు తెలుసు. ప్రపంచమంతా విమర్శించినా, త్యజించినా భక్తులను పరమాత్మ కనికరిస్తాడు, ఆశీర్వదిస్తాడు. విభీషణుని వంటి ఉత్తమ భక్తి ఎవరికుంటుందో వారు రామానుగ్రహపాత్రులై తరిస్తారు. రాముడి ఆజ్ఞతో ఒకదూత రావణుడి వద్దకు రాయబారిగా వెళతాడు. రాముడి శరణు వేడడమే క్షేమం లేక రాక్షస సమూహ వినాశమో ఈ రెండింటిలో ఏది శ్రేయమో నిర్ణయించుకోమని దూత రావణుడితో చెప్పాడు. దుర్బుద్ధి అయిన రావణుడు దూతను వధించమన్నాడు. దూత వారికి దొరక్కుండా పక్షిలా ఎగిరివచ్చి శ్రీరాముడి దగ్గర నిలిచాడు.

ఆ తర్వాత రామ రావణ యుద్ధం ప్రారంభమయ్యింది. రావణుడి సైన్యంలో చాలామంది రాక్షసులు హతమయ్యారు. ఇంద్రజిత్తు రథాన్ని అంగతుడు శిథిలం చేశాడు. ఇంద్రజిత్తు గొప్ప బాణాలను ప్రయోగించి రామలక్ష్మణులను గాయపరిచాడు. కుంభకర్ణుడు రావణుడి సోదరుడు. దీర్ఘ తపస్సు చేసి బ్రహ్మదేవుని సాక్షాత్కరించుకున్నాడు. దీర్ఘనిద్ర అనుభవించేట్లు వరం పొందాడు. దురదృష్టవంతుల కోర్కెలు చాలా విచిత్రంగా ఉంటాయి. మనలోని తమోగుణం కుంభకర్ణుడు. తమో గుణంతో ప్రేరేపితుడయ్యేవాడు ఎప్పుడూ నిద్రపోతూనే వుంటాడు. శ్రీరాముడు కుంభకర్ణుడిని వధించాడు. తమోగుణమైన కుంభకర్ణుడిని శుద్ధసత్త్వమైన రాముడు వధించాడు. కుంభకర్ణుడితోపాటు ఇంద్రజిత్తుకూడా మరణించాడు. ఇంద్రజిత్తు గొప్పవీరుడు. అటువంటి



వీరుణ్ణి లక్ష్మణుడు సంహరించాడు. సంయమి ముందు యముడు కూడా తలవంచక తప్పదు. రామరావణయుద్ధం ప్రారంభమయ్యింది. రావణుడిని వధించాలని రాముడు నిర్ణయించుకున్నాడు. పరమాత్మ నిర్ణయం చేసిన తర్వాత కాపాడే వారెవరు? "రావణా నీవు మహేంద్రుడు, యముడు, ఆదిత్యుడి వద్దకు వెళ్ళినా లేక బ్రహ్మదేవుడు వైశ్వానరుడు, శంకరాదుల వద్దకు వెళ్లినా లేక ఏ దిక్కుకు పారిపోయినా నా నుండి నిన్ను ఎవ్వరూ కాపాడలేరు" అని రాముడు అన్నాడు. రాముడు రావణుడిపై బాణాల వర్షం కురిపించాడు. రావణుడి రథాన్ని కుప్పకూల్చాడు. గుర్రాలు కిందపడిపోయాయి. ధ్వజం నేలకొరిగింది. రావణుడి రథం కూలిపోవడంతో అతడి బాణం కూడా ముక్కలై కిందపడిపోయింది. కిరీటం కిందపడిపోయింది.

ఆ సమయంలో శ్రీరాముడు నావణుడితో నిస్సహాయస్థితిలో నిలబడివున్న రావణుని చూసి "రావణా నువ్వు యుద్ధంలో అలసిపోయావు, కనుక లంకాపురికి వెళ్ళి విశ్రాంతి తీసుకో కొత్త రథం, ధనుస్సు, తీసుకుని రేపు రా నా పరాక్రమాని తిరిగి వీక్షించు" అన్నాడు.

(ఇంకావుంది)

- సిద్ధాంతి డా॥ వి.జి.శర్మ
సెల్: 9440944132

# నేటి రామాయణం

## యుద్ధకాండ

(జనవరి 9 సంచిక తరువాయి)

"అయ్యా, అంగద కుమారా! బతికి వుంటే బలుసాకైనా తిని బతకవచ్చు నంటారు కదా! మమ్ములను వదిలి పెట్టండి. మేము వెళ్ళిపోతాము" అంటూ వెళ్లిపోతున్న వానరులను వెంబడించిన అంగదుడు రాముని శౌర్య, ధైర్య వీర్య గుణాలను ఈ విధంగా వివరించాడు. "1.అకంపనుడు – సేనాని, 2.ధూమ్రాక్షుడు – సేనానాయకుడు



3.మహోదరుడు – మహాసేనా నాయకుడు చనిపోగా అంతకు ముందు శుకుడు, సారణుడు గూఢచారులుగా వచ్చి సుగ్రీవుని చేజిక్కి రాముని దయతో బయటపడినారు. పై ముగ్గురు అకంపన, ధూమ్రాక్షి, మహోదరుడు, ఇంకా మరికొందరు సేనాపతులు వీరందరు హతు

# వానర యుద్ధం

లుకాగా రావణుడంతటి వాడు వచ్చి శుంగభంగము జరిగి వెనుదిరిగి పోగా, ఈ మనిషి తాటిచెట్టంత ఒడ్డూ, పొడవూ వున్న రాక్షసుడిని చూచి అది బలుపు కాదు నాయనా! వాపు. మీరు భయపడి పారిపోవడం జరిగితే మా పరువూ, పరుగూ బజారున పడుతుంది. రండి తిరిగి రండి. కావున వానర నాయనలారా! రామశక్తి అనేది అడ్డూ, ఆపు లేని శక్తి– ఆ శక్తిని ఆపగల మరోశక్తి సున్నాయే. కనుక రండి నాయనలారా! తిరిగి రండి. నాకు అండగా ఉండండి. తర్వాత మీకు దండలు వేయిస్తా గదా!" అని నయానా, భయానా వారిని బుజ్జగించి చెప్పగా ఋషభ, శరభ, మైంద, నీల, కుముద, సుషేణ, గవాక్ష, రంభ, తార ద్వివిద, పనస, హనుమదాదులు ఉన్న చోటికి అంగదుడి మాటతో ఉత్తేజితమై మరలి వచ్చింది వానరదండు. (ఇన్ని కోట్ల సేనకు వార్త ఎలా



# దైవం

చేరింది! అనేదే ప్రశ్న?)

అంతట తిరిగి వచ్చిన వానరులు వెనుదిరిగే ఆలోచన మరిచిపోయి చావో బతుకో అన్నట్టు గా రాళ్లతో రప్పలతో చిన్న చిన్న పర్వతాల ను లేవనెత్తి కుంభకర్ణులు మీదకు విసిరి కొట్టారు. ఆ తర్వాత ఆగ్రహించిన కుంభకర్ణుడు తన చేతులతో (ఒక్కొక్క చేయి తాటి చెట్టు ప్రమాణం పొడవై ఉండి ఉండవచ్చు) వానర గుంపు ను చుట్టు ముట్టడం



విసిరి నేల మీదికి కొట్టడం. చేతికి అందిన వారిని నోట్లో వేసుకుని గుటుక్కున... మనిషి మింగే అన్నం ముద్దలాగా 30 మంది వానరులకు ఒకేమారు మింగేశాడు కుంభకర్ణుడు.

(సశేషం)

– క్షేమేంద్ర

---

(జనవరి 9 సంచిక తరువాయి)

# శ్రీమదాంధ్ర మహాభారతం

## ఆదిపర్వం – చతుర్థాశ్వాసము

"శంతన మహారాజా, నీవు నాకు ఇచ్చిన మాట తప్పావు. నేను వెళ్లిపోతున్నాను. నేను ఎవరో తెలుసా, గంగను. అష్ట వసువులు వశిష్ట మహాముని శాపంతో మానవలోకంలో పుట్టారు. వారి కోరిక ప్రకారం నా గర్భంలో జన్మించారు. పుట్టగానే వారికి విముక్తి కలిగించాను. ఈ ఎనిమిదవ కొడుకు చిరకాలం జీవిస్తాడు. కీర్తిమంతుడవుతాడు" అని చెప్పింది. "ఓ గంగా, వసువులు దేవతలు. దోషము లేనివారు కదా. వశిష్ట మహరుషి వారికి ఎందుకు శాపం ఇచ్చాడు. అందులో ఎనిమిదవవాడు మాత్రం మానవ లోకంలో ఎక్కువ కాలం ఎందుకు జీవించాడు. వివరంగా చెప్పు" అని అడిగాడు. అప్పుడు గంగాదేవి ఇలా చెప్పింది. "శంతన మహా రాజా, వరుణుడి కుమారుడైన వశిష్టుడు అనే మహాముని మేరు పర్వతపు



గుహలో తపస్సు చేస్తున్నాడు. వశిష్టుని ఆశ్రమంలో నందిని అనే కామధేనువు ఉంది. అది వశిష్టుడికి కావలసిన వస్తువులు అన్నింటినీ ఇస్తూ, వశిష్టునికి సేవచేస్తూ ఉంది. ఒక రోజు అష్ట వసువులు వశిష్టుని ఆశ్రమానికి వచ్చారు. కామధేనువు ను చూశారు. దాని మహిమకు ఆశ్చర్యపో యారు. అందులో ఎనిమిదవ వసువు భార్య తన భర్తతో ఇలా అంది. 'నందిని' అనే ఈ కామధేనువు పాలుతాగి రోగం, ముసలితన ము లేకుండా బతుకుతారు అంటారు కదా. మరి దీని యజమాని ఎంతటి గొప్పవాడు అయి ఉండాలి. కాబట్టి ఈ ధేనువును నా ప్రాణ స్నేహితురాలు జీతవతికి కానుకగా ఇవ్వా లని కోరికగా ఉంది" అని అడిగింది. మిగిలిన వసువులు కూడా ఆమెకు వంత పాడారు. ఎనిమిదవ వసువు, ప్రభాసుడు, నందిని అనే ఆ కామధేనువును పట్టుకుని తీసుకు వెళ్లాడు. వశిష్ట మహాముని తన యోగ దృష్టితో ఇదంతా చూశాడు. ఆయనకు కోపం వచ్చింది. 'మీరందరూ మానవులై పుట్టండి' అని శాపం ఇచ్చాడు. వసువులందరూ వశిష్టుని



కాళ్ళ మీద పడ్డారు. భూలోకంలో ఎక్కువకాలం ఉండకుండా అనుగ్రహించమని వేడుకున్నారు. 'అలాగే జరుగుతుంది. కాని అసలు నేరం చేసినవాడు ఈ ఎనిమిదవ వసువు అయిన ప్రభాసుడు. వాడు మాత్రం చిరకాలం మానవలోకం లో ఉంటాడు. సంతానహీనుడిగా బతుకుతాడు' అని అన్నాడు వశిష్టుడు. తరువాత జరిగిందంతా మీకు తెలిసిందే" అని చెప్పింది గంగాదేవి. అష్టమ వసువు అయిన ప్రభాసునికి, దేవవ్రతుడు అని నామకరణం చేసింది. "శంతన మహారాజా, దేవవ్రతుడు పెద్దవాడు అయ్యేవరకు నా దగ్గరే పెరుగుతాడు" అని చెప్పి అతన్ని తీసుకుని వెళ్ళిపోయింది. ఇదంతా విని శంతనుడు ఆశ్చర్యపోయాడు. జరిగిందానికి విచారిస్తూ హస్తినాపురానికి వచ్చాడు. కొంతకాలం తరువాత, ఒక రోజు శంతనుడు వేట కోసం గంగానదీ తీరానికి వెళ్లాడు.

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఎ, బిజిఎల్




సృష్టికర్తలలో ఒకడు... అందరి తలరాతలు రాసేవాడు.. ఏడు కొండలవాడికి నిత్యమూ సుప్రభాత సేవలో పాల్గొని (బ్రహ్మోదయస్సువ...) తరించేవాడు... భృగుమహర్షి శాపం కారణంగా కలియుగాంతం వరకు నీటిమధ్యలో ఉండిపోయినవాడు... అన్ని దేవుళ్లకు అష్టోత్తర, శతనామాలతో భక్తులు పూజలు చేసుకునే అవకాశం ఉన్నా ఆయన మాత్రం పూజా పునస్కారాలకు నోచుకోని వాడు... ఎవరయ్యా అంటే ఇంకెవరూ... బ్రహ్మ అని అందరూ ఠక్కున చెప్పేస్తుంటారు. అటువంటి బ్రహ్మకు గుంటూరు జిల్లాలో ఓ అరుదైన దేవాలయం ఉంది. ఆ ఆలయ విశేషాలు ఈవారం 'దర్శనం'లో...


కోనేరు మధ్యలో ఉన్న బ్రహ్మేశ్వరాలయం

# రాష్ట్రంలోనే ఏకైక బ్రహ్మాలయం...
# చేబ్రోలు బ్రహ్మేశ్వరాలయం

గుంటూరు జిల్లా కేంద్రానికి 14 కి॥మీ॥ల దూరంలో చేబ్రోలులో (పొన్నూరు మార్గంలో) క్రీ॥శ॥ 18వ శతాబ్దం లో దేవాలయాన్ని కట్టించి ధన్యుడయ్యాడు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు. భారతదేశంలో రాజస్థాన్‌లోని పుష్కర్‌క్షేత్రం, తమిళనాడులోని కుంభకోణం ప్రాంతాలలో మాత్రమే బ్రహ్మకు దేవాలయాలున్నట్లు చెపుతుంటారు. ఆ తరువాత ఒక్క చేబ్రోలులో మాత్రమే దేవాలయం ఉండటం గమనార్హం. బ్రహ్మేశ్వరునిగా పిలుచుకుని ఈ స్వామికి నిత్యమూ ఇక్కడ ఎటువంటి పూజాదికాలు జరుగకపోయినా లింగాకారంలో ఉన్న స్వామికి ప్రతిరోజు అభిషేకం, విభూది ధారణ వంటివి మాత్రమే జరుగుతాయి. చతుర్ముఖరూపంతో అలరారే స్వామివారి ప్రాంగణం సుందరంగా ఉంటుంది.

### ఉత్సవాలకకు నోచుకోని స్వామి...

సుమారు 50 గజాల పొడవు, వెడల్పులతో ఉన్న కోనేరు మధ్యలో స్వామి ఆలయం నిర్మాణమై ఉంది. మధ్యలో సుమారు ఏడు అడుగులు చదరంగా గర్భగుడి, దాని చుట్టూ నాలుగువైపులా ఆరు అడుగుల వెడల్పున వరండా, ముందు వైపు ధ్వజస్తంభం, గర్భగుడిపైన గోపురంతో దేవాలయం నిర్మాణమైంది. కోనేరు గట్టు మీద నుంచి మధ్యలో ఉన్న ఆలయం వరకు 10 అడుగుల వెడల్పున వంతెన నిర్మించారు. ఇక గర్భగుడిలో నాలుగు అడుగుల ఎత్తున, నాలుగు అడుగుల కైవారం ఉండే శిలపై పద్మం ఆకారాన్ని తయారు చేసి దాని మధ్యలో మూడు అడుగుల ఎత్తున నలుచదరంగా ఉన్న చతుర్ముఖ బ్రహ్మదేవుడు కూర్చుని వున్న భంగిమలో ఏనుగులపై ఎర్ర ఇసుకను తీసుకువచ్చి ఈ దేవాలయాలను నిర్మించారని చారిత్రక కథనం. కోనేరులో స్వామి వారి దేవాలయం ఉన్నా నేటికీ చెక్కుచెదరని శిల్ప సౌందర్యం అందరినీ మంత్రముగ్ధులను చేస్తుంది.


కోనేరులో కొలువుదీరిన బ్రహ్మేశ్వరుని మూలవిరాట్

### మరో 9 ఆలయాలు...

దేవాలయానికి సమీపంలో మరో 9 ఆలయాలు ఉండటం విశేషం. గతంలో నూరు దేవాలయాలు ఈ ప్రాంతంలో ఉండేవట. ఉన్న ఆలయాల్లో కేశవస్వామి ఆలయం ప్రాచీ నమైందిగా చెబుతారు. విశాలమైన ప్రాకారాలు... రాజగోపురాలు.. మంటపాలు... స్తంభాలు... ఏకరాతి శిల్పాలు.. శిల్ప సంపద అంతా ఇక్కడ కొలువుదీరి ఉందా అన్నట్లుగా అనుభూతి కలుగుతుంది. అలాగే రాజ్యలక్ష్మి అమ్మవారి దేవాలయం, భీమేశ్వరాలయం, వేణుగోపాల స్వామి, నరసింహస్వామి, ఆంజ నేయస్వామి, వీరభద్రుడు, రంగనాథ స్వామి, చంద్రమౌళీశ్వర స్వామి, సహస్ర లింగేశ్వర స్వామి, నవగ్రహమూర్తులు, నాగేశ్వరాలయాలు పక్కపక్కనే ఉన్నాయి. విషయమేమంటే బ్రహ్మ చూపు పడితే అరిష్టం కలుగుతుంద న్న భక్తులకు కనిపిస్తారు. లింగాకారంగా ఉండటంతో స్వామివారిని బ్రహ్మేశ్వరునిగా పిలుస్తుంటారు. ఎటువంటి ఉత్సవాలకు నోచుకోని స్వామిని నిత్యం ఎంతో మంది వచ్చి చూసి వెళ్తుంటారు. అప్పట్లో ఉద్దేశ్యంతో ఇక్కడి బ్రహ్మేశ్వరాలయాలన్ని దేవ తామూర్తుల ఆలయాలతో అష్ట దిగ్బంధనం చేసినట్లు పూర్వీకుల కథనం.

తూర్పు, పడమర దిక్కులలో వరుసగా చంద్ర మౌళ్వేశ్వర, సహస్రలింగేశ్వర ఆలయాలు (శివాలయాలు), ఉత్తర దక్షిణాలలో వేణు గోపాలస్వామి, రంగనాథ స్వామి (వైష్ణవ) ఆలయాలు, నైరుతి, వాయువ్య, ఈశాన్య, ఆగ్నేయ దిక్కులలో శక్తి స్వరూపుణులైన అమ్మవార్ల ఆలయాలను ఏర్పాటు చేసి బ్రహ్మేశ్వర ఆలయాన్ని దిగ్బంధం చేసినట్లు పెద్దలు చెబుతుంటారు. ఇన్ని ఆలయాలు ఇక్కడ కొలువుదీరి ఉండటం వల్లే తమ ప్రాంతంలో పండిన పొగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, అలాగే ఇక్కడి చేనేతలకు కూడా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని చేబ్రోలువాసులు గర్వంగా చెపుతుంటారు.

చారిత్రాత్మకంగా ఎంతో పేరున్న చేబ్రోలును తూర్పు చాళుక్యులు వంశానికి చెందిన రెండవ యుద్ధమల్లుడు రాజధానిగా చేసుకుని పరిపాలించినట్లు చారిత్రక కథనం. ఆయన 9వ శతాబ్దానికి చెందినవాడు. ఆ తరువాత పశ్చిమ చాళుక్యులు, కాకతీయ చక్రవర్తి సామంతుడు, సేనాధిపతి అయిన జాయపసేనాని ఈ చేబ్రోలునే రాజధానిగా చేసుకుని పరిపా లించారట. తదనంతరం వెలనాటి చోళులు, ఆపైన గోల్కొండ నవాబులు చేబ్రోలును వశం చేసుకుని పరిపాలించినట్లు ఇక్కడి చారిత్రక కథనం.

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బ్రహ్మకు దేవాలయాన్ని ఏర్పాటు చేసి.. ఆ దేవాయం చుట్టూ మరెన్నో దేవాలయాలను కట్టించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలై భాసిల్లేలా తీర్చిదిద్దిన ఘనత ఆనాటి పాలకులదనే చెప్పాలి.

*– శిరసనగండ్ల సత్యనారాయణ శర్మ,*
*జర్నలిస్టు, గుంటూరు.*


బ్రహ్మేశ్వరాలయానికి పక్కనే ఉన్న దేవాలయాల ప్రాంగణం

## సిని 'మాయా' లోకం

# అలా మొదలై(ంది)న దర్శకురాలీమె!

టాలీవుడ్‌లో మహిళా దర్శకులను వేళ్లమీదే లెక్కబెట్టవచ్చు. శ్రీమతి విజయనిర్మల, జీవితా రాజశేఖర్, బి.జయ... మినహా ఇంకెవ్వరి పేర్లు ఇక్కడ వినిపించవు. తాజాగా మరో యువదర్శకురాలు 'అలా మొదలైం ది' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయ మవుతున్నారు. ఆమె పేరు నందిని రెడ్డి. అలా మొదలైంది ఈ నెలాఖర్లో విడుదలవుతున్న నేపథ్యంలో... తన సినీరంగ ప్రవేశం గురించి, సినీరం గం లో ఇతర అనుభవాలను తాజా గా ఇలా చెప్పుకొచ్చారామె...





**సినీపరిశ్రమలోకి రావడానికి కారణాలు?**

అంతా యాక్సిడెంటల్! సినిమాల్లోకి రావాలని అంతకు ముందు ఎప్పుడూ అనుకున్నదే లేదు. అప్పట్లో కెరీర్ ఓ పెద్ద డోలాయమానం లో ఉండేది. విజువల్ మీడియా గురించి అస లేమీ తెలియని రోజుల్లో కొన్ని ఆప్షన్లను పరిశీ లించాను. అయితే చివరికి ఇక్కడే బెస్ట్ అని పించింది. వాణిజ్య ప్రకటనలకి పనిచేయాల నే ఉద్దేశంతో



తొలుత గుణ్ణం గంగ రాజు గారి 'జస్ట్ ఎల్లో' టీమ్‌లో చేరాను. ఆ క్ర మంలోనే 'లిటిల్ సోల్జర్స్' చిత్రానికి పనిచేశా ను. ఆ సినిమా టైంలో ఛాయాగ్రాహకుడు ర సూల్‌తో కలిసి పనిచేసే అవకాశమొచ్చింది. అ దేగాక 'లిటిల్ సోల్జర్స్'లో ఓ చిన్నారికి డబ్బిం గ్ సైతం చెప్పాను. చేపపిల్ల నీటిలో ఎదురీదిన చందాన..సినిమాకి సంబంధించిన ఎన్నో విష యాలు నెమ్మదిగా అక్కడ నేర్చుకోగలిగాను.

**అసలీ... పురుషాధిక్య ప్రపంచంలోకి ఎందు కు ప్రవేశించాలనిపించింది?**

ఇక్కడ కొందరు మహిళా దర్శకులు ఇప్పటికే తామేంటో నిరూపించుకున్నారు. నేనుకూడా పరిశ్రమలోనే ఉన్నాను. హీరోయిన్‌గా ఉన్న ప్పుడే దర్శకురాలిగా మారిన విజయనిర్మలగా రు ఇక్కడ ఎలా మనగలిగారో ఒక్కసారి పరి శీలించాను. ఆమె కెరీర్ ప్రారంభంలో ఎంద రికో ఎన్నో సందేహాలు! వాటన్నిటినీ అధిగ మించి తనేంటో నిరూపించారామె. ఏకంగా గిన్నిస్ బుక్ రికార్డ్‌నే సృష్టించారు. ప్రపంచం లోనే అత్యధిక చిత్రాలకు దర్శకత్వం వహించి న మహిళా శక్తి ఆమె. అదేవిధంగా దర్శకురా లు బి.జయ కూడా తనదైన మార్కును పరిశ్ర మలో వేశారు. వారితో పోలిస్తే..నా మార్గం అంత క్లిష్టమైనదేం కాదు. వారు నా రోల్‌మోడ ల్స్ కాకపోయినప్పటికీ ఇదంతా ఆసక్తిగా గమ నించాను. మీరన్నట్లు... ఈ వృత్తి కష్టమైనదే. కానీ ఓ మహిళ సాధించలేనిది మాత్రం కా దు. స్టార్ డైరెక్టర్ గౌతమ్ మీనన్ సొంత ప్రొడ క్షన్‌లో నాని హీరోగా నటించే సినిమాకి అం జనా అలీ అనే అమ్మాయి దర్శకురాలిగా పనిచేస్తోంది. ఆమెకు కూడా ఇలాంటి అను భవాలే ఎదురయ్యాయి. అయితే మేమం తా ఒకరికొకరం వెన్నుదన్నుగా నిలుస్తు న్నాం. ఒకే ప్రాతిపదికన పయనిస్తున్నాం.

**కృష్ణవంశీ దగ్గర సహాయకురాలిగా ప్రస్థానం ఎలా మొదలైంది?**

ఛాయాగ్రాహకుడు రసూల్ నన్ను కృష్ణ వంశీకి పరిచయం చేశారు. అప్పుడు ఆయన తన ప్రారంభ చిత్రం 'గులాబి' చే స్తున్నారు. ఒక అమ్మాయి... ఈ రంగంలో అందునా అసిస్టెంట్ డైరెక్టర్‌గా అంటే సాధ్యం కాదన్నారాయన. నన్ను బాగా నిరుత్సాహపరి చారు. లేట్‌నైట్ షెడ్యూళ్లు, డ్యూటీస్‌తో ఇ బ్బందులెదురవుతాయని అన్నారు. అయితే అప్పటికి కృష్ణవంశీ వ్యతిరేకించినా రమ్యకృ ష్ణ పట్టుబట్టి మరీ నన్ను చేర్చుకోమని ఒత్తిడి చేశారు. 'చంద్రలేఖ' షూటింగ్ టైంలో జరి గిందిదంతా. ఏదేమైనా నేను కృష్ణవంశీ ద గ్గర అసిస్టెంటుగా చేరాను. అక్కణ్నుంచి 'అంతఃపురం' హిందీ వెర్షన్ 'శక్తి', 'ఖడ్గం' చిత్రాల వరకూ వంశీతోనే పయనం.

**'ఖడ్గం' తీసి చాలా కాలమైంది. అప్పట్నుంచి ఈ గ్యాప్‌లో ఏం చేశారు?**

బాలీవుడ్‌లో 'శక్తి' సినిమా చేస్తున్న కాలంలో అందాల నాయిక కరిష్మా కపూర్‌ని కలిశాను. ఆమె 'మై బెస్ట్ ఫ్రెండ్స్ వెడ్డింగ్' అనే హాలీవుడ్ సినిమా తరహా ఓ ప్రాజెక్ట్ చేయాలని అను కుంటున్నట్లు చెప్పారు. దాంతో ఆ సినిమా లోని కొన్ని సన్ని వేశాలను భారతీ య తెరకు సరిప డే విధంగా మా ర్చి చూపించా ను. కరిష్మా చా లా ఇంప్రెస్ అ య్యారు. తర్వాత పూర్తిస్థాయిలో స్క్రిప్టు రెడీ చేయమ న్నారు. దాంతో కొంత సమయం తీసుకుని పూర్తి స్క్రిప్టును సిద్ధం చేసుకున్నా. అదే సమయంలో డిజై నర్ మనీష్ మల్హోత్రా ఓ వార్త మో సుకొచ్చారు. నేను ఎంతో మనసు పెట్టి రాసుకున్న స్క్రిప్టు తరహానే 'మేరే యార్ కి షాది' అనే చిత్రాన్ని యశ్‌చోప్రా చేస్తున్నార నేది దాని సారాంశం. దాంతో ఏం పాలుపోని స్థితిలో ఆ ప్రాజెక్టుకి కాస్ట్యూమ్ డిజైనర్‌గా అవకాశమివ్వమని అడిగాల్సొచ్చింది. అలా నా తొలిఅవకాశం చేజారింది. ప్రాజెక్ట్ అటకె క్కింది. దాంతోపాటు మరో హిందీ సినిమా అవకాశం కూడా చివరి నిమిషంలో కోల్పో యాను. దానికీ కొన్ని కారణాలున్నాయి. ఆ ఎపిసోడ్ తర్వాత మళ్లీ తెలుగు చలనచిత్ర పరిశ్రమకు వచ్చాను.

**ఏదేమైనా... తెలుగులో అవకాశానికి చాలా సమయం తీసుకున్నట్టుంది..?**

అవును. దానికి కారణం ఇక్కడా కొన్ని అవకా శాలు వచ్చినట్టే వచ్చి చివరి నిమిషంలో చేజా రిపోయాయి. సురేష్ ప్రొడక్షన్స్‌లో ఓ సినిమా, దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావుతో ఇంకో సినిమా ..ఇలానే అయ్యాయి. దాంతో పెద్ద గ్యాప్ వచ్చింది.

**ఇంత జరిగాక కూడా... నిరాశలో కూరుకుపోలేదా?**





కొన్నిసార్లు అయితే అదే పరిస్థితి. అనుకున్న ప్రాజెక్ట్ అంతా ఫైనల్ అయి చివరి నిమిషంలో ఊహించని రీతిలో కోల్పోవాల్సి వస్తే..నిజంగా బాధే కదా! ఏదేమైనా అంతా మనమంచికే. నా విల్‌పవర్ పెంచుకోవడానికే ఇవన్నీ దోహదం చేశాయి అనుకుంటున్నా. ప్రతికూల పరిస్థితులు నాలో మరింత బలాన్ని పెంచాయి. 'నేను ఏదైనా చేసి చూపిస్తా' అని చెప్పేంత ధీమా వచ్చింది అనుభవాలనుంచి.

**ఈ సమయంలో మీకున్న సపోర్ట్ గురించి?**

మా అమ్మ నాకు అన్నివిధాల సహకారి. దర్శకత్వంలోకి వెళుతున్నాననేసరికి..ఈ జనాలంతా అభ్యంతరం చెప్పినవాళ్లే. అదే సమయంలో అమ్మా నాకు బాసటగా నిలిచింది. వెన్నంటి ఉండి ప్రోత్సహించింది. నా అన్ని అవసరాలలో తానున్నానంటూ సహకరించింది.

**'అలా మొదలైంది' ఎలా మొదలైంది?**

సంగీతదర్శకుడు కళ్యాణి మాలి క్ నిర్మాత దాముగారికి పరిచ యం చేశారు. నేను చెప్పిన కథ వారికి నచ్చింది. కథనం చెప్పిన తీరు ఆకట్టుకుంది. ఆ తర్వాత సినిమా మొదలైంది.

**తొలి సినిమాకి పెద్దహీరోలతో కాకుండా నానిని హీరోగా తీసుకోవడానికి కారణం?**

సినిమా పరిశ్రమ ఒక్క విజ యం అనే తాడుపైనే నడుస్తుం ది. స్నేహం ఇక్కడ పనికి రాదు. సక్సెస్ ఇస్తామని నమ్మకం కుదిరితేనే అవకాశాలిస్తారు. లేకుంటే అంతే! అదేగాక నేను రాసుకున్న కథ నాని హీరో అనుకుని రూపొందించింది. అతడు తప్ప వేరేవారిని ఆ పాత్రలో ఊహించలేం. పైగా నాని సహాయదర్శకుడిగా పని చేస్తున్నప్పటినుంచి తెలుసు. 'అష్టాచెమ్మా' కంటే ముందే మా ఇద్దరి మధ్య పరిచయం ఉంది. అప్పట్లోనే 'నేను సినిమా డైరె క్ట్ చేస్తే నా సినిమాకి హీరో నువ్వే' అని నానితో అన్నా ను. అందుకోసం ఫోటోషూట్ కూ డా చేశాం.

**నానిలో ఏం చూసి అలా అన్నారు?**

సహాయ దర్శకు లుగా పనిచేసే టైంలో ఇద్దరం కలిసి సన్నివేశాల గురించి చర్చించుకునేవాళ్లం. అప్పుడే నానిలో కొన్ని విషయాలు గమనించాను. అవసరమైన చోట ఎమో షనల్‌గా స్పందిస్తాడు. ఇతరులతో పోలిస్తే..మంచి డిక్షన్, శరీరభాష అతడికి ఉంది. ఆ క్రమంలోనే ను వ్వే నా సినిమాకి హీరో అని అన్నప్పుడు నాని పెద్ద గా నవ్వేశాడు. విషయాన్ని జోక్‌గా తీసుకున్నాడు.



**ఓ సహాయదర్శకురాలిగా మణిశర్మ, దేవి శ్రీ ప్రసాద్ లాంటి టాప్ మ్యూజిక్ డైరెక్టర్లతో కలిసి పనిచేశారు. అలాంటిది ఏ మాత్రం మార్కెట్ లేని కళ్యాణి మాలిక్‌ని మీ తొలిసినిమాకి ఎందుకు ఎంపిక చేసుకున్నారు?**

మీరు చెప్పిన అగ్ర సంగీతదర్శకులను కలువక ముందే..అదంతా నిర్ణయమైపోయింది. 'ఐతే' సినిమాలో 'చిటపట చినుకులు..పాట నన్నెంతగానో ఆకట్టుకొంది. అప్పుడే నేనేదైనా సినిమా చేస్తే... కళ్యాణి మాలిక్‌నే సంగీతదర్శకుడిగా పెట్టుకోవాలని నిర్ణయించుకున్నా. ఓ సహాయదర్శకురాలిగా పనిచేసే టైంలో ఇతర సంగీతదర్శకుల కంటే కళ్యాణి మాలిక్‌తోనే ఎక్కువ స్నేహం కుదిరింది.

**సంగీతంపై కసరత్తు గురించి?**

చాలాసార్లు కళ్యాణిమాలిక్‌తో ఫైట్ చేశాను. తను ఇచ్చిన ట్యూన్‌ను అంతకంటే బెటర్‌గా చేయమని అడిగేదాన్ని. ఎక్కువ సార్లు తనిచ్చిన బాణీలను వ్యతిరేకించేదానిని. ఫలానా సన్నివేశానికి అది సూట్ కాదు..అని నిక్కచ్చిగా చెప్పేసేదాన్ని. దాంతో బేధాభిప్రాయాలు వచ్చేవి. పూర్తిగా అతడిపై విశ్వాసముంచినా..మరింత బెటర్ ట్యూన్ ఇవ్వమని చెండేసేదాన్ని. ఇవన్నీ మ్యూజిక్ సిట్టింగ్స్‌లో కామన్. సంగీతజ్ఞులు, దర్శకుల మధ్య చాలా సాధారణం.

**తెలుగుకి ముంబై భామల దిగుమతి ఎందుకంటారు?**

(నవ్వుతూ..) అదేం లేదు. నా సినిమాలో హీరోయిన్ నిత్యామీనన్ దక్షిణాది భామే! బెంగళూరులో సెటిలయిన మలయాళీ అమ్మాయి. 'అలామొదలైంది'లో తన పాత్రకు తెలుగు నేర్చుకుని మరీ డబ్బింగు చెప్పుకొంది.

– శివాజీ కొంతం

# శతమానం భవతి

మా బాబు **కృష్ణ దేవరాయలు** మొదటి పుట్టినరోజును జరుపుకుంటున్న శుభసందర్భంగా ఇవే జన్మదిన శుభాకాంక్షలు.

**తల్లి:** అరవిందాదేవి

**నానమ్మ:** వెంకట్రామమ్మ

**అమ్మమ్మ-తాత:** లీలాప్రకాష్‌రావు

**పిన్నమ్మ:** సుజాత

**అత్తలు:** అనూరాధ, శ్రీవాణి



జుకొంకల గ్రామం, ఆలంపూర్ తాలూకా, మహబూబ్‌నగర్

ఈ నెల 23వ తేదీన పుట్టిన రోజు వేడుక జరుపుకుంటున్న మా బాబు **చి|| అభి** కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...

**అమ్మానాన్న:** తెనాలి రత్నకుమారి, మధుబాబు

**తాతయ్య-నానమ్మ:** తెనాలి జయప్రద, ఆశీర్వాదం

**అమ్మమ్మ-తాతయ్య:** ఎస్.పుష్పలీల, ప్రసాదరావు







# చరిత్రలో ఈ వారం

**నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి:** ప్రభావతి, జనకీనాథ్ బోస్ దంపతులకు తేదీ 24-01-1897వ సంవత్సరంలో ఒరిస్సాలోని కటక్ లో జన్మించాడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1920 లండన్‌లో ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. చిత్తరంజన్ దాస్ ఈయనకు మార్గదర్శి. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని 1921లో అరెస్టయ్యాడు. కాంగ్రెస్‌లో కొంతకాలం కొనసాగిన తరువాత ఫార్వర్డ్ బ్లాక్ అనే పార్టీని స్థాపించాడు. 1941 లో బ్రిటీష్ పోలీసుల కన్నుగప్పి ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. జర్మనీలోని ఒక జలాంతర్గామిలో 90 రోజులు ప్రయాణించి ఆఫ్రికాను



ప్రదక్షిణం చేసి హిందూ మహాసముద్రం మీదుగా జపాన్ చేరుకున్నాడు. 1943లో ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఆజాద్ హింద్ ఫౌజ్) కి సర్వసైన్యాధిపతిగా నాయక త్వం వహించాడు. 'యాన్ ఇండియన్ పిలిగ్రిమ్' పేరుతో ఆత్మకథను రాశాడు. ఈయన ఫార్మోసా వెళుతున్న సమయంలో విమానం కూలిపోవటంతో మరణించాడని అంటారు. ఆ ప్రమాదంలో వీరు మరణించి ఉండకపో వచ్చునని కొందరి అభిప్రాయం.

**'జనగణమన' గీతాన్ని జాతీయగీతంగా భారత ప్రభుత్వం స్వీకరించింది (జనవరి 24, 1950):** రవీంద్రనాథ్ టాగూర్ రాసిన గీతంలో 5 చరణాలున్నాయి. మొదటి చరణంలోని ఎనిమిది పంక్తులను జాతీయగీతంగా ఆమోదించారు. ఈ గీతాన్ని తొలిసారిగా 27-02-1911న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఆలపించారు. 24-01-1950న రాజ్యాంగ నిర్మాణసభ ఈ గీతాన్ని జాతీయగీతంగా గుర్తించింది. ఈ గీతాన్ని ఆలపించేందుకు 52 సెకన్ల సమయం పడుతుంది. జాతీయ గేయంగా గుర్తించబడిన 'వందేమాతరం' తొలిసారిగా 1896లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్‌లో ఆలపించారు.

## చరిత్రలో మరికొన్ని...

**జనవరి 23:**

1556: చైనాలోని షాంగ్జీ ప్రాంతంలో సంభవించిన ఘోర భూకంపంలో ఎనిమిది లక్షల మందికి పైగా మరణించారు.
1977: 'జనసంఘ్', 'భారతీయ లోక్‌దళ్', 'కాంగ్రెస్ (ఓ), 'స్వతంత్ర పార్టీ', 'సోషలిస్టు పార్టీ'లు కలిసి 'జనతాపార్టీ'గా ఏర్పడ్డాయి.

**జనవరి 24:**

1826: తొలి భారతీయ బారిస్టర్ జ్ఞానేంద్రమోహన్ టాగూర్ జన్మించాడు.
1857: కలకత్తా విశ్వవిద్యాలయం ప్రారంభించబడింది.
1950: రాజ్యాంగ పరిషత్తు చివరి సమావేశం జరిగింది.
1966: సుప్రసిద్ధ అణు శాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభా మరణించాడు.

**జనవరి 25:**

★ అంతర్జాతీయ ఉత్పాదకత దినోత్సవం
1950: భారత గవర్నర్ జనరల్ పదవిని రద్దుచేశారు.
1980: విశ్వమాత మదర్‌థెరీసా ను ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించింది.
2004: అమెరికా ప్రయోగించిన ఆపర్చ్యునిటీ వ్యోమ నౌక అంగారక గ్రహం మీద క్షేమంగా దిగింది.

**జనవరి 26:**

★ భారత గణతంత్ర దినోత్సవం. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమల్లోకి రావడంతో భారత్ గణతంత్ర రాజ్యంగా అవతరించింది.
★ ఆస్ట్రేలియడా డే.
1888: వాషింగ్టన్ నగరంలో నేషనల్ జాగ్రఫిక్ సొసైటీ స్థాపించబడింది.
1905: ప్రపంచంలోని అతిపెద్దదైన 3106 క్యారెట్ల కల్లినన్ వజ్రం దక్షిణాఫ్రికా గనుల్లో కనుకొనబడింది.
2010: తెలుగు సినీరంగంలో 'గుమ్మడి'గా పేరొందిన గుమ్మడి వెంకటేశ్వరరావు మరణించాడు.

**జనవరి 27:**

1556: మొఘల్ చక్రవర్తి హుమాయూన్ మరణించాడు.
1988: భారత్ లో హెలికాప్టర్ ద్వారా ఉత్తరాల రవాణాను ప్రారంభించారు.

**జనవరి 28:**

1865: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పంజాబ్ కేసరి, లాలా లజపతి రాయ్ జన్మించాడు.
1898: వివేకానందుని ప్రబోధాలతో ప్రభావితమై సిస్టర్ నివేదిత భారత్ వచ్చింది.
1933: ముస్లింల ప్రత్యేక దేశానికి పాకిస్తాన్ అనే పేరు పెట్టాలని ప్రతిపాదించారు. పాకిస్తాన్ అంటే స్వచ్ఛమైన భూమి అని అర్థం.
1950: భారత సుప్రీం కోర్టు ప్రారంభం.




**జనవరి 29:**

1780: భారత్ లో మొట్టమొదటి వార్తాపత్రిక 'హికీస్ బెంగాల్ గెజెట్' ప్రచురింపబడింది.
1939: రామకృష్ణ మఠం ప్రారంభం.
1953: భారత సంగీత నాటక అకాడమి స్థాపించబడింది.

## బంగారు ఏటిఎం



జర్మన్ వ్యాపారవేత్త థామస్ గీస్లర్ ఓ బంగారు ఎ.టి.ఎం ను రూపకల్పన చేశాడు. పల్చటి బంగారు పూతతో కప్పిన 'గోల్డ్ టు గో ఎటిఎం' చిన్న చిన్న బంగారు కడ్డీలు మొదలుకుని నాణాల వరకు 320 బంగారు వస్తువులను అందిస్తుంది. మొట్టమొదటిసారి జర్మనీలో 2009లో ప్రయోగించిన ఈ 'గోల్డ్ టు గో' ఎ.టి.ఎంను ఇప్పుడు దుబాయ్‌లోని ఎమిరేట్స్ ప్యాలెస్ హోటల్‌లో... సీలింగ్‌కు బంగారు పూత పూసిన ఒక రూంలో నెలకొల్పారు. ఈ బంగారాన్నంతా జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నారు. ఎమిరేట్స్ ప్యాలెస్ గుర్తు వున్న బంగారు కడ్డీ త్వరలో రాబోతోంది. అతిథులు ఇంటికి పట్టుకువెళ్ళడానికి ఇదొక చక్కటి జ్ఞాపికగా వుండగలదు. హోటల్‌కు వచ్చిన వారిలో ఒకరు ఎటిఎం అందించే అన్ని వస్తువులు ఒక్కొక్కటి చొప్పున కొన్నాడు. ప్రస్తుతం ఈ ఎ.టి.ఎం స్థానిక కరెన్సీని మాత్రమే స్వీకరిస్తున్నది. కానీ క్రెడిట్ కార్డు వినియోగానికి తగిన మార్పులు చేర్పులు త్వరలో చేయనున్నారు. ఈ ప్రాంతంలో బంగారానికున్న డిమాండ్, ఆర్థిక సంక్షోభం దృష్ట్యా 'గోల్డ్ టు గో' ఎ.టి.ఎం మెషిన్ మంచి పెట్టుబడిగా భావించవచ్చు.

## 6 ఏళ్ళ బిలియర్డ్స్ హీరో విలీ మోస్కోనీ

ఆరేళ్ళ వయసులోనే బిలియర్డ్స్‌లో ప్రావీణ్యం సంపాదించి అందర్నీ అబ్బురపరుస్తున్నాడు విలీ మోస్కోని. మిస్టర్ పాకెట్ బిలియర్డ్స్ అని ముద్దుపేరుతో పిలుచుకునే విలియమ్ జోసఫ్ మోస్కోనీ పెన్సిల్వేనియాలోని ఫిలడెల్ఫియాకు చెందిన పాకెట్ బిలియర్డ్స్ (పూల్) క్రీడాకారుడు. ఒక పూల్ హాల్ యజమాని అయిన విలీ తండ్రి... విలీనెప్పుడూ బిలియర్డ్స్ ఆడనివ్వలేదు. కానీ వంటగదిలోని ఆలుగడ్డలు, చీపురుకట్టతో విలీ తన క్రీడాభ్యాసం కొనసాగించాడు. ఆ తరువాత విలీ ప్రతిభను చూసిన అతడి తండ్రి తన కొడుకు బాల మేధావి అని త్వరలోనే గ్రహించాడు. అప్పటినుండి సవాల్ మ్యాచ్‌లు ప్రచారం చేయసాగాడు. బిలియర్డ్స్ ఆడేందుకు టేబుల్ ఎత్తు చేరుకోవడానికి విలీ ఒక బాక్సుపై నిలబడాల్సివచ్చినా అనుభవజ్ఞులు, సీనియర్లయిన ఎందరినో అతడు ఓడించాడు. 1919లో అప్పటి ప్రపంచ చాంపియన్ రాల్ఫ్ గ్రీన్‌లీఫ్‌కి 6 ఏళ్ళ విలీకి మధ్య ప్రదర్శన మ్యాచ్ నిర్వహించారు. హాలు కిక్కిరిసిపోయింది. గ్రీన్‌లీఫ్ పోటీ గెలిచినప్పటికీ విలీ ఎంతో బాగా ఆడి వృత్తిపరమైన బిలియర్డ్స్ రంగంలో తన జీవితం ప్రారంభించాడు. 1924లో 11ఏళ్ళ



చిరుప్రాయంలోనే స్ట్రెయిట్‌పూల్ చాంపియన్ అయ్యాడు. తరచూ ట్రిక్ షాట్ ప్రదర్శనలిచ్చేవాడు. 1941-1957 మధ్య కాలంలో విలీ బి.సి.ఎ వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ పూల్ 15 సార్లు గెలుచుకున్నాడు. మోస్కోనీ ఎన్నో ట్రిక్ షాట్స్ రూపకల్పన చేసి ప్రయోగించాడు. ఎన్నో రికార్డులు సృష్టించాడు.

# వింతలు విశేషాలు

## పిల్లిని దత్తత తీసుకున్న వానరం

ఇండోనేషియాలోని బాలి అడవుల్లో పిల్లిని ఓ వానరం దత్తత తీసుకుంది. గుండెకు హత్తుకుని లాలిస్తూ... దానికి ఎలాంటి ఆపద రాకుండా సదా కాపాడుతోంది. ఇండోనేసియాలోని బాలిలోని ఉబుద్ ప్రాంతానికి విహారానికి వచ్చిన ఫారెస్టు పార్క్ ఔత్సాహిక ఫోటోగ్రాఫర్ ఎన్నే యంగ్‌కు ఈ అపురూప దృశ్యం కనపడింది. వెంటనే తన కెమరాను క్లిక్‌మనిపించాడు. అయితే ఫోటో తీయడం కోసం కాస్త దగ్గరకు వెళితే వానరం కోపావేశాన్ని ప్రదర్శించిందట. ఒకసారైతే పిల్లిపిల్ల కెమెరా కంటికి కనబడకుండా పెద్ద ఆకును అడ్డం పెట్టిందట. ఇతర వానరాల విషయంలో కూడా జాగ్రత్త వహించింది. ఇతర మగ కోతుల్ని కూడా దగ్గరకు రానీయదు. ఫోటోలు తీసే సమయంలో తన సంరక్షకుడు కురిపించిన ప్రేమానురాలు, శ్రద్ధను పిల్లి పిల్ల ఎంతగానో ఆనందోత్సాహాలతో ఆస్వాదించింది. వానర పరిష్వంగం నుంచి బయటికివచ్చే ప్రయత్నం చేయలేదు. ఈ అభయారణ్యంలో 340 వానరాల 4 బృందాలున్నాయి. దీన్ని పవిత్ర క్షేత్రంగా స్థానికులు భావిస్తారు. ఈ వన్య జగత్తును ప్రతినెలా 10,000 పర్యాటకులు సందర్శిస్తారు. వానరాల రక్షణ కవచంలోకి పిల్లి పిల్ల ఎలా వచ్చిందనేది ఇప్పటికీ దైవీయ రహస్యంగానే మిగిలిపోయింది.



## భక్తి పదబంధం-26

అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదును తో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గీ3 గళ్ళు గల తొమ్మిది బాక్సుల్లోనే గాక రెండు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి.



మా అడ్రస్:
**భక్తి పదబంధం**
**సూర్య ఆదివారం, సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,**
**జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

**భక్తి పదబంధం - 25 సమాధానం**



సమాధానం: క్రాంతి కిరణ్, హుజురాబాద్

## చిన్నారి

### బాల సాహితీ శిల్పులు-40

# బాలల్లో సాహిత్య పఠనాసక్తి సన్నగిల్లిపోతున్నది

“నేడు బాలల్లో సాహిత్య పఠనాసక్తి సన్నగిల్లిపోతున్నది. బాలసాహిత్యం రాసే రచయితలున్నా వారి పుస్తకాలను అచ్చు వేయించుకొని అమ్ముకోలేని స్థితిలో ఉన్నారు. వర్ధమాన రచయితలు కూడా బాలసాహిత్యంలో అన్ని ప్రక్రియలు చేపట్టడం హర్షించదగ్గ విషయమే. కానీ వారికి సరైన మార్గం చూపి ప్రోత్సహించే ఆధారం లేకుండా పోయింది” అంటారు బాలల రచయిత దూరి వెంకట


– దూరి వెంకటు రావు

రావు. విజయనగరంలో శ్రీమతి కనకాంబ, శ్రీసత్యనారాయణ దంపతులకు 1947 జులై 2న జన్మించారు. ఎం.ఏ, బి.యస్‌సి., బి.ఇడి చదివారు. వృత్తిరీత్యా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా విజయనగరం డివిజన్‌లో పనిచేశారు. ప్రస్తుతం పదవీవిరమణ చేసి బాలసాహిత్యం పైనే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. విజయనగరంలోనే స్థిరపడ్డారు. దూరి వెంకటరావు గత 38 సంవత్సరాల నుండి రచనా వ్యాసంగం కొనసాగిస్తున్నారు. బాలల కోసం ఇప్పటివరకు 200కు పైగానే కథలు రాశారు. వీరు రాసిన కథలు ఎక్కువగా బాలరంజని, బాలజ్యోతి, బొమ్మరిల్లు, బాలభారతి, బుజ్జాయి, బాలమిత్ర మున్నగు పత్రికల్లో అచ్చయ్యాయి. ఎన్నో కథలకు బహుమతులు కూడా వచ్చాయి. దూరి వెంటకటరావు పిల్లల కోసం అనేక నవలలు రాశారు. వీరు పిల్లలకు జానపద నవలలు రాయటంలో దిట్ట. వీరు రాసిన ‘మూడువింతలు’ నవల బాలరంజని పిల్లల మాస పత్రికలో జులై 1986 నుండి సీరియల్‌గా ప్రచురితమయ్యింది. ఈ నవల బాలలను విశేషంగా ఆకర్షించింది. వీరికి మంచి గుర్తింపు తీసుకువచ్చింది. ఆ తరువాత బాలరంజనిలోనే ‘స్వర్ణ మంజరి’ నవల 1987 డిసెంబరు నుండి సీరియల్‌గా ప్రచురించారు. అక్టోబరు 1990 బాలరంజని మాసపత్రికలో వీరు రాసిన ‘మంత్రాలకు చింతకాయలు’ అనుబంధ నవలగా ప్రచురితమయ్యింది. పిల్లల కోసం బాలమిత్ర లో ‘గొలుసు నవలలు’ రాశారు.

దూరి వెంకటరావు పిల్లల కోసం చేసిన రచనలు కొన్ని ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం నుండి ప్రసారమయ్యాయి. ముప్పైకి పైగా నాటికలు, మరెన్నో కథలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు అందించారు. వీరు పెద్దల కోసం కూడా కథలు, కవితలు, నవలలు, నాటకాలు, వ్యాసాలు రాశారు. అయితే బాలల కోసం రాసేటప్పుడు మాత్రం కొంచెం శ్రమ తీసుకుని, వారి స్థాయికి ఎదిగి సరళంగా రాయటానికి ప్రయత్నిస్తారు. “నేను పెద్దల కోసం కథరాయటం కన్నా పిల్లల కోసం కథరాసేటప్పుడే చాలా కష్ట పడతాను. ఎక్కువ సమయం తీసుకుంటాను” అని పలుమార్లు సాహితీ మిత్రులతో చెప్పుకున్నారు వెంకటరావు. ఆశల దీపం, బహుమతి, ఆత్మీయత, అవార్డు కథాసంపుటాలు ప్రచురించి పాఠకుల ముందుంచారు. ఆరనిజ్యోతి శుభోదయం, నాటకాలు రాశారు. అపశృతులు, త్రివేణి సంగమం, కాల్‌గర్ల్, రాగస్రవంతి, ఒంటరి మిత్రుడు, ఇద్దరూ ఇద్దరే, అమృతవల్లి నవలలు పెద్దల కోసం రాశారు.

“బాల సాహితీవేత్తలకు ప్రభుత్వం నుండి ఆదరణ, ప్రోత్సాహం లభిస్తే విదేశాల్లోలాగా మన దేశంలో కూడా వినూత్న బాలసాహిత్యం సృష్టించవచ్చు” అని అభిప్రాయపడే వెంకటరావు ని అనేక సాహితీ సంస్థలు ఘనంగా సత్కరించాయి. తన ప్రతి రచన వెనుక తన కుమారులు సతీష్, సురేష్, అర్ధాంగి శ్రీమతి విజయలక్ష్మిల ప్రోత్సాహం మరువలేనిదంటారు.

రచయిత చిరునామా...
దూరి వెంకటరావు
కనకాంబ నిలయం, దాసన్నపేట,
విజయనగరం - 535 002.
ఫోన్: 08922-233043.



– పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

## దారి కనుక్కోండి



## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-26



## ఆధారాలు

### అడ్డం

2. సంతోషించు (3)
4. నెహ్రూ మరణానంతరం ఏకాభిప్రాయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిం దీయనే (5)
7. చెవులకు ధరించేవి దీర్ఘలుప్తం (3)
9. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ పాత్రను ప్రశంసించిందీయనే 'సర్దార్......' పూరించి... అటుగా రండి (4)
11. ఆశ్చర్యం (4)
13. స్టేట్ అటునుండొచ్చింది (3)
14. '25' పైసలు (3)
15. అసోం లోని మానస్ శాంక్చురీ దీనికి ప్రసిద్ధి (3)
16. రాబడి (4)
18. ఏనుగులకు ప్రసిద్ధి చెందిన కేరళలోని వన్యమృగ సంరక్షణా కేంద్రమిది (4)
19. మకుటం... మరోలా... దీర్ఘలుప్తం... అటుగా రండి (3)
22. ఆసియా సింహానికి ప్రసిద్ధి చెందిన జాతీయ పార్క్ ఇది (5)
23. మైల వంటిదే చెదిరింది (3)

### నిలువు

1. కాంగ్రెస్ పార్టీలో ఆ మధ్య జరిగిన సమావేశాలు (3)
2. చుట్టూ ప్రహరీ పైకొచ్చింది (4)
3. రాజు కొడుకు (4)
5. 'ఆజ్‌కా...'లో మొదట, మొదటి 'అ' వచ్చింది... క్రిందినుండి (3)
6. '.........ఎరుగని పిల్లలు ముద్దుగా ఉంటారంటారు కదా! (5)
8. నల్లగా కమ్మిన మేఘాలు పైకెగబాకినవి (5)
9. 'మనది'కి వ్యతిరేకపదం పైకి (3)
10. కాంగ్రెస్ పార్టీ సామ్యవాద తరహా సమాజం తన లక్ష్యంగా ప్రకటించింది ఈ సమావేశంలోనే (3)
12. 'పురం'ని తెంగ్లీకంలో అయితే? అదికాస్తా చెదిరింది (3)
17. 'నడిచి' మరోలా (3)
20. ఝుంఝూటం (4)
21. నేషనాలిటీ (4)
24. అద్దె (3)

సై ఆట

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్,
హైదరాబాద్, సెల్: 8143616342



గతవారం తారా 'పదం' సమాధానాలు

# ప్రాస-పదనిస : 25



పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్లపదాలతో గడులను పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలను కలిపితే... ఒక ఆంగ్ల సామెత వస్తుంది.

రూపకర్త:
బొడ్డు మహేందర్
చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా,
సెల్: 9963427242

## ప్రాస-పదనిస-24 సమాధానాలు




Answer: HOPE MAKES LIFE

# వైబ్రెంట్ మోడి





నేటి రాజకీయాల్లో అరుదైన, లక్షణమైన నిజాయితీ మోడి సర్కార్‌కు పునాదిగా అయింది. అవినీతిరహిత సుపరిపాలన నేటి అవసరం. ప్రభుత్వ వ్యయం సమాజంలో చిట్టచివరి సగటు పౌరుడికి అందించిన ఘనత మోడికి మాత్రమే దక్కుతుంది. పాలనా యంత్రాంగం అంతిమ గమ్యం, సామాన్య ప్రజానీకానికి చేరాలన్నదే మోడీ సర్కారు పరమ లక్ష్యం. ఈ పరిణామాలు గుజరాత్‌లో కళ్ళకు కట్టినట్టు కనిపిస్తాయి. అవినీతి, బంధుప్రీతిల అనంత ఎడారిలో మోడి చలివేంద్రం లాంటి వారు.



ఈ రోజు చాలా చోట్ల నాయకుల్లో నిజాయితీ కొరవడుతోంది. ఫలితంగా అన్ని స్థాయిల్లో రాజకీయనాయకుల్లో అధికారుల్లో అవినీతి ప్రబలి వుంది. ఈ పరిస్థితుల్లో సొమ్ముచేసుకుందామనే తలంపు ఉన్నవారిని పార్టీద రిదాపులకు, అనుబంధ పార్టీల పొలిమేరలకు కానీ రానివ్వలేదు నరేంద్ర మోడి. ప్రభుత్వ విభాగాలకే కాక సమాజంలోని వివిధ వర్గాలకు అవినీతి మహమ్మారి అంటువ్యాధిలా వ్యాపించింది. ఒక రూపాయలో 17 పైసలు మాత్రమే తమ గమ్యాన్ని చేరుతున్నాయన్న రాజీవ్ గాంధీకి సైతం ఈ జాడ్యం పై అవగాహన వుండేది. గతంలో కూడా మరక అంటని నీతిమంతులైన ప్రధానులు, ముఖ్యమంత్రులు వుండేవారు. లంచగొండి కార్యకలాపాలకు పాల్పడట్టు వారిపై ఎలాంటి వ్యక్తిగత ఆరోపణలు రాలేదు. కానీ విషాదకరమైన విషయమేమిటంటే వారి చుట్టూ పెట్రేగుతున్న అవినీతిని వారు సహించేవారు, మిన్నకుండిపోయేవారు. కనుక అవినీతిని దుంపనాశనమొందించడానికి వారు చేసింది సున్నా. ఉన్నత స్థానంలో ఉన్న వారు ధృతరాష్ట్ర వైఖరి అవలంబిస్తున్నారని దిగువస్థాయి నాయకులు అధికారులు గ్రహించినట్లయితే పరిస్థితులు మరింత దిగజారుతాయి. కొంతకాలం గడిచేసరికి సగటు మానవుడి జీవితానికి సంబంధించిన ప్రతిరంగంలో డబ్బు చేతులు మారితే గానీ పనులు తెమలవు, ధరలు పెరుగుతాయి. పని ఉత్తుత్తి గా జరుగుతుంది. ప్రజలు అసంతృప్తి చెందుతారు. ప్రభుత్వం ప్రజాదరణ, విశ్వసనీయత కోల్పోతుంది. భారత్‌లో అవినీతి వ్యవస్థాగత రూపం సంతరించుకుంది. నేరగాళ్ళు

> " I did not become CM on 07-10-2001. I have always been CM. I'm CM today and shall be CM forever. For me CM means not Chief Minister. But Common Man (CM) "
>
> **- Narendra Modi**





మాఫియా ముఠాలకు, జన్మభూమిగా మా రింది. అట్టడుగుస్థాయి రాజకీయవేత్తలు, ఆపాదమస్తకం అధికారయంత్రాంగం ఈ సామూహిక దోపిడీలో పోటీపడి పాల్గొంటున్నారు. అవినీతి ఊబిలో కూరుకుపోయిన దేశాల జాబితాలో భారత్ అగ్రస్థానంలో ఉండడం ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. మనం ఒక దేశంగా, విజ్ఞానశక్తిగా గుర్తింపు పొందవచ్చు. కానీ, అత్యంత అవినీతిమయ దేశంగా పరిగణనకు వస్తాం. ఈ అత్యంత అంధకారబంధురమైన వాతావరణంలో గుజరాత్ ఓ వెలుగురేఖ. గత ఎన్నికల్లో అన్ని ఒడిదుడుకులను, యుపిఎ లోని పెద్ద భాగస్వామి నుంచే గట్టి ప్రతిపక్షాన్ని ఎదురొడ్డి మోడి సాధించిన ఘన విజయం ప్రజలు సుపరిపాలనకే ఓటు వేస్తారనడానికి మొక్కవోని సాక్ష్యం. పేదలకు బలహీనవర్గాలకు ప్రభుత్వం చేసే మేలే నాయకులను అంచనా వేయడానికి గీటురాయి. ఎన్నికలు చాలా ఖర్చుతో కూడుకున్న తతంగంగా తయారయ్యాయి. మున్సిపల్ స్థాయిలో సైతం ధనికులు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేయగలుగుతున్నారు. కనుక గత్యంతరం లేక రాజకీయ పార్టీలు విరాళాలు సేకరిస్తున్నాయి. ఫలితంగా రాజకీయాలు బేరసారాలుగా మారిపోయాయి. రాజకీయ విరాళాలు సరిగా లెక్కలు వేయకపోవడంతో అన్ని స్థాయిల్లో 'కైంకర్యం' సర్వసాధారణమైపోయింది. పరిపాలనలో నిజాయితీ, చిత్తశుద్ధి సత్ఫలితాలనిస్తాయని ప్రభుత్వ వ్యతిరేక అంశానికి మంచి విరుగుడని గుజరాత్ ఎన్నికలు మొట్టమొదటిసారి రుజువు చేశాయి. ఈ పరిణామమే చట్టసభల ఎన్నికలకు సచ్ఛీలురిని రాజకీయపార్టీలు ఎంపిక చేసుకునేట్లు ప్రోత్సహిస్తాయని ఆశించవచ్చు. కానీ ఈ దిశగా ముందడుగు వేయడానికి కృషి జరగాలి. మోడి నుంచి ఇతర ముఖ్యమంత్రులు, మంత్రులు నేర్చుకోవలసిన ప్రధానమైన పాఠం ఏమిటంటే ప్రజలకు అవినీతిరహిత సుపరిపాలన అందించినట్లయితే వారిపేరుకు విలువ ఏర్పడుతుంది. ప్రతి ఎన్నికల తరువాత వారే అధికారంలోకి వచ్చేందుకు తప్పనిసరిగా దోహదపడుతుంది.

### అన్నివర్గాలకు అండగా...

నరేంద్ర మోడి బడికివెళ్ళే బాలికలకు, మహిళలకు ప్రత్యేక వసతులు, రక్షణ సమకూర్చారు. మౌలికవసతుల రంగంలో పెట్టుబడులు, విద్య, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ, రాజకీయ అవినీతికి పూర్తి వ్యతిరేకతతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు.

### మోడి రహస్యం...

5 వ వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ శిఖరాగ్ర సదస్సులో భాగంగా బుధవారం ఒకే ఒక్కరోజున రూ. 15 లక్షల కోట్ల మేరకు 2700 పై చిలుకు అవగాహనా పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ పరిణామం కొత్త రికార్డును సృష్టించింది. ఇతర రాష్ట్రాలు అసూయతో గుడ్లప్పగించి చూశాయి. చాలామంది ఈ పరిణామాన్ని ముఖ్యమంత్రి నరేంద్ర మోడి మ్యాజిక్ అన్నారు. అసలు ఖచ్చితంగా ఈ మ్యాజిక్ ఏమిటి? అధికార అలసత్వం ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టుల వలయాన్ని ఛేదించే నేర్పు సామర్థ్యం మోడికి ఉన్నాయి. సింగిల్ విండో క్లియరెన్స్ ద్వారా నిర్ణీత కాలవ్యవధిలో భారీ ప్రాజెక్టులకు అనుమతివ్వడంతో భారీ పరిశ్రమలు పెద్దెత్తున గుజరాత్‌కు తరలివచ్చాయి. ఈ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రే స్వయంగా అనుమతి ఇస్తారు. శిఖరాగ్ర సదస్సులో... "నానో ప్లాంటును సింగూరు నుంచి తరలించడానికి మూడు రోజుల్లో సనంద్‌లో భూమి కేటాయించారు" అని రతన్ టాటా గుర్తు చేసుకున్నారు. మోడి మరో అడుగు వేసి మూడు రోజుల్లోనే ప్రాజెక్టులకు భూమి ఎంపిక చేసి అనుమతి కూడా తెలియజేశారు. చంద్రబాబు నాయుడు పెట్టుబడులను హైదరాబాదుకు ఆకర్షించగా మోడి పరిశ్రమల ఫలాలను రాష్ట్రమంతటా ప్రజలకు సమర్థంగా అందజేస్తున్నారు. పోర్‌బందర్, కచ్, జునాగఢ్ గుజరాత్‌లో నూతన సుసంపన్న క్షేత్రాలుగా వెలిశాయి. ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్య నమూనా ప్రకారం ధోలేరాలో స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజన్ (ఎస్.ఐ.ఆర్),



భారత దేశంలో మొట్టమొదటి పారిశ్రామిక నగరం నిర్మాణం శరవేగంతో జరుగుతోంది.

### గుజరాత్... సంపదల శిఖరం

దేశంలోని సంపన్న రాష్ట్రాల్లో ఒకటిగా గుజరాత్‌ను పరిగణిస్తారు. వ్యాపార స్ఫూర్తికి, లక్ష్యాలు సాధించాలన్న సంకల్పానికి, ఇప్పుడున్న సదవకాశాలను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడానికి, రాష్ట్ర ప్రజలు చూపిన దేశీయ మేధకు, ముందుచూపుకు గుజరాత్ అద్దం పడుతోంది. భవిష్యత్తును తెలుసుకోవాలంటే గతాన్ని తెలుసుకోకతప్పదు. 1960 వరకూ గుజరాత్ అప్పటి గ్రేటర్ బాంబేలో భాగంగా ఉంది. అప్పట్లో అది ద్విభాషా ప్రాంతం. ఇప్పుడు ముంబైగా పిలుస్తున్న రాష్ట్రం ఆవిర్భావంతో ఒక పెద్ద ఓడరేవు అవసరం ఏర్పడింది. పారిశ్రామిక విస్తరణ పథకంలో భాగంగానే ఈ అవసరం తలెత్తింది. తన అభివృద్ధి ప్రణాళికలపై రాష్ట్ర ప్రభుత్వం పెద్దయెత్తున శ్రద్ధ చూపించింది.

ఈ గ్రేటర్ బాంబేనే విభజించి గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలను నెలకొల్పారు. గుజరాతీలకు ముంబై వివాదంగా మారింది. బొంబాయి పెరుగుదల, సంపదలకు గుజరాతీ ప్రజానీకం కూడా ఎంతో సేవ చేసిందని వారు వాదించారు. కానీ వారు పెంపొందించిన సంపదల్లో గుజరాత్‌కు వాటా రాలేదు. కానీ గుజరాత్ కోల్పోయిన దానిపై చింతిస్తూ సమయం వృథా చేయలేదు. తమ కాయకష్టం, దూరదృష్టి ద్వారా అంకిత భావంతో ఆర్థిక

## ఇవీ అనుకూలాంశాలు...

★ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పారిశ్రామిక దిగ్గజాలైన రిలయన్స్, అదానీ, టొరెంట్, లార్సన్ అండ్ టూబ్రో వంటి సంస్థల అధిపతులకు పుట్టినిల్లు గుజరాత్.

★ వ్యాపార రంగ ప్రముఖలను శతాబ్దాల క్రితమే అందించిన రాష్ట్రం. భారత పారిశ్రామిక రంగాన్ని శాసించిన ధీరూభాయ్ అంబానీ ఈ గడ్డమీదే పురుడుపోసుకున్నాడు.

★ భారత వ్యాపార రాజధాని ముంబై నగరానికి భౌగోళికంగా చేరువలో ఉండడం కలిసొచ్చే మరో అంశం.

★ ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన ఓడరేవులకు నెలవు.

★ సహజవనరులైన విద్యుత్, సహజవాయువు, ముడి సరుకులకు కొదువలేదు.

★ సరికొత్త భూ కొనుగోలు విధానాన్ని అమలు పరచడం ద్వారా అన్ని రాష్ట్రాలకంటే పెట్టుబడులను ఆకర్షించడంలో ముందుంది.

★ మార్కెట్ ధరకు భూమిని కొనుగోలు చేయడం. రైతులకు, ఫ్యాక్టరీ లాభాల్లో వాటా, భూమి కోల్పోయినవారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వంటి నిబంధనలు పకడ్బందీగా అమలవుతుండడంతో భూపోరాటాలు చాలా తక్కువ. ఇది పెట్టుబడులకు ఎంతగానో అనుకూలించే అంశం.

ఇలాంటి అందరికీ ఆమోదయోగ్యమైన సంస్కరణ దృష్ట్యా ఇప్పుడు గుజరాత్ పారిశ్రామిక వర్గాలను అమితంగా ఆకట్టుకుంటోంది.

ప్రగతి సాధించారు. గుజరాత్‌ను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారు. వాపి, ఉమర్ గావ్, వల్సాడ్, అంక్లేశ్వర్, భరూచ్, పనోలీ, సాల్వి, హలోల్, కలోల్, విఠల్‌నగర్, భావ్‌న



గర్, జునాగఢ్ మోర్వి, జామ్‌నగర్, కాండ్లా, అంబాజీ. మెహెసనా, హిమ్మత్ నగర్ ఇతర ప్రాంతాల్లో పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పారు. ఇటీవలి కాలంలో హజీరా, దహేజ్, ఝూంగ్దియా, వాగ్ర, పిపావావ్ లలో కొత్త కేంద్రాలు నెలకొల్పారు.

### అనూహ్య అభివృద్ధి...

★ 1995-96 సంవత్సరానికి దేశం తలసరి ఆదాయం రూ॥ 2,573 గా ఉండగా, ఇదే ఏడాదికి గుజరాత్ తలసరి ఆదాయం రూ॥ 3,172.

★ మొత్తం దేశంలో అక్షరాస్యత 52.21 శాతం ఉండగా గుజరాత్‌లో 61.31 శాతంగా ఉంది.

★ గుజరాత్ రాష్ట్రంలో 1,628 కిలోమీటర్ల సముద్రతీరం ఉంది. ఈ ప్రాంతంలో 41 రేవులున్నాయి. వీటిలో అన్నిటికంటే పెద్దది కాండ్లాలో ఉంది. ఇదే కాక 11 మధ్యతరహా రేవులు 29 చిన్న రేవులు వున్నాయి. ప్రయివేటు పెట్టుబడులతో మరో 10 కొత్త రేవులను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

★ పారిశ్రామిక విధానంలో భాగంగా



పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పింది.

★ గుజరాత్‌లో 12 శాతం పారిశ్రామిక ప్రగతి రేటు నమోదైంది. రూ॥ 50,000 కోట్ల పెట్టుబడులతో రాష్ట్రం 21 శతాబ్దంలోకి దూసుకుపోతోంది.

★ ఆవిర్భావం నుంచి దేశంలో జౌళిపరిశ్రమ కేంద్రంగా విశిష్ట స్థానాన్ని గుజరాత్ సంపాదించుకుంది. అహ్మదాబాద్ భారత్‌లో మాంచెస్టర్‌గా కీర్తిగాంచింది. ఇక్కడ పారిశ్రామిక కార్మికుల జనాభా అధికంగా ఉంది. జౌళి పరిశ్రమ పతనం కావడంతో రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ కేంద్రాలపై శ్రద్ధ చూపుతున్నారు. దేశంలో శ్వేత విప్లవానికి గుజరాత్ ఉదయతారగా ప్రసిద్ధిగాంచింది. గుజరాత్‌లో భారీఎత్తున పాలకేంద్రాలు విజయవంతంగా పనిచేస్తున్నాయి. గుజరాత్‌లో చమురు క్షేత్రాలను వెలికితీయడం మరో కలికితురాయి. ఫలితంగా సహజవాయువు ముడిచమురు పెద్దెత్తున్న ఉన్న ప్రాంతాల్లో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది. గుజరాత్ రిఫైనరీతోపాటు సౌరాష్ట్ర ప్రాంతంలో మరో భారీ రిఫైనరీ నెలకొల్పాలని గుజరాత్ ప్రభుత్వం తలపెట్టింది.

మానవ వనరుల అభివృద్ధిపై గుజరాత్ సర్కారు ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ప్రస్తుతం 20 ఇంజనీరింగ్ కళాశాలలు, 27 పాలిటెక్నిక్, 200 సంస్థలు వృత్తిపరమైన శిక్షణనందిస్తున్నాయి. దీనితో పాటు మరి కొన్ని సంస్థలు బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సులు బోధిస్తున్నాయి. ఈ విద్యా, శిక్షణా సంస్థలు పారిశ్రామిక పెరుగుదలకు దోహదం చేస్తాయి. పరిశ్రమలకు అవసరమైన సుశిక్షితులైన సిబ్బంది నిర్విరామంగా అందుతుంటుంది. రాష్ట్ర విస్తరణకనుగుణంగా కొత్తకొత్త కోర్సులను రూపకల్పన చేసి బోధిస్తున్నారు. ఈ సందర్భంలో ప్రయివేటు ఇన్వెస్టర్లకు పెద్దపెద్ద అవకాశాలు లభిస్తాయి. జాతీ య రహదారుల సముదాయంతో చేతులు కలిపి ముంబై నుంచి ఢిల్లీ వెళ్ళే రైలుమా ర్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చారు. ఫలితంగా ఈ ప్రాంతానికి ముంబై ఢిల్లీ వాణిజ్య కేంద్రాలకు సరాసరి రవాణా రాకపోకలు ఏర్పడ్డాయి.

★ వ్యాపారవేత్తలకు సదుపాయాలు అందుబాటులో ఉన్న వల్సాద్, సూరత్, భరూచ్, వదోదరా, ఆనంద్, నడియాడ్, అహ్మదాబాద్ పట్టణ కేంద్రాల్లో జి.ఐ.డి.సి (గుజరాత్ ఇండస్ట్రియల్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్) ఎన్నో

## ఆటోమొబైల్ డెస్టినేషన్...

★ త్వరలో రానున్న మారుతీ సుజుకీ ఎగుమతి ఫ్యాక్టరీ.

★ ఫోర్డ్ మోటార్స్ సనంద్ దగ్గరలో ప్లాంట్‌ను నెలకొల్పడానికి ఇప్పటికే సమ్మతిని తెలిపింది.

★ హ్యుండాయ్ మోటర్స్ కూడా ప్లాంటు ఏర్పాటు కోసం స్థలాన్వేషణలో ఉంది.

★ హీరో గ్రూప్ తన నాలుగో ప్లాంటు నిర్మాణం కోసం గుజరాత్‌పై కన్నేసింది.

మౌలిక సదుపాయాలు పటిష్టమైన పాలనా యంత్రాంగ వ్యవస్థ మద్దతు ఫలితంగా ఈ ప్రాంతంలో పారిశ్రామిక విస్తరణ చోటుచేసుకుంది. ప్రభుత్వం... ప్రభుత్వ రంగ కార్పొరేషన్లు, ట్రస్టులను నెలకొల్పింది. ఇవి రాష్ట్రానికి మద్దతుపరంగా పారిశ్రామిక పునాది వేస్తాయి. గుజరాత్ కోస్తాతీరం వెంబడి వున్న రేవుల అభివృద్ధికోసం గుజరాత్ నావిక సంస్థ కృషి చేస్తోంది. ప్రయివేటు సంస్థలు విద్యుత్తు ఉత్పత్తి చేసే క్రమాన్ని సుగమం చేయడం కోసం గుజరాత్ సర్కార్ గుజరాత్ పవర్ కార్పొరేషన్‌ను కూడా నెలకొల్పింది. సింగిల్ విండో పద్ధతిలో పారిశ్రామిక వేత్తలు అత్యధికస్థాయిలో లాభపడేట్లు ప్రభుత్వ రంగంలోని వివిధ



సంస్థల కార్యకలాపాలను సరిగ్గా సమన్వయం చేయడానికి ఇండెక్స్ట్-బి ఒక నమూనా సంస్థ గుజరాత్‌లో భారీ, మధ్య తరహా, చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఎందరో పారిశ్రామికవేత్తలను ఆకర్షించిందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

## పెట్టుబడులకు గుజరాత్, కర్ణాటకలే బెస్ట్: అమెరికా

నీతివంతమైన పాలన, సమర్థవంతమైన, పారదర్శకమైన ప్రభుత్వానికి గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలు మార్గదర్శకాలని ప్రపంచానికే పెద్దన్నలా వ్యవహరించే అమెరికాలాంటి దేశం కితాబిచ్చింది. ఈ రాష్ట్రాలు ప్రగతిశీల నాయకత్వంతో రానున్న సంవత్సరాలలో పెట్టుబడిదారులను ఆకట్టుకుంటాయని అమెరికా వాణిజ్య సమాఖ్య ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

ఇటీవల పిటిఐ వార్తా సంస్థతో మాట్లాడిన అమెరికా-భారత్ బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాన్ సోమెర్స్... "పెట్టుబడిదారులను ఆకట్టుకోవడానికి సమర్థత, పారదర్శకత, ప్రగతిశీల నాయకత్వాలు కీలక అంశాలు. ఇలాంటి ప్రగతిశీల నాయకత్వానికి గుజరాత్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలు ఉదాహరణలు" అని ఈ రెండు రాష్ట్రాలపై ప్రశంసల జల్లు కురిపించారు. అంతేకాకుండా పై కారణాలవల్లే ఎస్సార్, టొరెంట్, రిలయన్స్, షెల్, టాటా, అదానీ వంటి చాలా కంపెనీలు గుజరాత్‌లో ఇంతగా అభివృద్ధి చెందాయని ఆయన తెలిపారు. సమర్థవంతమైన ప్రభుత్వ పాలనావ్యవస్థ, వాణిజ్య-సాన్నిహిత్య విధానాలు, మౌలికరంగ సదుపాయాలు, వ్యాపార సామర్థ్యం గల సంస్కృతుల మేలు కలయికతో గుజరాత్ భారత్‌లో ప్రధాన వాణిజ్య గమ్యంగా నిలిచిందని సోమెర్స్ అనడం విశేషం.

## లక్షల కోట్ల పెట్టుబడులు...

ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా రూ॥1.80 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించిన వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్‌తో ఆ రాష్ట్ర రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. 2003లో ప్రారంభమైన ఈ బిజినెస్ మేలా... ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతోంది. ఆ వరుసలో ఇది ఐదవది. అవినీతి లేని సుపరిపాలన అందిస్తూ... ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న ఆర్థిక, సామాజిక సంస్కరణల ఫలితంగా గుజరాత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు దేశ విదేశాలకు చెందిన వందల కొద్దీ కంపెనీలు పోటీ పడుతున్నాయి. తాజా సమ్మిట్‌లో ఆ రాష్ట్రం ఏకంగా 1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ మొత్తాన్ని దేశంలోని వివిధ కార్పొరేట్ సంస్థలు పెట్టుబడుల రూపంలో పెట్టేందుకు గుజరాత్ ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

దేశీయ సంస్థలైన అదానీ గ్రూప్, పవర్ జనరేషన్, అడాగ్, ఎస్సార్, ఎల్ అండ్ టి, హిందుస్థాన్ కన్‌స్ట్రక్షన్స్, మహీంద్ర, రిలయన్స్, టాటా గ్రూపులతో పాటు... విదేశీ సంస్థలైన జనరల్ మోటార్స్ వంటి సంస్థలు వేలకోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి. ఈ విజయం వెనుక ఉన్న ఏకైక వ్యక్తి నరేంద్ర మోడి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అన్ని రంగాల్లో ఆయన తీసుకుంటున్న సంస్కరణ చర్యలకు నేడు దేశంలోనే కాక, విదేశాల్లో సైతం విశేష ఆకర్షణ లభిస్తోంది. ప్రస్తుతం దక్షిణాసియా దేశాల్లో పెట్టుబడులను విశేషంగా ఆకర్షిస్తున్న జాబితాలో ఇండియా ముందువరుసలో ఉంది. అదికూడా గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి కొన్ని రాష్ట్రాల వల్లే ఇది సాధ్యమైందనడంలో అతిశయోక్తి లేదు. కేవలం నరేంద్ర మోడి చరిష్మాతోటే చైనాకు వెల్లవలసిన పెట్టుబడులు సైతం భారత్ బాట పట్టాయంటే అతిశయోక్తి కాదు. గుజరాత్ అందిస్తోన్న ప్రోత్సాహం కారణంగానే ప్రపంచంలోనే పేరుగాంచిన సీమెన్స్ వంటి సంస్థ చైనాలో స్థాపించ తలపెట్టిన విండ్ టర్బైన్ మెషినరీ ప్లాంట్‌ను గుజరాత్‌లోని వదోదరలో స్థాపించడానికి ముందుకు రావడం గమనార్హం.

పెట్టుబడులను ఆకర్షించడంలో నరేంద్రమోడిది అందెవేసిన చేయి. దీనికి ఎన్నో ఉదాహరణలు చెప్పుకోవచ్చు. 2008లో జరిగిన ఓ సంఘటనను ఈ సందర్భంగా ఒకసారి గుర్తు చేసుకుందాం... టాటా మోటార్స్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నానో కారు తయారీ ప్లాంటు కోసం తొలుత పశ్చిమ బెంగాల్‌ను ఎంచుకున్నారు. అయితే అక్కడ జరిగిన భూపోరాటాల ఫలితంగా ఆ ప్లాంట్ సింగూర్ నుండి గుజరాత్‌లోని సనంద్‌కు మారిన సంగతి తెలిసిందే... టాటా గ్రూపు ఆ ప్లాంట్‌ను పశ్చిమ బెంగాల్ నుండి తరలించ డానికి నిర్ణయం తీసుకున్నదే తడవుగా ఆ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవడానికి కర్ణాటక, తమిళనాడు, గుజరాత్‌లతో పాటు మన రాష్ట్ర ప్రభుత్వం కూడా పోటీ పడింది. అయితే మోడి చతురత ముందు మిగతా రాష్ట్రాలు వెనకబడ్డాయి. రతన్ టాటా ప్లాంట్‌ను ఉపసంహరించుకున్నారనే వార్త వెలువడ్డ కొద్ది సమయంలోనే ఆయన సెల్‌ఫోన్‌లో ఒక మెసేజ్ ప్రత్యక్షమయ్యిందట. 'వెల్‌కం టూ గుజరాత్' అనేది ఆ సంక్షిప్త సమాచార సారాంశం. ఆ తరువాత ప్లాంట్ సనంద్‌లో నెలకొల్పడం, అనుకున్న వ్యవధిలో నానో కారు మార్కెట్‌లోకి రావడం అన్నీ చకచకా జరిగిపోయాయి. ఈ ఒక్క ఉదాహరణ చాలు పెట్టుబడుల విషయంలో మోడీ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆయన ఎప్పుడూ ముందు నిలుస్తారని చెప్పడానికి.

## ఈసారి ఇతర రాష్ట్రాలకూ భాగస్వామ్యం...

ఇంతకు ముందు జరిగిన సమ్మిట్‌లకు భిన్నంగా ఈసారి ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం పందొమ్మిది రాష్ట్రాలకు భారీ సదస్సులో భాగస్వామ్యం కల్పించడం విశేషం. బస్తీల నిర్మాణం, ప్రాథమిక వైద్య సదుపాయాలు, పట్టణ రవాణ మొదలు నీటి సరఫరా, వృథా జలాల వంటి విభిన్నరంగాలకు సంబంధించిన వాణిజ్య పెట్టుబడులు తమ రాష్ట్రంలో ఉపాధికి పెద్దయెత్తున ఊతమివ్వనున్నాయని గుజరాత్ ప్రభుత్వం విశ్వసిస్తోంది. అన్నీ అనుకున్నట్లే జరిగితే వచ్చే అయిదేళ్లలో అక్కడి గ్రామీణ ప్రాంతాల్లో పన్నెండు లక్షల ఉపాధి అవకాశాలు ఏర్పడడం ఖాయం అంటున్నాయి పారిశ్రామిక వర్గాలు. ఇలా పెట్టుబడుల ప్రవాహం గుజరాత్‌కు పోత్తడానికి ప్రధాన కారణం నరేంద్ర మోడీ అనుసరిస్తున్న అపార మౌలిక వసతుల పరికల్పన, అనుకూల వాతావరణ సృష్టి అని ఘంటాపథంగా చెప్పొచ్చు.



## కాబోయే ప్రధాని మోడి!

ఇటీవల ఇండియా టుడే-ఎసి నీల్సన్ నిర్వహించిన సర్వేలో 2014లో ప్రధాని పదవి రేసులో నరేంద్ర మోడి అందరికంటే ముందు వరుసలో ఉన్నారు. ఇప్పటివరకు ఆ రేసులో ముందంజలో ఉన్న ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీకి ఆమె కుమారుడు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీకి దేశంలో ప్రజాదరణ క్రమేణా తగ్గుతోంది. అయితే

ప్రధాన మంత్రి స్థానానికి రాహుల్ కే ప్రథమ స్థానం దక్కినప్పటికీ గతంలో నిర్వహించిన సర్వేతో పోలిస్తే... ఆయనకు 9 శాతం మేర ప్రజాభిమానం తగ్గింది. రాహుల్ విషయంలో ఈ గణాంకాలు మరింత తగ్గే అవకాశం ఉన్నది. ఆరు నెలల క్రితం జరిపిన సర్వేలో 29 శాతం మంది రాహుల్ ప్రధాని కావాలని కోరుకోగా ఇప్పుడు 20 శాతంమందే కోరుకుంటున్నారు. సోనియా గాంధీ ప్రధానమంత్రి కావాలని గత ఏడాది 13 శాతం మంది కోరుకోగా అది ఇప్పుడు 8 శాతానికి పడిపోయింది. సోనియా కంటే బిజెపి నేత గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ఎక్కువ శాతం మంది కోరుకోవడం విశేషం. అయితే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా చాలామంది ప్రజలు విముఖత చూపడం ఇక్కడ గమనార్హం. గత సర్వేలోనూ ఈ సర్వేలోనూ 7 శాతం మందే బిజెపి నేత అద్వానీ ప్రధాని కావాలని అభిలషిస్తున్నప్పటికీ... ఈ పార్టీకి చెందిన అద్వానీ కంటే నరేంద్ర మోడీయే ప్రధాని కావాలని కోరుకున్నవారు ఎక్కువ మంది ఉండటం విశేషం. ఇదే సర్వేలో దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ నిలి చారు. మోడి తరువాత బిహార్ ముఖ్యమంత్రి రెండవ స్థానంలో నిలవగా... ఢిల్లీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ మూడవ స్థానం దక్కించుకున్నారు. ■

---

# మోడి వ్యక్తిగతం

మారుమూల గ్రామంలో ఛాయ్ అమ్మడం ద్వారా మొదలైన ఆయన జీవితం అనేక మలుపులు తిరిగి నేడు తిరుగులేని రాజకీయాలవైపు మళ్లింది.



**నరేంద్ర దామోదర్‌దాస్ మోడి**

| | |
|---|---|
| పుట్టినతేది | : సెప్టెంబర్ 17, 1950 |
| జన్మస్థలం | : వాద్‌నగర్ (బాంబే రాష్ట్రం) |
| పార్టీ | : భారతీయ జనతాపార్టీ |
| పదవి | : గుజరాత్ ముఖ్యమంత్రి (వరుసగా మూడవసారి) |
| నివాసం | : గాంధీనగర్, గుజరాత్ |
| విద్యాభ్యాసం: | గుజరాత్ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్) |
| నియోజకవర్గం: | మణినగర్ |
| వైవాహిక స్థితి: | అవివాహితుడు |

1950 సెప్టెంబర్ 17న జన్మించిన నరేంద్ర మోడి ప్రస్తుతం గుజరాత్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. డిసెంబర్ 2007 శాసన సభ ఎన్నికలలో విజయభేరి మ్రోగించి వరుసగా మూడవసారి గుజరాత్ ముఖ్యమంత్రి పీఠాన్ని చేరువైనారు. 1990 లో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ఆర్గనైజర్‌గా ఉంటూ రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికై విశేష కృషి చేశారు. దాని ఫలితమే 1995లో గుజరాత్‌లో భాజపా అనూహ్యమైన విజయం సాధించింది. పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసినప్పటికీ వెంటనే ఆయనకు అధికార పీఠం దక్కలేదు. 2001లో కేశూభాయి పటేల్ ఉప ఎన్నికలలో భాజపా ఓటమిని నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయడంతో నరేంద్ర మోడికి అధికార పగ్గాలు లభించాయి. ఆ తర్వాత రాష్ట్రంలో మోడికి తిరుగులేకుండా పోయింది. అప్పటి నుంచి నేటి వరకు కూడా అతనే ముఖ్యమంత్రి పీఠంపై తిరుగులేని నాయకుడిగా కొనసాగుతున్నారు.

**బాల్యం...**

1950, సెప్టెంబర్ 15న గుజరాత్‌లోని మెహ్సానా జిల్లాలోని వాద్‌నగర్‌లో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోడి పాఠశాల విద్య స్థానికంగానే పూర్తి చేశాడు. గుజరాత్ విశ్వవిద్యాలయం నుంచి రాజనీతి శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందాడు. విద్యార్థి దశ నుండే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు నాయకుడిగా పనిచేశాడు. 1970 లో విశ్వ హిందూ పరిషత్తులో చేరాడు. గుజరాత్‌లోని ఒక

**రాజకీయ జీవితం...**

1987లో నరేంద్ర మోడి భారతీయ జనతా పార్టీలో ప్రవేశించాడు. కొద్దికాలంలోనే రాష్ట్ర భాజపా ప్రధాన కార్యదర్శి పదవిని చేపట్టాడు. 1990లో లాల్ కృష్ణ అద్వానీ చేపట్టిన అయోధ్య రథయాత్రకు, 1992లో మరళీ మనోహర్ జోషి చేపట్టిన కన్యాకుమారి-కాశ్మీర్ రథయాత్రకు ఇంఛార్జీగా పనిచేశాడు. 1998లో భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డాడు. ఆ తర్వాత జరిగిన ఎన్నికలలో భాజపా విజయం సాధించింది. పార్టీలో సీనియర్ నాయకుడైన కేశూభాయి పటేల్ ముఖ్యమంత్రి అయ్యాడు. ఆ సమయంలో గుజరాత్‌లో సంభవించిన పెను భూకంపం తర్వాత సహాయ కార్యక్రమాలు చేపట్టడంలో కేశూభాయి ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్షాలు విమర్శించడంతో భాజపా నాయకత్వం 2001 అక్టోబర్లో నరేంద్ర మోడిని గుజరాత్ ముఖ్యమంత్రి పీఠంపై అధిష్టించింది. అప్పటి నుంచి గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీనే కొనసాగుతున్నారు.

**ముఖ్యమంత్రిగా మోడీ...**

ముఖ్యమంత్రి పీఠం అధిష్టించిన ఏడాదిలోనే ఆయన అద్భుత విజయాలు సాధించాడు. భూకంపం వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పునరావాస కార్యక్రమాలు చేపట్టాడు. 2002లో గోద్రాలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ రైలు బోగీ దహనం తర్వాత జరిగిన అల్లర్లు ఆయన ప్రభుత్వానికి కష్టం కల్గించాయి. దేశవ్యాప్తంగా ఆయన రాజీనామా చేయాలని విమర్శలు రావడంతో రాజీనామా సమర్పించి మళ్ళీ ఎన్నికలకు సిద్ధమయ్యాడు.

2002 డిసెంబర్లో జరిగిన గుజరాత్ శాసన సభ ఎన్నికలలో మొత్తం 182 స్థానాలకుగాను భారతీయ జనతా పార్టీకి 126 స్థానాలలో విజయం చేకుర్చి వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాడు. 2002 గుజరాత్ అల్లర్లపై రాజకీయంగా ఎన్నో విమర్శలు వచ్చినప్పటికీ సమర్థంగా తన అధికారాన్ని నిలబెట్టుకున్నాడు. గుజరాత్ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి మంచి ఉత్తమమైన పరిపాలన కార్యశీలిగా పేరుతెచ్చుకున్నాడు.

2007 డిసెంబర్లో జరిగిన గుజరాత్ శాసన సభ ఎన్నికలు దేశవ్యాప్తంగా ఆకర్షించాయి. ఈ మధ్యకాలంలో ఏ ఎన్నికలకూ లేని విశేష ప్రాధాన్యత గుజరాత్ ఎన్నికలకు లభించిందంటే అందులో ఎటువంటి అతిశయోక్తి లేదు. కేవలం ఒక రాష్ట్ర ఎన్నికలు దేశవ్యాప్తంగా ఆకర్షించడానికి కారణం జరగబోయే లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేయడమే. అంతేకాకుండా భాజపా తరఫున ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించబడిన లాల్ కృష్ణ అద్వానీది గుజరాతే. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి కూడా గుజరాత్‌కే చెందినవాడు. ఇటీవలకాలంలో అధికారంలో ఉంటూ మళ్ళీ పార్టీని గెలిపించిన సందర్భాలు తక్కువే. అటువంటిది వరుసగా మూడో పర్యాయం 182 స్థానాలకుగాను 117 స్థానాలు పొందటం విశేషం. ఆయన స్వయంగా మణినగర్ శాసనసభ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, కేంద్రమంత్రి అయిన దిన్షా పటేల్ పై 87,161 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించాడు. గుజరాత్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పడటం ఇది 4 వ సారి కాగా నరేంద్ర మోడి సర్కారు ఏర్పడటం 3వ పర్యాయం. గుజరాత్‌లోని సౌరాష్ట్ర, మధ్య గుజరాత్, దక్షిణ గుజరాత్, ఉత్తర గుజరాత్ అన్నింటి లోనే భాజపా స్పష్టమైన మెజారిటీ సాధించింది. ■

## తెలుసుకోండి 'లా'

# జీవితభాగస్వామికి ఎయిడ్స్ ఉంటే...?

ఆరు నెలల క్రితం పెద్దల అంగీకారంతో పెళ్లి జరిగింది. పెళ్లి సమయంలో 50 వేల కట్నంతో పాటు, ఇంటి సామాగ్రి ఇచ్చి ఘనంగా పెళ్లి జరిపారు. తరువాత మొదటి రాత్రి రోజున నా భర్తకు ఎయిడ్స్ వ్యాధి ఉన్నదని తెలిసింది. నేను మోసపోయాను. ఈ విషయంలో నాకు సరైన పరిష్కారం చూపించండి.

– రాణి, కూకట్‌పల్లి, హైదరాబాద్

వివాహినికి ముందే లైంగిక సంబంధాలు ఉండడం వల్ల కొంతమంది ఎయిడ్స్ వ్యాధికి గురవుతున్నారు. అయితే ఆ నిజాన్ని కప్పిపుచ్చి పెళ్లి చేసుకుంటున్నారు. ఇలా చేయడం నేరం. ఇటీవలికాలంలో ఇలాంటి కేసులు ఎక్కువగానే నమోదు అవుతున్నాయి. పెళ్లికి ముందు అమ్మాయిగాని, అబ్బాయి గాని ఎయిడ్స్ నిర్ధారణ పరీక్ష చేయించుకోవడం ఉత్తమం. ఇందు కోసం ప్రభుత్వం కూడా ఎన్నో ప్రకటనల ద్వారా ప్రజల్ని అప్రమత్తం చేస్తూనే ఉంది. అయినా చాలామంది వాటిని గాలికి వదిలేసి అనవసరంగా సమస్యల్లో ఇరుక్కుంటున్నారు. దేశంలో తమిళనాడు, పంజాబ్, హర్యానా, మహారాష్ట్రలతో పాటు మనరాష్ట్రంలో కూడా ఈ వ్యాధి ఎక్కువగా ఉంది.



జీవితభాగస్వామికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నదని, అందువల్ల విడాకులు కావాలని కోరుతూ కోర్టుకు వచ్చేవారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నది. ఇక విషయానికి వస్తే... హిందూ వివాహచట్టం అమల్లోకి వచ్చినప్పుడు ఎయిడ్స్‌వ్యాధిని పరిగణలోకి తీసుకోనందువల్ల దీనికి చట్టప్రకారం నిర్ధిష్టమైన పరిష్కారం చూపబడలేదు. అయితే సెక్షన్ 13 ప్రకారం జీవితభాగస్వామికి నయం కాని సుఖవ్యాధి ఉన్నట్లయితే విడాకులు కోరవచ్చని తెలుపుతున్నది. దీని ప్రకారం విడాకులు మంజూరు చేయడం జరుగుచున్నది.

★★★

గృహహింస చట్టం అంటే ఏమిటి? ఈ చట్టం ఎప్పటినుండి అమల్లోకి వచ్చింది? ఈ చట్టం వల్ల ఉపయోగాలేమిటి? తదితర విషయాలు తెలియజేయగలరు.

– సావిత్రి, కేతేపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా

గృహహింస చట్టం 2005లో ప్రవేశపెట్టబడింది. అక్టోబర్ 26, 2006 నుండి అమల్లో ఉంది. భర్తవల్లగాని, భర్త తరుపు బంధువుల వల్ల గాని గృహిణి ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే అది గృహ హింస చట్టం క్రిందికి వస్తుంది. వరకట్నం, వివాహేతర సంబంధాలు మొదలగు వాటితో పురుషులు తమ జీవితభాగస్వామిని మానసికంగా, శారీరకంగా హింసకు గురిచేస్తున్న కేసులో పెరిగిపోవడం, న్యాయస్థానంలో, పోలీస్ స్టేషన్లలో ఇలాంటి సమస్యలకు తక్షణ పరిష్కారం లభించకపోవడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని గృహహింస చట్టాన్ని అమల్లోకి తెచ్చారు.

★★★

పెద్దల అంగీకారం ద్వారా ఫిబ్రవరి 14, 1993వ సంవత్సరంలో మా పెళ్లి జరిగింది. మాకు ముగ్గురు సంతానం. నా భార్యకు పెళ్లికి ముందే ఒకతనితో వివాహేతర సంబంధం ఉన్నట్టు, దాంతో అతను తన భార్యను కూడా వదులుకున్నట్టు, పెళ్లైన తరువాత కూడా వీళ్లు వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్టు కొంతమంది ద్వారా నాకు తెలిసింది. దీంతో నేను మా అమ్మా, నాన్న ఇతర పెద్ద సమక్షంలో నా భార్యను నిలదీయగా నిజాన్ని ఒప్పుకున్నది. అంతేకాకుండా నేను నిన్నయినా వదులుకుంటాను గాని, అతన్ని వదులుకోలేనని కరాఖండిగా చెబుతున్నది. ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి?

– కె.లక్ష్మణరావు, విశాఖపట్నం

హిందూ వివాహచట్టం ప్రకారం భార్య లేదా భర్తకు వివాహేతర సంబం ధం ఉన్నట్టు రుజువైతే... ఆ వ్యక్తి తన జీవితభాగస్వామికి విడాకులు ఇవ్వవ చ్చు. దీనిని కోర్టు కూడా చాలా తీవ్రమైన అంశంగా భావిస్తుంది. అయితే తన జీవితభాగస్వామికి రెండవ వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నట్టు సాక్ష్యాధారాలతో రుజువు చేయాలి. అలా అయితేనే పోలీస్ కస్టడీ ద్వారా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసే అవకాశం ఉన్నది. పిల్లలతో కూడా తన బాంధవ్యాన్ని వదులుకోవడానికి సిద్ధపడింది కనుక మీ భార్యకు ఎటువంటి నష్టపరిహారం, మనోవర్తి చెల్లించకుండా... పిల్లల సంరక్షణ బాధ్యతను మీరే తీసుకొని మీ ఆవిడకు విడాకులు ఇచ్చే పూర్తి అధికారం మీకుంది.



★★★

నాకు నాలుగు నెలల క్రితం పెద్దల సమక్షంలో పెళ్లి జరిగింది. తరువాత శోభనం రోజున నా భర్త నాకు దూరంగా ఉన్నాడు. రెండు మూడు నెలల వరకు కూడా మేం శారీరకంగా నాతో అంటీముట్టనట్టు ఉండేవాడు. ఇదేవిషయాన్ని పెద్దల దృష్టికి తీసుకుపోగా... వారు అతన్ని నిలదీశారు. అప్పుడు అసలు విషయం బయటపడింది. అతను నపుంసకుడు. తరువాత మా అత్తామామలు... నా కొడుకును అనవసరంగా ఇబ్బందుల పాలు చేస్తున్నావంటూ... నన్ను హింసపెడుతున్నారు. ఈ విషయంలో నాకు పూర్తి న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను.

– శ్రీవాణి, శ్రీకాకుళం

వివాహబంధంలో శృంగారం కూడా విడదీయలేని భాగం. శృంగారబంధం పటిష్టంగా ఉంటేనే వివాహబంధం పరిపూర్తి అవుతుంది. వివాహం జరిగిన తరువాత భర్త నపుంసకుడు అని తెలిస్తే... కోర్టు ద్వారా విడాకులు తీసుకునే పూర్తి అధికారం భార్యకు ఉంటుందని భారత అత్యున్నత న్యాయస్థానం చాలా కేసుల్లో తీర్పు చెప్పింది. అయితే నపుంసకత్వం అయితే... వైద్యం ద్వారా సరిచేయదగినదైతే మీరు తొందరపడి విడాకులు తీసుకోవద్దు. ముందు మంచి సెక్సాలజిస్ట్‌ను కలిసి మీ సమస్యను తెలియజేయండి. అప్పటికీ అది సాధ్యం కాకపోతే మీరు నిరభ్యంతరంగా విడాకులు తీసుకోవచ్చు. ఇక మీ అత్తామామలు మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో మీ అత్తామామలు, భర్త పైన క్రిమినల్ కేసు పెట్టే అవకాశం కూడా లేకపోలేదు.

జి. బాల బ్రహ్మచారి
బి. కామ్ ఎల్.ఎల్.బి
సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్
ఫోన్: 9553908959, 9391163502



హిప్నోథెరపీ గురించి భారతీయులకు తెలియనిదేమీకాదు కాదు. మన పురాణాల్లో సమ్మోహన విద్య, యుద్ధాల్లో సమ్మోహనాస్త్రం మనకు తెలిసిందే. మోహిని తన అందాన్నే సమ్మోహనాస్త్రంగా ప్రయోగించి అమృతం దేవతలకు దక్కేట్లు చేసింది. ఆధునిక యుగంలో హిప్నోథెరపీ (సమ్మోహన విద్య) అమృత కలశంగా నేటి మానవుడికి ఉపయోగపడడమే కాకుండా... అది సత్ఫలితాలను సాధిస్తోంది.

## హెల్త్ గైడ్



# హిప్నోథెరపీ

### 'హిప్నోసిస్' అంటే ఏమిటి?

మైమరిచిన మానసిక స్థితిలో వైద్యం చేయడం ప్రాచీన కాలం నుంచి వస్తున్న వైద్య విధానరాల్లో ఒకటి. ప్రపంచమంతటా ప్రతి సంస్కృతిలో ఏదో ఒకరూపంలో ఉంటూవస్తోంది. న్యాయసమ్మతంగానే దీన్ని మౌలికమైన మనోవైజ్ఞానిక చికిత్సగా వివరించారు. ఇటీవల ఆవిర్భవించిన మనోవైజ్ఞానిక చికిత్సావిధానాలకు ఇది ఆధారంగా వుంది. ఇది వివాదాస్పద విషయం. ఇలాంటి మారిన చైతన్య స్థితులు(ఆల్టర్డ్ స్టేట్స్) వేల సంవత్సరాలుగా తెలిసిందే అయినప్పటికీ 'హిప్నోసిస్' (గ్రీకు పదం 'హిప్నోస్' అంటే నిద్ర) పదం 1840లో స్కాటిష్ వైద్యుడు డా॥ జేమ్స్ బ్రేడ్ ప్రతిపాదించాడు. కానీ ఈ పదం హిప్నోసిస్ అనుభవాన్ని సరిగా వర్ణించదు. సమ్మోహక దశ (హిప్నోటిక్ స్టేట్) అనేక విధాలుగా పూర్తిగా నిద్రకు భిన్నమైంది. మనకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న శాస్త్రజ్ఞానాన్ని బట్టి హిప్నోసిస్‌ను నిర్దిష్టంగా నిర్వచించలేము. కానీ మధ్యేమార్గంగా మానసిక భౌతిక విశ్రాంతి పొందిన మానసిక స్థితిగా చెప్పుకోవచ్చు. ఈ దశలో మన సుప్తచేతన చైతన్యవంతమైన మనసుతో సంభాషించగలుగుతుంది. హిప్నోసిస్ ఏమిటనే దానికంటే ఏమి చేస్తుందనే దృక్కోణం నుంచి హిప్నోసిస్‌ను నిర్వచించడం మంచిది. మనలో ఉన్న సత్తాను వెలికితీయడానికి విస్తృతంగా స్వీకరించిన అద్భుతమైన పద్ధతిగా భావిస్తారు. ఈ మానసిక స్థితి వ్యక్తి తనంతటతానే గానీ (సెల్ఫ్ హిప్నోసిస్) లేక మరో వ్యక్తి సహాయం తో గానీ సాధించవచ్చు. ఈ మరో వ్యక్తి సుశిక్షితుడైన వృత్తిపరమైన నిపుణుడైతే, హిప్నోసిస్ లో ఉన్న వ్యక్తిలో సత్ఫలితాలనిచ్చే విధంగా మారిన మానసిక స్థితిని వినియోగించినట్లయితే అలాంటి క్రమాన్ని 'హిప్నోథెరపీ' అంటారు.

### హిప్నోథెరపీ – విశ్లేషణ...

మనోవైజ్ఞానిక చికిత్స, కౌన్సెలింగ్ (కొన్ని సందర్భాల్లో



టాకింగ్ క్యూర్) భావోద్రేకపరమైన, మనోవైజ్ఞానిక రుగ్మతల చికిత్సనంటారు. దీని ద్వారా అనవసరమైన అలవాట్లు, అవాంఛనీయమైన అనుభూతులకు మనోవైజ్ఞానిక మెళకువలు మాత్రమే ఉపయోగించి చికిత్స చేస్తారు. అసంతృప్తికరమైన ఆలోచనాధోరణులు, అనుభూతులు, ప్రవర్తనల నుంచి తప్పించి అర్థవంతమైన ప్రత్యామ్నాయాలు క్లయింట్లకు అంటే ప్రజలకు అందివ్వడమే ఈ చికిత్స లక్ష్యం. వ్యక్తి వికాసం పెంపొందించడానికి మనలోని సత్తా సంకెళ్ళు ఛేదించడానికి ఎంతో ఉపయోగపడుతుంది. మనోవైజ్ఞానిక చికిత్స (సైకలాజికల్ థెరపి) ఎన్నో రూపాల్లో అందుబాటులో ఉంది. వీటిలో హిప్నోథెరపీ భిన్నమైంది. క్లయింటు సుప్తచేతన మనసును పరిశీలించి చికిత్స చేస్తుంది. ఆచరణలో, హిప్నోథెరపిస్టు తరచూ క్లయింటును ప్రశాంతంగా ఉండండని ఆదేశిస్తుంటాడు. తరచూ క్లయింటు ఊహాశక్తిని ఉపయోగిస్తాడు, కథలు చెప్పడం మొదలుకుని ఉపమలు, ప్రతీకలు (క్లయింటును బట్టి) అతనికి సరాసరి సూచనలిచ్చి క్లయింటులో సత్ఫలితాలనిచ్చే మార్పు తీసుకువస్తారు. సమస్యలు క్లయింటు గతంలో ఉన్నాయని భావించి వాటిని ఛేదించడానికి విశ్లేషణాత్మక మెళకులను కూడా ప్రయోగిస్తారు. కొన్ని సందర్భాల్లో క్లయింటు ప్రస్తుత జీవితం, ప్రస్తుత సమస్యలపై (హియర్ అండ్ నౌ) దృష్టి కేంద్రీకరించవచ్చు. క్లయింటులో మారాలన్న పట్టుదల ఉన్నట్లయితే (థెరపిస్టు ప్రయత్నాలపై పూర్తిగా ఆధారపడకుండా), మంచికే మార్పు వస్తుందనే విశ్వాసం ఉన్నట్లయితే ఎంతో సహాయపడుతుందని సాధారణంగా భావిస్తారు. ఇదే మంచి మార్పుకు శ్రీకారం. ఏ మెళకువ ఉపయోగించినా థెరపిస్టు చికిత్స చేస్తున్నప్పుడు క్లయింటు సౌకర్యవంతంగా వున్న అనుభూతి కలగడం బహుశా చాలా ముఖ్యమైన విషయం. హిప్నోథెరపీలో ఇది ప్రత్యేక ప్రాముఖ్యమున్న అంశం. వైద్యుడిపై విశ్వాసం వున్నట్లయితే



చికిత్స నాణ్యత ఎంతగానో పెరుగుతుంది. ఈ కారణంగానే మొదటి సెషన్ మాత్రమే క్లయింటు బుక్ చేసుకోవాలి, ఆ తర్వాతి సిట్టిగులను వారి ఇష్టానికి వదిలేయాలి. ఇతర అనేక మనోవైజ్ఞానిక చికిత్సలకు భిన్నంగా హిప్నోథెరపీని స్వల్పకాలిక విధానంగా భావిస్తారు. ఇందులోనే సత్ఫలితాన్నిచ్చే మార్పు రావాలి. ఒకవేళ మార్పు వచ్చినట్లయితే కొన్ని సెషన్లలోనే బయటపడాలి. ఆచరణలో హిప్నాటిక్ పద్ధతులను ఇతర తగిన సలహా, చికిత్సాపరమైన మెళకువలతో హిప్నోథెరపిస్టులు జోడిస్తారు. ప్రత్యేక కేసుల్లో వివిధ తరహాల నైపుణ్యాలను మేళవించి ఉపయోగిస్తున్నారన్న విషయంలో ఏదైనా అనుమానం వుందా? అయితే వారుపయోగించే పద్ధతి గురించి థెరపిస్టును నేరుగా అడిగి తెలుసుకోవాలి.

## ఎవరిని హిప్నొటైజ్ (సమ్మోహితుల్ని) చేయవచ్చు?



ఈ ప్రశ్నకు 'ప్రతి ఒక్కరినీ సమ్మోహితుల్ని చేయవచ్చున్న'ది జవాబు. కానీ, కొందరు ఇతరులకంటే హిప్నటైజ్ అవడానికి ఎక్కువ సిద్ధంగా ఉన్నారు. హిప్నటైజ్ చేసే సమయంలో ఒకరి సానుకూలత మీద కూడా ఆధారపడివుంటుంది. ఈ సుముఖత కూడా ఇతర అనేక అంశాలపై ఆధారపడివుంటుంది. లాభదాయకమైన ఫలితం పొందడానికి ఏస్థాయి తన్మయత్వం అవసరమనేది మరో ముఖ్యమైన ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానంపై కొంత భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ తన్మయత్వం వాస్తవ స్థాయి (లేక లోతు) సాధించాలనుకున్న సానుకూలమైన ఫలితాలకు ప్రత్యక్ష సామీప్యం లేదని చాలామంది పరిశోధకులు ఏకీభవిస్తారు. తగినంత సమయం ఇస్తే (ఇది ఎంతో ముఖ్యమైన అంశం) చికిత్స నుంచి ఆశించిన ఫలితం దక్కవచ్చు. మన వర్తమాన సమాజంలో సమయం ప్రత్యేక ప్రాముఖ్యమున్న విషయం. ఎందుకంటే నేటి సమాజం తమ ప్రతికోరికా చిటికెలో తీరాలని భావిస్తుంది. హిప్నోథెరపీ అనూహ్యంగా శక్తిమంతంగా పనిచేయవచ్చు. కానీ అది మాయాజాలం కాదు. కానీ సరైన దినుసులు ఉంటే, సమయం సరైనదైతే, అనువైన థెరపిస్టు దొరికినట్లయితే క్లయింటు తన



లక్ష్యాలన్నీ సాధించవచ్చు.

## హిప్నోథెరపీ వల్ల ఎవరికి ప్రయోజనం?

మళ్ళీ, ఈ ప్రశ్నకు కూడా 'అందరికీ' అన్నదే జవాబు. ఒక వ్యక్తిలోని అంతర్గత సత్తాను వెలికితీయడానికి, ఎవరూ తమ పూర్తి సత్తాను వినియోగించడం లేదన్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుంటే ఈ జవాబు అక్షరాలా నిజమే. కానీ, నిద్రాణంగా ఉన్న సత్తా ఒక్కటే కాదు. సానుకూలమైన మార్పుకోసం లోలోపలి వనరుల్ని వాడుకలోకి తీసుకురావడానికి కూడా హిప్నోథెరపీ ఎంతో ప్రభావశాలిగా ఉపయోగపడుతుంది. ఈ విషయంలో మన శరీరంలోనే స్వతహాగా ఉన్న మాన్పే సామర్థ్యాన్ని హిప్నోథెరపీతో ప్రేరేపించవచ్చు. పర్యవసానంగా హిప్నోథెరపీతో నయమయ్యే సమస్యల జాబితా చాలా సుదీర్ఘంగానే ఉంది. కానీ, మానసిక ఒత్తిడి, ఆందోళన, తత్తరపాటు, భయాలు, అవాంఛనీయమైన అలవాట్లు, వ్యసనాలు (సిగరెట్లు, మెక్కడం, మద్యపానం), సరిగా నిద్రలేకపోవడం, ఆత్మవిశ్వాసం కొరవడడం, ఆత్మ గౌరవం తక్కువస్థాయిలో ఉండడం, పరీక్షలంటే భయం, నలుగురిలో మాట్లాడాలంటే భయం, ఎలర్జీలు, చర్మవ్యాధులు, మైగ్రేన్ తలనొప్పి, ఇర్రిటబుల్ బవెల్ సింద్రోమ్ (ఐబిఎస్) వీటిలో ముఖ్యమైనవి. ఇవే కాక ఆపరేషన్లలో సాధారణ మత్తుమందులు (ఎనీస్థటిక్స్) పనిచేయని పరిస్థితుల్లో హిప్నోథెరపీ విలువైన ప్రత్యామ్నాయంగా రుజువైంది. నొప్పి నియంత్రణలో, క్రీడలు, కళాత్మక ప్రదర్శనలను పెంపొందించడానికి కూడా ఎంతో ఉపయోగపడేదిగా రుజువైంది. ఇతర సలహాపరమైన మెళకువలకు తోడుగా బాంధవ్యాలపరమైన సమస్యలను పరిష్కరించడానికి కూడా తోడ్పడుతుంది. కోపావేశాన్ని నియంత్రించే వ్యూహాల్లో కూడా ఉపయోగపడుతుందని తెలుస్తోంది. హిప్నోథెరపి ఇంకా ఎన్నో రంగాల్లో మనిషి బాధను ఉపశమింపచేసే శక్తి హిప్నోథెరపీకి వున్నా ఇది వినియోగించకూడాని సందర్భాలు కూడా ఉన్నాయి. డిప్రెస్సివ్ ఇల్‌నెస్, మూర్ఛ, సైకాసిస్ (సీజోఫ్రీనియా) ఇంకా కొన్ని శ్వాసకు సంబంధించిన సమస్యలు ఈ కోవకు చెందినవి.

## కొన్ని సర్వసాధారణమైన భయాందోళనలు...

హిప్నోసిస్‌లో 'తమపై నియంత్రణ' కోల్పోతారని ప్రజలు కొన్ని సందర్భాల్లో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కానీ హిప్నోసిస్‌లో ఎంత లోతుల్లోకి వెళ్ళినా వారెంత నిశ్చేతనంగా ఉన్నట్లు కనిపించినా నిజానికి పరిస్థితి పూర్తిగా వారి అదుపులో ఉంటుంది. వారనుకుంటే మాట్లాడగలరు (మాట్లాడకూడదనుకుంటే అలానూ ఉండగలరు). లేచి నిల్చుని వారనుకున్నప్పుడు గదివిడిచి వెళ్ళిపోగలరు. హిప్నొటైజ్ చేసిన వ్యక్తి చేత వారి నైతిక



నిర్ణయానికి వ్యతిరేకంగా లేక మతపరమైన నమ్మకాలకు విరుద్ధంగా ఏమీ చేయించలేరు. వేదిక మీద ప్రదర్శనలో అన్ని విధాల పనులు చేయించినందువల్ల ప్రజలకేర్పడిన తప్పుడు అవగాహన కారణంగా నియంత్రణ కోల్పోతారని అనిపిస్తుంది. కానీ, వేదిక మీద ప్రదర్శనలో పాల్గొనడం పూర్తిగా స్వచ్ఛంద క్రమమని (హిప్నాటిస్టుకు 'అనుమతి' ఇస్తారు) తెలుసుకోవాలి. కనుక తాము చేయబోతున్నదేమిటో తెలియని కార్యకర్త ఉండదు.

# వాత్స్యాయనం

# శృంగారయోగం

## పూర్వరంగం




డా॥ హిప్నో కమలాకర్
ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్,
పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి
సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్,
పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్
మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు,
అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.
ఫోన్: 040-27623310, 27623320, సెల్: 98491 30141


యోగా సంస్కృతిలో, సాంస్కృతిక ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించి అత్యున్నతమైన నాణ్యత వుండడం వల్ల, యోగా వేదాంతాన్ని అర్థం చేసుకుని గడిపే దంపతుల మధ్య ఖచ్చితంగా చక్కని, లోతైన భావప్రసరణ సౌకర్యం ఏర్పడుతుంది. లోతైన సంతృప్తి మనసును మగతపరిచి సుస్థిరపరుస్తుంది. అట్లాగే ఇరువురి మధ్య ప్రేమ,



పరిగణనలను ప్రోత్సహిస్తుంది. తాంత్రిక, లైంగికత ఈ ఉద్వేగాలను చైతన్యవంతం చేసి, దంపతులిరువురి మధ్యా చేతనపు స్థాయిని ఉన్నతపరుస్తుంది.

తాంత్రిక లైంగికతను ఆదికాలంలో ఋషులు, ఆధ్యాత్మిక శక్తులు గల వ్యక్తులు ఉపయోగించేవారు. నిర్యాణదశను చేరుకోవడానికి, లేదా భగవంతునిలో ఐక్యమవ్వటానికి ఈ తాంత్రిక శక్తిని సోపానంగా చేసుకున్నారు. మానవులలో లైంగికశక్తిని ఒక మౌలిక శక్తిగా గుర్తించడం జరిగింది. ఈ ప్రాచీన యోగి పుంగవులు, ఈ మౌలికశక్తి మూలాధారచక్రమైన వెన్నెముక చివరి పూసలో కుండలినీ రూపంలో నిద్రాణమై ఉంటుంది. ఈ శక్తిని లైంగిక యోగ వ్యాయామాల ద్వారా చైతన్యవంతం చేయవచ్చని ఋషులు కనుగొన్నారు. ఈ మూలాధారచక్రం నుండి శక్తిని మేల్కొలిపి, మన శరీరంలో అంతర్గతంగావున్న ఇతర మర్మచక్రాల గుండా పరివ్యాప్తం చేసి పరమహంస స్థాయికి ఎదుగుటయే మానవుని లక్ష్యంగా భావించడం జరిగింది. మోక్షసాధనకు, కైవల్యప్రాప్తికి ఇది సన్మార్గమని ఋషులు భావించారు. ఈ లక్ష్యసాధనకై తాంత్రికవాదులు కొన్ని ఆసనాల ద్వారా క్రతువులను సాగించడం రూపకల్పన చేశారు. లైంగిక క్రియ కూడా అటువంటి క్రతువుగానే తాంత్రికవాదులు భావించారు. ఉన్నతమైన ఆధ్యాత్మిక పరిజ్ఞాన సంపదను పొందటానికి లైంగిక కార్యకలాపాలు పీఠం వంటివని సూత్రీకరించారు. దీనిలో ఆధ్యాత్మికత, మతతత్వం, ధార్మికత శాతం ఎంతో అంచనావేయడం మాట ఎట్లా ఉన్నా, చేతనాపరంగా ఉత్కంఠభరితమైన లైంగికభావాలకు, శారీరకంగా అత్యుత్తమ రసస్ఫూర్తి కలిగిన ప్రబోధనాలకు ఈ తాంత్రిక లైంగికత విస్తృతమైన అవకాశాన్ని ఇస్తుంది. తాంత్రికతత్వం ప్రతిపాదించే సూత్రాలలో ముఖ్యమైనది. లైంగిక సఖ్యతకు రహస్యం లాంటిది ఏమిటంటే, ఈ క్రతువు ద్వారా ప్రతిమనిషీ తన శరీరంలో విభిన్న ప్రదేశాలను ఎలా ఉత్తేజితం చేసుకోవచ్చునో తెలుస్తుంది. అలాగే తన సహచరిణి (లేదా ప్రియురాలు, లేదా భార్య, లేదా లైంగిక క్రియలో తనతో పాల్గొనే మరొక వనిత) శరీర స్పందనలను గుర్తించి ఆమె శరీరాన్ని ఒక వాద్యపరికరంగా ఉపయోగించి భిన్నస్వరాలను, సరాగాలను పలికించవచ్చు. అందుచేత తాంత్రిక లైంగికత సూత్రాలను, కళను ఉపయోగించి, దంపతులిరువురూ తమ శరీరాల స్పందనల సంగీత ప్రియత్వాన్ని కలిసికట్టుగా పెంపొందింపజేసుకోవచ్చు.

మార్మిక మైన, పార వశ్యానుభూతిని కలిగించే లైంగికానుభూతిని సాధించడానికి, ఈనాటికీ చాలామంది ఈ తాంత్రిక లైంగికతను అనుసరిస్తున్నారు. ఈ పారవశ్యానుభూతిని పెంచుకోవడానికి, అసలు రతిలో పాల్గొననవసరం లేకుండానే ప్రయత్నించడం ఒక పద్ధతి. ఈ పద్ధతిలో వివరించబడే టెక్నిక్‌లు లైంగిక రతిలో పాల్గొనబోయే స్త్రీపురుషులిద్దరి మధ్యా చక్కని భావప్రసరణా సంబంధాలు ఏర్పడటానికి, రతికి కావాల్సిన మనోరంజకమైన పూర్వరంగాన్ని ఏర్పరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయి.

### చెట్టులా నిలబడండి...

చాలామందికి ఒక కాలిమీద నిలబడడం చాలా సులభమని అనుకుంటారు. కానీ అది అంత సులభం కాదు. ఒంటికాలిమీద పడిపోకుండా నిలబడడానికి కొంత ప్రాక్టీస్ కావాలి. ఈ విధంగా ఒంటికాలిమీద నిలబడడం ప్రాక్టీస్ చేయడం ద్వారా మనిషి తన మనసును ఒక బిందువు వద్ద కేంద్రీకృతం చేయగలడు. మన మనసు అనేకానేక ఆలోచ నల తో మూసుకుని ఉంటుంది.



ఏవేవో రూపాలు, ప్రతిరూపాలు, పనికిమాలిన ఆలోచనలతో నిండిపోయి వుంటుంది. వీటిని అదుపులో పెట్టుకుని ఒకే చర్యమీద లేదా ఒకే ఒక ఆలోచన మీద మనసు లగ్నం చేయడం మీద మనం ఎప్పుడూ ఆలోచన పెట్టం.

ఇక్కడ చూపబడిన వ్యాయామం ఈ ప్రాక్టీస్‌ను మీకు అందిస్తుంది. మీ పార్ట్‌నర్ లేదా మీ భర్తకు మీ తోడ్పాటు ద్వారా, ఈ వ్యాయామం చేయించవచ్చు.

ఇంతకుముందు చెప్పినవిధంగా ముందుకు సరిగ్గా నిలబడి ఉండటాన్ని ప్రాక్టీస్ చేసి, దాని ద్వారా తొలుత సరిగ్గా నిలబడి ఉండడంతో ఈ వ్యాయామాన్ని మొదలుపెట్టండి.






1) మీ ఎడమ పాదం మీద కుడిపాదాన్ని ఆన్చి పెట్టండి. మోకాలి వద్ద త్రికోణాన్ని చేసే విధంగా వంచండి. రెండు చేతులను చిత్రంలో చూపినవిధంగా జోడించి వుంచండి. తద్వారా మీ శరీరంలోని పైభాగంలోని బరువును బ్యాలెన్స్ చేసుకోవడం మీకు అలవాటు అవుతుంది. మీ కుడికాలు ఈ విధంగా ఆన్చి వుంచినప్పుడు ఆ పాదం కదిలి పోకుండా జాగ్రత పడండి. అలాగే మీ ఎడమకాలి మోకాలి చిప్ప వద్ద పిక్కల కండరాలు పైకి లాగి వుంచండి. ఇలా చేయడం వల్ల మీ ఎడమ కాలి మడమల మీద ఎక్కువ బరువు పడడం ద్వారా బ్యాలెన్స్ తప్పటాన్ని నివారించవచ్చు.

2) మీ సహచరుని చేతిని పట్టుకుని బ్యాలెన్స్ చూసుకుంటూ, మీ కుడి కాలిని ఎడమ తొడల దాకా పైకి జరపండి.

3) ఆ తరువాత మీ రెండు చేతులను ఇలా పైకి ఎత్తి పట్టుకోండి. ఈ దశంలో మీ సహచరుడు, మీ నడుముని పట్టుకుని బ్యాలెన్స్‌ని కాపాడాలి. అలా మీ చేతులను మీ తలమీదుగా లేపి ఉంచండి. అలాగని భుజాలను పైకి సాగదీయకూడదు. క్రమంగా మీ సహచరుని చేతులను తీసివేయమనండి. మీ అంతట మీరు స్వయంగా ఈ భంగిమలో, క్రిందికి పడిపోకుండా, తూలిపోకుండా నిలబడడం అలవర్చుకోండి. మొదట్లో కాస్త కష్టం అనిపించినా, పోనుపోను అలవాటవుతుంది. 10 సెకన్లపాటు నిలబడడం ప్రారంభించండి. క్రమంగా టైం పెంచండి.



కాలిని పైకి లాగడం...

## చెట్టులా నిలబడడం

వ్యాయామానికి ఇది కొనసాగింపు వ్యాయామమని భావించొచ్చు. ఈ భంగిమను ప్రాక్టీస్ చేయడానికి ఏకాగ్రత కావాలి. ఇది ప్రాక్టీస్ చేసే క్రమంలో మీరు, మీ సహచరుడు, క్రిందపడిపోయినా ఆశ్చర్య పోనక్కర్లేదు. యోగా వ్యాయామాలన్నిటినీ, ఏకాగ్రతతో, చలాకీగావుంటూ చేయవల్సివుంటుంది. మీ సహచరునితో కలిసి ఈ వ్యాయామాలు చేయడం మరింత రసభరితంగా వుంటుంది. ఈ వ్యాయామం మీలో పాజిటివ్ ఆలోచనలను, ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మోన్నత్యభావాలను పెంపొందింపజేస్తుంది. వారిరువురి మధ్య, అనుబంధం పెరగటానికి ఇదెంతో అవసరం కదా!





1) ముందుగా సరిగ్గా నిలబడండి. మీ ఎడమ చేతిని నడుము దగ్గర పెట్టుకోండి. మీ సహచరునితో కలిసి చేయండి. ఊపిరి పీల్చుకుని మీ కుడికాలిని ఎడమ తొడ పైభాగం వరకు తీసుకు రండి. మీ వెనుక నిలబడి ఉన్న మీ సహచరుడు కూడా ఇదే మాదిరిగా చేయాలి.

2) బ్యాలెన్స్ తప్పకుండా మీ నడుముని ఎడమవైపుకు ఉంచండి. అదేసమయంలో మీ కుడికాలిని చేత్తో పట్టుకోండి.

3) మీ కుడికాలి బొటనవేలిని పట్టుకొని మీ శరీరానికి లంబంగా, కుడికాలిని పైకంటా లేపండి. మీ వెనుకనున్న మీ సహచరుడు కూడా ఇదేమాదిరిగా చేయాలి.

ఈ వ్యాయామం చేసేటప్పుడు, ప్రతిదశలోనూ బ్యాలెన్స్ తప్పి కిందికి వాలిపోయే అవకాశం ఉంటుంది. అలాగే కాలిని పైకి ఎత్తడం ఒక్కసారిగా వచ్చేయదు. చిత్రంలో చూపిన విధంగా మీ కుడికాలిని పూర్తిగా లంబదిశలో ఎత్తాలంటే మీకు రోజుల తరబడి ప్రాక్టీస్ అవసరం. ఈ భంగిమలో 7 సెకన్లపాటు ఉండండి. ఆ తరువాత కుడికాలిని ఆసరగా తీసుకుని ఎడమవైపు ప్రయత్నించండి.



విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ
ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీఘ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

08051768266, 09708054912, 08986128295

నిజం
It's True
CRIME STORY

"సార్ కొట్టకండి సార్! నేను చెట్టుకింద కూర్చుని చేతిరేఖలు చూసి జరిగే మంచి చెడ్డలు చెబుతుంటాను. అంతకుమించి నాకు నేరగాళ్లతో ఎలాంటి సంబంధాలు లేవు సార్. కావాలంటే మార్కెట్ రోడ్డులో నా గురించి వాకబు చేయండి సార్. నా చిలక జోస్యం గురించి చాలామందికి ఒకప్పుడు తెలిసేది. ఆమధ్య నా చిలుక చచ్చిపోయింది. దాంతో చిలుక జోస్యానికి గుడ్‌బై కొట్టి చేతిరేఖలు చూసి చెబుతున్నాను. పాయలుగా కరిగిపోతుంది సార్. మస్తు దయ ఉన్నవారు సార్. అన్ని మీకు భలే ఎక్కువ సార్. మీమీద అధికారులు ఉండరు సార్. పెత్తనం అంతా మీ చేతుల్లోకి జరా వస్తాది సార్. నా పలుకుల్లో తేడా ఉంటే దేనికైనా సిద్ధం సార్!" అన్నాడు.

ఇన్‌స్పెక్టర్ నవ్వాపుకుని సెల్‌లో ఉన్నవాడిని తీసుకుని రమ్మని కానిస్టేబుల్‌కు చెప్పాడు. వారు ఒకడిని తెచ్చి నిలిపారు. వాడిని చూడగానే భల్లూ కళ్లు పెద్దవి చేశాడు.

# ఎరుపెక్కిన హస్తరేఖలు



దయగలవారు ఐదు నుంచి పదివరకు ఇస్తుంటారు. రోజు మొత్తంమీద పదిమందివరకు నా మాటలను నమ్మి వస్తారు" శరీరం పై పడ్డ లాఠీ దెబ్బలకు విలవిలలాడిపోతూ చెప్పాడు భల్లూ.

"నీ చేతిరేఖలు నీవే చూసుకుని ఎలా ఉన్నాయి, వాటి వల్ల నీకు ఏమి జరుగుతుందో చెప్పు చూద్దాం" ఇన్‌స్పెక్టర్ లాఠీతో భల్లూ చేతిని ముందుకు లాగాడు. తప్పదన్నట్లు అరచేతిని చూసుకుని "పెద్ద యమగండంలో ఇరుక్కున్నాను. పై కప్పుమీద యముడు కోపంతో కన్నెర్ర చేశాడు. కానీ పక్కనే వరుణుడు జల్లు కురిపిస్తున్నాడు. అందుకు నా మెడమీద కత్తిలాంటి గండం సల్లబడుతుంది. వరుణుడు సల్లగా సూడకపోతే నేను బతికేది లేదు. దయగల పోలీసుబాబు ఈరోజు నా మాటను నమ్మి పోరాపో అని వదిలేశారు అని రేఖలు చెబుతున్నాయి"

ఆ మాటలకు ఇన్‌స్పెక్టర్ పకపకమని తెరలుతెరలుగా నవ్వాడు.

"సరే నా చేతిరేఖలు ఎలా ఉన్నాయో చెప్పు"

కుర్చీలో కుర్చుని ఉన్న ఇన్‌స్పెక్టర్ కాళ్లదగ్గర భల్లూ నేలమీద కూర్చుని చేతిరేఖల కోసం ఇన్‌స్పెక్టర్ చేతిని తిప్పుతూ...

"అయ్యబాబోయ్ ఇది చెయ్యి కాదు, ఇయ్యన్నీ రేఖలు కావు" అని నోరు బార్లా తెరిచాడు.

"అదేంట్రా నా చెయ్యి చెయ్యి కాదా? నా రేఖలు రేఖలు కావా? మరేంటి నా చెయ్యి తెడ్డుముక్కా? నా రేఖలు కొంకిరిగీతలా?" ఇన్‌స్పెక్టర్ చేతిని విసురుగా వెనక్కి లాగేసుకున్నాడు.

భల్లూకి పచ్చివెలక్కాయ గొంతులో పడ్డట్టు అయ్యింది. తమాయించుకున్నాడు. "కోపం వద్దు సార్! మహారాజుల చేతిని మించి ఉంది సార్. ధనయోగం, సంతానయోగం, అంతెందుకు మరేమీ అనుకోనంటే మీకు ముచ్చటగా ముగ్గురు రాణులు సార్. మీరు దయగలవారు. మీముందు వెన్న బలాదూర్! గడ్డకట్టిన నెయ్యి మీ గుండెలమీద వేస్తే నలభై

"రేయ్ భల్లూ ఈ రాణా నీకు గుర్తున్నాడా? నాకు చెప్పినట్లే వీడికి చేతిరేఖలు చూసి భవిష్యత్ చెప్పావు. వాడు అది నమ్మి ఒక ఖూనీతో బాటు పెద్ద దొంగతనానికి పాల్పడ్డాడు. ఎవరిని చంపాడో తెలుసా? రియల్ ఎస్టేట్ ఏజెంటును. వాడివద్ద బ్యాగ్‌నిండా డబ్బుచూసి కత్తి చూపాడు. వాడు లొంగలేదు. కసావిసా పొడిచి బ్యాగుతో పారిపోయాడు. తీరా ఆ ఏజెంటు తీవ్ర రక్తస్రావంతో చనిపోయాడు. మాకు తెలిసిన వెంటనే వీడిని పట్టుకున్నాం. ఎందుకురా ఈ నేరాలు చేశావని అడిగితే నీవు చెప్పినందున చేశానన్నాడు. అందుకే నిన్ను తెచ్చి నాలుగు వాయించాను. అదీ అసలు కథ."

భల్లూకి తల తిరిగిపోయినట్లయింది.

గతం గుర్తుకు తెచ్చుకున్నాడు భల్లూ. నాలుగురోజుల క్రితం తనుండే చెట్టువద్దకు రాణా వచ్చాడు. ఏదో పోగొట్టుకున్నవాడిలా ఉన్నాడు. తనకు బేరాలు లేనందున కావాలని పిలిస్తే పక్కనే కూర్చున్నాడు. "అరే భయ్యా నీ చేతిరేఖలు చూడనీయ్" అంటూ చొరవగా చేతిని తీసుకుని "అరే నిన్నటివరకు దుఃఖంలో ఉన్నావు. ఈరోజు నీకు చీడల్ పీడల్ మొత్తం మటాష్ అయినాయి. నీకు ఎదురులేదు. నువ్వు పట్టింది బంగారం. ఎందుకలా పాగల్‌గాడి మాదిరి పిచ్చి చూపులు చూస్తావు. డబ్బు నీ తలుపు తట్టింది. జరా తూర్పుకు ఒక క్రోసు నడువు. అక్కడ నీకు వద్దంటే డబ్బు. నువ్వు డబ్బు చూశాక ఆ డబ్బు నీదవుద్ది. అంతపెద్ద అదృష్టం నీకోసం ఎదురుచూస్తోంది. నా మాట అబద్ధమైతే నా ముఖాన కొట్టి చెప్పు" గుక్క తిప్పుకోకుండా చెప్పాడు భల్లూ. రాణాకు ఆ మాటలు ఎంతో నచ్చాయి. వెంటనే పదిరూపాయల నోటు ఇచ్చి అక్కణ్ణించి వెళ్లిపోయాడు.

గతంలోంచి వచ్చాక భల్లూకి కంపరం పుట్టింది.

"సార్ ఏదో కడుపు జరుగక మంచి మాటలు చెబుతాను. చెడ్డచెబితే ఎవరూ ఏమీ ఇవ్వరు. ఇతన్ని ఇలా చంపెయ్యమని చెప్పి పంపలేదు. నన్ను దోషిని చేస్తే ఎలా సార్" భల్లూ కళ్లనీళ్లు పెట్టుకున్నాడు.

"అరే చుప్ ఎందుకురా అబద్దాలు నమ్మేట్టు చెప్పావు. నీవు చెప్పకపోతే నేను నిజంగా అలా క్రోసు దూరం నడిచేవాడిని కాను. అక్కడ పెద్దమొత్తం ఒకడు బ్యాగులోకి కుక్కుతూ సర్దుతూ కన్పించాడు. వాడికి డబ్బిచ్చినవాడు కారులో వెళ్లిపోయాడు. అక్కడ బ్యాగ్‌తో ఒక్కడే ఉన్నాడు. నీవు చెప్పినట్టు డబ్బు నాదవుతుందని ఆ డబ్బు చూశాక అనుకున్నాను. మరేం ఆలోచించలేదు. సర్రున కత్తి దూసాను. వాడి పీకకు రాపాడించాను. వాడు నన్ను మించిన క్రిమినల్‌లా తిరుగబడ్డాడు. వాడిని పొడిచి బ్యాగ్ తీసుకొని పారిపోయాను. అక్కడ దూరం నుంచి చూస్తున్నవారు పోలీసులకు సెల్‌ఫోన్‌లో సమాచారం అందించారు. ఈ పోలీసులు అదే రోడ్డునపడి వస్తున్నారు. పరుగెత్తుతున్న నన్ను పట్టేసుకున్నారు. ఇంత తెలిగ్గా లోగడెప్పుడూ నేను పోలీసులకు దొరికింది లేదు. నీ కారణంగా నేను సర్వం కోల్పోయినవాడినయ్యాను. నాకు నీవన్నట్టు డబ్బు కాదురా తలుపుతట్టింది. హత్యానేరం నా మెడకు బిగుసుకుంది" కోపంతో అరిచాడు. చావగొట్టేద్దామన్న కసితో చూశాడు.

"భల్లూ నీవు ఏదో చెప్పి ఇంతవరకు జనాలను నమ్మించి పొట్టపోసుకున్నావు. ఇప్పుడు నీ మాటల వల్ల ఈ క్రిమినల్ ఒకడిని చంపేశాడు. నీవు చెప్పడం వల్లనే ఆ హత్య జరిగింది"

మిగతా 28వ పేజీలో

ఈ వారం కథ

# కొంప మునిగిపాయ

– బత్తిని తిమ్మగురుడు

“ఓ నడిపోడా! నీ కొడుకు ఫోన్ చేసినాడు. ఉరికీతా రాలే” గట్టిగా కేకేసినాడు తిమ్మన్న.

“ఎంతసేపయ్యా! ఫోను చేసి” ఉరికీగా పొయ్యి అడిగి, ఫోను చేతిలోకి తీసుకుంటి.

“బాగున్నావురా పెద్దోడా! బాగా సదువుతున్నావా?”

“ఆ... బాగున్నాను. అందరూ బాగున్నారా?” అడిగాడు నా కొడుకు పెద్దోడు, హైదరాబాదులో ఇంటర్ సదువుకుంటున్న శివరాం గాడు.

“నాయ్నా! నాకు డబ్బు కావల్ల. ఓ ఐదొందల్ని మనియార్డరు జెయ్” మరోమాట లేకుండ ఫోను



పెట్టేసినాడు.

ఇప్పుడు మనియార్డరు సెయ్యాలంటే కనీసం ఐదొందలాభై గావల్ల. ఇప్పుడెట్లా? ఇంట్లో ఒక్కరూపాయి గాని లేదు. ఇప్పుడు ఎవర్ని అడగాలబ్బా!

“న్నా! పిల్లోనికి డబ్బుల్ని పంపియ్యల్లంట! ఓ ఐదునూర్లు ఉంటే ఇయి” అప్పు అడిగితి తిమ్మన్నను.

“యాడుండాయిరా నడిపోడా! నా దగ్గరగీన డబ్బులుంటే నేను మొత్తం కట్య తిప్పేద్దును కూలోల్లను పెట్టి. అవి లేక బడికిపోయే నా కొడుకుల్ని సేనికి తొలకపోతున్నా. దీనమ్మా! వాన విత్తనాలు యేసినాక, సెనక్కాయి పండేకి పడేదిలే గాని సెనక్కాయ పెరికినాక పడిసచ్య. సెనక్కాయంతా నానిపాయ”

“అవురా! ఇంట్లో ఒక రూపాయి గాని లేదా? మొన్నటి ననుండి పస్తులుంటున్నారట” అడిగాడు మంచం మీద కూర్చోమని సైగ చేస్తూ.

“ఇంట్లో డబ్బులేక శానా తిప్పలైంది. ఏం సెయ్యల్ల! ఈ వాన పట్టుకోని వారమయ్య. అట్ల పోతోంది. వానగీన రాకపోతే ఎవరో ఒకరు కూలికి పిలుస్తంఁడ్రి. నేను కూలికి పోతంటి. ఇంట్లో పూట గడిసేది” అంటి మంచం మీద కూర్చుంటూ.

“పాశం గీన తాగుతావురా? పిల్లోల్లు అత్తగారింటి కాన్నించి వచ్చింటే, మీ వదిన సేసింది” అని, “ఏమేయ్! పాశం పోస్కరా” కేకేసినాడు ఇంట్లోకి.

“అవున్రా! దీనమ్మా! డబ్బులు ఇచ్చి, ఇప్పుడు సంపక తింటున్నాయి. ఆ పొద్దు గాని తీసుకోకపోయింటే ఇప్పుడిన్ని బాధలు పడేవాళ్లం గాదు. అవి గాని పభుత్తం యెత్తేస్తాదంటావా?” అడిగాడు తిమ్మన్న.

“వాళ్లేమి పట్టించుకుంటారన్నా! వాళ్లకి ఇవ్వన్ని అవసరమా? దీన్లమీద గాని రాజకీయాలు సేస్తారు గాని, మనల్ని పట్టించుకుంటారా!?” అంటి.

“సర్లే గాని ఈ పాశం తిని, పిల్లోనికి డబ్బుల్ని యాడన్నా యెతికి, పంపియ్యి. వాడు ఊరికాని చోట బాధపడకూడదు” సెప్పి తల్యచేతిలోకి ఇచ్చినాడు.

నేను చెంబులో నీళ్లతో చెయ్యి కడుక్కోని, పాశం తింటుండగా.

“నాయ్నా! వారం వారం వస్తారే దుడ్లు ఇప్పించుకున్యేక. వాళ్ళు వచ్చినారు. ఇంటికి రావల్లంట. అమ్మ పిలుస్తోంది” వచ్చి సెప్పింది నా సిన్న కూతురు గోవిందమ్మ.

“పోయ్యొస్తానన్నా! ఆ కంపెనోడు వచ్చినాడంట” చేయి కడుక్కుంటి.

తిమ్మన్నకు పొయ్యొస్తానని సెప్పి ఇంటికి పోతుంటే గుర్తుకు వచ్చింది. కంపెనోల్లు మమ్మల్ని బానిసలుగా చేసుకుండెట్లనో. రెండేళ్ళ నుంచి ఈ బరువు మొయ్యలాకపోతున్నా.

★★★

“ఒరా సిన్నోడా! పాపకు పెళ్లి సెయ్యల్ల, ఎరుకల చెరువోల్లు పాపను సూసిపొయిరి. ఈ నాగలచవితిలోపల పెండ్లి పెట్టుకుందామంటున్నారు. ఏమన్న డబ్బు సర్దుతావా?” అడిగితి నా తమ్ముడు శేఖరుగాన్ని యాపచెట్టు కింద మంచం మీద కూర్చుంటా.

“యాడున్నాయన్నా! ఉన్న డబ్బులకు విత్తనాలు కొంటి. మళ్లీ మందులు గావల్ల. నేనే మసూరిని అడిగితే, ఇస్తానన్నాడు గాని ఇంగ ఇయ్యలే” సెప్పినాడు సిన్నోడు.

“మామా! ఎవలకి కావల్సినంత డబ్బులు వాళ్లకు అప్పులు ఇస్తాయి కొన్ని కంపెనీలు. శాన్నాలయ్యా నేను పదివేలు తీసుకొని!” సెప్పినాడు, పక్కనే ఉన్న యపచెట్టు కట్ట మీద కూర్చున్న మా అల్లుడు నర్సిగాడు.

“నాకూ, ఓ పదివేలు ఇప్పిర్రయా!” అంటి మా అల్లునితో.

“ఎప్పుడు కంతు అప్పుడు కట్టుకోవల్ల” హెచ్చరించి, జోబులోంచి సెల్లు తీసి ఎవరికో ఫోను చేసినాడు నర్సిగాడు.

“మామా! రేపు సాయంత్రం, కంపెనొల్లు వచ్చి డబ్బులిస్తారులే” సెప్పినాడు ఫోను మాట్లాడిన తర్వాత నర్సిగాడు.

“ఆ సూరిగాన్ని నమ్ముకుంటే ఇంగ అంతే! నాగ్గాని రెండు వేలు ఇప్పియ్యివై” అడిగాడు సిన్నోడు నర్సిగాన్ని.

“సర్లే” ఇంటికిపాయ నర్సిగాడు.

మరుసటి రోజు వచ్చిరి కంపెనొల్లు. ఎవరు అడిగినంత వాల్లకిచ్చిరి. యాడాడనో సంతకాలు సేపిచ్చుకుంఁడ్రి. వారానికోసారి డబ్బు కట్టల్లని సెప్పిరి. ఓ యబ్బా! వారానికోసారి గదా! కరువు పనికి మూణ్ణాళ్లు పోతే కట్టొచ్చని అనుకుంటిమి. కాని వడ్డీలతో మా పాణాలు తీస్తారనుకోలేదు. తూ! మనుషులు కారు వీళ్లు! ప్రజల రక్తం తాగుతున్నారు డబ్బులిచ్చి. ఈ వారం వారం కంతులు కట్టలేక ప్రాణాల్ని అమ్ముకోవాల్సి వచ్చింది. కాని మా ప్రాణాల్ని కొనేదెవడు!

★★★

“ఏన్నా నడిపన్నా! డబ్బు నీవు చాలా కట్టల్ల” అన్నాడు, నేను ఇంటికాడికి పోగానే ఆడ కట్టమీద కూర్చున్న కంపెనొల్ల మనిషి వెంకటయ్య. “యాట్నించి తెచ్చి కట్టల్ల, మా దగ్గరేమన్న డబ్బులు చెట్లకి కాస్తన్నాయా?” అంటి చేతిలో పైసలేక.

“డబ్బులు కట్టనంటే ఎట్లన్నా!” కోపంగా సూసినాడు ఆ మనిషి.

“సూడు యెంకటయ్యా! ఇప్పుడు డబ్బులు కట్లలేనొల్లను ఇబ్బంది పెట్టకూడదని ప్రభుత్వం సెప్పింది కదా! మర్యాదగా నీవు ఈట్నుంచి లేసిపోతే బాగుంటాది” కోపంతో హెచ్చరించినాడు అప్పుడే ఆటికొచ్చిన రాముడు. “లేదన్నా! మా పైనుండే సారొల్లు కట్టించుకోని రమ్మన్నారు” సెప్పినాడు మొండిగా వెంకటయ్య.

“నీక్కాదా సెప్పుతున్నేది” కసురుమన్నాడు రాముడు.

ఆ టయానికి యెల్లిపాయ వెంకటయ్య. కాని కొంప మునిగిపోయి చాలా రోజులయింది...!

# సంఖ్యాలజీ

నాపేరు R.NARASAIAH పుట్టినతేది తెలియదు. విపరీతమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాను. కుటుంబ బాంధవ్యాలలో కూడా సమస్యలు ఎదుర్కొంటున్నాను. దయచేసి నా పేరులో మార్పు సూచించండి.

– ఆర్.నరసయ్య, తెనాలి

R.NARASAIAH అనే పేరులో దురదృష్ట సంఖ్య 13 ఉన్నది. అందువల్ల మీకు ప్రతి విషయంలో వ్యతిరేక ఫలితాలు ఎదురవుతున్నాయి. మీ పేరును R.NARRASAAIAH గా మార్చుకోండి అప్పుడు మీ పేరులో 23వ నెంబర్ వస్తుంది. ఇది మంచి నెంబర్.

**అదృష్ట సంఖ్యలు:** 2, 5

**అదృష్ట తేదీలు:** 2,5, 11, 14, 20, 23, 29

**అదృష్ట రత్నం:** మూడు క్యారెట్ల చంద్ర కాంత మణి (మూన్ స్టోన్) ని కుడిచేతి చూపుడు వేలికి బంగారంలో గాని, వెండిలో గాని ధరించండి.

కుటుంబ, ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాను. పేరులో మార్పు సూచించండి. నా MAMILLA VISHAL పేరు పుట్టినతేది– 20-07-1963.

– మామిల్ల విశాల్

అనే పేరులో సూర్య–శుక్ర అనే వ్యతిరేక నెంబర్ కలదు. అందువల్ల మీరు వ్యతిరేక ఫలితాలు ఎదుర్కొంటున్నారు. మీ పేరును VISHAALL అని మార్చుకొని రోజుకు 23 సార్లు, 23 రోజులపాటు రాయండి. మీ జీవితం సాఫీగా సాగిపోతుంది.

**అదృష్ట సంఖ్యలు:** 3, 5, 8

**అదృష్ట తేదీలు:** 3, 5, 8, 12, 14, 17, 21, 23, 26, 30

**కలిసివచ్చే రంగులు:** నీలం, బూడిదరంగు, నలుపు

**అదృష్ట రత్నం:** రెండు క్యారెట్ల ఇంద్రనీలం (బ్లూ సఫైర్) ని కుడిచేతి మధ్యవేలికి బంగారంలో ధరించండి.

## శ్రీకృష్ణ... వెరీ స్ట్రాంగ్



జస్టిస్ శ్రీకృష్ణ... స్కూలుకెళ్లే పిల్లాడి దగ్గర నుండి ముసలివాళ్ల దాకా ఈ పేరు సుపరిచితమే... దాదాపు సంవత్సర కాలంగా వార్తల్లో ఉంటూ వస్తున్న పేరిది. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ సంఘం నాయకుడే శ్రీకృష్ణ. 10 నెలలు ఎంతో శ్రమకోర్చి 'ఆరు'సూత్రాల పరిష్కారాన్ని చూపిన ఈ మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి సంఖ్యాబలాన్ని ఓసారి పరిశీలిస్తే...

జస్టిస్ శ్రీకృష్ణ పుట్టినతేది 21-05-1941. పూర్తిపేరు BELLUR NARAYANSWAMY SRIKRISHNA అయితే, SRIKRISHNA, JUSTICE SRIKRISHNA గా మనకు సుపరిచితం. సాధారణంగా 21వ తేదీన పుట్టినవారు ఎంతో సృజనాత్మకత, చలాకీతనం, ఎంతో విజ్ఞానవంతులుగా ఉంటారు. అంతేకాకుండా వాక్చాతుర్యం వీరి సొంతం. దీనితోనే ఘనవిజయాలు సాధిస్తారు.

వీరి డెస్టినీ నెంబర్ 5 కావడం వల్ల వీరు బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుప్రఖ్యాతలు సంపాదిస్తారు. ఎప్పుడు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారు. ప్రయాణాలను ఎక్కువగా ఇష్టపడతారు. సమస్యలను పరిష్కరించడంలో చాలా వేగంగా స్పందిస్తారు.

SRIKRISHNA అనే పేరులో 25, 54 నెంబర్లున్నాయి. ఇవి మంచి నాయకత్వ లక్షణాలకు గుర్తు. అయితే కొందరు JUSTICE SRIKRISHNA అని సంబోధిస్తారు. అలా పిలవడం వల్ల ఈ పేరులో 16 నెంబర్ వచ్చి కొన్ని వివాదాలను ఎదుర్కొంటారు. కావున SRIKRISHNA అని వాడినట్లయితే వీరికి తిరుగుండదు.

**అదృష్ట సంఖ్యలు:** 1, 7, 9

**అదృష్ట రత్నం:** పగడం (3 క్యారెట్లు) ను బంగారంలో కుడిచేతి చిటికెనవేలికి ధరిస్తే మంచిది.

నా పేరు A.MUNINDRA పుట్టినతేది– 18-06-1999. ఆరోగ్యం సరిగా లేదు. స్కూలుకు కూడా వెళ్లడం లేదు. మంచం మీదే అన్నీ. దయచేసి నాకు పరిష్కారమార్గం చూపండి.

పిలిచే పేరు A.MUNINDRA లో 13 వ నెంబర్ ఉన్నది. ఆ నెంబర్ ప్రభావం వల్ల మీరు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. MUMBAI, JAIPUR నగరాల్లో బాంబ్‌బ్లాస్ట్ జరగడానికి ఇదే నెంబర్ కారణం. మీ పేరును A. MUNEENDRA గా మార్చుకొని రోజుకు 41 పర్యాయాలు, 41 రోజులపాటు రాయండి. ఇలా చేస్తే మీరు త్వరలోనే కోలుకొని ఆరోగ్యవంతులుగా తయారవుతారు. మంచి భవిష్యత్తు మీ సొంతం అవుతుంది.

**అదృష్ట రత్నం:** మూడు క్యారెట్ల పగడాన్ని బంగారంలో కుడిచేతి చిటికెనవేలికి ధరించండి.

★★★

నా పేరు SHAIK KHAJA PEER పుట్టినతేది– 21-11-1968. నేను చేసే వ్యాపారంలో విపరీతమైన నష్టాలు సంభవిస్తున్నాయి. అంతేకాకుండా ఇంటా బయటా అశాంతి. తరుచూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాను. దయచేసి నా పేరును మార్చండి.

KHAJA అనే పేరులో దురదృష్ట సంఖ్య 13 ఉన్నది. అందువల్ల మీకు ప్రతి విషయంలో వ్యతిరేక ఫలితాలు ఎదురవుతున్నాయి. మీ పేరును SHAAIK KHAJA PEER గా మార్చుకొని రోజుకు 38 సార్లు, 38 రోజులపాటు రాయండి. ఇలా అయిదు కోర్సులు పూర్తిచేయండి. మీ వ్యతిరేక ఫలితాలన్నీ తొలగిపోయి ప్రశాంత జీవితం గడుపుతారు.

408, ఉదయ వెన్సర్ అపార్ట్‌మెంట్స్, టి.సి.ఎస్ (మీనాక్షి ఇ పార్క్) వెనక, కొండాపూర్, హైటెక్ సిటీ, హైదరాబాద్–84.
సెల్: 9392426726
9703335056



పి.ఎస్.నెహ్రూ
న్యూమరాలజిస్ట్,

క్రైంస్టోరీ తరువాయి

అని ధంకా భజాయించాడు. నీవు ఈ కేసులో నేరగాడిగానే ఉంటావు. కోర్టులో నిన్ను నిలపక తప్పదు" ఇన్స్పెక్టర్ జాలీగానే చూస్తు చెప్పాడు.

"సార్ పేదరికంలో బ్రతికేటోడిని. నన్ను కేసులో పెట్టకండి. నా కుటుంబ అనాథలవుతారు" కాళ్లావేళ్లాపడ్డాడు భల్లూ.

"ఆ భల్లూని వదలొద్దు. వాడి కారణంగానే నేను ఏమాత్రం ఆలోచించకుండా హత్యచేశాను. లేకుంటే చంపి బ్యాగ్ తీసుకుని పారిపోవాల్సింది లేదు. మరోలా బ్యాగ్ చేజిక్కేది" రాణా మరింతగా గుర్రెత్తిపోయాడు.

ఇద్దరినీ వేర్వేరు సెల్‌లలోకి నెట్టేశారు.

భల్లూకి ఎందరో చెప్పారు 'తెలియని విద్యతో అందరినీ మోసపుచ్చే మాటలతో ఆశలు కల్పించడం మంచిది కాదు' అని. కానీ తాను వినలేదు. ఇప్పుడు నేరగాడిగా జైలుపాలయినందుకు కళ్లనీళ్లు పెట్టుకున్నాడు.

– యర్నాగుల సుధాకరరావు,
సెల్: 9985265313

# భవిత


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




**నేను 16-1182వ సంవత్సరంలో ఉదయం 5-55 ని॥లకు పుట్టాను. నాకు ప్రభుత్వ ఉద్యోగం ఎప్పుడు రావచ్చు?**

**- సన్నిధి శ్రీకాంత్, నంద్యాల**

మీరు అనూరాధ నక్షత్రం, తులాలగ్నంలో పుట్టారు. బుధ/రాహు దశ నడుస్తున్నది. అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అయినా 2011 మేలోగా ప్రయత్నించండి. కుడిచేతి మధ్యవేలికి ఇంద్రనీలం ధరించండి.

★★★

**నమస్తే మేడమ్. నేను 14-6-60 తేదీన, ఉదయం 4-25 ని॥లకు పుట్టాను. నాకు దయచేసి కళత్ర సమస్య, పరిష్కార మార్గాలు తెలియజేయండి.**

**- లింగం ముద్దులేటి స్వామి, కర్నూలు జిల్లా**

మీ జన్మ సమయాన్ని బట్టి మీరు దనిష్ట 3వ పాదం, వృషభలగ్నంలో జన్మించారు. ప్రస్తుతం శని/రాహు దశ నడుస్తున్నాయి. ప్రస్తుతం మీ జాతకరీత్యా అష్టమశని 2009 సెప్టెంబర్ నుంచి 2012 దాకా వుంది. ఆ కారణంగా మరియు శని, రాహు దశల కారణంగా మీకు తప్పనిసరిగా వైవాహిక సమస్యలుంటాయి.

**పరిష్కారాలు:** మీకు పడమర ముఖం పనికిరాదు. గోమేధికం వంటి రత్నం ధరించకూడదు. ప్రతి శనివారం దేవాలయ సందర్శన 19వారాలపాటు చేయండి. నీలం (మయూర నీలం) + ఎమరాల్డ్ (పచ్చ) కలిపి కుడిచేతి మధ్యవేలికి ధరించండి. శని, గురు, రాహు గ్రహాలకు జపం చేయించండి. దుర్గ గుడిలో కుంకుమ పూజ చేయిస్తే చాలా మంచి ఫలితాలు ఉంటాయి. అయితే పైన చెప్పినవన్నీ సక్రమంగా చేయాలి.

★★★

**నా పుట్టినతేదీని ఖచ్చితంగా తెలియదు. అయితే మా పెద్దవాళ్ళు చెప్పిన ప్రకారం ప్రకారం నేను 25-6-69 తేదీన ఉదయం 7-35 ని॥లకు జన్మించాను. నేను 15 సంవత్సరాల నుండి చేసిన అప్పు పెరిగిపోయింది. ఎంత ప్రయత్నించినా, ఖర్చులు తగ్గించినా ఫలితం లేదు. రాబడి అంతంతమాత్రం. ఏమి చేయాలో తెలియడం లేదు. దయచేసి మార్గం తెలియజేయండి.**

**- సనకా శ్రీనివాసరావు (శ్రీను)**

మీ జన్మతేదిని బట్టి మీది చిత్త 4వ పాదం, కర్కాటక లగ్నం అయ్యింది. ప్రస్తుతం శని/రాహు దశలు నడుస్తున్నాయి. మీకు ఏలినా టి శని నడుస్తున్నది. 2013 వరకు జాగ్రత్త అవసరం. మీరు కుడిచేతి చూపుడు వేలికి కనకపుష్యరాగం ధరించి ప్రస్తుతం ఉన్న ఇల్లు (ఆగ్నేయ దిశలో ఉంది) సరిచేసుకుని ప్రతి శనివారం దేవాలయం సందర్శన చేస్తే... 2013 దాకా ఇబ్బందులున్నా కొంతవరకు ఊరట కలుగుతుంది.

★★★

**నా పుట్టిన తేది 7-4-85, సమయం ఉదయాత్పూర్వం 12 గంటల 48 ని॥లు (తెల్లవారితే 7వ తేది). నాకు ప్రభుత్వ ఉద్యోగం ఎప్పుడు వస్తుంది?**

**- రవిచంద్ర, శ్రీకాకుళం**

మీది స్వాతి నక్షత్రం 4వ పాదం, కర్కాటక లగ్నం. ప్రస్తుతం శని/రాహు దశ నడుస్తున్నాయి. ఈ దశ 2011 సెప్టెంబర్ దాకా ఉన్నది. ఒకవైపు ఏలినాటి శని, మరోవైపు బాధకదశ వల్ల కష్టానికి తగిన ప్రతిఫలం తక్కువ. సరైన పరిహారాలు పాటించడం అత్యవసరం.

★★★

**నేను తేది 6-3-81న ఉదయం 2-40 ని॥లకు (తెల్లవారితే 6వ తేది) పుట్టాను. నాకు నా జన్మనక్షత్రం, రాశి, లగ్నం తెలియజేయండి. అలాగే నా వివాహం ఎప్పుడు జరుగుతుంది? ఎలాంటి అమ్మాయి భార్యగా దొరుకుతుంది? నా దశ, అతర్దశలు తెలపండి. నా వైవాహిక జీవితం, దాంపత్య స్థానం ఎలావుందో తెలపండి. నా జాతకం ప్రకారం ఏ రత్నం ధరించాలి? అలాగే నాకు ఏ దిశ ఫ్లాటు, ఏ ద్వారాలు పనికి వస్తాయి సవిరంగా తెలపండి.**

**- బి.సురేష్‌కుమార్, పెట్టేరు**

మీ జన్మతేదిని బట్టి మీది శతభిషం 3వ పాదం, ధనుర్లగ్నం. శని/రాహు దశలు నడుస్తున్నాయి. మీ జాతకం ప్రకారం రూబీ, పుష్యరాగం కలిపి ధరించాలి. మీకు ఉత్తర దిశ పనికిరాదు. తూర్పు, దక్షిణం పనికొస్తా యి. మీ వైవాహిక జీవితం గురించి తెలుసుకోవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకొని కలవండి. స్థలాభావం వల్ల పూర్తి వివరాలు తెలపడం సాధ్యపడదు. మీ జీవిత విశేషాలన్నీ పత్రికాముఖంగా తెలపడం సరైన పద్ధతికాదు. కనుక పర్సనల్‌గా కలవండి.

★★★

**నేను తెనాలిలో తేది 23-2-47వ సంవత్సరంలో పుట్టాను. నా భవిష్యత్తు ఎలా ఉంటుంది. నేను తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమైనా ఉన్నాయా తెలుపగలరు.**

**- షేక్ అబ్దుల్ కరీం, తెనాలి**

మీది మీనరాశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, కుంభలగ్నం. ప్రతి శుక్రవారం తప్పకుండా మసీదుకు వెళ్లండి. ఇప్పటిదాకా ఎలావుంది, భవిష్యత్తులో ఎలా ఉండబోతోంది అనే పూర్తి వివరాలు జాతకచక్రం వేసి చెప్పాలి. ఒకటి రెండు సమస్యలకు క్లుప్తంగా సమాధానం ఇవ్వవచ్చు, కాని పూర్తి వివరాలు ఇవ్వడానికి కుదరదు. స్థూలంగా చెప్పాలంటే మీ భవిష్యత్తులో ఎటువంటి మార్పు లేదు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : .............................

**పుట్టిన తేదీ** : .............................

**పుట్టిన సమయం** : ......................

**పుట్టిన ఊరు (మండలం)** : .............

**ప్రశ్న** : .............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత'

'సూర్య' ఆదివారం

*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*

*ఫ్యాక్స్: 040 2360 0024*

sunday@suryaa.com

## విజ్ఞులైన పాఠకులకు మీ పద్మజారాణి మనవి...

ముందుగా... ఈ శీర్షికను విశేషంగా ఆదరిస్తున్న మీకు కృతజ్ఞతలు. చాలామంది పాఠకులు ఫోన్ చేసి పూర్తి జాతకం అడుగుతున్నారు. పూర్తి వివరాలు లేకుండా ఇప్పటికిప్పుడు నా భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలపమని అసంఖ్యాకంగా మాకు ఫోన్లు వస్తున్నాయి. పూర్తి వివరాలు లేకుండా ఫోన్ ద్వారా జాతకం చెప్పడం సాధ్యపడదు. ఈ విషయం ఈ శీర్షిక ద్వారా పాఠకుల పలుమార్లు తెలియజేసి ఉన్నాం. మీకు పూర్తి జాతకం కావలంటే పక్కనే ఇచ్చిన కూపన్ నింపి పంపించండి. ఫోన్‌లో చెప్పడం సాధ్యపడదని పాఠకులు గమనించాలి. రోజూ వచ్చే ఫోన్ కాల్స్‌తో ఇబ్బందికి గురవుతున్నాము. దయచేసి ఫోన్‌లో జాతకం అడగకూడదని మరోసారి మనవి చేస్తున్నాను.



23-01-2011 నుండి 29-01-2011

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com

# రాశి-వాసి




## మేషం
అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆడంబరాలకోసం అధిక ఖర్చులు. స్త్రీలతో విరోధం. ఋణాలు తీర్చడానికి ప్రయత్నిస్తారు. వృత్తిలో అభివృద్ధికోసం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. పిల్లలకు ఉద్యోగ అవకాశాలు. ప్రభుత్వ ఉద్యోగులకు పని ఒత్తిడి. స్థిరాస్తి కొనుగోలుకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చిట్‌ఫండ్స్, ఇన్సూరెన్స్‌ల ద్వారా రావాలసిన ధనం చేతికందుతుంది. సేవకులకు బహుమతులు ఇస్తారు.




## తుల
(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

కుటుంబ సమస్యల వల్ల వచ్చిన అవకాశాలు వదులుకోవాల్సి వస్తుంది. వృత్తి వ్యాపార అభివృద్ధి కోసం ఋణాలు చేయవలసి వస్తుంది. నమ్మినవారి చేతిలో మోసపోయే అవకాశం ఉన్నది. కళారంగంలో ఉన్నవారికి దూరప్రాంతంలో మంచి అవకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు కలిసి వస్తాయి. కళత్ర సౌఖ్యం. అన్యస్త్రీతో పరిచయం ఏర్పడుతుంది. నివాసం మార్చుటకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు మంచి కాలం.




## వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. తండ్రి తరుపు బంధువులతో విరోధం. భార్యకు అనారోగ్యం కలుగుట వల్ల దాంపత్య సుఖం లేకపోవడం. అక్రమ వ్యాపారాలు చేసే వారికి వడ్డీ వ్యాపారులకు అధికారులతో నష్టం. పిల్లలకు ఉద్యోగ అవకాశాలు. శుభవార్తలు వింటారు. ప్రభుత్వ ఉద్యోగులకు అధికారులకు పని ఒత్తిడి. అనవసర ట్రాన్స్‌ఫర్లు కలుగుతాయి. స్త్రీలకు నూతన వస్త్ర లాభం.




## వృశ్చికం
(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

ముఖ్యమైన పనులు పూర్తి అయి అనుకున్న లాభం వస్తుంది. నూతన వస్త్ర, వాహన లాభం కలుగును. సంతానం కోరుకునేవారికి శుభవార్త శ్రవణం. మనసులో ఉన్న కోరికలు నెరవేరుతాయి. అక్రమంగా ధనం సంపాదించేవారికి ప్రభుత్వ అధికారుల నుండి కష్టాలు, అవమానాలు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.




## మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

కొన్ని విషయాల్లో సరైన నిర్ణయం తీసుకుంటారు. ఆర్థిక సంబంధ వ్యవహారాల్లో అజాగ్రత్తవల్ల నష్టపోతారు. మనసు లోని కోపాన్ని బయటపడకుండా జాగ్రత్తపడతారు. మెలకువతో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటా రు. వాహన ప్రమాదాలు జరుగవచ్చు. ఆటల పోటీల్లో విజయం సాధి స్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.




## ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ముఖ్యమైన పనులు పూర్తి అవుతాయి. భార్యతో విరోధం. అన్యస్త్రీతో పరిచయం. విద్యార్థులు వ్యసనాలపై ఆసక్తి, అతి బద్ధకం వల్ల పనులు వాయిదావేస్తారు. కుటుంబ సభ్యులతో విరోధం. చర్మసంబంధ వ్యాధులతో బాధపడతారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రి తరుపు బంధువులచే ఆర్థిక సహాయం. రక్త సంబంధీకులు దూరం అవుతారు.




## కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

పట్టుదలతో అనుకున్న పనులుసకాలంలో పూర్తి చేస్తారు. ఖర్చులు ఎక్కువ అయినప్పటికీ తగిన ఆదాయం లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగలకు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. భార్యతో విరోధం. తాత్కాలిక ఎడబాటు కలుగును. సంతానం కోరుకునేవారు శుభవార్త వింటారు. వివాహ ప్రయత్నాలు వాయిదాపడతాయి.




## మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

విందు వినోదాల్లో పాల్గొంటారు. పదునైన ఆయుధాలు, అగ్ని వల్ల ప్రమాదాలు జరుగవచ్చు. జాగ్రత్తగా ఉండాలి. మంచివారి సహాయం లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుంది. క్రీడాకారులకు విజయం వరిస్తుంది. ఆకస్మిక సంఘటనలు జరిగే అవకాశం ఉన్నది. వృత్తిలో మార్పులు. అధికారులకు లంచం ఇచ్చి పనులు పూర్తి చేసుకుంటారు. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది.




## సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

శ్రమకు తగిన ఫలితం పొందుతారు. కుటుంబ సమస్యలు పరిష్కారం అవుతాయి. వాహనలాభం. గతంలో తీసుకున్న నిర్ణయాలు మార్చుకుంటారు. ఆరోగ్య విషయాల్లో జాగ్రత్త అవసరం. పదునైన వస్తువులతో జాగ్రత్తగా ఉండాలి. చర్మసంబంధ వ్యాధులు బాధిస్తాయి. అధికారులతో విరోధం. ఋణ సమస్యలు పరిష్కారం అవుతాయి. పెద్దవారి సహాయం లభిస్తుంది. పోటీల్లో విజయం లభిస్తుంది.




## కుంభం
(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

మిశ్రమ ఆలోచనలు చేస్తారు. స్థిరాస్తులు కొనడానికి ప్రయత్నిస్తారు. బంధువుల అవసరార్థం ధనసహాయం చేస్తారు. వృత్తిలో మార్పు వస్తుంది. వ్యాపార అభివృద్ధికి అదనపు పెట్టుబడి పెడతారు. నూతన వాహన, వస్త్రలాభం. తండ్రికి వైద్యం చేయిస్తారు. కుటుంబంలో శుభకార్యాలు, విందులు వంటివి జరుగుతాయి. చర్మవ్యాధుల వల్ల బాధలు. ప్రభుత్వ ఉద్యోగులకు అవమానాలు ఎదురవుతాయి.




## కన్య
ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

ఏకాగ్రత తగ్గుతుంది. పనుల ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. విలువైన వస్తువు చేజారుతుంది. ఆర్థికసమస్యలు ఎక్కువగా ఉంటాయి. విద్యార్థులకు బద్ధకం పెరిగి చదువు ను అశ్రద్ధ చేస్తారు. క్రయవిక్రయాల్లో నష్టం కలుగుతుంది. శుభకార్యాలు వాయిదాపడతాయి. అందమైన స్త్రీలతో పరిచయం ఏర్పడుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రోత్సాహం, అభివృద్ధి.




## మీనం
(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

వ్యవహారాల్లో జయం. ఆరోగ్యం బాగుపడుతుంది. పెద్దవారితో పరిచయాలు ఏర్పడతాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. భార్యతో ఎడబాటు వస్తుంది. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వస్త్రలాభం. స్త్రీలతో పరిచయం ఏర్పడుతుంది.

## తూర్పు–పడమర

**అన్ని నిర్మాణాలకు ఉన్నట్టే ఆసుపత్రులకు కూడా నిర్దిష్టమైన వాస్తు సూత్రాలు ఉన్నాయి. ఆసుపత్రులు సరైన వాస్తు సలహాలను పాటించి నిర్మించినట్లయితే... అందులో ఉండే రోగులకు త్వరితగతిన స్వస్థత చేకూరడమే కాకుండా. ఆసుపత్రికి మంచి పేరు ప్రఖ్యాతులు లభిస్తాయి. మరి ఆసుపత్రి నిర్మాణానికి కావలసిన వాస్తు సూత్రాలేంటో చూద్దామా...**

# ఆసుపత్రులకు వాస్తు




ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన వాస్తు అనేది సరైన స్థలం ఎంపిక చేసుకోవడం దగ్గర్నుంచి ప్రారంభం అవుతుంది. మెయిన్ రోడ్లకు సమీపంలో స్థలం ఎంపిక చేసుకోవడమే ప్రధాన విషయమనుకోండి. ఆసుపత్రులకు ఈశాన్య స్థలాలు శ్రేష్ఠమైనవి. ఒకవేళ మూల స్థలాలు అందుబాటులో




లేనట్లయితే తూర్పు ఉత్తరం వైపు ముఖమున్న స్థలాలు మంచివి. చాలా సార్లు ఇవికూడా అందుబాటులో వుండవు. కనుక గత్యంతరం లేక పశ్చిమాన లేక దక్షిణం దిక్కుగా ఉన్న స్థలం ఎంపిక చేసుకుంటారు. దక్షిణం దిక్కుగా ఉన్న స్థలం కంటే పశ్చిమం దిక్కుగా ఉన్న స్థలం మేలు.



దక్షిణం దిక్కుగా ఉన్న స్థలం దొరికితే నిరాశ చెందవద్దు. అవసరమైన సంతులనంతో కూడుకున్న స్థలాన్ని ఎంపిక చేసుకోవడానికి వాస్తును జాగ్రత్తగా అనుస రించవచ్చు. ముఖ్యమైన దిక్కులకు సరైన ఖచ్చితంగా ఓరియెంటేషన్ ఉండాలి. అన్ని దిక్కులా సమానంగా ఉన్న స్థలం సర్వశ్రేష్ఠమైనది. చతురస్రంలో ప్రకృతి శక్తులన్నీ – ఉదక (నీరు), గగన (ఆకాశం), పవన (గాలి), దహన (అగ్ని), పృథ్వి (నేల) సమతౌల్యంలో ఉంటా యి. ఒక దీర్ఘచతురస్ర స్థలాన్ని ఎంపిక చేసుకున్నట్లయితే, వెడల్పుకు రెండిత లు మించని పొడవున్న దాన్ని ఎంపిక చేసుకోవాలి. స్థలం ఎంపిక చేసుకున్న తరువాత భవనం రూపకల్పన మొదల వుతుంది. స్థలం నలుదిక్కులా కనీ సం తొమ్మిదింట ఒకవంతు ఖాళీగా వదిలేయండి. రోగులు, ట్రాలీలు, స్ట్రెచర్ల రాకపోకలకు ఈ చోటును వినియోగించుకోవచ్చు. ఈ తొమ్మిదింట ఒక వంతు స్థలం లో నివాస యోగ్యం కాని లేక పైశా చ చోటుగా పరిగణిస్తారు. ఒక ఆసుపత్రికి గ్రౌండు మూడంతస్తులు బేస్‌మెంట్ ఉన్నాయని భావిద్దాం. వివిధ వెడల్పులకు వివిధ ఎత్తుల గురించి 'మనసర' ఈ విధంగా వివరించారు. వివిధ ఎత్తుల్ని శాంతిక(ఎత్తు = వెడల్పు) అని పిలుస్తారు, పౌష్టిక (ఎత్తు = 1 1/4 రెట్లు వెడల్పు), జయద (ఎత్తు = 1 1/2రెట్లు వెడల్పు), సర్వకామిక లేక ధనద (ఎత్తు=1 3/4 రెట్లు వెడల్పు), అద్భుత (ఎత్తు = వెడల్పు కు రెండింతలు) వివరించాడు. హస్త (క్యూబి ట్స్) దృష్ట్యా వివిధ వెడల్పు కొలతలు నిర్ధారి స్తారు. వాటి ఆధారంగానే భవంతి రూప కల్పన చేయవచ్చు.

కార్లు ఇతర వాహనాల పార్కింగ్‌కు బేస్‌మెంటును వినియోగించుకో వచ్చు. కింది అంతస్తులో ఛైర్మన్ గది, ఫార్మసి, రిసెప్షను, ఎమర్జన్సి విభాగం (క్యాజువాల్టి), చిన్న ఆపరేషన్ థియే టర్, ఇసిజి, ఆడియో మెట్రీ, ఎక్స్–రే, ఫిజి యో థెరపి గదులు, కన్సల్టేషన్ గదులు, లాండ్రీ, కిచెన్/క్యాం టీన్, క్లినికల్ ల్యాబ్, అల్ట్రాసౌండ్ గది, జెనరే టర్, ప్లాంటు రూము, టాయిలెట్లు, మెట్లు, లిఫ్టులు ఉండవచ్చు. వాస్తు సిఫార్సుల ప్రకారం ఆసుపత్రికి సాను కూలమైన శక్తి, కట్టుదిట్టమైన ప్రణాళిక ఎంతో అవసరం. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్పుడు ప్రాణాంత వ్యాధులు తొలిగిపోయి మ రల మంచి ఆరోగ్యం పొందుతారని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. వాస్తు, ముఖ్యం గా ఆసుపత్రుల విషయంలో పాటించినపుడు ఎంతో సహాయపడుతుంది. రోగులు త్వరగా కోలుకోవడానికి, ఆపరేషన్లు విజయవంతంగా చేయడానికి ఆసుపత్రికి మంచి పేరు రావడాని కి మార్గం సుగమం చేస్తుంది. చాలామంది నిజజీవితంలో వాస్తు అనుసరిస్తారు. కనుక ఆసుపత్రి నిర్మాణం వాస్తుపరంగా ఉంటే ఆసు పత్రి వర్గాలు, డాక్టర్ల పై వారి విశ్వాసం పెరు గుతుంది. ఆసుపత్రిని సరైన చోట నిర్మించ డం, ఆసుపత్రి బాహ్యాలంకరణ, ఆపరేషన్ థి యేటర్ల చోటు, ఎమర్జెన్సీ వార్డు, రోగుల పడ కల అమరిక, తదితర అంశాలను అధ్యయ నంపై ఆసుపత్రికి వాస్తు సలహాలు ఇస్తారు.

### ఈ దిశలు శ్రేష్ఠం...

ఆసుపత్రిలోన పశ్చిమ జోన్ ఆపరేషన్ థియేటర్ నిర్మాణానికి శ్రేష్ఠమైన స్థలం. ఆపరేషన్ థియేటర్‌లో యంత్రాలు ఇతర సామగ్రి ఈశాన్యంలో ఉంచాలి. థియేటర్ లోపల ఆపరేషన్ జరిగేప్పుడు రోగి తల దక్షిణాన ఉండాలి. ఆపరేషన్ థియేటర్, వైద్య యంత్ర సామగ్రి దక్షిణాన, నైరుతిన రోగి పడకకు పశ్చిమ దిక్కున ఉంచాలి. కన్సల్టేషన్ గదిలో డాక్టరు దక్షిణాన, పశ్చిమాన, నైరుతిన మాత్రమే కూర్చోవాలి, రోగి ఆయన ముందు కూర్చోవాలి. డాక్టర్ కన్సల్టేషన్ గది 'ఎల్' షేపులో వుండడం ఎంతో ముఖ్యం. ఈ 'ఎల్' షేపు ఈశాన్యం వైపు మాత్రమే ఉండాలి. సంస్థ అధినేతకు గానీ డాక్టరుకు గానీ తప్పక సిరిసంపదలు సమకూరుస్తుంది. పేషంటు గదికి గాలీ వెలుతురు బాగా ప్రసరించాలి. గది ఈశాన్యం వైపు తెరుచుకోవాలి. సానుకూలమైన కిరణాలు గదిలోకి ప్రవేశించి జబ్బు మానడానికి త్వరగా కోలుకోవడానికి సహాయపడతాయి.

మిగతా వచ్చేవారం

# భళారే చిత్రం










## పెన్...టాస్టిక్ డ్రైవ్

కాదేదీ పెన్‌డ్రైవ్‌కు అనర్హం.. కేకు ముక్క..అరటి తొక్క..
పిజ్జా బర్గర్... ఆటం బాంబర్.. కాలి బూటు.. కీ లాకూ..
ఏదైనా సరే... ఎప్పుడైనా ఓకే.. మొసలినెక్కి డ్రైవ్ చేయిస్తాం..
తాబేలు తోకకి తగిలిస్తాం.. కొయ్యబొమ్మలా మార్చేస్తాం..
విశాల విశ్వాన్నే చిప్‌గా చేసేసి..
గప్‌చిప్‌గా గమనాన్నే నిర్ధేశిస్తాం..
మాదేలే... రాబోయే కాలమంతా కలిసొచ్చే సాంకేతికం..
అరచేతిలోనే చూపించేస్తాం
అద్భుతమైన ప్రపంచం..

– నందూరి
























## ఫొటో కామెంట్



### డిసెంబర్ 9 – ఫొటోకు కామెంట్



రంగురంగుల బకరాలు మేము... రాజకీయాలు తెలియవు మాకు... అధిష్టానం చెప్పిన మాటే వింటాం అణుకువతో మసలుతాం... మోసాలకు మేం ఆమడదూరం... మోసగించేవాళ్లే పెడతారు మాపై బేరం...

– పులిపలుపుల సతీష్‌కుమార్, బోరబండ, హైదరాబాద్


మా చిరునామా:

**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com


(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

# సూర్య ఆదివారం

sunday@suryaa.com 30 జనవరి 2011



# భారత రాజకీయ వటవృక్షం

# ఈ వారం తారలు



# సినీ జీవితం నల్లేరు మీద నడకేమీ కాదు

## -షాజాన్



రాకెట్ సింగ్ సేల్స్‌మన్ ఆఫ్ ది ఇయర్'లో నటించిన కొత్త నటి షాజాన్ పదంసీ ఆ సినిమాలో అంతగా అందరి దృష్టిలో పడలేదు. ఎందుకంటే ఆ సినిమాలో రణ్‌బీర్ కపూర్ పోషించిన పురుష పాత్ర చుట్టూ కథ పరిభ్రమించింది. కానీ "దిల్‌తో బచ్చా హై జీ"లో అజయ్ దేవగన్ సరసన పాత్ర పోషిస్తోంది. ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్న మాధుర్ భండార్కర్ ఆమె నుంచి ఎంతో ఉన్నతమైన నటనా ప్రదర్శనను కోరుతున్నాడు. షాజాన్‌తో మాటామంతీ...

**మీమీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న విషయం మిమ్మల్ని కలవరపెట్టడం లేదా?**

లేదు. పైగా ఇదెంతో ఉత్సాహానిస్తోంది. మన నించి మంచి నటనా కౌశలాన్ని ఆశిస్తున్నారంటే అది సానుకూలమైన అంశంగా భావించాలి. నాలో ప్రతిభ వుందని భావించే కదా నాకీ పాత్ర ఇచ్చింది. ఎవరూ ఏమీ ఆశించని స్థానంలో ఉండడమంటే నాకు రోత. చిత్ర పరిశ్రమ నన్ను డేగకన్నుతో చూస్తోందంటే నేను దాన్ని స్వాగతిస్తాను. నామీద ఎవరైనా సదభిప్రాయం వెలిబుచ్చితే నాకు సంతోషమే.

**చిత్రరంగంలో చాలామంది మహిళలు తమ నటజీవితాన్ని హిట్ చిత్రంతో ప్రారంభించారు కరీనా కపూర్(రెఫ్యూజీ),ఐశ్వర్యారాయ్(ఔర్ ప్యార్ హో గయా),కాజోల్(బేఖుది) దీనికి మినహాయింపులు.**

మీరు చెబుతున్న విషయం నాకు అర్థమైంది. నాకు కొత్తల్లో అంత సులువుగా ఏమీ లేదు. నేనేమీ సినిమా కుటుంబం నుంచి వచ్చిన దాన్ని కాదు కదా! అందరు కొత్త నటుల్లాగే నేనూ పోరాడాను. ఈ పరిశ్రమలో గౌరవం పొందాలంటే కష్టపడి పనిచేయాలి. అదృష్టవశాత్తు నేను నా తల్లిదండ్రుల్ని నిరాశపరచలేదు. ఈ విషయం నాకెంతో సంతృప్తినిస్తుంది,ఎందుచేతనంటే మా కుటుంబంలో చిత్రరంగంలోకి ప్రవేశించిన మొదటి వ్యక్తిని నేను.

**ఇప్పుడు గతాన్ని చూస్తే "రాకెట్ సింగ్-సేల్స్‌మన్ ఆఫ్ ది ఇయర్"లో వేసిన స్వల్పమైన పాత్ర ఏమాత్రం మీకు సహాయపడలేదని భావిస్తున్నారా?**

ఆ అవకాశం చిత్రపరిశ్రమలో ఒక స్థానాన్ని కల్పించిందన్నది నాకు సంతోషాన్నిస్తుంది. అదెంతో అందమైన చిత్రం. ఆ సినిమా కోసం పనిచేసిన ఎవరినైనా అడగండి అదొక ప్రత్యేకమైన సినిమా అని చెబుతారు.

**అంటే ఆ సినిమా అపజయం మీపై ఎలాటి ప్రభావం వేయలేదంటారా?**

ఈ మధ్య ఇలాంటి సినిమాలు తీయడం లేదు. సినిమా అంతగా ఆడలేదన్నది ఇప్పుడు అప్రస్తుతం. కానీ ఆ సినిమాకి మంచి ప్రశంసలు వచ్చాయన్నది గమనార్హం.

# ఎంతో గాఢమైన సన్నివేశాల్లో నటిస్తున్నాను

## -ఓమి వైద్య



చతుర్ రామలింగంను కీర్తి శిఖరంపై నిలబెట్టిన 3 ఇడియట్స్ వచ్చి ఓ ఏడాదిపైగా అయ్యింది. లాస్ ఏంజిలీస్‌లో ప్రజారోగ్యంలో పిహెచ్‌డి పూర్తిచేస్తున్న అర్థాంగి మీనల్‌ను కలుసుకుని కాలం గడిపింది చాలా తక్కువ. అమెరికాకు వెళ్ళి క్రిస్మస్ న్యూ ఇయర్ ఆమెతో గడిపి ఎంతో పులకించిపోయాడు. ఆమె పిహెచ్‌డి చేస్తున్నప్పటినుంచీ ఆమెను కలుసుకుని వేడుక చేసుకోవాలని కుతూహలంగా ఎదురుచూస్తున్నాను. రాబోయే రెండు చిత్రాల్లో నటిస్తూ టెలివిజన్ షోలకు, అవార్డు కార్యక్రమాలకు ఏంకర్‌గా నేను పని చేస్తున్నందువల్ల నా భార్య ముంబైలో ఎక్కువ కాలం గడపలేకపోయింది అంటున్నాడు వైద్యా. ప్రస్తుతం తన రాబోయే హాస్య చిత్రం" దిల్ తో బచ్చాహై జీ" ప్రచారం చేస్తున్న నటుడు తను చేసిన పాత్ర గురించి తన భయాందోళనలు వెలిబుచ్చుతున్నాడు. కానీ మాధుర్(భండార్కర్) ధైర్యంగా ఉన్నాడు. అందుకే నేను ఒప్పుకున్నాను. కానీ ఆ సన్నివేశాల్లో నటించడం అంత సులువేమీ కాదు. మెరుగుదల తీసుకురావడం కోసం అనుకోకుండా సంభాషణల్లో మార్పులు చేస్తారు. వాటిని సానబట్టడం కోసం టైం తీసుకుంటాడు. ఒక ఏడాదిగా హిందీ నేర్చుకుంటున్నాను. కానీ కొత్త పదాలు సరిగ్గా ఉచ్ఛరించడానికి సమయం పడుతుంది. పైగా నేను మిలింద్ అనే మరాఠీ పాత్ర పోషిస్తున్నాను. కనుక కొన్ని సన్నివేశాల్లో మరాఠీలో మాట్లాడాలి అని వివరిస్తున్నాడు వైద్యా. ఉచ్చారణలో ఏదైనా తప్పుంటే డబ్బింగులో సరిదిద్దుకోవచ్చు అంటున్నాడు వైద్యా. మూసపోతగా హాస్య పాత్రలు వస్తున్నందుకు వైద్యా బాధపడ్డంలేదు. "దిల్‌తో బచ్చా హై జీ"లో నిజంగానే గాఢమైన సన్నివేశాల్లో నటించాడు వైద్యా. ఆసక్తికరమైన విషయమేమిటంటే వైద్యా సుశిక్షితుడైన ఎడిటర్ కూడా. ఓ రెండు లఘు చిత్రాలకు దర్శకత్వం వహించాడు కూడా. చిత్రనిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాల వల్లే నటనా సామర్థ్యాన్ని కూడా పెంపొందించు కోగలిగాడు వైద్యా.





# ఎడిటర్‌తో... ముఖాముఖి

**రాష్ట్రంలో ఇటీవల నెలకొన్న రాజకీయ శూన్యత బీసీ కులాలవారి రాజకీయ ఎదుగుదలకు చక్కని అవకాశం కల్పిస్తున్నది. అయితే, కొత్త పార్టీ పెట్టినా అందులో రెండు అగ్రకుల పార్టీలలో ఉన్న బీసీ నేతలే కొత్త అవకాశాలకోసం వచ్చి చేరవచ్చు. వారితో బడుగులకు సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన లక్ష్యాలు నెరవేరగలవా?**

**– బత్తుల అప్పారావు, తాడేపల్లి గూడెం**

మార్పు ఉన్న పళంగా ఊడిపడేది కాదు. ఆయా స్థల కాలాలను బట్టి, సామాజిక పరిస్థితుల ఆధారంగా ఒక క్రమపద్ధతిలో వస్తుంది. దీనినే పరిణామక్రమం అంటారు. ఈ క్రమం అన్ని సమాజాలలో అంతటా ఒకే వేగంతో సంభవించదు. మన పొరుగునున్న తమిళనాడులో ఏనాడో బీసీల పాలన వచ్చింది. కొన సాగుతున్నది. మన రాష్ట్రంలో ఇప్పటికీ అగ్రవర్ణాల ఆధిపత్యమే. బీసీ నేతలు అగ్రవర్ణ పాలకులిచ్చే పదవులతో సంతృప్తి చెందుతున్నారు. బీసీల పార్టీ అవతరించిన తర్వాత సహజంగా అందులో ఈ నేతలదే పైచేయి కావచ్చు. అది ఒక దశ మాత్రమే. ఆ తర్వాత అందులోనూ కొత్త శక్తులు దూసుకు వస్తాయి.

**తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమం దశాబ్దాల తరబడిగా సాగుతున్నది. ఇప్పుడు నెలకొన్న ఉద్రిక్తత రీత్యా విద్యార్థులు పరీక్షలను, ప్రజలకు ఏదో ఒక మేరకైనా సంక్షేమ పథకాలు అందిస్తామంటూ ప్రభుత్వం జరుపుతున్న రచ్చబండ కార్యక్రమాలను బహిష్కరించడం వల్ల ఆయా వర్గాలవారు నష్టపోవడం లేదా?**

**– సరికొండ సత్యవతి, సంగారెడ్డి, మెదక్ జిల్లా**

నిజంగానే రాష్ట్రంలోని ఉద్యమాల వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారు. తెలంగాణలో విద్యా సంవత్సరాన్నే కోల్పోయే స్థితి సంభవించింది. అయితే ఒక అతి పెద్ద లక్ష్యంగా వారు భావిస్తున్న దాని సాధన కోసం చదువులను పక్కనపెట్టి వారు చేస్తున్న త్యాగం అంత ఇంత అని చెప్పనలవి కానిది. వీరిలో అత్యధిక శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన బడుగు బలహీన వర్గాల విద్యార్థులు. ఎందుకంటే అగ్రవర్ణాల విద్యార్థులు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు ముఖం చాటేయడం ప్రారంభించి చాలా కాలమైంది. రచ్చబండకు ఉద్యమకారుల వల్ల ఆటంకం కలిగితే ఆ ప్రయోజనాలను వేరే పద్ధతిలో లబ్ధిదారులకు అందేలా ప్రభుత్వం చూడాలి.

**స్విస్, జర్మనీ తదితర బ్యాంకుల్లో దాచుకున్న భారతీయుల ధనాన్ని వెనక్కి తెచ్చి ఇక్కడే పెట్టుబడులు పెట్టించగలిగితే మన పాలకులు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల కోసం పాకులాడవలసిన అవసరం ఉండదు గదా?**

**– గొర్లె సూరిబాబు, శ్రీకాకుళం**

విదేశీ బ్యాంకులలోని నల్ల ధన రాశులను వెనుకకు రప్పించి దేశాభ్యున్నతికి ఖర్చు పెట్టడం ఎంతైనా హర్షించదగిన చర్య. అయితే, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు దానికి సంబంధం లేదు. పెట్టుబడులతో బాటు ఆధునిక సాంకేతిక నైపుణ్యం వస్తుంది. ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. అందుచేత దేశాభివృద్ధికి ఈ రెండూ దేనికదే అవసరం.

**ఒకరికి పదవి ఇస్తే పలువురు అసమ్మతి బాట చేపడతారేమో అనే భయంతో కాంగ్రెస్ అధిష్ఠానం రాష్ట్రంలో ఎంతకాలం పాటు పదవుల పంపకాన్ని వాయిదా వేయగలుగుతుంది?**

**– కొయ్య శ్రీనివాస్ రెడ్డి, విశాఖపట్నం**

కెరటాలు ఆగితే స్నానం చేయొచ్చు అనుకోవడం వంటిది ఇది. అసమ్మతి ఎప్పుడూ ఉంటుంది. పదవులు దక్కనివారికి కూడా నచ్చచెప్పి వెంట నడిపించుకోవడమే నాయకత్వ సామర్థ్యం అనిపించుకుంటుంది.

ఎడిటర్‌తో... ముఖాముఖి

**సూర్య ఆదివారం,**
**సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22,**
**రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,**
**హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్'ఛ్' | 5 |
| హ్యూమరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| పల్లె........ | 9 |
| సిని'మాయా'లోకం......... | 10 |
| శతమానంభవతి......... | 10 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ........... | 16 |
| హెల్త్‌గైడ్...... | 21 |
| వాత్సాయనం...... | 22 |
| తెలుసుకోండి'లా'...... | 24 |
| జిహ్వ...వహ్వ ....... | 25 |
| క్రైంస్టోరీ........... | 26 |
| ఈ వారం కథ.... | 27 |
| సంఖ్యాలజీ.... | 28 |
| భవిత............... | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


# హాయ్...

**ఆకట్టుకున్న మోడీ కథనం...**

నరేంద్ర మోడీ ముఖ చిత్రంతో వచ్చిన సూర్య ఆదివారం మమ్మల్నెంతగానో ఆకట్టుకుంది. ఎప్పటిలాగే శీర్షికలన్నీ మమ్మల్ని మంత్రము గ్ధుల్ని చేశాయి. దిన పత్రికలకనుబంధంగా వస్తున్న ఆదివారాలన్నింటిలో సూర్యాదే తలమా నికంగా ఉన్నదని చెప్పక తప్పదు. క్రమంగా కొత్త శీర్షికలను ప్రవేశపెడుతున్న ధోరణి కూడా ఆసక్తి కరంగా ఉంది.

– పిన్నబోయిన శైలజ, బూర్గుపల్లి, తూ.గో.జిల్లా

---

**కావలసింది సింగిల్ విండో పద్ధతి**

దేశం ఆధునిక యుగంలోకి ప్రవేశించాలంటే, సుభిక్షంగా ఉండాలంటే అనివార్యంగా పరిశ్ర మలు వర్ధిల్లాలి, పారిశ్రామిక ప్రగతి సాధించి తీరాలి. స్వాతంత్ర్యం వచ్చి 60 ఏళ్ళు దాటినా, పంచవర్ష ప్రణాళికలు అమలవుతున్నా, పారిశ్రా మికీకరణ పాక్షికంగా, మందకొడిగా వుంటూ వస్తోంది. ఇలాంటి తరుణంలో నరేంద్ర మోడీ గుజరాత్‌లో సర్వతో ముఖాభివృద్ధికి దీక్ష బూని పారిశ్రామిక రంగంలో అనూహ్యమైన ప్రగతికి శ్రీకారం చుట్టారు. సింగిల్ విండో పద్ధతి ద్వారా పరిశ్రమలు నెలకొల్పడంలో నూతన వరవడిని ప్రవేశపెట్టాడు. ఫలితంగానే దేశం నలుమూ లలనుంచీ ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలకు గుజరాత్ కూడలిగా,గమ్యంగా మార్చడంలో మోడీ కృతకృత్యులయ్యారు . ఈ విషయాలను కళ్ళకు కట్టినట్లు వివరించిన ముఖపత్ర కథనం వెలువరించినందుకు సూర్యకు కృతజ్ఞతలు.

– పిట్ల ప్రకాశ్ గౌడ్, టప్పా చబూతరా, ఓల్డ్ సిటీ, హైదరాబాదు.

---

**సూర్యది అనితర వైవిధ్యం**

ప్రతి దిన పత్రికా సుప్రసిద్ధులైన సినీ నటుల విశేషాలు ప్రచురిస్తుందే గానీ కొత్త తారలు




వారి అనుభవాలను అంతగా వెలుగులోకి తీసు కురావాలన్న ఆలోచన వాటికి రాదు. దీనికి భి న్నంగా మీ ఆదివారం ప్రత్యేక అనుబంధం నూతన నటీనటులు వారి,జీవిత విశేషాలు, తొలిదశ నటనానుభవాలు ఆసక్తికరంగా వివరి స్తున్నాయి. సినీరంగప్రవేశం చేయడం ఎంత కష్టసాధ్యమో సగటుపాఠకుడికి బోధపడు తుంది. రాజకీయ రంగంలో అవినీతి, లంచ గొండితనం బంధుప్రీతి, నేటి సమాజాభివృద్ధి కి ప్రధానఅవరోధాలుగా ఉన్నాయి. వీటిని దూరంగా ఉంచి ఒక సమాజాన్ని , కొత్త రాజ కీయ పాలనా వ్యవస్థను నెలకొల్పిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుంది. ఈ అపూర్వ పరి ణామాన్ని ముఖపత్రకథనంగా ప్రచురించిన ఘనత సూర్యాకు మాత్రమే దక్కుతుందంటే తొందరపాటు కాదనుకుంటాను. ఇక వైద్యం విషయంలో మీరు ప్రచురిస్తున్న ఆల్టర్నేటివ్ థెరపీ ఇంగ్లీషు వైద్యం వల్ల తలెత్తే చెడుప్రభావా ల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి ఎలా ఉపయోగపడతాయో తెలియజేస్తుందుకు కృతజ్ఞతలు.

– సత్యదేవర సుకుమార్ రెడ్డి, గ్రా॥ నడింపల్లి, మహబూబ్ నగర్ జిల్లా

---

## నవకవిత్వం

**మృగాడు**

తానొక మనిషినని భ్రమ పడుతున్నాడు...
అతడెవరో అతనిని చదివితేగాని మనకు
తెలియదు!
అపరిమిత బద్ధకస్తుడు ఉపమానం లేదు.
రావాలంటాడు తిండి కూడా కాళ్ళ దగ్గరికే
సోమరితనంతో వెలగబెడతాడు పెద్ద దర్పం
పదిమందిలో పెత్తనం తనదేనంటాడు!
అతడే రారాజని గర్జిస్తాడు!
కాఠిన్యాన్ని క్రూరత్వాన్ని అతని కళ్ళు
సంతరించుకున్నాయి. అవసరమున్నా లేకున్నా
చంపి కుళ్ళ పెడతాడు చిరుతలా..!
మరగబెట్టి మరీ ఆరగిస్తాడు కవోష్ణ రుధిరాన్ని
విచక్షణారహితంగా పెద్ద పులినంటాడు!
మీసాలు మెలివేసి తిరుగుతాడు.
ఎంతటి విషమూ అతడ్ని ఏమీ చేయలేదు
చిలువను మింగిన మకరం మాదిరి.
అతడి నైజం మాత్రం పోనిచ్చుకోడు.
నోరుతెరుచుకునే నిద్రిస్తాడు ఆశకు
అంతే ఉండదు.!
ఎవరూ పసిగట్టలేరు అతడి వీక్షణ ఎప్పుడూ
నగ్నమే. కామవాంఛకు అంతేలేదు
శృంగారకేళి అతడి ఇంటిపేరు.
రెప్పపాటు కాలంలో మారుస్తాడు అతివలను
తరచుగా, కందువాలులా మనసుని
మారుస్తాడు సులువుగా ఊసరవెల్లిలా!
ఎవ్వరి ఆర్తనాదాలూ అతడి చెవి సోకవు
వినపడినా పెడచెవిన పెడతాడు మదమెక్కిన
కరిలా!
అతడసలే మర్కటం. మీదు మిక్కిలి సురాపానం
కొండికుట్టి, ముల్లు గుచ్చుకుని, పిచ్చెక్కిన
ముచ్చు!
అతడి ఊహను ఏమని తెలిపేది...
అతడి భ్రమణం మతిచెడి పుట్టించిన బ్రహ్మకైనా
తెలుసునా?
మరి అతడెవరు?
మడిసి అందామంటే... మనీషులకు అవమానం
మృగం అందామంటే... జంతు జాతికే నీచం
మరేమిటి...? ఎవరతడు..?
నిఘంటువులో లేని మాట మాట్లాడి ఎందుకు
విసిగిస్తావు?
ఓవరాల్‌గా అతడొక మృగాడు.. దట్సాల్!

– ఎస్.ఎస్.ఆర్.కె. గురుప్రసాద్

# ఫన్..ఛ్


త్వరలో ధరలు తగ్గుతాయి
?
ఎన్నికలకు ముందా సార్!


కాంగ్రెస్ నుండో, జగన్ పార్టీ నుండో టికెట్ ఖాయమైనట్టుందేమో!
బాబు సభల్లోనే సూరి వార్త —భానుమతి


అక్కడ కూడా ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమిస్తున్నారేమో!
భూగోళానికి రెండో సూర్యుడు
నారు

# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

### రామ్ 'గొప్పల్' వర్మ

చాలారోజుల తర్వాత బోరుకొట్టి ఏం చేయాలా అని ఆలోచిస్తూ భేతాళుడు చెట్టుమీదనుండి అల్లంత దూరం నుండి యమహా బైక్ మీద దూసుకువస్తున్న విక్రమార్కుడి వెనకసీటు మీదకు అమాంతం దూకి 'విక్రమార్కా అలా షంషాబాద్ దాకా సరదాగా వెళ్లొద్దాం... అంతదాకా నీకు బోర్ కొట్టకుండా ఓ సమస్యను చెబుతాను దానిని నీవు తెలిసి కూడా చెప్పకపోయావో నీకు రక్తచరిత్ర సినిమాను కట్టేసి మరీ చూపిస్తా' అనగానే విక్రమార్కుడు చిరాగ్గా 'నేను వద్దన్నా నువ్వు వినవు కదా...కానీ నీ సోది' అనగానే భేతాళుడు ఈ మధ్య సంచలనాలకు మారుపేరైన ఓ సినీ దర్శకుడు హఠాత్తుగా ఓ సినిమాలకు విరుద్ధమైన రూట్‌లో ఓ సినిమా తీస్తానని ప్రకటించాడు. పైగా ఆ సినిమాలో నటించబోయే ఏ ఒక్క నటీనటులకు, సాంకేతిక వర్గాలకు తాను ఒక్క నయాపైసా చెల్లించనని...పైగా ఆ సినిమాను కేవలం ఐదురోజుల్లోనే తీసిపారేస్తానని...ఆ సినిమా విడుదలయ్యాక వచ్చిన లాభాలను తర్వాత తన సినిమాలో నటించేవారికి ఇస్తానని ప్రకటించేశాడు. ఇవన్నీ సాధ్యమేనా? అతనికి ఇలాంటి ఆలోచన రావడానికి గల కారణమేమిటి?అనగానే విక్రమార్కుడు 'ఏ ముంది ఆ డైరెక్టర్‌కు గతంలో సినిమాలు హిట్ అయిన రికార్డు ఉంది. ఆ తర్వాతనుంచి అతని సినిమాలలో ఏమీ ఉండదని ప్రేక్షకులు ఆలస్యంగానైనా గ్రహించేశారు. అందుకని ఏదో ఒక పబ్లిసిటీ చేసి తన సినిమాలకు జనాన్ని రప్పించుకోవడానికి కోట్లు ఖర్చుపెట్టకుండా ఇటువంటి సంచలనాలను ప్రకటిస్తే టీవీ ఛానల్స్ వాళ్లకు పనిపాటా ఉండదు. ఇటువంటి అంశాలను సామాన్యుల సమస్యల కన్నా బాగా ప్రచారం చేస్తారు. దాంతో ఆ సినిమాకు కోట్లు ఖర్చుపెట్ట కుండానే ఉచిత పబ్లిసిటీ లభిస్తుంది. దాంతో తొలివారం రోజుల్లోనే ఆ సినిమాకు పెట్టిన ఖర్చులు వచ్చేసి లాభాలు కూడా వచ్చేస్తాయి. ఇక ఆ సినిమా ఆడకపో యినా ఫర్వాలేదు. ఇలాగే తదుపరి చిత్రం కూడా అసలు కెమెరాలు ఉపయోగించ కుండానే గాల్లో సినిమా తీసేస్తానని ప్రకటించినా ఆశ్చర్యపడనవసరం లేదు. ఇలాంటి పబ్లిసిటీ మరొకరికి చాతకాదు. కేవలం అతడొక్కడికి మాత్రమే జనం పల్స్...మీడియా వీక్‌నెస్ బాగా కనిపెట్టి ఇలా ఎప్పటికప్పుడు సంచలనాలు సృష్టిస్తుంటాడు.' కాబట్టి అతని సినిమాకు నష్టం వచ్చే ఛాన్సే లేదు.తప్పకుండా జనాలు తిట్టుకుంటూనే ఒక్కసారైనా చూస్తారు. అది అతని ప్లాను... అని సమా ధానం చెప్పగానే భేతాళుడు మౌనంగా టార్జాన్‌లాగా మర్రిచెట్టు ఊడలను పట్టుకుని మళ్లీ చెట్టు ఎక్కి మాయం అయ్యాడు.

– నందూరి రవిశంకర్

## పేరడి-గారడి

### 'నువ్వునాకు నచ్చావ్' సినిమాలోని నా చెలియ పాదాలు అనే పాటకి పేరడీ...

నా చెలియ పాదాలు... ఏనుగు కే పాటాలు
తాను పలికితే చాలు సృష్టి అతిపాతాలు
**పల్లవి:** ఓ నవ్వు చాలు ఎంతెంతో వణుకు వస్తూ
అల్లుకుంటుంది
తనువంత దిగులు... మనసంతా గుబులు నాలో
చొచ్చుకుంటుంది
ఆ దొంగ కాళ్ళ ఓ లుక్కు చాలు... పరుసే
నిలవనంటుంది
పాపుల్లలోని గిష్టులుగా మారి నన్నే ఏడిపిస్తుంది
పట్టపగ లెవరైనా రాక్షసిని చూస్తారా...
తన రూపు చూపిస్తా... భయపడక చస్తారా...

॥ఓ నవ్వు చాలు॥

**చరణం:** గుండెల్లో గుడ్లగూబలా... ఎండల్లో
ఎండు మిరపలా
కొండల్లో కొండ చిలువలా పాకుతున్న
లయలో...
గుమ్మంలో దిష్టిబొమ్మలా... కొమ్మల్లో
కొండముచ్చులా
మల్లెల్లో మసిబొగ్గులా... ఆమెకెన్ని హొయలో...
అలా నడిచి వస్తుంటే గుంతల మయం
బలయిపోనీ మనిషుంటే మనిషే అనం

॥ఓ నవ్వు చాలు॥

– బొడ్డు మహేందర్
చెన్నూర్, ఆదిలాబాద్ జిల్లా
ఫోన్: 9963427242

### ఫర్లేదు లెండి..!



"మా ఆవిడకు ఎలావుంది డాక్టర్?" అడిగాడు పరమానందం.
"క్రిటికల్ కండిషన్. గుండె దిటవు చేసుకోవాలి" చెప్పాడు డాక్టర్ పరమేశం.
"ఏం?" అన్నాడు పరమానందం
"ఇంకా రెండు, మూడు రోజులే బతుకుతుంది" చెప్పాడు పరమేశం.
"పోనీలెండి. ఇంత కాలం భరించాను. రెండ్రోజులు ఆగలేనా" లోలోన సంబరపడిపోతూ చెప్పాడు పరమానందం.

– టి. శివసాయిశ్రీరాం, భాకరాపేట, చిత్తూరు జిల్లా

### తొందరెందుకు?

డిటేపర్... బొమ్మలు- మధు

**సుబ్బులు:** డియర్ ఈ ప్రేమికుల రోజున మనిద్దరం పెళ్లిచేసుకుందాం.
**చెన్నయ్య:** తొందర పడొద్దు. మళ్లీ వచ్చే ప్రేమికుల రోజున చేసుకుందాం.
**సుబ్బులు:** అంతవరకు ఎందుకు ఆగాలి?
**చెన్నయ్య:** ఈలోపు మా ఆవిడకు విడాకులు ఇచ్చేస్తాను.






# రామావతారం

(గతవారం తరువాయి)

**వివరణ:** ఈ సమయంలో ఆహా ఏమి ఔదార్యం ఇది రాముడి శీలవైభవంను చాటుతోంది. ఇక్కడ రాముడు ఆదర్శ శతృవుగా వ్యక్తమవుతున్నాడు. మరుసటిరోజు యుద్ధం మొదలైంది. రావణుడు బాణాలను తీవ్రధాటితో వేస్తున్నాడు. అయినా రాముడు చలించలేదు. రావణుడిపై శరపరంపర కురిపిస్తూ రాముడు అలసిపోవడాన్ని అగస్త్య మహర్షి చూశాడు. రాముడి దగ్గరకు వెళ్ళి "రామా అతిరహస్యమైన, వైభవోపేతమైన స్తోత్రం శత్రువులను సంహరించడానికి ఉపయోగపడుతుంది అదే 'ఆదిత్య హృదయం'" అని శ్రీరాముడికి స్తోత్రం వినిపించాడు.

శ్రీరాముడు ఆదిత్య హృదయం పఠించగానే అలసట అదృశ్యమైపోయింది. ఉత్సాహం ఇనుమడించింది. సూర్యభగవానుడు శ్రీరాముడిని ఆశీర్వదించాడు. రామరావణులు భయంకరంగా కోపాలను ప్రయోగించసాగారు. ఇంతలో 'యాతవి' శ్రీరాముడిని సమీపించాడు, బ్రహ్మాస్త్రం ప్రయోగించమని చెప్పాడు. శ్రీరాముడు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించాడు. అది భయంకరంగా ముందుకు దూసుకుపోయి దశకంఠుని వధించి తిరిగి వచ్చి అమ్ముల పొదిలో చేరింది రావణుడు మరణించాడు.



దేవతలు పుష్పవృష్టిని కురిపించారు. రావణుడికి కర్మ చేయడానికి విభీషణుడు నిరాకరించాడు. శ్రీరాముడు విభీషణునికి నచ్చచెప్పి అతనిచేత కర్మ జరిపించాడు. అంతవరకు అశోకవనంలో చెరలో ఉన్న సీతను సగౌరవంగా శ్రీరాముని సన్నిధికి తీసుకువచ్చారు. ఆ సమయంలో శ్రీరాముడు తన మనస్సులో తాను రావణుడి రాజ్యంలో ఇంతకాలం వసించిన సీతను స్వీకరించడం నగరంలోని జనులకు సమ్మతం కాదేమోనని భావించాడు. శ్రీరాముడి విముఖతను చూసి సీత విలపించింది. సీత వెంటనే తరుణోపాయం తెలియక వెంటనే లక్ష్మణుడితో "లక్ష్మణా చితి రగుల్చు" అని అన్నది. పెద్దల మాటను నిరాకరించలేని లక్ష్మణుడు చితి రగిల్చాడు. సీత చేతులు జోడించి తన పాతివ్రత్యం నిరూపించుకోవడానికి అగ్నిదేవుడికి నమస్కరించి అగ్ని ప్రవేశం చేస్తూ తన మనస్సులో నా హృదయం శ్రీరాముడి నుంచి క్షణమైనా దూరం కాకుండా ఉన్నది సత్యమైతే లోక సాక్షి అయిన అగ్నిదేవుడు నన్ను అన్ని విధాలా రక్షించుగాక అని అగ్నిలో ప్రశాంతంగా ప్రవేశించింది. అందరూ చూస్తుండగానే అగ్నిదేవుడు సీతమ్మను తన ఒడిలో కూర్చోపెట్టుకుని రాముడి ఎదుట ప్రత్యక్షమయ్యాడు. సర్వలోక సాక్షి అగ్నిదేవుడు శ్రీరాముడితో ఇలా అన్నాడు. "రామచంద్రా ఈమె నీ భార్య జనక పుత్రి సీతాదేవి ఏ పాపం తెలియని పుణ్యశీల" అన్నాడు. ఆ మాటలు విన్న శ్రీరాముడు వెంటనే అమితానందభరితుడై "సీతా నీ మనస్సు సదా నా యందే ఉంటుంది" అని అప్రయత్నంగా అన్నాడు. "'విదేహి' రాజకుమారి అయిన సీత హృదయం సదా నాలోనే ఉందని నాకు తెలుసు. ఆమెకు అన్యవిషయ చింతన ఎరుగదని నాకు తెలుసు. నా మాట అనుసరించి జీవిస్తుంది" అని రాముడన్నాడు. శ్రీరాముడు సీత శీలాన్ని శంకించలేదు. ఇతరులను దృష్టిలో ఉంచుకుని సీతాదేవి ఖ్యాతిని ఇనుమడింప చేయడానికి రాముడిలా ప్రవర్తించాడు. సీతా దేవి పాతివ్రత్యం నిరూపించుకోవడానికి రాముడిలా ప్రవర్తించాడు. శ్రీరాముడితో అగ్నిదేవుడు "సీత అతి పవిత్ర వనిత. ఆమె వలన నేను పవిత్రుడినయ్యాను" అని శ్రీరా ముడితో అన్నాడు. సీతాదేవిని శ్రీరాముడికి అప్పగించాడు. వెంటనే శ్రీరాముడు రెట్టించిన ఆనందంతో సీతాదేవిని స్వీకరించి అందరికీ సంతోషం కలిగించాడు. రాముడి ఆజ్ఞతో లక్ష్మడు లంకా రాజ్యానికి విభీషణుడిని పట్టాభిషిక్తుణ్ణి చేశాడు. అప్పుడు కొత్తగా లంకాధిపతి అయిన విభీషణుడు వినయంగా పుష్పక విమానం సమర్పించగా సీతాలక్ష్మణలుతో కలిసి శ్రీరాముడు సుగ్రీవ వానర వీరులతో విమానం ఎక్కి అయోధ్యకు పయనమయ్యాడు. శ్రీరామచంద్రుడు సపరివారంగా అయోధ్యకు వస్తున్నాడన్న వార్త వాయునందనుడి ద్వారా తెలుసుకున్న భరతుడు 'నంది' గ్రామం వద్దే పాదుకలతో సిద్ధంగా ఉంచి రాముడికి ఎదురు వెళ్లాడు. ఆ తర్వాత భరతుడి కోరిక మన్నించి శ్రీరాముడు తిరిగి అయోధ్యా నగరాన్ని పరిపాలించడానికి అంగీకరించాడు. శ్రీరాముడు తల్లులైన కౌసల్యా, కైకేయి, సుమిత్రలకు సూర్యవంశానికి గురువైన వశిష్ఠుడికి నమస్కారం చేసి వారి ఆశీస్సులు పొంది తమ్ముడైన లక్ష్మణుడితో



పాటు రాజోచితమైన మంగళస్నానాలు చేసి వస్త్ర భూషణ చందనమాల్యాదులు ధరించాడు. వనవాస వ్యసనం నుంచి ఘోర రావణ చెరనుంచి విముక్తి పొందిన సీతామహాదేవిని రాహు గ్రహం నుంచి విముక్తమైన చంద్రబింబం లాగా ప్రకాశిస్తూ మంగళ స్నానం చేసి మంగళ ద్రవ్యాలు అలంకరించుకుని సర్వ స్వర్ణాభరణాలూ ధరించి సాక్షాత్తు త్రిలోక సామ్రాజ్య లక్ష్మియా అన్నట్లు శోభిస్తూ శ్రీ రామచంద్రుడి ఎడమ భాగాన కూర్చుంది. భువనమోహన మూర్తి అయిన శ్రీరామచం ద్రుడు బంగారు గద్దెపై కూర్చోగా అయోధ్య రాజ్యాధిపతిగా సకల పుణ్యనదీ తోయముల తో వసిష్ఠాది మహర్షులు వేదోక్త మంత్ర పఠ నం చేస్తూ ఉండగా శ్రీరామచంద్రుడు పట్టాభిషిక్తుడయ్యాడు. అనంతరం శ్రీరామచంద్రుడు ప్రజలను కన్నబిడ్డల వలె కాపాడుతూ చిరకాలం రాజ్యం చేశాడు. తరువాత రాజులకు రాజ్యం ఎలా ఉండాలి అంటే రామరాజ్యంలా ఉండాలనే రీతిలో పరిపాలన సాగించాడు శ్రీరామచంద్రుడు రాజ్యపాలన చేసే సమయంలో– పరీక్షిన్నరేంద్రుడు శుక యోగేంద్రుడితో ఇలా అడిగాడు.

(ఇంకావుంది)



– సిద్ధాంతి డా॥ వి.జి.శర్మ
సెల్: 9440944132

# నేటి రామాయణం
## యుద్ధకాండ

(గతవారం తరువాయి)

అయినా మొక్కవోని ధైర్యంతో వానరులు నిలవగా ద్వివిదుడు అనే వానర సేనా నాయకుడు భూమిలోకి చేతులు పోనిచ్చి ఓ పర్వతాన్ని ఎత్తుకొని వచ్చి కుంభకర్ణుడి మీదకు విసరగా... ఆ పర్వతం కుంభకర్ణుడి శరీరాన్ని కదిలించలేకపోవడంతో పక్కకు వాలిపోయాడు. ఆ పర్వతం కింద కుంభకర్ణుడికి సహాయంగా వచ్చిన రాక్షసులు పడిపోయి చనిపోయారు. వారితోబాటు వారి ఏనుగులు, గుఱ్ఱాలు, రథాలు, నుజ్జు నుజ్జు అయ్యాయి. ఈ సమయంలో రాక్షసులు కొందరు వారి వారి ఆయుధాలను విసిరి



కొందరి వానర నాయకుల తలనూ, శరీరాల్ని వేరు చేసి చంపివేశారు. ఇది ఇలా వుంటే హనుమంతుడు పర్వతాలతో పైకెగిరి కుంభకర్ణుడి నెత్తిమీదకు జార్చగా, ఆయనకు ఏ మాత్రం అపాయం కలుగలేదు. ఆ తర్వాత హనుమంతుడు శరీరాన్ని పెంచి

## వానర-కుంభకర్ణ యుద్ధం

కుంభకర్ణుడితో తలపడి ఆయన శరీరం మీద పిడిగుద్దులు గుద్దగా చర్మం చిట్లి కొవ్వు, రక్తం బయటికి ప్రవహించాయి. కుంభకర్ణుడు వెంటనే తన శూలం తిప్పి హనుమంతుడి వక్షస్థలంపై కొట్టాడు. ఆ దెబ్బకు తట్టుకోలేక హనుమంతుడు తల్లడిల్లాడు. ఆ దృశ్యం చూసి మళ్ళీ వానరులు పరుగు లంకించుకోగా నీలుడు (వానర సేనాని) వానర సేనకు ధైర్యం చెప్పి మరలించి, ఒక పర్వతాన్ని కుంభకర్ణుడి మీదకు విసరగా కుంభకర్ణుడికి తగిలి ముక్కలైపోయింది. ఆ తర్వాత మైంద, గవాక్ష, గంధమాదన మొదలైన వానర వీరులందరూ పెద్ద పెద్ద మాను మొదళ్ళలో మహాశిలలతో కుంభకర్ణుని మీదకు విసిరినా కుంభకర్ణుడు భయపడలేదు. ఈ స్థితిలో రుషభుడు అనే వానర నాయకుడు కుంభకర్ణుడి చేతికి చిక్కి నొక్కి వేయబడి నెత్తురు కక్కుతూ ఉండగా అలానే శరభుడిని, గవాక్షుడిని, గంధమాదనునీ పట్టు

# దైవం

కుని కిందపడేసి కాళ్ళతో తొక్కివేశాడు కుంభకర్ణుడు. తమ నాయకులను కుంభకర్ణుడు కింద పడెయ్యడం, తొక్కడం చూసిన వానరులు పోలో మంటూ లక్షల సంఖ్యలో పరుగున పోయి గోళ్ళతో, దంతాలతో, పిడిగుద్దులతో రకరకాలుగా పీకుతూ, రక్కుతూ, కుంభకర్ణుడి శరీరాన్ని రక్తసిక్తం చేశారు. 8 మైళ్ళ నలచదరపు ఆ భారీ విగ్రహానికి (కుంభకర్ణుడికి) ముక్కు రంధ్రాలు, చెవుల రంధ్రాలు ఎంత పెద్దవిగా ఉంటాయో చెప్పాలా? కనుకనే కుంభకర్ణుడు మింగిన ఆ వానరలు ముక్కు, చెవి రంధ్రాల గుండా పరుగో పరుగున బయటికి దూకేశారట. ఎవరి తెలివి వారిది.



(సశేషం)

–క్షేమేంద్ర

# శ్రీమదాంధ్ర మహాభారతం

## ఆదిపర్వం - చతుర్థ్వాశాసము

(గతవారం తరువాయి)

ఒక చోట గంగా నది ప్రవాహం ఆగిపోయినట్టు అయింది. శంతనుడు ఇది చూసి ఆశ్చర్యపోయాడు. దీనికి కారణం ఏమిటా అని ఆలోచిస్తూ గంగా నది వెంట నడుస్తున్నాడు. అక్కడ ఒక చోట ఒక బాలుడు గంగా నదికి అడ్డంగా తన బాణాలతో అడ్డు కట్ట కట్టాడు. అతనే గంగా శంతనుల కుమారుడు దేవవ్రతుడు. కాని శంతనుడు ఆ కుమారుని గుర్తించలేదు. ఇంతలో గంగాదేవి అక్కడకు వచ్చింది. "ప్రభూ ఈ బాలుడు మీ కుమారుడు. వశిష్టుని వద్ద వేదాలు నేర్చుకున్నాడు. శుక్రుడు, బృహస్పతి వద్ద ధర్మ శాస్త్రాలు నేర్చుకున్నాడు. పరశురామునితో సమానంగా ధనుర్విద్యను నేర్చుకున్నాడు. ఇంక నీ కుమారుని స్వీకరించుము" అని కుమారున్ని శంతనునికి అప్పచెప్పి గంగ వెళ్ళి పోయింది. వీరుడు, ధీరుడు, గుణవంతుడు, సకల విద్యాపారంగతుడు అయిన కొడుకును చూసి శంతనుడు ఉప్పొంగి పోయాడు. కొడుకుతో సహా హస్తినాపురానికి వచ్చాడు. దేవవ్రతునికి యౌవ్వరాజ్య పట్టాభిషేకం చేశాడు. ఒకరోజు శంతనుడు యమునా నదీ



తీరంలో విహరిస్తున్నాడు. దూరం నుండి మంచి పరిమళం వస్తుంది. ఆ పరిమళం వస్తున్న వైపుకు వెళ్ళగా, అక్కడ ఒక అందమైన కన్యను చూశాడు శంతనుడు. ఆమె యోజన గంధి(సత్యవతి). ఆమె ఒంటి మీదనుండి వచ్చే పరిమళాన్ని ఆమె సౌందర్యాన్ని చూసి పరవశించిపోయాడు శంతనుడు... "ఓ సుందరీ, నీవు ఎవరు? ఒంటరిగా ఇక్కడ ఎందుకు పడవ నడుపుతున్నావు?" అని అడిగాడు. "ఓ రాజా, నేను దాశ రాజు కూతురిని, తండ్రి గారి ఆజ్ఞ మేరకు పడవ నడుపుతున్నాను" అని బదులు చెప్పింది సత్యవతి. శంతనునికి ఆమెను వివాహం చేసుకొనాలని కోరిక వలిగింది. వెంటనే శంతనుడు దాశ రాజు దగ్గరకు వెళ్ళి, తన కోరిక వెల్లడించాడు. "మహారాజా, ఆడ పిల్ల పుట్టిన వెంటనే ఒక వరుడి చేతుల్లో పెట్టడం సంప్రదాయం... నా కుమార్తె ను నీవంటి వరునికి ఇవ్వడానికి



అభ్యంతరం ఏముంది. కానీ, నాది ఒక కోరిక ఉన్నది" అని అన్నాడు దాశరాజు. అదేమిటో చెప్పు అని అడిగాడు శంతనుడు. నా కుమార్తెకు పుట్టబోయే సంతానానికి రాజ్యాధికారం దక్కాలి అని కోరాడు దాశరాజు. దానికి శంతనుడు ఒప్పుకోలేదు. గాంగేయుడికి తప్పవేరే వారికి రాజ్యం ఇవ్వడం ఇష్టం లేదు. వేరే ఏదైనా కోరుకో అన్నాడు శంతనుడు. నాకు మరేమీ ఇష్టం లేదు అన్నాడు దాశ రాజు. విచారంతో శంతనుడు హస్తినాపురానికి తిరిగి వచ్చాడు. అప్పటి నుంచి శంతనుడు రాచకార్యాలు సరిగా చూడ్డం లేదు. ఎప్పుడూ ఏదో విచారంగా ఉంటున్నాడు. గాంగేయుడు ఇది చూశాడు. "తండ్రీ మీ మనోవేదనకు కారణమేమి" అని అడిగాడు.

తెలుగు అనుసరణ: మొదలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిజిఎల్






రాష్ట్రంలో ఏ మూల తుపాకి గర్జించినా మొట్టమొదట ఉలిక్కి పడేది ఆ గ్రామం... అన్నల ఆటపాటలతో పోలీస్ బూట్ల చప్పుళ్ళ మధ్య ఎన్నోనో, మరెన్నో కన్నీటి జ్ఞాపకాలను దాచుకొని భూమి కోసం, భుక్తి కోసం ప్రజా పోరాటమే లక్ష్యంగా అడవులకు వెళ్లి పేద ప్రజల విముక్తి కోసం పదిమంది అమరులను అందించింది ఆ గ్రామం. వివిధ ఎన్‌కౌంటర్‌లలో 10 మంది ఉద్యమకారులు నేలకొరగగా పోలీస్ ఇన్‌ఫార్మర్ల పేరిట అన్నల చేతిలో మరో ముగ్గురు హతులయ్యారు. వెరసి విప్లవంలో 13 మంది హతమయ్యారు. అలా రక్తసిక్తమైన ఆ గ్రామం నేడు ప్రశాంతతను సంతరించుకొని అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నది. అదే కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామం.

# నాడు పోరుబాట... నేడు అభివృద్ధి బాట



- ★ నక్సల్స్‌కు పురిటి గడ్డ దామెర
- ★ 10 మంది ఎన్‌కౌంటర్‌లలోమృత్యువాత
- ★ నేడు అభివృద్ధి వైపు ప్రయాణం

ఎల్కతుర్తి మండల పరిధిలోని దామెర గ్రామానికి ఘనమైన చరిత్ర ఉంది. నక్సల్స్ ఆవిర్భావ కాలంలో ఇక్కడి గ్రామస్తులు కొంతమంది ఉద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. అదేవిధంగా దామెర గ్రామ శివారులో ఎత్తైన ఇనుపరాతిగట్లు ఉన్నాయి. అన్నలు తల దాచుకోవడానికి దామెర గట్లు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆ సమయంలో అన్నలు గ్రామంలో రాత్రివేళల్లో ఆటపాట నిర్వహించేవారు. దీంతో ఆ గ్రామం పోలీసులకు టార్గెట్‌గా మారింది. అన్నల కోసం నిత్యం పోలీసులు తూపాకులతో ఇళ్లలో సోదాలు నిర్వహించే వారు. దీంతో గ్రామంలో ఎప్పుడు ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యేవారు.

**ఉద్యమ చరిత్ర...**

నక్సల్‌బరి ఉద్యమానికి ఆది నుండే దామెర గ్రామం ఊపిరి పోసింది. గత మూడేళ్ళ క్రితం విశాఖ ఎన్‌కౌంటర్‌లో ఎటిబి కార్యదర్శి కదారి రాములు అలియాస్ కేడిఆర్‌తోపాటు మరో 9 మంది ఉద్యమంలో నేలకొరిగారు. వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ ఒంటి మామిడి వద్ద రాములు భార్య లక్ష్మి బాంబు పేలి మృతి చెందింది. అనంతసాగరం వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో కదారి సదానందం ఉరఫ్ అయిలయ్య మృతి చెందారు. దామెర గ్రామంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చిట్యాల దశరథం, చిట్యాల దాసు, గద్దల కుమారులు నేలకొరుగగా వరంగల్ జిల్లా కౌకొండ ఎన్‌కౌంటర్‌లో గొర్రె భారతి, ఖమ్మం జిల్లాలో జరిగిన ఎదురు కాల్పులలో మండల స్వరూప మృతి చెందింది. అదే విధంగా నక్సల్స్ ఉద్యమ రహస్యాలను పోలీసులకు చేరవేస్తున్నారని పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా మారారని అన్నలు కిషన్‌సింగ్, శ్రీనివాస్, సత్తయ్యలను హతమార్చారు. దీంతో అక్కడి ఉద్యమ కారులు పూర్తిగా తూడ్చిపెట్టుకపోయారు. ఆ గ్రామంలోకి అధికారులు వేళ్ళే పరిస్థితులు ఉండేవి కాదు. దీంతో దామెర గ్రామం అభివృద్ధి పూర్తిగా వెనుకబడిపోయింది.

**ఇప్పుడు అభివృద్ధిపథంలో...**

ఎప్పుడైతే ఒకరొకరుగా ఉద్యమాల్లోకి వెళ్లిన వారు మృతి చెందడం ప్రారంభమయిందో అప్పటి నుండి ఒకొక్క మెట్టుగా అభివృద్ధి వైపు అడుగులు వేసింది. ప్రస్తుతం ఈ గ్రామంలో ఏ గల్లీ చూసినా సిమెంట్ రోడ్లతో మెరుస్తుంది. ప్రజల చేత ఎన్నికైన ప్రజా ప్రతినిధులు గ్రామస్తుల అధికారుల అండ దండలతో నిస్వార్థంగా అభివృద్ధికి పాటుపడ్డారు. మండలంలోనే మొట్టమొదటగా మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించుకున్నారు. దామెర గ్రామంలోనే ప్రజల అవసరాల నిమిత్తం వాటర్ ట్యాంక్ మండల కేంద్రం నుండి దామెర గ్రామానికి తారురోడ్డు ఏర్పర్చుకున్నారు. గ్రామస్తులంతా తమ కుటుంబాల అభివృద్ధి కోసం పొదుపుల బాటపట్టారు. కొద్ది కొద్దిగా తమ డబ్బును పొదుపు సంఘంలో జమ చేసుకున్నారు. ప్రస్తుతం పురుషుల పొదుపు సంఘం కోటి రూపాయలతో ప్రజల అవసరాలు తీరుస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పుడుతుంది. అయితే సంఘం కోసం పక్కా భవనాన్ని సైతం నిర్మించుకున్నారు. కాగా ఈ క్రమంలో అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలను నిర్మించుకున్నారు. గ్రామంలో పరిశుభ్రత కోసం డ్రైనేజీలను ఏర్పాటు చేశారు. విశేషమేమిటంటే మండలంలో ఏ గ్రామంలోని లేని బాలికల ఉన్నత పాఠశాల ఒక్క దామెర గ్రామంలోనే ఉంది. ప్రస్తుతం ఈ గ్రామం ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి కోసం ఆహర్నిశలు పాటుపడుతున్నారు. ఇప్పుడు అన్నలు, పోలీస్‌లు భయం లేకపోవడంతో అధికారులు, పోలీసులు గ్రామస్తులతో స్నేహపూర్వకంగా మెదులుతూ గ్రామాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు తోడ్పాటును అందిస్తున్నారు. ప్రస్తుతం గ్రామం అభివృద్ధిలో మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

– కొమురయ్య



## సిని మాయా లోకం

తొలిసినిమా 'షాక్'తో షాకిచ్చిన దర్శకుడే అదే హీరోతో మెగా అవకాశం దక్కించుకున్నాడు. అందివచ్చిన ఛాన్స్‌ని సద్వినియోగం చేసుకుని నమ్మిన హీరోకి మెగా హిట్ ఇచ్చాడు. అతడే 'మిరపకాయ్' దర్శకుడు హరీష్ శంకర్. సంక్రాంతి బరిలో విడుదలైన ఈ చిత్రం వసూళ్లలో కనకవర్షం కురిపిస్తోందని అంటున్నారా యన. అదేగాక తన నిజజీవితంలో చేసిన మిరపకాయ్ పనులు సహా మరెన్నో సంగతులు ఇలా పూసగుచ్చారు. అవి మీకోసం...

# జీవితం పట్ల నా దృక్పథం మార్చిన రచయిత యండమూరి!

## - దర్శకుడు హరీష్ శంకర్ అంతరంగం



### వర్మ ప్రభావం లేని అసిస్టెంట్ డైరెక్టర్ ఉండడు!



కరీంనగర్, ధర్మపురి స్వస్థలం. నాన్న శ్యాం సుందర శర్మ తెలుగు మాస్టర్. సాహిత్యంలో మంచి దిట్ట. అమ్మ సరోజ గృహిణి. తమ్ముడు విష్ణు ప్రసాద్, సోదరి శ్రీవిద్య, సహచరి స్నిగ్ధ. అదీ నా బుల్లి కుటుంబ పరిచయం. చిన్నప్పట్నుంచీ నాన్నగారి ప్రభావం నాపై చాలా ఎక్కువ. సాహిత్యం అన్నా, పుస్తకం అన్నా ప్రత్యేక ఆసక్తి కలగడానికి ఆయనే కారణం. ఓ రకంగా ప్రేరకుడు తనే. విశ్వనాథ సత్యనారాయణ 'వేయిపడగలు' నుంచి చందమామలో చిట్టిపొట్టి కథల వరకూ అన్నీ..చిన్ననాటే పుక్కిట పట్టానంటే నాన్న ప్రోత్సాహం వల్లే. ఊహ తెలిశాక చలం, గోపీచంద్, చేమకూర వేంకటకవి (విజయవిలాసం), శ్రీశ్రీ...ఇలా ఎందరో మహా రచయితల పుస్తకాలు సైతం చదివేశాను. రచయిత యండమూరి వీరేంద్రనాథ్ నా జీవితంలో ఓ ప్రత్యేక అధ్యాయం. నేను రచయిత కావాలనుకోవడానికి అతడే ప్రేరణ. జీవితం పట్ల నా దృక్పథం మారడానికి కారకుడాయన! ఓసారి కలిస్తే.. సి.ఎ. పూర్తయ్యాకే రచయితగా తను ఎలా ఎదిగిందీ వివరించారాయన. విద్య అవసరం ఏమిటో తెలియజేసింది కూడా ఆయనే. విద్యాభ్యాసం..ఇంటర్ ఎం.పి.సి, ఆపై బిఎస్సీ పూర్తిచేశా. తర్వాత ఎంబిఏ పాండిచ్చేరి యూనివర్శిటీలో చదివాను. తర్వాత ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో ఉస్మానియాలో సీటొచ్చినా వెళ్లలేదు. డిగ్రీ చదువలన్నీ కూకట్‌పల్లి కెపిహెచ్‌బి ఎంఎన్ఆర్ కాలేజిలోనే సాగాయి. లక్ష్మీకళ, శశికళ థియేటర్ల చుట్టూనే నా కాలేజి జీవితం గడిచిందంటే నమ్మండి.

నా సినిమా నేపథ్యం వెనుక గుర్తు చేసుకోవాల్సిన సంగతులు చాలానే ఉన్నాయి. హైదరాబాద్ బి.హెచ్.ఇ.ఎల్ సాంస్కృతిక కార్యకలాపాలకు పెట్టింది పేరు. వీధి నాటకాలనుంచి అంతర్జాతీయ డ్రామాల వరకూ అన్నిటికీ వేదిక హైదరాబాద్‌లోని ఈ ప్రాంతం. నా ఇంటర్‌నుంచి డిగ్రీ పూర్తయ్యే వరకూ ఎన్నో నాటకాలు వేశానక్కడ. అందులో పరిషత్ నాటకాలూ ఉండే వి. శ్రీ నాగమోహన్, మోహన్‌రావ్, బి.ఎ. శ్రీనివాస్, భుజంగరావ్, సుబ్రహ్మణ్యం బి ఎస్కే..ఇలా ఎందరో గురువులు డ్రామాలో ఓనమాలు దిద్దించారు. నాకు మార్గదర్శకులయ్యారు. దర్శకత్వం, నటనలో ఎన్నో మెళకువలు వీరినుంచే నేర్చా. సినిమా దర్శకుడిగా నేడు ఈ స్థాయికి రావడానికి బీజం పడింది బి.హెచ్.ఇ.ఎల్ సాంస్కృతిక కార్యకలాపాల నుంచేనని ఖచ్చితంగా చెప్పగలను. అయితే ఆ వెనుక కూడా ఎన్నో సంగతులు! కాలేజి ఎగ్గొట్టి పరిషత్ నాటకాలాడి అర్థరాత్రులు ఇంటి కెళ్లిన రోజులెన్నో. నాన్న ఒకటే తిట్లు. డ్రామా వేసి ఇంటికెళితే..వేసిన తలుపులు తీసేవారేకాదు. అయితే తండ్రిగా ఆయన ఆవేదనే అప్పుడు కరెక్ట్ అనిపించేది.

అంతకుముందే నా చిన్నప్పుడే సినిమా బీజం వేసిన గురువుగారు మాత్రం నాన్నగారే! తొలుత నాన్న కూడా ఓ కళాకారుడే. లలిత సంగీతంలో ఆయనకు ప్రవేశం ఉంది. పైగా సినిమాలు చూడడం పెద్ద యాపకం. చిన్నప్పుడు నాన్నే దగ్గరుండి మరీ నాకు సినిమాలు చూపించేవారు. అమితాబ్ బచ్చన్, ఎన్టీఆర్, రాజ్‌కుమార్..ఇలా ప్రఖ్యాత నటుల సినిమాలన్నీ ఆయనవల్లే చూడగలిగాను. కిశోర్ కుమార్ గానం అన్నా, ఆర్.డి.బర్మన్ సంగీతం అన్నా చిన్నప్పుడు చెవి కోసుకునేవాడిని. నాన్నగారు అప్పుడు ఊహించి ఉండరేమో! చిన్నప్పుడు సరదాగా చేసిన అలవాటే నా కెరీర్ అవుతుందని. అదే నిత్య వ్యాపకంగా, సినిమాయే లోకంగా బతుకుతానని అస్సలు ఊహించి ఉండరు. తొలుత ఈ రంగంలో కెరీర్ అనే సరికి ససేమిరా అన్నారు. నా కెరీర్ గురించి ఎన్నో సార్లు బాధపడిన సందర్భాలున్నాయి. ప్రస్తుతం మాత్రం ఈ రంగంలో నన్ను ఇలా చూస్తూ..ఓ మాటన్నారు. 'ఆరోగ్యం జాగ్రత్త నాయనా' అనేది దాని సారాంశం.

కెరీర్ తొలినాళ్లలో రామంతాపూర్‌లో టీవీ సీరియళ్లలో నటించాను. ఆ రకంగా రూ. 500, రూ. 1000 వస్తే సినిమా సిడిలు కొనుక్కోవచ్చనేది నా ఆశ. ఎక్కడున్నా..ఏం చేసినా ఒకటే గురి. అది కేవలం దర్శకుడిపైనే. అతడు ఏం చేస్తున్నాడు, ఎలా చేస్తున్నాడు, ఎలా చేయిస్తున్నాడు..? మూవ్‌మెంట్స్ ఏమిటి?..ఇలా అన్నీ పరిశీలించేవాడిని. ఒక్కోసారి తెరపై పాత్రలకంటే.. తెరవెనుక ఏం జరుగుతుందనే ఉత్సుకత నన్ను నిలవనిచ్చేది కాదు. అందు

### వ్యక్తిగతంగా మాట్లాడితే....

6వ తరగతిలోనే అమ్మాయితో ఎఫైర్ నడిపా. అదో రకం ప్రేమ కథ. ఆ తర్వాత ఎంఎన్ఆర్ కాలేజిలో అత్యధిక సార్లు సస్పెండ్ అయిన విద్యార్థి ఎవరంటే అది నేనే. అమ్మాయిల్ని ఏడిపించడం, కాలేజి ఎగ్గొట్టడం, లెక్చరర్లను కామెంట్ చేయడం.. అన్నిటా మనమే ఫస్ట్. ఎన్ని చేసినా ఫైనల్‌లో మార్కులు బాగా రావడంతో అంతా క్షమించేసేవారు. అలాగే డబ్బు సంపాదించడం కంటే ఖర్చు పెట్టడమే నా లైఫ్‌లో ఎక్కువ థ్రిల్‌నిస్తుందని నమ్మా. అందువల్ల చిన్నప్పుడు బాగా ఖర్చు చేసేవాడిని. నేను చేసే సవా లక్ష దుబారాలకి డబ్బంతా ధారపోసేవాడిని. దాంతో ఇంట్లో చీవాట్లు కూడా తినాల్సొచ్చేది. డబ్బు లేకపోతేనే సంపాదించాలనే ఆలోచన వస్తుందనే సూత్రాన్ని నమ్మేవాళ్లలో నేనూ ఒకడిని. ప్రస్తుతం అనుభవాల నుంచి దృక్పథమూ మారుతూ వచ్చింది. ఇప్పుడు ఖర్చు చేసే వాటిలో యాపిల్ ప్రొడక్ట్స్ భలే ఇష్టం. నోట్ బుక్ ఐపాడ్ నాతో ఎల్లప్పుడూ ఉంటూ నా అవసరాల్ని తీరుస్తుంటుంది కూడా.

కోసం సంబంధిత పనుల్లో దూరడానికి పెద్దల అనుమతి తీసుకుని మరీ వెళ్లేవాడిని. నేను స్టేజి నాటకాలు ఆడే రోజుల్లో కూడా అదే పని. దర్శకుడు ఏం చేస్తున్నాడనేదానిమీదే ఎక్కువ శ్రద్ధ పెట్టేవాడిని. అది ప్రస్తుత సినిమా దర్శకు డిగా చాలా అడ్వాంటేజ్ అయింది.

కాలక్రమంలో ఇ.వి.వి.సత్యనారాయణ, డేవిడ్ ధావన్, ప్రియదర్శన్ సినిమాలకు పెద్ద అభిమానినైపోయాను. వారి సినిమాల్లో ఎంట ర్‌టైన్‌మెంట్ నన్ను బాగా ఆకర్షించే అంశం. మూడు నాలుగు చోట్ల అసిస్టెన్సీ పూర్తయ్యాక.. నేను దర్శకత్వం వహించిన తొలి సినిమా 'షాక్'. నిజానికి ఆ సినిమాకి నేను కోడైరెక్టర్ గా చేయాల్సింది. రామ్‌గోపాల్ వర్మతో డిస్కష న్‌లో నాలో ఏదో విషయం ఆయన్ని ఆకర్షిం చింది. దాంతో 'షాక్' నువ్వే డైరెక్ట్ చెయ్ అన్నా రాయన. అలా ఆ ప్రాజెక్ట్ నా చేతిలోకి వచ్చిం ది. హీరో చస్తే..ప్రేక్షకుడు క్షమించడు. కానీ నా సినిమాలో రవితేజ చనిపోతాడు. ఆ పాయింటుని ప్రయోగం అనను కానీ..వాస్తవి కత ప్రతిబింబించాలనుకున్నా. జనాలు మా త్రం మెచ్చలేదు. ఈ సినిమా కంటే ముందు అసిస్టెంట్ డైరెక్టర్‌గా తొలి అవకాశానికి పడిన పాట్లు అన్నీ ఇన్నీ కావు. ఎక్కే గడప, దిగే గడ పా..అంతా పరామామూలుగానే నడిచింది. అయితే..తొలుత రవితేజ సినిమా 'నిన్నే ఇష్ట పడ్డాను'(2003)కి అసిస్టెంట్ డైరెక్టర్‌గా అవ కాశమొచ్చింది. ఆ సినిమా నిర్మించిన దుర్గా ఆర్ట్స్ నాకు మాతృసంస్థ. కె.ఎల్.నారాయణ, ఎస్.గోపాల్‌రెడ్డిలు ఎంతో ప్రోత్సాహించారు నా మాతృసంస్థకు ఎప్పటికైనా ఓ మంచి సిని మా చేయాలి). తర్వాత రవితేజ చిత్రం 'వీడే'కి అసోసియేట్ డైరెక్టర్‌గా ప్రమోటయ్యాను. మరుసటి ఏడాది 'నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమ రీస్' (2004) చిత్రానికి కోడైరెక్టర్‌గా పని చే శాను. నా గ్రాఫ్ ఒక్కో చిత్రానికి ఒక్కో మెట్టులా ఎదిగి ఇలా ప్రస్తుతం డైరెక్టరయ్యాను.

నా సినిమాలో ఎలా ఉండాలో మాట్లాడే ముందు..వర్మ, ఇవివి లాంటి వారి గురించి మాట్లాడాలి. పరిశ్రమలో వర్మ ప్రభావం లేని అసిస్టెంట్ డైరెక్టర్ ఉండడంటే అతిశయోక్తి కాదు! అయితే నేనెక్కువగా అతడి సినిమాల వల్ల ప్రభావితం కాలేదు. అలాగే ఆయన చేసే ది నేను చేయలేను. అది అసాధ్యం కూడా. ఓ డేవిడ్ ధావన్‌లా, ఈవివిలా మాత్రం చేయగ లననేది నా నమ్మకం. అందుకే నా సినిమా లు ఎంటర్‌టైన్‌మెంట్ బేస్ చేసుకుని ఉంటా యి. నా సినిమాలో పాటలు, రొమాన్స్ యూ త్‌ఫుల్‌గా ఉంటాయి. వాటిలో నాదైన శైలి కని పిస్తుంది. ప్రతి సినిమాలో సెన్సిబిలిటీస్ అనేవి దర్శకుడిని బట్టి మారిపోతాయి. నేను సినిమా తీసేముందు పాత్రల చిత్రణపై దృష్టిపెడతాను. ముఖ్యంగా హీరో కేరెక్టరైజేషన్. అందరినీ నవ్వించే హీరో మ్యానరిజం తనదైన ఎనర్జీతో పంచ్ ఉండేలా జాగ్రత్త తీసుకుంటా. దాన్నుంచి ఇతర పాత్రలు పుడతాయి. మనచుట్టూ ఉన్న మనుషుల నుంచి వాస్తవికతను డ్రమటైజ్ చేయడమే సినిమా. సినిమా అనుభవాల నుంచి నే చెప్పేదేమం టే...టాలీవుడ్ హీరో బేస్ పరిశ్రమ. అందుకని సినిమాలో హీరోయిజమే ఎక్కువ ఉండాలని నమ్మేవాళ్లలో నేను మొదటి వ్యక్తిని. హీరో ఉంటేనే ప్రాజెక్ట్! హీరోని ఎగ్జైట్ చేయగలిగితే నే కథ సెట్స్‌కెళుతుంది. అందుకని ప్రయోగా లేమీ చేయకూడదు. రామ్‌గోపాల్ వర్మలా ఓ దశకు వచ్చాక మాత్రం చేయొచ్చు. వివాదాలు, ప్రయోగాలు ఎదిగే క్రమంలో తెగవు. 'రక్తచరిత్ర'లాంటివి వర్మ చేస్తేనే చెల్లుబాటవు తాయి. ఎవడో సుబ్బారావు వచ్చి చేసేస్తానంటే..ఎవరు వింటారు. అలాంటివి వర్మ చేస్తేనే కరెక్ట్.

ప్రస్తుతం అంతా వ్యాపారమయం! అయితే సినిమా ఎంత వ్యాపారమయమైనా..అసభ్యతకు తావివ్వకూడదనేది నా పాలసీ. నా సినిమాలెప్పుడూ కుటుంబ సభ్యులంతా చూసేలా ఉండాలని అనుకుంటా. మిరపకాయ్-తర్వాత ప్రస్తుతం ఓ మూడు ఆఫర్లు లైన్‌లో ఉన్నాయి. సంబంధిత నిర్మాతలే ఆ విషయాన్ని త్వరలో ప్రకటిస్తారు.

సామాజిక స్పృహ అంటూ సినిమాలు తీసి అలసిపోయేవాళ్లకి, అవి చూసి అలసిసొలసే ప్రేక్షకులకి మంచి రిలీఫ్‌నిచ్చే సినిమాలు తీయడమే నా లక్ష్యం. వినోదం పంచుతూనే ఉద్వేగం నిండాలి. సినిమాతో సమాజాన్నే



ఉద్ధరించలేం. సందేశం ఇవ్వడం వల్ల మంచి చెప్పడం వల్ల జనాల్లో మార్పు వస్తుందంటే నేను నమ్మను. మానసికంగా బలహీనులు మాత్రమే ప్రతిదానికీ ప్రభావితం అవుతారు.

నన్ను, నా సినిమాల్ని విమర్శించేది ఫ్రెండ్సే! కళ్యాణ్, కిట్టు, ఫణి అంతా ఇప్పుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. వీళ్లలో అమెరికాలో ఉంటున్న కిట్టూ ప్రభావం నాపై చాలా ఎక్కువ. ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడంలో అతడి తర్వాతే ఎవరైనా! పరిశ్రమలో వి.వి.వినాయక్, రవి

మిగతా 12వ పేజీలో

# శతమానం భవతి



ఇటీవల (జనవరి 22) రెండవ
పుట్టిన రోజు జరుపుకున్న
మా బాబు
ఊరగొండ అభినవ్ కు
జన్మదిన శుభాకాంక్షలు
అందిస్తూ... ఇలాంటి
పుట్టినరోజులు మరెన్నో
జరుపుకొంటూ
ఆయురారోగ్యాలతో కలకాలం
జీవించాలని ఆకాంక్షిస్తూ...
తల్లిదండ్రులు: ఊరగొండ వాణి, లక్ష్మీనారాయణ
మంకమ్మతోట, కరీంనగర్

మా బాబు
శ్రీ సాయిచరణ్
ఫిబ్రవరి 1వ తేదీన
రెండవ పుట్టినరోజు
జరుపుకుంటున్న
శుభసందర్భంగా
శుభాకాంక్షలు
అందజేస్తూ...



తల్లిదండ్రులు: కె.అనురాధ, గణేష్
గోష్పామహల్, హైదరాబాద్

# చరిత్రలో ఈ వారం

**అమర వీరుల దినం (జనవరి 30):** జాతి పిత మహాత్మగాంధీ హత్య జరిగిన ఈరోజును భారత్‌లో అమరవీరుల దినోత్సవంగా జరుపు కుంటారు. జనవరి 30, 1948వ సంవత్సరం లో మహాత్మగాంధీ నివాసం ఉంటున్న ఢిల్లీలో ని బిర్లా భవనం ప్రాంగణంలో గాంధీజీ ప్రార్థనా సమావేశం వేదికను సమీపిస్తుండగా నాథూరాం గాడ్సే అనే వ్యక్తి రివాల్వర్‌తో గాంధీజీని కాల్చి చంపాడు. ఆనాటి నుండి గాంధీ వర్థంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈ రోజున భారత దేశమంతటా 11 గంటలకి సైరన్ మోగు తుంది. భారత దేశ ప్రజలు అందరూ స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు విడిచిన అమర వీరులకు 2 నిమిషాలు మౌనం పాటించి 'శ్రద్ధాంజలి' ఘటిస్తారు.







**ఇండియన్ కోస్ట్‌గార్డ్ డే (ఫిబ్రవరి 1):** భారతీయ తీరరక్షకదళం 1977 ఫిబ్రవరి 1న ఏర్పాటయింది. 1978 ఆగస్ట్ 18న తీర రక్ష కదళ చట్టాన్ని చేయటంతో ఇది భారత యూ నియన్ సాయుధ బలంగా రూపొందింది. 10 ఓడరేవులు, 3,700 కి॥మీ॥ తీరప్రాంత సరి హద్దులను శత్రువుల బారినుండి కాపాడడం, తీరం ఆవలి పారిశ్రామిక స్థావరాల సంరక్షణ, ఆపదలో ఉన్న మత్స్యకారుల రక్షణ, కస్టమ్స్ శాఖకు స్మగ్లింగ్ వ్యతిరేక చర్యల్లో తోడ్పాడు, సముద్ర సంబంధ వాతావరణ రక్షణ మొదలైనవి ఈ కోస్ట్‌గార్డ్ నిర్వహించే విధులు. రక్షణ మంత్రిత్వశాఖ పరిధిలోనిదైన ఈ ప్రధాన కార్యాలయం న్యూ ఢిల్లీలో ఉంది.






**చరిత్రలో మరికొన్ని...**

**జనవరి 30:**

★ ప్రపంచ కుష్టువ్యాధి నివారణా దినోత్సవం.

1948: నాథూరాం గాడ్సే మహాత్మా గాంధీ ని రివాల్వర్ తో కాల్చి హత్య చేశాడు.

1948: ఆర్విల్ రైట్ మరణించాడు.

1985: పార్టీలు మారిన వారి సభ్యత్వ రద్దుకు సంబంధించిన 52వ రాజ్యాంగ సవరణ బిల్లును లోకసభ ఆమోదించింది.

**జనవరి 31:**

1561: బైరమ్ ఖాన్ హత్యచేయబడ్డాడు.

1943: రెండవ ప్రపంచయుద్ధంలో జర్మనీ సైన్యాలు రష్యాలోని స్టాలిన్‌గ్రాడ్ వద్ద రష్యా సైన్యానికి లొంగిపోయాయి.

1958: అమెరికా... మొట్టమొదటి ఉపగ్రహం 'ఎక్స్‌ప్లోరర్'ను ప్రయోగించింది.

1963: నెమలిని జాతీయ పక్షి గా భారత్ ప్రకటించింది.







**ఫిబ్రవరి 01:**

2003: అమెరికా స్పేస్ షటిల్ కొలంబియా, అంతరిక్షం నుండి భూమికి దిగి వచ్చేటపుడు కాలిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన ఏడుగురిలో భారత సంతతికి చెందిన కల్పనా చావ్లా ఉంది.

**ఫిబ్రవరి 02:**

★ క్యాండిల్‌మాస్ డే.

1970: ఒంగోలు జిల్లా ఏర్పాటయింది. తరువాత దీని పేరును ప్రకాశం జిల్లాగా మార్చారు.

1970: బెర్ట్రాండ్ రస్సెల్ మరణించాడు.

1978: మహాకవి శంకర్‌కురూప్ మరణించాడు.

**ఫిబ్రవరి 03:**

1468: అచ్చుయంత్రాన్ని రూపొందించిన జాన్ గూటెన్‌బర్గ్ మరణించాడు.

1969: సి.ఎన్ అన్నాదురై మరణించాడు.

**ఫిబ్రవరి 04:**

★ శ్రీలంక జాతీయ దినోత్సవం.

1908: ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఉర్దూ మహాకవి, మఖ్దూం మొహియుద్దీన్ జన్మించాడు.

1974: భౌతిక శాస్త్రవేత్త సత్యేంద్రనాథ బోస్ మరణించాడు.

**ఫిబ్రవరి 05:**

1915: ఆంధ్ర ప్రజా నాట్య మండలి వ్యవస్థాపకుడు డా॥ గరికపాటి రాజారావు జన్మించారు.

1920: బుర్రకథ పితామహుడుగా పేరొందిన షేక్ నాజర్ జన్మించారు.

1961: ప్రముఖ రచయిత, ప్రజా ఉద్యమనేత, వట్టికోట ఆళ్వారుస్వామి మరణించారు.

1971: అమెరికా ప్రయోగించిన అంతరిక్ష నౌక 'అపోలో - 14' చంద్రుడిపైకి చేరుకుంది.

---

*11వ పేజీ తరువాయి*

తేజ, పూరి జగన్నాథ్, తమన్, సునీల్ మావయ్య (మర్యాదరామన్న) మంచి స్నేహితులు.

మిరపకాయ్‌కి నాతో పనిచేసిన కళా దర్శకుడు బ్రహ్మ పనితనం మర్చిపోలేనిది. చివరి వారం రోజుల చిత్రీకరణలో రోజుకి గంట కూడా నిద్రించకుండా కష్టపడ్డారు. ఓ పాటలో వీణల సెట్టింగ్ కోసం రాత్రంతా కష్టపడి సెట్ వేశారు. అదీ అతడి కమిట్‌మెంట్. 800సినిమాలకు పనిచేసిన ఎడిటర్ గౌతం రాజు గారు నన్ను డైరెక్టర్‌గారూ.. అంటే సిగ్గేసేది. నా సినిమాని నాకే కొత్తగా చూపించిన గొప్ప ఎడిటర్ ఆయన. ఎడిటింగ్‌కు సరికొత్త నిర్వచనం ఇచ్చిన వ్యక్తి. ఇక సంగీతదర్శకుడు తమన్ నా సినిమాని నాకంటే బాగా అర్థం చేసుకుని మంచి సంగీతం అందించాడు.

హీరో రవితేజ నన్ను ఎంతో భరించి మా విజయాన్ని తన విజయంగా మలుచుకున్నారు. బాబి, విజయ్, రమేష్ రెడ్డి..ఇలా సహాయ దర్శకుల సహకారం నా విజయంలో చాలా కీలకమైంది.

మిరపకాయ్ విజయంతో మరో భారీ ప్రాజెక్ట్ అందుకున్నా. పవన్ కళ్యాణ్ హీరోగా నటించే ఈ సినిమా టైటిల్ 'గబ్బర్‌సింగ్'. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమా బాలీవుడ్ హిట్ 'దబాంగ్'కి రీమేక్.

– శివాజీ కొంతం

# శుభ్రంగా ఉండాలనుకునే సింహం



పిల్లులన్నీ నీళ్ళంటే అసహ్యించుకుంటాయి. అయితే జియన్ అనే సింహం మాత్రం శుభ్రంగా ఉండడమంటే ఎంతో ఇష్టం. ఎంతో శ్రద్ధ తీసుకుంటుంది. పెద్ద పిల్లుల్ని పెంచే బ్రిటిష్ అలెక్స్ లారె న్టితో ఒళ్ళురుద్దించుకుని మరీ స్నానం చేస్తుంది. అలెక్స్ సింహా లతో ఎంత సన్నిహితమైన బాంధవ్యం కుదుర్చుకున్నాడంటే ఎవరో వినియోగదారులు ఫర్నిచర్ షాపుకు వచ్చారన్న చందంగా సింహాల ఒళ్ళు రుద్ది స్నానం చేయి స్తాడు. జియెన్ ఎంత తరచుగా అతని వద్దకు వస్తుందంటే అతని చేత గారాబం చేయించుకోవడానికి అతనిపైకి ఉరుకుతుంది.

# ఫెరారీ ప్రపంచం



ప్రపంచంలోకెల్లా అతి పెద్ద ఇండోర్ థీమ్ పార్క్ ఫెరారీ వరల్డ్ అబు దాబీ ఇటీవల అంత ర్జాతీయ పత్రికారంగానికి స్వాగతం పలి కింది. 2010 నవంబరు 4న ప్రజల సందర్శ నార్థం పార్కును తెరిచారు. ప్రవేశం టిక్కెట్టు



వెల 60 అమెరికన్ డాలర్లకు పైనుంది. ఈ పార్కులో వినూత్న టెక్నాలజీ, సంప్రదాయం వుండడమే కాక ఫెరారీ అభిమానులకు కార్ల ఔత్సాహికులకు మాత్రమే కాక మొత్తం కుటుంబానికి అంకితం చేశారు. చిన్నారు లకు, స్త్రీ,పురుషులకు ఇక్కడ ఆకర్షణీయమైన అంశాలున్నాయి. నిజమైన ఫెరారీ స్పర్శ ఈ పార్కుకు ఉంది. జిటి రోడ్ కార్లు,రేసింగు కార్లు మన చరిత్ర,మన సాంస్కృతిక నేపథ్యం ఇక్కడున్నాయి. ఇటలీని ప్రపంచానికి తెలి యజేశే ఆశ్రమం "ఫెరారీ బాస్ లూసా ది మోంటెజెమోలో" నమూనాలో ఈ పార్కు నిర్మాణం జరిగింది. ప్రధాన ఆకర్షణలు- ఫార్ములా రోస్సా-ఇది ప్రపంచంలో కల్లా అత్యంత వేగవంతమైన రోలర్ కోస్టర్ గంట కు150మైళ్ళ వేగం పుంజుకుంటుంది.

- స్పీడ్ ఆఫ్ మేజిక్, మేడ్ ఇన్ మారెనెల్లో, వి12,జి-ఫోర్స్,స్కూడేరియా ఛాలెంజ్, ఫియో రానో జిటి ఛాలెంజ్ ఇతర అబ్బురపరిచే ఆక ర్షణలుగా ఉన్నాయి.

## వింతలు విశేషాలు

# ఏనుగు పిల్లను కాపాడిన సాటి ఏనుగులు



ఒక పిల్ల ఏనుగు సపరివారంగా నీరు తాగడా నికి కొలనుకు వెళితే మొసలి దాడి చేసింది. పిల్ల ఏనుగును మొసలి పట్టుకోగానే ఏను గుల గుంపు పిచ్చిగా గగ్గోలు పెట్టింది. ఏనుగు పిల్లను రక్షించడానికి పూనుకు న్నాయి. దాన్ని కాపాడిన తర్వాత అది క్షేమంగా ఉండేట్లు దాని చుట్టూ గుమిగూడి నిల్చున్నాయి. కాపాడ్డానికి వచ్చివన్నీబహుశా ఆడ ఏనుగులు, ముఖ్యంగా తల్లివైపువి.



# భక్తి పదబంధం-27



అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదు ను తో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా ఓం-శి-వ-శం-క-రా-య-న-మః అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గీ3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెం డు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాల న్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి.

మా అడ్రస్:
**భక్తి పదబంధం**
**సూర్య ఆదివారం, సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,**
**జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com

రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

## భక్తి పదబంధం - 26 సమాధానం



సమాధానం: విజయ్, అమలాపురం

## చిన్నారి

## బాల సాహితీ శిల్పులు-41

# అద్భుత రసాన్ని పిల్లలు ఎక్కువగా ఇష్టపడతారు

“అద్భుతరసం ఉన్న కథలు పిల్లలకి బాగా నచ్చుతాయి. భూతాల కథలూ- మూఢవిశ్వాసాలని బలపరిచేవి పిల్లలకు చెప్పకూడదు” అంటారు ప్రముఖ బాలల రచయిత ఇచ్ఛాపురపు రామచంద్రం. విశాఖ జిల్లా ‘నరసీపట్నం’లో శ్రీమతి సత్యవతి, శ్రీవైద్యనాథం దంపతులకు తేది.16 జూన్ 1940 న జన్మించారు. బి.ఎ.(ఎకనామిక్స్) చదివారు. వృత్తిరీత్యా 1968 నుండి జీవిత బీమా సంస్థలో పనిచేసి 2000 సంవత్సరంలో అనకాపల్లి బ్రాంచి ఆఫీసులో పదవీవిరమణ



- ఇచ్ఛాపురపు రామచంద్రం

చేశారు. ప్రస్తుతం విశాఖపట్నంలో స్థిరపడ్డారు. ఇచ్ఛాపురం రామచంద్రం బాలసాహిత్యంలో విశేషకృషిచేశారు. బాలలకోసం జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, పరమానందయ్య శిష్యుల కథలు, మర్యాదరామన్న కథలు, పంచతంత్ర కథలు, కాశీమజిలీ కథలు సులభ భాషలో రాశారు. తెలుగు నుంచి ఇంగ్లీషులోకి జంతువుల కథలు మొదలైనవి అనువదించారు. వీటిని రోహిణీ పబ్లికేషన్స్, రాజమండ్రి వారు ప్రచురించారు. అంతే కాదు పిల్లల కోసం నెలరోజుల్లో ఇంగ్లీష్ పుస్తకాన్ని రాశారు. జాతీయనాయకుల జీవిత చరిత్రలు.. వివేకానంద, గౌతమ బుద్ధ, రామకృష్ణ పరమహంస, శంకరాచార్యుల జీవిత చరిత్రలు రాశారు. ఇంకా బాలల కోసం ‘తెలుగు వాక్యాన్ని ఇంగ్లీషులోకి మార్చడం ఎలా?’ అనే పుస్తకాన్ని రాశారు. దీన్ని వసుంధర పబ్లికేషన్స్ రాజమండ్రి వారు ప్రచురించారు.

“పిల్లలకి వినోదాన్ని, విజ్ఞానాన్ని ఒకేసారి కలిగించే రచనలే బాలల సాహిత్యం” అని అభిప్రాయపడే ఇచ్ఛాపురపు రామచంద్రం పంచతంత్రం కథలు తేలికమాటల్లో... తేట భాషలో... కథని సూటిగా వ్యక్తీకరించారు. ఇలాంటి కథలు మరిన్ని రావాలంటారు. అంతేకాదు, ఆకర్షణీయమయిన బొమ్మలతో కుతూహలాన్నీ, ఆసక్తినీ రేకెత్తిస్తూ పిల్లల చేత చదివించగల చిన్నచిన్న రచనలు బాలసాహిత్యంలో రావాలని, చిన్నారుల మెదళ్ళకందేలా పెద్ద పెద్ద విషయాలను తేలికగా చెప్పగలిగినదే అసలైన బాలసాహిత్యమంటారాయన. రామచంద్రంగారికి చిన్న కథలు రాయడం వెన్నతో పెట్టిన విద్య. ఓ. హెన్రీ, మొపాసాల కథలు ఎక్కువగా చదవటంతో చిన్న కథల టెక్నిక్‌ను సులభంగా కనుగొన్నారు. మధురాంతకం రాజారాంగారితో స్నేహం వీరికి ఎంతో తోడ్పడింది. ఇచ్ఛాపురపు జగన్నాథరావుగారు వీరికి కథలు ఎలా చెప్పాలో నేర్పించారు. ఆకాశవాణి విశాఖపట్నం నుంచి వీరి కథానికలు అనేకం ప్రసారమయ్యాయి. ఓ. హెన్రీ కథలకీ, సాక్షి వ్యాసాలకీ నాటిక రూపం ఇమ్మని ఆకాశవాణి వారు కోరగా అందించారు. బాలసాహిత్యంతో పాటు అనేక సాంఘిక కథలు పెద్దల కోసం రాసిన ఇచ్ఛాపురపు రామచంద్రం తన కథల్లో వాస్తవికత ఎక్కువపాళ్ళలోనూ, కల్పన తక్కువ పాళ్ళలోనూ కలుపుతూ కాకతాళీయాన్ని అతి అరుదుగా మాత్రమే వినియోగించుకుంటూ, సహేతుకంగా, తర్కబద్ధంగా, కార్య కారణ సంబంధం కలిగివుండేలాగా పాత్రౌచిత్యాన్ని పాడుచేయనంత మేరకు ఎక్కువ మందికి తెలిసేభాషలో నడిచినట్లు కనపిస్తుంది. ఆయన కథను ఓ సినిమాకు ‘మూల కథ’గా తీసుకోవడం విశేషం.

ప్రస్తుతం పిల్లల కోసం చాలా సరళమైన భాషలో కొన్ని కథలు రాసి పుస్తక రూపంలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు రాస్తున్న వర్ధమాన బాలల రచయితల కోసం ప్రభుత్వం తరుపున శిక్షణా శిబిరాలు నిర్వహిస్తే చక్కటి బాల సాహిత్యం తెలుగు బాలలకు అందించ వచ్చని అభిప్రాయపడతారు.



- పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

రచయిత చిరునామా...

ఇచ్ఛాపురపు రామచంద్రం
2-4డి-28, సెక్టార్-6,
ఎం.వి.పి.కాలనీ,
విశాఖపట్నం - 17,
సెల్: 8019800207

## దారి కనుక్కోండి




## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-27



## ఆధారాలు

### అడ్డం

2. 'సామెత' యథాతథంగా అస్తవ్యస్తమైంది (3)
4. 'సమాంతరభూమి' వ ం రో లా అటునుండి (5)
7. 'కెటిల్'ని తెలుగులో చెదిరింది (3)
9. 'సువర్ణముఖి నది' జన్మస్థలం గల కొండలివి (4)
11. దేశీయ జల మార్గాలన్నింటిలోకి అతి పొడవైన నదీ మార్గమిదే... అటుగా రండి (4)
13. కొందరు ప్రాణంకన్నా ఇదే ముఖ్యమంటారు కదా... అటుగా (3)
14. తేలు (3)
15. బ్రాహ్మణపంతులుకి తలమీద ఉండేది (3)
16. 'పావర్‌కట్' చివరన పోయి చిన్నాభిన్నమైంది (4)
18. ఇదొక రసం 9 రసాల్లో దీర్ఘలుప్తం (4)
19. నెలసరి తినుభండారాలు... అటుగా (3)
22. 'ట్రాజెడీ ఆఫ్ హైదరాబాద్' అనే పుస్తకాన్ని ఈయనే రచించారు (5)
23. వేశ్యవృత్తి చెదిరింది (3)

### నిలువు

1. మనరాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు గల నేలలివి. '.... మే, జూన్ పూరించండి (3)
2. ఖాసి, జయంతియా కొండలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి (4)
3. నాగా కొండల్లోని అత్యున్నత శిఖరమిది (4)
5. 'దిశలు'ని యాసలో కానీ అస్తవ్యస్తమైంది (3)
6. తొందరపాటు (5)
8. కెనడాలోగల ప్రసిద్ధ రోడ్డు రవాణా మార్గమిది '....ట్రాన్స్ హైవే' పూరించండి (5)
9. ఉత్పలమాలలానే ఇదీ .....మాల? (3)
10. ఈ కనుమలను ఎకలాంజికల్ హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారు (3)
12. సహనం వంటిదే (3)
17. అర్ధరూపాయికి ముందు చెదిరినది (3)
20. సహాయం చేసేవాడు (4)
21. అపశకునాలు పలికేవాళ్ళను ఏమంటారు? చెదిరింది (4)
24. పట్టణం (3)

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్, హైదరాబాద్, సెల్: 8143616342

# సై ఆట



గతవారం తారా 'పదం' సమాధానాలు

# ప్రాస-పదనిస : 26



పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్లపదాల తో గడులను పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలను కలిపితే... అమెరికా అధ్యక్షపదవికి రాజీనామా చేసిన మొదటి మరియు ఏకైక వ్యక్తి పేరు దర్శనమిస్తుంది.

రూపకర్త: బొడ్డు మహేందర్, చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా, సెల్: 9963427242

# ప్రాస-పదనిస-25 సమాధానాలు




Answer: POVERTY IS NO SIN

# గణతంత్రమా? కు(టుంబ)తంత్రరాజ్యమా?

ఒక నియోజకవర్గంలో ఒక నాయకుడు మరణిస్తే ఆ స్థానాన్ని మరో దీటైన నాయకుడితో నింపకుండా భార్యకో, కుమారిడికో ఇవ్వడం దానిని వారి కుటుంబ జమీన్‌లా కట్టబెట్టడం వెనుక రాజకీయ పార్టీల నిస్సహాయత, స్వార్థమూ రెండూ కనిపిస్తాయి. ఒక నాయకుడు కష్టపడి పైకి ఎదిగి ఒక స్థానాన్ని సాధించుకోవడం వెనుక అతడి శ్రమ, నిబద్ధత రెండూ ఉంటాయి. అయినంత మాత్రాన అతడు మరణించగానే ఆ స్థానాన్ని కుటుంబ సభ్యులతోనే భర్తీ చేయాలని చూడడమే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నది. ఎన్నికల ప్రక్రియ మరింత బలోపేతంగా పారదర్శకంగా పరిణతి చెందుతున్న





ఎస్.బి.చవాన్



అశోక్ చవాన్

తరుణంలో రాజ్యాధికారం కొన్ని కుటుంబాల చేతుల్లోకి తరలిపోతున్నది. వీళ్ళ ఇంటి పేర్లు తెలిస్తే చాలు. వీరి గురించి తెలుసుకున్నట్లే. కొత్త పార్లమెంటు సభ్యులు చాలావరకు కొడుకులే కావడం విశేషం. రాజీవ్ గాంధి కొడుకు రాహుల్, జితేంద్ర ప్రసాద కొడుకు జితిన్ , మాధవ్‌రావ్ సింధియా కొడుకు జ్యోతిరాదిత్య,రాజేశ్ పైలెట్ కొడుకు, ఒమర్ అబ్దుల్లా బామ్మర్ది సచిన్, ఫరూక్ అబ్దుల్లా కొడుకు, షేఖ్ అబ్దుల్లా మనవడు ఒమర్ అబ్దుల్లా, ములాయమ్ సింగ్ యాదవ్ కొడుకు అఖిలేశ్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, మాధవరావ్ సింధియా కుమారుడు దుష్యంతు ఇలా ఈ పేర్ల ప్రవాహం అనంతంగా కొనసాగుతూనే వుంటుంది. మరి వీరి సిద్ధాంతాలేమిటి? వీరి భావజాలం ఏమిటి? వీటికి స్పష్టమైన సమాధానం దొరకదు. అవి వీరి

ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యంగా కీర్తి అందుకుంటున్న భారత దేశంలో రాచరికపు, వారసత్వ లక్షణాలు బలపడడం ఒక వైచిత్రి. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే ఈ సత్యం బోధపడుతుంది. పార్లమెంటే కాదు అనేక రాష్ట్ర అసెంబ్లీలలో పరిస్థితి ఇదే. అంతెందుకు? మన రాష్ట్రాన్ని పరిశీలిస్తే ఇది మరింత ప్రస్ఫుటమవుతుంది. ప్రజల చేత, ప్రజల వలన, ప్రజల కొరకు అన్న ప్రజాస్వామిక నిర్వచనం ఇక్కడ పని చేయడం లేదు. కుటుంబం కొరకు, కుటుంబం వలన, కుటుంబం చేత నాయకులు తయారవుతున్నారు.






హృదయాల్లో నిర్దిష్టమైన రూపురేఖలు దాల్చలేదు. ఈ పిల్లలు ప్రపంచం చుట్టివచ్చారు. వీరికో సిద్ధాంతం లేదు. బహుశా సిద్ధాంతాల రాజకీయాలతో ఇండియా నష్టపోయింది.



ఇప్పటి యువ నాయకులు ప్రపంచం చుట్టివచ్చారు. ప్రతిభపై ఆధారపడ్డ కొత్త కార్పొరేట్ సంస్కృతిని అలవరుచుకున్నారు. ఆధునిక భారతదేశాన్ని అవతరింపచేయడం కోసం కృషిచేసినవారి వారసులుగా వీరిని వీరు పరిగణించుకుంటున్నారు. ఏ దిక్కుకేసి చూచినా కుటుంబరాజకీయాలు విలయతాండవం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యం ఉన్నప్పటికీ దాని ఫలితాలు చాలా స్వల్పమైనవి.

లక్షద్వీప్ దీవులకు ఇండియాలో అతి కుర్ర ఎంపి హమ్దుల్లా సయీద్ ఒకప్పుడు ఇండియాలో అతి చిన్న వయసు ఎంపి కుమారుడు. ఈ వారసుడు లక్షద్వీపులో పుట్టలేదు కనుక అక్కడ్నించి ఎన్నిక పోటీచేసేట్లు మన కేంద్ర ప్రభుత్వం 2008లో రాజ్యాంగ సవరణ తీసుకువచ్చింది. 29ఏళ్ళ చిరుత ప్రాయంలోనే మంత్రి అయిన మేఘాలయకు చెందిన అగథా సంగ్మా మాజీ స్పీకరు కుమార్తె. కుటుంబ వ్యవస్థలోనే అధికార క్రమాన్ని ఖచ్చితంగా ఏర్పడివుంది. శరద్‌పవార్ కూతురు సుప్రి యా సూలే తన తండ్రి విరోధు

లతో కలిసి సంతోషంగా పనిచేసింది.

రాజకీయాల్లో బంధుప్రీతి ఎంతగా పాతుకు పోయిందంటే ప్రజాస్వామ్యంపై దాని ప్రభావాన్ని అంచనా వేయలేము. వంశానుగత వారసత్వ రాజకీయాలు ఎంత లోతుగా పాతుకు పోయిందో ఊహకందదు.

ఈ కుటుంబ వ్యవస్థ వల్ల మంచి సత్తా ప్రతిభ వున్న వారు మొగ్గ దశలోనే రాజకీయరంగానికి దూరమవుతున్నారు. ఇక్కడ సమస్య వారసత్వం మాత్రమే కాదు. ప్రముఖ నాయకుడి పిల్లల్ని, వితంతువుల్ని, బావ్మర్దుల్ని రంగంలోకి దింపి కుటుంబం అధికారాన్ని బలోపేతం చేసుకుం టున్నాయి రాజకీయ పార్టీలు. అర్హులు కాకపోయినా ప్రముఖ నాయకుల పిల్లలు రాజకీయల్లోకి ప్రవేశించాలని ఆశిస్తారు.

**వారసత్వం అధికంగా ఉన్న పార్టీలు...**

పార్టీ ఎంపీలందరూ వారసత్వమార్గంలో ఎంపికైనవారు కావడంతో ఆర్ఎల్‌డి ప్రథమ శ్రేణిలో నిలిచింది. కాంగ్రెస్ నుంచి చీలిపోయి,7 వారసత్వ ఎంపీలున్న ఎన్‌సిపి రెండవ స్థానంలో ఉంది. 42.9శాతం ఉన్న బిజెడి మూడవస్థానంలో ఉంది. లోక్‌సభలో స్వల్ప సంఖ్యలో సీట్లున్నాయి ఇక శివసేన పార్టీయే థాక్రే కుటుంబం అధీనంలో ఉంది. ఇక మాయావతి బిఎస్‌పిలో మూడవ వంతు ఎంపీలు వారసులు. ఇక 324 సీట్లు కలిగి వున్న రెండు పెద్ద పార్టీలు బిజెపి, కాంగ్రెస్. బిజెపిలో 19శాతం సభ్యులే వారసులు. ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే 37.5శాతం ఎంపీలు కుటుంబ సంబంధం ద్వారా లోక్‌సభ లోకి ప్రవేశించారు.

పార్టీ ఎంపీలందరూ వారసత్వమార్గంలో ఎంపికైనవారు కావడంతో ఆర్ఎల్‌డి ప్రథమ శ్రేణిలో నిలిచింది. కాంగ్రెస్ నుంచి చీలిపోయి,7 వాంసత్వ ఎంపీలున్న ఎన్‌సిపి రెండవ స్థానంలో ఉంది. 42.9శాతం ఉన్న బిజెడి మూడవస్థానంలో ఉంది. లోక్‌సభలో స్వల్ప సంఖ్యలో సీట్లున్నాయికనుక ఈ పార్టీలకు ఫలితాలు గణాంకాల రీత్యా అంత గణనీయమైనవి కావు.

**ఇది ప్రాంతీయ అంశమా..**

ఇక్కడే విభిన్న రకాల ధోరణులు కనిపిస్తున్నాయి. పంజాబ్,ఢిల్లీ, హర్యానాల్లో కుటుంబ

## వారసత్వ రాజకీయాలకు పునాది ఇదే



జవహర్‌లాల్ నెహ్రూ
దేశ తొలి ప్రధాని
1947- 1964

దేశానికి తొలి ప్రధాని అయిన నెహ్రూకు కూడా వారసత్వ ఘనత ఉందనే చెప్పాలి. ఆయన తండ్రి మోతీలాల్ నెహ్రూ కూడా స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొన్నారు. నెహ్రూకు అంత ప్రాముఖ్యత రావడానికి పరోక్షంగా తండ్రి, ప్రత్యక్షంగా మహాత్మా గాంధీయే కారణం. ఆయన మరణానంతరం కుమార్తె ప్రధాని కాగా ఇందర మరణిం చిన వెంటనే రాజీవ్ ప్రధాని అయ్యారు. రాజీవ్ మరణానంతరం సోనియా ప్రధాని కాకపోయినప్పటికీ వాస్త వాధికారం ఆమె చేతుల్లోనే ఉందనేది నిజం.



ఇందిరాగాంధీ
(నెహ్రూ కుమార్తె)
నాలుగవ ప్రధాని
1966- 1977
1980- 1984



రాజీవ్ గాంధీ



సోనియా గాంధీ



సంజయ్ గాంధీ



మేనక గాంధీ



రాహుల్ గాంధీ



వరుణ్ గాంధీ

| పార్టీ | వారసత్వం | సభ్యులు |
|---|---|---|
| కాంగ్రెస్ | 37.5శాతం | (208లో 78) |
| బిజెపి | 19 శాతం | (116లో 22) |
| ఆర్ఎల్‌డి | 100 శాతం | (5గురు) |
| ఎన్‌సిపి | 77.8 శాతం | (9మందిలో 7గురు) |
| బిజెడి | 42.9 శాతం | (14లో 6మంది) |
| బిఎస్‌పి | 33.3 శాతం | (21లో7) |
| డిఎంకె | 33.3 శాతం | (18లో 6) |
| ఎస్‌పి | 27.3 శాతం | (22లో6) |
| సిపిఐ(ఎం) | 25 శాతం | (16లో 4) |
| జెడి(యు) | 20 శాతం | (20లో4) |
| ఎఐటిసి | 15.8 శాతం | (19లో3) |
| శివసేన | 9.1శాతం | (11లో1) |
| ఏఐఏడిఎంకె | 0 శాతం | (9లో 0) |

### కాశ్మీర్ కుటుంబం



ఫరూక్ అబ్దుల్లా



ఒమర్ అబ్దుల్లా

# రాష్ట్రంలో సంచలన వారసత్వం


వైఎస్ఆర్


విజయలక్ష్మి


జగన్


వివేకానంద

రాజకీయాలు ప్రబలంగా ఉన్నాయి. ఆ తర్వా త గణనీయంగా తగ్గాయి. ఆంధ్రప్రదేశ్ కాక ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో 75 శాతం పైచిలుకు ఎంపీలు వారసత్వేతర నేపథ్యానికి చెందినవారని తెలుస్తోంది. సాధారణంగా ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వంటి 2000 సంవత్సరంలో ఆవిర్భవించిన కొత్త రాష్ట్రాల్లో బంధుప్రీతి అంత గా లేదని చెప్పుకోవాలి. కుటుంబ రాజకీయాలు బలపడ్డానికి సమయం బహుశా సరిపోలేదు. మన రాష్ట్రం విషయానికి వస్తే వారసత్వ రాజకీయాలు ఉన్నప్పటికీ అంతిమ అధికారాన్ని సాధించడంలో వీరంతా విఫలమయ్యారు. తాజాగా జగన్ ముఖ్యమంత్రి పీఠం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం తెలిసిందే. కేంద్రంలో ప్రధాని పదవిని నెహ్రూ కుటుంబానికి వారసత్వంగా ఇచ్చిన పార్టీయే ఇక్కడ ముఖ్యమంత్రి పదవిని జగన్‌కు కట్టబెట్టే సమయంలో ప్రజాస్వామిక విలువల గురించి మాట్లాడడం ఒక వైచిత్రి. అయితే రాజకీయాలలో ఒక వెలుగు వెలిగి మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆ స్థాయిలో పీఠాలు దక్కకపోయినా రాజకీయ వారసత్వం నిస్సందేహంగా దక్కిందనేది వాస్తవం. అర్హులైన వారసులు లేనప్పుడు భార్యకు, ఉంటే కుమారుడికి లేదా కుమార్తెకు ఆ స్థానం కట్టబెట్టడం దేశంలో ఒక సంప్రదాయం అయిపోయింది. చిత్రమేమిటంటే దాదాపు 69.5శాతం మహిళా ఎంపీలు కుటుంబ రాజకీయాల వర్గానికి చెందినవారు. లోక్‌సభలో 30 ఏళ్ళలోపు సభ్యులందరూ ఆ సీటు వారసత్వంగా పొందినవారే. 66 యువ ఎంపీల్లో మూడింట రెండొం తులు వారసత్వ ఎంపీలే. కొత్త తరం శాసన సభ్యులు రాజకీయాల్లో ఇతర సభ్యులకంటే ఒక దశాబ్దపు సౌలభ్యం ఉన్నవారు. కాంగ్రెస్‌లో పరిస్థితి మరీ తీవ్రంగా ఉంది. 35ఏళ్ళ లోపు ప్రతి ఎంపీ వారసత్వ సభ్యుడే. ఈ ధోరణి కొనసాగితే భారతీయ పార్లమెంటులో వారసత్వ సభ్యులు మాత్రమే ఉండే రోజు దూరంలో లేదు. దేశం 60 ఏళ్ళకు పూర్వం స్వాతంత్ర్యానికి పూర్వం ఎక్కడ ఉండేదో అక్కడికి చేరుకుంటుంది. వారసత్వంగా వచ్చిన మహరాజు ఆయన దర్బారులో సామంత రాజులు ఉంటారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఉత్తర భారతమంతటా శాసన సభ్యులు తమ పిల్లల్ని, పెళ్ళాల్ని వారసులుగా నియమిస్తున్నారు. 38 అతి కుర్ర ఎంపీల్లో 33 మంది మమ్మీ-డాడీ సహాయంతో వచ్చినవారే. మిగతా 5గురిలో ఒకరు రాహుల్ ఎంపిక చేసిన మీనాక్షి నటరాజన్. మరో ముగ్గురు స్వయం కృషితో పైకి వచ్చిన బిజెపి,బిఎస్‌పి ,సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు. మరొక సభ్యుడు మాయావతి ఎంపిక చేసిన వారు.

సుదీర్ఘకాల వారసులు ఎక్కువ సంఖ్యలో ఉత్తర్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, హర్యానా, పంజాబ్ లో ఉన్నట్లు గణాంకాలను బట్టి తెలుస్తోంది. వలస పాలకులు మన రాజ్యాధికారాన్ని దేశంలోని రాజరిక కుటుంబాలకు హస్తగతం చేయకూడదన్న నిజం పునాదిగా భారత గణతంత్ర రాజ్యాన్ని స్థాపించారు. కానీ తీరా చూస్తే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లోక్ సభ కాక ఒక వంశ సభ ఆవిర్భవించినట్టు కనిపిస్తోంది. వారసత్వ పాలన రాకుండా ఉండేందుకు నెహ్రూ,పటేల్, వి.పి.మీనన్ తదితరులు బృహత్తరమైన కృషిచేశారు. 554 రాజరిక రాజ్యాలు ఆధునిక ప్రజాస్వామిక దేశంలో విలీనం చేయడానికి పాటుపడ్డారు. దేశంలో సర్వసత్తాక అధికారం ప్రజాపరంగానే వుండాలన్న సూత్రంగా స్వతంత్ర భారత రాజ్యాంగం ఆవిర్భవించింది.

కానీ ఈ రోజు దేశం కొత్తగా కొన్ని ప్రాంతాలుగా విడిపోయింది. కొన్ని స్థానిక కుటుంబాల చేతుల్లో రాజ్యాధికారం బందీ అయిపోయింది.

## తండ్రీ కొడుకులు


మర్రి చెన్నారెడ్డి


శశిధర్ రెడ్డి

## దక్షిణాదిలో బలమైన వంశ వృక్షం

దక్షిణ భారతదేశంలో వారసత్వ రాజకీయాలు బలంగా ఉన్న పార్టీ డిఎంకె అనే చెప్పాలి. ఆ పార్టీ అధినేత కరుణానిధి కుటుంబమంతా రాజకీయాలలోనే ఉన్న వైనం ఎవరికైనా ఆశ్చర్యం కలిగించే విషయమే. ఆయన పెద్ద కుమారుడు కేంద్రంలో మంత్రి, చిన్న కుమారుడు డిప్యూటీ ముఖ్యమంత్రి కాగా కుమార్తె ఎంపి. అంతే కాదు ఆయన మేనల్లుడి కుమారుడు కూడా కేంద్రంలో మంత్రిగా ఉన్నాడు.


ఎం. కరుణానిధి
తమిళనాడు
ముఖ్యమంత్రి
డిఎంకె పార్టీ
అధినేత


అళగిరి


స్టాలిన్


కణిమొళి


దయానిధి మారన్
కరుణానిధి మేనల్లుడి
కుమారుడు,
కేంద్రంలో మంత్రి




# కోరికలు తీర్చే కోరమీసాల స్వామి

భీమదేవరపల్లి మండల పరిధిలోని కొత్త కొండ గ్రామంలో గల వీరభద్రస్వామి దేవాలయం ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధి గాంచినది. కోరిన కోరికలు తీర్చే కోరమీసాల స్వామిగా ప్రసిద్ధిగాంచిన వీరభద్రుడిని దర్శిం చుకునేందుకు కరీంనగర్ జిల్లా నుంచే కాక చుట్టుపక్కల జిల్లాల నుంచి భక్తులు నిత్యం వస్తుంటారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు వారం రోజుల ముందు నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవం గా జరుగుతాయి. స్వామివారి కళ్యాణంతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు, నెలరోజులపాటు జరిగే జాతర ఉత్సవాల లో లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు.


ఆలయ ముఖద్వారం



## దేవాలయం చరిత్ర...

క్రీ॥శ॥ 1600 ప్రాంతంలో కొంతమంది శాలివాహనులు కొత్త కొండ గ్రామశివారులోని కొండపైకి వంట చెరుకు కోసం వెళ్లారు. వారు కర్ర కొట్టుకొని తాము తెచ్చిన ఎడ్లు, బండ్లు కనిపించ కుండా పోయాయి. అంతటా తిరిగి అలసిపోయి ఆ రాత్రి కొండపైనే నిద్రించారట. స్వామివారు వారికి స్వప్నంలో కనిపించి కొండలోని గుహలో విగ్రహ రూపంలో ఉన్న నన్ను కొండపై నుంచి దించి క్రింద ఆలయంలో ప్రతిష్టింపమని ఆజ్ఞాపించారు. దీంతో స్వామి ఆజ్ఞ ప్రకారం స్వామివారిని దూదిమెత్తలలో విగ్రహాన్ని ఉంచి ఆలయంలో శ్రీ మల్లిఖార్జున పండితుని మనవడు కేదారి పండితునిచే ప్రతిష్టించారనే ప్రతీతి ఉంది. ఆనాటి నుంచి నేటి వరకు దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.


ఆలయ చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తా

## స్వామిని దర్శిస్తే... సంతానయోగం...

కొత్తకొండలోని వీరభద్రస్వామికి ప్రత్యేక మహిమలు ఉన్నట్లు భక్తుల అపార నమ్మకం. సంతానం లేనివారు స్వామి వారికి కోరమీసాలు సమర్పించుకుంటే పుత్రసంతానం కలుగుతుందని, కోడెను కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తే చేసిన పాపాలు తొలగిపోయి అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. భక్తుల ద్వారా జరిగే ముఖ్య పూజల్లో కోడెలు కట్టటం, అభిషేకాలు, అర్చనలు, అష్టోత్తరములు, అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు, నవగ్రహ పూజలు, ఆంజనేయునికి ఆకు పూజలు, చందనోత్సవాలు నిర్వహిస్తారు.


కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయం

## వైభవంగా బ్రహ్మోత్సవాలు...

కొత్తకొండ వీరభద్రుని బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరై స్వామివారికి పూజలు చేస్తారు. జనవరి మాసంలో సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి మారే ఈ సమయంలో స్వామి వారికి జరుగు బ్రహ్మోత్సవాల్లో మకర సంక్రాంతి రోజున స్వామివారి సర్వాలంకార నిజదర్శనం చేసుకున్న భక్తులకు సర్వ పీడల నుంచి విముక్తి కులుగుతుందనేది శాస్త్రోక్తి. బ్రహ్మోత్సవాలలో భద్ర కళ్యాణం, భోగి పండుగ రోజున మొక్కుల సమర్పణ, మకర సంక్రాంతి తెల్లవారు జామున అనగా ఉత్తరాయణ పుణ్యకాలంలో స్వామివారిని దర్శించుకుంటారు. మకర సంక్రాంతి రోజున వందలాది ఎడ్లబండ్లు దేవాలయం చుట్టు తిరుగుతాయి. జాతర ముగింపు రోజున అగ్నిగుండాలు జరుగుతాయి, అగ్నిగుండాలలో వందలాది మంది భక్తులు నడిచి పాపాలను పోగొట్టుకుంటారు. ప్రతి శ్రావణ మాసంలో వందలాది మంది భక్తులు స్వామివారి మాలను ధరించి 27 రోజులు దీక్షలు చేపడతారు.


ఆలయం ఎదురుగా ఉన్న నందీశ్వరుడు

## ఆలయానికి ఎలా వెళ్లాలి....

వీరభద్రస్వామి దేవాలయానికి వెళ్లాలంటే వరంగల్ నుంచి 30 కిలో మీటర్లు, కరీంనగర్ నుంచి 70 కిలోమీటర్లు, సిద్దిపేట నుంచి 63 కిలో మీటర్ల దూరం ఉంటుంది. సిద్దిపేట నుంచి హన్మకొండకు నిత్యం ప్రతి అరగంటకు ఒక ఆర్టీసి బస్సు ఉంటుంది. ఈ రూటు మధ్యలో ఉండే ముల్కనూర్ నుంచి కొత్తకొండ వరకు 8 కిలో మీటర్ల ప్రయాణానికి పలు వాహనాలు నిత్యం అందుబాటులో ఉంటాయి. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రతి జిల్లా కేంద్రం నుంచి ప్రత్యేక బస్సులను ఆర్టీసి నడుపుతుంది.

## బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు...

వారం రోజుల పాటు కన్నుల పండువగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమాన్ని ఆలయ పూజారులు వేద మంత్రాల మధ్య నిర్వహిస్తారు. ఈ నెల 9న స్వామివారి కల్యాణంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఈ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయి. కళ్యాణానికి సైతం పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. 10 వ తేదీన మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, 11న గవ్యాతం, నిత్యోపాసన, నిత్యహోమం, నవగ్రహ హోమాలు, 12న బలిహరణ, సూర్యయంత్ర పతిష్టాపన, అరుణ పారాయణం, 13న ఏకాదశి రుద్రహోమం, 14న భోగిపండుగ రోజున చండీహోమం, వేదపారాయణం, 15న జాతర ప్రారంభం, బండ్లు తిరుగుట, శత రుద్రాభిషేకం, ఉత్తరాయణ పుణ్యకాల పూజ, 16 న స్వా మివారి నాగవెల్లి మహోత్సవం, 17న గణపతి పూజ, స్వామివారి త్రిశూల స్నానం, 18న అగ్నిగుండాలు, స్వామివారి గ్రామ పర్యటనతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

## జాతరకు భారీ ఏర్పాట్లు...

లక్షలాది మంది భక్తులు హాజరయ్యే కొత్తకొండ జాతరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, సత్రాలు, వైద్య సౌకర్యాలను ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తా, ఇఓ రామేశ్వర్‌రావులు ఏర్పాటు చేశారు. హుజురాబాద్ డిఎస్‌పి సుదర్శన్‌గౌడ్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నలుగురు సిఐలు, 12మంది ఎస్ఐలు, 50మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 150మంది కానిస్టేబుళ్లు, 150 మంది హోంగార్డులు, 30 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు, ఒక మహిళా ఎస్ఐ, 4 మహిళా కానిస్టేబుళ్లు, 30 మంది డిస్టిక్ గార్డులు మొత్తం సుమారు 500 మంది పోలీసులు జాతర బందోబస్తులో పాల్గొన్నారు.

# హెల్త్ గైడ్

మనకు తెలిసిన ఇంగ్లీషు వైద్యం కాక అసంఖ్యాకంగా ప్రత్యామ్నాయ వైద్య విధానాలున్నాయి. నిలకడైన సత్ఫలితాల్నిచ్చేవే వీటిల్లో ఎక్కువ. ప్రత్యామ్నాయ వైద్యంలో ఒక విలక్షణమైన విధానం అలెగ్జాండర్ టెక్నిక్. ఎంతో సూక్ష్మమైన ఈ పద్ధతి ప్రపంచవ్యాప్తంగా నేటికీ సజీవంగా ఉంది. సూక్ష్మమైన ఫలితాలను అందిస్తోంది.



# అలెగ్జాండర్ పద్ధతి



కండరాల కదలికల్ని, భంగిమల్ని మెరుగుపరిచి వాటిని సమర్థంగా వినియోగించేందుకు ఉపయోగపడే విద్యా/మార్గదర్శక వ్యవస్థనే అలెగ్జాండర్ పద్ధతిగా నేషనల్ సెంటర్ ఫర్ కాంప్లిమెంటరీ అండ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్((ఎన్‌సిసిఏఎం) వివరించింది. అలెగ్జాండర్ అధ్యాపకులు వాడే విద్యాపరమైన పద్ధతులు, బోధించే వ్యక్తిపరమై శారీరక అవగాహనా పద్ధతులు రెంటినీ అలెగ్జాండర్ టెక్నిక్ సూచిస్తుంది. తమ కదలికల్లో అలవాటుగా మారిపోయిన అడ్డంకుల్ని గుర్తించి అధిగమించడానికి, ఇతర ప్రయోజనాల కోసం విద్యార్థులు ఈ పద్ధతిని అభ్యసిస్తారు. 1890వ దశకంలో ఎఫ్. మథయాస్ అలెగ్జాండర్ ఈ పద్ధతిని రూపొందించి దీని సూత్రాలను నిర్ధారించాడు. తన శ్వాసకు సంబంధించిన సమస్యలు, గొంతు బొంగురు పోవడానికి ఉపశమనం కనుగొనే క్రమంలో ఈ పద్ధతిని కనిపెట్టాడు. ఈ పద్ధతి ఫలితంగానే షేక్స్‌పిరియన్ నాటకాల్లో నటించాలన్న తన నటనా దాహాన్ని తీర్చుకోగలిగినట్లు ఆయన అభిప్రాయపడ్డారు. మౌఖిక సూచనలు, ప్రత్యేకమైన హస్త స్పర్శ ద్వారా అలెగ్జాండర్ అధ్యాపకుడు సాధారణంగా ఈ మెళకువను నేర్పిస్తారు. "శరీరపరమైన పని"గా లేక షియాట్సూ వంటి మర్దన మెళకువలుగా ఈ పద్ధతిని తరచూ పరిగణించినప్పటికీ, అలెగ్జాండర్ టీచర్లు ఎంతో శ్రమకోర్చి ఇతర పద్ధతులకంటే భిన్నమైందని వివరిస్తారు. "యూస్ ఆఫ్ సెల్ఫ్" ఈ పద్ధతిలో కీలక అంశం అని తెలుస్తోంది. అంతర్గత, బాహ్య ప్రేరణలకు విద్యార్థుల ప్రతిచర్యలను సంస్కరించడంగా ఈ పద్ధతిని చెప్పవచ్చు.



*చరిత్ర:* అలెగ్జాండర్ షేక్స్‌పియర్ తరహా రంగస్థల వక్త. ఆయన గొంతుకు సంబంధించి సమస్యలు తలెత్తాయి. ఈ సమస్యకు సంబంధించి ఎలాటి భౌతికమైన కారణాలు కనిపించడం లేదని డాక్టర్లు తెలియజేయడంతో అనేక అద్దాల్లో అలెగ్జాండర్ తనని తను జాగ్రత్తగా పరిశీలించాడు. వేదిక మీద మాట్లాడేందుకు ముందు అనవసరంగా శరీరం బిగుసుకు పోతోందని స్వీయ పరిశీలనలో గమనించాడు. మొండెం పై భాగం కండరాలను, ముఖ్యంగా మెడను వ్యక్తులు మాట్లాడే ముందు బిగుసుకుపోయేలా చేయడం వల్లే శ్వాస, గొంతుకు సంబంధించిన సమస్యలు తలెత్తుతున్నాయని అలెగ్జాండర్ పసిగట్టాడు. వ్యక్తుల ఆరోగ్యం మెరుగుపరచడానికి, మానవ పరిణామ క్రమంలో చైతన్యం పాత్రను పెంచడానికి తన కృషి దోహదం చేస్తుందని అలెగ్జాండర్ భావించాడు.

**పద్ధతి: బోధనా క్రమం:** చికిత్సాపరమైన విధానం కంటే కూడా ప్రధానంగా విద్యార్థి అభ్యసించవలసిన విద్యాపరమైన క్రమంగా అలెగ్జాండర్ పద్ధతిని పరిగణిస్తారు. సాధారణంగా ఇందులో రోజువారీ వ్యాయామం ఉండదు. పనిలో నాణ్యతాపరమైన మెరుగుదల ఆశించినపుడు దీన్ని ప్రయోగించాలి. ఏ పనిలోనైనా ఒక మూసపోతకు లోనవకుండా వివిధ భంగిమల్నించి ఎంపిక చేసుకునే స్వేచ్ఛపై అలెగ్జాండర్ దృక్పథం శ్రద్ధ చూపుతుంది. ప్రదర్శన,వివరణ, ఒక విద్యార్థి ప్రతిచర్యలను అనేక పర్యాయాలు పునఃపరిశీలన చేయడం వంటివాటిని అధ్యాపకులు ఉపయోగిస్తారు. అధ్యాపకుడు సున్నితంగా చేతితో స్పర్శించి విద్యార్థిలో ఉన్న అనవరసమైన ఆందోళను పసిగడతారు. చేతుల్ని వాడడం, కూర్చోవడం, నిలుచోవడం,నడవడం,మాట్లాడడం వంటి దైనందిన కదలికల రీత్యా టీచర్లు విద్యార్థికి ప్రధానమైన నిర్దిష్టమై మార్గదర్శకత్వం ఇస్తారే గానీ ఎవరికైనా సరిపోయే కసరత్తులు సిఫార్సు చేయరు. స్వేచ్ఛ, సామర్థ్యం, సహనం అలెగ్జాండర్ పద్ధతికి మౌలికమైన విలువలు.

అనవసరంగా ప్రయత్నం చేయడం, మనకు మనం పరిమితులు విధించుకునే అలవాట్లు, అపోహలు ఈ పద్ధతిలో నిషేధించారు. విద్యార్థులు తమ మునపటి అలవాట్లను,యాంత్రికమైన రోజువారీ చర్యలను మార్చుకోవాలని సూచిస్తుంది.

**స్పర్శజ్ఞానం:** అలెగ్జాండర్ వ్యూహాత్మక తర్కం, "నిర్మాణాత్మక, చైతన్యవంతమైన నియంత్రణ"ను నొక్కి చెప్పాడు. అలెగ్జాండర్ ఉపయోగించిన కొత్త పదజాలంలో "ఎండ్-గెయినింగ్" ప్రత్యేకమైంది. ఎప్పుడూ దృష్టి లక్ష్యం మీద వుండాలని అది సాధించడానికి కావలసిన సాధనాలను పట్టించుకోకూడదని అలెగ్జాండర్ అభిప్రాయపడ్డాడు. అలెగ్జాండర్ పద్ధతిని బోధించే టీచర్లు ఈ పద్ధతి పదజాలంలో "ఇన్‌హిబిషన్" సూత్రం చాలా ప్రధానమైనదని భావిస్తారు. అనవసరమైన అలవాటుపరమైన"దుర్వినియోగం"ని ఆపడానికి చైతన్యవంతమైన కదలికలను ఇన్‌హిబిషన్ వివరిస్తుంది.

**లాభాలు:** కదలికల విషయంలో తిరిగి స్వేచ్ఛ



పొందడానికి అలెగ్జాండర్ పద్ధతి ఉపయోగపడుతుంది. కళాకారులకు చికాకు కలిగించే అలవాట్లను తొలగించడానికి వినియోగిస్తారు. కొన్ని నిర్దిష్టమైన అలవాట్లను మార్చడానికి ఆత్మచైతన్యం, స్వయం సహాయక సాధనంగా దీన్ని వినియోగిస్తారు. అలెగ్జాండర్ 30 ఏళ్ళపాటు తన పద్ధతిని విద్యార్థులకు బోధించాడు. ఆ తర్వాత తన విజ్ఞానం భావితరాలకు అందజేయడం కోసం ఒక స్కూలు నెలకొల్పాడు.

సూర్య

30 జనవరి 2011







డా॥ హిప్నో కమలాకర్

ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి

సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్

మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

ఫోన్: 040-27623310, 27623320, సెల్: 98491 30141


# శృంగార 'యోగ'ం

*(గతవారం తరువాయి)*

### ధనుస్సులా నిలబడడం...

ఈ వ్యాయామంలో వెన్నెముక ఆకారం ధనుస్సులా ఉంటుంది కాబట్టి ఈ పేరు వచ్చింది. ఇది నాట్య భంగిమగా కూడా పేరుపొందింది. చక్కని వ్యాయామాన్ని అందివ్వటమే కాక, ఈ వ్యాయామ భంగిమ చూడటానికి చాలా అందంగా అద్భుతంగా కనిపిస్తుంది. మీరు గాలిలోకి ఎగరటానికి ప్రయత్నిస్తున్నట్లుగా కనిపించే ఈ భంగిమ మీ శరీరంలోని అన్ని ధాతువులకు రక్తప్రసరణ చేస్తుంది. అలాగే మీలో ఏకాగ్రత పెరగడం, లైంగికాసక్తి పెరగడం అనే ఉపయోగాలు కూడా ఉన్నాయి.



1) ముందుగా, మీరు, మీ సహచరుడు, చక్కగా నిలబడి ఉండండి. పటంలో చూపిన విధంగా మీ సహచరుని సహాయంతో మీ కుడికాలిని పైకి లేపండి. అలా లేపిన కాలి పాదాన్ని కుడిచేత్తో పట్టుకోండి. ఎడమచేతిని, గాలిలో నిటారుగా పైకిలేపండి. ఈ భంగిమలో కొంతసేపు నిలబడి ఉండటాన్ని అలవర్చుకోండి.



2) క్రమంగా, మీ కుడికాలిని, వెనక్కి జరపండి. నడుము దగ్గర, లాగుతున్న భావనను పొందుతారు. ఎంతవరకు వీలైతే అంతవరకు మీ శరీరాన్ని వంచండి.

3) ఇప్పుడు నెమ్మదిగా మీ నడుమును ముందుకు వంచండి. మీ ఎడమ చేతిని విమానం రెక్కలా ముందుకు తిన్నగా చాపండి. వెనక్కి ఎత్తివుం చిన కాలిని మోకాలి వద్ద లంబంగా పట్టుకోండి. 10 సెకన్లు ఇలా నిలబడండి.



★ ఇదేవిధంగా ఎడమకాలితో కూడా చేయండి.

★ మీ వ్యాయామం పూర్తయ్యాక, మీ సహచరునికి మీరు సాయపడుతూ వ్యాయామాన్ని అలవర్చండి.

### శునక భంగిమ (కుక్కలా నిలబడడం)...

ఈ శునకభంగిమ, మీ వెన్నెముకను బాగా సాగదీస్తుంది. మీ నాడీ వ్యవస్థ అంతా ప్రసరణ జరిగి చైతన్యవంతమవుతుంది. మీ పాదాల నుండి, తలవరకు ప్రతి కండరంలోనూ, ప్రగాఢమైన సాగుదు ఏర్పడిన భావన మీకు కలుగుతుంది. ప్రారంభంలో ఈ వ్యాయామం చేయడం ఇబ్బందిగానే వుంటుంది. శరీరమంతా లాగేస్తున్న భావన కలుగుతుంది. అందుచేత ప్రారంభదశలో ఎక్కువగా కష్టపడకూడదు. ఈ దిగువ తెలిపిన రెండవ స్థానానికి చేరుకుని రిలాక్స్ అవుతూ వుండండి.



1) మందుగా మీరిద్దరూ ఇకరికెదురుగా మరొకరు... మీ పాదాలు వెనక్కి పెట్టి, ఆ పాదాలపై పిరుదుల్ని ఆన్చి కూర్చోండి. మామూలుగా శ్వాసించండి. మీ చేతులను బాగా రిలాక్స్‌డ్‌గా వుంచండి. మీ తలను కిందికి వాల్చండి.



2) మీరు మోకాళ్ల మీద నిలబడండి. అదే సమయంలో మీ సహచరుడు మీ మోకాళ్ళకు ఇరువైపులా చేతులు చాపడం ద్వారా ముందుకు వంగాలి. ఈ భంగిమలో మీ సహచరుని మోకాళ్ళు, పాదాలు ఒకదానికి ఒకటి చేర్చి ఉంచాలి. అతని తల అతని మోకాళ్ళవైపుగా వంగి ఉండాలి. మోకాళ్ళపై నిలబడ్డ మీరు అతని నడుము వద్ద అరచేతులు వేసి ముందుకు వంగి, అతని నడుము మీద చేతులు వెయ్యాలి. ప్రారంభ దశలో 10 సెకన్లపాటు వున్న తరువాత...



3) మీ పాదాలను, మీ సహచరుని చేతుల మీద పెట్టి పైకి లేవండి. అదే సమయంలో మీ సహచరుడు (ఫొటో చూపనట్టు) తలను నేల మీదకు క్రుంగదీసి తాను కూడా పాదాల మీద నిలచోవాలి. మీరు అతని నడుము మీద చేతులు అన్ని వంగాలి. ఈ భంగిమలో 10 సెకన్లు వున్న తరువాత మీ పాత్రలను మార్చండి.

### వీరాధివీరుడు...

ఈ భంగిమ వీరత్వాన్ని ప్రదర్శించే భంగిమ. ఈ భంగిమ వల్ల మీలో ఆత్మవిశ్వాసం, శక్తివంతమైన శక్తి (పవర్‌ఫుల్ ఎనర్జీ) ఏర్పడతా యి. ఈ భంగిమను మీరు మీ సహచరునితో కలిసి ప్రాక్టీస్ చేసేటప్పుడు, మీ ఇరువురి శరీర కండరాలలో వున్న ప్రతిబంధకపూ రితమైన కండరాల టెన్షన్ పూర్తిగా తగ్గిపోయి, చైతన్యవంతమైన శక్తి ప్రసరితం అయ్యేవిధంగా ఒకరినొకరు ఈ భంగిమలో సహకరించుకోవాలి. మీరిద్దరిదీ ఒకే శరీరంలా మీరు అనుభూతి చెందాలి. తద్వారా మీ శరీరాలు రెండూ ఈ భంగిమలో, వీలైనంత ఎక్కువగా సాగదీయబడి, చక్కని రక్తప్రసరణ ఏర్పడుతుంది. ఈ విధంగా బాగా సాగదీయబడడం వల్ల మీలో శక్తి మరింతగా పెరుగుతుంది. మీ కండరాలలో సులభంగా వంగే స్వభావం చేకూరుతుంది. ఈ వ్యాయామం చేసే సమయంలో కొంతమందికి వికారంగానూ, అదోలా వున్నట్లుగానూ అనిపించవచ్చు. అందువల్ల మీరేమీ కంగారు పడనవసరం లేదు. అట్లా ఎందుకు జరుగుతుందంటే, ఈ వ్యాయామం చేయడం ద్వారా మీ కండబలాన్ని బాగా సాగదీయండి. ఫలితంగా ఎక్కువ మొత్తంలో ఆక్సిజన్ సరఫరా ఏర్పడుతుంది. ఎన్నడూ లేని విధంగా ఆక్సిజన్ ప్రయాణంలో ఏర్పడిన హఠాత్ పరిణామం వల్ల, బ్రెయిన్‌కి ఎక్కువ ఆక్సిజన్ చేరి, తలంతా భారమైనట్లు అనిపిస్తుంది. అలా మీ మూత్రపిండాలు, కాలేయం, క్లోమం వంటి గ్రంథులలో వ్యర్థ పదార్థాలు తొలగింపబడడం ద్వారా వికారంగా వున్నట్లు అనిపిస్తుంది. అంచేత మీరు ఈ వ్యాయామం చేస్తున్నప్పుడు బాగా శ్వాసించండి. నాసిక ద్వారాల నుండి మీ ఉదరవేతనం దాకా బాగా శ్వాసించండి. ఈ భంగిమ ఈ చిత్రం తిలకిస్తున్నప్పుడు చాలా సులువైనంత మేరకు అంతకు ముందుకన్నా ఎక్కువసేపు వుండటానికి ప్రయత్నించండి. దీనివల్ల మీ లైంగిక శక్తి పెరుగుతుంది.

ముందుగా మీ సహచరునితో కలిసి నిటారుగా నిలబడండి. మీ పాదాలు, మీ చేతివేళ్ళు, తిన్నగా, దిశాభిముఖంగా వుండాలి.

1) కాళ్ళను బాగా విడదీసి వుంచండి. చేతులను, మోతులవద్ద వంచకుండా తిన్నగా



బయటవైపుకు సాగదీసి వుంచండి.

2) మీ కుడిపాదాన్ని కుడివైపునకు తిప్పి, నడుముని



కుడివైపుకు తిప్పండి. మీ శిరస్సులను కూడా కుడివైపు తిప్పండి.

3) మీ కుడికాలిని మోకాలి వద్ద వంచి శరీరాన్ని క్రిందికి వంచండి. మీ ఎడమకాలిని



వీలయినంతగా సాగదీసి వుంచండి. అలాగే మీ చేతులను బాగా సాగదీసి వుంచండి. గాఢంగా వూపిరి పీల్చి వదలండి. మీ మోకాలి వద్ద సరిగ్గా $90^0$ డిగ్రీలు వుండే విధంగా, తిన్నగా ఉంచండి. కాలివేళ్ళతో ముందుకు కదలడం ద్వారా, మీ శరీరానికి నొప్పి ఏర్పడుతుంది. ఈ భంగిమలో మీరు 10 సెకన్ల వరకు వుండాలి. ఈ భంగిమలో నిలబడడం బాగా అలవాటు అయిన తరువాత మీ శరీరంలో నూతనోత్తేజం చోటుచేసుకుంటుంది. కుడికాలితో వ్యాయామం పూర్తి అయిన తరువాత ఇదే భంగిమని ఎడమకాలితో చేయండి. తరువాత మీ పార్ట్‌నర్ లేకుండా వ్యాయామం ప్రయత్నించండి.

## సమస్యలు - సమాధానాలు



**నేను నా బాయ్ ఫ్రెండ్‌తో సెక్సులో పాల్గొన్నపుడు, కండోమ్ చిరిగింది. అతనికి ఎయిడ్స్ వుందేమోనని అనుమానం. ఇపుడు నేను జాగ్రత్త పడడానికి అవకాశం వుందా?**

పెళ్లి కాకుండానే సెక్సులో పాల్గొనాలనుకోవడం తప్పు. నీలాగే చాలా మంది ఇటువంటి క్రమత లేని సెక్సు జీవితానికి ఆకర్షితులవుతున్నారు. నీ అనుమానం నిజమయి, అతనికి ఎయిడ్స్ వుంటే ఈ దశలో నీ సమస్యకు పరిష్కార మార్గం లేదు. ఎయిడ్స్‌ను నిర్ధారించే ప్రాథమిక పరీక్షలు చేయించుకో. ఒక వేళ ఎయిడ్స్ వుందని తేలితే, మానసికంగా కృంగిపోకుండా, ఎయిడ్స్ ప్రభావాన్ని ఉపశమించే మందుల్ని వాడుతూ సమస్యను ధైర్యంగా ఎదుర్కో. ఇతరులకు నీ మూలంగా వ్యాధి వ్యాప్తి చెందకుండా జాగ్రత్తపడడం మినహా ఇక చేయగల్గిందేం లేదు. ఎయిడ్స్‌కు నివారణ ముందు జాగ్రత్త ఒక్కటే.

★★★

**నాకు 25 సం॥లు వయసు. నేను త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాను. ఇంతవరకు ఎవరితోను సెక్సులో పాల్గొనలేదు. ఫస్ట్ నైట్ గురించి టెన్షన్‌గా వుంది. సెక్సు, నాకు పూర్తిగా కొత్త కావటం వల్ల సమస్యలేమయినా ఎదురవుతాయా? మొదటిసారిగా సెక్సు చేసేటపుడు, ఏ భంగిమలో సెక్సు చేస్తే మంచిది?**

ముందుగా నువు చేయాల్సింది టెన్షన్ ను ఎదుర్కొనడం. నప్షనల్స్‌కి ముందు సరిగా వేళకు తినడం, తగిన విశ్రాంతి తీసుకోవడం, ప్రొగ్రెసివ్ రిలాక్సేషన్ ఎక్సర్ సైజులను చేయడం ద్వారా టెన్షన్ ను తగ్గించుకోవచ్చు. ఇక నీ రెండో సమస్య... ఏ భంగిమలో సెక్సు చేయాలనే అంశం గురించి, స్త్రీ లైంగికావయవాల నిర్మాణం గురించి అవగాహన ఏర్పరుచుకో. ముఖ్యంగా యోని అమరిక గురించి తెలుసుకో. పురుషాంగం పరిమాణాన్ని బట్టి, యోని కండరాలు సాగి అంగప్రవేశానికి అనుకూలత ఏర్పడుతుంది. రతికి ముందు పూర్వరతి చేయడం కూడా, యోని స్రావాలను పెంచి, అంగ ప్రవేశాన్ని మరింత సులభం చేస్తుంది. మొదటిసారి సెక్సులో పాల్గొనేటపుడు, మిషనరి భంగిమలో చేయడం మంచిది.

★★★

**నాకు 19 సం॥లు. పీరియడ్స్ రెగ్యులర్‌గా రావడం లేదు. కొన్ని నెలల క్రితం నా బాయ్ ఫ్రెండ్‌తో గడపాల్సి వచ్చింది. ఆ సమయంలో అతను నన్ను ఫోర్స్ చేసి, లైంగికానుభవానికి ఒప్పించాడు. అది తలచుకుంటుంటే ఇప్పటికి భయం వేస్తోంది. అంగప్రవేశం సరిగ్గా కాలేదు. నాకు చాలా నొప్పిగాను మంటగాను అన్పించింది. అనేక భయాలతోను, టెన్షన్లతోను, అనుమానాలతోను ఎలాగో బయటపడ్డాం. ఆ మరుసటి నెల నాకు పిరియడ్స్ మామూలుగానే వచ్చింది. తరువాతి నెల నుండి రెగ్యులారిటి తప్పింది. నాకు నెలతప్పిందేమోనని అనుమానంగా వుంది. నేనేం చేయాలో సలహా ఇవ్వగలరు.**

నీ మొదటి అనుభవం తర్వాత పీరియడ్ వచ్చింది కాబట్టి, నెలతప్పటానికి ఆస్కారం లేదు. ఇంకా అనుమానం వుంటే ప్రెగ్నెన్సీ టెస్టు చేయించుకోవడం ద్వారా అనుమానం తీర్చుకోవచ్చు. పీరియడ్స్‌లో రెగ్యులారిటి లేక పోవడానికి అనేక కారణాలు వుంటాయి. అందుకు గైనకాలజిస్ట్‌ను సంప్రదించాలి. సెక్సు పట్ల సరయిన అవగాహన, వయసు లేకుండా ఇటువంటి అనుభవాలకు చోటివ్వ దం చాలా పొరబాటు. పెళ్లి కాకుండా, లైంగి క సంబంధాలకు దారి తీసే విధంగా స్నేహాలు చేయడం ఇంకా తప్పు. ఇక ముందు ఇటువం టి అనుభవాలు రాకుండా జాగ్రత్త పడండి.

★★★

**నాకు 24 సం॥లు. ఇటీవల నా వీర్యం పరిమాణం బాగా తగ్గిపోయింది. ఇలా జరగడం నాలో వ్యంధత్వానికి దారి తీస్తుందా?**

వీర్యం పరిమాణం, చిక్కదనం రెండు ఈ కింది వాటిపై ఆధారపడి వుంటాయి. 1) వయసు, 2) హార్మోనుల స్థాయి, 3) సెక్సులో పాల్గొనకుండా గడిపే పిరియడ్ 4) రతి చేయ డానికి పొందే ప్రేరణ, 5) శారీరక అలసట 6) అనారోగ్యం వంటి విషయాలు వీర్యం ఉత్పత్తి ని ప్రభావితం చేస్తాయి. వయసు పెరిగే కొద్ది వీర్యం రంగు తెలుపునుండి లేత పసుపు రం గుకు మారడం అలాగే చిక్కదనం లేకపోవ డం, పరిమాణం కూడా తగ్గిపోవడం జరుగు తుంది. కాని ఇవేవి వీర్యం సామర్థ్యాన్ని తగ్గించవు. కాబట్టి ఏం భయపడనక్కర్లేదు.




విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ

ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీఘ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

08051768266, 09708054912, 08986128295




# భూ వివాదాల్లో చట్టానిదే అంతిమ తీర్పు

మా నాన్నకు మేము ఇద్దరం మగ పిల్లలం. ఆయనకు చిన్న కొడుకు అంటే చాలా ఇష్టం. మా నాన్న సంపాదించిన ఆస్తి, మా నాన్న తండ్రి దగ్గర నుంచి వచ్చి ఆస్తి అమ్మిన డబ్బుతో 25 ఎకరాల భూమి మా తమ్ముడు కొన్నట్లు చూపించి అతని పేరుపై వేరొకరి భూములు మా చిన్న తమ్ముడిపై రిజిస్టర్ చేయించి ఇచ్చాడు. దీనిలో నాకు ఏమైనా భాగం వస్తుందా? న్యాయ సలహా చెప్పగలరు.

– సునీల్ , పామర్రు, కృష్ణా

మీ నాన్నకు మీరు ఇద్దరు కుమారులైనపుడు ఆయన సంపాదించిన ఆస్తులు మీ నాన్న తండ్రి ద్వారా వచ్చిన ఆస్తులు ఇతర సంపాదన ఏ రూపేణా సంపాదించినా ఆ ఆస్తులపై మీ ఇద్దరికీ సమానంగా హక్కు ఉంది. మీ తమ్ముడు కొన్నట్లు 25 ఎకరాల భూమి మీ నాన్న ఇప్పించినట్లు చెప్పారు కానీ మీ తమ్ముడి సంపాదన, భూమి విలువ రుజువు చేయగలగాలి. అప్పుడే ఆ ఆస్తి మీ



తమ్ముడి సొంత సంపాదన కిందకు వస్తుంది. ఆస్తి ఇద్దరికీ సమానంగా రావాలి. మీరు న్యాయవాదిని సంప్రదించి మీ విషయం పూర్తిగా వివరించి సివిల్ కేసు వేయగలరు. తప్పక న్యాయం జరుగుతుంది.

★★★

మా నాన్నకు 4గురు కొడుకులు. నేను చిన్నవాడిని . మా నాన్న 15 ఎకరాలు కొన్నప్పుడు మా పెద్ద అన్నయ్య కొంత డబ్బు ఇచ్చాడు. అదే విధంగా గ్రామంలో ఒక స్కూలు కోసం పెద్ద బిల్డింగు కట్టాడు. అప్పుడు ఇద్దరు అన్నలు డబ్బులు ఖర్చు పెట్టారు. తరువాత మా నాన్న చనిపోయారు. స్కూలు బిల్డింగు ఎకరా స్థలం మొత్తం మా అమ్మ పేరుపై రిజిస్టరు అయివుంది. ఇప్పుడు పెద్దన్న నా మాట వినడం లేదు. నా భాగం ఇవ్వనంటున్నాడు. దీనికి న్యాయ పరిష్కారం చెప్పగలరు.

– లక్ష్మణాచారి, మహబూబ్‌నగర్

మీ నాన్న కొన్న 15 ఎకరాలు వ్యవసాయ భూమి కొనప్పుడు ఏమి చేస్తున్నది చెప్పలేదు. మీకు సంపాదన ఉన్నదీ లేనిదీ చెప్పలేదు. ఉన్నట్లయితే ఎందువలన ఇవ్వలేదు కారణం చెప్పలేదు. 3వ అన్నగురించి ఏమీ చెప్పలేదు. పూర్తి వివరాలు రాసినట్లయితే న్యాయం చెప్పడం వీలవుతుంది. మీరు రాసిన విషయాల మేరకు మీ నాన్న చనిపోయిన తేదీన గ్రామాధికారి నుంచి గానీ, మండలాధికారి నుంచి గానీ వారసుల సర్టిఫికేట్ తీసుకుని దాని ద్వారా కోర్టులో ఆస్తుల వివరాలు వివరిస్తూ వారసత్వ హక్కు డిక్రీ కాపీ తీసుకుని కోర్టు ద్వారా పార్టిషన్ దావా వేసినట్లయితే మీకు తప్ప కుండా సమాన హక్కు వస్తుంది. కనుక మీరు న్యాయవాదిని సంప్రదించినట్లయితే 15 ఎకరాల స్కూలు బిల్డింగులో ఆస్తిహక్కు లభిస్తుంది.

★★★

మా నాన్న రిటైర్డ్ ప్రభుత్వోద్యోగి. నాకు ఒక అన్న, చెల్లెలు వున్నారు. మా నాన్న సర్వీస్‌లో ఉండగా 200ల గజాలు స్థలం దిల్‌సుఖనగర్ హైదరాబాదులో మా అన్నయ్య పేరు మీద రిజిస్టర్ చేయించాడు. తరువాత అందులో ఇల్లు కట్టించాడు. దాన్ని మా అన్నయ్య పెళ్ళి ముందు ఆస్తి మొత్తం మా అమ్మ పేరుమీద వీలునామా రాయించాడు. తరువాత 2009లో మా అన్నయ్య పెళ్ళయ్యింది. 2010లో అతను మరణించాడు. మా వదిన అతని పేరుపై ఉన్న పాలసీ డబ్బులు బ్యాంకులోని డబ్బులు మొత్తం రూ.10 లక్షలు తీసుకుంది. ఆ తర్వాత మా వదిన వేరొక పెళ్ళి చేసుకొన్నది. ఇప్పుడు మా అమ్మ పేరు మీద ఉన్న 200 గజాల స్థలం తనకిమ్మని అడుగుతోంది. దీనికి న్యాయ పరిష్కారం చెప్పగలరు.

– శ్రీకాంత్, మహబూబ్‌నగర్

మీ వదిన వేరొక పెళ్ళి చేసుకున్నట్లు రుజువు చేసినట్లయితే ఆస్తుల్లో హక్కు లేదు. కనుక మీరు భయపడవలసిన అవసరం లేదు. రెండవది, మీ వీలునామా సక్రమంగా ఉందో లేదో న్యాయవాదికి చూపించి తెలుసుకోండి. వీలునామా సక్రమంగా ఉన్నట్లయితే మీ వదినకు అందులో వాటాకు హక్కు లేదు. కనుక విషయం మీ అమ్మ వీలునామాపై ఆధారపడివుంది. మీరు ఇబ్బందులకు గురి కారు.

★★★

నా కూతురి పెళ్ళి ముందు ఇంటికి పెయింటు వేయించడానికి కృష్ణ అనే వ్యక్తి దగ్గర రూ.1, 75,000 ఒప్పందం కుదుర్చుకుని రూ.50,000 అడ్వాన్స్‌గా ఇచ్చాను. అడ్వాన్స్ తీసుకున్న తర్వాత కొంత భాగం పెయింట్ వేసి కనబడకుండా పోయాడు. పెళ్ళినాటికి సరిగా ఇంటికి పెయింటింగు జరగలేదు. నలుగురిలో అవమానం పాలయ్యాను. దీనికి పరిష్కారం చెప్పగలరు.

– పవన్‌కుమార్, హైదరాబాదు



ఒప్పందం ప్రకారం పని పూర్తిచేయవలసిన బాధ్యత అతనికి ఉంది. అతడి బాధ్యతా రాహిత్యమే సమస్యకు కారణం. వెంటనే న్యాయవాది ద్వారా నేరుగా గానీ జిల్లా వినియోగఫోరంలో గానీ కేసు వేసినట్లయితే తప్పక నష్టపరిహారం దొరుకుతుంది. ఈ కేసుకు పరువు నష్టం కోణం కూడా ఉంది కనుక సివిల్, క్రిమినల్ దావా వేసి తీసుకున్న డబ్బు వడ్డీతో సహ పరిహారం, కోర్టు ఖర్చులు రాబట్టుకోవడానికి అవకాశం ఉంది.

★★★

జీడిమెట్లలో 1100 గజాల స్థలం ధర రూ. 60 లక్షలకు ఒప్పందం చేసుకుని ముందస్తుగా రూ॥ 28 లక్షలు చెల్లించాను. మిగతా డబ్బుకు 3నెలల సమయం తీసుకుని రిజిస్ట్రేషన్ రోజు మొత్తం లింక్ డాక్యుమెంట్లు ఇచ్చి మిగతా సొమ్ముతో రిజిస్ట్రేషన్ అని 100రూ॥ బాండ్ పేపర్‌పై రాసి సాక్షులతో సంతకాలు చేయించాము. ఇప్పుడు నాకు స్థలం ఇవ్వడం లేదు. రిజిస్ట్రేషన్ చేయడం లేదు. అధికంగా రూ.10 లక్షలు ఇస్తే చేస్తాను లేకపోతే వేరే వారికి అమ్ముతానని భయపెడుతున్నాడు. దీనికి పరిష్కారం చెప్పగలరు.

– అరుణ్ కుమార్, హైదరాబాద్

మీలాగా ఎంతో మంది అగ్రిమెంట్ ద్వారా నష్టపోతున్నారు. మీరు వెంటనే ఒక న్యాయవాదిని సంప్రదించి అతని ద్వారా లీగల్ నోటీస్ ఇచ్చిన వెంటనే సివిల్ కేసు స్పెసిఫిక్ ప్రోఫార్మా సూట్ దావా వేసుకోవచ్చు. మోసం కింద క్రిమినల్ కేసు పెట్టుకోవచ్చు. లేదా ఇది వినియోగఫోరంలో కేసు వేసుకుంటే న్యాయం జరుగుతుంది. ఎక్కడా డబ్బు ఇవ్వవలసిన అవసరం లేదు. మీ అగ్రిమెంట్ ప్రకారం మిగతా సొమ్ము ఎంత బాకీ ఉన్నదో అంతే సొమ్ము ఇచ్చి రిజిస్టర్ చేయాలని కోర్టు ఉత్తర్వుల ప్రకారం తప్పక రిజిస్టర్ చేయాలి.

జి. బాల బ్రహ్మాచారి
బి. కామ్ ఎల్.ఎల్.బి
సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్
ఫోన్: 9553908959, 9391163502



# జిహ్వా వహ్వా

## పుదీనా రైస్

కావలసినపదార్థాలు...
పుదీనా - 2 కట్టలు, బాస్మతి బియ్యం - 2 కప్పులు, పచ్చి కొబ్బరి తురుము - పావుకప్పు, పచ్చిమిర్చి - 3, ఉల్లిపాయ - ఒకటి (సన్నగా తరగాలి)
అల్లం వెల్లుల్లి - 1 టీస్పూన్, లవంగాలు - 4, యాలకులు - 4, దాల్చిన చెక్క - 4, పలావు ఆకులు - 4, అనాసపువ్వు - ఒకటి, వేయించిన జీడిపప్పు - పావుకప్పు, నెయ్యి - 2 టీస్పూన్లు, ఉప్పు - సరిపడినంత



తయారు చేసే విధానం...
ముందుగా పుదీనా ఆకులను తుంచుకొని బాగా కడగి పక్కన పెట్టుకోవాలి. ఈలోగా... రెండు కప్పుల బాస్మతి బియ్యం శుభ్రంగా కడిగి నాలుగు కప్పుల నీళ్ళు పోసి నానబెట్టు కోవాలి. ఇప్పుడు పుదీనా ఆకులు, కొబ్బరి, పచ్చిమిర్చి, అరటీస్పూను ఉప్పును మిక్సీ గిన్నెలో వేసి మెత్తగా అయ్యే వరకూ గ్రైండ్ చేసుకుని పక్కన ఉంచుకోవాలి. ఇప్పుడు స్ట వ్ మీద ఓ మందపాటి గిన్నె లేదా కుక్కర్ పె ట్టి నెయ్యి వేసి అది మరిగాక మసాలా దిను సులు వేయాలి. తర్వాత అల్లం వెల్లుల్లి ము ద్ద, ఉల్లిపాయ ముక్కలు వేసి దోరగా వేయిం చుకోవాలి. ఇవి వేగాక గ్రైండ్ చేసి ఉం చుకున్న పుదీనా పేస్టును వేసి రంగు మారే వరకూ వేయించుకోవాలి.
ఈ మిశ్రమం ముదురాకుపచ్చ నుంచి లేతాకుపచ్చ రంగులోకి మారిన తర్వాత నానబెట్టకున్న బియ్యం, నీళ్లతో సహా వేసి గరిటెతో బాగా కలపి ఉడికించుకోవాలి. ఒకవేళ కుక్కర్ ఉపయోగించినట్లయితే మూతపై బరువు పెట్టాల్సిన అవసరం లేదు. అదే మందపాటి పాత్రను ఉపయోగించినట్లయితే దాని మూత ఉంచుకోవాలి.
అన్నం బాగా పొడిపొడిగా ఉడికించుకోవాలి. అన్నం ఉడికిందని నిర్ధారించుకున్న తర్వాత ముందుగా వేయించుకున్న జీడిపప్పు వేసి తిప్పి వేడి వేడిగా వడ్డించాలి. దీనికి సైడ్ డిష్‌గా గ్రేవీగా చేసుకున్న ఏదైనా మసాల కర్రీని కానీ... లేదా పెరుగు చట్నీని కలిపి కూడా సర్వ్ చేసుకోవచ్చు.

## రవ్వ పులిహోర

కావలసిన పదార్థాలు...
పుల్లటి మామిడికాయ తురుము - 2 కప్పులు
బియ్యం రవ్వ - 4 కప్పులు, ఆవాలు - రెండు టీస్పూన్లు, శెనగపప్పు, మినపప్పు - 2 టీస్పూన్ల చొప్పున, వేరుశెనగ పప్పు - నాలుగు టీస్పూన్లు, జీడిపప్పులు - 20, పచ్చిమిర్చి- 8, ఎండుమిర్చి - 4, ఇంగువ, పసుపు - అర టీస్పూన్, కరివేపాకు - 4 రెబ్బలు, నూనె, ఉప్పు - సరిపడా

తయారు చేసే విధానం...
ఎనిమిది కప్పుల నీటిలో బియ్యం రవ్వ, నాలుగు టీస్పూన్ నూనె, తగినంత ఉప్పు వేసి ఉడికించి పక్కనుంచాలి. ఆపై దాన్ని ప్లేట్లోకి తీసుకుని పొడి పొడిగా చేసి ఆరబెట్టాలి. ఇప్పుడు బాణలిలో తగినంత నూనె పోసి వేడయ్యాక ఇంగువ, ఆవాలు, శెనగపప్పు, మినప్పప్పు, వేరుశెనగ పప్పు వేసి వేయించాలి. తరువాత ఎండుమిర్చి, నిలువుగా చీరిన పచ్చిమిర్చి, కరివేపాకు, పసుపు, జీడిపప్పులను కలపాలి.
ఐదు నిమిషాలయ్యాక మామిడి తురుమును కూడా చేర్చి రెండు



నిమిషాలపాటు వేయించి స్టౌను ఆర్పేయాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో ఉడికించి పక్కనుంచిన బియ్యం రవ్వను చేర్చి బాగా కలియబెట్టాలి. అంతే కమ్మగా, పుల్లపుల్లగా అలరించే మామిడికాయ రవ్వ పులిహోర తయార్..!! దీన్ని అలాగే వేడి వేడిగా తింటే అద్భుతంగా, వెరైటీగా ఉంటుంది.

## క్యాబేజీ కార్న్ కర్రీ

కావలసిన పదార్థాలు...
సన్నగా తరిగి పలుకుగా ఉడికించిన క్యాబేజీ - ఒక కప్పు
ఉల్లి ముక్కలు - ఒక కప్పు
గుండ్రంగా తరిగిన బేబీ కార్న్ ముక్కలు - ఒక కప్పు
జీడిపప్పు ముక్కలు - సరిపడినన్ని
అల్లం వెల్లుల్లి పేస్ట్ - ఒక టీస్పూన్
కొత్తిమీర - ఒక రెబ్బ
కరివేపాకు - ఒక రెబ్బ
పచ్చిమిర్చి - 1
కొబ్బరి ముక్క - ఒక అంగుళమంత

తయారు చేసే విధానం...
మూకుడులో నూనె పోసి వేడెక్కాక, జీడిపప్పులు వేసి, గోధుమ వర్ణంలోకి రాగానే, ఉల్లి ముక్కలు వేసి వేయించాలి. సగం వేగాక, పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి. మంచి ఘుమాయింపు రాగానే... కరివేపాకు, కొత్తిమీర వేసి మరికొంచెం సేపు వేగనివ్వాలి. దోరగా వేగంగానే ఉడికించి పెట్టుకున్న క్యాబేజీ ముక్కలతోపాటు బేబీ కార్న్ ముక్కలు కూడా వేసి కలయబెట్టి స్టవ్ మీద 3 నిమిషాలపాటు ఉంచాలి. కూర దింపే ముందు కొబ్బరి, పచ్చిమిరపకాయతో కలిపి నూరి కూరలో వేసి నలువైపులా గరిటతో తిప్పాలి. అంతే ఘుమఘుమలాడే క్యాబేజీ కార్న్ రెడీ. వేడివేడిగా అన్నంలోకి కానీ, చపాతీలోకి గాని తింటే చాలా బాగుంటుంది.



నిజం
It's True
CRIME STORY

# ఆ చావు అనుమానమే!



“మధు రాత్రి మా ఇంటికి వచ్చాడు. తనకు ఇంట్లోవారితో సరిపడడం లేదని ఏడుస్తూ చెప్పాడు. వాడికి నచ్చజెప్పి నా గదిలో పడుకోమన్నాను. నేను వేరేగదిలో పడుకున్నాను. తీరా ఉదయానికి వాడు చీర చుట్టుకొని దూలానికి వేలాడుతున్నాడు. ఇంతకు మించి నాకేమీ తెలియదు” పోలీసులకు కిషోర్ చెప్పాడు. అప్పటికి పలువురికి ఇలాగే చెబుతూనే ఉన్నాడు.

పోలీసులు అయిష్టంగా విన్నారు. “మధు దూలానికి వేలాడేట్టు లేడే నేలకు పాదాలు తాకుతూనే ఉన్నాయి. చచ్చాక ఉరి వేసినట్టుగా ఉంది. బయట రకరకాల కథలు వినిపిస్తున్నాయి. నువ్వు నీ భార్యా ఠాణాకు రావాలి. అక్కడ మిమ్మల్ని పై అధికారులు ప్రశ్నిస్తారు” అని చెప్పి శవాన్ని పోస్ట్‌మార్టమ్‌కు పంపే ఏర్పాట్లు చేశాడు ఇన్‌స్పెక్టర్.

కిషోర్ గుండెలు ఠారెత్తిపోయాయి. అయ్యా నన్ను రమ్మంటే ఠాణాకు రావడంలో నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఎందుకంటే మధు నా స్నేహితుడు. వాడు చచ్చింది నా కొంపలో. కానీ, అన్నెంపున్నెం ఎరుగని నా భార్య లలితను ఠాణాకు పిలిపించడం సరికాదు” ఇన్‌స్పెక్టర్‌కు మెల్లగా చెప్పాడు.

“ఏం తమాషాగా ఉందా? మర్యాదగా వ్యాన్ ఎక్కి ఇద్దరు వచ్చేయండి. రాకుంటే ఈడ్చుకుపోతాం” అన్నాడు ఇన్‌స్పెక్టర్.

ఆ మాటలకు కిషోర్ షాక్ తిన్నట్టు అయిపోయాడు.

శవం ఇంట్లోంచి వెళ్లిపోయింది. ఇంటికి తాళం వేసుకొని కిషోర్ దంపతులు వ్యాన్ ఎక్కారు. అప్పుడు వారి చెవులకు జనాల భాష వినిపించింది. “కిషోర్ చూడకూడనిది చూశాడు. ఆ మధుగాడిని చంపేసి ఏవో కథలు చెబుతున్నాడు. పోలీసులు తోలువలి చేస్తే మొత్తం కక్కుతాడు. చూడు అతగాడి ఇల్లాలు నాలుగు గోడల మధ్య ఉంటూ ఎంత కథ నడిపింది.” ఆ మాటలు విన్నాక ఇద్దరు కుక్కిన పేనుల్లా అయిపోయారు.

ఇద్దరు పోలీస్ ఠాణాలో ఒకమూల కూర్చున్నారు. పై అధికారి లోపలికి పిలిచాడు. ఇద్దరిని సీరియస్‌గా చూసి “మాకు మా లాఠీలకు పని కలిపించకుండా రాత్రి ఏమి జరిగిందో, మీరు ఏమి చేశారో, ఆ మధుగాడి ని ఎలా ఉరితీశారో అంతా దాచకుండా చెప్పేయండి” అని కటువుగా అడిగాడు.

ఆ మాటలకు ఇద్దరు బిక్కముఖాలు వేశారు. కిషోర్ ఇంతవరకు తాను అందరికీ ఏమి చెప్పాడో అదే చెప్పాడు. అధికారి కళ్లు ఎదురుగా ఉన్న టీవీలో న్యూస్‌వైపే నిలిచి ఉన్నాయి. స్క్రోలింగ్ అవుతోంది. మధు స్నేహితుడింటికి రాత్రివేళ వెళ్లి ఉదయానికి శవంగా ఆ ఇంటి గదిలో తేలాడు. ఇది ఆత్మహత్య కాదు, హత్యే అని మధు భార్య అనుమానం వ్యక్తం చేస్తోంది. ఇందులో వివాహేతర సంబంధం ఉంది. కనుకనే కిషోర్ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. అని చదివాక ఆ ఇద్దరినీ చదవమన్నాడు.

కిషోర్ దంపతులు స్క్రోలింగ్ చూసి తట్టుకోలేకపోయారు. లలిత భోరున ఏడ్చింది. కిషోర్ కళ్లు తడయ్యాయి. ఇన్‌స్పెక్టర్ వారిని హీనంగా చూస్తూ... “ఇలా ఏడుపులు పెడబొబ్బలు పెడితే కాదు. నిజం కావాలి. అది చెబితే మా పని కేసు పెట్టడం, మీ పని రిమాండ్‌కు వెళ్లడం. అక్కడ చేసిన హత్యకు కుళ్లి కుళ్లి ఏడుస్తారో లేక కసి తీరిందని ఆనందంతో కేరింతలు కొడతారో మీ ఇష్టం” అన్నాడు.

కిషోర్ తన పిల్లలపై ప్రమాణం చేసి చెప్పాడు. ఖాకీ దుస్తులు వాటిని నమ్మలేదు. ఆమె మంగళసూత్రాలు పట్టుకొని చెప్పింది. అయినా ఖాకీలు తేలిగ్గా తీసుకున్నారు. “ఇవన్నీ చాలా పాత చిట్కాలు. వీటితో వర్కవుట్ కాదు. వెంటనే మీరు చేయాల్సింది నిజం ఒప్పేసుకోవడం. ఇలా చెప్పడం ఆఖరుసారి. ఇక ఉపేక్షించను” అరిచినట్టు చెప్పాడు అధికారి.

ఆ దంపతుల్ని విడదీసి వేర్వేరుగా ఇంటరాగేట్ చేశారు. రెండురోజులు గడిచాయి. కిషోర్‌కు లాఠీ రుచి తెలిసింది. లలిత కరుకు మాటలు విని సర్వం కోల్పోయినదానిలా అయిపోయింది. ఛానెల్స్‌లో పత్రికల్లో వివాహేతర సంబంధం వల్లనే మధు మృతి చెందాడని ఊదరగొట్టాయి. ఒక దశలో లలిత సెల్‌లోనే చావాలనుకుంది. భరింపరాని అవమానంగా భావించింది. పచ్చి మంచినీళ్లు కూడా ముట్టుకోకుండా అలానే పిచ్చిచూపులు చూస్తూ సెల్‌లో కూర్చుంది.

మధుకు ఉన్న ఏకైక వ్యసనం పేకాట. అందులో అతడు చాలా తగలెట్టేశాడు. చాలా అప్పులు చేశాడు. ఉన్న ఇల్లు తాకట్టు పెట్టుకున్నాడు. చివరికి ఒక సేఠ్‌కు లక్షలు అప్పు ఉన్నందుకు అతడు రౌడీ ద్వారా వసూలు చేయించాలనుకుని ఆ దిశలో రౌడీ జగ్గాని పంపాడు. జగ్గుకి ఆ రాత్రి ఓ ఐదొందలు ఇచ్చి నచ్చజెప్పి మధు కిషోర్ ఇంటికి వచ్చేశాడు. ఆ వెనుకనే జగ్గు వచ్చాడు. రోడ్డుమీద చాలాసేపు గడిపాడు. ఆ ఇల్లు చీకటిలో ఉంది. అందరూ నిద్రపోతున్నారు అని జగ్గు సెల్‌ఫోన్‌లో మధుతో మట్లాడాడు. తప్పదని మధు తలుపుతీశాడు. లోపలికి వెళ్లిన జగ్గు బాగా తాగి ఉన్నాడు. “నువ్వు రెండు మూడు నెలలు వాయిదా తీసుకుని సేఠ్‌కు చెల్లిద్దువు. ఆ ఏర్పాటు నేను చేస్తాను. అందుకుగాను ఈ ఇంటిలో విలువైన వస్తువు చడీ చప్పుడు చేయకుండా ఇచ్చేయ్” అని కోరాడు. అందుకు మధు ఒప్పుకోలేదు. మిత్రదోహం చేయనన్నాడు. అప్పుడు ఇద్దరి మధ్యా మాటామాట పెరిగింది. జగ్గు మధు డొక్కలో పిడికిలి బిగించి గుద్దేయడంతో తెలివి తప్పిపోయాడు మధు. బీరువా తెరిచి అందులో కొన్ని బంగారు వస్తువులు తీసుకొని ఒక చీరతో మధు పీకకు బలంగా చుట్టేసి దూలానికి కట్టి వేలాడదీశాడు. ఆ వెంటనే పారిపోయాడు. ఆ ఇంట్లోంచి జగ్గు తెల్లవారుజామున వెళ్లడం ఆ వీధిలో ఎవరో చూసి పోలీసులకు రెండురోజుల తరువాత పబ్లిక్ బూత్ నుంచి మెసేజ్ ఇచ్చారు. జగ్గును తెచ్చిపడేసి తీవ్రస్థాయిలో ఇంటరాగేట్ చేశారు. అతడు జరిగిందంతా ఒప్పుకోక తప్పలేదు. పోలీసులు వెంటనే అంతవరకు బిక్కుబిక్కుమంటున్న కిషోర్, లలితలను వదిలేస్తూ మీ ఇంటిలో దొంగిలింపబడిన బంగారు వస్తువులు రికవరీ చేశాక అప్పగిస్తామన్నారు.

కిషోర్ దంపతులు మీడియాలో వచ్చిన ఎలాంటి ఆధారాలు లేని కథనాలకు తీవ్ర మనస్తాపానికి గురైనందున ఇల్లు ఖాళీ చేసి మరో ఊరు పట్టి పోయారు. ఒక పత్రికలో వారి గురించి జాలిగొట్టు వార్తాకథనం ఒకటి వచ్చింది. అది చదివిన ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు.

– యర్నాగుల సుధాకరరావు,
9985265313

ఈ వారం కథ

# ఏమిటీ శిక్షా?

గోపీ హడావిడిగా ఆస్పత్రి మెట్లెక్కాడు. ఎదురుగా ఉన్న మామయ్య రాంగోల్ వద్దకెళ్ళి సీతకెలావుంది అని ఆందోళనతో అడిగాడు. ఏంకాలేదు బాగానే వుంది. "కడుపులో నొప్పిగా వుంది అంటే త్వరగా తీసుకొచ్చాం" రేపు మధ్యాహ్నానికి డెలివరి అవుతుంది అని డాక్టరు గారు చెప్పారు అన్నాడు. గోపి నెమ్మదిగా ఊపిరి పీల్చుకున్నాడు.

అంతలోనే వనజ అక్క సీతకు బాగానే వుంది రేపు నాకు అల్లుడు పుడుతాడు. రాత్రి మంచి దావత్ ఇవ్వాలి తమ్మి అంటూ గోపిని నవ్వించింది. వీరు మాట్లాడుతుండగానే స్కానింగు రిపోర్ట్సుతో అమ్మ, అత్తమ్మ సీతను డాక్టరు వద్దనుంచి తీసుకువచ్చారు. గోపి ఎదురుగా వెళ్ళి స్కానింగు రిపోర్ట్సు చూస్తున్నాడు. రేపు మధ్యాహ్నం ఆస్పత్రికి రమ్మన్నారు డాక్టరు గారు. ఈరోజు నీవు ఆఫీసుకు వెళ్లావు మాకు భయం వేసింది నీవు రేపు ఇంటి వద్దనే వుండు అని అమ్మ చెప్పింది.

"సరే అమ్మా రేపు ఆఫీసుకు లీవ్ పెడతా" సీత ఇంటికి వెళ్ళదామా, ఆస్పత్రిలోనే వుందామా అనీ గోపి అడిగాడు."అమ్మో... ఆస్పత్రిలోనా నేను వుండను ఇంటికి వెళదాం" అంది సీత. "సరే మరి నీ కొదుకును రేపు ఇంటి వద్దే ప్రసవిస్తావా ఆస్పత్రికి రావా, ఆస్పత్రిలో ఉండవా రేపు చూస్తా" అన్నది వనజ.

వదిన నన్ను భయపెట్టనంతవరకు లేదంటే అన్నయ్యకు ఫోన్ చేస్తా నీ పని చెప్తా అన్నది సీత. మీ అల్లరి ఏంటి ఇల్లు అనుకుంటున్నారా ఆసుపత్రి అనుకుంటున్నారా? పదండి ఇంటికి వెళదాం అంటూ గోపి ఆటో పిలిచి ఇంటి వద్ద దిగపెట్టమని తాను వారి వెనకాలే ఆటోలో వారిని ఫాలో అవుతూ ఇంటికెళ్ళారు.

★★★

గోపి మేనమామ కూతురు సీత. ఐదు సంవత్సరాల క్రితం వీరికి వివాహం జరిగింది కానీ సంతానం లేదు. ఎన్నో నోముల ఫలితంగా సీత గర్భవతి అయింది. గోపి ప్రముఖ బట్టల షాపుకు మేనేజర్‌గా వుంటున్నాడు. మంచి పేరు సంపాదించుకున్నాడు. వర్తకులతో ప్రజలతో స్నేహంగా ఉంటూ మాటకారితనంతో బిజినెస్ ట్రిక్స్ నేర్చాడు". గోపి వలన బట్టల వ్యాపారం పది సంవత్సరాల నుంచి చాలా లాభాలు వచ్చాయి. షాపు యజమాని గోపిపై నమ్మకంతో గొప్ప మనస్సుతో తన లాభంలో 10వ వంతు గోపికి ఇస్తాడు. వ్యాపారస్తులు ఇంకా ఎక్కువ జీతం ఇస్తానన్నా గోపి లేదు. మా యజమాని నాకు న్యాయం చేశాడు. అతని వద్ద నేవుంటానని చెప్పేవాడు. పెళ్ళిళ్ళు, దీపావళి, దసరా, మొదలైన శుభకార్యాలకు షాపు పూర్తిగా నిండిపోయేది. గోపి మధ్యాహ్నం భోజనానికి కూడా వెళ్ళేవాడు. వెళ్ళిన పదినిమిషాల్లో ఫోన్లు, ఆ ఫోన్లు యజమాని నుంచి కాదు. "కస్టమర్ల" నుంచి అంటే అంత దగ్గరి తనం అన్నట్లు.

★★★

అమ్మా ఆకలి అంటూ గోపి కేక వేశాడు. అమ్మ వడ్డిస్తూ రేపు షాపుకు రానని చెప్తావా అన్నది. సరేనమ్మా నాకు తెలుసు కాస్త నిద్రపోతా అంటూ అన్నం తిని సీత వద్దకెళ్ళి ట్యాబ్లెట్స్ ఇస్తూ కాస్త నిద్రపో పొద్దున్నే గోపికి ఫోన్ యజమాని నుంచి కాస్త మధ్యాహ్నం వరకు షాపుకు రా నీవు లేకుంటే బిజినెస్ నడవదు ప్లీజ్ అన్నాడు." యజమాని ఎప్పుడు ఫోన్‌చేయడం ఏంటి ఇలా చేశాడు తప్పక వెళ్ళాలని అమ్మతో చెప్పాడు. గోపి మేం ఆస్పత్రికి వెళ్ళుతాం నీవు షాప్‌కు వెళతావా బుద్ధిలేదు అన్నది వేదమ్మ వెళ్ళాలి అనగానే సీత సరే వెళ్లు మధ్యాహ్నం ఆస్పత్రికి రా అన్నది. చాలా థ్యాంక్స్ సీతా అంటూ బైక్‌కీస్ తీసుకున్నాడు. "గోపి ఫోన్ దగ్గరపెట్టుకో నీకు కొడుకు పుట్టగానే ఫోన్ చేస్తా"అంది వనజక్క. సరేనంటూ గోపి షాప్‌కి వెళ్ళాడు. సరిగ్గా పదకొండు గంటలకి ఆస్పత్రికి వెళ్ళారు సీతను తీసుకుని అక్క, అమ్మ, డాక్టరుగారు ఆపరేషన్ చేస్తానంది వీరికి భయమేసి గోపికి ఫోన్ చేశారు. గోపికి ఆందోళన ఎక్కువైంది. యజమానికి చెప్పి బైక్‌పై స్పీడ్‌గా ఆస్పత్రికి వెళ్ళాడు. షార్ట్‌కట్‌గా తొందరగా వెళ్ళాలని సందుల్లోంచి వెళ్ళాడు. ఒక మలుపు తిప్పగానే రెండుసంవత్సరాల పాప సడన్‌గా వచ్చింది. గోపి పాపను తప్పించి తను కింద పడ్డాడు. తల పగిలింది. కాలు విరిగింది. బైక్ పైనుంచి లెవ్వరాలేదు. పాప ఒక్కసారిగా ఏడ్చింది. ఇంట్లోంచి వాళ్ళ అమ్మ బయట కచ్చి "బిడ్డను చంపావురా" అని అరిచింది. అదివిన్న మగవాళ్ళు ఎవడు వాడు అంటూ బయటకచ్చి పడివున్న గోపి తలపై శరీరంపై విపరీతంగా కొట్టారు. గోపి ఎదురు చెప్పలేక పోయాడు. ఎప్పుడో స్పృహ తప్పాడు. అందరు పాపవద్ద కెళ్ళగానే పాప క్షేమంగానే




వుంది. సరే మనం ఇంటో కెళ్ళుదాం అంటూ ఇంట్లో చేరారు. ఆ దార్లో వెళుతున్న గోపి స్నేహితుడు రమణ గోపి బైక్ చూసి గోపిని గుర్తించి ఆస్పత్రికి తీసుకెళ్ళాడు. డాక్టర్లు లోన పరీక్షిస్తున్నారు. అంతలోనే గోపి ఫోన్‌కు అక్క కాల్ చేసింది. రమణ లిఫ్ట్ చేయగానే గోపి కంగ్రాట్స్ నీకు బాబు, నాకు(అల్లుడు)పుట్టాడు అంది" వనజక్క. అది విని అక్కా నేను రమణని అని జరిగిన సంగతి చెప్పాడు. అందరు సీతను వదిలి గోపి వద్ద చేరారు. అంతలోనే గోపి మరణించాడు. కొడుకు పుట్టాడని సంతోషించాలో, భర్త చనిపోయాడని ఏడ్వాలో సీత పిచ్చిదైపోయింది. గోపి తల్లిదండ్రులు చిన్న పిల్లని గోపిలా భావిస్తూ జీవిస్తున్నారు. వనజక్క చిన్నారిని గోపి అంటూ పిలుస్తూ తృప్తిపడుతుంది. పోలీసులు గోపిది యాక్సిడెంటని మార్చారు. అది విని రమణ దుఃఖించాడు. దెబ్బతగలని పాప క్షేమం. తలపగిలిన గోపిని చితకొట్టి చంపారని అసలు గోపికి "ఏమిటీ శిక్షా"? అంటూ ప్రజలు నివ్వెరపోయారు.

– ఉండ్రాల రాజేశం
సెల్: 9966946084

నాపేరు Srinivasa Rao. పుట్టినతేదీ: 18-08-1973. జీవితంలో అన్నీ కష్టాలే ఎదురవుతున్నాయి. ఖర్చు ఎక్కువ. ఆదాయం తక్కువ. పిల్లలు కలుగలేదు. నా సమస్యలకు పరిష్కారం చూపండి.

మీ పేరులో 12 అక్షరాలు ఉన్నాయి. వాటి యొక్క మొత్తం నామసంఖ్య 33 అనగా 6వ సంఖ్య వస్తుంది. అక్షరకోణం 1+2=3 అనగా దేవతల గురువును సూచిస్తుంది. నామ సంఖ్య 6 అనగా రాక్షస గురువు శుక్రాచార్య ను సూచిస్తుంది. ఇవి రెండు బద్ధ శత్రువులు. అందువలన ఆదాయాన్ని మించి ఖర్చువుతుంది. జరగకూడని సంఘటనలు జరుగుచున్నవి. Srinivas Rao (Srinivas'a' నుండి 'a' అక్షరాన్ని తొలగించి) అని 32 పర్యాయాలు, 32 రోజుల పాటు వ్రాయండి. దీనిని ఒక కోర్సు అంటారు. ఇలాంటివి 5 కోర్సులు వ్రాయండి. అంతా మంచే జరుగుతుంది. మీకు సంతానం కూడా కలుగుతుంది.

**లక్కీ నంబర్స్:** 2, 5
**లక్కీ డేట్స్:** 2, 5, 11, 14, 20, 23, 29
**లక్కీ కలర్స్:** క్రీమ్, యాష్‌గ్రే
**లక్కీ స్టోన్:** చంద్రకాంతమణి (మూడు క్యారెట్లకు పైగా/బంగారంతోగాని, వెండితోగాని) కుడి చేతి చూపుడు వేలికి ధరించాలి.

★★★

నాపేరు సునీత. పుట్టిన తేదీ: 01-12-1974. పెళ్ళై 6 నెలలు కాకముందే నా భర్త నన్ను వదిలేశాడు. తల్లిదండ్రులు నిరుపేదలు. నా చదువు +2. ఎలా జీవితం గడపాలో తెలియడం లేదు. ఏ ఉద్యోగం చేయాలన్నా దొరకడం లేదు.

Sunitha అనే పేరులో ఓవల్స్ a, u, i ఉన్నాయి. ఇవి మూడు కలిసి 13వ నంబర్‌ను కలిగిస్తాయి. ఆ నంబర్‌తో భర్తతో తెగతెంపులు చేసుకునే నంబర్. ఆర్థిక దుస్థితి తగాదాలకు నిలయం. మీ పేరును sunitha<u>aw</u> అని మార్చుకుని రోజు 32 పర్యాయాల చొప్పున 32 రోజుల పాటు వ్రాయండి. ఉద్యోగం దొరుకుతుంది. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు. జీవితమంతా హ్యాపీగా గడుస్తుంది.

**లక్కీ నంబర్స్:** 5, 8, 9
**లక్కీ డేట్స్:** 5, 8, 9, 14, 17, 18, 23, 26, 27
**లక్కీ కలర్స్:** బూడిద రంగు, నలుపు, ఎరుపు రంగులు

★★★

నా పేరు Ashok పుట్టినతేదీ: 26-06-1969. జీవితంలో అన్నీ కష్టాలే అనుభవిస్తున్నాను. తరుచూ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. మనశ్శాంతి లేదు. బంధువులు మమ్మల్ని చూసి ఏడుస్తారు. వారికి మేమంటే గిట్టదు. నా పేరులో మార్పు సూచించి నా కష్టాలను గట్టెక్కించండి.

Ashok అనే పేరులో 18వ నంబర్ ఉన్నది. దీనిని న్యూమరాలజీ శాస్త్రం ప్రకారం రక్తం కారుతున్న చంద్రుడు అంటారు. అందువలననే వ్యతిరేక ఫలితాలు సంభవిస్తున్నాయి. మీ పేరులో అదనంగా 'h' అనే అక్షరాన్ని చేర్చి Ash<u>h</u>ok అని మార్చుకొని 23 పర్యాయాలు 23 రోజుల పాటు వ్రాయండి. ఇలా 5 కోర్సులు పూర్తి చేయండి. ఇకనుండి సుఖాలను సుభవిస్తారు.

★★★

పి.ఎస్.నెహ్రూ గారికి నమస్కారం. నా పేరు రమేష్. ఇంట్లో అశాంతి. తరుచూ యాక్సిడెంట్స్ జరుగుచున్నవి. బయటకు వెళ్ళాలంటే భయమేస్తుంది. నాకు పరిష్కార మార్గం చూపండి.

Ramesh అనే పేరులో 6 అక్షరాలున్నాయి. వాటి నామసంఖ్య 28. అనగా 2+8=10, 1+0=1. 1 అనగా సూర్యుడు. 6 అనగా రాక్షసుల గురువు శుక్రాచార్యుడు. వీరిద్దరు బద్ధ విరోధులు. వీరినే విధ్వంసకర జంట అంటారు. గాంధీ, భుట్టో, ప్రసాద్ (కోట ప్రసాద్) లలో ఆ నంబర్లు ఉండటం వలననే దుర్మరణం పాలైనారు. అశాంతికి, యాక్సిడెంట్స్ జరగడానికి, ఆర్థిక ఇబ్బందులకు ఇదే కారణం. మీరు మీ పేరును Rame<u>es</u>h గా మార్చుకొని రోజుకు 28 పర్యాయాల చొప్పున 28 రోజులు, 5 కోర్సులు వ్రాయండి. ఇకపై మీ జీవితంలో అంతా అదృష్టమే.

★★★

నాపేరు Niranjan Reddy డిఓబి : 11-4-1964 వ్యాపారంలో నష్టాలొస్తున్నాయి. హృదయవేదన ఎక్కువ. ఎప్పుడూ ఏదో ఒక ప్రాబ్లంతో మనసు కలవరపడుతుంటుంది.

Niranjan Reddy అనే పేరులో 'హృదయవేదన' అనే నంబరున్నది. దీని వలన అంతా రివర్స్‌లు జరుగుతుంటాయి.. Niranjann Reddy అని 42 సార్లు రాయండి. 42 రోజులు రాయాలి

నెంబర్లు : 5, 6, 7
డేట్స్ 5, 14, 23
6, 15, 24
7, 16, 25
colours : yellow, blue, cement
stone : Emerald
(3క్యారెట్లు)

ఇక నుండి ప్రశాంతమైన సంపన్నమైన జీవితం మీ సొంతం.

★★★

# సంఖ్యాలజీ

నాపేరు 'Ram Singh'. నేనొక కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాను. డిఓబి : 22.11.1960 ఎదుగుదల లేదు. ఆర్థికాభివృద్ధి లేదు. ఎక్కువగా Ramu అని పిలుస్తారు.

Ramu అనే పేరులో 13 నంబరు కలదు. అందువల్ల ఆర్థిక ఇబ్బం దులు, మానవ సంబంధాల వైఫల్యాలు, ఆరోగ్య సమస్య లుంటాయి. కనుక Ramu అని పిలిపించుకోవద్దు. 32 సార్లు రాయాలి 32 రోజులు, 5 కోర్సులు చేయాలి.

**లక్కీ నంబర్స్:** 1, 5
**లక్కీ డేట్స్:** 1, 10, 19, 28, 5, 14, 23
colours ; yellow, cement
Lucky stone ; Yellow sapphire Emerald (2 క్యారెట్లు)
పడని dates ; 6, 15, 24
పడని రంగు : Green.

★★★

G.Gopi, Dob : 20/4/1990
అనంతపురం నా పేరులో ఏమైనా మార్పులు చేయాలా? లక్కీ నెంబర్లు, కలర్స్, లక్కీ స్టోన్ తెలియజేయగలరు. 'Gopi' అనే పేరులో Imbalancing Number 29 కలదు. అందువలన సమస్యలెక్కువ. 'Gopi' అనే పేరులో నాలుగు అక్షరాలున్నాయి.. దీని వలన delay, disturbance, mental tensions, Financial setbacks, ill-health, litigations ఉంటాయి.

మీ ప్రకారం 'Gopie' అని 24 సార్లు క్రమంగా 24 రోజులు 6 courses చేయాలి.
initial 'G' కూడా మార్చుకోవచ్చు
Lucky Nos: 5, 6, 7
dates 5, 14, 23, 6, 15, 24, 7, 16, 25
colours: yellow, cement, blue
పడని dates: 3, 12, 21, 30
Lucky stone ; Emerald (3 క్యారెట్లు).

408, ఉదయ వెన్సర్ అపార్ట్‌మెంట్స్, టి.సి.ఎస్ (మీనాక్షి ఇ పార్క్) వెనక, కొండాపూర్, హైటెక్ సిటీ, హైదరాబాద్-84.
సెల్: 9392426726
9703335056



పి.ఎస్.నెహ్రూ
న్యూమరాలజిస్ట్,

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com



సంఖ్య 5, తెనాలి లో పుట్టాను. నా ఫ్యూచర్ వంటి జాగ్రత్తలు సూచించగలరు

– షేక్ అబ్దుల్ కరీ, తెనాలి

మీది మీనరాశి, ఉత్తరభాద్ర నక్షత్రం, కుంభ లగ్నం ప్రతిశుక్రవారం దవాలయ సందర్శన మంచిది. ఇప్పటి దాకా ఎలా వుందో ఇక ముందు అదే మీ భవిష్యత్తు . జీవితాన్ని మొత్తం ఈ పాటికి అనుభవం మీద గ్రహించారు. ఇక ముందు మార్పు లేదు.

★★★

**నేను 31.8.72, ఉదయం 6.23 కిపుట్టాను. గత 15 సంవత్సరాలు విద్య, ఉద్యోగం మొద లైన రంగాల్లో నిలబడక అసంతృప్తితో ఉన్నాను. రాహుదశ కారణం అని పెద్దలు చెప్పారు. ఇప్పుడు గురుదశ వచ్చినా పరి స్థితి మార్పులేదు. అవివాహితుడిని. వివాహా నికి, జీవితంలో ఎదుగుదలకి పరస్పర సంబంధం వుందా? తెలియ జేయండి.**

**– పోరుపల్లి వెంకట నరసింహారావు, రాజమండ్రి**

మీది వృశ్చి 4వ పాదం, సింహలగ్నం, గురు దశ నడుస్తోంది. ఈ దశ 2013 మే దాకా వుంది. మీ జాతకానికి గురువు యోగ కార కుడు, శని కళత్రకారకుడు(7వ ఇంట వాడు) తప్పకుండా 2011 నవంబరు నాటికి మార్పు తథ్యం. గోమేధికం, నవరత్నాలు, పగడం తీసేసి కుడి చేతి వుంగరం వేలికి రూబీ పుష్యరాగం ధరించి దక్షిణ ద్వారం లేకుండా చూడాలి.

★★★

**నేను 12.10.70 మధ్యాహ్నం 2.30 నిమి షాలకు పుట్టాను. నేను ఏ పనిచేసినా కలిసి రావడం లేదు. నా భవిష్యత్తు కొంచెం చెప్పి, పరిష్కారాలు తెల్పండి.**

– ఎ. మహమ్మద్ రఫీక్, కోసిగి

మీది పూర్వాభద్ర 1వ పాదం, కుంభరాశి, మకరలగ్నం 2007 సెప్టెంబరు నుంచి 2012 మే దాకా ఇబ్బందులుంటాయి అష్టమ శని ప్రభావం వలన ఏ పని చేసినా ఆటంకాలు తప్పవు. జాగ్రత్త అవసరం. ప్రస్తుత దశ బుధ/రవి 2011 సెప్టెంబరు దాకా మీకు 2014 ఫిబ్రవరి నుంచి మంచి సమయం బుధ/రాహు దశ అపుడు మీకు కొన్ని ఇబ్బందులుంటాయి. బుధ, రాహు వులు రెండు షష్ట అష్టకాలుగా వున్నాయి. జాగ్రత్తలుః ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన మంచిది. దక్షిణ ద్వారం మంచిది కాదు. డైమండ్ 11 సెంట్స్ ఎడమ చేతి మధ్య వేలికి ధరించాలి.

★★★

**నేను 18.1.83 పగలు 7.15 గం!!లకు జన్మించాను. నేను ఏ రత్నం ధరించాలి? నా రాశి, నక్షత్రం, లగ్నం, నా లక్కీ నెంబర్స్, కలర్స్ గురించి వివరించండి.**

**– ఎం. వీరయ్య సికిందరాబాద్**

మీ లక్కీ నంబర్స్ 5,6,8ః నీలం పచ్చ గులాబీ మంచిరంగులు, మీరు డైమండ్ ఎడమ చేతి మధ్య వేలికి ధరించాలి మీకు ఈశాన్యం పనికి రాని ద్వారం.

★★★

**నేను 2.10.77, రాత్రి 10.05 గం!!లకు జన్మించాను. నా రాశి, లగ్నం, తెలిపి నా వివాహ సమయం చెప్పండి.**

**– జె.శ్రీనివాసు,తణుకు**

రోహిణి2 పాదం, వృషభరాశి, వృషభలగ్నం, మీకు గురువులో శని నడుస్తున్నది. 2012 ఆగస్టు నుంచి 2014 నవంబరు దాకా గురు వులో బుధ దశ మొదలు అది వివాహ సమ యం. ముందుగా పచ్చ,నీలం కలిపి కుడి చేయి మధ్య వేలికి ధరించి, పడమర ద్వారం లేకుండా చూడండి.

**29.9.64 ఉదయం 7.15. నా వృత్తి, వైవా హిక జీవితం ఎలా వుంటాయి?**

**– రాజోలు సత్యనారాయణ, పాలకుర్తి**

ఆరుద్ర 4వ పాదం, మిథున రాశి, కన్యా లగ్నంః ప్రస్తుతం బుధ దశలో కుజ అంత ర్దశ, అర్ధాష్టమ శని 2009 నుంచి 2012 మే దాకా అన్ని విషయాల్లో జాగ్రత్త అవస రం. మీరు డైమండ్ ఎడమ చేతి మధ్య వేలికి 11సెంటనే ధరించి ఈశాన్యం ద్వారం వదిలే యాలి. అన్నీ అప్పుడు చక్కగా వుంటాయి.

**పుట్టిన తేది 12.8.66. వివాహం ఎప్పుడు అవుతుంది?**

**– గంటి వెంకట సుబ్రహ్మణ్య శర్మ, అమలాపురం**

మీరు పుట్టిన సమయం రాయలేదు. కనుక చెప్పడం కష్టం.

★★★

**నేను ప్రేమించి వివాహం చేసుకున్న నా భార్య నా నుండి విడిపోయి పుట్టింట్లో వుంది. నాకు ఆమె అంటే చచ్చేంత ప్రేమ చచ్చేంత ప్రేమ. ఆమె పుట్టిన తేది 12.5.70 మేం కలిసి వుంటామా? విడిపోతామా? పరిహారాలు చెప్పండి. మా వివాహ సమయం 23.3.87.**

**– కోలిపాక శ్రీనివాసు, బెల్లంపల్లి**

మీ భార్యమీద వల్లమాలిన అనురాగానికి సంతోషం. మీరు పుట్టిన సమయం, ఆమెదది పూర్తిగా చెబితే మేం సహాయం చేయగలం. కేవలం తారీఖు చెబితే చెప్పడం కష్టం. ఆమె జన్మ సమయం, మీ జన్మ సమయం, వివాహ సమయం, స్థలం, సంవత్సరం అన్నీ తెలిపితే చాలా మంచిది.

★★★

**నేను పుట్టిన తేది 3.3.46, మధ్యాహ్నం 11.30 గంటలకు . నాకు పిత్రార్జిత ఆస్తి ఒక ఇల్లు విజయవాడలో ఉంది. నేను జీవించి ఉండగానే నా సంతానానికి(3ముగ్గు రు) ఇవ్వదలిచాను ఇల్లు అమ్మాలంటే నా గ్రహబలం బాగుందా? పేచీల మధ్య, కొట్లా టలు లేకుండా అమ్మగలనా? తర్వాత ఎప్పటి లాగా స్వగృహం కొనే అవకాశం వుందా?**

**– శివారమకృష్ణ శర్మ, విజయవాడ**

మీది శతభిషం 2 పాదం, కుంభరాశి, వృషభ లగ్నం కేతువులో/మఖ నడుస్తున్నది. 2011 ఏప్రిల్ దాకా మీ 2009 ఏంచి 2012 దాకా అష్టమ శని వల్ల అనేక చిక్కులు వుంటాయి. పైగా కేతువు లగ్నంలో 8వ ఇంట వుండి ద్వితీయంలో కుజుడు వ్యయాధిపతి. రెండవ ఇంట వుండి లగ్నంలో 8వ కేతువు వల్ల, అష్టమ కేతువు వల్ల పేచీలు తప్పవు. 2012 మే దాకా జాగ్రత్తలు తీసుకోండి. మీ ఇల్లు పశ్చిమ మకుఖం అయినా, అష్టమశని ప్రభావం వల్ల 2012 దాకాఅమ్మకం విష యంలో జాగ్రత్తగా వుండాలి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు :** .............................
**పుట్టిన తేదీ :** .............................
**పుట్టిన సమయం :** .......................
**పుట్టిన వూరు (మండలం) :** .............
**ప్రశ్న :** .............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత'
'సూర్య' ఆదివారం
*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*
*ఫ్యాక్స్: 040 2360 0024*
sunday@suryaa.com



# రాశి-వాసి

**30-01-2011 నుండి 05-02-2011**

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com




## మేషం
**అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

బంధుమిత్రులతో చర్చించి అభివృద్ధి కొరకు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. అదనపు బాధ్యతలు స్వీకరించవలసి వస్తుంది. తండ్రిగారి ఆరోగ్యం కొరకు శ్రద్ధ తీసుకుంటారు. వృత్తిలో పోటీ ఎక్కువగా ఉన్నప్పటికీ ధైర్యంగా నిర్ణయాలు తీసుకుని ఫలితాన్ని పొందుతారు. కోర్టుకు సంబంధించిన వ్యవహారాలు పరిష్కారం అవుతాయి. గృహ అవసరాలకు విలువైన వస్తువులు సేకరిస్తారు.




## వృషభం
**కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా**

నూతన ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృత్తి వ్యవహారాల్లో ఆశించిన లాభాలు పొందలేరు. దూరప్రాంతాలనుండి శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధన లాభం కలుగుతుంది. సంతానం పురోభివృద్ధికి ప్రయత్నం చేస్తారు. జీవిత భాగస్వామితో సఖ్యత తగ్గుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని పెద్దవారి దీవెనలు పొందుతారు. అదనపు ఆదాయం కొరకు నూతన ప్రయత్నాలు ప్రారంభిస్తారు.




## మిథునం
**మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.**

ముఖ్యమైన వ్యక్తుల నుంచి ఆశించిన సహాయం లభిస్తుంది. కోపంతో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. స్థిరాస్తుల వ్యవహారాలు పరిష్కారమవుతాయి. కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణం చేస్తారు. ప్రతి రోజూ ఇంట్లో ఏదో ఒక సమస్య మిమ్మల్ని బాధిస్తుంటుంది. వృత్తివ్యాపారాల్లో ఉన్న సమస్యలు ఇతరుల జోక్యంతో పరిష్కారం అవుతాయి. తల్లిగారికి అనారోగ్యం కలుగుతుంది.




## కర్కాటకం
**పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష**

ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. దీర్ఘకాలికంగా ఉన్న రుణసమస్యలు పరిష్కారం అవుతాయి. మానసిక ప్రశాంతత, మనోధైర్యం ఏర్పడతాయి. ఇంట్లో జరగవలసిన శుభ కార్యాల గురించి ప్రయత్నాలు ప్రారంభిస్తారు. వృత్తి,వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలందుకుంటారు. పుణ్యకార్యాల కోసం ధనం ఖర్చు చేస్తారు. పిల్లల అభివృద్ధి సంతోషాన్నిస్తుంది. శుభవార్తలు వింటారు.




## సింహం
**మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.**

ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలి. పందేలు, పోటీలతో నిరాశ కలుగుతుంది. భాగస్వామి ప్రవర్తన మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మిక ప్రయాణాలు. బదిలీలు ఆపుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలించవు. సహ ఉద్యోగుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. ఆర్థిక సమస్యలు కుటుంబ సమస్యలు ఎక్కువవుతాయి. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధువులకు సహాయపడతారు.




## కన్య
**ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.**

ఆర్థిక వ్యవహారాలు మీరు ఊహించిన విధంగా జరగవు. సహ ఉద్యోగుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. భాగస్వామి ఆరోగ్యం బాగుపడుతుంది. దూరప్రాంతాల్లో ఉన్న బంధువుల నుంచి శుభవార్తలు వింటారు. ఉద్యోగంలో అభివృద్ధికోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు పరిష్కారమవుతాయి. నిరుద్యోగులకు మంచి అవకాశాలు వస్తాయి.




## తుల
**(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)**

వృత్తి వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు పొందలేరు. ఉన్నత అధికారుల నుంచి వ్యతిరేకత, తప్పని సరిగా ప్రయాణాలు. అనారోగ్యం వలన డబ్బు ఖర్చు చేయవలసి వస్తుంది. పెట్టుబడులపై నష్టం వస్తుంది. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భార్యకు అనారోగ్యం వల్ల దాంపత్య సుఖానికి ఆటంకాలు. గతంలో ప్రారంభించిన పనులు మధ్యలో ఆపివేయవలసివస్తుంది. వారం చివరిలో చెడువార్తలు వింటారు.




## వృశ్చికం
**(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)**

భాగస్వామ్య వ్యాపారం చేసేవారు జాగ్రత్తగా వ్యవహరించాలి. అన్ని వ్యవహారాలు కాస్త ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. వృత్తిలో అభివృద్ధికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. అదనపు ఆదాయం లభిస్తుంది. వాహనాలు నడిపేవారు జాగ్రత్తగా ఉండాలి. విందులువినోదాల్లో పాల్గొంటారు. మిత్రులతో విభేదిస్తారు. కుటుంబ వ్యవహారాలు మన శ్శాంతి లేకుండా చేస్తాయి. భూసంబంధ వ్యవహారాలు కలిసివస్తాయి.




## ధనుస్సు
**(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)**

ఆకస్మిక ధనలాభం. ఉద్యోగంలో అభివృద్ధి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. జరిగిపోయిన సంఘటనలు గుర్తుకు వచ్చి బాధపడతారు. స్థిరాస్తి వ్యవహారాలు పరిష్కారం అవుతాయి. ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుంది. ఉద్యోగులు విధినిర్వహణలో ప్రశంసలు అందుకుంటారు. ఇంట్లో జరగవలసిన శుభకార్యాల గురించి చర్చిస్తారు. విందులు వినోదాల కోసం డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చుచేస్తారు.




## మకరం
**(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)**

సన్నిహితులతో ముఖ్యమైన విషయాలు చర్చించి ఒక నిర్ణయానికి వస్తారు. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. స్నేహితులు సహా ఉద్యోగులు మీ అభివృద్ధికి సహాయపడతారు. వారం మధ్యలో ప్రయాణాలు అనుకోని ఖర్చులు. స్త్రీల ద్వారా లాభం. స్థిరాస్తులపై ఆదాయం. ప్రభుత్వ అధికారుల నుంచి సహాయం. కుటుంబ సభ్యులకు ఉన్నత పదవి లభిస్తుంది. సంఘంలో పేరుప్రతిష్టలు పెరుగుతాయి.




## కుంభం
**(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)**

కుటుంబ వ్యవహారాలు పరిష్కారమవుతాయి. ఆకస్మిక ఆదాయం. కుటుంబంలో జరుగవలసిన శుభకార్యం గురించి బంధువులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. విదేశంలో ఉన్న శ్రేయోభిలాషుల నుంచి ఆర్థిక సహాయం అందుతుంది. ప్రభుత్వోద్యోగులు అధిక శ్రమపడవలసి వస్తుంది. అధికారుల నుంచి వేధింపులు తప్పకపోవచ్చు. పాత బాకీలు వసూలవటం వల్ల ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతాయి.




## మీనం
**(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)**

జీవిత భాగస్వామి నుంచి ప్రోత్సాహం లభిస్తుంది. ఖర్చులు తగ్గిద్దామన్న ప్రయత్నం ఫలిస్తుంది. ఆరోగ్యం బాగుపడుతుంది. సంఘంలో పేరుప్రతిష్టలు పెరుగుతాయి. కుటుంబంలో జరుగవలసిన శుభకార్యాలకు తగిన ఏర్పాట్లు చేసుకుంటారు. తండ్రి తరఫు బంధువులతో సమస్యలు వస్తాయి. ఉద్యోగులకు అధిక శ్రమ. పూజ్యులైన వారిని కలుసుకుంటారు.

# తూర్పు-పడమర




(గతవారం తరువాయి)

# ఆసుపత్రులకు వాస్తు

### ఈ దిశలు ఆసుపత్రికి శ్రేష్ఠం...

ఆసుపత్రిలో మెడికల్ యంత్రసామగ్రిని దాచి వుంచే స్టోరు రూము నైరుతి, పశ్చిమం లేక దక్షిణ దిక్కులన మాత్రమే ఉండాలి. త్వరగా కోలుకోవడానికి, జబ్బు మానడానికి ఎమర్జెన్సీ పేషంట్లను నైరుతిన ఉంచాలి.



ఈశాన్య భాగం తాగునీరు ఉంచడానికి సరైన స్థలం. ఆసుపత్రి తూర్పు, ఉత్తర దిక్కున బాత్రూంలకు సరైన చోటు. మెడికల్ పుస్తకాలు అమర్చుకునే షెల్ఫులు, ర్యాకులు దక్షిణ లేక పశ్చిమ దిశన ఉంచాలి. ఎక్స్‌రేకు ఆగ్నేయం సరైన స్థలం. నర్సుల క్వార్టర్లు కట్టడానికి ఆగ్నేయం, లేక వాయవ్యం అనువైన స్థలాలు.

బట్టలు మార్చుకునే గది లేక టాయిలెట్‌కు దక్షిణం లేక పశ్చిమం మంచి చోటు. ఆసుపత్రి ప్రవేశద్వారం తూర్పున కానీ ఉత్తరాన కానీ ఉండాలి.




### క్లినిక్ వాస్తు...

క్లినిక్‌కు వాస్తు... ఇల్లు బిల్డింగు లాగే వాణిజ్య సాముదాయాలను కూడా వాస్తు ప్రకారం కట్టాలి. క్లినిక్ కూడా నివాసగృహాల సముదాయంలో ఒక భాగమే. జ్వరం, కడుపు నొప్పి, నిరంతరం తలనొప్పి నామమాత్రమైనవే అనిపించినా అనుభవించే వారికి ఎంతో బాధకలిగిస్తాయి. కనుక ప్రతి నివాస గృహాల సముదాయంలో ఒక క్లినిక్ అనివార్యమైన అవసరమైపోయింది. కానీ వ్యక్తులకు త్వరితగతిన నొప్పి తగ్గేట్లు, నయమయ్యేట్లు క్లినిక్‌ను సరిగా నిర్మించాలి. దీనికి వాస్తు క్లినిక్ కట్టడమే మంచి మార్గం. పేషంటు రూము మొదలుకుని ప్రధాన ప్రవేశ ద్వారం వరకూ సరిగా నిర్ధారించిన ఈ క్లినిక్‌లో అన్నీ వుంటాయి. ఇలాంటి క్లినిక్ కోలుకునే క్రమాన్ని వేగవంతం చేస్తుంది. క్లినిక్ వాస్తు మార్గదర్శకాలు చిట్కాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

### క్లినిక్‌కు వాస్తు చిట్కాలు...

వాస్తు ప్రకారం విస్తీర్ణం రీత్యా క్లినిక్ కనీసం 250 చదరపుటడుగులు కలిగివుండాలి. మీరు ఎంపిక చేసుకునే చోటు ప్రస్తావించిన విస్తీర్ణానికి మించి వుండేట్లు జాగ్రత్త తీసుకోండి.

క్లినిక్ మొదటి అంతస్తులో ఉండడం శ్రేష్ఠం. కానీ సొసైటీకి అభ్యంతరాలు లేకుండా వుండేట్లు చూచుకోండి. క్లినిక్ నేల గచ్చుకు తెల్ల లేక బూడిద రంగు సెరామిక్ టైల్స్ వాడకూడదు. అవి పరిసరాలను విషాదకరంగా చేయడమేకాక జారుడుగా కూడా మార్చివేస్తాయి. కనుక క్లితతతతనిక్ ఫ్లోరింగును చెక్కతో లేక వినైల్‌తో చేయించడం మంచిది. కప్పుకు అద్దాలంటించడం ఫ్యాషన్ అయిపోయింది. కానీ క్లినిక్‌లో ఇది పనికిరాదు. ఎందుకంటే వైద్యం జరిగేప్పుడు రోగులను ముఖ్యంగా పిల్లలను భయపెట్టవచ్చు. ఇక ప్రవేశం విషయానికి వస్తే క్లినిక్‌కు రిసెప్షన్ గది వుండేట్లు శ్రద్ధ తీసుకోండి. మంచి పెయింటింగు, చిత్రం లేక స్కెచ్ వుంటే మంచిది. రోగులకు సానుకూలమైన శక్తి ప్రసరిస్తుంది. క్లినిక్ బేస్‌మెంటు క్లినిక్‌కు ఈశాన్యం దిక్కున వుండడం శ్రేష్ఠం. ఇదెంతో సౌకర్యవంతంగా ఉంటుంది.

ఇక తలుపులు కిటికీల విషయానికి వస్తే ఉత్తరం, తూర్పు లేక ఈశాన్యం దిక్కుగా ఉండాలి వాస్తు అనుసరంచి ఇదే సరైంది. ఒకవేళ పార్కింగుకు చోటు వుంటే అది ఆగ్నేయానగానీ వాయవ్యానగానీ ఉండేట్లు



జాగ్రత్త వహించండి. పేషంటు గదికి గాలివెలుతురు బాగా ప్రసరించాలి. కిటికీ లేక తలుపు ఈశాన్యం వైపు తెరుచుకోవాలి. గదిలోకి సానుకూలమై శక్తి వస్తుంది. త్వరగా మానడానికి కోలుకోవడానికి సహాయపడుతుంది. క్లినిక్‌లో కొన్ని మెడికల్ పుస్తకాలు ఉంచదలుచుకుంటే షెల్ఫులు ర్యాకులు దక్షిణ లేక పశ్చిమ దిక్కున ఉండాలి. జెనరేటర్లు, ఇన్వర్టర్లు వంటి ఎలక్ట్రానిక్ యంత్రసామగ్రి ఆగ్నేయం దిక్కున ఉంచాలి, మరింత మెరుగుగా మన్నుతాయి. ఎక్స్‌రే గది కూడా ఆగ్నేయం దిక్కునే ఉంచాలి. టాయిలెట్ వాయవ్యంలో నిర్మించడం మంచిది.

# భళారే చిత్రం





## పక్షిరాజాలు

గూటికి చేరని గువ్వలం...భాషరాని పక్షులం...
ఆకాశంలో ఎగిరే లోహవిహంగాలకు...మేమే నమూనాలం...
పాస్‌పోర్ట్ లేకుండానే ప్రపంచదేశాలు చుట్టేస్తాం...
ప్రాంతీయ తత్వాలు లేని ప్రాణులం...
ప్రమాదాలను ముందే పసిగడతాం...
ఐకమత్యంతో అంతా ముందుకు సాగిపోతాం...
జాతీయభావాలే మాకు స్ఫూర్తిదాయకం...



## ఫొటో కామెంట్



### గతవారం ఫొటోకు కామెంట్



మౌసునెక్కిన
మూషికం..
మానవ కంప్యూట
ర్‌తో పరాచికం..
లోనికెళితే...అంతా
అరాచ కం...
వైరస్ కన్నా
సృష్టిస్తుంది
భయానకం...

– నందిరాజు సాయిసుధ, మౌలాలి.హెచ్.బి., హైదరాబాద్.

మా చిరునామా:
**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com

(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

# సూర్య ఆదివారం

sunday@suryaa.com 6 ఫిబ్రవరి 2011




## తల్లులూ...

# బొమ్మలతో జాగ్రత్త!







# ఈ వారం తారలు

నాలో వున్న ప్రతిభలో చాలా కొద్దిగా మాత్రమే ఇందులో చూపించాను. మరింత బాగా చేయాల్సింది. అది సినిమా చివరిలో తెలిసింది. లేకపోతే ముందుగానే మార్పు చేసుకునేవాడిని' అని అమీర్ ఖాన్ అంటున్నారు. భార్య కిరణ్‌రావ్ దర్శకత్వం వహించిన 'దోబీ ఘాట్' సినిమాను గురించి అమీర్ ఖాన్ చెబుతున్నారు. సున్నిత భావాలతో రూపొందిన ఈ సినిమాలో నటించిన కొత్త వారి నుండి ఆయన నేర్చుకున్న విషయాలను చెబుతున్నారు.



## మరో 'కొత్త' పాఠం నేర్చుకున్నా...! —అమీర్‌ఖాన్



రెండు దశాబ్దాలకు పైగా నటనతో ప్రేక్షకులను రంజిప చేస్తున్న బాలివుడ్ నటుడు, నిర్మాత, దర్శకుడు అమీర్ ఖాన్ మిస్టర్ ఫర్‌ఫెక్షనిస్టుగా పేరు తెచ్చుకున్నారు. ఎంతగా అనుభవం గడించినా ఇప్పటికీ కొత్త విషయాలను నేర్చుకుంటూనే వుంటారు. ఆ నేర్చుకునే లక్షణం వల్లే 'దోబీ ఘాట్'లోనూ ఓ కొత్త విషయాన్ని నేర్చుకున్నానని అంటున్నారు. ఈ సినిమాలో నటించిన మోనికా, డోగ్రా, కీర్తి మల్‌హోత్రాలకు ఇది తొలి అవకాశం. ప్రతీక్ బబ్బర్‌కు ఒక సినిమాలో నటించిన అనుభవం వుంది. 'ఈ సినిమా నుండి నేను ఒక కొత్త విషయాన్ని నేర్చుకున్నాను. సినీ రంగంలోకి అడుగు పెట్టిన వీరితో పాటుగా నేను నటిస్తున్నప్పుడు నాలోని సహజ ప్రతిభను చూపించడం చాలా ముఖ్యం అనిపించింది. కానీ సిని మా ముగింపులో అది అర్థం అయ్యింది. లేకపోయి వుంటే ముందే దీన్ని మార్చుకునేవాడిని. మరింత మెరుగ్గా చేసేవాడిని' అని అమీర్ అంటు న్నారు. 'నేను ఇందులో నటించింది కొంచెం మాత్రమే. దీనికి పూర్తిగా న్యాయం చేయలేదని పిస్తోంది. ఈలోపాన్ని నేను నా తరువాత సినిమాలో మార్పు చేసుకుంటాను. మరింత మెరుగ్గా వచ్చేం దుకు ప్రయత్ని స్తాను' అని అమీర్ అంటున్నారు.

'దోబీఘాట్ ' సినిమా స్క్రిప్ట్, దర్శకత్వం బాధ్యతలు అమీర్‌ఖాన్ భార్య కిరణ్ రావ్ చూసుకు న్నారు. ఈ సినిమా ముంబయి నగరంలోని జన జీవన విధానాన్ని ప్రతిబింబించేలా వుంది. అందులో అమీర్ ఒక ముఖ్య పాత్రను పోషించారు. దర్శకురాలు కూడా నిజ జీవితంలో తాను ఎదుర్కొన్న కొన్ని సంఘటనలను ఆధారం చేసుకుని ఈ చిత్రంలోని మిగిలిన పాత్రల చిత్రీకరణ చేసినట్లు తెలిపారు. ఈ సినిమా రిజల్ట్స్ కోసం అమీర్ ఎంతో ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. 'ఇది నా భార్య దర్శకత్వం వహించినందుకు మాత్రమే కాదు..' అని ఈ 45ఏళ్ళ నటుడు అంటున్నాడు. ఇంకా చెబుతూ 'నా అభిమానులను తప్పుదోవ పట్టించాల్సిన అవసరం నాకు లేదు. 22 సంవత్సరాలుగా వారికి వినోదాన్ని పంచుతున్నాను. నన్ను నమ్మి ఇంతవరకు వాళ్లు నన్ను ఆద రిస్తూవస్తున్నారు. అటువంటి వారి నమ్మకా లతో ఎప్పుడూ ఆడు కోను. నాకు వున్న పేరుతో ఈ సినిమాకు కూడా పెద్ద పెద్ద ఓపెనింగ్స్ తీసుకురావచ్చు. కానీ నేను అలా చేయడం లేదు. నేను ప్రకటనల ద్వారా ప్రేక్షకులను రప్పించాలనుకోవడం లేదు.. వారుగా ఇష్టపడి నచ్చితేనే చూడాలని భావిస్తున్నాను' అన్నారు. 'సాధారణ సినిమా కన్నా కాస్త భిన్నంగా వుండే సినిమా తీశాం. అందుకే ప్రేక్షకులకు ఒక విషయం చెప్తున్నాను. ఎవరైతే సంగీతాన్ని ఎక్కువగా ఇష్టపడతారో వారికి ఈ సినిమా నచ్చుతుంది. అలాగే ఆర్ట్, పెయింటింగ్, కవిత్వం, పుస్తకాలు చదవడం వంటివి ఆసక్తి వున్నవారు.. కొత్తగా ఏదైనా ఇష్టపడేవారికి ఈ సినిమా నచ్చుతుంది అన్నది నా అభిప్రాయం మహిళలు దీన్ని ఎక్కువగా ఇష్ట పడతారు అని నా నమ్మకం' అని ఆయన అన్నారు. దీనితో పాటే 'వినోదం, యాక్షన్, థ్రిల్, సస్పెన్స్ వంటి వాటిని ఇష్టపడేవారికి ఈ సినిమా నచ్చదు' అని కూడా చెబుతున్నారు.

'ఈ సినిమా నిర్మించడానికి కారణం ఒకటే. దీని స్క్రిప్ట్, వివరించిన విధానం నాకు ఎంతో బాగా నచ్చింది. కిరణ్‌పై నమ్మకం వుంది. తనలో దర్శకత్వం బాధ్యతలు వహించగల లక్షణాలను నేను చూశాను. ఒకవేళ ఈ అంశం నచ్చకపోయి వుంటే సున్నితంగా తిరస్కరించేవాడిని. ఇందులో భాగం కూడా అయ్యేవాడిని కాదు. ఓ భర్తగా ఆమెను ప్రోత్సహిస్తాను.. కానీ ఇందులో నేరుగా పాలు పంచుకుని వుండను' అని అన్నారు. ఇందులో అమీర్ ఓ పెయింటర్‌గా నటించారు. ఈ సినిమా రిజల్ట్స్ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.





# ఎడిటర్‌తో... ముఖాముఖి

రాష్ట్రంలో బీసీ విద్యార్థుల ఫీరియింబర్స్‌మెంట్లు, స్కాలర్‌షిప్పుల సమస్య విద్యాసంవత్సరం ముగింపులో మళ్ళీ తల ఎత్తడం ఆందో ళనకరం. రెండు సంవత్సరాలుగా ఈ విషయమై ఆందో ళనలు ఎదురైనప్పుడల్లా పాలకులు ఇస్తున్న హామీలన్నీ ఉత్తుత్తివేనని పదే పదే రుజువవుతున్నాయి. ఫీజుల మొత్తం అందకుంటే కాలేజీలు మూసివేయడమో, లేక ఆయా విద్యార్థులనుంచి రాబట్టుకోవడమో చేస్తామని మళ్ళీ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు బెదిరిస్తు న్నాయి. ఈ పరిస్థితిలో బీసీ నేతల కర్తవ్యం?

– గోలి రామచంద్రరావు, భీమవరం, ప.గో. జిల్లా

ఫీజుల రియింబర్స్‌మెంట్ బకాయిలు 4,250 కోట్ల రూపాయల వరకు ఉంటుందని, అందులో నయా పైసా కూడా ప్రభుత్వం తమకు చెల్లించలేదని ఇంజినీ రింగ్ కాలేజీల యాజమాన్య సంఘం అంటున్నది. ఫిబ్రవరి 15 లోగా చెల్లించకపోతే తామే విద్యార్థుల నుంచి వసూలు చేస్తామని హెచ్చరించింది. హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధించవచ్చునని కాలేజీ యాజమాన్యాల ధీమా. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బకాయిలు చెల్లించేలా చేయడమే బీసీ నేతలపై గల గురుతర కర్తవ్యం. అదే సమయంలో బోధన ఫీజుల రియింబర్స్‌మెంట్ పొందుతున్న కళాశాలలు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా కూడా చూడాలి. ఆయా కళాశాలల్లో బోధనా సౌకర్యాలు, నాణ్యత పెరిగేలా చూడాలి.

రాష్ట్రం లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఆరు వేల ఉద్యోగాలు గత మూడు సంవత్సరాలుగా ఖాళీగా పడి ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించింది. బడుగు వర్గాల అభ్యున్నతే తమ ధ్యేయమని చెప్పుకునే ప్రభుత్వం వారిని అలక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం?

– సి.హెచ్.సాయి ఋత్విక్, సూర్యాపేట, నల్గొండ జిల్లా

ఎంత మాత్రం సమంజసం కాదు.

ఆస్ట్రేలియాలో, అమెరికాలో ఇంకా ఇతర దేశాలలో భారతీయులు– ముఖ్యంగా విద్యార్థులు అక్కడి సంఘ వ్యతిరేక శక్తులతో సహా ప్రభుత్వాలనుంచి సైతం ఎదు ర్కొంటున్న హింసాయుత దాడులు, అవమానాలు, ఆంక్షలు తీవ్ర అసహనం కలిగిస్తున్నాయి. వీరికి రక్షణ కల్పించడంలో మన పాలకుల నిర్వాకం ఇంతేనా!

– డా॥ వి. సునీల్ కుమార్, హైదరాబాద్

అమెరికా, ఆస్ట్రేలియాలకు వెళ్ళే విద్యార్థులే కాదు, పొట్ట చేత పట్టుకుని అరబ్ దేశాలు వెడుతున్న కూలి నాలి ప్రజలు కూడా మోసపోతున్నారు. నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాల స్థాయిలో ఆయా ప్రభుత్వాలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా వారికి తగిన రక్షణలు కలిగించవలసిన బాధ్యత మన పాలకులపై ఉన్నది. అలాగే అక్కడకు వెళ్ళదలచినవారు దొడ్డిదారి ఏర్పాట్లను ఆశ్రయించ కుండా మన విదేశాంగ శాఖ నుంచి సరైన సమా చారం, సహాయ సహకారాలు తీసుకోవడం అవ సరం. ఎవరి జాగ్రత్తలు వారు తీసుకోగలిగితే అదెంతో మేలు చేస్తుంది. ఆపాటి తెలివి తేటలు, ఆర్థిక స్తోమత లేని అమాయకులే దళారుల పాల పడ్తున్నారు. అమెరికాలోని ట్రైవాలీ యూనివర్సిటీ వంటి బోగస్ యూనివర్సిటీలను గురించి ముందే తెలుసుకుని జాగ్రత్త పడడం అవసరం.

ఉల్లి ధర సామాన్యులకు అందనంత ఎత్తుకు పెరిగి పోయి కొనేవాళ్ళకి కన్నీళ్ళు తెప్పిస్తుండగా, కొంత కాలం ఉల్లి వాడకం మానేస్తే వచ్చే నష్టం ఏమీ లేదంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శరద్ పవార్ వ్యాఖ్యా నించడం తగునా?

– ప్రతాప్.సి, నల్లగొండ

ఎద్దు పుండు కాకికి ముద్దు.

ఎడిటర్‌తో... ముఖాముఖి

సూర్య ఆదివారం,
సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22,
రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్‘ఫ్’ | 5 |
| హ్యూమరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| పల్లె........ | 9 |
| సిని‘మాయా’లోకం......... | 10 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ....... | 16 |
| దర్శనం......... | 20 |
| హెల్త్‌గైడ్...... | 21 |
| వాత్సాయనం...... | 22 |
| ఈ వారం కథ.... | 24 |
| జిహ్వ...వహ్వ ....... | 25 |
| క్రైంస్టోరీ........... | 26 |
| భవిత.............. | 27 |
| శతమానంభవతి......... | 28 |
| సంఖ్యాలజీ.... | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


## హాయ్...

"ప్రతి పేజీకి ఒక స్పెషల్ వుంది"

సూర్య ఆదివారం అనుబంధం ప్రతి ఒక్కరినీ అబ్బుర పరిచే ఒక అమూల్యమైన భాండాగారం అని చెప్పాలి. ప్రతి పేజీకి ఒక విశిష్టమైన ప్రత్యేకమైన రూపంవుంది.

" సమాజ గమనాన్ని తెలిపే-ముఖచిత్రపేజి"

" జిల్ జిల్‌గా యువతను కుదిపే-ఈవారం తారలు"

"విజ్ఞాన విషయ సేకరణకు సమాధానం ఇచ్చే ఎడిటర్‌తో ముఖాముఖి"

" ప్రతి మనిషి యొక్క అభిలాషను తెలిపే-హాయ్"

"మానసిక ఉల్లాస ఆనందాల జల్లు-ఫన్..ఫ్"

"పేరడీ గారడీల నవ్వుల స్మైల్‌స్లైజ్-హ్యూమరథం"

"భక్తిభావాలలో మానవుని నడిపించే దైవబలం-వందేవిష్ణుం"

"పల్లెలు గ్రామసీమల ఆచార వ్యవహారాలను తెలిపే-పల్లె శీర్షిక"

"లక్షలాది విద్యార్థుల మనో భావాలకు సమాధానం ఇచ్చే -చరిత్రలో ఈ వారం"

"మనిషి ఆశయాలకు జీవం వింతలు విశేషాలు, చిన్నారి, బాలసాహితీ ఇంకా తారా పద జాలంగా వుండే సై-ఆట చాలా విచిత్రం"

"కోరిన కోరికలు తీర్చు ఇష్ట దైవాలు-దర్శనంలో చూడవచ్చు"

"పవిత్రమైన మానవ జీవితం కోసం ఆరోగ్య సూత్రాలను టానిక్ లాగా ఇచ్చే-హెల్త్‌గైడ్"

"ప్రతి మనిషిలో రుచి-అభిరుచులను పులకరించే జిహ్వ-వహ్వ రుచుల కలయిక"

"సమాజంలో మనిషి నడవడిక తెలిపే-నిజం"

"ప్రతి మనిషి జీవితంలో మార్పు ఇచ్చే సంఖ్యాలజీ శాస్త్రాలు, పంచాంగ భవిత, రాశి-వాసి, వారఫలాలు, గృహ వాస్తు శాస్త్రాలు చాలా బాగున్నాయి.




ఇంత మంచి విషయ పరిజ్ఞానాన్ని ఇచ్చే సూర్య యాజమాన్యానికి ఇదే నా సువర్ణ అక్షర అభినందనం.

– డా॥యం.రెడ్డి రాము, అసిస్టెంట్ ప్రొఫెసర్, సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ, పుత్తూరు, చిత్తూరు.

==============================

**బాలసాహితీ శిల్పులు చాలా బాగుంది...**

ఆదివారం సంచికలో ప్రతి వారం "బాలసాహితీ శిల్పులు" శీర్షిక నన్ను ఎక్కువగా ఆకట్టుకుంది. నా చిన్నతనంలో 'బాల' మాసపత్రిక బాలలకు చాల ఉపయోగకంగా ఉండేది. ప్రస్తుతం "సూర్య పత్రిక అనుబంధం" సంచిక బాలసాహిత్యాన్ని పరిచయం చేయడం చాలా అభినందించ దగ్గ విషయం. 'ఈవారం తారలు' మొదలు కొని, చివరిపేజీ 'తూర్పు-పడమర', అలాగే బ్యాక్‌పేజీ 'భళారే చిత్రం' వరకు సూర్య ఆదివారం అనుబంధంలో వచ్చే ప్రతీ శీర్షికా ఎంతో ఆకట్టుకుంటోంది. అలాగే 'వింతలు-విశేషాలు' శీర్షికలో ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలియజేస్తున్నారు. ఇవేకాకుండా రెగ్యులర్ శీర్షికలు కూడా ఎంతో బాగుంటున్నాయి.

– కైస నాగరాజు, అనంతపురం.

## నవకవిత్వం

### జీవిత సత్యం

అందమైన గులాబీ పూవునని ఆనందించకు!
అర నిమిషంనందే నీ రేకులు ఊడి
అందవిహీనంగా ఉంటావని తెలుసుకో!
మంచి సువాసన గల మల్లెపూవునని
మురిసిపోకు!
ముదుచుకున్న మరుక్షణమే వాడిపోతావని
తెలుసుకో...!
మృదువుగల మందారపు పూవునని
మైమరచిపోకు!
మంచి సువాసన నీలో లేదని తెలుసుకో...!
మానవుడనని గొప్పలు చెప్పి
మందిలో జీవించకు!
మృత్యువునకు దగ్గరయ్యే వాడినని
తెలుసుకో..
మంచి మనసుతో జీవించడం తెలుసుకో...!

-------------------------

### ఇదేనా నా ప్రదేశం

దిగులు పడ్డ నా హృదయం
ఆగిపోయాయి గుండెలు
నా కళ్ళు బెదురుగా చూసాయి
కన్నీళ్ళు రాబోతుంటే
సమయం కోసం ఎదురుచూస్తున్నాను
కారుమబ్బులా ఉబిక్కున
వస్తున్న మేఘాలు..
పంట పొలాల గొంతుల్లో
గర్జిస్తున్న ఉరుములు
ఆసక్తికరమైన సంఘటన
మేం రామని ఇక కనబడమన్నట్టు
నా ప్రదేశాన్ని బిగించి పట్టుకుని
వచ్చిన వర్షాలు నేను కలగన్నది
శుక పౌరుషంతో ఎగిరెగిరి
పడుతున్న పక్షులు
అలలపై విరజిమ్మిన స్వచ్ఛమైన ప్రాణులు
పరిశుద్ధమవుతున్న రైతుల గుండెలు
మనసంతా ఎదో ప్రశాంతత.

– డా॥ బత్తిని శ్రీనివాస్ గౌడ్

# ఫన్..ఛ్


అవినీతిని అంతం చేస్తాం!
అవినీతి స్కాంలు
నాదు


రేషన్ షాపు
తెల్లకార్డుకు తెల్లరంగు బియ్యం గులాబీ కార్డుకు గులాబి రంగు బియ్యం సిద్ధం చేశాం సార్!
గులాబీ కార్డు దారులకు రూ.15 కే కిలో బియ్యం


పదేళ్లదాకా తెలంగాణ రాదా అని అడుగుతున్నాడు సార్!
పదేళ్లయినా ఉద్యమం కొనసాగుతుంది: కేసీఆర్



# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

## మార్పుకోసం



ఢిల్లీలో సోనియాగాంధీకి ఈ మధ్య అస్వస్థతగా ఉండటంతో ఏ ఒక్కరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేకపోతున్నారు. దాంతో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రామంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు నిరాశతో వెనుదిరిగిపోతున్నారు. ఆమె అంతరంగం ఏమిటో అస్సలు అర్థం కావడంలేదు. ఈ పరిస్థితిలో ఇంట్లో ఖాళీగా ఉన్న సోనియా ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను అధ్యయనం చేసే పనిలో భాగంగా చిరంజీవి నటించిన కొన్ని చిత్రాలను కూడా చూడటం జరిగిందట...అయితే వాటిల్లో ఆమెకు బాగా నచ్చిన చిత్రం 'ఠాగూర్'. ఆ చిత్రం అంతగా నచ్చడానికి కారణం అందులో హీరోగా నటించిన చిరంజీవి అవినీతిని అంత మొందించడనికి 'ఏసీఎఫ్' అనే ఒక వ్యవస్థను స్థాపించి మొత్తానికి రాజకీయ నాయకులు, లంచగొండి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తారు. ఇప్పుడు తన పార్టీలో అటువంటి వ్యక్తి ఒకరు కావాలి. అసలే అవినీతి, కుంభకోణాలలో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి ఠాగూర్ ఒకరు ఉంటే బాగుంటుందనిపించింది. అంతే ఆగమేఘాలమీద ఆంధ్రాఠాగూర్ అదేనండీ మెగాస్టార్ చిరంజీవికి కబురుపెట్టేశారు మేడమ్. మరి వారిద్దరి మధ్య అండర్ స్టాండింగ్‌లు బాగుంటే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రక్షాళనచేసే డ్యూటీలో మెగాస్టార్ మరో ఠాగూర్ అవతారం ఎత్తుతారని అశేష అభిమానులు అంతా ఎదురుచూస్తున్నారు. పైగా ఎంతోకాలంగా చిరంజీవి తన పార్టీ పెట్టిపెట్టగానే దాని మెగా టైటిల్‌కి కింద ఓ సబ్ టైటిల్ క్యాప్షన్ కూడా వాడారు. 'ప్రజారాజ్యం'...'మార్పుకోసం' అని...ఇప్పుడు ప్రజలంతా ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌కు బయటనుంచి మద్దతు ఇస్తుందా లేక కాంగ్రెస్‌లోనే కలిసిపోతుందా లేక చిరంజీవి డిప్యూటీ సీఎంగా మార్పుచెందుతారా అని బోలెడు మార్పుల కోసం ఎదురుచూస్తున్నారు.



– నండూరి రవిశంకర్

## పేరడి-గారడి



(తల్లాపెల్లామా చిత్రంలో తెలుగుజాతి మనది పాటకు పేరడీ)

తెలంగాణ మనది...తెగువకు మారుపేరు మనది
తెలంగాణ మనది...తెగువకు మారుపేరు మనది
గోలకొండ మనది...నల్లగొండ మనది...సింగరేణి మనది...సింగూరు మనది...
రగిలే నిప్పుల పౌరుషాగ్ని మనది...మనది...
మనదేరా...

**తెలంగాణ మనది...**
జిల్లాలు పదియైనా...మన ధ్యేయమొక్కటే అన్నా...
పల్లెలు,కోనలు,కొండలలో మన ఉద్యమం రగిలే నంటా...
చేవెళ్ల అయినా...చేగూరు అయినా...
చేవెళ్ల అయినా...చేగూరు అయినా...చెంతనేవున్న చెంచల్‌గూడ
మనదే మనదే మనదేరా....

**తెలంగాణ మనది...**
చిలుకూరు వెంకన్న మన అందరి దైవమేనన్నా...
చింతలు తీర్చే మనయన్న వేములవాడ రాజన్నా...
కీసర,బాసర,యాదగిరి....
కీసర,బాసర,యాదగిరి...మన అందరి దైవాలొకటే నన్నా....
మన ఉద్యమాలన్నీ నీరుగావిస్తే....
ఇన్నాళ్ల శ్రమకు ఫలితం సున్నా...

**తెలంగాణ మనది...**

– నండూరి

సుబ్బారావ్: "అదేమిటండీ ఎన్ని బస్సులు వచ్చి, వెళ్లి పోతున్నా ఎక్కరేం?"
అప్పారావు: "ఇరవై ఆరో నెంబర్ బస్ ఎక్కమన్నాడండి"
ఇప్పటిదాకా ఇరవై అయిదొచ్చాయి. నెక్స్ట్ వచ్చేదిక ఎక్కేయడమే!
"ఆc...."




– నేమాన సుభాష్‌చంద్రబోస్, శ్రీకాకుళం టౌన్, సెల్:939062002

థియేటర్...
బొమ్మలు- మధు

**సుబ్బారావు:** అతనెందుకు గాబరా పడుతున్నాడు ?
**అప్పారావు:** అతని పర్సు పోయిందట...
**సుబ్బారావు:** అయితే పోలీసు కంప్లైంట్ ఇవ్వచ్చు కదా !
**అప్పారావు:** అతను మఫ్టీలో వున్న పోలీసు ఆఫీసరట...




– ర్యాలి సురేంద్రబాబు, వి.సావరం, రాయవరం.

# వందే విష్ణుం



# రామావతారం



(గతవారం తరువాయి)

మునివర్యా, సాక్షాత్తు భగవదవతారమైన శ్రీరాముడు సోదర బంధుజనాలతో నగరపాలిత ప్రజలతో ఎలా మెలిగాడు. తన్ను ఉద్దేశించిన క్రతువు ఎలా చేశాడు, వివరించవలసింది అని కోరగా శుక మహర్షి, పరీక్షిన్నరేంద్రుడికి ఇలా వివరించాడు. సాక్షాత్తు భగవంతుడైన శ్రీరామచంద్రుడు ఇతరులకు ఆదర్శప్రాయుడవడానికి సర్వదేవమయుడై వుండికూడా తను దాని గూర్చి యజ్ఞయాగాదులు చేసి యాజకులైన హోతకు తన రాజ్యంలోని తూర్పు భాగాన్ని సామగాయకుడైన రుషికి ఉత్తర భాగం బ్రహ్మకు దక్షిణభాగం ఇచ్చి మిగిలిన పడమటి భాగాన్ని అధ్వర్యుడికి దానమిచ్చి మిగిలింది ఆచార్యుడికిచ్చి సొమ్ములన్నీ భూసురులకు పంచి ఇవ్వగా తనకు రెండు వస్త్రములు, భార్యకు మెడలో మంగళ సూత్రంతో మిగిలాడు. అతని దానశీలత్వానికి పరమ సంతుష్టులైన విప్రులు ఆ భూములన్నీ తిరిగి శ్రీరామునికే అప్పగించి అతనితో ఇలా అన్నారు. శ్రీరామా! రాజ్యం నీవే పరిపాలించు, మాకక్కర లేదు. నీవు జగద్గురువు అయిన వాడివి. శ్రీహరివి, దానికి ప్రతిఫలంగా మా మనస్సులలో గూడు కట్టుకుని ఉన్న అవిద్యాంధకారాన్ని నీ తేజఃపుంజాలతో పారదోలి మమ్మల్ని అనుగ్రహించు అన్నారు. రాజ్యంలో ప్రజలంతా సుఖంగా ఉన్నా వారి వ్యక్తిగత సుఖదుఃఖాలు, వారి మనోగత అభిప్రాయాలు తెలుసుకోవడానికి, గూఢచారులు రాజ్యమంతటా తిరుగుతూ నగరాల్లోని వార్తలు రాజుగారికి వివరిస్తూ ఉండేవారు. అలా జరుగుతుండగా ఒకనాడు "భద్రుడు" అనేవాడు. శ్రీరామచంద్రుడి సన్నిధికి వచ్చి మొక్కి ఇలా విన్నవించుకున్నాడు. మహరాజా మన్నించు నేను నిన్నరాత్రి చాకలిపేటలో ఒకడు భార్యతో కలహం పెంచుకుని ఇంట్లో నుంచి వెళ్ళి పరాయి యింటిలో కొన్నాళ్ళు కాపురం ఉన్న భార్యను తిరిగి తీసుకునివచ్చి ఏలుకోవడానికి నేనేం శ్రీరాముడిలా వెర్రాడినా పోపో నీ ఇష్టం వచ్చిన చోటికి అని భార్యను తిరస్కరించాడు, నేను సేకరించిన వార్తల్లో విశేషమైనది ఇదే అని చెప్పాడు. అలా చారుడు విన్నవించిన వార్త విని శ్రీరాముడు నిర్లిప్తంగా సరే నీవు వెళ్ళవచ్చు అని చారుణ్ణి పంపించి తర్వాత హృదయశల్యం లాంటి ఆ వార్తను విన్నందుకు బాధపడి లోక నింద భరించక ఎలాగైనా సరే తొలిగించుకోవలసిందే అని నిర్ణయించుకుని పరమ సాధ్వి నిండు గర్భవతి అయిన సీతాదేవిని తీసుకుని వెళ్ళి అడవుల్లో దించి రమ్మని లక్ష్మ ణుడిని ఆదేశించాడు. వదిన పవిత్రత, పాతివ్రత్యం తెలిసిన లక్ష్మణుడు రాజాజ్ఞ ధిక్కరించలేక సీతాదేవిని వాల్మీకి ఆశ్రమ ప్రాంతంలో విడిచివచ్చాడు.

*వివరణ:* ఈ ఆశ్రమం వాల్మీకిదన్న విషయం లక్ష్మణుడికి తెలియదు. స్నానం కోసం నదికి వెళ్తున్న వాల్మీకి మహర్షి ఆమెను (సీతాదేవిని చూచి) దుఃఖితురాలిని ఓదార్చి తన ఆశ్రమానికి తీసుకునివెళ్ళి మునిపత్నులకు అప్పగించి కన్న కూతురిలా కాపాడాడు. మహర్షి ఆశ్రమంలోనే త్వరలోనే ఆమె ఇరువురు పుత్రులను ప్రసవించింది. మహర్షి వారికి జాతకర్మాది క్రియలు నిర్వర్తించి కుశలవులని పేర్లు పెట్టాడు. తానే వారికి గురువై క్షత్రియయోచితమైన సమస్త విద్యలూ వారికి నేర్పాడు. ఆ సమయంలోనే శ్రీరాముడి సోదరులైన భరతుడికి తక్షపుష్కరులనే ఇరువురు పుత్రులు జన్మించారు. లక్ష్మణుడికి అంగదుడు, చంద్రకేతువు జన్మించారు. శత్రుఘ్నునికి సుబాహుడు, శ్రుతసేనుడు అనే కుమారులు జన్మించారు. వారంతా క్షత్రియోచితమైన విద్యలు నేర్చుకుని సాటిలేని వారయ్యారు. అన్నగారి ఆజ్ఞతో భరతుడు గంధర్వరాజులపై దండెత్తి వారిని ఓడించి అపార ధన రాసులను కప్పంగా తీసుకుని వచ్చి శ్రీరాముడికి అప్పగించాడు. అలాగే శత్రుఘ్నుడు కూడా అతి క్రూరుడై లోకాన్ని బాధిస్తున్న రావణాసురుణ్ణి వధించి మధురాపురం నగరాన్ని నిర్మించాడు. రావణాసురుడు ఎంత దుష్టుడైనా బ్రహ్మ వంశానికి చెందిన వాడవడంచేత అతణ్ణి చంపిన పాపం పోవడానికి శ్రీరాముడు అశ్వమేధయాగం చేయాలని సంకల్పించాడు. ఆ యాగం జరుగుతుండగా కుశలవులు గాయకులై యాగశాలకు వచ్చి తమ గురువైన వాల్మీకి మహర్షి రచించిన 'పాద్యే'గేయేచ మధురం రామాయణ కథను అతి మధురంగా గానం చేశారు. ఆ మధురగానం విన్న అయోధ్యా పురవాసులందరూ వారి గానానికి, ముగ్ధమోహన రూపానికీ తన్మయులైపోయారు, శ్రీరామభద్రుడు ఆ బాలకులను తన వద్దకు రప్పించి వత్సలారా అని వారిని ఇలా ప్రశ్నించాడు. ఇంతటి రూపగుణ సంపదకల్గిన మిమ్మల్ని కన్న ధన్యాత్ములెవరు? అని ప్రశ్నించాడు. దానికి వారు మహరాజా మేము మహాత్ముడైన ఆ వాల్మీకి మహర్షి శిష్యులం, రఘురాముడు చేస్తున్న యజ్ఞం చూడాలని సరదా పడివచ్చాం చూచి ధన్యులమయ్యాం మా తండ్రి ఎవరో ఎక్కడ ఉంటాడో మాకు తెలి యదు అని కుశలవులు శ్రీరామచంద్రుడితో అన్నారు. వారి జవాబు విన్న శ్రీరామచంద్రు డు మందహాసంతో మీరు ఈ రాత్రి ఇక్కడ విశ్రాంతి తీసుకుని ఉండండి, రేపు మీ తండ్రి దర్శనం అవుతుంది అని వారిని ఒక మందిరంలో ఉంచే ఏర్పా టు చేశాడు. మరునాటి ఉదయం వాల్మీకి మహర్షి తపోవనం నుంచి సీతా సాధ్విని తీసుకుని, ఆమెతో కుశలవులతో కలిసి శ్రీరాముని వద్దకు విచ్చేశాడు. అప్పుడు శ్రీరాముడిని ఆశీర్వదించి ఓ రఘుకుల తిలకా శ్రీరామచంద్రా నీ భార్య సీతాదేవి పాపరహిత అతిపావనురాలు ఈ కుశలవులు మీ ప్రేమ అనే తీగకు పూచిన సుగంధకుసుమాలు. నీవు మూర్తీభవించిన ధర్మానివి. నీవంటి పుణ్యాత్ముడికి భార్యాబిడ్డలను త్యజించడం ధర్మం కాదు. కనుక వీరిని స్వీకరించమని చెప్పాడు. మహర్షి మాటలు ఆలకించి రఘురాముడు దుఃఖానికి



లోనై సీతను కుశలవులను అశ్రువులు నిండిన కన్నులతో చూచాడు. ఇంతలో గతంలో చారుడి ద్వారా విన్న అపవాదు గుర్తువచ్చి గాఢంగా నిట్టూర్చాడు. భర్త సందేహాన్ని గుర్తించిన సీతాదేవి తన పుత్రులిద్దరినీ వాల్మీకి మహర్షికి అప్పగించి రెండు చేతులూ జోడించి భూదేవిని ఇలా వేడుకుంది. ఓ మాతా లోకపావనీ ఎలా లోకనిందకు పాలైన జీవనం నేను భరించలేను నేను మనసావాచా కర్మణా నా పతినే ఆరాధించే దానిని అయితే నన్ను నీ వడిలో చేర్చుకొనుము అని ప్రార్థించింది. తక్ష ణం సీతాదేవి నిలుచున్న ప్రాంతంలో ఒక వివరం ఏర్పడింది. దానిలోంచి వెలువడిన భూదేవి సీతాదేవిని ఒడిలోనికి చేర్చుకుని అదృశ్యమైపోయింది. ఆ అద్భుతం గమనించిన వారంతా కొయ్యబారిపోయారు.

(ఇంకావుంది)

- సిద్ధాంతి డా॥ వి.జి.శర్మ
సెల్: 9440944132

# నేటి రామాయణం
## యుద్ధకాండ

(గతవారం తరువాయి)

ఇలా దూకి పారిపోతుండడం వల్ల కుంభకర్ణుడు మండిపడ్డాడు. దొరికిన వానరులను నోట్లో వేసుకుని కరకర నమిలివేయడం మొదలు పెట్టగా ఆ వానరుల దీనాలాపం అంతా ఇంతాకాదు. చివరకు



కొందరు వానరవీరులు రాముడితో మొరపెట్టుకున్నారు. పరిస్థితి గమనించి ఓ కొండనెత్తుకుని వచ్చి గురిపెట్టి కుంభకర్ణుడిని నెత్తిమీద పడేటట్టు అంగదుడు విసరగా ఆ దెబ్బకు ఉరికెత్తి కుంభకర్ణుడు అంగదుడిపైకి శూలం విసిరాడు. నేర్పుగా ఆ దెబ్బ నుంచి బయటపడి కుంభకర్ణుడి గుండెమీద గుద్దుతో అంగదుడు ముద్రవేశాడు. కుంభకర్ణుడు తిరిగి పిడికిలితో గుండె మీద పొడిచిన పోటుకు స్పృహ తప్పి పడిపోయాడు అంగదుడు. వెంటనే అక్కడికి వచ్చిన సుగ్రీవుడు ఒక పర్వతాన్ని కుంభకర్ణుడి మీదకు విసరగా రొమ్ము విరిచి

### అంగదుడు - కుంభకర్ణుడు

నిలుచుని వున్న కుంభకర్ణుడి గుండెకు తగిలినా కొండ విరిగింది కానీ కుంభకర్ణుడికి బాధకలగనే లేదు. రావణ సోదరా! కుంభకర్ణా! వ్యూహాన్ని మరలించడానికని నీవు బలవంతుల్లో మొదటి వాడివి.

సందేహము లేదు. మా వానరులను చాలా మందిని చంపేశావు తినేశావు. పాపం ! వాళ్ళెంత ! వానరులు.

వాళ్ళు సామాన్య యోధులు. సేనా నాయకుడి ఆజ్ఞకు లోబడి పనిచేసే కేవలం వానరులు. అయ్యో పాపం ! ఇదిగో నీ మీదికి విసురుతున్నాను. ఈ పర్వతాన్ని గురిపెట్టి కాచుకో, దీని దెబ్బ నుండి బయటపడటానికి ప్రయత్నం చేసుకో !

సుగ్రీవుడు విసిరిన కొండయే విరిగినది. మరీ ! పెచ్చరిల్లి నోరు తెరచి గర్జించి ఓ శూలాన్ని విసిరెను కుంభకర్ణుడు సుగ్రీవుని మీదికి. నీ వెవరో తెలుసు నాకు. బ్రహ్మగారి

# దైవం

మనుమడవు. ఋక్షరజుని కుమారుడవు. అని కుంభకర్ణుడనగా మరల గురిపెట్టి మరో పర్వతాన్ని కుంభకర్ణుడి మీదికి విసరగా అది



గూడా గుండెను తాకి, కింద పడి ముక్కలు కాగా, దానికి బదులుగా మరియొక శూలాన్ని సుగ్రీవుడి మీదికి కుంభకర్ణుడు గురిపెట్టగా, పైకెగిరి వచ్చి, దానిని పట్టుకొని, హనుమ, దానిని గురితప్పునట్లు చేయగా, ఇంతలో.

(సశేషం)

–క్షేమేంద్ర

# శ్రీమదాంధ్ర మహాభారతం
## ఆదిపర్వం - చతుర్థ్వాశాసము

(గతవారం తరువాయి)

"గాంగేయా, ఒకే పుత్రుడు కల వాడు అసలు సంతానం లేనివాడు సమానమే అని ధర్మశాస్త్రాలు చెపుతున్నాయి. నీకు తోడుగా మరి కొంత మంది కొడుకులను కనాలని నాకు కోరికగా ఉంది. పైగా, నువ్వు అస్త్ర శస్త్ర విద్యలో ఆరితేరిన వాడవు. శత్రువుల పట్ల క్రూరుడవు. అత్యంత సాహసికుడవు. కాబట్టి, నీకు ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంది. నువ్వు ఎన్నాళ్లు బతుకుతావో తెలియదు. కాబట్టి, ఇంకా కొంత మంది పుత్రులు ఉంటే బాగుంటుంది" అని అన్నాడు శంతనుడు. తండ్రికి మళ్ళీ వివాహం చేసుకోవాలని కోర్కెగా ఉందని గాంగేయుడికి అర్థమయింది.



మంత్రులతో ఆలోచించి అసలు విషయం తెలుసుకున్నాడు. దాశరాజు దగ్గరకు వెళ్ళాడు. "దాశరాజా నీ కుమార్తె యోజనగంధిని నా తండ్రి శంతనుడికి ఇచ్చి వివాహం చెయ్యి" అని అడిగాడు. "చాలా సంతోషం. నీవు నీ తండ్రికొరకు కన్యను అడగడానికి వచ్చిన ధర్మాత్ముడివి. ఈ కన్య సామాన్యురాలు కాదు. ఉపరిచర వసువు వీర్యానికి జన్మించినది. ఆ ఉపరిచర వసువు ఈ కన్యను శంతన మహారాజుకే ఇమ్మని చెప్పాడు. అందుకే ఇది వరకు దేవలుడు అడిగినా ఇవ్వలేదు. కాని నాది ఒక కోరిక. నా కూతురుకి పుట్టే పుత్రులు సవతి కుమారులు అవుతారు కాబట్టి ఆ దోషం లేకుండా చెయ్యి" అని చెప్పాడు దాశరాజు. గాంగేయుడికి దాశరాజు ఆంతర్యం అర్థం అయింది. వెంటనే అక్కడ ఉన్న వారినందరిని పిలిచి "ఇక్కడ చేరిన రాజులు అమాత్యులు ప్రజలు అందరూ వినండి. నా తండ్రికి కాబోయే భార్య అయిన ఈ యోజనగంధికి పుట్టబోయే పుత్రులే ఈ రాజ్యానికి వారసులు అవుతారు. అతనే మన అందరికి ప్రభువు" అని చెప్పాడు. కాని దాశరాజుకు ఒక సందేహం కలిగింది. "గాంగేయా, నీవు రాజ్యాధికారాన్ని వదులుకున్నావు. కానీ నీకు పుట్టబోయే పుత్రులు ఊరుకోరు కదా. వారు



నీమాటను అంగీకరిస్తారా?" అని అడిగాడు. "దాశరాజా నాకు పుత్రులు కలిగితేనే కదా ఆ సమస్య వచ్చేది. అందుకే, నేను ఈ రోజు నుంచి బ్రహ్మచర్య వ్రతాన్ని స్వీకరించాను. ఆజన్మాంతం బ్రహ్మచారిగానే ఉంటాను. నీ కూతురిని నా తండ్రికి ఇచ్చి వివాహం చెయ్యి దానికి అభ్యంతరంలేదుగా" అని అన్నాడు గాంగేయుడు.

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిజిఎల్




**లౌక్యంతో మెలగడం, వినయవిధేయలతో అధికారుల నుంచి సేవలు పొందటం ఈ గ్రామస్థులకు వెన్నతోపెట్టిన విద్య. ఏ సమస్య వచ్చినా కలిసికట్టుగా పరిష్కరించుకోవడం వారికి అలవాటు. సంస్కృతీ సంప్రదాయాలకు నిలయం. శుభ్రత, ఐకమత్యంలో ఎన్నో గ్రామాలకు ఆదర్శం మంథని మండలంలోని గాజులపల్లె గ్రామం.**

# ఆదర్శ పల్లె...


గాజులపల్లెలోని భూలక్ష్మి ఆలయం

సమష్టి కృషితో ద్వాక్రా సంఘాలకు చెందిన మహిళలు పొదుపు పాటిస్తారు. క్షీర విప్లవంతో స్వయం సమృద్ధి సాధిస్తారు. గ్రామంలో అన్ని పార్టీలకు చెందిన వారున్నా... ఎన్నికల సమయంలో మాత్రమే వారు వేర్వేరు అన్న భావన కలుగుతుంది. మిగతా అన్ని రోజుల్లో అన్నదమ్ముల్లా కలిసి ఉండటం గాజులపల్లె ప్రత్యేకత. కరీంనగర్ జిల్లాలోని మంథని మండలంలో ఉందీ గ్రామం.

4500 మంది జనభా ఉన్న గాజులపల్లెలో రెండు వేల మంది ఓటర్లున్నారు. ఎన్ని పాశ్చాత్య పోకడలు వచ్చినా... ఈ గ్రామం


గ్రామంలోని నాగదేవత ఆలయం

మాత్రం పల్లె అందాలను కోల్పోకుండా ఉంది. 150 సంవత్సరాల క్రితం ఈ గ్రామం ఏర్పడింది. వ్యవసాయం ఇక్క డి ప్రజల జీవనాధారం. వరి, పత్తి, కందులు తదితర పంటలు ఎక్కువగా పండిస్తారు. ఈ గ్రామంలోని రైతులు వ్యవసాయధికారులు సూచనలతో నూతన పద్ధతులను అనుసరించి పంటలో అధిక దిగుబడిని సాధించడం ఇక్కడి రైతుల ప్రత్యేకత. గాజులపల్లెలో సుమారు 25 ద్వాక్రా గ్రూపులున్నాయి. ఈ గ్రూపుల్లో సుమారు 450 మంది పొదుపు ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ గ్రామం నుంచి పాడి పరిశ్రమలో 500 లీటర్ల పాలు బయటి గ్రామాలకు, పాల శీతలీకరణ కేంద్రానికి సరఫరా అవుతాయి. ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడటం వల్ల ఇక్కడ విద్యుత్ వాడకం ఎక్కువగా ఉంటుంది. మంథనికి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గాజులపల్లెలో రెండు చెరువులు, ఒక వాగు ఉంది. ఒకటి



పుల్లకుంట, రెండవది నిరుప చెరువు. ఈ గ్రామంలోకి ప్రవేశించాలంటే ముందుగా వాగు దాటి రావాల్సిందే. ఈ రెండు చెరువులే గ్రామ ప్రజలకు కల్పతరువుగా మారాయి. ఈ గ్రామంలో 90 శాతం మంది విద్యావంతులే. ప్రతి ఇంట్లో చదువుకున్న వ్యక్తి ఉంటారు. చుట్టుపక్కల పల్లెలన్నింటికి ఒక ప్రాథమిక పాఠశాల, ఉన్నత విద్యాలయం ఉంది. చదువుల విషయంలో చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ గ్రామానికి ప్రస్తుతం సర్పంచ్ కొనసాగుతున్న కోరవేని కుమారస్వామి, ఉప సర్పంచ్ వేల్పుల రవీందర్‌లు గ్రామస్థులతో ఐక్యత నెలకొనేందుకు ఎనలేని కృషి చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి తమవంతుగా పాటుపడుతున్నారు. ఈ గ్రామానికి చెందిన ఎందరో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో స్థిరపడి, పేరు ప్రఖ్యాతలు సాధించారు. ముఖ్యంగా ఈగ్రామం నుంచి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన అల్లం కిరణ్ హత్యకు గురికావడం గ్రామస్థులను ఎంతగానో బాధకు గురి చేసింది. నాయకత్వ లక్షణాలు, ఉన్నత స్థాయికి ఎదిగి గుర్తింపు పొందాలన్న తపన


రైతులకు కల్పతరువుగా ఉన్న పుల్లకుంట చెరువు

ప్రతి ఒక్కరిలోనూ కనిపిస్తాయి. ఈ ఊరి నుంచి వెళ్లి విద్యావేత్తలుగా, రచయితలుగా గుర్తింపు పొందిన వారు ఎందరో ఉన్నారు. ఎర్రజెండ... ఎర్రజెండ ఎన్నియల్లో... అన్న విప్లవ గేయాన్ని రచించిన విద్యావేత్త అల్లం వీరయ్య కూడా ఈ గ్రామ నివాసే. ఇక పండుగల సందర్భాల్లో గ్రామమంతా హడావుడిగా ఉంటుంది. ఉద్యోగరీత్యా, జీవనోపాధి కోసం వెళ్లిన వారంతా పండుగలకు తప్పకుండా తిరిగివస్తారు. దీంతో గ్రామమంతా కోలాహలంగా మారుతుంది. గతం లో ఈ గ్రామంలో కాషా గడ్డితో అత్తరు తయారు చేసేవారు. ఈ గ్రామంలో ఉన్న నాగదేవత ఆలయం పేరుగాంచింది. ఈ ఆలయానికి వస్తే కోరిన కోర్కెలు తీరుతాయనే పేరుగాంచింది. సంతానం లేని వారు ఇక్కడ పూజలు నిర్వహిస్తే పుత్ర సంతానం కలుగుతుందని గ్రామప్రజల నమ్మకం.


కాడెడ్లతోనే కష్టపడే ఓ కర్షకుడు


గ్రామస్థుల దాహార్తిని తీర్చే వాటర్‌ట్యాంక్

– పేరం నాగరాజు
కరీంనగర్.

**శుభాకాంక్షలు, సుస్వాగతం, సూర్యవంశం..లాంటి విజయవంతమైన చిత్రాలను అందించిన దర్శకుడు భీమినేని శ్రీనివాసరావు. కుటుంబ సమేతంగా చూసే సినిమాలను మలిచిన అరుదైన దర్శకులలో ఆయన ఒకరు. ముత్యాల సుబ్బయ్య, బి.గోపాల్ లాంటి దిగ్గజాలకు సహాయకుడిగా పనిచేసిన అనుభవం ఆయన సొంతం. ఆయన కుటుంబం, కెరీర్ మలుపుల గురించి గమ్మత్తైన విషయాలు ఆయన మాటల్లోనే...**

## సిని మాయా లోకం

# సినిమా బీజాక్షరమైంది టీనేజ్‌లోనే...



ఓ మధ్యతరగతి రైతు కుటుంబం మాది. గుంటూరు జిల్లా..తాటిపూడి స్వస్థలం. అమ్మ తిరుపతమ్మ, నాన్న రాఘవయ్య, అన్నయ్య వెంకట్రావు.. ఇదీ మా కుటుంబం. మాకు తాతలు సంపాదించిన ఆస్తిపాస్తులేం లేవు. అమ్మ, నాన్నలు ఇద్దరూ చిన్నప్పటి నుంచి కష్టపడి సంపాదించి మమ్మల్ని పెంచి పెద్దవాళ్లను చేశారు. సాధారణంగా అందరూ కష్టపడి చదువుకుంటారు. కానీ మేం మాత్రం చదువుకోవడానికి కష్టపడాల్సి వచ్చింది. ఎందుకంటే ఎలిమెంటరీ స్కూల్ వరకూ మా ఊళ్లోనే ఉన్నా.. హైస్కూల్ చదువు కోసం పక్కనే ఉన్న మురికిపూడి వెళ్లాల్సి వచ్చింది. కొంతకాలం కాలినడక, మరికొంతకాలం సైకిల్ ప్రయాణం. ఉదయం క్యారేజీ తీసుకెళ్తే..మళ్లీ ఇంటికి తిరిగొచ్చేది మరుసటి రోజు ఉదయమే. సాయంత్రం వరకూ స్కూలు, రాత్రి ట్యూషన్. మధ్యలో ఖాళీ దొరికితే లైబ్రరీ. హైస్కూల్ వరకూ చదువు అలానే సాగింది.

తెలిసీ తెలియని టీనేజీ వయసులో మనల్ని ప్రభావితం చేసే అంశాలే మన జీవితగమనాన్ని నిర్దేశిస్తాయంటారు. ఎలిమెంటరీ స్కూల్ మాస్టర్ జీవరత్నంగారబ్బాయి బుల్లిబాబు నా క్లాస్‌మేట్. సినిమా అనే బీజాక్షరాలు నాలో నాటుకోవడానికి తొలి కారకుడు తనే. వాళ్ల మేనమామ రాజారెడ్డి హైదరాబాద్‌లో సినీపరిశ్రమ వేళ్లూనుకోకముందునుంచే ప్రయత్నాలు చేస్తుండేవాడని చెవిలో ఇల్లుకట్టుకుని పోరుతుండే వాడు. అలా ప్రారంభమైన ఇంట్రెస్ట్ తప్పటడుగులేసుకుంటూ కథల్లోకి, కవితల్లోకి, నవలల్లోకి ఎంటరై నాటకాల్లోకి నడుచుకుంటూ వెళ్లింది. చదువు తడబడి అత్తెసర మార్కులతో స్కూల్ ఫైనల్ అయిందనిపించాను.

అసలు ప్రస్థానం ఇప్పుడే ఆరంభం అయింది. కాలేజీ జీవనం సరికొత్తగా ప్రారంభమైన రోజులవి.

అప్పుడే రెక్కలొచ్చిన పక్షులు ఎగరడంలో ఉన్న ఆనందాన్ని, స్వేచ్ఛలో ఉన్న అనుభూతిని ఫీలయినట్టే అనిపించింది కాలేజ్‌కి వెళ్లిన కొత్తలో. మాసినిమా వాళ్ల మీద కొన్ని జోకులున్నాయి లెండి. వాటిలో ఒకటి డాక్టరవ్వబోయి యాక్టరయ్యాననేది. జోకను కోకపోతే నేను నిజంగానే డాక్టర్‌ని అవుదామనుకుని డైరక్టర్ అయ్యాను. ఒట్టండీ!! దానికి నిదర్శనం నేను ఇంటర్‌లో బైపీసీ తీసుకోవడమే. ఇంక అసలు విషయానికొస్తే..ఇక్కడినుంచీ చదువేమో బ్యాక్‌బెంచీకి, సినిమా ఫ్రంట్ బెంచీకి షిఫ్టయ్యాయి. మా ఇంట్లో వాళ్లకి నా పరిస్థితి అర్థమైంది. చాలా తర్జనభర్జనల తర్వాత నా మకాం మద్రాసుకి నా ప్రస్థానం సినిమాల్లోకి మారాయి. దీని వెనుక సోదరతుల్యులు శ్రేయోభిలాషి కందిమల్ల నారాయణమూర్తి గారి ప్రోత్సాహం. అన్నయ్య వెంకట్రావు సహకారం, ఇంకా పెదనాన్న కొడుకు స్వాములు అన్నయ్య సహకారం ఎంతో ఉంది.

ఆరోజు మార్చి 25, 1984–ఎర్రబస్సు కాదు గానీ ఆర్టీసీలోనే మద్రాసు ప్రయాణం. అదేమో మహానగరం, మనదేమో మిడిమిడి జ్ఞానం. అందుకే ముందు జాగ్రత్తగా మావూరి వాస్తవ్యుడు, మాకు సీనియర్ ఇంటూరి రామారావు రూమ్‌లో ఆరంగేట్రం చేశాను. ఊర్లోని డ్రీములకి ఇక్కడి ప్రాక్టికాలిటీకీ పొంతన ఎక్కడా కుదరలా. అభిమాన దర్శకుడు రాఘవేంద్రరావుగారు స్వాగతం పలుకుతారనుకుంటే అక్కడ నోవేకెన్సీ. ఓ ఫైనాన్షియర్ దగ్గర పనిచేసే సూర్యనారాయణగారేమో నాకు రిఫరెన్సు, రికమండేషనూ..ఇచ్చినా పనికి రాలేదు. అప్పుడు కలల్లోంచి వాస్తవంలోకొచ్చి మనం కావాలనుకున్నది మనకు దొరకనప్పుడు దొరికినదాన్ని మనకనుకూలంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నా.

టి.కృష్ణగారు నేటిభారతంతో వెలుగులోకి వచ్చిన కొత్త. కె.నారాయణమూర్తిగారితో ఆయన పరిచయం పరిషత్తుల కాలం నాటిది. దేశంలో దొంగలు పడ్డారు–టైంలో కలిస్తే తదుపరి పిక్చర్‌కి పెట్టుకుంటానని ప్రామిస్ చేశారు. అలా వందేమాతరం అసిస్టెంట్ డైరక్టర్‌గా నా మొదటి సినిమా మొదలైంది. అదే సమయంలో దేవాలయం–చిత్రానికి కూడా పనిచేశాను. అప్పుడక్కడ ముత్యాల సుబ్బయ్యగారు కోడైరెక్టర్. పని నేర్చుకోవడానికి ఆయన సహకారం నాకు బాగా హెల్ప్ అయింది. రేపటి పౌరులు– నా మూడో చిత్రం. అప్రెంటిస్ నుంచి అసోసియేట్‌గా ప్రమోషన్ వచ్చింది.




అంతా సవ్యంగా ఉందనుకునే లోపు అపశృతి. టి.కృష్ణగారి మరణం. నాకే కాదు – తెలుగు సినిమా పరిశ్రమకే అది తీరని లోటు. డిప్రెషను. ఏం చేయాలో పాలుపోని స్థితి. అదే పరిస్థితి ఆయన మిత్రుడు, పార్టనర్ అయిన పోకూరి బాబూరావుగారిది కూడా. కష్టాల్లో ఉన్న ఇద్దరం ఒకరికొకరు తోడు. అప్పుడే ఈతరం ఫిలింస్‌లో పరుచూరి బ్రదర్స్ డైరెక్షన్‌లో ప్రజాస్వామ్యం– ఆరంభ

> తెలిసీ తెలియని టీనేజీ వయసులో మనల్ని ప్రభావితం చేసే అంశాలే మన జీవితగమనాన్ని నిర్దేశిస్తాయంటారు. ఎలిమెంటరీ స్కూల్ మాస్టర్ జీవరత్నంగారబ్బాయి బుల్లిబాబు నా క్లాస్‌మేట్. సినిమా అనే బీజాక్షరాలు నాలో నాటుకోవడానికి తొలి కారకుడుతనే.

మైంది. అక్కడినుంచి ఈతరం ఫిలింస్‌లో కోడైరెక్టర్ నేనే. కొన్ని చిత్రాలకు ముప్పలనేని శివ, నేను ఇద్దరం కలిసి పనిచేశాం. గ్యాపొచ్చి నప్పుడల్లా బయటి దర్శకుల దగ్గర కొన్ని చిత్రాలకు పనిచేశాను.

బి.గోపాల్‌గారి దగ్గర అశ్వత్థామ, స్టేట్ రౌడీ, చినరాయుడు..ఇంకా ఐవీ శశి దగ్గర మా ఆయన బంగారం-ఎ. మోహనగాంధీగారి దగ్గర కర్తవ్యం- అలా చేసినవే. అప్పట్లోనే బాబూరావుగారు తన మేనకోడలు సునీతతో పెళ్లి గురించిన ప్రపోజల్ తేవడం, చూడ్డం, నచ్చటం..ఆపై పెళ్లి తదితరాలు చకచకా జరిగి పోయాయి. ముత్యాల సుబ్బయ్యగారితో కలిసి మామగారు-చిత్రానికి పనిచేస్తున్నప్పుడే ఎడి టర్ మోహన్‌గారితో పరిచయం. ఆ సినిమా




లో ఒక నైట్ సాంగ్ షూట్ చేస్తున్నప్పుడు ఆయన నన్ను పిలిచి ఫుల్ మూన్ చాలా బావుంది. మాష్టారుతో చెప్పి మూన్ కూడా ఫ్రేమ్‌లో వచ్చేలా కంపోజ్ చెయ్యమని చెప్పారు. నేను అదేంటి సార్! ఇది అమా వాస్య రోజున వచ్చే దీపావళి సాంగ్ కదా. దీని లో మూన్ ఎలా కంపోజ్ చేస్తాం అన్నాను. ఆయన నవ్వేసి నీకో చిన్న టెస్ట్ పెట్టానయ్యా అన్నారు. అలా ఆ చిత్రం షూటింగ్ జరిగే టప్పుడు నా ప్రవర్తన, పనితీరు గమనించి నిన్ను నా బ్యానరులో డైరెక్టర్ చేస్తానయ్యా అని ప్రామిస్ చేశారు.

మళ్లీ బి.గోపాల్ గారి దగ్గర పనిచేయడాని కెళ్లాను. అప్పుడే వెంకటేష్‌బాబు గారితో పరిచ యం. ఆయన నా పనితనం చూసి ఇంప్రెస్ అయి రామానాయుడుగారితో చెప్పడంతో ఆయన నాకు కబురు చేశారు. నీ గురించి చాలా విన్నానయ్యా. మనిద్దరికీ అండర్ స్టాండింగ్ రావడానికి నా బ్యానర్‌లో ఓ పిక్చర్‌కి కోడైరెక్టర్‌గా పనిచెయ్యి. తర్వాతి పిక్చర్‌కి నిన్ను డైరెక్టర్‌ని చేస్తాను అని చెప్పారు. అలా పరువు ప్రతిష్ట-చిత్రానికి పనిచేశాను. గుహనాధన్‌గారు దానికి డైరెక్టర్. అలాగే ఆ సినిమా హిట్టవ్వడం, నా వర్క్ నాయుడుగారికి నచ్చడం, ఆయన సబ్జెక్ట్ చూసుకోవయ్యా..అని చెప్పడం జరిగిపోయాయి.

నేను ఆ ప్రయత్నాల్లో ఉండగానే ఎడిటర్ మోహన్‌గారి దగ్గర్నుంచి కబురు. ముత్యాల సుబ్బయ్యగారి దర్శకత్వంలో పల్నాటి పౌరుషం-అనే సినిమాకి పనిచెయ్యమని. ఆయన తదుపరి సినిమాకి ప్రామిస్ చేశారు. కానీ ఆ సినిమా దెబ్బతినడంతో ఆయన అప్ సెట్ అయ్యారు. దాంతో నేను కొంతకాలం ఆయన్ని ఫేస్ చెయ్యలేకపోయాను. అసలే ఇప్పుడు సినిమా దెబ్బతింది. దానికి తగ్గట్టు కొత్త డైరెక్టర్‌తో సినిమా అంటే కష్టం గదాని. కానీ ఆయన ఇచ్చినమాటపై నిలబడి నాకు కబురు చేసి సబ్జెక్ట్ చూడమన్నారు. ఆ విష యంలో వాళ్ల పెద్దబ్బాయి రాజా నాకు చాలా సపోర్ట్ చేశాడు. ఆయన కూడా ఇప్పుడు డైరె క్టర్ అయ్యాడనుకోండి. అలా వెతికి పట్టుకు న్నదే శుభమస్తు-సబ్జెక్ట్.

రెండు పెద్ద బ్యానర్లు-ఇద్దరు మంచి నిర్మా తల మధ్య నా మొదటి సినిమా దోబూచులా డింది. మోహన్‌గారి సబ్జెక్ట్ ఒకె అవ్వడంతో విషయం నాయుడుగారికి చెప్పాను. ఆయన ఏంటయ్యా నా బ్యానర్‌లో డైరెక్టర్‌ని చేస్తా నంటే ఇంతవరకూ ఎదురు చెప్పినవాళ్లు లేరు. నువ్వేమో వేరే ప్రపోజల్ గురించి చెబుతున్నావు. నీ ఇష్టం. ఆలోచించుకో.. అన్నారు. సబ్జెక్ట్ వేరేది నచ్చడంతో ఆయనకి సారీ చెప్పి..శుభమస్తు మొదలుపెట్టాను. జగ పతిబాబు హీరో. ఆమని, ఇంద్రజ నాయికలు. దాసరిగారు, సత్యనారాయణ



గారు కీ రోల్స్. అలా ప్రారంభ మైన నా మొదటి సినిమా ప్రస్థా నం ఆ సినిమా హిట్ తో సక్సెస్ ఫుల్ గా శుభా కాంక్ష లు, సుస్వాగతం, సూర్యవంశం- లాంటి చిత్రాలతో కొనసాగింది. ఆ తర్వాత కెరీర్‌లో ఒడిదుడుకులు. సుప్రభాతం, స్వప్నలోకం.. అనుకున్న ఫలితాలనివ్వలేదు. పడిన కెరటం మళ్లీ లేస్తుంది. అలా పుంజుకుని సొంత బ్యానర్ స్థాపించి నీ తోడు కావాలి అనే చిత్రం చేశాను. అది బాక్సాఫీస్ సక్సెస్ సాధించలేక పోయినా నాలో కొంత ఆత్మ విశ్వాసాన్ని నింపింది. ఆ తర్వాత రవితేజ హీరోగా సొంత బ్యానర్ గుడ్‌విల్ సినిమాలో 'దొంగోడు' సక్సెస్. తర్వాత సూపర్‌గుడ్ ఫిలింస్ బ్యానర్ లో చేసిన 'అన్నవరం' సక్సెస్. చేసింది 9 సిని మాలు. వాటిలో 6 సూపర్‌హిట్స్. తదుపరి




ప్రణాళికలు ప్రస్తుతం నడుస్తున్నాయి. నాకు పెద్ద టార్గెట్స్ ఏమీలేవు. దర్శకుడిని కావాలనుకున్నాను. అయ్యాను. విజయం సాధించాను. అంతే!

– కొంతం శివాజీ

## కత్తిలాంటి కంప్యూటరూ మౌస్‌కు లోకువే...



కంప్యూటర్ యుగంలో కంప్యూ టర్ మౌస్ గురించి తెలియని వారున్నారంటే అతిశయోక్తే. కంప్యూటర్‌లో ఇది ఎంతో కీలకమైన పరి కరం. ప్రపంచంలో కోట్లాది మంది ఉపయో గించే మౌస్‌ను కనుగొన్నది 1952లో. దీనిని పోర్ట్‌లాండ్‌లో జన్మించిన డగ్లస్ ఇంగిల్ బర్ట్ అనే శాస్త్రజ్ఞుడు కనిపెట్టాడు. అంతకు పూర్వం కంప్యూటర్ ఆదేశాలు పంపాలంటే కీ బోర్డు తప్ప మరో సాధనం లేదు. కంప్యూటర్‌కి ఆదే శాలు ఇచ్చే కొత్త పరికరం కోసం డగ్లస్ పరి శోధనలు చేసి 'ఎక్స్-వై- పొజిషన్ ఇండికేట ర్' అనే పరికరాన్ని తయారు చేశాడు. కొత్తల్లో దీన్ని ఆదరించలేదు కానీ పనితీరు చూసిన తర్వాత శాస్త్రవేత్తలు ఆమోదం తెలపడంతో ఉపయోగించడం ప్రారంభించారు. అనతికా లంలోనే ఇది అందరి మెప్పు పొంది ప్రపంచ వ్యాప్తమైంది. ఇది లేకపోతే విండోస్ ఆపరేటిం గ్ సిస్టం ఉండేదే కాదని, ఇంటర్‌నెట్ ఇంత విరివిగా విస్తరించేది కాదనీ శాస్త్రజ్ఞులు వేనోళ్ళ డగ్లస్‌ను కొనియాడుతున్నారు. దీని పనితీరు ఆమోఘంగా ఉన్నా దీని పేరు పెద్దగా, పిలవ డానికి ఇబ్బందిగా ఉండడంతో సులువు గా పిల్చుకోవడానికి చిన్న పేరు కోసం ఆలో చించారు. ఇది చిన్నగా ఉండి చేతితో ఎటు కదిపితే అటు కంప్యూటర్ పేడ్‌పై బాల్

మిగతా 24వ పేజీలో



# చరిత్రలో ఈ వారం

**డా॥జాకీర్ హుస్సేన్ జయంతి:** ఫిబ్రవరి 08, 1897న జన్మించిన డా॥ జాకీర్ హుస్సేన్ బెర్లి న్ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీ పొందారు. 'జామియా మిలియా ఇస్లామియా' విద్యా సంస్థను స్థాపించారు. హిందూ ముస్లిం సామరస్యానికి కృషి చేశారు. 1957లో బీహార్ గవర్నర్ అయ్యారు. 1962 లో ఉపరాష్ట్రపతిగా, 1967లో భారత మూడవ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 13-05-1967 నుండి 03-05-1969 ఆ పదవిలో కొనసా గారు. రాష్ట్రపతి పదవి చేపట్టిన మొదటి మహ మ్మదీయుడు. అత్యల్పకాలం రాష్ట్రపతి పదవి నిర్వహించిన మొదటి వ్యక్తి. రాష్ట్రపతి పదవిలో ఉండగా మరణించిన మొదటి వ్యక్తి కూడా ఆయనే. ఈయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' పురస్కారాన్ని అందించింది.

**థామస్ ఆల్వా ఎడిసన్ జయంతి:** ఫిబ్రవరి 11, 1847న అమెరికాలో జన్మించిన థామస్ ఆల్వా ఎడిసన్ తల్లిదండ్రులు డచ్, స్కాట్లాండ్ కు చెందినవారు. 16 ఏళ్ళకే టెలిగ్రాఫ్ ఆపరే టర్ అయ్యాడు. ఆటోమేటిక్ టెలిగ్రాఫ్ కోసం ట్రాన్స్‌మీటర్, రిసీవర్లను కనిపెట్టడం ఆయన మొదటి ఆవిష్కరణ. 1877లో ఫోనోగ్రాఫ్‌ను కనుగొన్నాడు. 40 గంటలపాటు పనిచేసే కా ర్బనైజ్డ్ కార్బన్ థ్రెడ్ ఫిలమెంట్‌ను తయారు చేసి 1879 అక్టోబర్ 21న ప్రయోగాత్మకంగా ప్రదర్శించాడు. 1882లో న్యూయార్క్‌లో విద్యుత్ స్టేషన్‌ను స్థాపించాడు. కైనెటోస్కోప్ ప్రాసెస్ ద్వారా 1890లో మోషన్ పిక్చర్స్‌ను తీయడం మొదలుపెట్టాడు. మైనింగ్, బ్యాటరీ, రబ్బర్, సిమెంట్ రక్షణోత్పత్తులు-మన జీవి తంలో భాగమైపోయిన ఎన్నింటికో ఎడిసన్ ఆద్యుడు. ఆయన ఆవిష్కరణలు సమాజం రూపురేఖలనే మార్చివేశాయి. ఆవిరి యంత్ర దశ నుండి విద్యుత్‌కాంతుల్లోకి నాగరికత ప యనించడానికి ఆయన పరిశోధనలే కారణం. 1300 ఆవిష్కరణలపై పేటెంట్ హక్కులు పొందాడు. ఆయన అంత్యక్రియల రోజు ఆయన గౌరవార్థం అమెరికా ప్రజలు తమ గృహాల్లో లైట్లను ఆర్పివేసి నివాళి అర్పించారు.

**అబ్రహం లింకన్ జయంతి:** ఫిబ్రవరి 12, 1809న అమెరికాలోని కెంటకీ రాష్ట్రంలోని హాజెన్ విలా సమీపంలో జన్మించాడు. కొంత కాలం పోస్ట్‌మాస్టర్‌గా పనిచేసిన లింకన్ 1830వ దశకంలో న్యాయవాద వృత్తిని స్వీక రించాడు. 1834 నుండి 1840 వరకు ఇల్లి నాయిస్ స్టేట్ అసెంబ్లీకి వరుసగా 4 సార్లు ఎన్నికయ్యాడు. శాసనసభ్యునిగా రైలు మార్గా లు, రహదారులు, కాలువల నిర్మాణానికి కృషి చేశాడు. నవంబర్ 6, 1860న అమెరికా అధ్యక్షుడయ్యాడు. సెప్టెంబర్ 22, 1862న బానిసత్వం రద్దుకు అధికార ప్రకటన చేశాడు. దీనివలన దాదాపు 2 లక్షల మంది బానిసలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లభించాయి. లింకన్ కృ షికి ఐరోపా దేశాల నుండి మద్దతు లభించిం ది. 1864లో రెండవసారి అమెరికా అధ్యక్షుడి గా ఎన్నికయ్యాడు. బానిసత్వాన్ని రద్దుచేసే రా జ్యాంగ సవరణ అన్ని రాష్ట్రాలలో అమలు ప్రా రంభమైన దశలో లింకన్ మరణించాడు. ఏప్రి ల్ 14, 1865న సాయంత్రం వాషింగ్టన్‌లోని ఫోర్ట్ థియేటర్‌లో కూర్చుని ఉన్న లింకన్‌పై జాన్ విల్కిన్ బూత్ కాల్పులు జరుపగా మరు సటి రోజు ఉదయం మరణించాడు.

## చరిత్రలో మరికొన్ని...

### ఫిబ్రవరి 06:

★ న్యూజీలాండ్ జాతీయ దినోత్సవం.

1804: ఆక్సిజన్‌ను కనుగొన్న జోసెఫ్ ప్రీస్ట్లీ మరణించాడు.





1925: ప్రముఖ చిత్రకారుడు దామెర్ల రామారావు మరణించాడు.

1931: మోతీలాల్ నెహ్రూ మరణించాడు.

### ఫిబ్రవరి 07:

1888: ప్రసిద్ధ రచయిత వేటూరి ప్రభాకరశాస్త్రి జన్మించాడు.





### ఫిబ్రవరి 08:

★ గులాబీల దినోత్సవం.

1971: నిజాం సంస్థానంలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా పనిచేసిన కె.ఎం.మున్షీ మరణించాడు.

### ఫిబ్రవరి 10:

1911: భారత్ లో విమానం ద్వారా తపాలా బట్వాడా మొదలయింది.

1921: 'కృషి విద్యాపీఠ్' గాంధీజీ చేత ప్రారంభించబడింది.

1929: ప్రఖ్యాత భారత పారిశ్రామికవేత్త జె.ఆర్.డి టాటా పైలట్ లైసెన్స్ తీసుకున్న తొలి భారతీయుడుగా గుర్తింపుపొందాడు.

### ఫిబ్రవరి 11:

★ ఇరాన్ జాతీయ దినోత్సవం.

1922: సహాయ నిరాకరణోద్యమాన్ని నిలిపివే యాలని బార్డోలీలో జరిగిన కాంగ్రెస్ సమావేశం నిర్ణయించింది.

1942: పారిశ్రామికవేత్త జమ్నాలాల్ బజాజ్ మరణించారు.

1974: సుప్రసిద్ధ గాయకుడు, సంగీత దర్శకుడు, ఘంటసాల వెంకటేశ్వరరావు మరణించారు.

1977: భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ మృతి.

### ఫిబ్రవరి 12:

★ జాతీయ ఉత్పాదక దినోత్సవం

1809: జీవ పరిణామ క్రమ సిద్ధాంత, ప్రకృతి వరణ సిద్ధాంతాలను అందించిన ఛార్లెస్ డార్విన్ జన్మించాడు.















# బంగారు సైకిలు..! (చాలా ఖరీదండీ బాబూ..)

ఇంత వరకు మనం గేర్ల సైకిళ్ళ వరకు చూశాం. మరికొన్ని చోట్ల మోటారుతో నడిచే సైకిళ్ళు కూడా తయారు చేశారు. ఇవన్నీ సామాన్యంగా సాధారణ వస్తు తయారీ లోహాలతో తయారు చేస్తారు. కానీ స్కాండినేవియన్ కంపెనీ మాత్రం బంగారంతో సైకిళ్ళను తయారు చేసింది. అసలే బంగారం రేట్లు మండిపోతుంటే ఏకంగా సైకిలే అనిపిస్తోంది కదూ..! అదే మరి వింత అంటే..!

స్కాండినేవియన్ డిజైన్ కంపెనీ ఆరుమానియా 24 క్యారెట్ల బంగారు మలామ (తాపడం)తో పది సైకిళ్ళను తయారు చేసింది. ప్రతి సైకిల్‌లో 600 స్వరోవ్‌స్కీ క్రిస్టల్స్‌తో అలంకరించింది. చీఫ్ ఎగ్జిక్యూటివ్ బో ఫ్రాంచ్-మార్కెడాల్ ఈ బంగారు సైకిల్ గురించి ఏం చెబుతున్నారంటే..'షో పీస్‌గా తయారు చేశాం. బయ్యర్ల నుండి



మంచి స్పందన వచ్చింది. ఇప్పటికే యుకె, దుబాయ్, రష్యా, ఇటలీ, ఆస్ట్రేలియాలో వీటి అమ్మకాలు చేశాం'. వీటి ప్రారంభ ధర : 114,4634 డాలర్లు.

# వంపుల 'చిత్రం'

భూకంపం వస్తే.. భవనాలు కూలిపోతాయి.. భూమి పగుళ్ళు వారుతుంది. కొన్ని చోట్ల అగాధాలు ఏర్పడతాయి. మరి రైల్వే లేన్లు ఏమవుతాయి.. అన్న ప్రశ్న ఎపుడైనా వచ్చిందా..! ఇప్పుడు వచ్చిందా కదూ..! అయితే ఈ కింది చిత్రాలు చూడండి. గత





సెప్టెంబర్‌లో న్యూజిలాండ్‌లో వచ్చిన భూకంపానికి ఈ రైల్వే లైను ఇలా తయారైంది. భూమి కదలికలను, భూ కంపాలకు రైల్వే లైను ఇలా చిత్రంగా తయారవడం చూసి శాస్త్రవేత్తలో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇంతకీ ఎలా తయారయ్యాయి అనేగా మీ ప్రశ్న.. ఈ పక్కన ఇచ్చిన చిత్రాలు చూస్తే అదేంటో మీకే అర్థమయిపోతుంది.

# వింతలు విశేషాలు

## ఓల్డ్ టీవీ ఈజ్ గోల్డ్...

అత్యాధునిక టెక్నాలజీని వుపయోగించి రూపొందించిన టీవీలైనా సరే చిన్నా చితకా రిపేర్‌లు సాధారణం. కానీ బ్రిటన్ తొలినాళ్ళలో రూపొందించిన కలర్ టీవీలు ఇప్పటికీ చెక్కుచెదరని సేవలందిస్తున్నాయి. యజమానుల మనసులో



పదిలమైన స్థానాన్ని సంపాదించుకున్నాయి. బ్రిటన్‌లో 42 ఏళ్ళ కిత్రం కొన్న టీవీలు ఇప్పటికీ ఏ రిపేరూ లేకుండా భేషుగ్గా పని చేస్తుండటం పట్ల వాటి యజమానులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వీటిని చూసుకుంటూ తెగ మురిసిపోతున్నారు. '42 ఏళ్ళుగా మా టీవీకి ఏ రిపేరూ చేయించనేలేదు. ఎంత బాగా పనిచేస్తోందో..!' అని 69 ఏళ్ళ ల్యూక్ సాల్కేడ్ చెబుతున్నారు. 42ఏళ్ళ డెరిక్ విల్స్ కూడా ఆ మోడల్ టీవీతోనే ఇప్పటికీ వినోదాన్ని పొందుతున్నారు. 'ఇంత వరకు ఒక్క సారి కూడా మా టీవీని రిపేరుకు తీసుకువెళ్ళలేదు' అని అంటున్నారు. 22 ఇంచెస్‌లో రూపొందిన ఈ మోడల్ టీవీలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఎంతో బాగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు డివిడిలు శాటిలైట్స్, కేబుల్ డిజిటల్ వంటి ఎన్ని టెక్నాలజీలు వచ్చినా వాటన్నిటిని సమన్వయం చేసు కుంటూ మురిసిపోతున్నాయి.

# భక్తి పదబంధం-28

అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదునుతో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గీ3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెండు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. మా అడ్రస్:



**భక్తి పదబంధం**
**సూర్య ఆదివారం, సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,**
**జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

**భక్తి పదబంధం - 26 సమాధానం**



**సమాధానం: విజయ్, అమలాపురం**




## బాల సాహితీ శిల్పులు-42



# పిల్లలకు సహజశైలిలో బోధించాలి

"మౌలికంగా 'బాలసాహిత్యం' అనే పదమే తప్పు. ఒక ప్రాణికి బాల్య, ప్రౌఢ, యవ్వన, వృద్ధాప్య దశలు ఉన్నట్లుగా సాహిత్యానికి అలాంటి దశలు ఉండవు. అందువల్ల బాలసాహిత్యం అనేది సరైనది కాదు. 'బాలల సాహిత్యం' అనేదే సరైన పదం. ఇంగ్లీషులో కూడా చిల్డ్రన్‌స్టోరీస్ అంటామేగాని చైల్డ్‌స్టోరీస్ అనరు కదా, అట్లా అన్నాకూడా, వేరే అర్థం వస్తుంది" అంటారు ప్రముఖ బాలల రచయిత మేకల మదన్‌మోహన్‌రావు.

నల్గొండ జిల్లా సూర్యాపేటలో శ్రీమతి రామనర్సమ్మ, శ్రీ వెంకటాద్రి దంపతులకు తేది. 26 మార్చి 1949న జన్మించారు. బి.ఎస్.సి., యం.ఎ(లిట్), బి.ఇడి, చదివారు. ఇంకా ఇతర టెక్నికల్ కోర్సులు కూడా చదివారు. వృత్తి రీత్యా కొంతకాలం నిజాంషుగర్ ఫ్యాక్టరీలో పి.ఎస్ టు జి.యం.,గా పనిచేసి ప్రస్తుతం ఆంగ్లభాషోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

మేకల మదన్ మోహన్‌రావు సాహిత్యంలో అన్ని ప్రక్రియల్లో రచనలు చేశారు. అయితే ఎంతో కాలంగా బాలల కోసం కథలు రాయటంలో బాలల కథా రచయితగా గుర్తించబడారు. 1972లో అప్పటి 'ప్రగతి' వార పత్రికలో వీరి మొట్ట మొదటి కథ 'అసమర్థుని ఆవేదన' అచ్చయింది.



- పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

మొదట కవితలు రాసి, అనేక కవి సమ్మేళనాలలో పాల్గొన్నా, క్రమేపి బాల సాహిత్యం వైపు మొగ్గి కొన్ని వందల కథలు రాయటం జరిగింది. వీరు ఎక్కువగా ఇతర భాషల్లోని బాలసాహిత్యాన్ని తెలుగులోకి అనువదించటానికి, తెలుగు బాలలకు అందించటానికి ఇష్టపడతారు. వీరు కథలు ఎక్కువగా ఆంధ్రప్రభ, సాక్షి, వార్త, చందమామ, బాలమిత్ర, బుజ్జాయి మొదలగు అనేక దిన, వార, మాస పత్రికలలో అచ్చయ్యాయి. ఇంకా అవుతూనే ఉన్నాయి.

మేకల మదన్‌మోహన్‌రావు పిల్లల కోసం కొన్ని కథా సంకలనాలు ప్రచురించారు. 2005 సం॥లో 'సింద్‌బాద్-వజ్రాలదీవి ఇతర కథలు', 2005లోనే 'టైటానిక్ షిప్ ఇతర కథలు', అదే సంవత్సరం 'గలివర్ సాహస యాత్రలు' 'మొదటిభాగం', 2007 సం॥లో 'ఈసప్ నీతికథలు మరికొన్ని ఇతర కథలు' పుస్తకరూపంలో తీసుకొచ్చారు. అంతేకాదు పిల్లల కోసం అంటే 9వ తరగతి నుండి డిగ్రీ విద్యార్థుల వరకు ఉపయోగపడేలా 10 ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు ప్రచురించారు.

"మొక్కై వంగనిది మానైవంగదని మనకు తెలిసిందే! చిన్న పిల్లలుగా ఉన్నప్పుడు ఆ పసి మనసులు మీద పడే ప్రభావం వారు ఎంత పెద్దవారైనా పోదు. అందుకే వారికి మంచి బుద్ధులు నేర్పటం అవసరం. అయితే అదేదో బలవంతంగా చెప్పినట్లు కాకుండా సహజంగా వారికినచ్చే విధంగా ఉంటే బాగుంటుంది" అని అభిప్రాయ పడతారు మేకల మదన్‌మోహన్ రావు.

ఒక రచయితగానే కాకుండా, నాటకరంగంలో, బోధనారంగంలోకూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. వీరికి స్టాంపులు, కరెన్సీ, నాణాల సేకరణ, అగ్గిపెట్టెల సేకరణ హాబీలు. అంతేకాదు వీలు చిక్కితే వీటిని ప్రదర్శించి విద్యార్థులకు వాటి చరిత్ర, ప్రాముఖ్యత వివరించటం, అవగాహన కలిగించటం చేస్తుంటారు. వీరు సేవలను గుర్తించి అనేక



- మేకల మదన్‌మోహన్‌రావు

సంస్థలు అవార్డులు, సన్మానాలు, సత్కారాలు అందజేశాయి."టీవీలు రాజ్యమేలుతున్న ఈ కాలంలో సాహిత్యం చదివే వారే కరువైపోతున్న ఈ రోజుల్లో పిల్లలను సాహిత్యం వైపు ఆకర్షించి, వాళ్ళు ఆయా కథలు చదివేలా, చదివి జీర్ణించుకునేలా చేయటం కత్తిమీద సాము. దానికి కళాకారుల చక్కటి బొమ్మలు చాలావరకు ఉపయోగపడతాయి" అంటారు మేకల మదన్‌మోహన్‌రావు.

రచయిత చిరునామా...
మేకల మదన్ మోహన్‌రావు
ఇ.నెం. 18-602, సంతోష్‌నగర్,
మిర్యాలగూడ- 508 207
నల్గొండ జిల్లా, సెల్: 92484 12826

## దారి కనుక్కోండి




## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-28



## ఆధారాలు

### అడ్డం

2. 'ఇంచు'ని మరోలా శూన్యలుప్తంగా వచ్చింది (3)
4. 'అరికాలులో' మరోలా మరోలా అస్తవ్యస్తమై నది (5)
7. 'శ్రీనవమి'లో చివర్న పోయి చెదిరింది (3)
9. బీజింగ్ ఒలంపిక్స్‌లో స్వర్ణ పథకం సాధించిన అభినవ్ బింద్రా ఈ కంపెనీ ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నాడు (4) అటుగా
11. 'నరేంద్ర'ని గ్రాంధికంలో (4)
13. నృత్యం అటుగా (3)
14. కొంచె చేష్ట (3)
15. రామ్‌సన్ కన్వెన్షన్ అనే అంతర్జాతీయ ఒప్పందం వీటి పరిరక్షణకి ఉద్దేశించడమైంది '... నేలలు ? (3)
16. ఒక ఉద్యోగికి దూర ప్రదేశానికి బదిలీ అయింది. అక్కడికెళ్ళడం ఇష్టం లేదు. లేకపోతే రాజీనామా చేయాలి. అలా చేస్తే వేరే ఉద్యోగం రాదు ! ఇది ఈ రకమైన సంఘర్షణ. (4)
18. 'దిక్కునాది' యథాతథంగా అస్తవ్యస్తమైంది (4)
19. ఆడవాళ్ళకి మరింత అందాన్నిచ్చేది చెదిరింది (3)
22. ప్రపంచ తెలుగు సమాఖ్య 8వ మహాసభలు 2009 జనవరి 9,10,11 తేదీల్లో ఇక్కడ జరిగాయి (5)
23. మేనరికం మరోలా చెదిరింది (3)

### నిలువు

1. ఇంటి ముందు కూర్చునేది (3)
2. ఇప్పటి వరకు అత్యధికంగా దేశస్థులకి నోబెల్ బహుమతి లభించింది (4)
3. మన రాష్ట్రంలో తక్కువ తలసరి ఆదాయం కల్గిన జిల్లా ఇది (4) పైకి
5. 'నావెల్'ని తెలుగులో పైకి (3)
6. క్షణం తీరిక లేకుండా కష్టపడటం మరోలా దీర్ఘంగా వచ్చింది పైకి (5)
8. వివేకానందుని తొలి పేరు ..... దత్తా (5)
9. బాలీవుడ్ నటి 'గుల్.... ? క్రిందుగా (3)
10. మన వేదాలకు ప్రభావితుడై మోక్ష మూలుగిగా పేరు మార్చుకున్న పాశ్చాత్య పండితుడు ఈయన 'మాక్స్....? (3)
12. ఓ రకం బీన్స్ చెదిరింది (3)
17. జాకెట్ మరోలా చెదిరింది (3)
20. 'స్నానము' మరోలా అస్తవ్యస్తమైనది (4)
21. మాయతో వశపర్చు కొనుట (4)
24. భౌతిక మార్పునకు ఓ ఉదాహరణ ? '..... వర్ధించుట'? (3)

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్, హైదరాబాద్, సెల్: 8143616342

# సై ఆట



గతవారం తారా 'పదం' → సమాధానాలు

# ప్రాస-పదనిస : 27




పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్లపదాలతో గడులను పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలను కలిపితే... "మిషనరీస్ ఆఫ్ ఛారిటీ" సంస్థ ద్వారా మన దేశంలోని దీన జనులకు సేవలందించిన గొప్ప మానవతామూర్తి పేరు దర్శనమిస్తుంది.

రూపకర్త: బొడ్డు మహేందర్, చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా, సెల్: 9963427242

# ప్రాస-పదనిస-26 సమాధానాలు

| | |
|---|---|
| అక్క | SISTER |
| పక్క | SIDE |
| ముక్క | PIECE |
| బొక్క | HOLE |
| ఉక్క | HEAT |
| చొక్క | SHIRT |
| చుక్క | DOT |
| మొక్క | PLANT |
| రెక్క | WING |
| నక్క | FOX |
| చెక్క | WOOD |
| లెక్క | COUNT |

Answer: RICHARD NIXON

# తల్లులూ... బొమ్మలతో జాగ్రత్త!



బొమ్మలు భావాన్ని వ్యక్తీకరింపజేస్తాయి. భాషను వికసింపజేస్తాయి. తాము మాట్లాడకపోయినా.. ఎదుటివారిని ఆనందింపజేస్తాయి. రంగురంగుల బొమ్మలు చూడగానే చిన్నారి కళ్లల్లో కనిపించే ఆనందం అంతాఇంతా కాదు. కొద్దిగా వయసు వచ్చిన చిన్నారులైతే వాటికి కొనిపించేదాకా నిద్రపోరు.. ఆదిమానవుడి సంకేతికాలుగా భాషరాని ఆ రోజుల్లో కేవలం బొమ్మల ద్వారా వారి అవసరాలను తీర్చుకునేవారు. వారిలోని భావాలను తాము తయారుచేసిన మట్టిబొమ్మలతో పలికించేవారు. తర్వాత కొయ్యబొమ్మలు, ఇత్తడి, ఇనుము లాంటి బొమ్మలు ఆవిర్భవించాయి. చరిత్రకు దొరికిన ఆధారాలు కూడా ఈ బొమ్మలే కావడం విశేషం. బొమ్మల ఆధారంగా పురాతన సంస్కృతి, చరిత్ర తెలుసుకోగలిగారు చరిత్రకారులు. నేటి నవీనయుగాన్ని ఒక్కసారి పరికిస్తే నాటికాలంలో లభ్యమయిన బొమ్మలకు ఈనాటి చిన్నారులు ఆడుకునే బొమ్మలకు ఏమాత్రం పొంతన లేదు.. చేటుచేసే రసాయనిక వ్యర్థాలను పోతపోసి లాభాపేక్షతో వ్యాపారులు చిన్నారుల ఆయురారోగ్యాలతో ఆటలాడుకుంటున్నారు. అలాగని అన్ని బొమ్మలన్నీ హానికరం అనుకోవడం పొరపాటే.. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే.. పిల్లలకు మంచి బొమ్మలు అందించి వారి మానసిక చైతన్యానికి పునాదులు వేయవచ్చు.



తల్లిదండ్రులు పిల్లకోసం కొనే బొమ్మలు... కేవలం పిల్లలు ఆడుకోవడానికి మాత్రమే కాకుండా వారి మానసిక, శారీరక పరిపక్కవతకు దోహదపడే విధంగా ఉంటే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి వాటిలో ఎడ్యుకేషనల్, ఫజిల్, సాఫ్ట్ టాయ్స్ కీలకపాత్ర పోషిస్తాయి.

## ఎడ్యుకేషనల్ టాయ్స్‌తో... మానసిక పరిపక్వత...

పిల్లలకు ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే కాకుండా ఆలోచినలు రేకెత్తించే ఎడ్యుకేషనల్ టాయ్స్ కొనడం ఉత్తమం. ఎందుకంటే... దీర్ఘకాలంలో పిల్లలు చదువులో రాణించడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయి. తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎంటర్‌టైన్‌మెంట్, ఎడ్యుకేషన్ అనే రెండు అంశాలను బ్యాలెన్స్ చేసేవిధంగా ఉన్న బొమ్మలను కొనివ్వడం ఎంతో ఉత్తమం. ఇవి పిల్లలో లెర్నింగ్ స్కిల్స్ పెరగడానికి ఎంతో ఉపయోగపడతాయి. ఇవి పిల్లల వివేకాన్ని పెంచడంలో చాలావరకు దోహదపడతాయి. ముఖ్యంగా వివిధ రంగుల్లో ఆల్ఫాబెట్స్, నెంబర్లు ఉన్న బొమ్మలు ఉత్తమమైనవి. ఇంకా ఫజిల్ బొమ్మలు అనగా... ఒకే బొమ్మను వివిధభాగాలుగా విడదీసి వాటిని తిరిగి ఒకే బొమ్మలా సర్దడం వంటివి చాలా ఉపయోగపడతాయి. వయసు పెరిగే కొద్ది ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే తపన పిల్లలో పెరుగుతుంది. దానిని దృష్టిలో ఉంచుకొని ఏజ్ గ్రూప్ టాయ్స్ కొనడం మంచిది.

## సాఫ్ట్ టాయ్స్...

అన్ని ఏజ్ గ్రూప్ పిల్లలను ఎక్కువగా ఆకర్షించేవి సాఫ్ట్ టాయ్స్.చెప్పాలంటే... అమ్మకాల్లో అగ్రస్థానం వీటిదే. టెడ్డీ బేర్స్, వివిధరకాల జంతువుల బొమ్మలు పిల్లల్ని ఎంతగానో ఆకర్షిస్తాయి. వీటిని కొనే విషయంలో తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ బొమ్మలు పిల్లలకు ఎంతో మానసిక ఆనందాన్ని కలిగిస్తాయి.

## సురక్షితమైన బొమ్మలు ఎంపిక చేసుకోవడానికి 10 సూచనలు:

★ కంపెనీలు తయారు చేస్తున్న బొమ్మల గురించి ఉత్పత్తిదారులకు తెలుసు. 'పాపాయిల కోసం కాదు' అని వుంటే పాపాయిల బొమ్మ కాదు అని గుర్తుంచుకోవాలి.

★ చిన్న చిన్న భాగాలుండే బొమ్మలను పిల్లలకు దూరంగా ఉంచాలి.

★ పసిపిల్లలెప్పుడూ వారికంటే కొంచెం పెద్దవయసున్న పిల్లలతో కలిసి ఆడుకోవాలి.

★ 10-11 ఏళ్ళ పిల్లలకు బొమ్మల వల్ల ఊపిరాడక (టాయ్ ఆస్ఫిక్సియేషన్) చనిపోయిన సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయి. ఊపిరాడకపోవడం పసికందులకు, పాకే పిల్లలకు మాత్రమే పరిమితమై లేదు. బొమ్మలను పరీక్షించి అవి ఎలాంటివో తెలుసుకోండి.

★ బొమ్మల పెట్టె చిన్న చిన్న భాగాలు, బొమ్మల ఆక్సెసరీలు, ఊపిరాడనివ్వని అపాయాలున్న బ్లాక్‌హోల్ అయివుండవచ్చు. బొమ్మలను ఎప్పటికప్పుడు పరిశీలించవలసిన బాధ్యత తల్లిదండ్రులపై వుంది.

★ విరిగిపోయిన బొమ్మలను ముక్కలను పనికిరాని విడిభాగాలను ఎప్పటికప్పుడు పారేయాలి.

★ మీ పిల్లల గురించి తెలుసుకోండి. మీ నాలుగేళ్ళ పిల్లవాడు ప్రతివస్తువు నోట్లో పెట్టుకుంటుంటే 4 ఏళ్ళ పిల్లల బొమ్మలకు అతడు ఇంకా సిద్ధంగా లేడని తెలుసుకోవాలి. వయసుకు తగిన బొమ్మలని అట్టపెట్టెపై రాసివున్నంత మాత్రాన చాలదు.

★ మీ పిల్లలకు ఏ బొమ్మ సురక్షితమో అది మీకు మాత్రమే తెలుసు. నాణ్యమైన బొమ్మలు మాత్రమే కొనండి.

★ 1000 రూపాయలు పెట్టి ఒక బొమ్మ కొనడం కంటే తో అదే మొత్తంతో 10 బొమ్మలు కొనడమే మేలు. అయితే క్వాలిటీ మాత్రం ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుంటే మేలు.

★ బొమ్మల కంపెనీలు సుమారు 10 రూపాయల తక్కువ ధరకు కూడా బొమ్మలు అమ్ముతారు. తయారు చేసి, ప్యాక్‌చేసి, ఒక బొమ్మను పది రూపాయలకే అమ్మడం ఎలా సాధ్యమో ఆలోచించడి. బొమ్మల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దు. చాలా కంపెనీలు ఇతర తయరీ సంస్థలతో చౌకగా తయారు చేయించి తమ ఖర్చులు తగ్గించుకుంటారు. ఈ క్రమంలో నాణ్యత గాలికి కొట్టుకుపోతుంది.

## అమెరికాలో టాయ్ రికాల్ సిస్టం...

అమెరికాలో బొమ్మలు, పిల్లల వస్తువులకు సంబంధించి ప్రభుత్వరంగ సంస్థ సి.పి.ఎస్.సి (కన్జ్యూమర్ ప్రోడక్ట్ సేఫ్టీ కమిషన్) నాణ్యతా విషయంలో ప్రజలను అప్రమత్తం చేస్తుంది. పిల్లల బొమ్మల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లి నా వారికి ఫర్యాదు చేసే అవకాశం ఉన్నది. దురదృష్టవశాత్తు మన దేశంలో అలాంటి పటిష్ట సంస్థలు ఏవీ లేవు. సి.పి.ఎస్.సి బొమ్మనో వస్తువునో మార్కెట్ నుంచి వైదొలిగించినప్పుడల్లా మీకు (రిజిస్టర్ చేసుకున్న కస్టమర్లకు) ఈ-మెయిల్ వస్తుంది. అందువల్ల మార్కెట్ నుంచి తొలిగించిన బొమ్మలు, బొమ్మల చిత్రాలను చూసి మీరు నిర్ధారణ చేసుకోవచ్చు. కొన్ని పెద్ద పెద్ద కంపెనీలు కూడా నాణ్యతాప్రమాణాలు పాటించని కంపెనీలతో బొమ్మలు చేయించి చౌకధరకు అమ్ముతుంటాయి. సి.పి.ఎస్.సి సిస్టం ద్వారా అవసరమైతే ఇలాంటి బొమ్మలను రీకాల్ (వాపసు) చేయవచ్చు.

## జాగ్రత్తవహించండి..!

చిన్నపిల్లలకు ఆటబొమ్మలు కొనే విషయంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా॥ శ్రీపాద్ కుమార్, ప్రముఖ ఫిజీషియన్, స్త్రీల వైద్య నిపుణురాలు డా॥ ఆరతి కొన్ని జాగ్రత్తలు సూచిస్తున్నారు అవేంటో ఒకసారి పరిశీలిద్దాం...



★ లెడ్ (సీసం) పాయిజనింగ్ వల్ల పిల్లలు అనేకరకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉన్నది. ఇప్పటికిప్పుడు సమస్యలు ఉత్పన్నం కాకపోయినప్పటికీ... తల నుండి మొదలుకొని పాదం వరకు ప్రతి భాగం పైనా వివిధరకాల ప్రభావం చూపే అవకాశం ఉన్నది. కావునా లెడ్ ఉపయోగించి తయారు చేసే బొమ్మలకు దూరంగా ఉండడం మంచిది. లెడ్ ప్రభావం వల్ల మొదటిగా ఎదురయ్యే లక్షణం కడుపు నొప్పి. అంతేకాకుండా ఎర్రరక్తకణాల శాతం పడిపోవడం, ఎనీమియా, బ్రొంకైటిస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది. గుండె, ఎముకలు, ప్రేవులు, మూత్రపిండాలు, నరాలపై లెడ్ విపరీత ప్రభావం కలిగిస్తుంది. అంతేకాక లెడ్‌తోపాటు విపరీతమైన రంగులు వాడిన బొమ్మలు వల్ల పిల్లల్లో మానసిక పరిపక్వత కూడా లోపిస్తుంది.

★ అభివృద్ధి చెందిన దేశాల్లో బొమ్మలను పరీక్షించేందుకు కొన్ని సంస్థలున్నాయి. అవి మనదేశంలో తక్కువనే చెప్పాలి. ఏ బొమ్మ కొన్నా... పూర్తి నాణ్యతాప్రమాణాలు పాటించే కంపెనీలకు చెందిన బొమ్మలు కొనడం చాలా ఉత్తమం.



★ ప్రస్తుతం మార్కెట్లో నాన్-టాక్సిక్, ఆర్గానిక్ టాయ్స్ దొరుకుతున్నాయి. వాటిని ఎంచుకోవడం మంచిది. ఆర్గానిక్ పెయింట్స్ వాడిన బొమ్మలు ఎంతో సురక్షితమైనవి. అలాగే ఫిడ్జెట్ టాయ్స్ పిల్లలకు ఉపయోగపడే మరోరకం బొమ్మలు. వీటివల్ల పిల్లల్లో మానసిక ఉత్సాహం పెంపొందడమే కాకుండా వారి ఆరోగ్యరీత్యా చాలామంచివి.

★ చిన్నపిల్లలు గాఢమైన రంగులు ఉన్న బొమ్మలు, రకరకాల శబ్దాలు చేసే బొమ్మలను ఎక్కువ ఇష్టపడతారు. శబ్దాలు మరీ విపరీతంగా ఉండకుండా చూసుకోవాలి. ఎందుకంటే విపరీత శబ్దాలు పిల్లల వినికిడిపై ప్రభావం చూపే అవకాశం ఉన్నది.

★ పిల్లల ఏజ్‌గ్రూప్‌ను బట్టి బొమ్మలను ఎంచుకోవాలి. అవి సమయానుకూలంగా పిల్లలో మోటార్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ డెవెలప్ అయ్యేందుకు ఉపయోగపడతాయి.

డా॥ శ్రీపాద్‌కుమార్ సుత్రావే
ఎం.బి.బి.ఎస్, డి.సిహెచ్, ఎన్.ఎ.ఎల్.ఎస్, పి.ఎ.ఎల్.ఎస్
కన్సల్టెంట్ పిడియాట్రిషియన్, డైరెక్టర్
హ్యాపీ చిల్డ్రన్స్ హాస్పిటల్ - చందానగర్, హైదరాబాద్.
సుత్రావే క్లినిక్, జనప్రియ నగర్, మియాపూర్, హైదరాబాద్

డా॥ ఎమ్.కె.ఆరతి
ఎం.బి.బి.ఎస్, (జనరల్ ఫిజీషియన్, స్త్రీల వైద్య నిపుణురాలు)
సుత్రావే క్లినిక్, జనప్రియ నగర్,
మియాపూర్, హైదరాబాద్

## సురక్షితమైన ఆటబొమ్మలను ఎంపిక చేసుకోవడం ఎలా?

పిల్లల ఆరోగ్య పరిరక్షణలో సురక్షితమైన బొమ్మలు కీలకపాత్ర వహిస్తాయి. పిల్లల ఆరోగ్యానికి ప్రమాదం వాటిల్లే విషపూరితమైన, సురక్షితం కాని బొమ్మల గురించి ఎంతో గొడవ జరిగింది. అమెరికా కాంగ్రెస్ సి.పి.ఎస్.ఐ.ఎ చట్టం తీసుకువచ్చి కొన్ని అపాయకరమైన రసాయనాలున్న భద్రత లేని బొమ్మలను నిషేధించింది. బొమ్మల గురించి అన్ని విషయాలూ తెలిసి వుంటేనే మనం భద్రతతో కూడుకున్న బొమ్మలు ఎంపిక చేయకలుగుతాము. బొమ్మలను కొనేముందు వాటి తయారీలో ఉపయోగించే ప్రమాదకర రసాయనాల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అవసరమైతే పిల్లల వైద్య నిపుణుడి సలహా తీసుకోవడం ఉత్తమం.





**బి.పి.ఎ తో జాగ్రత్త...**

బి.పి.ఎ (బిస్ఫినాల్-ఎ) ఉన్న బొమ్మలు కొనవద్దు. బొమ్మల్లో, పిల్లల వస్తువుల్లో సర్వసాధారణంగా ఉండే రసాయనం బి.పి.ఎ. ఈ రసాయనం లేని బొమ్మలు, ప్లాస్టిక్ వస్తువులు ఎంపిక చేసుకోవాలి. దీనికి అడుగు నుండే నెంబర్, రిసైక్లింగ్ సూచికలు గమనించడం ఒక మార్గం. 3, 6, 7 నంబర్లున్న ఉత్పత్తులు కొనవద్దు. బి.పి.ఎ లేదని ధృవీకరిస్తే తప్ప ప్లాస్టిక్ సీసాలు, వస్తువులు కూడా కొనకండి. బి.పి.ఎ ఉన్న ఆటబొమ్మలను అమ్మడం అమెరికాలాంటి కొన్ని దేశాల్లో చట్టవిరుద్ధం.

**థాలేట్స్ (Phthalates) ఉన్న ఆటబొమ్మలు వాడవద్దు...**

షాంపూలు, లోషన్లు, మందులు, గోళ్ళ రంగు, పరిమళ ద్రవ్యాలు, బొమ్మలు, ఇతర వినియోగ వస్తువుల్లో థాలెట్స్ సర్వసాధారణంగా ఉంటుంది.

**సీసంతో ప్రమాదం...**

లెడ్ (సీసం) ఉన్న ఆటబొమ్మలు ఎట్టిపరిస్థితుల్లోనూ అనువైనవి కాదు. లెడ్ విషపూరితమైన రసాయనం. లెడ్ ఉండే పెయింటు వాడిన ఆటబొమ్మలు, నగలు ప్రమాదకరమైనవి. బొమ్మలు, చిన్న వస్తువులు పిల్లలు నోట్లో పెట్టుకుంటుంటారు. ఫలితంగా కొంత లెడ్ శరీరంలోకి వెళ్లిపోతుంది. నిర్ధారిత భద్రతా స్థాయికి మించి లెడ్ ఉన్న బొమ్మలమ్మడం చట్ట విరుద్ధం.

**అయస్కాంత ప్రభావం నుండి పిల్లలను దూరంగా ఉంచాలి...**

బొమ్మల్లో అయస్కాంతాలున్నాయేమో చూడండి. ఒకవేళ అయస్కాంతాలు పూర్తిగా భారీ సామగ్రిలో కప్పివున్నట్లయితే పిల్లలు వాటిని నమలలేరు కనుక అవి కొంతమేరకు ఫరవాలేదు. కానీ, మీరు నిజంగా జాగ్రత్త తీసుకోదలుచుకుంటే మీ పిల్లలకు అయస్కాంతమున్న బొమ్మలివ్వవద్దు. అయస్కాంతత్వం మానసిక ఎదుగుదలపై విపరీత ప్రభావాలను చూపుతాయని ఎన్నో అధ్యయనాలు సూచిస్తాయి. విద్యుదయస్కాంత తరంగాలు (ఎలక్ట్రో మాగ్నెటిక్ వేవ్స్) నిరంతరం ప్రవహించే సెల్‌ఫోన్లను కూడా పిల్లలకు ఇవ్వకూడదు.

**ఎక్కువ విడిభాగాలున్న బొమ్మలు వాడకూడదు...**

చిన్న చిన్న భాగాలుగా విడదీసి మింగడానికి అనువుగా వుండే బొమ్మలు చాలా ప్రమాదకరమైనవి. మీ పిల్లల ఆడుకునే బొమ్మల్లో హానికరమైన చిన్న చిన్న విడిభాగాలున్నాయేమో పరిశీలించండి. మీరు ఎంపిక చేసుకునే ఆటబొమ్మ సురక్షితమైందిగా ఉండేట్లు జాగ్రత్త తీసుకోవాలంటే బొమ్మ నుంచి భాగాల్ని వేరుచేసి మరీ పరీక్షించి అవి ఎంతవరకు ప్రమాదం కలిగిస్తాయో పరీక్షించండి.

**పెద్ద పెద్ద శబ్దాలు చేసే ఆటబొమ్మలు వద్దు**

పెద్దపెద్ద శబ్దాలు చేసే బొమ్మలు పిల్లల వినికిడి శక్తిపై ప్రభావం చూపుతాయి. కావున, అలాంటి బొమ్మలను కొనకపోవడమే మంచిది. స్పీకరుపై టేపు గానీ బ్యాండేజీ గానీ అంటించడం ఒక పరిష్కారం అయినా అది శాశ్వత పరిష్కారం కాదు.

**తరచూ కంపెనీకి వాపస్ చేయవలసి వచ్చే బొమ్మల గురించి తెలుసుకోవాలి...**

ఆటబొమ్మల్ని కొంతమంది చాలా తరచుగా కంపెనీకి వాపస్ చేస్తుంటారు. దీనికి ఎన్నో కారణాలుంటాయి. భద్రతలేని రసాయనాలు వాడడం ఒక కారణం. విడదీసే భాగాలుండడం మరో కారణం, వాటి తయారీలో పిల్లలకు అపాయం కలిగించే లోపాలుండడం మరో కారణం. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని అవసరమైతే అలాంటి బొమ్మల లిస్టు తయారుచేసుకొని అవి కొనకపోవడమే మంచిది.

## కొనుగోలుదార్ల అభిరుచికే తొలి ప్రాధాన్యత...

*– లోక్‌నాథ్ రెడ్డి, టాయ్స్ అండ్ కిడ్స్ వరల్డ్, మదీనాగూడ, మియాపూర్*




ఒకప్పటిలా కాకుండా ఇప్పుడు చాలామంది కస్టమర్లు పిల్లల ఆటవస్తువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. వారికి ఏ బొమ్మలు ఉపయోగపడతాయో నిర్ణయించుకొని మరీ ఎంచుకుంటున్నారు. వారి అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని మేం నాణ్యమైన ఇంటర్నేషనల్ బ్రాండ్‌లను అందుబాటులో ఉంచుతున్నాం.



ఫిషర్‌ప్రైస్, ఫన్‌స్కూల్, మిటాషీ, లిటిల్ టైక్స్ వంటి గుడ్ ప్లాస్టిక్ క్వాలిటీ ఉన్న బొమ్మలను ఎక్కువగా తెప్పిస్తాం. చాలామంది మధ్యతరగతి కస్టమర్లు కూడా వారి ఆదాయంలో తప్పకుండా పిల్లలకోసం కొంత కేటాయించి మరీ బొమ్మలు కొంటున్నారు. శిశువు పుట్టిన దగ్గరనుండి పెరుగుతున్న కొద్దీ ఏజ్ గ్రూప్ బొమ్మలు అందుబాటులో ఉంచుతారు. ఎడ్యుకేషనల్ టాయ్స్ పాట్ల ఎక్కువమంది కొనుగోలుదార్లు మొగ్గు చూపుతున్నారు. అలా అని మిగతా ఎంటర్‌టైన్‌మెంట్ టాయ్స్‌ను నిర్లక్ష్యం చేయడం లేదు. స్కేటర్స్, రిమోట్ సెన్సింగ్‌తో పనిచేసే సైకిల్స్, బైకులు, కార్లు వంటి బొమ్మలు కూడా ఎక్కువగానే కొంటుంటుంటారు.

**వయసుకు సరిపోయే ఆటబొమ్మలు ఎంపిక చేయాలి...**

సురక్షితమైన బొమ్మలంటే పిల్లల వయసుకు సరిపోయే బొమ్మలని అర్థం చేసుకోవాలి. చిన్న పిల్లలు పెద్ద పిల్లల బొమ్మలతో ఆడుకోవడం సురక్షితం కాదు. పసిపిల్లల విషయంలో మరింత జాగ్రత్త వహించాలి. మీరు కొనే బొమ్మలు మీ చిన్నారుల వయసుకు తగ్గట్టుగా వుండేట్లు జాగ్రత్త తీసుకోవాలి.

**విషపూరిత బొమ్మలకు దూరంగా ఉండాలి...**

విషరసాయనాలున్న బొమ్మలను పసిపిల్లలకు





ఎట్టిపరిస్థితుల్లోనూ కొనకూడదు. ఎలాంటివి సురక్షితమైనవో ఎలాంటివి కావో ఇంటర్నెట్‌లో కావాల్సినంత సమాచారం దొరకుతుంది. ఇవి ఎంతవరకూ సురక్షితమైన వనే విషయంలో కొంతకాలం కింద వివాదం చెలరేగింది. కొత్తగా భద్రమైన బొమ్మల చట్టాలు నిబంధలు అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో హెల్తీటాయ్స్.ఓఆర్‌జి ఒక నివేదిక విడుదల చేసింది. పెద్ద పెద్ద ఆటబొమ్మల కంపెనీలు ఫిషర్-ప్రైస్, మెట్టెల్, హాస్‌బ్రో, ఇంటర్నేషనల్ ప్లేథింగ్స్, లెగో తదితర కంపెనీల బొమ్మల్ని పరీక్షించారు. వీటిలో 1500 పైచిలుకు బొమ్మల పనికిరానివని నిర్ధారించారు. మనం ఇష్టపడే చాలా బొమ్మల్లో ఒక మోస్తరు రసాయినక కాలుష్యం వున్నట్లు, కొన్నిట్లో హెచ్చుస్థాయి కాలుష్యం వున్నదని ఈ నివేదికలో ఉంది. లెడ్, బ్రోమీన్, క్లోరిన్/పివిసి, కాడ్మియమ్, ఆర్సెనిక్, పాదరసం తదితర రసాయనాలున్నట్లు పరీక్షల్లో వెల్లడయింది. ఇవన్నీ ప్రమాదకరమైన రసాయనాలు, వీటి విషయంలో జాగ్రత్త వహించాలి. హెల్తీటాయ్స్.ఓఆర్‌జి ప్రతి బొమ్మలోని ప్రతి భాగాన్ని పరిశీలించి బొమ్మలోని వివిధ భాగాల్లో ఉండే రసాయనాల్ని వెల్లడించి అద్భుతమైన కృషి చేసింది. అసలు సమస్య ఎక్కడుందన్న విషయంలో స్పష్టమైన అవగాహనకు రావడానికి ఇదెంతగానో తోడ్పడుతుంది. దిగుమతి చేసుకునే బొమ్మల తయారీదారులపై సరైన నియంత్రణ విధించడం ఎంత ముఖ్యమో ఈ అంశాలు పరిశీలిస్తే అవగతమవుతుంది. ఈ రసాయనిక కాలుష్యమున్న బొమ్మలను పిల్లల దరిచేరనీయకూడదు.




### చైనా బొమ్మలపై నిషేధం, ఎత్తివేత...

పిల్లలకు ఎక్కువ హానికరమైన బొమ్మల విషయానికి వస్తే... మొదటగా వినపడే పేరు చైనా బొమ్మలు. భారత ప్రభుత్వం వీటి దిగుమతిని ఆరు నెలలపాటు నిషేధించింది. అయితే ఇటీవల మళ్లీ ఆ నిషేధాన్ని ఎత్తివేసింది. ప్రజా ప్రయోజనాలకోసం భారత ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. ఈ నిషేధం వల్ల చైనా బొమ్మల దిగుమతులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడినప్పటికీ మన ఆర్థిక, ఆరోగ్య వ్యవస్థలను కాపాడ్డం కోసం భారత ప్రభుత్వాధికారులు ఈ చర్య తీసుకున్నారని 'ది టాయ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' అధ్యక్షుడు రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. "ఎక్కడ చూసినా చైనా బొమ్మలు కనబడతాయి, భారత్‌లో కూడా మంచి అప్పర్-ఎండ్ బొమ్మలు తయారవుతాయి. అయితే వీధుల్లో అమ్ముతున్న చౌక బొమ్మలు, చిన్న చిన్న షాపుల్లో అమ్మే బొమ్మలు, చైనా బొమ్మలు వీటిని డామినేట్ చేస్తాయి. ఎలాటి భద్రతా నియమాలు పాటించకుండా వీటిని దిగుమతి చేసుకుంటున్నారు. చైనా బొమ్మలపై దిగుమతి పన్నులు పెంచడానికి బొమ్మల తయారీదారులు ప్రభుత్వం మధ్య చర్చలు జరుగుతున్నాయి. చక్రాలుండే బొమ్మలు, డాల్స్, గడ్డికుక్కిన బొమ్మలు, బొమ్మ తుపాకులు, చెక్క, లోహాలతో చేసిన బొమ్మలపై నిషేధం అమలులో వుంది. చైనా బొమ్మలపై భారత్ నిషేధం ఎత్తివేసినప్పటికీ, భద్రతా హామీలను కోరింది" అని తెలియజేస్తున్నారు రాజ్ కుమార్.

చైనా బొమ్మలపై భారత సర్కార్ నిషేధం ఎత్తివేసింది. ప్రపంచంలోని రెండు అగ్ర ఆర్థిక వ్యవస్థల మధ్య ఈ నిషేధం కొంత కాలంగా ఉద్రిక్తతలకు దారితీసింది. కానీ బొమ్మల భద్రత విషయంలో కఠినమైన డిమాండ్లు చైనా ముందుంచింది. గతంలో భారత్ ఆరు నెలల నిషేధం విధించింది. దీనితో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందని చైనా హెచ్చరించింది. ప్రజారోగ్యం భద్రత కారణల వల్ల భారత వాణిజ్య మంత్రిత్వశాఖ తీసుకున్నప్పటికీ తరువాత చైనా బొమ్మలు దిగుమతి చేసుకోవచ్చని కానీ అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా సురక్షితమైనవి ధృవీకరించాలని ప్రకటించింది. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐ.ఎస్.ఓ) లేదా అమెరికన్ సొసైటీ ఫర్ టెస్టింగ్ అండ్ మెటీరియల్స్ (ఎ.ఎస్.టి.ఎం) నిర్ధారించిన ప్రమాణాలకు సరితూగేవని సర్టిఫికేట్లు ఉన్నట్లయితే చైనా బొమ్మల దిగుమతులను అనుమతించవచ్చని వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. షుమారు 500 మిలియన్ల అమెరికన్ డాలర్ల బొమ్మల మార్కెట్‌లో డాల్స్, కార్లు, రైళ్ళు, పజిల్స్ వంటి చైనా బొమ్మల వాటా 60 శాతం పైచిలుకే. దిగుమతిచేసుకున్న బొమ్మలు అయిపోవడంతో బొమ్మల ధరలు ఆకాశానికెగిశాయి. రెండు మిలియన్ల కార్మికులు పని చేసే బొమ్మల పరిశ్రమను కాపాడడం కోసం తీసుకున్న చర్యగా నిషేధాన్ని భారతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మీడియా మాత్రం ఈ పరిణామాన్ని "బొమ్మల వాణిజ్య యుద్ధంగా" జమకట్టింది. చైనా బొమ్మలపై దిగుమతుల పన్నులు పెంచేందుకు భారత బొమ్మల రంగం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. ఉభయ ఆర్థిక వ్యవస్థలు తీవ్రమైన సవాళ్ళను ఎదుర్కొంటున్న తరుణంలో జాగ్రత్త, వివేకంతో కూడుకున్న వాణిజ్య తరణోపాయ చర్యలు తీసుకోవాలని చైనా ఇండియాను హెచ్చరించింది. ఈ నిషేధం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు




తగినట్లుగా ఉందని చైనా బొమ్మల భద్రత విషయంలో నమ్మకం కుదిరేంతవరకూ నిషేధం ఎత్తేసేదిలేదనీ ప్రభుత్వం ప్రకటించింది. విషపూరితమైన లెడ్ పెయింటులతో చేసారన్న భయాందోళనలతో, రూపకల్పనలో లోపాలున్నాయన్న కారణంగా గతంలో ప్రపంచం నలుమూలల నుంచి చైనా బొమ్మలు చైనాకు వాపస్ చేశారు. బిగుస్తున్న భద్రతాపరమైన ఆంక్షల వల్ల, తగ్గుతున్న డిమాండ్, విస్తరిస్తున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభం మూలంగా వేలాది చైనా బొమ్మల ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. ఆసియాలోని ఈ రెండు పొరుగు దేశాల మధ్య పెరుగుతున్న వాణిజ్యపరమైన ఘర్షణల నేపథ్యంలో చైనా బొమ్మలపై ఇండియా నిషేధం విధించింది.

మొత్తం మీద బొమ్మల విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. చౌకగా, కంటికి నదురుగా కనిపించినంత మాత్రాన కొని ఇంటికి తెచ్చి పిల్లలను సంతోషపెడదామనుకుంటే మన పిల్లల ఆరోగ్యాన్ని చేజేతులారా మనమే పాడు చేసినవారమవుతామని గ్రహించాలి. ■




# కొలిచిన వారి కొంగు బంగారం
# శ్రీ తిరుపతమ్మ తల్లి

**పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో పవిత్ర మున్నేటి తీరాన వేంచేసియున్న శ్రీ తిరుపత మ్మ అమ్మవారి దేవస్థానం నిత్య యాత్రా స్థలం గా విరాజిల్లుతోంది. మహిమలు ఎన్నో చూపి దేవత తిరుపతమ్మ అనే నమ్మికతో లక్షలాది మంది భక్తులు ఆ అమ్మవారిని దర్శించి తరిస్తున్నారు.**

భక్తుల దృష్టిలో శ్రీ తిరుపతమ్మ త్రిమాతా



శక్తి స్వరూపిణి. కాబట్టే పెనుగంచిప్రోలు పుణ్య క్షేత్రంలో శ్రీ తిరుపతమ్మ అశేష భక్త జనకోటితో పూజలు అందుకుంటోంది. ఆలయానికి వచ్చే ఆదాయం జిల్లా దేవాలయాల్లో రెండవ స్థానంలో, రాష్ట్రంలో 11వ స్థానంలో విరాజిల్లుతుంది.

### స్థల పురాణం..

యాత్రికులను అమితంగా ఆకర్షిస్తున్న పెనుగంచిప్రోలులో పురాతన కాలంలో 101 దేవాలయాలు ఉండేవని ప్రతీతి. గతంలో దీనిని పెదకంచిగా పిలిచేవారు. ఈ గ్రామాన్ని ఆనుకొని మున్నేరు నది ప్రవహిస్తుంది. ఈ నది మౌద్గల్య మహర్షి వరంచే ఏర్పడిందని భక్తుల నమ్మకం. రాజా వాసిరెడ్డి జగ్గభూపాలుడు కృష్ణా మండలాన్ని పాలించే కాలంలో ఈ గ్రామంలో స్వయంభువు శంభులింగేశ్వర స్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి, వేణుగోపాల స్వామి, అంబికేశ్వర స్వామి, కాశీ విశ్వేశ్వర స్వామి, విఘ్నేశ్వర స్వామి, ఆంజనేయస్వామికి ప్రసిద్ధ దేవాలయాలు నిర్మితమయ్యాయి. ఈ గ్రామంలో గతంలో నిర్వహించిన గృహ నిర్మాణ తవ్వకాల్లో బుద్ధుడు, నంది, ఐరావతారంపై ఇంద్రుడు, శివపార్వతులు తదితర విగ్రహాలు లభ్యం కావడంతో ఒకప్పుడు బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లిందని భావన చరిత్రకారుల్లో ఉంది.

### శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చరిత్ర..

చారిత్రక ఆధారాలను బట్టి శ్రీ తిరుపతమ్మ 17వ శతాబ్ది ఉత్తరాంధ్రాకు చెందిందిగా తెలుస్తుంది. అనింగడ్లపాడు, గోపినేనిపాడు గ్రామాల్లో కొళ్ళా శివరామయ్య, రంగ మాంబలకు లేకలేక కలిగిన సంతానం శ్రీ తిరుపతమ్మ. ఈ గ్రామాలకు కొద్ది దూరంలో ఉన్న పెను గంచిప్రోలులో కాకాని రామయ్య, కృష్ణయ్య అనే సోదరులు ఉండేవారు. రామయ్య దంప తులు మల్లయ్య అన్న బిడ్డను కన్న కొద్దికాలా నికే అకాల మరణం చెందారు. పసి బాలుడైన మల్లయ్యను కృష్ణయ్య వెంగమాంబలు పెంచుకున్నారు. కొంతకాలానికి కష్ణ య్య దంపతులకు కూడా సంతాన ప్రాప్తి కలి గింది. ఈ బిడ్డకు గోపయ్య అనే పేరు పెట్టారు. యుక్త వయస్సు వచ్చిన తరువాత మల్లయ్యకు అనిగండ్లపాడు గ్రామస్థులు కన్నెవేటి వారి ఆడపడుచు చంద్రమ్మతో, గోపయ్యకు మేనకోడలు తిరుపతమ్మతో వివాహం జరిగింది. అత్తవారింట అడిగిడిన తిరుపతమ్మ భక్తి భావంతో అందరినీ ఆక ట్టుకుంది. ఆమెను వారు గౌరవంగా చూడసాగారు. ఆమెకు పెరుగుతున్న ఆదరణ చూసి తోటికోడలు చంద్రమ్మ ఓర్వలేకపోయింది. భర్తకు, అత్త వెంకమ్మలకు తిరుపతమ్మపై ద్వేషభావం కలిగించేందుకు ప్రయత్నించింది. భర్త దగ్గర తన ప్రయత్నం విఫలమైనప్పటికీ అత్త మనస్సులో ద్వేషభావం నాటడంలో సఫలమైంది. ఆ సమయంలో ఈ ప్రాంతం మొత్తం కరువు కాటకాలు విలయ తాండవం చేయడం వల్ల మేత లేక డొక్కలు ఎండుతున్న పశువులను తోలుకుని గోపయ్య ఉత్తరారణ్యానికి వెళ్ళాడు. అప్పుడే తిరుపతమ్మకు కుష్టు వ్యాధి సోకింది. అత్త, తోటికోడలు ఈసడించుకుని ఆమెను బిచ్చగత్తెకంటే హీనంగా చూడసాగారు. ఈ సమయంలో పాపమాంబ ఆమెకు సపర్యలు చేసింది. అడవిలో గోపయ్య పులివాతబడి మరణించిన వార్త దివ్యదష్టి ద్వారా తెలుసుకున్న తిరుపతమ్మ జీవితంపై విరక్తి చెంది సహగమనం చేయాలని నిర్ణయించుకుని పాపమాంబకు తెలిపింది. ఆమె ఈ విషయాన్ని గ్రామాధికారులకు తెలిపింది. వారు మొదట అంగీకరించలేదు. అనంతరం ఆమె కొన్ని మహిమలు ప్రదర్శించడంతో ఆమెను కారణ జన్మురాలిగా భావించి చివరకు అంగీకరించారు. మాఘశుద్ధ పౌర్ణమినాడు చితి మీద కూర్చొని అగ్ని ప్రవేశం చేసిందిట. తనను నమ్మి నిస్వార్థ సేవ చేసిన పాపమాంబ వారి వంశస్థులు తనకు పూజాది క్రతువులు నిర్వహించాలని ప్రజల సమక్షంలో యోగాగ్నిలో ప్రవేశం చేసిందని స్థానిక పెద్దలు చెబుతుంటారు. మున్నేటి ఒడ్డునే ప్రజలు అమ్మవారికి ఆలయాన్ని నిర్మించారు. ఆలయ నిర్మాణాన్ని అడ్డుకున్న నాటి తహసీల్దార్ దష్టిని కోల్పోయినట్లు, వెంటనే అనుమతి ఇవ్వగా తిరిగి చూపు వచ్చినట్లు చెబుతుంటారు. నాటి నుంచి తిరుపతమ్మకు భక్తుడిగా మారి 2.08 సెంట్ల స్థలాన్ని అమ్మ వారి ఆలయానికి కేటాయించినట్లు శిలాఫలకం ద్వారా తెలుస్తుంది. నాటి నుంచి నేటి వరకు పాపమాంబ వంశీయులే ఆలయంలో పూజా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారికి ఏటా రెండు తిరునాళ్ళు జరగడం ఆనవాయితీ.



### తిరునాళ్ళ ఉత్సవాలు

పెద్ద తిరునాళ్ళ మహోత్సవం ఫిబ్రవరి నెలలో మాఘశుద్ధ పౌర్ణమినాడు ప్రారంభమై ఐదు రోజుల పాటు, చినతిరునాళ్ళ మహోత్సవం మార్చి నెలలో పాల్గుణ పౌర్ణమినాడు ప్రారం భమై ఐదురోజుల పాటు అత్యంత వైభవంగా జరగడం ఆనవాయితీ. అమ్మవారి ఆలయ ప్రభావం దిశదశలా వ్యాప్తి చెందడంతో నిత్య యాత్రా స్థలంగా మారింది. దీంతో యాత్రికుల సౌకర్యార్థం రూ. 3 కోట్ల రూపాయల వ్యయంతో పాత ఆలయ స్థానంలోనే నూతన ఆలయాన్ని విశాలంగా నిర్మించారు. ప్రస్తుతం రీజనల్ జాయింట్ కమీషనర్ స్థాయి అధికారి కార్య నిర్వహణాధికారిగా పనిచేస్తున్నారు.

### తిరుపతమ్మ దీక్ష

రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారి ఆలయంలో శ్రీ తిరుపతమ్మ దీక్షామాలాధారణను స్వీకరిస్తుంటారు. ఏటా డిసెంబర్ చివరి వారంలో భక్తులు పెనుగంచిప్రోలు తరలివచ్చి గురుస్వామి చేతుల మీదుగా మాల ధరించి, దీక్ష స్వీకరిస్తుంటారు. 40 రోజుల పాటు నియమ నిష్టలు పాటించి మాఘశుద్ధ పౌర్ణమి నాడు శ్రీ తిరుపతమ్మ , గోపయ్య కళ్యాణ మహోత్సవం జరిగే రోజు తిరుముడి సమర్పించి దీక్షను విరమిస్తుంటారు.

## హెల్త్ గైడ్

# హోలోట్రోపిక్ బ్రీత్‌వర్క్ టెక్నిక్

కేవలం నియంత్రిత శ్వాస, సంగీతాన్ని వినిపించడం ద్వారా వ్యక్తిని అలౌకిక స్థితికి తీసుకువెళ్లి వారికి భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక స్థాయిలో చికిత్స జరపడమే హోలోట్రోపిక్ బ్రీత్ టెక్నిక్ లక్ష్యం. మనోభ్రాంతులకు చికిత్స (Psychedelic therapist) చేసే స్టానిస్లావ్ గ్రాఫ్ ఆయన భార్య క్రిస్టినా ఈ పద్ధతిని 1970లలో వృద్ధి చేశారు. డాక్టర్ గ్రాఫ్ ఎల్ఎస్‌డి వంటి మాదక ద్రవ్యాలపై పరిశోధన చేసి అవి తీసుకున్న రోగులు మార్మిక స్థితిలోకి ప్రవేశించడాన్ని గమనించాడు. అయితే ఇటువంటి మాదక ద్రవ్యాల వల్ల ఉన్న ముప్పును గమనించిన డాక్టర్ గ్రాఫ్ రోగులలో అటువంటి అనుభూతులను కలిగించే సహజ పద్ధతులను వృద్ధి చేసేందుకు కృషి చేశారు. కాగా గ్రాఫ్ భార్య క్రిస్టినా దక్షిణ భారతదేశంలోని ఒక సిద్ధా యోగా గురువు వద్ద ఒక దశాబ్దం పాటు యోగ సాధన చేశారుట. పదేళ్ళ తర్వాత అంటే 1974లో ఆమె కుండలిని అనుభవాన్ని పొందారు. అనంతరం ఒక సంవత్సర కాలం పాటు అమె మానసికంగా అనేక అనుభవా



లను పొందారు. ఆ సమయంలో డాక్టర్ గ్రాఫ్ ఆమెకు సాయంగా ఉంటూ వాటి నుంచి తనకు తానుగా బయటపడేందుకు సహకరించారుట. ఈ అనుభవంతోనే వారు శ్వాసపై దృష్టి కేంద్రీకరించి తమ పద్ధతిని రూపొందించారు. శ్వాసను నియంత్రితంగా తీసుకోవడం ద్వారా రోగులు అలౌకిక స్థితికి చేరే ప్రయోగాన్ని 1976లో తొలిసారి డాక్టర్ గ్రాఫ్ చేశారు. తరువాత 1987లో ఆయన గ్రాఫ్ ట్రాన్స్‌పర్సన్‌ల ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను రూపొందించారు. ఈ పద్ధతిని ఇతరులకు బోధించాలనుకునేవారికి వారికి శిక్షణాకార్యక్రమం ఇది.

**ఈ పద్ధతిలో ఐదు ముఖ్యాంశాలు ఉంటాయి.**

మొదటిది బృందం ప్రక్రియ, గాఢంగా శ్వాసించడం, ఉత్తేజపరిచే సంగీతం, ఫోకస్డ్ బాడీ వర్క్, సృజనాత్మక చిత్ర లేఖనం. సాధారణంగా దీనిని బృందాలుగా విభజించి సాధన చేయిస్తారు. అయితే కొన్ని సందర్భాలలో వ్యక్తిగత సెషన్లలోనే ఉంటాయి. ఈ సాధన చేసే సమయంలో శ్వాసించే వారికి సాయంగా సిట్టర్స్ ఉంటారు. వీరు శ్వాసించే వారిపై దృష్టి కేంద్రీకరించి ఉంటారు. ప్రాథమికంగా సిట్టర్లు అనేవారు శ్వాసించేవారికి సహాయపడేందుకు ఉంటారు.

**హోలోట్రోపిక్ బ్రీతింగ్ సెషన్‌లో ఏం జరుగుతుంది?**

ఈ సెషన్‌కు హాజరయ్యే వ్యక్తి తన జీవితంలోని కీలకమైన అంశాలను ఇతర సభ్యులతో చర్చిస్తాడు.

శిక్షణలో పాల్గొనే ప్రతివ్యక్తి తన భాగస్వామితో కలిసి దీనిలో పాల్గొంటాడు. కొన్ని సందర్భాల్లో శ్వాసించే వాడుగా, కొన్ని సందర్భాల్లో సిట్టర్‌గా వ్యవహరిస్తారు. సిట్టర్లు ప్రధానంగా శ్వాసించే వారికి మానసిక స్థైర్యాన్ని ఇస్తుంటారు. శిక్షకుడు శ్వాస వ్యాయామాల్లో ప్రతి వ్యక్తి తనలోని అంతర్గత శక్తిపై దృష్టి కేంద్రీకరించేందుకు సహాయపడే సూచనలు ఇస్తాడు.



వ్యక్తుల శ్వాస గాఢం, వేగవంతం అయిన తరువాత శిక్షకుడు సంగీతం వినిపిస్తాడు. సాధారణంగా ఈ సెషన్ రెండు గంటల పాటు సాగుతుంది. సిట్టర్‌గా ఉన్న వ్యక్తి శ్వాసించే వ్యక్తి తన సాధన క్రమంలో ఎటువంటి బాధ, ఉద్వేగం, అసౌకర్యానికి గురవుతున్నాడో జాగ్రత్తగా గమనిస్తాడు.

సెషన్ పూర్తి అయన తర్వాత అందులో పాల్గొన్న వ్యక్తిని తన అనుభవాన్ని భౌతికంగా వ్యక్తీకరించే మండలను గీయమంటాడు.

శ్వాస ప్రక్రియలో పాల్గొన్న వారు తమ అనుభవాలను పంచుకుంటారు.

తరువాత శ్వాసలో పాల్గొన్న వ్యక్తి సిట్టర్ తమ స్థానాలను మార్చుకుంటారు. తిరిగి శ్వాస ప్రక్రియ ప్రారంభమవుతుంది.

**లాభాలు...**

ఇందులో పాల్గొన్న వారు తమకు భౌతిక, మానసిక, ఉద్వేగపరంగా, ఆధ్యాత్మికంగా లబ్ధి చేకూరిందని చెప్తుంటారు. ముఖ్యంగా డిప్రెషన్ తగ్గడం, ఏదైనా ఒక చేదు అనుభవం తర్వాత ఉండే ఒత్తిడికి సంబంధించిన పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిసార్డర్ నుంచి బయటపడడం, భౌతిక, మానసిక బాధల నుంచి బయటపడడం, ఇతరులతో సంబంధాలు మెరుగుపడడమే కాకుండా ఆత్మవిశ్వాసం పెరగడం వంటి లాభాలు కూడా చేకూరుతాయి.

**ఎవరు లబ్ధి పొందవచ్చు**

- భౌతిక, మానసిక బాధల నుంచి విముక్తం కావాలనుకునేవారు.
- తమ ఆధ్యాత్మికత, చైతన్యాన్ని మెరుగుపరచుకోవాలని కోరుకునేవారు
- సృజనాత్మకంగా, సహజ జ్ఞానంతో తమ
- మనస్సు పరిధిని విస్తరింపచేసుకోవాలనుకునేవారు
- అణచిపెట్టుకున్న జ్ఞాపకాలను లేదా గత జన్మ జ్ఞాపకాలను జ్ఞాపకం చేసుకోవడం ద్వారా వాటి నుంచి బయటపడడానికి ప్రయత్నించడంలో జీవితంలో కనుపించే, కనుపించని కోణాలకు అనుగుణంగా జీవించాలనుకునేవారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం వెయ్యిమందికి పైగా శిక్షణ పొందినవారు ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. సర్టిఫికెట్ పొందిన ప్రాక్టిషనర్ వద్ద పది గంటల కన్సల్టేషన్, దాదాపు 150 గంటలపాటు వరక్ షాపుల్లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ ఇస్తారు. అయితే స్వతంత్రంగా పని చేయాలనుకునేవారు దాదాపు 600 గంటలపాటు వర్క్‌షాపుల్లో పాల్గొన్న తర్వాతే శిక్షణ ఇచ్చేందుకు అర్హులవుతారు.

అయితే కొన్ని వ్యాధులు ఉన్నవారు మాత్రం దీనికి దూరంగా ఉండడమే మేలని కొందరు నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా గుండెకు సంబంధించిన సమస్యలు, అధిక రక్తపోటు, గ్లకోమా, గర్భధారణ, ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్నవారు, మూర్ఛ రోగులు, గుండె సమస్యలు ఉన్న ఉబ్బస రోగులు, అంతేకాదు బైపోలార్ డిప్రెషన్, పారనాయిడ్ పర్సనాలిటీ డిసార్డర్ వంటివి ఉన్నవారికి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా వారు ఎటువంటి చికిత్స తీసుకోని నేపథ్యంలో, ఇంటివద్ద వారిని సానుభూతితో చూసుకునేవారులేని నేపథ్యంలో దీని జోలికి వెళ్ళకపోవడమే మంచిదని వారంటున్నారు.






డా॥ హిప్నో కమలాకర్
ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి
సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్
మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.
ఫోన్: 040-27623310, 27623320, సెల్: 98491 30141

# కామసూత్ర యోగ

*(గతవారం తరువాయి)*

**వీరాధివీరుడు 2:**

1. మీ శ్వాసక్రియను లోతుగా కొనసాగిస్తూ మరింత ఎక్కువ శక్తి ని మీ శరీర మంత టా ప్రవ హిం చే విధం గా చూసుకోండి. మీ కుడి అర చేతిని మీ పాదాల వెనుక నేల మీద ఆన్చండి. అదే సమయంలో మీ ఎడమ చేతిని పై కప్పు కేసి, నిటారుగా ఉంచండి. ఈ భంగిమలో 7-10 సెకన్ల పాటు ఉండండి.



2. మీ ఎడమ చేతిని వలయాకారంగా పంచుతూ వెనక్కి జరపండి. ఈ భంగిమలో 7- 10 సెకన్లు ఉండండి.



3. ఇపుడు మీ ఎడమచేతిని ఏపు మీదుగా తీసుకువచ్చి మీ కుడితొడను పట్టుకోండి. మీ ఎడమ భుజం మీదుగా పైకి చూస్తూ గాఢంగా ఊపిరి పీల్చండి. ఈ భంగిమలో 7-10 సెకన్లు ఉండండి. తరువాత నిదానంగా ముందు భంగిమలలో చూపినట్టుగా 3వ స్థితికి రండి. తరువాత 2,1 స్థితులకు రండి. ఆ తరువాత ఎడమ వైపు ఇదే వ్యాయామాన్ని రిపీట్ చేయండి.



**నాగలి భంగిమ:**

మీ వీపుకు, వెన్నుముకకు బలాన్ని కలిగించే వ్యాయామం ఇది. మీ శరీరంలోని అన్ని కణాలకు, అంతర్గత అవయవాలకు రక్త ప్రసరణను అధికం చేస్తుంది. మెడ, భుజాలకు సంబంధించిన కండరాలలో టెన్షన్‌ని పోగొట్టి మీ నాడీ వ్యవస్థకు ప్రశాంతతను చేకూర్చిపెడుతుంది. మీ శరీరం పూర్తిగా తలకిందులు కావడం వల్ల రక్త ప్రసరణ అటూ ఇటూ సవ్యంగా జరిగి ఉత్సాహాన్ని నింపుతుంది. మీ చుబుకం మీ ఛాతీకి దగ్గరగా ఆనుకోవడం వల్ల అక్కడ ఉండే థైరాయిడ్ గ్రంధి ఉత్తేజితం కావడమే కాక, హార్మోను స్రావాలు నియంత్రింపబడతాయి. మీ జీవ క్రియలను సుస్థిరపరచి శరీరంలో హార్మోనుల తులనాత్మకతకు థైరాయిడ్ స్రావాలు బాగా ఉపకరిస్తాయి. ఈ వ్యాయామం వల్ల మీ శరీరం బరువు ఎప్పుడూ మీ అదుపులో ఉంటుంది. మీ మానసిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నా సరే, మీ శారీరక ఉష్ణోగ్రత సమతూకంగా ఉంచేలా చేస్తుంది. అయితే మీరు గర్భిణీగా ఉన్నప్పుడు లేదా ఋతుస్రావంలో ఉన్నప్పుడు ఈ వ్యాయామం చేయరాదు.

ముందుగా వెల్లికిలా పడుకోవాలి. చేతులను శరీరానికి ఇరు పక్కలా రిలాక్సుడుగా ఉంచాలి. కాసేపు మామూలుగా శ్వాసించాలి. నెమ్మదిగా మోకాళ్ళు పైకి ముడవండి.

1. ఊపిరి పీలుస్తూ వదులుతూ మోకాళ్ళను వెనక్కి వంచాలి. చేతులను దగ్గరగా తెచ్చి అర



చేతులను బంధించాలి. ఛాతీని చుబుకానికి తగిలే విధంగా వుంచుతూ, మోకాళ్ళను తిన్నగా పెట్టండి. వెనక్కి పూర్తిగా వంచిన కాళ్ళను నడుం దగ్గర లంబంగా ఉండే విధంగా పెట్టాలి. కాళ్ళ మునివేళ్ళు, తలవైపు నేలను తాకేలా ఉంచాలి.

2. క్రమంగా చేతులతో నడుంను పట్టుకోవాలి. కాళ్ళను మోకాళ్ళ వద్ద వంచి వాటిని (మోకాలి చిప్పలను నుదురుకు) తగిలించాలి.



3. ఇప్పుడు అలా ఉంచి మోకాళ్ళను గాలిలో తిన్నగా పైకి లేపాలి. నడుం దగ్గర బ్యాలెన్స్ చూసుకుంటూ పాదాలను పూర్తిగా గాలిని పైకప్పు కేసి లేపండి. ఇలా లేపినపుడు ఒక ఆర్డర్ ఫాలో కావాలి. ముందుగా ఒక కాలిని గాలిలోకి లేపి, మరొక కాలిన తల వైపు వెనక్కి వంచాలి. ఈ భంగిమలో 5-15 సెకన్ల పాటు ఉండి, తరువాత మరొక కాలిని గాలిలో ఇందాకటి కాలిని వెనుక్కు వంచాలి.



**తల నుంచి మోకాళ్ళ దాకా:**

ఈ భంగిమ మీ వెన్నుముక అంతటా రిలాక్సేషన్ని కలిగించడమే గాక, మీ మెదడుకు కూడా మంచి రిలాక్సేషన్‌ని కలిగిస్తుంది. ఈ భంగిమలో మీ తుంటి భాగం వెలుపలి వైపునకు తెరుచుకుని అక్కడి కండరాలు బాగా రిలాక్సు అవుతాయి. అలాగే కాళ్ళలోని వివిధ కండరాలు రిలాక్సేషన్‌ని పొందుతాయి. ఈ వ్యాయామం చేసే సమయంలో శరీరం ముందుకు వంగినప్పుడల్లా కండరాలలో పేరుకు పోయిన వ్యర్థ పదార్థాలు విడుదల చెందుతాయి. తత్ఫలితంగా మూత్రపిండాలు, కాలేయం, క్లోమ గ్రంథులు చైతన్యవంతమవుతాయి. ఈ వ్యాయామం మొదలు పెట్టిన తొలిరోజుల్లో అంతబాగా శరీరాన్ని బాగా వంచలేకపోతున్నందుకు విచారం ఉన్నప్పటికీ ఆదుర్దా పడకుండా, ఈ వ్యాయామాన్ని నిరంతరం ప్రాక్టీసు చేయడం కొనసాగించాలి. క్రమంగా శరీర కండరాలలో కదలిక బాగా ఏర్పడి, మరింత సులభంగా వంగి మీరు మీ శరీరాన్ని పూర్తిగా కావలసినంత మేరకు వంచగలుగుతారు.

అయితే త్వరగా శరీరాన్ని వంగదీయాలనే ప్రయత్నంలో శరీరాన్ని తోయడం గాని, బలవంతంగా వంగేలా చేయడం గాని చేయరాదు. కండరాలలో సాగే గుణం ఏర్పడేదాకా నెమ్మదిగా ప్రాక్టీసు చేయాలి. వ్యాయామం చేసేటప్పుడల్లా గాలిని గాఢంగా లోపలికి పీల్చుకోవడం, కండరాలన్నీ పూర్తిగా రిలాక్సుడుగా ఉండేలా చేయడం ద్వారా ఈ కండరాలలో ఈ సాగే గుణాన్ని ఏర్పరచవచ్చు. ఫలితంగా క్రమంగా రోజూ మరింత ఎక్కువ బాగా శరీరాన్ని వంచగలుగుతారు. ఈ వ్యాయామం చేయడానికి నుంచున్నప్పుడు రెండు కాళ్ళను తిన్నగా ఉంచాలి. పాదాలను నేలకు చదనుగా ఉంచాలి. బరువు రెండు కాళ్ళపైనా సమానంగా ఉండే విధంగా జాగ్రత్త పడాలి. ఈ వ్యాయామం చేసే సమయంలో ముందుకు వంగినపుడు, వెన్నుముక పూర్తిగా ముందుకు కదులుతున్నట్టుగా ఊహించుకోవాలి. ఇది వెన్నుపాము బాగా సాగడానికి పొడవుగా కావడానికి బాగా తోడ్పడుతుంది.

1. సహచరుని వీపుకు మీ వీపును ఆన్చి నిటారుగా నిలబడాలి. అరచేతులను బంధించాలి.



2. వెన్నుముకను వీలయినంత నిటారుగా ఉంచి ఇరువురూ చెరోవైపు వంగాలి. మామూలుగా శ్వాసిస్తూ ఈ భంగిమలో 5 సెకన్ల పాటు గడపాలి.



3. తరువాత శ్వాసను కొనసాగిస్తూ, క్రమంగా ఇరువురు మోకాళ్ళ వైపు వంగాలి. ఇలా వంగే క్రమంలో బంధింపబడిన అరచేతులను విడదీసి, వాటిని పొడవుగా చాచి పరస్పర బాహువులను చుట్టాలి. శ్వాసను కొనసాగిస్తూ ఈ భంగిమలో 30 సెకన్ల పాటు ఉండాలి. భంగిమ అనంతరం, నెమ్మదిగా గాలిని లోపలికి పీల్చుకుంటూ కండరాలను వదులు చేసి వెన్నుముకను కూడా రిలాక్స్ చేయాలి. నెమ్మదిగా రెండవ స్థితికి తరువాత మొదటి స్థితికి రావాలి.



**ఒంటె భంగిమ:**

ఈ భంగిమలో వెన్నుముకను వెనక్కి వంచడం, వెన్నుపాముకు మాత్రమే కాక మిగిలిన శారీరక కండరాలకు కూడా మంచిది. ఈ విధంగా కండరాలలో సాగే స్వభావం ఏర్పడుకోవడం రతిక్రియకు చాలా ప్రయోజనకరం. ఈ వ్యాయామం వల్ల జీవశక్తి పెరిగి, రతిలో ఆసక్తి ఇనుమడింప చేస్తుంది. వృద్ధాప్య సూచనలను తగ్గిస్తుంది. చాలామందికి ఈ విధంగా శరీరాన్ని వెనక్కి వంచడం ఇష్టం ఉండదు. కానీ ఈ భంగిమలో తలభాగం టెన్షన్ నుండి ఫ్రీ అవుతుంది. ఛాతీని, ఛాతీ కండరాలను బయటకు తెరచుకునేలా చేస్తుంది. అలాగే మెడ కండరాలు కూడా వదులుగా మారతాయి. తుంటి భాగం ముందుకు పడచుకు వస్తుంది. ఈ భంగిమ లైంగిక క్రియల్లో రసికతను పెంపొందింపచేస్తుంది.

1. అరికాళ్ళను వెనక్కి పెట్టి, మోకాళ్ళపై నిలబడి, ఇరువురూ ఒకరికెదురుగా ఒకరు నిలబడాలి. పరస్పరం దగ్గర వుతూ, ఒకరి నడుము మరొకరు రెండు చేతులతో పట్టుకోవాలి. తొడలు, జననాంగాలు, ఎదురెదురగా దగ్గరగా అతుక్కుపోయినట్లు ఉండాలి. ఉదర భాగం, ఛాతీ దిగువ భాగం కూడా దగ్గరవ్వాలి. ఇద్దరూ మెడలను కొద్దిగా వంచి నుదురును ఆన్చుకుని, మామూలుగా శ్వాసిస్తూ గడపాలి.



2. మీ సహచరుడు నడుం పట్టుకోగా, మీ తుంటి భాగాన్ని ముందుకు తోయాలి. నడుము దగ్గర వెనక్కి వంచండి. క్రమంగా వీపునంతటినీ వెనక్కి పూర్తిగా సాధ్యమైనంత ఎక్కువగా వెనక్కి వంచాలి. చేతులను నమస్కార భంగిమలో పెట్టాలి. తుంటి, మోకాళ్ళు ఒకే సరళరేఖ పై ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. బరువును కాళ్ళకు, తొడలకు సమానంగా పంచాలి. వెనక్కి వంగినపుడు ఛాతీ కండరాలు, ముఖం, తలకండరాలు రిలాక్సుడుగా ఉంచాలి. ముఖ్యంగా దవడల వద్ద, కనుల చుట్టూ ఉన్న కండరాలను వీలయినంత ఎక్కువ రిలాక్సుడుగా ఉంచాలి.



3. ఇప్పుడు మీ సహచరుడి రెండు చేతులను మీ నడుము చుట్టూ బంధించమనండి. అతని చేతులపై బ్యాలెన్సు మెయింటైన్ చేస్తూ వీపును మరింత వెనక్కు వంచండి. మెడను కూడా వ్యతిరేక దిశలో అర్ధచంద్రాకృతిలో వంచాలి. తలను పూర్తిగా వెనక్కి వంచాలి. చేతులను నమస్కార భంగిమలను వదిలి వెనక్కి, కిందికి వంచాలి. శరీరాన్ని వెనక్కి ఉన్న పాదాలను అరచేతులతో తాకాలి. తుంటిని ముందుకు తోస్తూ మరింత వెనక్కి వంగే ప్రయత్నం చేయాలి. ఈ దశలో వెనక్కి వంగడం అసౌకర్యంగా ఉంటే నోటితో 'హా' అనాలి. ఊపిరితిత్తుల నిండా గాలిని పీల్చుకుని రిలాక్సుడుగా ఉండాలి. ఈ భంగిమలో కనీసం 10 సెకన్ల పాటు ఉండండి. తరువాత పాదాల వద్ద పిరుదులు ఆన్చి కూర్చుని రిలాక్స్ కావాలి. తలను కిందికి ఆన్చి మామూలుగా శ్వాసిస్తూ కాసేపు మౌనంగా గడపాలి. మరో పదిహేను సెకన్ల పాటు రిలాక్స్ అవ్వాలి. తరువాత ఇదే వ్యాయామం మీ సహచరుడు చేసేందుకు సహకరించండి.





**విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ**

**ఉపయోగించిన వెంటనే లాభం మొదలు**

**అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీఘ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.**

**08051768266, 09708054912, 08986128295**

## సమస్యలు - సమాధానాలు

**నా వయసు 19 సం॥లు. నా ఛాతి గురించి ఒక సమస్య నన్ను వేధిస్తోంది. అవుడవుడు నా ఛాతి నిటారుగా నిలబడుతోంది. స్నేహితురాళ్లు నన్ను గేలి చేస్తున్నారు. నేను సెక్సు గురించి ఎక్కువగా ఆలోచిస్తున్నానని, అందుకే ఇలా అవుతోందని అంటున్నారు. ఇది ఎంత వరకు నిజం ? దీనిని తగ్గించుకునే మార్గంలేదా ? దయచేసి చెప్పండి.**

యవ్వన దశలో హార్మోన్ల ప్రభావం చేత అనేక శారీరక మార్పులు ఏర్పడతాయి. ఇవ్వన్నీ కొత్తగా వుంటాయి కాబట్టి టీనేజి పిల్లలు కంగారు పడుతుంటారు. చుట్టూ వున్న వాళ్లు చేసే వ్యాఖ్యానాలకు మనసు పాడు చేసుకుంటారు. నీ విషయంలో జరుగుతున్నది ఇదే. హార్మోనుల ప్రభావం చేత, టీనేజి మగవారిలో తరచు అంగం స్థంభించడం, నల్గురిలో వున్నవుడు స్థంభన కారణంగా ఇబ్బందిగా అన్పించడం లాగనే నీ ఛాతి విషయంలో కూడా జరుగుతోంది. నువు ముందుగా గ్రహించాల్సింది, నీ శారీరక పరిస్థితి, నీ మానసిక స్థితి రెండూ చాలా పెర్ఫెక్ట్‌గా వున్నాయి. ఛాతి నిక్క బొడుచుకున్నట్టుగా వుండడం ఆరోగ్యకరమయిన ఛాతీ ఎదుగుదలను సూచిస్తోంది. అలాగే ఈ వయసులో తగిన పరిమాణంలో లైంగికాలోచనలు రావడం కూడా చాలా సహజమైన ప్రక్రియ. వాస్తవానికి ఇటువంటి పరిస్థితి వున్నందుకు యుక్త వయసులో వున్న ఏ ఆడ పిల్లయినా చెపకోవడానికి గర్వంగా ఫీలవుతుంది. ఐనా ఛాతి ఎత్తులు, చనుమొనలు ఎరక్ట్ కావటం, నీకు భరించలేనంత ఇబ్బందిగా వుంటే నీ ఉడువుల పట్ల కాస్త జాగ్రత్తగా వుంటే సరి. దళసరిగా వుండే టీ షర్టలను ఉపయోగించు. వదులుగా వున్న టాప్‌లను, చున్నీలను ఉపయోగించు. అలాగే, నీ సోషల్ యాక్టివిటీస్‌ను పెంచుకో. నీ సమ వయస్కులు ఎక్కువగా పాల్గొనే చోట్లకు వెళుతూ వుండు. అందువల్ల నల్గురితో కలసి గడపటం అలవాటయి, నీ అపియరెన్స్ మీద నీకున్న న్యూనతా భావాలు సమసి పోతాయి.

ఈ వారం కథ

# కృతజ్ఞత

ఆవేళ నాగపంచమి. పుట్టలో పాలు పోసి రావడానికి బయల్దేరింది రేణుక. ఇక ఇంటి గడప దాటుతుందనగా అమ్మమ్మ బలహీనంగా చెయ్యూపింది. 'ఇలారా!' అన్నట్లుగా.
బుద్ధిగా దరిచేరిన రేణుక, ఆమె చెప్తున్న మాటలు ఎక్కడో నూతిలోపల్నుంచి వస్తున్నట్లుంటే వినడానికి వీలుగా తలొంచింది. అమ్మమ్మ పెదవులు కదులుతూనే ఉన్నాయి.. వింటున్న సూచనగా రేణుక తలూపుతూనే వుంది. అదే సమయాన మా అమ్మా వాళ్లకు చేరువలోనే ఉంది. కోడలు పిల్ల, తల్లి మాట్లాడుకోవడం కేసి లేదు ఆమె దృష్టంతా 'మా అమ్మ ఇలా అయిపోయిందేమిటి? డెబ్భై ఏళ్ళు వస్తే మాత్రం మరీ ఇలా పూచిక పుల్లలా జవసత్వా లుడిగి, కూలిన తరువులా మంచాన్నే పడుండకుంటే, ఛలాగ్గా అటూ ఇటూ తిరుగాడుతూ ముదిమన వళ్ళూ, మనవరాళ్ళూ పుట్టేదాకా ఉండకూడదా..!'
ఈ స్వగతంతో తల్లి చీరను సర్దుతూ స్వేదం తుడుస్తూ ఆమె ఆపాదమస్తకాన్ని ప్రేమగా చూస్తోంది. చెప్పదలుచుకున్నదేదో చెప్పడం పూర్తయినట్లుంది. అమ్మమ్మ పెదవులు మూతపడ్డాయి. అక్కడి నుంచి కదిలి వెళ్ళి రేణుక అమ్మలక్కలతో కలిసి పుట్టలో పాలు పోసి, తిరుగు ప్రయాణం కట్టేసరికి ఇక్కడ ఇల్లంతా హాహాకారాలతో మారుమ్రోగుతోంది.
'ఇప్పుడే నన్నడిగి పాలు తాగావు కదమ్మా! రాత్రికి మళ్ళీ పాలు పట్టించుకోకుండానే పోయావా' అమ్మ శోకాలు పెడుతోంది. పరిస్థితి చూస్తూనే తట్టుకోలేక రేణుక అమ్మమ్మ మృతదేహంపై పడి భోరుమంది. రక్త సంబంధీకులెంతగా ఏడ్చి, పాశం వెళ్ళబోసుకున్నా గతించిన జీవి బ్రతికి రావడం కల్ల.
నాన్న, నేను లోలోనే విలపిస్తూ బంధుమిత్రాదులకు ఈ చావు కబురందించడంలో తలమునకలయ్యాం. రావలసిన వారంతా వచ్చేక, అమ్మమ్మ అంత్యక్రియలకు నడుం కట్టాం! అయిపోయింది.
అమ్మమ్మ చితిలో కాలి నుసిలా మారిపోయింది. మట్టిలో మట్టయింది. కొండెక్కిన తర్వాత దీపం చేరేది దైవ సన్నిధికే! దేహం చాలించిన అమ్మమ్మ చేరింది ఆ సన్నిధికే!
తను కనుమరుగయినా ఇంట్లో పటం పెట్టుకొని పూజించాల్సినంత విలువైన మూర్తి! మా అమ్మకు జన్మనిచ్చి ఆమెకు ప్రేమపాత్రురాలయితే, రేణుక నా అర్ధాంగి కావడానికి ఇంట్లో వారితో శతపోరి నా కోరిక నెరవేర్చిన రూపేణా నాకూ చిరస్మరణీయురాలు!
ముదిమితో ఎన్నాళ్ళని కృంగి, కృశించి అన్నీ మంచాన్నే దుర్గంధ భూయిష్టంగా! ఆ నరకయాతనలు చూడలేకపోయే వాడిని! వీలయినంత త్వరలో తను తనువు చాలిస్తేనే సుఖపడ్డట్టని తలపోసేవాడిని. ఆమెను తీసుకు పొమ్మని దేవుళ్ళకు మొక్కేవాడిని, నిజం చెప్ప కేం, పరమాత్మ నా మొర ఆలకించాడు.
'పోయినోళ్ళందరూ మంచోళ్ళు..' అన్నాడు మనసు కవి ఆత్రేయ. అది అక్షర లక్షల మాట.
అన్నట్లు శుభప్రదమైన నాగుల పంచమి నాడే అమ్మమ్మ పోతూ రేణుక చెవిలో ఊదిన తారకమంత్రం 'మీరు చేసుకున్నట్లే మీ సంతానానికి ఆదర్శ వివాహాలు చెయ్యాల్సొస్తే వెనకాడకండి! డబ్బు శాశ్వతం కాదని తెలియకనే మీ అత్త ఆడంబరాలకు పోతుంటుంది. ఆమెకు నువ్వంటేనే గిట్టదు. ఈ మాత్రమైనా నేనున్నాననే నిన్ను ఆడిపోసుకోదు. అంతో ఇంతో వెనుకంజ వేస్తుంది. ఇరుగు పొరుగున ఆస్తిపాస్తులతో మెట్టినింట దిగే కొత్త కోడళ్ళను చూస్తూ సహించలేదు. ఆ ఉక్రోషాన్ని చిరుబుర్రుల ద్వారా నాపై ప్రదర్శిస్తుంటుంది. నేను పోయిన మరునాడే మీ ఆలుమగలు వేరు కాపురం పెట్టండి!' తను పోయిన వారం తర్వాత ఈ సంగతి గాద్గదికంగా



రేణుక చెప్పుకొచ్చింది.
దీపం కొడిగట్టే ముందు ఒక వెలుగు వెలుగుతుంది! అలాగే ఒక బాల్చీ తన్నేస్తుందనగా అమ్మమ్మ వెలకట్టలేని ధర్మబోధ చేసింది. నా తరువాతి తరానికి ఆమె దేవత!
'ఏమండీ! మనకు ఆడపిల్ల పుట్టిన పక్షంలో దానికి అనసూయమ్మ అనే పేరు పెడదాం. మీరేమంటారు?' 'నేనేమంటాను' కృతజ్ఞత కలిగిన మానవ జన్మ నిజమైన మానవత్వం ఆపాదించుకున్నది! రేణుక కేసి ఆప్యాయంగా చూస్తూ అంగీకార సూచకంగా తలపరికించాను.

– వేలూరు మునుస్వామి

---

(11 పేజీ తరువాయి)

సాయంతో పరుగులు తీస్తుంది. పైగా దీని ముందు ఒక తీగ ఉండి, దాన్ని కంప్యూటర్‌కు అమరుస్తారు. చూడటానికి మౌస్ (చుంచు, చిట్టెలుక)లాగా ఉంటుంది కనుక దీనికి ముద్దుగా మౌస్ అని పేరు పెట్టారు. అంత పెద్ద కంప్యూటర్‌ని ఇంత చిన్న మౌస్‌తో పని చేయించడం ఆశ్చర్యమే. చుంచు చిన్నదిగా ఉన్నా ఇంట్లో పెద్ద అల్లరి చేస్తుంది. కీ బోర్డు అవసరం లేకుండానే మౌస్‌తో కంప్యూటర్‌ని ఎలా పని చేయిస్తారంటే.. మౌస్‌ని కంప్యూటర్‌కి అమర్చి, చతురంగా ఉండే చిన్న కంప్యూటర్ పేడ్‌పై చేతితో కదిఇస్తూ, దానిపై చూపుడు వేలితో నొక్కి సందేశాలు ఇస్తుంటే, వాటిని కంప్యూటర్ గ్రహించి, విశ్లేషించి మనం కోరిన విషయాలను తెరపై చూపుతుంది. రకరకాల రంగుల్లో మనం కోరిన బొమ్మలు, గ్రాఫులు, డిజైన్‌లు వేయవచ్చు. దీనివల్ల ఆఫీసు పనులు ఎంతో సులువు అయ్యాయి. కలం కాగితంతో చేసే పనులన్నింటినీ మౌస్‌తో కంప్యూటర్‌లో చేయవచ్చు. కంప్యూటర్లో వింతలు, జవినోదాలు మరెన్నో ఘనకార్యాలు చేయించేది పిడికెడంత చిన్న పరికరం మౌస్ కావడం ఆశ్చర్యమే. సాధారణంగా మౌస్‌లో మూడు బటన్లు ఉంటాయి. ఆ బటన్ల సాయంతోనే మనం ఇచ్చే సూచనలను కంప్యూటర్ అందుకుంటుంది.

– భూపతి రామారావు

# కాకరకాయ బగార

**కావలసిన పదార్థాలు :**
లేత కాకరకాయలు - ఒక కిలో



ఉల్లిపాయలు - నాలుగు
ఎండుమిర్చి - 10
లవంగాలు - నాలుగు
చింతపండు - తగినంత
చిన్న కొబ్బరి ముక్క - ఒకటి
నూనె - సరిపడినంత
పసుపు - అవసరమైనంత
అల్లంముక్క - చిన్నది
వెల్లుల్లి - 10 రేకలు
ధనియాలు - రెండు టీస్పూన్లు

**తయారు చేసే విధానం :** కాకరకాయలను కడిగి పై తోలును కొంత తీసేయాలి. తర్వాత కాకరకాయలను నాలుగు చీలికలుగా చేసుకోవాలి. అల్లం, వెల్లుల్లి, చింతపండు, కొబ్బరి, ఎండుమిర్చి, ఉల్లిపాయలు ఇతర మసాలా దినుసులు కలిపి గ్రైండర్‌లో వేసి రుబ్బుకోవాలి. పొయ్యిమీద మూకుడు పెట్టి బాగా కాగిన తరువాత నూనెపోయాలి. ఈ ముద్దను నూనెలో వేసి వేయించి అందులో కాకరకాయలు వేయాలి. ఉప్పు, పసుపు, వేసి కొంచెం నీళ్ళు పోసి తగినంతగా ఉడకనివ్వాలి. ఈ సమయంలో అవసరమైనంత చింతపండును జత చేయాలి. అన్నీ సమానంగా ఉన్నాయో లేదో రుచి చూసి కిందకి దింపుకోవాలి.

# రిబ్బన్ పన్నీర్



**కావలసిన పదార్థాలు :**
పనీర్ - 200గ్రా
వెల్లుల్లి - 10 గ్రా
మైదా - 100 గ్రా
టమోటాసాస్ - 3 టీస్పూన్లు
కారం - పావు టీస్పూను
ఉప్పు - తగినంత
రిఫైన్డ్ ఆయిల్ - వేయించడానికి సరిపడినంత
పాలు - 2 కప్పులు
అజినోమాటో - చిటికెడు
కార్న్‌ఫ్లోర్ - 50 గ్రాములు

**తయారుచేసే విధానం :**
పన్నీర్‌ను రెండున్నర అంగుళాల పొడుగు వుండేట్లుగా ముక్కలుగా కోసి ప్లేటులో అమర్చాలి. వాటిపైన టమోటాసాస్, సన్నగా తరిగిన వెల్లు,, కారం, ఒక టీస్పూన్ కార్న్‌ఫ్లోర్, ఒక టీస్పూన్ మైదా కలిపి పదినిమిషాలు ఉంచాలి. ఒక గిన్నెలో కార్న్‌ఫ్లోర్, మైదా పాలు కలిపి జారుడు పిండిలా తయారు చేయాలి. తరువాత తగినంతుప్పు, అజినోమాటోవేశాక - కొంచెం వేడిచేసిన మూకుడులో గరిటెడుపిండి పలుచని అట్టులాపోసి మళ్ళీ స్టవ్ మీద పెట్టి ఉడికిస్తే పాన్ కేక్ తయారవుతుంది. ఈపాన్ కేక్ రిబ్బన్‌లోలూజ్‌గా చుట్టి, వేడి నూనెలో ఎర్రగా ఫ్రై చేస్తే సరి.. రిబ్బన్ పనీర్ సిద్ధం. దీన్ని ఏ సాస్‌తో తిన్నా రుచిగానే వుంటుంది.

### పెరుగులో దాగున్న అందం..

ప్రతి రోజు మనం తీసుకునే ఆహారంలోనే అందమైన ఆరోగ్యం దాగుంది. ఇందులో పెరుగు దివ్యౌషధంలా పనిచేస్తుంది. పెరుగులోని గుణాలేంటో తెలుసుకుందాం..
ప్రతి రోజూ పెరుగు తీసుకుంటుంటే శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి జబ్బులు రాకుండా అడ్డుకుంటుంది.
పెరుగులో వాము కలుపుకుని సేవిస్తే మలబద్ధం తగ్గి ఉపశమనం లుగుతుంది.
వేసవి కాలంలో పెరుగుతో చేసిన మజ్జిగ లేదా పెరుగులో చక్కెర కలుపుకుని లస్సీలాగా తీసుకుంటే శరీరంలో వేడి తగ్గి రిలీఫ్ వుంటుంది.

# జిహ్వా వహ్వా

## రైస్ పరోట

**కావలసిన పదార్థాలు :**
అన్నం - రెండు కప్పులు
గోధుమ పిండి - అరకప్పు
పచ్చిమిర్చి - నాలుగు



ఉప్పు - తగినంత
అల్లం - చిన్న ముక్క

**తయారు చేసే విధానం :** చెప్పినవన్నీ అన్నంలో బాగా కలిపి ఆ మిశ్రమాన్ని పరోటాలుగా ఒత్తుకోవాలి. తగినంత నూనె వేసి పెనం మీద వేయించాలి. బాగా కాలే విధంగా రెండు వైపులా వేయిస్తే పరోటాలు తయారైనట్లే.

## ఆలూ టిక్కా

**కావలసిన పదార్థాలు :**
ఉడికించిన బంగాళ దుంపలు - 3
బ్రెడ్ - రెండు స్లైసులు
పచ్చిమిరపకాయలు - 2
కొత్తి మీర - కొద్దిగా
కారం - కొద్దిగా
ఉప్పు - కొద్దిగా



**తయారు చేయు విధానం :**
బంగాళ దుంపలను మెత్తగా చిదిమి అందులో పచ్చి మిరపకాయలు, కొత్తిమీర కారం, ఉప్పు అన్ని వేసి బాగా కలుపుకోవాలి. బ్రెడ్ స్లైస్‌లను నీళ్ళలో ముంచి తీసి, నీటిని పిండేయాలి. ఆ మెత్తని బ్రెడ్డుని పై మిశ్రమంలో కలిపి దీనితో టిక్కాలను చేసి, పెనం మీద నూనె వేసి, వేయించాలి. సాస్ లేదా చట్నీతో తింటే ఎంతో రుచిగా వుంటుంది.

నిజం It's True CRIME STORY

# నన్నూ చంపేయ్

సెంట్రల్ జైలు.. విజిటర్స్ టైమ్‌లో దాదా విక్రమ్‌ను కలవడానికి ముగ్గురు కాలేజీ అమ్మాయిలు వచ్చారు. విక్రమ్ జైలులో ఉన్నప్పుడు తనవారిని తప్ప వేరెవ్వరినీ కలవడానికి పెద్దగా ఇష్టపడడు. కాలేజీ అమ్మాయిలు రావడంతో తనతో ఏ పని పడి వచ్చారా అని ఆలోచిస్తూ ఆ గదిలోకి వచ్చాడు. వారి మధ్య ఇనుప చువ్వలు అడ్డంగా ఉన్నాయి.

“దాదా విక్రమ్ కిరాయి కోసం మా నాన్న అమరేంద్రను చంపావు. ఆ బెంగతో మా అమ్మ చనిపోయింది. మిగిలింది ఒక్కదాన్ని. నా ఆస్తులతో నా చదువులో నేనున్నాను. ఈ రోజు నా ఆస్తులను నాకు తెలియకుండానే అమ్మేస్తున్నాడు మా నాన్నను నీచేత చంపించిన రజ్జా భాయ్. ఇంతవరకు నా ఆస్తులను చూసి నా బంధువులు నా చదువుకోసం అప్పు ఇచ్చేవారు. వారు ముఖం చాటేసారు. నేను ఈ రోజు ఫీజులు, మెస్‌బిల్లు కట్టలేని స్థితిలో ఉన్నాను. నాకు చావాలని ఉంది. మా నాన్నను చంపిన చేతులతో నన్ను చంపేయ్' అర్థించింది ముగ్గురిలో సురేఖ.

విక్రమ్ భృకుటి ముడిపడింది. 'నీ ప్రోగ్రెస్ రిపోర్టు నీ వద్ద ఇప్పుడు ఉందా?' ఆమె హ్యాండ్‌బ్యాగ్‌ను చూస్తూ అడిగాడు. వెంటనే చూపింది. రిపోర్టు చూస్తుంటే అమ్మాయిలు అవాక్కయ్యారు. కిరాయికి ఎవరినైనా చంపే దాదాకు చదువుల గురించి ఏమి తెలుసు అని అనుకున్నవారి ఆలోచనలపై నీళ్ళు జల్లాడు.

'నా ప్రోగ్రెస్ చూసావు. నీ చేతులతో చంపేయ్. నీకు పెరోల్ శాంక్షన్ అయిందని అక్కడ చెప్పుకుంటుంటే విన్నాను. నా సెల్ నెంబర్ ఇస్తా. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను. ఇటు నా తల్లిదండ్రులను పోగొట్టుకొని అటు చదువు సాగక ఇక నేనెందుకు బతకాలి?' అని కళ్ళనీళ్ళతో మరోసారి చంపమని కోరింది.

'ఈ దాదా కిరాయికి చంపేవాడైనా నమ్మే వృత్తిని ఆరోజు చేసాడు. ఈరోజు దాని వెనుక అనేక నేరాలు జరిగితే చూస్తూ ఊరుకోవడు. ఏదీ నీ సెల్ ఇవ్వు' అని అడిగి తీసుకున్నాడు.

'ఆ రజ్జా భయ్యా అప్పుడప్పుడు ఫోన్ చేసి ఇక నీవు ఏ రెడ్‌లైట్ ఏరియానో చూసుకోవడమే ఆలస్యం అని హెచ్చరిస్తున్నాడు' చెప్పి బావురుమంది.

విక్రమ్ రింగ్ చేసి ఫోన్ చెవికి అదిమాడు. అవతలనుంచి 'ఓ సురేఖా నీ నుంచి ఇలా ఫోన్ వస్తుందని అనుకోలేదు. ఏమిటి కథ. నన్ను కలవాలని ఉందా?' అవతలి వైపు నుంచి నవ్వుతూ అడిగాడు రజ్జా భయ్యా.

'ఏరా నీకు కాలేజీలో చదువుకునే అమ్మాయితో పరాచికాలా? బేవకూఫ్ ఆనాడు అమరేంద్రను నీ వ్యాపారలావాదేవీల్లో చంపాలనుకున్నావు. పెద్ద మొత్తానికి ఒప్పుకొని చంపేసాను. ఆ తరువాత మొత్తం నా మీద వేసుకుని జైలులో కూర్చున్నాను. నీవు అమరేంద్ర కూతురు పట్ల నీచంగా ప్రవర్తిస్తున్నావు. ఇంతవరకు ఆ అమ్మాయికి తెలియకుండా నీవు అమరేంద్ర నీకు రాసిచ్చినట్టు దొంగ పత్రాలతో వారి ఆస్తులను అమ్మేస్తున్నావు. అమ్మాయికి అడుగడుగునా అడ్డంకిగా తయారయ్యావు. మూడు రోజుల్లో నేను బయటికి పెరోల్ మీద వస్తున్నాను. ఈలోగా మొత్తం ఆమె ఆస్తులు యధాతథంగా ఉండాలి. లేకుంటే అమరేంద్ర ను చంపినట్టే నిన్ను కత్తితో కండగా నరికేస్తాను'.

'ఆ చోక్రీ నీ వద్దకు వచ్చిందా నిన్ను కిరాయికి కుదుర్చుకుందా అంతకంటే ఎ క్కువ కిరాయి ఇస్తాను'.

'నోర్మూయ్ చదువుకున్న పిల్లదానికి మన కిరాయిలు ఏమి తెలుస్తాయి. వారి మనస్సులు తెల్ల కాగితాలు. వారిని మానసికంగా హింసించరాదు. నీవు ఆమెను పదే పదే ఏమేమో అంటున్నావు. నేను ఇప్పుడు విన్నాను. ఈ విక్రమ్ గురించి నీకు తెలిసింది చాలా తక్కువ. రెండో వైపు నా గురించి తెలియదు. ఇప్పుడు ఆమె కాలేజీకి వెళ్ళేలోపు ఆమె ఫీజులు, మెస్ బిల్లులు కట్టేసేయ్. ఆమె కు తెలియకుండా అమ్మిన ఆస్థులు అన్నీ యధాతథంగా ఉండాలి. మరి ఆ అమ్మాయి నన్ను వెతుక్కుంటూ రాకూడదు. ఈ క్షణం నుంచి నా మనుష్యులు నీతో టచ్‌లో ఉంటా రు. నా మాటలను పట్టించుకోకపోతే ఈ రాత్రిలోగా నిన్ను చంపేస్తాను. పులి బందిఖానాలో ఉన్నా బయట ఉన్నా ఒక్కటే'.

ఆ మాటలు వింటున్న ముగ్గురు అయోమయంగా చూసారు. సెల్ తిరిగి ఇచ్చేసి 'మరి నా గురించి రావద్దమా! మీ పని అయిపోతుంది. నేనున్నా లేకపోయి మరి ఆ రజ్జా భయ్యా వల్ల ఎలాంటి కీడు జరగదు. అమరేంద్రను చంపినందున ఆ వెనుక మీ కుటుంబం ఇలా అయినందుకు బాధపడుతున్నాను' అని చెప్పి వెళ్ళిపోయాడు. ఆ ముగ్గురూ చేష్టలుడిగిపోయి సెంట్రల్ జైలులోంచి వెలుపలికి వచ్చి ఆటో ఎక్కి కాలేజీ చేరినవరకు ఏమీ మాట్లాడుకోలేక పోయారు.

ఊహించని విధంగా కాలేజీ ఔట్‌గేట్ వద్ద పెద్ద వ్యాన్ ఆపి బయట రజ్జా భాయ్ నిలబడి ఉన్నాడు. అతడు సురేఖను చూడగానే 'జరిగిందేదో జరిగిపోయింది. మరెప్పుడూ దాదా విక్రమ్‌ను కలిసి నా మీద చాడీలు చెప్పకు. అతడు చాలా ప్రమాదకారి. నీకు అంతమంచిది కాదు అని చెపపాడు. నీ చదువుకు మొత్తం ఈ కాలేజీలో చెల్లించాల్సినవి చెల్లించేసాను. నీ ఆస్తులు యధాతథంగా ఉండేట్టు చేస్తాను. నీ జోలికి రాను'.

సరిగ్గా అప్పుడే నల్ల అంబాసిడర్‌లో గూండాలు దిగారు.

'ఏయ్ రజ్జా భాయ్ నువ్వు గూండా గిరి చేస్తున్నావా? దాదాను కలుసుకుని వస్తున్నాం.



నువ్వెవరో చదువుకునే పిల్లదానికి నరకం చూపిస్తున్నావట. దాదా ఏమి చెప్పాడో అవన్నీ చేసెయ్. నీకు టచ్‌లో ఉంటాం. తోక జాడించావో నిన్ను ఇలానే రోడ్డు మీద అడ్డంగా నరుకుతాం. ఆడపిల్లల మీద నీ ప్రతాపమా?' గూండాల్లో ఒకడు తీవ్రంగా హెచ్చరించాడు.

'మీతో మాట్లాడతాను తర్వాత కలుద్దాం' అని ఏదో అనాలని రజ్జాభాయ్ వారితో అన్నాడు.

'అరే చుప్ బద్మాష్ నీతో మాటలా? రేయ్ అటు దాదా ఆర్డర్స్ నీకున్నాయ్. మాతో కలవడం కాదుబే. నీకు చెప్పింది చేయ్. మేము డబ్బు కోసం ఏదైనా చేయడం ఎలా ఉంటుందో నీకు బాగా తెలుసు. అలాగే మేం ఎంతిచ్చినా చేయనివి ఉంటాయి. ఈ రెండోదే ఈ ఆడపిల్ల వ్యవహారం' అని చెప్పి ఎలా వచ్చారో అలానే వెళ్ళిపోయారు.

రజ్జా పక్కనే ఉన్న అతడి ఫ్రెండు గూండాలతో ఎందుకొచ్చిన పేచీలు. వాళ్ళు చికెన్ తినకుండానే బొమికెలు మెడలో వేసుకుంటారు. వారికో నీతి నిజాయితీ ఇలానే ఏడుస్తాయి. ఆడపిల్ల వ్యవహారంలో కూడా వారు నీమీద హింసతో చంపుతామని బెదిరిస్తూనే చక్కబెడుతున్నారు' అని చెప్పి భుజం తట్టారు.

సురేఖ ఆశ్చర్యంగా కాలేజీలోకి వెళ్ళిపోయింది.

– యర్నాగుల సుధాకరరావు,
ఫోన్: 9985265313

భవిత


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ – గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్– 8143383814

www.padmajaastro.com




# పుణ్యకర్మలతో శుభ ఫలితాన్ని పెంచుకోవచ్చు

పరిహార ప్రక్రియలు పాటిస్తే జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొనే శక్తి పొందగలం. అందుకే జపం, దానం, హోమం, శాంతి, దేవాలయ దర్శనం, రత్నధారణ గురించి గత వారం తెలుసుకున్నాం. ఇవి చేయడానికి ముందు మరికొన్ని విషయాలు తెల్సుకొని అప్పుడు పాటించ డం మంచిది.

భాః అంటే కాంతి. కాంతి విజ్ఞానానికి, ఆనందానికి, పరమాత్మకు సంకేతం. దానియందు ప్రీతిగల వారే భారతీయులు. కర్మ సిద్ధాంతం అంటే (ఈ జన్మలో్ కాని పూర్వ జన్మలో కాని) తాను చేసిన పనికి ఫలితం తానే అనుభవించాలి అని కొందరి భావన. కాని చేసిన కర్మకు ప్రతిఫలం అనుభవించటం సార్వత్రిక నియమం కాదు.

అప్పు చేసినవాడు తీర్చకపోతే జైలుకు వెళ్ళటం కర్మఫలితంగా భావిస్తే 'తీర్చటం' అనే ప్రక్రియ జైలుకు పోకుండా కాపాడుతుంది. అంటే పూర్వం చేసిన కర్మను అనుభవించటం ఒక మార్గమైతే దానిని నిరోధించటం కోసం మరో కర్మ చేయటం ఇంకో మార్గం. కాగా జాతకం లో ఉన్నది తప్పక అనుభవించాలి అనే భావన సరైంది కాదు. బృహజ్జాతక వ్యాఖ్యాత భట్టోత్పలుడు 'జాతక ఫలితాన్ని అనుభవించుటే తప్పనిసరి అయితే దానిని తె లుసుకోవటం వ్యర్థం. భావి ఫలితాన్ని ముం దుగా తెలుసుకోవటం చేత, క్రియాశీలత లో పించడం భావి దుష్ఫలితాన్ని ముందుగా రాబో యే కోసం ఇప్పటి నుం డి దుఃఖించడం అనే నష్టాలుండడం వల్ల జాత క ఫలితం తెలుసుకోవడమే నష్టప్రదం అవుతుంది. శాస్త్ర ప్రయోజనం అది కాదు. ఒక జాతకంలో శుభ ఫలితాన్ని తెలుసుకొని దానికి అనుగుణమైన కృషి చేయటం ద్వారా ఫలితాన్ని సంపూర్ణంగా సాధించవచ్చు. విశేషించి దానాదికములైన పుణ్యకర్మల ద్వారా శు భ ఫలితాన్ని పెంచుకోవచ్చు. దుష్టఫలితాన్ని ముందుగా తెలుసుకోవటం ద్వారా దానికి వ్యతిరేక దిశలో ప్రయత్నించి దుష్టఫలితాన్ని జయించవచ్చు. లేదా తగ్గించుకోవచ్చు. ఆ దోష ప్రాబల్య శాతాన్ని గమనించి దాన్ని జయించడం శక్యం కాని పక్షంలో దానికి సిద్ధపడి తన జీవన గమనంలో అనుగుణమైన మార్పులు చేసుకోవచ్చు' అని వివరించాడు.

కర్మ ఫలితం ఉంటుంది. అది దుష్టమైనదైనపుడు దాని నివారణకు చేసే కర్మకూ ఫలితం ఉంటుంది. కర్మను కర్మచేతనే జయించాలి. పూర్వం చేసిన కర్మను దానివల్ల వచ్చే ఫలితాన్ని అదృష్టమని, దైవికమని పిలుస్తుంటారు. 'విహన్యాద్దుర్బలం దైవం పురుషేన విపశ్చితా' అనే వ్యాసుని వచనం పూర్వకర్మను ప్రస్తుత కర్మచే జయించవచ్చనే అభిప్రాయాన్ని బలపరుస్తుంది. మనమిదివరలో చేసిన కర్మననుసరించి మన జననం సంభవిస్తుంది. మన జననం మన చేతిలో లేదు కానీ అప్పటి గ్రహస్థితి పూర్వకర్మకు అనుగుణంగా ఉంటుంది. ఆ గ్రహ స్థితి ప్రభావం కాలక్రమంలో దశాక్రమాన్ననుసరించి ఆయా భావనలను ప్రేరేపిస్తుంది. ప్రేరేపించబడిన భావనకు స్పందించిన వ్యక్తి తన భావాలను అనుసరించి ప్రవర్తించకుండా శాస్త్రం, సామాజిక న్యాయం, అనుభవం ఆధారంగా చేసుకొని వివేకంతో ప్రవర్తించి మంచిని పెంచుకోవడం, చెడును తొలగించుకోవడం చేయవలసి ఉంటుంది.

దిష ఫలితం సిద్ధంచే సమయాన్ని జాతకం తెలుపుతుంది. దానిని ముందుగా గుర్తించడం ద్వారా దానిని జయించే అవకాశా న్ని జాతకం కల్పిస్తుంది. 'యదుపచితమన్య జన్మని శుభ శుభం తస్య కర్మణః పంక్తిం వ్యం జయతి శాస్త్రమేతత్ తమసి ద్రవ్యాణి దీపమేవ' అన్నారు వరాహమిహిరుడు. పూర్వ జన్మ లో చేసిన శుభాశుభ కర్మల ఫలానుభవ కాలాలాను ఈ శాస్త్రం సూచిస్తుంది. చీకటిలేని వస్తువులను దీపం సహాయంతో గుర్తించినట్లుగా కలుగబోయే శుభాశుభాలను జాతకం ద్వారా గుర్తించి అనుకూ ల వ్యతిరేక ప్రక్రియల ద్వారా జీవితాన్ని సుఖవంతం చేసుకోవటానికి ఈ శాస్త్రం సహకరిస్తుంది.

కర్మ 3 విధాలు. ప్రారబ్ధం, సంచితం, ఆగామి. ప్రారబ్ధం అంటే – పూర్వజన్మలో మనం చేసిన కర్మకు ఫలితం అనుభవించడం. ప్ర–ఆరబ్ధం... ఇంతకు ముందే ఆరంభింపబడింది. దానిని జయించశక్యం కాదు. విడిచిపెట్టిన బాణం మార్గాన్ని మళ్ళించడం అంత సులభం కాదు.

సంచితం.. సంచితకర్మ అంటే పూర్వం చేసినది, నిల్వ ఉండడం. ఆగామి అంటే రాబోయే కాలంలో పరిపక్వమయ్యేది. మన సత్ప్రవర్తన ద్వారా ఆగామిని మంచిగా మలచుకోవచ్చు. మన ప్రతిక్రియల ద్వారా దుష్టమైన సంచిత కర్మను తొలగించుకోవచ్చు. దుష్టదశ వచ్చే వరకూ ఆగి దుష్టఫలితాన్ని అనుభవించడం ప్రారంభించిన తర్వాత దాన్ని తొలగించుకోవడం అనేది అనారోగ్యం వచ్చాక మందు పుచ్చుకోవడం లాంటిది. జాత కం ద్వారా రాబోయే దుష్టఫలాన్ని ముందుగా గుర్తించి అష్టమవర్గ ద్వారా దాని శాతాన్ని గుర్తించి దుష్టఫలితానికి వ్యతిరేకంగా మనం చేయవలసిన కృషిని అంచనా వేసుకొని ఆధ్యాత్మిక లౌకిక ప్రయత్నాల ద్వారా కృషి చేసి దుష్ఫలితాన్ని అధిగమించవచ్చు. ఉదాహరణకి నిన్న ఒక వ్యక్తి మనం కొట్టాం. ఈ రోజు అతను మనని కొట్టేందుకు 10 మం దిని వెంటేసుకు వస్తున్నాడు. ఈ విషయా న్ని ముందుగా తెల్సుకుని మనం అతని చేతిలో దెబ్బలు తినటం తప్పనిసరి అని తెలిస్తే మూ డు విధాలుగా దానిని అధిగమించవచ్చు.

1. అతను ఎన్నింటికి వస్తున్నాడో తెలుసుకొని అతను వచ్చే ముందే అతనికన్నా ఎక్కువ బలగంతో వెళ్లి క్షమాపణ కోరడం ఒక మార్గం.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : ..............................

**పుట్టిన తేదీ** : ..............................

**పుట్టిన సమయం** : ........................

**పుట్టిన వూరు (మండలం)** : ..............

**ప్రశ్న** : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత'

'సూర్య' ఆదివారం

*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్–33, ఫ్యాక్స్: 040 2360 0024*

sunday@suryaa.com

జాతకంలో అన్ని దుష్టఫలితం శాతాన్ని గమనించి దానాదుల ద్వారా దానికన్నా ఎక్కువ పుణ్యాన్ని సంపాదించి గతంలో తాను చేసిన అపరాధాలను క్షమించమని ప్రార్థించేటువంటిది ఇది. దీనిలో సాత్వికత, ప్రశాంతి ఉన్నాయి.

2. ఎదుటివాడు 10మందితో వస్తే అతన్ని జయించే విధంగా ఇంకా ఎక్కువమందితో వెళ్లి ఎదరించడం ఇంకో పద్ధతి. జాతకంలో దుష్టసమయాన్ని గుర్తించి లౌకకమైన కృషిని పెంచి దుష్టఫలితాన్ని అదిగమించే ప్రయత్నం చేయ డం ఇలాంటిదే. దీనిలో ఉద్రేకం, కొంత దెబ్బలు తగలడం వంటి నష్టాలు కూడా ఉన్నాయి.

3. అతను వచ్చే సమయానికి అతనికి కనిపించకుండా దాక్కోవడం. దీనిలో మానసిక భీతి, ఆందోళన ఉన్నాయి. మనకు జాతకంలో వచ్చే దుష్టసమయాన్ని గుర్తించి నూతన ప్రయత్నాలు చేయకపోవడం. దీనిలో అశాంతి, దుఃఖ భావన, నిరుత్సాహం ఉంటాయి. ఆ విధంగా చేసే 3 ప్ర క్రియల లోనూ 'రాబోయే దుష్టఫలితాన్ని ముం దుగా గుర్తించగలగడం తప్పనిసరి. జాతకం ఒక్కటే మార్గం కాగా కర్మ సిద్ధాంతానికి అనుగుణంగా జాతకం ద్వారా మన జీవితాన్ని సుఖమయం చేసుకునే అవకాశాలను జ్యోతిష శాస్త్రం అనే కరదీపిక చూపుతోంది. కనుక మన జాతకంలో రాబోయే చెడ్డ సమయాన్ని కానీ, నడుస్తు న్న చెడ్డ సమయాన్ని గాని గుర్తించి (ఏమి చేసినా కలిసి రావటం లేదు, సమస్యలు, చిక్కులు, డిప్రెషన్ మొదలైన సమస్యలు ఏవైనా సరే) జాతకా న్ని వేయించుకొని (మన తలరాతలు మార్చే శక్తి ఈ శాస్త్రానికి లేకపోయినా ఏ సమయంలో ఏ జాగ్రత్తలు తీసుకొని ఆపదల నుంచి, ఇబ్బందుల నుంచి బయటపడేయించే పరిస్థితులు మనకు కల్పిస్తుంది. చీకటిలో టార్చ్‌లా పడవకి చుక్కానిలా.. మనిషికి మార్గాన్ని నిర్దేశిస్తుంది). దానికి తగిన పరిహారాలు 'జపం, దానం, హోమం, శాంతి, ఓషధులు, రత్నధారణ, మొక్కల పెంప కం, దేవాలయ దర్శనం, మంత్ర జపం' మొదలైనవి పాటిస్తూ.. వాస్తు పరంగా చిన్న చిన్న మార్పు ల్ని చేసుకొని జీవితాన్ని ఆనందకరంగా మార్చుకోగలరు.

జ్వరం వస్తే డాక్టర్ దగ్గరకు వెళ్ళి మం దు వేసుకున్నట్టే ఏదన్నా సమస్యలు వస్తే జ్యోతిష్కుని సంప్రదించి పరిహారాలు పాటించి ఉపశమనం పొందవచ్చు.

# శతమానం భవతి

మా బాబు విద్యామణి పుట్టినరోజు
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...
ఆయురారోగ్యాలులతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదిస్తూ...
తల్లిదండ్రులు: గిరిజావ్యాస్, రాజునాయక్,
గ్రా॥ ఏటూర్‌నాగారం
వరంగల్ జిల్లా



మా పాప స్నేహ కు
జన్మదిన శుభాకాంక్షలు
తెలియజేస్తూ...
ఆయురారోగ్యాలులతో ఉన్నత
శిఖరాలు అధిరోహించాలని
ఆశీర్వదిస్తూ...
అమ్మానాన్నలు: బొడ్డ
పావని, మల్లారెడ్డి, ప్రణిత్‌రెడ్డి,
బాబాయ్, పిన్ని: నర్సింహారెడ్డి,
నందిని, తాత: గాంధీరెడ్డి
గ్రా॥ పెద్దమంగళవారం
రంగారెడ్డి జిల్లా.



మా బాబు రోషన్
పుట్టినరోజు
జరుపు కుంటన్న
శుభసందర్భంగా
శుభాకాంక్షలు
అందజేస్తూ...
తల్లిదండ్రులు: మోహరాన్,
జాఫర్ సాదిక్
గ్రా॥ పరుచూరు,
ప్రకాశం జిల్లా





మా పాప పండుకు
జన్మదిన శుభాకాంక్షలు
తెలియజేస్తూ...
ఆయురారోగ్యాలులతో ఉన్నత
శిఖరాలు అధిరోహించాలని
ఆశీర్వదిస్తూ...
అమ్మానాన్నలు: రాణి, రాజన్న
గ్రా॥ చెన్నరావుపేట,
ఖమ్మం జిల్లా

మా బాబు రవనిత్
పుట్టినరోజు
జరుపు కుంటన్న
శుభసందర్భంగా
శుభాకాంక్షలు
అందజేస్తూ...
తల్లిదండ్రులు: శైలు,
నవనీత్ పాండే
గాంధీనగర్,
కాగజ్‌నగర్.



# సంఖ్యాలజీ

విజయవాడకు చెందిన గుర్నాథం అనే వ్యక్తి 28 సంవత్సరాల క్రితం చూపు కోల్పోయిన వ్యక్తికి మారు పేరులో రెండక్షరాల మార్పు చేసిన కొద్ది నెలల్లోనే చూపు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. అది నిజమేనా?

– ఎం.సెల్వమణి

అవును. గుర్నాథంగారి చిన సోదరుడు శంకర్ గుర్నాథంకు అన్ని పనులు చేసి పెట్టేవారు. తన శరీర సౌష్ఠవం సరిలేక అలా సేవలు పొందారు. నేనిచ్చిన కోర్సును కూడా శంకర్ రాసేవారు. నా దగ్గరకు వచ్చినప్పుడు తన సోదరులు ముగ్గురూ వచ్చారు. వారికి సహకరించారు. పేరులో మార్పు చేసి కోర్సులు రాసే కొలదీ వారి శరీర అవయవాలు శక్తిని పుంజుకుని తన వ్యక్తిగత పనులు తానే చేసుకునే స్థాయికి వచ్చారు. అంతలోనే చూపు కూడా రావడం జరిగింది. అప్పటి నుండి తను రాయవలసిన కోర్సును తానే స్వయంగా రాసుకుంటున్నారు. ప్రస్తుతం ఒక వ్యాపారాన్ని విజయవాడలో నిర్వహిస్తున్నారు. వీరు గాంధీనగర్, విజయవాడ నివాసి. ఇది Numerology చరిత్రలోనే ఒక miracle గా అభివర్ణించవచ్చు.

★★★

K.Karthik, Hyderabad

**పుట్టిన తేది : 16/3/2000**

**ఆరోగ్య సమస్య. ఎన్నో వైద్యశాలల్లో వైద్యం చేయించాం. కానీ ఫలితం లేదు. సరిగ్గా నడవలేడు. ఏ పనీ చేయలేడు.**

Karthik అనే పేరులో 'బలిపశువు' అనే నంబరున్నది. ఆ నంబరు ప్రభావం వలన ఇలాంటి సమస్యలు.

ఈ మధ్య నాకు తెలిసి 5 విభిన్న ప్రాంతాలలో 4 లేక 5 సంవత్సరాల వయసున్న పిల్లలు తెరచి వుంచిన బోరు పంపుల్లో పడి చనిపోయిన వార్తలు పత్రికలలో ప్రచురించారు. దురదృష్టకర సంఖ్యలు పేర్లలో కలిసిన వ్యక్తులు Bad luck కు గురవుతుంటారు.

Karthikk
37 సార్లు రాయండి/రోజుకు
37 రోజులు రాయండి
Lucky no : 9, 3, 1,
dates : 9, 18, 27,
3, 12, 21
10, 19, 28
Lucky stone : Coral - Right hand Little finger in gold (3ct)
unsuitable dates : 6, 15, 24
colours : Green
Lucky colours : Blue, Yellow, Red.

★★★

**నాపేరు ఈరిట్ల కిరణ్. డిప్లొమా చదివాను. చాలా కాలంగా ఉద్యోగ ప్రయత్నం చేశాను. ఫలించలేదు. నెల క్రితం నెహ్రూగారిని కలిశాను. పేరులో ఒక అక్షరం మార్పు చేసుకున్నాను. నాకు ఉద్యోగం లభించింది. నిన్ననే డ్యూటీలో జాయినయ్యాను. టెన్షన్ తగ్గింది. మా కుటుంబమంతా ఆనందంగా ఉన్నాము. నా సెల్ నెం : 9866391439.**

**నెహ్రూగారికి వారి Numerology కి సవినయంగా కృతజ్ఞతాపూర్వకంగా నమస్కరిస్తున్నాను.**

చాలా సంతోషం. మీరింకా lucky stone వేసుకోలేదు. వెంటనే వేసుకోండి. మరిన్ని శుభాలు జరుగుతాయి. మరికొన్ని కోర్సులు రాయండి. తర్వాత వచ్చిన spellingతో గవర్నమెంట్ గెజిట్ తెచ్చుకోండి. శాశ్వత అదృష్టాన్ని పొందండి.

★★★

P.Naveen Kumar

**పుట్టిన తేది : 3/4/1960**

**ఏ పని చేసినా కలిసి రావడం లేదు. ఆర్థికనష్టం. అశాంతి. ఇతరులతో విరోధం. పైకి వేయను కిందికి పడనూ ఇదే జీవితం**

Naveen అనే పేరులో 16 Blasting Number అనే కలదు. అందువల్ల అలాంటి జీవితం మీ పుట్టిన తేదీ ప్రకారం

Naveenn
40 సార్లు రాయండి
40 రోజులు రాయండి
5 కోర్సులు చేయండి
Lucky no : 7, 4, 1
dates : 1, 10, 19, 28
4, 13, 22, 31
7, 16, 25
colours : Blue, Yellow
Lucky stone : Yellow dapphire,
Ineled finger(RH) in gold (2ct)
unsuitable dates : 6, 15, 24

ఇక ప్రశాంతమైన నిరంతర దినదినాభివృద్ధి కలిగి సంతోషంగా జీవిస్తారు.

★★★

(న్యూమరాలజిస్ట్ నెహ్రూ సలహా కోసం మీ వివరాలను పూర్తిగా ఒక కార్డుపై రాసి సూర్య చిరునామాకు కానీ దిగువన ఇచ్చిన చిరునామా మాకు కానీ పంపవచ్చు. ముందుగా వచ్చిన వాటికి ముందుగా సమాధానం ఇవ్వడం జరుగుతుంది. )

## సంచలనాల పుట్ట అస్సాంజ్



పుట్టిన తేది : 3/7/1971

3వ తేదీ పుట్టిన వారు సృజనాత్మకత కలిగి విషయ పరిజ్ఞానాన్ని ఇతరులకు చేరవేయడంలో దిట్టలు. వాళ్ళు చాలా సంతోషంగా జీవిస్తూ ఎక్కువ పేరు (popular) తెచ్చుకుంటారు. పదప్రయోగ నేర్పు కలిగిన రంగాలలో బాగా రాణిస్తారు. డెస్టినీలో 1వ నంబరు వున్నందున పుట్టకతోనే నాయకత్వ లక్షణాలు కలిగినవారు. వారు స్వతంత్ర సృజనాత్మక వృత్తిని కలిగి వుంటారు.

JULIAN ASSANGE
43
=7

పేరులో 7వ నంబరుండుట వలన ఎక్కువ రంగంలో నిష్ణాతత కలిగి ఎక్కువ పేరు సంపాదిస్తారు.

Holly wood =43=7

పేరు నంబరు పుట్టిన తేదీకి చక్కగా మ్యాచ్ అయినందున మాక్సిమమ్ లక్ కలిగి వున్నారు.

**408, ఉదయ వెన్సర్ అపార్ట్‌మెంట్స్, టి.సి.ఎస్ (మీనాక్షి ఇ పార్క్) వెనక, కొండాపూర్, హైటెక్ సిటీ, హైదరాబాద్-84.**
**సెల్: 9392426726**
**9703335056**



పి.ఎస్.నెహ్రూ
**న్యూమరాలజిస్ట్,**



# రాశి-వాసి

**06-02-2011 నుండి 12-02-20112**

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com




## మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ప్రారంభంలో ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. అనవసర ప్రయాణములతో మానసిక అశాంతి కలుగుతుంది. కొన్ని వ్యాపార అవకాశాలు వచ్చినట్లే వచ్చి వెనుకకు వెళతాయి. సేవకుల వలన ఇబ్బందులు వస్తాయి. మీ వద్ద నమ్మకంగా ఉన్న వారు వ్యతిరేకంగా మారుతారు. మీ వద్ద నుండి ముఖ్యమైన సమాచారం ఇతరులకు చేరవేస్తారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం చివరిలో ఆర్థిక లాభం కలుగుతుంది.




## తుల

(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఖర్చులు మరీ ఎక్కువగా ఉంటాయి. స్థిరాస్థుల అభివృద్ధికి, వాహనాలు కొరకు ధన వ్యయం జరుగుతుంది. గృహంలోనూ వస్తువులు సమకూర్చుకుంటారు. సినిమా, టీ.వి.రంగంలో ఉన్న వారికి మంచి అవకాశాలు, గుర్తింపు వస్తుంది. ఇల్లు విడిచి ఇతర ప్రాంతములలో నివసించవలసి వస్తుంది. విద్యార్థులు అధిక శ్రమ పడితే తప్ప అనుకున్న ఫలితాలు సాధించలేరు.




## వృషభం

కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

చాల కాలంగా చేద్దాం అనుకున్న పనులు ఈ వారం పూర్తి చేస్తారు. వృత్తియందు అభివృద్ధికి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. కొంతమంది చెడ్డ వ్యక్తులు మీ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తారు. అధికారంలో ఉన్న స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. స్త్రీలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. నూతన వ్యాపార ప్రయత్నాలు వాయిదా పడతాయి. బుధ, గురువారాలలో పనులు వాయిదా పడతాయి.




## వృశ్చికం

(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

వృత్తిలో అభివృద్ధి వస్తుంది. స్థిరాస్థులపైన ఆదాయం లభిస్తుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా ఉంటుంది. వారి ఆస్తులు విలువ పెరుగుతుంది. వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవటం మంచిది. అనుకోని ధనలాభం వస్తుంది. చెడు వార్తలు వినవలసివస్తుంది. చెడ్డ వ్యక్తులతో పరిచయం కలుగుతుంది. వృత్తిలో మార్పులకు చేసే ప్రయత్నం ఫలిస్తుంది.




## మిథునం

మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

నివాసగృహం మారే అవకాశం ఉంది. దగ్గరి బంధువుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. వృత్తిలో అధికారుల నుండి వొత్తిడి వస్తుంది. విద్యార్థులకు విద్యపై ఆసక్తి పెరుగుతుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కొన్ని నిర్ణయాలు తీసుకోని వెంటనే మార్చుకుంటారు. ఏమి చేయాలో తోచనిస్థితి కలుగుతుంది. నరాలకు సంబంధించిన వ్యాధులు కలుగుతాయి. స్త్రీలకు నూతన ఉద్యోగ అవకాశాలు వస్తాయి.




## ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

వృత్తిలో అనుకోని మార్పులు వస్తాయి. కొన్ని అవకాశాలు దగ్గరగా వచ్చి దూరం అవుతాయి. అధికారుల నుండి వ్యతిరేకత వస్తుంది. కుమారుల అభివృద్ధి మీకు సంతోషం కలిగిస్తుంది. విద్యార్థులు విద్యను అశ్రద్ధ చేసి ఇతర కార్యక్రమాల మీద దృష్టి పెడతారు. స్త్రీలకు ఉద్యోగ అభివృద్ధి కలుగుతుంది. చిన్న నాటి స్నేహితలను కలుసుకుంటారు. నూతన వస్త్ర వాహన లాభం కలుగుతుంది.




## కర్కాటకం

పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

వృత్తి వ్యవహారాలలో మార్పులు వస్తాయి. తలచిన పనులు ఒకటికి రెండుసార్లు ప్రయత్నం చేస్తే తప్ప పూర్తికావు. దగ్గరి బంధువుల నుండి మీరు ఆశించిన సహాయ సహకారాలు లభించవు. భార్యతో విభేధాలు వస్తాయి. దగ్గరిలో ఉన్న పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. స్త్రీలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అధికారంలో ఉన్న స్త్రీల నుండి సహాయం లభిస్తుంది.




## మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

తండ్రి తరుపు నుండి ఆర్థిక లాభం కలుగుతుంది. వృత్తియందు అభివృద్ధి అధికార హోదా లభిస్తుంది. విద్యార్థులకు చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుంది. పోటీ పరీక్షలలో విజయం లభిస్తుంది. కుటుంబ సభ్యుల మధ్య గొడవలు వస్తాయి. స్త్రీలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆదాయం పెరుగుతుంది. వివాహం కాని వారికి వివాహ సంబంధాలు నిశ్చయం అవుతాయి.




## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

బంధువుల నుండి ధన సహాయం లభిస్తుంది. తల్లి తరుపు బంధువులతో విరోధం వస్తుంది. ఆదాయంకన్నా ఖర్చులు ఎక్కువ అగుట వలన కొన్ని ముఖ్యపనులు వాయిదాపడతాయి. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కుటుంబ సమేతంగా దగ్గరలో ఉన్న పుణ్య క్షేత్రాలను సందర్శిస్తారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు వింటారు. గురువుల ఆశీస్సులు అందుకుంటారు.




## కుంభం

(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

అభివృద్ధికి అనేక అడ్డంకులు వస్తాయి. వాహన ప్రమాదాల వంటివి జరుగవచ్చును. దగ్గరి బంధువుల వలన ఇబ్బందులు వస్తాయి. ఆశించిన ధనము సమయానికి రాక పోవుట వలన ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు స్థానచలనం కలుగవచ్చు. దైవ సంబంధ కార్యముల యందు పాల్గొంటారు. ఆధ్యాత్మిక ప్రసంగములు వింటారు.




## కన్య

ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

ప్రారంభంలో తలచిన పనులు వాయిదా పడతాయి. మాతృవర్గ బంధువులతో విరోధాలు అజీర్ణ వాయి సంబంధ రోగాలు కలుగును. విద్యార్థులకు విద్య యందు శ్రద్ధ పెరుగుతుంది పోటి పరీక్షలలో విజయం సాధిస్తారు. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. సంతాన లాభం కలుగుతుంది. స్త్రీలకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.




## మీనం

(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

భార్యతో విభేదములు వృత్తిరీత్యా చెడ్డ వ్యక్తులను ఆశ్రయించటం వంటి ఫలితాలు వస్తాయి. అనవసర ప్రయాణాలు, ప్రయాణాలలో వస్తువులు, ధనం పోగొట్టుకొనుట వంటివి జరుగుతాయి. మానసిక ప్రశాంతత కరువౌతుంది. ఇంట్లో గొడవల వలన వృత్తి యందు శ్రద్ధ పెట్టలేక పోతారు.

## తూర్పు-పడమర

# ప్లాట్‌కు చుట్టూ రోడ్డు మార్గం వున్నప్పుడు...



నివసించే ప్రాంతం, ప్లాట్, లేదా బిల్డింగుకు సంబంధించి రోడ్డుకు నలువైపులా రోడ్డు మార్గం వున్నప్పుడు వాస్తుశాస్త్రం ప్రకారం ఆ మార్గాల డైరెక్షన్స్ బట్టి అనుకూల, ప్రతికూల ఫలితాలు రెండూ కలిగే అవకాశం వుంటుంది. ఏ వైపుగా రోడ్లు వుంటే, నివాస ప్రాంతం ఏ ముఖంగా వుంటే ఎలాంటి ఫలితాలు కలుగుతాయో తెలుసుకుందాం.

నలువైపులా రోడ్డు మార్గాలు వున్న ప్లాట్ దొరకడమే అదృష్టంగా భావిస్తారు. ఎందుకంటే ఏ సమస్య వుండదు. అన్నిటికీ అనుకూలంగా వుంటుంది. అటువంటి స్థలాలకు రేట్లు కూడా ఎక్కువే పలుకుతాయి.. దీని వల్ల చాలా ఉపయోగాలు వుంటాయి కూడా. అలాగే వ్యతిరేక ఫలితాలు కూడా ఎక్కువే. దీనికి సంబంధించి వాస్తు శాస్త్రం ఏం చెబుతోందంటే.. రోడ్లు లైన్లు కూడా వాస్తు శాస్త్రానికి అనుకూలంగా వున్నపుడే వాటి ఫలితాలను పొందవచ్చు.

★ నివసించే భవనం లేదా ప్లాటుకు అన్ని వైపులా రోడ్లు గనుక సమాంతరంగా వుంటే అది శుభాన్ని కలిగిస్తుంది. ఇటువంటి ప్లాట్స్‌ని బ్రహ్మ స్థానం అంటారు. ఇటువంటి ఇళ్ళలో నివసించే వారికి అభివృద్ధి, ఆరోగ్యం, ఐశ్వర్యం వంటివన్నీ సమృద్ధిగా వుంటాయి.



దీనితోపాటుగా ఈ ప్లాట్‌లో ఈశాన్యం వైపు ముఖం వుండేలా వుంటే వుంటే వారికి అదనపు లాభాలు వుంటాయి. దీని వల్ల ఐశ్వర్యం పెరుగుతుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. దీనితో పాటే వ్యక్తుల తెలివితేటలు కూడా అభివృద్ధి చెందుతాయి. వుండే చోటు ఆగ్నేయం మూలకు గనుక వున్నట్లయితే విద్యుత్ పరికరాలు వంటి వ్యాపారాలు చాలా లాభాల్లో నడుస్తాయి.

★ నివసించే ప్రాంతానికి రోడ్లు గనుక తూర్పు, పడమర, ఉత్తరం వైపు వుంటే కుటుంబంలో ఒడిదుడుకులు కాస్త ఎక్కువగానే వుంటాయి. ఈ ప్రాంతంలో నివసించేవారిలో మగవారికి క్యాటరింగ్ వ్యాపారంలో అభివృద్ధి వుంటుంది.

★ రోడ్డు మార్గం తూర్పు వైపుగా, ఉత్తరం, దక్షిణం వైపు గనుక వుంటే జీవితం, వ్యాపారం రెండూ బాగుంటాయి.

★ అదే రోడ్లు నివసించే ప్రాంతానికి తూర్పు వైపుకు వుండి పడమర, దక్షిణం వైపు గనుక నివసిస్తున్నట్లుగా వుంటే ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటారు. అలాగే వీటితో పాటు ఆర్థిక, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. అలాగే మహిళలు నిర్వహించే వ్యాపారాలు అయితే మరింత అభివృద్ధి చెందుతాయి.

★ రోడ్లు ఉత్తరం వైపుగా వుండి, పడమర, దక్షిణం భాగాలలో గనుక నివాసం వున్నట్లు అయితే జీవితం ఎంతో సుఖవంతంగా వుంటుంది. అయితే వీరికి సంఘసేవ వంటి వాటికి దూరంగా వుంటారు. నైరుతి, వాయువ్యం వైపు ప్లాట్ వుండి తూర్పు, ఉత్తరం వైపుగా రోడ్లు ఈశాన్యం వైపుకు వెళ్లుతున్నట్లు వుంటే ఎంతో శుభసూచకంగా వుంటుంది.

★ దక్షిణం, పడమర వైపు వుండే రోడ్లు కొద్దిగా వాలుగా వుండి ఆగ్నేయం, వాయువ్యం వైపుగా వెళుతున్నట్లుగా వుంటే వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతుంది. రోడ్లు తూర్పు, ఉత్తరం వైపుగా వెళుతున్నట్లుగా వుండే ప్లాటలో వుండే వాళ్లు ఎక్కువగా పేరు పొందుతారు. కొత్త వ్యాపారాలకు అవకాశాలను అందిపుచ్చుకుంటారు. ఎంతో అభివృద్ధి చెందుతారు.

★ తూర్పు, దక్షిణం వైపుగా రోడ్డు మార్గాలు వుండే ప్లాట్స్‌లో వుండేవారు. ఎంతో ప్రశాంత జీవనాన్ని గడుపుతారు. ఆనందం, వినోదం కోసం ఎక్కువ డబ్బును వెచ్చిస్తారు.

★ నివసించే ప్రాంతానికి ఉత్తరం, పడమర వైపు రోడ్డు మార్గాలు వుంటే పనిముట్లు, పరికరాలు వంటి వ్యాపారాల్లో వుండేవారు అభివృద్ధి చెందుతారు. వ్యాపారం కూడా అభివృద్ధి చెందుతుంది. అలాగే ఈ లాభాలను అందుకునేందుకు కొన్ని అడ్డంకులను కూడా అధిగమిస్తారు.

★ కొన్ని ప్రాంతాల్లో ప్లాట్స్ దక్షిణం, పడమర వైపుగా కొద్దిగా వాలుగా వుండి రోడ్లు నైరుతి వైపుగా వాలుగా అసాధారణంగా వుంటాయి. ఇటువంటి స్థలాల్లో నివసించే వారు వ్యాపరం చేపట్టినట్లయితే విపరీత మైన అభివృద్ధి వుంటుంది. కానీ ఓ స్థాయికి వచ్చేందుకు మాత్రం 10-20 సంవత్సరాల కాలం పడుతుంది.

★ తూర్పు వైపుగా రోడ్లు, పడమర వైపుగా నివాసం వుండేవారికి ఎంతో అదృష్టం కలిసివస్తుంది. సుఖ సంతోషాలతో వుంటారు. ప్లాట్ చుట్టూ రోడ్లు సమాంతరంగా వుండే స్థలంలో నివాసం వుండేవారికి ఇది ఎంతో కలిసి వచ్చే అంశం. అదృష్టవంతులుగా పేరు సంపాదించుకుంటారు. అదే గనుక రోడ్లు వంపులు తిరిగి జిగ్‌జాగ్‌గా వుంటే అనుకోని సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు



కలుగుతాయి.

★ ప్లాట్స్‌కు తూర్పు వైపుగా రోడ్డు వుండటం అనేది శుభాన్ని కలుగజేస్తుంది. ఇక్కడ నివసించే వారు పేరు ప్రఖ్యాతులు సాధించుకునేందుకు అవకాశాలు పుష్కలంగా వుంటాయి.

★ ఉత్తరం వైపుగా రోడ్డు గల ప్రాంతాల్లో వుండే వారికి కూడా ఎంతో శుభం కలుగుతుంది. ఈ ప్రాంతంలో వుండేవారు వ్యాపారాభివృద్ధి కలుగుతుంది. ఐశ్వర్యం అభివృద్ధి చెందుతుంది.

★ పశ్చిమంవైపు రోడ్డు వెళుతూ వుంటే వ్యాపారం చాలా త్వరగా అభివృద్ధి చెందుతుంది. అలాగే మొదట కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

★ ప్లాట్స్ ఉత్తరం వైపుగా రోడ్లు వుంటే వ్యాపారం ఆర్టికల్స్ లేదా అవసరాలు మహిళా వుపయోగ వస్తువులకు సంబంధించిన వ్యాపారం బాగా సాగుతుంది. అలాగే వినోదం, ఆరోగ్యానికి సంబంధించిన కార్యాలయాల నిర్వహణకు కూడా ఎంతో వుపయోగకరంగా వుంటుంది.

# భళారే చిత్రం



## కొత్త చిత్రాల లోకం

చిత్రవిచిత్రాల లోకం...మునుపెరగని అద్భుతం...
బాలునిమించిన బావురు కప్ప...భయపడడేమిటి చెప్మా!
ఒంటిచేత్తో వరల్డ్‌నెత్తితే...వావ్ అనదా గుమ్మ!
అచ్చమైన తన ప్రతిబింబం...అద్దం కాదది తనరూపం!
ఆకాశంలో లోహవిహంగం...అక్కడ దూకితే పాతాళం!
ఈతకొలనులో చేపలగేలం...మృత్యులోయలో
క్షణమొక యుగం..

## ఫోటో కామెంట్



అరెరె... రెపైర్ చేసే
పద్ధతి ఇలా
కాదంటారా ?
నెట్టులో కాలేశారు...
ఇది బొమ్మ ల్యాప్ టాప్
అండీ బాబూ!
– పి.వి. సుజుతారాముడు
సికింద్రాబాదు.

గతవారం ఫోటోకు కామెంట్



మా చిరునామా:
**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,**
sunday@suryaa.com
(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

సూర్య

ఆదివారం

sunday@suryaa.com 13 ఫిబ్రవరి 2011



ఘుమఘుమల

# బిర్యానీ... అందరిదీ!





# ఈ వారం తారలు

దబాంగ్ సినిమా కోసం 90 నుండి 60 కిలోలకు బరువు తగ్గిన సోనాక్షి రేస్–2లో మరింత బక్కపలచగా కనిపించనుంది. ఆమె నటిస్తున్న రెండవ సినిమా జోకర్ కోసం కూడా ఆమె మరింత బరువు తగ్గిందని సమాచారం. దబాంగ్‌లో ఓ పల్లెటూరి అమ్మాయి ఇమేజ్‌ను సొంతం చేసుకున్న సోనాక్షి ఇప్పుడు దాని నుండి బయట పడేందుకు చాలా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దబాంగ్, జోకర్ రెండు సినిమాల్లోనూ డాన్స్ చేసే అవకాశం లేక నిరాశ పడిన సోనాక్షికి రేస్–2లో ఆ కోరిక తీరనుంది.

## ఒక్క ఛాన్స్ ప్లీజ్...!

### - సోనాక్షి సిన్హా



సోనాక్షి సిన్హాను తన సినిమా రేస్–2లో కొత్తగా చూడొచ్చని డైరెక్టర్ అబ్బాస్–మస్తాన్ అంటున్నారు. 'పల్లెటూరి అమ్మాయి' ఇమేజ్ నుండి సోనాక్షిని బయటకు తీసుకొచ్చేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. అందుకోసం ఈ నటి మరింత బరువు తగ్గేందుకు చాలా కసరత్తు చేస్తోందట.

'నా మొదటి సినిమా దబాంగ్ కోసం బరువు తగ్గాను. తరువాత వచ్చిన జోకర్‌లో నా శరీరంలో చాలా మార్పు వచ్చింది. ఇందుకు చాలా కష్టపడ్డాను. రేస్–2లో కొత్త సోనాక్షిని మీరు చూడొచ్చు. నటనకు, గ్లామర్‌కు రెండింటికీ ఇందులో స్థానం వుంది. దీనికోసం ప్రత్యేకంగా కనిపించాలి కూడా' అని సోనాక్షి చెబుతోంది.

దబాంగ్‌లో ఓ పల్లెటూరి అమ్మాయిలా చేసిన తరువాత సోనాక్షి మొదటిసారి గ్లామరస్‌గా కనిపించబోతోంది. 'బిపాసా బసును రేస్‌లో చూసి ప్రేక్షకులు ఎంతగా ఇష్టపడ్డారో ఇప్పుడు సోనాక్షిని కూడా ఆ స్థాయిలోనే ఆదరిస్తారు. రేస్ సీక్వెల్‌లో వస్తున్న ఈ సినిమాకు ఇప్పటికే అంచనాలు పెరిగిపోయాయి. వాటికి తగిన విధంగా వుండేందుకే సోనాక్షిని సిద్ధం చేస్తున్నాం' అని నిర్మాత రమేష్ చెబుతున్నారు.

సోనాక్షికి దబాంగ్‌లో డాన్స్ చేసే అవకాశం రాలేదు. కేవలం నటనకే పరిమితం అయ్యింది. దీంతో జోకర్‌లో తన డాన్స్ ప్రతిభను చూపించుకోవచ్చని ఆశపడింది. రెండోసారి కూడా సోనాక్షికి నిరాశే మిగిలింది. శిరీష్ కుందర్, ఫరా ఆమెకు జోకర్‌లోనూ డాన్స్‌కు ప్రాధాన్యత లేదని చెప్పడంతో కాస్త బాధపడింది.

'నేను ఫరాను రిక్వెస్ట్ చేశాను.. శిరీష్‌కు చెప్పి తన సినిమాలో డాన్స్‌కి కూడా ప్రాధాన్యత కల్పించమని.. కానీ క్యారెక్టర్ ప్రకారం ఆ అవకాశం రాలేదు. మరో అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను' అంది. ఖరేస్–2లో సోనాక్షికి తనకు డాన్స్ పట్ల వున్న మక్కువను చూపించుకునే అవకాశం వచ్చింది. దీని గురించి సోనాక్షి ఏమంటుందంటే... 'ఇది ఎంతో మంచి స్టోరీ. ఇందులో నా డాన్స్ ప్రావీణ్యాన్ని కూడా చూడొచ్చు. అన్నిరకాల అంశాలు ఇందులో వున్నాయి' అంది.

2012 వరకు పెళ్లి మాట లేదని చెప్పిన అందాల తార సెలీనా జైట్లీ చివరికి పెళ్లికి పచ్చజెండా వూపేసింది.

## ఈజిప్ట్‌లోనే నా పెళ్లి...!



దుబాయ్‌కి చెందిన ఆస్ట్రేలియా వ్యాపారవేత్త పీటర్ హాగ్‌ను ఆమె ఈ ఏడాది సెప్టెంబర్ 23 న ఈజిప్టులో వివాహం చేసుకోనున్నట్లు వెల్లడించింది. కానీ ప్రస్తుతం ఈజిప్టులో వున్న పరిస్థితుల దృష్ట్యా ఇది కాస్త గందరగోళంలో పడింది. ప్రజల ఆగ్రహావేశాలతో ప్రస్తుతం ఈజిప్టు అగ్ని గుండంలా తయారైంది. 1981 నుండి అధికారంలో వున్న ప్రెసిడెంట్ హోస్నీ ముబారక్ ప్రభుత్వం సంక్షోభంలో పడింది. దీంతో 'సెప్టెంబర్ కల్లా అన్ని పరిస్థితులు మామూలుగా అయిపోతాయి. అవ్వాలి కూడా. ఎక్కువ కాలం ఈ గొడవలు కొనసాగితే ప్రజలకు నష్టం కలుగుతుంది. పీటర్, నేను మా పెళ్లికి వేదికగా ఈజిప్ట్‌ను అనుకున్నాం. అక్కడే చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. ఇది మారదు. మా పెళ్ళి నాటికల్లా అన్ని పరిస్థితులు చక్కబడతాయి'

అని ఈ 30 ఏళ్ళ తార ఆశాభావాన్ని వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం ఈజిప్టులో వున్న పరిస్థితులు కాస్త మార్పు రాగానే ఆమె ఈజిప్టును సందర్శించేందుకు సిద్ధమవుతోంది. 'ఈజిప్టులో ఏర్పడిన సంక్షోభ పరిస్థితులు అన్నీ అక్కడి ప్రజలకు ఎంతో నష్టం కలిగించాలి. దీని ప్రభావం చాలా ఎక్కువగా వుంది. కానీ వీటి నుండి ఈజిప్టు ప్రజలు బయట పడాలని కోరుకుంటున్నాను. అలాగే అక్కడ అనుకూల వాతావరణం ఏర్పడాలి. మునుపటిలాగే అన్నీ మామూలుగా మారిపోవాలి' అని సెలీనా కోరుకుంటోంది.

'నేను ఓ నెల మొత్తం అక్కడే గడిపాను. గత ఏడాది డిసెంబర్‌లో 15 రోజుల పాటు షూటింగ్‌లో పాల్గొన్నాను. తరువాత కైరోలో జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరీగా 12 రోజులు గడిపాను. వారంరోజుల పాటు కైరోలో ఒక వారం ప్రచారంలో కూడా పాల్గొన్నాను కానీ అక్కడ జరిగిన ఏ విషయాలు కూడా తెలియలేదు' అంది. సెలీనా ఓ ఈజిప్టులో శాంతి నెలకొల్పేందుకు తన ట్విట్టర్లో ఒక ప్రచారం కూడా నిర్వహించనున్నట్లు పేర్కొంది. 'ఈజిప్టులో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు చేసే ప్రార్థన ఇది. ట్విట్టర్‌లో సందేశాలు పంపుతున్న నా అభిమానులందరూ ఇందులో పాల్గొనాలి. ఈజిప్టు ప్రజలు శాంతి కోసం కృషి చేయాలి' అని కోరుతోంది. సెలీనా ప్రస్తుతం నో ఎంట్రీ, గోల్‌మాల్ రిటర్న్‌లో నటిస్తోంది.



# ఎడిటర్‌తో... ముఖాముఖి

గవర్నర్లు కొన్ని సందర్భాలలో కేంద్రంలో ఉన్న అధికార పార్టీలతో మమేకమై వివాదాస్పదమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. రాజకీయాలతో సంబంధంలేని వ్యక్తులను ఆ పదవికి ఎంపిక చేస్తే వారి పని తీరు మరింత మెరుగు పడుతుంది కదా ! గవర్నర్ల నియామకాలపై పాలకులు సరైన మార్పులు తీసుకురాలేరా?

– సి. మనస్విత, విశాఖపట్నం

గవర్నర్ వ్యవస్థ కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య వారధిగా ఉండి ఏ రాష్ట్రంలోనైనా రాజ్యాంగ విహిత పాలనకు తీవ్ర ఆటంకం కలిగితే కేంద్రానికి తగిన సిఫారసు చేయడానికి, తద్వారా దేశంలో ఫెడరల్ వ్యవస్థను కాపాటి జాతీయతా చట్రాన్ని పటిష్ఠంగా ఉంచేందుకు ఉద్దేశించినది. అత్యంత అరుదైన సందర్భాలలోనే గవర్నర్‌కు అటువంటి కర్తవ్య నిర్వహణ అవసరం కలుగుతుంది. దురదృష్టవశాత్తూ మన గవర్నర్లు ఈ స్పృహను కోల్పోయి కేంద్రంలోని పాలక పక్షం ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారన్న అపఖ్యాతిని మూట గట్టుకోవడంలో పోటీ పడుతున్నారు. శాసన సభలో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు గవర్నర్లు కేంద్రం లోని పాలక పక్షాన్ని సంతృప్తి పరచే నిర్ణయాలు తీసుకుంటున్నారు. 1952లో అప్పటి మద్రాసు రాష్ట్రంలో వివాదాస్పదమైన రాజగోపాలాచారి ప్రభుత్వం ఏర్పాటులో, 1959లో కేరళలో ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దు చేయడంలో గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారనిపించుకున్నారు. ఆ తర్వాత అటువంటివి లెక్కలేనన్ని జరిగాయి. రాజకీయ పార్టీలకు చెందినవారిని, 'రాజకీయం' మీద మక్కువ గలవారిని కాకుండా తటస్థులైన ప్రముఖులను గవర్నర్లుగా నియమించాలనే డిమాండ్ చిరకాలంగా ఉన్నదే. దీనిపై రాజకీయ పక్షాలన్నింటి మధ్య ఏకాభిప్రాయం వచ్చి అది ఆచరణకు నోచుకుంటే మంచిదే.

దేవుణ్ణి సైతం దగా చేసే రాక్షసత్వానికి తిరుమల తిరుపతిలో అవాంఛనీయ ఉదంతాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. అక్రమార్జనపరులకు దేవస్థానం బంగారు గనిగా మారింది. ఫలితంగా భక్తులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితిని అరికట్టే మార్గం లేదా?

– పి. సునీల్, నంద్యాల

సమాజంలోని కల్మషమే ఆలయ వ్యవహారాలలోనూ ప్రతిబింబిస్తుంది. ఈ పరిస్థితి నుంచి దేవుడే తనను తాను కాపాడుకుని భక్తుల విశ్వాసాలను కాపాడాలి.

సంక్షేమ హాస్టళ్ళలో కోట్లాది రూపాయల నిధులు అవినీతి పరమవుతున్నాయన్న వార్తలు వస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. పైగా సంబంధిత శాఖల మంత్రులతో అటువంటిదేమీ జరగడంలేదని ప్రకటనలిప్పిస్తున్నది. పేద విద్యార్థుల కడుపులు కొట్టి కోట్ల రూపాయలు స్వాహా చేస్తున్న అధికారులు, ఉద్యోగుల ఆగడాలకు అంతం లేదా?

సి.హెచ్.ఎస్. రుత్విక్, సూర్యాపేట, నల్లగొండ జిల్లా

పారదర్శకత పెరిగే కొద్దీ అవినీతి తగ్గక తప్పదు. ఎవరికి తెలిసిన అవినీతి అక్రమాల గుట్టును వారు ఆయా వ్యవస్థల దృష్టికి తీసుకురావాలి.

కోట్లాది రూపాయల అవినీతి కుంభకోణాలు వెలుగు చూస్తున్నా ప్రభుత్వాలు, న్యాయ వ్యవస్థ ఏ ఒక్కరినీ కఠినంగా శిక్షించి దుర్వినియోగం అయిన మొత్తాలను ఖజానాకు జమ చేసే చర్యలు చేపట్టకపోవడంతో కొత్త ఉదంతాలు పుట్టుకొస్తున్నాయి. ఈ లోపాన్ని సరిచేసేది ఎలా?

ఎం. కనక దుర్గ, విశాఖపట్నం

ప్రజాస్వామ్యంలో అవినీతి పరులకు శిక్షలు ఆలస్యం అవుతాయి. అంత మాత్రాన నిరాశ చెందవలసిన అవసరం లేదు.

ఎడిటర్‌తో... ముఖాముఖి

సూర్య ఆదివారం,
సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22,
రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్‘ఛ్’ | 5 |
| హ్యూమరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| పల్లె........ | 9 |
| సిని‘మాయా’లోకం......... | 10 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ....... | 16 |
| వాత్సాయనం...... | 22 |
| తెలుసుకోండి‘లా’... | 24 |
| జిహ్వా...వహ్వా ....... | 25 |
| ఈ వారం కథ.... | 26 |
| క్రైంస్టోరీ........... | 27 |
| సంఖ్యాలజీ.... | 28 |
| భవిత............... | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


# హాయ్...

### కొత్త విషయాలు నేర్పిన కవర్ స్టోరీ

సూర్య ఆదివారం అనుబంధంలో ఇచ్చిన కవర్ స్టోరీ ఎంతో బాగుంది. ‘తల్లులు బొమ్మలతో జాగ్రత్త!’ అంటూ చెప్పిన సంగతులు ఎంతో ఆలోచింపజేశాయి. నా చిన్న తనంలో మా ఇంట్లో దాదాపు అన్నీ మట్టి బొమ్మలే వుండేవి. కానీ ఇప్పుడు అలా కాదు. ఎదురింట్లో పిల్లలు వేటితో ఆడుకుంటే వాటిని చూసి పిల్లలు గొడవ పెడతారు. ఇక తప్పక కొనాల్సిందే. ఇక వాటి వల్ల మంచి జరుగుతుందా.. లేదా అని ఆలోచించడానికి తావు వుండదు. కానీ వాటిలో మంచి వాటిని కూడా ఎన్నుకుని ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇవ్వొచ్చు అని చెప్పేందుకు ఇచ్చిన వివరాలు చాలా బాగున్నాయి. అలాగే రసాయనలు, వాటి వల్ల కలిగే నష్టాలు తెలియ జేసినందుకు ధన్యవాదాలు. ఇకపై తప్పకుండా సరైన బొమ్మలను ఎన్నుకు నేందుకు ప్రయత్ని స్తాం. వీటికి డాక్టర్ల సలహాలు జత చేయడం ఎంతో బాగుంది. మిగిలిన శీర్షికలు కూడా ఎంతో బాగుంటు న్నాయి. దర్శనం, మా మంచి పల్లెటూరు ఆకట్టుకున్నాయి. బాలసాహితీ శిల్పులులో ఇచ్చిన అంశం బాగుంది. పిల్లలకు బోధించా ల్సిన పద్ధతులను ఎంతో చక్కగా వివరించారు. హ్యూమ రథంలో ఇచ్చిన మార్పు కోసం అంశం ఎంతో బాగుంది. మంచి శీర్షిక లు అందిస్తూ మమ్మల్ని అలరిస్తున్న సూర్య ఆదివారం అనుబంధానికి ఎంతో కృతజ్ఞతలు. చిన్న విన్నపం కామెడీకి సంబంధించిన కథలను కూడా ఇస్తే బాగుంటుంది. దీన్ని పరిశీలించగలరు.

– కె.సురేష్ బాబు, హైదరాబాద్.

============================

### సిని మాయా లోకం బాగుంది

సినీ మాయాలోకంలో ప్రతి వారం సినిమాకు సంబంధించిన వ్యక్తుల వివరాలు ఇవ్వడం




చాలా బాగుంది. ప్రతి ఒక్కరికీ సినిమా ప్రపంచం గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి వుంటుంది. అటువంటి విషయాన్ని గ్రహించి మంచి వ్యక్తుల జీవిత విశేషాలను ఇవ్వడం సంతోషంగా వుంది. దీని వల్ల యువత కూడా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం వుంది. ఎలాగంటే సినిమాలపై మోజుతో అన్నిటినీ వదులుకుని వెళ్ళేవాళ్ళకు అక్కడి వాతావరణం ఎలా వుంటుంది. ఇప్పుడు పెద్ద వారుగా వున్నవారు ఒకప్పుడు ఎలాంటి కష్టాలుపడ్డారు వంటివన్నీ తెలుస్తాయి. రంగుల లోకం నుండి బయట పడేందుకు ఇది ఎంతో వుపయోగం కూడా. ఇక మిగిలిన కాలమ్స్ కూడా ఎంతో బాగున్నాయి. ఆరోగ్యానికి సంబంధించి ప్రత్యేకంగా అంశాలు ఇస్తే బాగుంటుంది. చరిత్రలో ఈ వారం శీర్షిక ద్వారా ఎన్నో విషయాలను సంగ్రహించగలిగాం. ‘జిహ్వా-వహ్వా’ లో అన్నీ ఐటమ్స్... పోషక ప్రియత్వంతో కూడి ఉండడం గమనార్హం. ఇంకా ప్రయోజనాత్మకంగా... సూర్య ఆదివారం అనుబంధం వెలువడుతూ ఉండాలని అభిలషిస్తూ...

– ఎం.ధరణి, తాడిపత్రి.

## స్వప్న కోరికలు

నిజమే నేస్తమా!
నేనెన్ని స్వప్న తుంపరలను
నా మనసులో దాచుకున్నాను
ఒక్కొక్క హిమ బిందువులో
నా కుంచెను అద్ది
నీలి గగనపు కాన్వాసుపై
ఇంద్రధనసును గీచాను
రాలే చినుకులేమిటి?
పూసే పూవులేమిటి?
విస్తరిస్తున్న నా ఆలోచనల్లో
చూపు కాస్త మందగించినా
నా కంటి సులోచనాలతో చూస్తున్నది

## నవకవిత్వం

వింత వింత కాంతులే కదా!
నా విశ్వాసాలకి ఆనవాయితే కదా!
పరిమళ భరితాలను హృదిలో దాచుకొని
మురిసే మొగ్గలాంటి వాణ్ణి





ఏ మిత్ర పవనమో
వికసింపజేస్తున్న కోరి
కతో
ఏ నక్షత్ర కాంతి కిర
ణమో
చీకటిని పారద్రోలు
తుందన్న నమ్మకంతో
ఆరు ఋతువుల సుందరాంగుల
అద్భుత సౌందర్యాన్ని చూసి
నా కుంచెతో గీయాలనుకున్నా
కానీ కలల ప్రయాణం
మెలుకువ దాకానే కదా!

– సంపంగివారి జయచంద్రారెడ్డి
మోడరన్ టీ సెంటర్,
బాపట్ల, గుంటూరు జిల్లా

# ఫన్..ఛ్


స్థాపితం
26-8-2008
భూస్థాపితం
6-2-2011
నారు


ప్రపంచంలో ఈమధ్య భూకంపాలు తగ్గిపోయినట్లున్నాయి సార్
!?
కేసీఆర్ భోజనం


మన పార్టీలో కూడా సమానత్వమే లేదా సార్!
సమానత్వం ద్వారానే పేదరిక నిర్మూలన ప్రగతి

# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

### రోటి...కపడా ఔర్ బస్ షెల్టర్

ఆ రోజు కోర్టులో రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఓ వింత కేసు హియరింగ్‌కు వచ్చింది. ఒక ముష్టివాడికి... వేరొక ముష్టివాడికి జరిగిన ఆధిపత్యపోరులో ముష్టిమరణం చెందాడు ఓ బిచ్చగాడు. దానిపై వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇక వాగ్వాదాలన్నీ అయిపోయాక జడ్జిగారు ఆఖరుసారిగా 'నువ్వు చెప్పుకునేది ఏమైనా ఉందా?' అని హత్యానేరానికి ఒడిగట్టిన ముష్టివాడిని అడిగారు...దానికి జవాబుగా ముష్టివాడు 'అయ్యా తప్పు నేను చేశానని ఒప్పుకుంటున్నాను. అసలు ఈ తప్పుకు కారకులెవ్వరని ప్రశ్నిస్తే ముందుగా ఆర్టీసీ యాజమాన్యం వారిని



అనుకోవాలి. ఈ మధ్య వాళ్లు ఓ పథకం ప్రవేశపెట్టారు. ఎవరు డబ్బులు చెల్లిస్తే వాళ్ల తాతముత్తాతల పేరిట బస్సుషెల్టర్లు ఏర్పాటు చేయిస్తామని... దాంతో మా తాత ముష్టికిష్టయ్య పేరిట నేను ఆ షెల్టర్‌కు అద్దె చెల్లిస్తూ వస్తున్నాను. అలాంటి మా తాత షెల్టర్‌లో ముష్టి అడుక్కోవడానికి వాడికి ఎంత ధైర్యం...అందుకే ముందు వెనక ఆలోచించకుండా ఆవేశంలో వాడిని కొట్టాను. అర్భకుడు...అల్పాయుష్కుడు ఆ దెబ్బలకే చచ్చిపోయాడు. అందుకే కోర్టు వారికి నేను సవినయంగా కోరుకునేది ఏమిటంటే...నేను జైలుకు వెళ్లిపోయినా ఆ షెల్టర్ మీద ఉన్న పేరును బట్టి నా కొడుక్కి ఆ బస్సు షెల్టర్ చెందేలా పోలీసు రక్షణ పెట్టి మరీ అడుక్కునే హక్కు కల్పించాలని కోరుకుంటున్నాను...' అనేసరికి జడ్జిగారు వెంటనే ఆ పథకాన్ని ఆర్టీసీ వాళ్లను వెనక్కి తీసుకోవాల్సిందిగా...దానికి బదులు మరో పథకాన్ని ఆలోచించి అమలుచేయాల్సిందిగా ఇందులో ఆర్టీసీ వారి తప్పుకూడా ఉన్నందున...భవిష్యత్తులో ఇటువంటి అనాలోచిత పథకాల జోలికి వెళ్లకూడదని ఆర్టీసీవారికి చీవాట్లు వేసి తీర్పును ముగించారు. దాంతో ఆర్టీసీ వాళ్లు మళ్లీ ఆలోచనలో పడ్డారు. బస్సు షెల్టర్లు అసలు ఉంచాలా? లేక సొంతం ఎత్తివేయాలా? అయినా షెల్టర్లు ఉన్న చోట బస్సులకు ఎలాగూ బ్రేకులు పడవు...షెల్టర్‌కు అరకిలోమీటరు దూరంలో ఆగుతాయి. అందుకని వెంటనే ఆ షెల్టర్ల పథకానికి ఫుల్‌స్టాప్ పెట్టేయాల్సిందిగా సదరు అధికారులకు ఆదరాబాదరాగా ఆదేశం ఇచ్చారు.

-నండూరి రవిశంకర్

## పేరడి-గారడి

(అన్నమయ్య చిత్రంలో అదిగో అల్లదిగో పాటకు పేరడీ...
ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం సందర్భంగా)



అదిగో అల్లదిగో ప్రేమికలోకము...ప్రేమైక జీవుల బృందావనము...
॥అదిగో అల్లదిగో॥

అదే వనములోన గోపాలవిభుడు
గోపికలతోటి విహరించెను...
అదే స్థలములోన...రాధమ్మ మదిలో తాపాన్ని తానే హరియించెను... ॥2॥
ప్రేమే మన మనసులకు ఆరంభము...ప్రేమే అది మనుషులను ఆడించును...॥2॥
అదేమూలము...అదే సర్వము...అదేమూలమదేసర్వమానందమయము...
॥అదిగో అల్లదిగో॥

స్త్రీపురుష భేదాలు కనిపించవక్కడ..భగవంతుడే నిలిచేను ముంగిట..
కైవల్యసిద్ధే మోక్షైకమార్గం...కామార్థభావాల నిషిద్ధమంత్రం ॥2॥
ప్రేమే ఈ లోకాన్ని నడిపించును...ప్రేమే తీరాలన్నీ దాటించును...॥2॥
అదే వేదము...అదే మోదము...అదేవేదమదేమోదమానందమయము...
॥అదిగో అల్లదిగో॥

-నండూరి

### అమ్మ-అమృతం

టీచర్: అన్ని భాషలకు సమానంగా అమ్మ గురించి చెప్పు.

విద్యార్థి: హిందిలో "మా!" ఇంగ్లీషులో మదర్, తెలుగులో అమ్మ , సంస్కృతంలో "మాతృ" పశువు కూడా అంబ అంటుంది.

- యం.వి. నరసింహారెడ్డి




### కోడిదానం

యజమాని: ఏమయ్యా వ్యాపారీ! కోడిని దానమిస్తాను. తింటావా ?

వ్యాపారి: తింటాను (కోడిని అమ్ముకొని వచ్చే డబ్బుతో తింటాను)

- యం.వి. నరసింహారెడ్డి

డియోటర్... బొమ్మలు- మధు లాఫింగ్...



# నేటి రామాయణం

## యుద్ధకాండ

# సుగ్రీవుడు-కుంభకర్ణుడు

ఇంతలో వేయిపుట్ల బరువున్న ఒక శూలాన్ని గిరగిరా తిప్పి ఊహించని విధంగా ఆ శూలాన్ని మోకాళ్ళ మీద కొట్టే పద్ధతిలో అతిదగ్గరగా వచ్చి, కుంభకర్ణుడి మోకాళ్ళ మీద కొట్టాడు సుగ్రీవుడు. అది చూచి వానరులు ఆనందించగా, ఆ శూలం దెబ్బతో భయపడిన కుంభకర్ణుడు వెనుదిరిగాడు. అయితే కోపం తారస్థాయికి చేరగా, మలయ పర్వతంలోని ఓ



శిఖరాన్ని అందుకొని పరుగున వచ్చి సుగ్రీవుణ్ణి గురి చేశాడు. కుంభకర్ణుడు. ఆ దెబ్బకు సుగ్రీవుడు స్పృహ కోల్పోయాడు. సుగ్రీవుణ్ణి చంకలో ఇరికించుకొని లంకవైపు పోతూ 'ఏమయినా సరే, ఎలాగయినా సరే! చంపి పారేస్తావా? ఈ సుగ్రీవుణ్ణి చంపితే రాముణ్ణి, వానరసేననూ గూడా చంపినట్టే గదా! అని వెడుతుండగా భయం పట్టుకున్నది హనుమంతుడితో సహా వానరులకు.

హనుమ 'కింకర్తవ్య'మన్నట్టు ఆలోచించి, నా విద్య నాకు ఉన్నది గదా! రాక్షసుణ్ణి (కుంభకర్ణుణ్ణి) అడ్డుకుంటాను. నా శరీరాన్ని పర్వతాకారంగా చేసి, గోళ్ళతో, కాళ్ళతో గిచ్చుతూ, తంతూ పిడిగుద్దులతో చీల్చి పారేస్తాను. ఆ బాధతో గిలగిలా తన్నుకుంటూ ఉంటాడు ఆ రాక్షసుడు.

సందు చూసి మా రాజు (సుగ్రీవుడ)ను బయటకి లాగేస్తా అనుకున్నాడు. వీరి మనస్తత్వమే వేరుగా ఉంటుంది. ఇప్పుడు గనుక నేను రంగంలోకి దిగి సుగ్రీవుడిని రక్షిస్తే ఆయన బతికి బయటపడితే హనుమచే రక్షించబడినా అనే పేరు వస్తుంది కదా!

కనుక ఏమి చేయాలో పాలుపోవటం లేదే అని అనుకొని పక్కకు చూడగా వానరులు తమ రాజును కుంభకర్ణుడు ఎత్తుకుపోతున్నాడని అరుపులు, పెడబొబ్బలు పెడుతూ, ఏడుస్తూ తమ శిబిరం వైపు పరుగులు తీయడం కనుపించింది. పరుగునబోయి వానరులను ఊరడించి, బుజ్జగించి మరల వెనకకు తిప్పుకొని తరలించుకొని రావటం తలప్రాణం తోకకు వచ్చినంత పనికాగా, ఈ స్థితిలో చంకలో సుగ్రీవుని నిలిపేస్తూ కుంభకర్ణుడు లంకలోకి ప్రవేశించడంతో రాక్షసులలో ఆనందం ఉప్పొంగింది.

వాన కురిసి చెట్టు కిందకు పరిగెత్తే వాడు ఒకడైతే నా పంట పండిందిలే అని సంతోషించే వాడు మొరకడు అయినట్టు భవనాల చివర అంతస్తుకెక్కి కొందరు గోపురాలనెక్కి స్త్రీ పురుషులు కొందరు పన్నీటి జల్లులు, కుసుమాల వానను కురిపించారు రాక్షస వీరులు కొందరు కుంభకర్ణుడి మీద సుగ్రీవుడిని బంధించినందుకు. కుంభకర్ణుడి చేతచిక్కి స్పృహ కోల్పోయిన సుగ్రీవుడి ముఖంపై కూడా ఆ పన్నీటి జల్లు పడడంతో వడదెబ్బ తిన్న వ్యక్తి కళ్ళు తెరిచినట్టుగా స్పృహ వచ్చి, ఇదేమిటి? ఆ రాజ వీధి చల్లగా ఉన్నది అని అనుకున్నాడు.



అనగా పెద్ద పెద్ద మానులతో వాటిని ఆశ్రయించిన లతలతో చెట్ల కొమ్మల నీడకమ్ముకొనుటచే చల్లగా ఉండడం కావచ్చు. ఆ చల్లదనానికి పైనుంచి కురిసిన పన్నీటి జల్లు బిందువులకూ కొద్దిగా స్పృజ్ఞానము కలిగింది సుగ్రీవునికి.

ఇలా ఊరేగింపు ముందుకు సాగుతుండగా.. చిరు జల్లు మీద పడుతుండగా.. నీవెవరో తెలుసు నాకు. బ్రహ్మ మనుమడవు. బుక్షరజుని కుమారుడవు అని కుంభకర్ణుడనగా మరల గురిపెట్టే మరో పర్వతాన్ని కుంభకర్ణుడి మీదకు విసరగా అది అతడి గుండెను దాటి విరిగిపోయింది. అందుకు ఆగ్రహించిన కుంభకర్ణుడు సుగ్రీవుడిమీద మరొక శూలాన్ని గురి పెట్టగా, పైకెగిరివచ్చి దానిని పట్టుకొని హనుమ గురి తప్పేట్టు చేశాడు.

# వందే విష్ణుం



శ్రీరాముడు 'సీతా వియోగం' భరించలేక ఓ జనక రాజ పుత్రీ.. సీతాదేవి...ఓ నా ప్రియురాలా...నన్ను ఈ విధముగా వదిలి ఒంటరివాడిని చేసి వెళ్లిపోవడం నీకు న్యాయమేనా? మన పరస్పరానురాగం మరచిపోయావా? నీవు లేకపోతే నేను బతుకగలనా? అని పరిపరివిధాల శ్రీరామచంద్రుడు విలపించాడు.

వివరణ: శ్రీరాముడు స్వయంగా విష్ణువైతేనేమి? అవతార ధర్మం అనుసరించి ధర్మపత్నీ వియోగం ఎలాంటి వారికైనా భరిపం శక్యం కానిది కదా?

ఆ విధముగా సీతాదేవి భూమాతతో అంతర్ధానం అయినది. ఆనాటి నుండి శ్రీరాముడు తిరిగి వివాహం చేసుకోకుండా బ్రహ్మచర్యం పాటిస్తూ పదమూడు వేల సంవత్సరాలు ప్రజారంజకంగా రాజ్యం పాలించి చివరకు ఈ 'లీలా మానుష' విగ్రహాన్ని వదిలిపెట్టి మరల వైకుంఠం అలంకరించాడు.

పరమాత్మ అయిన శ్రీరామచంద్రునికి సముద్ర బంధనంగాని రాక్షస సంహారం కాని

# రామావతారం





వారికి సహాయంగాని లెక్కలోనివి కావు. జగన్నాటక సూత్రధారి అవడంతో తాను సర్వదేవాధిపతి అయినను సామాన్య మానవునిలా నటించి ఈ జగన్నాటకం నడపడం ఆయనకు ఒక 'లీల' రామ నామ స్మరణ చేసిన వారికి ఈ లోకంలో భుక్తికి లోటు లేకుండా జరిగిన తరువాత పుణ్యలోకాలు కూడా లభిస్తాయి.

శ్లో: వైదేహి సహితం సురద్రుమతలేహ్మే
మేమహమంటపే
మధ్యే పుష్పక మాసనే మణిమయే
వీరాసనే సుస్థితమ్
అగ్ర్యే వాచయతి ప్రభంజన సుతి తత్త్వం
మునిభ్యః పరమ్
వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం
రామం భజే వ్యామలమ్
ఓం శాంతి శాంతి శాంతిః




# శ్రీమదాంధ్ర మహాభారతం

(గతవారం తరువాయి)

గాంగేయుడు చేసిన ఈ భీషణమైన ప్రతిజ్ఞ భీష్మ ప్రతిజ్ఞగా చరిత్రలో నిలిచిపోయింది. దేవతలు పూల వాన కురిపించారు. ఆ రోజు నుంచి గాంగేయుడు భీష్ముడుగా ప్రసిద్ధి చెందాడు. దాశరాజు వెంటనే తన కూతురు యోజన గంధి(సత్యవతి)ని శంతనునికి ఇచ్చి వివాహం చేశాడు. తన కుమారుడైన గాంగేయుడు, తన కోర్కె తీర్చడం కోసం చేసిన త్యాగాన్ని శంతనుడు ఎంతగానో ప్రశంసించాడు. కుమారా, నీకు ఒక వరం ప్రసాదిస్తున్నాను. నీకు స్వచ్ఛంద మరణం ప్రసాదిస్తున్నాను. నువ్వు నీ ఇష్టం వచ్చినపుడు మరణించవచ్చు. అని వరం ఇచ్చాడు. శంతనుడికి సత్యవతి ద్వారా ఇద్దరు కొడుకులు పుట్టారు. వారు చిత్రాంగదుడు విచిత్ర వీర్యుడు. వారు చిన్న వయసులో ఉండగానే శంతనుడు చనిపోయాడు. భీష్ముడు వారిని పెంచిపెద్దచేసాడు. చిత్రాంగదుడిని చక్రవర్తిని చేశాడు. చిత్రాంగదుడు అహంకారి. ఒక సారి చిత్రాంగదుడు ఒక గంధర్వ రాజుతో యుద్ధానికి తలపడ్డాడు. ఆ యుద్ధంలో చిత్రాంగదుడు చనిపోయాడు. తరువాత విచిత్ర వీర్యుని చక్రవర్తిని చేసాడు భీష్ముడు. కాశీ రాజు తన కుమార్తెలకు స్వయంవరం ప్రకటించాడు. భీష్ముడు తాను ఒక్కడే ఒంటరిగా కాశీ రాజ్యానికి వెళ్ళాడు. కాశీరాజు కూతుళ్ళను బలవంతంగా తన రథం మీద ఎక్కించుకున్నాడు. 'కాశీరాజా, స్వయంవరానికి వచ్చిన రాజులారా , నేను ఈ కన్యలను నా తమ్ముడు విచిత్ర వీర్యునికి ఇచ్చి వివాహం చెయ్యడానికి తీసుకువెళుతున్నాను. మీకు చేతనైతే నన్ను అడ్డగించండి. ఎనిమిది రకాల వివాహ విధుల్లో క్షత్రియులకు గాంధర్వము, రాక్షసము తగినవి. పైగా మీ అందరినీ జయించి తీసుకుపోవడం పరమధర్మము' అని గర్వంగా పలికాడు. అక్కడ ఉన్న రాజులు అందరూ భీష్ముడిని ఎదిరించారు. కానీ భీష్ముడు అందరినీ జయిం చాడు. కానీ సాల్వ దేశపు రాజు మాత్రం పట్టు విడవకుండా భీష్ముడిని వెంబడించాడు. భీష్ముడికి సాల్వునికి ఘోర యుద్ధం జరిగింది. అందులో సాల్వుడు ఓడిపోయాడు. వెనక్కుతిరిగాడు. భీష్ముడు హస్తినా పురానికి వెళ్ళాడు. కాశీరాజు పుత్రికలు అంబ, అంబిక, అంబాలిక అను కన్యలను విచిత్ర వీర్యుడికిచ్చి వివాహం చెయ్యడానికి ఏర్పాట్లు చేస్తున్నాడు. అందులో పెద్ద కూతురు అంబ, భీష్ముడితో ఇలా చెప్పింది. 'సాల్వుడికి నన్ను ఇచ్చి వివాహం చెయ్యడానికి నా తండ్రి నిశ్చయించాడు. నాకు కూడా సాల్వుడు అంటే ఇష్టమే. కానీ మీరు నన్ను బలవంతంగా తీసుకువచ్చారు. ధర్మం మీరే నిర్ణయించండి' అని పలికింది. వెంటనే భీష్ముడు అంబను కొందరు బ్రాహ్మణులను తోడు ఇచ్చి. సాల్వుడి వద్దకు పంపాడు. అంబిక, అంబాలికలను విచిత్ర వీర్యునికి ఇచ్చి వివాహం చేశాడు. విచిత్ర వీర్యుడు అందమైన తన భార్యలతో కామభోగాలతో తేలియాడుతున్నాడు. రాజ కార్యాలు మరిచిపోయాడు. విచ్చలవిడిగా కామభోగాలు అనుభవించి అనుభవించి చివరికి చనిపోయాడు. ఇప్పుడు రాజ్యం రాజు లేని రాజ్యం అయ్యింది. ఒక రోజు సత్యవతి భీష్ముడిని చూచి 'కుమారా, ప్రస్తుతం ఈ భరత సామ్రాజ్యానికి వారసులు లేరు. నువ్వు ఒక్కడివే రాజ్యానికి అర్హుడివి. కాబట్టి నువ్వే ఈ రాజ్యానికి చక్రవర్తివి. హాయిగా పెళ్ళి చేసుకుని సంతానాన్ని కని ఈ వంశాన్ని ఉద్ధరించు' అని చెప్పింది. 'అమ్మా నేను ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉంటానని ప్రతిజ్ఞ చేశాను. రాజ్యాధికారం ముట్టనని శపథం చేశాను. ఇప్పుడు మీరు ఇలాపలకడం తగునా. నేను మాత్రం నా బ్రహ్మచర్యవ్రతాన్ని విడువను. శంతనుని వంశము వృద్ధి చెందేట్టు నాకు తెలిసిన క్షత్రియ ధర్మాన్ని చెపుతాను వినండి. దీనిని బ్రాహ్మణులతోనూ, ధర్మవిదులతోనూ ఆలోచించి నిర్ణయం చెయ్యడండి. పూర్వం, పరశురాముడు క్షత్రియలోకాన్ని సమూలంగా నాశనం చేసినపుడు, వారి భార్యలు, ఉత్తమమైన బ్రాహ్మణుల వలన సంతానాన్ని కని క్షత్రియవంశాలను నిలిపారు. అదీకాక, ఉతథ్యుడు బృహస్పతి అన్నదమ్ములు. ఉతథ్యుని భార్య మమత. ఆమె గర్భవతి. ఒక రోజు బృహస్పతి సోదరుడైన ఉతథ్యుని ఇంటికి వచ్చాడు. మమతను చూచాడు. దేవరన్యాయాన్ని అనుసరించి మమతతో పొందు కోరాడు. అప్పటికే మమత గర్భంలో ఉన్న బాలుడు దీన్ని వ్యతిరేకించాడు. ఇది ధర్మ వ్యతిరేకమని పెద్దగా అరిచాడు. బృహస్పతికి కోపం వచ్చింది. ఆ బాలుడిని పుట్టు గుడ్డిగా శపించాడు. ఆ బాలుడే దీర్ఘతముడు గుడ్డివాడైనా వేదవేదాంగాలు అభ్యసించాడు. ప్రద్వేషిణి అనే కన్యను వివాహమాడాడు. అతనికి చాలా మంది పుత్రులు కలిగారు. కానీ ప్రద్వేషిణికి మాత్రం భర్త మీద ప్రేమలేదు. అదే విషయం దీర్ఘతముడు అడిగాడు. 'భరించే వాడు భర్త. భరింపదగినది భార్య. కానీ ఇన్నాళ్ళు నేను నిన్ను భరిస్తున్నాను. ఇంకా ఎంత కాలం భరించాలి. నా చేత కాదు. నువ్వు వేరే చోటికి వెళ్ళు' అని పలికింది ప్రద్వేషిణి. దీర్ఘతముడికి కోపం వచ్చింది. దీర్ఘతముడు ఆడవాళ్ళకు ఒక శాపమిచ్చాడు. 'భర్తచనిపోయిన స్త్రీలు ఎంత టివారైనా, అలంకారాలు లేకుండా బతుకుదురుగాక' అని శాపం ఇచ్చాడు. ప్రద్వేషిణికి కూడా కోపం వచ్చింది. తన కొడుకులను పిలిచి 'ఈ ముదుసలిని ఎక్కడికైనా తీసుకుపోయి విడిచిపెట్టండి' అని కోరింది. తల్లి మాట మీద కొడుకులు, దీర్ఘతముడిని తాళ్ళతో కట్టి ఒక నదిలోపడేశారు. దీర్ఘతముడు వేదాలు వల్లె వేస్తూ నదిలో కొట్టుకుపోతూ వున్నాడు. బలి అనే రాజు దీర్ఘతముడిని చూసి అతని పాండిత్యానికి సంతోషించాడు. కట్లు విప్పితనతో తన ఇంటికి తీసుకునివెళ్ళాడు. 'మహాత్మా, తమరు ఎవరో నాకు తెలియదు. కానీ మీరు ఉత్తమ మైన బ్రాహ్మణులు. నాకు సంతానం లేదు. దయచేసి నాకు సంతానం ప్రసాదించండి' అని కోరాడు.





( ఇంకా ఉంది)

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిజిఎల్

అభివృద్ధి సాధించాలంటే రాజకీయాలకతీతంగా కృషి చేయాలనే విషయాన్ని గమనించిన ఆ పల్లె ప్రజలు తమ గ్రామానికి పట్టణాలకు ధీటుగా సౌకర్యాలను కల్పించుకోవడానికి సమష్టిగా పాటుపడ్డారు. మంచి నీటి నుంచి పారిశుద్ధ్యం వరకూ అన్ని మౌలిక వసతులూ ఆ గ్రామానికి ఉన్నాయి. నాలుగేళ్ళ కిందటే నిర్మల్ పురస్కార్ అవార్డును అందుకున్న ఈ గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తూ ఇతర పల్లెలకు ఆదర్శంగా నిలుస్తున్నది. సమష్టి కృషి ఫలితంగా అంచలంచెలుగా వృద్ధి సాధించిన రంగారెడ్డి జిల్లాలోని కొత్తూరు గ్రామ పంచాయితీ గురించి ఈ వారం పల్లెలో..




# సమిష్టి కృషితో అభివృద్ధి

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొత్తూరు గ్రామ



పంచాయతీ1925 సంవత్సరంలో ఏర్పడి అంచెలంచెలుగా అభివృద్ధి దశలో పయనిస్తూ అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు సమిష్టిగా అభివృద్ధి పర్చడం కోసం పాటుపడుతున్నారు. గ్రామంలోని అనుబంధ గ్రామం గఫూర్‌నగర్‌ను కలుపుకుని 2109 జనాభా ఉండగా, 11 వందల మంది ఓటర్లున్నారు. 1995 సంవత్సరంలో జైత్వారం గ్రామ పంచాయతీ నుంచి విడిపోయి ఇప్పటి వరకు ముగ్గురు సర్పంచుల సహకారంతో కోట్లాది నిధులతో అభివృద్ధి జరిగింది. ఇప్పటి వరకు సుమారు 4 కిలోమీటర్ల సీసీ రోడ్డుతో పాటు అండర్ డ్రైనేజీ సౌకర్యం కల్పించడం జరిగింది. మండల పరిధిలో అన్ని గ్రామ పంచాయ తీలకు ఆదర్శంగా గ్రామస్థుల సహకారంతో అభివృద్ధి జరిగింది. దీంతో అధికారులు 2006 నుంచి నిర్మల్ పురస్కార్ అవార్డుకు ఇదే గ్రామాన్ని ఎంపిక చేశారు. 5 శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరుగక పోవడంతో కొంత జాప్యం జరిగింది. గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉపాధ్యాయుల ద్వారా మంచి విద్యను బోధించడం వలన 130 మంది విద్యార్థినీ- విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారు. ముఖ్యంగా గ్రామంలో భీమ్‌సేన్ యువజన సంఘం, బాబూ జగ్జీవన్‌రామ్, ప్రగతి యువజన సంఘం సభ్యులు అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ప్రజా ప్రతినిధులకు మంచి సహకారం అందించడం పట్ల ఆదర్శంగా నిలిచారు పంచాయతీ నుంచి అనుబంధ గ్రామమైన గఫూర్ నగర్ వరకు ప్రధానమంత్రి సడక్ యోజన పథకం ద్వారా 75 లక్షల వ్యయంతో బీటీ, సీసీ రోడ్డు వేయడం వలన అనుబంధ గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం అందించినట్లయింది. గ్రామంలో ఇందిరమ్మ పథకం ద్వారా ఇప్పటి వరకు 268 పక్కా గృహాలు మంజూరు చేయడం వలన పూరి గుడిసెలను కనుమరుగు అయ్యాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా జరగడంతో రెండు, మూడు అంతస్థుల భవనాలు వెలవడంతో మొత్తం పట్టణ వాతావరణం ఏర్పడింది. గ్రామంలో మిగిలిన 42 ఐసీఎల్ నిర్మిస్తే నిర్మల్ పురస్కార్ అవార్డు ఎంపిక పక్కాగా జరుగుతుందని అధికారులు తెలిపారు. గత కొంత కాలంగా ఎస్సీ బస్తీలో-ఓల్టేజి సమస్య ఉండటం వలన శాశ్వత పరిష్కారానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్థులు కృషి చేసి విజయం సాధించారు. గ్రామంలో ఎటు చూసినా సీసీ రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ ఉండటం వలన ఇరుకు రోడ్ల సమస్య శాశ్వతంగా పరిష్కారం లభించింది. గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడానికి ఐదు బోరు మోటార్లు ఏర్పాటు చేయగా అనుబంధ గ్రామంలో మూడు బోర్ మోటార్లను ఏర్పాటు చేశారు. ట్యాంకు సైతం ఏర్పాటు చేసుకున్నారు. నిరక్ష్యరాస్యతను నిర్మూలిం చేందుకు ఆ గ్రామంలో ఉన్న యువకులు ఎంతో కృషి చేశారు. కొత్తూరులో అంగన్‌వాడీ కార్యాలయం ద్వారా 27 మంది విద్యార్థులు, గఫూర్ నగర్‌లో 14 మంది విద్యార్థులకు విద్యను అందించే కృషి సాగుతున్నది. ముఖ్యంగా పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ వ్యవస్థతో పాటు, శాసనసభ సమావేశం హాల్ వలె సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈగ్రామంలో మండల పరిధిలో రెండవ స్థానంలో ప్రభుత్వ ఉద్యోగులు సుమారు 20 మంది చేయడం గమనార్హం.



శ్రీమతి మిగతి అలివేల
సర్పంచ్



అలాగే గ్రామ శివారులో ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుతో పట్టణ వాతావరణం ఏర్పడింది. మహిళలు 26 మహిళా సంఘాల ద్వారా పొదుపు చేసుకొని మరింత అభివృద్ధి చెందగా రెండు రైతు మిత్ర సంఘాల ద్వారా రైతులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారు. అలాగే గ్రామంలో కులాలకతీతంగా దేవాలయాల అభివృద్ధి కూడా జరగడం విశేషం.





## సిని 'మాయా' లోకం

# సినిమా నా ప్యాషన్!

## తుది శ్వాస వరకు సినిమా... సినిమా... సినిమా!

★ నటుడు ధూళిపాళ అంతరంగం



నేనేనండీ! నేను నేనే! ధూళిపాళను. ఆగండాగండి! జస్ట్ కమెడియన్ ధూళిపాళను. తెలుగు సినిమా యవనికపై అచ్చతెలుగు జానపదాల్లో ఫేమస్ అయిన ధూళిపాళను మాత్రం నేను కాదులెండి. రసాయన శాస్త్రంలో ఎమ్మెస్సీ చేసిన నేను కళారంగంపై అందునా సినిమా రంగంపై ఉన్న మక్కువతో.. పరిశ్రమ కొచ్చి ఇప్పటికి 15 ఏళ్ల యింది. నా ప్రియతమ నటనాశయం కోసం ఎన్నో.. ఎన్నెన్నో..! మీ అందరికీ షరామాటమూలుగా తెలిసిన కథే! తొలినాళ్లలో అందరిలానే.. ఎక్కే గడప, దిగే గడప. అయితే అదృష్టమో! మరోటో తెలియదు కానీ నన్ను మాత్రం అంతా ఆప్యాయంగా పలకరించినవారే. చిన్నదో, పెద్దదో అవకాశం ఇచ్చినవారే. ఆఫీస్ మేనేజర్ దగ్గరినుండి నిర్మాత, దర్శకుడు, ప్రొడక్షన్ మేనేజర్లు.. ఇలా అంతా తొలుత కొంచెం కొత్తగా చూసినా క్రమంగా తమవాడిగానే చూసుకున్నారు. అందువల్లేనేమో.. పెద్దగా చెప్పాలనిపించకపోయినా ఓ 100సినిమాలు, 150 సీరియళ్లలో దక్కిన పాత్రలు దక్కినట్టే చేసేశాను. ఆర్టిస్టుగా అది నా ప్యాషన్. ఇదొద్దు, అది చేయను. అది అలా కాదు. ఇంకొంచెం లెంగ్త్ పెంచితే బావుండేదేమో! ఇలా ఎవరి దగ్గరా నసగను. సంతృప్తికరమైన జీవనానికి అవసరమైనంత నాకు దక్కేటప్పుడు ప్రతిదానికీ ఎందుకు నసుగుడు. ఎందరో మహామహులు చెప్పినట్టే.. చేసే పనిలో పూర్తిగా మనసు పెట్టిచేస్తే ఫలితం దానంతట అదే వస్తుందనేది నా సిద్ధాంతం కూడా. అది నా విషయంలో అక్షరాలా నిజమైంది. ఆరంభం అంతంత మాత్రమే అయినా.. ఇదిగో ఇప్పుడొస్తున్న అవకాశాలు చూడండి. పేల్చేది నాలుగైదు జోకులే అయినా... ప్రేక్షకుడు నేను చేసింది చూసి కడుపుబ్బా నవ్వుకుంటే ఆ హాయే వేరు. అబ్బో! నాకూ గుర్తింపు దక్కిందే అనే ఉల్లాసం మనసులో దొంతరలుగా పరుచుకుంటుంది.

మీరంతా చూసేసిన సినిమానే...

సిద్ధార్థ- జెనీలియా జంటగా నటించిన 'బొమ్మరిల్లు'. అందులో నేను చేసిన ఓ పాత్ర చాలా చిన్నదే. పేల్చింది ఒక జోకే. అయినా అందరి మనసునూ ఆ క్షణాన తట్టిన సీన్ అది. ఆ సినిమాలో నా పాత్ర పేరు. పానీపూరి శంకర్. జెనీలియా నా బండిదగ్గరకొచ్చి.. పానీ పూరి తింటుంది. అప్పుడు ఓ మాట కూడా అడుగుతుంది. 'శంకరన్నా బావున్నావా?' అని ఆప్యాయంగా. 'బావున్నానమ్మా!' అని సమాధానమిస్తా. ఇంకోసారి 'శంకరన్నా..సెల్‌ఫోన్ కొన్నావా? నంబరివ్వలేదేం?' అని అడుగుతుంది. సింపుల్‌గా 'నువ్వు అడగలేదు కదమ్మా..' అంటా. సీన్ అనుక్రమంలో వచ్చే ఆ స్పార్క్ డైలాగ్‌కి ప్రేక్షకుడి మోములో తెలియకుండానే నవ్వు పులుముకుంటుంది. అది చాలదూ ఓ నటుడిగా సంతృప్తిపడడానికి.

వంద సినిమాలు చేసినా..

ప్రస్తుతం మార్గం నడిబొడ్డున ఉన్నా. ఇంకా గుర్తింపు రావాల్సింది. ఆకాశమంత గుర్తింపు ఎవరికీ ఓవర్‌నైట్‌లోనే రాదులెండి. కృషితో నాస్తి దుర్భిక్షం.. ఏదో ఒకరోజు కష్టించిన దానికి ఫలం కచ్చితంగా దక్కుతుంది. ఆ మార్గంలోనే ప్రస్తుతం నాకు కావాల్సినంత ప్రోత్సాహం పరిశ్రమ నుంచి దక్కుతోంది. అందుకు నేను పరిశ్రమకి రుణపడి ఉంటా. పెద్ద చదువులు తర్వాత ఏ 'కళ'ల కలతో వచ్చానో అది చాలా వరకూ నెరవేరినట్టే. నా బోటి ఏ గ్రౌండూ లేనివాడికి అది గొప్పే! ఈ తరుణంలో ఇక్కడ ఎందరినో గుర్తు తెచ్చుకోవాలి. అందరి గురించీ రాయడం కుదరదు గనుక నా ఎదిగే క్రమంలో కీలకమైన వ్యక్తులను ఓ మారు పలవరిస్తాను. నన్ను తొట్టతొలుత తెలుగు సినిమా పరిశ్రమకి పరిచయం చేసింది ఒఎస్ఆర్ ఆంజనేయులు. 'ఎన్‌కౌంటర్' సినిమాతో మొదలయ్యా. అదే క్రమంలో ఎన్నో పరిచయాలు, దోస్తీలు. దాంతో వరుసగా సినిమాలు చేస్తూనే సీరియళ్లు, టెలిఫిల్మ్‌లు, వాణిజ్యప్రకటనలు ..ఇలా మల్టీ ఫార్మాట్‌లో అవకాశాలు అందిపుచ్చు కున్నాను. ఓ రకంగా ఫుడ్డుకి ఏ ఢోకా లేకుండా అవన్నీ ఆదుకున్నాయి. ఎక్కడైనా నా దృష్టి ఒకేదానిపై ఉంది. నటన... నటన... నటన.. అంతే! మరో చూపే లేదు. ఇంకెందు లోనూ వేలుపెట్టి కెలకడం ఉండదు. 100 శాతం గురి నటనమీద మాత్రమే ఉంటుంది. నా అంతిమశ్వాస వరకూ.. నేను ఇలానే కొన సాగుతా! నిర్ణయంలో ఎలాంటి మార్పు, చేర్పులు ఉండవు. అంతే!

నటన అంటే ఇంత పిచ్చి ఎందుకా.. అని ఆరాతీసే ముందు ఓ విషయం చర్చించాలి.






### లైఫ్ మెంబర్‌ని

నా స్వస్థలం కృష్ణాజిల్లా, ఉయ్యూరు దగ్గర కుమ్మమూరు. బ్యాక్‌గ్రౌండ్‌లేదు. ఫోర్‌గ్రౌండ్ మాత్రం ఉంది. చూస్తే..మీకే అర్థమౌతుంది లెండి! అలాగే నాకున్న పూర్తి గ్రౌండ్ నటనే. ధూళిపాళగానే ఇక్కడ స్థిరపడ్డాను. నిజానికి అసలు పేరు ధూళిపాళ రవీంద్రబాబు (ఫోన్:9494239647). దానికి తోడు 15ఏళ్ల అనుభవం. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(మా)లో శాస్వత సభ్యుడిని. ఇటు సినిమా, అటు టీవీ రెండు రంగాల్లోనూ శాశ్వత సభ్యత్వమున్న కళాకారుడిని. ఇంకో విషయమేమంటే..మొన్నీమధ్యే అక్టోబరులో జరిగిన ఇసి ఎలక్షన్లలో పోటీ చేసి ఓడాను లెండి! జస్ట్ అనుభవం అనే మ్యాజిక్ కోసం అంతే.



బతకడం అందరూ బతుకుతారు. అయితే అందులో కొత్తగా ఏముంది? .. ఈ రంగంలోకి నేను రాకముందు నన్ను పురుగులా తొలిచేసిన ప్రశ్న ఇది. అస్సలు రొటీన్‌గా బత క్కూడదు. సమ్‌థింగ్.. ఏదైనా ఛాలెంజింగ్‌గా తీసుకోవాలి. ప్రతిరోజూ ఫ్రెష్‌గా అనిపించాలి. కొత్తగా బతకాలి... ఇలా మనసులో దృఢంగా అను కున్నాను. ఆ ఆలోచన వచ్చిందే తడవుగా ఫ్రెండ్స్ మధ్య చర్చ కూడా నడిచింది. 'నీకు నటన అంటే పిచ్చి కదరా! గో అహెడ్' అన్నారంతా. నేను ఊరకే భావోద్వేగాలకు గురయ్యే వ్యక్తిని. పైగా చాలా సున్నిత మనస్కుడిని. అప్పుడనిపిం చిందేమంటే.. అవును నిజమే! నటనా రంగంలోనే ఉంది అసలు విషయం. మజా అక్కడే అని డిసైడయిపోయా! అనుకున్నదే తడవుగా నా పయనం మొదలెట్టా.

### నటించిన సినిమాలివి

నేను నటించిన సినిమాల్లో పెద్ద గుర్తింపు నిచ్చిన సినిమాల గురించి మాట్లాడా లంటే.. బొమ్మరిల్లు, అంతఃపురం, సీతారామరాజు, హనుమాన్ జంక్షన్, సామాన్యుడు, టాటా బిర్లా మధ్యలో లైలా, అనసూయ, పౌరుడు, హైస్కూల్, పోలీస్ పోలీస్, అనగనగా ఓ ధీరుడు... ఇలా నడుస్తోంది గ్రాఫ్. ప్రస్తుతం మావూరి మహర్షి చిత్రంలో నటిస్తున్నా. అది విడుదల కావాల్సి ఉంది.

ప్రశంసలు.. బహుమానాలే.. ఇంతకు ముందే మరి నటనతో నాకున్న అటాచ్‌మెంట్ ఏంటి? అనే ప్రశ్న తలెత్తితే.. ఓ సంగతి చెబుతాను. నేను నా డిగ్రీ విద్యను ఉయ్యూరు ఎజి అండ్ ఎస్‌జి కాలేజిలో చదివే రోజుల్లో సాంస్కృతిక కార్యకలాపాల్లో ఎక్కువగా పాల్గొనేవాడిని. అక్కడ వేసే నాటికలు, నాటకాల్లో మనం కంపల్సరీ. కళాశాల అంతర్గత పోటీల్లో సైతం పాలు పంచుకుని ఎన్నో బహుమానాలు, ప్రశంసలు సైతం అందుకునేవాళ్లం. నేను రచయిత పరుచూరి గోపాలకృష్ణగారి శిష్యుడిని. గురువుగారూ.. అని ఆయన్ని సంబో ధిస్తుంటాను. నా ఇంటర్ విద్యలో తెలుగు లెక్చరర్ ఆయన. ఆ కళాశాలలో సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రత్యేకించి ఓ ఆర్గనైజేషన్ పనిచేసేది. అది పరుచూరి ఆధ్వర్యంలో నడిచేది. ఆ క్రమంలో మేం వేసే నాటకాలు, నాటికల్లో ఆయన ప్రోత్సాహం ఎంతో ఉండేది. అలా ఎందరో దిగ్గజాలు నా నటప్రస్థానంలో నాకు సాయపడినవారే. వారందరి నుంచీ ఎంతో నేర్చుకుని ప్రస్తుతం ఈ స్థాయికి చేరగలిగాను.

అబ్బాయి ప్రేమలో పడ్డాడు, నజరానా (నంది విన్నర్) సినిమాల దర్శకుడు కోటిబాబు నాకు కాలేజిమేట్. మంచి స్నేహితుడు కూడా. ఆరంభంలో అవకాశాలిచ్చి ప్రోత్సహించిన మిత్రుడతడు. వాతావరణ కాలుష్యం నేపథ్యంలో రూపొందించిన ఓ డాక్యుమెం టరీలో సైతం నటించే అవకాశం అతడివల్ల దక్కింది. ఈ మధ్య సాయికుమార్, కమలాకర్ రెడ్డి హీరోలుగా 'సంచలనం' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న బి.వి.రమణారెడ్డి ఒకప్పటి ఆర్టిస్ట్. నాకు క్లాస్‌మేట్, మంచి మిత్రుడు. ప్రస్తుతం అవకాశాలిచ్చి ప్రోత్సహిస్తున్నాడు. నిర్మాత వల్లభనేని వెంకటేశ్వరరావు నా క్లాస్‌మేట్‌లలో ఒకరు. నన్నీ రంగంలో ప్రోత్సహించే వ్యక్తి. విషయమేమంటే నా పయనం సినిమా, టెలిఫిల్మ్, సీరియల్, వాణిజ్యప్రకటన.. ఇలా అన్నిటా సమాంతరంగా సాగిపోతోంది.

నేను చేసిన టీవీ సీరియళ్లలో బొమ్మరిల్లు, సిరి నటుడిగా మంచి గుర్తింపు తెచ్చాయి. వాటిలో చేసిన పి.ఎ పాత్రలు బాగా గుర్తుండి పోయేవే. బొమ్మరిల్లులో ప్రతినాయక ఛాయలున్న పి.ఎగా టీవీ వీక్షకులను మెప్పించగలిగాను. నిర్మాత రామ్మోహన్ నాయుడు 'సిరి'లో అవకాశమిచ్చి ప్రోత్సహించారు. 'పెద్దరికం' సీరియల్ జీటివి ప్రారంభంలో వచ్చింది. మాడా కాంబినేషన్ లో పూర్తిస్థాయి హాస్యం పండించే పాత్రలో ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించగలిగాను. అదేగాక దూరదర్శన్‌లో 'అనురాగం' సీరియల్‌కి కూడా పనిచేశా. ప్రస్తుతం నడుస్తున్న 'తూర్పు వెళ్లే రైలు' లోనూ ఓ పాత్ర చేశాను. ఇస్త్రీ బండి సెట్టింగులో నేను ఉంటాను. మంచి పేరొచ్చిన పాత్ర అది.

### ఏ పాత్రకయినా ఓకె

హాస్యం, మాస్ మహారాజా పాత్రల్లో అయితే చాలా ప్రత్యేకంగా కనిపిస్తాను. తాగుడు పాత్రలకీ సూటబుల్. సహాయనటుడిగానూ ఎన్నో పాత్రల్లో లీనమైన అనుభవం నా సొంతం. వచ్చే ఏ అవకాశాన్నయినా సదవకాశంగా భావించి పరిశ్రమలో ఓ భాగం కావాలన్నదే నా కోరిక. అందుకు సహకరిస్తున్న వారందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు.

# శతమానం భవతి

మా బాబు
**చి॥ శివసాయి**
రెండవ పుట్టినరోజు జరుపుకుంటున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
**అమ్మ-నాన్న:** జనుగాని మౌనిక - అశ్వంత్ కుమార్



**నానమ్మ-తాతయ్య :** కవిత - అశోక్ గౌడ్
**అమ్మమ్మ-తాతయ్య:** రాజమణి-నాథం
గ్రా॥ చింతగట్టు, వరంగల్ జిల్లా.

మా పాప
**చి॥ గాయత్రి**
ఫిబ్రవరి 19వ తేదీన పుట్టినరోజు జరుపు కుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేస్తూ... ధర్మపురి లక్ష్మీ నర్సింహా స్వామి అను గ్రహం ఎల్లవేళలా ఉం డాలని కోరుకుంటూ...



**అమ్మ-నాన్న:** అవధానుల దుర్గా విజయలక్ష్మి- చంద్రమౌళి శర్మ, **మామయ్య :** భాను ప్రకాష్
బ్రాహ్మణవాడ, హన్మకొండ, వరంగల్ జిల్లా.

మా బాబు
**చి॥ ప్రణీత్‌రెడ్డి**
ఫిబ్రవరి14వ తేదీన నాలుగవ పుట్టినరోజు జరుపుకుంటున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...



**తల్లిదండ్రులు:** పావని, మాల్లారెడ్డి **పిన్ని-బాబాయ్:** నందిని, నరసింహారెడ్డి **తాత:** గాంధీరెడ్డి
గ్రా॥ పెద్దమంగళవారం, రంగారెడ్డి జిల్లా

# చరిత్రలో ఈ వారం

**సరోజినీనాయుడు జయంతి:** సరోజినీనాయుడు ఫిబ్రవరి 13, 1879లో జన్మించారు. తండ్రి అఘోరనాథ ఛటోపాధ్యాయ. ఆయన హైదరాబాదులోని నిజాం కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1916లో లక్నోలో జరిగిన ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొనడంతో ఆమె రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1914 గాంధీజీని కలుసుకున్న ఆమె జీవితాంతం ఆయన సహచరురాలిగా నిలిచారు. 1931 లగాంధీజీతో పాటు లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఇంగ్లాండ్‌లోని రాయల్ సొసైటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆమె రాసిన కవితకు 'కెయిజర్-ఇ-హింద్' స్వర్ణపతకం లభించింది. ఆమె కవయిత్రిగానే కాక గొప్ప వక్తగా రాణించారు 1905లో 'గోల్డెన్ థ్రెషోల్డ్', 1912లో 'ద బర్డ్ ఆఫ్ టైమ్', 1917 లో 'ద బ్రోకెన్ వింగ్', 'ది పోయెమ్స్ ఆఫ్ లైఫ్ అండ్ డెత్' అనే కవితా సంపుటాలు రచించారు. 'నైటింగేల్ ఆఫ్ ఇండియా' బిరుదు పొందిన సరోజినీ నాయుడు 1930లో దండయాత్ర, ఉప్పు సత్యాగ్రహాల్లో పాల్గొని కారాగార శిక్ష అనుభవించారు. 'కవికోకిల'గా ప్రసిద్ధి పొందింది. భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షురాలైన మొదటి భారతీయ మహిళ, మొదటి మహిళా గవర్నర్‌కూడా సరోజినీనే కావడం విశేషం.







**వాలెంటైన్స్ డే:** క్రీ॥శ॥ 270వ సంవత్సరంలో ప్రేమకోసం ప్రాణాలర్పించిన వాలెంటైన్ అనే ప్రేమికుడి స్మృత్యర్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14ను 'ప్రేమికుల దినోత్సవం'గా జరుపుకుంటున్నారు. పెళ్ళి చేసుకున్న యువకులు ఏకాగ్రతతో యుద్ధం చేయలేరని భావించిన రోమన్ చక్రవర్తి రెండో క్లాడియస్ తన దేశంలో పెళ్ళిళ్ళను నిషేధించాడు. కాని వాలెంటైన్ అనే పౌరుడు ఆ శాసనాన్ని ధిక్కరించి, ప్రేమికుల్ని ప్రోత్సహించి ఎన్నో ప్రేమవివాహాలు జరిపించాడు. ఇది తెలిసి ఆగ్రహించిన క్లాడియస్ వాలెంటైన్‌కు శిరచ్ఛేద శిక్ష విధించాడు. తనకు మరణకాలం సమీపిస్తున్నదని తెలిసి కూడా జైలు కిటికీలోంచి తన గదిపై వంగివున్న కొమ్మకున్న పూలపై 'వాలెంటైన్‌ను గుర్తుంచుకో' అనే అక్షరాలను తన రక్తంతో రాసి జైలరు కూతురుకే అర్పించాడనేది మరో కథనం.

**గెలీలియో జయంతి:** ఫిబ్రవరి 15, 1564లో జన్మించిన గెలీలియో గెలిలి ఇటలీ దేశస్థుడు. పీసా విశ్వవిద్యాలయంలో గణితశాస్త్రాచార్యుడిగా పనిచేశారు. గడియారంలోని లోలకం ఈయన పరిశోధనల ద్వారానే ఆ తరువాత ఆవిష్కరించబడింది. మొదటిసారిగా చంద్ర మండలాన్ని పరిశీలించాడు. పాలపుంత అనేక నక్షత్రాల సముదాయమని మొదటగా చెప్పింది ఈయనే. ఈయన పరిశోధనలూ, అభిప్రాయాలూ నచ్చని మతాధిపతుల హింసలు భరించలేక వారికి లొంగి పోయాడు. భౌతికశాస్త్ర పితామహునిగా పరిగణింపబడే గెలీలియో జనవరి 08, 1642లో మరణించాడు.





**చరిత్రలో మరికొన్ని...**

**ఫిబ్రవరి 13:**

1931: కొత్త ఢిల్లీ నగరం అధికారికంగా ప్రారంభించబడింది.
1971: మొట్టమొదటి తెలుగు సినిమా కథానాయకి సురభి కమలాబాయి మరణించారు.






**ఫిబ్రవరి 14:**

1921: ఆంధ్ర ప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జన్మించారు.

**ఫిబ్రవరి 15:**

1869: ప్రముఖ ఉర్దూ కవి మీర్జా గాలిబ్ మరణించాడు.

**ఫిబ్రవరి 16:**

1944: దాదాసాహెబ్ ఫాల్కే మరణించాడు.
1985: నార్ల వెంకటేశ్వరరావు మరణించారు.

**ఫిబ్రవరి 17:**

1915: గాంధీజీ మొదటిసారిగా శాంతినికేతన్ సందర్శించారు.
1931: భారత వైస్రాయ్ లార్డ్ ఇర్విన్‌ను మొదటిసారిగా ప్రజాప్రతినిధిగా గాంధీజీ కలిశారు. ఆ తరువాతనే చర్చిల్ 'ఆఫ్ నేకెడ్ సెడిషియస్ ఫకీర్' అని అన్నారు.
1986: ప్రసిద్ధ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి మరణించాడు.

**ఫిబ్రవరి 18:**

1836: రామకృష్ణ పరమహంస జన్మించాడు.
1911: భారతదేశంలో మొదటిసారిగా ఫ్రీక్వెల్ అనే ఫ్రెంచి దేశస్థుడు అలహాబాదు నుండి నైనీ వరకు విమానాన్ని నడిపాడు.
1916: మొదటి 'హేండ్లీ పేజీ' అనే (బాంబరు) విమానం ఇంగ్లాండ్ నుంచి ఈజిప్ట్, బాగ్దాదుల మీదుగా అప్పుడు ఇండియాలో భాగమైన కరాచీ వరకు ప్రయాణించింది.
1920: కరాచీ-బొంబాయిల మధ్య ప్రయాణీకుల కొరకు విమానాలు నడపడం ప్రారంభించారు.

**ఫిబ్రవరి 19:**

1473: భూమి సూర్యుని చుట్టూ తిరుగుతున్నదని ప్రతిపాదించిన నికోలస్ కోపర్నికస్ జన్మించాడు.
1630: ఛత్రపతి శివాజీ జన్మించాడు.
1906: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పూర్వ సర్‌సంఘ్‌చాలక్ గురు గోల్వాల్కర్ జన్మించాడు.
1915: గోపాలకృష్ణ గోఖలే మరణించాడు.
1956: ఆచార్య నరేంద్ర దేవ్ మరణించాడు.

# శునకం విలువ దాని బరువంత!



పెంపుడు జంతువులంటే చాలామందికి ఇష్టం. తమ సంపాదనలో సగానికి పైగా వాటికోసమే ఖర్చు చేసేవారున్నారు. పెంపుడు జంతువులనగానే టక్కున గుర్తుకు వచ్చే జీవి కుక్క. ప్రపంచవ్యాప్తంగా ఇతర జంతువులకంటే కుక్కలనే పెంపుడు జంతువుగా ఎక్కువగా ఎంచుకుంటున్నారు. అలాంటి పెంపుడు కుక్కలకోసం ఎంత ఖర్చు చేయడానికైనా వెనుకాడరు చాలామంది. కొన్ని నెలల క్రితం బ్రిటన్‌కు చెందిన ఒక శునకాభిమాని ఓ పెంపుడు కుక్కను కొనుగోలు చేసేందుకు చాలా పెద్దమొత్తాన్నే వెచ్చించాడు. పెద్ద మొత్తం అంటే ఎంతనేగా మీ సందేహం. ఆ కుక్క బరువుతో సమానమైన బంగారమట. అవును మీరు చదువుతున్నది అక్షరాలా నిజం. బ్రిటన్‌లో పెంపుడు కుక్క ధర అంతే మరి! 1972లో 'సూపర్ రోరీ' రెండు లక్షలా నలభైవేల రూపాయలకు అమ్ముడైందట! అప్పట్లో ఇది ఒక సంచలనం. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో కాపలాకు, సమాచారం చేరవేతకు 2 లక్షల 27 వేల కుక్కలను ఉపయోగించారట! అలాగే జర్మన్లు 50 వేల కుక్కలను యుద్ధాల్లో ఉపయోగించారట! వియత్నాం యుద్ధంలో అమెరికన్లు ఉపయోగించిన మూడువేల కుక్కలుమరణించాయట!

# సాలెపురుగులు లీలలెన్నో!



సాలెపురుగు సామాన్యమైనది కాదు. విష్ణువు నాభి నుండి బ్రహ్మదేవుడు ఆవిర్భవించి ఈ అనంత విశ్వాన్ని సృష్టించినట్టు... దీని కడుపులోంచి పుట్టుకొచ్చిన వస్తువు ఒక గూడులాగా అల్లుకుంటుంది. కాకపోతే ఇది ఆహారాన్ని సంపాదించే మార్గం చాలా విచిత్రంగా ఉంటుంది. ఈ సాలె పురుగుల్లో సుమారు నలభైవేల జాతులు ఉన్నాయట! చాలావరకు సాలెపురుగులు కీటకాలను తింటాయని మనకు తెలుసు. అయితే ఒక జాతికి చెందిన సాలెపురుగు కేవలం మొక్కలను మాత్రమే తిని బ్రతుకుతుందట! ఆ సాలెపురుగు జాతిపేరే... 'బాఘీరా కిప్ లింగి'. ఇది మధ్య అమెరికాలో ఎక్కువగా కనిపిస్తుంది. క్రిస్టఫర్ మీహన్ అనే వైజ్ఞానికుడు మరో వ్యక్తితో కలసి దీనిని కనుగొన్నాడు. మరో విచిత్రం ఏమిటంటే అకేసియా రకానికి చెందిన మొక్కల క్రింద ఉంటూ ఈ సాలెపురుగులు వాటిని తింటూ ఉంటాయి. ఆ మొక్కలను ఒక రకమైన చీమలు ఎవరూ తినకుండా కాపాడుతాయట! ఆ చీమలకు తెలియకుండా ఈ సాలెపురుగులు -ముఖ్యంగా చిన్నవి వాటిలాగే కనపడుతూ వాటి మీద నుండి దూకేసి మొక్కలలోని ఆకుల క్రిందకు చేరతాయి. ఇవి కూడా ఆకుల క్రింద సాలెగూళ్ళు కట్టి పొలాల మధ్య ఇల్లు కట్టుకున్నట్లు స్థావరాలు ఏర్పరచుకుంటాయట!




చైనాలోని జియాంగ్జుకు చెందిన లియు హువా ప్రపంచంలోనే అతి పెద్ద చేయి గల వ్యక్తిగా గుర్తింపు పొందాడు. అతని ఎడమ చేతి బొటన వేలు, చూపుడు వేలు, మధ్య వేలు అసాధారణ స్థాయిలో పెరిగిపోయాయి.

## అతి పెద్ద చేతి వేళ్లు...



మిగిలిన రెండు వేళ్లూ సాధారణ స్థితిలోనే ఉన్నాయి. ఈ కారణంగా అతను రోజువారీ పనులు చేసుకోవడానికి చాలా కష్ట పడుతున్నాడు. 2007 జులైలో లియు షాంగై ఆసుపత్రిలో చేరినపుడు ఎడమ చేతి బొటన వేలు 26 సెంటీమీటర్లు, చూపుడు వేలు 30 సెం.మీ, మధ్య వేలు 25 సెంటీమీటర్లు ఉండేవి. ఈ చేయి మొత్తం 10 కిలోల బరువుండేది. వైద్యులు ఏడు గంటల పాటు అవిశ్రాంతంగా కృషి చేసి... దాదాపు 5 కిలోల మేర బరువైన ఎముకను, కండరాలను తొలగించారు. అయినా తన హస్త బాధలు తగ్గలేదు. ఇంకా 5 కిలోల బరువున్న చేతితో రోజువారీ పనులు చేసుకోలేక నానా యాతన పడుతూనే ఉన్నాడు.

# భక్తి పదబంధం-29



అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదునుతో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3x3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెండు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. మా అడ్రస్:

**భక్తి పదబంధం**
సూర్య ఆదివారం, సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

**భక్తి పదబంధం - 26 సమాధానం**



సమాధానం: రవితేజ, గూడూర్

# చిన్నారి

## బాల సాహితీ శిల్పులు-41

# సమకాలీన సమస్యలపై బాలసాహిత్యం రావాలి

"ప్రస్తుత పరిస్థితుల్లో కూడా బాలల కథలకు ఆదరణ ఉన్నప్పటికీ పాత తరం మూసకథల కు ప్రాధాన్యతనివ్వకుండా నేటి వ్యవస్థలోని స మస్యలపైనే బాలల కథలు రావాలి అంటారు ప్రముఖ బాలల రచయిత పి.వి.రమణకుమార్.

గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో సరోజని దేవి, సోమయ్య దంపతులకు 1963, ఆగస్టు 10వ తేదీన రమణ జన్మించారు. బి.ఎ. చదివారు. వృత్తిరీత్యా వ్యాపారం చేస్తూ బాలసాహిత్యంలో అన్ని ప్రక్రియల్లో విశేష కృషి చేస్తున్నారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా చిలకలూరిపేటలోనే స్థిరపడ్డారు.



– పి.వి.రమణకుమార్

పి.వి.రమణకుమార్ పూర్తి పేరు పొన్నం వెంకట రమణ కుమార్. 'హిమజారమణ' అనే కలం పేరుతో కూడా ఆయన అనేక రచనలు చేశారు. సుమారు రెండు దశాబ్దాల నుండి ఇప్పటి వరకూ బాలసాహిత్యంలో 200 కథలు, 50 గేయాలు, 100 వ్యాసాలు రాశారు. ఆయన రచనలు ప్రముఖ బాలల పత్రికలైన బాలమిత్ర, చందమామ, బాలజ్యోతి, బుజ్జాయి, చిన్నారి, బాల భారతి, బొమ్మరిల్లు పత్రికలలో ప్రచురితమయ్యాయి. వివిధ పత్రికలు నిర్వహించే బాలల శీర్షికలైన చిన్నారి జ్యోతి, బాలభూమి, చిన్నారి లోకం, చందమామ స్టోరీ, బాలగోవిందం లాంటి శీర్షికలలో కథలు గేయాలు ప్రచురితమై ఆయనకి మంచి గుర్తింపు తీసుకువచ్చాయి.

బుజ్జాయిలో ఆయన రాసిన కథలు కొన్నింటికి బహుమతులు వచ్చాయి. బాలమిత్ర మాసపత్రికలో గొలుసు నవల రాశారు. బాలభారతిలో ప్రచురితమైన రమణ కథలు పాఠకులచే ఉత్తమ కథలుగా ఎన్నికయ్యాయి. నిజానికి ఆయన రచనలు ప్రస్తుతం ఏదో ఒక పత్రికలో రెండు మూడు రోజులకొకసారి కనిపిస్తూనే ఉంటాయి. పి.వి.రమణకుమార్ పిల్లలకు కథను కొత్తగా చెప్పటానికి ప్రయత్నిస్తారు. ప్రస్తుతం సమాజంలో ఎదురవుతున్న సమస్యలను ఇతివృత్తంగా తీసుకొని వాటిని పిల్లల కోసం వారి స్థాయికి దిగి పరిష్కారాలు చూపుతుంటారు. పాత తరం కథలను తీసుకొని అదే పంథాలో పిల్లలకు తన శైలిలో రాయటం అస్సలు ఇష్టముండదు. తనదైన ప్రత్యేక శైలిలో కొత్త అంశాన్ని తీసుకొని కొత్తగా చెప్పటంలో ఆసక్తి చూపిస్తారు. అందుకే పి.వి.రమణకుమార్ బాలసాహిత్యంపై తనదైన ముద్ర వేయగలిగారు. తన బాలసాహిత్యాన్ని పుస్తకరూపంలో తీసుకురావాలన్న ఆలోచనలో ఉన్నారు.


రచయిత చిరునామా...
పి.వి.రమణకుమార్
పొన్నం వారివీధి, కె.బి.రోడ్
చిలకలూరిపేట-522616
సెల్: 93464 58994


పి.వి.రమణకుమార్ పెద్దల కోసం కూడా రచనలు చేశారు. ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, స్వాతి, ఆంధ్రభూమి, జాగృతి లాంటి పత్రికల్లో వీరి కథలకు బహుమతులు కూడా లభించాయి. మొదటి నుండీ తెలుగు సాహిత్యం మీద అభిమానంతో అనేక తెలుగు కవి సమ్మేళనాలలో పాల్గొని కవితలను చదవటమే కాకుం డా రాష్ట్రస్థాయి కవితల పోటీలలో ప్రముఖ సాహితీ సంస్థలు నిర్వహించిన కవితల పోటీలలో మూడు సార్లు బహుమతులు పొందారు. స్థానిక సాహితీ వేత్తలతో కలిసి 'హరివిల్లు సాహితీ సాంస్కృతిక సంస్థ'ను స్థాపించి అధ్యక్షుడిగా కొనసాగుతూ అనేక సాహితీ కార్యక్రమాలు జరుపుతున్నారు. గుంటూరు జిల్లా రచయితల సంఘానికి ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వీరి రచనలు అనేకం ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి ప్రసారమయ్యాయి. 'రాయడాన్ని బాధ్యతగా తీసుకొని బాలల కథలు రాస్తున్నాను' అని చెప్పుకునే పి.వి.రమణకుమార్ తన శ్రీమతి 'హిమజ' ప్రోత్సాహం ఎంతో ఉందంటారు.




– పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699


## దారి కనుక్కోండి




## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-29



## ఆధారాలు

### అడ్డం

2. 'గంట' ' సాగింది (3)
4. ఒలంపిక్ చిహ్నాన్ని రూపొందించిందీయనే అటుగా వచ్చాడు (5)
7. కప్పుకి బోడు (3)
9. 'చినప్రాయం' యథాతథంగా చెదిరింది (4)
11. గాంధీ సమాధి వున్న చోటు నేమంటారు? (4)
13. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) అంగారక గ్రహంపై పంపిన నౌక అటుగా (3)
14. గుజరాత్ ముఖ్యమంత్రి ? '....... మోడి'? (3)
15. ఇటీవల ప్రపంచాన్ని వణికిస్తున్న 'స్వైన్‌ఫ్లూ' వ్యాధి మొదట ఈ దేశంలో బయట పడింది (3)
16. ఈ పర్వతాలు మంజీరానది జన్మస్థానం అటుగా (4)
18. క్లోనింగ్ జంతువుల్లో ప్రిన్సెస్ అనేది? వత్తుపోయి చెల్లాచెదురైంది (4)
19. రన్నింగ్ (3)
22. 'వింజామంజరి' యథాతథంగా చెదిరినది (5)
23. 'మాత్‌పూర్'లో చివర్న కోల్పోయి చెదిరింది (3)

### నిలువు

1. వ్యక్తుల శరీర నిర్మాణానికి వారి ప్రవృత్తికి సంబందం ఉందని అభిప్రాయపడిందీయనే (3)
2. 'పరంగల్లు' మరోలా చెదిరింది (4)
3. 'సాల్లెపూట' వత్తు పోయి పైకెగిసింది (4)
5. 'ఎగసబాకు'తో 2,5 అక్షరాలు పోయినవి (3)
6. బాధతో మాటాడే మాటల్ని ఏమంటాం పైకొచ్చింది (5)
8. 'పెట్రోనాస్ టవర్స్' ఇక్కడే వున్నాయి పైకిరండి (5)
9. ఆస్తిపాస్తులు (3)
10. 2009 జనవరి 16 'క్రిక్ ఇన్ఫ్' అవార్డు పొందిన యువ క్రికెటర్ '..... సెహ్వాగ్? (3)
12. 'మెలోపిట్'లో 2 అక్షరం పోయి చెదిరింది (3)
17. 'బజారు మరీ దీర్ఘంగా వచ్చి చెదిరింది (3)
20. ఇండియన్ మార్టిన్ లూథర్‌గా పేరొందిన దయానందసరస్వతి ఈ రాష్ట్రానికి చెందిన వారు (4)
21. అట్లాంటిక్ సముద్రంలో అత్యంతలోతైన ప్రాంత మిది క్రిందుగా (4) పైకి
24. నేపాల్ ప్రధాని ఈయన '....కుమార్' (3)

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్, హైదరాబాద్, సెల్: 8143616342

## సై ఆట



గతవారం తారా 'పదం' సమాధానాలు

# ప్రాస-పదనిస : 28



పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్లపదాలతో గడులను పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలను కలిపితే... వరల్డ్ టెన్నిస్ ర్యాంకింగ్స్ టాప్-30లో చోటు సంపాదించిన తొలి భారతీయ క్రీడాకారిణి పేరు దర్శనమిస్తుంది

రూపకర్త: బొడ్డు మహేందర్
చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా, సెల్: 9963427242

## ప్రాస-పదనిస-27 సమాధానాలు

| | |
|---|---|
| దీపం | LAMP |
| చాపం | BOW |
| నెపం | PRETEXT |
| తాపం | HEAT |
| కూపం | WELL |
| శాపం | CURSE |
| లోపం | DEFECT |
| జపం | PRAYER |
| రూపం | FORM |
| ధూపం | INCENSE |
| పాపం | SIN |
| కోపం | ANGRY |

Answer: MOTHER TERESA

# ఘుమఘుమల బిర్యానీ... అందరిదీ!

"తెలంగాణలో చేసిందే బిర్యానీ! అసలు సీమాంధ్రుల ముఖాలకు బిర్యానీ చేయడం వచ్చా? ఆంధ్రోళ్ళు చేసిన బిర్యానీ తింటే పేడ తిన్నట్టే ఉంటుంది" అంటూ తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం, ఆగ్రహం రేకెత్తించిన విషయం తెలిసిందే. దీనితో కోస్తాంధ్ర జిల్లాల ప్రజలు ఆగ్రహంతో ఊగిపోయి ఏకంగా బిర్యానీ పండుగలే జరిపేశారు. దేశాల మధ్య సాంస్కృతికంగా సరిహద్దులు చెరిగిపోతూ ప్రపంచమే కుగ్రామమైపోతున్న తరుణంలో కెసిఆర్ ఇటు వంటి వ్యాఖ్యలు చేయడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తించింది. ఏ ప్రాంతపు ప్రత్యేక వంటకాలు ఆ ప్రాంతానికి ఉంటాయి. కానీ కొన్ని వంటకాలు అన్ని ప్రాంతాలనూ ఆకట్టుకుంటాయి. ఉదాహరణకు కోస్తా ఆవకాయ, రాయలసీమ రాగిసంకటి వంటివాటిని రాష్ట్ర వ్యాప్తంగా చేసుకొని తింటారు. బిర్యాని కథైనా అంతే. ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో ప్రత్యేకంగా తయారు అయ్యే ఈ బిర్యాని ఎవరికి వారే అది తమ ప్రాంతంలోనే పుట్టింది అని చెప్పడం విశేషం. కుండ బిర్యానీ నుంచి ధమ్ బిర్యానీ వరకూ వేటికదే చవులూరించేలా తయారవుతోంది. ప్రాంతాలు వేరైనా.. పేర్లు ఎన్నున్నా.. తయారీ విధానంలో చిన్న చిన్న మార్పులు మినహా.. రుచి.. వాసన, రంగు అన్నీ ఒకదానితో ఒకటి చాలా దగ్గరి పోలికలతో వుండటం విశేషమేం కాదు...





| | |
|---|---|
| రావులపాలెం కుండ బిర్యాని (పాట్‌బిర్యాని) | తుని ముబారక్ బిర్యాని |
| వెజిటబుల్ బిర్యాని | కొత్తిమీర బిర్యాని |
| టమోటా బిర్యాని | పుదీనా బిర్యాని |
| ముష్‌రూమ్స్ బిర్యాని | కాజు బిర్యాని |
| బేబీకార్న్ బిర్యాని | పన్నీర్ బిర్యాని |
| బ్రెడ్ బిర్యాని | చికెన్‌ధమ్ బిర్యాని |
| చికెన్‌ఫ్రై బిర్యాని | జాయింట్ బిర్యాని |
| మటన్‌ధమ్ బిర్యాని | మటన్‌ఫ్రై బిర్యాని |
| ఫ్రాన్స్ బిర్యాని | ప్రాన్స్ ధమ్ బిర్యాని |
| ప్రాన్స్‌ఫ్రై బిర్యాని | నాటుకోడి బిర్యాని |
| ఆంధ్రా బిర్యాని | మొగల్ ఆంధ్రా తందూరీ బిర్యాని |
| రొయ్యల బిర్యాని | కంజు బిర్యాని |
| కంట్రీ బిర్యాని | ఖుర్షీద్ బిర్యాని |
| కర్నూలు ధమ్ బిర్యాని | వెజ్‌లో వెజిటబుల్ బిర్యాని |
| ములక్కాడ బిర్యాని | పన్నీర్ బిర్యాని |
| మష్‌రూమ్ బిర్యాని | ధమ్ బిర్యాని |
| బొంగు బిరియాని | |

**ఒకటా.. రెండా.. ఇన్నని చెప్పలేం..!**
**తయారీ విధానం ఇలాగే...**

**కావలసిన పదార్థాలు...**

బాస్మతి బియ్యం – 500 గ్రా
చికెన్ ముక్కలు – ఒక కిలో
గరం మసాలా పౌడర్ – పావు కప్పు
పాలు – అరకప్పు
డాల్డా – 500 గ్రా
ఉల్లిపాయలు – ఒక కప్పు
ఎర్రగా వేయించిన ఉల్లిగడ్డలు – 2 కప్పులు
వెల్లుల్లి – కట్ చేసిన ముక్కలు
గులాబీ నీరు – 2 టేబుల్ స్పూన్లు
అల్లం – 4 టేబుల్ స్పూన్లు
ఆయిల్ – 5 టేబుల్ స్పూన్లు
కారం – 3 స్పూన్లు
ఉప్పు – రుచికి సరిపడినంత
దనియా పొడి – ఒక టేబుల్ స్పూను
కుంకుమ పువ్వు – అరగ్రాము
పెరుగు – రెండు కప్పులు
బిరియాని ఆకు – నాలుగు
టమేటో – పావు కప్పు





**తయారు చేసే విధానం :** ముందుగా చికెన్ ముక్కలను తీసుకుని వాటికి తగినంత ఉప్పు, అరచెంచా కారం, వెల్లుల్లి ముక్కలు, అల్లం ముక్కలు, ఒక టేబుల్ స్పూన్ గరం మసాలా, అరచెంచా పసుపు, పెరుగు అన్నీ కలిపి ఓ గంట పాటు పక్కన పెట్టి నాననివ్వాలి. బాస్మతి బియ్యాన్ని కడిగి ఓ అరగంట పాటు నానబెట్టాలి. తరువాత నీటిని వేడి చేసి అందులో గరం మసాలా పౌడర్ రెండు చెంచాలు వేయాలి. బిర్యాని ఆకు కూడా వేయాలి. ఇందులో కొద్దిగా ఉప్పు చేసి మూడొంతులు బియ్యం ఉడికే వరకు ఉంచాలి. తరువాత నీటిని ఒంపేసి అన్నాన్ని పక్కనపెట్టుకోవాలి. తరువాత నూనెను వేడి చేసి మిగిలిన గరంమసాలా మొత్తం వేసేయాలి. కొద్దిగా వేగనిచ్చి అందులో ఉల్లిపాయ ముక్కలు బ్రౌన్ రంగులో వచ్చే వరకు వేయించాలి. అల్లం ముక్కలు, వెల్లుల్లి, దనియాల పొడి, పసుపు, కారం పొడి, ఒక టేబుల్‌స్పూన్ గరం మసాలా టమోటా ముక్కలు వేయాలి. వీటిని 5 నిమిషాల పాటు వేగనివ్వాలి. ఇందులో చికెన్ ముక్కలు వేసి చికెన్ బాగా ఉడికే వరకు పొయ్యిమీద పెట్టాలి. పాలు వేడి చేసి అందులో కుంకుమ పువ్వు వేసి కలపాలి. ఇప్పుడు పెద్ద పాత్ర తీసుకుని రైస్‌ని, చికెన్‌ని లేయర్స్‌లాగా వేయాలి. మధ్యలో కుంకుమ పువ్వు కలిపిన పాలను వాటిమీద చిలకరించాలి. మిగిలిన గరం మసాలా, పుదీనా ఆకులు, వేయించిన ఉల్లిపాయ ముక్కలు అన్నీ ఈ లేయర్స్ మధ్యలో వేయాలి. మధ్యలో డాల్డాను, పైన వేయాలి. అన్ని బాగాల్లో కుంకుమ పువ్వు పాలు కలిసేలా ఉండేట్లు చూడాలి. అలాగే గులాబీ నీటిని కూడా కొద్దిగా చిలకరించాలి. తరువాత పాత్ర పై భాగాన్ని అల్యూమీనియం పేపర్‌తో కవర్ చేయాలి. 10–15 నిమిషాల పాటు మగ్గనివ్వాలి.

**కూరగాయలతో :** చికెన్ బదులు ఆలూ, క్యారెట్, బీన్స్, బీట్‌రూట్ ముక్కలను ఉపయోగించి పై విధంగానే వెజిటేబుల్ బిర్యానీ చేసుకోవచ్చు. పదార్థాలు కాస్త వేరుగా వున్నా దాదాపుగా బిర్యానీ తయారీ విధానం మాత్రం ఒకే విధంగా వుంటుంది.



## రాష్ట్రం నలుమూలలా రకాలు ఎన్నో..

### రావులపాలెం కుండ బిర్యానీ ముందు ...

ఆంధ్రాప్రాంతంలో తయారయ్యే చికెన్ ధమ్ బిర్యానీని విదేశీయులు ఎంతో ఇష్టపడతారు. మటన్ దమ్, మొగలాయి చికెన్, చికెన్ లెగ్ పీస్, మిక్స్‌డ్ బిర్యానీ, మటన్ బిర్యానీ, చికెన్‌బిర్యానీల లాంటి నాన్ వెజిటేరియన్ బిర్యానీలతో పాటు వెజిటేరియన్ బిర్యానీలు కూడా ఇక్కడ తయారవుతాయి. వీటిలో రావులపాలెం కుండ బిర్యాని రుచి ఓ సారి చూస్తే హైదరాబాద్ మాటే మరిచిపోతారు అని అక్కడి స్థానికులు అంటున్నారు. ఇక తుని ముబారక్ బిర్యానీ పేరు చెబితే చాలు నోటిలో లాలాజలం వూరాల్సిందే. స్థానికులే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వారు కూడా వీటి రుచికి దాసోహం అంటున్నారు.

**కుండ బిర్యానీ :** కోస్తా జిల్లాలకు చెందిన మాంసాహారులు రావులపాలెం కుండ బిర్యాని (పాట్‌బిర్యాని) అమితంగా ఇష్టపడతారు. ఈ బిర్యానీలో నేరుగా మసాలాలు, నూనెలు వాడకపోవడం వల్ల ఇది ఆరోగ్యానికి హాని కలిగించదు. అంతేగాక చికెన్ ముక్కలు, పెరుగు , అల్లం, వెల్లుల్లి గుజ్జులో నానడంతో పాటు బిర్యానీలో నెయ్యిని వాడడం వల్ల దీనికి అమితమైన రుచి ఏర్పడుతుంది. దాంతో ఈ కుండ బిర్యానీకి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. దీనిని కోస్తా జిల్లాలో రావులపాలెంలోనే తయారు చేస్తారు. ఈ కుండ బిర్యానీని రావులపాలెంలో భాస్కర, విక్టరీ, కార్తీకేయ, సుప్రియ రెస్టారెంట్‌లలో తయారు చేస్తారు. ఈ బిర్యాని కావలసిన వారు ముందుగా ఆర్డర్ ఇచ్చి తీసుకోవాల్సి వుంటుంది. దీని ఖరీదు కేవలం రు.120ల మాత్రమే. ఒక్కో చోట దాదాపు 300ల కుండ బిర్యానీలు అమ్ముతామని హోటల్ నిర్వాహకులు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా భీమవరం, నర్సాపురం, పాలకొల్లు, తణుకు, రాజమండ్రి, అమలాపురం, మండపేట, రామచంద్రాపురం, అనపర్తి వంటి దూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. అంతేగాక రావులపాలెం నుంచి హైదరాబాద్, వైజాగ్, విజయ వాడ వంటి దూర పాంత్రాలకు వెళ్ళె ప్రయాణికులు ఈ కుండ బిర్యాని తీసుకొనివెళతారు.

**తయారు చేయు విధానం :** ఈ బిర్యాని తయారు చేయడానికి సుమారు ఆరు గంటల సమయం పడుతుంది. మధ్యాహ్నం చికెన్ ముక్కలు ఒక్కొక్కటీ 150 గ్రాములు ఉండేలా కోయించి సిద్ధం చేస్తారు. అలా సిద్ధం చేసిన చికెన్ ముక్కలకు అల్లం, వెల్లుల్లి పేస్ట్ చేసి దాంట్లో గట్టి పెరుగు పోసి ప్రక్కన పెడతారు. నిమ్మరసం, పసుపు, కారం, వైట్ పెప్పర, మీట్ మసాలా గరం మసాలా, జీలకర్రపొడి ఇవన్నీ చాలినంత కలిపి రెండు గంటల పాటు నానబెడతారు. నీళ్ళతో ఎసరు పెడతారు. ఈ ఎసరులో తగినంత మసాల సామన్లు తరిగిన పచ్చిమిచ్చి వేస్తారు. నీటిలో మరిగి కసరు దిగిన తరువాత వీటిని బయటకు తీసివేస్తారు. ఈ నీటిలో పాలు పోసి తెల్లగా వచ్చేలా మరగబెడతారు. కడిగి ఆరబోసిన బాస్మతి బియ్యాన్ని అందులో పోసి సగం ఉడికేంత వరకు ఉంచి దించేస్తారు. తరువాత అందులో టమాటా ముక్కలు చల్లుతారు. చికెన్ ముక్కలను వేస్తారు. దీంట్లో బాగా మరిగించి నెయ్యి, ఆయిల్ కలిపి పోస్తారు. మూత పెట్టి దానిపై బొగ్గులతో దమ్ము పెడతారు. క్రింద నుంచి ఐదు నిమిషాలు మంటపెట్టి గంట తరువాత దాన్ని తీసి కుండలో పెట్టి పైన కవర్‌తో ప్యాకింగ్ చేస్తారు. దీన్ని ఎంతో జాగ్రత్తగా ఎప్పటికప్పుడు అప్ర మత్తంతో తయారు చేయవలసి ఉందని కుక్ నల్లా శ్రీను తెలిపాడు. ఇందులో నేరుగా మసాలాలు కలవక పోవడం వల్ల ఇది ఆరోగ్యానికి హాని కలిగించదని శ్రీను చెప్పాడు. చికెన్ ముక్కలు పెరుగులో నానడం, రైస్ పాలల్లో బాయిల్ కావడం వల్ల దీనికి మంచి రుచి వస్తుందన్నారు. అందుకే ఈ కుండ బిర్యాని హైదరాబాద్ బిర్యానికి పోటీగా నిలుస్తుందని శ్రీను చెప్పాడు.

**తునిలో ముబారక్ బిర్యానీ ప్రత్యేకత :** సాధారణంగా బిర్యాని తిన్నవారికి అధికంగా దాహం వేయడం అజీర్తి వంటివి జరుగుతుంటాయి. కానీ ముబారక్ బిర్యానీ మాత్రం తిన్నవారికి ఏ విధమైన ఇబ్బందీ లేకుండా

మరోసారి తినాలనిపించేంత రుచిగా ఉంటుంది. విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్ళే ప్రతీ ప్రయాణీకుడూ అక్కడ ఆగి మరీ బిర్యానీ రుచి చూస్తారని తయారీ దారులు చెబుతున్నారు. మరో ప్రత్యేకత ఏమిటంటే ఇక్కడ సోమ, శనివారాలు మినహా వారం లోని అన్ని రోజుల్లో బిర్యాని లభిస్తుంది. చికెన్, మటన్ బిర్యానీలతో పాటు చికెన్ జాయింట్లు మాత్రమే ఈ హోటల్‌లో లభ్యమవుతాయి. స్థానికంగా అనేక రకాలైన మాంసాహార వంటకాలను పరిచయం చేస్తూ



అనేక హోటల్‌లు వెలసినా ముబారక్ ప్రత్యేకత ఏమాత్రం తగ్గలేదు.

**తయారీ ప్రత్యేకం :** **కుండ బిర్యాని మాదిరిగానే దీని తయారీ వున్నప్పటికీ ఇందులో పాలకు బదులు పెరుగును లేయర్లపై చల్లుతారు. అలాగే అనాసపువ్వు, జాపత్రి పొడులను అదనంగా చేర్చుతారు. మిగిలిన వాటిల్లోకన్నా దీనిలో కాస్త డాల్డా, నూనెలను తక్కువగా వినియోగిస్తారు. అందుకే దీన్ని తిన్నప్పుడు దాహం అధికంగా వేయకుండా వుంటుంది.**

**12మందికి ఉపాధి:** బిర్యాని తయారీ ద్వారా పేరుప్రఖ్యాతులు గాంచిన తుని ముబారక్ బిర్యానీ పాయింట్ యజమాని ప్రస్తుతం 12కుటుంబాలకు ఉపాధి కల్పించి ఆసరాగా నిలిచారు. తమ వద్ద పనిచేస్తున్న వారికి తయారీ విధానం నేర్పించడంతో పాటు వారిని కుటుంబ సభ్యులలా చూసుకుంటూ ముందుకు సాగుతున్నామని యజమాని తనయుడు ఎమ్.ఎమ్. హుస్సేన్ తెలియ జేసారు.

**స్థానికుల అభిప్రాయం..**

తరుచుగా ఈ హోటల్ లో బిర్యాని తింటాను తుని వచ్చిన ప్రతీసారి బిర్యానీ తినడానికి అధిక ప్రాధాన్యత నిస్తాను. ఎంత తిన్నా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా హాయిగా మళ్ళీమళ్ళీ తినాలనిపిస్తుంది.

**– కె.ఉమామహేష్‌విశాఖజిల్లా, సర్పవరం.**

బిర్యాని ప్రాముఖ్యత విని తినడానికి



వచ్చాము. మరోసారి బిర్యాని తినడానికి తప్పకుండా వస్తాను.

**– విశాఖజిల్లా కోటవరట్ల గ్రామస్తులు**



ఎమ్.ఎస్ సుల్తాన్

**అనుభవంతోనే వంట చేయాలి :** నాకు పద్దెనిమిదేళ్లుగా హోటల్ రంగంలో అనుభవం వుంది. అన్నిరకాల వంటకాలు తయారుచేయడంలో నైపుణ్యం సాధించాను.

రకాల ఫంక్షన్లలో దర్శనమిస్తున్నాయి. వెజిటబుల్ బిర్యానీ, కొత్తిమీర బిర్యానీ, టమోటా, పుదీనా, ముష్‌రూమ్స్, కాజు, బేబీకార్న్ బిర్యానీ, పన్నీర్, బ్రెడ్ బిర్యానీలు బిర్యానీ ప్రియులు ఇష్టంగా తింటారని తయారీదారులు చెబుతున్నారు. ఇక నాన్ వెజి టేరియన్ రకాలలో చికెన్‌ధమ్ బిర్యానీ, చికెన్‌ఫ్రై బిర్యానీ, జాయింట్ బిర్యానీ, మటన్‌ధమ్ బిర్యానీ, మటన్‌ఫ్రై బిర్యానీ, ప్రాన్స్ బిర్యానీ, ప్రాన్స్ ధమ్ బిర్యానీ, ప్రాన్స్‌ఫ్రై బిర్యానీ, నాటుకోడి బిర్యానీలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు.

**అందరికీ నచ్చేలా :** హోటల్ నిర్వాహకుడు ఎం.వి సత్యనారాయణరాజు బిర్యానీ అమ్మ కాల గురించి వివరిస్తూ బిర్యానీ అమ్మకం వ్యాపారపరంగా ఎంతో ప్రోత్సాహకరంగా

## బాస్మతితో రుచికరంగా...



నోరూరించే బిర్యానీని బాస్మతి బియ్యంతో తయారుచేస్తారు. ఎంతో రుచికరంగా ఉండే బాస్మతితోనే బిర్యానీ ఘుమఘుమలాడు తుంది. ప్రస్తుతం మార్కెట్లో ఎన్నో రకాల బాస్మాతి బియ్యం రకాలు అందుబాటులో ఉన్నాయి. కానీ సువాసనలు వెదజల్లే ఒకప్పు టి బాస్మతి బియ్యం ప్రస్తుతం మార్కెట్లో అంతగా లభించడం లేదనే చెప్పుకోవాలి. మన దేశంలో బాస్మతి బియ్యం పంజాబ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాలలో ఎక్కువగా పండు తాయి. ముఖ్యంగా పంజాబ్‌లో పండే బాస్మతి బియ్యాన్ని మంచివిగా పరిగణిస్తా రు. దీంతో పాటు ఉత్తర భారతదేశంలో పాకిస్తాన్, ఇండోనేషియా బాస్మతి బియ్యం రకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇక ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న బాస్మతి బియ్యాన్ని బట్టి వాటిని వివిధ పేర్లతో పిలుస్తున్నారు. వీటిని షర్బతి, సుగంధ, డిపి, 1121 రకాలుగా పేర్కొన వచ్చు. షర్బతి, సుగంధ రకాలు నాసిరకంగా పరిగణిస్తే డిపి బియ్యాన్ని మధ్య రకంగా, 1121 బాస్మతి రకాన్ని నాణ్యమైన బియ్యం గా పేర్కొంటారు. ప్రస్తుతం వీటి ధర కిలోకు షర్బతి రకం 34 నుంచి 36రూ.లు, సుగంధ 40 నుంచి 42, డిపి రకం 46 నుంచి 48, 1121 రకం 56 నుంచి 58 రూ.ల వరకు ఉంటుంది. వీటిలో 1121 రకం బాస్మతి బియ్యం అతి పొడవుగా ఉంటాయి. వీటితో వండితే నూడుల్స్ మాదిరిగా తయారై బిర్యానీ ఘుమఘుమ లాడుతుంది. కానీ ఘుమఘుమలాడే నిజ మైన బాస్మతి బియ్యం ప్రస్తుతం మన రాష్ట్రంలో అందుబాటులో లేవనే చెప్పుకో వాలి. వీటి సైజు చిన్నగా ఉన్నా వాసన చూస్తే మసాలా దినుసుల మాదిరిగా ఘుమఘుమ లాడుతుంటాయి. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా లభించే నిజమైన బాస్మతి బియ్యం ధర కిలోకు 70 నుంచి 72 రూ.ల వరకు ఉంటుంది.

గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజల రుచులకు అనుగుణంగా వంట చేయడం ద్వారా ప్రజలకు మేలైన బిర్యానీలు అందించగలుగు తున్నాము. చిన్ననాటి నుండి హోటల్ రంగంలో పనిచేస్తూ వంటమాస్టర్‌గా అభివృద్ది అయ్యాము.

– గణేష్, మాధురి రెసిడెన్సీ కుకింగ్ మాస్టర్

**ఏలూరు బిర్యానీ ఎంతోరుచి...**

ఏలూరు పట్టణంలోనూ అన్ని రకాల బిర్యా నీలు ప్రస్తుతం లభ్యమవుతున్నాయి. అటు శాకాహార ఇటు మాంసాహార బిర్యానీలు అన్ని

ఉందన్నారు. ప్రాథమికంగా తక్కువ మషాలలతో తక్కువ మోతాదులో సన్‌ఫ్లవర్



ఆయిల్ వినియోగించి కొద్దిపాటి నెయ్యను వినియోగించి చిన్న పిల్లలు కూడా ఇష్టపడే విధంగా తక్కువ మసాలా దినుసు లకు

ఉపయోగించి అందరికీ ఆరోగ్యకరంగా తయారు చేసి విక్రయిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచికుని కొవ్వు పదార్థాలు ఉపయోగించ కుండా బిర్యానీని



తయారు చేస్తున్నామన్నారు.

**ఆంధ్రా బిర్యాని హాట్ కేక్**

**బిరియాని పుట్టింది ఆంధ్రాలోనే :** ఆంధ్రప్రదేశ్‌లో రాజులు తయారుచేసిన రాయల్ ఫుడ్ ఆంధ్రాబిర్యాని అన్నది కొందరి వాదన. బంగారు తీగలు బియ్యంతో ఆంధ్రా బిర్యాని మొట్ట మొదట తయారు చేశారు. మన రాష్ట్రంలో 1975లో బాసుమతి రైస్‌తో బిర్యాని ఆంధ్రాలో తయారై అంచెలంచెలుగా ఎదిగి లక్షలాదిమంది ప్రజలకు రుచికరమైన బిర్యాని ప్రస్తుతం నోరూరిస్తోంది. మొట్ట మొదటగా బిర్యాని పుట్టింది ఆంధ్రాలోనే. ఒకప్పుడు రాజులు ఆంధ్రా బిర్యానీని ప్రత్యేకంగా తయారుచేయించుకొని తినేవారు. అందుకే ఆంధ్రాలో బిర్యానికి సపరేట్ ట్రాక్ ఉంది. నార్త్ ఇండియాలో హైదరాబాద్ బిర్యానీ అని పిలువబడుతుంది. బిర్యానికి పుట్టినిల్లు నెల్లూరు. నాన్‌వెజిటేరియన్ అంతా దాదాపుగా అక్కడి నుండే వస్తుంది. ఇక బిర్యానీ తయారు చేయడానికి బాస్‌మతి రైస్, బంగారుతీగ రైస్ ఉపయోగించేవారు. ఉపయోగిస్తున్నారు. ఇక్కడ చెప్పుకోవాల్సిన మరో విషయం నిజాం సంస్కృతిలో కూడా ఆంధ్రా బిర్యానినే ఎక్కువగా వాడేవారు. ఒకొక్క ప్రదేశానికి ఒక్కొక్క నాగరికత ఉంటుంది. ప్రాంతాలను బట్టి నేచర్ ఉంటుంది. ఈ బిర్యానీ నాన్‌వెజిటేరియన్ అంతా ఆంధ్రా నుండే పుట్టింది. దీనినే అన్ని ప్రాంతాల వారు కాపీ కొట్టి రకరకాల పేర్లతో ప్రస్తుతం పిలుస్తు న్నారు అని అక్కడి ప్రజలు చెబుతున్నారు. ఇక ఒంగోలు పట్టణం బోన్‌లెస్ బిర్యానీకి పెట్టింది పేరు. కమ్మని రుచికరమైన బోన్‌లెస్ బిర్యాని ఒంగోలు జిల్లాలో హాట్‌కేకుల్లా అమ్ముడు పోతుంది. ఆంధ్రా బిర్యానీ వేరే ప్రాంతం



వారికి తెలియదు, తింటే మరువరు. బిర్యానీ కోసం ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ ప్రాంతాల వారు ఆంధ్రాకు వచ్చి నప్పుడు బిర్యాని తినంది పోరు. ప్రస్తుతం మనకు ఎక్కువ బిర్యానీలు తయారై రుచికరమైనవి చికెన్ దమ్, స్పెషల్ చికెన్ బిర్యాని, చికెన్ డ్రమ్స్, చికెన్ లాలీపాప్స్, తందూరీ చికెన్, చికెన్ స్పెషల్ మసాలా, పెట్టింగ్ నికో సైట్ చికెన్ ఎక్కువగా ఇక్కడ తయారుచేస్తారు. ప్రస్తుతం మొగల్ ఆంధ్రా తందూరీ బిర్యానీ ఒంగోలు పట్టణంలో ప్రసిద్ధిగాంచింది.

**తిరుపతి నాటుకోడి బిర్యానీ:** కూరగాయల్లో వంకాయ రారాజు అయితే..



## 'స్టార్' బిర్యానీ...



రుచికరమైన బిర్యానీలను హైదరాబాద్‌లోని వివిధ ఫైవ్ స్టార్ హోటల్‌లో ప్రత్యేకంగా సర్వ్ చేస్తున్నారు. తాజ్ కృష్ణా, తాజ్ బంజారా, తాజ్ దక్కన్, గ్రాండ్ కాకతీయ, గ్రీన్‌పార్క్, తులిప్ మనోహర్, నోవాటెల్ తదితర స్టార్ హోటళ్లు పలు బిర్యానీ వెరైటీలను అందజేస్తున్నాయి. చెఫ్‌లు ఎంతో ప్రత్యేకంగా వివిధ రకాల బిర్యానీలను తయారుచేస్తున్నారు. వీటిలో చికెన్, మటన్, ఫిష్, ప్రాన్స్ వంటి నాన్‌వెజ్ బిర్యానీలతో పాటు వెజ్ బిర్యానీని కూడా స్టార్ హోటల్స్ అందజేస్తున్నాయి. ఇక చికెన్, మటన్ కాంబినేషన్‌లో స్పెషల్ బిర్యానీ రకాలు సైతం వీటిలో లభ్యమవుతున్నాయి. స్టార్ హోటల్స్‌లో బఫేలో అన్ని రకాల ఫుడ్ ఐటమ్స్‌తో కలిపి బిర్యానీని తప్పనిసరిగా సర్వ్‌చేస్తున్నారు. ఎందుకంటే వంటకాలన్నింట్లోకెల్లా అందరూ ఎక్కువగా తినేది బిర్యానీ మాత్రమే కాబట్టి. ఇక కొన్ని స్టార్ హోటళ్లలో ప్రత్యేకంగా విడిగా బిర్యానీలను అందజే స్తున్నాయి. వీటిలో వివిధ రకాల బిర్యానీలు 500 నుంచి 800రూ.ల వరకు లభిస్తున్నాయి. హైదరాబాద్‌లోని బిర్యానీ హోటళ్లుగా పేరుగాంచిన ప్యారడైజ్, బావర్చీ, బహార్, షాదాబ్ వంటి హోటళ్లలో వివిధ రకాల బిర్యానీ 100రూ.ల నుంచి 200 రూ.ల వరకు ధరలలో లభ్యమవుతున్నాయి.

మాంసాహార బిర్యాని రాజులకే రాజు... చిత్తూరు జిల్లాలో చికెన్ బిర్యాని ప్రస్థానం ఓ సారి పరిశీలిస్తే.... గతంలో ఓ వర్గానికి చెందినవారే ఈ బిర్యానీకి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆ వర్గంలో ఏ వివాహమైనా, ఇతర శుభకార్యాలైనా బిర్యాని రుచులు ఘుమఘుమలాడేవి. ఇప్పుడు ఆ పరిస్థితుల్లో మార్పు చాలానే వచ్చింది. ఏ వర్గమైనా ప్రజలందరూ బిర్యానీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. జిల్లాలో నెలకు 50 లక్షల కేజీలు బాయిలర్ కోడి మాంసం ఉత్పత్తి అవుతుండగా సగ భాగం మాంసం జిల్లాలోనే బిరియానికి వినియోగించడం విశేషం. ప్రముఖ పుణ్యక్షేత్రమున్న తిరుపతిలో సుమారు వంద హోటళ్లకు పైగా మాంసాహార హోటళ్లు ఉన్నాయి. ఇందులో ప్రతినిత్యం మాంస తయారీలో వివిధ రకాల వంటకాలతోపాటు బిర్యాని తప్పనిసరిగా తయారు చేస్తారు. దేశ, విదేశాల నుంచి వచ్చే యాత్రి కులు సైతం స్వామి దర్శనానంతరం బిర్యానీ ఆరగించి వెళుతున్నారు. మటన్ బిర్యానీకి క్రేజ్ ఉన్నప్పటికి చికెన్‌కే అధిక ప్రాధాన్యత ఇస్తారు ఇక్కడి వారు. ఇక నాటు కోడి బిరియానీ అంటే ప్రజలు లొట్టలేస్తూ మరీ ఆరగిస్తారు. జిల్లాలో 8 మున్సిపాలిటీలు, 42 మేజర్ పంచాయతీలు ఉండగా సుమారు పాటి పట్టణాలన్నింటిలోను బిరియానీ హోటళ్లు వున్నాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిర్యానీ తయారు చేయడంలో హోటల్ యజమానులు నిమగ్నమవుతున్నారు. రుచికరమైన వంటకంతోపాటు ఆధునికమైన ఏర్పాట్లను



హోటళ్లు చేస్తూ బిర్యానీ ప్రియులను తమ హోటళ్లకే వచ్చేలా తీర్చిదిద్దుతున్నారు.

**జిల్లాలో బిర్యాని తయారీ :** ఇంతటి రుచికరమైన బిరియాని తయారు చేయడానికి చికెన్, బాసుమతి బియ్యం, వెల్లుల్లి, తెల్లగడ్డలు, పొదీనా, చెక్క, లవంగం, యాలుకలు, బిరియాను ఆకు, వంటనూనె, నెయ్యి, ముంతమామిడి, టమోట, పచ్చిమిరప, అల్లం, ఉప్పు, చిల్లీపౌడర్, పెరుగు, నిమ్మకాయ లాంటి వన్నీ బిరియానీలో ఉపయోగిస్తారు. వినియోగాన్ని బట్టి వీటి పరిమాణం లెక్కించుకుంటారు. గృహాల్లో అయితే ఒక కేజి, రెండు కేజీల బిరియాని కూడా తయారు చేసుకుంటారు.

**గుడ్డు.. వెరీ గుడ్డు.. :** బిరియానిలో కోడిగుడ్ల పాత్ర అధికమే. రోజుకు చిత్తూరు జిల్లాలో 30

లక్షల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ఇందులో సుమారు 5 లక్షల గుడ్లకు పైగానే జిల్లాలో వినియోగిస్తున్నారు. కోడిగుడ్డు లేకుండా బిరియాని వినియోగదారులకు సరఫరా చేయరు.

**ఆహా అదిలాబాద్ బిర్యానీ..**

బిర్యాని అంటేనే నోరు ఊరించే వంటకాల్లో ఇదొక్కటిగా భావిస్తారు. జిల్లా వ్యాప్తంగా హోటళ్లలో బిర్యానికి భలే క్రేజ్ ఉంది. ముఖ్య నగరాల్లోనే కాకుండా ఆదిలాబాద్ జిల్లాలో కూడ బిర్యాని అంటే ఇష్టపడే వారి సంఖ్య ఎక్కువనే చెప్పవచ్చు. బిర్యానీ హోటల్‌కు వెళ్లారంటే ముందుగా బిర్యానీకి ఆర్డర్‌లు వెళ్తాయి. జిల్లా కేంద్రంతో పాటు మంచిర్యాల,



మందమర్రి, కాగజ్ నగర్, ఉట్నూర్, భైంసా, నిర్మల్, తదితర పట్టణాలతో పాటు దాబాల్లో కూడ మటన్ బిర్యాని, చికెన్ బిర్యాని, రొయ్యల బిర్యాని, కంజు, కంట్రి బిర్యానిలు వండుతారు. ఎక్కువగా చికెన్ బిర్యాని, ధమ్ బిర్యాని, కంట్రి బిర్యానీలకు భలే క్రేజు ఉంది. జిల్లాలో ఎక్కువగా ఇష్టపడేది చికెన్ బిర్యానీనే. చికెన్ బిర్యాని 85 రూపాయలకు ప్లేట్ రోజుకు ఒకో హోటల్లో వెయ్యి బిర్యానీల వరకు విక్రయిస్తున్నారు. ఇవే కాకుండా ఫిష్ బిర్యానీ, ఫ్రైడ్ రైస్, చికెన్ ఫ్రైడ్ రైస్, ఎగ్ బిర్యాని, స్పెషల్ చికెన్ బిర్యానీలు కూడా వండుతున్నారు. ఇక జిల్లాలో దాదాపు 55 శాతం బిర్యానీవైపే మొగ్గుచూపుతున్నారు.

మటన్ బిర్యాని తయారికి 5 కిలోల మటన్‌కు 5 కిలోల బాసుమతి బియ్యం, లవంగాలు, యాలుకలు, సాజిర, ఉల్లి, మిర్చి, ఉప్పు, పాన్‌పత్తి, పుదిన, కలర్, నెయ్యి, నూనె, పెరుగు వాడుతామని మాస్టర్ రాజు తెలిపారు.

**వరంగల్‌లో నిజాం నాటి రుచులు..**

**విస్తరిస్తున్న బిర్యానీ పాయింట్లు**

మకరంజాయి రోడ్డులో(ప్రస్తుత జెపిఎన్‌రోడ్డు) ఉన్న మండిబజార్ రాలెచెట్టు పక్కన బిర్యానీ



తీసుకురాపోరా... అంటే నేరుగా పిల్లవాడి నుండి పెద్దోళ్ళవరకు వెళ్ళేది ఖుర్షీద్ బిర్యాని పాయింట్ కే.... నిజాం కాలం నుండి బిర్యానీ ఘుమఘుమలు ఈ ప్రాంతం గుండా వెళ్ళేవారి నోరూరించేదనే నానుడి. చాలా మంది వాస నకే మైమరచిపోయి, ఈ హోటల్‌కు వెళ్ళి బిర్యాని ఆరగించేవారని ఇప్పటికీ 60 పై పడిన వృద్ధులను ఎవరిని కదిలించినా చెప్పక మానరు.

'50 ఏళ్ళ క్రితం మా తండ్రి చిన్నగా హోటల్ ప్రారంభించారు. అప్పట్లో ఇంత జనం లేరు... ఈ రోడ్డు లేదు. మాకు గిరాకీ అవుతుందని మేము అనుకోలేదు. కానీ రాను రానూ... మా బిర్యానికి మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు నేను బాధ్యతలు చేపట్టాను'అని ప్రస్తుతం బిర్యానీ పాయింట్‌ను నిర్వహిస్తున్న 55 సంవత్సరాల సర్వర్ చెప్పారు. 'నా కొడుకు ఖుర్షీద్ పేరుతోనే హోటల్‌ను అభివద్ధి పర్చామ'ని ఆయన వివరించారు. ప్రస్తుతం ఖుర్షీద్ వయసు 40

## రుచిలో అమోఘం...



హైదరాబాదీ బిర్యానీ భిన్న రుచులతో ఘుమఘుమలాడే హైదరాబాదీ బిర్యానీ.. టేస్టే వేరని భోజనప్రియులు అంటారు. హైదరాబాదుకు వచ్చే పలువురు ప్రముఖులు ఈ బిర్యానీ రుచిని ఆస్వాదించి...రుచి అమోఘం అని అనకుండా ఉండలేకపోతారంటే అతిశయోక్తి కాదు. అంతటి పేరొందిన హైదరాబాదీ బిర్యానీ నేడు ప్రపంచ ప్రఖ్యాతిగాంచింది.



**నిజాంల కాలంలో...** నిజాం నవాబుల కాలంలో హైదరాబాదీ బిర్యాని తయారీ ప్రారంభమైంది. ఆకాలంలో దేశ,విదేశాల నుంచి వచ్చే అతిథులకు ఈ బిర్యానీ రుచిని చూపించేవారు ఈ నవాబులు. విభిన్న రుచులతో బిర్యానీని తయారుచేసి వారి చేత తినిపించేవారు. దీంతో అప్పటి నుంచే హైదరాబాదీ బిర్యానీ ప్రపంచప్రఖ్యాతిగాంచింది. నిజాం నవాబుల హైదరాబాద్ సామ్రాజ్యంలో దీని తయారీ ప్రారంభమైంది కాబట్టి అప్పటి నుంచి దీన్ని హైదరాబాదీ బిర్యానీగా పిలవడం మొదలెట్టారు. నిజాం నవాబుల చెఫ్‌లలో మొగలాయ్, ఆంధ్ర వంటకాలను తయారుచేసేవారు ఉండేవారు. ఈ ఇరువురు వంటవాళ్లు కలిసి భిన్న రుచులతో మొదట హైదరాబాదీ బిర్యానీని తయారుచేశారని చెబుతారు.

**స్పైసీ రుచులతో...** హైదరాబాదీ బిర్యానీని ఎంతో స్పైసీగా తయారుచేస్తారు. ఘుమఘుమలాడే బాస్మతి రైస్, చికెన్ లేదా మటన్‌తో దీన్ని తయారుచేస్తారు. బిర్యానీ తయారీకి వివిధ రకాల మసాల దినుసులను వాడతారు. నేతితో తయారుచేసే ఈ బిర్యానీని ప్రత్యేకంగా మిర్చీ కా సాలన్, భగారే బైగన్ కర్రీలతో కలిపి సర్వ్ చేస్తారు.

**వివిధ రకాలుగా...** హైదరాబాదీ బిర్యానీని రెండు రకాలుగా తయారుచేస్తారు. వీటిలో కచ్చీ బిర్యానీ ఒకటి కాగా మరొకటి పక్కీ బిర్యానీ.

ఈ బిర్యానీ తయారీ కోసం ముందుగా చికెన్ లేదా మటన్‌ను మసాలాదినుసుల పేస్టులో ముంచి కొన్ని గంటల పాటు ఉంచుతారు. దీంతో మాంసానికి మసాలా పట్టేస్తుంది. బిర్యానీ వండుతున్నప్పుడు ఈ మాంసాన్ని మధ్యలో వేసి ఉడికిస్తారు. సీల్ చేసిన ఓ హండీలో దీన్ని మెల్లిగా ఉడకబెడతారు. కొద్ది పాటి మంటతో వండే ఈ బిర్యానీ రుచిలో అమోఘంగా తయారువుతుంది. ఇక పక్కీ బిర్యానీని తొందరగా వండుతారు. ఇందుకోసం వినియోగించే మాంసాన్ని అప్పటికప్పుడు సిద్ధం చేస్తారు. ఈ బిర్యానీలో గ్రేవీ చాలా టేస్టీగా ఉంటుంది.



కేవలం నాన్‌వెజే కాదు వెజిటేరియన్‌గా సైతం హైదరాబాద్ బిర్యానీని తయారుచేస్తారు. దీని తయారీలో క్యారట్లు, క్యాలీఫ్లవర్, ఆలుగడ్డ వంటి కూరగాయలను వినియోగిస్తారు. హైదరాబాదీ బిర్యానీని దహీ చట్నీ, మిర్చీ కా సాలన్‌తో ప్రత్యేకంగా సర్వ్ చేస్తారు. బగారే బైగన్ కర్రీతో సైతం దీన్ని అందజేస్తారు. బిర్యానీతో పాటు ఉల్లిపాయలు, క్యారట్, నిమ్మకాయ ముక్కలతో కూడిన సలాడ్‌ను అందిస్తారు.

**బిర్యానీతో పాపులారిటీ...** రాష్ట్ర రాజధానిలో నేడు రుచికరమైన హైదరాబాదీ బిర్యానీలను అందించే హోటల్స్ కొన్ని ఉన్నాయి. ఈ బిర్యానీలతోనే ఇవి పాపులారిటీ సంపాదించాయి. సికింద్రాబాద్‌లో ప్యారడైజ్, ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చీ, హైదర్‌గూడలోని బహార్, పాతబస్తీ మదీనాలోని షాదాబ్ వంటి రెస్టారెంట్లు ఘుమఘుమలాడే హైదరాబాదీ బిర్యానీలకు ఎంతో ప్రఖ్యాతిగాంచాయి. ముఖ్యంగా ప్యారడైజ్ హోటల్ దేశ, విదేశాల్లో ఎంతో పేరొందింది. ఈ హోటల్‌లో రాహుల్‌గాంధీ వంటి ప్రముఖులు హైదరాబాదీ బిర్యానీ రుచిని ఆస్వాదించి దీని టేస్ట్ సూపర్... అని కొనియాడారు.

సంవత్సరాలు. ఇక వీరి వ్యాపారాభివద్ధి జరిగిన విషయాల్లోకి, బిర్యానీ తయారు చేసే మాస్టర్ సయ్యద్ బషీద్, అన్వర్‌ల రుచుల మేళవింపుతో వరం గల్ జిల్లాలో కాలుమోపిన ప్రతీ బాటసారి ఇక్కడ బిర్యాని తనకుండా వెళ్ళరంటే నమ్మాల్సిందే మరి.

**బిర్యాని తయారీలో సిద్ధహస్తులు :** చికెన్, మటన్ బిర్యానీ తయారీలో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, చికెన్ కిలోకు 12 ముక్కలుగా చేసి వాటిని వేడి నీటిలో శుభ్రపరిచి, ఉప్పు, అల్లం, కారం, పసుపు, పూదీన, కోతిమీర, సాజీర, లవంగాలు, ఇలాచి, పట్ట, ఉల్లిగడ్డ, పెరు గు, నిమ్మకాయల రసంతో కలిపి మసాలా పట్టిస్తామని చెప్పారు. కొద్ది సేపు అలా ఉంచిన తరువాత నోటికి రుచికరంగా ఉండే విధంగా ఉడికించి సిద్ధంగా ఉంచుతామన్నారు. ఈ ముక్కలను బాసుమతి రైస్‌తో వండిన అన్నంలో కలిపి మరో సారి ఓ మోతాదులో ఉడికించిన రుచికరంగా కస్టమర్లకు అందిస్తామని చెప్పారు. తాము తయారు చేసిన బిర్యానీ కేవలం రెండు గంటల్లో



విక్రయం జరుగుతుందని బషీర్, అన్వర్‌లు వివరించారు.

**రుచి చూడని వారుండరు :** ఖుర్షీద్ బిర్యాని రుచిచూడని వారు ఉండరని బిర్యానీ పాయింట్ యజమాని సర్వర్ పేర్కొన్నారు. చిన్న చిన్న ఫంక్షన్లు, పిక్‌నిక్‌లకు వెళ్ళే వారంతా తమ వద్ద నుండి ఫ్యామిలీ ప్యాక్ తీసుకువెళ్తారని చెప్పారు.

**రోజుకు 700 పైగా విక్రయం :** ప్రతిరోజు 700 ప్లేట్లకు పైగా బిర్యానీ అమ్మకాలు జరుగుతాయి. ఫ్యామిలీ ప్యాక్ 170 రూపాయలకు, ప్లేట్ బిర్యానీ 80 రూపాయల చొప్పున, సింగల్ బిర్యానీ 50 రూపాయల చొప్పున విక్రయిస్తున్నామని బిర్యానీ పాయింట్ యజమాని సర్వర్ తెలిపారు.

**హన్మకొండలో బావర్చి పాయింట్ ఫేం :** హన్మకొండ పబ్లిక్ గార్డెన్ ఎదురుగా బావార్చి బిర్యానీ పాయింట్ అంటే రుచులకు పెట్టింది పేరు. భీమారం, మడికొండ, హసన్‌పర్తి, కడిపికొండ, కాజీపేట లాంటి ప్రాంతాల నుండి వినియోగదారులు ఎక్కవ సంఖ్యలో పార్సిల్స్ తీసుకు వెళ్తుంటారని యజమాని గోరంట్ల శ్రీధర్ తెలిపారు.

**ఒరిస్సా మాస్టర్లతో బిర్యాని తయారు :** హైదరాబాద్‌లోని బావార్చి బిర్యానీ రుచులకు తీసిపోకుండా ఉండే రుచులతో మాస్టార్లు బిర్యానీ తయారు చేస్తారని, ప్రత్యేకంగా మాస్టార్లను ఒరిస్సా నుండి తీసుకువచ్చామని చెప్పారు. కేదార్, రాం అనే ఇద్దరు మాస్టార్లు అత్యంత రుచికరంగా బిర్యానీ తయారు చేస్తారని, మటన్, చికెన్ బిర్యానీలు రోజుకు



500 నుండి 700 వరకు విక్రయం జరుగుతుంద ని చెప్పారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా బిర్యానీ పాయింట్లు విస్తరిస్తున్నాయ ని, తమవద్ద కూడా ఉపాధి కల్పిస్తున్నామని యజమాని గోరంటల శ్రీధర్ పేర్కొన్నారు.

**కర్నూలు ధమ్ బిర్యాని..**

అక్కడి ప్రాంతంలో అధిక శాతం హైదరాబాద్ ధమ్ బిర్యానిని అనుసరించే వంటకాలు వుంటాయి. స్థానికంగా హోటల్‌లలో నాన్ వెజ్ బిర్యానికి ప్రజలు అధికంగా ఇష్టపడు తుంటారు. నాన్ వెజ్‌లో మటన్, చికెన్ బిర్యాలు తయారు చేస్తారు. వెజ్ బిర్యానీలో వెజిటబుల్ బిర్యానీ, పన్నీర్ బిర్యానీ, మష్‌రూ మ్ బిర్యానీ, ధమ్ బిర్యానీ రకాలు ఉన్నాయి.

కర్నూలు ధమ్ బిర్యానీకి భలే గిరాకీ

**పలావు :** దాదాపుగా బిర్యానీలాగే చేసినా దీన్ని ఇక్కడ పలావు అని పిలుస్తారు. బిర్యానీ తయారీలో వుపయోగించే పదార్థాలే ఇందులోనూ వుపయోగిస్తారు. కాకపోతే ఇందులో మామూలు బియ్యాన్ని కూడా వుపయోగించి తయారు చేస్తారు. కర్నూలు జిల్లా వాసులందరికీ పరిచయం వున్న ఈ స్పెషల్ బిర్యానీ ఇంటికి వచ్చిన అతిథులను పలకరించిక వూరుకోదు.

**ధమ్ బిర్యాని :** 'దుబాయ్ హోటల్‌లలో ఉన్న అనుభవంతో 15 యేళ్ళ క్రితం కర్నూలులో ఇంటర్నేషనల్ హోటల్ స్థాపించాను. హైదరాబాద్ తరహాలో బిర్యానీని తయారు చేసే వాళ్లం. అయితే ప్రస్తుతం హైదరాబాద్, బెంగుళూరు, ఢిల్లీ, ముంబయిల నుంచి వచ్చే వారు కూడా ధమ్ బిర్యానీ తినంది వెళ్లరు. ధమ్ బిర్యానీకి హైదరాబాద్ పేరుగా వున్నా ఇక్కడ తాము తమ పద్ధతిలో తయారు చేసినా కర్నూలు ధమ్ బిర్యానీకి ఆదరణ రోజు రోజుకు పెరుగుతోంది' అని హోటల్ ఇంటర్నేషనల్ యజమాని సూరి ఇక్రముల్లా ఖాన్ చెబుతున్నారు.

ఇన్‌పుట్స్: **నరసాపురం, తుని, రావులపాలెం , తిరుపతి, కర్నూలు, విజయనగరం, కోయల్‌కార్ నందకిశోర్, వరంగల్, మేజర్ న్యూస్**

## బొంగులో చికెన్ + బిర్యాని



రాష్ట్రంలో బొంగులో చికెన్ ప్రాముఖ్యత సంతరించుకు న్న ఘనత విజయనగరం జిల్లాకే తలమానికమని చెప్పవ చ్చు. గంట్యాడ మండలం తాటిజలాశయం కాటేజీలో గిరిజనులు బొంగులో చికెన్ పేరిట ఆహారంలో నూతన వంట విధానం పర్యాటకులకు రుచి చూపించడం విశేషం. నామమాత్రం ధరకే దీనిని అందించడం వీరి ప్రత్యేకత. ఈ వంటకానికి ముఖ్యంగా కావాల్సిన పదార్థా లు రంధ్రమున్న వెదురు బొంగు, శుభ్రపరిచి చిన్నవిగా తరిగిన చికెన్ ముక్కలు, ఉప్పు, కారం, పసుపు, ఎర్రమట్టి, పనస ఆకులు అవసరం. ముందుగా పనస ఆకులో అర కిలో చికెన్‌తో పాటు తగినంత కారం, ఉప్పు, పసుపు కలిపి గంట సమయం వరకు నానబెట్టాలి. తదుపరి మధ్యలో రంధ్రమున్న వెదురుబొంగు తీసుకుని లోపల పూర్తిగా శుభ్రపరిచాలి. కారం, ఉప్పు, పసుపులతో నానబెట్టిన చికెన్ ముక్కలను వెదురు బొంగులో ఒక వైపు పనస ఆకు ఉంచి.. పూర్తి గా నింపాలి. ఆ తరువాత బొంగునకు రెండుపక్కలా పనస ఆకులు మూతగా ఉంచి వాటి పై ఎర్రమట్టిని కప్పిన తరువాత వంటచెరకును రాజేసి ఉడికించాలి. వెదురు బొంగుపై ఆరు పొర లు వచ్చిన తరువాత కనిపించే తెలుపు పొరను గుర్తించి మంటపై నుంచి బొంగును తీసే యాలి. వెదురుబొంగును మధ్యస్తంగా విడగొట్టినట్లైతే 'కమ్మని బొంగులో చికెన్' ఆహారంగా సిద్ధమ వుతుంది. అలా సిద్ధమైన చికెన్‌ను పనస ఆకులు తీసుకుని వేడి వేడిగా ఉంటుండగా తింటే మంచి రుచితోపాటు ఆరోగ్యం లభిస్తుందని స్థానిక గిరిజనులు తెలిపారు. వండి పెట్టుకున్న బిర్యానీ అన్నంలో కలిపి దీనిని కొత్త వంటకంగా కొందరు రూపొందిస్తున్నారు.




# కామసూత్ర యోగ




డా॥ హిప్నో కమలాకర్

ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి

సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్

మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

ఫోన్: 040-27623310, 27623320, సెల్: 98491 30141


**మిడుత భంగిమ:**

లైంగిక క్రియలను చక్కగా నిర్వహించడానికి నడుము బలంగా ఉండాలి. ముఖ్యంగా వాత్స్యాయనుడు వివరించిన పలు ఆసక్తికర మైన భంగిమల్లో రతి చేయడానికి వీపు, నడుములకు బలం చాలా అవసరం. ఈ మిడుత భంగిమల్లో రతి చేయడానికి వీపు నడుములకు బలం చాలా అవసరం. ఈ మిడుత భంగిమ వీపులోనూ, నడుంలోనూ మంచి బలాన్ని అందివ్వడమే కాక, మీ కాళ్ళకు కూడా శాశ్వతమైన శక్తిని అందిస్తుంది. మీ తుంటి వద్ద ఉన్న కండరాలకు కూడా ఈ వ్యాయామం మంచిది. ఎక్కువ సేపు కూర్చోవ డానికి, లేదా ఎక్కువ సేపు నిలబడడానికి ఈ భంగిమ బలాన్ని అందిస్తుంది.

లైంగిక భంగిమల్లో రతి చేసే టప్పుడు కొన్ని ప్రత్యేక తరహాకు చెందిన కండరాల సముదాయాలకు బలం కావాలి. కొన్ని రకాల వ్యాయామాలు ఆ బలాన్ని అందిస్తాయి. ఈ మిడుత భంగిమ కూడా అంతే. దీనివల్ల బహుళ ప్రయోజనాలతో పాటు నిర్దిష్టమైన కండర సముదాయాలైనటువంటి పొట్ట, కాళ్ళు, వీపు, పిరుదులు బలాన్ని సంత రించుకుంటాయి. ఈ వ్యాయామం మొదలు పెట్టిన తొలిరోజుల్లో మీ కాలు వెనక్కి పైకి లేప లేకపోవచ్చు. అందువల్ల మీరు ఆదుర్దా పడన వసరం లేదు. ఈ వ్యాయామంలో అతి ముఖ్యమైన అంశం ఏమిటంటే అంస పలకల వద్ద వెన్నుపాము, తుంటి వద్ద వెన్నుముక ఒక సరళరేఖ మీద ఉండాలి. అంతే మీరు కొంతకాలం పాటు అభ్యాసం చేసిన తరువాత మీ కాలిని వెనక్కి పైకి లేపడం అలవర్చు కుంటారు. కాగా ఈ వ్యాయామాన్ని అభ్య సించేటపుడు మీ తుంటి భాగం కుడి ఎడమ వైపులకు లేచిపోకుండా జాగ్రత్తపడాలి.

1. నేలమీద బోర్లా పడుకోండి. మీ తలను నేలలోకి దింపేస్తున్నట్టు తాకించి ఉంచాలి. మీ రెండు చేతులను వెనక్కి తిప్పి అరచేతులను తెరచి ఉంచాలి. ఈ రెండు చేతులను మీ తుంటి క్రిందకు పెట్టాలి.



మీ సహచరి మీ నడుము దగ్గర పట్టుకొని వెన్నెముక సరళరేఖలో ఉండే విధంగా సరి చేయాలి.

2. మామూలుగా శ్వాసిస్తూ మీరు తుంటెను లేపకుండా కుడికాలిని పైకి లేపాలి. ఇలా కాలిని లేపేటపుడు కాలు ఎక్కడా వంగకుండా, మోకాలి దగ్గరగాని, మడమల దగ్గరగాని బెండ్ అవ్వకుండా తిన్నగా పెట్టి ఒక వెదురు బద్దను లేపినట్టుగా పైకి గాలిలోకి లేపాలి. ఇలా లేపడం ప్రారంభ దశలో కష్టంగా ఉండవచ్చు. మొదట్లో ఎంత వీలయితే అంతే లేపాలి. మీ సహచరి మీ తొడకు సపోర్టు ఇవ్వడం ద్వారా మీరు మరి కాస్త ఎక్కువగా, కాలిని పైకి వచ్చు. కాలిని వీలయినంత పైకి లేపిన తరువాత 5-10 సెకన్ల పాటు ఆ భంగిమను ఉంచండి. తరువాత కుడికాలిని కిందకి దింపి, ఈసారి ఎడమ కాలిని పైకి లేపండి. 5-10 సెకన్ల పాటు ఉంచండి.



3. ఇప్పుడు మీ తుంటెను మీ అరచేతుల మీదనే గట్టిగా ఆన్చి పెట్టి, రెండు కాళ్ళనూ దగ్గరగా



చేర్చి ఒకేసారి రెండు కాళ్ళను పైకి, వెనక్కి లేపండి. కాళ్ళు రెండూ ఎక్కడా వంగకూడదు. ముఖ్యంగా మోకాలి వద్ద అసలు వంగకుండా జాగ్రత్త పడండి. పైకి లేపిన కాళ్ళు తిన్నగా ఏ వంపూ లేకుండా ఉండాలి. రెండు కాళ్ళను పైకి లేపిన తరువాత 5-10 సెకన్లు ఉంచండి. తరువాత నెమ్మదిగా కాళ్ళను దింపి రిలాక్సు అవ్వండి. ఈ వ్యాయామం కష్టంతో కూడుకున్న వ్యాయామం. కాబట్టి నెమ్మదిగా ప్రాక్టీసు చేయాలి.

**ట్విస్టు భంగిమ:**

యోగాసనాలలో శరీరాన్ని అంటూ ఇటూ మెలితిప్పడం ట్విస్ట్ అంటారు. ఈ ట్విస్ట్ ఆసనాలన్నీ కూడా వెన్నుపూసకు మంచి వ్యాయామాన్ని అందిస్తాయి. అలాగే శరీరంలోని వ్యర్ధ పూరిత పదార్ధాలను కరిగించి వేయటానికి ఉపకరిస్తాయి. నడుంనొప్పి, తలనొప్పి, మెడ, భుజాలు పట్టేయడం వంటి శారీరక సమస్యలు అంతరిస్తాయి. మీ శరీరంలోని పై భాగం మెలితిరిగే కొద్దీ మీ మూత్ర పిండాలు, పొత్తి కడుపులో ఉండే కండరాలు, అవయవాలు, చైతన్యవంతమై జీర్ణ సమస్యలు పోతాయి. ట్విస్ట్‌లో ఆసక్తికరమైన అంశమేమిటంటే, మెలితిరగడానికి ఒక అంతం అంటూ ఉండదు. మీ శరీరం మెలితిరగడం అలవర్చుకునే కొద్దీ మీ కండరాలలో సాగే స్వభావం ఏర్పడి, మెలితిరగడం పెరుగుతూనే ఉంటుంది. ట్విస్ట్‌లో చాలా రకాలు ఉంటాయి. ఇవన్నీ నడుం నొప్పులను తొలగించడమే గాక, నడుం కింది భాగాన్ని వదులుగా ఉంచుతాయి. మీ వెన్నుముక ప్రదేశంలో మెటికలు విరిగే శబ్దం వినిపిస్తుంది. కండరాలలో ఉన్న టెన్షన్ అంతా మటుమాయం అవుతున్నట్టు అనిపిస్తుంది. మీలో ఆందోళన టెన్షన్ ఉన్నప్పుడు సరిగా రతి చేయలేరు. ఈ ట్విస్టుల మూలంగా ఈ ఆందోళనలు, టెన్షన్లు పోతాయి.

ముందుగా మానసిక ప్రశాంతతను చేజిక్కించుకోవాలి. ఆ తరువాత శరీరంలోని పలు కండరాలు రిలాక్స్ కావడం, శారీరకంగా ఉండే స్తబ్ధత తొలగిపోతాయి.

నేల మీద కాళ్ళను ఎదురుగా చాపుకొని కూర్చోండి. చేతులను తెరచి ఉంచి నేల మీద ఆన్చాలి. కాళ్ళను ఒకదానితో ఒకటి దగ్గరగా ఆనుకుని ఉండేలా ఉంచాలి. వాటిని తిన్నగా, నిటారుగా ఉంచాలి. దంపతులిరువురూ...



1. చేతులు ఆనుకునేలా కూర్చుని, స్వల్పంగా పరస్పర వ్యతిరేక దిశగా తిరిగి ఉండాలి.

2. ఇప్పుడు కాళ్ళలో, అవతలివైపు ఉన్న కాలిని లోపలికి మడవాలి. (అంటే పురుషుడు తన కుడి కాలిని, స్త్రీ తన ఎడమకాలిని) చాపి



ఉంచిన కాలిని అభిముఖంగా ఉన్న చేత్తో మోకాలి వద్ద పట్టుకోవాలి. (పురుషుడు తన కుడిచేత్తో ఎడమకాలిని, స్త్రీ ఎడమ చేత్తో కుడి కాలిని) అలా పట్టుకుంటూ ఇద్దరూ పరస్పరం అభిముఖంగా నడుములను తిప్పాలి. ఒకరి ముఖానికి మరొకరి ముఖం సరిగ్గా ఎదురుగా ఉండాలి. రెండవ చేతిని మీ వీపు వైపుకి తిప్పి ఉంచాలి.



3. ఇపుడు మీ రెండు చేతులను దగ్గరకు తీసుకురావాలి (పురుషుడు తన కుడి చేతిని, స్త్రీ తన ఎడమ చేతిని) నడుంని మరింత మెలి తిప్పుతూ మీ ఛాతీ ప్రదేశం కూడా పరస్పరం అభిముఖంగా ఉండే విధంగా తిరగాలి. చాపి ఉంచి కాళ్ళను మోకాలి వద్ద పైకి ముడవడం ద్వారా, నడుం మరింత మెలితిరిగే విధంగా చేసుకోవచ్చు. సాధ్యమైనంత ఎక్కువగా మెలితిరిగే విధంగా ప్రయత్నించాలి. ఈ భంగిమలో 60 సెకన్ల పాటు ఉండాలి. గాఢంగా ఊపిరి పీలుస్తూ వదలాలి. ఈ విధంగా ఒక రౌండ్ పూర్తయిన తరువాత ఇరువురూ స్థానాలు మారాలి. ( అంటే ఈసారి మీ మీ కుడి, ఎడమ చేతులను ఆనుకొని కూర్చోవడం ద్వారా మొదటి పొజిషన్‌కు రావాలి) తరువాత గాఢంగా ఊపిరి పీల్చి ఈ వ్యాయామాన్ని రిపీట్ చేయాలి.

**కాలుని సాగతీయడం:**

రతి క్రియలో దంపతులిద్దరూ ఒకరికొకరు సహకరించుకోవడం ప్రధానం. ముఖ్యంగా ఒకరి భంగిమ మరొకరికి అసౌకర్యాన్ని కలిగించేటపుడు ఆ సౌకర్యాన్ని వదులుకుని, సహకరించడానికి అనువుగా శరీరాన్ని, కండరాలను సరైన విధంగా అమర్చుకోవాలి. ఈ వ్యాయామంలో కాళ్ళను సాగతీయడం వల్ల వెన్నెముకలోని కండరాలలో స్తబ్దత తొలగిపోవడమే కాకుండా కాళ్ళకు, నడుముకు బలం చేకూరుతుంది. పొత్తి కడుపులో అంతర్గత అవయవాలు ఆరోగ్యవంతమవుతాయి. మీరు ఈ వ్యాయామంలో కాళ్ళను సాగదీసేటపుడు మీ బరువును, మీ సన్నిహితునిపై మోపడం వల్ల మీరు మరింత రిలాక్సుడుగా కండరాలను సాగదీయగలుగుతారు. అదే విధంగా మీ ఛాతీని, ఉదరభాగాన్ని వెలుపలి వైపుకి తెరిచి ఉంచగలుగుతారు. ఈ విధంగా హృదయాన్ని తెరిచి ఉంచడం యోగాలో చాలా ప్రాముఖ్యత ఉన్న అంశం. హృదయం ఉద్వేగాలకు కేంద్ర స్థానమని నమ్మకం. ఈ స్థానానికి హృదయ చక్రమే నిలయం. ఈ హృదయ చక్రం అసలు గుండెకు కాస్త దిగువన ఉంటుంది. ఈ వ్యాయామంలో చివరి స్థితి. మీ హృదయ చక్రం బాగా విస్తరించుకొని, తెరుచుకోవడానికి ఉపయోగపడుతుంది. మీలో ఉన్న ఉద్వేగపూరితమైన కలతలన్నీ పోయి మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. మెడిటేషన్ చేసేటప్పుడు పొందే ప్రశాంత చిత్తాన్ని ఈ భంగిమలో పొందుతారు.

1. పిరుదులపై నేల మీద కూర్చోండి. దంపతులిరువురు



ఒకరి వీపును మరొకరి వీపుకు పూర్తిగా ఆనుకునేలా ఉంచుకొని, వ్యతిరేక దిశలో నిటారుగా కూర్చోవాలి. మీమీ కాళ్ళను దగ్గరగా చేర్చుకొని కాలి వేళ్ళను తిన్నగా పెట్టి, ఎదురుగా చాపి ఉంచాలి. అరచేతులను నేల మీద ఆన్చి ఉంచాలి. కాసేపు నిశ్శబ్దంగా, ఊపిరి గాఢంగా పీల్చి వదులుతూ గడపాలి.

2. ఇపుడు మీ సహచరుడు తన చేతులను,



నేలపైన ముందుకు చాపుతూ ముందుకు, తన నడుమును వంచుతూ ఉండగా, మీరతని వీపుపై బరువును ఆన్చి మీ కాళ్ళను పైకి ముడవాలి. పిరుదులను నేల మీద నుండి పైకి లేపాలి. అతని వీపుపై వాలి మీ ఛాతీని బాగా విస్తారంగా పెట్టి ఉంచాలి. రెండు చేతులను, శరీరానికి ఇరువైపులా వదులుగా పెట్టి ఉంచాలి.

3. మీ సహచరుడు ముందుకు వంగడం కొనసాగిస్తూ తన రెండు చేతులతో తన పాదాలను పట్టుకొని పూర్తి గా ముం దుకు



వంగాలి. తన తలను మోకాళ్ళ మధ్య పెట్టాలి. అలా అతను ముందు కు వంగుతూ ఉండగా, మీరు అతనిపైకి జరుగుతూ వెళ్ళా లి.మీ పిరుదులను అతని నడుం కింది వైపుకి ఆన్చి మీ పాదాలను పూర్తిగా చాపి ఉంచాలి. మీ రెండు చేతులను మీ తల మీదుగా పైకి జరిపి సహచరునికి అరచేతులను అందివ్వం డి. మీ ఛాతీ, ఉదరభాగం, కటి ప్రదేశ మూ మూడూ విస్తరింప చేసి ఉంచాలి. ఈ భంగిమలో 15 సెకన్ల పాటు ఉండి తరువాత రిలాక్స్ అవ్వాలి. మీ పాత్రలను మార్చి వ్యాయామాన్ని రిపీట్ చేయాలి.

## సమస్యలు - సమాధానాలు

**నా గర్ల్ ఫ్రెండ్ నాతో చాలా క్లోజ్‌గా మూవ్ అవుతుంది. గంటలతరబడి మాట్లాడుకుంటాం. వీలుకుదుర్చుకుని మరీ కలుసుకుంటాం. ఏకాంతంగా చాలా సేపు వుంటాం. కాని ఆమె నాకు శారీరకంగా దగ్గరగా మూవ్ కాదు. ఎపుడూ కనీసం ఒక అడుగు దూరం అయినా వుంచుతుంది. నేను చొరవ తీసుకోవాలంటే నాకు భయంగా వుంది. ఆమెకు నాతో సెక్సులో పాల్గొనాలనే ఆసక్తి వున్నదీ లేనిదీ తెలియటం లేదు. ఆమె ఆసక్తిని తెలుసుకునే మార్గాలేమయినా వున్నాయా.....?**

ఒక అమ్మాయితో స్నేహం చేయడం తప్పు కాదు. ఆమెతో సెక్సు చేయాలనుకోవడం, అదీ పెళ్లి కాకుండా లైంగిక సంబంధాన్ని ఏర్పరుచుకోవాలనుకోవడం తప్పు. వీలయినంత వరకు ఇటువంటి సందర్భాలకు దూరంగా వుండడం మంచిది. నువు స్నేహం చేస్తున్న అమ్మాయినే నువు భవిష్యత్తులో పెళ్లి చేసుకునే నిర్ణయానికి నువు, ఆమె కూడా కట్టుబడి వుండడాన్ని బట్టి, వివాహానికి ముందే లైంగికానుభాన్ని ఏర్పరుచుకోవడాన్ని స్వాగతించాల్సి వుంటుంది. సాధారణంగా ఒక వ్యక్తి, ఆసక్తిని కొన్ని శారీరక భంగిమలను బట్టి, చేష్టలను బట్టి తెలుసుకోవచ్చు. ఈ పరిజ్ఞానం, తనతో నీకు వున్న పరిచయాన్ని బట్టి, సాంగత్యాన్ని బట్టి ఆధార పడి వుంటుంది. తన గురించి నీకు పలు విషయాలు తెలుస్తున్న కొద్దీ నీకు ఈ విషయంలో అవగాహన ఎక్కువవుతుంది. తన బాడీ లాంగ్వేజ్ పంపించే సంకేతాలు నీకు అర్థం కావాలంటే మరికొంత కాలం ఓపిక పట్టక తప్పదు. అలా కాకుండా నువు తొందర పడితే మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఎక్కువ.




**విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ**

ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీఘ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

**08051768266, 09708054912, 08986128295**

## తెలుసుకోండి 'లా'

# చట్టం ఉన్నా నిర్ణయం మీదే

నేను డిగ్రీ చదువుతున్నాను. ఇంక చదువలేను అనుకొంటున్నాను. ఇంతలో మా అమ్మ వాళ్ళ తమ్మునికి ఇచ్చి నాకు ఇష్టం లేని పెండ్లి చేసి చేతులు దులుపుకొనేందుకు ప్రయత్నం చేస్తు న్నారు. ఈ పెండ్లి చేసుకోను అంటే నన్ను చంపి మా అమ్మ చనిపోతాను అని బెదిరి స్తోంది. మా ఇంట్లో కాదు అంటే మా చిన్నమ్మ, చిన్నాన్న చదివించగలం అని చెప్తున్నారు. దీని పరిష్కారము చెప్పగలరు.

– శైలజ, పార్వతీపురం

మీరు మేజర్ కావున మీ యొక్క పెండ్లి మీ సొంత నిర్ణయం పై ఆధారపడి యున్నది. చట్టములు మీకు న్యాయము చెప్పుచున్నవి. కాని నీవు ఒక అలోచించి ఎదురు తిరిగితే



కొన్ని ఇబ్బందులు ఎదురుకొనవలసివస్తుంది. అవి అమ్మ, నాన్న, దూరము కావచ్చు. తరువాత మళ్ళీ దగ్గర కావచ్చు కాకపోవచ్చు. ఇవి అన్నీ దృష్టిలో పెట్టుకొని దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినచో మీకు తప్పక న్యాయం జరుగుతుంది. మీ యొక్క అమ్మ, నాన్న, ఇతరుల అనగా మీ మామతో సహా అందరిపై 2005 చట్టము గృహ నిర్బంధము క్రింద కేసు పెట్టవచ్చును. మీరు రక్షణ కోరే అధికారము కూమార్తెగా గృహహింస నిరోధక చట్టం ద్వారా సాయం పొందే అవకాశం ఉంది.

★★★

మేము నలుగురు అన్నదమ్ములం మా యొక్క వృత్తి వడంగ్రం. మా నాయన కట్టెకోతమిషన్ పెట్టుకొన్నారు. అప్పుడు మా నాయన వాళ్ళ బావమరిదికి అధికారము ఇచ్చి నడపమని చెప్పినాడు. దీని తరువాత మేము అందరిలో పెద్దవాళ్ళం కావడంతో మా నాయన మా యొక్క భవిష్యత్ గురించి ఒక్కొక్క కట్టె కోతమీషన్ 10 సంవత్సరముల క్రింద డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ నుండి అనుమతి తీసుకొని విద్యుత్తు అనుమతితో గ్రామపెద్దల సహకారముతో పెట్టడానికి నిర్ణయం తీసుకొన్నాడు. దీని విద్యుత్తు బిల్లు ప్రతినెల మినిమం కట్టుచున్నాడు. ఫారెస్టు అనుమతి ప్రతి సంవత్సరము రెన్యువల్ చెప్పించుకొను చున్నాము. ఇప్పుడు మా నాయన వాళ్ళ బావమరిది, అనగా మా యొక్క మేనమామ ఫారెస్టు ఆధికారులకు ఒక్కటి వున్న ప్రక్కన ఇంకొటి ఇవ్వకూడదు అని అభ్యంతరము లేటర్ పెట్టిన్నారు. దీనికి ఫారెస్టు అధికారులు వివరణ కోరుచూ అభ్యంతరము చేసుకున్నారు. దీని పరిష్కారం ఇవ్వగలరు.

– వీరా, చిత్తూరు జిల్లా

కట్టెకోత మిషన్ ఒక్కటి ఉన్న దాని ప్రక్కన ఇంకొటి ఇవ్వకూడదు అని చట్టంలో ఎక్కడా లేదు. మీ తండ్రి10 సంవత్సరాల ముందు అనుమతి తీసు కొన్నాడు. దానిని ప్రతి సంవత్సరం రెన్యువల్ చేస్తున్నాడన్నారు. గ్రామ పెద్దలు అభ్యంతర పెట్టడం లేదు. మీ మేనమామ పెట్టే అభ్యంతరం చెల్లదు. కనుక దీని గూర్చి పెద్ద పట్టించు కోనక్కరలేదు. డివిజనల్ ఫారెస్టు ఆధికారులు ఏమైనా అభ్యంతర పెడితే వెంటనే ఉన్నత న్యాయస్థానములో కేసు వేసుకొవచ్చును. మరియొక విషయం మీ యొక్క కట్టె కొతమీషన్ గూర్చి చుట్టుప్రక్కల అభ్యంతరం లేదు అని లెటర్ తీసుకోగలరు దీని అధారంతో జిల్లా వైద్య అధికారి అనుమతి తప్పక తీసుకోగలరు.

★★★

నేను పేరు శ్రీకృష్ణ మా నాన్న ఒక చోట ప్రభుత్వపరంగా బ్యాంకులోన్ తీసుకొ న్నాడట. ప్రస్తుతం నాన్న చనిపోయి 5 సంవత్సరాలు అవుతోంది. 5 సంవత్సర ముల కింద వ్యవసాయం నిమిత్తం అప్పు తీసుకొ న్నాడు. ఇప్పుడు మీరు కట్టాలని నాపై ఒత్తిడి చేస్తున్నారు. ఎంత తీసుకొన్నది ఏప్పుడు తీసుకొన్నది ఏవిధంగా తీసుకొన్నది చెప్పడం లేదు. కనీసం వివరాలు అడిగినా చెప్పడం లేదు. కాని మానసికంగా ఒత్తిడి చేస్తూ, తిడుతూ దౌర్జన్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనికి పరిష్కారం తెలపండి.

– శ్రీకృష్ణ, నల్లగొండ జిల్లా

మీరు సమాచార చట్టము 2005 సెక్షన్ 6 ప్రకారం ఒక అప్లికేషన్ ద్వారా అప్పు విలువ అడుగండి. అప్లికేషన్ పెట్టిన్నట్లు రశీదు తీసుకోండి. దీనికి 14 రోజులలో జవాబు వచ్చును. దానిపై జవాబు వచ్చినా రాక పోయి నా జిల్లా కలెక్టర్‌కు కంప్లెంట్ చేయవచ్చు. తప్పక న్యాయము జరుగును. అదే విధంగా మీ తండ్రి చనిపోయి 5 ఏళ్ళయింది అంటు న్నారు కనుక అప్పు లిమిటేషన్ అయిపో యింది. వ్యవసాయ నిమిత్తం కూడా మీకు ఇబ్బంది అధికారం లేదు. దీని గూర్చి పోలీసులకు ఫిర్యాదు చేయగలరు.

★★★

నేను ఒక వ్యాపారం చేశాను. దీనిలో బాగా నష్టము వచ్చింది. నాకు ఒక 100 గజములలో ఇల్లు మిగిలింది. దీనిపై కూడా అప్పుచేశాను. నేను ఒక న్యాయవాదిని సంప్రదించగా నీవు ఐ.పి. పిటీషన్ పెట్టమన్నాడు. దీని ప్రయోజనం చెప్పలేదు. ప్రతి వాయిదాకు కోర్టుకు నేను రావాలి అన్నా డు. కోర్టుకు హాజరు కాకపోతే ఏమైనా క్రిమినల్ చర్య ఉంటుందా! అది ఏలాంటిది న్యాయపరంగా చెప్పగలరు.

– వి. శ్రీనివాసు, అమాలాపురం

నీవు చేసిన అప్పుల వివరాలు పూర్తిగా అప్పు దారుల పేర్లు అడ్రసులు ఎంత అప్పు అని వివరంగా ఇవ్వాలి. అదే విధంగా నీ దగ్గర మిగిలిన అస్తుల వివరాలు పూర్తిగా ఇవ్వాలి. అప్పుడే ఐ.పి.పిటీషన్ వేసిదానితో పాటు స్టే తీసుకొన్నప్పుడు మాత్రమే అప్పుల వాళ్ళు నీపై వత్తిడి చేయడానికి వీలులేదు. నీవు చేసిన అప్పులు, ఆస్తుల చట్ట పరంగా ఉన్నప్పుడు మాత్రమే కేసులో విచారణ జరిపి ఉన్న ఆస్తిని అమ్మి అప్పులు తీర్చడానికి వీలు అవుతుంది. దీని నుంచి నీకు ఎలాంటి వొత్తిడిలకు గురి కావలసిన అవసరం లేదు. నీవు ప్రతి వాయి దాకు రాకపోయినా వారెంటు ఏమి రాదు. కనీసం విచారణ నిమిత్తం తప్పక కోర్టుకు రావలసి ఉంటుంది. అప్పుడు కోర్టుకు రానిచో కేసు కొట్టి వేయవచ్చు. అలా జరిగితే నీకే నష్టము. ఏ ఒక్కరు మొత్తము ఆస్తిని జప్తుచే సుకున్నా మిగతా వాళ్ళు నిన్ను ఇబ్బందికి గురి చేస్తారు. కనుక నీవు తప్పక కోర్టును గౌరవిం చి ప్రతి విషయం పూర్తిగా వివరించి నప్పుడు మాత్రమే న్యాయం జరుగుతుంది.

జి. బాల బ్రహ్మాచారి
బి. కామ్ ఎల్.ఎల్.బి
సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం
స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్
ఫోన్: 9553908959, 9391163502



# జిహ్వా వహ్వా



## వెజిటేబుల్ బర్గర్

**కావలసిన పదార్థాలు :**

ఆలుగడ్డలు - 3
క్యారెట్ - ఒక కప్పు(తురిమినది)
క్యాబేజ్ - ఒక కప్పు (చిన్నముక్కలుగా కట్ చేసినది)
బీన్స్ - ఒక కప్పు (చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసినది)
బఠాణీ - అర కప్పు
పల్లీలు - పావు కప్పు(పొడి)
కొత్తిమీర - అరకప్పు (కట్ చేసినవి)
అల్లం వెల్లుల్లి పేస్ట్ - ఒక టేబుల్ స్పూన్
టమోట - 2
కీర దోసకాయ - 1
ఉప్పు - సరిపడినంత
ఆయిల్ - కావలసినంత

***తయారు చేసే విధానం :*** ఆలుగడ్డలను ఉడికించి చిదిమి పక్కన పెట్టుకోవాలి. చిదిమిన ఆలుగడ్డను ఒక బౌల్‌లోనికి తీసుకుని అందులో క్యారెట్ తురుము, క్యాబేజ్, కొత్తిమీర, పల్లీల పొడి, ఉడికించిన పచ్చిబఠానీలు, బీన్స్, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం, మిరియాల పొడి, ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలిసిపోయేలా కలిపి పెట్టుకోవాలి. ఇలా కలిపిపెట్టుకున్న మిశ్రమం నుండి కొద్ది కొద్దిగా తీసుకుని బాల్‌లా తయారు చేసుకుని వాటిని(రౌండ్ కట్‌లెట్స్) వడలు లాగా చేసుకోవాలి. పాన్‌ను స్టౌపై పెట్టి వేడయ్యాక కొద్దిగా నూనె రాసి రెండు లేక మూడు కట్ లెట్స్ పాన్ మీద అమర్చి వేడి చేయాలి. తర్వాత రెండో వైపు కూడా తిప్పి వేడిచేయాలి. ఇప్పుడు ముదురు గోధుమ రంగు వచ్చే దాకా వేడి చేసిన కట్‌లెట్ ఒకదానిని తీసుకుని దానిపై కీర, టమోటా స్లైస్‌ను పెట్టి దాని మీద కూడా ఒక కట్‌లెట్ పెట్టాలి. తర్వాత రెండు వైపులా(పైన, కింద) టోస్టెడ్ బర్గర్ బన్స్ పెట్టాలి. అంతే వేడి వేడి వెజిటేబుల్ బర్గర్స్ రెడీ. దీనిని టమోటా సాస్‌తో వేడిగా సర్వ్ చేయాలి.



## సగ్గు బియ్యం వడ

**కావలసిన పదార్థాలు**

సగ్గుబియ్యం - పావుకిలో
జీడిపప్పు - 50 గ్రాములు
ఉప్పు - ఒక చెంచా
కరివేపాకు - 2 రెబ్బలు
నూనె - పావుకేజి
కారం - ఒక చెంచా
జీలకర్రపొడి - అరస్పూను

**తయారు చేసే విధానం :** సగ్గు బియ్యాన్ని శుభ్రం చేసుకుని, గంట సేపు నీటిలో నాననివ్వాలి. తరువాత తెల్లని కాటన్ గుడ్డమీద వేసి నీడలో ఆరనివ్వాలి. అరగంట ఆరాక, పొడిపొడిగా వున్న సగ్గుబియ్యాన్ని ఒక ప్లేటులోకి తీసుకోవాలి. స్టవ్ మీద కళాయి పెట్టి, పావు కేజీ నూనె పోసి బాగా మరగనివ్వాలి. ఒక పిడికెడు సగ్గుబియ్యం మరుగుతున్న నూనెలో వేసి, బాగా కలియబెట్టాలి. మంచి రంగు వచ్చే దాకా వేయించి తీయాలి. సగ్గుబియ్యం మొత్తం వేగాక, ఒక పళ్ళెంలో వేసుకుని, కరివేపాకు, జీలకర్రపొడి, ఉప్పు, కారం వేసి బాగా కలవనివ్వాలి. సాయంత్రం పూట స్నాక్‌గా పిల్లలకి పెడితే ఇష్టంగా తింటారు.

## మసాల ప్రోటీన్ రోటి



**కావలసిన పదార్థాలు :**

గోధుమపిండి - ఒక కప్పు
సోయాపిండి - ఒక కప్పు
శనగపిండి - అరకప్పు
కారెట్ తురుము - అరకప్పు
పెసరమొలకలు - రెండు టేబుల్ స్పూన్లు
ఉల్లికాడ ముక్కలు - ఒక టేబుల్ స్పూన్
ఉల్లి తురుము - ఒక టేబుల్ స్పూన్
నెయ్యి - రెండు టేబుల్ స్పూన్లు
పచ్చిమిరపకాయ ముక్కలు - ఒక టేబుల్ స్పూన్
కొబ్బరి తురుము - అరకప్పు
ఉప్పు - తగినంత
మిరియాల పొడి - పావు స్పూన్
పెరుగు - అరకప్పు
నెయ్యి - రెండు స్పూన్లు

**తయారు చేసే విధానం :** గోధుమ, సోయా, శనగపిండులను సన్నని మంట మీద ఐదు నిమిషాల పాటు వేయించాలి. అడుగంటకుండా చాలా జాగ్రత్తగా కలపాలి. చల్లారిన తరువాత ఉప్పు, పెరుగు వేసి పిండిని మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట సేపు నాననివ్వాలి. తురిమిన ఉల్లిపాయ ముక్కలు మిగతా పదార్థాలన్నీ కలుపుకోవాలి. గోధుమ పిండితో చిన్న చిన్న ఉండలు చేసుకుని నొక్కి మధ్యలో పైన కలుపుకుని ఉంచుకున్న మిశ్రమాన్ని మధ్యలో ఉంచి చుట్టేయాలి. ఇప్పుడు ఈ ఉండను చపాతీ మాదిరిగా నొక్కుకుని కొద్దిగా నెయ్యి వేసి కాల్చుకోవాలి.

## మీల్ మేకర్ మంచూరియా

**కావలసిన పదార్థాలు :**

మీల్‌మేకర్ - 200 గ్రాములు
ఉల్లిపాయలు - 100గ్రా
క్యారెట్ -100గ్రా
బఠాణీలు - 100గ్రా
అల్లం వెల్లుల్లి - 100గ్రా
కొత్తిమీర -ఒక కట్ట
పచ్చిమిరపకాయలు-10
కార్న్‌ఫ్లోర్ పౌడర్ - 2 స్పూన్లు
అజినోమోటో - ఒక స్పూను
సోయా సాస్ - నాలుగు స్పూన్లు
వెనిగర్ - నాలుగు స్పూన్లు
నూనె - సరిపడా
ఉప్పు -రుచికి సరిపడా,
మైదా - రెండు స్పూన్లు
రెడ్ కలర్ - ఒక స్పూన్



***తయారు చేసే విధానం :*** ముందుగా మీల్‌మేకర్‌ను నీటిలో నానబెట్టుకుని పదినిమిషాల పాటు ఉడికించుకోవాలి. అల్లం వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యారెట్ బఠాణీలను కొద్దిగా ఉడికించుకోవాలి. అందులో మైదా, కార్న్‌ఫ్లోర్ పౌడర్, సోయాసాస్, అజినోమోటో, ఉప్పు, కలర్ వేసుకోవాలి. వెనిగర్‌ను కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఇప్పుడు ఒక పాత్రలో నూనె వేసి కాస్త వేడి అయ్యాక ఈ ఉండలను వేసి వేయించుకోవాలి. మరొక పాత్రలో నూనె వేసి సన్నగా తరిగిన ఉల్లిపాయలు, వెల్లుల్లి వేసి వేగిన తరువాత వేయించుకున్న మంచూరియాను వేసుకోవాలి. కాసేపు ఫ్రై చేసుకుని కొతిమీర వేసుకుని దింపుకోవాలి. మీల్ మేకర్ మంచూరియా రెడీ.

విలాసవంతమైన జీవితాన్ని మెడలో వేసుకొని కులాసాగ తిరుగుతున్నాను. నాన్న కష్టపడి చదువుని కొనిస్తుంటే.. నేను చదువుకోవడం మానేశాను. రోజుకో డ్రస్సు వేస్తూ పగటి వేషగాడిలా పచార్లు కొడుతున్నాను. చిన్నప్పటి నుండి.. ఇప్పటి వరకు నాన్న చేసే హితబోధ ఒకటే... 'ఒరేయ్.. ఖగేంద్రా.. జీవితంలో గెలుపు ఓటములు సమంజసం. కానీ ఎంత బాధవున్నా.. చివరికి గెలవాలి. మన వంశంలో దేనిలోను ఎవరూ ఓడిపోయిన వాళ్ళు లేరు. బాగా గుర్తు పెట్టుకోరా..' అంటున్న నాన్న మాట అప్పుడప్పుడు నా మస్తిష్కగూడులో తళుక్కున మెరుస్తుండేది. ఐనా అలవాటు పడిన మనసు ఒక వైపే వరిగిపోతుంటే.. ఆపే శక్తిని కోల్పోయాను.

మాది చాలా ఉన్నతమైన కుటుంబంభం. డబ్బులోనే కాదు.. పరపతిలోను గౌరవంలోనూ పెట్టింది పేరు. మా ఊరిపైన మాదే పెద్ద ఇల్లు. నేను ఒక్కగానొక్క కొడుకుని ఐనందువల్ల గారాబంగా పెంచుతున్నారు. నాకు జలుబు చేస్తేనే చాలు అమ్మ అన్నం తినడం మాని, నా బాగోగుల గురించే మదన పడేది. బాగా చదివించాలనే నాన్న పట్టుదలకు అవదులుండేవి కావు. పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రాయడానికి బయలు దేరిన ముందు నాన్న ఒక మాటన్నాడు. 'బాబూ ఖగేంద్ర... మీ పెదనాన్న కొడుకు లేదూ.. విజయ్.. పదవ తరగతి ఫస్ట్ క్లాసులో పాసయ్యాడని.. ఊరాళ్ళందరూ మెచ్చుకున్నార్రా.. అలాగే నువ్వు కూడా పరీక్షల్లో గెలవాల..' అనిన నాన్న ఆశయాన్ని నెరవేర్చాను.

కన్నవారి కళ్ళలో ఆనందాన్ని చూసిన నాకు... నా జీవితం ధన్యమైందనుకున్నాను. చదువులోనే కాదు ఆటల్లోనూ మేటిగా గెలుపొందాను. అన్నిటిలోనూ గెలుపును సాధిస్తున్న నన్ను చూసి.. అమ్మ నాన్నలో సంతోషం హద్దులు చెరిపేసుకుంది.

'ఏమయ్యా సుందరం.. మీ వాడు చదువులోనే కాదయ్యా.. మునుముందుకి అన్ని రంగాల్లోనూ గెలుస్తాడు' ప్రిన్సిపాల్ భక్తవత్సలం నాన్నతో అంటుంటే చెట్టు చాటుగా వుండి విని ఎగిరిగంతేసాను.

ఇన్నాళ్ళు నాన్న తెచ్చింది తీసుకొనే వాణ్ణి.. ఇప్పుడు నేను కోరింది నాన్న తెచ్చిపెడుతున్నాడు. ఇంటర్ పూర్తి కాగానే.. డిగ్రీ చేయడానికి పట్టణం వెళ్ళాను. అక్కడే వుండి.. కాలేజ్‌కు వెళ్ళాల్సి వచ్చింది. శెలవల్లో కూడా ఇంటికి వెళ్ళడానికి తీరిక వుండేది కాదు. కావాల్సినంత డబ్బు నాన్నే పంపేవాడు. యుక్త వయసు మీద పడి, లోకజ్ఞానం బాగా వంటబట్టించుకున్నాక. విజ్ఞానంతో పాటు, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డాను. కొత్త కొత్త స్నేహాలు. సరికొత్తగా కలసి, వాళ్ళతో మెసలాక.. కాలేజీ మాజరు పట్టీలో పర్సెంటేజీ తగ్గిపోయింది. ర్యాగింగులు.. కామెంట్రీల జాడల్లో అడుగేసాక, అల్లరి గ్యాంగులో నా పేరు మొదటికి చేరింది. సెల్‌ఫోన్ కావాలని నాన్నకు ఉత్తరం రాసిన తక్షణం.. డబ్బు ఆగమేఘాల మీద దూసుకొచ్చింది. సెల్ వాడకం మొదలయ్యాక, అక్కడి నుండి టర్నింగ్ పాయింట్ మొదలైంది.

కాలేజ్‌లో దివ్యశ్రీ అనే అమ్మాయిని ప్రేమించాను. అంతే నాలో ఒక కొత్త మనిషి

# గెలుపు

తయారయ్యాడు. మనసును మార్చేశాడు. ఆకల్ని దహించాడు. నిద్రని కోల్పోయి ప్రేమాన్వేషణలో..



తీరిక లేక, ప్రతి క్షణం అలసిపోవాల్సి వచ్చింది. గంటల తరబడి సెల్ పోన్‌లో దివ్యశ్రీతో మాట్లాడటానికి కరెన్సీని మంచినీళ్ళ లెక్కన ఖర్చుచేశాను. లేని పోని అపద్దాన్ని నిజాలుగా నమ్మించి, నాన్నపైకి అసత్యాల అస్త్రాలు సంధించి, అధిక మొత్తంలో డబ్బును లాక్కున్నాను.

క్లాసులు ఎగ్గొట్టి క్రికెట్ ఆటలో ఎక్కువ శాతం నిమగ్నమయ్యి.. బెట్టింగ్‌లో వేలకు వేలు డబ్బులు పోగొట్టాను. మందుకు, విందుకు, షికార్లకు తీరిక లేక వెళ్ళి.. తీవ్రంగా నష్టపోయాను. చెడు వ్యసనాలు నా చుట్టూ చేరి పీడించడం మొదలు పెట్టిక విద్యార్థికున్న లక్షణాలన్నింటినీ కోల్పోవాల్సి వచ్చింది. బందులకు రాస్తారోకోలకు వెళ్ళ వద్దని నాన్న చాలా సార్లు ఫోన్ చేసి చెప్పాడు. ఐనా ససేమిరా అంటూ ముందుకు కదిలాను. ఒకరోజు దివ్యశ్రీకి ఒంట్లో నలతగా వుందని ఫోన్ చేసిన అర నిమిషంలోనే నాన్న ఫోన్

## ఈ వారం కథ

చేసి.. 'బాబూ ఖగేంద్రా.. మీ అమ్మకు ఒళ్ళు బాగోలేదు.. నిన్ను చూడాలంటోంది.. ఒక్కసారి వచ్చి పోరా..' అన్నాడు. ఎటు వెళ్ళాలో దిక్కుతోచడం లేదు. ప్రియురాలిపై గల ప్రేమ ముందు అమ్మపై గల ప్రేమ ఓడిపోయింది.

అంతే.. ఆ రోజు నుండి నాన్న ఫోన్ చేయడం మానేసాడు. ఇది వరకే నాన్న పంపిన డబ్బులు.. సంవత్సరం పాటు నా విలాసవంతమైన జీవితానికి పనికొచ్చాయి. చాలా రోజులకు అమ్మ నాన్నను చూడాలనిపించింది. సెల్‌ఫోన్ విక్రయించగా వచ్చిన డబ్బుతో ఊరికి బయలుదేరాను.

సొంత ఊర్లో బస్ దిగి రెండడుగులు ముందుకేయగానే.. మాసిపోయిన చొక్కా.. చిందర వందరైన జుత్తు.. దుమ్ము ధూళి ముక్కుల్లోకి దూరకుండా.. ముందు జాగ్రత్తగా అడ్డం ముఖానికి గుడ్డ చుట్టుకున్న ఒక పెద్దాయన.. నా వద్దకు వచ్చి 'బాబూ.. రిక్షా కావాలా?' అనడిగాడు. అతని వాలకం చూస్తుంటే.. పట్టుమని పది అడుగులు కూడా తొక్కేలా లేదు. అతని గిరాకి ఎందుకు పోగొట్టాలని... 'క్లాక్ టవర్ సర్కిల్ పక్క వీధికి వస్తావా పెద్దాయన' అని అడిగాను. 'సరె ఎక్కండి బాబు' అన్నాడతను. ఎక్కి కూర్చున్నాను. అతను నరాలను సాగదీస్తూ.. కష్టపడి రిక్షా తొక్కుతుంటే జాలేసింది. వైన్ షాప్ ముందు రిక్షా ఆపించాను.

'మందు అలవాటుందా?' అనడిగాను. లేదన్నట్లు తలూపాడు పెద్దాయన. నేను చకచకా బార్లోకి వెళ్ళి.. ఒక పెగ్గు మందులాగించి, తిరిగి రిక్షా ఎక్కి కూర్చున్నాను. సిగరెట్ ముట్టిస్తుంటే పెద్దాయన రిక్షా తొక్కుతూనే ఓరకంటతో నన్నే గమనిస్తున్నాడు.

'సిగరెట్ తాగుతావా పెద్దాయన?' అనడిగాను.

'వద్దుబాబు అలవాటులేదు' అన్నాడు.

'మనిషన్నాక ఏదో ఒక వ్యసనం వుండి తీరాలి' తాగేసిన సిగరెట్ పారేస్తూ.. అన్నాను. దీనికి సమాధానం రాలేదు పెద్దాయననుండి. నేరుగా వెళ్ళి ఒక పూరి గుడిసె ముందు రిక్షా ఆపాడు. నాకేమీ అర్థం కాలేదు. అలాగే కూర్చుని వున్నాను.

'మీ ఇల్లు వచ్చింది దిగు బాబు' అన్నాడా పెద్దాయన. 'ఏం పెద్దాయన తాగింది నువ్వా? నేనా? నేను తాగితే నీకు మతి పోయిందేంటి..' కాస్త కోపంగా అన్నాను.

(మిగతా వచ్చేవారం)

నిజం It's True CRIME STORY

# ఆమె రూటే వేరు

"రేణుక ఒకసారి ఎవరితోనైనా మాట్లాడితే ఆమెకు ఆ గొంతు గుర్తుండి పోతుంది. ఆమె కున్న జ్ఞాపకశక్తి మెచ్చుదగ్గదే సార్:' స్టిఫ్‌గా నిలబడి చెప్పాడు ఇనస్పెక్టర్ జోసెఫ్.

'ఆ మహిళా కానిస్టేబుల్ రేణుక గురించి నీవు చెబుతున్నావు. ఏ ఫైలు తీసుకుని రమ్మని చెబితే మొత్తం ఫైళ్ళు వెతికితే గాని తీసుకురాదు. ఆమె జ్ఞాపకశక్తి గురించి ఇప్పుడు ఈ కేసులో ఏమి పని చేస్తుంది. నువ్వు ఎందుకు ఆమె గురించి అంతగా చెబుతున్నావో తెలియదు. జరిగిన హత్య పెద్దింటి అమ్మాయి రజినిది ఇప్పటికే పోలీసు పెద్ద తల కాయలు ఫోన్ల మీద ఫోన్లు కొడుతున్నాయి. మరోవైపు మీడియా చేతకాని పోలీసులు అని దుయ్యబడుతుంటే ముందు హంతకుడు ఎవరైంది కనిపెట్టి పట్టుకోవడం మానుకొని రేణుక జ్ఞాపకశక్తి గురించి నువ్వు నెమరు వేయడం నాకు అయోమయంగా ఉంది' పై అధికారి ఒకింత చిరాకు కనబరిచాడు.

'సార్ ఆమె హంతకుడు తనకు తెలుసు అని కొన్ని ఫైళ్ళు ముందేసుకుని కూర్చుంది. ఎందుకంటే రజని ఇంట్లోనే హత్య జరిగింది. ఆమెను హంతకుడు చంపుతున్నప్పుడు లాండ్ ఫోన్‌లో రక్షించమని అర్థించింది. ఆ వెంటనే ఆమె చేతిలో ఫోన్ లాక్కొని నేనే చంపుతున్నాను. ఎలా రక్షిస్తావో రక్షించు అని అరిచాడు హంతకుడు ఈ రెండు గొంతులు విన్నది మన మహిళా కానిస్టేబుల్ రేణుకే సార్!'

'వ్వాట్ రజని చేతిలో ఫోన్ లాక్కుని నేనే చంపుతున్నాను. ఎలా రక్షిస్తావో రక్షించు అని రెండు మాటలకే హంతకుడు ఎవరనేది ఈ కానిస్టేబుల్ గుర్తుపట్టేస్తుందా నీకేమైనా పిచ్చా లేక కాలయాపనలో కేసు తీసుకుపోవాలను కుంటున్నావా? ముందు హంతకుడు ఎవరో సాయంత్రానికి నా ముందు పెట్టాలి లేకుంటే ఒప్పుకోను. ఏయ్ రేణుకా ఇలారా! నువ్వు ఠాణాలో ఆడింది ఆట. పాడింది పాట. ఇలాంటి పనికిమాలిన ఇనస్పెక్టర్లు వద్ద చూపించు నా వద్ద కాదు. అంత పెద్ద తెలివైన దానవయితే మాలా పెద్ద ఆఫీసర్ అయ్యే దానివి. నీకంటూ పనులుంటాయి. అవి చేసి తగలడు' కసిరి పొమ్మన్నాడు.

ఆ గదిలోంచి రేణుక, జోసఫ్‌లు బయటికి వెళ్లిపోయారు. 'రేణుకా ఒక్కో అధికారి ఒక్కోలా ఉంటాడు. అవేమి పట్టించుకోవద్దు. ఆయన ఇప్పుడే మరో ఠాణాకు విజిట్‌కు వెళ్ళి పోతాడు. అప్పుడు నువ్వు పాత రికార్డులలో క్రిమినల్సు వివరాలు తీయ్ నీవు గొంతు గుర్త పట్టాను. మనిషిని చూస్తే ఫలానా అని చెప్పగలను అన్నావు. నీ మీద నాకు నమ్మకం ఉంది. ఆ పనిలో ఉండు. నేను వెదుకులాటలో సిటీ అంతా గాలిస్తాను' చెప్పి వానెక్కాడు.

జోసెఫ్ రెండోసారి రజని ఇంటికి వెళ్ళాడు. మళ్ళీ అడిగిన ప్రశ్నలే అడిగాడు. అక్కడికి రజని స్నేహితురాళ్ళు వచ్చారు. వారిని అడిగాడు. వారు ఒక క్లూ అందించారు. రజనీకి ఒక బోయ్ ఫ్రెండు ఉండేవాడు. అతడి పేరు శ్రీకర్. అతడితో ఏదో గొడవపడి చంపుతాను అనే బెదిరింపు కూడా ఎదుర్కొంది. ఆ భయం ఆమెను చాలా కాలం వెంటాడింది అని వారు చెప్పారు.

'శ్రీకర్ ఎక్కడుంటాడు? అతడికి రజనీతో ఎలాంటి స్నేహం ఉండేది. రజనీని చంపుతానన్నంత వరకు ఎందుకు వెళ్ళాడు' అని ప్రశ్నలు కురిపించాడు.

'రజని నడిపే కాన్వెంటులో శ్రీకర్ పనిచేసేవాడు. అతడు నిత్యం ఏదో పరీక్షలు రాస్తూనే ఉండేవాడు. రైల్వేలో జాబ్ తగిలింది వెళ్ళిపోయాడు. అయితే ఈ వారం ఇక్కడికి వచ్చాడు' అని ఒకామె చెబుతుండగా అక్కడికే శ్రీకర్ వచ్చాడు. రజని తల్లిదండ్రులకు తన విచారాన్ని వ్యక్తం చేస్తుండగా జోసెఫ్ అతడి భుజం మీద చెయ్యివేసి, 'నీవు శ్రీకర్‌వే కదూ! లోగడ రజనీని చంపుతానని బెదిరించావట. అంతటితో వదిలేయకుండా పొడిచేసావు. ఏమీ తెలియనట్టు వచ్చి పరామర్శిస్తున్నావు' తూటాల్లా మాటలు సంధించాడు.

శ్రీకర్ అదోలా అయిపోయాడు. 'ఏమంటున్నారు నేను రజనీని చంపుతానని బెదిరించడమేమిటి? అలాంటి పరిస్థితి మా మధ్య ఎప్పుడూ లేదు.' అంతకుమించి మాట్లాడనీయకుండా వాన్ ఎక్కించుకుని ఠాణాకు తీసుకుపోయాడు. అక్కడే ఉన్న రజనీ స్నేహితురాళ్ళు ఈ శ్రీకర్ కనిపించే మెత్తటి మనిషి కాదు రజనీని ప్రేమ పేరుతో చాలా ఇబ్బంది పెట్టాడు. అక్కడ గుమిగూడిన వారికి చెప్పారు. అప్పుడే అక్కడవారంతా ఇలాంటి వారిని జనాల మధ్య తిరుగనీయరాదు. తలా కరకు మాటలతో వాన్ చుట్టూ చేరి శ్రీకర్‌పై కోపాన్ని ప్రదర్శించారు.

మూడురోజులుగా శ్రీకర్‌ను ఇంటరాగేషన్‌తో నిజాన్ని రాబట్టే ప్రయత్నం పోలీసులు చేశారు. తనను చావ చంపినా ఈ నిజాన్ని మాత్రం చెప్పగలను. తప్పితే రజనీని హత్య చేశానని అబద్ధం చెప్పలేను. నాకు రక్తం చూస్తేనే కళ్ళు తిరుగుతాయి. ఇక ఆమెను ప్రేమించే అర్హత లేనివాడిని, ఆమె వద్ద పని చేసేవాడిని' అని పదే పదే చెప్పాడు. అతడిని పోలీసులు చీకటి రూమ్‌లో పడేసారు.

జోసెఫ్ ఇంటరాగేషన్ చేసి చేసి విసిగి పోయి కుర్చీలో కూలబడి ఆలోచనలో పడ్డాడు. శ్రీకర్ జగమొండిలా ఉన్నాడు. ఎంత తన్నినా దెబ్బలు తింటున్నాడు. విలవిలలాడి పోతున్నాడు తప్పితే ఒప్పుసుకుంటే కోర్టులో పెట్టేసేవాళ్ళం. ఒక పని అయిపోయి ఉండేది. వెధవలు పని చేయడానికి చేరి యజమానిని లవ్వులో దించడానికి చూడడం కాదంటే చంపుతానని బెదిరించడం, అదను చూసి చంపేయడం. ఇదో ఫ్యాషన్‌లా ఉంది ఈ కుర్రకారుకు' అనుకుని టీ చప్పరించసాగాడు.

కానిస్టేబుల్ రేణుక వచ్చి 'సార్! దొరికాడు' అని ఆనందంతో అరచి చెప్పింది. ఒక ఫోటో చేతికి అందించింది.

జోసెఫ్ ఆ



ఫోటో చూసి 'వీడా కేటుగాడా మస్తానా? వీడికి చంపే సీను లేదు. నీవు పొరబడ్డావు. రజనీని చంపినవాడు ఆ శ్రీకర్‌గాడే. వాడి చేత ఈ రాత్రి నిజం కక్కిస్తాను' పిడికిలి బిగించాడు.

సబ్ ఇనస్పెక్టర్ లోపలికి వచ్చి, 'సార్! మస్తానే హంతకుడు అని రేణుక చెప్పడంతో వెంటనే వెతికి పట్టుకొని తెచ్చాను. వాడివద్ద కొన్ని బంగారు ఆభరణాలు, ఒక డైమండ్ రింగ్ దొరికింది. వాడిని ఎక్కడ దోచావంటే రజని ఇంట్లో అని చెప్పాడు. వాడితో రజని పెనుగులాడినందుకే పొడిచేసాడట' వివరించాడు. ఆ మాటలకు జోసెఫ్ అయోమయంగా చూసాడు.

మస్తాన్‌ను అప్పటికే ఇంటరాగేట్ చేసినందున అతడు జోసఫ్‌ను చూడగానే 'నన్నేమీ అనవద్దు. నిజం ఒప్పుకుంటున్నాను. నేనే ఆ రజనీని చంపేసాను. ఆమె బంగారం షాపులో లక్షరూపాయలు విలువ చేసే డైమండ్ రింగ్ కొనడం చూసాను.

(మిగతా వచ్చేవారం)

# సంఖ్యాలజీ

నా పేరు సుబ్రహ్మణ్యంరెడ్డి, నేను పుట్టినతేదీ 9-5-1966. నేను ఏ వ్యవహారం నడిపినా బెడిసికొడుతుంది. ఊరికే కోపం వస్తుంది. ఎంత సంపాదించినా ఏమీ దాచుకోలేదు. ఎక్కువగా నన్ను ఇతరులు బెదిరిస్తుంటారు. కొందరు సుబ్రమణ్యమ్ అని మరికొందరు సుబ్రహ్మణ్యం రెడ్డి అని పిలుస్తుంటారు. కొందరు రెడ్డి అని పిలుస్తుంటారు.

పి. సుబ్రహ్మణ్యంరెడ్డి, కాకినాడ

సుబ్రహ్మణ్యం అనే ఆంగ్ల అక్షరాలలో సంఖ్యా శాస్త్రం ప్రకారం 13వ నంబర్ ఉన్నది. సుబ్రమణ్యంరెడ్డి అనే పేరులో 16 అక్షరాలు ఉన్నాయి. ఇది కూడా చెడు ప్రభావం చూపే భయంకరమైన నెంబరే. రెడ్డి అని పిలిచినా అందులోనూ బ్లాస్టింగ్ నంబర్ ఉంది. అందుకని పైన మీరుచెప్పిన వ్యతిరేకతలు మీ పేరులో ఉన్నాయి. మీరు ఇక నుండి మీ పేరులోని ఆంగ్ల అక్షరాలను **SUBRAMANYEM** గా మార్చుకుని రాసుకోండి. దానితో అత్యంత ప్రభావంగల 34వ నంబర్ వస్తుంది. సంతకం కూడా అలానే చేయండి. 2, 7 మీ లక్కీ నంబర్లు.

★★★

**చిన్నప్పటినుంచి ఆరోగ్యసమస్యలున్నవి. వయసు 45. బంధువులందరికీ విరోధిన య్యాను. నా వలన సహాయం పొంది చివరకు నన్నే విమర్శిస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతోంది?**

*- అలివేలు, గోదావరిఖని*

మీ పేరులో ఆంగ్ల వొవెల్స్ ప్రకారం 18వ నంబరు ఉన్నందున పై ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత సమస్యలు వస్తున్నాయి. మీ పేరును **"ALEWELLU'** గా మార్చి దానిని రోజుకు 32 సార్లు చొప్పున 32 రోజులు,,,ఇలా 5 కోర్సులుగా ప్రాక్టీసు చేయండి. సుమారు 75 రోజుల్లో మీకు మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఆ తర్వాత జీవితమంతా అదే విధంగా మీరు సంతకం చేయాలి.

★★★

**30-10-1985 నా డేట్ ఆఫ్ బర్త్. ఎమ్ఎస్సీ బియిడి పూర్తిచేశాను. ఉద్యోగం దొరకడంలేదు. చాలా కష్టాల్లో ఉన్నాను. దారిచూపండి. మీ సూచనల ప్రకారం నా పేరులో మార్పులు చేసుకుంటాను.**

*బివిఎస్ మనోహర్‌గౌడ్, కొత్తగూడెం*

బివిఎస్ మనోహర్‌గౌడ్ అనే పేరులో 12వ నంబర్ ఉంది. దీనిని సంఖ్యాశాస్త్రంలో రివర్స్ నంబర్ అంటారు. ఈ నంబర్ ప్రభావం వలన అంతా నెగెటివ్‌గా ఉంటుంది. అయితే మనోహర్ అనే పేరులో కూడా బ్లాస్టింగ్ నంబరోను సూచించే 16వ నంబర్ ఉంది. ఇది కూడా నెగెటివ్ ప్రభావం చూపించే అంశమే. అందుకని మీ పేరులోని ఆంగ్లంలో స్పెల్లింగ్‌ను మార్పుచేసుకుంటే మీకు అన్నవిధాలా బాగుం టుంది **MANNOHHUR** గా రాసుకోవాలి. మీ అదృష్ట సంఖ్యలు 9,4. పైన సూచించిన సింగిల్ నెంబర్‌నే జీవితాంతం ఉపయోగించుకోవాలి.

★★★

నా పేరు ఎన్. శ్రీనివాస్ పుట్టిన తేదీ తెలియదు. అంతా శీను అని పిలుస్తారు. జీవితంలో అన్నీ కష్టాలే. తరచూ యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయి. నేనంటే ఎవ్వరికీ పడదు.

★★★

నా పేరు ఉదయ్‌రాజ్. గతంలో మీరు ఇచ్చిన మార్పులు చేసుకుని నా ఫ్యాక్టరీని ఇప్పుడు బ్రహ్మాండంగా నడిపిస్తున్నాను. ఇప్పుడు మరొక ఫర్మ్ పెడదామనుకుంటున్నాను. దయచేసి దానికి పేరును సూచించండి.

## కప్ గెలిచే సత్తా ధోనీకి ఉందా?



సౌరభ్ గంగూలీ నుండి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి భారత జట్టును విజయవంతంగా ముందుకు నడిపిస్తున్న టీమిండియా సారథి మహేంద్రసింగ్ ధోనీ కెప్టెన్‌గా తొలి ప్రపంచకప్ ఆడబోతున్నాడు. ఇప్పటికే ట్వంటీ20 ప్రపంచకప్‌లో భారతజట్టును విజయంతంగా నడిపించిన ధోనీ ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన టోర్నీల్లో భారత్‌ను గెలిపించి సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈ ప్రపంచకప్‌లో ఆయన ఎంతవరకు సక్సెస్ సాధిస్తారనే దానిపై సంఖ్యాశాస్త్ర విశ్లేషణ

ధోనీ పూర్తిపేరు MAHENDRA SINGH DHONI. అయితే ఆయన పేరును వాడుకలో, పత్రికల్లో DHONI లేదా M.S.DHONI అని వాడుతుంటారు. ఆ ప్రకారం చూసుకుంటే... M.S.DHONI అనే పేరులో 37వ నెంబర్ ఉన్నది. ఈ నెంబర్ ఉన్నవారు ఉన్నత పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తారు. ఎ.పి.జె. అబ్దుల్ కలాం, బిల్ క్లింటన్, జూలీ రాబర్ట్స్ వంటి ప్రముఖుల పేర్లలో కూడా ఇదే నెంబర్ ఉన్నది. ఇక DHONI పేరులో 32వ నెంబర్ ఉన్నది. ఈ నెంబర్‌ను మ్యాజిక్ నెంబర్ అంటారు. ఈ నెంబర్ ఉన్నవారు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధిస్తారు. అంతేకాకుండా దేన్నైనా సాధించల సత్తా వీరి సొంతం. మాస్టర్‌బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్, అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా పేర్లలో కూడా ఇదే నెంబర్ ఉండడం గమనార్హం.

ధోని పుట్టిన తేదీ 7-7-1981. ఈయన పుట్టిన తేదీ ప్రకారం ధోనీ బర్త్ నెంబర్ 6. ఈ నెంబర్‌ను అష్టైశ్వర్యాలను సమకూర్చే సంఖ్యగా చెబుతారు. ఈ తేదీన పుట్టినవారు ఏదో ఒక స్పెషలైజేషన్‌లో ఉన్నత స్థితికి చేరకుంటారు. ధోనీ విషయానికి వస్తే అతను ఆటల్లో ఎంత ఉన్నత స్థానంలో ఉన్నాడో అందరికీ తెలిసిందే. అలాగే క్రికెటర్‌గా ఆయన సంపాదన కూడా ఎక్కువే. ఐపీఎల్ సిరీస్ ద్వారా, వివిధ ఎండార్స్‌మెంట్ల ద్వారా ఆయన కోట్లకు పడగెత్తిన విషయం తెలిసిందే.

ఇక ఈ ప్రపంచకప్ గెలుపు ఓటములు గురించి చూసుకుంటే... గెలుపు అన్నది కేవలం కెప్టెన్ చేతిలోనే కాకుండా జట్టు సభ్యులపై కూడా ఆధారపడి ఉంటుంది. అలాగే ఈ కప్‌లో పాల్గొనే మిగతా జట్లు సంఖ్యాబలం పై కూడా ఆధారపడి ఉంటుంది కనుక ఇతమిద్ధంగా చెప్పడం సాధ్యపడదు. అయితే వ్యక్తిగతంగా ధోనీకి ఈ ప్రపంచకప్ వ్యక్తిగతంగా మంచి పేరు తీసుకొస్తుంది. ఆయన శాయశక్తులా కృషి చేస్తే పాజిటివ్ సంకేతాలు కనబడుతున్నాయి. ఏదేమైనా ఈ ప్రపంచకప్‌లో భారత్ గెలుస్తుందని ఆశిద్దాం.

**శ్రీనివాస్, వైరా**

శీను అనే పేరులో ఉన్న ఆంగ్ల వొవెల్స్ ప్రకారం 13వ నంబరు సూచిస్తున్నది. దీనిని డెత్ నెంబర్ అంటారు. దీని ప్రభావం వలన పై ఫలితాలు అనుభవిస్తున్నారు. శ్రీనివాస్‌లో కూడా సంఖ్యాశాస్త్రం ప్రకారం 22వ నంబరు ఉన్నది. దీనిని బ్లైండ్ నెంబర్ అంటారు. దాని ఫలితం కూడా దాదాపు అలానే ఉంటుంది. అందుకని మీరు ముందుగా శీను అని ముద్దుగా పిలిపించుకోవద్దు. మీ పేరును **"SREENI-VAAS '** గా 25 సార్లు 5 కోర్సులుగా రాయండి. మంచి ఫలితముంటుంది.

**ఉదయ్‌రాజ్, వికారాబాద్**

మీ సంస్థను **PURE POLYMERSS PRIVATE LIMITED** గా మార్చండి. ఈ ఫర్మ్ కూడా మీకు అధిక లాభాలను ఆర్జించిపెడుతుంది. ఆల్ ది బెస్ట్...


ఫ్లాట్ నెం. జి 3 తులిప్ గార్డెన్స్, ప్లాట్ నెం.32సి యం.బి.కార్ప్ (ఇమేజ్ హాస్పిటల్స్,) మాదాపూర్ హైదరాబాద్-84.
సెల్: 9392426726
9703335056



పి. ఎస్. నెహ్రూ
న్యూమరాలజిస్ట్,

భవిత

# దశలే దిశలను శాసిస్తాయా?


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




కుటుంబానికి జ్యోతిషం, వాస్తు రెండూ రెండు కళ్ళు అనుకోవచ్చు. లేదా జ్యోతిషం నేత్రం అయితే వాస్తు దృష్టిగానూ భావించవచ్చు. రెండూ కూడా అతి ముఖ్యమైనవే అన్నది నిర్వివాదం. జ్యోతిషాన్ని దశలుగా, వాస్తును దిశలుగా విభజించినప్పుడు మానవ జీవితానికి దశలు, దిశలు మార్గనిర్దేశకాలు అని చెప్పాల్సిందే. ఏది సరిగా లేకున్నా జీవితంలో ఇబ్బందులు తప్పవు.

1. చాలామంది దృష్టిలో కేవలం గురు, శుక్ర దశలే చాలా మంచివని మిగిలిన (శని, రాహు...తదితరాలు)వి మంచివి కావని.
2. కేవలం తూర్పు, ఈశాన్యం, ఉత్తరం గుమ్మాలే మంచివి అని మిగిలినవి అసలు పనికి రావేమోనని భావిస్తుంటారు. అది సరైన విధానం కానే కాదు. మన జీవితానికి దశ, దిశ రెండూ ముఖ్యమే అన్నట్లుగా మన జాతకానికి ఏ దశ, దిశలు సరియైనవి అన్నది పూర్తిగా తెలుసుకోవాలి.

కొందరు మా అబ్బాయి ఎంతో బాగా చదువుతాడు.. అసలు స్టేట్ ర్యాంక్ వస్తుందనుకున్నాం కానీ మినిమమ్ కూడా రాలేదు. పైగా అఖండమైన శుక్ర దశో, గురు దశో నడుస్తున్నది అంటుంటారు.

అలాగే మరికొంద రు మా అమ్మాయికి అన్నీ బాగున్నాయి. ఎంతో చక్కని సంబంధాలు చివరి దాకా వచ్చి పోతున్నాయి.మేం వాస్తు ప్రకారం ఇల్లు కట్టుకున్నాం అని చెబుతూ ఉంటారు.

అంటే ఇందులో గమనిస్తే శుక్ర, గురు దశలు అయితే మంచి విద్య రావాలి అని, ఈశాన్యం, తూర్పు అయితే చక్కని పెళ్ళి సంబంధాలు కుదరాలని భావన సామాన్యులలో ఉన్న పరిజ్ఞానంగా గమనించాలి.

అసలు అవతల వారిది ఏ కర్కాటక లగ్నమో అయితే నడిచే దశ శుక్ర దశ అయితే బ్రహ్మాండమైన ఫలితాలు పొందుతారా? అవతల వారిది మిథున, కన్యా లగ్నాలయితే గురు దశ తిరుగులేనిది అని చెప్పవచ్చా? ఏ వృశ్చిక లగ్నం వారో అయితే చంద్ర దశ అమోఘమా? అసలు ముందుగా జాతక చక్రాన్ని పూర్తిగా పరిశీలించి ఆ లగ్నానికి నడిచే దశ (దశానాథుడు)ను గమనించి, ఆ దశానాథుడు ఉన్న స్థానాన్ని, మిగిలిన బలాలని మొత్తం గమనించి ఫలితాన్ని అంచనా వేసి చెప్పాలే తప్ప కేవలం శుక్ర, గురులే మంచివి అని అనుకోకూడదు కదా! ఏం రాహు, కుజ, శని దశలు యోగించే వారు లేరా? మొత్తం 12 లగ్నాలకి శుభ, పాప స్థానాలు, యోగించే గ్రహాలు, స్థితి, యుతి, నడిచే దశలు, ఆధిపత్య శుభ, పాప స్థానాలు ఇలా ఎన్నెన్నో చూసి ఫలితాన్ని చెప్పాలి కదా! ఇవి కేవలం 50 శాతం అయితే వాస్తుపరం గా మిగిలిన 50 శాతం అంచనా వేయాలి.

ఎవరైనా మేష లగ్న జాతకులకి శుక్ర లేక శని నడుస్తుంటే వారు పశ్చిమ ముఖం ఉన్న ఇంట్లో ఉన్నా లేదా మకర లగ్న జాతకులకి దక్షిణ ముఖంలో ఉన్న ఇంట్లో ఉన్నా ఆశించిన ఫలితాలు, అవకాశాలు చాలా చాలా తక్కువ. ప్రతి లగ్నానికి బాధక స్థానం అనేది అతి ముఖ్యమైనది. 12 లగ్నాలకి బాధక స్థానాలు ఉన్నాయి. బాధక స్థాన కారక గ్రహాన్ని గుర్తించి ఆ దిశలో ఇబ్బందులను ముందే హెచ్చరించాలి. మేష లగ్నానికి 'శని' బాధకుడు అయినపుడు శనికి సంబంధించిన దశలలో ఆశించిన ఫలితం వస్తుందా?

శనికి సంబంధించిన గృహముఖం 'పశ్చిమం' కలిసి వస్తుందా? జాతకంలో దశ సరియైనది కానపుడు మనం ఉండే దిశ దానికి సంబంధించినదే అవుతుంది. కన్యాలగ్నం అయితే ఈశాన్యంలో ఉంటూ కనక పుష్యరాగాన్ని ధరించి అన్నీ ఉన్నా కూడా వివాహం కాని వ్యక్తులు ఉన్నారు. గురుడు విద్య, సంతానం, ధనం, అభివృద్ధి, వివాహ కారకుడు. ఎవరిని అయితే గురుడు ఇబ్బంది పెట్టే గ్రహమో వారికి ఇవి అన్నీ ఏర్పడటంలో ఆటంకాలుంటాయి. వారిని 'ఈశాన్యం' కూడా ఇబ్బంది పెడుతుంది అన్నది గమనించి మార్చుకోవాలి.

ఇందులో కూడా గమనించాల్సింది మరొకటి ఉంది... కేవలం ముఖద్వారాన్నే కాకుండా కొన్ని సార్లు కొందరికి చతురస్ర, దీర్ఘ చతురస్రాకారాల్లో కాకుండా ఇల్లు రకరకాల ఆకారాలు త్రిభుజం, షడ్భుజం, గుండ్రటి ఆకారాల్లో ఉంటుంది. అదీ మంచిది కాదు. మరికొందరికి ఈశాన్యం మంచిదని దాన్ని పెంచుతున్నాం అంటుంటారు మరికొందరు గమనించుకుంటూ వీధిశూలలు, వంకర, ఎత్తుపల్లాలు వంటి ఇబ్బంది కూడా ఉంటాయి.

అంటే ...దీన్ని బట్టి ఈశాన్యం ఏ లగ్నాల వారికి పడదో వారికి ఈశాన్యంలో మెట్లు, టాయిలెట్స్, వీధి శూల, ఎత్తో, ఆకారం హెచ్చు తగ్గులో, తెగటమో, పెరగటమో, ముఖ్య ద్వారం ఇలా ఖచ్చితంగా ఉంటుంది. అది గమనించి దాన్ని సరి చేసుకోకుండా మాకు సరియైన ఫలితాలు లేవంటే? జ్యోతిష్కులు ఏం చేస్తారు? వాస్తు సిద్ధాంతులు ఏం చేస్తారు? అసలు మీ జాతకానికి ఏ దిక్కు మంచిది; ఏది కాదు అన్నది





గ్రహించాలి. ఆ పడని దిక్కులే ఉంటే మార్చుకోవటానికి ప్రయత్నించాలి. మీది అనుకున్నది పొందగలిగే జాతకమే అయితే (అంటే ఆశించినది అందుకోగల రాత మీకు ఉంటే) తప్పని సరిగా దిశను సవరించుకోగలరు, దశబట్టి పరిసరాలు పాటించగలరు. ■

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : .............................

పుట్టిన తేదీ : .............................

పుట్టిన సమయం : ......................

పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : .............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం

సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,

ఫ్యాక్స్: 040 2360 0024

sunday@suryaa.com



*13-02-2011 నుండి 19-02-20112*

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com

# రాశి-వాసి




## మేషం
అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఈ వారం స్థల లేదా గృహ మార్పుకై చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. వాహనముల వలన ఇబ్బందులు, నష్టములు కలుగుతాయి. వ్యాపార వర్గం ద్వారా ధనం లభిస్తుంది. వృత్తి రీత్యా అధికారుల నుండి ప్రశంసలు అందుకుంటారు. సంఘంలో మీ పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. చికాకులు వస్తాయి, వృత్తియందు కొన్ని కీలకమైన మార్పులు చేస్తారు. నూతన వస్త్ర, వాహన లాభం కలుగుతుంది.




## వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

ఈ వారం ప్రయత్నించిన పనులు మధ్యలో ఆగుతాయి. కుటుంబ సభ్యులు నుండి వ్యతిరేకత వస్తుంది. అనుకోని ప్రయాణాలు చేయవలసి వస్తుంది. చిన్ననాటి స్నేహితులు దూరం అవుతారు. ప్రయాణాలలో ఇబ్బందులు కష్టాలు కలుగుతాయి. అవమానాలు కలుగుతాయి. సంఘంలో మీ పేరు ప్రతిష్టలకు భంగం కలుగుతుంది. వృత్తివ్యవహారాలలో మీకు ఇష్టం లేకున్నా కొన్ని మార్పులు జరుగుతాయి.




## మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈ వారం ఋణాలు వసూలు అవుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. అక్రమ సంపాదన లభిస్తుంది. వ్యసనముల కొరకు ధనం ఖర్చు చేస్తారు. బంధువులతో గొడవలు వస్తాయి. భార్యతో విబేధాలు వస్తాయి. దాంపత్య సుఖాలకు దూరం అవుతారు. అన్య స్త్రీలతో పరియాలు కలుగుతాయి. విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం లభిస్తుంది. స్త్రీలకు వివాహ సంబంధాలు నిశ్చయం అవుతాయి.




## కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

ఈ వారం వృత్తి వ్యవహారాలలో అభివృద్ధికి కృషి చేస్తారు. క్షణం తీరిక లేకుండా ఉంటారు కాని అభివృద్ధి ఏ మాత్రం ఉండదు. ప్రయాణాలు చేయునపుడు వాహనాల వలన ఇబ్బందులు వస్తాయి. బంధువుల ప్రవర్తన మీకు కోపమును, అసహనము కలిగిస్తాయి. రక్తం కంటబడవచ్చు. చెడు వ్యసనాలపై ఆసక్తి కలుగుతుంది. స్త్రీల ఆరోగ్య విషయంలో ఆందోళన కలుగుతుంది.




## సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈ వారం ప్రారంభంలో అధిక ఖర్చులు ఉంటాయి. వృత్తిలో చేద్దామనుకున్న మార్పులు వాయిదా పడతాయి. గృహంలో ఉపయోగించే వస్తువులు రిపేరుకు వస్తాయి. నివాస గృహ మార్పుకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమికులు మనసులో ఉన్న విషయాలు బయట పెట్టి వివాహ విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. స్త్రీల నుండి వ్యతిరేకత వస్తుంది. స్త్రీలకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.




## కన్య
ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

ఈ వారం గుప్త ధనం లాభం కలుగుతుంది. లాటరీలలో గాని జూదంలో గాని లాభం వస్తుంది. గృహంలో బంధువుల మధ్య విరోధం మానసిక అశాంతికి గురి అవుతారు. మీ పై అనవసరంగా నిందలు వేస్తారు. ప్రభుత్వ అధికారుల సహాయం లభిస్తుంది. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిరీత్యా అదనపు బాధ్యతలు చేపడతారు.




## తుల
(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఈ వారం ఆర్థిక స్థితి మెరుగు పడుతుంది. నూతన అగ్రిమెంట్లు చేసుకుంటారు. వృత్తిలో అభివృద్ధి ప్రోత్సాహం లభిస్తుంది. ప్రయాణాలలో విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. వ్యాపార రంగంలో ఉన్నవారు అదనంగా పెట్టుబడి పెట్టవలసి వస్తుంది. కొన్ని అవకాశాలు ఆఖరి నిమిషంలో చేయి జారిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.




## వృశ్చికం
(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

ఈ వారం ఆస్తి విషయంలో బంధువులతో గొడవలు వస్తాయి. వృత్తిరీత్యా అధిక శ్రమ పడినప్పటికీ తగిన ఫలితం పొందలేరు. సహ ఉద్యోగుల నుండి విమర్శలు ఎదుర్కోంటారు మీ ప్రవర్తనపై పైఅధికారులకు ఫిర్యాదులు వస్తాయి. కుటుంబ సమస్యల వలన వ్యసనములపై ఆసక్తి చూపుతారు. మోసం ద్వారా ధన నష్టం కలుగుతుంది. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది. స్త్రీలకు వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి.




## ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం ఆదాయం నిలకడగా ఉంటుంది. రహస్య మార్గం ద్వారా ఆదాయం లభిస్తుంది. పిల్లల అభివృద్ధి విషయంలో ఆందోళన కలుగుతుంది. వైద్యం కొరకు ధనం ఖర్చు అవుతుంది. దుర్వార్తలు వినవలసి వస్తుంది. స్నేహితుల సహకారం లభిస్తుంది. వివాహం కాని వారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉన్నత విద్య కొరకు అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి.




## మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ వారం ముఖ్యమైన పనులు వాయిదాపడతాయి. భాగస్వామ్యంలో పెట్టిన పెట్టుబడులు నష్టపోతారు. భార్య నుండి వ్యతిరేకత ఎడబాటు వస్తుంది. ప్రయాణాలలో వాహనాల వలన ఇబ్బందులు వస్తాయి. పెద్ద వ్యక్తులకు ధనం ఇచ్చి నష్టపోతారు. చెడు వ్యసనములపై ఆసక్తి కలుగుతుంది. ఆస్తి సంబంధ వ్యవహారాలలో న్యాయ నిపుణులను సంప్రదిస్తారు. బంధువుల ఇంట్లో బస చేస్తారు. శుభకార్యాల గురించి చర్చిస్తారు.




## కుంభం
(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఈ వారం ఇతరుల పనులు చేసిపెడతారు. మీరు చాలా కాలంగా కలవాలి అనుకున్న వారిని కలుసుకుంటారు. నూతన వ్యవహారాలు కలిసి వస్తాయి. పై అధికారుల నుండి ప్రశంసలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందుతుంది. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవడం మంచిది. మీరు ఇతరులకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చుకుంటారు. బంధు వర్గంలో మీ పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.




## మీనం
(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

ఈ వారం విద్యాసంబంధ విషయంలో ప్రోత్సాహం లభిస్తుంది. కుటుంబ విషయాలలో శ్రద్ధ తగ్గుతుంది. బంధు మిత్రులకు విందు వినోదాల పేరుతో ఎక్కువ ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. గృహంలో నూతన వస్తువులు వచ్చి చేరుతాయి. కొత్త వాహనం కొనాలనే మీ చిరకాల వాంఛ తీరుతుంది. భార్యకు అనారోగ్యం కలుగుతుంది.

# మొక్కల పెంపకంలోనూ వాస్తు శాస్త్రం



కేవలం ఇంటికి, రోడ్లకు, కొత్తగా పెట్టబోయే వ్యాపారాలకు ఇటువంటి వాటికి మాత్రమే కాదు.. మొక్కల విషయంలోనూ ఈ శాస్త్రం వర్తిస్తుంది. వాటి స్థానాలు... నాటే తీరు.. ఏ మొక్కలు ఎక్కడ నాటితే మంచి జరుగుతుం ది. వాటిని ఎలా నాటాలి అనేది కూడా వాస్తు శాస్త్రం వివరిస్తోంది. సాధారణంగా మొక్కలు కావలసిన వెలుతురు, పాత్ర వంటివి కూడా ఇందులో ప్రముఖ పాత్ర వహిస్తాయి.



ఇంట్లో పెంచుకోవాల్సిన మొక్కలలో ముందు గా చెప్పుకోవాల్సింది తులసి. ఎంతో పవిత్ర మైన మొక్కగా భావించే తులసిని ఎక్కడ పడితే అక్కడ నాటడం సరికాదు. దీనికి ఒక ప్రత్యేక స్థానం కల్పించాలి. ఉత్తరం, ఈశాన్యం లేదా ఇంటికి తూర్పు వైపుగా ఈ మొక్కను నాటాలి. అలాగే ఇంటి గుమ్మానికి ఎదురుగా వుండేలా మొక్కలను నాటకూడదు. వీటి వల్ల కూడా కుటుంబంలో లాభ నష్టాలు సంభవించే అవకాశం వుంది. అందుకే వీటిని సరైన స్థానాల్లో వుంచాలి. పెద్ద పెద్ద చెట్లు నాటుకోవాలనుకునేవారు ఇంటికి దక్షిణం లేదా పశ్చిమం వైపుగా నాటాలి. ఈ రెండు భాగాల్లో లేదా ఏదో ఒకవైపు అయినా నాటొచ్చు. పొడువుగా ఏపుగా పెరిగే చెట్లను ఉత్తరం, ఈశాన్యం లేదా తూర్పు వైపుగా నాటడం మంచిది కాదు. దీని వల్ల కుటుంబంలో ప్రతికూల ప్రభావాలు కలిగే అవకాశం ఎక్కువగా వుంటుంది.

చిన్న చిన్న మొక్కలు పెంచుకోవాలనుకుంటే తూర్పు లేదా ఉత్తరం వైపుగా వేసుకోవడం మంచిది. ఈశాన్యం వైపు మూలగా మాత్రం వీటిని వుంచరాదు. అలాగే పొడుగ్గా పెరిగే చెట్లు నివాస భవనానికి దగ్గరగా వుండకూడదు. ఈ చెట్లు సూర్యుని నుండి వచ్చే కిరణాలను భవనంపై పడకుండా కప్పేస్తాయి. దీని వల్ల ఇంట్లో నివసించే వారికి కీడు జరిగే అవకాశం వుంటుంది. అందుకు కాస్త దూరంగానే వుంచాలి. చెట్టు నీడ భవనంపై పడకుండా జాగ్రత్తగా వుండాలి. అలాగే పెద్ద పెద్ద చెట్లను కూడా ఇంటికి దగ్గరగా వుండేలా వేయకూడదు. వీటి వేర్లు ఇంటి కాంపౌండ్ గోడ, భవన పునాదులకు నష్టం కలిగిస్తాయి. వీటితో పాటు ఈ చెట్లు సూర్యుని నుండి వచ్చే కిరణాలను అతి తొందరగానే గ్రహించి వేస్తాయి. వీటి వల్ల భవనానికి మంచి చేసే సూర్యుని కిరణాలు దానికి చేరకుండా పోతాయి. చెట్టు కొమ్మలు నివాసం వుంటున్న భవనానికి తగల కుండా జాగ్రత్త తీసుకోవాలి.

రాళ్ళతో తయారు చేసిన శిల్పాలు.. రాక్ గార్డెన్స్.. వంటివి నివాస ప్రాంతంలో ఏర్పాటు చేయాలనుకుంటే వాటిని నైరుతి వైపుగా పెట్టుకోవచ్చు. ఎందుకంటే అవి ఎక్కువ బరువును కలిగి వుంటాయి. అందుకే వాటికి అటువైపు స్థానం కల్పించాలి.



ముళ్ళజాతి మొక్కలు అంటే నాగజెముడు, కలబంద వంటి మొక్కలు ఇంటికి సమీపంగా పెట్టకూడదు. కాక్టస్ జాతి మొక్కలు కూడా ఇంటికి దగ్గరగా నాటకూడదు. ముళ్ళు కలిగిన మొక్కలు వ్యతిరేక ఫలితాలను కలిగించడంలో ముందుంటాయి. అందుకే వీటిని నాటుకోకపోవడమే మంచిది. ఒకవేళ వాటిని పెంచుకోవాలంటే ఇంటికి కాస్త దూరంగా ప్రత్యేక ప్రాంతాన్ని ఎంచుకుని అక్కడ పెంచుకోవాలి.

మంచి చేసే మొక్కలు : కొబ్బరి, వేప, తమలపాకు, చందనం, నిమ్మ, పైనాపిల్, బిల్వ, బాదం, పనస, దానిమ్మ, మామిడి, ఉసిరి వంటి మొక్కలన్నిటినీ ఇంటి పరిసరాల్లో నాటుకోవచ్చు. ఇవి అనుకూల ప్రభావాలను కలిగిస్తాయి. మర్రి, రాగి వంటివి పవిత్రమైన చెట్లు. ఇటు వంటి చెట్లు ఇంటి పరిస రప్రాంతాల్లో నాటడం కన్నా దేవాలయాల వంటి ప్రాంతాల్లో నాటడం మంచిది. పవిత్రమైన స్థలాల్లోనూ వీటిని నాటొచ్చు.

అల్లుకునే స్వభావం గల తీగ జాతి మొక్కలను బిల్డింగ్ లేదా కాంపౌండ్ గోడ సపోర్ట్‌గా పెరగ నివ్వకూడదు. ఇటువంటి మొక్కలు కేవలం తోటలలో మాత్రమే పెంచుకోవాలి. అలాగే వీటిని ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంచుకోవా లనుకుంటే వీటికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో మాత్రమే పెరిగేలా చేయాలి. పందిరి వేయడం వంటివి చేయాలి.



ఏదైనా ఒక చెట్టును ఇంటి పరిసర ప్రాంతాల నుండి తొలగించాలనుకుంటే.. ఏదైనా నష్టదాయకంగా వున్నా.. లేదా మరే కారణంతోనైనా సరే వాటిని కేవలం మాఘం లేదా బాద్రపద మాసాల్లోనే తొలగించాలి. చెట్టును నరికేసే ముందు రోజు దానికి పూజ చేయాలి. అలాగే పూర్తిగా వేళ్ళతో సహా తొలగించి వేయాలి. కేవలం మొదలు వరకు తీసివేసి వేళ్ళను అలాగే వుంచడం శ్రేయస్కరం కాదు. దాని స్థానంలో మరో మొక్కను నాటేందుకు ప్రమాణం చేయాలి. అది కూడా మూడు నెలలోపే చేయాలి. అలాగే మరో విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. చెట్టు నరికిన తరువాత అది కూలిపోయే దిక్కు కూడా చాలా ముఖ్యం. అందుకే తూర్పు లేదా, ఉత్తరం వైపుగా లేదా నైరుతి వైపుగా పడేలా జాగ్రత్త తీసుకోవాలి.

# భళారే చిత్రం







## అరచేతిలో అద్భుతం!



గగనతలంలో లోహవిహంగం..
రారమ్మంటూ చేతులుచాచే గ్రీకు శిల్పం
మొగ్గతొడిగిన ఫ్రాక్ అందం...
పిల్ల బుగ్గలో మెరిసే దరహాసం...
గుప్పుమంటూ ఊదే ధూమపానం...
గుర్తొస్తోంది ఇప్పుడే గుట్టకు మార్గం...
రెక్కలు చాచి ఎగిరే విహంగం...
వదిలేనంట వాయుతరంగం...
బుల్లిసీసాలో జలవిస్ఫోటం...
భళా అనిపించే అద్భుతవిన్యాసం...
ఊదే సన్నాయి ...
మేఘం ఆలపించేను రాగం...
కనిపించేదంతా ట్రిక్ ఫొటో విన్యాసం...
అరచేతిలోన కనిపించే స్వర్గం





## ఫొటో కామెంట్



గతవారం ఫొటోకు కామెంట్



నా ప్రేమలో
తలమునకలవు
తున్నావంటే ఏమిటో
అనుకున్నాను అరే!
అది నిజమే
అన్న మాట!

- పి.వి.సుబ్బరాయుడు
ప్లాట్ నెం.బి-40
జె.జె.నగర్,
సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్-94
సెల్: 9393981918

మా చిరునామా:

**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com

(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

# సూర్య ఆదివారం

sunday@suryaa.com

20 ఫిబ్రవరి 2011





లక్షలాదిమంది భారతీయులను మంత్ర ముగ్ధులను చేసిన నటన మాధురీ దీక్షిత్‌ది. పెళ్లి చేసుకున్న అనంతరం నటనకు స్వస్తి చెప్పి అమెరికా వెళ్ళిపోయింది. ఇద్దరు పిల్లలకు తల్లిగా తిరిగి తన నటనను కొనసాగించేందుకు భారత్‌కు తిరిగి వచ్చింది. ఈ సందర్భంగా ఆమె న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్న రియాలిటీ షోకు తన పిల్లలు కూడా వచ్చారు. చుట్టు పక్కల అంతా వాళ్ళ అమ్మ గురించి పొగడటం, గొప్పగా మాట్లాడటం విన్న వాళ్లు మాధురి దగ్గరికి వచ్చి 'నువ్వు పెద్ద స్టార్..!' అంటూ ఆనందాశ్చర్యాలను వ్యక్తం చేశారు. బాలీవుడ్‌లో తిరిగి రీఎంట్రీ ఇచ్చేందుకు వచ్చిన ఈ అమ్మ ఎన్నో అనుభూతులను కూడా పంచుకుంటున్నారు.

# మా అమ్మ పెద్ద స్టార్...!

'వాళ్లకు నా గురించి ఇంత వరకు ఏమీ తెలియదు. ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారు. 'జలక్ దిఖ్‌లా జా' షో సెట్‌లో వచ్చి నన్ను చూశారు. ప్రతి ఒక్కరు నా గురించి పొగుడుతూ, మాట్లాడుకోవడం వింటున్నారు. 'అయితే నువ్వు ఇండియాలో పెద్ద స్టార్ అన్నమాట' అన్నారు అని మాధురి చెబుతోంది.

ప్రస్తుతం మాధురి తన భర్త శ్రీరామ్ నెనెతో కలిసి కొలరెడాలోని డెన్‌వెర్‌లో నివాసం వుంటోంది. ఆమెకు ఆరిన్(7), రయాన్(5) కొడుకులు. ఇటీవల భారతదేశం వచ్చిన ఆమె జలక్ దిఖ్ లా జా రియాలిటీ షో కు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు.

1980, 90ల కాలంలో మాధురి తన నటనా ప్రతిభతో లక్షలాదిమందిని అభిమానులను చేసుకున్నారు. 'తేజాబ్, రామ్ లఖన్, త్రిదేవ్, దిల్, సాజన్, కల్‌నాయక్, హమ్ ఆప్‌కే హై కౌన్, దిల్ తో పాగల్ హై' వంటి సినిమాలతో స్టార్ ఇమేజ్ తెచ్చుకున్నారు. 2002లో పెళ్లి చేసుకుని అమెరికా వెళ్ళిపోయారు. తిరిగి 2007లో 'ఆజా నచ్‌లే ' సినిమా ద్వారా బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇచ్చారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్లను సాధించలేకపోయింది. కానీ ఆమెపై అభిమానుల్లో వున్న ప్రేమ మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. అవార్డు పంక్షన్లు, ఈవెంట్స్ వంటి వాటి ద్వారా మాధురిని తరచూ ఆహ్వానిస్తూనే వున్నారు.

'ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. ఎక్కడికి వెళ్ళినా నన్ను ఎంతగానో ఆదరించారు. ఎంతో ప్రేమను అందించారు. ప్రతి చోట నాకు స్వాగతం పలికారు. ఇందుకు ప్రతి రోజూ దేవుడికి కృతజ్ఞతలు చెప్తుంటాను. అలాగే ఇంతగా నన్ను అదరించిన అందరికి కూడా' అని మాధురిఅంటోంది. అంతేకాదు.. ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా ఇప్పటికీ యువతకు మాధురి అంటే నే ఇష్టం.

'అందరూ అభిమానించడం ఎంతో ఆనందంగా అనిపిస్తుంది. ఎవరైనా పొగిడినప్పుడు మంచిగా వుంటుంది. అది కూడా ఐకాన్‌గా భావించడం అంటే మామూలు విషయం కాదు. వీరందరి అభిమానం వల్లే ఇప్పటికీ నేను ఇంత ఆనందంగా వున్నాను' అని ఆమె అంటోంది. ఇటీవలే మాధురి బాలీవుడ్‌లో అడుగు పెట్టి 25 సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకుంది. ఐడియా 56వ ఫిల్మ్ ఫేర్ అవార్డుల్లో ఇందుకు స్పెషల్ అవార్డును సొంతం చేసుకుంది. స్టార్ నటుడు షారూఖ్‌తో కలిసి ఆడిపాడింది. దిల్‌తో పాగల్ హై సినిమా నుండి అరె రె అరె... దేవ్‌దాస్ నుండి మార్ దాలా, మై నేమ్ ఈజ్ ఖాన్ నుండి తేరే నైనా వంటి హిట్ సాంగ్స్‌కి ఆమె నృత్యం చేసి అలరించింది.




అలనాటి తార స్మితా పాటిల్ కుమారుడు ప్రతీక్ బబ్బర్ వారసత్వాన్ని పక్కన పెట్టి తనకంటూ ఓ స్థానం సంపాదించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. 'అమ్మతో పోల్చడం అంటే అది మాటల్లో చెప్పలేనిది.. కానీ నాకంటూ నేను ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకోవాలి' అని అంటున్న ప్రతీక్‌ని ఈ సంవత్సరం కొత్తగా చూడొచ్చు. డాన్స్ పరంగానూ ఎంతో నైపుణ్యాన్ని చూపినట్లు సమాచారం.



# అందరి ముందు చాలా సిగ్గు...!

## - ప్రతీక్ బబ్బర్

'దోబీ ఘాట్'లో తన నటనను అమ్మ స్మితా పాటిల్‌తో పోల్చి చూడటం ప్రతీక్‌కు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. 'అమ్మతో నన్ను పోల్చడం చూస్తుంటే అభిమానులకు ఇప్పటికీ అమ్మ గుర్తు వుంది అని తెలిసింది. నా ద్వారా అమ్మను వాళ్లు గుర్తు చేసుకుంటున్నారు. నాలో అమ్మని చూసుకోవాలనుకుంటున్నారు. ఏదేమైనా ఇది చాలా సంతోషమైన విషయం. కానీ నాకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సాధించుకోవాలి. నాకున్న టాలెంట్‌ని పూర్తి స్థాయిలో వుపయోగించుకుని ముందుకెళ్ళాలి' అని ప్రతీక్ చెబుతున్నారు.

'నేను అమ్మ సినిమాలు చూశాను. అమ్మ ఓ అద్భుతం. కానీ నా నటనకు అమ్మకు మధ్య చాలా తేడా వుంది. అమ్మ స్థాయిలో నేను చేయలేకపోయాను' అంటున్నాడు ఈ నటుడు.

సామాజిక అంశాన్ని తీసుకుని నిర్మించిన 'దోబీ ఘాట్'లో ఓ సాధారణ దోబీలా నటించి మెప్పించాడు. ప్రకాష్ ఝా సినిమా 'అరక్షన్'లో నటిస్తున్న ప్రతీక్ తన తరువాతి సినిమాలో క్లాస్ ప్రజలకు కూడా దగ్గరవుతానని చెబుతున్నారు. దోబీ ఘాట్‌లో తన పాత్రకు సంబంధించి 'ఇది నా మనసుకు చాలా దగ్గరైంది. దీన్ని ఒప్పుకోవడానికి కారణాలు చాలా వున్నాయి. వేషధారణ, మాటలు అన్నీ కొత్తగా వున్నాయి. నా బాడీ లాంగ్వేజ్ సరిపోతుందా లేదా అనుకున్నా ను. కానీ అందరూ చాలా బాగుందని మెచ్చుకున్నారు' అన్నాడు. స్క్రీన్ మీద అయినా లేదా బయట ప్రతీక్ ఒకేలా కష్టపడతాడు. ఎప్పుడూ కొత్తగా వుండేందుకు ప్రయత్నిస్తాడు.

'నా నెక్ట్ మూవీ 'దమ్ మారో దమ్' లో ఇప్పటి వరకు చేసిన పాత్రలకు పూర్తి భిన్నంగా వుండేలా చేశాను. అలాగే రాఘవ్ దార్స్ సినిమా 'మై ఫ్రెండ్ పింటో'లోనూ నటనకు అవకాశం వున్న రోల్ చేస్తున్నాను. వీటిలో నేనేంటో నిరూపించుకుంటాను' అని ఈ 24 ఏళ్ళ నటుడు చెబుతున్నాడు. ప్రతీక్ మొదటి ఎంట్రీ 'జానె తూ.. యా జానె నా'లో నటనకు మంచి మార్కులే సాధించుకున్నాడు.

'ఇప్పటి వరకు చేసిన రెండు సినిమాల్లో వైవిధ్యం వున్నవే చేశాను. ఏ పాత్రకు తగిన విధంగా ఆ ప్రాతలో లీనమై చేశాను. వీటి కోసం నా మిగిలిన వ్యాపకాలను కూడా వదులుకున్నాను. ఈ ఏడాదే మరో రెండు సినిమాలు విడుదల కావాల్సివుంది.

# ఎడిటర్‌తో... ముఖాముఖి



సామాజిక న్యాయాన్ని సాధించడం తన ఒక్కడి వల్ల కానందునే తన ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశానని చిరంజీవి చెబుతున్నారు. దేశాన్ని పాలించడంలో సుదీర్ఘ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు చిరంజీవి కోర్కెను మన్నించి సామాజిక న్యాయానికి పెద్ద పీట వేయగలదా?

– వి. భానోజీ, హైదరాబాద్

మన రాజకీయ నాయకులు తరచూ ప్రస్తావిస్తున్న సామాజిక న్యాయం అంటే ఏమిటో, అది ఎలా ఉండాలని, ఎలా ఉంటుందని వారు అనుకొంటు న్నారో వారే వివరంగా చెప్పవలసి ఉన్నది. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించినప్పుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్‌ల చిత్ర పటాలను చూపి వారి ఆలోచనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు పరోక్షంగా చాటుకున్నారు. వారి సామాజిక న్యాయం సమాజంలో అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలు అధికారంలో తల వాటా అనుభవించి అగ్రవర్ణ పాలక వర్గాలతో సమానంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రాధాన్యం పొందాలన్నది. చిరంజీవి ఇప్పటికీ దానికే కట్టుబడి ఉంటే కాంగ్రెస్ పార్టీ లోపల, దాని పాలనలో కూడా అధికారంలో బడుగు వర్గాలకు తల వాటా లభించేలా చూడవలసి ఉన్నది. కాంగ్రెస్ హయాంలో ఈ వర్గాల ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యేలా ఆయన శ్రమిస్తే మంచిదే.

రాష్ట్రప్రభుత్వం ఫీ రియింబర్స్‌మెంటు సక్రమంగా చేయపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల్ని వేధింపులకు గురిచేస్తున్నాయి. ఫలితంగా వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఉదంతాలున్నాయి. విద్యాసంవత్సరం ముగుస్తున్న దశలో విద్యార్థులకు మీరు ఇచ్చే సూచన ఏమిటి?

– గోలి రాజ గోపాల్, కాకినాడ, తూ.గో. జిల్లా

ఎటువంటి గడ్డు పరిస్థితిలోనైనా ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండడం విద్యార్థులు పాటించవలసిన మొట్టమొదటి అత్యుత్తమ ధర్మం. ఆత్మస్థైర్యంతో నిలబడితే ఎవరి వేధింపులూ ఏమీ చేయజాలవు. బోధన ఫీజులు చెల్లించకుండా ఎల్లకాలం జాప్యం చేయడం ప్రభుత్వం తరం కాదు. క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుని సాధించేదేమీ ఉండదు. ఈ వాస్తవాన్ని విద్యార్థులు గ్రహించాలి.

బీసీ విద్యార్థులకు 2009 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలన్నింటికీ క్రమంగా అటకెక్కించే పతాక సన్నివేశమే ప్రస్తుతం నడుస్తున్నది. బీసీ సంఘాలు, నేతలు, విద్యార్థులు ఇటీవల చేపట్టిన ఉద్యమాలకు ఫలితం నోటిమాటలకే పరిమితమయింది. ఈ పరిస్థితుల్లో బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు అందరూ తమ పదవులకు రాజీనామా ఇవ్వడానికి సిద్ధపడి ఒత్తిడి తెస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదనిపిస్తున్నది. ఇందుకు వారు సిద్ధపడి ఉద్యమానికి ముందు నిలబడగలరా?

– నర్రా రామారావు, నిజామాబాద్

బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు వారి వారి పార్టీల చట్రంలో వాటి నాయకత్వాల నిర్ణయాలకు లోబడి వ్యవహరిస్తారు. అందుచేత బీసీల సంక్షేమం కోసం రాజీనామాలకు సిద్ధపడేటంత సీను వారి విషయంలో కనుపించడం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ప్రజలంతా మేల్కొని తమ ప్రయోజనాల కోసం దేనికైనా తెగించడానికి వెనుకాడని ప్రతినిధులను ఎన్నుకోవాలి. అందుకోసం బడుగు బలహీన వర్గాలకు సొంతంగా ఒక పటిష్ఠమైన పార్టీ ఉండాలి. జనాభాలో 85 శాతంగా ఉన్న బలహీన వర్గాల ప్రజల ఓటుతో ఆ పార్టీ అధికారంలోకి రావాలి.

ఎడిటర్‌తో... ముఖాముఖి

సూర్య ఆదివారం,
సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22,
రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


ఈవారం తారలు....... 2
ఎడిటర్‌తో ముఖాముఖి.... 3
హాయ్........... 4
ఫన్‘ఛ్’ 5
హ్యూమరథం........ 6
వందే విష్ణుం...... 7
దైవం.............. 8
దర్శనం......... 9
సిని‘మాయా’లోకం......... 10
చరిత్రలో ఈవారం....... 12
వింతలు-విశేషాలు....... 13
చిన్నారి......... 14
సై-ఆట....... 15
కవర్‌స్టోరీ....... 16
హెల్త్‌గైడ్...... 20
జిహ్వ...వహ్వ ....... 21
వాత్సాయనం...... 22
తెలుసుకోండి‘లా’... 24
ఈ వారం కథ.... 25
క్రైంస్టోరీ........... 26
శతమానంభవతి......... 27
సంఖ్యాలజీ.... 28
భవిత............... 29
రాశీ-వాసి......... 30
తూర్పు-పడమర.... 31


## హాయ్...

### ‘ఘుమఘుమలు’ అదిరాయి

గత వారం సంచికలో కవర్ స్టోరీ ఘుమ ఘుమల బిర్యానీ అందరిదీ చాలా బాగుంది. బిర్యానీ ఏ ఒక్క ప్రాంతానికీ చెందినది కాదని చెప్పడం చాలా బాగా నచ్చింది. ఎవరికి వారు వారి ప్రాంతాలు గొప్పవి, వారు చేసేవి మంచివి అని చెప్పుకోవడం సరైనదే కానీ అందరికన్నా తమే గొప్ప అని చెప్పుకోవడం మాత్రం తగదు అని చక్కగా చెప్పారు. కెసిఆర్ వ్యాఖ్యలను కూడా ఇందులో జత చేసి చెప్పడం మాకు చాలా నచ్చింది. మిగిలిన కథనాలు కూడా చాలా బాగున్నాయి. ఇంట్లో మొక్కలను నాటుకోవడంలోనూ వాస్తుకు సంబంధించిన వివరాలను చూడాలని చెప్పారు. దాన్ని మరికాస్త వివరంగా ఇచ్చి వుంటే బాగుండేది. పదబంధం బాగుంది.

– చిన్ని, హైదరాబాద్

==============================

### మరికొంచెం పెంచాలి..

ప్రతి వారం సూర్య ఆదివారం అనుబంధంలో ఇస్తున్న నవ కవిత్వం చాలా బాగుంటోంది. ఈ వారం ‘స్వప్న కోరికలు’ బాగుంది. ఒక చిన్న విన్నపం నవ కవిత్వంలో మంచి సాహిత్య విలువలున్న వాటిని ఎంపిక చేసి ప్రచురిస్తే బాగుంటుంది. ఈ వారం మిగిలిన అంశాలు కూడా ఎంతో బాగున్నాయి. కవర్ స్టోరీ, బాలివుడ్ బిట్స్ నచ్చాయి. న్యాయ సలహాలకు సంబంధించి సం బంధిత సెక్షన్లు వంటివి తెలియజేస్తే బాగుంటుం ది. ఈ తరం యువత పెడదోవ పట్టి నాశనం అయిపోతున్న తీరును గెలుపులో ఎంతో బాగా చెప్పారు.

– ఎం.యోషిత, నంద్యాల.

==============================

### “హైలెట్”

ఈ వారం ఫన్‌ఛ్‌లో కార్టూన్స్ ప్రధాన రాజకీయాలు సున్నితంగా విమర్శించాయి. అవినీతి




స్కాంలు హైలెట్‌గా ఉన్నది. ‘బాల సాహితీ’ సరికాదు ‘బాలల సాహిత్యం’ సరియైన వాదం అన్నది రచయితగారి మాటలు అక్షన సత్యాలు. ఇకనైనా పేరు ‘బాలల‘సాహితీ’ శిల్పులు’గా మార్చండి.

– పొన్నం రాజయ్యగౌడ్,
ముషిరాబాద్, హైదరాబాదు.

==============================

### శిరోనాస్తి శిరోవేదన

పై సంస్కృత శ్లోకానికర్థం ‘తలేలేదు తలనొప్పి’ లాగుంది ఈనాటి నాయకుల అవినీతిగోల 20 ఏళ్ళక్రితం ఎన్టీఆర్ మంత్రి వర్గంలో 45 శాతం కమ్మవారే! నేదురుమల్లి మంత్రివర్గంలో 50 శాతం రెడ్లే! కేవలం ఆరు శాతం వున్న రెడ్లకు వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఎమ్మెల్యే 86 సీట్లిచ్చారు. నెల్లూరు నుండి శ్రీకాకుళం వరకువున్న ఎంపీ సీట్లలో ఒకటి ఎస్సీ, రెండోది బ్రాహ్మణపోను మిగతా ఎంపీ లంతా 3 భూస్వామిక పెట్టుబడి, పుగాకు, మైనింగ్‌వారైన కులాలే గెల్చుకున్నాయి 80 శాతం వున్న బి.సీ, ఎస్సీ, ఎస్టీ మిగతా దాయాదుల ‘ఐక్యశక్తి’ ఏమౌతున్నది.

– వేతులూరి లక్ష్మణ్‌పూలే, నెల్లూరు.

## అన్నీ తానే

ఓ చోట ఉండేది కాదు
ఏ గుండెకూ సొంతం కాదు
ఓ పూట వుట్టేది కాదు
ఏ పూవుకూ సరి తూగదు
లోకమంతా తానై ఉంటూ
ప్రతి గుండెలోనూ వికసిస్తూ
బ్రతికుండగానే వాడిపోతూ
ఆ వాసనతోనే మరు ఎదలో
కొత్తగా చిగురు తొడుగుతూ
తన కళ్ళతో లోకాన్ని అందంగా
చూపిస్తూ తను మాత్రం
అంధకారంలో దాక్కుంటూ
జననం లేని ఎదకు

## నవకవిత్వం

మరణం తెలిసేలా గమనం
లేని తనకు గమ్యం చేర్చేలా
గతించిన జ్ఞాపకాల
ఒడిలో ఆడించేస్తూ తపించే రెండు
హృదయాలను ఒకటిగా చేస్తూ
అంతలోనే ఇక చాలని
ఎడబాటు చూపిస్తూ
చివరంట నడిచేది
ఈ ప్రేమే... చితి మంటై కాల్చేదీ...
ఆ ప్రేమే...

– మురళీకృష్ణ,
విశాఖపట్నం, సెల్: 9652408833

## వసంతం కోల్పోయిన రాత్రి

“ ఆ రోజు రాత్రి నీ పెళ్ళి రాత్రి
నువ్వు వధువై నన్ను శాశ్వతంగా విడిచి
మరో వరునితో నడిచి వెళ్ళిన రాత్రి
నేను వ్యధనై మధువును వలచిన రాత్రి
నిన్ను తలచి విలపించిన రాత్రి
దుఃఖపు సుడి గుండంలో
చిక్కుకు పోయి
ఊపిరాడక సతమతమై పోయిన రాత్రి
అప్పట్నించి నాకు
ప్రతి రాత్రీ కాళరాత్రే

– తోట శ్రీనివాసరావు,
మార్కాపురం
సెల్: 9295557859

# ఫన్..ఛ్


కరెంటు కోత విధిస్తే చీకట్లో నడవటానికి ప్రాక్టీస్ చేస్తున్నాడంట!
కరెంటు కోతలు


మీ ఇద్దరి ముహూర్తానికి చాలా టైముంది అప్పటిదాకా కలిసి సహజీవనం సాగించండి!
చిరు
డి.ఎస్
విలీనానికి మరింత సమయం —డి.ఎస్


పార్టీ పెట్టినప్పట్నించి మీరు ఈ మాటలు ఎన్ని సార్లు అన్నారో లెక్కపెడుతున్నా!
తెలంగాణ తుదిదశకు వచ్చింది —కేసీఆర్

# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

## రిచ్...బండ!

ఉప్పలయ్య రేబాన్ కళ్లజోడు పెట్టుకుని పల్సర్ బండిని ఎక్కి వచ్చి కూడలిలో ఓ పక్కన పార్కింగ్ చేశాడు. బండి బ్యాక్ కవర్‌కు ఎటాచ్ చేసిన బ్యాగ్ నుంచి పొడవాటి గోనె సంచి బయటకు తీశాడు. తన ఇస్త్రీ బట్టలను విప్పేశాడు. ట్రాక్ సూట్‌లాంటిది వేసుకున్నాడు. షూస్ కూడా తీసేశాడు. సాధారణ చెప్పులు వేసుకుని రోడ్డుపక్కన కనిపించే కాయితాలను ఏరుకుంటున్నాడు. వెంటనే ఇదంతా దూరం నుంచి గమనించిన అతని స్నేహితుడు



కనకారావు 'ఓర్నీ నువ్వటరా! ఎవరో మున్సిపాలిటీ ఆఫీసర్ అనుకున్నాను. నెల్లాళ్లుగా కనపడకుండా పోయి...ఇప్పుడు ఈ అవతారంతో ఏంటిరా సంగతి?' అంటూ చనువుగా అడిగాడు. దానికి ఉప్పలయ్య గొప్పగా ఫోజుకొడుతూ 'ఏం లేదు కనకా... నీదగ్గర నాకు దాపరికమెందుకు చెబుతా విను... మన సీఎం కిరణ్‌బాబుగోరు ఉండి ఉండి ఒక్కసారిగా రచ్చబండ కార్యక్రమం పెట్టాడు...ఆ సంగతి నీకూ తెలుసు...అయితే నేను జరగబోయేది ముందుగా ఊహించి అన్ని ఊళ్లలో నా ఏజెంట్లను పెట్టుకుని వాళ్లకు కమీషన్ ఇస్తానని చెప్పి...ప్రతి రచ్చబండ కార్యక్రమానికి విధిగా హాజరవ్వాల్సిందిగా చెప్పాను. కార్యక్రమంలో జనం సమర్పించుకున్న వినతి పత్రాలను మన అధికారులు కార్యక్రమం పూర్తికాగానే అర్జీ దరఖాస్తు ఫారాలతో సహా రచ్చబండ ప్రచారం తాలూకు పోస్టర్లు, పాంప్లేట్లు అక్కడే కుప్పలుకుప్పలుగా గాలికొదిలేసి వెళ్లిపోవడంతో మనవాళ్లకు కావలసినంత చెత్తకాగితాల మెటీరియల్ దొరికేసింది. అంతేగాక అదనంగా జనం విసిరేసిన కోడిగుడ్లు, టమాటాలు, ఉల్లిపాయలు, చెప్పుల జతలు వగైరా అన్నీ కూడా అదనపు లాభాలే... ఇక జనాల వినతిపత్రాల తాలూకు దరఖాస్తులను రాష్ట్రం మొత్తం మీద హోల్‌సేల్‌గా అన్నీ నేనే చవగ్గా కొనేశాను. ఇప్పుడు ఆ చెత్త పేపర్లన్నీ అమ్మేశాక అన్ని ఖర్చులూ పోను నాకు ఓ పాతికనుంచి ముప్పయి లక్షల లాభం మిగిలింది. దాంతో నా దరిద్రం తీరిపోయింది. ఓ ఇల్లు, ఈ బండి కొనేశాను. అయినా ఖాళీగా ఉంటే ఏమొస్తుందని నాకు బాగా లాభం ఆర్జించిపెట్టిన ఈ చిత్తుకాగితాలు ఏరుకునే వృత్తిని వదులుకోలేక మళ్లీ ఈ ఫీల్డుకు వచ్చేశాను.' అనగానే కనకయ్య తెరిచిన నోరు తెరిచినట్లే ఉంచేశాడు. తన మనసులో మాత్రం ఎంతైనా రచ్చబండ చాలా రిచ్ బండే అనుకున్నాడు.

– నందూరి రవిశంకర్

## పేరడి-గారడి

ఆర్య–2 సినిమాలోని మై లవ్ ఈజ్ గాన్ అనే పాటకి పేరడీ!

పల్లవి: మై సెల్ ఈజ్ గాన్ (4)
పోయే పోయే సెల్లే పోయే... పోతే పోయిందే
ఇట్స్ గాన్... ఇట్స్ గాన్
ఇట్స్ గాన్... మై సెల్ ఈజ్ గాన్...
॥ పోయే పోయే॥

చరణం: నోకియా ఫోను పాయే...
నంబర్లు మిస్సు ఆయే
ఫ్రెండ్‌షిప్ లింకు కట్ అయిందే...
గర్ల్‌ఫ్రెండ్ ఫోటో పాయే...
క్లోజ్ ఫ్రెండ్ డేటా పోయే
నా ఫేటు రూటు మారినాదే...
మై సెల్ ఈజ్ గాన్ (4)

చరణం: సిగ్నల్ సరిగా ఉండదే...
బ్యాటరీ లో అవుతుంటదే
ఛార్జింగ్ త్వరగా అవ్వదే...
సెల్ పోతే పోయిందే...
కీ ప్యాడ్ చెడి పోయున్నదే...
డిస్ప్లే డిమ్‌గా మారిందే
ప్యానల్ పాతది అయిందే...
సెల్ పోతే పోయిందే
ఎఫ్.ఎమ్ ట్యూను కాదు..
సెట్ యాక్టివ్ కాదు
ఫోనంతా డొక్కు తుక్కుదే లే...
వాయిస్ క్లారిటీ లేదు...
వీడియో ఛాటింగ్ లేదు
హైటెక్ హంగు లేనే లేదే...
మై సెల్ ఈజ్ గాన్ (4)

బొడ్డు మహేందర్, ఆదిలాబాద్ జిల్లా,
ఫోన్: 9963427242

### తాజ్‌మహల్



భార్య: ఏమండి ముంతాజ్ కోసం షాజహాన్ తాజ్‌మహల్ కటించాడు మరి నాకోసం మీరేం కడతారు?

భర్త: ఆయన ఒక్కసారే కట్టించాడు నేను నెలనెలా కడుతున్నాను

భార్య: ఏమిటి మీరు కట్టేది?

భర్త: "నీ చీరెలకు, నగలకు, టీ.వి.కీ, ఫర్నిచర్‌కు వాయిదాలు ప్రతి నెలా కడుతూనే వున్నాను కదా?"

### ప్రార్థన

థియేటర్... లాఫింగ్... బొమ్మలు- మధు



చింటు: రాజీ నువ్వు దేవుణ్ణి ప్రార్థిస్తావా?

రాజీ: ప్రతిరోజు నిద్ర లేచిన వెంటనే దేవుడికి దణ్ణం పెట్టుకుంటానంతే

చింటు: మరి అన్నం తినేటప్పుడు ప్రార్థించవా ?

రాజీ: లేదు మా అమ్మ వంట చాల బాగుంటుంది




# పరశురామావతారం

శ్రీహరి 'జమదగ్ని రేణుకలకు పుత్రుడైన పరశురామునిగా జన్మించెను. అధికార వ్యామో హితులై భోగలాలసతో క్రూరత్వము కలిగి అశాంతిని కలగజేసే రాజులపై ఆగ్రహించి 21 సార్లు దండెత్తి క్షత్రియులను పరశురాముడు నిర్మూలించారు. తరువాత సత్యవతీ దేవి లోక పావని అగు కౌశిక నదిగా మారి ప్రవహించింది. జమదగ్ని రేణుక కుమార్తె అగు రేణుకను వివాహమాడాడు. వారికి వసుమనుడు మొదలగు పుత్రులు జన్మించారు. వారిలో ఒకడుగా శ్రీహరి తన అంశంతో ధనుడైన రాముడు ఉదయించాడు. అతడే కారణాంతరంచే తన గండ్ర గొడ్డలితో ఇరవై ఒక్కసార్లు క్షత్రియులను సంహరించాడు' అని యోగేశ్వరుడు చెప్పగా పరీక్షిన్మహారాజు 'యోగేంద్రా' అంటూ ఇలా అడిగారు. 'రాజులను ఎందుకు చంపాడు. వారు చేసిన తప్పేమిటి, విప్రుడై ఉండి, రాజసుతామ సగుణాలకు ఎలా వశీభూతుడయ్యాడు. పరుశురాముడు శ్రీ విష్ణువు అవతారం కదా? భూభారం తగ్గించడానికి రాజులనే ఎందుకు చంపవలసి వచ్చింది' అని రాజు ప్రశ్నించగా యోగీంద్రుడు ఇలా చెప్పాడు. హైహయ వంశంలో కార్తవీర్యార్జునుడు అనే ధరణీ పతి పురుషోత్తమ అంశతో జన్మించిన దత్తాత్రేయ మహర్షిని ఆరాధించి ఉపాసనా బలం వల్ల ఆయన అనుగ్రహం వల్ల శత్రువిజయం అణిమాది సిద్ధులు. కీర్తి బలము యోగేశ్వరత్వము ఓజస్సు తేజస్సు. చెడని యింద్రియములు గాలివలె సకల దేశ సంచారము కలిగి వెయ్యి చేతులతో విరాజిల్లుతూ వుండేవాడు. ఒకనాడు అతడు తన రాణివాసంతో రేవా నదిలో జలక్రీడలాడుతూ ఉన్నాడు. ఆ సమయంలో సర్వదిగ్విజయం చేస్తూ తన మీదికి దండెత్తి వచ్చిన రావణాసురుణ్ణి తేలికగా ఓడించి పెడచేతులు విరిచి కట్టి చెరసాలలో పడేసాడు. తరువాత రావణుని తండ్రి కోరిక మేరకు అతన్ని విడిచిపెట్టి అహంకార రహితుడై మంచి మార్గంలో జీవించమని హితవు పలికాడు.

ఆ రాజు ఒక రోజున వేటకు వెళ్ళాడు. విధివిలాసం తప్పించడం ఎవరికి సాధ్యం కాదు కదా అలా వెళ్లి వేటచే అలసిపోయి ఆ సమీపంలో గల జమదగ్ని మహర్షి ఆశ్రమం చేరాడు. ఆ మహర్షి ఆ రాజుకు అతిధి సత్కారాలు చేసి గౌరవించి సేనతోబాటు రాజుని భోజనానికి ఆహ్వానించాడు. ఆ మహర్షి తన హోమధేనువు మహిమచేత ఆ రాజుకు సపరివారంగా మృష్టాన్నములతో ఘనమైన విందు చేశాడు. కాని రాజు ఆ విందుతో తృప్తిపడక ఆ విందుకు కారణమైన ఆ హోమధేనువును తీసుకుపోవాలని భావించాడు. లోకంలో ఉపకారికే అపకారం చేసే దుష్టులు ఉంటారు కదా..! మహర్షి ఇవ్వనన్నా రాజు బలాత్కారంగా గోవును అపహరించుకొని తన నగరానికి వెళ్ళాడు. అంతకు ముందు ఆశ్రయం విడిచి ఎక్కడికో వెళ్లి ఉన్న పరుశురాముడు తిరిగి వచ్చి జరిగిన సంగతి తెలుసుకుని వెంటనే ప్రళయాగ్ని వలె భూమి కంపించేటట్లు అడుగులు వేస్తూ మాహిష్మతి నగరానికి వెళ్ళి ససైన్యంగా కార్తవీర్యార్జునుని సంహరించి హోమధేనువుని తిరిగి ఆశ్రమానికి తెచ్చాడు.



ఆ జమదగ్ని మహర్షి తపస్విశాంతుడు అగుటచే పరుశురాముడు చేసిన కూరకృత్యానికి బాధ పడ్డాడు. జమదగ్ని పరుశురామునితో ఇలా అన్నాడు. 'రాజు దేవతాంశ సంభూతుడు నా విష్ణుఃపృథ్వీపిః అంటారు కదా. పట్టపు రాజు ను చంపడం బ్రహ్మహ త్య కంటే ఎక్కువ. ఈ పాపానికి ప్రాయశ్చిత్తంగా నీవు ఒక ఏడాదిపాటు తీర్థయాత్రలు చేసి రమ్మని అతన్ని పంపించాడు. తండ్రి ఆదేశం ప్రకారం పరుశురాముడు సకల తీర్థాలు సేవించి తిరిగి వచ్చాడు. ఇలా వుండగా ఒకనాడు జమదగ్ని భార్య అయిన రేణుకా దేవి నీటిని తేవడానికి గంగానదికి వెళ్ళింది. అక్కడ ఒక గంధర్వ రాజు తన భార్యలతో జలక్రీడలాడడం వినోదంగా తోచి, కొంతసేపు వారిని చూస్తూ నిలబడి తన పని మరచింది. అంతలోనే మామూలు స్థితికి వచ్చినదై అయ్యో ఆలస్యం చేశాను. మహర్షికి కోపం వస్తే ఎలాగా? అని భయపడుతూనే జలం తీసుకుని ఆశ్రయంలో ప్రవేశించింది. ఆలస్యమైనందుకు కారణం ఏమిటా అని దివ్య దృష్టిచేత చూసిన జమదగ్ని ఈనాడు ధర్మపథం తప్పి నడిచింది. దీనికి ప్రాయశ్చి త్తం మరణమే. కనుక ఈమెను వధించండి అని ఆజ్ఞాపించాడు. పరుశురామునికంటే పెద్దవారైన కుమారులందరూ తల్లిని చంపడానికి ఒప్పుకోలేదు. అప్పుడు జమదగ్ని అందరిలోకి చిన్నవాడైన పరుశురాముని నా ఆజ్ఞ దిక్కరించినందుకు అన్నలను, తల్లిని వధించు అన్నాడు.

మారు మాట్లాడక పరుశురాముడు పరశువుతో అన్నలను తల్లిని వరుసగా నరికివేశాడు. తన ఆజ్ఞను పాటించినందుకు ఆ కడగొట్టు పుత్రునియందు పట్టరాని అనుగ్రహం కల్గిన జమదగ్ని మహర్షి నాయనా నా ఆజ్ఞ పాలించావు. నాకు సంతోషం కలిగింది. నీకు ఏమి కావాలో కోరుకో అన్నాడు. వెంటనే పరుశురాముడు చేతులు జోడించి పితృదేవా నా చేతులలో మరణించిన నా సోదరులను మాతృమూర్తిని తిరిగి బతికించండి అని ప్రార్థించాడు. మహర్షి సరే అని వారందరిని పునర్జీవితులుగా చేశాడు. వారంతా విగతపాపులై మహర్షికి మొక్కి ఆయన దయ పొందారు. ఉపాయశాలి అయిన తమ్ముణ్ణి కౌగిలించుకుని పొగడ్తలతో ముంచెత్తారు.

-సిద్ధాంతి డా॥వి.జి.శర్మ

# దైవం

## నేటి రామాయణం

### యుద్ధకాండ

## కుంభకర్ణుడి పోరు

(గతవారం తరువాయి)

ఇంతలో... వేయి పుట్ల బరువున్న ఒక శూలాన్ని గిరగిరా తిప్పి ఊహించని విధంగా మోకాళ్ళ మీద కొట్టే పద్ధతిలో కుంభకర్ణుడి దగ్గరగా వచ్చి అతడి మోకాళ్ళ కింద నొక్కి పెట్టి కట్టెపుల్లలా విరిచేసాడు సుగ్రీవుడు. దానిని చూసి వానరులు ఆనందిం



చగా, కుంభకర్ణుడు భయపడి వెనుతిరిగాడు. అయితే అవమాన భారంతో కూడిన కోపం తారస్థాయికి చేరగా, మలయపర్వతంలోని శిఖరాన్ని అందుకొని పరుగున వచ్చి సుగ్రీవుడికి గురి పెట్టాడు కుంభకర్ణుడు. ఆ దెబ్బకు సుగ్రీవుడు స్పృహ కోల్పోయాడు. క్రమంగా తెలివిలోకి వచ్చి పరిస్థితిని గమనించి అమ్మో! ఈ కుంభకర్ణ రాక్షసుని చేతి కింద ఉన్న నాకు ఊరేగింపు జరుగుతున్నదే ఇప్పుడు నేనేం చేయాలి అని భావించాడు సుగ్రీవుడు.

స్వార్థము కన్నా పదార్థమెంత గొప్పదో తెలుసుకోండి. కనుక నేను ఇప్పుడిక్కడ ఏ పని చేసినా రాముడికి, మా సేనకి ఇబ్బంది కలుగకూడదు అనే స్ఫూర్తితో ఆలోచించాడు. ఉంది కదా గోటి విద్య, గోళ్ళతో పీకటం, నోటితో ఎక్కడబడితే అక్కడ కొరకడం అనుకుంటూ కుంభకర్ణుడిని గాయపరిచాడు సుగ్రీవుడు. దానితో కుంభకర్ణుడి శరీరం నుంచి రక్తం ధారాపాతంగా కారసాగింది. ఈ సుగ్రీవుడిని చంపితే రామ కథ ముగిసినట్టే అని మొదట తానే అనుకున్న మాట మరచిపోయి వీడి పీడ విరగడైతే చాలు అన్నట్టుగా నేలమీదకి విసిరికొట్టి సుగ్రీవుడిని కుంభకర్ణుడు కాళ్ళతో నలిపివేశాడు. అయితేనేం? క్షణంలో బలం పుంజుకుని పైకెగిరిపోయి రాముని పాదాల ముందు వాలాడు సుగ్రీవుడు ఇక కుంభకర్ణుల వారి సంగతి ఏమిటంటే చెవులు, ముక్కు తెగిపోయాయి. ఒళ్ళంతా రక్కుటంచేత రక్తపు ముద్దలాగా తయారైంది శరీరమంతా. కారు నలుపు విగ్రహం కదా!

అస్తమయ సమయంలో మేఘం చుట్టూ ఆవరించి ఉన్న సూర్యకాంతిలా కనుపిస్తున్నాడు కుంభకర్ణుడు. అయితే ఏం దొరికిన శత్రువు తప్పించుకుపోవడంతో



కోపం పెరిగి పోగా పరుగు పరుగున మళ్ళీ యుద్ధభూమికి వెళ్ళాడు. తన శూలం ఎటో పడిపోవడంతో, వేరొక శూలం చేత పట్టుకొని క్రోధమనే ఆకలి మంట పెరిగిపోయి అటు వానరులను ఇటు తనవారైన రాక్షసులను మింగిపారేశాడు కుంభకర్ణుడు. ఒకేమారు ఇద్దరు, ముగ్గురిని కలిపి మింగేశాడు.

(సశేషం) – క్షేమేంద్ర

## శ్రీమదాంధ్ర మహాభారతం

### ఆదిపర్వం - చతుర్థ్వాశాసము

(గతవారం తరువాయి)

తన భార్య అయిన సుధేష్ణను దీర్ఘతముని వద్దకు వెళ్ళమన్నాడు. సుధేష్ణకు దీర్ఘతముని చూస్తే రోత కలిగింది. అందుకని తన మాదిరే ఉన్న తన దాసీని అలంకరించి దీర్ఘతముని వద్దకు పంపింది. దీర్ఘతముని వలన ఆ దాసీ దానికి పదకొండు మంది కొడుకులు పుట్టారు. బలి వారిని చూచి 'మహాత్మా, వీరు నా కొడుకులేనా?' అని అడిగాడు. 'కాదు మహారాజా. వీరు నీ వంశంలో పుట్టిన వారు కాదు. దాసీ పుత్రులు' అని చెప్పాడు. బలి మరలా తన భార్య సుధేష్ణను దీర్ఘతముని వద్దకు పంపాడు.



చేసేది లేక వెళ్ళింది. వారికి అంగరాజు అనే కొడుకు పుట్టాడు. కాబట్టి, విధిలేని పరిస్థితుల్లో ఉత్తమ బ్రాహ్మణుల వలన సంతానం పొందటం అనాదిగా వస్తున్న ఆచారం. ఇది ధర్మ విరుద్ధము కాదు. అందుకని మనం ఇప్పుడు ఒక ఉత్తమమైన బ్రాహ్మణుడిని తీసుకురావాలి. అతను ఈ కురు వంశాన్ని ఉద్ధరిస్తాడు' అని పలికాడు భీష్ముడు. ఇదంతా విన్న సత్యవతికి ఒక ఆలోచన వచ్చింది. తను కన్యగా ఉండగా పరాశరుని వలన పుట్టిన వ్యాసుడు గుర్తుకు వచ్చాడు. వెంటనే ఈ విషయం భీష్ముడికి చెప్పింది. 'కుమారా, వ్యాసుడు సమస్త ధర్మాలు తెలిసిన వాడు, గొప్ప తపస్వి. ఆయన వలన నీ తమ్ముడి భార్యలకు సంతానం కలుగుతుంది' అని చెప్పింది. వెంటనే మనసారా తన కుమారుడైన వ్యాసుని ప్రార్థించింది. వ్యాసుడు తల్లి ముందు ప్రత్యక్షమయ్యాడు. చాలా రోజుల తర్వాత వచ్చిన కొడుకును చూచి ఆనందించింది సత్యవతి. వ్యాసుడు తల్లికి నమస్కరించాడు. భీష్ముడు వ్యాసుడిని సత్కరించాడు. సత్యవతి కుమారుని చూచి 'కుమారా, ఈ రాజ్యానికంతా వారసుడైన భీష్ముడు తన భీషణ ప్రతిజ్ఞతో, వివాహానికి, రాజ్యాధికారానికి దూరం అయ్యాడు. నాకు వేరే కుమారులు లేకపోవడం వల్ల ఈ వంశం ఇంతటితో ఆగిపోయే ప్రమాదం వుంది. ధర్మసమ్మతమైన దేవర న్యాయమున నీ తమ్ముని భార్యలకు సంతానాన్ని ప్రసాదించు' అని చెప్పింది



సత్యవతి. అమ్మా నీవు ఆజ్ఞాపించినట్లే చేస్తాను' అని అన్నాడు వ్యాసుడు. (దేవర న్యాయమంటే ఎవరైనా ఒక మహారాజుకు సంతానం లేనపుడు గానీ, సంతాన హీనుడిగా మరణించినపుడు గానీ, ఆ మహారాజు భార్య, ఒక వేదవిదుడు, పుణ్య చరితుడు, సద్గుణ సంపన్నుడు అయిన బ్రాహ్మణుడితో సంగమించి సంతానము పొందుట). సత్యవతి తన పెద్ద కోడలు అంబికను ఆ రోజురాత్రి వ్యాసు న వద్దకు పంపింది. సన్నగా, నల్లగా, పొడుగ్గా జడలతో వికృతంగా ఉన్న వ్యాసుని చూసి భయంతో కళ్ళు మూసుకుంది అంబిక. వ్యాసుడు ఆమెకు పుత్రదానం చేశాడు. (ఇంకావుంది)

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిజిఎల్




# కన్నుల పండుగ
# దేవునికడప



ఎన్నో పుణ్యక్షేత్రాల నిలయమైన రాయలసీమలో మరో ప్రసిద్ధ క్షేత్రం శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం కొలువైన దేవునికడప. ఈ దేవాలయం వైఎస్ఆర్‌జిల్లాలోని కడప నగరానికి రెండు కిలోమీటర్ల దూరంలో వెలసింది. పూర్వం తిరుపతికి వెళ్లే యాత్రికులకు మార్గమిదే. దేవునికడపలో వెలసిన శ్రీ లక్ష్మివెంకటేశ్వరుల దర్శనాంతరమే తిరుమలేశుని దర్శించడం సంప్రదాయం. ఇప్పటికీ ఇక్కడ ఈ ఆచారం కొనసాగుతూనేఉంది.

దేవునికడప దేవాలయం చాలా పురాతనమైనది. కృపాచార్యులు ఇక్కడి వేంకటేశ్వరుని ప్రతిష్టించినట్లు ప్రతీతి. తిరుమల వరాహక్షేత్రమైతే కడప హనుమత్ క్షేత్రం, ఇక్కడి దేవాలయం వెంకటేశ్వరస్వామి వెనుకభాగాన ఆంజనేయ స్వామి విగ్రహముంది. భక్తజన సంరక్షకుడై, ప్రసన్న వేంకటేశ్వరుడుగా ప్రసిద్ధుడైన ఇక్కడి వెంకటేశ్వర స్వామి ఎంతో మహిమ కలిగిన స్వామిగా పేర్కొంటున్నారు. విశాలమైన ఈ ఆలయంలో శిల్పాలు ఎంతో రమణీయంగా వుంటాయి. స్వామి సన్నిధిలోని మంటపము విజయనగర రాజుల కాలమున నిర్మించినట్లు చరిత్ర ద్వారా



తెలుస్తోంది. మండపంలోని తాండవ గణపతి శిల్పము మరింత మనోహరంగా వుంటుంది. ఆలయ గోపురము మట్ల రాజుల కాలములో తిరిగి నిర్మించినట్లు తెలుస్తోంది. గోపురద్వారానికి ఇరువైపులా రాయల వంశీకులకు చెందిన శిల్పాలు ఇక్కడ వున్నాయి. ఇక్కడి రాజగోపురము, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ గోపురము ఒకే కాలంలో నిర్మించినట్లు తెలుస్తోంది. అలాగే మొలక నవ్వుల వేంకటేశ్వరస్వామి ప్రసన్నవదనముతో భక్తులపాలిట కల్పవృక్షంలా పూజలందుకొంటున్నాడు.

స్వామివారి గర్భగుడి వెనుకవైపు గోడకు ఎత్తైన ఆంజనేయ విగ్రహమున్నది. ఆంజనేయస్వామిమూర్తికి ముందువైపున స్వామివారి మూల మూర్తి పశ్చిమాభిముఖమయి వుంటుంది. ఆలయ ప్రాకారంలో విష్వక్సేన మందిరం, నాగుల విగ్రహాలు, వినాయకుడు, ఆండాళమ్మవారి మందిరము, యాగశాల, ఆళ్వార్ల సన్నిధి, వాహనమంటపము, అంకారమంటము, కళ్యాణమంటపము, బలిపీఠము, భరతమంటపాలున్నాయి.

**రథోత్సవం :**

ప్రతి యేటా మాఘశుద్ధపాడ్యమినుండి సప్తమివరకు దేవునికడపలో వైభవంగా రథోత్సవం జరుగుతుంది. ఈ రథోత్సవం రోజున వేలాది మంది ప్రజలు తండోప తండాలుగా విచ్చేసి స్వామివారిని



దర్శించుకుంటారు. ప్రస్తుతం ఈనెల 3వ తేదీ నుండి ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు 13వ తేదీ వరకు కొనసాగుతాయి. ఫిబ్రవరి 10వ తేదీ నిర్వహించే రథోత్సవం కన్నుల పండువగా వుంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. అలాగే కడపరాయుని రథోత్సవం వైభవం ఇలా వర్ణించారు.



కన్నుల పండుగలాయ
కడపరాయని తేరు
మిన్ను నేల శృంగారము
మితి మీరినట్లు
కాంతతో శ్రీ వెంకటేవ
కడప దేరెక్కి
యింత నన్ను గూడి
వీధూలేగితిని నీవూ
అంటూ కీర్తించారు.

– ఎం.సురేష్,
కడప డెస్క్

## తండ్రి క్షేమం కోరే తనయుడు



**తండ్రి:** ఏరా నీ ప్రోగ్రెస్ రిపోర్టు చూపించలేదు.
**కుమారుడు :** నీ మంచి కోసమే చూపించ లేదు.
**తండ్రి :** నా మంచికా ఎలా?
**కుమారుడు :** అది చూపిస్తే నీకు బిపి పెరుగుతుంది.

## ఎటు చూసినా విజయమే

**డాక్టర్ :** ఆపరేషన్ సక్సెస్ అయినా ఫేల యినా దావత్ ఇస్తా
**పేషంట్ :** అట్లెందుకు?
**డాక్టర్ :** ఎందుకంటే ఆపరేషన్ సక్సెస్ అయితే ఇది మొదటి కేసు. ఫేల యితే పదవ కేసు.



– యం.వి.నరసింహారెడ్డి. హెల్దీజోక్స్

సిని 'మాయా' లోకం

# సివిల్స్‌కెళ్లాల్సినవాడిని సినిమాకెళ్లా!

(దర్శకుడు వి.ఎన్.ఆదిత్య తొలిసినిమా అనుభవం) 'మనసంతా నువ్వే', 'శ్రీరామ్', 'నేనున్నాను'- చిత్రాలతో ఉద్వేగాలను అద్భుతంగా పండించే స్పెషలిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వి.ఎన్.ఆదిత్య. తాజాగా సుమంత్ హీరోగా 'రాజ్' అనే చిత్రానికి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలో ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంలో దర్శకత్వం అనేది నల్లేరు మీద నడక కానే కాదు అని తెలియజెప్పే ఆయన తొలిసినిమా అనుభవాలు, సంగతులు మీకోసం ప్రత్యేకంగా..

నా చిన్నతనంలో నాన్నగారి ఉద్యోగరీత్యా చాలా ఊళ్లు తిరిగాం. నాన్న స్టేట్‌బ్యాంక్ ఉద్యోగి. నేను 1972 ఏప్రిల్ 30న ఏలూరులో పుట్టాను. నాకు చాలాకాలం తెలియనిదీ, నేను సినిమా రంగంలోకి వచ్చాకనే తెలిసిందీ ఏమిటంటే..నాన్నగారికి ఆయన చిన్నతనంలోనే ఆదుర్తి సుబ్బారావుగారి వద్ద  అసిస్టెంటుగా పనిచేసే అవకాశం వచ్చిందనీ, కానీ మా తాతగారు ఒప్పుకోకపోవడం వల్ల ఆయన సినిమా రంగానికి వెళ్ల లేకపోయా రనీ! అలానే మా అమ్మ వాళ్లు భీమవరంలో ఉండగా సింగీతం శ్రీనివాస రావుగారి మరదలు (ఆయన భార్య చెల్లెలు) గారింట్లో అద్దెకి ఉండేవారట. వాళ్లిద్దరూ బాగా ఫ్రెండ్స్ కూడానట. అలానే సింగీతం పెళ్లి  కూడా భీమవరంలోనే జరిగింది. అంటే నేను పుట్టక ముందే అమ్మకీ, నాన్నకీ కొద్దో గొప్పో సినిమా రంగానికి చెందిన వాళ్లతో పరిచయాలున్నాయన్న మాట. మరి నాకు తెలీకుండానే ఆ ఆసక్తి చిన్నతనం నుంచీ కలిగిందేమో చెప్పలేను కానీ బాల్యం నుంచే సినిమాలంటే విపరీతమైన ఆసక్తి ఉండేది. ఆసక్తి అనేది చాలా చిన్నమాట కావొచ్చు. సినిమా పిచ్చి అంటే కరెక్టేమో!

అప్పట్లో అంటే 1980 దశకం మొదట్లో సినిమా తప్ప వేరే వినోద సాధనమేమీ ఉండేది కాదు. సాయంకాలం ఆరు దాటిందంటే సినిమా చూడడం ఒక్కటే పెద్ద వినోద కార్యక్రమం. చిన్నప్పట్నుంచే సినిమాలు విపరీతంగా చూసేవాడిని. నాన్నగారు బ్యాంక్ ఆఫీసర్ కావ డం వలన, ఏ ఊరు వెళ్లినా సినిమా హాలువాళ్ల కి లోన్ ఇవ్వడం మూలానో, మరే విధంగానో వాళ్లతో మంచి పరిచయాలుండేవి. ఇంక మాకు సినిమా చూడడం అతి సులువయ్యేది. ఒకే థియేటర్‌లో ప్రతిరోజూ అదే ఆటని అదే సీటులో కూర్చుని చూసిన సంఘటనలు కోకొల్లలు. జంగారెడ్డి గూడెంలో ఐతే వరుసగా 18 రోజులు 'లవకుశ' సినిమాని ప్రతిరోజూ మొదటి ఆటని ఒకే సీటులో కూర్చుని చూశాను. దానికి వరుసనే 'అల్లుడు పట్టిన భరతం' మరో 4రోజులు. అంటే మొత్తం 22రోజులు వరుసగా ప్రతి ఫస్ట్ షోకి ఆ హాలులోనే ఉన్నానన్న మాట. అమ్మ ఏదైనా పనిమీద ఊరెళితే ఇంక నాన్నగారు మమ్మల్ని (నేను అన్నయ్యలిద్దరూ) హ్యాండిల్ చేయలేక సినిమా హాలుకి తీసుకెళ్లి కూర్చోబెట్టేవారు.

ఇలా సినిమాలు చూసీ, చూసీ సినిమా తప్ప మరో ప్రపంచం ఉన్నట్లు తెలిసేది కాదు. పోలిక చెప్పాలంటే 'ఆట'లో చిన్నప్పటి సిద్ధార్థ కేరెక్టర్ నాది. నోరు తెరిస్తే సినిమా మాటలు, కూనిరాగం తీస్తే సినిమా పాటలు..ఏడవ తరగతిలో ఉండగా నాగభూషణంగారనే మాష్టారి వద్ద ట్యూషన్ చదువుతుండేవాడిని. ఆయనే మా స్కూల్లో మాస్టారు కూడా. సాధారణంగా స్కూలు మాష్టారి వద్దనే ట్యూషన్ కూడా చదివితే కాస్త చనువుగా ఉంటారు కదా...ఒకసారి లెక్కలు ట్యూషన్ క్లాసులో మధ్యలో ఖాళీ వస్తే, నోట్‌బుక్‌లో ఒక బొమ్మ గీశాను. అమ్మా, నాన్నా పేర్లు పెట్టి అటూ ఇటూ పార్వతీ పరమేశ్వరులు బొమ్మలు గీసి, కింద పూలూ, కొబ్బరి చిప్పలు, పండ్లూ..వెండి తెరా..గీసి ఒక బేనర్‌లాగ గీశాను. మాష్టారు చూసి ఇదేమిట్రా..అంటే ఇది నా సినిమా బేనర్ మాష్టారూ అన్నాను. ఆయన సినిమాలంటే అంతపిచ్చి ఏమిట్రా..ఏం చేస్తావు సినిమాల్లోకి వెళ్లీ..? అన్నారు. ఏమిటేమిటి సార్ సినిమా తీస్తాను.. అన్నాను రెట్టిస్తూ. సినిమా తీయడమంటే ఏమిట్రా అన్నారు మాష్టారు. సినిమా తియ్యడమంటే తీసెయ్యడమే...అన్నాను. ఏడవ తరగతిలో అంతకంటే ఏం తెలుస్తుందీ! ఒరేయ్..సరే పద..నిన్ను సినిమాకి తీసుకెళ్లి సినిమా తియ్యడమంటే ఏమిటో చెప్తాను అని నన్ను ఆయన సైకిల్ మీద కూర్చోబెట్టుకుని అప్పుచేసి పప్పు కూడు- సినిమాకి తీసుకెళ్లారు. (అఫ్‌కోర్స్..ఆ  తర్వాత అమ్మ చేతిలో చీవాట్లు కూడా తిన్నాననుకోండి) టైటిల్స్ వచ్చేటప్పుడు ఒక్కో పేరా ఫాలో అవుతూ..ఒక్కో డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తుందో వివరంగా చెప్పారు మాష్టారు. అప్పుడు డిసైడైపోయాను. ఎప్పటికైనా సినిమా దర్శకుడిగా పేరు తెచ్చుకోవాలని.

ఈ విధంగా మొదలైన సినిమా పిచ్చి, వయసుతో పాటు పెరిగిందే తప్ప ఎక్కడా తగ్గుముఖం పట్టలేదు. ఇంటర్మీడియట్, బి.ఎస్సీ - విజయవాడలోని సిద్ధార్థ కాలేజిలో చదివాను. ఇంటర్ పూర్తయ్యాక ఎంసెట్ పరీక్షకి ముందు రోజు రాత్రి సెకండ్ షో



'బేటా' సినిమా చూసి పరీక్షలు కూడా డుమ్మా కొట్టేశాను. బిఎస్సీలో ఉండగా కూడా వ్యాసరచన, డిబేట్ కాంపిటీషన్స్, నాటకాలు వెయ్యడం..అన్నింట్లోనూ ముందుండేవాడిని. వందలాది ట్రోఫీలు గెలుచుకున్నాను. బిఎస్సీ చివరి సంవత్సరంలో ఉండగా...ఇంక ఏమైనా సరే సినిమా రంగంలోకి దూకెయ్యాలని నిర్ణయించుకున్నాను.

నాన్నగారి పాత ఫ్రెండ్ రావి కొండలరావు గారిని కలిసి దాదాపు ఏడెనిమిది నెలల పాటు స్వాతిముత్యంలో కమల్ హాసన్ లాగా వెంటపడి బతిమలాడాను. ఎలాగైనా సినిమాల్లో దర్శకత్వ శాఖలో అవకాశం కల్పించమని. చివరికి బిఎస్సీ ఫైనల్ పరీక్షలు రాశాక, ఆయన రికమండేషన్‌తో 'బృందావనం' సినిమాకి సింగీతం శ్రీనివాస రావుగారి వద్ద అప్రెంటిస్‌గా చేరాను. విజయా పిక్చర్స్ వారు మళ్లీ సినిమాలు తీద్దామని నిర్ణయించాక మొదలైన 'బృందావనం' నాకు సినీ పరిశ్రమని పరిచయం చేసిన మొదటి సినిమా. ఆ సినిమా నిర్మాణంలో ఎప్పుడూ కెమెరా వెనకాలే ఉండి, సింగీతం గారు ఏ షాట్ ఎలా తీస్తున్నారో పరిశీలించేవాడిని. నా ఆసక్తికి, కష్టపడే మనస్తత్వానికి

ఆయన చాలా అభినందించి నా మీద ప్రత్యేక అభిమానం చూపించేవారు. ఆ సినిమా పూర్తి అయ్యాక విజయవాడ వచ్చేశాను.

బిఎస్సీ పరీక్షల ఫలితం తెలిసే రోజొచ్చింది. పరీక్షల్లో పాసైతే ఇంట్లోవాళ్లని ఒప్పించి, లేదంటే ఇంట్లో చెప్పకుండా మద్రాసు వెళ్లి పోదామని బ్యాగులో అన్నీ సర్దుకుని కాలేజికి వెళ్తే, ఫస్టుక్లాసులో పాసయ్యానని తెలిసింది. ఇంటి కి వచ్చేసి అమ్మకీ, నాన్నకి నా నిర్ణయం చెప్పాను. సినిమాల్లో దర్శకత్వ శాఖలో సెటిలవ్వాలని ఉందని. నాన్నగారైతే నీ భవిష్యత్.. నీ ఇష్టం..అన్నారు. కానీ అమ్మకి నన్ను సివిల్ సర్వీసెస్ ఆఫీసర్‌గా చూడాలని ఉండేది. ఎలా గైనా సివిల్స్ రాయమని నచ్చజెప్పాలని చూసింది. 'ఈ సినిమాలు అనేవి మనకేమీ తెలీదు. మనకెవరూ గాడ్‌ఫాదర్స్ కానీ, లోతుపాతులు తెలిసి దారి చూపించేవాళ్లు కానీ ఎవరూ లేరు. పైగా ఇక్కడ బోలెడన్ని రాజకీయాలుంటాయంటారు. నువ్వు ఎంత వరకూ సక్సెస్ అవుతావో తెలీదు. అక్కడ సక్సెస్ అవుతావనడాని కి ఆధారాలేమీ లేవు. నీ భవిష్యత్‌కి భరోసా ఉంటుంది..' అని అమ్మ నన్ను ఒప్పించాలని చూసింది. కానీ నా నిర్ణయం మారలేదు.

ఎంతమంది చెప్పినా నా మనసు మాత్రం వాళ్ల మాట వినలేదు. చివరికి అమ్మతో ఒక ఒప్పందానికి వచ్చాను. 'అమ్మా.. నాకిప్పుడు 20ఏళ్లు కదా. కచ్చితంగా 5 సంవత్సరాలు నన్నొదిలెయ్. నాకు 25 సంవత్సరాలు వచ్చే సరికి డైరెక్టర్‌ని కాకపోతే, వెనక్కి వచ్చేసి నువ్వన్నట్టే సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాస్తాను. అప్పటికి ఇంకా మూడేళ్లు ఛాన్సు ఉంటుంది కాబట్టి ఏదో ఒక ఉద్యోగం తెచ్చుకోగలను.. అని చెప్పి మద్రాసు వెళ్లిపోయాను.

మళ్లీ సింగీతంగారి వద్దనే 'భైరవద్వీపం' సిని మాకి అసిస్టెంట్‌గా చేరాను. 1993లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా తెరమీద నా పేరు పడిన మొదటి సినిమా- భైరవద్వీపం. అక్కడినుంచీ ఐదు సంవత్సరాలపాటు వివిధ దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో సహాయకుడిగా చేశాను.

కె.ఎస్.సేతుమాధవన్ గారి వద్ద కమల్‌హాసన్ 'నమ్మవారు' సినిమాకి అసోసియేట్‌గానూ, పి.వాసుగారి వద్ద రజనీకాంత్ 'ఉళైపాళి'కి అప్రెంటిస్‌గానూ చేశాను. తర్వాత జయంత్. సి.ఫరాన్జీ వద్ద 'ప్రేమించుకుందాం రా', 'బావగారూ బావున్నారా', 'ప్రేమంటే ఇదేరా' చిత్రాలకి పనిచేశాను.

చివరికి 1998లో సరిగ్గా అమ్మకి ఇచ్చిన మాట ప్రకారం సొంతంగా దర్శకత్వం వహిం చే అవకాశం తెచ్చుకోగలిగాను. మొట్టమొదట నా దర్శకత్వంలో మొదలు కావాల్సిన సినిమా పేరు 'నువ్వంటే నాకిష్టం'. అప్పట్లో 'సీతారాముల కల్యాణం' సినిమాలో హీరోగా చేసిన వెంకట్ హీరోగా, ప్రస్తుతం కన్నడ, మళయాల సినిమాల్లో నటిగా స్థిరపడిన మాన్య హీరోయిన్‌గా సినిమా ప్లానింగ్ జరిగింది. లోబడ్జెట్.., సింగిల్ షెడ్యూల్‌లో రూ.50లక్షలకి సినిమా పూర్తి చేసి రూ.30లక్షలు పబ్లిసిటీకి ఖర్చు పెట్టి



సినిమాని ఎలాగైనా సూపర్‌హిట్ అయ్యేలా చూసే బాధ్యత నాది.. అని నిర్మాతకి భరోసా ఇచ్చాను. కథని పరుచూరి బ్రదర్స్‌కీ, త్రివిక్రమ్ శ్రీనివాస్‌కీ కూడా చెప్పి వారి సలహాలతో మెరుగులు దిద్ది పకడ్బంధీగా తయారు చేసుకున్నాను. మొదటి సినిమా చిన్నదే అయినా నిర్మాతకి లాభాలు తెచ్చిపెట్టేలా తీస్తే దర్శకుడిగా నేను తొందరగా నిలదొక్కుకోగలను అని నా అంచనా. ఆర్.పి.పట్నాయక్‌కి అదే మొదటి సినిమా కావాల్సింది. చక్కటి ట్యూన్స్ కూడా సిద్ధం చేసుకున్నాం. (ఈ సినిమా కోసం చేసిన -నువ్వంటే నాకిష్టమనీ..) అనే పాటని తరుణ్ హీరోగా వచ్చిన 'నువ్వు లేక నేను లేను' చిత్రం లో ఉపయోగించారు. అన్నిటికీముందు సరే నన్న నిర్మాత షూటింగ్ వారం రోజులు ఉంద నగా కొత్త షరతు పెట్టారు. 'ముందుగా ఒక వారం షూటింగ్ చెయ్యండి. ఎలా వస్తుందో చూసి, బాగా ఆడుతుందనుకుంటే కంటిన్యూ చేస్తాను..' అన్నారు. సినిమా పూర్తయ్యాక చూస్తేనే తప్ప ఎలా ఆడుతుందో ముందుగా ఎవ్వరూ అంచనా వేయ లేరు. అలాంటిది వారం రోజుల షూటింగుతో బాగుందో లేదో ఎలా చెప్పగలరు. పైగా చిన్న సినిమాల లైఫ్ ఎలా ఉంటుందో గమనిస్తున్నాను. ఒకసారి ఆగిందంటే మళ్లీ మొదలు కావడం కష్టం. అందుకే ఆ ప్రాజెక్టుతో ముందుకు వెళ్ళకూడ దని నిర్ణయించుకున్నాను. దీంతో మొదలు కాకుండానే ఆగిపోయిన మొదటి సినిమా 'నువ్వంటే నాకిష్టం'.

ఆగిపోయినా కానీ సినిమా న్యూస్ ముందు గానే పత్రికల్లో వచ్చేసింది. అమ్మకిచ్చిన మాట ప్రకారం 5సంవత్సరాల్లో (1993-1998) దర్శకుడిగా పేపర్లలో పేరు చూసుకోగలిగాను. ఇంటికి వెళ్లినప్పుడు అమ్మకి ఇదే చెప్పి అన్న మాట నిలబెట్టుకున్నానని సమర్థించుకున్నాను. అప్పటికే ఇంక నన్ను సినిమా వాడిగా జమకట్టేశారు కాబట్టి ఇంట్లోవాళ్లు నేనేం చెప్పినా విని ఊరుకున్నారే తప్ప అంత సీరియస్‌గా తీసుకోలేదు.

మళ్లీ సంవత్సరంన్నర గ్యాప్. హైదరాబాద్‌లోనే ఉంటూ కథలు తయారు చేసుకోవడం ప్రారంభించాను. ఆ సమయంలో దాదాపు ఒక డజన్ మంది నిర్మాతలకి నేను తయారు చేసిన కథలు వినిపించాను. మధ్యలో పరిశ్రమతో టచ్‌పోకుండా ఉంటుందని 'రావోయి చందమామ'కి జయంత్‌గారి దగ్గర జాయిన్ అయ్యాను. అలానే అమెరికా ఆంధ్రులు తీసిన 'అటు అమెరికా ఇటు ఇండియా' చిత్రానికి కూడా సిరివెన్నెలగారి రెకమండేషన్ మీద సహాయకుడిగా గుమ్మలూరి శాస్త్రి వద్ద చేశా ను. ఆ సినిమాకి అమెరికాలో పనిచేయ డం ఒక మంచి అనుభవం. కెమెరామేన్ టామ్ ఏంజిలోతో కలిసి స్కోప్ సినిమాకి యాంగిల్స్ సెట్ చేయడం, లైటింగ్ సెన్స్‌లాంటివన్నీ సరిగా ఉండేలా చూడడం... అదొక గొప్ప అనుభవం.

ఆ సినిమా అయిపోయాక తిరిగి ఇండియా వచ్చేశాను. అప్పటికి ఎంఎస్ రాజుగారు 'దేవీ పుత్రుడు' సినిమా తీసి, కొత్తగా ఫ్యామిలీ ఓరి యెంటెడ్ లవ్‌స్టోరీ తీయాలని చూస్తున్నారు. లోగడ మహేష్‌బాబు, వెంకటేష్‌ల కోసం కథ లు తయారు చేసేప్పుడు ఎస్.గోపాలరెడ్డిగారి తో మంచి అనుబంధం ఏర్పడింది. దానివల్ల ఆయన నన్ను ఎం.ఎస్.రాజు గారికి రెక మెండ్ చేయడం, ఆయనతో కలిసి 'మనసంతా నువ్వే' సినిమా చేయడం జరిగిం ది. కథకంటే ట్రీట్‌మెంట్‌కి ఎక్కువ ప్రాధాన్య త ఉన్న మొదటి సినిమాని ఛాలెంజింగ్‌గా తీసుకున్నాను. ఆ సినిమా ఘనవిజయం గురించి మళ్లీ వేరే చెప్పనవసరం లేదనుకుంటాను. ఆ విధంగా నా దర్శకత్వంలోని మొదటి సినిమా 'మనసంతా నువ్వే'. ఆ తరువాత నా ప్రయాణం గురించి తెలిసిందే. ఇప్పటికీ ఏ సినిమా తీయాలను కున్నా దాన్ని మొదటి సినిమాగానే భావిస్తూ చేస్తున్నాను. భవిష్యత్తులోనూ అంతే.

-కౌముది సౌజన్యంతో







## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం:

ప్రతియేటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించాలని యునెస్కో ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి మద్దతుతో 17-11-1999న యునెస్కో ఈ ప్రకటన చేసింది. 1999లో యునెస్కో సభ్యత్వ మండలికి ఎన్నికైన బంగ్లాదేశ్ ఈ దినోత్సవ నిర్వాహణను గూర్చిన ప్రతిపాదన చేసింది. 1952లో నాటి తూర్పు పాకిస్తాన్ (నేటి బంగ్లాదేశ్) లోని భాషాభిమానులు తమ మాతృభాష అయిన బెంగాలీని రక్షించుకోవడానికి పోరాటం చేశారు. ఈ పోరాటం ఉద్యమ రూపం దాల్చింది. పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని అణిచివేయడానికి ప్రయత్నించింది. ప్రభుత్వ దమనకాండలో 21-02-1952న అనేకమంది ఉద్యమకారులు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. కొందరికి జైలు శిక్ష పడింది. వీరి గుర్తుగా ఫిబ్రవరి 21న ఈ దినోత్సవాన్ని నిర్వహించాలన్న బంగ్లాదేశ్ ప్రతిపాదనను యునెస్కో అంగీకరించింది.

ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని భాషలకే అత్యధిక ప్రాధాన్యత లభిస్తుండడం వలన 1, 2 దశాబ్దాలలో వేలాది భాషలు అంతరించి పోయే ప్రమాదం ఏర్పడింది. ప్రజలు తమ మాతృభాషల్లోని మాధుర్యాన్ని గుర్తుచేసుకోవాలనే ఆయా భాషల సంస్కృతి వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని యునెస్కో పేర్కొన్నది. భాషా వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, విద్యాబోధనలో మాతృభాషకున్న ప్రాధాన్యతను గుర్తించడం... మాతృభాషా దినోత్సవ లక్ష్యాలు.









**కవలల దినోత్సవం :** ప్రపంచవ్యాప్తంగా దాదాపు 125 మిలియన్ల 'మల్టీపుల్స్' (ఒకే కాన్పులో జన్మించిన ఒకరికన్నా ఎక్కువమంది) ఉన్నారు. మొట్టమొదట సారి కవలల దినోత్సవాన్ని పోలెండ్ వారు 1976లో నిర్వహించారు. దీనికి ఒక కథనం కూడా ప్రచారంలో వుంది. మోజెస్, ఆరన్, విల్‌కాక్స్ అనే కవల సోదరులుండేవారట. వారు 1819లో తాము ఉంటున్న ఊరికి 'ట్విన్స్‌బర్గ్' అని పేరు పెట్టారు. ఇద్దరు అక్కాచెల్లెల్లను వివాహమాడారు. ఇద్దరికీ సమాన సంఖ్యలో సంతానం కలిగారు. విచిత్రమేమిటంటే ఒకేరకమైన వ్యాధితో బాధపడుతూ ఒకే రోజున మరణించారు. బింబ, ప్రతిబింబాలవలే జీవించిన ఈ విచిత్ర కవల సోదరులను కలిపి ఖననం చేశారు. వీరి గౌరవార్థం 1976 నుండి ప్రతి సంవత్సరం కవలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని కొందరంటారు.









**ప్రపంచ స్కౌట్స్ దినోత్సవం :**
22-02-1857న స్కౌట్ ఉద్యమనేత బెడెన్ పావెల్ లండన్‌లో జన్మించాడు. కొంతకాలం మిలిటరీలో పనిచేశాడు. 1890లో 'ఎయిడ్స్ టు స్కౌటింగ్' అనే పుస్తకాన్ని రాశారు. 1907లో 20 మంది బాలలతో బ్రౌన్‌సీతో పోలెండ్ వద్ద మొదటి స్కౌట్ క్యాంపును నిర్వహించారు. 1912లో ఈయన చెల్లెలు గైడింగ్ విభాగాన్ని ప్రారంభించింది. 1919లో ఇంగ్లాండ్‌లోని గిల్‌వెల్‌లో అంతర్జాతీయ స్కౌట్ శిక్షణాకేంద్రాన్ని ప్రారంభించారు. కాలక్రమేణా భారతదేశంలోనూ ఈ స్కౌట్ విధానం ఆరంభమైంది. నవంబర్ 7, 1950న మనదేశంలోని అన్ని స్కౌట్ యూనిట్లు కలిసి 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్' సంస్థగా రూపొందింది. పావెల్ పుట్టిన ఫిబ్రవరి 22ను 'థింకింగ్ డే' గానూ, ప్రపంచ స్కౌట్ దినోత్సవంగానూ జరుపుకుంటారు.




**చరిత్రలో మరికొన్ని...**

**ఫిబ్రవరి 20 :** 1950, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సుభాష్ చంద్రబోస్ సోదరుడు శరత్ చంద్రబోస్ మరణించారు.

**ఫిబ్రవరి 21 :** 1894, ప్రసిద్ధ శాస్త్రవేత్త శాంతిస్వరూప్ భట్నాగర్ జన్మించాడు.

1971 : ప్రసిద్ధ రంగస్థల నటుడు స్థానం నరసింహారావు మరణించాడు.

**ఫిబ్రవరి 22 :**

1866 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్త కొండా వెంకటప్పయ్య జన్మించాడు.

1922 : పుల్లరి సత్యాగ్రహ నాయకుడు కన్నెగంటి హనుమంతు బ్రిటిష ప్రభుత్వపోలీసు కాల్పుల్లో మరణించాడు.

1944 : మహాత్మాగాంధీ జీవితభాగస్వామి కస్తూర్బా గాంధీ మరణించారు.
1958: మౌలానా అబుల్ కలాం ఆజాద్ మృతి
1997: బుర్రకథ పితామహుడు షేక్ నాజర్ మరణించాడు.

**ఫిబ్రవరి 23 :**

★ ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవం.
★ గయానా జాతీయ దినోత్సవం.
1483 : మొఘల్ చక్రవర్తి బాబరు జన్మదినం.
1941 : ప్లుటోనియం అణుబాంబుల తయారీలో వాడే రసాయన పదార్థాన్ని కాలిఫోర్నియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు కనుగొన్నారు.

**ఫిబ్రవరి 24:**

★ సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం.
1951 : కట్టమంచి రామలింగారెడ్డి మృతి.
1980 : ఆంధ్ర షెల్లీగా పేరుగాంచిన భావకవి దేవులపల్లి కృష్ణశాస్త్రి మరణించారు.

**ఫిబ్రవరి 25 :**

1894: మెహర్‌బాబా జన్మదినం.
1961: ప్రముఖ రచయిత, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి మరణించారు.
2004: తెలుగు సినీ నిర్మాత, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, బి.నాగిరెడ్డి మృతి.

**ఫిబ్రవరి 26 :**

1962: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు మొదటి స్పీకర్, అయ్యదేవర కాళేశ్వరరావు మరణించాడు.
1966 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక దామోదర్ సావర్కార్ (వీర సావర్కర్) మరణించారు.




## అతి పొడవైన చాక్లెట్ కేక్...

చాక్లెట్స్ అంటే... 10 నుండి మహా అయితే... ఓ వంద గ్రాముల బరువు ఉంటాయి. కానీ, 9 వేల పౌండ్స్ ఉన్న చాక్లెట్‌ను మీరెప్పుడైనా చూశారా... అయితే ఇదిగో ఈ భారీ చాక్లెట్ చూడండి.. ఇది చాక్లెట్ ప్రేమికుల స్వప్నం. అమెరికాకు చెందిన గ్రాండ్ క్యాండీ సంస్థ ప్రపంచంలోనే అతి పెద్ద చాక్లెట్ బార్‌ని రూపొందించి రికార్డు సృష్టించింది. 10 అంగుళాల మందంతో.. 18.4 అడుగుల పొడవు, 9 అడుగుల వెడల్పుతో.. 9,270 పౌండ్స్ బరువున్న ఈ చాక్లెట్‌ని తయారు చేశారు. చాకెట్ల తయారీలో ఇప్పటి వరకు ఇదే ప్రపంచ రికార్డు.



## అతి పెద్దదైన ఐ పాడ్...

ఇది 25 అడుగుల ఐపాడ్.. ఒహియో కొలంబస్ లోని యుని జెన్ బ్యాంక్ బిల్డింగ్ గోడ కు తగిలిం చారు. చూడ్డానికి ఇది ఐపాడ్ నమూనాలా కనిపించినా.. నిజంగానే సంగీతాన్ని వినిపి స్తుంది. సంగీత, సాహిత్య రంగాలకు చెందిన విశిష్ట వార్తలను, లైవ్ సంగీతాన్ని అందించే వెబ్‌సైట్ యాజమాన్యం ఈ ఐపాడ్ ని ఏర్పాటు చేసింది.






## అతి పొడవైన కీళ్ల జీవి...

హేల్ క్రాబ్జిల్లా. జపాన్‌లో ఎక్కువగా కనిపించే సాలీడు జాతి జీవి ఇది. వీటి కాళ్లు దాదాపు 12 అడుగుల దాకా పెరుగుతా యి. ఇవి సుమారు వెయ్యి అడుగుల లోతులో భూ గర్భం లో జీవిస్తుంటాయి. అలాంటి ఒక క్రాబ్జిల్లాను శాస్త్రవేత్తలు పట్టుకున్నారు. పక్కన ఫొటోలో ఉన్నది అదే. ఇది ప్రపంచం లోనే అతి పెద్ద కాళ్లున్న జీవిగా రికార్డు సొంతం చేసుకుంది.

## ఇసుక తివాచీ...

పక్క ఫొటోలో వున్నది ప్రపంచంలోనే అతి పెద్దదైన ఇసుక తివాచీ. ఇరాన్ వాసులు దీన్ని రూపొందిం చారు. 12 వేల మీటర్ల విస్తీర్ణం లో ఈ రంగు రంగుల ఇసుక తివా చీని 25 మం ది దృశ్య మాధ్యమ కళా కారులు రూ పొందించారు. మొత్తం 70 రకాల రం గుల కాంబినేషన్లను ఇందులో వినియోగించారు.



## అతి పెద్ద ఇంద్రధనస్సు...

18-09-2004న ఫిలిప్పీన్స్ లోని పాలిటెక్నిక్ యూనివర్శిటీకి చెందిన దాదాపు 31 వేల మంది విద్యార్థులు, సిబ్బంది మానవ నిర్మిత ఇంద్రధనస్సును రూపొందించి సరికొత్త రికార్డు నెలకొల్పారు. 1904లో నెలకొల్పిన ఈ కాలేజీ శత వార్షిక వేడుకలను ఈ విధంగా వినూత్నంగా నిర్వహించారు. 2003లో ఫ్లోరియానాలో 11,750 మందితో ఏర్పాటు చేసిన ఇంద్రధనస్సు రికార్డును ఫిలిప్పీన్స్ పాలిటెక్నిక్ విద్యార్థులు బద్దలు కొట్టారు.



## భక్తి పదబంధం-30

అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదు నుతో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గీ3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెం డు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధ న. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమె యిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. మా అడ్రస్:

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | రా | వ | | | ఓం | |
| శం | ఓం | య | | | న | | వ | |
| రా | | | | ఓం | య | | శి | న |
| | న | క | | | | | | శం |
| ఓం | | శం | | న | | వ | | రా |
| వ | | | | | | శి | న | |
| న | క | | మః | రా | | | | ఓం |
| | శం | | న | | | మః | రా | వ |
| | రా | | | శం | ఓం | | | |

**భక్తి పదబంధం**
సూర్య ఆదివారం, సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

### భక్తి పదబంధం - 29 సమాధానం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| క | న | శి | శం | య | ఓం | రా | మః | వ |
| రా | మః | వ | క | న | శి | శం | య | ఓం |
| శం | య | ఓం | రా | మః | వ | క | న | శి |
| న | శి | క | య | ఓం | శం | మః | వ | రా |
| మః | వ | రా | న | శి | క | య | ఓం | శం |
| య | ఓం | శం | మః | వ | రా | న | శి | క |
| శి | క | న | ఓం | శం | య | వ | రా | మః |
| వ | రా | మః | శి | క | న | ఓం | శం | య |
| ఓం | శం | య | వ | రా | మః | శి | క | న |

సమాధానం: మనోహర్, హైదరాబాదు

బాల సాహితీ శిల్పులు-44

# బాలల మనస్తత్వానికి అద్దం పట్టాలి

'బాల సాహిత్యం బాలల మనస్తత్వానికి అనుగుణంగా సాగాలి. బాలల్లో బాల సాహిత్యం పట్ల ఆసక్తి, అభిరుచిని కలిగించడంలో పాఠశాలల్లో భాషోపాధ్యాయులు తమ బాధ్యతగా గుర్తించాలి. పెద్దలు కూడా ప్రోత్సహించాలి' అంటారు భారతీభూషణ్ కమలేకర్ డాగోజీరావు. మహబూబ్‌నగర్ జిల్లా పానుగల్లు మండలం కేతేపల్లి గ్రామంలో నన్నూబాయి, నాగోజీరావు దంపతులకు 1932, ఆగస్టు 2వ తేదీన జన్మించారు. చదువే శాశ్వత సంపదగా భావించి హిందీ విద్వాన్, సాహిత్య రత్న, ఎం.ఎ., ఎం.ఒ.ఎల్, బి.ఎడ్. చదివారు. ఉపాధ్యాయునిగా, ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి జూనియర్ లెక్చరర్‌గా ప్రభుత్వ యం.వి.యస్ జూనియర్ కళాశాల, మహబూబ్‌నగర్ నుండి 1991లో పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో స్థిరపడ్డారు.

విద్యార్థి దశలో 1950 నుండే కమలేకర్ డాగోజీరావు రచనా వ్యాసంగం ప్రారంభించారు. వివిధ ప్రక్రియలపై అనేక రచనలు చేసిన ఆయనకి బాలసాహిత్యం పట్ల ఎంతో మక్కువ కలిగింది. ఆయన రచనలు ఎక్కువగా బాల, బాలబంధు, గోలకొండ పత్రిక, జాగృతి, ప్రజామత, ప్రారంభ విద్య, ప్రాథమిక విద్య, ఊయల, ఉజ్వల, అక్షరాంజలి, వెలుగు పత్రకలలో ప్రచురితమయ్యాయి. బాలల కోసం పూల బాల (బాల గేయాలు), పాపలు- పండుగలు (బాల గేయాలు) అనే పుస్తకాలు ప్రచురించారు. కిశోర వీరగీతాలు (స్కౌటు గీతాలు) రాశారు. దేశం కోసం, చెప్పినట్లు చేస్తారా? అనే బాల నాటికలు రాసి పిల్ల ల చేత నటింపచేశారు. ఇంకా సాంఘిక, చా రిత్రక, పౌరాణిక నాటికలను, బుర్రకథ, గొల్ల సుద్దులు, ఏకపాత్రాభినయం, గుర్రపు డాన్సులు ఎన్నిటినో బాల బాలికల చేత ప్రదర్శింపచేసి, వారిలో సభాకంపం దూరం చేయడమే గాక, వారిలో వ్యక్తిత్వ వికాసం, శారీరక, మానసిక, నైతిక, బౌద్ధిక వికాసం పెం పొందించగలిగారు. ఈ విధంగా 'మానవతావాద కవి'గా ప్రఖ్యాతి చెందారు.



– కమలేకర్ డాగోజీరావు

కమలేకర్ విద్యార్థుల్లో బాలభట (స్కౌటు) శిక్షణనిస్తూ వారిలో మాతృభక్తి, పితృభక్తి, గురు భక్తి, దేశ భక్తి, దైవ భక్తితో పాటు ధైర్య సాహస కృత్యాలొనర్చుటకు ఎంతో కృషి చేశారు. బాలల నైతిక వికాసానికై సహవాస ఫలము, ధైర్యము విడువరాదు, ప్రతిజ్ఞాపాలనము, కర్ణ రహస్యం మొ దలైన నీతి కథలు వీరికి మంచి గుర్తింపు తెచ్చాయి. ఆయన బాలల చేత కథలు, గేయాలు, పొడుపు కథలు, హాస్యపు జల్లులు రాయించేందుకు తగిన శిక్షణ కూడా ఇస్తూ వారిలో రచనాసక్తి, శక్తి పెంపొందేందు కు 'వెలుగు' అనే గోడ (వార) పత్రికను నిర్వహించి తన సంపాదకత్వంలోనే 'వెలుగు' వార్షిక పత్రికను కూడా వెలువరించారు.

బాలబాలికల్లో సభాకంపం పొగొట్టి, స్పష్టమైన శబ్దోచ్ఛారణ కోసం ఉపన్యాస పోటీలు, పాటల పోటీలు, రచనా నైపుణ్యాన్ని సంపాదించుకునేందుకు వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించారు. అనేక సంస్థలు ఆయనను ఘనంగా సత్కరిం చాయి. జిల్లా కలెక్టర్ నారాయణరావు నుంచి 1980లో ఉత్తమ ఆదర్శ ఉపాధ్యాయ, 1985లో స్టేట్ అవార్డు, నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుంచి ఉత్తమ ఉపన్యాసకుడిగా పురస్కారం అందుకున్నారు. 2002లో విద్యా మా ర్తాండ, 2004లో హిందీ మార్తాండ, 2006 లో భారతీభూషణ్ వక్త అవార్డులు అందుకున్నారు. 'బాలల మస్తిష్కం ఖాళీ పాత్ర వంటిది. అందులో వారికి బాలవీరుల గాథలు, దేశభక్తుల చరిత్రలు, వీరుల గాథలు నింపుతూ సంస్కారవంతులుగా, భావి భారతపౌరులుగా తయారు చేయవచ్చు' అంటారు ఆయన.



– పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

రచయిత చిరునామా...
కమలేకర్ డాగోజీరావు
ఇ.నెం, 1-10-9/4, షాసాబు గుట్ట,
మహబూబ్‌నగర్ - 509002
సెల్: 9492278702

## దారి కనుక్కోండి



## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-30

## ఆధారాలు

### అడ్డం

2. 'గంట' ' సాగింది (3)
4. ఒలంపిక్ చిహ్నాన్ని రూపొందించిందీయనే అటుగా వచ్చాడు (5)
7. కప్పుకి బోడు (3)
9. 'చినప్రాయం' యధాతదంగా చెదిరింది (4)
11. గాంధీ సమాధివున్న చోటు నేమంటారు? (4)
13. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) అంగారక గ్రహంపై పంపిన నౌక అటుగా (3)
14. గుజరాత్ ముఖ్యమంత్రి ? '....... మోడి'? (3)
15. ఇటీవల ప్రపంచాన్ని వణికిస్తున్న 'స్వైన్‌ఫ్లూ' వ్యాధి మొదట ఈ దేశంలో బయట పడింది (3)
16. ఈ పర్వతాలు మంజీరానది జన్మస్థానం అటుగా (4)
18. క్లోనింగ్ జంతువుల్లో ప్రిన్సెస్ అనేది? వత్తుపోయి చెల్లాచెదురైంది (4)
19. రన్నింగ్ (3)
22. 'వింజామంజరి' యధాతథంగా చెదిరినది (5)
23. 'మాత్‌పూర్'లో చివర్న కోల్పోయి చెదిరింది (3)



### నిలువు

1. వ్యక్తుల శరీర నిర్మాణానికి వారి ప్రవృత్తికి సంబంధం ఉందని అభిప్రాయపడిందీయనే (3)
2. 'వరంగల్లు' మరోలా చెదిరింది (4)
3. 'సాల్లెపూట' వత్తు పోయి పైకెగిసింది (4)
5. 'ఎగసబాకు'తో 2,5 అక్షరాలు పోయినవి (3)

సై ఆట

6. భాదస్తంతో మాటాడే మాటల్ని ఏమంటాం పైకొచ్చింది (5)
8. 'పెట్రోనాస్ టవర్స్' ఇక్కడే వున్నాయి పైకిరండి (5)
9. ఆస్తిపాస్తులు (3)
10. 2009 జనవరి 16 'క్రిక్ ఇన్స్' అవార్డు పొందిన యవ క్రికెటర్ '..... సెహ్వాగ్? (3)
12. 'మెలోపిట్'లో 2 అక్షరం పోయి చెదిరింది (3)
17. 'బజారు మరీ దీర్ఘంగా వచ్చి చెదిరింది (3)
20. ఇండియన్ మార్టిన్ లూథర్‌గా పేరొందిన దయానందసరస్వ తి ఈ రాష్ట్రానికి చెందిన వారు (4)
21. అట్లాంటిక్ సముద్రంలో అత్యంతలోతైన ప్రాంత మిది క్రిందుగా (4) పైకి
24. నేపాల్ ప్రధాని ఈయన '....కుమార్' (3)

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్, హైదరాబాద్, సెల్: 8143616342



గతవారం తారా 'పదం' → సమాధానాలు

# ప్రాస-పదనిస : 29

పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్లపదాలతో గడులను పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలను కలిపితే... జాతి వివక్షపై దక్షిణాఫ్రికాలో పోరాటం సల్పిన ఒక మహాయోధుడి పేరు దర్శనమిస్తుంది.

రూపకర్త: బొడ్డు మహేందర్ చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా, సెల్: 9963427242




## ప్రాస-పదనిస-28 సమాధానాలు

| | |
|---|---|
| ఆద్యం | FIRST |
| హృద్యం | AMIABLE |
| చోద్యం | WONDER |
| ఖాద్యం | EDIBLE |
| అభేద్యం | IMPENETRABLE |
| అసాధ్యం | IMPOSSIBLE |
| మద్యం | LIQUOR |
| గద్యం | PROSE |
| పద్యం | STANZA |
| సేద్యం | CULTIVATION |

Answer: SANIA MIRZA

# ఓ భక్తా... నీకిది చాలు...!
# విమాన దర్శనం

తిరుమల వెంకన్నకున్న భక్తుల రద్దీ ప్రపంచంలో మరే దేవుడికీ లేదు. అవిశ్రాంతంగా శ్రీవారు తన కోసం వచ్చే భక్తులకు దర్శనమిస్తున్నారు. కానీ ప్రపంచం నలుమూలల నుండీ వెల్లువత్తి వచ్చే భక్తులందరికీ మూలవిరాట్టు దర్శనం కల్పించే విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం అతలాకుతలమైపోతున్నది. స్వామి వారి దర్శనం కోసం రకరకాల పథకాలను ప్రవేశపెట్టినప్పటికీ సంతృప్తస్థాయిలో భక్తులకు దర్శన భాగ్యం కలగడం లేదు. గంటలపాటు భక్తులు వెంకన్న దర్శనం కోసం వేచి ఉండక తప్పడం లేదు. గతంలో ప్రవేశపెట్టిన సుదర్శనం పథకం ద్వారా గంటకు సుమారు మూడువేల మంది భక్తులు దర్శనం చేసుకుంటున్నారని ఒక అంచనా. అయినా సమస్యకు పరిష్కారం లభించడం లేదు. భక్తుల తాకిడి నానాటికీ పెరుగుతుండడంతో దేవస్థానం పాలకమండలి రకరకాల యోచనలు చేస్తున్నది. అనేక ఆలోచనలను ఆహ్వానిస్తున్నది.

ఏడు కొండలు ఎక్కి వచ్చాం కనుక శ్రీవారి దర్శనం ఖాయం అనుకోవడానికి వీలులేని రోజులు వచ్చాయి. శ్రీవారి దర్శనానికి ముందుగానే రిజర్వ్ చేసుకొని సుదర్శనాలు కట్టించుకొని వచ్చినప్పటికీ భక్తులు గంటలు గంటలు పడిగాపులు గాసే పరిస్థితి తిరుమలలో ఉన్నది.





అయినప్పటికీ ప్రపంచం నలుమూలల భక్తులు ఆలయానికి వెల్లువెత్తుతుండడంతో తిరుమల తిరుపతి దేవస్థానం మదిలో కొత్త చిట్కా మెదిలింది. అదే విమాన వేంకటేశ్వరుని దర్శనం. అసలు విమాన వేంకటేశ్వరుని దర్శనం అంటే ఏమిటి? తిరుమల ఆలయ గోపురం ఉత్తర దిక్కున ఉన్న వేంకటేశ్వరుని దర్శించుకోవడమేనన్నమాట. ఆయనను దర్శించుకుంటే మూల విరాట్టును దర్శించుకున్నట్టే అని పురాణాలు చెబుతున్నాయి. కనుకనే ఈ నిర్ణయం తీసుకున్నామని పాలక మండలి అంటున్నది.

అయితే ఈ నిర్ణయాన్ని సమర్ధించేవారికన్నా వ్యతిరేకించే వారే అధికంగా ఉండడంతో ప్రస్తుతానికి బోర్డు ఒక అడుగు వెనక్కి వేసినట్టు కనుపిస్తున్నది. కేవలం జాలీ ట్రిప్‌గా కాక ఆధ్యాత్మిక భావనతో, వేంకటేశ్వరునిపై ఉన్న నమ్మకంతో ఆయనను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల మనోభావాలు ఈ కారణంగా దెబ్బ తింటున్నాయి. ముఖ్యంగా ఇటువంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడు బలి అయ్యేది నిరుపేదలే. మూఢ భక్తితో శ్రీవారి దర్శనం కోసం ఏడు కొండలూ ఎక్కి గంటల తరబడి వేచి ఉండే వారికి మూలవిరాట్టు దర్శనం కల్పించకపోవడమూ సమంజసం కాదు.

తన నిర్ణయాల కారణంగా ఆలయ పాలక మండలి నిత్య వివాదాల్లో చిక్కుకోవడం ఆనవాయితీగా మారుతున్నట్టు కనుపిస్తోంది. లడ్డూ ప్రసాదం నుంచి ప్రత్యేక దర్శనాలు, స్వర్ణమయం ప్రాజెక్టు వరకూ ఏదో ఒక విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం వార్తల్లో ఉంటున్నది. వెల్లువలా వస్తున్న భక్తులకు మూల విరాట్టు దర్శనం కాక విమాన వేంకటేశ్వరుని దర్శనంతో సరిపెట్టాలన్న ఆలోచన సరికాదన్నది పలువురి వాదన. ఇంతమాత్రానికే తిరుపతి వరకూ రావాలా? ఇంట్లో ఫోటోకు నమస్కారం చేసుకుంటే సరిపోతుంది కదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా విమాన వేంకటేశ్వరుడు ప్రస్తుతం వార్తలలోకి ఎక్కాడు.. ఇంతకీ ఏమిటి ఆయన ప్రాశస్త్యం..

### అసలు విషయాన్ని వక్రీకరిస్తున్నారు



స్వామి దర్శనం పొందలేని వారికోసం మూల విరాట్‌కు సమానమైన విమాన వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించాలన్నది తితిదే ధ్యేయం. అయితే అసలు విషయాన్ని వెలుగులోనికి తీసుకురాకుండా అందరూ దీన్ని వక్రీ కరిస్తున్నారు. తిరుగు ప్రయాణ టికెట్లు బుక్‌చేసుకుని వస్తున్న భక్తులు సకాలంలో దర్శనం కాకుంటే నిరుత్సాహ పడతారని ఈ అంశం ముందుకు తెచ్చాం. శని, ఆదివారాల్లో భక్తులు 10 గంటల పాటు వేచిఉండాల్సిన పరిస్థితి ఉంది. అంతే కాకుండా బ్రేక్ దర్శనాల సమయంలో ఎక్కువ సమయం వేచిఉండలేని వారి కోసం విమాన దర్శనం చేయించాలని ఈ అంశాన్ని ప్రతిపా దించాం. దీని వల్ల సామాన్య భక్తుని దర్శనానికి గానీ, ఆగమశాస్త్రాలకు గానీ ఎలాంటి మార్పు ఉండదు.

– ఐవైఆర్ కృష్ణారావు, తితిదే ఇఓ

విమానం అంటే విశ్వస్వరూపం..విమానంలో దర్శనమిచ్చే శ్రీవేంకటేశ్వరుడు వైకుంఠంలోఉండే శ్రీమన్నారాయణుడితో సమానం అని ఆగమశాస్త్రం చెపుతోంది. అర్చకులు గర్భాలయంలో ఆరాధన జరిపేటప్పుడే విమాన వేంకటేశ్వరునికి కూడా ఆరాధన జరుపుతారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరుడు వైకుంఠం నుంచి దిగివచ్చి ఆనంద నిలయంలో అర్చామూర్తిగా , తేజోవంతంగా ప్రకాశిస్తూ భక్తులను అనుగ్రహిస్తున్నారు. శ్రీవారి ఆలయం సర్వం దివ్యత్వాన్ని ఆపాదించుకుని దర్శించవచ్చిన భక్తులపై కరుణాకటాక్షాలను ప్రసరిస్తుంది. ఆ దేవ దేవుడు తన శరణాగతి కోరిన భక్తులకు ఇచ్చిన ప్రాధాన్యం ఎంతో తెలియాలంటే ఇక్కడి ప్రతి అంగుళాన్ని స్పృశించాలి. ఆలయ ఆవరణలోని ఒక్కో మండపం ఒక్కో భక్తుని త్యాగానికి ప్రతీ కలుగా దర్శనమిస్తున్నాయి. వారి భక్తికి నిలువెత్తు నిదర్శనాలే రంగనాయకమండపం, కృష్ణరాయ మండపం, తిరుమల రాయమండపం ఇలా ప్రతి అణువణువు ఆ గోవిందుని వరప్రదానానికి, ఆ దేవదేవుడు భక్తులపై చూపుతున్న తరగని ఉదారత్వానికి మచ్చుతునకలుగా నిలిచాయి. ఇందులో ప్రాధాన్యత కలిగినది విమాన దర్శనం....

## విమానవేంకటేశ్వరుని ప్రాశస్త్యం...

తిరుమల శ్రీ వేంకటేశ్వరుని వైభవంలో విమాన వేంకటేశ్వరునికి ఒక ప్రాశస్త్యం ఉంది. స్వామివారు తన వివాహం కొరకు కుబేరుని నుంచి కొంత ధనం అప్పుగా తీసుకున్నట్లు ఐతి హ్యం( కథనం). అప్పుగా తీసుకున్న సొమ్మును వడ్డీరూపంలో కలియుగాంతం వరకు చెల్లిస్తుంటారని పురాణాల సారాంశం. కోట్ల రాసుల ధనం అప్పుగా ఇచ్చిన కుబేరునికి ఒక అను మానం వచ్చింది. ఇంత ధనం నీకు అప్పుగా ఇస్తున్నాను నీవు లోపల ఉన్నావా.. లేవా అని స్వామి వారిని కుబేరుడు అడిగారు. అప్పుడు స్వామి ఉత్తర దిక్కుగా ఉన్న గోపురంపైకి ఎక్కి విమానంలో ఉంటూ కుబేరునికి ఎదురుగా చూస్తూ భక్తులను అనుగ్రహిస్తున్నారని పురాణ శాస్త్రాలు చెపుతున్నాయి. వాస్తవానికి జనం మధ్య తోపులాటల కారణంగా గర్భగుడిలో మూలవిరాట్టును చూడలేనివారు, కళ్ళు సరిగా కనిపించక చూడలేని వృద్ధులు, మహిళలు ఇలా ఎందరో దర్శనానంతరం బయటకు వచ్చి విమానంలో ఉత్తర ముఖంగా ఉన్న స్వామి వారిని సందర్శిస్తే మూలవిరాట్టును దర్శించినట్టే అని పురాణాలు చెబుతున్నాయి. ఇది ఆలయ విశిష్ఠత కూడా. ప్రతి భక్తునికి భోగ భాగ్యాలు కలుగుతా యని ఆగమ శాస్త్ర వచనం. అంతే కాకుండా ఈ దర్శనం అనాదిగా వస్తున్న ఆచారం. విమానంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరుని స్వరూపం పూర్తిగా



గర్భాలయంలో ఉన్న స్వామివారితో సమానంగా ఉంటుందని ఆగమ పం డితులు చెపుతున్నారు. అందుకే గర్భాలయంలో స్వామి దర్శనం అనంతరం విమాన వేంకటేశ్వరుని దర్శించుకోవాలని ప్రతి భక్తుడు ఆరాటపడుతుంటారు. దర్శనం సరిగ్గా కాకుంటే నిరుత్సాహపడే భక్తులు విమానవేంకటేశ్వరుని దర్శించుకోవాలని పండితులు సెలవిస్తున్నారు.

### విమాన దర్శనం భావ్యం కాదు



తితిదే అధికారుల పాలనలో తమ ముద్ర కోసం ఇలాంటి నిర్ణయా లు తీసుకోవడం అనా లోచితం. మూలవిరాట్ ను దర్శించుకున్న తరువాతనే విమాన వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మంచిది. ఆచార వ్యవహారాల ప్రకారం భావ్యంకాదు. అధికారుల అభిష్టం మేరకే ఈ నిర్ణయం.

**– రామరాజు, టీచర్, తిరుపతి**

### శ్రీవారి ప్రాంగణం.. పుణ్యప్రదం...

శ్రీవారి ప్రాంగణం ఎంతో పుణ్యప్రదం. మహాద్వార గోపురం బ్రహ్మాండనా యకుని బంగా రు మేడ.



### ఉత్తర ముఖ దర్శనం అదృష్టం..



వైష్ణవ దేవాలయంలో ఉత్తర ద్వారం ఉంటుంది. అయితే శ్రీహరి సన్నిధిలో ఉత్తర ద్వారం లేనందున వేంకటేశ్వరస్వామి వారిని మూల భేరానికి సమానంగా ఉత్తర ముఖంగా ప్రతిష్టచే శారు. వందేళ్ల క్రితం గర్భాలయం తలుపులు పొద్దెక్కిన తరు వాత తీసి స్వామివారికి కైంకర్యాలు జరిపించి వచ్చిన భక్తులకు దర్శనం గావించి సాయంత్రం వేళల్లో తలుపులు మూసి వెళ్లే వారు. ఆ తరువాత వచ్చిన భక్తులు చలికి , క్రూరమృగాల వలన ఉండే వారు కాదు. ఈ కారణంగా స్వామి దర్శనం సాధ్యమయ్యేది కాదు. అప్పట్లోనే విమాన వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుని భక్తులు వెళ్లేవారు. అధికంగా భక్తులు రాని కాలంలో ఇలా జరిగేవి. అయితే ప్రస్తుతం భక్తులకు అనారోగ్యం, మరణవార్తలు, మహిళల బహిష్టుల కారణంగా భక్తులు నిరాశ చెంది తిరిగి వెళ్లకుండా బయట నుంచి మహాద్వార గోపురం, విమాన వేంకటేశ్వర దర్శనం చేసుకుంటే మంచిదని ఈ ప్రతిపాదన వచ్చింది. అంతే కాకుండా వైకుంఠ ఏకాదశి నాడు స్వామి ఉత్సవ విగ్రహాలను ఈ ఉత్తర ద్వారం నుంచే బయటకు తీసుకువెళ్లడం ఆచారం. ఇలా స్వామి విగ్రహాల వెంట వెళ్లిన వారికి కూడా వైకుంఠ ప్రాప్తికలుగుతుందని ప్రాశస్త్యం.



ఒకవేళ ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని దేవస్థానం భావిస్తే ఆ గోపురం ఎత్తులో బయట నుంచో లోపలి నుంచో ఒక ఎత్తయిన కట్టడాన్ని నిర్మించి భక్తులను అక్కడికి పంపించి చూపించాల్సి ఉంటుంది. అటువంటి ఏర్పాటు చేస్తే చాలా మంది భక్తులు రైలు వెళ్ళిపో తుందని, బస్సు వెళ్ళిపోతుందని ఆదుర్దాపడే వారంతా వచ్చి విమాన వేంకటేశ్వరుని దర్శించు కునే వెసులు బాటు ఉంటుందని కొందరి వాదన. ప్రత్యేకంగా శ్రీవారి దర్శనం కోసం మాత్ర మే వచ్చినవారైతే ఖచ్చితంగా ఆయనను దర్శించుకుంటారని అలా కాకుండా యాత్రా స్పెష ల్స్‌లో తిరుగుతూ అందులో భాగంగా వచ్చేవారికి ఇది ఒకమంచి వెసులుబాటు కాగలదని వాదన కూడా వినిపిస్తున్నది. విమాన వేంకటేశ్వరుడు మాత్రం తమాషా చూస్తున్నాడు.

**– రమణమూర్తి, తితిదే ప్రధాన అర్చకులు**

ఈ ప్రధాన ద్వారానికే మహా ద్వారం (సింహద్వారం) అని పేరు ఉంది. ముఖ

### ఈ నిర్ణయం మంచిదికాదు



విమాన వేంకటేశ్వర స్వామిని బయట నుంచి దర్శించుకునే నిర్ణయం మంచిది కాదు. ఇలాంటి పద్ధతుల కారణంగా తితిదే ప్రతిష్ట దిగజారుతుంది. 6 గంటలు వేచి ఉండి శ్రీవారిని దర్శించుకున్నాము. అది కలిగించిన ఆనందం చెప్పలేనిది.

**– శివపెరుమాళ్, వ్యాపారవేత్త, మలేషియా**

ద్వారాన్ని దాటి మనం ప్రవేశించిన వెంటనే ఉండే మొదటి ప్రదక్షణ మార్గాన్నే సంపంగి ప్రద క్షనం అంటారు. ఉత్తరం వైపు న తులాదండం ఉంటుంది. భక్తులు తమ కోరిక నెరవేరి న తరువాత వా రి బరు వుకు సరితూగే ధ నం, బెల్లం, క ర్పూరం లాం టివి స్వామికి సమర్పించు కుంటారు. అక్కడ నుంచి దక్షణ ముఖంగా ధ్వజస్తంభానికి పది అడుగుల దూరంలో శ్రీవారికి నమస్కరిస్తు న్న ముగ్గురు భక్తుల నిలువెత్తు రాతివిగ్రహాలు ఉంటాయి. వారిలో ఒకరి పేరు లాలాకే మఠాము (తలపాగ) ఇతనే రాజాతోడరమల్లుగా చారిత్రక ప్రసిద్ధుడు.

### తితిదే విధానాల్లో మార్పురావాలి



ఎక్కడో వేల కిలోమీటర్ల నుంచి తిరుమలకు వచ్చి బయట నుంచి విమాన వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని వెళ్ళమనడం సమంజసం కాదు. క్యూ రొంబ దూరం ఇరిందా పెరుమాళ్ స్వామిని వెలియపాతిటి పోలాం అంటున్నారు. ఈ నిర్ణయం సరికాదు.

**– నారాయణ, శ్రీనివాసు, తిరుచ్చారాపల్లి, తమిళనాడు**



ధ్వజస్తంభానికి ఎదురుగా ఉన్న ప్రవేశ ద్వారమే వెండి వాకిలి. దీన్నే నడిమి వాకిలి అని పిలుస్తారు. వెండి వాకిలి దాటి లోనికి ప్రవేశించగానే విమానప్రదక్షణా పదం ఇదే విమాన మార్గం. శ్రీమన్నారాయణుని వైకుంఠంలో మాదిరిగానే శంఖ, చక్రగదాధారులైన జయవిజయుల పంచలోహ విగ్రహాలు ఇక్కడ ఏర్పాటు చేశారు. శ్రీవారి ఆలయానికి ఈ విగ్రహాలు కాపలా కాస్తున్నట్లుగా ఉంటాయి. స్వామివారి సన్నిధిలోనికి వెళ్లడానికి ప్రధాన ద్వారం బంగారు వాకిలి. పసిడికాంతులతో మెరిసి పోయే ఈ వాకిలి నుంచే భక్తులు శ్రీవారిని నేత్రపర్వంగా దర్శిస్తారు.

స్వామి ఆలయ మహా ద్వారానికి ఎదురుగా బేడి ఆంజనేయస్వామి ఆలయం ఉంది. ఎక్కడా లేని విధంగా ఈ ఆలయంలో ఆంజనేయ స్వామి చేతులకు బేడీలు వేసుకుని అంజలి ఘటిస్తున్నట్లు దర్శనమిస్తారు. పరమ భక్తుడైన



ఆంజనేయుని కలియుగాంతం వరకు తన ఎదుట ఉండమని కోరుతూ దేవదేవుడు శ్రీమన్నారాయణుడు ఆంజనేయుని భవబంధాలతో బంధించాడని పురాణ ప్రతీతి. వైభవంగా జరిగే బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ రోజున ఆంజనేయ సన్నిధానం నుంచే శ్రీవారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోంది. ఇటువంటి ఏర్పాటు చేస్తే చాలా మంది భక్తులు రైలు వెళ్ళిపోతుందని, బస్సు వెళ్ళిపోతుందని ఆదుర్దాపడే వారంతా వచ్చి విమాన వేంకటేశ్వరుని దర్శించుకునే వెసులుబాటు ఉంటుందని కొందరి వాదన. ప్రత్యేకంగా శ్రీవారి దర్శనం కోసం మాత్రమే వచ్చినవారైతే ఖచ్చితంగా ఆయనను దర్శించుకుంటారని అలా కాకుండా యాత్రా స్పెషల్స్‌లో తిరుగుతూ అందులో భాగంగా వచ్చే వారికి ఇది ఒకమంచి వెసులుబాటు కాగలదని వాదన కూడా వినిపిస్తున్నది. ఆలయం లోపల ఎటువంటి మరమ్మత్తు చేయాలన్నా అది పెద్ద విషయంగా పరిగణిస్తారు. బయట ఎన్ని మార్పులు చేసినా ఆలయం లోపల చిన్న రంధ్రం చేయడం కూడా పెద్ద విషయమే. చిన్న మరమ్మత్తుకు కూడా పెద్ద విషయంలా దానిపై చర్చ జరుగుతుంది. అటువంటి సందర్భంలో విమాన వేంకటేశ్వరుని దర్శనానికి లోపల నుంచి ఏర్పాట్లు జరుగవనేది నిస్సందేహం. కనుక ఈ దర్శనం నిమిత్తం బయట ఒక వంతెనను నిర్మిస్తే (ఫుటోవర్ బ్రిడ్జిలా) భక్తులు విమాన వేంకటేశ్వరుని దర్శించుకోగలుగుతారనే సూచనలూ వినిపిస్తున్నాయి. విమాన వేంకటేశ్వరుడు మాత్రం తమాషా చూస్తున్నట్టు కనుపిస్తున్నాడు.

**– తిరుపతిబ్యూరో,**
మేజర్‌న్యూస్



### సాక్షాత్తు స్వామి దర్శనమే...



ఉత్తర ముఖంగా ఉన్న విమాన వేంకటేశ్వరుని దర్శిస్తే సాక్షాత్తు గర్భాలయం లోని ఆ శ్రీహరిని దర్శించినంత భాగ్యం. భక్తులకు కొంగు బంగారంగా నెలవై ఉన్న శ్రీనివాసుడు రూపమే విమాన వేంకటేశ్వరుడు. ఎన్నో తరాల నుంచి ఈ మహా దర్శన భాగ్యం కలుగుతోంది. వైకుంఠం నుంచి దిగివచ్చిన శ్రీమహావిష్ణువు ఆనంద నిలయంలో అర్చామూర్తిగా తేజోవంతంగా ప్రకాశిస్తూ భక్తులకు తన దివ్య దర్శనాన్ని ప్రసాదిస్తున్నారు. స్వామివారి దర్శనం మరోసారి చేసుకోవాలని భావించే భక్తులకు విమానంలో ఉన్న వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే ఫలితం దక్కుతుంది. ఈ దర్శనం పూర్తిగా గర్భాలయంలో ఉన్న స్వామితో సమానమే. భక్తులు శ్రీహరిని దర్శించుకోవాలని ఆగమశాస్త్ర పండితులు కోరుతున్నారు. ఆలయం వెలుపల నుంచే విమాన వేంకటేశ్వరుని దర్శనం కలిగేలా తితిదే తీసుకున్న ఈ నిర్ణయం సంతృప్తి కలిగించే అంశం.

***– డాక్టరు వేదాంతం శ్రీవిష్ణుభట్టాచార్యులు,***
***తితిదే వైఖానస ఆగమ సలహాదారుడు.***

### ఆలోచన ఉపసంహరించుకోవాలి



విమానవేంకటేశ్వర స్వామి దర్శనానికి తితిదే తీసుకున్న వినూత్న నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలి. ఇది భక్తుల మనోభావాలకు సంబంధించింది. మూలవిరాట్‌ను దర్శించకుండానే, విమాన వేంకటేశ్వరుని దర్శించుకుంటే ఫలితం లేదన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**– మల్లికార్జునరెడ్డి,**
**బ్యాంకు ఉద్యోగి, హైదరాబాదు**

# హెల్త్ గైడ్

# ఒత్తిడిని ఎదుర్కొనే ఆటోజెనిక్ థెరపీ

నిత్య జీవితంలోని ఒత్తిడిని ఎదుర్కొనేందుకు, నరాల వ్యవస్థ విశ్రాంత స్థితిలో ఉంచేందుకు మనకు సంప్రదాయంగా వస్తున్న పద్ధతి యోగ, ధ్యానం. వీటినే పాశ్చాత్యులు కొన్ని మార్పు చేర్పులతో రకరకాల టెక్నిక్‌లుగా మలచి ప్రచారం చేశారు. చేస్తున్నారు. మనకు తెలిసిన యోగ, ధ్యాన పద్ధతుల కోవ లోకి వచ్చేదే 'ఆటోజెనిక్ థెరపీ'. ఆటోజెనిక్ అంటే అర్థం స్వయం నియంత్రణ, స్వయం ప్రేరిత అని చెప్పవచ్చు. మన రక్త ప్రసర ణను, శ్వాసను, గుండె వేగం తదితర స్వయం నియంత్రిత వ్యవస్థలను శరీరం సమతులం చేసేలా మన మనస్సు ప్రభావితం చేయడమే దీని లక్ష్యం. నరాల వ్యవస్థ విశ్రాంత స్థితికి వచ్చిన ఒత్తిడిని నియం త్రించేందుకు ఆటోజెనిక్ థెరపీ సాయపడు తుంది.

దీనిని జర్మనీకి చెందిన సైకియాట్రిస్ట్ జోహా న్నెస్ హెన్రిక్ షుల్జ్ 1932లో అభివృద్ధి చేశారు. ఈ పద్ధతిలో రోజుకు మూడు పూట్ల ప్రాక్టీస్ సెషన్లు ఉంటాయి. ఒక్కొక్క సెషన్ పావు గంట చొప్పున ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఉంటాయి. ప్రతి సెషన్‌లో నూ శిక్షణ పొందేవారు లేక సాధన చేసేవారు



విశ్రాంత స్థితిని పొందేందుకు కొన్ని దృశ్యీకర ణలను పదే పదే మెదిలేలా చేసుకోవాలి. ప్రతి సెషన్‌లోనూ సాధన చేసేటప్పుడు సూచించిన భంగిమలలోనే చేయాల్సి ఉంటుంది. తొలుత ఈ సెషన్ల కాలపరిమితి ఎక్కువ ఉండవచ్చు. సాధన అనంతరం కొంత నియంత్రణ మనం సాధించాక ఈ సమయాన్ని తగ్గించవచ్చు. ఉదాహరణకు: శవాసనం లేదా పద్మాసనం వగైరాలు. ఒత్తిడి వల్ల వచ్చే అనేక మానసిక ఈ పద్ధతిని అనేక మనఃకాయక (psycho-somatic) సమస్యల నుండి ముక్తి పొంద వచ్చుంటారు.

యోగ, ధ్యాన పద్ధతులకు సమాంతర పద్ధ తులపై షుల్జ్ దృష్టి పెట్టారు. ఇది మన నరాల వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేసేందుకు ఉద్దేశించిన పద్ధతి. ఆయనకన్నా ముందు అబ్బె ఫారియా, ఎమిలి క్యూ దీని గురించి ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రోగ్రె సివ్ రిలాక్సేషన్ పద్ధతికి అనేక సమాంత రాలు ఉన్నాయి.

భౌతిక, శారీరక రిలాక్సేషన్, శరీరం పట్ల ఎరుకను కలి గించే పద్ధతులను ఆటోజెనిక్ థెరపీలో బోధిస్తారు. ఈ పద్ధ తులు ఒత్తిడిని తగ్గించి, విశ్రాంత శారీరక చర్యలకు దోహదం చేయడంతో సాధన చేసేవారు రిలాక్స్ కావడం ప్రారంభిస్తారు. ఆటోజెనిక్ శిక్షణ పరోక్ష ఏకాగ్రత లక్ష్యంగా సాగుతుంది. అంటే చురుకుగా సాధన చేయ కుండానే విశ్రాంతి అనే లక్ష్యాన్ని పొందడమన్న మా ట. ఈ ప్రక్రియను సాధన చేసేట ప్పుడు మనకు ఎటువంటి ఆటంకం లేని ప్రదేశాన్ని ఎంచు కొని, అనువుగా ఉండే దుస్తులను ధరించాలి. మనకు ఆహ్లాదంగా ఉండే స్థితిలో కూచోవడం లేక పడుకోవడం చేయాలి.

ఆటోజెనిక్ థెరపీ చేసేట ప్పుడు ముందుగా మన శరీరం మొత్తాన్ని ఒకసారి మానసి కంగా చూసుకో వాలి. తరువాత చేతులు, కాళ్ళు, గుండె వేగం, నుదురు, మెడ, భుజాలు వంటివాటన్నిటి పట్ల ఎరుకను కలిగి ఉండి అవి విశ్రాంత స్థితికి చేరుకుంటున్నా యనే సజెషన్లు ఇచ్చుకుంటూ విశ్రాంతి పొందాలి. అనంతరం ప్రశాంతంగా ఉన్నాను అనే భావనను పొందవచ్చు. ఈ విధంగా విశ్రాంతి పొందడం సాధన చేసిన వారు అనేక సందర్భాలలో దాదాపు సమాధి స్థితి లోకి వెళ్ళి మళ్ళీ తిరిగి రాగలుగుతారు. అయితే ఈ సాధన చేసేందుకు ప్రత్యక్షంగా శిక్షణా తరగతులకు హాజరు కాలేని వారు కాసెట్ల రూపంలో ఉన్న బోధలను విని చేయ వచ్చు.

ఆటోజెనిక్ ట్రైనింగ్ చేయడం వల్ల ఒత్తిడి నుంచి పూర్తి విశ్రాంతి పొందడం తేలిక అవు తుంది. ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మ గౌరవాన్ని



పెంచుకోవచ్చు. ఈ సాధన చేసిన వారు నిద్ర సమస్యల నుంచి దూరం కావచ్చు. ఏకాగ్ర తను పెంచుతుంది. ఆందోళనను తొలగి స్తుంది. మన మీద మనకు నియంత్రణను పెంచుతుంది. శారీరక, మానసిక ఆరోగ్యం సమతులంగా ఉండేందుకు దోహదం చేస్తుంది. అంటే మనం ఎటువంటి మానసిక సమస్యలూ లేకుండా జీవితం సాగించవచ్చ న్నమాట. అలా అని సమస్యలన్నీ దూరమైపో తాయని కాదు. ఎటువంటి సమస్య వచ్చినా వాటిని ఎటువంటి ఆందోళనా లేకుండా ఎదు ర్కొని పరిష్కరించుకునే శక్తి పెరుగుతుందన్న మాట. వ్యక్తి ఎప్పుడైతే తన దృష్టిని సమస్య లపై పెట్టి ఉండడో అప్పుడు శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నది ఈ థెరపీని ప్రచారం చేసే వారి వాదన.

శరీరం ఎటువంటి ఆందోళన లేకుండా విశ్రాంత స్థితిలో ఉండడం వల్ల మన జీర్ణ శక్తి పెరుగుతుంది. రక్తపోటు వంటి సమస్యలు తగ్గు ముఖం పట్టడమే గాక మన రోగ నిరో ధక వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే గుండె జబ్బులు, తీవ్రమైన మానసిక సమస్యలు ఉన్నవారు దీనిని సాధన చేయక పోవడమే మంచిది.

దీనిని కనుగొన్న నాటి నుంచీ నేటి వరకూ దీని ఉపయోగాలపై వైద్య పరిశోధనలు జరు గుతూనే ఉన్నాయి. 2002లో చేసిన 60 అధ్యయనాలలో ఈ చికిత్స ఎన్నో సానుకూల ప్రభావాలను వ్యక్తులపై చూపుతున్నదని వెల్ల డైంది. దీనికి సంబంధించిన నివేదికను అప్లైడ్ సైకాలజీ అండ్ బయోఫీడ్ బ్యాక్ పత్రికలో ప్రచురితమైంది. దీనిని సాధన చేసిన అనేక మంది తమ జీవన నాణ్యతే మారిపోయిందని చెప్పినట్టు ఈ అధ్యయనం పేర్కొంది.

# జిహ్వా వహ్వా

## చైనీస్ ఎగ్ న్యూడిల్స్



కావలసిన పదార్థాలు :
ఎగ్ న్యూడిల్స్ - 250 గ్రా
పాక్‌చోయ్ ఆకులు - కొన్ని
బ్రౌన్ షుగర్ - ఒకటిన్నర చెంచా
సోయాసాస్ - ఒకటిన్నర చెంచా
బేసిక్ స్టాక్ - రెండు చెంచాలు
నువ్వుల నూనె - కొద్దిగా
ఉప్పు - సరిపడినంత
తెల్ల బఠాణీ - 500 గ్రా
మొక్కజొన్న పిండి - కొద్దిగా
నూనె - రెండు స్పూన్లు
క్యాప్సికమ్ - ఒకటి
వెల్లుల్లి రేకలు - 4
వెనిగర్ - ఒక చెంచా
బోన్ లెస్ చికెన్ - 100గ్రా

**తయారు చేసే విధానం :** సగం నూడిల్స్ ఉడికించి వాటిలో వుండే నీటిని ఒంపేయాలి. ఒక స్పూన్ నూనె కలపాలి. పాత్రలో కొద్దిగా నూనె వేసి మిగతా నూడిల్స్ లేత గోధుమరంగు వచ్చే వరకు వేయించి పక్కన వుంచుకోవాలి. మరో పాత్రలో ఒక స్పూన్ ఆయిల్ వేసి వెల్లుల్లి, చికెన్ ముక్కలు వేసి నాలుగు నిమిషాలు ఉడికించాలి. స్టాక్, కార్న్, ఫ్లోర్ కలిపి, సోయాసాస్‌తో పాటుగా పాన్‌లో వేసి కలియబెట్టాలి. క్యాప్సికం, బఠాణీలు, బ్రౌన్ షుగర్, వెనిగర్, ఉప్పు, పాక్‌చోయ్ ఆకులు వేసి రెండు నిమిషాలు ఉడికించి తీసివేయాలి. రెండు స్పూన్లు నూనె వేసి వేడి చేసి నూడిల్స్ కలపాలి. మిగతా సోయా సాస్ కలిపి రెండు మూడు నిమిషాలు వేయించాలి. పెద్ద పాత్ర తీసుకుని అంచెలంచెలుగా వేయించుకున్న పదార్థాలన్నిటినీ కలియబెట్టి వేడి వేడిగా వడ్డించాలి.

## కస్టా పరోటా

కావలసిన పదార్థాలు :
మైదా - రెండు కప్పులు
నెయ్యి - నాలుగు స్పూనులు
గుడ్డు - ఒకటి
ఉప్పు - తగినంత
పంచదార - ఒక స్పూను

**తయారు చేసే విధానం** : కోడిగుడ్డు చిలక్కొట్టి దాన్ని కరిగించిన రెండు స్పూన్ల నెయ్యిని, పంచదార, ఉప్పు, మైదాలో వేసి తగినంత నీరు వాడి చపాతీ పిండి మాదిరిగా కలపాలి. ఈ పిండిని మూడు భాగాలుగా చేసి, మూడు చపాతీలు వత్తుకోవాలి. అలా తయారైన చపాతీలను తడి బట్టతో కప్పి పక్కన వుంచాలి. కాసేపైన తరువాత ఒక చపాతీపై నెయ్యిని రాసి, దానిపై రెండో చపాతీని వుంచాలి. దానిపై కూడా నెయ్యి రాసి, మూడో చపాతీ వుంచాలి. మూడు చపాతీలను కలిపి నెమ్మదిగా వత్తాలి. దాంతో మూడూ ఒక్కటిగా అయిన



తరువాత, దాన్ని త్రికోణంగా మడతపెట్టి, మరోసారి వత్తాలి. అలా తయారయిన పరోటాను ఓవెన్‌లో 190 డిగ్రీల వద్ద బేక్ చేయాలి.

## స్పైసీ ఎగ్ కుర్మా



కావలసిన పదార్థాలు :
ఉడికించిన కోడి గుడ్లు - 4
ఉల్లిపాయలు - 2
పచ్చిమిర్చి - 6
పాలు - ఒకటిన్నర కప్పు
జీలకర్ర - 3టీస్పూన్లు
ఆవాలు - ఒక టీస్పూన్
కొత్తిమీర పొడి - 2 స్పూన్లు
ధనియాలు - ఒక టీ స్పూను
గరం మసాలా పొడి - రెండు స్పూన్లు
నూనె - తగినంత
ఉప్పు - సరిపడా

**తయారు చేసే విధానం :** ముందు గా పచ్చిమిర్చి, జీలకర్ర ను కలిపి కాసిన్ని నీళ్లు చేర్చి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. స్టవ్‌పై బాణలి వుంచి, నూనె పోసి వేడయ్యాక ఆవాలు, ధనియాలు వేసి రంగు మారే దాకా వేయించి, ఉల్లిపాయ ముక్కల్ని కూడా వేసి వేయించాలి. తరువాత అందులోనే పచ్చిమిర్చి ముద్దను కూడా చేర్చి 5 నిమిషాలు ఉడికించాలి. ఆపై అందులో పాలు పోసి కలి యబెట్టాలి. ఈ మిశ్రమం ఉడుకుతుండగా అందులో ఉడికించిన కోడిగుడ్లు వేసి మూతపెట్టి సన్నటి సెగపై ఉడికిం చాలి. కూర దగ్గరవుతుం డగా అందులో తగి నంత ఉప్పు, గరం మసాలా పొడి, కొత్తిమీర పొడి వేసి కల పాలి. అలాగే మరో ఐదు నిమిషాలు ఉడికించి దించేయాలి. అంతే రుచికర మైన స్పైసీ ఎగ్ కుర్మా తయారైనట్లే..!

## డింగ్రీ మటన్

కావలసిన పదార్థాలు:
పుట్టగొడుగు - 80 గ్రా
ఉల్లిపాయలు - 20 గ్రా
ఉప్పు - రుచికి సరిపడినంత
గరం మసాలా - చిటికెడు
పచ్చి బఠాణీ - 40 గ్రా
టమాట - 20 గ్రా
కొత్తి మీర - ఒక రెమ్మ



**తయారు చేసే విధానం :** పుట్టగొడుగులను శుభ్రంగా కడిగి నిలువు ముక్కలుగా కట్ చేసి దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె వేడయ్యాక తరిగిన ఉల్లిపాయలు, టమాట ముక్కల్ని వేసి వేయించాలి. పచ్చిబఠాణీలు వేసి రెండు నిమిషాల తర్వాత పుట్టగొడుగు ముక్కలు వేసి కలపాలి. కొన్ని నీళ్లు పోసి గరం మసాలా, ఉప్పుకలిపి మరికొంత సేపు ఉడికించాలి. సన్నగా తరిగిన కొత్తిమీరపైన చల్లి వేడి వేడిగా ఉన్నప్పుడే డింగ్రీ మటర్ రుచిని ఆస్వాదించాలి.




# కామసూత్ర యోగ




డా॥ హిప్నో కమలాకర్

ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి

సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్

మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

ఫోన్: 040-27623310, 27623320, సెల్: 98491 30141


### పక్కలకు సాగడం:

ఈ వ్యాయామం శరీరాన్నంతటినీ పొందికగా అమర్చేందుకు, కేంద్ర నాడీ వ్యవస్థను ప్రశాంతపరిచేందుకు ఉపయోగపడుతుంది. యోగాసనాలలో మీరు నిరంతరం, శరీరాన్ని అన్నివైపులా ముందుకు, వెనక్కి, ప్రక్కలకు కదిలిస్తూ ఉండడం జరుగుతుంది. ఈ విధంగా తిప్పడం, మెలిపెట్టడం వెన్నుముకకు బలం. నాడులు, నిరోధక శక్తిని ఏర్పరచుకుంటాయి. ఆరోగ్యం బాగుంటేనే లైంగిక సామర్థ్యం బయటపడుతుంది. మానసిక స్థితి బాగుంటుంది. అప్పుడు రతిలో పాల్గొంటే చక్కని సౌఖ్యానుభూతులను పొందుతారు.

దంపతులిరువురూ ఒక కాలిని పూర్తిగా బయట వైపుకు చాపి ఉంచి, రెండవ కాలిని లోపలికి మడచుకుని సగం పద్మాసనం వేసి కూర్చోవాలి. చేతులను, మడిచి ఉంచిన కాలు, మోకాలి చిప్పను పట్టుకుని, పరస్పరం అభిముఖంగా కూర్చోవాలి. మామూలుగా శ్వాసిస్తూ 10-15 సెకన్లు గడపాలి.



2. చేతులను తల మీద నుండి పైకి లేపి, చాపి ఉన్న కాలివైపుకు, ప్రక్కలకు వంగాలి.



పూర్తిగా సాగిన తరువాత చేతులతో, చాపి ఉంచిన పాదాలను పట్టుకోవాలి.

3. ఇప్పుడు ముఖాన్ని, చాపి ఉంచిన కాలి మోకాలిని తాకుతూ తిప్పాలి.

ఈ వ్యాయామంలో మొదటి స్థితిలో నడుమును మెలితిప్పాలి. రెండవ దశలో నడుమును పక్కకు వంచుతారు. మూడవ స్థితిలో ముందుకు వంచాలి. ఈ విధంగా నడుముకి చక్కని వ్యాయామం లభిస్తుంది. ఈ మూడో స్థితి లో మోకాలుని నుదురుని తాకిస్తూ ముందుకు వంగినపుడు రెండు చేతులనూ బాగా సాగదీసి ఉంచి వేళ్ళను పెనవేయాలి.



### వెనక్కి వంగడం:

శారీరక వ్యవస్థలో శక్తిని ఉత్తేజ పరిచే వ్యాయామం ఇది. ఈ భంగిమ మెదడును బాగా రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. ఈ భంగిమ దంపతులు పరస్పరం సహకరించుకునేలా, శారీరక కండరాలు మరింత వదులుగా అయ్యేలా చేస్తుంది. వెనక్కి వాలి తలను నేలకు ఆన్చినపుడు, శరీరంలోని రక్తం మెదడుకు సరఫరా అవుతుంది. లైంగికాసక్తి లేనపుడు, రతి నీరసంగా ఉంటుంది. ఈ ఆసక్తి మానసికంగా ఏర్పడాలి. మెదడు బాగా రిలాక్స్ అయితే ఆ ఆసక్తి ఏర్పడుతుంది. అందుకు ఈ వ్యాయామం బాగా ఉపయోగపడుతుంది. అలసటగా ఉన్నప్పుడు లేదా బద్ధకంగా ఉన్నప్పుడు మైండ్ వెంటనే రిఫ్రెష్ కావటానికి ఈ భంగిమ ఉపయోగపడుతుంది. అంతేగాక ఈ భంగిమ దంపతుల మధ్య ఒద్దిక పెంచుతుంది. అది రతిక్రీడకు తగినంత రంగాన్ని అమర్చుతుంది. ఈ వ్యాయామం చేస్తూ పరస్పరం సహకరించుకోవడం వలన పరస్పర అవగాహన పెరుగుతుంది. ఈ భంగిమలో శరీరాన్ని సాగదీసేటపుడు పార్ట్నర్‌ని ఒత్తిడి చేయకండి. యోగా అంటే పోటీ కాదు. ఎవరికి వారే రిలాక్సుడుగా, తమ శరీరాల్ని కదలించాలి. నిరంతరం ప్రాక్టీసు చేయడం ద్వారా, ఓర్పుగా నేర్చుకోవడం ద్వారా మాత్రమే యోగాసనాలలో పరిపూర్ణత లభిస్తుంది.



1. దంపతులిరువురూ ఎదురెదురుగా కూర్చోవాలి. పరస్పరం నడుం చుట్టూ తమ కాళ్ళను విడదీసి దగ్గరకు జరగాలి. జననాంగాలను దగ్గర చేసుకుని ఒకరినొకరు అతుక్కుపోయినట్టుగా, గట్టిగా హత్తుకోవాలి. ఈ భంగిమలో మామూలుగా శ్వాసిస్తూ 10-15 సెకన్లు గడపాలి.

2. పార్ట్నర్ మోకాలిని ఆసరాగా తీసుకుని, నడుమును విల్లులా వంచి, వెనక్కి వంగాలి. అతని పాదాల వద్దకు మీ తలను పూర్తిగా వెనక్కి వంచాలి. ఈ భంగిమలో మీ ఉదర భాగం, ఛాతీ కండరాలు,



మెడ, ముఖాలను తిప్పవలసిన విధానం.. ఇవన్నీ చిత్రాన్ని గమనించి తెలుసుకోండి. ఈ భంగిమలో 15 సెకన్ల పాటు ఉండాలి. తరువాత మొదటి స్థితికి రావాలి. రిలాక్సు అవ్వాలి. ఈసారి మీ పార్ట్నర్ వెనక్కి వాలటానికి సహకరించండి.

3. మీ పార్ట్నర్ కూడా మీ మోకాలిపై చేతులు పెట్టి ఆసరాగా తీసుకుని వెనక్కి వాలాలి. అప్పుడు మీరతని వైపుకు ముందుకు వంగి, మీ చేతులను అతని బాహువులకు చుట్టి సహకరించాలి. మీరు



వెనక్కి వాలేటప్పుడు మీ వెన్నుముక చివరి భాగం నుండి పై భాగం వరకు పూర్తిగా వంగే విధంగా జాగ్రత్తపడాలి. ఈ భంగిమలో 15 సెకన్ల పాటు ఉండాలి. వీలయినంత సేపు వ్యాయామాన్ని రిపీట్ చేయాలి.

### హృదయ చక్రం:

రసభరితమైన రతిక్రియకు దంపతులిరువురి మధ్య మానసిక, ఉద్వేగపరమైన ఒద్దిక చాలా అవసరం. తాంత్రిక యోగా భంగిమలు, మీ శక్తి కేంద్రాలను సంయోగపరుస్తాయి. శరీరంలో ఏడు చక్రాలు ఉంటాయి. ఈ హృదయ చక్రం మీ ఛాతీలో ఉంటుంది. ఉప్పొంగే ప్రేమకు, వ్యామోహానికి ఇది నిలయం. దీనిని ఉత్తేజపరచడం వలన మానసిక, ఉద్వేగపరమైన అపవ్యవస్థ తొలగిపోతుంది.

1. ఎదురెదురుగా పద్మాసనం వేసుకుని కూర్చోవాలి. అరచేతలను తిరగేసి వేళ్ళను బంధించాలి. వెన్నుముకను నిటారుగా పెట్టి



కూర్చోవాలి. అలాగే చేతులను తిన్నగా చాపాలి. మెడను కూడా వెన్నుముకతో సరళ రేఖలో ఉండేలా చూడాలి.

2. ఇపుడు చేతులను పైకి, భుజాల





స్థాయికి ఎత్తాలి. అరచేతులను పరస్పరం ఎదురెదురుగా పెట్టాలి.

3. చేతులను తల మీదుగా పైకి



లేపాలి. మామూలుగా శ్వాసిస్తూ ఊపిరిని నెమ్మదిగా బయటకు వదలాలి. ఈ భంగిమలో 10-15 సెకన్ల పాటు ఉండాలి. తరువాత రిలాక్స్ అవ్వాలి. తిరిగి మొదటి స్థితికి రావాలి. ఆ తరువాత ఈ వ్యాయామాన్ని 10 సార్ల వరకూ చేయాలి.

## రతి భంగిమలు

రతిభంగిమలు రతిలో ఉత్కంఠను, వైవిధ్యాన్ని కలిగిస్తాయి. వీటిని కనిపెట్టిన గొప్ప వ్యక్తి వాత్స్యాయనుడు. తన కామసూత్రాలుఉ గ్రంథంలో వివరిస్తూ శారీరక వ్యవస్థ ఆకృతికి శాస్త్రీయ దృక్పథాన్ని జోడించి, అవగాహన చేసుకుంటూ మైండుకు కూడా చక్కని ఆరోగ్యాన్ని కలిగిస్తూ రతిని ఉల్లాసభరితంగా చేసుకోవచ్చని అంటాడు. లైంగికాసక్తి ప్రకృతి సహజమైనది. దీనిని యోగా ద్వారా క్రమబద్ధం చేసుకోవచ్చు. ఈ రతి భంగిమలు రతి వ్యవధిని పెంచడానికి ఉపయోగపడతాయి. తద్వారా రతిలో ప్రతీ క్షణాన్ని అనుభూతి చెందుతూ, ఆనందిస్తూ దంపతులిరువురూ సుఖంగా గడపవచ్చు. యోగాసనాలు వేసే అలవాటు ఉన్నట్లయితే ఈ లైంగికాసనాలు వేయడం పెద్ద కష్టమేం కాదు. యోగాసనాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుంది. అది రతిక్రియకు ఎంతో అవసరం. ఈ యోగాసనాలను లైంగిక సంతృప్తికి, పరిపూర్ణతకు కూడా ఉపయోగించుకోవచ్చు. సెక్సు పట్ల విజ్ఞానం కలిగి ఉండడం సెక్సులో పాల్గొనడం ఒక పాపపు కార్యంగా భావించే వాళ్ళకు దుఃఖమే మిగులుతుంది. సెక్సును ఖండించడం మూర్ఖత్వానికి నిదర్శనం. అనమర్దతని భయాందోళనను పెంపొందింపచేసి, మానసిక ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది. అందుచేత సెక్సు పాపం అని భావించరాదు. మరో విషయం, రతి మగతనాన్ని నిరూపించుకోవడానికి ఒక సవాలుగానో, పరీక్షగానో భావించవద్దు. స్త్రీ విషయంలో కూడా, రతి స్త్రీత్వానికి మాత్రమే గుర్తు కాదు. రతి స్త్రీపురుషులిద్దరూ ఏకమై చేసుకునే ఒక ఉమ్మడి కార్యం. ఒకరికొకరు పారవశ్యాన్ని అందిపుచ్చుకునే ఒక చర్య. మీ శరీరాన్ని, మనసును ఆరోగ్యంగా ఉంచుకుంటూ లైంగిక భంగిమల్లో రతి చేయ



డానికి ఈ యోగాసనాలు వేస్తూ రతిలో పాల్గొంటే ఇది మీ మధ్య ప్రేమానుబంధాన్ని పెంపొందింపచేస్తుంది.

వివిధ రకాల భంగిమలు, వ్యాయామాలు అనేక జీవ కేంద్రాలను ఎంతగా ఉత్తేజపరుస్తాయో ఇంతవరకూ తెలుసుకున్నారు. ఇప్పుడు ఈ భంగిమలనే మీ రతిక్రీడకు ఉపయోగించుకోవడమెలాగో తెలుసుకుంటారు. ఈ రతిభంగిమలలో ఉండే రసరమ్యతను ఆస్వాదిస్తూ సాధన చేయండి.

## సమస్యలు సమాధానాలు

**నాకు సెక్సు చేయడం అంటే చాలా ఇష్టం ! నా సమస్య ఏమిటంటే, ఇంత ఆసక్తి వున్నప్పటికీ సెక్సులో పాల్గొనేటవుడు వెంటనే వీర్య స్ఖలనం జరుగుతోంది. దీనికి నేను ఏం చేయాలి ?**

సెక్సులో ప్రేరణ స్థితి, సంయోగస్థితి, స్ఖలన స్థితి వుంటాయి. ప్రేరణ స్థితిలో మానసికంగా పొందిన ప్రేరణను బట్టి అంగ స్థంభన వుంటుంది. కొంతమందిలో అంగం స్థంభించిన వెంటనే అంగ ప్రవేశం చేయడం వల్ల ఉత్కంఠ కారణం చేత త్వరగా స్ఖలనం పొందే అవకాశం వుంటుంది. నీ విషయంలో సెక్సు అంటే చాలా ఇష్టం అంటున్నావు. ఆ ఇష్టం కారణంగా ఎక్కువ ఎక్సయిట్ కావడం వల్ల వీర్యస్ఖలనం ముందుగా ఏర్పడవచ్చు. నువు ఈ మధ్యనే పెళ్లి చేసుకుని వుంటే, ఈ స్ఖలన సమస్య కొంతకాలానికి అదంతటదే తగ్గిపోతుంది. ఉత్కంఠను నియంత్రించుకుంటూ, రిలాక్స్‌డ్‌గా సెక్సు చేయడం ద్వారా, స్ఖలన వ్యవధిని పెంచుకోవచ్చు. ఐనప్పటికి, అంగప్రవేశం కాగానే, స్ఖలనం ఏర్పడుతున్నట్టయితే, కొన్ని రకాల శారీరక వ్యాయామాలను చేయడం ద్వార శీఘ్రస్ఖలనాన్ని అరికట్టవచ్చు. దగ్గర్లో వున్న సెక్సాలజిస్టును సంప్రదించాల్సి వుంటుంది.

★★★

**నాకు పధ్నాలుగేళ్ల వయసునుండి హస్త ప్రయోగం అలవాటయ్యింది. ఐతే నేను గమనించిన అంశం ఏమిటంటే, నేను హస్తప్రయోగం ఎక్కువగా చేసుకుంటున్న దశలో నా ముఖం మీద మొటిమలు రావడం ఎక్కువయ్యింది. ఎంత ఎక్కువగా అంటే నా ముఖం అంతా మొటిమలతో నిండి పోయేది. నేను హస్త ప్రయోగానికి విరామం ఇచ్చినవుడు మొటిమలు కూడా మాయమయ్యేవి. హస్తప్రయోగం ఎక్కువ కావటం వల్ల మొటిమలు వస్తాయా... అందుకు ఏ రకమయిన చికిత్స పొందాలి చెప్పగలరు.**

లైంగిక తృప్తికోసం హస్త ప్రయోగం చేసుకోవడం వల్ల ఏ రకమయిన హాని కలగదు. ఐతే ముఖం మీద మొటిమలకు టీనేజి ఒక కారణం కావచ్చు. చిన్న వయసులోనే లైంగికాలోచనలు చేయడం కూడా మెదడులో హార్మోనుల ఉత్పత్తికి దోహదపడవచ్చు. నీ ఆహారవుటలవాట్లను మార్చుకుని కొవ్వు పదార్థాలను తక్కువగా తిను. అలాగే ప్రతిరోజు మంచినీళ్లు ఎక్కువగా తాగు. ప్రయోజనం కన్పించవచ్చు.



**విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ**

ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీగ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

**08051768266, 09708054912, 08986128295**

## తెలుసుకోండి 'లా'

# కోర్టులో హాజరు కావలసిందే...



నేను ఒక జెడ్.పి.హెచ్.పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశాను. అప్పుడు నా దగ్గర సర్వేశ్వరరావు అని ఒక టీచర్ తన జీతానికి మించి అప్పులు చేశాడు. విషయం కోర్టు వరకు వెళ్ళింది. అతనికి అప్పు ఇచ్చిన ఒక వ్యక్తి సర్వేశ్వరరావు రిటైర్‌మెంట్ అవుతున్నాడు అని ముందుగానే గ్రహించి రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్‌ని జప్తు చేయాలని కోర్టు నుంచి అర్డరు పొందాడు. దావాలో నన్ను గార్నిషిగా పేర్కొన్నాడు. ఆ కోర్టు చాలా దూరం కావడంతో స్వయంగా హాజరు కాలేక నేను పూర్తిగా మా శాఖకు చెందిని న్యాయవాది మీదనే ఆధారపడ్డాను.

మా న్యాయవాది నిర్లక్ష్యం వలన దావాలోని క్లెయిమ్ రుసుమును నన్ను కట్టమని కోర్టు ఉత్తర్వుజారీ చేసింది. నాపై ఎగ్జిక్యూషన్ ప్రోసిడింగ్స్ మొదలు పెట్టారు. మా శాఖ వారు నా రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్‌లో ఆ రుసుమును (క్లెయిమ్ రుసుము మొత్తము) విడుదల చేయకుండా ఆపేశారు. నేను ఇదే విషయాన్ని అడిగితే మీరు కోర్టుకు హాజరు కాకుంటే మేము ఏం చేయగలం అంటున్నారు. మా శాఖ అధికారులు, నేను విద్యావంతుడినే అయినా కోర్టు వ్యవహారాలు వాటి తీరు తెన్నులు నాకు తెలియవు. నా డబ్బు దాదాపుగా 2 లక్షలు ఆగి పోయింది. ఈ వయసులో మరొక ఊళ్లోని కోర్టు చుట్టు తిరగలేను. ఇప్పుడు నాకు న్యాయ పరిష్కారం తెలుపగలరు!

– పాపరాజు, హైదరాబాదు

మీ శాఖకు సంబంధం ఉన్న న్యాయవాది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మీ శాఖ మీ బెనిఫిట్స్ ఆపడం అన్యాయం. మీ శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి కేసులో సక్రమంగా ప్రాతినిథ్యం వహించేటట్లు చూసుకోండి. గార్నిషిగా మీ బాధ్యత మీ విభాగంలోని హోదాని బట్టి వచ్చింది. కాని మీ వ్యక్తిగతం కాదు కదా! కాబట్టి మీ శాఖ ఆవిధంగా చేతు లు దులుపుకోవడానికి వీల్లేదు. మీరు విసు గు చెందాను అంటున్నారు కాబట్టి. ఆ ఊళ్లో (క్లెయిమ్ రుసుము మిమ్మల్ని కట్టమని ఉత్తర్వు జారీ చేసిన కోర్టు ఉన్న ఊరు) మీ తరుపున వాదించడానికి ఒక మంచి లాయర్‌ను నియమించుకోండి. ఇక కోర్టు విచారణలో ఒక్కొక్కసారి వాదులు, ప్రతివాదులు ప్రత్యక్ష్యంగా హాజరు కావల్సి ఉంటుంది. న్యాయవాదిని నియమించుకున్నప్పటికీ కొన్ని సందర్భాల్లో స్వయంగా హాజరుకావాలి. ఉదాహరణకు సాక్ష్యం చెప్పవలసి రావడం వంటి సందర్భాల్లోనన్నమాట. ఇక పిటీషన్‌ను గతంలో ఏమి జరిగింది. గత న్యాయవాది ఏమి నిర్లక్ష్యం చేసింది. అప్పీలు లేక రివిజన్‌లలో మీ కేసులో దేనికి అవకాశం ఉందో సదరు డాక్యుమెంట్లను స్వయంగా పరిశీలించిన లాయర్ నిర్ణయించడం మంచిది. కాబట్టి లాయర్‌ను నియమించుకుని వారు చెప్పినట్లు వారి సలహా మేరకు మీకు న్యాయం జరగడానికి అవకాశం ఉంది.

★★★

నా పేరు శ్రీకాంత్. నాపై ఒక వ్యక్తి చెక్కు బౌన్స్ కేసు పెట్టాడు. నాకు కోర్టు నోటీస్ ఇచ్చినారు. దానిని నాకు తెలిసిన న్యాయవాది కి ఇచ్చాను. ఆ న్యాయవాది తరువాత సెల్ బంద్ చేసుకొన్నాడు. ఎప్పుడు పోయినా కలవడం లేదు. ఒక రోజున ఇంటికి పోలీసు నీపై వారెంటు ఉన్నది పోలీసు స్టేషన్‌కు రమ్మన్నాడు. వెంటనే తెలిసిన ఎస్సైతో చెప్పించుకొన్నాను. వదిలిపెట్టి కోర్టులో వారెంటు లేకుండా, న్యాయవాదిని కలిసి చేసుకొమన్నారు. నాకు తెలియలేదు. పరిష్కారం తెలుపగలరు.

–శ్రీకాంత్, షాద్‌నగర్.

నీ న్యాయవాది కలవనిచో వేరొక న్యాయ వాదిని కలిసి కేసు నెంబరు కోర్టు వివరాలు ఇస్తే అతని వారెంటు రికాల్ 70 (2) క్రిమినల్ ప్రొసీజర్ కోడు ప్రకారం ఏదైనా ఒక కారణం చూపించి పిటిషన్ జడ్జి ముందు పెడితే తప్పక రికాల్ అగును. తరువాత ప్రతి వాయిదాకు నీవు తప్పని సరిగా కేసుకు హాజరు కావాలి. అదే విధంగా ఎప్పుడూ న్యాయవాది సలహా పాటించగలరు.

★★★

తూర్పుగోదావరి జిల్లా లోకల్ నాన్ లోకల్ గొడవలు ముఖ్యంగా ఉపాధ్యాయ భర్తీలో చాలా చోటు చేసుకుంటున్నాయి. తాజాగా 2008 సంవత్సరంలో డిఎస్‌సి ఎస్‌జిటి నియామకాలలో తూర్పు గోదావరి జిల్లాలో ఉండి చదివిన వారికి పక్కనే ఉండి చదివిన వాళ్లకి నివాసం మరియు స్థానికేతర సమస్య ఏర్పడింది. అయితే ఒక వర్గం వారి కథనం ప్రకారం తల్లి దండ్రులు ఉంటే రవాణా సౌకర్యం లేని పక్షంలో వేరే చోట వుండి చదివిన పిల్లలకు తల్లిదండ్రుల స్థానికమే వర్తిస్తుం



దని ఎపి ట్రిబ్యునల్7సి అనే నిబంధన ప్రకారం చెప్పిందంట. అసలు ప్రభుత్వం ట్రిబ్యునల్ ఉత్తర్వులు పాటించకపోతే మనం ఏం చేయాలి?

– బి.శంకరరావు, టీచర్, పిఠాపురం

లోకల్ నాన్ లోకల్ గొడవల గురించి ఇంతకు ముందే చాలా సార్లు చెప్పడం జరిగింది. విద్యార్థి విద్యాభ్యాసం అంటే పై చదువులు ఎక్కడైనా ఏ రాష్ట్రంలోనైనా చదవుకునే అధికారం వుంది. అక్కడ చదివినంత మాత్రాన అతను అక్కడ లోకల్ కాదు. తల్లి దండ్రులు స్థానికంగా ఎక్కడైతే వుంటారో విద్యార్థి జన్మ స్థలం ఎక్కడ వుంటుందో అది స్థానికం. అని మన ప్రభుత్వ ట్రిబ్యునల్ ఎన్నో విధాల చెప్పాయి. ఇప్పుడు అలాంటి సమస్య ఏర్పడినప్పుడు దాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని అపాయింట్ మెంట్ ఆపీసర్ మీద హై కోర్టులో కేసు వేసుకోవచ్చు.

జి. బాల బ్రహ్మాచారి
బి. కామ్ ఎల్.ఎల్.బి
సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్
ఫోన్: 9553908959, 9391163502



# ఈ వారం కథ

# గెలుపు

*(గతవారం తరువాయి)*

'అదంతే బాబు.. బంధం అలాంటిది' అనిన పెద్దాయన వంక చూస్తూ.. 'అదే బాబు.. రిక్షాకు ప్యాసింజర్‌కు వున్న బంధం..' మూతికున్న గుడ్డ సవరించుకొంటూ అన్నాడు. 'సర్లే.. మా ఇల్లు చూసావా ఇంతకూ...? పెద్ద మేడ.. తాగాడు కదాని.. పూరి గుడిసె చూపి. ఇది మీ ఇల్లని ఫూల్‌ని చేయద్దు' ఈ సారికి కాస్త కోపంగా అన్నాను. 'కాదు బాబు పొరబడుతున్నావ్.. ఇది మీ ఇల్లే.. దిగు' పెద్దాయన మాటకు నాలో ఓపిక నసించింది. 'పెద్ద వాడివి కదాని.. ఇందాకట్నుంచి మర్యాదిస్తుంటే.. వెటకారమాడతావా..?' అంటూ రిక్షా దిగి తాగిన మత్తులో పెద్దాయన చెంపమీద ఒక దెబ్బ వేయగానే..మూతికి చుట్టుకున్న తువాలి(కండువా) జారిపోయింది. అంతే నా గుండె మోకాళ్ళలోకి జారిపోయింది. ఆ పెద్దాయన ఎవరో కాదు మా నాన్న. కొట్టిన దెబ్బకు నాన్న చెంప ఎర్రగా కందిపోయింది. ఈ షాక్‌లో తాగింది మొత్తం దిగిపోయింది నాకు. ముఖానికి గుడ్డ కప్పుకుని వుంటే ఎవరో అనుకున్నాను. స్వయానే నాన్నేనన్ను మోసుకొచ్చాడని తెలిసాక, నాలో బాధకు అంతులేకుండా పోయింది.

ఆ క్షణాన ఏమీఅర్థం కాలేదు నాకు. చూస్తూ నిలబడి పోయాను. నోరు పెగల్లేదు. నాకు.. రోజూ పట్టుచీర కట్టి దర్జాగా తిరిగే అమ్మ దర్బారు నా వల్లనే ఈ రోజుకు అనిగిపోయింది. పాత చీర కట్టుకుని, పూరిం టి పంచన దిగాలుగా నిలుచున్న అమ్మను చూసి, నా గుండె తరుక్కుపో యింది. నాన్న వైపు తిరిగి తలదించు కున్నాను.

'తలదించుకోవల్సింది నువ్వు కాదు బాబు మేము.. కొడుకు పై చదువులు చదివి.. గొప్ప ఉద్యోగం సంపాదించి.. మూడు పూటలా కాస్త తిండి పెడతాడనుకున్నాము. ఇలా నోటి కాడ ముద్దను లాగేస్తాడనుకోలేదు. తల్లిదండ్రులు అమాయకుల్లే అనుకొని మాయ చేసావు. మాది అమాయకత్వం కాదు బాబు నమ్మకం.. ఒక్కగానొక్క కొడుకువు కదా.. అందుకే అపారమైన నమ్మకం. ఈ నమ్మకం వమ్ము అవుతుందని కలలో కూడా అనుకోలేదు.

'నాన్న డబ్బులు కావాలి' అంటే రెక్కలు ముక్కలు చేసి మనియార్డర్ చేశాను. అందరూ సెల్‌ఫోన్ వాడుతున్నారంటే.. అది తీయించాను. నా కొడుకు అందరిలో మేటిగా వుండాలని బోలెడు బట్టలు తీయించాను.



ఉన్న ఆస్తులు అమ్మి లక్షలు.. లక్షలు డొనేషన్లు కట్టాను. ఇంజనీరు చదువుకు వున్న ఇల్లు కూడా అమ్మేసానురా.. చివరికి మిగిలింది ఈ రిక్షానేరా.. అక్కడ నువ్వు గ్యాంగులు కట్టి.. ర్యాగింగులు చేస్తూ.. థర్నాల్లో పాల్గొంటూ.. పబ్బులు పబ్బాలంటే అమ్మాయిల్ని వెంటేసుకుని, ప్రేమా దోమంటూ.. తిరిగితే పాపం కన్నవారు... వాళ్ళ ప్రేనంతా నీపై దారపోసి. ఒక్క పూట తిని, మీకు మూడు పూటలు పెడతార్రా.. పెడతారు..' అంటూ నాన్న కళ్ళల్లో నీళ్ళు తుడుచుకుంటూ రిక్షా వద్దకు వెళుతుంటే నా గుండెల్లో బాధ కన్నీళ్ల రూపంలో బయటికి తన్నుకొచ్చింది.

వెళ్ళి నాన్న పాదాల మీద పడ్డాను. 'నన్ను క్షమించునాన్న.. నా వలన వున్న ఆస్తులన్నీ కరిగిపోయాయి. కన్నుయ మిన్ను గానకుండా.. విచ్చలవిడిగా కాలం వృథా చేస్తూ.. చదువు మాని చిల్లరగా తిరిగినందుకు దేవుడు నాకు మంచి చాస్తి చేశాడు' అంటూనే అమ్మ దగ్గరికి వెళ్ళాను. కండపుష్ఠితో ఆరోగ్యంగా వుండే అమ్మ ఒట్టి కట్టెలా తయారైంది.

కన్నవారి పరిస్థితి చూసి, కన్నుల్లో నీరు ఆగలేదు. "అమ్మా.. మిమ్మల్ని నేను బాగా చూసుకుంటాను. రిక్షా నేనే తొక్కి సంపాదిస్తాను. చిన్నప్పుడు నాన్న చెప్పిన మాట గుర్తుందమ్మా.. ఇక నుండీ దాన్ని అక్షరాలా పాటిస్తాను. ఇంటి పట్టునేవుండి చదివి.. చదువును గెలుస్తాను. రిక్షా తొక్కుతూ.. జీవితాన్ని గెలుస్తాను.. మీకు కావల్సింది 'గెలుపు' దాన్ని నేనే సాధిస్తాను. ధైర్యంగా వుండండి' అంటుండగానే.. నాన్న నా భుజం తట్టి పైకి లేపి, ముఖంలో ఆనందాన్ని వ్యక్తపరచగానే నాలో ధైర్యం పుంజుకుంది.

కానీ నేను కోరుకునేది ఒక్కటే.. ప్రతి విద్యార్థీ వ్యసన పరుడు కాకుండా.. ప్రేమలో మునికి, కన్నవారి ఆశయాల్ని నట్టేట ముంచకుండా.. చదువుపై ఆసక్తి చూపి గెలుపును ఆస్వాదించాలి.. గెలుపును సాధించాలి.

– నరెద్దుల రాజారెడ్డి,గోరంట్ల,
అనంతపురం జిల్లా
ఫోన్ : 9502000094

*(గతవారం క్రైంస్టోరీ తరువాయి)*

నేను ఎలాగైనా కొట్టేయాలని అర్ధరాత్రి వేళ ఇంట్లో దిగాను. రజనీకి కత్తి చూపినా బెదర కుండా నాతో పెనుగులాడింది. అరవడానికి ప్రయత్నించింది. మద్యం మత్తులో ఏమి చేస్తున్నా నాకు కరెక్టు అనిపించి పొడిచేసాను. నన్ను తోసేసి ల్యాండు ఫోన్‌లో నన్ను రక్షించండి అని అరవసాగింది. నేను ఆమె చేతిలో ఫోన్ లాక్కుని నేనే చంపుతున్నాను. ఎలా రక్షిస్తావో రక్షించు అని అరిచి చెప్పి డిస్ కనెక్టు చేసాను. తీరా ఆమె మాట్లాడింది అని నాకు తెలియదు. ఈ కానిస్టేబుల్ రేణుకకు ఎప్పుడో ఒకసారి విన్న నా గొంతు గుర్తుకు రావడం చాలా ఆశ్చర్యమనిపించింది' చెప్పి ముగించాడు.

శ్రీకర్‌ను చీకటి గదిలోంచి వెలికి తీసారు. అప్పటికి అతడు ఒక నిజాన్ని చెప్పాడు. 'సార్! వాస్తవానికి రజనే నన్ను ప్రేమించింది. ఏదో ఒకసారి నిన్ను చంపేస్తాను అని సర దాగా అన్నాను. ఆమె చాలా సున్నిత మనస్కు రాలు. నాతో నెలరోజులు మాటలు మాను కుంది. ఇంతకుమించి మా మధ్య చంపుకునే గొడవలు లేవు సార్!' అని నీరసంగా చెప్పాడు.

జోసఫ్ అతడిని అదోలా చూసి చేయి రోడ్డు వైపుకు చూపించి 'ఇక నువ్వు వెళ్ళొచ్చు. కలలో కూడా ఎవరికి చంపు తాను, పొడుస్తాను అని హెచ్చరికలు చేయకు ఇలా చావుదెబ్బలు తింటావు.'

రేణుకలో ఉన్నది మానసికమైన మెరుపు. అలాంటిది వేలల్లో ఒకరికి ఉంటుంది అని సైకియాట్రిస్టు చెప్పగా ఇనస్పెక్టర్ జోసఫ్ తెలు సుకున్నాడు.

– యర్నాగుల సుధాకరరావు
సెల్: 9985265313

నిజం It's True CRIME STORY

# ఆ ఇంట్లో హంతకుడు

నడిరోడ్డు మీద నిలబడున్నాడు అమర్ (43) ఎవరికోసమో ఎదురు చేస్తున్నాడు. సరిగ్గా అతడి చేరువలోకి వచ్చాడు జగన్ (29) అతడి దృష్టి అమర్‌పైనే ఉంది. జనాలు రోడ్ల మీద బిజీగా అటు ఇటు తిరుగుతున్నారు.

ఇక్కడే అమర్‌ను కూల్చాలి. లేకుంటే మరి దొరకడు. ఎవరి కోసమో చూస్తున్నాడు. రోడ్డ పక్కనే కారాపాడు. ఇంతకంటే మంచి అవకాశం దొరకదు అని పక్కగా వెళ్ళాడు.

అమర్ గుడ్లప్పగించి టెన్షన్‌గా వస్తున్న జగన్‌తో 'నీవు జగన్‌వే కదూ ఎప్పుడు జైలులోం చి వచ్చావు? నా వద్ద పని చేస్తావా?' అని  అడిగాడు. అంతే జేబులోంచి పిడికత్తి తీసి సర్రున అమర్ పొట్ట వద్ద తిప్పాడు. పొట్ట చీరుకుపోయి భళుక్కున ప్రేగులు వేలాడిపోయాయి. 'బాప్‌రే మైమర్‌గయారే మైమర్‌గయా' అని పెద్దగా అరిచాడు అమర్. కిందపడుతున్న అమర్‌పై మరో కత్తి వేటు వేశాడు. ఆ వేటు తప్పింది. నేలమీదకి జారిపడిపోయి విలవిలలాడిపోసాగాడు. అక్కడ జనాలు పట్టుకోండి ఖూనీ చేసాడు అని అరుస్తూ వచ్చారు.

జగన్ వెనుదిరిగి పరుగెత్తాడు. అతడి వెంటపడ్డారు జనాలు.

రోడ్డుపక్కనే ఉన్న అమర్ కారులోంచి డ్రయివర్ వచ్చి లేవనెత్తబోయాడు. అప్పటికే అమర్ చనిపోయాడు.

అమర్ హత్య వార్త క్షణాల్లో పట్టణమంతా వ్యాపించింది.

జగన్ అనే గూండా చంపేసాడని కూడా కోడైకూసింది. జనాలచే తరిమివేయబడిన జగన్ సరూర్ కాలనీలో మరి కనిపించకుండా పో యాడు. పోలీసులు ఆ కాలనీ అంతా జల్లెడపట్టారు. అతడి ఫోటోని లోకల్ ఛానెల్‌లో ప్రదర్శించారు. కాలనీలో దొరకని జగన్ కోసం ఊరూ వాడా వెతుకులాట ఆరంభమయ్యింది.

జగన్ కాలిపిక్కల్లో శక్తి ఉన్నంత మేరకు పరుగెత్తి తలుపులు వేసిన ఒక ఇంటి ప్రహరీవాల్‌లోకి దూకేసాడు. మొక్కల మాటున కుక్కిన పేనయ్యాడు.

జనాలు అరుచుకుంటూ ఆ రోడ్డులో దూసుకుపోయారు. ఇలా జనాలు రియాక్ట్ అవుతారనుకోలేదు. కనిపిస్తే చావగొట్టి పోలీసుల ముందు పడేస్తారు కాబోలని అలాగే నేలను కరుచుకుని కళ్ళు మూసుకుని సేద తీరాడు.




మెల్లగా ఆ ఇంటి గొట్టం పట్టుకుని మీదకు పాకాడు. పై అంతస్తులోకి చేరాక తెలిసింది. ఆ ఇంటికి ముందు వెనుక తలుపులు వేసారు తప్పితే మిగిలిన తలుపులు వేయలేదు. వెంటనే గలాయించి తిరిగాడు పెద్ద ఇల్లు. కిచెన్‌లోకి వెళ్ళి బిస్కెట్లుంటే తిన్నాడు. బీరువాలో మద్యం సీసా చూసి రెండు పెగ్గులు వేసాడు. చెవులకు పోలీస్ వాన్ సైరెన్ వినిపించింది.

కాలనీ గాలిస్తున్నారు. లోపలికి వచ్చాక కదా మనం ఏం చేయాలో అని నింపాదిగా కిటికీ సందులోంచి చూసాడు. ఇంటి ఆవరణలో పెట్రోలింగ్ పోలీసులు గుచ్చి గుచ్చి చూసి మరీ వెళ్ళారు.

అప్పటికే రాత్రయ్యింది లైట్లున్న వేసుకోలేని స్థితిలో తనున్నాడు.

ల్యాండ్ ఫోన్ మోగింది. రిసీవర్ ఎత్తలేదు.

పోలీసులకు ఇలాంటి తెలివితేటలు చాలా ఎక్కువగా ఉంటాయి అని ఆ వైపు చూడలేదు. అదేపనిగా ఐదారుసార్లు రింగ్ అయింది. చెవులు బద్దలవుతున్నా పట్టించుకోలేదు. ఎవరైనా లోపల ఉంటే ఎత్తకపోరు అని పోలీసుల వేటలో భాగం అని జగన్ గుర్తించాడు.

అయితే సన్నని మూలుగులు వినిపించేసరికి జగన్‌కు గుండెల్లో చల్లగా అయ్యింది. పక్కగదిలో వినిపిస్తోంది. మెల్లగా తడుముకుంటూ వెళ్ళాడు. తన సెల్ వెలుగులో చూసాడు. బెడ్‌రూమ్‌లో కట్టివేసిన ఒక స్త్రీ కనిపించింది. ఆమె బెడ్ మీద నుంచి జారి పడి ఉంటుంది. నుదురు చిట్లి రక్తం నల్లగా పేరుకుపోయింది.

లేవనెత్తాడు. మూలుగుతోంది తప్పితే ఆమెకు తెలివిలేదు. కట్లు విప్పాడు. ముఖంపై నీళ్ళు జల్లాడు. నీళ్ళు పట్టించాడు. మగతగా నీ ళ్ళు తాగింది. మెల్లిగా భుజానికి ఎత్తుకుని పెర టి తలుపు తీసుకుని చీకటిలో నక్కి నిలబడ్డాడు. రోడ్డు మీద ఆటో ఆపి ఎక్కించాడు. ఆమె ఒంటి మీద నగలు అన్నీ తీసేసుకుని ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్చి ఐసియులోకి వెళ్ళాక వారు ఇచ్చిన బిల్లు కట్టేందుకు ఆమె నగ ఒక టి కౌంటర్‌లో ఇచ్చాడు. వారు అలా కూర్చోమని చెప్పి రహస్యంగా పోలీసులకు వేగు అం దించారు. బాత్‌రూమ్‌లోకి వెడుతున్నానని చెప్పి జగన్ తప్పించుకుని పారిపోయాడు.

పోలీసులు వచ్చాక ఆ నగ ఇచ్చింది జగనే అని తెలుసుకుని మరోసారి పట్టణమంతా జల్లెడ పట్టారు. ఇంతకీ ఎవరామె అని వాకబు చేసారు. జగన్ చేతిలో హత్య గురైన

అమర్ రెండో భార్య. ఆమెతో అమర్‌కు సరిప డక అలా కట్టిపడేసి ఆమెకు ఓవర్‌డోస్‌లో మత్తు ఇంజక్షన్ ఇచ్చేయడంతో ఆమె చావా ల్సింది కానీ ఎందుకో బతికి బట్టకట్టింది. ఆ మెను ఎందుకు వదిలించుకోవాలనుకున్నాడో ఆమె తెలివి వచ్చాక మొత్తం పూసగుచ్చింది.

అమర్ నేరగాడు. అతడి ఆస్తులు నేరాలతో గడించినవే. నలుగురైదుగురు భార్యలు న్నారు. అందులో నేను కూడా ఉన్నా. ఈ మధ్య నన్ను వదిలించుకోవడానికి ఎన్నో ప్లాన్లు వేసాడు. ఇ ప్పుడు నేనుంటున్న ఇల్లు నాకిచ్చేసి విడిపోదామన్నాను. అందుకు ఒప్పు కోక నాకో ఇంజక్షన్ ఇచ్చి కట్టిపడేసాడు. నేను చస్తే ఆ ఇంటి వెనుకనే నా శవాన్ని పాతించే యాలనుకున్నాడు. ఎ వరో నన్ను తెచ్చి ఇక్క డికి నా ప్రాణాలు రక్షించారు.

ఆ పోలీసులు ఆ రక్షించిందెవరో చెప్పారు. ఆమె ఆశ్చర్యపోయింది. ‘ నా క్రిమినల్ హస్బెండ్ మర్డర్ అయిపోయాడా? ఎంత గుడ్‌న్యూస్! ఆ చంపినవాడే నన్ను రక్షించాడా? వాటె వండర్!’ అని అంత నీర సంలో కూడా నవ్వింది.

‘జగన్‌ను అరెస్టు చేసారా? నేను బెయిల్ ఇస్తాను.’

‘వాడు మర్డరర్ వాడికి బెయిల్ ఇస్తావా? ఇంతవరకు ఒక దాదాలాంటి వాడితో ఉన్నా వు. ప్రాణాల మీదకు తెచ్చుకున్నావు. ఇప్పుడే మో మరో హంతకుడికి బెయిల్ ఇస్తానంటా వా?’

‘నా ప్రాణదాత జగన్‌కు ఏమి ఇచ్చి నా రుణం తీర్చుకోగలను?’

పోలీసులు గుటకలు మింగారు. జగన్ కోసం వెతుకులాటలో పడ్డారు. మరుసటి రోజు పత్రికల్లో కథనాలు చదివి జనాలు నివ్వె రపోయారు. ఇలాంటివి జరుగుతాయా అన్నం తగా నేరగాథ ఉన్నందున పదేపదే చదివారు. ఆసుపత్రికి వచ్చి అమర్ రెండో భార్యను చూసి పోయారు. ఆమె మీడియాలో జగన్ నా ప్రాణదాత అని చెప్పడంతో జనాలు అయోమయంలో పడ్డారు. ఎంతైనా హంత కుడు ఏదో జాలిపడినంత మాత్రాన ఆమె రుణపడతాను అనడం ఎవరికీ నచ్చలేదు.

జగన్ పోలీసులకు దొరక్కుండా ఎక్కడె క్కడో దాక్కున్నాడు.

వారం తర్వాత అమర్ భార్య డిశ్చార్జి అయ్యింది. ఆమె ఇంటికి వెళ్ళిపోయింది. ఈ విషయం కూడా పత్రికల్లో వచ్చింది. జగన్ ఆమె ఇంట్లో తలదాచుకుందామని ఒక రాత్రి వెళ్ళాడు. అక్కడ మాటేసిన పోలీసులు పట్టే సారు. నీకు బెయిల్ ఇస్తానని ఆమె అన్నందు న నువ్వు వస్తావని తెలుసు. అందుకే ఇక్కడ మాటేసాం అని చెప్పారు.

*– యర్రాగుల సుధాకరరావు*
*సెల్: 9985265313*

# శతమానం భవతి



మా బాబు **మౌర్య మణికంఠ దీపక్**

ఇటీవలే (ఫిబ్రవరి 13న) తన నాలుగవ పుట్టిన రోజును అంగరంగ వైభవంగా జరుపుకున్న మా దీపక్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ... ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం జీవించాలని దీవిస్తూ...

**తల్లిదండ్రులు:** లక్ష్మీకుమారి–గిరిబాబు
**మేనత్త:** జాహ్నవి
గ్రా॥ ముడసర్లోవ, విశాఖపట్టణం.



మా చిన్నారి **స్వాతి తేజశ్రీ** ఫిబ్రవరి 22న తన పుట్టిన రోజును జరుపుకుంటోంది. మా చిట్టి తల్లికి ఇవే జన్మదిన శుభాకాంక్షలు. సూర్య పాఠకులు కూడా మా చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు అందజేస్తారని ఆశిస్తూ...

**తల్లిదండ్రులు:** కె. అనురాధ–గంగాధర్ రెడ్డి
**నివాసం:** మద్దిలపాలెం, విశాఖపట్టణం, ఆంధ్రప్రదేశ్



మా చిన్నారి **అమృత వర్షిణి** తన మొదటి పుట్టిన రోజును జరుపుకుంటోంది. మా చిట్టి తల్లికి ఇవే జన్మదిన శుభాకాంక్షలు.
సూర్య పాఠకులు కూడా మా చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు అందజేస్తారని ఆశిస్తూ...

**తల్లిదండ్రులు:** లత, నరేంద్రసాగర్
**అత్త–మామలు:** లావణ్య–మహానంది, హేమలత– వెంకట్ రాముడు, రాధ–శ్రీశైలం, **నివాసం:** ప్రేమ్‌నగర్, హైదరాబాదు



మా పాప
**చి॥ శ్రియ**
15-02-2011 రోజున పుట్టినరోజు జరుపుకున్న శుభసందర్భంగా ఆశీస్సులు ...
**అమ్మ–నాన్న:** మేడిచర్ల స్వప్న – రవి, **అమ్మమ్మ–తాతయ్య:** శీలా సులోచన – రాజేశ్వర్‌రావు
**మామయ్యలు:** శీలా నాగచందర్ (బ్రూస్లీ), బాలచందర్
రామన్నపేట, వరంగల్.



మా పాప
**చి॥ శ్రీనిజ**
21-02-2011 రోజున పుట్టినరోజు జరుపుకుంటున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
**అమ్మ–నాన్న:** మేడిచర్ల స్వప్న – రవి, **అమ్మమ్మ–తాతయ్య:** శీలా సులోచన – రాజేశ్వర్‌రావు
**మామయ్యలు:** శీలా నాగచందర్ (బ్రూస్లీ), బాలచందర్
రామన్నపేట, వరంగల్.

# సంఖ్యాలజీ

నా పేరు N.DEVARAJU. నా DOB- 9.08.1951. నాకు tension, anxiety ఎక్కువగా వుంటాయి. సలహా ఇవ్వండి.

–N.Devaraju, Hyderabad.

ఎ) Devaraju అనే మీ పేరులో 18వ నంబర్ consonants ఉన్నందువలన మీకు tension, anxiety, quarrels, financial problems ఉంటాయి.. మీరు మీ పేరుని DEVVARAJUగా మార్చుకుని రోజుకి 32 సార్లు 32 రోజులు 5 కోర్సులు రాయండి. Initial 'N' కూడా పేరుతో వాడుకోవచ్చును.

Lucky numbers - 19, 5

Lucky stone - coral (3crts right hand ring or little finger)

★★★

నా పేరు K.Vasundara DOB - 18-11-1972. జీవితంలో ఎదుగుదల లేదు. ప్రశాంతత లేదు. సలహా ఇవ్వండి.

–వసుంధర, తణుకు

Vasundara పేరులో సంఖ్యా శాస్త్రం ప్రకారం 29వ నంబర్ వస్తుంది. ఈ నంబర్ ప్రభావం వలన జీవితంలో ఎదుగుదల వుండదు. ఒక కష్టం తరువాత మరొకటి వచ్చి పడుతుంటుంది. మీ పేరుని VASSUNDARAగా మార్చుకొని రోజుకి 32 సార్లు 32 రోజులు 5 కోర్సులు రాయండి. Initial కూడా వాడవచ్చు.

Lucky numbers - 1, 5

Lucky stone - Yellow sapphire (3crts right hand index finger in gold)

★★★

నా పేరు T.sindhura DOB - 10-03-1970. Numerolory ప్రకారం సలహా ఇవ్వండి?

–Sindhura,Nellore.

sindhura అనే పేరులో i, u, a ఉన్నాయి. ఈ మూడింటిని కూడితే 13వ నంబర్ వస్తుంది. దీన్ని డెత్ నెంబర్ అని కూడా అంటారు. ముంబయి మరియు జైపూర్‌లో బాంబ్ బ్లాస్ట్‌కి ఈ u, i, a vowels ముఖ్యకారణం. మీరు మీ పేరుని SINDHURAAగా మార్చుకుని daily 28 times 28 days 7 courses రాయండి. మీ initial కూడా వాడవచ్చును.

Lucky numbers - 9, 1, 5

Lucky stone - coral (3crts right hand ring or little finger)

★★★

నా పేరు SUNEETHA.K. DOB - 15-5-1974. ఆశించినంత అభివృద్ధి లేదు. సలహా ఇవ్వండి?

–suneetha, kurnool.

suneetha అనే మీ పేరులో ప్రమాదకరమైన 16వ నంబర్ consonants ఉన్నది. దీని ప్రభావం వలన కోపం, tension, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలు, education లో gaps ఉంటాయి. మీరు మీ పేరుని SUNEETHHA గా మార్చుకొని daily 39 times 39 days 5 courses రాయండి. initial 'K' ని వాడకూడదు.

Lucky numbers - 9, 3, 5

Lucky stone - Amethist (3crts right hand ring finger)

★★★

నా పేరు H.SREECHARAN DOB- 4-4-1965. Numerology ప్రకారం సలహా ఇవ్వండి.

- Sreecharan, Nellore

Sreecharan అనే మీ పేరులో 12వ నంబర్ vowels ఉన్నాయి. దీనిని reverse మరియు victim number అని అంటారు. వీరికి జీవితంలో అంతా రివర్సే జరుగుతుంది. మీరు మీ పేరుని SRICHARAN గా మార్చుకుని రోజుకి 23 సార్లు 23 రోజులు 5 కోర్సులు రాయండి. Initial కూడా వాడవచ్చు.

Lucky numbers - 9, 5, 1

Lucky stone - coral

★★★

నా పేరు A.SRIDHAR. DOB- 5.2.1966. జీవితంలో అభివృద్ధి లేదు. Tension, anxiety అధికంగా ఉన్నాయి. సలహా ఇవ్వండి.

-Sridhar, Tirupati

Sridhar అనే మీ పేరులో సంఖ్యా శాస్త్రం ప్రకారం 18వ నంబర్ వస్తుంది. దీని ప్రభావం వలన కుటుంబ కలహాలు, కోపం, tension, anxiety అధికంగా వుంటాయి. మీరు మీ పేరుని SHRIDHARగా మార్చుకుని daily 23 times 23 days 5 cources రాయండి. Initial కూడా వాడుకోవచ్చు.

Lucky numbers - 5, 8

Lucky stone - Diamond.

## బాలకృష్ణ సంఖ్యాలజీ...



బాలనటుడిగా సినీరంగ ప్రవేశం చేసిన బాలయ్య. అంచెలంచెలుగా ఎదిగి తెలుగు చిత్రసీమలో తిరుగులేని హీరోగా కొనసాగుతున్నారు. పౌరాణికం, సాంఘికం అనే తేడా లేకుండా ఏ పాత్ర అయినా అద్భుతంగా పండించగల సత్తా బాలకృష్ణ సొంతం. శతచిత్రాలు పూర్తి చేయడానికి మరో ఆరు చిత్రాల దూరంలో ఉన్న బాలయ్య సంఖ్యాలజీని పరిశీలిస్తే...

బాలకృష్ణ పుట్టినతేది 10-06-1960. అయినందున వీరి బర్త్ నెంబర్ 1. అందువల్ల వీరు పుట్టుకతోనే నాయకత్వ లక్షణాలు కలిగివుంటారు. సృజనాత్మకత, ప్రతిభ వీరికి ఎక్కువగా ఉంటుంది. అయితే వీరి నిజమైన ఫీలింగ్‌ను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ బహిర్గతం చేయరు.

బాలకృష్ణ డెస్టినీ నెంబర్ 5. ఈ నెంబర్ కలవారు సంఘంలో ఎంతో ఉన్నత స్థితికి చేరుకుంటారు. అయితే వీరి ఎదుగుదలను ఎవరైనా అడ్డగించాలని చూస్తే మాత్రం వెంటనే ప్రతిస్పందిస్తారు. తరువాత వీరి ఆవేశాన్ని తట్టుకోవడం కష్టం. బహుముఖ ప్రజ్ఞ, జిజ్ఞాస, మంచి శక్తి వీరి సొంతం.

ఇక బాలకృష్ణ పేరు విషయానికి వస్తే... BALAKRISHNA అనే పేరులో కీ కాంపౌండ్ నెంబర్ 15 ఉంది. ఇది మంచి నెంబర్ కాదు. కనుక వీరి పేరును BAL KRISHNA అని మార్చుకున్నట్లయితే 5వ నెంబర్ వస్తుంది. ఈ నెంబర్ మరింత అదృష్టాన్ని చేకూర్చుతుంది. పూర్తిపేరును NANNDAMURI BAL KRISHNA అని వాడుకున్నట్లయితే సంఖ్యాశాస్త్ర ప్రకారం అన్ని విధాలా బాగుంటుంది.



పి. ఎస్. నెహ్రూ
న్యూమరాలజిస్ట్,

Flat No.G3, Tulip Gardens, Plot No. 32C, Near: M.B.Corp (Image Hospitals), 3rd Right, Image Hospital Lane, MADHAPUR.
Cell: 9392426726
9703335056

# భవిత

డా॥ ఈదుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ – గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com



# రత్నధారణ-సూచనలు



జ్యోతిష శాస్త్రం నమ్మకం మీద ఆధారపడ్డ శాస్త్రం. మనిషి జీవితంలో జ్యోతిషం, వాస్తు రెండిటి ప్రభావం కలిపి ఉంటుంది. ఇందులో జ్యోతిషం శారీరక అంగాలలో కన్ను అయితే వాస్తు దృష్టిలాంటిది. ప్రతివాడి జీవితంలో ఈ రెండింటి ప్రభావాన్ని దాటి ఉండవు. అలాగే రత్న ధారణ కూడా. రత్నాలు ధరించే విషయంలో కూడా కొన్ని అపోహలు ఉన్నాయి. ఫలానా నక్షత్రంలో పుట్టాం కనుక ఈ రత్నం ధరిస్తే మంచిదని భావిస్తుంటారు చాలా మంది. కానీ అది సరికాదు. దానికీ కొన్ని నియమాలు ఉంటాయి. ఈ వారం అవేంటో తెలుసుకుందాం.

1. భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్రాలలో పుట్టాం, మేం శుక్ర దశలో పుట్టాం కనుక 'డైమండ్' ధరించాం అంటారు కొందరు.

2. మాకు ఏలిన నాటి శని జరుగుతోంది అని 'నీలం' ఇచ్చారు. పెట్టుకున్నాం అని మరి కొందరు అంటారు.

3. మొన్నటి దాకా శుక్రదశలో రాహువు అంతర్దశ అని 'గోమేధికం' పెట్టాం, ఇపుడు శుక్ర దశలో 'గురువు' అంతర్దశ అని 'పుష్యరాగం' పెట్టుకుంటాం అని ఇంకొందరు చెప్తున్నారు.

అసలు ఈ విధానాలు సరైనవేనా? ఇలా పెట్టుకున్నా మాకు మంచి ఫలితాలు రావడం లేదని మరికొందరి సందేహం.

శుక్రదశలో పుట్టామని డైమండ్, రాహు నక్షత్రంలో (ఆరుద్ర, శతభిషం, స్వాతి) పుట్టామని గోమేధికం, గురు నక్షత్రాలలో (పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర) కనక పుష్యరాగం, కేతు నక్షత్రాలలో ( అశ్విని, మఖ, మూల)లో పుట్టామని పిల్లి కన్ను రాయి, రవి నక్షత్రాలలో (కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ ) అని కెంపు, శని నక్షత్రాలు (అనూరాధ, పుష్యమి, ఉత్తరాభాద్ర) అని నీలం, బుధ నక్షత్రాలు (ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి) అని పచ్చ, చంద్ర నక్షత్రాలు (రోహిణి, హస్త, శ్రవణం) అని ముత్యం ధరించడం సరైన విధానం కాదు.

ఇంకొందరు 'నవ రత్నాలు' కలిపి ధరిస్తారు. అది కూడా సరైన విధానం కాదు. మనిషి.. మనిషికి జాతకంలో తేడా ఉన్నట్లే సరిపోయే రత్నాలు వేరు గా ఉంటాయి కదా? నక్షత్రాన్ని ప్రధానంగా చేసుకొని రత్నధారణ, దశను ప్రధానంగా తీసుకొని, ఏలిన నాటి శని అని, కుజ దోషం అని... ఇంకా నవరత్న ధారణ వంటివి చేస్తే ఉపయోగం లేదు.

సరిగ్గా తెలుసుకోకుండా పైన చెప్పినట్లుగా నక్షత్రాలను బట్టి, రాశులను బట్టి, దశలను బట్టి, కుజ, శని దోషాలను బట్టి ఎవరికి తోచిన విధంగా వారు రత్నాలు ధరించడం వల్ల మంచి ఫలితాల కన్నా ఇబ్బందులే ఎక్కువ ఎదుర్కొనే అవకాశాలు ఉంటాయి. శాస్త్రంలో తప్పు లేదు. కాని సాధన చేసి చెప్పే వ్యక్తులలో తేడా ఉంటుంది. తాత్కాలికంగా ఏదో రత్నం ఆ సమయానికి చెప్పి ఆ దశ దాటిన తర్వాత మరొక రత్నం చెప్పి... ఇది కాకపోతే అది పెట్టుకో అని జ్యోతిష్కులు చెప్పినా...ఫలితాన్ని అనుభవించాల్సింది పెట్టుకున్న వారే కదా!

సరియైన (మనకి సరిపోయే) రత్నాన్ని ఖచ్చితంగా చెప్పగలిగిన జ్యోతిష్కుని ఎన్నిక చేసుకోవటం కూడా ఒక అదృష్టమే అని చెప్పాలి. మనకి సరైన సమయం వస్తే తప్ప అలాంటి వ్యక్తిని కలవలేం. రకరకాల రత్నాలు ధరించి విసిగిపోయి ఏది పెట్టుకోవాలి, ఏది పెట్టుకోకూడదో అర్థం కాక, ఎవర్ని నమ్మాలో ఎవర్ని నమ్మకూడదో తెల్చుకోలేక విసిగిపోయి, విరక్తి కలిగి, శాస్త్రం మీదనే అపనమ్మం ఏర్పడి, 'అబ్బో చాలామంది జ్యోతిష్కులని కలిశాం, వారు చెప్పిన ఆ రత్నాన్ని ధరించాం. ఈ రత్నాన్ని ధరించాం.. పెద్ద మార్పు ఏమీ లేదు' అని వాపోయే వారి సంఖ్య కోకొల్లలు.

అనేకమంది జ్యోతిష్కులని కలిసి విసుగెత్తిపోయిన వారికి కొన్ని సూచనలు...

★ అసలు నక్షత్రాల ఆధారంగా, దశల ప్రధానంగా, దశలను బట్టి రత్నాన్ని సూచిస్తే పెట్టడం సరియైన పద్ధతి కాదు అని గ్రహించాలి.

★ మీరు పుట్టిన తేదీ, సమయం, స్థలం, ఆధారంగానే జాతక చక్రాన్ని తయారు చేసి దానిలో గ్రహస్థితి ఆధారంగా మీకు 'ఏ విధమైన రత్నాన్ని' సూచించాలి అని తెలిసిన పండితులను మాత్రమే సంప్రదించాలి.

★ దశ, దశకీ రత్నాలు మారటం అనేది నిజం కాదు అని గ్రహించాలి ( అంటే శుక్రునిలో రాహువు అని గోమేధికం.. ఆ తర్వాత శుక్రునిలో గురువు అని 'పుష్యరాగం' అనే మార్పులు చేయకూడదు).

( ఇంకా ఉంది)

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : .............................. పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com



## 20-02-2011 నుండి 26-02-20112

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com

# రాశి-వాసి




## మేషం
అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కార్మికులతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. పుణ్య కార్యములు కొరకు పిల్లల విద్య కొరకు ధనం ఖర్చు చేయుదురు. సమావేశాల్లో ముఖ్య పాత్ర పోషిస్తారు. స్త్రీలకొరకు విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వాహనముల వలన ఇబ్బందులు, వ్యసనములపై ఆసక్తి. అధికారుల ఆగ్రహానికి గురి అవుతారు. అనుకోకుండా ప్రయాణం చేయవలసి వస్తుంది.




## వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

అనుకోని ధనబలం. స్థిరాస్తులపై ఉన్న సమస్యలు పరిష్కారం అయి పెద్ద మొత్తంలో ధనం చేతికి అందు తుంది. గృహ నిర్మాణమునకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. ప్రభుత్వ ఋణం అభిస్తుంది. ఆర్థిక సంస్థలతో జరుపు లావాదేవీలు అభిస్తాయి. స్నేహితుల సహకారం లభిస్తుంది. స్త్రీలతో పరిచయం కలుగును. రహస్యాలు తెలుసుకుంటారు.




## మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఉన్నత విద్య కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాహ విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. వృత్తి యందు హోదా పెరుగుతుంది. ధీర్ఘకాలిక పెట్టు బడులు లభిస్తాయి. స్థిరాస్తులపై ఉన్న సమస్యలు పరిష్కారం అగును. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రముఖల సహకం లభిస్తుంది. అదనపు ఆదాయం అభిస్తుంది. గృహంలో ఖర్చులు ఎక్కువగా ఉంటాయి.




## కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, అశ్లేష

విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. అనారోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయి. పెట్టుబడులపై లాభం వస్తుంది. భార్యతో విరోధం వస్తుంది. ఋణాలు లభిస్తాయి. ఉన్నత విద్యా ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహ నిర్మాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. పుణ్యక్షేత్రములు సందర్శిస్తారు. ఉద్యోగంలో మార్పు కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.




## సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

ధీర్ఘ కాలిక పెట్టుబడులపై లాభం వస్తుంది. యోగా ధ్యా నం వంటి వాటిపై శ్రద్ధ పెరుగుతుంది. పిల్లలకు మంచి అవకాశములు వస్తాయి. మీలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది. ఉద్యోగులకు అధికారుల వలన ఇబ్బందులు వస్తాయి. కుటుంబ సమస్యలు దగ్గరి బంధువులతో విరో దం మనస్సును కలవరపెడుతుంది. మిత్రుల నుండి ప్రోత్సాహం లభి స్తుం ది. స్త్రీలతో పరిచయం కలుగుతుంది.




## కన్య
ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

అనారోగ్య సమస్యలు వేధిస్తాయి. గృహ అవసరాలకు విలువైన వస్తువులు కొంటారు. ఋణ ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబ సమస్యలు వేధిస్తాయి. ఆధ్యాత్మిక కేంద్రాలకు సందర్శిస్తారు. ఉద్యోగస్థులకు అధికారులనుండి వేదింపులు, నమ్మిన వారి వలన ద్రోహం జరుగు తుంది. విద్యార్థులు అతికష్టం మీద అనుకున్న ఫలితాలు సాధిస్తారు.




## తుల
(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. కుటుంబ సభ్యులతో సమస్యలు వస్తాయి. కళారంగంలో వారికి తగిన గుర్తింపు వస్తుంది. శ్రామికులలో ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటారు. అజీర్ణ సంబంధ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఎక్కువగా ప్రయాణములు చేయవలసి వస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. పాత మిత్రులను తిరిగి కలుసుకుంటారు.




## వృశ్చికం
(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

వృత్తి రీత్యా అభివృద్ధి, అదనపు ఆదాయం లభిస్తుంది. పాత బాకీలు వసూలు అవుతాయి. సంతానం గురించి శుభవార్తలు వింటారు. ఇష్టమైన వారిని కలుసుకుంటారు. అనారోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయి. పెట్టుబడులపై ఆదాయం లభిస్తుంది. అదనపు ఆదాయం కొరకు ప్రయత్నం చేస్తారు. పెద్ద వారితో పరిచయం కలుగుతుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. విందు కార్యక్రమాల్లో పాల్గొంటారు.




## ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

శుభ కార్యముల కొరకు ధనం వ్యయం నూతన వస్త్రములు గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. నిరుద్యోగులు చేయు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతోషం కలిగించే వార్తలు వింటారు. అనవసర పట్టుదల వలన వచ్చిన అవకాశములు పోగొట్టుకుంటారు. అనుభవజ్ఞుల సలహాలు స్వీకరిస్తారు. పై అధికారుల నుండి వత్తిళ్ళు వస్తాయి. ఆర్థిక సమస్యలు పరిష్కారం అగును. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి.




## మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

వృత్తి వ్యాపారములు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతోషం కలిగించే వార్తలు వింటారు. సంతానం విషయంలో అభివృద్ధి వస్తుంది. వచ్చిన అవకాశములను ఉపయోగించుకుంటారు. ఇతరుల అసూయకు గురి అగుదురు. పెద్దవారి సహకారం లభిస్తుంది. ప్రభుత్వ ఋణం లభిస్తుంది. ఉద్యోగులకు ఎక్కువ శ్రమ ఉంటుంది. సహనంతో సమస్యలు పరిష్కరిస్తారు. స్థిరాస్థులపై సమస్యలు పరిష్కారం అగును.




## కుంభం
(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

జీవిత భాగస్వామి ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించవసి వస్తుంది. అపనిందలు వస్తాయి. వృత్తి యందు అనుకోకుండా మార్పు వస్తుంది. వృత్తి వ్యవహారములలో అభివృద్ధి కుంటు పడుతుంది. ఆదాయం కన్నా ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. స్త్రీలకు అన్ని విధాల కలిసివస్తుంది. ఆర్థిక సంస్థల ద్వారా ధనలాభం కలుగుతంది. ఇతరులకు చెల్లించవలసిన ధనం చెల్లిస్తారు.




## మీనం
(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధిస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కుటుంబ సమస్యలు పరిష్కారం అగును. అనారోగ్యం నుండి బయట పడతారు. దూర ప్రాంతం నుండి శుభవార్తలు వింటారు. ఉద్యోగస్తులు మానసిక వొత్తిడిని ఎదుర్కోంటారు. ఆదాయం కన్నా ఖర్చులు అధికం. దైవ సంబంధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# చక్కని దాంపత్యానికి వాస్తు

## తూర్పు-పడమర

ప్రతి జంట కలల పంట సంతోషకరమైన సంసారం. చక్కని భాగస్వామితో జీవితం ఎంతో అందంగా... ఆనందంగా.. హాయిగా గడపాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దీనికి వారి వారి అభిరుచులు కలవడమే కాదు.. వాస్తు కూడా అనుకూలించాలి..అప్పుడు వారనుకున్న కలల కాపురం సొంతమవుతుందని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

ప్రతి ఒక్కరు విజయాన్ని సాధించి ప్రశాంతమైన జీవనం గడపాలని కలలు గంటారు. అలా వుండేందుకు చేతనైనన్ని ప్రయత్నాలు చేస్తారు. కానీ అన్నీ విఫలమై బాధాకర జీవితాన్ని గడపుతుంటా రు. ఇంటిలో అడు గుపెట్టగానే ఏదో తెలియని వేదన ఆవరిస్తుంది. లోపలికి వెళుతుండ గానే కొన్ని భావాలు మనసులో మెదలడం మొదలవు తుంటాయి. దూరంగా వున్నప్పుడే ఎంతో సంతో షంగా అనిపిస్తుంది. దూరంగా వున్నప్పుడే ఎంతో సంతోషంగా వుంటాం అన్న ఆలోచనలు కలుగు తుంటాయి. ఎంతసేపూ బయటికి వెళ్ళిపోవాలనే ఆలోచనే కలుగుతూం టుంది. దీనం తటికి కారణం వాస్తు ప్రభావం అని శాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

వుంటున్న ఇల్లు గనుక వాస్తు ప్రకారం అన్ని విధాలా సరిపోకపోతే ఆ ప్రభావం సంబంధాల మీద కూడా పడుతుంది. ఫలితంగా బాధ, సమస్యలు వంటివి వ్యక్తుల మధ్య తలెత్తుతుంటాయి.





పంచభూతాల(భూమి, నీరు, వాయు, అగ్ని, ఆకాశం) అన్నీ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తేనే అన్నీ సమానంగా వుంటాయి. అలాగే ఇల్లు కూడా దాని నిర్మాణం సక్రమంగా వున్నప్పుడే అన్నీ బాగుంటాయి. దాని నుండి కలిగే లాభాలను పొందొచ్చు. పంచ భూతాలు కూడా వేటి పనిని అవి సక్రమంగా నిర్వర్తించాలి. వీటికి నిర్మాణంలో అన్నీ తగిన స్థానాలలో వుండాలి.

ఇంటికి ఈశాన్యం వైపుగా నీటి వనరులను ఏర్పాటు చేసుకోవాలి. ఈశాన్యంలో ఖాళీ ప్రదేశం గనుక వున్నట్లయితే అది సంబంధ బాంధ్యవాలను మరింత బలోపేతం చేస్తుంది. అలాగే ఆర్థిక పరంగానూ చాలా బాగుంటుంది. ఈ దిశ వైపుగా గనుక నీటి వసతి (వికర్ణ రేఖను తగలకుండా వుడాలి) కల్పించుకుంటే అది ఆర్థికంగా ఎంతో మంచిది. ఈ పరిస్థితులు రిలేషన్స్ మధ్య లోనూ అనుకూల వాతావరణాన్ని కల్పిస్తాయి. ఈ దిశలో గనుక అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్‌ను కట్టించుకున్నా సరే మంచిదే. అలా అని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసుకుంటే ఒత్తిడిని ఎదు ర్కోవాల్సి వస్తుంది. ఈశాన్యంలో పూజగదిని నిర్మించుకున్నా మంచిదే.

ఈశాన్యంలో పడక గది వుంటే మాత్రం అది ఎన్నో సమస్యలను కలిగిస్తుంది. అలాగే బాత్‌రూం, కిచెన్ లేదా స్టోర్ రూం గనుక అక్కడ వుంటే అది వ్యక్తుల మధ్య స్తబ్దతను కల్పిస్తుంది. సమస్యలకు కారణం అవుతుంది.

ఆగ్నేయంలో అగ్నికి సంబంధించిన వస్తువులు వుంచొచ్చు. ఈ భాగంలో వంటగది, అలాగే ఎలక్ట్రిక్ సామాన్లు అన్నీ పెట్టుకోవచ్చు. దీని వల్ల ఆహ్లాదకరమైన వాతావరణం ఇంట్లోని వ్యక్తుల మధ్య ఏర్పడుతుంది. ఈ దిశలో నీటి వనరులు వుంచడం సరికాదు. ఒకేచోట నీరు నిప్పు రెండూ వున్నట్లు అవుతుంది. ఇవి రెం డు కలిసి వుండలేవు. ఒకవేళ గనుక ఆగ్నే యం మూల భాగంలో కట్ అయినట్లు గనుక వుంటే బాధలు అనుభవించాల్సి వస్తుంది. మాస్టర్ బెడ్‌రూం ఏర్పాటు చేస్తే ఇక ఎప్పుడూ గొడవలు పడాల్సి వస్తుంది.

వాయువ్యంలో గాలి ఆధారిత వస్తువులు వంటివి వుంచడం శుభపరిణామం. ఒకవేళ గనుక ఈ భాగంలో చివర కట్ అయినట్లు గనుక వుండటం, లేదా ఓపెన్ ప్లేస్ వుంటే గనుక వ్యక్తుల మధ్య కమ్యూనికేషన్ తగ్గిపోతుంది. ఎటువంటి రిలేషన్స్‌కి అయినా ఈ కమ్యూనికేషన్ చాలా ముఖ్యం. వాయువ్యం గనుక పూర్తిగా మూసి వున్నట్లు వుంటే మానసిక వేదనలు తలెత్తుతాయి. ఈ వైపు బాత్‌రూం, లేదా గెస్ట్ రూం ఏర్పాటు చేసుకుంటే ఎంతో స్టెబిలిటీ వుంటుంది. ఆనందంగా వుంటారు.

నైరుతి భూమికి సంబంధించినది. నైరుతిలో గనుక పడక గదిని ఏర్పాటు చేసుకుంటే ఎంతో మంచి జరుగుతుంది. ప్రేమా, అప్యాయతలు మరింతగా పెరుగుతాయి. ఒకవేళ ఈ భాగం పెరిగినా, లేదా కట్ చేసినట్లు వుంటే కష్టాలను, తేడాలను కలిగిస్తుంది. వీటికన్నా స్టోర్ రూంని ఏర్పాటు చేసుకుంటే మంచి జరుగుతుంది. టాయి లెట్, కిచెన్, అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్ వంటివి ఈ వైపు వుండకూడదు. ఒకవేళ వుంటే అవి బంధాలను దెబ్బతీస్తాయి.

ఇంటి మధ్య భాగం(బ్రహ్మస్థానం) ఆకాశానికి సంబంధించినది. ఈ భాగంలో గనుక ఖాళీ ప్రదేశం లేకపోతే అది నామమాత్రపు సంబంధాలను వృద్ధి చేస్తుంది. బాత్‌రూం, వాటర్ ట్యాంక్ వంటివి ఏర్పాటు చేస్తే వ్యక్తులు విడిపోయేందుకు ఇది సాయం చేస్తుంది.

**టిప్స్...**

నైరుతి వైపుగా పడక గది నిర్మించు కోవాలి. ఆగ్నేయంలో వుంచితే సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. తగాదాలు ఏర్పడతాయి.

పడక గదిలో కూడా బెడ్ నైరుతి దిశలో వుండాలి. లోహంతో తయారు చేసిన



వాటికన్నా చెక్కతో చేసిన ఫర్నీచర్‌ని వుపయోగిస్తే మరింత మంచిది.

గదుల్లో గ్రీన్, లేత గులాబి, లేత నీలం రంగులు వేయించు కుంటే ఆహ్లా దంగా వుంటుంది. ఎరుపు రంగును వేయరారు.

ఈశాన్యంలో వంటగది వుండాలి. ముఖ్యంగా వంట గదిలోనూ గ్యాస్‌ను నైరుతి వైపు వుంచాలి. డబ్బును తూర్పు లేదా, ఉత్తరం వైపుగా వుండేలా చూసుకోవాలి. ఇది జీవితంలో చాలా ముఖ్యమైన అంశం.

# భళారే చిత్రం



## హ్యూమ(ర్)నేనిమల్స్

మీకే కాదు...మాకూ తెలుసు ఫ్యాషన్...
జాక్సన్‌లా జావళి పాడతామ్...జాన్సన్ బేబీలవుతామ్...
రాచిలకై ర్యాంపెక్కుతామ్...జైపూరు పాగా కడతామ్...
కొమ్మలన్నీ చూస్తామ్...కొమ్ములనే విసురుతామ్...
డాగ్‌బాయ్‌గా వస్తామ్...పువ్వులనే అందిస్తామ్...
బాక్సింగ్ చేసేస్తామ్...ఫుట్‌బాలాడేస్తామ్...
పిగ్ లెగ్ అడుగులేస్తామ్...ముమైత్‌నే మరిపిస్తామ్...
ఫుల్ సూటేసేస్తామ్...ఫుల్‌గా మిమ్మల్ని ఓడిస్తామ్...

## ఫొటో కామెంట్



### గతవారం ఫొటోకు కామెంట్



ప్రేమతో
రుద్దుతుంటే
పొడవాటి నీ మెడ...
అనిపిస్తోంది
నాకేమో...తలగడ..
అట్టే చేయకుంటే
రగడ...
తినిపిస్తా తీయగా
చెరుకుగడ...
హాయ్..జిరాఫీ...
తాగొద్దామా మరి కాఫీ...

– ఎన్.ఎస్.ఎస్. ప్రణీత్,
సత్తెనపల్లి


మా చిరునామా:

**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com


(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

# సూర్య ఆదివారం

sunday@suryaa.com

27 ఫిబ్రవరి 2011








## నిండు జీవితానికి యోగ్యతా పత్రం

# యోగ



# కంగనాను మిస్ అవుతున్నా...

## - మాధవన్

ప్యాషన్ సినిమాతో తార పథకంలోకి చేరుకున్న నాయకి కంగనా రనౌత్‌కి మాధవన్ వీరాభిమాని అయిపోయాడు. ఆమెపై ప్రశంసల జల్లులు కురిపించేశాడు. వీరిద్దరూ కలిసి 'తను వెడ్స్ మను'లో నటిస్తున్నారు. ఆ సమయంలో ఆమెనుండి ఎన్నో విషయాలను మాధవన్ తెలుసుకున్నారట. వేరే సినిమా షూటింగ్ కోసం కంగన త్వరత్వరగా పూర్తి చేసుకుని వెళ్లిపోవడంతో ఎంతో మిస్ అవుతున్నాని ఫీలవుతున్నాడు. తప్పకుండా ఆమెతో మరో సినిమా చేస్తానని అంటున్నాడు.

'ఆమెతో పని చేయడం ఎంతో ఆనందంగా వుంది. దక్షిణాదిన అన్ని భాషల్లోనూ సినిమాలు చేశాను. తెలుగు, తమిళ్, కన్నడ, మళయాలంలోనూ ఎంతో మంది హీరోయిన్లతో చేశాను. కానీ కంగన లాంటి నటిని చూడలేదు. తను వెడ్స్ మను షూటింగ్ సమయంలో ఆమెకు నేను అభిమానిని అయిపోయాను' అని ఈ హీరో అంటున్నాడు.

'కంగనాతో పాటు పోటీగా నటించేందుకు చాలా ప్రయత్నం చేశాను. కానీ ఆమెతో సమానంగా నటించడం అంటే కష్టమే. మనుషుల్ని ఇట్టే ఆకర్షిస్తుంది. ఎంతో ప్రొఫెషనల్‌గా పనిచేస్తుంది. ఈ సినిమాలో ఎంతో కొత్తగా కనిపిస్తుంది' అని మాధవన్ చెబుతున్నాడు.

'ఒక నటుడిగా ఇంత వరకు ఎంతో మందితో పని చేశాను. కానీ ఆమె లాంటి నటితో చేయలేదు. స్క్రిప్ట్‌కు అనుగుణంగా నటించేందుకు ఎవరైనా ఆసక్తి చూపుతారు. వాళ్ల పని వాళ్లు పూర్తి చేసుకుంటారు. కానీ కంగన అలాంటిది కాదు. అన్నిటిపై దృష్టిపెడుతుంది. అన్నిటినీ దృష్టిలో వుంచు కుని చేస్తుంది. అందుకే మరో సినిమాను ఆమెతో తప్పకుండా చేస్తాను. ఆమెతో కలిసి పనిచేయడం చాలా ఎంజాయ్ చేశాను' అని అంటున్నాడు. మీడియాలో వీరిపై వచ్చిన వదంతులపై మాధవన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ కార్యక్రమంలో కంగన చేసిన పనికి మాధవన్ ఆమె పట్ల ఎంతో కోపంగా వున్నాడు అని వదంతులు వచ్చాయి. వీటికి ఆయన స్పందిస్తూ 'అది నిజం కాదు. కంగన బ్యాంకాక్‌లో షూటింగ్‌లో వుంది. అందుకోసం ఆమె తన క్యారెక్టర్‌కు సంబంధించి షూటింగ్‌ని తొందరగా పూర్తి చేసుకుని వెళ్లిపోయింది. ఆమె వల్ల నేను బాధ పడటం, కోపపడటం కాదు. నిజానికి తనను చాలా మిస్ అవుతున్నాను' అన్నాడు. డైరెక్టర్ ఆనంద్ రాయ్ నిర్మిస్తున్న 'తను వెడ్స్ మను' ఫిబ్రవరి 25న థియేటర్లలో విడుదల కానుంది. ఇదొక రొమాంటిక్ కామెడీ. ఆడ, మగ పరస్పరం ఒకరి పట్ల ఒకరు ఎలా ఆకర్షణకు లోనవుతారు, ప్రేమలో పడటం వంటివి సున్నితంగా చూపించారు. 'చాలా కాలంగా రొమాంటిక్ హీరో అనే ట్యాగ్ నన్ను వెంటాడుతూనే వుంది. ఇందుకు నా డైరెక్టర్లే కారణమేమో. నా నుండి వాళ్లు అదే కోరుకున్నారు.




# కామెడీ చేయాలని వుంది

## - నీల్ నితిన్ ముఖేష్

తన సినిమాలన్నిటిలోనూ సీరియస్‌గా కనిపించే నీల్ నితిన్ నిజజీవితంలో మాత్రం హాస్యాన్ని ఎక్కువగా ఇష్టపడతాడు. సమయానికి తగిన విధంగా జోకులు వేస్తూ చుట్టూ వున్న వారిని నవ్విస్తూ వుంటాడు.హాస్యాన్ని పండించే సినిమా చేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. 'నేను వినోదంగా ప్రధానంగా చేసే సినిమాలో భాగస్వామ్యం కావాలని వుంది. దీనితో పాటు ఆ సినిమాలో ఎటువంటి కామెడీ వుంది అనేది కూడా ముఖ్యమే. పిచ్చి పిచ్చిగా తల అటూ ఇటూ కదిలిస్తూ ప్రేక్షకులను నవ్వించడం నా చేతకాదు' అని నీల్ చెబుతున్నాడు. 'సందర్భోచితంగా వచ్చే వినోదాన్ని చేసేందుకు నాకు అభ్యంతరం లేదు. అసభ్యంగా చేయలేను' అని అంటున్నాడు. నితిన్ చేసిన 5 సినిమాల్లోనూ ఎంతో సీరియస్‌గా వుండే ప్రాతలు చేశాడు. 'జానీ గద్దార్, ఆ దెఖేన్ జరా, జైల్, న్యూయార్క్, లఫంగే ఫరిందే'ల్లో అన్నీ సీరియస్ పాత్రలే. కానీ నిజజీవితంలో మాత్రం ఎంతో సరదాగా నవ్వుతూ వుంటాడు. 'నేను సినిమాలో కాకుండా బయట ఎంతో నవ్వుతూ వుంటాను. సమయానికి తగిన విధంగా స్పందించే గుణం నాలో వుంది. అలాగే మిమిక్రీ ఆర్టిస్టును కూడా. ఏ విషయాన్నైనా ఇట్టే సంగ్రహించే గుణం కూడా ఎక్కువే. 'జానీ గద్దార్'లో మీకు అది కనిపిస్తుంది' అని ఈ సీరియస్ నటుడు తన గురించి చెప్పుకున్నాడు. లఫంగే ఫరిందేలో చివరి సీన్‌లో దీపిక పదుకు నేతో, విశాల్ భరద్వాజ్ సినిమా '7 కూన్ మాఫ్'లో షషానే సెవెన్ హస్బెండ్స్ కథలోనూ విభిన్నమైన పాత్రలను చేశాడు. అన్ని సినిమాల్లోనూ ఎంతో ఎంజాయ్ చేశాడు. 'విశాల్ భరద్వాజ్‌తో చేయడం అంటే మొదట్లో కొంత భయం వుండేది. కానీ తరువాత నేను చాలా తెలుసు కున్నాను. ఆయన ఎంత మంచి వ్యక్తి. అంతేకాదు గ్రేట్ డైరెక్టర్. ఆయన ప్రతి విషయాన్ని ఎంతోచక్కగా వివరిస్తాడు' అని చెప్పారు. ఓ ఆర్మీ వ్యక్తిగా నటించేందుకు అతను మీసాలతో కనిపిస్తారు. మేజర్ ఎడ్విన్ రోడ్రిగూస్ పాత్ర అది. నీల్ తన అంకుల్ మోహ్నీష్ ముఖేష్ నుండి స్ఫూర్తి పొంది చేసిన సినిమా అది. భవిష్యత్తులోనూ మీసాలతో కొనసాగే అవకాశం వుందా? అని ఎవరైనా అడిగితే 'ముందుగా ప్రేక్షకులకు ఎలా నచ్చుతానో చూడాలి. వాళ్ల నుండి వచ్చే స్పందనను బట్టే వుంటుంది నా వేషధారణ. దాన్ని బట్టే భవిష్యత్తులో ఎలా కనిపించాలి అనేది ఆలోచి స్తాను' అంటున్నాడు.



# ఎడిటర్‌తో... ముఖాముఖి



సంక్షేమ పథకాల అమలు నుంచి ప్రభుత్వం పూర్తిగా వెను తిరిగిందని స్పష్టమవుతోంది. ఆయా వర్గాల ఆందోళ నలు, కోర్టుల తీర్పులు కూడా బుట్టదాఖలవుతు న్నాయి. పేద, బీసీ వర్గాలు ఈ విషయంలో ఆశలు వదులుకోవలసినదేనా?

– ఉప్పల రామారావు, సంగారెడ్డి, మెదక్ జిల్లా

అగ్రవర్ణ పాలక ప్రభుత్వాలు అణగారిన వర్గాల ప్రజలకు హక్కుభుక్తమైన సంక్షేమ పథకాలను ఎన్నడూ ఇష్టపూర్వకంగా చేపట్టి అమలు చేయవు. ఓటు రాజకీయాల ఒత్తిడి మేరకు కంటితుడుపు గానే అమలు చేస్తాయి. ఫీ రియింబర్స్‌మెంట్‌పై సుప్రీంకోర్టు చొరవ రాష్ట్రంలోని బడుగు విద్యార్థు లను గట్టెక్కిస్తున్నది. కాని సంక్షేమ హాస్టళ్ళలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్థితి నానాటికీ మరింత దయనీయంగా దిగజారుతున్నది. బడుగులు రాజ్యాధికారాన్ని సాధించుకున్నప్పుడే సంక్షేమం సజావుగా సాగుతుంది.

ప్రజాందోళనల పేరిట బంద్‌లు, రాస్తారోకోలు, ఆందోళనలు హద్దుమీరి ప్రజా జీవనానికి సవాలుగా మారాయి. ప్రజాస్వామ్యం పేరిట వీటిని సమర్థించవల సినదేనా?

– సి.హెచ్. బ్రహ్మాజీ, హైదరాబాద్

ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరక పోతే వారు ఆశించిన న్యాయం జరగకపోతే ఆ అసంతృప్తి ఏదో ఒక రకమైన ఆందోళన, ఉద్యమం చివరికి చట్టవిరుద్ధ తిరుగుబాటు రూపం తీసుకుంటుంది. ప్రజా ప్రభుత్వ పాలకులు దీనిని గమనించి నిరంతరం ప్రజల అసంతృప్తి మూలా లను తెలుసుకుని తగిన పరిష్కారాలు సాధించి వారి మన్ననలు పొందుతూ ఉండాలి.

జాతీయ స్ఫూర్తి, సర్వమానవ సమానత్వం వంటి ఆదర్శాలు ఆవిరైపోతున్నాయి. ఇప్పుడు దేశ ప్రజల్నందరినీ ఏక తాటిపైకి తెచ్చి అభివృద్ధి వైపు నడిపించడానికి మిగిలిన ప్రత్యామ్నాయాలే మిటి?

– భోగరాజు లక్ష్మీనరసింహం, విశాఖపట్నం

జాతీయ స్ఫూర్తి, సర్వ మానవ సమానత్వం అనేవి పరిశ్రమలో తయారయ్యే వస్తువులు కావు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సుఖమయమైన జీవనాన్ని సమకూరుస్తూ వారి ఆత్మగౌరవానికి అభ యాన్నిచ్చే సర్వజన హిత వాతావరణాన్ని కలిగించి నప్పుడే జాతీయ స్ఫూర్తి, సర్వమానవ సమానత్వం సాకారమవుతాయి. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ పలుకు లను మరచిపోరాదు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం క్రమంగా హింసాయుతమవుతున్న సూచనలు కనుపిస్తున్నాయి. భిన్నాభిప్రాయం ప్రకటిస్తే ప్రజా ప్రతినిధులు సైతం దాడులు ఎదుర్కొనక తప్పడం లేదు. ప్రత్యేక రాష్ట్రవాదుల వ్యతిరేకతకు రాష్ట్ర గవర్నర్‌కూ అతీతం కాదని ఇటీవలి ఘటనలు నిరూపించాయి. మీ అభిప్రాయం ఏమిటి?

– దూసనపూడి హరీష్,
తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా

2009 ఎన్నికలకు పూర్వం లేని ఉద్రిక్త పరిస్థితి తెలంగాణలో ఉన్నట్టుండి ఆ తర్వాత పెల్లుబికింది. అది నానాటికి తీవ్రమై నేడు శాసన సభలో కని విని ఎరుగని బాధాకరమైన దృశ్యాలకు దారి తీసింది. రాజ్యాంగ విహిత నడవడికను కాపాడు కునే రీతిలో నడుచుకోవలసిన బాధ్యత ముందుగా పాలకులపైన తరువాత ప్రజాప్రతినిధులపైన, అటు పిమ్మట ప్రజల పైన ఉన్నది.

ఎడిటర్‌తో... ముఖాముఖి

సూర్య ఆదివారం,
సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22,
రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్‘ఛ్’ | 5 |
| హ్యూమరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| పల్లె.............. | 9 |
| సిని‘మాయా’లోకం......... | 10 |
| శతమానంభవతి....... | 11 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ....... | 16 |
| హెల్త్‌గైడ్...... | 20 |
| దర్శనం......... | 21 |
| వాత్సాయనం...... | 22 |
| తెలుసుకోండి‘లా’... | 24 |
| జిహ్వ...వహ్వ ....... | 25 |
| ఈ వారం కథ.... | 26 |
| క్రైంస్టోరీ........... | 27 |
| సంఖ్యాలజీ.... | 28 |
| భవిత............... | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


## హాయ్...

### కరువైన దర్శనం

ఏడు కొండల స్వామిని కళ్లారా దర్శించుకునే భాగ్యం నిజంగానే కరువైపోయింది. అక్కడికి వచ్చే ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో తిరుమల దేవస్థానం కమిటీ విఫలమవుతోంది. పైగా విమాన దర్శనం అంటూ భక్తులను వెంకటేశ్వరుడిరి మరింత దూరం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇది ఆమోదయోగ్యం కాదు. ప్రస్తుతం కనీసం ఒక నిమిషం కూడా దేవుణ్ణి కళ్లారా చూడనివ్వరు. లాగి పాడేస్తున్నారు. ఇదంతా ఎందుకు అన్ని క్యూలను, అన్ని లైన్లను తీసివేసి తగిన విధంగా సమయాలను కేటాయిస్తే సరిపోతుంది. ఆ విధంగా చర్యలు తీసుకోవాలని వారికి ప్రభుత్వం సూచనలు చేయాలి. దేవుని విషయంలో ఇలాంటి చిత్ర, విచిత్ర విధానాలను అవలంభిస్తే భక్తులు చూస్తూ వూరుకోరు. దీనికి సంబంధించి అభిప్రాయాలతో సహా ఇవ్వడం ఆనందంగా వుంది. ప్రతి వారం ఆధ్మాత్మికానికి సంబంధించి ఇస్తున్న అంశాలు బాగుంటున్నాయి దర్శనంలో ఉత్తరాదికి సంబంధించిన ప్రాంతాలను కూడా ఇస్తే బాగుంటుంది. వందేవిష్ణుం బాగుంటుంది. కుంభకర్ణుడి పోరు, శ్రీమదాంధ్ర మహాభారతం గురించి ఇవ్వడం అనేది ఎంతో మంచి విషయం. మరిన్ని కొత్త అంశాలను తెలియజేయాలని కోరుకుంటున్నాం.

– కె.ఎస్.బాబు, హైదరాబాదు.

==============================

### అలరించిన తారలు

ప్రతి వారం ఇస్తున్న ఈ వారం తారలు అంశాలు ఆకట్టుకుంటున్నాయి.. మా అమ్మ పెద్ద స్టార్ అంటూ మాధురి గురించి ఇచ్చిన అంశాలు ఎంతో నచ్చాయి.. ప్రతీక్ బబ్బర్ గురించి ఇవ్వడం కూడా బాగుంది. సంఖ్యాలజీలో నెహ్రూగారి ద్వారా సలహాలు ఇప్పించడం ఎంతో మంచిగా వుంది. నిజం పేరుతో ఇస్తున్న క్రైం స్టోరీలు అన్నీ కాస్త ఒకేలా వుంటున్నాయి. కాబట్టి కాస్త విభిన్నంగా వుండేలా చూడండి. అలాగే సస్పెన్స్, థ్రిల్లర్ ఇస్తే బాగుంటుంది. హెల్త్ గైడ్ అంశాలలో నిపుణుల సలహాలు, వారి వివరాలు, కొత్త అంశాలు ఇస్తే బాగుంటుంది. అలాగే థెరపీలు ఇచ్చే సెంటర్ల వివరాలను అందులో ఇవ్వండి. కవర్ స్టోరీ విమాన దర్శనం ఎంతో బాగుంది. దేవునికి, భక్తునికి మధ్య వారధిగా వుండాల్సిన వారు దేవుడిని దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈచర్యలను ఖండించాలి. భక్తి అంశాలలో కాస్త వివరంగా చెప్పాలి. హ్యూయరథం, పారెడీ అంశాలు నవ్విస్తున్నాయి. కార్టూన్లలోనూ కాస్త కొత్త అంశాలను జత చేయాలి. అతి పొడవైన చాక్లెట్, ఇంద్రధనస్సు, ఇసుక తివాచీ అన్నీ ఆకట్టుకున్నాయి. వీటి భాగం కాస్త పెంచితే బాగుంటుంది. చరిత్రలో ఈ వారం అంటూ ఇస్తున్న శీర్షిక పిల్లలకు ఎంతో ఉపయోగకరం. విద్యార్థులకు కూడా ఇది ఎంతో ప్రయోజనకారిగా వుంటోంది.

– ఎస్. ఈశ్వరమ్మ, పామూరు.




## నీ... చిరునవ్వే...

అందానికి నిర్వచనం నీ చిరునవ్వే
అంటే నమ్మలేదు,
నీ చిరునవ్వుల చిరుజల్లు
చూసేవరకు,
నీ చిరునవ్వులో ఉంది ఏ
జన్మ సంబంధమో,
తెలియదు కాని,
నన్ను మాత్రం బంధానికి ముడి వేసావు,
అర్థం కాని నీ బంగారు నవ్వులో
ఎన్నో భావాలు,
ఇప్పటికీ వాటి కోసం వెతుకుతూనే వున్నా,
చిరునవ్వులు చిందించే నీ నగు మోము
రెప్పవాల్చకుండా చూడాలనే,



## నవకవిత్వం

నే జన్మించింది,
కాని ఒకటి మాత్రం స్పష్టం,
నా ప్రేమకు చిరునామా నీ చిరునవ్వేననే
భావం నా మదిలో ఎప్పుడో పెనవేసుకు
పోయింది, నా ప్రేమ చిగురించే వరకు
నీ చిరునవ్వుల జడివానలో
తడిసి ముద్దవుతూనే ఉంటా,
నిధులా వద్దు... బంగారు గనులూ వద్దు...
నీ చిరునవ్వే... నాకు ముద్దు...

*– జి. జాహ్నవి,*
*ముడసర్లోవ, వైజాగ్ – 530040*
*సెల్: 7396723587*

## అమ్మ!

ప్రేమ, అభిమానాల
అమృత భాండం అమ్మ,
రక్త మాంసాల్ని పంచి ఇచ్చి,
నవ మాసాలు మోసే త్యాగమయి అమ్మ,
మాట నేర్పి, నడవడిక చెప్పి, బ్రతుకు బాటను
నడిపే అనురాగమయి అమ్మ, తన కడుపు
నిండకపోయినా, మన కడుపు నింపే ప్రేమమయి
ముళ్ళబాటలో తాను నడిచి,
పూలతోటలో మనల్ని నడిపే అనురాగమయి
చీకటి దారులలో కూడా వెలుగురేఖల్ని చూపించే
తేజోమూర్తి అమ్మ, దేహానికి రూపం ఇచ్చి, ప్రాణం
పోసిన దయాళువు అమ్మ!

*– శ్రీకాళహస్తి*
*వెంకటశేషగిరిరావు,*
*నెల్లూరు – 524004.*



# ఫన్ : ఛ్


తెలంగాణ
నారు


పెరిగిన
పాల ధర


రెండు ప్రాంతాలు
రెండు కళ్లు
తెలంగాణ, కోస్తా
రెండు ప్రాంతాలు
నాకు సమానమే
జై
తెలంగాణ
జై సమైక్యాంధ్ర

# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

### గోల్డేజ్ హోమ్!!

రాష్ట్రంలో ప్రత్యేకవాద ఉద్యమం మహా ఉధృతంగా సాగిపోతోంది. యాభై ఏళ్లుగా...అరవై ఏళ్లుగా తెలంగాణ కోసం ఇవిచేశాం...అవి చేశాం అంటూ గొంతుచించుకుంటూనే వయసుమీద పడటంతో కొంతకాలం పాటు స్తబ్దంగా ఉన్న టి. కాంగ్రెస్ వృద్ధనేతలంతా కలిసి హైదరాబాద్‌లో ఓ చోట సమావేశమయ్యారు. ఏదో ఒకటి చేసి మనమంతా కూడా హీరోలనిపించుకోవాలి అనుకున్నారు. అంతే అందరూ కలిసి ఏకకాలంలో ఒక మహత్తర నిర్ణయం తీసుకున్నారు. వెంటనే ఢిల్లీకి పయనం అయ్యారు. అది పసిగట్టిన మీడియా ప్రతినిధులు కొందరు ఎయిర్‌పోర్ట్‌లో కలిశారు. ఖంగుతిన్న వృద్ధనేతలు మీడియానుంచి తప్పించుకునే వీలులేక ఢిల్లీ వెళ్లి ఈ సారి ఉట్టి చేతులతో మాత్రం రామని శపథం చేసి,బిల్డప్ ఇచ్చి మరీ వెళ్లారు. కొంతకాలం పాటు ఢిల్లీలోనే ఉన్నారు. మేడమ్ అపాయింట్‌మెంట్ దొరకగానే సంబరపడిపోయారు. తెలంగాణ వచ్చినట్లే ఫీలయ్యారు. అంతా కలిసి ఆనందంగా హైదరాబాద్ పయనం అయ్యారు. తీరా వచ్చాక ఎవరికీ కనిపించకుండా దాక్కున్నారు. ఒక నెలరోజుల వ్యవధిలో మాత్రం హైదరాబాద్ నగర శివార్లలో ఓ ఓల్డేజ్ హోం అత్యాధునిక సదుపాయాలతో వెలిసింది. అందులో ఉండేవారికి ఏసీ సౌకర్యంతో పాటు జీవితకాలం పాటు భోజనాలు, విందులు, వినోదాలకు అయ్యే ఖర్చులన్నీ ఉచితం. ఇంతకీ ఢిల్లీలో ఆ వృద్ధనేతలంతా కలిసి సాధించుకున్న కానుక ఆ ఓల్డేజ్ హోమే. ఢిల్లీకి వచ్చిన వృద్ధనేతలను మేడమ్ బుజ్జగించి 'మీకు ఎలాగూ తెలంగాణ వచ్చినా...రాకున్నా పదవులు రావు. ఒకవేళ వచ్చినా మీరు పదవుల్లో ఉండాలంటే మీకో బై రన్నర్‌ను ఏర్పాటు చేయాలి. కనీసం మీ పనులు మీరే చేసుకోలేని నిస్సహాయస్థితిలో ఉన్న మీకు ప్రత్యేక రాష్ట్రం కన్నా ముందుగా ప్రత్యేక వృద్ధాశ్రమమే కరక్ట్ అనిపించింది. ఇప్పటిదాకా మీరు పార్టీకి చేసిన సేవలకు ప్రతిఫలంగా మీరు బతికున్నంతకాలం ఎంచక్కా రెండుపూటలా వేళకు తింటూ హాయిగా మీకు కావలసినవన్నీ తెప్పించుకుంటూ ఎంజాయ్ చేయండి. ఇదే నేను మీకు ఇచ్చే చిరు కానుక' అని చెప్పి పంపించేశారు సోనియా. అయితే గ్రాండ్ ఓల్డ్ ఏజ్ హోం అని పేరు పెద్దదయిందని అందులోని జి అనే అక్షరాన్ని కలుపుకుని సింపుల్‌గా ఆ నిలయానికి గోల్డ్ ఏజ్ హోం అని పేరు పెట్టుకున్నారు. కనీసం దాన్ని ప్రారంభించడానికైనా పార్టీ అధినేత్రి వస్తారని చకోరపక్షుల్లా ఎదురుచూస్తున్నారు పాపం!

– నందూరి రవిశంకర్

## పేరడి-గారడి



(దేవదాసు చిత్రంలో చెలియలేదు... చెలిమి లేదు... పాటకు పేరడీ)

మంట లేదు...వంట లేదు...
వండిపెట్టే దిక్కేలేదు...
కూరలన్నీ రేట్లు పెరిగి...కన్నీరొచ్చేను...
కసిరేగిపోయేనూ...

॥మంట లేదు...వంట లేదు...॥

బెండకాయ,ఉల్లిపాయ,దోసకాయైనా...
జేబు చూసి నవ్వుతుంటే...
జోకే అయిపోయే....2
బతుకే ఆగం అయిపోయే...
తిండే కరువాయే...మనకు తిండే కరువాయే...

॥మంట లేదు...వంట లేదు...॥

కోడికూర తిందామని...బ్యాంకులోనడిగా...
బ్యాంకు కూడా హ్యాండు ఇచ్చి...
చేతులెత్తేనే...2
తిండికూడా దండగాయే...పండుగే లేదాయే...
మనకు పండుగే లేదాయే...

॥మంట లేదు...వంట లేదు...॥

తెల్లకార్డు తీసుకొచ్చి...రేషనే అడిగా...
షాపులోన సరుకునిల్లు...బోర్డేపెట్టేనే...2
అమ్మబోతే అడవియాయే...
కొన్నా కొరివాయే...
ఏది కొన్నా కరువాయే...

॥మంట లేదు...వంట లేదు...॥

– నందూరి

## లాఫింగ్... థియేటర్...

బొమ్మలు-మధు

### పొదుపు – అదుపు



*విద్యార్థి:* సార్ మీ పాఠశాలకు చాలా సహాయం చేశాను.

*పాఠశాల యాజమాన్యం:* ఎలా?

*విద్యార్థి:* పరీక్షల్లో రాయకుండా తెల్ల కాగితాలు మిగిల్చాను.

### సిగ్గుల సిరి

*అడుక్కునేవాడు:* అయ్యా దానం చెయ్యండి.

*గృహిణి:* సిగ్గుగా లేదు. అడుక్కుంటున్నావు.

*అడుక్కునేవాడు:* దానం చేసే స్తోమత లేనందుకు నీవే సిగ్గు పడాలి.

– యం.వి. నరసింహారెడ్డి, హెల్దీజోక్స్






(గతవారం తరువాయి)

అనంతరం ఒకనాడు కార్తవీర్యార్జునుని పుత్రులు పరుశు రాముడు తమ తండ్రిని చంపాడన్న పగతో జమదగ్ని ఆశ్రమానికి వచ్చి తపస్సమాధిలో ఉన్న అతనిని చంపి పోయారు. అసహాయ అయిన రేణుకాదేవి 'రామా రామా నీ తండ్రిని చంపివేస్తున్నారు. త్వరగా వచ్చి రక్షించుకో' అని దుఃఖావేశంలో 21 సార్లు కుమారుడైన పరుశురాముని పిలుస్తూ తలమోదుకొని గుండెలు బాదుకొని విలపించింది. ఆ సమయంలో అన్నదమ్ములందరూ ఆశ్రమానికి తిరిగి వచ్చారు. ఖండిత శిరస్సుడైన తండ్రిని చూచి వారందరూ విలపించారు. పరశురాముడు అన్నలతో మీరు తండ్రి శరీరాన్ని కాపాడండి. నేను ప్రతీకారం చేసి వస్తాను అని పరశువు తీసికొని మాహిష్మతీపురానికి చేరాడు. అక్కడ గండ్రగొడ్డలితో కార్తవీర్యార్జునుని కుమారులనందరినీ ఖండించి చంపాడు. దానితో కక్ష తీరక 21 సార్లు దాడి చేసి కంటికి కన్పించిన క్షత్రియులనందరినీ వధించి భూమిపై క్షత్రియులు అనేవారు లేకుండా చేయాలి అని ప్రతిన పూని పెక్కుమంది రాజులను వధించాడు. అంతట పరశురాముడు 'శమంతపంజకం' అనేచోట తొమ్మిది మడుగులలో రాజుల రక్తాన్ని నింపి తండ్రి శిరస్సు తెచ్చి శరీరంతో సంధించాడు. తరువాత సర్వదేవయమును ఉద్దేశించి యజ్ఞం చేసి హోవకు తూర్పు దిక్కు, ఆధ్వర్యునికి పడమటి దిశ, ఉద్గాతకు ఉత్తరదిశ మిగిలిన వారికి అవాంతరదిశ, బ్రహ్మకు దక్షిణభాగం, కశ్యపునికి మధ్య భాగము, ఉపద్రష్టకు ఆర్యావర్తం, మిగిలిన సదస్యులకు మిగిలిన భాగం యజ్ఞ దక్షిణగా ఇచ్చి సరస్వతీనదిలో అవభృథ స్నానం చేసి కల్మషదూరుడయ్యాడు. పిమ్మట మహేంద్ర పర్వతం మీద తపస్సు చేసుకుంటూ ఉన్నాడు. ఓ రాజా రాజుల క్రూరకృత్యాలు ఇలా ఉంటాయి. ఓ పరీక్షిన్మహారాజా గాధిరాజుకు అగ్ని తేజము కల్గిన విశ్వామిత్రుడు కలిగెను. తపస్సు



# పరశురామావతారం



వల్ల వచ్చే బలమే నిజమైన బలమని నమ్మి రాజ్యమును వదిలి వెళ్ళి తపస్సు చేసి తనకు ప్రత్యర్థి అయిన వసిష్ఠునిచేతనే బ్రహ్మర్షి అని పిలువబడ్డాడు. ఆ విశ్వామిత్రునికి 101 మంది కుమారులు భృగుకులమందు పుట్టిన అజీగర్తుని పుత్రుడగు శునశ్శేపుడు హరిశ్చంద్రుని యజ్ఞమునకై యజ్ఞపశువుగా అమ్ముడుపోయి బ్రహ్మాది దేవతలను తన స్తుతి వాక్యాల చేత మెప్పించి బంధము నుండి విముక్తుడయ్యాడు.

వాని యందు దయ కల్గి విశ్వామిత్రుడతణ్ణి చేరదీసి వానిని తమ అన్నగా అంగీకరించమని కుమారులతో చెప్పాడు. కాని విశ్వామిత్ర పుత్రులలో కామంది అతడిని అన్నగా అంగీకరించలేదు. తన మాట పాటించనందులకు విశ్వామిత్రుడు వారిపై అలిగి వారిని మ్లేచ్ఛులు కండని శపించాడు. తక్కిన వారు తండ్రి కోపానికి భయపడి శునశ్శేపుని అన్నగా అంగీకరించారు. శునశ్శేపుడు దేవతల దయ వల్ల బంధవిముక్తుడై బతికాడు కనుక దేవరాతుడనే పేరుతో ప్రసిద్ధికెక్కాడు. మధుచ్ఛందుడు మొదలైన వారు 50 మంది ఆయనను అన్నగా అంగీకరించి తండ్రి కృపకు పాత్రులు కాగలిగారని అన్నాడు. పెద్దవారిలో అష్టకుడు హరీతాదులు తండ్రిచే బహిష్కరించపబడి అతని ఆశ్రమం వదిలి పెట్టి వెళ్ళిపోయారు. ఇలా విశ్వామిత్రుని కుమారులు రెండు వర్గాలుగా విడిపోవడం చేత వారి ప్రవర కూడా రెండు దిక్కులుగా ఏర్పడింది. ఓం శాంతి శాంతి శాంతిః..

– సిద్ధాంతి డా॥ వి.జి.శర్మ
9440944132

## సందేహాలు-సమాధానాలు

**కొత్త బట్టలకు నలువైపులా పసుపు ఎందుకు రాస్తారు?**

ఈ ఆచారాన్ని మన పూర్వీకులు ఆరోగ్యం కోసం పెట్టారు. బట్టలను మగ్గాలపై నేస్తారు. నేసే ముందు నూలుకు పిండితో తయారయిన గంజి పెడతారు. అలా గంజి పెట్టి నేయటం వల్ల అనేక రోగక్రిములు వస్త్రాల్లో చేరతాయి. అలాంటి వస్త్రాలను ధరిస్తే చర్మ సంబంధిత రోగాలొస్తాయి. అందుకే క్రిములను దూరం చేసే పసుపును నలువైపులా రాసి ఆపై ధరించమని చెబుతారు. పసుపు మంగళకరానికి కూడా గుర్తు.

**దీపాన్ని ఏ నూనెతో వెలిగించాలి?**

ఆవునెయ్యి ఉత్తమం. మంచి నూనె మధ్యమము. ఇప్ప నూనె అధమము. ఆవు నెయ్యితో వెలిగించిన దీపం ఫలం అనంతము. అష్టైశ్వర్యాలూ, అష్టభోగాలు లభిస్తాయి. వెండి లేదా పంచలోహాలతోనూ, మట్టితో చేసిన ప్రమిదలు శ్రేష్టము. ఆముదంతో వెలిగించిన



దాంతపత్యసుఖమూ, జీవిత సౌఖ్యమూ లభిస్తాయి. వేరుశనగ నూనెతో దీపాన్ని దేవుని ముందు పెట్టరాదు. శ్రీ మహాలక్ష్మికి ఆవునెయ్యి దీపమూ, గణపతికి నువ్వుల నూనెతో వెలిగించిన దీపమూ అన్నా ప్రీతి.

# నేటి రామాయణం
## యుద్ధకాండ

# రామ-కుంభకర్ణ యుద్ధం

(గతవారం తరువాయి)

దాంతో చేసేది లేక కొందరు వానర వీరులు పరుగున పోయి అయ్యా! గుంపులు గుంపులుగా వానరులను చేత్తో పట్టి



మింగేస్తున్నాడు నీవే దిక్కు అని ఆక్రోశించగా లక్ష్మణుడు ముందుకు వచ్చి ఒకే మారు ఏడు బాణాలను కుంభకర్ణుడి మీదకు వదిలాడు. దానికి వికటంగా నవ్వుతూ యముడికే నా ముందుకు వచ్చి యుద్ధం చేసే దమ్ములేదు. తెల్ల ఏనుగును ఎక్కి వజ్రాయుధం చేతిలో పట్టుకొన్న దేవేంద్రునికే నా ముందు నిలిచే సాహసం లేదు. అటువంటిది నీవు నా ముందు నిలిచి బాణ ధాటితో నాలో కదలిక కలిగించావు. పర్వాలేదు. నీ శక్తికి మెచ్చాను. కానీ లక్ష్మణా! నీ అన్న రాముడిని ముందుకు పంపవయ్యా! యుద్ధంలో పైకి పంపించి వేస్తాను. అంతటితో రామకథ ముగిసిపోతుంది అన్నాడు. దానికి లక్ష్మణుడు చిరునవ్వు నవ్వి మేరు నగ ధీరుడు రాముడు ఇదిగో పక్కనే నిలబడి ఉన్నాడు. లక్ష్మణుడు మాటలు పూర్తి చేసేంతలోనే రౌద్రాస్త్రాన్ని ప్రయోగించాడు రాముడు కుంభకర్ణుడి మీదకి.

అది తగలడంతోనే రాముడి మీదకి కుంభకర్ణుడు దాడి చేసే ప్రయత్నం చేశాడు. కాని రౌద్రాస్త్ర మహిమ వల్ల అగ్ని జ్వాలలు బయలుదేరి కుంభకర్ణుని హృదయంలో నుండి కూడా మంటలు రావడంతో ఆయుధాలన్నీ జారి పడిపోయాయి. ఆగని కోపం, ఆగని కడుపు మంట రెండూ తోడు కాగా పరుగున పర్వత శిఖరాన్ని విసిరాడు రాముని మీదకు. ఆ పెద్ద శిఖరం మీదకు రాముడు బాణం కొట్టి దానిని ఛేదించగా చాలా మంది వానరులకు దెబ్బలు తగిలాయి.

# దైవం



కానీ రామా! ఎలాగైనా సరే నేడు ఈ కుంభకర్ణుని కథ పూర్తి అయిపోయి తీరాలి.



ఓ రకమైన మత్తులో ఉన్నాడీ రాక్షసుడు కనుకనే ఆవేశమో, ఆకలి బాధో తెలియదు కానీ వానరులతో పాటు తన పక్షం వారైన రాక్షసులను కూడా మింగేస్తున్నాడు. మన వానరులందరూ ఈ కుంభకర్ణుడి మీద కూర్చుని తొక్కుతూ ఉండగా, మన నాయకులు వారికేమీ అపకారం జరుగకుండా రక్షణగా చుట్టూ నిలిచి ఉంటే, పైన కూర్చున్న వాన

(సశేషం) – క్షేమేంద్ర

# శ్రీమదాంధ్ర మహాభారతం

## ఆదిపర్వం - చతుర్థ్వాశాసము

(గతవారం తరువాయి)

అంబికకు మహా బల పరాక్రమవంతుడైన కొడుకు పుట్టాడు కాని సంగమ కాలంలో ఆమె కళ్లు మూసుకున్నందువల్ల గుడ్డివాడుగా పుట్టాడు. అతనే ధృతరాష్ట్రుడు. సత్యవతి తన రెండవ కోడలు అంబాలికను వ్యాసుని వద్దకు పంపింది. వ్యాసుడు రాగానే, అంబాలిక భయంతో వణికిపోయింది. తెల్లగాపాలిపోయింది. అందుకని ఆమెకు, మహాపరాక్రమవంతుడు, గుణవంతుడు, వంశకర్త అయిన



కొడుకు పుట్టాడు. కానీ సంగమకాలంలో ఆమె పాలిపోయినట్టు అయినందువల్ల, పాండు వర్ణం అంటే తెల్లని వర్ణంతో కొడుకు పుట్టాడు అతనే పాండురాజు. కానీ అంబాలికకు గుడ్డివాడైన కొడుకు పుట్టినందుకు దుఃఖించింది సత్యవతి. మరొక కుమారుడిని ప్రసాదించమని వ్యాసుడిని కోరింది. దానికి వ్యాసుడు సమ్మతించాడు. మరొక రూపవంతుడైన పుత్రుని ప్రసాదిస్తాను అన్నాడు. వెంటనే సత్యవతి పెద్దకోడలు అంబాలికను మరల వ్యాసుని వద్దకు వెళ్ళమని కోరింది. కానీ అంబాలికకు వ్యాసుని వద్దకు వెళ్ళి సంగమించడం ఇష్టం లేదు. కానీ అత్తగారి మాట కాదనలేక, తనదాసీదానికి తన మాదిరి అలంకరణ చేసి వ్యాసుని వద్దకు పంపింది. ఆమె దాసి కాబట్టి ఆమె వ్యాసుని చూచి భయపడలేదు. అసహ్యించుకోలేదు. హాయిగా వ్యాసునితో కామక్రీడలలో తేలియాడింది. కాబట్టి ఆమెకు, మాండవ్య మహాముని శాపం కారణంగా యమధర్మ రాజు ఆ దాసీ గర్భంలో ధర్మవిదుడు సర్వ లక్షణ సంపన్నుడైన విదురుడుగా జన్మించాడు. అప్పుడు జనమేజయుడికి ఒక సందేహం వచ్చింది. 'వైశంపాయన మునీంద్రా, యమధర్మరాజుకు మాండవ్య మహర్షి శాపం ఎందుకు ఇచ్చాడు' అని అడిగాడు. దానికి వైశంపాయనుడు ఇలా చెప్పసాగాడు. మాండవ్యుడు అనే మహా రుషి ఉండేవాడు. ఆయన ఊరి వెలుపల ఒక ఆశ్రమం కట్టుకుని ప్రశాంతంగా తపస్సు చేసుకుంటున్నాడు. ఒక రోజు కొందరు దొంగలు



రాజుగారి ధనాన్ని దొంగిలించి, సైనికులు వెంటపడగా పరుగెత్తుకుంటూ అటుగా వచ్చారు. అక్కడ ఉన్న ఆశ్రమం చూసి అందులో దాక్కున్నారు. సైనికులు వచ్చి మాండవ్యుని చూసి 'అయ్యా, ఇటుగా ఎవరన్నా దొంగలు వచ్చారా' అని అడిగారు.

(ఇంకావుంది)

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిజిఎల్

## సిని మాయా లోకం

తొలి సినిమా 'నీకోసం'తో ఏడు నంది అవార్డులు అందుకుని, ఆపై 'ఆనందం'తో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న దర్శకుడు శ్రీనువైట్ల. హాస్యచిత్రాలను తనదైన శైలిలో తెరకెక్కిస్తూ..సంచలన విజయాలందు కుంటున్నారు వైట్ల. ఢీ, రెడీ, కింగ్ నుంచి ఇటీవలి 'నమోవెంకటేశ' వరకూ అపజయమే లేకుండా పయనించి, తాజాగా మహేష్‌తో 'దూకుడు'గా దూసుకొస్తున్నారు. సుదీర్ఘ ప్రస్థానమున్న దర్శకుడిగా..ఆయన తొలి సినిమాకి పడ్డ కష్టాలను ఇలా విడమర్చారు...

# శ్రీనువైట్లతో చిట్‌చాట్



మాది తూర్పు గోదావరి జిల్లా.. రామచంద్రాపురం దగ్గర కందుల పాలెం అనే పల్లెటూరు. నాన్న వ్యవసాయం చేసేవారు. పెదనాన్న, చిన్నాన్న అంతా.. ఐదుగురు అన్నదమ్ములు. వాళ్ళు, అత్తయ్యలూ కలిసి చాలా పెద్ద కుటుంబం మాది. అందరి మధ్యలో నా బాల్యం సరదాగా గడిచి పోయింది. ఎప్పుడు ఎలా మొదలైందో తెలీదు కానీ చిన్నప్పటి నుంచీ సినిమాలంటే విపరీతమైన పిచ్చి. ఎప్పటికైనా..సినిమాల్లోకి వెళ్ళి ఏదో చేసేయాలనే ఆలోచన చిన్నప్పట్నుంచి ఉండేది. ఏం చెయ్యాలో తెలీదు. ఎలా సాధ్యపడుతుందో కూడా ఆలోచించని వయసు. పైగా మాదొక చిన్న పల్లెటూరు. సినిమా రంగమంతా ఉండేది మద్రాసులో. . అస్సలు ఎక్కడా పొసగని దూరాలు. ఐనా నా ఆలోచనలన్నీ సినిమాల చుట్టూనే తిరుగుతుండేవి.

1984కి ఇంటర్ వయసు. కాకినాడ వెళ్ళి చదువుకుంటానని ప్రపోజల్ పెట్టాను. పక్కనే రామచంద్రాపురంలో కాలేజీ ఉన్నా, కాకినాడ ఎందుకు వెళ్తానన్నానంటే అక్కడైతే మనల్నెవరూ చూడరు..., విడిగా రూమ్‌లో ఉంటూ ఇష్టమొచ్చినన్ని సినిమాలు చూడొచ్చు అని! ఆ విధంగా 1984-86మధ్యలో కాకినాడలో ఇంటర్మీడియట్ చదువుతూ ఎడాపెడా సినిమాలు చూస్తూ..కాలక్షేపం చేసేవాడిని. ఫ్రెండ్సంతా హీరోల్ని అభిమానిస్తుంటే నేను మాత్రం మణిరత్నంను అభిమానించే వాడిని. డైరెక్టర్ కావాలన్న ఆలోచన అప్పట్లోనే ఉండేదేమో అంతగా గుర్తులేదు. చదువు విషయానికొస్తే..మరీ తప్పితే తిడతారు కాబట్టి పాసవడానికి కావాల్సినంత చదివి ఎలాగైతేనేం ఇంటర్మీడియట్ పూర్తిచేశాను. కథలు రాయడం, నాటకాలు వేయడం.. ఇలాంటివేమీ లేవు. ఉన్న టైమంతా సినిమాలు చూడ్డమే! తర్వాత బిఏస్సీ చదవడానికి మళ్లీ కాకినాడకే వచ్చాను. ఐతే ఇక అప్పటికే సినిమా జ్ఞానమంతా ఒంటబట్టేసింది కాబట్టి మద్రాసు వెళ్లిపోవాలని నిర్ణయానికి వచ్చేశాను. బిఏస్సీలో చేరినా..నాలుగైదు నెలలకే ఫీజులు కట్టడానికని ఇంట్లో ఇచ్చిన డబ్బులు జేబులో పెట్టుకుని బొకారో ఎక్స్‌ప్రెస్ ఎక్కేశాను మద్రాసుకి..!

మద్రాసు ఎలా ఉంటుందో తెలీదు..ఎక్కడికి వెళ్లాలో తెలీదు. ప్రయాణం మొదలైంది. ట్రైన్‌లో ఓ కుర్రాడు పరిచయమయ్యాడు. అతనిది మద్రాసు దగ్గరలోనే ఏదో ఒక చిన్న ఊరు. అతని స్నేహితుడు జాస్తి చౌదరి మద్రాసులో ఉంటాడని చెప్పి, అడ్రస్ ఇచ్చి.. ఎప్పుడైనా వీలైతే కలుసుకోమని చెప్పాడు. మన బుర్ర వేగంగా పని చేసింది. ముక్కూ మొహం తెలీని మద్రాసులో దిగగానే ఏం చెయ్యాలో అప్పుడే నిర్ణయించుకున్నాను.

మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో దిగగానే తెలిసిందేమిటంటే అక్కడ సిటీ బస్సులన్నీ సమ్మె ఆ రోజు. చేతిలో జాస్తి చౌదరి అనే అపరిచిత స్నేహితుడి చిరునామా ఉంది. పాండీ బజార్..ఎంత దూరం ఉంటుందో తెలీదు. నడవడం మొదలుపెట్టాను. అలా దాదాపు 15కి.మీ దూరం నడిచి వెళ్లి జాస్తి చౌదరి రూమ్ తలుపు తట్టాను. రైల్లో కలిసిన కుర్రాడు నాకు బాగా ఫ్రెండు అనీ, అతనే నన్ను ఇక్కడికి వెళ్లమన్నాడనీ నమ్మకం కుదిరేలా చెప్పాను. అతడు సరేనని నేను తనతో మూడు రోజులు ఉండడానికి ఒప్పుకున్నాడు. అది చాలు. మిగతా విషయాలు మూడు రోజుల తర్వాత ఆలోచిద్దాంలే..అని అక్కడ తాత్కాలికంగా సెటిలయ్యాను.

ఆ మూడు రోజుల్లోనే బయటికి భోజనానికి వెళ్లినప్పుడు కృష్ణవంశీ పరిచయమయ్యాడు. నాకు వసతి కావాలని అడిగితే తన రూమ్‌లో ఉండమని అన్నాడు. అలా కృష్ణవంశీ రూమ్మేట్‌గా సెటిలయ్యాను. చేతిలో డబ్బులున్నాయి కాబట్టి తిండికేమీ ఇబ్బంది లేకుండా గడిచి పోయింది. అలా మద్రాసు వచ్చిన పదిహేను రోజులకి ఇంటికి ఉత్తరం రాశాను. 'మద్రాసులో ఉన్నాను. నాకోసమేమీ బెంగపడకండి. నేను క్షేమంగానే ఉన్నాను. నేనే మళ్లీ ఉత్తరం రాస్తాను' అదీ ఉత్తరం సారాంశం. అప్పటికే ఇంట్లోవాళ్లు నాకోసం తీవ్రంగా వెదుకుతున్నారట. నా అడ్రసు తెలిస్తే వచ్చి నన్ను లాక్కెళ్లిపోవడం ఖాయం. అందుకే అడ్రసు లేకుండా అప్పుడప్పుడూ ఉత్తరాలు రాస్తుండేవాడిని. (ఓ ఆర్నెల్ల తర్వాత ఇంటికెళ్లి అందరినీ ఒప్పించి మద్రాసు చేరుకోవడం ..అదంతా మరో కథ)

అలా కృష్ణవంశీ రూమ్‌లో చేరిన రెండు నెలలకే తను హైదరాబాద్ వెళ్లిపోయాడు.



ఇంక రూమ్‌లో ఒక్కడినే మిగిలిపోయాను. ఎలాగైనా సినిమా రంగంలో చిన్న అవకాశం రావాలి అని తిరుగుతుండేవాడిని. అలా ఉండగా తూ.గో జిల్లాకే చెందిన ఒక డిస్ట్రిబ్యూటర్ ద్వారా గోగినేని సుబ్బారావు అనే నిర్మాత పరిచయమయ్యారు. (చిన్ని కృష్ణుడు, పడమట సంధ్యారాగం- సినిమాల నిర్మాణంలో ఆయనకి భాగస్వామ్యం ఉంది) నా ఆసక్తి తెలుసుకుని దర్శకుడు చలసాని రామారావు గారికి నన్ను పరిచయం చేశారు. అప్పుడాయన బాలకృష్ణతో 'ప్రాణానికి ప్రాణం' అనే సినిమా తీస్తున్నారు. ఆ విధంగా చలసాని రామారావు వద్ద అప్రెంటిస్‌గా చేరాను. అలా 1989 మార్చి నెలలో సినిమా రంగంలో నన్ను అడుగు పెట్టనిచ్చిన మొదటి సినిమా 'ప్రాణానికి ప్రాణం'. పూర్తయినంత వేగంగా అట్టర్ ఫ్లాప్ అయింది. ఇదేంట్రా బాబూ..పని చేసిన తొలిసినిమానే ఇలా బాల్చీ తన్నేసిందని అనుకుంటుండగా 'శివ' రిలీజై రామ్‌గోపాల్ వర్మ గారి పేరు ఆంధ్ర దేశమంతా మార్మోగిపోవడం మొదలైంది. ఆయన దగ్గర అసిస్టెంట్‌గా చేరదామని నేనూ హైదరాబాద్ చేరుకున్నాను.

ఐతే అప్పటికే ఆయన దగ్గర అసిస్టెంట్లుగా చేరడానికి వచ్చిన వాళ్ల క్యూ చాంతాడంత ఉంది. అక్కడ వీలు కాకపోవడంతో ఏం చేయాలా అని వెదుకుతుండగా 'ప్రాణానికి ప్రాణం' రోజుల్లో పరిచయమైన డైరెక్టర్ సాగర్‌గారు ఎదురయ్యారు. ఆయన్ని ఒప్పించి అసిస్టెంటుగా చేరాను. ఆ సినిమా పేరు 'నక్షత్ర పోరాటం'. నన్ను అసిస్టెంటుని చేసిన మొదటి సినిమా అది..! ఆ విధంగా సాగర్‌గారి వద్దనే 'అమ్మదొంగా' సినిమా వరకూ పనిచేశాను. అమ్మదొంగా- తర్వాత సొంతంగా డైరెక్షన్ చేయగలననే నమ్మకం కలిగి, అసిస్టెంటుగా మానేసి, కథలు రాయడం మొదలెట్టాను.

తొందర్లోనే సాంబిరెడ్డి అనే ఆయన నాకు డైరెక్టర్‌గా మొదటి సినిమా అవకాశమిచ్చారు. సినిమా పేరు 'అపరిచితుడు'. రాజశేఖర్ హీరో. మొదటి షెడ్యూల్ అవగానే హీరోకి నిర్మాతకి వచ్చిన అభిప్రాయ బేధాల వల్ల ఆ ప్రాజెక్ట్ అటకెక్కింది. మళ్లీ కథ మొదటికొచ్చింది. ఏం చేయాలి. నిరాశపడి లాభం లేదు. ప్రయత్నాలు కొనసాగించాల్సిందేనని అనుకుని మళ్లీ కథల కోసం కసరత్తులు మొదలెట్టాను. అప్పుడు తయారైందే 'నీకోసం' కథ.

నాతోపాటు పనిచేసిన కెమెరామెన్ నాగురించి కొత్తగా సినిమా తీద్దామనుకుంటున్న బాల్‌రెడ్డి మిత్రబృందానికి చెప్పడంతో నా దగ్గరికి సినిమా తీద్దామని రావడం..'నీకోసం' మొదలుపెట్టడం జరిగింది. రవితేజ-మహేశ్వరి కాంబినేషన్. సినిమా నిర్మాణం మొదలైతే అయింది కానీ ఆదినుంచీ అన్నీ కష్టాలే. నిర్మాతలు తలా ఒక రెండు, మూడు లక్షలు వేసుకుని ప్రాజెక్టు మొదలెట్టారు. కానీ మధ్యలో బడ్జెట్ అయిపోవడం..మళ్లా నేనే ఎలానో మరికొంత పెట్టుబడి పెట్టడం..అలా అష్టకష్టాలూ పడి సినిమాని పూర్తి చేశాను. 38 లక్షల్లో 28 వర్కింగ్ డేస్‌లో తీసిన సినిమా పూర్తికావడానికి మొత్తం సంవత్సరంన్నర పట్టింది.

ఆ సినిమా ప్రివ్యూ చూసిన నాగార్జునగారు నాకు డైరెక్షన్ ఆఫర్ ఇస్తానన్నారు. అలానే ఆ సినిమా చూసిన రామోజీరావు గారు మొత్తం ఆంధ్రాకి దాన్ని కొనుగోలు చేసి రిలీజ్ చేశారు. 1999 డిసెంబర్ 3న రిలీజైంది. సినిమా బ్రహ్మాండమైన హిట్ కాకపోయినా కోటి రూపాయలు వసూలు చేసి కమర్షియల్‌గా సక్సెస్ అవడమే గాకుండా డైరెక్టర్‌గా నాకు మంచి పేరు తీసుకొచ్చింది. అదే సంవత్సరం 7నంది అవార్డుల్ని కూడా గెలుచుకుంది. ఉత్తమ కొత్త దర్శకుడిగా నాకు,



ఉత్తమ స్క్రీన్‌ప్లేకీ, ద్వితీయ ఉత్తమ చిత్రంగా సినిమాకి అవార్డులొచ్చాయి. ఆ విధంగా నా దర్శకత్వంలో విడుదలైన మొదటి సినిమా 'నీకోసం'. ఆ సినిమా విజయంతో నామీద నమ్మకంతో రామోజీరావుగారు నాకు 'ఆనందం' సినిమాకి అవకాశం ఇచ్చారు. అదెంత కమర్షియల్ సక్సెస్ అయిందో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పాలంటే నన్ను దర్శకుడిగా అగ్రస్థానాన నిలిపిన మొదటి సినిమా 'ఆనందం'.

ఇన్నాళ్ల అనుభవంలో తెలిసిందేమిటంటే.. కేవలం సినిమాల మీద ఆసక్తి మాత్రం ఉంటే సరిపోదు. బాగా కష్టపడే మనస్తత్వం ఉండాలి. ఎలాంటి క్లిష్టమైన పరిస్థితులనైనా తట్టుకునే ఓర్పు ఉండాలి. ఎదురు దెబ్బలు తగిలినప్పుడు బెదిరిపోకుండా నిలిస్తేనే ఎప్పటికైనా విజయం లభిస్తుంది. కష్టపడేవాళ్లకి అద్భుతమైన అవకాశాలిస్తుందీ సినిమా పరిశ్రమ. ఇదొక వండర్‌ఫుల్ ఫీల్డ్!

# శతమానం భవతి



మా చిన్నారి
**అక్షయ-అభినయ**
ఇటీవలే (ఫిబ్రవరి 23న) తన మొదటి పుట్టిన రోజును అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ... ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కలకాలం జీవించాలని దీవిస్తూ...



**తల్లిదండ్రులు:** జానకి- చిదంబరం
కె.సి.అనంతకృష్ణన్ - తైలంబ, పి.కె.వెంకటేశ్వర్లు - మీనాక్షి, కిషోర్, రేవతి, తేజు, పూజ, రోహిత్. **రామాంతపూర్, హైదరాబాదు.**



మా బాబు
**అరవ్‌రెడ్డి-అక్షయ్‌రెడ్డి**
పుట్టిన రోజును జరుపుకుంటున్న శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
**తల్లిదండ్రులు:** మోరా శ్రీనివాసరెడ్డి, సంధ్య
హైదరాబాదు.

# చరిత్రలో ఈ వారం

**చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి:** ఫిబ్రవరి 23, 1906న కాన్పూర్‌లో జన్మించాడు చంద్ర శేఖర్ ఆజాద్. తల్లిదండ్రులు జగరాగిణీ దేవి, సీతారాం తివారీలు. కాశీలో విద్యార్థిగా ఉన్నప్పుడు విదేశీ వస్తు బహిష్కరణలో భాగంగా తన నాయకత్వంలో జరిగిన ఊరేగింపు పై పోలీసులు దాడి చేసినప్పుడు రాయితో పోలీసును కొట్టాడు. పోలీసులు బంధించి న్యాయ మూర్తి ఎదుట హాజరుపరిచారు. న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు తన పేరు 'ఆజాద్' అనీ, తండ్రి పేరు 'భారత్' అనీ, నివాసం 'చెరసాల' అనీ ప్రతీకాత్మకంగా జవాబు చెప్పాడు. నాటి నుండి 'ఆజాద్' అని గుర్తింపు పొందాడు. ఆ తరువాత విప్లవ సంస్థల వైపు మరలాడు. 'ఇండియన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ'లో చేరి ఆర్మీ కమాండర్ ఇన్ చీఫ్ అయ్యాడు. ఫిబ్రవరి 27, 1931న ఆల్ఫ్రెడ్ పార్క్‌లో పోలీసులతో పోరాడుతూ చివరకు తన వద్ద ఒకే ఒక గుండు మిగలగా తుపాకీని తన కణతకు గురిపెట్టుకొని కాల్చుకున్నాడు. ప్రాణాలతో పోలీసులకు చిక్కకూడదన్న తన ప్రతిజ్ఞను నెరవేర్చుకోవడం కోసం తనను తాను బలి తీసుకున్నాడు.



**జాతీయ సైన్స్ దినోత్సవం:** ఫిబ్రవరి 28, 1928న సర్ సి.వి.రామన్, తన 'రామన్ ఎఫెక్ట్'ను కనుగొన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి ఎనలేని గుర్తింపు తెచ్చిన ఆవిష్కరణ అది. దానికి గుర్తుగా ఈ రోజును భారత ప్రభుత్వం 'జాతీయ సైన్స్' దినోత్సవంగా ప్రకటించింది. భారతదేశానికి సంబంధించి ముఖ్యమైన సమస్యల పరిష్కారంలో, మిగతా దేశాలతో మన దేశాన్ని సమవుజ్జీగా నిలపడంలో, ప్రపంచస్థాయిలో అగ్ర నాయకత్వ స్థితికి చేర్చడంలో, ఇలా ఇంకా ఎన్నో సాధించాలనకోవడంలో, సాధించడంలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర విలువకట్టలేనిది. జాతీయ స్థాయిలో సైన్స్ స్ఫూర్తిని చాటడం, వ్యాప్తి చేయడం ఈ నేషనల్ సైన్స్ డే లక్ష్యాలు.

**కంప్యూటర్ ఇన్‌జ్యూరీస్ అవేర్‌నెస్ (అవగాహన) డే (ఫిబ్రవరి 28):** నేడు కంప్యూటర్ మనిషి జీవితంలో విడదీయరాని భాగం అయిపోయింది. ప్రతిరోజు ప్రత్యక్షంగానో పరోక్షంగా ప్రతి వ్యక్తి కనీసం ఒక్కసారైనా కంప్యూటర్‌తో అనుసంధానం కాకతప్పడం లేదు. అయితే కంప్యూటర్‌తో ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అంతే సమస్యలు కూడా ఉన్నాయి. ప్రతిరోజు కంప్యూటర్ ముందు గంటల తరబడి పనిచేయడం వల్ల దృష్టి, నాడీ వ్యవస్థ, కీళ్ళకు సంబంధించిన అనేక సమస్య లు ఉత్పన్నమవుతాయని పరిశోధనల్లో వెల్లడ య్యింది. కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వీటి ప్రభావం నుండి కొంతమేరకు బయట పడవచ్చు. కంప్యూటర్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్దేశించిందే 'కంప్యూటర్ రిలేటెడ్ ఇన్‌జ్యూరీస్ అవేర్‌నెస్ (అవగాహన) దినోత్సవం. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.



### చరిత్రలో మరికొన్ని...

**ఫిబ్రవరి 27:**

1712: బహదూర్ షా-1 లాహోర్‌లో మరణించాడు.

1956: లోక్‌సభ మొదటి స్పీకరు జి.వి.మౌలాంకర్ మరణించాడు.

**ఫిబ్రవరి 28:**

1936: భారత తొలి ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జీవిత భాగస్వామి కమలానెహ్రూ మరణించారు.

1963: భారత ప్రథమ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ మరణించారు.

**మార్చి 01:**

★ అంతర్జాతీయ మహిళా వారోత్సవం.

1969: భారతీయ రైల్వేలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టాయి. మొదటి రైలు ఢిల్లీ, కోల్‌కతాల మధ్య మొదలైంది.

1972: అమెరికా 'పయొనీర్-10' అనే అంత రిక్ష నౌకను గురుగ్రహంపై ప్రయోగించింది.

**మార్చి 02:**

1949: సరోజినీ నాయుడు మరణించింది.

**మార్చి 03:**

★ జాతీయ రక్షణ దినోత్సవం.

1839: తొలితరం భారతీయ వ్యాపారవేత్త జెంషెడ్‌జీ నుసర్‌వాన్‌జీ టాటా జన్మించారు.

1847: టెలిఫోన్‌ను కనుగొన్న అలెగ్జాండర్ గ్రహంబెల్ జన్మించాడు.

1923: టైమ్ వారపత్రిక తొలి సంచిక న్యూయార్క్ నుండి వెలువడింది.

1967: సి.పి.ఐ (ఎం) డార్జిలింగ్ జిల్లా నాయకుడైన చారు మజుందార్ నాయకత్వంలో రైతుల బృందం నక్సల్బరీ ప్రాంతంలోని భూస్వాముల భూముల్లో ఎర్రజెండాలు నాటి పంట కోసుకొని వెళ్ళారు. మే 23న ఈ రైతులను అరెస్టు చేయబోయిన పోలీసు లకు, ఆదివాసీలకు మధ్య జరిగిన ఘర్షణలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ చని పోయాడు. ఈ భూ ఆక్రమణ పోరాటమే 'నక్సల్బరీ ఉద్యమం'గా పేరు పొందింది.




**మార్చి 04:**

★ భారత జాతీయ భద్రతా దినోత్సవం.

1961: భారత మొదటి విమాన వాహక నౌక ఐ.ఎన్.ఎస్.విక్రాంత్ పని మొదలుపెట్టింది.

**మార్చి 05:**

1931: గాంధీ ఇర్విన్ ఒప్పందం కుదిరింది.

1953: రష్యా నేత జోసెఫ్ స్టాలిన్ మరణించాడు.

# కాయిన్ వేసెయ్! పీతను పట్టేయ్!!

మనం ఇప్పటివరకు క్యాష్ వెండింగ్ మెషిన్, కాయిన్ వెండింగ్ మెషిన్లనే చూశాం. అయితే చైనాలో క్రాబ్ వెండింగ్ మెషిన్లు కూడా ఉన్నాయి. అదేనండీ పీతల్ని సప్లై చేసే మెషిన్లు. కాయిన్ వేసి బటన్ నొక్కగానే కిచకిచమంటూ మెషిన్లోనుండి బయటికి వస్తాయి. చైనీయులు సీఫుడ్‌ను ఎక్కువగా తింటారు. అదీకూడా పచ్చి సీఫుడ్ అంటేనే వారు అమి



తంగా ఇష్టపడతారు. ఇందుకోసం చైనా వారు సులభంగా పీతలను కొనేందుకు ఏటీఎమ్ లాగా క్రాబ్ వెండింగ్ మెషిన్లను ఏర్పాటు చేసుకున్నారు. నాన్‌జింగ్ సిటీలోని జింగ్జికౌ సబ్‌వేస్టేషన్ వద్ద తొలిసారిగా ఒక మెషిన్ ఏర్పాటు చేశారు. గత సంవత్సరం అక్టోబర్ 1 ప్రారంభమైన ఈ మెషిన్ వద్ద తొలినాళ్ళలో వినియోగదారులు తాకిడి తక్కువగానే ఉండేది. అయితే క్రమక్రమంగా పెరిగి నేడు రోజుకు రెండువందల క్రాబ్‌లు ఈ మెషిన్ సప్లై చేస్తోంది. కొంత మంది క్రాబ్‌లు కొనకున్నా... ఈ వింతను చూడడానికి మరీ ఇక్కడికి వచ్చి ఆ అరుదైన దృశ్యాలను తమ కెమెరాల్లో బంధించుకొని వెళ్తున్నారట. మరో విషయం ఏమిటంటే లోకల్ మార్కెట్‌తో పోల్చితే ఈ మెషిన్ ద్వారా పీతల్ని కొనడం చాలా చవక అట. పైగా మార్కెట్ వెళ్ళే రిస్క్ తప్పుతుండడంతో పాటు, టైం కూడా సేవ్ అవుతుండడం వల్ల వినియోగదారులు ఎక్కువగా ఈ క్రాబ్ వెండింగ్ మెషిన్ పైనే ఎక్కువగా ఆధారపడు తున్నారట. సైజును బట్టి ఒక్కో క్రాబ్ 2 డాలర్ల ధర పలుకుతుందట. ఈ మెషిన్‌లో క్రాబ్‌లు చూడడానికి ప్యాకింగ్‌ల్లో చనిపోయి నట్టు కనిపిస్తాయి. కానీ, అందులో అత్యల్ప టెంపరేచర్‌ను మెయింటెన్ చేయడం వల్ల అవి సుప్తావస్థలో ఉంటాయి. మెషిన్ నుండి బయటి రాగానే ప్యాకింగ్‌లో వాటి కదలిక ప్రారంభమవుతుంది.

## వింతలు విశేషాలు

# వజ్రాల పెన్ను...

ఒక పెన్ను ధర మహా అయితే ఓ వేయి రూపాయలుంటుంది. కానీ, మీరెప్పుడైనా 23 లక్షల విలువచేసే పెన్ను చూశారా? ఏంటి ఇన్ని లక్షలా! అని ఆశ్చర్యపోకండి. అది వజ్రాలతో పొదిగి మరీ తయారు చేసిన పెన్ను మరి!



బంగారంతో పాటు 2,500 స్వచ్ఛమైన వజ్రాలతో తయారుచేసిన డైమండ్ పెన్‌ను 2010 నవంబర్ మొదటివారంలో విశాఖపట్నంలో జరిగిన ఓ జువెల్లరీ ఎగ్జిబిషన్‌లో అమ్మకానికి పెట్టారు. 'అప్రాంజే' అనే ఓ జువెల్లరీ కంపెనీ తయారు చేసిన ఆ పెన్ను అక్షరాల 23 లక్షల రూపాయలకు అమ్ముడైంది. ఈ పెన్ను తయారీలో వాడినవి మేలిమి వజ్రాలు కావడంతో ఈ పెన్ను కు 'ఇంటర్నేషనల్ జెమలాజికల్ ఇన్‌స్టిట్యూట్' సర్టిఫికెట్ కూడా అందజేయడం విశేషం.

# మొసళ్ళ పండగ...



మెగాస్టార్ చిరంజీవి ఓ సినిమాలో 'ఇన్ ఫ్రంట్ దేర్ ఈజ్ ఏ క్రొకడైల్ ఫెస్టివల్ ' అనే పదాన్ని వాడతాడు. దానర్థం 'ముందుంది మొసళ్ళ పండగ' అనే సామెతకు అది ఇంగ్లీష్ అర్థం మరి! ఏదో మాటవరసకు అనుకున్నా పాకిస్తాన్‌లో మాత్రం నిజంగానే మొసళ్ళ పండగ జరుపుకుంటారు. కరాచీలో జరిగే ఈ ఉత్సవం ఎంతో భిన్నంగా ఉంటుంది. షీదిస్ అనే తెగకు చెందిన ప్రజలు ఈ ఉత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటారు. షీదిస్ తెగ ఆఫ్రికా నుండి వలస వచ్చినవారు. మంగొపిర్‌లోని ఓ ష్రైన్‌లో జరుపుకుంటారు. ఈ పండుగకు దాదాపు 8 శతాబ్దాల చరిత్ర ఉందట!



# భక్తి పదబంధం-31

అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదునుతో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3X3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెండు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| వ | | | శి | | న | | | య |
| | శం | | | | | | క | న |
| | క | న | ఓం | | య | వ | | |
| | మః | | | న | | శం | | ఓం |
| | య | | రా | | వ | | న | |
| క | | శి | | య | | | మః | |
| | | రా | న | | క | య | ఓం | |
| య | ఓం | | | | | | శి | |
| న | | | య | | శం | | | రా |

మా అడ్రస్:
భక్తి పదబంధం
సూర్య ఆదివారం, సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

## భక్తి పదబంధం - 30 సమాధానం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| క | శి | న | రా | వ | మః | శం | ఓం | య |
| శం | ఓం | య | క | శి | న | రా | వ | మః |
| రా | వ | మః | శం | ఓం | య | క | శి | న |
| శి | న | క | వ | మః | రా | ఓం | య | శం |
| ఓం | య | శం | శి | న | క | వ | మః | రా |
| వ | మః | రా | ఓం | య | శం | శి | న | క |
| న | క | శి | మః | రా | వ | య | శం | ఓం |
| య | శం | ఓం | న | క | శి | మః | రా | వ |
| మః | రా | వ | య | శం | ఓం | న | క | శి |

సమాధానం: రంగారావు, గుంటూరు




## బాల సాహితీ శిల్పులు-45


డాక్టర్ బి.దామోదరరావు

# ఈ సామెత మీకు తెలుసా...!?

'బాలలకు సామెతలు నేర్పటం, లేదా వారు చదవటం వల్ల వివేకమూ, విజ్ఞానమూ కలుగుతాయి. ఆదిమమానవుడి తొలి సాహిత్య రూపం పాట. మలి సాహిత్య రూపం సామెత. వివేకమూ, సృజనాత్మకత గల సంక్షిప్త అక్షర రూపం సామెత. 'అనుభవం, పోలిక, హేతువు, హాస్యం, వ్యంగ్యం సామెతల సొత్తు' అంటారు గౌతమి అవార్డు గ్రహీత డా.బి.దామోదరరావు.

కరీంనగర్ జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెంలో శ్రీమతి అహల్య, శ్రీ సుందర రావు దంపతులకు జనవరి 25, 1949లో ఆయన పుట్టారు. ఎంఏ, ఎంఫిల్, పిహెచ్‌డి చదివి, పిజి జర్నలిజం చేసి వృత్తిరీత్యా తెలుగు ఉపన్యాసకుడిగా పనిచేశారు. ప్రస్తుతం విశ్రాంత ఉపన్యాసకుడిగా కరీంనగర్‌లో స్థిరపడ్డారు.

దామోదరరావు బాలల కోసం అన్ని ప్రక్రియల్లోనూ రచనలు చేశారు. పెద్దల కోసం కూడా కథలు, వ్యాసాలు రాశారు. వీరి రచనలు ఎక్కువగా విపుల, చతుర, ప్రభ, జ్యోతి, భూమి, మయూరి, సుప్రభాతం పత్రికల్లో ప్రచురితమయ్యాయి. నా కవిత సమత, సింగిడి, తెలుగు జానపదుల సామెతలు, తెలుగు సామెతలు-జానపద సంస్కృతి, జానపద విజ్ఞానం-పరిశోధన, కథలు కథలుగా, ఈ సామెత మీకు తెలుసా? అనే పుస్తకాలు ప్రచురించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సామెతల మీద దామోదరరావు 1975లో పరిశోధన చేపట్టారు. అప్పటికి సామెతల సంకలనాలే తప్ప 'వ్యాఖ్య'తో కూడిన సామెతల సంపుటాలు లేవు. అప్పుడు పుట్టిన ఆలోచన ఫలితంగా 2007లో ఈ సామెత మీకు తెలుసా? అనే పుస్తకం బాలల కోసం ప్రత్యేకంగా రాశారు. ఈ సామెతలు వార్త దినపత్రిక 'మొగ్గ' పేజీలో ప్రచురితమయ్యాయి. 2003 నుండి 'ఈ సామెత మీకు తెలుసా' శీర్షికతోనే ఇంకా ప్రచురితం అవుతూనే వున్నాయి. వీరి వ్యాఖ్యా విధానం కూడా భిన్నంగా వుంటుంది.

'పుండు మానినా బెందు మానదు' అనే సామెతను వీరు ఇలా వ్యాఖ్యానించారు. 'బాలలూ! గాయం అయినప్పుడు మందులు వాడితే గాయం మానిపోతుంది. కాని బెందు (మచ్చ) మాత్రం మానిపోదు. అదే విధంగా మాట పడ్డప్పుడు దాని బాధ పైపైనే ఉండదు. మనిషి అంతరంగంలో క్షోభ కలిగిస్తుంది. అది శాశ్వతంగా ఉంటుందనే అంతర్గత భావన ఇందులో ఉంది. జరిగిన విషయాలు మాటిమాటికి 'మచ్చ' గుర్తు చేస్తూనే వుంటుంది. ముందు ముందు జాగ్రత్తగా వుండాలని హెచ్చరిస్తూనే వుంటుంది. 'పుండు మానినా బ్రర మానదు' అని కూడా సామెత. అని ముగిస్తారు ఆయన.

'బాలలకు కథలు, కబుర్లు అంటే ఇష్టం. అయితే కథలు నీతివంతమైనవిగా ఉండి, బాలలకు ఆదర్శంగా వుండాలి. మూఢనమ్మకాలు, అభూత కల్పనలు, తాత్కాలిక ఆనందం మాత్రమే ఇస్తాయి తప్ప లోకజ్ఞానానికి, తార్కిక బుద్ధికి ఏ మాత్రం తోడ్పడవు. మన తాత ముత్తాతలు, తమ పిల్ల లకు చక్కని నీతి కథలు, పద్యాలు, సామెతలు చెప్పి వారిలో భాషాజ్ఞానం, ఉత్తమ నడవడిక పెంపొందించేవారు. అటువంటి అదృష్టానికి ఈ నాటి పిల్లలు దూరమవుతున్నారు' అని ఆవేదన వ్యక్తం చేస్తారు దామోదరరావు. వీరు సేకరించిన సామెతలన్నిటితో నిఘంటువు రూప కల్పన జరగాలని, అందుకు మన రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని ఆశిద్దాం.


- పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

రచయిత చిరునామా...
డా॥ బి.దామోదరరావు
ఇ.నెం. 8-2-379, భగత్‌నగర్
శివాలయం దగ్గర, కరీంనగర్.
సెల్: 9440986279
ఫోన్: 08782000566

## దారి కనుక్కోండి



## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-31



## ఆధారాలు

### అడ్డం

2. 'మా నవ్వు'కి వ్యతిరేకపదం వ్రాసుకోండి అటుగా (3)
4. ప్రతిపాదిత స్వర్ణ చతుర్భుజి ఈ నగరాలను కలుపుతుంది '..... చెన్నై కోల్‌కతా? (5)
7. వుడికించడం ఆంగ్లంలో అస్తవ్యస్తమైంది (3)
9. 'షహెన్ షా' యదాతథంగా చెదిరాడు (4)
11. జై హిందూ మాత (4)
13. భారతదేశంలో రైలు మార్గాల సాంద్రత (కి.మీ./1000 చ.కి.మీ) అత్యధికంగా వున్న రాష్ట్రమిదే (3) అటుగా
14. నాన్న తమ్ముడు (3)
15. ఆకాశాన వుండేవి చెదిరాయి (3)
16. నాగుపాముతో ఓ ఊరు పేరు చిన్నాభిన్నమైనది (4)
18. సెలయేటిని అడ్డుకునేది (4)
19. 'హ్యారీ....?' పూరించండి అటునుండి (3)
22. ప్రతిపాదిక తూర్పు-పశ్చిమ కారిడార్ ఈ నగరాలను కలుపుతుంది. '.....సీల్చేర్?' (5)
23. 'ముసి పాట'లో 3వ అక్షరం పోయి అటుగా వచ్చింది (3)

### నిలువు

1. '... మరణాలంటారు' కదా (3)
2. ఓ రకం పువ్వు పైకి పాకింది (4)
3. శ్రీ కృష్ణుడిని ప్రాణ ప్రదంగా ఆరాధించిన హిందీ కవయిత్రి తను (4)
5. ఓ అరబ్ దేశం పై కొచ్చింది (3)
6. భారతదేశంలో ప్రైవేట్ రంగంలో రైలింజన్ల కర్మాగారం ఇక్కడే వుంది (5)
8. నాగపూర్ ప్రణాళిక దీనికి సంబంధించినది (5) పైకెగబాకింది
9. 'షాపింగ్' మధ్య తలకట్టు పెట్టుకొనివచ్చి అర్ధరహితమయ్యింది (3)
10. భారతదేశానికి ముఖ ద్వారంగా (గేట్ వే ఆఫ్ ఇండియా) పిలిచే రేవు పట్టణం ఇదే (3)
12. 'తలకట్టు' ని కుదించండి (3)
17. 19 అడ్డంలోనిదే వ్రాసుకోండి (3)
20. 'లధాయి కా రాస్తా' ని అచ్చ తెలుగులో (4)
21. గంధము మరోలా (4)
24. 22 అడ్డంలోనిదే రెండో ఆన్సర్ (3)

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్, హైదరాబాద్, సెల్: 8143616342

## సై ఆట



గతవారం తారా 'పదం' సమాధానాలు

# ప్రాస-పదనిస : 30

పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్లపదాలతో గడులను పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలను కలిపితే... "ది గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్" అనే నవలా రచనకు గాను 1997లో బుకర్‌ప్రైస్ పొందిన ప్రముఖ భారతీయ రచయిత్రి పేరు దర్శనమిస్తుంది.

రూపకర్త: బొడ్డు మహేందర్, చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా, సెల్: 9963427242




## ప్రాస-పదనిస-29 సమాధానాలు

| | |
|---|---|
| శక్తి | ENERGY |
| లోకోక్తి | PROVERB |
| పంక్తి | LINE |
| యుక్తి | STRATAGEM |
| వ్యక్తి | PERSON |
| ఆసక్తి | INTEREST |
| ముక్తి | EMANCIPATION |
| కుయుక్తి | FRAUD |
| అభివ్యక్తి | EXPRESSION |
| భుక్తి | FOOD |
| భక్తి | DEVOTION |
| అతిశయోక్తి | HYPERBOLE |
| అనురక్తి | AFFECTION |

Answer: NELSON MANDELA

# నిండు జీవితానికి యోగ్యతా పత్రం

# యోగ





*యోగా..రెండక్షరాల పదం. ఇందులోనే శత కోటి శతఘ్నుల బలం. ఆధునిక మానవ జీవితానికి పరమౌషధం. వైద్య శాస్త్రం దగ్గర్నుంచి విజ్ఞాన శాస్త్రం దాకా ముక్త కంఠంతో యోగాకు యోగ్యతా పత్రం ఇచ్చాయి. ఊపిరి సలుపని జీవితానికి నిండు ఊపిరి...సకల దేహ దురవస్థలకు...అనారోగ్యాలకు ఈ యోగా దివ్యౌషధం ఎలా అయింది? మానసిక, భౌతిక సంబంధమైన రోగ నివారిణి ఎందుకయింది? హిందూ, బౌద్ధ, జైన మత ఆమోదాన్ని పొంది ఎలా విశ్వజనీనమైంది? రెండక్షరాల ఈ పదం ప్రపంచవ్యాప్తంగా మారుమోగడమేమిటి? అసలీ యోగా ఏమిటి? యోగా అంటే ఏమిటి?*

ఆధునిక జీవనం సంక్లిష్టమైపోయింది. ఉరుకుపరుగుల జీవితం. గొంతు కోత పోటీ. ఏదో సాధించాలనే నిరంతర తపన.. లేకుంటే ఇతరులకన్నా వెనుకబడిపోతామన్న భయం... న్యూనత.. ఆనందంగా బాల్యాన్ని కానీ యవ్వనాన్ని కానీ అనుభవించలేని స్థితి. బస్తాలకు బస్తాల పుస్తకాలతో కరెంటు బిల్లులు పెరిగేలా చదువుకోవడం.. తర్వాత ఉద్యోగ జీవితంలో పైకి ఎదగాలనే తపనతో కుర్చీని వదలకుండా శ్రమించడం. ఇవన్నీ చిన్న వయసులోనే వ్యక్తులు పెద్ద పెద్ద రోగాల బారిన పడేందుకు దోహదం చేస్తున్నాయి. నిరంతర ఒత్తిడి కారణంగా మనశ్శాంతి లోపించడం, బిపి, షుగర్ వంటి వ్యాధుల బారిన పడడం జరుగుతున్నది. ఇదం తా కూడా జీవన విధానంలో వచ్చిన మార్పుల కారణంగానే. ఆహారపు అలవాట్లు, క్రమశిక్షణ లేని జీవితం వెరసి ఆధునిక మానవుడిని అతలాకుతలం చేస్తున్నాయి. ఆరోగ్యం అనే పదానికి జీవితంలో అవకాశం లేకుండా చేస్తున్నాయి. స్థిరమైన మానసిక, శారీరక, సంతులన స్థితే ఆరోగ్యమని ఆధునిక సైన్సు నిర్వచిస్తోంది. ఆధునిక జీవనంలో ఇవన్నీ లోపిస్తున్నందునే వీటన్నింటికీ సమాధానంగా యోగ ప్రాముఖ్యత సంతరించుకుంది.

యోగ అన్న పదం సంస్కృతం నుంచి పుట్టింది. దీని అర్థం కలయిక లేదా సంయోగం అని. మానవుని శారీరక, బౌద్ధిక, ఆత్మిక కోణాలన్నింటినీ సమగ్రంగా సంయోగపరచి స్థిరమైన, సంతృప్తికరమైన, ఉత్పాదక జీవితాన్ని సాధించేందుకు, ఆధ్యాత్మికంగా ఈశ్వరునితో ఏకమయ్యేందుకు దోహదం చేసేదే యోగ.

భారత దేశంలో పుట్టిన యోగ ప్రాచీన గ్రంథాలన్నింటిలోనూ దర్శనమిస్తుంది. యోగుల సంభాషణల నుంచి పుట్టిందే యోగ అనే వాదనా ఉన్నది. అందుకే ఇది అత్యంత ప్రాచీనమైందని చెప్పవచ్చు. పురాణాల ప్రకారం యోగ విద్యను శివుడు తన పత్ని పా ర్వతికి ముందుగా వివరించి అనంతరం సమాజానికి వివరించాడుట. పతంజలి యోగ సూత్రాలు ఆధ్యాత్మికత లోతులను స్పృశిస్తాయి. సంస్కృతంలో ఆసనమనే పదానికి అర్థం భంగిమ. ప్రాథమికంగా ఆసనాలు ఎనభై నాలుగు ఉన్నాయి. అయితే ఏ ఆసనం ప్రత్యేకత దానిదే. ప్రతి దానికీ ఒక పేరు, చేయవలసిన పద్ధతి ప్రత్యేకంగా ఉంటాయి. ఏది ఏమైనా యోగ ద్వారా వ్యక్తి ప్రశాంతతను, ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, విజ్ఞానాన్ని సాధించవచ్చని ఆధునిక శాస్త్రవేత్తలు కూడా అంగీకరిస్తున్నారు. అందుకే ఇది ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. సాధారణ వ్యక్తుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరూ కూడా యోగాను సాధన చేస్తున్నారు.

ఆధునిక పరికరాలతో కూడిన జిమ్‌లు రోడ్డుకొకటి వెలుస్తున్నా, యోగాకు మాత్రం నానాటికీ క్రేజ్ పెరుగుతున్నది. దీనికి కారణం దీనివల్ల ఎటువంటి దుష్పరిణామాలు లేకపోవడమే. శారీరక వ్యాయామంతో పాటుగా ప్రాణాయామం చేయడం ద్వారా అనేక వ్యాధులకు ఇట్టే దూరం కావచ్చు. ముఖ్యంగా ఒత్తిడి కారణంగా వచ్చే బిపి, షుగర్, ఆస్తమా వంటి వాటికి దూరం కావచ్చు. అలాగే తేలికగా గుండె పోట్ల బారిన పడకుండా మనను మనం కాపాడుకోవచ్చు. కేవలం విశ్రాంతి పొందడానికో లేక శరీరానికి బద్ధకాన్ని వదిలించుకోవడానికో, సరిగా శ్వాసించేందుకో, ధ్యానించేందుకో లేక ప్రస్తుతం లేటెస్ట్ ఫ్యాషన్ కనుకో.. ఎందుకోసం యోగా చేసినప్పటికీ దాని వల్ల వచ్చే ఆరోగ్య ఫలితాలు మాత్రం అపారం.




## యోగ– ఆరోగ్యం

యోగ వల్ల కలిగే భౌతిక లాభాలు చెప్పలేనన్ని. ఏ వయసు వారైనా యోగ సాధన చేయవచ్చు. ఎందుకంటే ఇది వేగంగా ఇతర వ్యాయామాల వలె కఠినంగా ఉండదు. వయసును బట్టి ఆసనాలను ఎంచుకొని వేయవచ్చు. ఆసనాన్ని ఎంత నిదానంగా వేస్తే అంత మంచిదని యోగ చెప్తుంది. అదే సరైన విధానం కూడా. చురుకుగా మన అంగాలను కదిలించకపోవడం వల్ల అక్కడ పట్టేస్తుంది, ఇక్కడ విరుగుతుంది అనే భయం ఉండదు. నెమ్మదిగా చేయడం వల్ల కండరాలు కూ డా సహకరిస్తాయి. మొదటి వారం రోజులూ కొంత శ్రమ అనిపించినా తర్వాత తర్వాత ఆసనాలు వేయడం ఇంత తేలికా అనిపించడమే కాదు. అవి వేయడం వల్ల మనలో వస్తున్న మార్పు స్పష్టంగా కనుపిస్తుంటుంది. నిటారుగా నిలబడడం, స్వస్థత చేకూరిన భావన కలగడం ప్రారంభమవుతుంది. ఇక అందం కోసం యోగ చేసే యువతకు కూడా ఇది ఎంతో ఉపయుక్తంగా రుజువవుతూ వస్తున్నది.

యోగాసనాల వల్ల శరీరంలోని అన్ని కండరాలకూ వ్యాయామం అవుతుంది కనుక అది శరీరాన్ని బలంగా ఉంచుతుంది. వివిధ ఆసనాలు మన పాదాలను, కాళ్ళను, చేతులను, ఉదర భాగాన్ని, నడుము, భుజాలను బలంగా ఉంచుతాయి. ఆసనాలు వేసే సమయంలో కండరాలను సాగతీయడం, శ్వాసకు సంబంధించిన వ్యాయామాలు చేయ డంతో మన కీళ్ళు, స్నాయువుల, కండరాలు ఎంతో బిగువు లేకుండా వదులు అయ్యి ఎలా కావాలనుకుంటే అలా వంచేం దుకు దోహదం చేస్తాయి. ముఖ్యంగా ఆస్టియో ఆర్థరైటిస్ లేదా రుమాటైడ్ ఆర్థరైటిస్ ఉన్న వారు యోగ గురువు ఆధ్వర్యంలో వీటిని చేస్తే ఈ మార్పును స్పష్టంగా గమనించగలుగుతారు. సాధారణంగా ఈ సమస్య ఉన్నవారి కి కీళ్ళు వంచలేకపోవడం, విపరీతమైన నొప్పి వంటివి ఉంటాయి. కను క నిదానంగా వేసే ఆసనాల కారణంగా ఇవి వదులై నొప్పి తగ్గుతుంది.

యోగ సాధనలో అనేక మార్గాలు ఉన్నాయి. అష్టాంగ యోగ, పవర్ యోగ, విన్యాస యోగ, బిక్రమ్ యోగ వంటివి ఎన్నో.... ఒక్కో గురువు తన అనుభవానికి సృజనాత్మకతను కూడా జోడించి నూతన పంథాలను సృష్టిస్తున్నారు. గ్లామర్ ప్రపం చంలో పవర్ యోగాకు ఎంతో ప్రాచుర్యముంది. అయితే ఇది ఎంతో చురుకుగా చేయవలసి ఉంటుంది. ముఖ్యంగా ఇందులో ఒక దశ సాధన పూర్తి అయిన తరువాత చేయవలసిన ఆసనాలు క్లిష్టంగా ఉంటాయి. వీటన్నింటి లో హఠ యోగ ఎంతో సరళమైంది. అయితే అష్టాంగ యోగ, పవర్ యోగ, విన్యాస యోగ, బిక్రమ్ యోగలో మన గుండెకు సంబంధించి న కండరాలకు వ్యాయామం జరుగుతుంది.

హఠ యోగ ద్వారా నడుం నొప్పి, మెడ నొ ప్పి వంటివాటిని తేలికగా తగ్గించుకోవచ్చు. ఇందులో వేసే ఆసనాలు ఎంతో నిదానంగా వేయవలసి ఉంటుంది. ఇవి మన నడుం వద్ద ఉండే కండరాలను, మెడకు సంబంధించిన కండరాలను బలోపేతం చేస్తుంది.

బరువు తగ్గించుకోవడానికే కాదు మన ఎముకల సాంద్రతను పెంచుకోవడానికి కూడా యోగ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశను సమీపిస్తున్న మహిళలకు ఇది అత్యుత్తమ ఔషధం. ఎందుకంటే ఆస్టియోపొరోసిస్, ఎముకలు సన్నబడడం వంటివి జరుగుతాయి. అంతేకాదు, అనేక



రకాలైన గాయాల నుంచి కూడా స్వస్థత పొందవచ్చు. అయితే ఏదైనా గాయానికి చికిత్సగా యోగ సాధన చేయాలనుకున్నప్పుడు మాత్రం తప్పనిసరిగా వైద్యుని సంప్రదించాలి.

### నివారించవలసిన ఆహారం

- ★ మాంసం, చేపలు, గుడ్లు
- ★ జంక్‌ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్
- ★ నిల్వ ఉంచిన వెన్న వంటి పాల పదార్థాలు
- ★ మసాలాతో కూడిన ఆహారం
- ★ చక్కెర, మైదా వంటి పదార్థాలు
- ★ కృత్రిమ స్వీటెనర్లు
- ★ చద్ది ఆహారాన్ని తిరిగి వేడి చేసి తినడం
- ★ మద్యం, పొగాకు వంటి వాటికి దూరం
- ★ కూల్‌డ్రింకులు
- ★ మైక్రోవేవ్‌లో వండిన ఆహారం
- ★ జన్యుపరమైన మార్పిడి చేసిన ఆహారం.
- ★ గందరగోళ వాతావరణంలో తినడం లేదా హడావిడిగా తినడాన్ని ముగించడం.

### గుండెకు యోగ మంచిదేగా...

నిదానంగా చేసే యోగ మన రక్తపోటును తగ్గిస్తుంది. ఈ ఆసనాలు వేసేటప్పుడు శ్వాస మీద దృష్టి పెట్టవలసి వస్తుంది. ఈ కారణంగా శరీరమంతా రక్తసరఫరా క్రమబద్ధమవుతుం ది. హఠ యోగ సాధన ద్వారా బిపి రోగులు ఎంతో లబ్ధి పొందుతారు. ఎందుకంటే వీటికి సంబంధించిన ప్రాణాయామం, ఆసనాలు గుండె కొట్టుకునే వేగాన్ని తగ్గించి, రక్త పోటు ను నియంత్రిస్తుంది. యోగ సాధన వల్ల ఒత్తిడి కారణంగా వచ్చే చక్కెర వ్యాధి కూడా తగ్గుతుంది. పవర్ యోగ వల్ల మన కీలక కండరాలు బలోపేతం కావడమే కాకుండా శరీరంలో రక్తం, ప్రాణవాయువు సరఫరా క్రమబద్ధంగా జరుగుతాయి.

### మానసిక ఆరోగ్యానికి..

యోగ ఎవరి మానసిక ఆరోగ్యానికైనా మేలే చేస్తుంది. ఎందుకంటే యోగ వ్యక్తి విశ్రాంత స్థితికి వచ్చేందుకు తోడ్పడుతుంది. ఇది ఒక రకమైన మానసిక చికిత్సగా చెప్పవచ్చు. నిరంతర యోగ సాధన ఆందోళన, ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యం, మానసిక ఉద్వేగాలను నియంత్రితం చేసి, రోజంతా ఏకాగ్రతతో ఉండేందుకు సాయపడుతుంది. తీవ్రమైన ఆందోళన, డిప్రెషన్, మూడ్ స్వింగ్స్ వంటి వాటిని యోగ సాధన తగ్గించిన దాఖలాలున్నాయి.

యోగ ద్వారా పిల్లలు కూడా లబ్ధి పొందవచ్చు. దేని మీదా దృష్టి ఎక్కువ సేపు నిలుపకుండా, హైపర్ యాక్టివ్‌గా ఉండే పిల్లలు యోగాసనాలు, ప్రాణాయామం ద్వారా విశ్రాంతి స్థితితో లబ్ధి పొందుతారు. యోగ కూడా ఒక రకమైన ధ్యానమే కనుక మనకు మానసిక ప్రశాంతత చేకూరి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. చిత్రహింస, తీవ్రమైన మానసిక వేదనను అనుభవించిన బాధితులకు స్వస్థత చేకూర్చేందుకు యోగను ఉపయోగించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

తరచుగా తలనొప్పి వచ్చే వారు జేబులో మాత్రలు పెట్టుకొని తిరిగే అవసరం లేకుండా చేస్తుంది యోగ. ఉద్రేకంతో వచ్చే తలనొప్పులు, మైగ్రేన్ల బారి నుంచి కూడా బయటపడవచ్చు. ఎందుకంటే ప్రాణాయామం, యోగాసనాలు మన మెదడుకు రక్తం, ప్రాణవాయువు సరిగా సరఫరా అయ్యేందుకు దోహదం చేసే తలనొప్పి ప్రారంభం కాకుండానే నివారిస్తుంది.

రోజువారీ యోగ సాధన మన శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు పెరిగేందుకు దోహదం చేస్తుంది. దీనితో వ్యాధి నిరోధక శక్తి పెరగడ మే కాక ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినా వెం టనే స్వస్థత చేకూరేందుకు దోహదం చేస్తుంది.

### తీసుకోవలసిన ఆహారం

- ★ అన్ని రకాల తాజా పళ్ళు తీసుకోవడం మంచిది.
- ★ ఉల్లి, వెల్లుల్లి మినహా అన్ని కాయగూరలు
- ★ బియ్యం, గోధుమ, ఓట్లు వంటి సమీకృత ఆహారం
- ★ చిక్కుడు, గోరు చిక్కుడు, పెసరపప్పు వంటివి మితంగా
- ★ బాదం, కొబ్బరి, నువ్వులు, అక్రూట్లు వంటివి మితంగా తీసుకోవాలి.
- ★ వెన్న, నెయ్యి, నువ్వుల నూనె, పొద్దు తిరుగుడు పువ్వు నూనె, ఆలివ్ ఆయిల్ వంటివి (మితంగా).
- ★ పాలు, పెరుగు, వెన్న
- ★ తేనె, బెల్లం వంటి సహజసిద్ధ పదార్థాలు
- ★ అల్లం, దాల్చిన చెక్క, ఏలకులు, కొత్తిమీర, పసుపు, తులసి, ఆవాలు, జీలకర్ర, మెంతులు వంటి దినుసులు
- ★ హెర్బల్ టీలు, తాజా పళ్ళ రసాలు, మంచినీరు.

బరువు తగ్గించుకోవడానికి యోగ ఎంతో ఉత్తమ మార్గం. జీవితాంతం ఆరోగ్యవంతమైన బరువును కొనసాగించడానికి కూడా సాయపడుతుంది. వేగంగా బరువు తగ్గాలనుకునే వారు పవర్‌యోగాను ఆశ్రయించవచ్చు. ఇది చాలా చురుకుగా చేసేది కనుక కాలరీలు త్వరగా ఖర్చుయ్యి తొందరగా బరువు తగ్గేందుకు సాయపడుతుంది.

### యోగాతో లాభాలు...

నిద్రలేమితో బాధపడేవారికి ఇది మంచి ఔషధం. రోజూ యోగ చేస్తే అది మంచి గాఢమైన నిద్రలోకి జారుకునేందుకు సాయపడుతుంది.

అలసటను దూరం చేసి రోజంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండేందుకు సాయపడుతుంది.

నీరసం, అలసట, స్తబ్దత వంటి లక్షణాలకు యోగ మంచి చికిత్స.

### యోగ -ఆహారం...

కేవలం యోగాసనాలు వేయడం వల్లనే మనకు లబ్ధి చేకూరదు. యోగ ఒక జీవన విధానం. దానికి ఒక క్రమశిక్షణ ఉంటుంది.



ముఖ్యంగా ఆహారం విషయంలో యోగ సాత్వికాహారాన్ని ప్రోత్సహిస్తుంది. అంటే పూర్తి స్థాయి శాకాహారాన్ని యోగ సూచిస్తుంది. ఇటువంటి ఆహారం తీసుకోవడం వల్ల శాంతి, ప్రేమ, ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతాయని తెలుపుతుంది.

**తెల్లవారు జామున ఉత్తమం...**

యోగాసనాలు ఏ సమయంలో అయినా వేయవచ్చా? అసలు ఏ సమయంలో వేస్తే మంచిది? చాలా మందికి వచ్చే సందేహమిది. వాస్తవం చెప్పాలంటే యోగాసనాలు వేయడానికి ఉత్తమ సమయం తెల్లవారు జామే. ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఆటంకం లేకుండా లేలేత భానుడి కిరణాలు మేనుని తాకే సమయానికి ఆసనాలు వేస్తే మన ఆరోగ్యానికి ఎటువంటి ఢోకా లేనట్టే. భౌతికంగా ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు అసలు ఇతర ఆసనాల జోలికీ పోకుండా సూర్యనమస్కారాలను ఒకటి రెండు రౌండ్లు



వేసినా సరిపోతుంది. ఇతర సమయాల్లో వేసినప్పటికీ తెల్లవారు జామున వేస్తే కలిగే అనుభవమే వేరు. అయితే ఏదో తమకు తీరిన సమయంలో ఆసనాలు వేయాలనుకునే వారు ఆహారం తీసుకున్న నాలుగు గంటల వరకూ వేయకుండా ఉండడం మంచిదని గుర్తుపెట్టుకోవాలి.

**యోగా పై పరిశోధనలు:**

యోగ వల్ల ఎంత లబ్ధి చేకూరుతుందో ప్రచారం జరిగాక శాస్త్రవేత్తలు దీనిపై దృష్టి కేంద్రీకరించారు. యోగాసనాలు- వాటివల్ల చేకూరే లబ్ధిపై అధ్యయనాలు, పరిశోధనలు ప్రారంభమయ్యాయి. న్యూఢిల్లీకి చెందిన ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, ఫిజియాలజీ శాఖ యోగ శిక్షణానంతరం ఆస్తమా పేషెంట్లపై ప్రభావం గురించి 1996లో చేసిన పరిశోధనలో బ్రాంకియల్ ఆస్తమా నుంచి స్వస్థత పొందేందుకు యోగ ఎంతో ఉపయుక్తమని తేల్చారు. తొమ్మిది మంది బ్రాంకియల్ ఆస్తమా పేషెంట్లను వారంపాటు యోగా క్యాంప్‌లో ఉంచి జరిపిన పరిశోధన చేసి సమగ్రమైన యోగ జీవన విధాన కార్యక్రమం ఒక్క వారం రోజుల్లోనే బ్రాంకియల్ ఆస్తమా రోగులపై ప్రభావం చూపిందని పరిశోధకులు పేర్కొన్నారు.

అలాగే యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాకు చెందిన గ్రూప్ ఫర్ మైండ్-బాడీ డైనమిక్స్ అబ్సెసివ్ కంపల్సివ్ డిసార్డర్‌కు చికిత్సగా యోగ ఎంత వరకూ ఉపయుక్తమో చేసిన పరిశోధన ఫలితాలను 1996 మార్చి నెల ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ న్యూరోసైన్స్‌లో కొన్ని ప్రాణాయామ టెక్నిక్స్ ఒసిడి చికిత్సలో ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని కనుగొన్నట్టు పేర్కొంది. కేవలం ఒసిడి రోగులకే కాక సాధారణంగా ఒత్తిడి, ఆందోళనకు లోనయ్యేవారు కూడా ఈ టెక్నికల్ వల్ల లాభపడ్డారని పేర్కొంది. 2008లో యూనివర్సిటీ ఆఫ్ ఉటా నొప్పికి సంబంధించి యోగాసనాలు వేసే వారు, వేయని వారిపై అధ్యయనం జరిపింది. యోగ సాధన చేసేవారు నొప్పిని ఎక్కువగా భరించగలిగారని ఎమ్ఆర్ఐ స్కాన్ ద్వారా పరీక్షించి మరీ వెల్లడించింది.

ఇది ఇలా ఉండగా ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్‌లలో యుద్ధంలో పాల్గొని తిరిగి వచ్చిన సైనికులకు వాషింగ్టన్ డిసిలోని వాల్టర్ రీడ్ ఆర్మీ మెడికల్ సెంటర్‌లోని పరిశోధకులు ప్రాణాయామానికి సంబంధించిన పూర్తి విశ్రాంతినిచ్చే టెక్నిక్‌లను నేర్పుతున్నారుట. వాల్టర్ రీడ్‌లో సైకాలజిస్ట్ అయిన డా॥ క్రిస్టీ గౌరే మాట్లాడుతూ, సంప్రదాయక సైకో థెరపీకన్నా ఈ యోగా ఆధారిత చికిత్సలను సైనికులు ఎంచుకునేందుకు ముందుకు వస్తారని సైన్యం ఆశిస్తున్నట్టు పేర్కొనడం యోగ, ప్రాణాయామాల ప్రాముఖ్యతను, ప్రాచుర్యాన్ని వెల్లడిస్తోంది.

యోగా అమెరికాలో అత్యంత ప్రాచుర్యం పొందుతోంది. ఒక జాతీయ సర్వే ప్రకారం అమెరికాలోని వయోజనులలో 7.5 శాతం మంది యోగా కనీసం ఒక్కసారైనా ప్రయత్నించారు. మరో నాలుగు శాతం మంది అంతకు ముందు సంవత్సరం యోగ సాధన చేసి ఉన్నారుట. ఇక సెలబ్రిటీలు అయితే యోగ ఫ్యాన్స్ అయిపోయారు. మరికొంత కాలం పోతే యోగ మాదే అని అమెరికా పేటెంట్ తీసుకునే ప్రమాదమూ లేకపోలేదు. గతంలో వేప విషయంలో రగడ జరిగిన విషయం తెలిసిందే.

యోగ ఒక సమగ్ర జీవన విధానం. యోగ సాధన అంటే కేవలం ఆసనాలు వేయడం మాత్రమే కాదు. ఇందులో అనేక ప్రక్రియలు ఉంటాయి. ప్రాణాయామంతో పాటుగా అనేక భౌతిక పద్ధతుల ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఇవి దోహదం చేస్తాయి. కనుక 'యోగ' అంటే ఆసనాలతో సరిపెట్టుకోవడం కాదు. ఇది వ్యక్తి జీవితంలో సంభవించే విప్లవం. అప్పటివరకూ స్తబ్దుగా, నిర్లక్ష్యంగా జీవించిన వారు క్రమశిక్షణను పాటించడం. అస్తవ్యస్తంగా ఉన్న జీవన విధానాన్ని సరి చేసుకోవడం. నిద్ర లేచే సమ యం దగ్గర నుంచి నిద్రించే వరకూ, ఆహారపు అలవాట్లతో సహా అన్ని విషయాలలోనూ ఒక సమతుల్యాన్ని సాధించడం.

– జి. అనఘ

### యోగాపై సెలబ్రిటీల మోజు

భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా సెలబ్రిటీలు యోగపై మోజు పెంచుకుంటున్నారు. బాలీవుడ్ నటులే కాదు హాలీవుడ్ నటులు, ప్రముఖ పాప్ గాయకులు కూడా యోగ చేస్తున్న వారిలో ఉన్నారు. నిన్నటి తరం నటి రేఖ మొదలుకొని నేటి సోనాక్షి వరకూ యోగ చేస్తున్నవారిలో ఉండగా అమెరికాకు చెందిన హాలీవుడ్ తారలు మెగ్‌రెయాన్, జెన్నిఫర్ అనిస్టన్ వంటి తారలు అక్కడి యువతకు యోగ ఐకాన్లుగా మారారు. ప్రముఖ గాయకుడు రిక్కీ మార్టిన్, గాయని మడోన్నా కూడా యోగాను ఆశ్రయించారు. వీరంతా కూడా తాము నిత్యం యోగాను చేస్తుండడం వల్లే ఇన్ని విజయాలు సాధించగలిగామని చెప్పడం విశేషం. తాను యోగా చేయడం



ప్రారంభించి ఐదేళ్ళు అయిందని, అది తను మరింత ప్రశాంతంగా ఉండేందుకు దోహదం చేసి జీవితాన్నే మార్చి వేసిం దని మెగ్‌రెయాన్ వంటి తార పేర్కొనడం విశేషమే మరి. తాను యోగ నేర్చుకుంటున్నానని, ఇది మనల్ని గురించి మనం తెలుసుకోవడానికి ఎంతో దోహదం చేస్తుందని లాటిన్ పాప్ గాయకుడు రిక్కీ మార్టిన్ అంటున్నాడు. అది మన హృదయాన్ని, మెదడును అనుసంధానం చేసి జీవితంలో పిచ్చి పిచ్చి నిర్ణయాలు తీసుకోకుండా నివారిస్తుందని పేర్కొన్నాడు. వ్యక్తి నిరాడంబరంగా ఉండటాన్ని యోగ నేర్పుతుందని రిక్కీ తన అనుభవంగా చెప్తున్నాడు. ఇక మన తారలు శిల్పా శెట్టి, అనుష్క వంటి వారు యోగ సాధన కారణంగా ఇనుమడించిన అందచందాలతో తమ రంగాలలో ఎలా దూసుకుపోతున్నారో తెలిసిందే.

హెల్త్ గైడ్

# మనపై రంగుల ప్రభావం!

ప్రత్యామ్నాయ వైద్య విధానంలో అత్యంత ప్రముఖమైందిగా కలర్ థెరపీని చెప్పుకోవచ్చు. మనకు ఇంద్రధనస్సులో కనుపించే సహజ రంగులన్నిటికీ స్వస్థత చేకూర్చే గుణాలున్నాయంటే ఆశ్చర్యం అనుపించక మానదు. అంతెందుకు సూర్యుడికి, ఆరోగ్యానికీ ఎంతో సంబంధం ఉంది. అసలు సూర్యరశ్మి లేకుండా జీవరాశే లేదు కదా. వెలుతురు లేకపోతే మనకే ఎంతో ఆందోళనగా అనుపిస్తుంది. వెలుతురు లేకపోతే వ్యక్తులలో డిప్రెషన్ కూడా వస్తుందని అనేక అధ్యయనాల్లో రుజువైంది. అందుకే కలర్ థెరపీ ప్రాక్టీస్ చేసేవారు అటు రంగులను, ఇటు వెలుగునూ కూడా తమ పరికరాలుగా ఉపయోగించి స్వస్థత చేకూర్చే ప్రయత్నం చేస్తారు. కలర్ థెరపీ భౌతిక, మానసిక, ఉద్వేగపరమైన, ఆధ్యాత్మిక సమస్యలకు వేటికైనా ఉపయోగించవచ్చు.

ఈ కలర్ థెరపీ ప్రాచీన ఈజిప్టులో పుట్టిందని తెస్తోంది. వివిధ ప్రాచీన నాగరికతలలో కూడా దీనిని ఉపయోగించినట్టు పరిశోధకులు చెబుతున్నారు. రంగులు, వెలుగుపై విస్తృతంగా పరిశోధనలు చేసి న శాస్త్రవేత్తలు రంగు లు వ్యక్తులలో భావోద్వేగపరమైన ప్రతిస్పందనలు క లిగిస్తాయని చెబుతున్నా రు. అయితే ఒక రంగు పట్ల అందరూ ఒకేలా స్పందించకపోవడం విచి త్రం. మనం ఆకర్షితమయ్యే రంగులు మనలో అసమతుల్యత ఉన్నదో పట్టి చెప్తాయిట. కొన్ని రంగులు మనలో సానుకూల భావాలను, మరికొన్ని ప్రతికూల భావాలను రేకెత్తిస్తాయి. వీటి ని అధ్యయనం చేసినవారే కలర్ థెరపీ చేస్తారు.

**కలర్ థెరపీలో ఉపయోగించే పరికరాలు:**

రత్నాలు, కొవ్వొత్తులు, దీపాలు, క్రిస్టల్ దండం, క్రిస్టల్ లేక గాజు పట్టకం, రంగు బట్టలు, రంగునీటితో స్నానపు చికిత్స, రంగు కళ్ళ జోళ్ళు, లేజర్లు. ప్రధానంగా ఈ పరికరాలను ఉపయోగించి థెరపిస్ట్ చికిత్స చేస్తారు. ముందుగా మనం వేసుకునేందుకు ఎంచుకునే దుస్తుల రంగులు వాటి ప్రభావాల గురించి తెలుసుకుందాం.

పసిపిల్లలకు సంబందించి దుస్తులను గమనిస్తే అన్నీ లేతరంగుల్లోనే ఉంటాయి. వారికి ఆహ్లాదాన్ని, విశ్రాంతిని ఇవ్వడానికే ఆ రంగులను ఎంచుకుంటారు. అలాగే మనం ఎంచుకునే రంగులు కూడా మన వ్యక్తిత్వాన్ని ఎంతో కొంత వ్యక్త పరుస్తాయి. ఫ్యాషన్ పేరుతో వెర్రిగా మనకి సరిపడని రంగులు ధరించడం వల్ల దుష్పరిణామాలు కూడా సంభవిస్తాయట. కొన్ని రకాల రంగుల దుస్తులు ధరిస్తే అవి మన మూడ్స్‌ను కూడా ప్రభావితం చేస్తాయి. ఏ రంగు ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూద్దాం.

**ఆకుపచ్చ:** అన్ని రంగులలోకీ స్వస్థత చేకూర్చగల గుణాలు ఆకుపచ్చలోనే ఎక్కువ ఉంటాయిట. ప్రకృతికి చిహ్నం ఈ రంగు. చెట్లు, పచ్చిక బయళ్ళు అన్నీ ఈ రంగే. ఇది నూతన ఎదుగుదలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. చిగుళ్ళు వేసినట్టు అనమాట. ఏదైనా కొత్త పని చేపట్టేటప్పుడు లేదా జీవితంలో నూతన అధ్యాయం మొదలెడుతున్నామనుకున్నప్పుడు ఈ రంగు ను ఎంపిక చేసుకోవడం మంచిదని కలర్ థెరపిస్టులు చెప్తారు. ఆకుపచ్చ పురోమనానికి బాటలు వేస్తుందన్న మాట. సో! వార్డ్‌రోబ్‌లు ఒకటో రెండో ఆకుపచ్చ డ్రెస్‌లను పెట్టుకోవడం మరువకండి.





**నీలం:** ప్రశాంతత, స్వచ్ఛతకు చిహ్నం అట. ఈ రంగు దుస్తులు ధరించి బయటకు వెడితే వెళ్ళిన చోట ఆ వాతావరణం ఏర్పడడానికి దోహదం చేస్తుందిట. ముఖ్యంగా సముద్ర నీలానికి సంబంధించిన షేడ్లను ధరిస్తే ఎంతో ప్రశాంతత వస్తుంది. నెమలికంఠం లేదా ముదురు నీలం రంగులు మనకు కంఫర్ట్ జోన్ భావన కలిగిస్తాయి. అంటే మనకు ఎంతో సౌకర్యంగా ఉన్న భావనను కలుగిస్తాయన్నమాట.

**బూడిద రంగు లేక నలుపు:** వాస్తవానికి ఈ రెండు రంగులూ ఫ్యాషన్‌లో ఎంతో ప్రాధాన్యత వహిస్తాయి. వార్డ్‌రోబ్‌లో కనీసం ఒక్క నల్ల డ్రెస్ అయినా లేకపోతే ఎలా అంటూ అమ్మాయిలు బాధపడిపోతుంటారు. కొన్ని సమావేశాలు, పార్టీలలో నలుపు రంగు సూట్ ధరించడం తప్పనిసరి. ఈ రంగులు లోప్రొఫైల్‌గా ఉండేందుకు దోహదం చేస్తాయిట. అయితే ఎక్కడైనా ప్రముఖంగా కనుపించాలనుకుంటే మాత్రం నలుపు ధరించవద్దని థెరపిస్టులు చెబుతున్నారు.

**ఆరెంజ్:** ఎంతో ఉత్తేజాన్ని, సృజనాత్మకతను కలుగ చేసే రంగిది. ప్రపంచంలోకి దూసుకువెళ్ళి ఏదో సాధించమని ఈ రంగు ప్రోత్సహిస్తుందిట. ఇది చాలా శక్తిని, ఉత్తేజాన్ని ఇచ్చే రంగు. అంతే కాదు ఇది ఇచ్చే స్ఫూర్తి కూడా అంతే రుచికరంగా ఉంటుంది. ఆ రం గు ధరిస్తే సరదాగా ఉండాలనిపిస్తుందిట. ఈ రంగులో లైంగిక శక్తి కూడా ఉంటుందిట. అ యితే ఇది కలిగించే ఉత్తేజం కారణంగా వ్యక్తు లు ఈ రంగును వేసుకొని సౌకర్యంగా ఉండలేరు. అయితే సీరియస్ సందర్భాల్లో వీటిని వే సుకోవడం సరి కాదు. కానీ మూడ్ బాలేనప్పు డు, డిప్రెషన్‌గా ఉన్నప్పుడు ఈ రంగు ధరిస్తే అది మనకు ఎంతో ఉపయోగపడుతుంది.

**పింక్:** దయ, హృదయ స్వచ్ఛతకు ఇది చిహ్నం. చాలా మంది ఈ రంగు పసిపిల్లలు, ఆడపిల్లలు ధరించే రంగని దీనిలో ఫెమినైన్ ఎనర్జీ ఎక్కువ ఉంటుందని భావిస్తారు. అయితే దానికన్నా ముఖ్యమేమిటంటే పింక్ ధరించడం దయను, స్వచ్ఛతను వ్యక్తీకరిస్తుందిట. పింక్ దుస్తులు ధరించిన స్త్రీ అయినా పురుషుడైనా వారిని సమీపించడం చాలా తేలిక అనే భావన వస్తుంది. అలాగే వారికి ప్రేమించే సామర్థ్యముంది అను కుంటారు. అంటే ఈ రంగుని వ్యక్తికి సాత్వికతను ఇస్తుందన్నమాట. పింక్ సూట్ కాని వా రు మెజెంటా వంటి రంగులు ప్రయత్నించవచ్చు.

**పర్పుల్:** ఈ రంగుకు పదిమందిలో మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే శక్తి ఉంటుందిట. ఈ రంగు వేసుకున్నామంటే మనను గమనించమని మనకు తెలియకుండానే కోరుకుంటున్నామన్నమాట. ముఖ్యంగా వయోలెట్ పాళ్ళు ఎక్కువ ఉంటే మాత్రం వారు ప్రత్యేకంగా కనుపిస్తారనే అర్థం. ఇది చాలా శక్తివంతమైన రంగు కనుకే ఆ ప్రభావాన్ని చూపగలుగుతుంది.

**ఎరుపు:** శక్తివంతమైన, ఆత్మవిశ్వాసాన్ని కలిగించే రంగు. మనలో ఆత్మ విశ్వాసం లోపించినప్పుడు ఈ రంగు వేసుకుంటే అది చూపే ప్రభావమే వేరంటున్నారు. అయితే మరీ ఎక్కువగా ఎరుపు దుస్తులు వేసుకుంటే ఆత్మవిశ్వాసం లేని వారు మిమ్మల్ని చూసి భయపడవచ్చు. కాగా, ఈ రంగును ఒక పద్ధతి ప్రకారం దృశ్యీకరించుకోగలిగితే మీలో ఉండే ఎనర్జీ సమతులం అవుతుంది. ఎరుపు

(మిగతా 24వ పేజీలో)




# కోరిన వరాలిచ్చే మొగిలీశ్వరుడు...



హిందువులకు మహాపవిత్ర దినమైన మహాశివరాత్రి నాడు వ్రతమాచరిస్తే శత అశ్వమేధ యాగాలు చేసిన ఫలితం కలుగుతుందని పురాణాలు పేర్కొంటున్నాయి. ఆరోజు శివలింగాన్ని అభిషేకించే లింగార్చనకు ఎనలేని ప్రాధాన్యం. అటువంటి క్షేత్రాలు ఆంధ్రప్రదేశ్‌లో మల్లిఖార్జున ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయం, ద్రాక్షారామం, భీమేశ్వరాలయం ఎంతో ప్రాముఖ్యతను పొందాయి. వాటితో పాటు చిత్తూరు జిల్లా పలమనేరు నియోజక వర్గంలోని బంగారుపాళ్యం మండల పరిధిలోని అటవీ ప్రాంతానికి దగ్గరగా దక్షిణ కాశీగా పేరొందిన మొగిలి గ్రామం కూడా ప్రసిద్ధమైనదే. ఇక్కడ వెలసిన శ్రీ ప్రసన్న కామాక్షి సమేత శ్రీమొగిలీశ్వరాలయం పంచ క్షేత్రాల్లో మొదటిగా భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నది.

ప్రతి ఏడాది మహాశివరాత్రి సందర్భంగా పది రోజుల పాటు అత్యంత వైభవంగా ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు చిత్తూరు జిల్లా వాసులేగాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు. దేవాలయం చుట్టూ ఎత్తైన కొండలు, పచ్చటి పొలాలు, ప్రకృతి ప్రసాదించినట్లుగా చల్లటి గాలితో ఆహ్లాదకరంగా కనిపించే వాతావరణం వుంటుంది. ఇక్కడి పకృతి పచ్చదనానికి ఆకర్షితులై కూడా అనేక మంది పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు.

**ఆలయ చరిత్ర :** ప్రస్తుతం పుష్కరిణిగా ఉన్న ప్రదేశంలో మొగిలిపొద ఎక్కువగా ఉండేది. ఈ పుష్కరిణిలో ఆనాటి నుంచి నేటి వరకు కూడా నంది విగ్రహం నోటి నుంచి నీరు కరువులోను నిరంతరాయంగా వస్తూ ఉంటుంది. ఈ నీటిని భక్తులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈ నీరు ఎక్కడి నుంచి వస్తుందో ఇప్పటి వరకు ఎవరికీ అంతుబట్టలేదు. అప్పట్లో ఓ మొగిలి పొదలు మధ్య ఒక నీటి దారువ ఉండేదని, మేత మేసిన పశువులు ఈ పొదల మధ్య సేద తీర్చుకొని పక్కన ఉన్న నీటి ధారలో నీళ్ళు తాగుతూ ఉండేవని చెబుతుంటారు. ఒక రోజు నీటి ధారలో నల్లటి రాయి పశువులు తాగే నీటికి అడ్డు రావడంతో మొగిలప్ప ఆ రాయిని తొలగించడానికి ప్రయత్నించాడు. ఆ రాయి కదలక పోవడంతో తన వద్దనున్న గొడ్డలితో రాయిపైకొట్టగా ఆ దెబ్బకు ఆ రాతి నుంచి రక్తం కారడంతో భయభ్రాంతులకు గురయ్యాడు. దెబ్బ తగిలిన ఆ రాతికి అతను ఆకు పసురుతో చికిత్స చేసి ప్రతి రోజు భక్తితో పూజలు నిర్వహిస్తూ వచ్చాడు.

మొగిలప్పకు చెందిన ఆవుల్లో ఒక ఆవు పాలు పితకనివ్వక తంతూ గ్రామానికి దక్షిణ దిశలో మూడు కిలో మీటర్లుదూరంలో గల దేవర కొండకు వెళుతూ ఉండేది. ఆ రహస్యం తెలుసుకోవడానికి ఓ రోజు మొగిలప్ప ఆవును వెంబడించగా ఆవు కొంతదూరం వెళ్ళి స్వరంగ మార్గం గుండా వెళ్ళింది. ఆ ప్రదేశంలో సాక్షాత్తు కైలాసాన్ని మరుపింప చేసే అద్భుత దృశ్యాన్ని చూసి చీకట్లో అలాగే నిశ్చేష్టుడై ఉండి పోయాడు. పార్వతి దేవి అక్కడ ఉన్న శివలింగానికి పాలభిషేకం చేస్తూ చీకట్లో నిలబడి ఉన్న మొగిలిప్పను చూసింది. అందుకు భయభ్రాంతులకు గురైన మొగిలప్ప శరణుకోరగా ఈ రహస్యాన్ని ఎక్కడా బయటకు చెప్పరాదని చెప్పింది. దీంతో అతను దైవ చింతనా పరాయణుడిగా మారిపోయాడు. భర్త దైవచింతనను గమనించిన భార్య గ్రామ



పెద్దలతో పంచాయితీ నిర్వహించింది. తాను నిజం చెబితే మరణిస్తానని మొగిలప్ప ఎంత చెప్పినా వారు వినకపోవడంతో విధిలేని పరిస్థిలో మొగిలప్ప చితిపేర్చమని చెప్పి, చితిపై కూర్చొని తాను చూసిన సంఘటలన్నీ వివరించాడు. వెంటనే మొగిలప్ప తల పగిలి మృతి చెందాడు.

ఇతని పేరుమీదనే ఈ దేవాలయంలోని దేవునికి మొగిలీశ్వరుడు అనే నామం ఏర్పడింది. కర్నాటక రాష్ట్రానికి చెందిన కొంతమంది వ్యాపారులు ఈ దారిగుండా వెళ్తూ శివలింగాన్ని దర్శించుకొని వ్యాపారంలో అధికలా భాలు అర్జించేవారు. తమ భక్తికి నిదర్శ నంగా మొగిలీశ్వరునికి మొగిలివద్ద ఆల యం నిర్మించారు. ఆ నాటినుండి నేటి వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మొగిలిలో అతి వైభవంగా జరుగుతున్నాయి.



*(బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్)*

---

(24వ పేజీ తరువాయి)

వేసుకున్న రోజు అంతా సమతులంగా ఉండే అవకాశముంటుంది.

**తెలుపు:** తాజా దృక్పథం, కొత్త ప్రారంభాలకు ఇది చిహ్నం. తెలుపు రంగు వేసుకుంటే నిరాశాపూరిత భావాలు తగ్గుతాయి. తెలుపు ప్రతికూల భావాలు తుడిచిపెట్టుకుపోయి, కొత్త ప్రారంభాలకు చిహ్నం. తెల్ల డ్రెస్ వేసుకున్నామంటే ఆ రోజు తాజాగా ప్రారంభించేందుకు అవకాశం వచ్చినట్టే అన్నమాట. అయితే మచ్చలు, మరకలు, నీరుగావి పట్టిన తెల్ల దుస్తులు వేసుకుంటే లాభం లేదుట.అందుకే వాటి స్థానంలో కొత్త వాటిని తెచ్చిపెట్టుకోవడం మంచిదంటున్నారు.

**పసుపు:** మనకు ఉల్లాసం, సంతోషం కావాలనుకుంటే వేసుకోవలసిన రంగు పసుపు పచ్చ. సూర్యుడికి సంబంధించి ఉన్న స్వస్థత చేకూర్చే లక్షణాలే పసుపు పచ్చలో కూడా ఉంటాయి. సానుకూల ఆలోచనలు, ఉత్తేజం, స్నేహశీలత వంటివి ఈ రంగుకి సంబంధం చిన లక్షణాలు. పసుపు, బంగారంలని అన్ని షేడ్స్ సంతోషంగా ఉండేందుకు దోహదం చేస్తాయి. పసుపు పచ్చని దుస్తులు వేసుకున్నారంటే స్థిరమైన అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నట్టే చూశారు కదా ఇంకా ఎన్నో విషయాలు కలర్ థెరపీకి సంబంధించి ఉన్నాయి. అవి తదుపరి వ్యాసంలో తెలుసుకుందాం.




# కామసూత్ర యోగ



డా॥ హిప్నో కమలాకర్
ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి
సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్
మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.
ఫోన్: 040-27623310, 27623320, సెల్: 98491 30141

వీరాధివీరుడు:



వీరత్వం కలిగిన ఒక పరాక్రమవంతుడు తన అందమైన కన్యకను బాహువుల్లో ఇముడ్చుకుని, తన శారీరక సౌఖ్యాన్ని మరింత ఎక్కువ చేయాలని భావిస్తాడు. ఈ వీరుడు బలిష్టంగా ఉంటాడు కానీ ఎంతో మృదువుగా రతి చేస్తాడు. ఇతనిని అల్లుకుపోయే కన్యక నాజూకైనది. తనను తాను అంకితమిచ్చుకునే స్వభావం కలది. అతనిని పెనవేసుకుని హత్తుకుంటూ, అతని శారీరక సౌష్టవానికి, వీరత్వానికి లొంగిపోతుంది. ఈ విధంగా ఈ భంగిమలో ఇరువురూ ఏకం అవుతారు.

వీరాధివీరుడు రతి భంగిమ:

ఈ భంగిమలో ఎక్కువసేపు ఉండటానికి పురుషునికి శారీరక సౌష్టవం, బలం ఉండాలి. 'బ్యాలెన్స్', 'వీరాధివీరుడు' వ్యాయామాలు రెండూ ఈ రతి భంగిమకు ఉపయోగపడతాయి. కాళ్ళలోను, మడమలు, మోకాళ్ళు తొడలకు మంచి పటుత్వాన్ని కలిగిస్తాయి.

1. పురుషుడు ముందుగా తన కాళ్ళను 3,4 అడుగుల ఎడంగా పెట్టి నిటారుగా నుంచోవాలి. తన రెండు చేతులు శరీరానికి ఇరువైపులా రిలాక్స్‌డ్‌గా ఉంచాలి. అలాగే తన రెండు పాదాలు తిన్నగా పెట్టాలి. ఇప్పుడు తన ఎడమకాలి పాదాన్ని కుడిపాదానికి సరిగ్గా లంబంగా ఉండే విధంగా తిప్పాలి. తరువాత ఎడమ కాలి మోకాలిని వంచాలి. ఉపరితలానికి, అతని మోకాలు 90డిగ్రీల కోణం చేస్తూ నిటారుగా ఉండేలా ఉంచాలి. అతని కుడికాలు కుడివైపుకు పూర్తిగా చాపి ఉంచాలి. ఈ రెండు కాళ్ళను బ్యాలెన్స్ మెయింటైన్ చేయడం చాలా అవసరం. శరీరం బరువు రెండు కాళ్ళపైనా సరిసమానంగా ఉండేలా జాగ్రత్త పడాలి. ఇప్పుడు ఇతనితో రతిలో పాల్గొనే కన్య అతనికి దగ్గరగా నిలబడాలి. పురుషుడు వీరాధివీరుడు భంగిమలో స్థిరంగా నిలబడిన తరువాత, బ్యాలెన్స్ విషయంలో విశ్వాసం ఏర్పడిన తరువాత ఆమె కుడిపాదాన్ని అతని ఎడమ తొడ మీద పెడుతుంది. ఆమె తన కుడి చేతిని నడుం మీద పెట్టుకోవాలి. ఎడమచేతిని అతని మెడచుట్టూ వేసి ఉంచాలి.





2. ఇప్పుడు ఆమె తన శరీరాన్ని తిప్పి అతని ఎడమ తొడపై కూర్చుకుంటుంది. తన ఎడమ కాలిని నేల మీద ఆన్చి, తన బరువును మోపుతూ, అతని మెడను చేతులతో చుట్టి దగ్గరకు జరుగుతుంది.

3. ఇప్పుడు అదే విధంగా పురుషుడు, మడచి వుంచితన తన కుడికాలిని పైకి ఎత్తాలి. స్త్రీ తన కుడిచేతిని అతని కుడితొడ వెనకకు పోనిచ్చి అతడి కుడికాలి పిక్కను పట్టుకొని బ్యాలెన్స్ ఇవ్వాలి. ఈ స్థితిలో పురుషుడు తన కుడిచేతిని స్త్రీ నడుంని పట్టుకోవడానికి ఉపయోగించాలి. ఈ భంగిమలో రతి చేసేటప్పుడు బ్యాలెన్స్ కుదరడం కష్టంగా అనిపిస్తే ఒక గోడకు ఆనుకుని నిలబడి చేయవచ్చు.



చెట్టు:

ప్రేమ వేళ్ళు బలంగా ఉంటే శాఖలు ఎట్లాంటి తుపాను గాలులు వీచినా నిలబడతాయి. ఎన్ని కష్టనష్టాలు ఏర్పడినా వాటన్నిటి మధ్య, ఆనందకరమైన సుఖసంతోషాలు ఇరువురి మనసులను, మమతలను ఏకం చేసి, రమ్యమైన జీవితాన్ని అందిస్తుంది.

చెట్టు ఆకారంలో భంగిమ:

ఈ సంక్లిష్టమైన కష్టమైన భంగిమలో రతి చేసుకోవడారి దంపతులిరువురూ తమ మనస్సును లగ్నం చేసుకోవాలి. 'బ్యాలెన్స్' చెట్టు, కాలు సాగతీయడం వంటి వ్యాయామాలు చేయడం ద్వారా ఈ భంగిమకు అవసరమైన కండరాల శక్తిని ఏర్పరచుకోవచ్చు. అలాగే తుంటి భాగంలో కండరాల కదలికలను సవ్యంగా చేయవచ్చు.

1, దంపతులిరువురు స్త్రీ వెనుక, పురుషుడు కలిసి నిలబడాలి. పురుషుడు తన కుడి కాలిని ఎత్తి ఎడమ తొడవద్ద మడవాలి. అదే విధంగా స్త్రీ ఎడమకాలిని ఎత్తి కుడి తొడవద్ద మడవాలి. తమ తమ శరీర భాగాన్ని రెండు కాళ్ళకు సమానంగా పంపిణీ అయ్యే విధంగా పెట్టుకొని, నిలబడి ఉన్న ఒంటికాలి మడమపై ఎక్కువ భాగం పడకుండా చూసుకోవాలి. ఈ భంగిమలో కుడివైపు భాగం మగతనానికి, ఎడమ భాగం స్త్రీత్వానికి గుర్తు. స్త్రీ తన రెండు చేతులను జోడించి, తనలోని ఈ రెండు తత్వాలు ఏకమైనట్లుగా సూచించాలి. పురుషుడు తన ఎడమ చేతిని స్త్రీ నడుంపై ఉంచి ఆమె బ్యాలెన్స్ తప్పకుండా సహకరించాలి. ఈ భంగిమలో నుంచున్నప్పుడు దంపతులు ఒకరినొకరు చూసుకునే అవకాశం ఉండదు కాబట్టి వీరిరువురు తమ దృష్టిని తమ శక్తుల కలయికపై కేంద్రీకృతం చేసి ఉంచాలి.



2. ఇప్పుడు స్త్రీ తన ఎడమ చేతిని, తన ఎడమ కాలిలో మోకాలి కిందగా పెట్టి ఆ కాలుని పైకి ఎత్తాలి. అపుడు అలా ఎత్తిన ఎడమ కాలి పిక్కలను పట్టుకొని సపోర్టివ్వాలి. స్త్రీ తన కుడి చేతిని, కుడివైపుకు చాపి ఉంచాలి.



3. ఇప్పుడు అదే విధంగా పురుషుడు మడచి ఉంచిన తన కుడికాలుని పైకి ఎత్తాలి. స్త్రీ తన కుడికాలిని పైకి ఎత్తాలి. తన కుడి చేతిని అతని కుడి తొడ వెనుకవైపుకు పోనిచ్చి అతని కుడి కాలు పిక్కను పట్టుకొని బ్యాలెన్స్ ఇవ్వాలి. ఈ భంగిమలో రతి చేసేపుడు బ్యాలెన్స్ కుదరడం కష్టమనిపిస్తే ఒక గోడకు అనుకుని చేయవచ్చు.



ఎత్తుకోవడం:

ఇతరులను ప్రేమించటం ఒక కళ. అలా ప్రేమించే కళలో ఉండే సిద్ధాంతం, ఆదరణ, విధానం, టెక్నిక్‌లు తెలుసుకుని ఉండాలి. అపుడే ఇతరులను ప్రేమించడంలో నైపుణ్యాన్ని కనబరచగలం. ఎలా ప్రేమించాలో తెలిస్తే,

ఖచ్చితంగా మనం కూడా ప్రేమించబడతాం. ప్రేమ అన్నది ఒక మానసిక సామర్థ్యం. దీనిని మనం ఒక పద్ధతి ప్రకారం అలవర్చుకోవాలి. ఈ కళ అభివృద్ధి పర్చుకుంటే మనకు ఎటు వంటి సందర్భాలలోనైనా ఈ ప్రేమ పండించుకుని ఆనందించే విస్తృతమైన స్వేచ్ఛ లభిస్తుంది.



**ఎత్తుకోవడం-భంగిమ:**

ఈ భంగిమ పురుషుని శారీరక బలం, సౌష్టవం మీద ఆధారపడి ఉంటుంది. సహచరుడిపై విశ్వాసం స్త్రీకి అవస రం. మొదటిసారి ఈ భంగిమ చాలా కష్టం. నెమ్మదిగా నిరంతర అభ్యాసం ద్వారా ఇది సాధించవచ్చు. ముందు తెలుసుకున్న 'శునకభంగిమ', 'తలనుండి మోకాలి దాకా' భంగిమలను బాగా సాధన చేస్తే ఇది సులభమవుతుంది. స్త్రీకి తన శరీరాన్ని సులభంగా వంచే తత్వం అలవాటు కావాలి. అలాగే సరైన సమయంలో తేలికగా వెంటనే లంఘించే తత్వం ఉండాలి. పురుషుని వీపు బలంగా ఉండాలి. స్త్రీని ఎత్తుకునేపుడు నడుముపై అధికభారం పడకుండా, మోకాలిని స్వల్పంగా వంచడం చాలా ముఖ్యం. లేకపోతే నడుం విరిగే ప్రమాదముంది.

1. దంపతులిద్దరూ ఒకరికొకరు ఎదురుగా నుంచోవాలి. పురుషుడు తన ఎడమ కాలిని మోకాలి వద్ద వంచి కుడికాలి మోకాలిని నేలపై ఆన్చి కిందకి వంగాలి. ఆమె నడుము, పిరుదుల మీదుగా చేతులు వేసి పట్టుకోవాలి. అపుడు స్త్రీ తన కుడికాలిని పైకి ఎత్తి అతని ఎడమ భుజం మీద వేసి, వీపువైపుకి మోకాలిని ఉంచాలి. తన ఎడమ చేత్తో అతని మెడను పట్టుకోవాలి.



2. ఇప్పుడు పురుషుడు పైకి లేవాలి. అలా పురుషుడు పైకి లేస్తున్నప్పుడు స్త్రీ తన ఎడమ కాలి పాదాన్ని ఎత్తి మునివేళ్ళపై ఆధారపడి, తన కుడికాలిని అతడి ఎడమ భుజంపైనే ఉంచాలి.



3. ఇపుడు పురుషుడు ఆమెను ఎత్తుకోవాలి. అతను తనను ఎత్తుకునే ప్రయత్నం చేస్తున్న అదే సమయంలోనే స్త్రీ వెంటనే అతనిపైకి లంఘించి, ఎడమ తొడను అతని కుడి భుజంపై వేయాలి. అతను తనను ఎత్తుకున్నాక తన రెండు కాళ్ళను, బాహువులను ఇరు వైపులా ఉంచా లి. ఈ దశలో అతనిపైకి ఎక్కడంలో స్త్రీ శారీరక లాఘవాన్ని ప్రదర్శిస్తే, అతనిపై ఎక్కువ ఒత్తిడి ఏర్పడదు. ఆమె బరువును మోస్తూ కూడా అతను బ్యాలెన్స్‌డ్‌గా నిలబడగలుగుతాడు. ఈ దశలో స్త్రీ పురుషులు ఒకరికొకరు చేతులతో సపోర్టు ఇచ్చుకుని సహకరించుకోవడం చిత్రాన్ని గమనించి తెలుసుకోవచ్చు.






విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ

ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీఘ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

08051768266, 09708054912, 08986128295


## సమస్యలు సమాధానాలు

నాకిపుడు 60 సం॥లు. నాకు 45 ఏళ్లు వచ్చేవరకు ఆరోగ్యకరమయిన సెక్సు జీవితాన్ని గడిపాను. తర్వాత నా భార్య గతించాక నేను యోగా మెడిటేషన్ వంటి కార్యక్రమాలను చేస్తూ, ఉప్పుకారాలను తగ్గించాను. మాంసాహారాన్ని వదిలిపెట్టాను. ధ్యానంలో గడుపుతూ కోరికల్ని తగ్గించుకున్నాను. ఎపుడో మూడు నాలుగు నెలలకొకసారి హస్తమైధునాన్ని ఆశ్ర యించాల్సి వచ్చేది. నాకు ఆశ్చర్యం కల్గించేదేమంటే, రాత్రిళ్లు అప్రయత్న వీర్యస్కలనాలు కూడా నిలిచి పోవడం. నాలో సెక్సు సామర్థ్యం పడిపోయిందా ? ఐదారేళ్లు గడిచాక అనుకుంటాను, యూరిన్ ఇన్‌ఫెక్షన్ కారణంగా యూరాలజిస్టును కలిసాను. ఆయన ప్రోస్టేట్ గ్రంధి వాపు వుందని అన్నారు. వీర్య స్కలనాలు కాకపోవడం ప్రోస్టేటు గ్రంధిపై అదనపు వత్తిడి కల్గించకుండా వుండేందుకుగాను వారానికొక సారయినా హస్తమైధునం చేసుకోవల్సిందిగా సూచించారు. ఇవుడు నాకు వచ్చిన మరో సమస్య.....ఉదయం పూట అంగస్థంభన కావడం లేదు. అలాగే ఎపుడయినా హస్త మైధునం చేసుకునేటపుడు స్కలించే వీర్యం పలుచగా వుంటోంది. పిచికారితో కొట్టినట్టుగా స్కలనం కావడం లేదు. నేను స్వయంగా నాలో లైంగిక పటుత్వాన్ని కోల్పోయే పరిస్థితుల్ని కల్పించుకున్నానా అని నాకు అన్పిస్తోంది. తిరిగి ఈ సామర్థ్యాన్ని పొందాలంటే ఏం చేయాలి ?

మీలో కామేచ్ఛ కోల్పోవడం జరగలేదు. మీ లైంగిక ఉద్రిక్తతను సమాజం ఆమోదించే మార్గం వైపుకు మళ్లించడం జరిగింది. దీనిని సైకాలజీలో సబ్లిమేషన్ అంటారు. ఏ వస్తువయినా వాడక పోతే పనికి రాకుండా పోతుందనే మాట మీ పరిస్థితికి వర్తిస్తుంది.

హస్తమైధునాన్ని మీరు కామాతురతను విడుదల చేసుకోవడానికి కాకుండా, యాంత్రికమైన విధిగా చేయడం వల్లనే మీకు అంగస్తంభన సమస్య తలెత్తింది. మీ వీర్య స్కలనం సరిగ్గా కాకపోడం కూడా ఇందుమూలంగా తలెత్తిన సమస్యే ! మీ పెరిగిన వయసు కారణం చేత వీర్యం తగిన పరిమాణంలో లేక పోవడం, స్కలనం ఫోర్స్‌గా కాకపోవడం జరుగుతుంది. ప్రోస్టేట్ గ్రంధి వావుకు సెక్సుకు దూరంగా వుండడం, లేదా అరుదుగా మాత్రమే సెక్సులో పాల్గొనడం కారణం కావచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. లైంగికావసరాలను తీర్చుకోవడానికి మరో స్త్రీతో మీరు తోడును కోరుకోవడం లేదని మీ లెటర్ ద్వారా తెలుస్తూనే వుంది. మరణించిన మీ భార్య స్థానాన్ని మీరు ఎవరికి ఇవ్వక పోవడం అభినందనీయం ! అలాగే తరిగిపోతున్న కామాతురతను గురించికూడా ఎక్కువగా చింతించడం మీ ప్రస్తుత ఆరోగ్యానికి మంచిది కాదు. మానసికపరమయిన అనుభూతులనే ఆసరాగా తీసుకుని హస్త మైధునాన్ని కొనసాగించవచ్చు. తద్వారా మీరు ప్రోస్టేటు గ్రంధి వావు సమస్య నుండి, ప్రోస్టేటు గ్రంధి కాన్సర్ ప్రమాదం నుండి నివారణ పొందవచ్చు.

## తెలుసుకోండి 'లా'

# పాత ప్లానుకు నో ప్రాబ్లం...!

నేను ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిని. నాకు పది సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. ఇద్దరు పిల్లలు. పెళ్లి జరిగినప్పటి నుండి ఇప్పటి వరకు మా మధ్య మనస్పర్థలు ఉన్నాయి. దీనికి కారణం మా అభిప్రాయాలు తూర్పు పడమరలా ఉండటమే. ఎక్కడా రాజీ వుండదు. అద్దె ఇళ్లలో ఉండటం చాలా సిగ్గుగా వుంటోంది. పైగా నాకు ఆత్మగౌరవం ఎక్కువ. మానసికంగా చాలా బాధపడుతున్నాను. చాలా సార్లు విడిపోదాం అని అనుకున్నాను. కాని మగవాడి జీవితం ఎప్పుడూ ముళ్ళ పాన్పే. నా వల్ల నా పిల్లలపై చాలా ప్రభావం పడుతుంది. నేను విడిపోతానని చెప్పాను. గోడవల సమయములో మా ఆవిడ కూడా ఒప్పుకుని ఏదోదారి చూపి విడిపొమ్మన్నది. మమ్మల్ని ఎన్నోసార్లు బెదిరించింది. మా అంతు చూస్తానని బెదిరించింది. అవి అన్నీ చూసి మంచిగా విడిపోదామని ఉంది. అయితే నాకు ఈ ఉద్యోగం అడ్డుగా వుంది. నేను ఒక వేళ విడిపోవాలనుకుంటే ఎవరికి నోటీసు పంపించాలి. ఒకవేళ ఆమె అంగీకరిస్తే నెలకు లేక ఏక మొత్తం పరిహారం ఎంత ఇవ్వవలసి వుంటుంది?

– ఆర్.రామమోహన్, విశాఖపట్నం.

మీరు ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ సంతోషంగా ఉండాల్సిన వ్యక్తి. అనవసరంగా ఆరోగ్యం పాడుచేసుకుంటూ భార్యా పిల్లలను



మానసికంగా, ఆర్థికంగా హింసకు గురి చేస్తున్నారు. పెళ్లి చేసుకున్న తర్వాత 10 సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్నాను అని అంటున్నారు. కానీ ఎవరి వల్ల ఇబ్బంది పడుతున్నారో చెప్పలేదు. పెళ్లి చేసుకున్న తర్వాత మీ భార్య మీకు అర్థాంగిలాంటిది. అయినా నీ భార్యతో ఏ రోజు సుఖం సంతోషం లేదు అంటున్నారు. ఆమె చేసిన తప్పులేవీ చెప్పలేదు. కాబట్టి దీనికి కారణం మీరే అనిపిస్తోంది. అద్దె ఇంట్లో ఉండటం సిగ్గు చేటుగా వుంది అన్నారు. వచ్చిన సంపాదనను ఏం చేస్తున్నారు? పైగా ఆత్మగౌరవం ఎక్కువ మానసికంగా బాధపడుతున్నాను అన్నావు దీనికి కారణం మీరే. ఇన్ని కారణాలు పెట్టుకుని భార్య పిల్లల నుంచి విడిపోదాము అని అనుకుంటున్నారు ఇది చాలా తప్పు. మగవాడి జీవితం బండికి ఎద్దులాంటిది కావునా ఆ సమర్థత ఉన్నప్పుడే పెళ్లి చేసుకోవాలి. మిమ్మల్ని బెదిరిస్తున్నారు, అంతుచూస్తామని చెప్పారు అన్నారు. కానీ అలా ఎవరు చేస్తున్నారో తెలియజేయలేదు. విడిపోదామనే పదానికి వస్తే భార్య పిల్లలకు ఎంత ఇచ్చినా తక్కువే. చట్ట ప్రకారం మీ ఆస్తిలో కొంత వాటా ఇవ్వాలి, సంపాదనలో నూ కొంత ఇవ్వాలి. తర్వాత పిల్లల చదువులు పెళ్లిళ్లు అయ్యే ఖర్చు బాధ్యతమీదే. కాబట్టి ఈ సమస్యల కన్నా భార్యాపిల్లలతో సంతోషంగా వుండేందుకు ప్రయత్నించండి. సంపాదనను జాగ్రత్తగా వినియోగించుకుంటూ ఆనందంగా వుండండి అన్నది నా సలహా.

★★★

మా నాన్నగారికి మేము ఇద్దరం అబ్బాయిలం, ఇద్దరు అమ్మాయిలు. అందరికీ పెళ్లిళ్లు అయ్యాయి. నేను పెద్దవాడిని. మా తల్లి దండ్రులు ఇద్దరూ పోయారు. నాన్నగారు 1965లో ఇల్లు కట్టించారు. ప్రస్తుతం ఆ ఇంట్లో పైన తమ్ముడు కింద నేను ఉంటున్నాం. ఇల్లు కట్టి నప్పటి నుండి డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్యలు వస్తున్నాయి. ఇది కంబైండ్ డ్రైనేజీ రిపేర్ వచ్చినప్పుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి రూ.300 ఖర్చు పెట్టి బాగు చేస్తున్నాను. గత ఎనిమిది సంవత్సరాలుగా వాళ్ళని బాగు చేసుకోమంటే వినిపించు కోవడం లేదు. వాళ్ళ బాత్‌రూం డ్రైనేజీ సపరేట్‌గా వుంది. గత ఆరు నెలలుగా అది ఓవర్ ఫ్లో అవుతోంది. బాగు చేయించుకోమంటే వినిపించుకోవడం కోవడం లేదు. మా చెల్లెళ్లు తమ్ముడు నన్ను హింస పెడుతున్నారు. ఒత్తిడి పెడుతున్నారు. ఏం చేయాలో చెప్పగలరు?

– బి.నాగిరెడ్డి,సికింద్రాబాద్.

డ్రైనేజీ సమస్య గురించి మునిసిపల్ ఆఫీస్‌లో కంప్లైంట్ చేయండి. అదే విధంగా జిల్లా వైద్యాధికారికి డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య ద్వారా మీకు ఇబ్బంది అవుతుంది కాబట్టి దాని మీద ఫిర్యాదు చేయండి. మీ తమ్ముడు మీ చెల్లెళ్లు హింస పెడుతున్నారు



అని చెప్పారు. అది ఎలాంటి హింసో చెప్పలేదు. కాబట్టి ఆ వివరాలు పూర్తిగా తెలియజేస్తూ దగ్గర వున్న పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగలరు. దీనికి వేరే పరిష్కారం లేదు.

★★★

చెరువు శిఖం భూములను ఎస్‌సిలు దున్నుకో వచ్చుని పట్వారి చెబితే మా కులం వారు ఆ భూములను దున్ని ప్రతి సంవత్సరం పంటలు పండిస్తున్నాం. 1976 నుండి 1984 వరకు భూమిశిస్తు రికార్డు రశీదులు మా వద్ద వున్నాయి. ఎన్‌టి ఆర్ పట్వారి వ్యవస్థను రద్దు చేశాక రశీదులు లేవు. పహణీ నకలు కోసము దరఖాస్తు చేస్తే మేము దున్నిన పొలానికి రికార్డులు లేవు. అక్కడి నుండి లాండ్ రికార్డ్ ఆఫీసుకు, అక్కడి నుండి ఆర్‌డిఓ ఆఫీసుకు వెళ్లాం. అక్కడా రికార్డులు లేవు. మా వద్ద వున్న రశీదులతో జిల్లాలోని ట్రిబ్యునల్‌ని ఆశ్రయిస్తే ఏదైనా చట్ట ప్రకారం మాకు న్యాయం జరుగుతుందా? సలహా ఇవ్వగలరు?

– జె.పి.దాస్, వరంగల్.

మీకు పట్వారీ పొలం దున్నుకోమంటే దున్నుకోవడ మే నా? మీ కు అధికార పత్రం ఇవ్వలేదు కదా! దాని గురించి ఎమ్మార్వో ఆఫీసులో అధికార పత్రం తీసుకోవాలి. రశీదులు ఉన్నంత మాత్రాన పొలం మీది కాదు. కాబట్టి మీ దగ్గర వున్న రశీదులను జత చేస్తూ, జాయింట్ కలెక్టర్ దగ్గర అప్లికేషన్ పెట్టుకోవాలి. దీనినే రివ్యూ పిటిషన్ అంటారు.


జి. బాల బ్రహ్మచారి

బి. కామ్ ఎల్.ఎల్.బి

సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్

ఫోన్: 9553908959, 9391163502



# జిహ్వా వహ్వా



## కోడిగుడ్డు-పచ్చిరొయ్యలు

**కావలసిన పదార్థాలు**

పచ్చిరొయ్యలు- 1/2కిలో
కోడిగుడ్లు- 4
కొత్తిమీరకట్ట- 1
ధనియాలపొడి- 2 టీ స్పూన్లు
కారం- 5 టీ స్పూన్లు
ఉప్పు- తగినంత
నూనె- సరిపడా
పసుపు- చిటికెడు
ఉల్లిపాయలు- 4
పచ్చిమిర్చి- 5
అల్లంవెల్లుల్లి పేస్టు- 2 టీస్పూన్లు

**తయారుచేసే విధానం**

గిన్నెలు నూనె పోసి మరిగిన తర్వాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి దోరగా వేయించి (రొయ్యలు శుభ్రంగా ఉప్పు వేసి కడగాలి) రొయ్యలను వేసి తర్వాత అల్లం వెల్లుల్లి పేస్టు పసుపు, ఉప్పు, కారం, ధనియాల పొడి వేసి బాగా ఎర్రగా నూనెలో వేగనివ్వాలి. ఆ తర్వాత ఒక గ్లాసు నీళ్ళు పోసి రొయ్యలు ఉడుకుతుండగా కోడిగుడ్లను కొట్టి అందులో వెయ్యాలి. బాగా కలిపి నూనె పైకి వచ్చే వరకు బాగా వేయించి కొత్తిమీర వేసి దించుకోవాలి.



## కోడిగుడ్డు క్యాలిఫ్లవర్

**కావలసిన పదార్థాలు**

కాలీఫ్లవర్- 1
గుడ్లు- 3
కారం- 4 టీ స్పూన్లు
ఉప్పు- తగినంత
పసుపు- చిటికెడు
నూనె- సరిపడా
కొత్తిమీర- 1 కట్ట
ఆవాలు- 1/2 టీస్పూన్
ఛాయిమినపప్పు- 1/2టీ స్పూన్
జీలకర్ర- 1/2 టీ స్పూన్

**తయారు చేసే విధానం**

కాలీఫ్లవర్ చిన్నగా కట్‌చేసుకోవాలి. ఆతర్వాత పోపు తాలింపు పెట్టి క్యాలీఫ్లవర్ వేసి ఉప్పు, పసుపు, కారం వేసి నూనెలో బాగా మగ్గనివ్వాలి. ఆ తర్వాత కొద్దిగా నీరు(చిన్న గ్లాసు) పోసి ఉడుకుతుండగా గుడ్లు కొట్టి వెయ్యాలి. ఆతర్వాత బాగా నూనెలో వేయించి దించుకునే ముందు కొత్తిమీర వేసుకుని దించుకోవాలి.

గమనిక: (నీరు కొద్దిగా వేయాలి. లేకపోతే కూర ముద్దగా ఉంటుంది).

**కావలసిన పదార్థాలు**

బియ్యం - 1/2 కేజి
గుడ్లు - 4
పచ్చిమిర్చి- 10



## ఎగ్‌ఫ్రైడ్‌రైస్

పుదీనా -1కట్ట
కొత్తిమీర -1 కట్ట
అల్లంవెల్లుల్లి పేస్టు - 5 టీస్పూన్లు
నూనె -సరిపడా
ఉప్పు- తగినంత
ఉల్లిపాయలు- 2
లవంగా, దాల్చినచెక్క- 4

**తయారు చేసే విధానం**

అన్నం వండుకుని ఆతర్వాత నూనె బాగా మరిగిన తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, అల్లంవెల్లుల్లి పేస్టు వేసి బాగా వేయించి ఆ తర్వాత పుదీనా కొత్తిమీర లవంగ, దాల్చినచెక్క గుడ్లు కొట్టి వేసి దోరగా వేయించి అన్నం అందులో వేసి కలిపి చివరగా ఉప్పు వేసి దించుకోవాలి (రైస్ ఎక్కువ ఉన్నప్పుడు పులిహోరే కాక ఇలా కూడా చేసుకోవచ్చు)



## కోడిగుడ్డు చామగడ్డ పులుసు

**కావలసిన పదార్థాలు**

చామగడ్డలు - 1/4 కిలో
గుడ్లు - 4
ఉల్లిపాయలు - 3
పచ్చిమిర్చి - 4
చింతపండు - కొద్దిగా
ధనియాలపొడి - 3 టీ స్పూన్లు
కారం - 4 టీ స్పూన్లు
ఉప్పు - సరిపడా
నూనె - 3 టీస్పూన్లు
పసుపు - చిటికెడు
కొత్తిమీర -1 కట్ట
ఆవాలు -1 టీ స్పూన్
మెంతులు - అర టీస్పూన్
జీలకర్ర -1 టీ స్పూన్
ఛాయమినపప్పు -1 టీ స్పూన్
కరివేపాకు -2 రెబ్బలు

**తయారు చేసే విధానం**

గిన్నెలో నూనె పోసి బాగా మరిగిన తర్వాత పోపు తాలింపు వేసి అందులోనే ఉల్లిపాయ పచ్చిమిర్చి వేసి బాగా వేయించి (చింతపండు నీళ్ళలో నానబెట్టుకోవాలి) చామగడ్డ, కోడిగుడ్డు కలిపి విడిగా ఉడకపెట్టుకోవాలి. అందులో ఉడకపెట్టిన చామగడ్డ, గుడ్లు వేసి బాగా మగ్గిన తర్వాత ఉప్పు, పసుపు, కారం, ధనియాల పొడి వేసి నూనెలో మగ్గనివ్వాలి. ఆతర్వాత చింతపండు పిసికి పులుసుపొయ్యాలి. తర్వాత బాగా మరి గాక దించుకునే ముందు కొత్తిమీర వేసుకోవాలి.

ఈ వారం కథ

# భోషాణం పెట్టె

మిన్ను విరిగి మీద పడినా ఈ మనిషి చలించడు కదా.. ఆ పేపర్లో ఏముందో గానీ.. హెడ్డింగ్ నుండి చివరి దాకా చదివి తీరాలి. అస్సలు లోకజ్ఞానం లేని వాడికి ఈ గ్లోబల్ జ్ఞానం మాత్రం ఎందుకు. చూసేవాళ్లకు నా నోరే కనిపిస్తుంది కానీ ఆయన చేసే పనులు కనబడవు. అటు ఇటు కూడా నేను గయ్యాళిని... నాదే గయ్యాళితనం. ఆయనేమో దేవుడు. శ్రీరామ చంద్రుడు. నా గోడు ఏ గోడకో చెప్పుకోవడమే తప్ప మొగుడికి చెప్పుకునే యోగం నాకీ జన్మకి ఉన్నట్లు లేదు.

పేపరు, రేడియో, టీవీ.. ఇవే ఆయనకు సమస్తం. ఇవే ఆయనకు జీవితం. ఎందుకంటే ఇవేవీ ఆయనను ఏ ప్రశ్న అడగవు. ఏమీ ఆశించవు. అందుకే వాటితో అంత సాన్నిహిత్యం. వాటిపై అంత ప్రేమ. వాటితో సహవాసం చేసి చేసి నన్ను కూడా వాటిల్లా ఒక ప్రచార సాధనంగా చూడటం అలవాటై పోయింది. నా గోల, నా ఘోష కూడా ఆయనకు వినోదంగానో.. కాలక్షేపంగానో.. మారినట్లుంది.

వాగే నోరు ఊరుకోదు. నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడం నాకు రావడం లేదు. పొద్దు పొడిచిందగ్గర్నుంచి, పొద్దుపోయే వరకు నాది కంఠశోష అవుతోంది.

కాంతం మంద్రస్వరంలోనే.. ఇంకా చెప్పాలంటే హెచ్చు స్వరంలోనే అరుస్తూ.. తనదైన శైలిలో గట్టిగా దెప్పినట్టుగా మాట్లాడుతోంది.అలాగే తన అసహనాన్ని చేసే పనిలో కూడా చూపెడుతూ.. వంటింట్లో గిన్నెలు గట్టిగా పెట్టడం, తలుపులు బడ బడ వేయడం.. ఎన్ని చెయ్యాలో అన్నీ చేస్తూ.. ఓ రకంగా చెప్పాలంటే ఏకపాత్రాభినయం చేస్తూ భావోద్వేగాలు పండిస్తోంది.. రంభ, ఊర్వశి, మేనకలు ఎన్ని రకాలుగా తపోభంగం చెయ్యాలనుకున్నా చలించని మునిపుంగవుడులా పడక్కుర్చీలో కూర్చొని న్యూస్ పేపర్‌లోంచి తల కూడా తిప్పకుండా.. ఇది మనకలవాటే అన్నట్టుగా ప్రవర్తిస్తున్నాడు సుబ్బారావు.

సుబ్బారావు, కాంతంల దాంపత్యానికి మూడు పదులు నిండాయి. నానా మొక్కులు మొక్కగా.. పెళ్లైన నాలుగేళ్లకు అమ్మాయి పుట్టింది. ఆ పై రెండేళ్లకు అబ్బాయి పుట్టాడు. సుబ్బారావు ఏజి ఆఫీసులో క్లర్క్ స్థాయి నుండి ఆఫీసర్ స్థాయికి సీనియార్టీ ప్రకారం ఎదిగాడు. ఇంకా మూడేళ్ల సర్వీస్ ఉంది. సిన్సియర్‌గా తన పని చేసుకుపోవడం, ఎటువంటి ఎంగిళ్లు పడకపోవడం, గుట్టుగా గుంభనంగా బతకాలనుకోవడం, ఉన్న దాంతోనే సంతృప్తి పడటం, సగటు మధ్య తరగతి మానవుడికి నమూనాలా నెట్టుకొచ్చే స్వభావం సుబ్బారావుది. నలుగురు మంచివాడనుకోవాలనే 'జెంటిల్‌మేన్ సిండ్రోన్' ఒకపాలు ఎక్కువే అవడంతో చాలాసార్లు నానా ఇబ్బందులకు కూడా గురవుతుంటాడు. నాకు మాత్రం ఇష్టమా.. మొగుడిని నానా మాటలు అనడం! ఆయనతో కలిసి ఇన్నాళ్లు నడిచి దానిని ఆ మాత్రం ఆయన గురించి తెలియదా.. అప్పుడు మా నాన్న.. నాకు గవర్నమెంట్ మొగుడు దొరికాడని తెగ సంబరపడిపోయాడు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అని ఆ రోజు ఆయన ఊహించలేదు. ఎంత చెట్టుకు అంత గాలి అన్నట్లు జీవితంలో.. తనకొచ్చే జీతంతో అంతా సర్దుకుపోవడమే.

'ఏవండీ కాఫీ' చదివే పేపర్ పక్కకు బెట్టి అందుకున్నాడు సుబ్బారావు.

'ఏంటే కాంతం ఎవరి మీదే చికాకు పడుతున్నావు.. ఏంటి మళ్లీ పని మనిషితో తలనొప్పా'.. అనునయంగా, అమాయకంగా సుబ్బారావు అడిగేసరికి..

'అబ్బే అదేంలేదేదండి.. నా తిప్పలు నేను పడతాను కానీ.. ఒక మాట చెప్పండి. నేనేమైనా నగలు దిగేమయన్నానా.. పొలం గట్రా కొని తగిలేయమన్నానా.. మహారాణిలా అంతఃపురాలు.. పారిజాత వృక్షాలు.. బంగారు లేళ్లు కావాలని పట్టుపట్టానా.. కోరకూడని కోరికలు, అడగరాని వరాలు అడిగానా..'



కాఫీ ప్రతీ గుటక ఆ స్వాదిస్తున్న సుబ్బారావు..

'అదేం లేదే.. ఇంతకీ నన్ను నువ్వేం అడిగావో.. అడుగుదామ నుకున్నావో అది మాత్రం చెప్ప లేదు'.

'అదేనండి అనాదిగా ఆడవాళ్ల దౌర్భాగ్యం. మగువ మనసెరిగి మసలడం ఏ మగాడికి రాదండీ. పైగా ఏం తెలియనట్లు మాట్లాడడం.'

'కాంతం ఎందుకే అగ్గిమీద గుగ్గిలంలా.. నువ్వు ఏం అడిగావో నిజంగా గుర్తులేదు. గుర్తుంటే చెయ్యనా.. ఆ మాత్రం, నువ్వు ఎన్నన్నా కాంతం ఒకటి మాత్రం నిజమే. నువ్విచ్చే కాఫీ నిజంగా అమృతమే.

'సర్లెండి సంబడం.. కావల్సితే ఇంకో కప్పు కాఫీ ఇస్తాను గానీ, ఆ భోషాణం పెట్టె విషయం ఏం చేశారు. అమ్మి పారేయడమో.. ఎవరికైనా దానం చెయ్యడమో.. ఏదీ కాదంటే ముక్కలు చేసి చెత్తబుట్టలో పడేయడమో చేయండి. ఇంట్లో అడ్డంగా ఉండటం నాకు సనేమీరా ఇష్టం లేదంతే.'

'కాంతం ఒకోసారి చిన్న విషయాలకు కూడా ఎందుకే అంతలా స్పందిస్తావు. ఆ భోషాణం నీకేం అడ్డొచ్చింది. దానికేమైనా పెట్టాలా.. పొయ్యాలా.. ఏదో ఒక మూల పడుంటుంది. నాలుగు తరాల నుండి మా ఇంట్లో ఉందే అది.'

భోషాణం పెట్టె సుమారు రెండున్నర అడుగుల పొడవు... రెండడుగుల వెడల్పు.. రెండడుగుల ఎత్తు.. ఎర్రచందనం ఏక చెక్కతో చేసింది. ఎక్కడా అతుకులు గానీ, మేకులు వేసినట్లు గానీ ఉండదు. పోత పోసినట్టు వుంటుంది. దాని నగిషీలు.. ఆ పనితనం వర్ణించడం కష్టం. భోషాణం పెట్టె మూత చూసి తీరాలి. నాలుగు వైపులా నాలుగు ఇత్తడి గుబ్బాలు, మధ్యలో ఇత్తడి పువ్వు, దానికి పెద్ద ఇత్తడి గొళ్లెం. కల్తీలేని రోజుల్లో చేసింది కాబట్టి ఇప్పటికీ దాని మెరుపు తగ్గలేదు. ఇనుప బీరువాలు లేని రోజులలో భోషాణం పెట్టెలే అందరికీ దిక్కు. విలువైన నగలు, పట్టు బట్టలు, దస్తావేజులు గట్రా అందులో దాచుకొనేవారు. ఒక మాటలో చెప్పాలంటే భోషాణం పెట్టె అప్పట్లో పెద్ద స్టేటస్ సింబల్. 'అది కాదే కాంతం.. మా అమ్మ నీకేం చెప్పిందే! ఆ భోషాణం పెట్టె మా ఇంట్లో తరతరాల నుండి వస్తోందని చెప్పింది కదా.. ఆవిడ మాట మీదైనా గౌరవం ఉండాలి కదా..''తరతరాల నుంచి వచ్చిందని పూజ గదిలో గౌరీదేవి చెక్క ప్రతిమ.. పూజా తోరాలు.. ఈ భోషాణం పెట్టె ఇచ్చి వెళ్లిపోయింది ఆ మహాతల్లి.

(ఇంకా ఉంది)

– కొవ్వలి రామకృష్ణ పరమహంస
మొబైల్ : 9553586090

నిజం It's True CRIME STORY

# మడత పేచీ

కాలనీ ముందు పోలీస్ జీప్ ఆగింది.

ఆ కాలనీలో ఉండే చిల్లర వ్యాపారికి ఒక ఫోటో చూపించి 'ఈ ఫోటోలో వ్యక్తిని నీవెప్పుడైనా చూసావా?' అడిగాడు ఇనస్పెక్టర్.

ఆ ఫోటో చూసి 'సార్! ఇతడు అనిల్. ఈ కాలనీలో ఆ ఇంట్లో అద్దెకుండేవాడు. ఉదయం పడుకొని రాత్రిళ్ళు ఎక్కడో మిల్లులో పని చేసేవాడు. చెప్పాపెట్టకుండా వెళ్ళిపోయాడు. ఇతని కోసం ఎందుకు అడుగుతున్నారు సార్?'

'ఒక హత్య చేసినట్టు తెలుస్తోంది. నలభై రోజుల క్రితం ఇక్కడ రైల్ రోడ్డులో అబ్దుల్లా హత్య జరిగింది. అందులో హంతకుడు ఎవరైంది తెలియలేదు. ఇతడిపై అనుమానంగా ఉంది. ఎప్పుడైనా కనిపిస్తే మాకు చెప్పాలి. ఆ ఇంట్లో ఇప్పుడు ఎవరైనా అద్దెకు దిగారా?'

'ఐదారుగురు వచ్చి వెళ్ళిపోయారు. చెడు వాసనతో ఉందని ఖాళీ చేసి పోయారు. ఆ ఇంటిపక్కనే మురుగు నీరు చేరుతుంది. ఇంటి ఓనర్ మీనా బాయ్ బాగు చేయించడు. ఆ ఇంట్లో ఎవరూ అట్టే కాలం ఉండరు.'

ఇనస్పెక్టర్ కాలనీలో ఐదారుగురికి ఫోటో చూపించి కనిపిస్తే సమాచారం అందించమని జీప్ ఎక్కి వెళ్ళిపోయాడు.

ఆ కాలనీలో సాయంత్రం వరకు అదే టాపిక్గా చెప్పుకోసాగారు. అనిల్ ఎంత మంచిగా ఉండేవాడు.హత్య చేసాడా? అలాంటి వాడితో మనమెంతగా కలిసిపోయామని అనుకున్నారు. ఆ ఇంటి యజమాని మీనాబాయ్ విషయం విని దడుచుకున్నాడు. అనిల్ 6 నెలల అద్దె ఎగవేసి కనిపించకుండా పోయాడు. వాడు మిగిల్చిన నాలుగు డ్రస్సులు, వండుకునే సామాగ్రి నా అద్దెకు సరిపెట్టుకున్నాను. అదేం దరిద్రమో ఆ ఇంట్లో దిగేవారు ఎవరూ పట్టుమని నెలరోజులు ఉండడం లేదు. ఏదో దోషం పట్టుకుంది' అని అందరితో చెప్పి బాధపడ్డాడు.

'రేయ్ మీనా బాయ్ ఆ ఇంట్లో అనిల్ ఏదో చేసి ఉంటాడు. ఎవరినో చంపి పాతరేసి ఉంటాడు. వాడు ఎటో పారిపోయాక నీవు ఎవరెవరికో అద్దెకు ఇచ్చావు. ఆ ఇంట్లో పీడ పీడలు ఎక్కువవడంతోనే దిగిన వారు పారిపోతున్నారు' అని ఒకడు ఊహించి ఇదిగో తోక అదిగో పులి కథలా చెప్పారు.

ఇదే కరెక్టు అని అంతా ఆ మాటలను మరింతగా బలపరిచారు. అందులో ఒకడు ఆకాశరామన్న అవతారం ఎత్తేసి పారిపోయిన అనిల్ ఎవరినో చంపి ఆ మిద్దెలో పాతేసాడు అని ఫోన్లో చెప్పేసాడు. పోలీసులు బిలబిలమని దిగారు. మీనాబాయ్తో మిద్దె ఇల్లు తెరిపించి అన్ని గదులు చూశారు. ఒక గదిలో నేల చమలు పోసినట్టు నీటి చుక్కల చెమ్మతో నిండి ఉంది. ఎందుకిలా ఉంది? ఈ గది నేలను కొత్తగా ప్లాస్టరింగ్ చేయించావా? అని మీనాబాయ్ అడిగితే కాదన్నాడు. అతడికి ఎవరో కొత్తగా చేసినట్టు అనిపించింది.

వెంటనే పోలీస్ కుక్కను రప్పించి ఆ గదిలో వదిలారు. అది నేలను వాసన చూసి ముందు కాళ్ళతో గచ్చు నేలపొరలను లాగే ప్రయత్నం చేసింది. వెంటనే తవ్వకాలు జరిపించారు. అంతే ఒక అడుగులోతు తావ్వారో లేదో ఒక శవం బయటపడింది. గుప్పుమని దుర్వాసనతో ఆ ఇల్లు నిండిపోయింది. ఆ శవం బాగా శిథిలమైపోయింది. క్లూస్ టీమ్ తలమునకలైంది. చివరికి తేలింది ఏమిటి అంటే ఆ శవం ఎవరిదో కాదు అనిల్దే. శవం ప్యాంటులో దొరికిన పర్సులో ఫోటో చూసాక తెలుసుకున్నారు. మరి రైల్ రోడ్డులో హత్య చేసింది అనిలే అని అప్పటికే అనుమానించారు పోలీసులు. ఆ శవం వద్ద లభించిన కొన్ని ఆధారాలు అనిల్వేనని నమ్మారు. అబ్దుల్ హత్య గోతిలో అనిల్ శవం పోలీసుల ముందు మిస్టరీగా నిలిచాయి. దర్యాప్తు వేగవంతం చేయడానికి అన్ని దారులు వెతికారు.



అబ్దుల్లాను చంపింది అనిలే. మరి అనిల్ను చంపింది ఎవరు? రెండు హత్యలూ మిస్టరీగా జరిగాయి. ఇది పోలీసుల మెదడులను దొలుస్తున్న ప్రశ్న. అబ్దుల్లా వైపు నుంచి మరోసారి దర్యాప్తు చేసారు. అబ్దుల్లా పదేళ్ళ క్రితం రియల్ ఎస్టేట్ వ్యాపారం జయకర్ అనే భాగస్థుడితో కలిసి చేసాడు. కొన్నాళ్ళయ్యాక ఇద్దరి మధ్య గొడవలు వచ్చి కోర్టులకెక్కారు ఇప్పటికి కోర్టులో కేసుంది. కేసు అబ్దుల్లాకు ఫర్గా తీర్పు వెలువడవచ్చు. అప్పుడు జయకర్ యాభై లక్షల వరకు ఇవ్వాల్సి ఉంటుందని అబ్దుల్లా లాయర్ చెప్పాడు. పోలీసులు జయకర్ను అనుమానించి తీసుకువచ్చి ప్రశ్నించారు. తనకు అనిల్ అనేవాడు ఎవరూ తెలియదని చెప్పాడు. మిస్టర్ క్లీన్గా ఉన్నాడనిపించి వదిలేశారు. ఆ మరుసటి రోజు పోలీసులు మిస్టరీ డెత్లలో ఎవరెవరిని ప్రశ్నిస్తున్నారో పత్రికలు రాయడంతో పోలీసులకు ఒక ఫోన్ వచ్చింది.

'మీరు ప్రశ్నించి వదిలేసిన జయకర్ అనిల్ తెలియదని చెప్పడం సరికాదు. జయకర్ 2, 3 సార్లు కారులో అనిల్ను మిద్దె ఇంటివద్ద దించాడు. నేను చూసాను. కావాలంటే గత నెల 25 రాత్రి అనిల్ ఇంటికి జయకర్ వచ్చాడు. ఆ రోజు నా పుట్టిన రోజు కనుకనే తేది గుర్తుంది' అని చెప్పి పెట్టేసాడు. పోలీసులు మరుక్షణం జయకర్ను తీసుకువచ్చి ప్రశ్నల వర్షంతో ఉక్కిరిబిక్కిరి చేశారు. గతనెల 25వ తేదీన అనిల్ ఇంట్లో గడిపావు. ఆ రోజుల్లోనే అనిల్ హత్య జరిగింది. నిజం ఒప్పుకో లేదంటే నిన్ను దారుణంగా ఇంటరాగేట్ చేస్తాం అని హెచ్చరించారు. జయకర్ చివరికి ఒప్పుకోక తప్పలేదు. అబ్దుల్లా కోర్టులో ఖచ్చితంగా గెలుస్తాడని తేలిపోయింది. తీర్పు వెలువడక ముందే కాంప్రమైజ్ కావాలనుకున్నాను. కానీ అతడు అంగీకరించలేదు. నా వద్దకు ఏదైనా పని చేస్తానని వచ్చిన అనిల్ దృఢ కాయం చేసి మరోలా వాడాలనుకున్నాను. అతడిలో తెగింపు, జాలిలేని తనాన్ని గమనించి అబ్దుల్లాను చంపమన్నాను. 2 లక్షలు ఇస్తే చంపేస్తానని ఆ వెంటనే పారిపోతానన్నాడు. మరీ మంచి అని ఆ డీల్ ఒప్పుకున్నాను. అనుకున్నట్టే అబ్దుల్లాను చంపేసాడు. నేను ఇవ్వాల్సిన 2 లక్షలు ఇచ్చేసాను. అయితే అనిల్ ఊరు వదిలి పోలేదు. నేను అర్ధరాత్రి వేళ 2 సార్లు అతడింటికి వెళ్ళి పారిపొమ్మన్నాను. మరో 2 లక్షలు ఇస్తే తప్ప ఊరు వదిలిపోను అని పేచీకి దిగాడు. ఆ 25న ఇంటికి వెళ్ళి డబ్బిచ్చాను. నేను అనిల్ మద్యం తాగాం. అతడు మద్యం మత్తులో తెలివి తప్పాడు. వాడి మడత పేచీలు భరించలేక అతడి గొంతుకోసి చంపి చిన్నపాటి గునపంతో ఆ గదిలో అడుగులోతు తవ్వేసి శవాన్ని పాతేశాను. పూర్వాశ్రమంలో నేను తాపీపనివాడిని కారులో తెచ్చుకున్న సిమెంట్, ఇసుకతో గోతిని పూడ్చి గచ్చులా చేసాను.'

పోలీసులు అవాక్కయి విన్నారు. జయకర్ చెప్పి తలదించుకున్నాడు.

– యర్నాగుల సుధాకరరావు

సెల్: 9985265313

# సంఖ్యాలజీ

నా పేరు డి. సంగీత. పుట్టిన తేది 11-1-1987. అనుకున్నదేదీ జరగట్లేదే, కష్టానికి ఫలితం లేదు, పేరులో మార్పు సూచించండి.

– సంగీత, వైజాగ్

సంగీత అనే మా పేరులో 12వ నంబరు vowels ఉన్నాయి. ఈ నంబర్‌ని reverse number, victim number అని అంటారు. వీరికి జీవితంలో అంతా రివర్సే జరుగుతుంది. మీరు మీ పేరుని SUNGEETHA గా మార్చుకొని రోజు 37 సార్లు 37 రోజులు 5 కోర్సు వ్రాయండి.

అదృష్ట సంఖ్యలు: 9,1,5

లక్కీ స్టోన్: coral

Initial కూడా వాడవచ్చు.

నా పేరు ఎస్. ప్రవీణ్. పుట్టిన తేది: 3 మే 1986. అనుకున్నదేదీ జరగటం లేదు. సంఖ్యాలజీ ప్రకారం సలహా ఇవ్వండి.

– ఎస్. ప్రవీణ్, తిరుపతి

ప్రవీణ్ అనే మీ పేరులో సంఖ్యాశాస్త్రం ప్రకారం 36వ నంబరు వస్తుంది. దీని ప్రభావం వలన కష్టం ఎక్కువ ఫలితం తక్కువగా ఉండును. కావున మీరు మీ పేరుని PRAWEEN గా మార్చుకొని రోజు 37 సార్లు 37 రోజులు 7 కోర్సు వ్రాయండి. ఇంటి పేరు కూడా వాడవచ్చును.

అదృష్ట సంఖ్యలు: 7,1,5

లక్కీ స్టోన్: cat's eye 3 క్యారెట్లు Right Hand Ring Finger.

నా పేరు సి. బాల, పుట్టిన తేది: 8 -4-1968. జీవితంలో అభివృద్ధి లేదు. Tension ఎక్కువ. సలహా ఇవ్వండి.

– బాల, అనంతపూర్

బాల అనే మీ పేరులో 4 అక్షరాలున్నాయి. 4=రాహు, రాహు ప్రభావం వలన చికాకులు, చింతలు, అధికంగా ఉండును. మీరు మీ పేరుని BAALA or BALAA గా మార్చుకొని రోజుకి 80 సార్లు 8 రోజులు 8 కోర్సు వ్రాయండి. ఇంటిపేరు కూడా వాడుకోవచ్చును.

లక్కీ స్టోన్: Diamond 10 Cento Right Hand middle finger in Gold

అదృష్ట సంఖ్యలు: 8,5,2

నా పేరు బి. లింగస్వామి, పుట్టిన తేది: 6 నవంబరు 1951 జీవితంలో అనుకున్నంత అభివృద్ధి లేదు. ఖర్చులు అధికంగా ఉన్నది సలహా ఇవ్వండి.

– లింగస్వామి, వనపర్తి

లింగస్వామి అనే మీ పేరులో సంఖ్యాశాస్త్రం ప్రకారం 18వ నంబరు ఓవెల్స్ ఉన్నాయి. ఈ నంబర్‌ని Family Quarrel Number అని అంటారు. దీని ప్రభావం కోపము అధికంగా ఉంటాయి. మీరు మీ పేరుని LINGASVAMI గా మార్చుకొని రోజు, 28 సార్లు 28 రోజులు 6 కోర్సు వ్రాయండి.

లక్కీ నంబర్లు: 1,5

లక్కీ స్టోన్: Yellow Sapphire

ఇంటిపేరు కూడా వాడుకోవచ్చు.

నా పేరు B. SARATH. పుట్టిన రోజు 12 నవంబరు 1981. జీవితంలో అభివృద్ధి లేదు, ప్రశాంతత లేదు. సలహా ఇవ్వండి.

– శరత్, గుంటూరు

శరత్ అనే మా పేరులో సంఖ్యాశాస్త్రం ప్రకారం 16వ నంబరు వస్తుంది. దీని ప్రభావం వలన టెన్షన్, కోపం, రిలేషన్ ఆరోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలు ఉంటాయి. బి.శరత్ అనే పేరులో 18వ నంబరు రావడం వలన కుటుంబ కలహాలు ఉంటాయి. మీరు మీ పేరుని SHARATH గా మార్చుకొని రోజుకి 21 సార్లు 21 రోజులు 7 కోర్సు వ్రాయండి.

లక్కీ నంబర్లు: 7,3,5

లక్కీ స్టోన్: Amethist, Initial 'B' కూడా పేరుతో కలిపి వాడవచ్చును.

నా పేరు ZAMRUTH. పుట్టిన రోజు 4 అక్టోబరు 1968. అనుకున్నవేమీ జరగట్లేదు. నా పేరులో మంచి అదృష్ట సంఖ్యను సూచించి నాకు మేలు జరిగేలా సలహా ఇవ్వగలరు.

– Zamruth, Hyderabad

Zamruth అనే మీ పేరులో సంఖ్యాశాస్త్రం ప్రకారం 29వ నంబరు వస్తుంది. దీనిని 'No progress Number' అని అంటారు. ఈ నంబరు వారికి ఒక కష్టం తరువాత మరొక కష్టం వస్తూనే ఉంటుంది. మీరు మీ పేరుని JAMMRUTH గా మార్చుకొని రోజుకు 27 సార్లు 27 రోజులు 5 కోర్సు వ్రాయండి.

లక్కీ నంబర్లు: 8,9,5

లక్కీ స్టోన్: కోరల్

నా పేరు N. VASUDHA పుట్టిన రోజు. 20-5-1977 కుటుంబ సమస్యలు అధికంగా ఉన్నాయి. సలహా సూచించండి.

– వసుధ, నెల్లూరు

వసుధ అనే మీ పేరులో 18వ నంబరు consonants ఉన్నాయి. దీని వలన కుటుంబ కలహాలు, మానసిక ఒత్తిడి ఉంటాయి. మీరు మీ పేరుని VASUDHAW గామార్చుకొని రోజు 32 సార్లు 32 రోజులు 5 కోర్సు వ్రాయండి.

లక్కీ నంబర్లు: 8,5,9

లక్కీ స్టోన్: డైమండ్.

## బహుముఖ ప్రజ్ఞాశాలి మన్మోహన్



వరుసగా రెండవసారి భారత ప్రధాని అయి, మచ్చలేని వ్యక్తిగా పేరుగాంచిన మన ప్రధాని బహుముఖ ప్రజ్ఞాశాలి. అత్యంత రాజకీయ చతురత కలిగిన నాయకుడిగా పేరు ప్రఖ్యాతులు పొందారు. సంఖ్యాశాస్త్ర ప్రకారం ఆయన పేరును పరిశీలిస్తే... MANMOHAN SINGH అనే పేరులో మొత్తం 13 అక్షరాలున్నాయి. A.PJ.ABDUL KALAM, PRATIBHA PATIL ల పేర్లలో కూడా 13 అక్షరాలుండడం విశేషం. మామూలుగా 13 అక్షరాలు అందరికీ కలిసిరావు. మన్మోహన్‌సింగ్ పుట్టినతేదీతో ఆయన పేరు పరఫెక్ట్‌గా మ్యాచ్ అవుతున్నది. కావున వీరు అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు ఆకాశమే హద్దుగా ఉంటాయి. మన్మోహన్ సింగ్ పేరులో 49వ నెంబర్ ఉన్నది. కావున గ్రేట్ లీడర్ అవుతారు. అందుకే దేశానికి ప్రధానమంత్రి కాగలిగారు.

ఇక ఈయన పుట్టిన తేదీ విషయానికి వస్తే... మన్మోహసింగ్ పుట్టినతేదీ సెప్టెంబర్ 26, 1932. దీని ప్రకారం ఆయన బర్త్ నెంబర్ 8. ఈ నెంబర్ కలిగినవారు మేధావులుగా ఉంటారు. వ్యవహారాలను తమ మేధాశక్తితో చిటికెలో చక్కబెడతారు. అద్భుతమైన విషయ పరిజ్ఞానం వీరి సొంతం. వీరి డెస్టినీ నెంబర్ 5. ఇది కూడా అత్యంత ప్రభావంగల నెంబర్. నోబుల్ మైండ్ కలిగి ఉంటారు. నాయకత్వ లక్షణాలు వీరిలో ఎక్కువగా ఉంటాయి. అద్భుత మేధా సంపత్తి వీరి సొంతం. అందుకే ప్రొఫెసర్‌గా, ఆర్థికవేత్తగా, రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించగలిగారు.




పి.ఎస్.నెహ్రూ

న్యూమరాలజిస్ట్,

*Flat No.G3, Tulip Gardens, Plot No. 32C, Near: M.B.Corp (Image Hospitals), 3rd Right, Image Hospital Lane, MADHAPUR.*

*Cell: 9392426726*
*9703335056*

భవిత

# రత్నధారణ-సూచనలు

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com



★ ప్రతి వ్యక్తికి నవరత్నాలు పనిచేయవని స్పష్టంగా గ్రహించాలి. మనకి నవగ్రహాలలో సరిపోయే గ్రహాలు ఎవరికైనా కొన్నే ఉంటాయి. 9 సరిపోవు. అలాంటప్పుడు ఆ సహాయ పడే గ్రహాల స్థానాన్ని, స్థితిని ఆధారంగా చేసుకొని 'అత్యవసరమైన రత్నం ఒకటి గాని, కొన్ని సందర్భాలలో 2,3 ఉండవచ్చు' అని గమనించి ధరించాలి.

★ నాది కర్కాటక రాశి అని ముత్యం పెట్టుకున్నాను అంటే సరికాదు.

★ ముందుగా మీ జాతకాన్ని పూర్తిగా విశ్లేషించి దానితో గ్రహబలాలను బట్టి మీకు ఉపయోగపడే రత్నాన్ని/ రత్నాలు ఇస్తేనే మీకు మంచి ఫలితం ఉంటుంది.

★ అలా కాకుండా ఆ దశకి ఒక రత్నం, ఆ దశ అయ్యాక వేరే దశకి వేరే రత్నం అంటూ వెడితే ఎన్ని ధరిస్తారు?

★ రాశిని బట్టి, దశను బట్టి, దోషాన్ని బట్టి... ఇలా ఎన్ని ధరించాలి?

★ సరైన రత్నాన్ని పెట్టుకోలేకపోయినా పర్వాలేదు కాని సరికానిది ధరించి ఇబ్బందులు కొని తెచ్చుకోరాదు. అనేకమంది పాఠకులు తమకు ఎవరో ఫలానా రత్నం పెట్టుకోమని చెప్పారని, అది పెట్టుకున్నప్పటి నుంచీ బాధలు పెరిగాయని చెప్తుంటారు. దాని గురించి ఇక్కడ వివరణ ఇవ్వడం జరుగుతోంది.

జ్యోతిష్య శాస్త్రంలో 'పరిహారాలు' చాలా చాలా ముఖ్యం.

1. జపం
2. దానం
3. హోమం/ శాంతి
4. రత్నధారణ
5. దేవాలయ సందర్శన

ఇవి మనిషి మనిషికీ మారుతూ ఉంటాయి. కానీ శాస్త్రం 50 శాతం ఉంటే వాస్తు కూడా 50శాతం ప్రభావం చూపుతుంది. రెండూ కలిపితేనే సంపూర్ణ జీవితం అని పలుమార్లు చెప్పాను. కేవలం దశ బావుందనుకొని వదిలేయకూడదు. దిశను సరి చేయాలి. ప్రతి మనిషికి వాస్తు ప్రకారం 'తూర్పు, ఈశాన్యం, ఉత్తరమే' మంచిది అని అనుకోరాదు. అవి పడక ఇబ్బందులు పడి ఇల్లు అమ్ముకొని అష్టకష్టాలు పడ్డ వారిని అనుభవంలో చూడడం జరిగింది.

ముందుగా మీరు మీ జాతకాన్ని (సరైన సమయం, తేదీ, స్థలం) సరిగ్గావేయించుకున్నాక దానిలో జ్యోతిష్యపరమైన పరిహారాలు పాటించి, వాస్తుపరమైన ఇబ్బందులు కూడా తెలుసుకొని వాటిని అధిగమించి చక్కని జీవి



తాన్ని పొందాలి. కేవలం వాస్తు అనగానే ఈ మూడు దిక్కులే అందరికీ సరిపోతాయనే భ్రమలో ఉండరాదు. అవి పడితే పర్వాలేదు లేకపోతే కొత్త కష్టాలు ఉంటాయి. కనుక ఎవరైనా సరే పరిహారాలు సరిగ్గా పాటించి మంచి ఫలితాలు పొందవచ్చు.

'దశ బావుంటే దిశ బావుంటుంది' అన్న నానుడి తెల్సుగా? దశ (జ్యోతిషం) ప్రకారం రెమిడీస్ పాటిస్తే మంచి దిశలో (గృహం) ఉండగలం అన్నది తెలుసుకోవాలి. అప్పుడు దశలే దిశలను శాసిస్తాయి.

ఉదాహరణకు, ఎవరన్నా వ్యక్తి విశాఖ నక్షత్రంలో పుట్టి, మిథున లగ్నం అయ్యి జ్యోతిష్కుని సూచన మేరకు (విశాఖ- పుష్యరాగం) రత్నం ధరించి, ఏ 'ఈశాన్యం' గుమ్మం పెట్టుకొని ఇల్లు కట్టుకొని కూడా నానా ఇబ్బందులు పడుతూ.. అదేంటి ఈశాన్యం మంచిది కదా, పుష్యరాగం మంచిది కదా అంటే - అక్కడే సమస్య ఉంది. 'ఈశాన్యం, పుష్యరాగం పడే వ్యక్తులకి అది చక్కని వృద్ధి ఇస్తుంది. ధనం, సంతానం, వృత్తి.. అన్నింటా వృద్ధి ఉంటుంది. ఈశాన్యం, పుష్యరాగం పడని ఏ మిథున, కన్యా లగ్నాల వారికి ధనం కొరత, సంతాన, వృత్తి ఇబ్బందులు ఉంటాయి అంటే గ్రహించాల్సింది మనకి సరిపడే రత్నాన్ని ధరించాలి అని. ఇంకా కొందరు 'గురు దశ, శుక్ర దశ' చాలా మంచివి కదా అంటారు. కానీ అవి మీకు ఉపయోగపడే దశలా, కాదా అన్నది కూడా చూసుకోవాలి. ఏ కర్కాటక లగ్నంలోనో పుడితే 'శుక్ర దశ' వచ్చినా ఇబ్బందులే ఉంటాయి. కన్య, మిథున లగ్నాలలో పుడితే 'గురు' దశ ఇబ్బందే! ఇవి అన్నీ పూర్తిగా పరిశీలించి చెప్పాలి జ్యోతిషం అనేది. అంతేకాని గురు దశ, శుక్ర దశ .. నీకు తిరుగులేదు అని చెప్పకూడదు.

వాస్తు అయినా, జ్యోతిష్యమైనా తగిన సలహాలు ఇవ్వటం, పరిహారాలు చెప్పటం చాలా చాలా అవసరం.

1. ఏలిన నాటి శని అయినంత మాత్రాన అందరికీ 'నీలం' పనికిరాదు. పొరపాటున అవతల వ్యక్తి ఏ మేషలగ్నంలోనో పుడితే 'నీలం ధరిస్తే అనేక ఇబ్బందులు పడతాడు.

2. కర్కాటక లగ్నం అని డైమండ్ ధరిస్తే (శుక్రదశ వచ్చిందని) తీవ్రమైన ఇబ్బందులు పడాలి. ఇవన్నీ చాలా జాగ్రత్తగా పరిశీలించాల్సిన అంశాలు.

చివరగా పూర్తి సమాచారం ఇవ్వకుండా నాది ఫలానా రాశి కనుక ఏ రత్నం పెట్టుకోవాలి? నా పేరు ఫలానా కాబట్టి ఏ రత్నం ధరించాలి? నా పేరును బట్టి జాతకం చెప్పండని ప్రశ్నించడం ద్వారా పూర్తి సమాచారాన్ని తెలుసుకోలేరు. వ్యక్తి పూర్తి సమాచారం (స్థలం, సమయం, తేదీ) ఆధారంగా జాతక చక్రాన్ని తయారుచేసి అడిగిన ప్రశ్నలకి సమాధానం చెప్తాం కానీ ఫోన్లలో చెప్పలేము.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : ............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన ఊరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం

సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com



# రాశి-వాసి

*27-02-2011 నుండి 05-03-2011*

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com




## మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఈ రాశి వారు ఈ వారం కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొని వాటిని అమలు చేయుటకు ప్రయత్నం చేస్తారు. వృత్తిరీత్యా ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ ఋణం లభిస్తుంది. అధికారంతో ఉన్నటువంటి స్త్రీల నుండి సహాయ సహకారాలు లభిస్తాయి. మీ పిల్లల అభివృద్ధి మీకు గర్వకారణం అవుతుంది. వ్యాపారాభివృద్ధికి ఆశించిన పెట్టుబడులు సులభంగా ప్రోత్సాహం లభిస్తుంది.




## వృషభం

కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

ఈ రాశి వారికి ఈ వారం కుటుంబ చికాకులు ఎక్కువగా ఉంటాయి. మీ కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం లభించుట ద్వారా దూర ప్రాంతం వెళతారు. సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుతుంది. వ్యాపార అభివృద్ధికి మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ నిర్ణయాలను కొంతమంది కుటుంబ సభ్యులు వ్యతిరేకిస్తారు. రాజకీయ నాయకులకు పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.




## మిథునం

మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈ రాశి వారికి ఈ వారం వృత్తి వ్యవహారాలలో అభివృద్ధి ఉంటుంది. విద్యార్థులు అనుకున్న ఫలితాలు సాధించి పై చదువుల కొరకు ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రేమికులు వివాహ విషయంలో ఒక అంగీకారానికి వస్తారు. విదేశీ ప్రయాణాలకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. స్థిరాస్తులు కొనుగోలుకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి.




## కర్కాటకం

పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

ఈ రాశి వారు ఈ వారం తొందర పడి తీసుకున్న నిర్ణయాల వలన మాట పడవలసి వస్తుంది. రహస్య వ్యయం ఉంటుంది. ఇతరుల చేతిలో మోసపోతారు. ఒక విధమైన ఆందోళన భయం కలుగుతాయి. అధికారుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా పడతాయి. తల్లికి అనారోగ్యం కలుగుతుంది. ఇతర స్త్రీలను రహస్యంగా కలుసుకుంటారు.




## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈ రాశి వారికి ఈ వారం ఆర్థిక లాభం కలుగుతుంది. తల్లి బంధువుల నుండి సహాయ సహకారాలు లభిస్తాయి. ఆధ్యాత్మిక రంగంలో ఉన్న ప్రముఖ వ్యక్తుల నుండి దీవెనలు అందుకుంటారు. ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులకు అధిక శ్రమ ఉంటుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. అవసరాలకు తగిన ధనం లభిస్తుంది. ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా పడతాయి.




## కన్య

ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

ఈ రాశి వారికి ఈ వారం వృత్తియందు మార్పులకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. తోటి ఉద్యోగులతో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయి. అధికారంలో ఉన్నటువంటి స్త్రీలు మీకు సహకరిస్తారు. ఋణ ప్రయత్నములు ఫలిస్తాయి. పాత సమస్యలు వస్తుంటాయి. అత్తవారి తరుపు బంధువుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు.




## తుల

(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఈ రాశి వారికి ఈ వారం పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. మీ ప్రాంతంలో ఉన్నటువంటి దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తారు. సొంత పనులపై దృష్టి పెడతారు. కళారంగంలో ఉన్న వారికి నూతన అవకాశాలు వస్తాయి. విద్యార్థులు కొత్త కోర్సులు నేర్చుకుంటారు. వివాహం కాని వారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమికులు వివాహ విషయంలో ఒక అంగీకారానికి వస్తారు.




## వృశ్చికం

(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

ఈ రాశి వారికి ఈ వారం ఉన్నత పదవుల యందు ఉన్న వారితో పరిచయం ఏర్పడుతుంది. ఉద్యోగస్తులకు హోదా పెరుగుతుంది. రాజకీయ నాయకులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రజల సహకారం లభిస్తుంది. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. దుర్వార్తలు వినవలసి వస్తుంది. గృహంలో నూతన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రభుత్వ ఉద్యోగులకు స్థానచలనం కలుగవచ్చు.




## ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ రాశి వారికి ఈ వారం దైవ చింతన పెరుగుతుంది. ఆధ్యాత్మిక రంగంలో ఉన్నటువంటి ప్రముఖ వ్యక్తులను కలుసుకుంటారు. కళత్రసౌఖ్యం తగ్గుతుంది. వాయి లేదా నరములకు సంబంధించిన వ్యాధులు కలుగుతాయి. స్నేహితులకు సంబంధించిన శుభకార్యములలో పాల్గొంటారు. మిత్రులతో కలిసి ప్రయాణం చేస్తారు. విద్యార్థులు ఉన్నత విద్యా ప్రయత్నములు ఫలిస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నత పదవులు లభిస్తాయి.




## మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ రాశి వారికి ఈ వారం వృత్తిలో పోటీదారుల నుండి ఇబ్బందులను ఎదుర్కొంటారు. సమస్యల పరిష్కారం కొరకు న్యాయవాదులను సంప్రదిస్తారు. వ్యసనముల యందు ఆసక్తి కలుగును. చెడ్డ వ్యక్తులతో సాహసములు చేయుదురు. వాహనముల వలన ఇబ్బందులు, అదనపు ఆదాయం సమకూరును. మీ సలహా కోరివచ్చిన వారికి మంచి సలహా ఇస్తారు. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది.




## కుంభం

(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఈ రాశి వారికి ఈ వారం ఋణ దాతల నుండి ఇబ్బందులు అవమానములు కలుగును. ఇతరులకు ఉపయోగపడి వారి వలన మాట పడవలసి వస్తుంది. ఉద్యోగస్తులకు స్థానచలనం కలుగును. సౌకర్యములు పెరుగును. నూతన విషయములు తెలుసుకొనుటకు ప్రయత్నం చేస్తారు. స్త్రీలకు వివాహ ప్రయత్నములు ఫలిస్తాయి. విద్యార్థుల పోటీ పరీక్షలయందు విజయం సాధిస్తారు.




## మీనం

(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

ఈ రాశి వారికి ఈ వారం శరీరమునకు బాధ, మనస్సుకు కష్టములు కలుగును. గృహంలో ప్రశాంత వాతావరణం ఉండదు. పరగృహ నివాసం కలుగును. స్త్రీలతో పరిచయం వలన అవమానములు కలుగును. ఉద్యోగస్తులకు అధికారుల వలన ఇబ్బందులు స్థాన చలనం వంటివి కలుగవచ్చును. వృత్తిరీత్యా చెడ్డవ్యక్తుల వలన అవమానములు కలుగును.



# భోజనాల గదిలో హాయిగా...!

ఆహారం తీసుకునే సమయంలో మనసు ఎంత ప్రశాంతంగా వుంటే అంత హాయిగా వుంటుంది. తినేటప్పుడు పరిసరాలు ఆహ్లాదంగా వుంటే ఆ ఆనందమే వేరుగా వుంటుంది. ఏది ఏమైనా కుటుంబ సభ్యులంతా ఓ చోట కలిసే స్థలం డైనింగ్ రూం. కేవలం అందంగా అలంకరిస్తే సరిపోదు. వస్తువులను తగిన స్థానాల్లో వుంచితేనే వాటి వల్ల ఆనందం పొందగలరు అని వాస్తు శాస్త్రం చెబుతోంది.




వాస్తు శాస్త్రం ప్రకారం డైనింగ్ రూం అనేది తూర్పు, లేదా పడమర వైపుగా వుండాలి. కిచెన్ గనుక గ్రౌండ్ ఫ్లోర్‌లో వుంటే డైనింగ్ రూం అనేది పై అంతస్తులో వుండకూడదు. ఇది కిచెన్ లేదా డ్రాయింగ్ రూంకి దగ్గరలో వుండాలి. భోజనాలకు అనేది ప్రత్యేకంగా డైనింగ్ రూంను ఏర్పాటు చేసుకుంటో వాస్తు పరంగా కూడా ఎంతో మంచిది.

**భోజనాల గది స్థానం..**

కిచెన్ అనేది ఆగ్నేయం వైపుగా వుండాలి. దీనికి అనుసంధానంగా డైనింగ్ రూం అనేది పడమర వైపుగా ఏర్పాటు చేసుకోవాలి. ఎట్టి పరిస్థితులలోనూ దీన్ని దక్షిణంవైపుగా మాత్రం వుంచకూడదు. దీనికి తగిన విధంగా నీటిని ఈశాన్యం వైపుగా ఏర్పాటు చేసుకోవాలి.

**రంగులు...**

డైనింగ్ రూంకు లైట్ పింక్, గ్రీన్, క్రీం కలర్స్ వంటివి వేసుకోవాలి. నలుపు, రెడ్, తెలుపు రంగులను వీలైనంత వరకు వేయకపోవడం మంచింది.



**డైనింగ్ టేబుల్ ఆకృతి....**

వాస్తు శాస్త్రం ప్రకారం డైనింగ్ టేబుల్ ఎప్పుడూ చతురస్త్రం, లేదా దీర్ఘ చతుర స్రాకారాల్లో వుండాలి. కోడి గుడ్డు, లేదా గుండ్రటి ఆకారంలో వుండకూడదు. ఇతరత్రా కూడా నష్టాన్ని కలిగిస్తాయి. కాబట్టి ఆ ఆకృతులను వుంచుకూడదు.

**ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలు :** వంట గదిలో వుపయోగించే ఎలక్ట్రానిక్స్ ఫ్రిడ్జ్ వం టివి ఆగ్నేయం వైపు వుంచాలి. టీవీ లాంటివి ఈ గదిలో వుంచకూడదు.

**భోజనం చేసేప్పుడు....**

భోజనం చేసేప్పుడు కుటుంబ సభ్యులు తూర్పు వైపుగా ముఖం చేసి వుండాలి. లేదా పడమర, ఉత్తరం దిశలు కూడా పర్వాలేదు. ఒకవేళ దక్షిణం వైపుగా ఏర్పాటు చేసినట్లయి తే అది వివాదాలకు దారి తీస్తుంది. అందుకోసమే తూర్పు లేదా పడమర వైపుగా వుంటే మంచిది.

**వెలుతురు....**

వెలుగు అనేది అనుకూల ప్రభావాలను కలిగిస్తుంది. శక్తినిస్తుంది. డైనింగ్ రూంను డెకరేషన్ చేసేప్పుడు దీన్ని దృష్టిలో వుంచుకుని చేయాలి. అలాగే కుటుంబ సభ్యుల అభిరుచి వంటివి చూసుకోవాలి. అలాగే పూర్తిగా వెలుగు వుండేలా చేసుకోవాలి. ఇది ఎంతో మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. కొవ్వొత్తులు, లాంప్స్ వంటివి ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలి. ఇది ప్రత్యేకంగా ఆకర్షణీయంగా అనిపిస్తుంది. సీలింగ్‌కు ఏర్పాటు చేసిన లైట్స్ డైనింగ్ టేబుల్ మీద వెలుగు పడేలా వుండాలి. అలాగే సీనరీలు, పెయింటింగ్స్ వంటివి కూడా ఎంతో అనుకూల ప్రభావాలను చూపిస్తాయి.

**తలుపులు, కిటికీలు....**

కిటికీ అనేది ఈశాన్యం వైపుగా వుం డాలి. దీన్ని నైరుతి మూల నుండి తీసుకుని ఏర్పాటు చేసుకోవాలి. ఒకవేళ గనుక ఇల్లు ఉత్తరం దిక్కుగా వున్నట్లు అయితే గది ప్రవేశ ద్వారం కూడా ఉత్తరం దిక్కుగా వుండేలా చూసుకోవాలి. అలాకాక తూర్పు దిశగా వున్నట్లు ఇయతే తూర్పు వైపుగా ముఖం వుండేలా ద్వారాన్ని ఏర్పాటు చేసుకోవాలి. గది దక్షిణం వైపు దిశగా వుంటే గది ప్రవేశం కూడా దక్షిణం వైపుగా వుండాలి. అలాగే ఇంటికి ప్రవేశ ద్వారం ఉత్తరం దిశగా వుంటే దక్షిణం దిశవైపుగా ప్రవేశం వుండాలి. ఇంటికి వుండే మెయిన్ డోర్, డైనింగ్ రూం డోర్ రెండూ ఎదురెదురుగా డైరెక్టుగా వుండేలా వుండాలి. టాయిలెట్‌ని డైనింగ హాల్‌కి అనుసంధానం చేయకూడదు. అలాగే వీటి ద్వారాలు కూడా ఎదురెదురుగా వుండకూడదు.

# భళారే చిత్రం

## కెవ్వు...కేక్

వావ్ అనిపించే కేకులు...
కెవ్వు కేక పెట్టిస్తున్నాయి
వాటి షేపులు...
పుస్తకమై మనల్ని చదివిస్తాయి...
కారు బొమ్మై షికారు చేయిస్తాయి...
పాదరక్షగా మారి...
కనువిందు చేస్తాయి...

చెవులపిల్లితో చెలిమిచేసి...
క్యారెట్ తినిపిస్తాయి...
ఒంటి స్తంభం మేడపైన
యాపిల్‌తోటగా మారిపోయాయి...
అక్వేరియంలా మారి స్టార్‌ఫిష్‌లుగా
కనిపిస్తున్నాయి... ఆకలి తీర్చే కేకులు...
ఆకృతి దాల్చిన షేపులు















## ఫొటో కామెంట్



### గతవారం ఫొటోకు కామెంట్



వీనుల విందు....
వయ్యారి గార్ధభమా..
సెల్‌ఫోన్‌తో
సావాసమా!
మగధీరుడు
వచ్చెనా..
మెసేజ్
నీకు పంపెనా?!

– ఎన్.నీరజ,
హైదరాబాద్


మా చిరునామా:
**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com

(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

సూర్య
# ఆదివారం
sunday@suryaa.com 06 మార్చి 2011



## విశ్వశాంతి కోసం
# అతిరాత్రం!
### కేరళలో మహా యజ్ఞం

# అంత ఖర్చేమీ లేదు..!

ప్రియాంకా చోప్రా నటించిన కామెడీ సినిమా 'సెవెన్ ఖూన్ మాఫ్' బాక్సాఫీస్ దగ్గర నెట్టుకురాలేక పోయింది. దీంతో ఈ సినిమా వల్ల నష్టపోయినట్లు వస్తున్న వార్తలకు ప్రియాంక స్పందిస్తూ 'దీని వల్ల నష్టం ఏమీ లేదు. ఆ సినిమా బడ్జెట్ సాధారణ స్థాయిలోనే తీశారు. కాబట్టి నష్టపోయే స్థితి లేదు' అని చెబుతోంది.



'నిజానికి ఆ సినిమా కోసం మేము అంత ఎక్కువగా ఏమీ ఖర్చు చేయలేదు. అది ఖరీదైన సినిమా ఏమీ కాదు' అని బాలీవుడ్ టాప్ హీరోయిన్ ప్రియాంక చెబుతోంది.

ఈ సినిమాలో ప్రియాంక ఏడు పాత్రల్లో కనిపించింది. ఇది ఆమెకు అంత సులువుగా ఏమీ జరగలేదు. విశాల్ భరద్వాజ్ తీసిన ఈ సినిమాలో ప్రియాంక చేసిన ఏడు పాత్రలు కూడా ఒకదానికి ఒకటి చాలా భిన్నంగా వున్నాయి.

'సినిమా చూసిన తరువాత నేను చాలా మందిని అడిగాను. అందరూ చాలా పాజిటివ్‌గా సమాధానం చెప్పారు. ముఖ్యంగా జాన్ అబ్రహంతో, నీల్, ఇర్ఫాన్‌తో చేసేప్పుడు ఆ సల్వార్ కమీజ్ వేషధారణ చాలా సహజంగా వుంది. ఎంతో బాగా సెట్ అయ్యింది అని చాలా మంది ప్రశంసించారు. ఇందులో అన్ని పాత్రలకు నాకు చేతనైనంత వరకు న్యాయం చేశాను. సినిమా ఎంతో బాగా వచ్చింది' అని అంటోంది.

ఈ సినిమాలో కొన్ని సీన్స్‌కి సంబంధించి వివాన్ షాతో తీసిన వాటిలో స్వయంగా ప్రియాంకే కొన్నిటిని ఎన్నుకుని మరీ చేసిందట.

'ముఖ్యంగా ఇందులో 50 ఏళ్ళ వయసున్న ముసలావిడలా చేశాను. అందులో నా శరీరాన్ని మార్పు చేసుకునేందుకు ఎంతో కష్టపడ్డాను. ముసలావిడ పాత్ర కోసం అలాగే కనిపించేలా వుండేందుకు వస్త్రాలు అన్నీ నేను సెలక్ట్ చేశాను. 50 ఏళ్ళ వయసులో నేను ఎలా కనిపిస్తానో ఆలోచించి మరీ చేశాను. ఈ సినిమా మొత్తంలో ఇది చాలా కష్టపడి చేసిన పాత్ర' అని తన నటన గురించి ప్రియాంక వివరించారు.

'అద్దం ఎదురుగా నిలుచుని నన్ను నేనే చెంప మీద కొట్టుకోవడం అనేది స్క్రిప్ట్‌లో లేదు. నాకు నేనుగా అప్పటికి అప్పుడు బాగుంటుంది అనిపించి చేశాను. నా నుండి ప్రత్యేకత ఆశిస్తున్న వారి కోసం ఓ బహుమతిగా వుండాలనే దీన్ని చేశాను' అని ప్రియాంక అంది. కమీనే, ఫ్యాషన్ తరువాత ప్రియాంక నటనకు సంబంధించి అభిమానుల్లో ఎన్నో అంచనాలు పెరిగిపోయాయి. జాతీయ స్థాయి అవార్డు అందుకున్న తరువాత ఆమె ఆచి తూచి సినిమాలను చేస్తోంది.

'నేను ఇప్పుడు అగ్నిపథ్, బర్ఫీలో చేస్తున్నాను. అన్నిటికీ ముందుగానే ప్రిపేర్ అవుతున్నాను. నా నుండి అభిమానులకు తప్పకుండా ఏదైనా ఓ ప్రత్యేకతను అందివ్వాలనే ఆలోచిస్తున్నాను' అంటోంది..

ఈ మధ్య కాలంలో ఈ బాలీవుడ్ నటి ఎన్నో చిక్కుల్లో చిక్కుకుంది కూడా. ఇన్‌కంటాక్స్ రైడ్స్, షాహిద్ కపూర్‌తో కలిసి వున్నట్లు వచ్చిన వదంతులు ఇలా చాలానే సమస్యలు ఎదుర్కొంది.




# దీపా సినిమా నేను చేయలేను..! - నందితాదాస్



ప్రస్తుతం నేనున్న పరిస్థితులలో ఆ సినిమాలో చేయడం చాలా కష్టం అని నటి నందితాదాస్ చెబుతోంది. తన మిత్రురాలు దీపా మెహతా కోరికను కాదంటున్నందుకు తగిన కారణం వుందని చెబుతోంది. గతంలో దీపా మెహతా రూపొందించిన సినిమాల్లో నందిత ప్రధాన పాత్రలు పోషించింది. కానీ ఇప్పుడు తన మాతృత్వం కారణంగా 'మిడ్‌నైట్స్ చిల్డ్రన్'లో నటించేందుకు తాను సిద్ధంగా లేనని చెబుతోంది.

'నేను దీపా మెహతా సినిమా 'మిడ్‌నైట్స్ చిల్డ్రన్స్' ప్రధాన పాత్రను చేయడం లేదు. ఎందుకంటే ఇప్పుడు నా పరిస్థితి అలాంటిది. ఓ వైపు నా ఆరునెలల కొడుకు విహాన్. మరో వైపు ఈ సినిమా. రెండింటికీ ఒకేసారి న్యాయం చేయడం కుదరని పని. ఇప్పుడు విహాన్ ఇంకా చాలా చిన్నవాడు. వాడికి నా అవసరం చాలా వుంది. ఈ సమయంలో వదిలి పెట్టి వుండలేను. సినిమాకు న్యాయం చేయలేను. అందుకే ఈ సినిమాను చేసేందుకు నిరాకరించాను' అని నందిత తెలిపింది.

గతేడాదే నందిత ముంబయికి చెందిన వ్యాపార వేత్త సుబోద్ మస్కారాను పెళ్లి చేసుకుంది.

'ప్రతి విషయానికి సంబంధించి ఒక టైం వుంటుంది. ఇప్పుడు నేను సినిమా చేయలేను. అందుకే చేయడం లేదు' అని ఈ 41 హీరోయిన్ అంటోంది. 'బావాందార్, మాతిమాయ్' వంటి సినిమాల్లో నటించి తన ప్రత్యేకతను చాటుకుంది.

అనేక అవార్డులు పొందిన నవల 'మిడ్‌నైట్స్ చిల్డ్రన్'. ఇది సల్మాన్ రష్దీ రాశారు. ఆ నవల పేరుతోనే సినిమాను తీసేందుకు దీప సిద్ధమయ్యారు. ఈ సినిమాలో బిగ్‌బి, అభిషేక్ బచ్చన్, ఓమ్‌పురి, కంగనారౌనత్‌లు కూడా నటిస్తున్నారు. నందిత గతంలో మెహతాతో అనేక సినిమాల్లో పనిచేసింది. వివాదాస్పద మూవీ 'ఫైర్', '1947-ఎర్త్' తో విలక్షణ నటిగా పేరు తెచ్చుకుంది.

వాటర్ సినిమా కోసం వారణాసిలో గుండు చేయించుకుంది. ఈ సినిమా ఎన్నో వివాదాల్లో కూడా చిక్కుకుంది. నందిత పరిస్థితి తెలియని దీప లీడ్ రోల్ చేయాలని కోరింది. నందిత చేయలేనని చెప్పడంతో ఆ పరిస్థితిని అర్థం చేసుకుని కనీసం అతిథి పాత్ర చేయాలని కోరింది. దీనికి దీప ఒకే చెప్పినట్లు సమాచారం.

'ఈ సినిమా చివరిలో ఓ అతిథి పాత్రలో కనిపించనున్నాను. చాలా తక్కువ నిడివిగల పాత్ర. కానీ నాకున్న పరిస్థితుల కారణంగా ఇలా చేయాల్సి వచ్చింది. విహాన్‌ను విడిచి వుండలేని పరిస్థితి. అందుకే ఇలా చేయాల్సి వచ్చింది' అని నందిత దీనికి గల కారణాన్ని వివరించింది.



# ఎడిటర్‌తో... ముఖాముఖి

సంక్షేమం కోసం అంటూ విద్య, ఆరోగ్య రంగాలలో ప్రవేశపెట్టిన పథకాల నిధులన్నీ ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాల జేబులు నింపేవిగా తయారయ్యాయి. ఇందులోనూ అనేక అవకతవకలు. పాలకులు ఈ విధంగా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ప్రైవేట్ పరం చేసేబదులు ఆ నిధులతో ప్రభుత్వ రంగ విద్య, ఆరోగ్య రంగాలను తీర్చి దిద్దితే అంతకంటె ఎంతో తక్కువ వ్యయంతో ప్రజల అవసరాలను తీర్చవచ్చు గదా?

– వేముగంటి రాధాకృష్ణ, మచిలీపట్నం, కృష్ణా జిల్లా

దేశాన్ని ఏలుతున్నది దేశ ప్రజల అభీష్ఠం కాదు. ప్రపంచ బ్యాంకు ఇష్టా ఇష్టాలే దేశాన్ని పాలిస్తున్నాయి. ప్రజల సమస్యలను ప్రైవేట్ రంగం ద్వారా పరిష్కరింప చేయడమే ప్రపంచ బ్యాంకు పరమాశయం. మన పాలకులు ఈ మార్గాన్ని ఎంచుకుని రెండు దశాబ్దాలు కావస్తున్నది. ఈ క్రమంలో మనం చూస్తున్నది, చూసి తీరవలసినది ప్రభుత్వ రంగం విధ్వంసం, ప్రైవేటు రంగం వైభవోజ్వల వృద్ధి.

నిధులు లేకున్నా రుణాలపై ఆధారపడి భారీ బడ్జెట్లు, కేటాయింపులతో ప్రజల్ని మభ్యపెట్టి చివరికి అన్నింటికీ కోతలు విధించి చేతులెత్తివేసే వ్యూహాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ బీసీ విద్యార్థుల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలే. ఫలితంగా ఈ వ్యూహాలన్నీ బెడిసికొట్టి మొదటికే మోసం తెస్తాయనే ఆలోచన పాలకులకు కలగక పోవడం విడ్డూరంగా ఉంది. ఏమంటారు?

– కోసూరి శ్రీదేవి, దాచేపల్లి, గుంటూరు జిల్లా

ప్రభుత్వాలు నమ్ముతున్నది, ఆచరణలో పెడుతున్నది మార్కెట్ ఆర్థిక వ్యవస్థ. సబ్సిడీలను, ఉచితాలను బంద్ చేసి ప్రజలను ఆదుకునే బాధ్యతనుంచి పూర్తిగా తప్పుకోవడం అందులోని ప్రధానాంశం. అంటే కాకులను కొట్టి గెద్దలకు వేయడం. అయితే ప్రజల వద్ద ఓట్లు ఉన్నాయి కాబట్టి వారికి కొన్ని విదిలింపులు తప్పనిసరి అవుతున్నాయి. వారికి శాశ్వత కేటాయిపులు చేయకుండా ఎన్నికల ముందు సంతృప్త స్థాయి సంక్షేమ మంటూ కొంచెం ఎక్కువ నిధులు ఖర్చు చేయడం, అవి ముగిసి అధికారం చేజిక్కిన తర్వాత ఆ పథకాలను అటకెక్కించే మార్గాలు వెతకడం జరుగుతున్నది. ముసలి పులి చేతి బంగారు కడియం వంటిది మన ప్రభుత్వాల సంక్షేమ జపం.

గతంలో లాలూ ప్రసాద్ యాదవ్, ప్రస్తుతం మమతా బెనర్జీ రైల్వే మంత్రులుగా తమ సొంత రాష్ట్రాలకే రైల్వే ఉద్యోగాలతో సహా అన్ని పథకాలూ, కేటాయింపులు దక్కేలా చేసుకుంటున్నారు. దీనిని చూస్తూ కూడా యుపిఎ అధిష్ఠానం, ఆ కూటమిలోని ఇరత రాజకీయ పార్టీల నేతలు ఎందుకిలా మౌనం పాటిస్తున్నారు?

– వై.వి. నరసింహారావు, రాజమండ్రి, తూ.గో.జిల్లా

అటువంటి అవకాశం కోసమే ఎదురు చూసేవారు వారినెందుకు తప్పు పడతారు? ఎవరికి అటువంటి శాఖ వచ్చినా వారు చేసేదీ అదే నిర్వాకం అయినప్పుడు మౌనాన్ని కాక దేనిని ఆశ్రయిస్తారు?

థర్మల్ పవర్ ప్లాంటులు రాష్ట్రాభివృద్ధికి అత్యవసరం. అయితే వీటిని స్థాపించేటప్పుడు స్థానిక ప్రజలకు నచ్చచెప్పి, వారి అనుమానాలు, భయాలు తొలగించవలసిన బాధ్యత పాలకులదే. అలాగే ఈ ప్రాజెక్టుల స్థాపన వల్ల నిర్వాసితులయ్యేవారికి, ఉపాధులు కోల్పోయేవారికీ సమంజసమైన నష్ట పరిహారాలు అందించి మెరుగైన పునరావాసం కల్పించాలి. పాలకులు ఈ బాధ్యతను గాలికి వదిలి తూటాలకు, లాఠీలకు పని చెబుతున్నారు. ఇది సమంజసమేనా?

– తలగాపు సాయి కృష్ణ, శ్రీకాకుళం

పాలకులు గాని, ప్రైవేటు పెట్టుబడిదారులు గాని ప్రజల కోసం పనిచేసే చోట మాత్రమే అటువంటి న్యాయమైన మార్గాలు తెరుచుకుంటాయి.

**ఎడిటర్‌తో... ముఖాముఖి**

**సూర్య ఆదివారం,**
**సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22,**
**రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,**
**హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్‘ఛ్’ | 5 |
| హ్యూమరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| పల్లె.............. | 9 |
| సిని‘మాయా’లోకం......... | 10 |
| శతమానంభవతి....... | 11 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ....... | 16 |
| హెల్త్‌గైడ్...... | 20 |
| దర్శనం......... | 21 |
| వాత్సాయనం...... | 22 |
| తెలుసుకోండి‘లా’... | 24 |
| జిహ్వ...వహ్వ ....... | 25 |
| ఈ వారం కథ.... | 26 |
| క్రైంస్టోరీ........... | 27 |
| సంఖ్యాలజీ.... | 28 |
| భవిత.............. | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


## హాయ్...

### కవర్ పేజీ అదిరింది

ఫిబ్రవరి 27వ తేదీ ఆదివారం సంచిక తక్కువ రంగులతో చూడ ముచ్చటగా ఉంది. ఈ వారం తారలు శీర్షిక ఆసక్తికరంగా ఉంది. ఇక ‘ఎడిటర్‌తో ముఖాముఖీ’ చాలా సమస్యల్ని ఏ కోణంలో చూడాలో తెలియచేస్తోంది. నవ కవిత్వంలో మరిన్ని కవితలు ఇవ్వగలిగితే కొత్త కవులకు ఎంతో ప్రోత్సాహం మీ మా పత్రిక ద్వారా లభిస్తుంది. ఫంచ్‌లో కార్టూన్లు మా ఇంటిళ్ళ పాదినీ కడుపుబ్బ నవిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. హ్యూమరథంలో వ్యాసం, పేరడీ కవితలు మాకు మంచి కాలక్షేపాన్నిస్తున్నాయి. ఈ వారంతో పరశురామావతారం పూర్తి అయిపోవడం అసంతృప్తిగా ఉంది. పల్లె శీర్షికన ఎన్నో గ్రామాల్ని పరిచయం చేస్తున్నారు. సంతోషం. సీను వైట్లతో చిట్ చాట్ ఆసక్తికరంగా ఉంది. చరిత్రలో ఈ వారం మొత్తం ఆదివారం సంచికకే హైలైట్‌గా ఉంది. ఏమైనప్పటికీ ఆదివారం సంచికను మరిన్ని పేజీలకు పెంచితే బాగుంటుందనిపిస్తోంది. ఇంత చక్కని సమాచారాన్ని, వినోద విజ్ఞానాలనీ మన పత్రిక ద్వారా అందిస్తున్నందుకు యాజమాన్యానికీ, సిబ్బందికీ ధన్యవాదాలు తెలపకుండా ఉండలేక పోతున్నాను.

– మాగంటి సుధీర్ బాబు,
తణుకు, ప.గో.జిల్లా

==========================

### విలువైన విజ్ఞానం

ఆదివారం సంచిక ఎంతో విలువైన సమాచారాన్ని మాకు అందిస్తోంది. ముఖ్యంగా వాత్సాయనంలో ఇటీల మీరు ఇస్తున్న భంగిమలు మా దంపతులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయి. ఈ శీర్షికలో ఈ వారం సమస్యలు, సమాధానాలులో కేవలం ఒకే ప్రశ్న- సమాధానంతో ముగించడం బాగాలేదు. అవసరమైతే మరో




పేజీ పెంచి అయినా అనేక సమస్యలకు పరిష్కారాలు చూపితే ఎందరికో ఉపయోగపడుతుందనేది మా విజ్ఞప్తి. అలాగే జిహ్వ వహ్వ లో మీరు ఇస్తున్న సూచనలను బట్టి మాకు తెలియని పలు వంటకాల్ని తయారు చేసుకుంటున్నాం.

– బోణం సుశీల, విశాఖపట్నం

==========================

### ‘యోగ’ స్ఫూర్తి దాయకం

ఈ వారం కవర్‌స్టోరీ మన పత్రిక స్థాయికి తగిన విధంగా ఉంది. అనేక సూచన్లు ఆచరించ డానికి ప్రయత్నిస్తున్నాం. ఈ వ్యాసంలో నివారించవలసిన ఆహారం, తీసుకోవలసిన ఆహారం గురించి బాగా తెలియచెప్పారు. భళారే చిత్రం శీర్షిక భళా అనిపించింది. ఆ చిత్ర విచిత్రమైన ఫొటోలు మా ఇంటిళ్ళపాదినీ అబ్బురపరుస్తున్నాయి. భవితలో రత్నధారణ సూచనలు ఉపయోగకరంగా ఉన్నాయి. ఇక సంఖ్యాలజీ చాలా బాగా ఉంటోంది. నిజం శీర్షికలో కథ అయ్యో! అప్పుడే అయిపోయిందా అనిపిస్తోంది. తెలుసుకోండి లా పలువురికి మేలు చేస్తున్నదనడంలో సందేహం లేదు.

– అంబటి రామకృష్ణ, హైదరాబాద్

## తేనె లొలికె తెలుగు

తేనె లొలికెడి తీయని తెలుగు భాష
వేరు భాషల యందున లేదు
వివిధ భాషల విజ్ఞాన విషయములను
చిత్తశుద్ధితో నేర్చుకో చిక్కులేదు
అన్యభాషల నేర్పిన యంతలోన
మాతృమూర్తియు నేర్పిన
మధురమైన భాషను
మరచుట నీకెట్లు భావ్యమగును
మధురమైన తెలుగుభాష మరచి నేడు
ఇతర భాషల ప్రేమించుటేమి వింత
మాతృభాషలో నున్నట్టి మధుర రసం
అన్య భాషల యందున లేదు
అమ్మ పిలుపులో నున్నట్టి మధుర రసం
వేరు భాషల యందున లేదు
తెలుగు వెలుగుల జిలుగును తెలుసుకొమ్ము
తెలుగు లేకున్న లోకాన వెలుగులేదు.

– శ్రీకాళహస్తి వెంకటశేషగిరిరావు,
నెల్లూరు - 524004.

==========================

## నవకవిత్వం

## తోలుబొమ్మ

నన్ను తోలుబొమ్మలా ఆడిస్తున్నదెవరు?
దేవుడా? లేక నాలో వున్న మరో నేనా?
పైకి అందరిలో ఒక్కడిగా...
లోన నాకోసం నేను ప్రత్యేకంగా
ఎప్పుడూ నేను ఇద్దర్లా వుంటాను
ఉప్పుకప్పురంబు లాగా
లోనున్న వాడిని మీరెప్పుడూ చూడలేదు
వాడెప్పుడూ అవకాశాలకోసం
కాచుక్కూంటాడు
దొరికిందంటే అక్టోపస్సే
అమాంతం చుట్టేస్తాడు
ఒక్కోసారి సిగ్గూ అభిమానం
అన్నీ వదిలేస్తాడు
అందరికీ కనిపించేది గోముఖవ్యాఘ్రు
అమాయకత్వం
అందరి సింపతీ కొట్టేయాలన్న తాపత్రయం
నేను ఒక్కడ్నీ సుఖంగా
స్వార్థంగా బ్రతకాలంటే
ఇద్దరుగా ద్విపాత్రాభినయం తప్పదు?

– ప్రతాప వెంకట సుబ్బారాయుడు

# ఫన్..ఛ్


పెరిగిన
విమానయాన
ఛార్జీలు
పవర్ సంగతి పక్కన పెట్టండి సార్.
2014 లో మనం 'పవర్'లోకి
ఎలా రావాలో
ఆలోచించండి!
రోజూ మా ఇంట్లోనే
15 సార్లు పవర్ కట్
చేస్తున్నారు :బాబు
పెట్టుబడి
దారులు
ముదిగొండ
సోంపేట
కాకరాపల్లి

# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

## చీమాంధ్ర... ఉద్యమం

తెలంగాణ ప్రాంతమంతా ఉద్యమాల సెగతో రగిలిపోతోంది ఒక పక్క. మరో పక్క ప్రభుత్వానికి ఈ సమస్యకు పరిష్కారం తేలక సతమతమౌతోంది. ఇలాంటి పరిస్థితులలో జంటనగరాలలో ఉండే చీమలకు ఒక సమస్య వచ్చిపడింది. అవి కూడా మన ఉద్యమాలను చూసి ఒక్కసారిగా రెచ్చిపోయాయి. ఎక్కడెక్కడినుంచో...వేర్వేరు ప్రాంతాలలో నివసించే చీమలు ప్రయాణీకుల బ్యాగులకు అంటిపెట్టుకుని బస్సుల్లో, రైళ్లల్లో హైదరాబాద్‌కు వచ్చిచేరుకుని ఇక్కడే స్థిరనివాసాలు ఏర్పరుచుకుని ఎక్కడ పడితే అక్కడ పుట్టలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఇలా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిపడుతున్న చీమలతో ఇక్కడ స్థానికంగా ఎప్పటినుంచో ఉంటున్న చీమలకు ఆహారధాన్యాల కొరత ఏర్పడింది. రేషన్ షాపుల్లో సరుకులు ఎక్కడలేనిదీ మనుషులు బొక్కడానికే సరిపోవడంలేదు. ఇక మనలాంటి చీమల్ని ఎవరు పట్టించుకుంటారు. పెద్ద పెద్ద షాపుల వాళ్లు ఎయిర్‌టైట్ ప్యాకుల్లో సరుకులు సప్లై చేయడంతో ఇక ప్యాకెట్లలో దూరి వాటికి రంధ్రాలు చేసే సత్తా కూడా మనలో నశించింది. అందుకే వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ముందుగా ఆంధ్రా ప్రాంతం నుంచి వచ్చే బస్సులను, రైళ్లను కట్టుదిట్టం చేసిపారేయ్యాలి...అవసరమనుకుంటే కోట్లాది చీమలన్నీ కలిసి హైదరాబాద్‌ను ముట్టడి చేసేద్దాం...అంటూ ఆవేశంగా చీమల నాయకుడు ప్రసంగిస్తుంటే...మధ్యలో అడ్డుకున్న ఓ సీనియర్ ఓల్డ్ చీమ అన్నీ బాగానే ఉన్నాయి...మనం అడ్డుకోవడానికి మన శక్తి ఏం సరిపోతుంది...అనగానే లీడర్ చీమ అందుకు తగిన ఏర్పాట్లు చేశాను...నల్లమల, అవసరమనుకుంటే చిక్‌మగళూరు, తమిళనాడు, కేరళ ప్రాంతాలలోని ఏనుగులతో మనం పొత్తు పెట్టుకుందాము. మనకు మంచి సపోర్ట్...ఈ మధ్య జనం చిరుత పులుల్ని కూడా చూసి తెగ బెదిరిపోతున్నారు. అలాగే చిరుతల సపోర్ట్ కూడా తీసుకుందాము. పైగా మనలాంటి జంతువులను బంధించేందుకు, చంపేందుకు ఈ మానవులకు ఎలాంటి హక్కులేదని జంతు పరిరక్షణ చట్టం చెబుతోంది. కాబట్టి మనమంతా కలిసి నేటినుంచి జాతీయ రహదారులన్నీ దిగ్బంధం చేసి పొరుగు ప్రాంతాలనుంచి వచ్చే చీమలకు క్విట్ యాంటీ యాంట్స్ చెబుదాం రండి. అనగానే చీమలన్నీ కలిసి ఉవ్వెత్తున ఉద్యమించేందుకు సిద్ధం అయ్యాయి. అయితే ఒక్కసారిగా చీమలన్నింటిలోనూ ఇలాంటి జాతీయ ఉద్యమం రావడానికి ఈ మధ్య కేసీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంటే కారణమని తెలుస్తోంది. మార్చి 10వ తేదీన లక్షలాది తెలంగాణవాసులతో హైదరాబాద్ దిగ్బంధం జరుగుతుందని...ఆ రోజు ఒక్క చీమనైనా హైదరాబాద్‌కు రానిచ్చేది లేదని అనేసరికి జంటనగరాలలోని చీమలకు ఏనుగంత శక్తి వచ్చేసింది.

–నండూరి రవిశంకర్

## పేరడి-గారడి

(గజని సినిమాలో హృదయం ఎక్కడున్నదో పాటకు పేరడీ...
మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా)

జయహో భారత ఓ వనితా...
జగమే ఎరిగిన నీ చరితా...
చాటేనంట విశ్వమంతా...
జనమే మెచ్చిన నీ ఘనత...సాటిలేని పేరంతా...
నీకే సొంతం ఈరోజంతా...
ప్రేమకు మారు పేరు...సాగించు నీ జోరు...
నింగి నేల ఏకం అయ్యేలా...నినదించు...
సాగరపు ఘోషలాగా...గర్జించు...

*॥జయహో భారత ఓ వనితా॥*

ఆకసంలో సగము నువ్వు...ఆదరణనే చూపుతావు..
అన్ని రంగాలలో నీవు...రాణిస్తునే ఉంటావు...
పురుషులందరిలోన నువ్వు...మిన్న అవుతావు ఎపుడూ...
పుడమికి కావాలి తోడు...నీకు పోటీ లేనే లేదు...
ప్రేమమూర్తివై...జ్ఞానకీర్తియై ముల్లోకాలనే ఏలు...
కనుపాపై... లోకమును కాపాడు...
ఇలవేల్పై..ఇంటికే నువు వెలుగు...

*॥జయహో భారత ఓ వనితా॥*

సంస్కృతి,సాంప్రదాయం..అందుకు మారు రూపం
నిప్పులాంటి నిన్ను తలచి...పొంగిపోదా ఈ పుడమి...
నమ్మకం, త్యాగమార్గం..అందుకు నువ్వు సాక్ష్యం...
బ్రహ్మకే మారురూపం..ఈ సృష్టికే సంకేతం..
కీర్తిశిఖరమై..విశ్వవీచికై సంచలనాలే సృష్టించు...
మనజాతి గౌరవాన్ని నిలబెట్టు...
నీవేలే జాతికే తొలిమెట్టు...

*॥జయహో భారత ఓ వనితా॥*

## లాఫింగ్... థియేటర్...

### ఆఫ్ట్రాల్..

డాక్టర్ : ఏమయ్యా మందులు కొన్నావా?
పేషంట్ : కొన్ని మాత్రమే కొన్నాను.
డాక్టర్ : ఎందుకు?



పేషంట్ : ధర ఎక్కువ ఉన్న మందులు మాత్ర మే కొన్నాను. ఇంత పెద్ద హాస్పిటల్లో రోగ నిర్ధారణకు ఇంత డబ్బు ఖర్చుపెట్టి తక్కువ ధర మందులు కొనలేదు. కొనను కూడా.

### భార్యకు భర్తనే..

స్వాతంత్ర్య సమరయోధుల సభలో 'ప్రపంచంలో ఏ శక్తి నన్ను జయించలేదు' అన్నాడు గంభీరోపన్యాసంతో లక్ష్మీకాంతరావు.

వెంటనే బహిరంగ సభలో నుండి ఒక ఆవిడ నిలుచుంది 'ఈవిడ తప్ప' అన్నాడు ఉపన్యాసకుడు. పప్పు చారు గంటెతో వచ్చిన తన భార్యను చూపిస్తూ గడ గడ వణుకుతూ.



– యం.వి.నరసింహారెడ్డి

## వందే విష్ణుం



ద్వాపరయుగంలో విష్ణుమూర్తి శ్రీ కృష్ణుడుగా భూమిమీద అవతరించాడు. దుష్టులను శిక్షించి ధర్మాన్ని రక్షించడం కోసమే అవతరించాడు.

ఆ కాలంలో మధురాననగరం యాదవరాజులకు రాజధానిగా ఉండేది. యాదవరాజులలో శూరసేనుడు ప్రసిద్ధుడు. ఆయన కుమారుడే వసుదేవుడు. మధురానగరాన్ని ఉగ్రసేనుడు పరిపాలిస్తున్నాడు. ఆయనకు కుమారుడు కంసుడు. అతను దుష్టుడు. రాక్షస ప్రవృత్తి కలవాడు. విష్ణుమూర్తి అంటే అతనికి నచ్చదు. (ఇష్టము వుండదు. దుర్మార్గులతో అతని స్నేహం.) కంసుడు తన తండ్రి ఉగ్రసేనుణ్ణి చెరలో పెట్టి తానే రాజై క్రూరంగా పరిపాలన సాగిస్తూ వచ్చాడు. కంసుడు పిన తండ్రి కుమార్తె దేవకి. వసుదేవుడు దేవకిని వివాహం చేసుకున్నాడు. దేవకిని తొలిసారిగా అత్తవారింటికి పంపేటప్పుడు అన్న కంసుడు వెంట వెళ్ళాడు. చక్కగా అలంకరించిన రథంపై చెల్లెలిని, బావగారినీ కూర్చోబెట్టుకుని తానే రథం నడిపాడు. చెల్లెలిని అత్తవారింటికి తీసుకుని వెళ్తూ ఎంతో సంతోషించాడు. ఆ సమయంలో 'ఓ కంసా మురిసిపోకు. ఈ దేవకి కడుపున జన్మించే ఎనిమిదవ సంతానం వల్ల నీకు ప్రాణగండం ఉన్నది. ఆ బిడ్డ చేతుల్లో నీకు చావు తప్పదు' అన్న మాటలను అశరీరవాణి పలికింది. ఆ మాటలు విన్న



కంసుడు అదిరి పడ్డాడు. బాధతో చుట్టూ చూశాడు. ఎవరూ కనిపించలేదు. ఆ మాటలు ఆకాశవాణి పలికిన పలుకులని గ్రహించాడు. ఎక్కడలేని భయం, కోపం అతన్ని ఆవహించాయి. వెంటనే రథం ఆపి కిందకు దిగి చెల్లెలు దేవకిని సిగ పట్టుకొని రథం మీద నుంచి కిందకు లాగాడు. వెంటనే కంసుడు 'ఓసీ నీవు నాకు చెల్లెలివి కావు. నా ప్రాణం తీయడానికి పుట్టిన రాక్షసివి. అంటూ దేవకిని చంపబోయాడు. ఆ సమయంలో దేవకి భర్త వసుదేవుడు కంసునితో బావా ఈమె నీ చెల్లెలు. పైగా కొత్త పెళ్ళికూతురు. ఈమెను చంపడం న్యాయం కాదు. ఈ దేవకికి పుట్టే బిడ్డలందరినీ ఎప్పటికప్పుడు తెచ్చి నీకు అప్పగిస్తాను. ఇక నీకు భయమెందుకు? అని దేవకిని చంపవద్దని కాళ్ళా వేళ్ళాపడి బతిమాలాడు (ప్రాధేయపడ్డాడు). వసుదేవుని మాటలు విన్న కంసుడు శాంతించాడు. దేవకిని చంపకుండా విడిచి పెట్టాడు. కొంత కాలనికి దేవకికి ఒక కొడుకు పుట్టాడు. ఆడిన మాట తప్పకుండా వసుదేవుడు ఆ బిడ్డను తీసుకుని పోయి కంసుడికి అప్పగించాడు. వసుదేవుడి సత్య వాక్కులను మెచ్చుకుని కంసుడు ఆ బిడ్డను మళ్ళీ వసుదేవుడికి ఇచ్చి పంపించాడు.

# కృష్ణావతారం

ఒక రోజు నారద మహర్షి కంసుడి దగ్గరికి వచ్చి వసుదేవుడు, రేపల్లెల్లో వుండే యాదవులూ దైవాంశ సంభూతులనీ దేవకి గర్భాన శ్రీమహావిష్ణువు జన్మించనున్నాడని, నిన్ను సంహరించనున్నాడని చెప్పాడు. ఆ మాటలు వినగానే కంసుడికి మళ్ళీ కోపం చెలరేగింది. దేవకికి పుట్టిన మొదటి బిడ్డను చంపివేశాడు. దేవకి వసుదేవుల కాళ్ళకూ చేతులకు సంకెళ్ళు వేసి చెరసాలలో వుంచాడు. కారాగృహం చుట్టూ భటులను కాపలా పెట్టాడు. చెరసాలలో ఉన్న వసుదేవులకు అక్కడే ఏటేటా సంతానం కలిగింది. ఆ బిడ్డలందరినీ కంసుడు నిర్దాక్షిణ్యంగా సంహరిస్తూ వచ్చాడు. ఆ విధంగా దేవకికి జన్మించిన ఆరుగురు బిడ్డలను కంసుడు పొట్టన పెట్టుకున్నాడు. దేవకి ఏడవ సారి గర్భం ధరించింది. భగవంతుడి సంకల్పం వలన ఆదిశేషుడే ఆమె గర్భంలో ప్రవేశించాడు. అయితే భగవంతుడి ఆదేశానుసారం యోగమాయ దేవకి గర్భంలో ఉన్న ఆదిశేషుని తేజస్సును ఆకర్షించి దాన్ని 'నందగోకులంలో' ఉన్న రోహిణి గర్భంలో ప్రవేశపెట్టింది. రోహిణి వసుదేవుడి రెండో భార్య. దుర్మార్గుడయిన కంసుడికి భయపడి రోహిణి ఇంకా చాలా మంది యాదవులు రేపల్లెలో వుంటున్నారు. యోగమాయ చేసిన పనివల్ల ఇక్కడ మధురలో గర్భస్రావం అయింది. అక్కడ రేపల్లెలో రోహిణికి నెలలు నిండి కుమారుడు జన్మించాడు. అతనే ఆదిశేషుడి అవతారమైన బలరాముడు. ఇతనే శ్రీకృష్ణుడికి అన్న. కొంత కాలానికి దేవకి ఎనిమిదవ సారి గర్భవతి అయింది. ఆ సంగతి కంసుడు తెలుసు కుని ఇప్పుడు పుట్టబోయే బిడ్డవల్లనే తనకు మృత్యువు సంభవిస్తున్నదని కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశాడు. బిడ్డ పుట్టగానే తనకు తెలియజెయ్యమని భటులకు ఆజ్ఞాపించాడు.



దేవకికి నెలలు నిండాయి. శ్రావణ మాసంలో బహుళ అష్టమి రోహిణి నక్షత్రయుక్త వృషభలగ్నంలో దేవకి శ్రీకృష్ణుని ప్రసవించింది. అది అర్ధరాత్రి విష్ణుమూర్తి దేవకి గర్భాన శ్రీకృష్ణుడుగా అవవతరించగానే దేవదుందుభులు మోగాయి. పూలవాన కురిసింది. కృష్ణుడు నాలుగు చేతులతో శంఖ, చక్రాది ఆయుధాయులతో సకల శుభ లక్షణాలతో అవతరించాడు. దివ్య తేజస్సు వెదజల్లుతూ శిశువు రూపములో ఉన్న భగవంతుణ్ణి చూసి దేవకి వసుదేవులు చేతులెత్తిమొక్కారు. అప్పుడు భగవంతుడు ఆ పసిబిడ్డ రూపంలో వారితో మాట్లాడాడు.

'కంసుడు నన్ను చంపివేస్తాడని మీరు భయపడకండి' అని పలుకుతూ చేయవలసిన పనిని గురించి చెప్పి మళ్ళీ మామూలు బిడ్డగా మారిపోయాడు. భగవంతుని మహిమ వలన వసుదేవుడికి సంకెళ్ళు విడిపోయాయి. చెరసాల వాకిళ్ళు వాటంతటవే తెరుచుకున్నాయి. చెరసాలకు కాపలా ఉన్న వాళ్ళు ఒళ్ళు తెలియకుండా నిద్రపోయారు ఆ సమయంలో వసుదేవుడు కృష్ణుణ్ణి బుట్టలో పడుకో బెట్టుకుని తలపై పెట్టుకుని బయలు దేరాడు. కుండపోతగా వర్షం కురుస్తున్నది. ఆదిశేషుడు పడగ లు విప్పి గొడుగు పట్టాడు. యమునా నది రెండు భాగాలుగా చీలిపోయింది.

– సిద్ధాంతి డా॥ వి.జి.శర్మ
9440944132

# నేటి రామాయణం

## యుద్ధకాండ

*(గతవారం తరువాయి)*

# రామ-కుంభకర్ణ యుద్ధం

వానరులు బరువుకు కుంగిపోయి నేల మీద దేకుతూ యుద్ధం చేయవచ్చునేమో! అప్పుడు మన వానరసేనను మింగివేసే అవకాశ



ముండదు కదా అని లక్ష్మణుడనగా, బాగుంది ఈ యోచన అంటూ వానరులంతా మీదెక్కి తొక్కటం మొదలుపెట్టారు.

అది గమనించి వారిని విదిలించి అల్లంత దూరాన పడేటట్టుగా చేశాడు కుంభకర్ణుడు.

అది గమనించి ఇక్కడ అంటూ ముఖ్య వానర నాయకులు, లక్ష్మణుడు వెంటరాగా పెద్ద పర్వతాకారంగా ఉండి నెత్తురు కక్కుతూ ఉన్న నోటితో, రక్తం కారుతున్న శరీర కారాగారంలో ఉన్న ఆ రాక్షస వీరుణ్ణి చూసి ధనుష్టంకారము చేసి, 'ఓ కుంభకర్ణా! తపస్సు చేసుకునే మునులకు, వివాదాలకు అతీతంగా జీవితాలను సాగించే సాధువులకు సామాన్య జనానికి మనశ్శాంతి లేకుండా చేస్తూ హింసా విప్లవం ఒకటే ఆయుధంగా సంచరిస్తూ ఉన్న మీ రాక్షస జాతిని సమూలంగా తుడిచేయటానికే నేనిక్కడికి వచ్చాను.

నేనే రాముణ్ణి.. రా ముందుకు రా అని రాముడు గద్దించి మాట్లాడగా అహాహా! అంటూ వికటంగా నవ్వేసి, గుండె చీల్చేసినట్టుగా అరుస్తూ రాముడు మీదికి ఉరికాడు కుంభకర్ణుడు.

అలా మీదికి పోయి విరోధ రాక్షసుడిని కాదు, కబంధుడినీ కాదు. వాలిని కాను మారీచుడను అసలే కాను. వచ్చినవాడు నీకెదురుగా నిలిచి వాడు కుంభకర్ణుడు. ఇదిగో శూలము. దేవతలను, దేవేంద్రుడిని, నన్ను వ్యతిరేకించిన రక్షసులను కూడా జయించిన జగమెరిగిన నా ఆయుధము. ప్రస్తుతం నా ముక్కూ, చెవులూ కొరికివేయబడింది. అందు వల్ల నాకేమీ బాధలేదు.

అయితే ఇక్ష్వాకుల వంశంలో వీరుడవు నీవు. అందుకే నీవు చేసే బాణప్రయోగం

## దైవం



చేయి నా మీద. ఆ తర్వాత నీ శక్తి సామర్థ్యాలు, నీ బాణ ప్రయోగంలో ఉండే బలం తెలుసుకొని రామా! సందు చూసి అమాంతంగా మింగి పారేస్తా నిన్ను అని కుంభకర్ణుడనగా, పదునైన బాణాలను వదిలాడు రాముడు కుంభకర్ణుడి మీదకి.

రాముడు కుంభకర్ణుడి మీదకి ప్రయో



గించిన బాణాలు వాలిని చంపిన బాణాలు అయినా, అవేవీ బాధించలేదు కుంభకర్ణుడిని.

(సశేషం) – క్షేమేంద్ర

---

# శ్రీమదాంధ్ర మహాభారతం

## ఆదిపర్వం - చతుర్థాశ్వాసము

*(గతవారం తరువాయి)*

మౌన వ్రతంలో ఉన్న మాండవ్యుడు జవాబు చెప్పలేదు. సైనికుల ఆశ్రమంలోకి ప్రవేశించి,



అక్కడ దాక్కున్న దొంగలను పట్టుకున్నారు. మాండవ్య మహామునికి కూడా దొంగలతో సంబంధం ఉందని అనుమానించి దొంగలతో సహా మాండవ్య మహామునిని పట్టి బంధించి రాజుగారి ముందు నిలబెట్టారు. రాజుగారు ఆ దొంగలకు మరణ శిక్ష విధించారు. సహయం చేసినట్టు అనుమానిస్తున్న మాండవ్యునికి ఇనుప శూలం మీద కూర్చోబెట్టమని శిక్ష విధించాడుత. కానీ మాండవ్యుడు ఆ శిక్షకు భయపడక, తపస్సు చేసుకుంటున్నాడు. ఒక రోజు రాత్రి కొంతమంది మహారుషులు పక్షుల రూపంలో వచ్చి మాండవ్యుని చూచి 'ఓ మహర్షి మహానుభావుడవైన నీకు ఈ శిక్ష వేసిన వారు ఎవ్వరు?' అని అడిగారు. దానికి మాండవ్యుడు నవ్వి 'నా పూర్వజన్మ పాపఫలాన్ని అనుభవిస్తున్నాను. దీనికి ఒకరిని నిందించ పనిలేదు' అన్నాడు. ఈ విషయం అక్కడ కాపలా ఉన్న భటులు విని రాజుకు చెప్పారు. రాజుగారు వెంటనే అక్కడకువచ్చి మాండవ్యుడిని కిందికి దించమని ఆజ్ఞాపించాడు. కానీ ఆ శూలం అతని శరీరం నుండి వెలుపలికి రాలేదు. అక్కడికి దానిని నరికించాడు. శూలంలో కొంత భాగం శరీరంలో మిగిలిపోయినందువల్ల మాండవ్య మహాముని 'అణి మాండవ్యుడు' అనే పేరుతో ప్రసిద్ధి చెందాడు. తరువాత ఆ మాండవ్యుడు యమపురికి వెళ్ళాడు. 'యమధర్మ రాజా, మహారాజు నాకు అంతటి శిక్ష వెయ్యడానికి నేనేమి తప్పు చేశాను?' అని అడిగాడు. 'మహామునీ నువ్వు చిన్నతనంలో తూనీగలను పట్టుకుని చిన్న చిన్న మేకులకు గుచ్చి ఆనందించావు. అందుకని ఆ ఫలం ఇప్పుడు అనుభవించావు. అని అన్నాడు యముడు. దానికి మాండవ్యునికి కోపం వచ్చింది.

'యమధర్మరాజా, పిల్లలు 14 ఏళ్ళు వచ్చేవరకూ బాలురు అని పిలుస్తారు. ఆ వయసులో ఏదీ తెలిసి చెయ్యరు. కాబట్టి ఈ రోజు మొదలు 14ఏళ్ళ లోపు పిల్లలు ఏమి చేసినా అది తప్పు కాదు. పెద్దగా పాపం కాదు. కానీ 14 ఏళ్ళ లోపు పిల్లలకు ఎవరన్నా అపకారం చేస్తే అది పెద్ద తప్పు అవుతుంది' అని నిర్ణయం చేశాడు. (ఈ చట్టం ఈ నేటికీ 'జువెనైల్ యాక్ట్'గా అమలులో ఉంది). కానీ యమధర్మరాజా, నేను బాల్యంలో చేసిన చిన్నపాటి తప్పుకు నాకు ఇంత పెద్ద శిక్ష విధించావు. కాబట్టి నువ్వు శూద్ర యోని



యందు జన్మించు' అని శాపం పెట్టాడు. అందుకని యమధర్మరాజు వ్యాసుడి వల్ల, దాసి గర్భంలో నుండి విదురుడుగా జన్మించాడు.' (ఇంకావుంది)

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిజిఎల్






గ్రామంలో నిర్మించిన సిమెంటు రోడ్లు

అన్ని మౌలిక సదుపాయాలూ సమకూర్చుకొని ప్రగతివైపు దూసుకువెళ్తున్న కుగ్రామం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని అయ్యగారిపాళెం. ఒకప్పుడు పొట్ట కూటి కోసం ఈ గ్రామం నుండి వలసలు వెళ్లేవారు.కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన గ్రామంగా నిలచింది. 'నిర్మల్ పురస్కార్'కు ఎంపికై గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. సకల సౌకర్యాలతో ముందడుగు వేస్తోంది.

# ప్రగతి వైపు పయనం

# అయ్యగారిపాళెం

★ రాష్ట్రస్థాయిలో గుర్తింపు ★ రూ.69లక్షలతో అభివృద్ధి పనులు

అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చుకొని ప్రగతివైపు దూసుకువెళ్తున్న కుగ్రామం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని అయ్యగారిపాళెం. ఒకప్పుడు పొట్ట కూటి కోసం ఈ గ్రామం నుండి వలసలు వెళ్లేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన గ్రామంగా నిలచింది. 'నిర్మల్ పురస్కార్'కు ఎంపికై గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. సకల సౌకర్యాలతో ముందడుగు వేస్తోంది.

పొదలకూరు గ్రామంలో సుమారు వెయ్యి మంది జనాభా ఉన్నారు. గతంలో ఈ గ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకోక గ్రామంలోని ప్రజలు అభివృద్ధి అంటే ఏమిటో కూడా తెలియని సమస్యల సుడిలో ఉన్నారు. రోజు కూలీనాలి చేసుకొని కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టంగా వుండేది వారికి.

ఏ పంటలు పండక చేసుకోవడానికి పనిలేక చాలా మంది గ్రామం విడిచి దూర ప్రాంతాలకు పొట్టకూటికోసం వలసలు వెళ్లారు. ఊరిలో తాగడానికి సరైన తాగునీటి వసతిలేక చదువుకునేందుకు పిల్లలకు చక్కటి పాఠశాల కూడా లేక మరి కరవు కాటకాలతో తల్లడిల్లేవారు.

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలో ఆ గ్రామ ప్రజల జీవితాల్లో వెలుగుతో పాటు అభివృద్ధి కూడా సాధ్యమైంది. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది పలు గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. జిల్లా పరిషత్ చైర్మన్ కాకాణి గోవర్ధన్ రెడ్డి గ్రామాభివృద్ధి పట్ల మరింత చొరవచూపి అట్టడుగున గ్రామానికి అన్ని వసతులు కల్పించారు. గ్రామంలో పారిశుద్ధ్యంతో పాటు సైడు కాలువలు, ఇంటింటికి కుళాయి, మరుగుదొడ్లు, పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేశారు. దీంతో 2008–09 సం వత్సరానికి గాను గ్రామం 'నిర్మల్ పురస్కార్' అవార్డుకు ఎంపిక అయ్యింది.

## గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి



మా గ్రామానికి మౌలిక వసతులు సమకూరి రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చే విధంగా మారుతుందని అనుకోలేదు. ఇదంతా జిల్లాపరిషత్ చైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డిల చలవే. తమ హయాంలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం ఎంతో సంతోషం. గ్రామస్తుల సహకారం, అధికారుల ప్రోత్సాహంతోనే మా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు పోతున్నాం.

–ఏటూరు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్



అయ్యగారప్పస్వామి దేవాలయం

## మా పాలిటదైవం

మా గ్రామంలో పంటలు ప్రతి ఏటా పుష్కలంగా పండుతున్నాయి. దీనికంతటికీ కారణం వైయస్ఆర్. ఆయన చేపట్టిన జలయజ్ఞంతో మా గ్రామానికి ఎడమగట్టు కాలువ ద్వారా వచ్చే సాగునీటితో పంటలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా పండించుకుంటూ మూడు పూటలా కడుపు నిండా భోజనం చేస్తున్నాం.

– పసుపులేటి రమణయ్య

రూ.69 లక్షలతో గ్రామంలో అభివృద్ధి పనులు:

★ రూ.5లక్షలతో ప్రాథమిక పాఠశాల భవనం ఏర్పాటు.

★ రూ.5లక్షలతో నేరుగా మంచినీటి స్కీమ్ ఏర్పాటు.

★ రూ.12లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం.

## కలలో కూడా అనుకోలేదు

గ్రామంలో ఇంత అభివృద్ధి జరుగుతుందని కలలో కూడా అనుకోలేదు. ఇప్పుడు ఎంతో ఆనందంగా వుంది. మా ఊరిపేరు రాష్ట్ర స్థాయిలో వినిపిస్తోంది.

– కట్టా పెంచల భాస్కర్, వార్డుమెంబర్, గ్రామస్తుడు



ప్రాథమిక పాఠశాల భవనం

★ రూ.14లక్షలతో గ్రామంలోని చిన్న, పెద్ద చెరువుల అభివృద్ధి.

★ రూ.3లక్షలతో రైతులు పొలాలకు వెళ్లేందుకు గ్రావెల్ రోడ్డుకు నిధులు మంజూరు.

## సొంత ఇంటి కల నెరవేరింది

దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పుణ్యమా అంటూ ఇందిరమ్మ పథకం కింద సొంత ఇంటి కల నెరవేరింది. గతంలో నిలవడానికి నీడకూడా లేకుండా నానా ఇబ్బందులు పడుతూ సొంత ఇల్లు కట్టుకునే పరిస్థితికూడా లేదు. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న మాకు చేతినిండా పని, ఉండటానికి ఇల్లు రెండూ సమకూరాయి.

– మద్ది శీనయ్య, గ్రామస్తుడు.

★రూ.లక్ష రూపాయలతో పంచాయతీ కార్యాలయంలో ఫర్నిచర్ ఏర్పాటు.

★ రూ.8లక్షలతో ఉపాధిహామీ కింద అరుంధతీయవాడకు సంగం రోడ్డు నుంచి మెటల్‌రోడ్ నిర్మాణ పనులు.

– కడియాల చిన్నమయరెడ్డి, పొదలకూరు రూరల్, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మలయాళ దర్శకుడు ఆదూర్ గోపాలకృష్ణన్‌తో 'సినిమా ఆఫ్ మలయాళం' అనే వెబ్‌సైట్లో 'డీప్ ఫోకస్' పేరుతో సి.ఎస్.వెంకటేశ్వరన్ నిర్వహించిన ముఖాముఖిని తెలుగులోకి అనువదించారు రచయిత కొత్తపాళి. సినిమా మేకింగు సహా ఎన్నో విషయాలను అవలోకించే ఆ సంగతులు 'సినీమాయలోకం'లో...

## సిని 'మాయా' లోకం

# మనచుట్టూ జరిగేదంతా సినిమానే!



సినిమా పరిశ్రమంలో నా చుట్టూ జరిగే ప్రతి విషయాన్ని పరిశీలించాను. అవే నా సినిమాకు పెట్టుబడులు. అలాంటి అనుభవాలను ఇప్పుడు తలుచుకుంటాను. నాకు గుర్తున్న అతిచిన్నప్పటి జ్ఞాపకం ఒక రాత్రిపూట పడవ ప్రయాణం. మా అత్త చనిపోయిన కబురు ఎవరో తెచ్చారు. ఆ కాలంలో మేం నాన్నగారికి ఉద్యోగార్థం కేటాయించిన క్వార్టర్సులో ఉండేవాళ్లం. ఎక్కడో ఒక మారుమూల లంకలో ఆ గృహం ఉండేది. చావు వార్త అందగానే మేం బయల్దేరాం. మా చుట్టూ నిలకడగా ఉన్న నీరు..అంతా ప్రశాంతం.. తనలో ఆ చీకటి ఆకాశాన్ని మసగ్గా ప్రతిఫలిస్తూ కొద్దిగా కాంతి, దృశ్యం అనే రూపు నిచ్చింది. ఆ పడవ తెడ్లు నీళ్ల లో చేసిన చప్పుడు ఇంకా నా జ్ఞాపకాల్లో స్పష్టంగా ఉంది. గత జ్ఞాపకాలకీ, ట్రాజెడీకీ ఏదో అవినాభావ సంబంధం ఉందనుకుంటాను.. బాధ, అవమానం, కోల్పోవడం, దుఃఖం.. ఇలా.

చిన్నప్పుడు నాకు మంచి గురి ఉండేది. ఒక్క రాయి విసురుతో మామిడి, జీడి మామిడి కాయల్ని ఒడుపుగా పడగొట్టే వాణ్ణి. ఒకరోజు నేను బడికి పోతుంటే ఒక చెట్టు కొమ్మమీద ఒక గుడ్లగూబ కనబడింది. నాకేం పూనిందో తెలీదు. దానిమీదికి రాయి విసిరాను. అది కాస్తా చచ్చి కిందపడి పోయింది. ఆ బాధాకరమైన జ్ఞాపకం అప్పట్నుంచి నన్ను కుట్టి కుదుపుతూనే ఉంది. కొన్నిటిని మనం ఎంతగా కోరుకున్నా.. వెనక్కెళ్లి సరిచెయ్యలేం!

మా ఇల్లు ఒక పెద్ద తోట మధ్యలో ఉండేది. చుట్టూ..బోలెడు పళ్ల చెట్లు. మామిడి, జీడి మామిడి, పనస, చింత... నేను తినని పండు, ఎక్కని చెట్టు లేదంటే అతిశయోక్తి కాదు. చెట్టెక్కగానే భూ మ్యాకర్షణ అనేదొకటుందని మర్చిపోయే వాడిని. దాంతో చెట్టెక్కినంత సహజంగానే కింద పడేవాణ్ణి. ఇదెంత సాధారణ విషయమంటే! మా అమ్మ ఓ సీసాలో మంద నూనె ఉంచుకునేది..దబ్బున పడిన చప్పుడు వినగా నే అది పుచ్చుకుని పరిగెత్తు కొచ్చేది!

జంతువులు, పక్షులు, చెట్లు, మొక్కలు అన్నీ మా జీవితంలో భాగంగానే ఉండేవి. ఇంట్లో ఆవులు, కుక్కలు, పిల్లులు ఉండేవి. అన్నిటికీ పేర్లుండేవి...అవి కూడా కుటుంబంలో సభ్యులే.

**ఆదూర్ గోపాలకృష్ణన్**

| | |
|---|---|
| **పేరు** | : ఆదూర్ గోపాలకృష్ణన్ |
| **పుట్టినతేది** | : జులై 3, 1941 |
| **వృత్తి** | : దర్శకుడు, స్క్రీన్ రైటర్, నిర్మాత |
| **సినీ కెరీర్** | : 1965-ప్రస్తుతం |
| **ప్రభావితం చేసింది** | : మలయాళ సినిమా |
| **వెబ్‌సైట్** | : అదూర్‌గోపాలకృష్ణన్ డాట్‌కాం |
| **అవార్డులు** | : పద్మశ్రీ, పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే |

**దర్శకుడిగా అవార్డు సినిమాలు** :స్వయంవరం, కథపురుషన్, ముఖాముఖం, అనంతరామ్, మతిలుకల్, నాలు పెన్నుగల్, కొడియెట్టమ్, ఎలిప్పతాయమ్, విధేయన్, అనంతరామ్... ఇంకా ఎన్నోసినిమాలు.

అసలు పాత్ర అంటే ఏమిటి? ఒక పాత్ర ఎలా నిర్వచించబడుతుంది..క్రియ, ప్రతిక్రియ, ఇతర పాత్రలతో సహకారం ..వంటి విషయాలు అర్థం కావాలంటే కొన్నింటిని అర్థం చేసుకోవాలి. మనుషులు ఉండే పరిస్థితులన్నీ నాటకీయమైనవి. ఆ పరిస్థితిని అనుభవిస్తున్న మనిషి ఒక చెక్కిన శిల్పమైతే.. ఏమాత్రం మానసిక మార్పులకి లొంగని వాడైతే..ఇక ఆ కథలో ఆసక్తికర మార్పులు, మలుపులు ఏముంటాయి? పాత్రకి గతంలో జరిగిన అనుభవాలు, ప్రస్తుత అనుభవాలతో కలిసి జీవితంలో ఆ పాత్ర స్థానాన్ని నిర్దేశిస్తాయి. ఇవేవీ ముందే తయారైన చట్రంలో ఇమడవు.

స్టేజి సహా సినిమాతో నా అనుబంధం సుదీర్ఘం. వాటిగురించి తెలియాలంటే.. కింది సంగతులు చెప్పాలి. నా జీవనం అంతా కథకళి చుట్టూ నడిచింది. కథకళి ప్రదర్శనల్లో నిజంగా ఆసక్తికరమైన పాత్రలెప్పుడూ..రావణ, బలి లాంటి ప్రతి నాయక పాత్రలే. రాముడి లాంటి సాత్విక పాత్రలు కాదు. సాత్విక పాత్రల్లో డ్రామా ఉండదు. వాటిలోపల అంతర్మథనం కరవు. అంచేత నటనలోకూడా అవి అలా నిశ్చలంగా ఉండి పోతాయి. అలాగే స్టేజిమీద నిజంగా మెరిసేవి కూడా అలాంటి ప్రతినాయక పాత్రలే. ఎప్పుడైనా సాత్విక పాత్రకంటే ..ఎర్రగా ఉండే కత్తి (రావణుడులాంటి) పాత్ర స్టేజిమీద ఉజ్వలంగా మెరుస్తుంది. కానీ దీన్ని పూర్వపక్షం చేస్తూ.. పచ్చ(హీరో) పాత్రల్ని పోషించే నటులే ఎప్పుడూ గొప్ప స్టార్లుగా ఎదిగేది. కథకళిలో రాక్షసులు ఇత్యాది దుష్ట పాత్రలు స్టేజిమీద అద్భుతంగా కళ్లు మిరుమిట్లు గొలిపేట్టుగా ఉన్నా, ఒక రామన్ కుట్టి నాయర్ (దుష్ట పాత్రధారి) కంటే ప్రజలు ఒక గోపి (సాత్విక పాత్ర ధారి)నే బాగా ఇష్టపడతారు.

కూడియాట్టం కేరళలో ఓ ప్రత్యేక కళ. ఇది ప్రపంచంలోనే అతి పురాతన ప్రదర్శన కళల్లో ఒకటి. దానిపై ఓ డాక్యుమెంటరీ తీశాను. నిజానికి 10గంటల నిడివితో డాక్యుమెంట్ చేశాను. మూడు గంటలకి కుదించాం. దానిలోంచి 15నిమిషాల నిడివితో కావాలన్నారు ప్రదర్శకులు. నేను కుదరదన్నాను. దాన్ని కుందించడం సాధ్యం కాదు. సాధ్యమా అసాధ్యమా అన్నది పాయింటు కాదు. ఇంకా కుదిస్తే..ఆ కళకి అన్యాయం చేసినవాళ్లమవుతాం అనిపించింది. ఒక్క అంకాన్ని రూపొందించడానికి కొన్ని వారాలు తీసుకునే ప్రక్రియ ఇది.

కథకళి నన్ను పూర్తిగా పొదుపుకుంది. ఆ ప్రదర్శన చూస్తుండగా ఇంకేదీ గుర్తుకు రాదు నాకు. బయటి ప్రపంచం, నా సొంత గొడవలూ ఏదీ! ఆ ప్రదర్శనలో ప్రస్తుతానికి సంబంధించినదేదీ ఉండదు. ఎక్కడా వాస్తవికంగా కనబడే ప్రయత్నమూ ఉండదు. ఆ మద్దెల దరువులు, ఆ వాతావరణం మొత్తం ప్రేక్షకుల్ని వేరే ఏదో లోకానికి తీసుకెళ్లిపోతాయి. అదెప్పుడూ నా సృజనకి ఆదిబిందువుగా, చైతన్య పరిచేదిగా ఉపయోగపడుతూనే ఉండేది. ప్రదర్శన జరిగిన ప్రతిసారీ..ఆ పాత పాత్రలే.. ప్రతిసారీ సరికొత్తగా రూపుదిద్దుకుంటాయి. మారుతూ ఉంటుంది. వృద్ధి చెందుతూ ఉంటుంది.

మనకు మాత్రమే సొంతమైన ఒక సాంప్రదాయం ఉందని తెలుసా? వెనక్కి తిరిగి చూసుకుంటే ఇటీవల కాలాన్ని దాటి చూస్తున్నామా? అసలు మనచుట్టూనే రోజూ జరిగే సంఘటనలనే ఒక తదేక దృష్టితో పట్టించుకున్నామా?..పరిశీలిస్తే అదే సినిమా!

నా సినిమాల్లో కాకులు, కుక్కలు, బల్లులు ఇలాంటి వాటన్నిటినీ అనేక రకాలుగా వినియోగించుకున్నాను. ఇవన్నీ ఎవరన్నా గమనించారో.., అర్థం చేసుకున్నారో తెలీదు... కానీ నేను కథ చెప్పే పద్ధతిలో భాగం అది. ఉదాహరణకి ముఖాముఖంలో ఒక సీనుంది. హెడ్ కానిస్టేబుల్ ఆ ఇంటివాళ్లని టీ ఇవ్వమని అడిగే సాహసం చేస్తాడు. అతనక్కడ ఆహ్వానితుడు కాదు. వాంఛనీయుడు కాదు. దాంతో ఇంట్లో పాలు మిగల్లేదు. దూడ మొత్తం తాగేసింది.. అని సమాధానం వస్తుంది. అదే క్షణంలో బ్యాక్‌గ్రౌండ్‌లో పెరట్లోంచి దూడ అరుపు వినిపిస్తుంది. పల్లె జీవితం తెలిసిన వారికెవరికైనా..అక్కడ దూడ కడుపు నిండలేదు. అది తల్లి పాలకోసం అరుస్తోంది. ఇంటాయన దూడ పాలు తాగేసిందని అబద్ధమాడుతున్నాడని ఇట్టే అర్థమవ్వాలి.

ఉదాహరణకి కాకిని తీసుకోండి. మన జీవితమంతా ఈ పక్షితోనే ముడిపడుతుంది. కాకి కనిపించని రోజు మనిషి జీవితంలో లేదంటే అతిశయోక్తి కానేకాదు. కాకి అరిస్తే చుట్టాలొస్తారని ఒక నమ్మకం. పుట్టుక, చావు, తద్దినం, నిశ్చితార్థం.. ఇలా మన జీవితంలో ప్రతి సంఘటనా.. కాకితో ముడిపడి ఉన్నాయి. అలాగే ఆవులు, ఇంకా మిగిలిన జంతువులు ఇవన్నీ మన జీవితాలతో అవినాభావంగా పెనవేసుకుపోయి ఉంటాయి. అంచేత సూచనాత్మకంగా.. మన భావాల్లో, ఆలోచనల్లో సహజంగా ఇమిడిపోతాయి. అలాగే సినిమాల్లోనూ అంతే!

అలాగే ఒక సందర్భంలో మూడ్‌ని, అది మృదువా, మొరటా అనే టెక్చురుని ఇలా కొన్ని జంతువులు పక్షుల కూతలతో సూచించొచ్చు. ఈ విషయంలో కాకి నిజంగా చిత్రమైన పక్షి. మిగతా పిట్టల్లా.. శ్రావ్యంగా కూయాలని యత్నించే కాకులు న్నాయి తెలుసా. నేను విన్నాను వాటి కూతల్ని. విని జాలిపడ్డా ననే ఒప్పుకోవాలి. వినగా వినగా వాటి అరుపు కూతలాగా తియ్య గా ఉందని కూడా ఒప్పుకోవాలి. ఒకసారి ఒక పంజరంలో ఉన్న మైనాపిట్ట తనలాగా పాడ్డానికి ప్రయత్నిస్తున్న కాకిని అనుకరిస్తూ..మహా వ్యంగ్యంగా కూయడం విన్నాన్నేను.

వాన, ఎండ...ఇలా ప్రకృతి కూడా సినిమా వస్తువే. నా సినిమాలన్నిటిలో ఎక్కడో చోట వానపడుతుంది. అసలు వాన లేకుండా సినిమా అసంపూర్ణం అనేది నా ఉద్దేశం. ఏదన్నా మూడ్ సృష్టించేందుకు, లేదా ఏదో సూచించేందుకో..ఈ ప్రకృతి పరిణామాలు మనలో సహజంగా రేపే ప్రకంపనల్ని తిరిగి ప్రతిబింబించే ప్రయత్నమే ఇదంతా.

ఒక షాట్‌లో జాగా ఎలా చూపిస్తున్నాం.. మొత్తమ్మీద సినిమాలో ఎలా చూపిస్తున్నాం. ఇవి రెండూ కూడా మన గృహనిర్మాణ పద్ధతి మీద ఆధారపడి జరగాలి. ఒక షాట్‌ని కంపోజ్ చేయడం..అంటే అది ఆషామాషీ విషయం కాదు. అది ఆ జాగాలో నివసించే వారి జీవనానికి బలంగా ముడిపడి ఉంటుంది. మన కమర్షియల్ సినిమాల్లో సాధారణంగా చూస్తుంటాం. పరమ విరోధులైన పాత్రలు ఇద్దరు బాగా దగ్గరగా ఉన్నట్లు చూపించడం.. ఎందుకంటే ఇద్దర్నీ..ఒకే ఫ్రేంలో కవర్ చేయాలని. ఇది ఒక జాగాకి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకపోవడం, దానిలో అంతర్గతంగా ఉన్న సదుపాయాన్ని ఉపయోగించుకోకపోవడం. అంత విరోధులైన వారు ఎప్పుడూ..ఒకరికొకరు అంత దగ్గరగా రారు. అలానే ఒక జాగాలోని ఎత్తుపల్లాల్నిఉపయోగించుకోకపోవడం..విషయమేమంటే..అక్కడ దృశ్యంలో ఉన్నదాన్ని, ఆ భావాన్ని నీ ప్రేక్షకుడి అనుభవంలోకి తీసుకురావాలి. దురదృష్టమేమంటే..మన సినిమాపై ఆశలు నేడు చాలా నేలబారుగా ఉన్నాయి. చాలా పరిణతిచెందిన ప్రేక్షకులకి కూడా. ఇదెందుకంటే..వాళ్లు అస్తమానం తెరమీద సారంలేని పిప్పిని చూడ్డానికి అలవాటు పడిపోతున్నారు. ఒకే శబ్దం వేర్వేరు సంస్కృతుల వారికి వేర్వేరుగా అర్థమవ్వచ్చు. అంచేత ఒక సినిమాలో ఇటువంటి పద్ధతుల ద్వారా



ఏమేమి సూచించబడుతున్నాయో పూర్తిగా, సరిగ్గా అర్థం చేసుకోవాలంటే కొంత ఆ జీవితాన్ని జీవించిన అనుభవం అవసరం.

ఎలాగో..లా అత్యాధునిక పాశ్చాత్యతను మనమూ పొందేయాలనే తాపత్రయంలో..మన కళ్లని సమదృష్టితో చూసేవారిని మనం కోల్పోయాం. పాత రోజుల్లో కథకళి, కూడియాట్టం ఎందుకు వర్ధిల్లాయంటే వాటిలోని సొగసుల్ని గుర్తించి, అనుభవించి ప్రశంసించే రసికులు ఎల్లవేళలా ఉన్నారు వాటికి. కొంచెమైనా..అర్థవంతంగా ఉండే మన సినిమాలకి ఎప్పుడైతే అలాంటి రసికులైన ఆడియెన్స్ లేకుండా పోతారో..అది నిజంగా ఆందోళన పడాల్సిన సందర్భం.


# శతమానం భవతి



మా పాప
**మంచన హాసిని**
19 మార్చి 2011న తన పుట్టిన రోజును జరుపుకుంటున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని దీవిస్తూ...
**తల్లిదండ్రులు:** మంచన విజయలక్ష్మి, హరికృష్ణ. **నానమ్మ-తాతయ్య:** అనంతలక్ష్మి, ఆంజనేయులు **అమ్మమ్మ-తాతయ్య:** కొడిప్యాక స్వరూప, సత్యనారాయణ, **మామయ్యలు:** సాయిరామ్, రాఘవేందర్



మా చిన్నారి
**శ్రీ సంధ్య శ్రీ**
తన నాలుగవ పుట్టిన రోజును అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న మా చిట్టి తల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ జరుపుకోవాలని దీవిస్తూ...
**తల్లిదండ్రులు:** కె.అనురాధ, కె.గంగాధర్‌రెడ్డి
**అమ్మమ్మ-తాతయ్య:** సీత-ఈశ్వర్‌రావు
నివాసం: మద్దిలపాలెం, విశాఖపట్నం

# చరిత్రలో ఈ వారం





**మైకెల్ ఏంజిలో జయంతి:**
06-03-1475న ప్రముఖ చిత్రకారుడు మైకెల్ ఏంజిలో ఇటలీలో జన్మించాడు. శిల్ప చిత్ర, నిర్మాణ, కవిత్వ రంగాలపై చెరగని ముద్ర వేశాడు. ప్రత్యేకించి శిల్పకళలో నిష్ణాతుడు. 1535లో ఈయనను పోప్ పాల్-3, వాటికన్ శిల్ప, చిత్రకళా రంగాల అధిపతిగా నియమించాడు. 1547లో సెయింట్ పీటర్స్ వాస్తు శిల్పిగా నియమితుడైనాడు. 'స్లీపింగ్ క్యుపిడ్', 'బకస్', 'డేవిడ్', 'మడోనా', 'మోజెస్ అండ్ గ్రూప్ ఆఫ్ స్లేవ్స్', 'ద లాస్ట్ జడ్జిమెంట్' మొదలైన పేర్లతోగల ఆయన చిత్రాలు, శిల్పాలు ప్రపంచ ప్రసిద్ధి పొందాయి. 1564 ఫిబ్రవరిలో మరణించాడు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం:**
1975లో యు.ఎన్.ఓ. స్త్రీల సమస్యలను చర్చించడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఏ దేశానికి, ఏ జాతికి చెందిన స్త్రీ అయినా సమానంగానే అణచివేతకు







గురవుతున్న స్త్రీల సమస్యలపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరగాలని ఆ సమావేశం పేర్కొన్నది. 1975లోనే మార్చి 8వ తేదిని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది.

**దండియాత్ర (ఉప్పు సత్యగ్రహం) ప్రారంభం:** 1882 నాటి 'ఉప్పు చట్టం' లోని 9వ నిబంధన ప్రకారం ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆరు మాసాల జైలుశిక్ష పడుతోంది. భారతీయులకు నిత్యావసరమైన ఉప్పు పై బ్రిటిష్‌వారు పన్ను విధించడాన్ని నిరసించారు. శాసనోల్లంఘన, సంపూర్ణ పన్ను నిరాకరణోద్యమాలను ఉధృతం చేయాలని 26 జనవరి 1930వ తేదిన కాంగ్రెస్ తీర్మానించింది. ఈ తీర్మానంలో భాగమే దండియాత్ర. 1930 మార్చి 12వ తేదీ ఉదయం సబర్మతీ ఆశ్రమం నుండి 240 కి.మీ. దూరానగల దండి అనే సముద్ర తీర గ్రామానికి పాద యాత్ర జరపాలని నిర్ణయించారు. 25 రోజుల పాదయాత్ర తర్వాత ఏప్రిల్ 5న దండి చేరుకున్నారు. 78 మందితో ప్రారంభమైన పాదయాత్రలో క్రమంగా వేలాదిమంది పాల్గొన్నారు. ఏప్రిల్ 6న ఉప్పునీటి కయ్య నుంచి గుప్పిటితో ఉప్పును తీసికొన్నాడు. ఆ మట్టిని శుద్ధి చేయగావచ్చిన 20 గ్రాముల ఉప్పును వేలం వేశారు. సేర్ రాంచోడ్ శోధన్ అనే వ్యాపారి వేలంలో525 రూపాయలకు ఆ ఉప్పును కొన్నాడు. 12-3-1930 తేదీన శాసనోల్లంఘన ఉద్యమానికి అరంభదినంగా కూడా పరిగణిస్తారు.

## చరిత్రలో మరికొన్ని...

**మార్చి 06:**
★ జాతీయ రవాణా భద్రతాదినోత్సవం.

**మార్చి 07:**
1961: ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు




గోవింద వల్లభ పంత్ మరణించాడు.

**మార్చి 08:**
1897: ప్రముఖ చిత్రకారుడు దామెర్ల రామారావు జన్మించాడు.
1974: ఫ్రాన్సు రాజధాని పారిస్‌లో చార్లెస్-డి-గాల్ విమానాశ్రయం ప్రారంభం.

**మార్చి 09:**
1916: జర్మనీ పోలెండ్ పై యుద్ధం ప్రకటన.
1934: మహాత్మా గాంధీ మొదటిసారిగా హైదరాబాదులో పర్యటించాడు. హైదరాబాద్ లో జరిగిన వుమెన్స్ మీటింగ్, సికింద్రాబాద్‌లో పబ్లిక్ మీటింగ్‌లో గాంధీ ప్రసంగించారు.
1979: గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య మరణించాడు.





1997: ప్రత్యేకాంధ్ర రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి మరణించాడు.

**మార్చి 10:**
★ భారత కేంద్ర పారిశ్రామిక భద్రతా దళ దినోత్సవం.
1876: టెలిఫోనును కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రహంబెల్ దానిని మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలోని వాట్సన్‌తో మాట్లాడాడు.
1985: భారత్ పాకిస్తాన్‌ను ఓడించి ప్రపంచ క్రికెట్ చాంపియన్ ట్రోఫీ గెలిచింది.

**మార్చి 11:**
1955: పెన్సిలిన్‌ను కనిపెట్టిన శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ మరణించాడు.
1990: సోవియట్ యూనియన్ నుంచి విడిపోయి లిథ్వేనియా స్వాతంత్ర్యం ప్రకటించుకుంది.
1999: అమెరికా లోని నాస్‌డాక్ స్టాక్‌ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ అయిన తొలి భారతీయ కంపెనీగా ఇన్ఫోసిస్ అవతరించింది.

**మార్చి 12:**
★ మారిషస్ గణతంత్రదినోత్సవం.
1912: 'జూలియట్ గార్డన్ లో' తొలిసారిగా 18 మంది బాలికలతో 'గర్ల్ (ఆడపిల్లల) స్కౌట్స్' ప్రారంభించింది.
1993: ముంబైలో బాంబు పేలుళ్ళు.

## వింతలు విశేషాలు

# గడ్డం - గత వైభవం

ప్రాచీన కాలపు బాబిలోన్‌లో గడ్డాలకు గొప్ప గౌరవం ఉండేది. నిజం చెప్పాలంటే అన్ని ప్రమాణాలూ గడ్డం సాక్షిగా జరిగేవి. మనిషి గడ్డాన్ని పట్టుకోవడం అన్నది క్రీ.పూ. 2వ




సహస్రాబ్దిలో సన్నిహిత స్నేహానికి గుర్తుగా పరిగణించే వారు. గడ్డాన్ని పట్టుకొని లాగడం అన్నది మొరటైన పనిగా మాత్రం కాదు అతి అవమానకరమైన పనిగా గుర్తింపబడేది. కొంత మంది గడ్డాన్ని వివేకపు చిహ్నం గా పరిగణిస్తారు. ప్రాచీన కాలపు ఈజిప్టువారి సంఘంలో గడ్డం ఒక హోదాను




సూచించేది. గడ్డం ఎంత పొడవుగా ఉంటే వారు అంత గొప్ప హోదాకలవారిగా గుర్తింపబడేవారు. ఎక్కడ వారి గడ్డాలలో ఒకే ఒక వ్యత్యాసం ఉండేది. క్రీ.పూ. 3000 సంవత్సరాల క్రితం ఉన్న ఈజిప్టువారు కృత్రిమ గడ్డాలను ధరించేవారు. అలెగ్జాండర్ (క్రీ.పూ.356-323) తన సైనికులకు గడ్డం పెంచేందుకు అనుమతి ఇవ్వలేదు. గడ్డాలు కొంతమంది ముఖానికి అందాన్ని చేకూరుస్తున్నాయి. అప్పుడప్పుడు గడ్డాలు మనిషి ముఖంపై ఉన్న మచ్చలనూ, దెబ్బల గుర్తును కప్పిపుచ్చుకునేందుకు కూడా ఉపయోగపడుతాయి. తన ముఖంపై ఉన్న గాయపు మచ్చలను కప్పిపుచ్చుకోడానికి రోమన్ చక్రవర్తి హాడ్రియన్ (క్రీ.శ.117-138) గడ్డాన్ని పెంచాడు. అది ఒక ఫ్యాషన్‌గా తయారయ్యింది. గడ్డాలను పెంచుకోవడం అన్నది 400 సంవత్సరాల తరువాత తిరిగి ప్రారంభమయ్యింది. దీనికి ముందు ఉత్తమ తరగతి రోమన్లు తమ బానిసలకు శుభ్రంగా క్షవరం చేయించేవారు. ప్రాచీన కాలపు గ్రీకులలో మగవారు గడ్డాలు క్షవరం చేయించుకోవడానికి మంగలి షాపులకు వెళ్లేవారు. ఇలా క్షవరం చేయించుకోవడం వల్ల మంగలి వారి ఆదాయం విపరీతంగా పెరిగిపోయింది. ప్రాచీన కాలపు గ్రీకులలో మొదటిసారి పెరిగిన గడ్డాన్ని ఆనవాయితీ ప్రకారం అపోలో దేవతకు సమర్పించుకునేవారు. అపోలో దేవుడు సూర్యరశ్మి, సంగీతం, కవిత్వానికి సంబంధించిన దేవుడిగా ఉండేవాడు. రోమ్‌లో కూడా ఇలాంటి ఆనవాయితీ ఉండేది. ప్రాచీన కాలంలో ప్రజలు వెంట్రుకలను జీవితంగా, జీవితపు శక్తిగా పరిగణించారు. 6వ ఎడ్వర్డ్ చక్రవర్తి (1547-1553) కాలంలో ఇంగ్లాండులోని సామాన్యులకు గడ్డం పెంచుకునే అధికారం ఉండేదికాదు. వారు 3 వారాల గడ్డాన్ని మాత్రం కలిగి ఉండవచ్చు. అంతకు మించి కాదు. కొంతమంది రాజులు పెంచిన గడ్డాలపై సుంకం విధించి తద్వారా దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచేందుకు కష్టపడ్డారు. 1558లో మొదటి క్వీన్ ఎలిజబెత్ గడ్డాలపై సుంకాన్ని విధించింది. ఇది చాలా అప్రతిష్టపాలు కావడంతో ఆపై సంవత్సరం ఇది వాపసు తీసుకోబడింది. మొదటి ఎలిజబెత్ రాణి చేసిన నేరాన్నే రష్యా దేశపు చక్రవర్తి పీటర్ చేశాడు. 1968లో గడ్డం పెంచుకున్న వారిపై 100 రూబుల్స్ పన్ను విధించాడు. ఆ రోజుల్లో గడ్డం పెంచుకునేందుకు లైసెన్స్ పొందవలసి వుండేది. ఒక రాగి తట్ట రూపంలో సుంకం కట్టాల్సి వచ్చింది. లైసెన్స్‌ను పొందకుండా గడ్డం పెంచడం అన్నది ఒక నేరంగా ఒక అపరాధంగా పరిగణించబడేది. మొగలాయి చక్రవర్తులలో చక్రవర్తి అయిన ఔరంగజేబు (1618-1707)కు గడ్డాల వెర్రి కాస్త ఉండేది. గడ్డం అన్నది నిజంగానే వివేకానికి




చిహ్నం అని రష్యా దేశపు చక్రవర్తి పీటర్ ది గ్రేట్ (1682- 1725) భావించాడు. గడ్డం నున్నగా గీయించుకున్న రాజదూత తన పరిచయ పత్రాన్ని సమర్పించడానికి వస్తే దాన్ని స్వీకరించడానికి రష్యా దేశపు పీటర్ నిరాకరించాడు. గడ్డం పెంచడం ద్వారా అబ్రహాం లింకన్ ప్రత్యేకమైన సౌందర్యాన్ని పొందాడు.

## భక్తి పదబంధం-32



అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదునుతో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గీ3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెండు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. మా అడ్రస్:

**భక్తి పదబంధం**
**సూర్య ఆదివారం, సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,**
**జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

### భక్తి పదబంధం - 31 సమాధానం



**సమాధానం: అవినాష్, వికారాబాద్**

# చిన్నారి

## బాల సాహితీ శిల్పులు-46

# ఇంటికొక బాల రచయిత కావాలి

'బాల సాహిత్యాన్ని బాలలకు అందేలా చూడాలి. బాల్యావస్థలోనే సాహితీ విలువలు తెలుసుకోగలిగేలా పిల్లలకు శిక్షణ ఇవ్వాలి. అప్పుడే బాలసాహిత్యానికి న్యాయం చేసినవాళ్ళమౌతాం' అంటారు విశా ఖ ఆణిముత్యం కొల్లూరు స్వరాజ్యం వేంకట రమణమ్మ.



కె.యస్వీ.రమణమ్మ

విజయనగరంలో శ్రీమతి నారాయణమ్మ, శివరామదాసు దంపతులకు 15-08-1947న జన్మించారు. ఎమ్.ఎ.(తెలుగు), ఎమ్.ఎ.(హిందీ); బి.యిడి, పి.జి. డిప్లొమా ఇన్ ట్రాన్స్‌లేషన్ చదివారు. వృత్తిరీత్యా కలకత్తా నగరంలో 12 సు॥లు, విశాఖపట్నంలో 25 సంవత్సరాలు వెరసి మొత్తం 37 సంవత్సరాలు ఉపాధ్యాయినిగా, ప్రధానోపాధ్యాయినిగా ఎస్.ఇ. రైల్వే, ఈ.కో. రైల్వే, బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల (బెంగాల్) కలకత్తాలోనే స్టెల్లా మేరీస్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. ప్రస్తుతం 'బాల బాట' పేరుతో బాలల మాసపత్రిక నడుపుతూ సంపాదకురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

కొల్లూరు స్వరాజ్యం వేంకటరమణమ్మ, 'స్వరాజ్యం రామకృష్ణ', 'స్వరాజ్యం కొల్లూరు' అనే కలంపేర్లతో కూడా అనేక రచనలు చేశారు. బాలల కోసం కథలు, బాలగేయాలు, నాటికలు, ఏకపాత్రాభినయాలు, కవితలు, పొడుపు కథలు రాశారు. కొన్నిటిని పుస్తకరూపంలో ప్రచురించారు. లే కిరణాలు (బాలగేయాలు), వెన్నముద్దలు (అభినయ గేయాలు), భళిభళిరా తమ్ముడా (బుర్ర కథలు), బాలపూజ (నాటికల సంపుటి), చిలుకపలుకులు (బాలల గేయ కథలు), ఆణిముత్యాలు (బాలల ఏకపాత్రాభినయాలు).. ఇంకా పాటలతో పాఠాలు (గణితం, సాంఘిక శాస్త్రం, సామాన్య శాస్త్ర పాఠ్యాంశాలతో పాటలు) పుస్తకాలుగా అచ్చయ్యాయి. మాష్టారి బెత్తం (కథల సంపుటి), బడిపాటలు (5 నుండి 8 సం॥ బాలల కోసం చిట్టి కవితలు), ప్రవాహాలు (బాలల ప్రసంగాలు), బాల భక్తులు (1,2 నాటికల సంపుటాలు), చెప్పేదొకటి (గేయనాటికలు), పెద్ద పరీక్షలు (నాటికల సంపుటి), ఎండాకాలం చదువులు (నాటికల సంపుటి), గుట్టుగా విప్పు (పొడుపు కథలు), ఆరోగ్యం- ఆటలు (గేయాలు), అమ్మ -చదువు (కవితలు), రాజుగారితోటలో (కథలు) మొదలైనవి అచ్చుకోసం ఎదురు చూస్తున్న పుస్తకాలు. ఇవి కాక పిల్లల కోసం రేడియోకు రాసిన రచనలు అనేకం ఉన్నాయి.

బాల సాహిత్య సేవలో 'బాల బాట' పేరుతో బాలల మాసపత్రికను ప్రారంభించి 3వ సంవత్సరం కావస్తుంది. ఆ పత్రికకు సంపాదకురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 'బాల బాట' ద్వారా ఇప్పటికి సుమారు వందకు పైగా బాలల 'బాల రచన'లను అందించారు. 300మందికి పైగా బాలసాహిత్య రచయితలను ప్రోత్సహించి (పత్రిక ద్వారా) వారి రచనలను నేటి పిల్లలకు 'బాల బాట' ద్వారా అందించడం జరిగింది. తెలుగు వర్క్ షాపు నిర్వహించి పిల్లల్లో 'తెలుగు రచన' పట్ల ఆసక్తిని పంచుతున్నారు. బాల రచయితలకు, రచయిత్రులకు (చి న్న పిల్లలు అంటే 8 నుం డి 18 సం॥ల పిల్లలకు) కథ, కవితలలో పోటీలు నిర్వహిస్తూ బహుమతులివ్వటం, పద్య పఠనంలో శిక్షణ- పోటీలు నిర్వహిస్తూ తెలుగు భాషను ముందు తరాలకు అందించేందుకు బాలల సేవలో నిరంతరం శ్రమిస్తున్నారు.

శ్రీమతి రమణమ్మను ఎన్నో సంస్థలు ఘనంగా సత్కరించాయి. సాహితీ సుధ, సాహిత్య రత్న, విశాఖ ఆణిముత్యం బిరుదులు అందించాయి. 'నేటి సమాజంలో...ఏ మాధ్యమంలో చదువుతున్న తెలుగు బిడ్డలైనా సరే.. (కనీసం తెలుగునాట) ఇంటికొక బాలరచయిత లేదా బాలరచయిత్రి కావాలనేదే నా కోరిక! అంటారు.



- పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

రచయిత చిరునామా...
కె.యస్వీ.రమణమ్మ
ఇ.నెం. 7-1-67/3, శివనారాయణి నిలయం,
చిన్న వాల్తేరు, మెయిన్‌రోడ్, విశాఖపట్నం-23
సెల్: 93947211537, 93993120202

## దారి కనుక్కోండి



## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-32



## ఆధారాలు

### అడ్డం

2. 'పెరుమాళ్ళు' లో చివర్న పోయి చెదిరింది (3)
4. 'పతంగి' మరో లా చెదిరింది (5)
7. 'ప్రియంవదన' లో 1,3 అక్షరాలు పోయి వచ్చింది (3)
9. భారతదేశంలో మొట్టమొదటి రైలు మార్గమిదే (4)
11. దండెత్తే దండు అటుగా (4)
13. ఆకు-వక్కని కలిపితే అటుగా రండి (3)
14. స్టైల్ (3)
15. అమ్ల నేలల్లో పెరిగే మొక్కలివి '....ఫైట్స్?' (3)
16. ఎగతాలి ఆంగ్లంలో చెదిరింది (4)
18. ప్రవహించేదేమిటి? (4)
19. 'మాయా'ని ఆంగ్లంలో భిన్నంగా వ్రాయండి (3) చెదిరింది
22. వానకురిసే మేఘాలు (5)
23. 'అరణ్యం' మరోలా (3) అటుగా

### నిలువు

1. 'పుకారు' మరోలా (3)
2. ఈ శాన్య సరిహద్దు రైల్వేజోను ప్రధాన కార్యాలయం ఇక్కడే వుంది (4)
3. భారతదేశ రేవు పట్టణాల ద్వారా రవాణా అయ్యే వస్తువుల్లో దీని ఉత్పత్తులే ఎక్కువ (4)
5. 'సంతోషం' ఎటు చూసినా అదేరకంగా (3)
6. 'అధికారాలు' ఆంగ్లంలో (5)
10. ఆవరణ వ్యవస్థలో గతిశీల భాగంగా దీన్ని పరిగణించవచ్చు (3) '......శృంఖలం?'
12. ఓ రకం నూనే పంట అస్తవ్యస్తమైంది (3)
17. 'సంపాదన' మరోలా హిందీలో పైకి పాకింది (3)
20. ప్రస్తుతం 'ఛత్రపతి శివాజీ రైల్వే స్టేషన్'గా పలిచే ముంబై ప్రధాన రైల్వే స్టేషన్ పేరు? (4) '......టెర్మినల్ స్టేషన్?
21. అరబ్ దేశస్థులు పైకి వచ్చారు (4)
24. మోసంతో మాయ చేసే విద్య పైకిరండి (3)

సైఆట..........



గతవారం తారా 'పదం' సమాధానాలు

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్,
హైదరాబాద్, సెల్: 8143616342

# ప్రాస-పదనిస : 31

పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్ల పదాలతో గడులని పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలని కలిపితే... 'కూలీ, అన్‌టచబుల్' అనే నవలలు రాసి ప్రసిద్ధి చెందిన ప్రముఖ భారతీయ ఆంగ్ల రచయిత పేరు దర్శనమిస్తుంది.

రూపకర్త:
బొడ్డు మహేందర్
చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా,
సెల్: 9963427242




## ప్రాస-పదనిస-30 సమాధానాలు

| | |
|---|---|
| కన్ను | EARRING |
| బామ్మ | GRANDMA |
| తుమ్మ (చెట్టు) | BABUL |
| నిమ్మ | LEMON |
| బొమ్మ | DOLL |
| కొమ్మ | BRANCH |
| చెమ్మ | DAMP |
| రెమ్మ | TWIG |
| గుమ్మ | GIRL |
| అమ్మ | MOTHER |
| దానిమ్మ | POMEGRANATE |
| కనుబొమ్మ | EYEBROW |

Answer: ARUNDHATI ROY



# విశ్వశాంతి కోసం అతిరాత్రం!

## కేరళలో మహా యజ్ఞం



విశ్వశాంతి, మానవ శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా అతిరాత్రం అనే అతిప్రాచీన వైదిక కర్మకాండ నిర్వహణకు కేరళ రాష్ట్రం ముస్తాబవుతున్నది. ఈ క్రతువులో అగ్నిహోత్రాన్ని రాత్రింబవళ్ళు ఆరిపోకుండా ఉంచడం ఒక విశేషం. మూడు దశాబ్దాల అనంతరం జరుగనున్న ఈ యజ్ఞానికి హాజరయ్యేందుకు శాస్త్రవేత్తల నుంచి సామాన్యుల వరకూ అందరూ సిద్ధమవుతున్నారు. వైదిక సాంప్రదాయ క్రమానుగతిని అనుసరించి ఏప్రిల్ 4వ తేదీ నుంచి 15 వరకు కేరళలోని పంజాల్ గ్రామంలో నిర్విఘ్నంగా జరుపనున్న ఈ కార్యక్రమానికి విదేశీయులు కూడా హాజరవుతున్నారు. దీనివల్ల ప్రయోజనాలు ఏమైనప్పటికీ ఈ కార్యక్రమం అతి ప్రాచీనమైనది కావడం, అతి అరుదుగా నిర్వహించేది కావడంతో ప్రస్తుతం అందరి దృష్టినీ ఆకట్టుకుంటోంది. ఇంతకీ ఏమిటీ అతిరాత్రం? దీనిని ఎలా నిర్వహిస్తారు?



హైందవ మతానికి అత్యంత మౌలికమైన ప్రమాణాలుగా పేర్కొనే వేదాలు భగవంతుడి ద్వారా తెలిసాయని, మానవుల రచనలు కావని సాంప్రదాయుల విశ్వాసం. వ్యాస మహర్షి వీటిని ఒక క్రమం ప్రకారం నాలుగు వేదాలుగా విభజించి, వాటికి ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అధర్వణ వేదము అని పేర్లు పెట్టాడని, అందుకే ఆయన వేదవ్యాసుడు అయ్యాడనీ చెబుతారు. అలా అనాదిగా వస్తున్న వేదాలకు సంబంధించి పేర్కొన్న ఒకానొక అతి ప్రాచీన సాంప్రదాయ కర్మ కాండే అతిరాత్రం. పన్నెండు రోజుల పాటు సాగే ఈ కర్మకాండ చివరి నాలుగు రోజులు పగలూ రాత్రీ కూడా అగ్ని హో మంతో నిర్వహిస్తారు. ఈ ప్రక్రియ వైదిక కర్మకాండలన్నింటిలోకి అత్యంత సంక్లిష్టమైనది-మహోన్నతమైనదని, కేరళ రాష్ట్రానికి చెందిన అతిరాత్రం నిర్వాహక సంస్థ వార్తాతె సభ్యుడు డాక్టర్ శివశంకరన్ నంబూద్రి అంటున్నారు.



అతిరాత్రం ఆచారాన్ని ప్రాచుర్యంలో తేవడానికి రూపొందించిన అధికారిక వెబ్ సైట్, వైదిక సాంప్రదాయిక యజ్ఞాలను గురించి ప్రస్తావిస్తూ, ఆ సాంప్రదాయాలన్నీ మానవ సమాజం ఆచరణలో పెట్టడానికి రెండు రకాల పద్ధతులను సూచించారని రాసింది. వాటిలో మొదటిది గ్రహ్య, రెండోది శ్రుత. వ్యక్తిగతంగా, సాంప్రదాయానికి కట్టుబడిన వారు పాటించాల్సిన ఆచార వ్యవహారాలైన ఉపనయనం, వివాహం వంటి విషయాలు మొదటి పద్ధతికి చెందినవి. సంస్కార పూర్వకంగా-అత్యంత ఉన్నత స్థాయిలో, శ్రుతి సాహిత్యంలో నేర్చుకున్న దాని ఆధారంగా, మౌఖిక సాంప్రదాయ బద్ధంగా, ఋగ్వేద-యజుర్వేద-సామవేదాలలో చెప్పిన దాని ప్రకారం తూ.చ. తప్పకుండా ఆచరించేదే రెండో పద్ధతి. ఉపనయన, వివాహ సంప్రదాయాలను భారత దేశమంతా చాలామంది ఆచరణలో పెట్టున్నప్పటికీ, కీలకమైన వైదికాచారాలను మాత్రం, ఎవరో కొద్దిమంది అక్కడో-ఇక్కడో అడపాదడపా పాటించడం జరుగుతోంది. అలా పాటిస్తున్న వారిలో నంబూద్రి బ్రాహ్మణులు ముందు వరుసలో వున్నారు.

వైదిక ఆచారాలు అంతరించి పోకుండా, కేరళ నంబూద్రి బ్రాహ్మణులు ఇప్పటికీ కాపాడుకుంటూ వస్తున్నారు. పన్నెండు రోజులు, అహోరాత్రులు, ఆరిపోకుండా అగ్నిహోత్రం వుంచడమనే ప్రక్రియ, నంబూద్రి బ్రాహ్మణులకు అత్యంత ఆకర్షణీయమైన విజ్ఞాన-వినోద దృశ్యం వంటిది. సనాతన సంప్రదాయాన్ని ముమ్మూర్తులా ప్రతిబింబించే అతిరాత్రం, భారతీయ మతాచారాలకు-నాగరికతకు అసలు-సిసలైన రూపురేఖగా నంబూద్రీలు భావిస్తారు. కాకపోతే, భారత దేశంలో ఆవిర్భవించిన హిందు, జైన, బౌద్ధ మతాలపై అతిరాత్రం ప్రభావం ఏ మేరకు పడిందోనన్న అంశాన్ని అంచనా వేయడం అంత తేలికైన విషయంకాదు. అతిరాత్రం నిర్వహణ శారీరక శ్రమతో కూడుకున్నది. క్రీస్తు పూర్వం పదవ శతాబ్దిలో మొదలైన ఈ ఆచారం, ఆరవ శతాబ్దం వరకూ కొనసాగింది. ఆ తర్వాత కాలంలో, ఎందరో-ఎన్ని విధాలుగానో దానిని వునరుద్ధరించే ప్రయత్నాలు చేశారు. గుప్తుల, చోళుల కాలంలో వునరుద్ధరణకు నోచుకున్న అతిరాత్రాన్ని, పదకొండవ శతాబ్దం నాటికి, కేరళ నంబూద్రీ బ్రాహ్మణులు సజీవంగా కొనసాగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. అదే ప్రక్రియ నేటికీ సాగుతోంది.

***మూడు దశాబ్దాల కిందట అతిరాత్రం:***

అనేక నెలల ముందస్తు సన్నాహాలు తప్పనిసరిగా అవసరమయ్యే అతిరాత్రం అగ్నిహోత్ర విన్యాసాన్ని నిర్వాహకులు తప్ప ఇతరులకు వీక్షించే అవకాశం వుండేది కాదు ఒకప్పుడు. అయితే, ముప్పై ఐదు సంవత్సరాల క్రితం, 1975 లో కేరళ రాష్ట్రం పంజాల్ గ్రామంలో, కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ఇండాలజిస్ట్ డాక్టర్ ఫ్రిట్స్ స్టాల్, రాబర్ట్ గార్డినర్ ప్రేరణతో, నంబూద్రి బ్రాహ్మణులు పన్నెండు రోజుల పాటు నిర్వహించిన అతిరాత్రం కార్యక్రమాన్ని బయటి వారు చూసే అవకాశం కూడా లభించింది. జైమినీ సామ వేదంలో దిట్ట, ఘనాపాఠి బ్రహ్మ శ్రీ ముట్టతుకట్టు మమ్మున్ను ఇట్టి రవి, ఋగ్వే దం-యజుర్వేదం ఆచారాలను-సాంప్రదాయాలను ఔపోసన పట్టిన బ్రహ్మశ్రీ చెరుముక్కు వైదికన్ వల్లభన్ సోమయా జిపాడ్ అనే వైదిక పండితులిద్దరు 1975 లో

### యజ్ఞాలు వానలు కురిపిస్తాయా?

ప్రాచీన మంత్రాలకు వర్షం కురిపించే శక్తి ఉన్నదా? వేద మంత్రాలకు పరిసరాలను ప్రభావితం చేయగల సామర్ధ్యం ఉన్నదా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవడానికి కొచ్చిన్ యూనివర్సిటీకి చెందిన ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ ఫోటోనిక్స్ మాజీ డైరెక్టర్ వి.పి.ఎమ్.నంపూరీ అధ్వర్యంలో ఒక శాస్త్రవేత్తల బృందం అతిరాత్రానికి హాజరువుతోంది. ప్రకృతి, మానవుడు, ఇతర జీవజాలం పై ఈ వైదిక మంత్రాల ప్రభావాన్ని వీరు అధ్యయనం చేయనున్నారు. ఈ అతిరాత్ర నిర్వహణలో గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఖగోళ శాస్త్రాలకు సంబంధించిన సూత్రాలను వర్తింపచేయడం కనుపిస్తుందని ఆయన పేర్కొనడం విశేషం. తమ బృందంతో అతిరాత్రం నిర్వహణ సమయంలో అక్కడి ఉష్ణోగ్రతలలో వచ్చే మార్పులను, తేమ, పీడన శాతాన్ని అధ్యయనం చేయనున్నారు. మట్టిపై అది చూపే ప్రభావంతో పాటుగా మానవుల భౌతిక, మానసిక స్థితులపై చూపే ప్రభావాన్ని కూడా అధ్యయనం చేస్తామని ఆయన చెప్పడం విశేషం.



జరిగిన అతిరాత్రాన్ని నిరాటంకంగా జరిపించారు. స్టాల్, గార్డినర్‌లకు అనేక మంది అంతర్జాతీయ సంస్థలు-వ్యక్తులు సహకరించారప్పుడు. తత్వ శాస్త్రంలో ఆచార్యుడుగా ఇప్పటికీ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న స్టాల్, హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి లభించిన నిధులతో, అతిరాత్రం ఆచారానికి సంబంధించిన అనేక విషయాలను యధాతథంగా రికార్డు చేసి, భావితరాల కొరకు భద్ర పరిచారు. ఒక భారతీయుడు చేయాల్సిన పనిని విదేశీయుడు చేయడం అభినందనీయం.



**అతిరాత్రం నిర్వహణ:**

అతిరాత్రం ఆచారం ఒక రకమైన అద్భుత విన్యాసం. ఆ విన్యాసంలో ప్రధాన భాగమైన అగ్ని హోమం ప్రక్రియను నిర్వహించడానికి 17 మంది ఋత్విక్కులు (పూజారులు) వుంటారు. పన్నెండు రోజులపాటు జరిగే కార్యక్రమంలో మొదటి రోజున హోమం చేసే యజమాని, ప్రత్యేకంగా తయారు చేసిన మూడు కుండలలో, పవిత్రమైన అగ్నిని నింపుకుని యజ్ఞ వాటికలో ప్రవేశిస్తాడు. బంకమట్టితో తయారు చేసిన ప్రత్యేకమైన కుండలవి. నామ మాత్రంగా-లాంఛనప్రాయంగా, వాయుదేవుడికి జంతు బలి జరిపించుతారు. ఐదుగురు ప్రధాన పూజారుల ఎంపిక జరుగుతుందప్పుడు. ఆ తర్వాత రాపిడి ద్వారా నిప్పు వెలిగించుతారు. యజమాని శిరస్సు కు తలపాగా లాంటిది కడతారు. ఇక ఆ క్షణం నుంచీ, యజమానిని ప్రత్యేక రక్షణలో వుంచుతారు ఆ పన్నెండు రోజులు. పిడికిలి బిగించిన చేతులతో, మౌనంగా ఆ పన్నెండు రోజులు యజమాని యజ్ఞాన్ని చేయాలి. కాకపో తే, ఆయన చేయాల్సిన మంత్రోచ్చారణలకు మౌనం వీడవచ్చు. అలానే, స్నానం చేసేటప్పుడు పిడికిలి సడలించవచ్చు. అగ్నితో నింపిన ప్రధాన కుండను తీసుకుని, మూడడుగులు నడవాలి యజమాని ఆ తర్వాత. రెండో రోజున బంక మట్టితో మరొక ప్రత్యేకమైన కుండను తయారు చేస్తారు. మూడో రోజున నైవేద్యం కొరకు ప్రత్యేకంగా ఒక స్తంభాన్ని తయారు చేస్తారు. వాల్మీకి రామాయణం బాల కాండలో, 14 వ సర్గలో, అశ్వమేధ యాగం ప్రస్తావనలో అతిరాత్రం గురించి పేర్కొనడం జరిగింది. అశ్వమేధ యాగంలో భాగంగా చివరి రోజైన మూడో దినాన, అతిరాత్రం ప్రక్రియ వుంటుంది. కేరళలో జరుగుతున్నదానికి, దీనికి కొంత తేడా వున్నప్పటికీ, రెండింటి భావం ఒక్కటే. ప్రక్రియ కూడా ఒకే తరహాలో వుంది. రెండింటిలోను, 17 మంది ఋత్విక్కులే వుంటారు.

**అతిరాత్రం ప్రక్రియ:**

మహావేదిగా పిలిచే యజ్ఞవాటికను వాస్తు ప్రకారం మంత్రోచ్చారణల మధ్య నిర్మిస్తారు. కొలతల ప్రకారం, లాంఛన ప్రాయంగా బలి ఇవ్వడానికి పక్షి ఆకారంలో బలిపీఠం నమూనాను తయారు చేస్తారు అదే రోజున. నాలుగో రోజున దేవతల రాజైన ఇంద్రుడిని యాగానికి ఆహ్వానించే కార్యక్రమం జరుగుతుంది. మహావేది వున్న ప్రదేశాన్ని నాగలితో దున్ని, అందు లో విత్తనాలు చల్లి, మొదటిరోజు నాటి ప్రధాన కుండను భూమిలో పాతిపెడతారు. పక్షి ఆకారంలో బలిపీఠం నిర్మాణం ఆరంభమవుతుంది అదే రోజున. ఐదు, ఆరు, ఏడు దినాల్లో, బలి పీఠం నిర్మాణాన్ని అంచెలంచెలుగా కొనసాగిస్తూ, రాత్రివేళల అగ్నిహోత్రం పనిని యథావిధిగా నిర్వహించడం జరుగుతుంది. ఎనిమిదో రోజున, బలి పీఠంలో మరొక అంతస్తు వేయడంతో పాటు, దానికి ఉపయోగించిన ఇటుకలను గోవులుగా మారాలని యజమాని ప్రార్థన చేస్తాడు. రుద్రపూజ కూడా జరిపిస్తారు పూజారులు. అంతవరకూ ఉపయోగించిన పనిముట్లను, పూర్తి చేసిన బలి పీఠంలో, మానవ ఆకారంలో పేరుస్తారు తొమ్మిదో రోజున. ఆ ప్రదేశంలో మళ్లీ అగ్నిని వుంచడం జరుగుతుంది. మంత్రోచ్చారణల మధ్య అగ్ని హోమంలో నెయ్యి పోసుకుంటూ అతిరాత్రం కొనసాగుతుంది. లాంఛనప్రాయంగా-నామ మాత్రంగా జంతు బలి ఇవ్వడం ఆ తర్వాత ప్రక్రియ.







చివరి మూడు రోజులు రాత్రింబగళ్ళు యాగం కొనసాగుతుంది. బలిపీఠం చుట్టూ, పదవ రోజున, యజమాని కొందరు పూజారులతో కలిసి, పాములలాగా తిరగాలి. నామ మాత్రంగా (వాస్తవంగా కాదు) పదకొండు జంతువులను బలి ఇవ్వడం జరుగుతుంది. పన్నెండో రోజున యజమాని భార్యా సమేతంగా అవభ్రత స్నానం చేసి, మేక బలిని (వాస్తవంగా కాదు) ఇచ్చి, ఇంటికి తిరిగొచ్చి మూడు చోట్ల అగ్నిని పేర్చి, ఆ అగ్నిహోత్రాన్ని జీవితాంతం చేస్తూ పోవాలి.





పన్నెండు రోజులు ఒకే రకమైన కర్మ కాండలుండవు. అగ్నిలో ప్రధానంగా సోమ రసం ఉపయోగిస్తారు. వైదిక గ్రంథాల్లో చెప్పిన ప్రకారం రెండు రకాల కట్టెలను రాపిడి చేసి నిప్పు పుట్టిస్తారు.

**అతిరాత్రం నిర్వహణ వెనుక:**

భారత దేశానికి-విదేశాలకు చెందిన కొందరు ప్రముఖులు ఒక బృందంగా ఏర్పాటై, వార్తాతె ట్రస్టు పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి, అతిరాత్రం ఆచారాన్ని పునరుద్ధరించి, ఆ అద్భుత అపురూపమైన సనాతన సాంప్రదాయిక విన్యాసాన్ని మరి కొదది రోజుల్లో ప్రదర్శించబోతున్నారు. కేరళ రాష్ట్రంలోని పాలక్కాడ్ జిల్లాలో వున్న ఒట్టపాలెం కేంద్రంగా ట్రస్టు పని చేస్తుంది. ఏప్రిల్ 4-15, 2011 మధ్య నిర్వహించనున్న అతిరాత్రం రిహార్సిళ్ళు మొదలయ్యాయి. పంజాల్ గ్రామంలో జరుగనున్న ఈ కార్యక్రమానికి, ఈసారి యజమానిగా పుటిల్లట్టు రామానుజన్ సోమయాజి వుండనున్నారు. నాలుగువేల ఏళ్ల క్రితం ఎలా జరిగిందో, అచ్చు అలానే ఏప్రిల్‌లో జరపడానికి అన్ని జాగ్రత్తలు ట్రస్టు తీసుకుంటున్నది. పనిముట్లన్నీ ఆ ప్రాంతంలో లభ్యమయ్యే కట్టెతోనే తయారు అవుతు న్నాయి. ఏ రకమైన లోహ సామగ్రిని ఉపయోగించడం జరగదు. బలి పీఠానికి వాడే ఇటుకలు కూడా కట్టెతో తయారు చేసినవే. అవన్నీ అక్కడే తయారవుతున్నాయి. అతిరాత్రంలో పన్నెండు రోజులు కూచోగల సామర్థ్యం యజమానికి కలగడానికి చర్యలు చేపట్టారు. యజ్ఞంలో అతి భారమైన యజుర్వేద పఠన బాధ్యతను కాప్రా కుటుంబీకులు తమ భుజాలపై మోపుకున్నారు. ఋగ్వేదం నిర్వహణను నారాస్ కుటుంబీకులు, సామ వేదాన్ని తోట్టం కుటుంబీకులు చేపడుతున్నారు. శుఖాపురం దేవాలయ అధికారుల అనుమతితో కార్యక్రమం ఏప్రిల్ నెలలో నిర్విఘ్నంగా జరిపించడానికి అన్ని ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. భౌగోళిక-వాస్తు పరమైన సిద్ధాంతాల ప్రాతిపదికగా







యజ్ఞ వాటికను ఏర్పాటు చేస్తున్నారు. అన్ని రకాల యాగాలకు-యజ్ఞాలకు కేంద్ర స్థానమైన పంజాల్ గ్రామం అద్భుత విన్యాసానికి ముస్తాబవుతోంది. అంతా బాగానే వుంది... సరిగ్గా నాలుగువేల సంవత్సరాల క్రితం జరిగిన విధంగానే...ఏప్రిల్ నెలలో కూడా...అచ్చు.. అలానే అతిరాత్రం జరిగిందని ఇతమిద్ధంగా చెప్పగల ధైర్యం ఎవరికన్నా వుందా? అయితే జరిగిందనడానికి... శాస్త్ర ప్రకారం కొన్ని దాఖలాలు వున్నాయి. యజ్ఞం పూర్తవగానే, యజ్ఞశాలపై ఆకాశంలో ఒకే ఒక గద్ద ఎగురుతూ కనిపించితే, ఆ క్షణంలో ఆకాశం మేఘావృతమై వర్షం కురిస్తే, దేవతలు సంతోషించారనడానికి నిదర్శనం అని అతిరాత్రం గట్టిగా విశ్వసించే ఒక నంబూద్రీ బ్రాహ్మణుడు అంటున్నారు. వాస్తవానికి 1975 లో అతిరాత్రం పూర్తవగానే కుంభవృష్టిగా వాన కురిసిందని ఆయన అంటున్నారు.

అతిరాత్రం గురించి రాస్తూ ప్రొఫెసర్ స్టాల్ అన్న వాక్యాలు ఈ సందర్భంగా గుర్తుచేసు కోవడం మంచిది. దేవాలయాలు, చర్చిలు, ఆకాశ హర్మ్యాలు నిర్మించడం, కాలం గడిచే కొద్దీ అవన్నీ శిథిలం కావడం తెలిసిందే. భాషలు-మతాలు పుట్టాయి, గిట్టాయి. ప్రపంచంలో అనేకానేక యుద్ధాలు జరిగా యి. అవన్నీ తాత్కాలికమే. వేదాలు, వైదిక సాంప్రదాయాలు-ఆచార వ్యవహారాలు, అనాదిగా మౌఖికంగా ఒకరి నుంచి మరొకరికి-గురువు నుంచి శిష్యుడికి-తండ్రి నుంచి కుమారుడికి, శాశ్వతంగా ప్రచారం-ప్రసారం అవుతున్నాయి. పదార్థం-భౌతిక శరీరాలకున్న హద్దులకు అతీతంగా మానవ స్ఫూర్తి సాధించిన విజయం అమోఘం! 77 సంవత్సరాల వయసున్న స్టాల్, తన సహచర బృందంతో సహా, ఏప్రిల్ నెలలో పంజాల్‌లో నిర్వహించనున్న అతిరాత్రం అద్భుతాన్ని వీక్షించడానికి రాబోతున్నారు.

– వనం జ్వాలా నరసింహారావు

## హెల్త్ గైడ్

# రంగులు... ప్ర'భావాలు'

***గత వారం కలర్ థెరపీకి సంబంధించి అనేక విషయాలు తెలుసుకున్నాం. ఈ వారం కొన్ని రంగుల వాటికి సంకేతాలు, వాటి వల్ల మనకు కలిగే లాభాలు, దుష్ఫలితాల గురించి తెలుసుకుందాం.***

ఎరుపు: ఇది ఉత్తేజకరమైన రంగు. అది మనలోని కొన్ని లక్షణాలకు సంకేతంగా ఉంటుంది. ధైర్యం, బలం, ఉత్తేజం, ఉల్లాసం, లక్ష్యం, అప్రమత్తత, లైంగిక, సృజనాత్మకత, సంకల్ప బలం, తీవ్రత వంటి లక్షణాలకు ఎరుపు సంకేతం. అయితే ఈ రంగు వల్ల కలిగే లాభాలూ అనేకం. ఈ రంగును ఉపయోగించడం ద్వారా నకారాత్మక ఆలోచనలను అధిగమించవచ్చు. ఆత్మవిశ్వాసం, స్థిరత్వం, భద్రత, ఆధిపత్య భావన వంటివి పొందవచ్చు. అంతేకాదు ఈ రంగు మనకు ఆకలిని పెంచుతుంది కూడా. అయితే ఈ రంగును మరీ ఎక్కువ ఉపయోగిస్తే అసహనం, శత్రుత్వ భావన, చిరాకు, ఆగ్రహం వంటివి పెరుగుతాయి.

ఆరెంజ్: ఈ రంగు సంతోషానికి, ఉల్లాసానికి సంకేతం. ఇది మన మానసిక ఉద్వేగాలను ప్రభావితం చేయగలదు. ఈ రంగు కలుపుగోలు తనం, నలుగురి విశ్వాసంగా ఉండడం, విజయం, సంతోషం, ఉపజ్ఞత ఉంటాయి. ఈ రంగును వాడడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. సానుకూల దృక్పథం ఏర్పడడం, ఉల్లాసంగా ఉండగలగడం వంటివి జరుగుతాయి. ఈ రంగు ఎంతో స్ఫూర్తిని కలిగించడమే కాకుండా, యాంటీ డిప్రెసెంట్‌గా కూడా పని చేస్తుందని థెరపిస్టులు అంటున్నారు. అంతేకాదు ఇది మన ఆసక్తులను పెంచి, మన కార్యకలాపాలు విస్తృతమయ్యేలా చేస్తుంది. అలాగే వ్యక్తిగత సంబంధాలలో సంతోషానికి, మనలోని సంకోచాలను తొలగించడానికి ఇది ఉపయోగపడుతుందిట. అయితే ఈ రంగును అతిగా వాడితే మాత్రం అసహనం, చిరాకు, ఆకలి పెరగడం జరుగుతాయని హెచ్చరిస్తున్నారు.

పసుపుపచ్చ: ఇది ఉత్తేజాన్ని ఎక్కువ స్థాయిలో కలిగించగల రంగు. ఇది కూడా మన మానసిక ఉద్వేగాలను ప్రభావితం చేయగలదు. ఈ రంగు మానసిక స్పష్టత, సంతోషం, సానుకూల వైఖరి, ఆత్మగౌరవం, వివేకం, స్ఫూర్తికి సంకేతం. ఈ రంగు వాడడం వల్ల జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరగడం, ఆసక్తి పెరగడం, డిప్రెషన్ తగ్గడం, సాధికారత, ఆత్మవిశ్వాసం, ధైర్యం, ఆందోళన నుంచి బయట పడడం, శక్తి పెరగడం వంటివి జరుగుతాయి. అంతేకాదు, సరైన నిర్ణయాలు తీసుకునేందు కు కూడా తోడ్పడుతుంది. అయితే ఈ రంగు ను అతిగా వాడడం వల్ల సారహీన ప్రవర్తనను, అతిక్రియాశీలత వంటి దుష్పరిణామాలు కలుగుతాయి.

ఆకుపచ్చ: ఇది నూతనోత్సాహాన్ని, శాంతిని ఇచ్చే రంగు. ఇది నిర్నిబంధమైన ప్రేమకు సంకేతం. ఈ రంగు శాంతి, నవీకరణ, ప్రేమ, ఆశ, సమతుల్యత, సామరస్యం, స్వీయ నియంత్రణ, వృద్ధి, జీవితం వంటి వాటికి సంకేతంగా ఉంటుంది. ఈ రంగును వాడడం వల్ల ఒత్తిడి తగ్గడం, విశ్రాంతి, స్థిరత్వం, శాంతి, సమతులంగా, సహజంగా ఉన్నామనే భావన కలుగుతాయని థెరపిస్టులు చెప్తారు. అయితే



ఆకుపచ్చని అతిగా వాడడం వల్ల వచ్చేది మాత్రం బద్ధకమేనట. కనుక దీని ఉపయోగంలో జాగ్రత్తగా ఉండాలి.

లేత నీలం: ఇది ఎంతో ప్రశాంతమైన రంగు. ఇది మన భావ వ్యక్తీకరణకు సంకేతంగా ఉంటుంది. అంతేకాదు, స్వచ్ఛత, ఓదార్పు, శాంత, ఆత్మవిశ్వాసం, అనర్గళంగా మాట్లాడగలగడం, మనసులో ఒకటి పైకి ఒకటి లేని స్థితికి సంకేతాలు. ఈ రంగును ఉపయోగించడం వల్ల విశ్రాంతి, ప్రేమపూర్వ అభివ్యక్తి, స్వేచ్ఛగా భావ వ్యక్తీకరణ, సుఖ నిద్ర, సున్నితత్వం వంటి వాటిని సాధించవచ్చు. అయితే ఈ రంగును ఎక్కువగా ఉపయోగించడం వల్ల పెద్దగా దుష్ఫలితాలు ఉండకపోవడం విశేషం.

నీలం: ఇది సంపూర్ణ ఆలోచనలతో అనుసంధానం అయి ఉండే రంగు. అంతేకాదు, సమాచార మార్పిడి, సృజనాత్మకత, వ్యక్తీక



రణ, ఉత్తేజం, నిర్ణయాత్మకం, విజ్ఞానం, ఆరోగ్యానికి సంకేతాలు. ఈ రంగును ఎక్కువగా ఉపయోగించడం వల్ల మానసిక విశ్రాంతి, నిశ్చలత, నిద్రపట్టేందుకు సాయపడడం, మాట్లాడేటప్పుడు ఆత్మవిశ్వాసం, స్పష్టమైన సమాచారం, పిల్లల్లో హైపర్ యాక్టివిటీ తగ్గేందుకు సహాయపడుతుంది. అందుకే కాబోలు అనేక పాఠశాలల్లో నీలం రంగు యూనిఫాంను ఉపయోగిస్తారు. కానీ నీలం అతిగా వాడడం వల్ల అభద్ర, నిరాశాభావాలు, అలసట, డిప్రెషన్, ఉదాసీనత ఏర్పడవచ్చని థెరపిస్టులు హెచ్చరిస్తున్నారు.

నెమలికంఠం రంగు: ఇది మన నరాల వ్యవస్థ విశ్రాంతి పొందేందుకు సాయపడుతుంది. పైగా మన అచేతన వ్యక్తిత్వంతో అనుసంధానమయ్యే రంగు ఇది. ఈ ప్రశాంతత, సృజన, అవగాహనకు సంకేతం. ఈ రంగు వాడడం వల్ల సృజనాత్మకత, మెరుగు పడిన సహజ జ్ఞానం, చైతన్యం, స్పష్టమైన దృక్పథం, గాఢ నిద్ర వంటి ఫలితాలు కలుగుతాయి. అయితే ఈ రంగును అధికంగా వాడడం వల్ల డిప్రెషన్, ఇతరుల నుంచి వేరుపడిన భావన కలుగుతాయిట.

వైలెట్: ఇది మన ఆధ్యాత్మిక వ్యక్తిత్వానికి అనుసంధానం అయి ఉండే రంగు. ఇది స్ఫూర్తి, సృజనాత్మకత, అందం వంటి వాటికి సంధానమై ఉంటుంది. ఈ రంగు వాడడం వల్ల ఉదారత, నిస్వార్థత, పెరిగిన సృజనాత్మక సామర్థ్యం, గాఢ నిద్ర, నరాలను నెమ్మదింపచేయడం, పరిమిత ఉద్వేగం, చిరాకు, అతి ఆకలి తగ్గడం వంటి మంచి ఫలితాలు వస్తాయి. అయితే ఈ రంగును అతిగా వాడితే మాత్రం డిప్రెషన్, అభద్రతా భావం, ఆగ్రహం వంటి ఉద్వేగాలను అణచిపెట్టుకోవడం వంటివి జరుగుతాయిట.

మెజెంటా: ఇది సమతుల్యతను సాధిస్తుంది. మనలోని భక్తి ప్రేమకు అనుసంధానం అవుతుంది. మెజెంటా విశ్రాంత స్థితి, ఓదార్పు, సున్నితత్వం వంటి భావాలతో సంధానమై ఉంటుంది. ఈ రంగును వాడడం వల్ల అంతర్గత, బహిర్గత ఉద్వేగాలు సమతులం అవుతాయి. శాంతి లభిస్తుంది. అయితే ఈ రంగును అతిగా వాడడం వల్ల అధిక విశ్రాంత భావన కలుగుతుంది. ఇది డిప్రెషన్‌తో బాధపడేవారికి, నలుగురితో కలవలేని వారికి మంచిది కాదు.




# సమ్మోహనుడు ఈ ప్రణవ స్వరూపుడు

చేతిలో పిల్లనగ్రోవి.. అటూ.. ఇటూ శంఖు, చక్రాలు.. కుడిభాగంలో దశావతారాలు.. ఎడమ భాగంలో సప్తరుషులు... విగ్రహం కింది భాగంలో ఇరువైపులా ఉభయ దేవేరులైన రుక్మిణీ, సత్యభామలు.. గోవులు.. ఇదీ గుంటూరుకు సమీపంలోని చౌడవరం పంచాయితీ పరిధిలోగల జూనం చుండూరు గ్రామంలో వెలసిన సమ్మోహన వేణుగోపాల స్వామి వారి దేవాలయ దృశ్యం. నల్లనిరూపుడైన స్వామి విగ్రహం సుమారు ఆరు అడుగులు పొడవు నాలుగు అడుగుల వెడల్పుతో సుందర, సుమనోహరంగా దర్శమిస్తోంది.

క్రీస్తు పూర్వం అంటే దాదాపు 1500 సంవత్సరాల క్రితం ఈ పురాతన దేవాలయం నిర్మాణమైనట్లు పూర్వీకుల కథనం. దేవాలయంలోని ఈ స్వామిలో ఓ ప్రత్యేకత ఉంది. స్వామి వారి మూలవిరాట్ ప్రణవ స్వరూపంలో (ఓంకారం) ఉండి ఆపై వేణుగోపాలునిగా స్వామిని శిల్పి మలిచారు. దేశంలో మరెక్కడా ఇటు వంటి భంగిమ ఉన్నటువంటి విగ్రహం ఉండన్నది పెద్దల కథనం. ఈ ఆదిప్రణవ స్వరూపంలో చుట్టూ దశావతరాలు, సప్తరుషలు, వేణుగోపాలునికి ఇరుప్రక్కల గోపికల మాదిరి రుక్మిణి, సత్యభామలు గోవులతో కొలువుదీరి ఉంటారు. చూసే వారికి ఈ విగ్రహంలో స్వామివారి పరమార్థం, ఆంతర్యం గోచరించక మానదు. శక్తి మొత్తం ఈ విగ్రహంలోనే వుందనటానికి ఈ "నిదర్శనాలు" కనిపిస్తున్నాయి.


దేవాలయాన్ని సందర్శిస్తున్న భక్తులు

## ఇదీ ఆలయ చరిత్ర

బాదామి చాళుక్యులు, తూర్పు చాళుక్యుల వంశచరిత్రలో స్వామివారిని వీరు దర్శించుకున్నట్లు తగిన ఆధారాలున్నాయి. కొండవీటి రెడ్డి రాజులైన కొమరగిరి రెడ్డి (కర్పూర వసంత రాయలు) వారి సోదరులు పలుమార్లు స్వామి వారిని దర్శించిన ఆధారాలున్నాయి. వీరి ఆస్థాన నర్తకి "లకుమాదేవి" ఈ స్వామిని ఆరాధ్యదైవంగా కొలించిందట. నాడు గుంటూరు జమిందారులు ఆరోగ్య పరిస్థితులు సరిగాలేని సమయంలో స్వామివారిని దర్శించిన పిమ్మట వారి ఆరోగ్యం కుదుటపడటంతో వీరు స్వామివారికి కొంత భూమిని దానం చేశారు. ఇప్పటికీ ఆ భూమి దేవాలయం వారి ఆధీనంలో సాగుబడి జరుగుతోంది. ఈ చరిత్ర మిగిల్చిన సాక్షాలను ఇంకా మద్రాసు వాత్రప్రతుల గ్రంథాలయంలో అక్షర రూపం దాల్చి నిక్షిప్తంగా మిగిలి ఉన్నాయి.

ఈ దేవాలయాన్ని ఎప్పుడు ఏరాజులు నిర్మించారో ఇతమిద్ధంగా తెలియనప్పటికీ క్రీస్తుపూర్వం నాటి ఆధారాలవల్ల ఈ దేవాలయాన్ని ఆనాడే నిర్మించే ఉంటారని గ్రంథాలయ ద్వారా స్పష్టమౌతోంది. కొన్ని వేల సంవత్సరాలు గడిచినా నేటికీ స్వామివారి విగ్రహంలో "తేజస్సు" చెక్కు చెదరక పోవడం విశేషంగా చెప్పుకోవచ్చు. అదే ఈ ప్రాంతవాసులను కాపాడుతుందన్నది వారికి నిగూఢమైన విశ్వాసం. ఇప్పటికీ ఈ దేవాలయం నాలుగుసార్లు పునఃనిర్మాణం జరిగినట్లు పెద్దలు చెబుతున్నారు. వార్షికంగా స్వామివారి "తిరు కళ్యాణం" ఫాల్గుణ పౌర్ణమికి జరుగుతుంటాయి. వార్షిక పండుగ ఉత్సవాలు నిర్విరామంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా స్వామి వారి గ్రామోత్సవాలలో గ్రామ యువకులు ప్రముఖ పాత్ర వహిస్తారు.

## నాటి బ్రాహ్మణ అగ్రహారమే..

పూర్వం ఇది బ్రాహ్మణ అగ్రహారం. "నేతి" వారి దంపతులకు జన్మించిన పుత్రికల పేరున ఈ గ్రామ నిర్మాణం జరిగింది. జ్వాలాముఖి, చండికా అనేవీరి పేర్లు మీదుగా నిర్మాణమై జ్వాలా చండికాపురం జూనం చుండూరుగా రూపాంతరం చెందింది. ఇది గుంటూరు పట్టణానికి పదమూడు కిలోమీటర్ల దూరంలోని ఓ చిన్న కుగ్రామం. ఈ జూనం చూండురు అగ్రహారం కాస్తా నేడు కుచించుకు పోయి చివరకు ఒకే కుటుంబం స్వామివారి అర్చక నిమిత్తం వుండిపోయింది. వారు మాత్రమే స్వామి వారికి సేవలు చేసుకుంటూ స్వామిని ప్రగాఢంగా నమ్ముకొని నివాసం ఏర్పాటు చేసుకొని జీవితం వెళ్లదీస్తున్నారు.



## స్వామి వారిపై ప్రముఖుల ఆశుపద్యాలు

కొండవీటి రెడ్డి రాజుల ఆస్థాన విద్యాధికారి, కవి సార్వభౌముడు 'శ్రీ నాథ కవి' స్వామి వారిని చూసి సమ్మోహనుడై 'గోపాలశతకం' రచించినట్లు నానుడి. ఈ 20వ శతాబ్దంలోని ప్రముఖ కవులెందరో ఈ స్వామి వారిని కనులారా వీక్షించి, జన్మ ధన్యతను పొందారు. వీరిలో ముఖ్యులు కీ.శే. కరుణశ్రీ జంధ్యా పాపయ్య శాస్త్రి, కుర్తాళం పిఠాధిపతులు సిద్ధేశ్వరానంద భారతీ స్వామి (ప్రసాదరాయకులపతి) డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు, కోగంటి సీతారామచార్యులు, కీ.శే. పరాశరం గోపాల కృష్ణమాచార్యులు, ప్రముఖ నవలా రచయిత లల్లాదేవి, జంధ్యాల జయకృష్ణ బాపూజీ వంటి మహనీయులు ప్రణవస్వరూపుని దర్శించి వీక్షించి ఆశుపద్యాలను వినిపించారు.


ఆలయంలో స్వామి వారి విగ్రహం




డా॥ హిప్నో కమలాకర్

ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి

సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్

మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

సెల్: 9390044031, 9390044033





# కామసూత్ర యోగ

*చక్రం:*

ప్రేమ కోసం అన్వేషించడం ప్రపంచమంతటా ఒకటే. పురుషుడు జాతి,మత, జాతీయతా బేధాలకతీతంగా ప్రేమకై తపిస్తాడు. కానీ ఎక్కడో అరుదుగా మాత్రమే గాఢమైన, శాశ్వతమైన ప్రేమను పొందుతాడు. మనం సాధారణంగా ఎప్పుడూ స్వార్థ చింతనతో ప్రేమను పొందటానికే తపిస్తుంటాం గాని ఇవ్వడానికి ప్రయత్నించం. ఇలా ఇవ్వడంలోనే అసలైన ఆనందం ఉందని తెలుసుకోం.



*చక్ర భంగిమ:*

రతిలో ఉత్సాహాన్ని, ఉత్కంఠను కలిగించే భంగిమ ఇది. అయితే ఈ భంగిమకు శారీరక బలం, వెన్నుముక సులభంగా వంచే స్వభావం, శక్తి చాలా అవసరం. అందుచేత ఈ భంగిమకు ఎంతో ఓర్పు, ప్రాక్టీసు కావాలి. కోబ్రా, ఒంటె, వెనక్కివంగడం మొదలైన వ్యాయామాలు ఈ భంగిమకు ఎంతో ఉపయోగకరమైన అభ్యాసాన్ని ఇస్తాయి.

1. ముందుగా స్త్రీ వెల్లకిలా పడుకోవాలి. తన చేతులను తల మీదుగా పైకి చాపి ఉంచాలి. తన చేతుల పై భాగం తన రెండు చెవులను తాకుతూ వెళ్ళే విధంగా చాపాలి. తరువాత అరచేతులను నేల మీద ఆన్చి పిరుదులను గాలిలో పైకి లేపి, శరీరం మొత్తం వ్యతిరేక దిశలో, అర్ధచంద్రాకృతిలో వంగే విధంగా నిలబడాలి. ఛాతీ వద్ద పూర్తిగా వెనక్కి వాలాలి. అలా వెనక్కి వాలినపుడు తన తలను తల కిందులుగా వంచాలి. ఈ భంగిమలో ఆమె శరీరం ఒక చక్రం మాదిరిగా వంపు తిరిగి ఉంటుంది. ఈ భంగిమలో స్త్రీ తన బ్యాలెన్స్‌ను ధృవీకరించుకున్న తరువాత, పురుషుడు ఆమె తొడల మధ్య మోకాళ్ళపై కూర్చోవాలి.



ఒక కాలిని ముందుకు జరిపి ఉంచాలి. మరొక కాలిని వెనక్కి పెట్టి, ఆ కాలి యొక్క మోకాలిని నేలపై ఆన్చాలి. ఆమె తొడల మధ్యకు ముందుకు జరిగి, ఆమె నడుమును రెండు చేతులతో పట్టుకోవాలి.

2. ఆ తరువాత పురుషుడు బ్యాలెన్స్ చూసుకుని నెమ్మదిగా పైకి లేవాలి. ఆమె పిరుదులను ఒక చేత్తో పట్టుకొని, మరొక చేత్తో ఆమె వీపును పట్టుకుని సపోర్టు ఇస్తూ లేవాలి. అతను లేచే సమయం లో తన కుడికాలిని అతని నడుం చుట్టూ వేయాలి.



3. పురుషుడు పూర్తిగా లేచే సమయంలో ఆమె బరువును సులువుగా ఎత్తుకున్నా, ఆమె తన రెండవ కాలిని కూడా అతని నడుము చుట్టి, రెండు కాళ్లను అతని వీపు వైపు, పిరుదుల మీద పెనవేయాలి. ఈ దిశలో పురుషుడు నిటారుగా నిలబడి మోకాళ్ళను కూడా వంచకుండా వెన్నెముకను తిన్నగా ఉంచి నుంచుంటాడు.



*విభజన:*

ప్రేమించడంలో మీ స్వయం సామర్థ్యాన్ని పెంచుకుంటే తప్ప మీరు ప్రేమను పంచి ఇవ్వలేరు. స్వలాభాపేక్ష లేకుండా, దేని కోసం చూడకుండా ఇతరులకు ప్రేమను పంచి ఇవ్వడంతోనే జీవితం ప్రేమమయం అవుతుంది. ఈ ప్రపంచంలో ఏదైనా సరే వాడిపోయేదే-నశించిపోయేదే! కాని ప్రేమ మాత్రం శాశ్వతంగా అ చిరకాలం నిలిచిపోతుంది.



వ్యతిరేకత కాని ద్వేషం కాని దాని ప్రకాశాన్ని తగ్గించలేదు. దాని అందాన్ని మాసిపోనివ్వదు.

*విభజన భంగిమ:* తల నుంచి జననేంద్రియ భాగాలలో ఉండే కండరాలలో చక్కని మృదుత్వాన్ని అందిస్తూ, ఒక నాట్య భంగిమ విశిష్టతను కలిగిన భంగిమ ఇది. ఈ భంగిమలో నేర్పును ప్రదర్శించడానికి స్త్రీలకు 'కూర్చుని సాగడం', కూర్చుని మెలి తిరగడం భంగిమలు బాగా ఉపయోగపడతాయి.

1. పురుషుడు ముందుగా నేల మీద మోకాళ్ళపై కూర్చోవాలి. అతని పాదాల మీద పిరుదులు ఆన్చుకొని కూర్చోవాలి. అతని పక్కనే ఎడమవైపున స్త్రీ మోకాళ్ళు నేల మీద ఆన్చి నిలబడాలి. చేతులతో ఇరువురూ పెనవేసుకోవాలి.



2. స్త్రీ అతని మెడ వెనుక వైపు కుడిచేతిని పోనిచ్చి అతని కుడి భుజాన్ని ఆసరాగా పెట్టుకుని, తన కుడికాలిని మోకాలి వద్ద మడుస్తూ ముందుకు చాపాలి. ఆమెకు తగిన సపోర్టునిస్తూ పురుషుడు తన కుడిచేతిని ఆమె కుడిపై తొడ దిగువన పట్టుకోవాలి. ఎడమ చేత్తో ఆమె నడుం చుట్టాలి. ఆమె ఎడమ కాలిని వెనుక వైపును పరచి ఉంచాలి. ఇది తరువాత భంగిమకు సులభమవుతుంది.

3. ఈ భంగిమలో స్త్రీ రెండు చేతులను తన మెడ మీదుగా వెనక్కి పోనిచ్చి అతని మెడను చుట్టి, అతని ముఖానికి తన ముఖానికి దగ్గరగా చేర్చాలి. అట్లా చేసిన తరువాత అతని ఒడిలో ఉన్న తన రెండు కాళ్ళను చెరో వైపు సాగదీయాలి. ఎడమ, కుడి మోకాళ్ళు ఒక సరళరేఖలో ఉండే విధంగా సాగదీయాలి.

*హంస:* ప్రేమను పంచి ఇవ్వడం, సంపూర్ణ స్వేచ్ఛ, ప్రేమ కోసం ఆర్రులు చాపడం బానిసత్వం. సూర్యుడు మనకు ప్రకాశాన్ని అందిస్తాడు. అందుకు ప్రతిఫలం ఏమీ ఆశించడు. ఈ ధరిత్రి, చంద్రుడు, వర్షం, వసంతం, పూలు, నదులు, ఈ ప్రకృతిలో ప్రతి చోటా జంతువులు, మొక్కలు అన్నిటా ... విశ్వవ్యాప్తమైన ప్రేమను అందించే లయబద్ధత మనకు కనుపిస్తుంది. మనం మన హృదయాలను తెరచి ఉంచి ఏ స్వార్థం లేకుండా ప్రేమను పంచి ఇవ్వాలి.



*హంస భంగిమ:* ఈ భంగిమలను సులువుగా భరించటానికి స్త్రీలు కోబ్రా, విల్లులా వంగడం, మిడుత భంగిమ వంటి ఆసనాలు ఎక్కువగా ప్రాక్టీసు చేయాలి. అల్లాగే తుంటి వద్ద కండరాలలో సాగే తత్వం అలవాటవటానికి ట్విస్టు వ్యాయామాన్ని కూడా బాగా ప్రాక్టీసు చేయాలి. ఈ భంగిమలో చివరి స్థితిలో ఆసనం వేయడం చాలా మందికి సాధ్యం కాకపోవచ్చు. అటువంటప్పుడు మొదటి రెండింటితోనే సరిపెట్టుకోవాలి.



1. దంపతులిరువురూ నేల మీద ఒకరికొకరు సన్నిహితం గా కూర్చోవాలి. ఆ మె తన ఎడమ పిరుదు మీద ఎక్కువ బరువు మోపి, తన రెండు కాళ్ళను బాగా దగ్గరకు చేర్చి, మోకాళ్ళను వెనక్కి మడవాలి. కుడి పిరుదును కాస్త పైకెత్తి అతని కుడి తొడ మీద ఆన్చాలి. నడుం వద్ద స్వల్పంగా మెలి తిప్పి, వీపును అతని వైపు పెట్టినప్పటికీ తన కుడి చెంప, అతని ఎడమ చెంపకు ఆనుకునే విధంగా ఉంచాలి. అతను నిటారుగా కూర్చోవాలి. ఎడమ కాలిని మోకాలి వద్ద పైకి మడవాలి. ఆమెను రెండు చేతులతో దృఢంగా పట్టుకోవాలి.



2. ఆమె రెండు మోకాళ్ళపైన పైకి లేచి, కుడికాలిని అతని మీదుగా వెనక్కి చాపాలి. ఎడమకాలిని లోపలికి మడవాలి. కుడిచేత్తో అతని తలను పట్టుకోవాలి. ఎడమ చేతిని అతని ఎడమ కాలిపై వేయాలి. ఆమెకు సహకరిస్తూ అతను కాస్త అతను కాస్త వెనక్కి వాలి కుడిచేతిని నేల మీద ఆన్చాలి.

3. ఈ దశలో స్త్రీ తన కుడికాలిని పూర్తిగా వెనక్కి తిప్పి, అతని వీపు మీదుగా పాదాన్ని పైకి లేపి అతని మెడను చుట్టిన తన కుడి చేత్తో ఆ పాదా న్ని పట్టుకోవాలి. ఇలా చేసే క్ర మంలో అతను తన వైపు వాలిపోకుండా, అ తని కుడి చేతిని పట్టుకోవాలి. ఆమె చేతిలో ఉన్న తన కుడిచేత్తో అతను ఆమె నడుంను పట్టుకోవాలి. అలాగే మరింత బ్యాలెన్స్ కోసం అతను తన ఎడమ కాలిని చేత్తో పట్టుకోవాలి.



## సమస్యలు సమాధానాలు

**నాకు పధ్నాలుగేళ్ళ వయసు నుండి హస్త ప్రయోగం అలవాటయ్యింది. ఐతే నేను గమనించిన అంశం ఏమిటంటే, నేను హస్తప్రయోగం ఎక్కువగా చేసుకుంటున్న దశలో నా ముఖం మీద మొటిమలు రావడం ఎక్కువయ్యింది. ఎంత ఎక్కువగా అంటే నా ముఖం అంతా మొటిమలతో నిండి పోయేది. నేను హస్త ప్రయోగానికి విరామం ఇచ్చినపుడు మొటిమలు కూడా మాయమయ్యేవి. హస్తప్రయోగం ఎక్కువ కావటం వల్ల మెటిమలు వస్తాయా... అందుకు ఏ రకమయిన చికిత్స పొందాలి చెప్పగలరు.**

లైంగింక తృప్తికోసం హస్తప్రయోగం చేసుకోవడం వల్ల ఏ రకమైన హాని కలగదు. ఐతే ముఖం మీద మొటిమలకు నీ టీనేజి ఒక కారణం కావచ్చు. చిన్న వయసులోనే లైంగికాలోచనలు చేయడం కూడా మెదడులో హార్మోనుల ఉత్పత్తికి దోహద పడ వచ్చు. నీ ఆహారపుటలవాట్లను మార్చుకుని కొవ్వు పదార్థాలను తక్కువగా తిను, అలాగే ప్రతిరోజు మంచినీళ్ళు ఎక్కువగా తాగు, ప్రయోజనం కన్పించవచ్చు.

★★★

**సెక్సులో రియల్ క్లైమాక్స్‌ను పొందడం ఎలా?**

భావప్రాప్తి పొందకుండా వీర్య స్కలనం కాదు. దీనినే క్లైమాక్స్ అని నువ్వు భావిస్తున్నట్లుగా తోస్తోంది. ఈ క్లైమాక్స్‌లో రియల్ క్లైమాక్స్, బూటకపు క్లైమాక్స్ అంటు రెండు రకాలు వుండవు. వున్నది ఒక్కటే క్లైమాక్స్. సెక్సు చేసేటపుడు, అనేక భావోద్వేగాలకు లోనవటం జరుగుతుంది. వాటికి అనుగుణంగానే మైథున కదలి కలువుంటాయి. పారవశ్యపు అనుభూతులు ఒక్క సారిగా ముప్పిరిగొని శిఖరాగ్ర స్థాయి ఆనందాన్ని చవిచూడడం జరుగుతుంది. యోని కండరాలు అంగాన్ని మరింత ఎక్కువ బిగుతుగా పట్టుకొనటం జరుగుతుంది. అలాగే పురుషాంగం కదలికలు వేగవంతం అవుతాయి. ఈ స్థితిలో కొన్ని నిమిషాలకే వీర్య స్కలనం జరుగుతుంది. వీర్య స్కలనం అంగం మెత్తబడిపోవడం జరగవచ్చు. ఇటువంటి అనుభవానికి గురవవున్నట్లుయితే నువు వెంటనే సెకాలజిస్టును సంప్రదించాల్సి వుంటుంది.

★★★

**పెళ్లికి ముందే సెక్సులో పాల్గొంటే తప్పా? ఒక వేళ పెళ్లయిన తర్వాత, కన్య కాదని తెలిస్తే ఏం చేయాలి ?**

నువు అడిగిన ప్రశ్నలో రెండు సమస్యలు వున్నాయి. మొదటిది మన సాంప్రదాయాలకు, సామాజిక కట్టుబాట్లకు సంబంధించినది. వీటిని బట్టి ఆలోచిస్తే, పెళ్లికి ముందు సెక్సులో పాల్గొనటం స్త్రీ, పురుషులిద్దరికి మంచిది కాదు. అనుకోని పరిస్థితులవల్లనో లేక మరే కారణం చేతనో ఇలా జరిగినట్లయితే, ఆ విషయాన్ని పెళ్లి చేసుకున్న వ్యక్తికి, తెలియ చేయాలా లేదా అనేది, నీ రెండో సమస్య. ఇది వైవాహిక బంధాన్ని పటిష్టం చేసుకోవడానికి ఎంత వరకు తోడ్పడుతుందనే అంశం మీద అదార పడి వుంటుంది. పరస్పర అవగాహన, వధువు లేదా వరుని పట్లవున్న ఆకర్షణ, ఇతర కా రణాలను బేరీజు వేసుకుని తదనుగుణంగా నిర్ణయం తీసుకోవడం శ్రేయస్కరం. కాగా కన్య కాదని తెలిసిపోతే ఏం చేయాలని అడిగావు. చాలామందిలో ఒక అపోహ వుంది. కన్నెపొర చిట్లి వుంటే ఆ స్త్రీ అంతకు ముందే సెక్సులో పాల్గొని వుంటుందనే నిర్ధారణకు రావడం. ఇది పూర్తిగా అవాస్తవం. కన్నెపొర చిట్లటానికి పలు కారణాలు వుంటాయి. సైకిలు తొక్కేటపుడు కాని, ఇతర క్రీడల్లో పాల్గొనటం కాని చేసినపుడు, రతితో నిమిత్తం లేకుండానే కన్నెపొర చిట్లుతుంది. ఇటువంటి అపోహ వున్న వ్యక్తి భర్త అయిన పక్షంలో, సైకాలజికల్ కౌన్సిలింగ్ ద్వారా అతనికి అవగాహన కల్పించవచ్చు. ఈ విషయంలో శాస్త్రీయమైన అవగాహన వున్న వ్యక్తి భర్తగా లభించినట్లయితే, కన్య కాదనే విషయం గ్రహించే అవకాశం లేదు. చెప్పాలా లేదా అనేది నీ నిజాయితీని బట్టి, విజ్ఞతను బట్టి గణించాల్సి వుంటుంది.




**విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ**

ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీగ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

**08051768266, 09708054912, 08986128295**

## తెలుసుకోండి 'లా'

# న్యాయం ఎలా చెయ్యాలి?

నేను 1986లో ఒక అమ్మాయిని వివాహం చేసుకున్నాను. పెళ్ళి అయిన తర్వాత నాలుగేళ్ళకు పిల్లలు లేకపోవడంతో డాక్టర్లు కూడా పుట్టరు అని చెప్పడంతో భార్య అనుమతితో రెండవ వివాహం చేసుకున్నాను. ఆమెకు ఒక కొడుకు, కూతురు పుట్టిన రెండేళ్ళకు నయం కాని వ్యాధి వచ్చింది. దీనివల్ల ఆమె తల్లి దండ్రుల ఒత్తిడితో ఆమె చెల్లెలిని వివాహం చేసుకున్నాను. 2009లో నా మొదటి భార్యకు ఒక కొడుకు పుట్టాడు. మూడవ భార్యకు ఇద్ద రు కొడుకులు పుట్టారు. ఇప్పుడు నా మొదటి భార్య మిగిలిన ఇద్దరు భార్యలను వదిలిపెట్టు లేకపోతే నీ మీద గృహ హింస కేసు పెడతానని ఇబ్బంది పెడు



తున్నది. ఇప్పుడు నా ఆస్తిని ఎలా పంచాలి. ముగ్గురికి అన్యాయం కలుగకుండా న్యాయం జరిగేట్టు చెప్పగలరు.

– రమేష్, ఎ.వి.బి.పురం, హైదరాబాద్

నీవు చేసింది అన్యాయం. హిందూ సంప్ర దాయం ప్రకారం రెండవ పెళ్ళి చేసుకున్నప్పు డు మొదటి భార్యకు విడాకులు కోర్టు ద్వారా తీసుకున్న తర్వాత రెండవ పెళ్ళి చేసుకోవాలి. మొదటి భార్య అనుమతి అన్నారు. దీనికి సంబంధించి ఎలాంటి ఆధారాలు ఉన్నాయో చెప్పలేదు. అయినా చెల్లవు. మూడవ పెళ్ళి చేసుకోవడం కూడా అంతే నేరం. మీ భార్యల అనుమతి ఉన్నంత మాత్రాన నీ ఇష్టం వచ్చి నట్టు చేయడం నేరం. ఇప్పుడు నీ ఆస్తిలో ముగ్గురు భార్యలకు సమాన హక్కు కలదు. మొదటి భార్య నీ పై కేసు పెట్టే అధికారం ఆమెకు ఉంది. కనుక నీవు ముగ్గురికి నచ్చ చెప్పుకొని ఎవరూ కేసు పెట్టకుండా చూసు కోండి. అంతా చట్టవిరుద్ధంగా జరిగింది కనుక నీకు చాలా ఇబ్బంది అవుతుంది. నీ ముగ్గురి భార్యల పిల్లల ఆలన, పాలన నీ బాధ్యతే. కానీ మొదటి భార్యకు ఎక్కువ అధి కారం ఉంది. నీవు ఏం చేస్తావో చెప్పలేదు. ప్రభుత్వోద్యోగి అయినచో దానిలో మొదటి భార్యకు హక్కు ఉంటుంది. పారితోషకము మాత్రం ముగ్గురికి సమాన హక్కు.

★★★

నేను 2006లో ఒక వ్యక్తిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. అప్పుడు నా భర్త నా నుంచి ఒక్క పైసా కూడా ఆశించను అని చెప్పాడు. అతడి తల్లిదండ్రులు కూడా అదే మాట న్నారు. ఆ తర్వాత నేను కాపురానికి వెళ్ళాను. ఇప్పు డు నాకు ఇద్దరు ఆడపిల్లలు. దాదాపు 6 నెల ల నుండి నా భర్త, అత్తమామలు, బావ, అక్క అందరూ నన్ను చిన్న చూపు చూస్తున్నారు. నీవు ఏం డబ్బులు తెచ్చావని ఆడపిల్లల్ని ప్రసవిస్తున్నావు. నీవు, నీ పిల్లలు ఏమైనా చేసుకొని చావండి లేదా మేమే చంపుతాం అని శారీరకంగా, మానసి కంగా ఇబ్బందులు పెడుతున్నారు. నన్ను కట్నం తీసుకుని రమ్మని పీడిస్తుండడంతో నేను అక్కడి నుండి పారిపోయి మా పుట్టింటికి వచ్చాను. తెలిసిన వారి సహకా రంతో మా అత్తగారు, భర్త మీద కేసు పెట్టాను. కానీ నా భర్త నేను ఇంట్లో దొంగ తనం చేశానని, కొట్టానని తప్పుడు కేసులు పెట్టాడు. తను చిల్లిగవ్వ ఇవ్వనని, భార్యగా నన్ను అంగీకరించనని అంటున్నాడు. ఇప్పుడ తను రెండో పెళ్ళి చేసుకోవడానికి ప్రయ త్నాలు చేస్తున్నాడని తెలిసింది. నా కేసు మార్చి 21వ తేదీ వాయిదా ఉన్నది. నేనేం చేయాలో చెప్పండి.

– సూర్యకుమారి, శ్రీకాకుళం

నీవు చెప్పిన దాన్ని బట్టే ఇప్పటివరకూ సరి గానే చేశావు. కానీ నీ భర్త నీపై పెట్టిన కేసులు తప్పు అని నిరూపించుకోవడానికి దగ్గరిలోని మంచి న్యాయవాదిని సంప్రదించి కోర్టు ద్వా రా తప్పుడు కేసులు అని పించాలి. కట్న వేధిం పులు కేసు పెట్టి మంచి పని చేశారు. నీ పెళ్ళి ఫోటోలు, శుభలేఖ జాగ్ర త్త గా ఉంచుకొని వాటి ద్వా రా నీ భర్త, అత్తమా మలపై గృహ హింస చట్టం 2005 ప్రకారం జిల్లా శిశు సంక్షేమ శాఖ ద్వారా లేదా నేరుగా కోర్టు ద్వారా కేసు పెట్టవచ్చు. నీది, నీ పిల్లల ఆలనా పాలనా గృహ హింస చట్టంలోని సెక్షన్ 20 (1) కింద అడుగుతూ, నష్టపరిహారం కూడా అడ గవచ్చు. అతని బెదిరింపులకు భ యపడ వద్దు, ధైర్యం గా ముందుకు వెళితే తప్పక న్యాయం జరుగుతుంది. అతడి ఆస్తి లో వాటా వస్తుంది. నీ భర్త మళ్ళీ పెళ్ళి చేసు కుంటే వెంటనే పోలీసుల ద్వారాగాని కోర్టు ద్వారా గాని క్రిమినల్ కేసు పెట్టి ఆ పెళ్ళిని ఆపవచ్చు.

★★★

నేను 200 గజాలలో ఒక పాత ఇల్లు అంటే తాతలు కట్టిన ఇల్లు కూల్చి అదే స్థలంలో కొత్తగా మళ్లీ ఇల్లు నిర్మించుకోవాలను కుంటున్నాను. దానికి మున్సిపల్ పర్మిషన్



అవసరమా? సలహా ఇవ్వగలరు?

– మోహన్‌రావు, కూకట్ పల్లి

మీరు ఉన్న ఇల్లు ఉన్నట్లు ఫొటోలు, మున్సి పల్ బిల్లులు, కరెంటు, నీటి బిల్లులు పెట్టు కొని మున్సిపల్ అధికారికి లెటర్ పెడితే సరి పోతుంది. లేదా దాన్ని మార్చి పాత ఇంటి కన్నా అధిక అంతస్తులు కట్టాలి అన్నా లేదా ఇంకా ఏమైనా మార్పులు చేయవలసి వచ్చినా దాని వివరాలు, నిర్మాణ ప్లాన్ కాపీ బ్లూప్రింట్ జత చేసి సంబంధిత రుసుము చెల్లిస్తే వెంటనే అనుమతి ఇస్తారు. కాబట్టి కొత్త నిర్మాణం కన్నా, పాత దానికి ఎలాంటి ఇబ్బందులు వుండవు. మీరు మున్సిపల్ అధికారి దగ్గర పర్మిషన్ తీసుకున్నా లేకపోయినా ఇబ్బందు లు వుండవు. పాత దానికన్నా అధికంగా కట్టించుకోవాలనుకుంటే మార్పు చేస్తే మాత్రం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. దీనికి పెద్ద ఇబ్బందులు వుండవు.


జి. బాల బ్రహ్మాచారి

బి. కామ్ ఎల్.ఎల్.బి

సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్

ఫోన్: 9553908959, 9391163502




# జిహ్వ వహ్వా

## పైనాపిల్ బిస్కెట్స్



**కావలసిన పదార్థాలు :**

మైదా – అరకిలో
బేకింగ్ పౌడర్ – ఒక స్పూను
చక్కెర – 200గ్రా
తినే సోడా – కొద్దిగా
పైనాపిల్ ఎసెన్స్ – ఒక స్పూను
కోడి గుడ్లు – రెండు
వెన్న – 100గ్రా

**తయారు చేసే విధానం :**

చక్కెరను మెత్తగా పొడిలా చేసుకోవాలి. మైదా పిండిని జల్లించుకోవాలి. ఒక గిన్నె తీసుకుని అందులో గుడ్లు పగులగొట్టి తెల్లసోనాను మాత్రం తీసుకోవాలి. దీనిని ఎగ్ బీటర్తో కానీ గ్రైండర్లో కానీ వేసి బాగా కలపాలి. మైదాను రాత్రి పూటకానీ పొద్దునకానీ తడిపి బాగా మృదువుగా అయ్యేలా కలుపుకోవాలి. ఉదయం చేసేట్లు అయితే పిండిని ముందు రోజు రాత్రి, సాయంత్రం చేసుకోవాలనుకుంటే ఉదయంపూట పిండిని తడిపి వుంచుకోవా లి. అలా చేస్తేనే బిస్కెట్స్ గుల్లగా వుండి కరకరలాడుతుంటాయి. ఒక వెడల్పాటి గిన్నె తీసుకుని అందులో కోడి గుడ్డును పగుల గొట్టి వేయాలి. దానిలో చక్కెర పొడిని వేసి బాగా కలియబెట్టాలి. మైదాపిండిలో బేకింగ్ సోడా, వెన్న వేసి కలపాలి. తరువాత గుడ్డు సోనాలో పైనాపిల్ ఎస్సెన్సు వేసి బాగా బ్లెండ్ చేసి దీన్ని మైదా పిండిలో వేసి కలపాలి. చక్కెర మిశ్రమంలో దీన్నంతటిని వేసి బాగా కలుపుకోవాలి. దీన్ని నాలుగు లేదాఐదు గంటల పాటుపక్కన వుంచుకోవాలి. తరువాత వాటిని పూరీల్లా వత్తుకోవాలి. వీటిని నచ్చిన ఆకారంలో కట్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి. కేక్ పాన్ తీసుకుని అందులో ప్రత్యేకంగా వుండే గిన్నెలో బిస్కెట్స్ను పెట్టి బేక్ చేయాలి. లేత బంగారు రంగు వచ్చే వరకు అలా వుంచేయాలి. పైనాపిల్ బిస్కెట్స్ రెడీ.

## పెప్పర్ చికెన్ స్నాక్స్

**కావలసిన పదార్థాలు :**

బోన్లెస్ చికెన్ – 200గ్రా
అల్లం, వెల్లుల్లి పేస్ట్ – 5 గ్రా
గుడ్డు – 1
మిరియాల పొడి – 5 గ్రా
ఉప్పు – సరిపడినంత
పండుమిర్చి పేస్ట్ – 5 గ్రా
నిమ్మరసం – ఒక టీస్పూను
టేస్టింగ్ సాల్ట్ – చిటికెడు
కార్న్ఫ్లోర్ – 5గ్రా
ఆలు (పచ్చివి) స్లైసులు – సరిపడినన్ని
నూనె – సరిపడినంత



**తయారు చేసేవిధానం :**

చిన్న గిన్నెలో ఆలు, నూనె మినహా అన్నిటినీ వేసి చక్కగా కలిపి మిశ్రమాన్ని తయారు చేసుకోవాలి. చికెన్ ముక్కలను అందులో ఇరవై నిమిషాల పాటు నాన బెట్టాలి. చికెన్ ముక్కలకు రెండు వైపులా ఆలు స్లైసులు అద్ది టూత్ ప్రిక్స్తో గుచ్చి ఆపై నూనెలో దోరగా వేయించాలి. వేడి వేడిగా ఉన్నప్పుడే పెప్పర్ చికెన్ స్నాక్స్ రుచిని ఆస్వాదించాలి.

## కైమా మట్టర్



**కావలసిన పదార్థాలు :**

మటన్ కైమా – 500గ్రా
ఉల్లిపాయలు – 100గ్రా
పచ్చిబఠానీ – 200గ్రా
అల్లం వెల్లుల్లి – ఒక టీస్పూను
కొత్తిమీర – ఒక కట్ట
టమోటాలు – 200గ్రా
జీలకర్ర – 5గ్రా
పసుపు – అరస్పూను
ఉప్పు – తగినంత
పచ్చిమిర్చి – ఎనిమిది
గరంమసాలా – 2గ్రా
ధనియాల పొడి – ఒక స్పూను
గసగసాలు – 20గ్రా
కారం – ఒకటిన్నర స్పూను
రిఫైన్డ్ ఆయిల్ – 75గ్రా

**తయారుచేసే విధానం :** ముందుగా కైమాను శుభ్రంగా కడిగి, నీళ్లు పిండి ఉంచండి. అలాగే బ ఠానీలను కూడా తొక్క ఒలిచి పక్కన వుంచాలి. తరవాత ఒక గిన్నెలో నూ నెపోసి స్టవ్మీద కాచాక ముందుగా సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కల్ని ఎర్రగా వేయించాలి. ఆ తరువాత అల్లం వెల్లుల్లి మిశ్రమం, నిలువుగా చీల్చిన పచ్చిమిరప కాయ ముక్కలు, ధనియాల పొడి, కారం పసుపు వేసి కలిపాక, కైమాను కలిపి తగినంత ఉప్పు వేసి మూత పెట్టి ఉడికించాలి. కైమా ఉడికేప్పుడు సాధారణంగా కైమానుండి నీళ్లు ఊరుతాయి. అలాగాక నీళ్లు ఇంకిపోతే కొంచెం నీళ్లు పోసి కైమాను మెత్తగా ఉడికించాలి. ఇప్పుడు ఆ గిన్నెలోనే టమోటా ముక్క ల్ని, పచ్చి బఠానీలను, నూరిన జీలకర్ర, గసగసాల మిశ్రమాన్ని, గరం మసాలాను వేసి, బఠానీలను, టమోటాలు బాగా ఉడికేవరకూ ఉంచి దించి కొత్తిమీర చల్లి వడ్డించాలి.

## చికెన్ రైస్

**కావలసిన పదార్థాలు :**

చికెన్ – అరకిలో
బాస్మతి బియ్యం – అరకిలో
వెల్లుల్లి– 5రెబ్బలు
అల్లం– అంగుళం సైజు ముక్క
ఉప్పు– తగినంత
కొత్తిమీర – ఒక కట్ట



**సాస్ కోసం :** సోయా సాస్ – అర కప్పు
అల్లం తురుము – పావు కప్పు
పచ్చిమిర్చి – 6
వెల్లుల్లి తురుము – పావు కప్పు

**తయారుచేసే విధానం :** వెడల్పాటి కుండ లేదా పాత్ర తీసుకుని చికెన్ మునిగేటన్ని నీళ్లు పోసి మరిగించాలి. అందులో చికెన్, తగినంత ఉప్పు వేసి ఉడికించాలి. ఇలా చేయడం వల్ల అందులో అధికంగా ఉన్న కొవ్వు అంతా బయటికి పోతుంది. తరువాత చికెన్ను బయటికి తీసి చిన్న చిన్న ముక్కలుగా కోయాలి.

రైస్ కుక్కర్లో నూనెవేసి కాగాక అల్లం వెల్లుల్లి వేసి వేయించాలి. తరువాత కడిగిన బియ్యం, చికెన్ ముక్కలు, తగినన్ని నీళ్ళు పోసి ఉప్పు వేయాలి. చికెన్ ఉడికించి తీసిన నీళ్ళు కూడా పోయవచ్చు. అన్నం ఉడికేలోగా సోయాసాస్లో మిగిలిన దినుసులన్నీ వేసి కలపాలి. ఉడికించిన చికెన్ రైస్ను కొతిమీరతో అలంకరించిన సాస్తో వడ్డించాలి.

# ఈ వారం కథ

# భోషాణం పెట్టె

(గతవారం తరువాయి)

పైగా ఒక నిగూఢ రహస్యం కూడా చెప్పారం డి..' కష్టాలు చుట్టాలుగా వచ్చి తిష్టవేసినప్పు డు.. మన మనోనిబ్బరం పూర్తిగా సడలి అశ క్తులమైనప్పుడు.. వ్యాకులంతో జీవితంపై విర క్తి కలిగినపుడు.. ఆ భోషాణం పెట్టె తెరిస్తే తగిన పరిష్కారం దొరుకుతుందని కూడా చెప్పారు. ఆ మాట ఆవిడకు వాళ్లత్తగారు.. వాళ్లత్తగారికి ఆవిడ అత్తగారు అలా చెప్పుకుంటూ వచ్చారుట'

'నా బోటి వాళ్లు కాళ్లకు అడ్డమని భోషాణం పెట్టని పక్కన పడేస్తారని అదో సెంటిమెంటు లాక్ కాకపోతే అందులో అల్లా ఉద్దీన్ అద్భుత దీపం ఉందా.. లేకపోతే లంకెబిందులు పెడ తారా.. ఒక వేళ ఉన్నా ఇప్పటి దాకా వాటిని ఉండనిస్తారా...

'మన ఊళ్లలో



లంకంత కొంపలు.. గాదె లు... గాడి పొయ్యి లు.. గంగాళాలు.. రుబ్బురోళ్లు. తిరగళ్లు.. పందిరి మంచాలు... ఎన్నైనా ఎక్కడైనా పెట్టుకోవచ్చు. ఇక ఇక్కడంటారా... లక్కపిడతల్లాంటి గదులు, మనం మసలడానికే సరిపోవు ఈ డబుల్ బెడ్ రూం ఫ్లాట్లు సద్దిందే సద్ది.. ఏమని చెప్పని నా పాట్లు.. ఫీట్లు... కాంతం నాకు తెలియక అడుగుతాను. దీనినేమైనా సమస్యంటారా చెప్పు. భూతద్దంలో చూసి కంగారు పడటం తప్పు.

మీరు చెప్పింది నిజమే, దీని విషయం పక్కన పెట్టండి. పిల్ల పెళ్లి దగ్గరకొచ్చింది. పెళ్లివారు కట్నకానుకలు వద్దన్నారు. సరే పెళ్లైనా ఘనం గా చెయ్యాలి కదండి, కనిష్టంలో కనిష్టంగా ఐదారు లకారాలు. వాడిని మెడికల్ కాలేజీలో జాయిన్ చెయ్యాలంటే ఇంకో ఐదు. మొత్తం పది. ఆ విషయం ఆలోచించరని కాదు. కానీ రెంటికీ నెల రోజులే వ్యవధి వుంది. ఒక వేళ సమయానికి సొమ్ము సర్దుబాటు కాకపోతే వా ళ్లిద్దరి భవిష్యత్ ఏమవుతుందోనని నా బెంగ. తలచుకుంటేనే భయంగా ఉందండి.

'కాంతం గాభరా పడకే. అన్నిటికీ ఆ దేవుడే ఉన్నాడు. మన ప్రయత్నాలు మనం చేస్తున్నాం. ఇంక వాళ్ల అదృష్టం ఎలా వుంటే అలా జరుగుతుంది. ఆఫీస్‌కి వెళ్లివస్తాను.

అనవసరంగా మనసు పాడు చేసుకోకు. అలాగే నిన్ను అమితంగా ఇబ్బంది పెట్టే ఆ భోషాణం పెట్టె కూడా బేరానికి పెడతాను. పావలానో బేడానో రాకపోదు.

పిల్లలా ఈడొచ్చిన పిల్లలు. వాళ్లతో ఏ బాధ పంచుకోలేదు. ఎవరితోనైనా చెప్పుకుందా మంటే లోకువైపోతామేమోనని భయం. పం చుకుంటేనే బాధ తగ్గుతుంది. ఆనందం పెరు గుతుంది. ఆత్మీయులు అనుకునే వాళ్లు చెప్పు కోడానికే తప్ప.. మనసు విప్పి మాట చెప్పుకో డానికి కనబడటం లేదు. అయినా ఎవరి బాధలు వాళ్లవి. మన కష్టాలు వినే తీరిక మాత్రం ఎవరికి ఉంది. కట్టుకున్న వాడికి చెప్పినా చెప్పకున్నా ఒకటే. కాంతానికి మనసంతా దిగులుగా ఉంది. ఏ పనీ చెయ్య బుద్ధి కావడం లేదు. అందరూ ఉన్న ఒంటరిలా.. అన్నీ ఉండి ఏమీ లేని దానిలా.. అందరూ ఎప్పుడో అప్పుడు ఎదుర్కొనే స్థితే అది. డాక్టర్ల పరిభాషలో డీప్ డిప్రెషన్ అనొచ్చు.

వరదలో కొట్టుకుపోయేవాడికి శవం కూడా ఆసరా అవుతుంది. ప్రాణాన్ని గట్టెక్కిస్తుంది. అలా ఉంది కాంతం పరిస్థితి. ఆ క్షణం వరకు అడ్డంగా ఉన్న 'భోషాణం పెట్టె' దగ్గరకు వెళ్లింది. ఆ పెట్టె గోళ్లెంకు తాళం వేసి దానికి తెల్ల చీర పీలికతో చుట్టి దానికి కొవ్వొత్తి మైనంతో సీల్ వేసినట్లుంది.

చేతులు సన్నగా వణుకుతున్నాయి.. జాగ్రత్తగా విప్పింది. తాళం వేసి లేదు. అంతక ముందు వాళ్లెవరో తాళం తగిల్చి దగ్గరగా పెట్టి చీర పీలికతో చుట్టినట్లున్నారు. పెట్టె మూత తెరవాలంటే ఒకింత ఉత్కంఠ. కించిత్ ఉద్వేగం.. చివరకు తెగించి మూత తెరిచింది.

ఒకసారిగా చెప్పలేనంత ఆశ్చర్యం.. చెప్పలేనంత ధైర్యం.. అనిర్వచనీయమైన ఆనందం.. అనుభవైకవేద్యమైన ఓదార్పు.. కొండంత అండ కొంగు బంగారమైంది. అత్తగారికి.. ఆ ముందు తరాల వారికి మనసులోనే జోహార్లు అర్పించింది వారి ముందు చూపుకి. కళ్లనిండా ఉద్వేగాల ఫలితంగా అసంకల్పితంగా ఉబికిన కన్నీళ్లు. భోషాణం పెట్టెలో వంగి అపురూపంగా తీసు కుంది. హృదయానికి గట్టిగా అద్దుకుంది. త న్మయత్వంలో కాసేపు తడిసింది. ఎర్రరంగు క్యాలికో బైండింగ్ చేసిన 'భగవద్గీత' అది. వావిళ్ల రామశాస్త్రులు అండ్ సన్స్ ముద్రణాలయంలో 1920లో ప్రచురించిన పుస్తకం అది.

'భగవద్గీత' యుద్ధ రంగంలో అర్జునుడికి కృ ష్ణుడు బోధించిన బోధ అనుకుంటే పొర పాటే. యుగయుగాలకు సమస్త మానవాళికి ఉపయోగపడే అరుదైన జీవన సారం. భగవంతుడు మనకు అందించిన ఒక వరం మాత్రమే కాదు సర్వం.

కాంతానికి వెయ్యేనుగుల బలం వచ్చింది. అప్పటి వరకు ఉన్న భయాలు.. ఆందోళనలు పటాపంచలయ్యాయి.

'భోషాణం పెట్టె'లో పూర్వీకులు దాచిన గుప్త నిధి 'భగవద్గీత'.. ఆ నిధి తవ్వుకునేవాళ్లకు తవ్వుకున్నంత.. తోడుకునేవాళ్లకు తోడుకున్నంత వాడుకునేవాళ్లకు వాడుకున్నంత..

కాంతానికి సాక్షాత్తు కృష్ణభగవానుడి సాక్షాత్కా రం అయినట్లు ఉంది. మనసంతా వర్ణించలే నంత హాయి...

'ఏవోయ్ కాంతం.. రెండు శుభవార్తలే.. ఒకటి డబ్బంతా సర్దుబాటయ్యింది. రెండు భోషాణం పెట్టె కూడా రేపొద్దున వచ్చి తీసు కెళ్తానన్నాడు పాత సామన్ల వాడు'

'ఒక్కపని కూడా ఉపయోగపడేది చెయ్యరు కదా.. ఆ భోషాణం పెట్టె మీకేం అడ్డొచ్చిం దండి.. అది అమ్మాలంటే మీ తెలివే కావా లండి.. నేను అమ్మలేను?'

'కాంతం పొద్దునే అంత రాద్ధాంతం చేసేవు కదే.. భోషాణం పెట్టె గురించి'

'అది పక్కన పెట్టండి నాదో చిన్న కోరిక తీరు స్తారా.. మిమ్మల్ని అడగడమేంటి తీర్చి తీరాలి. అర్జంటుగా.. ఏం చేస్తారో నాకు తెలియదు కానీ ఒక భోషాణం పెట్టె కావాలి. అమ్మాయికి పెళ్లిలో కానుకగా ఇవ్వాలి'

'కాంతం ఇన్నాళ్ల నుంచి కలిసి కాపురం చేస్తు న్నా నీ ధోరణి నాకు అర్థం కావడం లేదే.. అయినా అడ్డం అడ్డం అని గోల చేసావు కదా.. ఇవ్వాలంటే ఇదే ఇచ్చేయచ్చు కదా..'

'ఆ మాత్రం నాకు కూడా తెలుసండి.. మన ఇంట్లోది మన కోడలుకు ఇవ్వద్దాండి'

నవ్వుతూ అంది కాంతం.

బిక్కమొహం వేస్తూ తన అలవాటు ప్రకారం న్యూస్ పేపర్లో దూరిపోయాడు సుబ్బారావు.

– కొవ్వలి రామకృష్ణ పరమహంస
మొబైల్ : 9553586090

## నిజం It's True CRIME STORY

# నేరగాళ్ళ తీరు

ఇద్దరు దోపిడీ దొంగలు జాన్, మున్నా వేర్వేరు బ్యారెక్‌లలో జైలు అధికారులు పెట్టినా పగలంతా కలిసే ఉంటూ తప్పించుకునే మార్గాలు అన్వేషిస్తుండేవారు. పూర్వంలా జైలు గోడలు దాటుకుని పోయేలా లేవు. పటిష్టంగా కోటల్లా ఉన్నాయి. రెండేళ్ళు జైలులో మగ్గాల్సిందేనని బాధపడుతుండేవారు. లోగడ చేసిన దోపిడీల్లో పదిలక్షలు ఒక ప్రయివేట్ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ తరువాత పోలీసులకు దొరికిపోయారు. పోలీసులు ఎంత హింసించినా ఒక్క నిజం పలికించలేకపోయారు. ఇద్దరు విడుదలయ్యాక ఆ డబ్బు పంచుకుందామనుకున్నారు. డిపాజిట్ పత్రాన్ని మురికివాడలో ఒక పాత పెంకుటిల్లు పెరటిలో ప్లాస్టిక్ డబ్బాలో వేసి పాతిపెట్టారు. ఒకరోజు మీడియా వారు వచ్చి జైలులో వీడియో తీసారు. కొందరు ఖైదీల ఇంటర్వ్యూలు తీసుకున్నారు. ఖైదీలంతా వారం రోజులపాటు టీవీలకు అతుక్కుని మరీ చే చూశారు. కానీ ఛానెల్‌లో ప్రసారం కాలేదు.

మున్నాకు ఎందుకో అనుమానం వేసింది. ఒక రోజు జాన్‌ను అడగ నే అడిగాడు. 'ఛానెల్ వాడు నిన్నూ నన్నూ ఎక్కువగా తీసాడు. మనం ఏదేదో వాగాం. ఇంతవరకూ ఏమీ ప్రసారం కాలేదు. మనం దాచిన పదిలక్షలకు కాళ్ళొస్తాయి అనిపిస్తోంది.'

'నీకు నాకు తప్పితే ఎవ్వరికీ తెలియదు.'

'నీ చరిత్ర మొత్తం దగాయే. మనతో మరో ఇద్దరుండేవారు. వారిని నీవు మోసం చేసావు. పైగా నాకంటే నీకే వారిద్దరూ స్నేహితులు. నువ్వు డబ్బుకు ఇచ్చే విలువ మనిషికి ఇవ్వవు. నీ గుణం నాకు తెలిసినంతగా వేరెవ్వరికీ తెలియదు. నీ పై అనుమానంగా ఉంది.'

'నీవు నిజాయితీపరుడివా? నేరాల్లో నిన్ను మించిన వారు లేరు. నీవు చేసిన దొంగతనాలకు నీ అన్నను బలిపెట్టి పోలీసులకు చిక్కేలా చేసి వాడిని జైలు పాలు చేసావు. నీవే తెలివిగా ఆ ఛానెల్ వాడిని పిలిపించించి ఏదో కుట్ర చేసినట్టున్నావు.'

'యస్ జాన్! నీవు నీ మాటల్లో విషయం చాలా వరకు చెప్పేసావు. నీవేదో ప్లాన్ చేసి రప్పించావన్నమాట. నీవెన్ని చేసినా ఆ పత్రం నువ్వు నేను సంతకాలు చేస్తేనే డబ్బు మనకి బ్యాంకు వారు ఇచ్చేది. గుర్తుంచుకో!' అని చెప్పి మున్నా బ్యారెక్‌లోకి వెళ్ళిపోయాడు.

ఆ మర్నాడు జాన్ తోటపని చేస్తూనే చెమటలు పోసి తెలివి తప్పిపోయాడు. అతడికి లోబీపి ఉంది చికిత్స అత్యవసరం అని జైలు డాక్టర్ చెప్పడంతో ఆసుపత్రికి తరలించారు జైలు సిబ్బంది. ఆసుపత్రిలో నాలుగురోజులున్నాడు. ఆ వెంటనే కోలుకొని తిరిగి జైలుకి వచ్చేసాడు.

మున్నా, జాన్ కలుసుకున్నారు. 'నీవు రోగమొచ్చి చికిత్స పొందాక చాలా హ్యాపీగా ఉన్నావు. ఏదో సాధించినట్టున్నావు.'

'నీకు రోగం చాలా పెద్ద రోగమే. అదే అనుమానం రోగం. నీకేం చెప్పినా వినేట్టు లేవు. మరి నేనెందుకు నీకు నమ్మేట్లు చెప్పాలి' అని జాన్ కోపంగా వెళ్ళిపోయాడు.

మున్నా ఆలోచనలో పడ్డాడు. ఆ నెలలో ఒక లాయర్ వచ్చి ఖైదీల స్థితిగతులపై అధ్యయనం చేయడానికి వచ్చానని చెప్పాడు. తాను మున్నా, జాన్‌లలో ఒక్కరికి పెరోల్ వచ్చేలా చే యగలను అని చెప్పాడు. అందులో జాన్‌ను ఎంపిక చేసాడు. దాంతో మున్నా మరింత అనుమానంతో కాగిపోయాడు. ఏదో జరగరానిది జరుగుతోంది. జాన్ చాలా ప్రమాదకరం గా వ్యవహరిస్తున్నాడు అని ఒక నిర్ణయానికి వచ్చాడు.

ఆ వారమే మున్నా కూడా ఉన్నట్టుండి ఉదయం బైండింగ్ వర్కు చేస్తూ తెలివితప్పి పడిపోయాడు. ఆసుపత్రికి రిఫర్ చేసాడు జైలు డాక్టర్. అక్కడ వారం రోజులు ఉన్న తరువాత తిరిగి జైలుకు వచ్చేసాడు. ఆ మరుసటి రోజు మరో లాయర్ వచ్చి మున్నాను కలుసుకుని మీ కేసులో ఎలాంటి రికవరీ లేదు. అయినా మీరు శిక్ష అనుభవిస్తున్నారు. మీ కోసం ఎగువ కోర్టులో సవాల్ చేసి కేసు వేస్తాను అని చెప్పి వెళ్ళిపోయాడు. దాంతో జాన్‌కు అనుమానం తొలిసారి మున్నాపై వచ్చింది. అప్పటికే మున్నా చాలా ఉల్లాసంగా కనుపించాడు.



జాన్ తట్టుకోలేక నిలదీసాడు. 'నీవు తెలివి తప్పినట్టు నటించి బయటకి పోయి ఏదేదో చేసుకుని వచ్చావు. ఆ లాయర్ ఎవడో వచ్చి నీ కోసం కేసు చేస్తానన్నాడు. ఏమిటిదంతా నావు ఆ లాయర్‌ని ఏ రేటుకు కుదుర్చుకున్నావు.'

'రేయ్ జాన్! నీవు లోగడ చేసినవన్నీ నేను చేసాను.'

'అంటే ఆ డబ్బును నువ్వు విత్‌డ్రా చేసావా?' జాన్ భయంగా అడిగాడు.

'నువ్వు పాతి పెట్టిన డిపాజిట్ పత్రాన్ని తీసి ఎలా విత్‌డ్రా చేసావో తెలుసు. ఒక ఛానెల్ పేరు చెప్పి మన ఫోటోలు తీసాడు కదా. వాడు నీ మనిషి అని తెలుసుకున్నాను. వాడు నా ఫోటో చూసి ఒకడ్ని నాలా తయారు చేసాడు. నువ్వు రోగమని బయటికి వెళ్ళిన వెంటనే నీవు నా డూప్‌ను పట్టుకుని పోయి విత్‌డ్రా చేసావు. ఆ డబ్బులో ఒక లక్ష నీవు నీకు సహకరించినవారికి ఇచ్చేసి మిగిలినది వేరే బ్యాంకులో వేసావు. నేను నీవు చేసినట్టే నీ డూప్‌ను తయారు చేసి వాడితో కలిసి వెళ్ళి విత్‌డ్రా చేసాను. నేనో లక్ష వరకూ నాకు సహకరించినవారికి ఇచ్చేసాను' చెప్పి పకపకమని నవ్వాడు.

జాన్ తట్టుకోలేకపోయాడు. పక్కనే ఉన్న సుత్తితో మున్నా తలమీద కొట్టాడు. ఆ దెబ్బకు నెత్తురు చిమ్మింది. ఆ వెంటనే తానో సుత్తి అందుకుని జాన్ ముఖంపై కొట్టాడు. అతడి ముక్కులొట్టపోయి నేల మీద పడ్డాడు. ఇద్దరిని జైలు సిబ్బంది ఆసుపత్రికి పంపారు. అక్కడ పదిరోజుల్లో కోలుకున్నారు. అప్పుడు వారికి పోలీసులు కొన్ని ప్రశ్నలు వేశారు. అవి వింటూనే తారెత్తిపోయారు.

ఒక ఇనస్పెక్టర్ తాను ఎలా ఇద్దరినీ ట్రాప్‌లోకి లాగిందీ చెప్పాడు. మీ ఇద్దరూ ఎంతగా హింసించి నా నోరు మెదపలేదు. దాంతో కేసును కోర్టులో నిలపడంలో వేరే కారణాలు చూపించాం. మీకు రెండేళ్ళ శిక్ష పడింది. ఎలాగైనా మీరు దోచిన లక్షలు రాబట్టాలని మీ ఇద్దరిని ఒకరికి తెలియకుండా మరొకరికి లోగడ మీ వద్ద పనిచేసే గూండాలను మీకు విజిటర్స్ అవర్సులో కలిసేలా చేసాం. మీ ఇద్దరూ ఒకరికి తెలియకుండా ఒకరు మోసానికి దిగారు. మీ ప్లాన్‌లను మేము బయటి నుంచి అమలు జరిగేలా చేసాం. పెంకుటింటిలో దాచిన డిపాజిట్ పత్రాన్ని జాన్ ఆసుపత్రి నుంచి నేరుగా వెళ్ళి తెచ్చాడు. మున్నాలా ఒక గూండాను తయారు చేసి ఇద్దరూ కలిసి బ్యాంకుకు పోయి విత్‌డ్రా చేయాలని చూసారు. బ్యాంకులో అడ్డంకి లేకుండా మేము ఆ డబ్బును ఏర్పాటు చేసాం. జాన్ వేరే బ్యాంకులో తన పేరుతో జమ చేసుకున్నాడు. ఇదంతా మున్నాకు ఒక గూండా ద్వారా తెలియపరిచి అక్కడ విత్‌డ్రాయల్‌కు మున్నా వెళ్ళేలా చేసాం. అక్కడ డబ్బు ఏర్పాటు చేసాం. లేకుంటే బ్యాంకులో విత్‌డ్రాయల్ జరగనే జరగదు. మీరు ఫోర్జరీ సంతకాలు పెట్టలేకపోయారు. డబ్బు ఎక్కడికీ పోలేదు. మీరు వేసిన తొలి బ్యాంకులోనే ఉంది. మీరు ఇద్దరు కలిసి అసలు డబ్బును విత్ డ్రా చేస్తే సరిపోతుంది. చూసారా పోలీసుల వల ఎలా మెడకు పడిందో' అని పోలీసులు ఇద్దరికీ చెప్పి భుజం తట్టారు.

జాన్, మున్నాలు ఒకరినొకరు చూసుకోవడానికి సిగ్గు పడ్డారు.

– యర్నాగుల సుధాకరరావు
సెల్: 9985265313

# సంఖ్యాలజీ

నా పేరు ఎన్. విక్రమ్. పుట్టిన తేది. 2-03-1974. జీవితంలో పూర్తి అభివృద్ధి లేదు. ఆర్థికంగా అభివృద్ధి లేదు. సలహా ఇవ్వగలరు.

– విక్రమ్, హైదరాబాదు

విక్రమ్ అనే మీ పేరులో సంఖ్యాశాస్త్రం ప్రకారం 16వ నంబరు వస్తుంది. దీని ప్రభావం వలన ఆర్థిక, ఆరోగ్య మరియు కుటుంబ సమస్యలు వస్తుంటాయి. మీరు మీ పేరుని VICKRAM గా మార్చుకొని రోజుకి 19 సార్లు 19 రోజులు 7 కోర్సులు వ్రాయండి. అంతా మంచి జరుగుతుంది.
అదృష్ట సంఖ్యలు: 7, 1,5
లక్కీ స్టోన్: Yellow sapphire
ఇంటిపేరు కూడా వాడవచ్చును.

★★★

నా పేరు సి. తారానాథ్. పుట్టిన తేది. 01-03-1983. పేరులో మార్పుని సూచించండి.

– తారానాథ్, కర్నూలు.

తారానాథ్ అనే మీ పేరులో 29వ నంబరు వస్తుంది. ఈ నంబరు ప్రభావం వలన అభివృద్ధి ఉండదు. మెంటల్ టెన్షన్ ఉంటుంది. ఒక సమస్య తరువాత మరొకటి వస్తూనే ఉంటుంది. మీరు మీ పేరుని TARRANATH గా మార్చుకొని రోజు 38 సార్లు 38 రోజులు 5 కోర్సులు వ్రాయండి.
అదృష్ట సంఖ్యలు: 9,7,2
లక్కీ స్టోన్: Moonstone
ఇంటిపేరు కూడా వాడవచ్చును.

★★★

నా పేరు ఎల్. లక్ష్మీనారాయణ. పుట్టిన తేది. 10-07-1978. పేరులో మార్పుని సూచించండి.

– లక్ష్మీనారాయణ, ఒంగోలు

ఎల్. లక్ష్మీనారాయణ అనే మీ పేరులో 16 అక్షరాలు ఉన్నాయి. దీని ప్రభావం వలన జీవితంలో పైకి ఎదిగి నేలకు రావలసి ఉంటుంది. లక్ష్మీనారాయణ అనే మీ పేరులో సంఖ్యాశాస్త్రం ప్రకారం 36వ నంబరు వస్తుంది. ఇందులో 6 vowels మరియు 30 consonants ఉన్నాయి
6 = రాక్షసుల గురువు
30 = 3 = దేవతల గురువు
దీని ప్రభావం వలన ఆర్థిక సమస్యలు, కటుంబ సమస్యలు, వేధిస్తుంటాయి.

L<u>a</u>kshm<u>i</u> N<u>a</u>r<u>a</u>y<u>a</u>n<u>a</u> = 36
6 vowels
30 consonants

మీరు మీ పేరుని LAKSHMII NARAYANAA గా మార్చుకొని రోజు 38 సార్లు 38 రోజులు 5 కోర్సులు వ్రాయండి.
అదృష్ట సంఖ్యలు: 8,2,5
లక్కీ స్టోన్: Moonstone
ఇంటిపేరు కూడా వాడవచ్చును.

★★★

నా పేరు S.A.Kareem. Kareem అని పిలుస్తారు. భవిష్యత్తులో ఆర్థికంగా, ఇతరత్రా అభివృద్ధి సూచనలేమైనా ఉన్నాయా? ఏమైనా రెమెడీ చెప్పండి. పేరు మాత్రం ఏదైనా అవసరమా?

– S.A.Kareem, Tenali

Kareem అని పిలిచే పేరులో 6X1 నంబర్లున్నవి. వీటిని విధ్వంసకర జంట అని పిలుస్తారు. అందువలన వ్యతిరేక ఫలితాలు. మీ పేరును Karem అని 14సార్లు రాయండి. 14 రోజులు రాయండి. అలా పది పర్యాయాలు చేయండి.
లక్కీ డేట్స్: 5,3, 5,14,23, 3,12,21,30
లక్కీ కలర్స్: ఎల్లో, బ్లూ, సిమెంట్

★★★

నా పేరు AKKAPALLI PREM-SAGAR. ముద్దు పేరు GOPI. నన్నందరూ Prem, Sagar, Gopi అంటూ ఒక్కొక్కరు ఒక్కక్కలా fix అయి పిలుస్తున్నారు. నేను ఏ పని చేసినా పట్టుదలతో చేస్తాను. అయినా నా టాలెంట్‌ను ఎవరూ గుర్తించడం లేదు. నాకు అన్నీ కష్టాలే అందుకే సంఖ్యాశాస్త్ర పరంగా నా పేరులో ఏదైనా మార్పులు అవసరమా తెలియజేయగలరు.

– A.Prem sagar, Karimnagar

'GOPI' అని పిలిపించుకోరాదు. ఏ పేరుపడితే ఆ పేరుతో పిలిపించుకోరాదు. అన్న పేరులో 296 అనే unlucky number కలదు. అందువలన వ్యతిరేక ఫలితాలు. A.Prem sagarr అని 32సార్లు రాయండి. 32 రోజులు రాయండి. ఇలా 5 కోర్సులు చేయాలి.
లక్కీ నెంబర్స్: 2,5,8, 11,
లక్కీ కలర్స్: బ్లూ, సిమెంట్, బ్లాక్
లక్కీ స్టోన్స్: Moon stone, 3crts
(కుడిచేతి చూపుడు వేలికి వెండి లేదా బంగారంలో వేసుకొని)

## సమస్యల పరిష్కారంలో అందెవేసిన చెయ్యి



కాంగ్రెస్ పార్టీలో మేధావిగా, సమస్యల పరిష్కారాన్ని అవలీలగా చేసే వ్యక్తిగా,సీనియర్ నేతగా గౌరవాన్ని అందుకుంటున్న వ్యక్తి ప్రణబ్ ముఖర్జీ. తన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులను అలంకరించి వాటిని సమర్థవంతంగా నిర్వహించారు. ఆర్థిక మం త్రిగా ఆరుసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత ఆయనది. గత శుక్రవారం ఆయన వరుసగా రెండవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అన్ని వర్గాలనూ సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారు. ప్రణబ్ ముఖర్జీ 1935, డిసెంబర్ 11వ తేదీన జన్మించారు. 11వ తేదీన పుట్టినవారు గొప్ప ఆలోచనలు కలిగి ఇతరులను ప్రభావితం చేయగలరు.

న్యూమరాలజీ ప్రకారం ఆయన డెస్టినీ నెంబర్ 5. ఈ డెస్టినీ నెంబరు కలవారు బహుముఖ ప్రజ్ఞాశాలురు. శీఘ్రంగా నిర్ణయాలు తీసుకునే వారు అవుతారు. ఇతరులను సమస్యలను సులభంగా పరిష్కరించగలగడం వీరి గొప్పతనం. హృదయంలో నిత్యయవ్వనం కలిగి ఉంటారు. జీవితంలో క్రమంగా ఎంతో ఎత్తుకు ఎదగగలరు. ఉదాహరణకు: Franklin D Roosevelt, Abraham Lincoln, Mark Twain. Pranab Mukherjee పేరులో 15 ఆల్ఫాబెట్స్ ఉన్నాయి. 55=1.. అంటే నాయకుడు.

అయితే సంఖ్యా శాస్త్రం ప్రకారం ఆయన తన పేరును ఈ క్రింది విధంగా మార్చుకున్నట్లయితే దేశానికి మరెంతో ఉపయోగపడగలుగుతారు.

Pranab Mukherje ఇందులో 14 ఆల్ఫాబెట్స్ ఉంటాయి.

**ఈయనకు అదృష్ట సంఖ్యలు:** 5,6.
**కలిసి వచ్చే తేదీలు:** 5,14,23,6,15, 24.
**అదృష్ట రత్నం:** ఎమరాల్డ్

Flat No.G3, Tulip Gardens, Plot No. 32C, Near: M.B.Corp (Image Hospitals), 3rd Right, Image Hospital Lane, MADHAPUR.
Cell: 9392426726
9703335056



పి.ఎస్.నెహ్రూ
న్యూమరాలజిస్ట్,

# లగ్న ఫలితాలు

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ – గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్– 8143383814
www.padmajaastro.com



మనం పుట్టిన సమయంలో ఉన్న నక్షత్రం, గ్రహ స్థితిని బట్టి మనం ఏ లగ్నంలో పుట్టామో తెలుస్తుంది. పన్నెండు రాశుల వలెనే పన్నెండు లగ్నాలు ఉన్నా యి. ప్రతి లగ్నానికీ ప్రత్యేక లక్షణాలు ఉంటాయి. ఒక వ్యక్తి పుట్టిన లగ్నాన్ని బట్టి వారి లక్షణాలను చాలా వరకూ చెప్పవచ్చు. ఈ వారం లగ్న లక్షణాలు ఏమిటో వివరంగా తెలుసుకుందా.



**1. మేషం:** మేషలగ్నం లో పుట్టిన వారికి విశేషమైన అభిమానం ఉంటుంది. గుణవంతుడు, కోపయుతుడు, మిత్ర విరోధి, ఇరులకు సఖుడు, పరాక్రమ లబ్ద విశేష కీర్తి కలవాడు, మిక్కిలి రోషం కలవాడు అవుతాడు. ఈ జాతకునకు శని, బుధ, శుక్రులు పాపులు, రవి, గురులు శుభులు. శని, గురు సంబంధం కలిసిన గురుడు శుభు డు కానేరడు. అట్లే శని కూడా శుభుడు కాదు. శని మారక గ్రహం.

**2. వృషభం:** వృషభ లగ్నంలో పుట్టిన వారు గుణవంతులు, ధనవంతులు, గురు భక్తి కలవారు, సమర ప్రియులు, ధైర్యశాలులు, శౌర్యవంతులు, ప్రియ భాషణం కలవారు, శాంత గుణం ప్రధానంగా కలవారు అవుతారు. ఈ జాతకునకు గురు, శుక్ర, చంద్రులు పాపులు అవుతారు. రవి, శనులు శుభులు. శని రాజయోగకారకుడు. గురునకు మారక లక్షణాలున్నాయి.




**3. మిథునము:** మిథున లగ్నంలో పుట్టిన వారు భోగశీలురు, వాచాలులు, సుగుణయుక్తులైన పుత్రులు కలవారు, ధనవంతులు, రాజాశ్రయం పొందువారు అవుతారు. ఈ జాతకునకు కుజ, గురువులు పాపులు. శు క్రు డు శుభుడు. శని, గురులు చేరినచో ఫలితమునివ్వరు.



**4. కర్కాటకము:** కర్కాటక లగ్నంలో పుట్టినవారు మృష్టాన్న భోజన ప్రియులు, సజ్జన సహవాసం చే యువారు, విన య వంతులు, జలక్రీడాసక్తుడు. సారగ్రాహి, ఉదారుడు అవుతారు. ఈ జాతకునకు శుక్ర, శని, బుధ, కు, గురులు పాపులు. కుజుడు రాజయోగకారకుడు, గురు, కుజులు రాజయోగాన్ని ఇస్తారు. శుక్రుడు మారకాన్ని కలిగిస్తాడు.




**5. సింహం:** ఈ లగ్నం లో పుట్టిన వ్యక్తి కృశమైన కడుపు కలవాడు, మంచి పరాక్రమశీలి, భోగవంతు లు, స్వల్ప సంతానం కలవారు, మిత భోజనం, అభిమానవంతులు అవుతారు. ఈ జాతకునికి శని, బుధ , శుక్రులు పాపులు. అంగారకుడు రాజయోగాన్నిస్తాడు. గురు, శుక్రులు కూడిన ఫలితమివ్వరు. కుజ, గురులు కూడిన శుభయోగమిస్తా రు. ఈ జాతకునకు బుధు డు మారకమునిచ్చును.



**6. కన్య:** ఈ లగ్నంలో పుట్టినవారు మన్మథ విలాస పరులు, కామకేళీతరంగదం డును, సుగుణజ్ఞాన సత్వకౌశల్యాది గుణయుక్తులు, ప్రసన్నత కలవారు, ధనశాలి, క్షీరసాగర కన్య నిరంతరానుగ్రహం పొందినవాడు (లక్ష్మీ ప్రసన్నుడు), మహదైశ్వర్యం పొందినవాడగును. ఈ జాతకునకు గురు, రవి, కుజులు పాపులు, శని, బుధులు శుభులు. శని రాజయోగమునిస్తాడు. చంద్ర, బుధులు కూడా యోగాన్నిస్తారు. గురుడు మారకమునకు కారకుడు.



**7. తుల:** తులా లగ్నం లో పుట్టిన వారు విశేష గుణములు కలవారు, ధనోపలబ్ధమగు వ్యాపారంలో అతి నైపుణి కలవారు, లక్ష్మీ ప్రసన్నులు, స్వకుల శ్రేష్ఠులు అవుతారు. ఈ జాతకునకు గురు, రవి, కుజులు పాపులు. శని, బుధులు శుభులు. శని రాజయోగాన్నిస్తాడు. చంద్ర బుధులు కూడా రాజయోగాన్నిస్తారు. గురుడు మారకాన్నిస్తాడు.



**8. వృశ్చికము:** ఈ లగ్నం లో పుట్టినవారు పరాక్రమశాలులు, ఆలోచనాపరులు, విచారణ చేసి సారం గ్రహించు వారు, పరిపూర్ణ విద్యా నైపుణ్యం కలవారు, పా పకార్యసక్తులు అవుతారు. ఈ జాతకునకు బుధ, శుక్ర, శనిలు పాపులు. గురుడు శుభుడు. రవి, చంద్రులు శుభయోగాన్నిస్తారు. బుధుడు ఈ జాతకానికి మారకగ్రహం.



**9. ధనస్సు:** ధనుర్లగ్నంలో పుట్టిన వారు బుద్ధిశాలులు, రా జసేవావిభులు, సత్య సంకల్పి సిద్ధులు, మిక్కిలి మనోహర రూపం కలవారు, సుగుణశా లి, శాస్త్రవేత్త , అస్త్రవిద్యా నిపుణులు అవుతా రు. ఈ జాతకులకు రవి, కుజులు శుభులు, శుక్రుడు పాపి, రవి, బుధులు రాజయోగకారకులు, శుక్రుడు మారకం చేయును.



**10: మకరం:** ఈ లగ్నం లో పుట్టిన వారు కఠిన దేహంకల వా రు. అతి మూర్ఖులు, బహు సంతతి పొందుతారు. మంచి చతురులు, అతి లుబ్ధత్వం కలవారు అవుతారు. ఈ జాతకులకు కుజ–గురు–చంద్రులు పాపులు. శుక్ర, బుధులు శుభులు. శు క్రుడు రాజయోగకారకుడు. శుక్రుడు, శని, బుధులతో కూడిన విశేష ఫలాన్ని ఇస్తాడు. ర వి మారకుడు కాదు. కుజుడు మారక గ్రహం.




11. కుంభం: ఈ లగ్నంలో పుట్టిన వారు చంచల మనస్కులూ, అతి కాములూ, ప్రకాశవంతమైన దేహం కలవారు, మంచివారితో స్నేహం చేయువారు, ధాన్యాదులు కలవారు, డాంబికులు అవుతారు. ఈ జాతకునకు కుజ– గురు– చంద్రులు పాపులు. శుక్రుడు శుభుడు. కుజుడు రాజయోగకారకుడు, మారకుడును కూడా అవుతాడు.



12. మీనం: ఈ లగ్నం లో పుట్టిన వారు సమర్ధులు, మితాహారులు, స్వల్ప కాములు, స్వర్ణ రత్నాదులందు అభిలాష కలవారు, మిక్కిలి వంచనాపరులు, అనేక విషయాలను గ్రహించు గ్రహణ శక్తియుక్తులు కలవారు అవుతారు. ఈ జాతకునకు రవి, శుక్రులు పాపులు. కుజ–చంద్రులు శుభులు. కుజ, గురులు రాజయోగాన్నిస్తారు. శని మారకగ్రహం.



ఈ లగ్న ఫలితాలు, గ్రహములు శుభములైన శుభ ఫలితాన్ని, పాపులు పాప ఫలితాన్ని ఇస్తారు.



# రాశి-వాసి

**06-03-2011 నుండి 12-03-2011**

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్‌: 8143383814,
www.padmajaastro.com




## మేషం
అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఈ వారం ప్రారంభంలో స్థిరమైన నిర్ణయాలు తీసుకొనలేరు. ఆది, సోమ వారములలో అనవసర ప్రయాణములు ముఖ్యమైన పనులు వాయిదాపడును. వృత్తిలో నూతన అవకాశములు వస్తాయి. రావలసిన ధనం అందుతుంది. సేవకుల నుండి సహకారం లభిస్తుంది. వృత్తిరీత్యా మీ క్రింద పని చేస్తున్న వారి సహకారంతో ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థికపరమైన చికాకులు తొలగుతాయి.




## వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

ఈ వారం మీరు తీసుకున్న నిర్ణయాలు వాయిదాపడతాయి. వృత్తిరీత్యా మీరు చేసిన మార్పుల వలన అభివృద్ధి వస్తుంది. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులు అభివృద్ధి కొరకు చేయు ప్రయత్నములు వాయిదాపడతాయి. మంగళ, బుధ వారాలలో అనవసర ప్రయాణములు మానసిక అశాంతి కలుగుతాయి. పిల్లల వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.




## మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈ వారం మనసుకు కష్టం కలిగించే సంఘటనలు జరుగుతాయి. అయినవారి నుండి అవమానములు పొందుతారు. విద్యార్థులు పరీక్షల యందు సంతృప్తికరమైన ఫలితాలు సాధిస్తారు. వృత్తిరీత్యా ఆదాయం పెరిగినప్పటికీ ఖర్చులు మరీ ఎక్కువ అగుట వలన అప్పులు చేయవలసి వస్తుంది వారం చివరిలో ప్రయత్నించే కార్యములు నాశనం అగుట, అనవసర ప్రయాణముల వలన కాలం, ధనం వృధా అగును.




## కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

ఈ వారం వృత్తిరీత్యా ఇబ్బందులు కష్టములు ఎదుర్కొంటారు. చేయవలసిన పనులు సకాలంలో పూరికావు. మాతృవర్గం వారి నుండి సహకారం లభిస్తుంది. ఉద్యోగస్తులకు స్థాన చలనం, వృత్తియందు అభివృద్ధి కలుగుతాయి. స్త్రీలకు ఉద్యోగప్రయత్నాలు ఫలిస్తాయి విద్యార్థులు పరీక్షలలో అనుకున్న ఫలితాలు సాధించలేదు. ఆడంబరమైన ఖర్చుల కొరకు ఋణం చేయవలసి వస్తుంది.




## సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈ వారం ఖర్చులు మరీ ఎక్కువగా ఉంటాయి. మాట జారుట వలన కుటుంబంలో అశాంతి కలహాలు వస్తాయి. బయట వారి పనులు నిర్వహిస్తూ సొంత వారిని అశ్రద్ధ చేస్తున్నారనే నిందవస్తుంది. తల్లి దండ్రుల నుండి దూషణకు గురి అవుతారు. వృత్తిరీత్యా ప్రయాణములు చేయవలసి వస్తుంది. ఆకాల భోజనం అధిక శ్రమవలన అనారోగ్యమునకు గురి అవుతారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు వింటారు.




## కన్య
ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

ఈ వారం వృత్తిరీత్యా అధికశ్రమ ఉంటుంది. ఇతరులు చేసిన తప్పులకు మీరు బాధ్యత వహించి అధికారుల నుండి దూషణకు గురి అవుతారు. వృత్తిరీత్యా రావలసిన అభివృద్ధి ఆగిపోతుంది. బయట స్త్రీలతో పరిచయం వలన పేరు ప్రతిష్టలకు భంగం కలుగుతుంది. కుటుంబ సభ్యుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. వైద్య ఖర్చులు ఎక్కువగా ఉంటాయి.




## తుల
(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఈ వారం స్థల లేదా గృహ మార్పులకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. దూర ప్రాంతంలో మంచి ఉద్యోగం లభిస్తుంది. కళా రంగంలో ఉన్నవారికి మంచి అవకాశాలు వస్తాయి. ఆర్థిక పరిస్థితిలో అభివృద్ధి వస్తుంది. ఆదాయం పెరిగినప్పటికీ అధిక ఖర్చుల వలన లాభం కనిపించదు. స్త్రీలకు చాలకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు వస్తాయి. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.




## వృశ్చికం
(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

ఈ వారం ప్రారంభంలో వృత్తిలో అభివృద్ధి వస్తుంది. గృహంలో నూతన వస్తువులు సమకూరుతాయి. మీది కాని ధనం మీకు లభిస్తుంది. దీర్ఘ కాలంగా మీకు రావలసిన ధనం లేదా స్థిరాస్థి మీకు లభిస్తుంది. మీ జీవిత భాగస్వామికి మంచి అభివృద్ధి అదృష్టం కలిసివస్తుంది. చాలాకాలంగా మీ మనసులో ఉన్న కోరికలు తీరుతాయి. తొందర పడి మాట జారుట వలన ఆత్మీయ బంధువులు దూరం అవుతారు.




## ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ వారం బంధుమిత్రుల నుండి అన్నదమ్ముల నుండి పూర్తి స్థాయి సహకారం లభిస్తుంది. వృత్తి యందు ఆదాయం లభిస్తుంది. వృత్తిలో మీరు చేయాలి అనుకున్న మార్పులు చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు స్థాన చలనం కలుగుతుంది. విద్యార్థులు పరీక్షల యందు మంచి ఫలితాలు సాధిస్తారు. నూతన వస్త్ర వాహన లాభం కలుగుతుంది. భార్య/భర్తకు అనారోగ్యం కలుగుతుంది. వాహన ప్రమాదాలు జరుగవచ్చు.




## మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ వారం చాలా శుభ ఫలితాలు కలుగుతాయి. కుటుంబంలో జరుగవలసిన శుభ కార్యముల గురించి చురుకుగా ఏర్పాట్లుచేస్తారు. అధికశ్రమ ఉంటుంది. ఋణాలు వసూలు అవుతాయి. కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు వృత్తిలో అభివృద్ధి. ఆదాయం పెరుగుతుంది. విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారు. స్త్రీలకు ఉద్యోగ ప్రయత్నములు ఫలిస్తాయి.




## కుంభం
(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఈ వారం కొన్ని అదనపు బాధ్యతలు స్వీకరించవలసి వస్తుంది. వృత్తిలో మార్పు తప్పనిసరిగా వస్తుంది. పరిశోధన రంగంలో ఉన్న వారికి విద్యార్థులకు మంచి గుర్తింపు వస్తుంది. నూతన విషయాలు తెలుసుకోవాలి అనే మీ ప్రయత్నం ఫలిస్తుంది. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది. కోర్టు సమస్యల నుండి పరిష్కారం లభిస్తుంది. మీకు దూరం అయిన వారు తిరిగి మిమ్మల్ని కలుసుకుంటారు.




## మీనం
(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

ఈ వారం ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. అయినవారి నుండి మాట పడవలసి వస్తుంది. భార్య లేదా భర్త ఆరోగ్యం కొరకు వైద్యులను సంప్రదించవలసి వస్తుంది. వైద్య ఖర్చుల కొరకు ఋణములు చేయవలసి వస్తుంది. వృత్తిలో అభివృద్ధికి మీరు చేస్తున్న ప్రయత్నాలు వాయిదా పడతాయి. వృత్తిరీత్యా చెడ్డ వ్యక్తుల చేతిలో మోసపోతారు.

# ఆరోగ్యమైన కుటుంబం..!

ఆరోగ్యవంతమైన కుటుంబాన్ని పొందడం అనేది పెద్ద కష్టమైన పని ఏమీ కాదు. ఇందుకు ప్రశాంతంగా వుండే వాతావరణాన్ని ఇంట్లో కల్పించుకోవాలి. అనుకూల ప్రభావాలను కల్పించే విషయాల పట్ల అవగాహన కలిగించుకోవాలి. కనీస వాస్తు పరిజ్ఞానం కలిగి వుండాలి.

ఆరోగ్యాన్ని కలిగి వుండటం అనేది సంపదను సృష్టించేందుకు కావలసిన మొదటి అంశం. ఇది చుట్టూ వుండే వాతావరణం మీద ఆధారపడి వుంటుంది. వీటన్నిటినీ సమన్వయం చేసుకుని జీవితాన్ని, వ్యాపారాన్ని రెంటిని పెంపొందించుకోవాలనుకుంటే ముందుగా ఇల్లు, పని చేసే చోటు రెండూ వాస్తు అనుకూలంగా వుండాలి.

## క్షీణిస్తున్న శక్తి...

చెడు అలవాట్లు, అస్తవ్యస్త జీవన విధానం ఇంకా అనేక కారణాలతో మనిషి శక్తి క్షీణిస్తోంది. ఇందుకు ఇంటి వాతావరణం కూడా ఒక కారణం. ఇంటిలో గనుక అనవసర వస్తువులు తగ్గితే మంచి వాతావరణం వుంటుంది. ఇల్లు నిండిపోయినట్లు వుండటం వల్ల మన శ్యాంతి లోపిస్తుంది. మూసుకుపోయినట్లు, స్థలం లేకుండా చిందర వందరగా వున్న వాతావరణంలో హాయిగా గడపటం అనేది



సాధ్యం కాదు. దీన్ని నివారించేందుకు, శక్తి క్షీణించకుండా వుండేందుకు వాస్తులో ఎన్నో రకాల సూచనలు వున్నాయి.

## మంచి రంగులు

వ్యక్తి ప్రవర్తనకు, నడవడికకు, మానసిక స్థితికి రంగుల ప్రభావం చాలా ఎక్కువగా వుంటుంది. ప్రతి ఒక్క రంగుకు దాని దాని రంగును బట్టి ఎన్నో అనుకూల ప్రభావాలను, ప్రతికూల ప్రభావాలను, శక్తిని కలిగి వుంటాయి. కేవలం మనసు, మెదడుపై ప్రభావం చూపడమే కాదు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతాయి. ఇంటి గోడలకు గనుక ముదురు రంగును వుపయోగించి వుంటే ఒత్తిడి, అనారోగ్య సమస్యలు, జలుబు వంటి సమస్యలు ఎప్పుడూ బాధపెడుతుంటాయి.

## ప్రశాంతతనిచ్చే వెలుగు..

వెలుగు అనేది వాస్తులో చాలా ముఖ్యమైన అంశం. కల్పితం లేదా సహజసిద్ధంగా ప్రసరించేది ఏది అయినా సరే

**ఆరోగ్యంగా వుండటమే అత్యంత విలువైన ఐశ్వర్యాన్ని కలిగివుండటం. అటువంటి ఐశ్వర్యాన్ని కలిగి వున్న వారే నిజమైన ధనవంతులు. అందుకే అన్నిటికన్నా ముఖ్యంగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి. కుటుబమంతా ఆరోగ్యంగా వుండేందుకు సరైన చర్యలు చేపట్టాలి.**

వాస్తులో వెలుగు పాత్ర చాలా ముఖ్యం. కుటుంబ వాతావరణాన్ని, ఆరోగ్య స్థితిని నిర్ణయించడంలో దీని పాత్ర చాలా ఎక్కువ. ఒత్తిడిని దూరం చేస్తుంది. విశ్రాంతిని కలిగిస్తుంది. ఇక వెలుగు తక్కువగా వుండే గదుల్లో గడిపే వారికి ఒత్తిడి ఎక్కువగా వుంటుంది. కళ్ల సంబంధిత వ్యాధులు చుట్టుముడతాయి. అందుకే ఎంత సంతోషంగా.. ఆనందంగా.. ఆరోగ్యంగా వుండాలంటే అంత వెలుతురు ప్రసరించేలా చూసుకోవాలి.

## ఆరోగ్యాన్నిచ్చే దిశలు...

మంచి ఆరోగ్యాన్ని కలిగించాలంటే ముందుగా తూర్పు దిశవైపు శ్రద్ధ పెట్టాలి. సూర్యునికి నిలయమైన దిశ అది. ఎంతో అనుకూలమైన శక్తి ప్రభావం వుంటుంది. వైపు గనుక స్నానాల గది, టాయిలెట్, లేదా స్టోర్ రూం వంటే గనుక చాలా నీటుగా వుంచాలి. ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలి. అందుకు ఉప్పును కూడా ఉపయోగించొచ్చు. సూర్యుని పెయింటింగ్ లేదా అటువంటి రంగుల్లో వున్నవి ఏర్పాటు చేసుకుంటే వ్యతిరేక భావనలను అవి నిరోధిస్తారు. ఇంట్లో మరో ముఖ్యమైన స్థానం పడకగది. అందుకే ఇది ఎప్పుడూ అనుకూల స్థానం వైపు వుండేలా చూసుకోవాలి. బాత్‌రూం లేదా టాయిలెట్ నుండి బయటకు వచ్చే మార్గం వుంటే ఎప్పటి కప్పుడు శుభ్రంగా వుండాలి. రోజూ క్లీన్ చేసుకోవాలి. వీలైనంత శుభ్రంగా వుండాలి.

## నిద్రలేమితే బాధపడుతుంటే...

పడక గదికి సంబంధించిన వాతావరణాన్ని ఓ సారి చెక్ చేసుకోవాలి. రాత్రి హాయిగా నిద్రపోయేందుకు సరిపడిన ఏర్పాట్లు చేసుకోవాలి. బెడ్ రూంలో నిద్రలేమికి కారణం ఒకటి కన్నా ఎక్కువగా అద్దాలు వుండటం, లేదా రంగులు వుండటం కూడా కారణం కావచ్చు. కాబట్టి ముందుగా వాటిని తొలగించుకోవాలి. ఎక్కువగా నిశబ్దం, చీకటి వుండటం ఇది శక్తి క్షీణతకు సూచిస్తుంది. కాబట్టి ఈ వాతారణం నుండి బయట పడాలి. బెడ్ కింద ఏదైనా లోహపు వస్తువులు పెట్టడం వంటివి చేయరాదు.



## ఇవన్నీ ఎంతో మేలు..

వాస్తు ప్రకారం కొన్ని రకాల గుర్తులు, వస్తువులు అనేవి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. సూర్యుడు, ఎలుగుబంటి, వెదురు చెట్లు, క్రిస్టల్స్, ఫౌంటెన్ వంటి వన్నీ వీటిలో ఎంతో ముఖ్యం. ఆరోగ్యానికి సంబంధించి కూడా కొన్ని చిత్రాలు ఎంతో మంచి ప్రభావాన్ని చూపుతాయి. కొందరు చేపల తొట్టిని ఏర్పాటు చేసు కుంటారు. లేదా వాటర్ ఫౌంటెన్, డెకరేషన్ వస్తువులను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. అలాగే



మురికి నీరు బయటికి వెళ్ళే దిశ లేదా నిలవ వుండే స్థానాలు అనారోగ్యానికి దారి తీస్తాయి. జీవ శక్తిని నశింపజేస్తాయి. ఆర్థికంగానూ నష్టం కలిగిస్తాయి. ఇంకా మంచి ఫలితాలు పొం దాలనుకుంటే నిపుణుల సలహాలను అడిగితీసుకోవాలి.

# భళారే చిత్రం

















## ఒకరికొకరు

చెలిమి చేస్తే ప్రాణమిస్తాం...
చెంతకొస్తే ఆదరిస్తాం...
జాతివైరం మాకు నేరం...జావళీలే పాడుకుంటాం...
అందమైన జంతులోకం...హద్దులెరుగని మూగప్రాణం...
మనుషుల కన్నా మేమే నయం...
ప్రత్యేకవాదం నిషిద్ధం...
ఎవరికెవరం భయపడం...
ఎప్పుడైనా మేమొకరికొకరం...

## ఫోటో కామెంట్



### జిమ్ డాగ్... మిలియనీర్

రిమ్...జిమ్ రిమ్...
జిమ్ సిక్స్‌ప్యాక్ డాగ్
పర్సనాలిటీలో ఎప్పు
డూ కింగ్ కాంగ్...
పాడుకుంటోంది ...
రిథమిక్ సాంగ్
ప్రత్యేకతలో ఎప్పుడూ
సంథింగ్...సంథింగ్...

– పి.సతీష్‌కుమార్,
బోరబండ

గతవారం ఫోటోకు కామెంట్



మా చిరునామా:
**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com
(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

# సూర్య ఆదివారం

sunday@suryaa.com 13 మార్చి 2011






# తండ్రి అడుగుజాడల్లో...



సినిమా రంగంలో వారసులుగా పిల్లలు ప్రవేశించడం చూస్తూనే ఉన్నాం. అయితే ప్రముఖ హిందీ నటుడు శక్తి కపూర్ కుమారుడు మాత్రం కాస్తంత వెరైటీగా సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. తన తండ్రి నటించిన హిట్ చిత్రం 'సత్తే పె సత్తా' రీమేక్‌లో తన తండ్రి ధరించిన పాత్రనే సిద్ధాంత్ చేస్తున్నాడు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ వారి చిత్రంతో సిద్ధాంత్ బాలీవుడ్ రంగ ప్రవేశం చేస్తున్నాడని వదంతులు వచ్చినప్పటికీ అతడు మాత్రం అష్టవినాయక్, సంజయ్‌దత్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న సత్తే పె సత్తాతో తన సత్తాను చాటుకోనున్నాడు. అయితే ఒక విషయం ఈ చిత్రాన్ని యథాతథంగా తీయడం లేదుట. కాలానికి తగ్గట్టుగా అందులో మార్పులు చేస్తున్నారు. అయితే సిద్ధాంత్ ధరించబోయే పాత్ర ప్రాథమికంగా తన తండ్రి పోషించినదే. సత్తే పె సత్తా ఒరిజినల్ సినిమాలో అమితాబ్ ఆరుగురు సోదరులలో ఒకరిగా శక్తి నటించారు. రౌడీతనం ఉన్న వ్యక్తిగా శక్తి నటించాడు. రీమేక్ నిర్మాతలు శక్తి పాత్ర కోసం నటులను వెతుకుతుండగా ఎవరో సిద్ధాంత్ పేరు ప్రస్తావించారుట. ఇంతకీ ఈ చిత్రంలో అమితాబ్ పాత్రను ఎవరు పోషించబోతున్నారో తెలుసా? సంజయ్‌దత్! అసలు ఆ సినిమాకు మాతృక 1954లో హాలీవుడ్ హిట్ చిత్రం 'బ్రైడ్స్ ఫర్ సెవెన్ బ్రదర్స్' చిత్రం.

# బాలీవుడ్‌లో కేండిస్ బౌచర్

## ఈ వారం తారలు



బాలీవుడ్‌ను, బుల్లితెరను కూడా పాశ్చాత్య సుందరులు ముంచెత్తుతున్నారు. తాజాగా వారి జాబితాలోకి చేరుతోంది ప్లేబాయ్ కవర్ గర్ల్ కేండిస్ బౌచర్. డైరెక్టర్ ప్రశాంత చద్దా నిర్మిస్తున్న 'ఆజాన్' సినిమాలో ఆమె శాండ్ ఆర్టిస్ట్‌గా నటిస్తోంది. ఈ చిత్ర కథాంశం అంతర్జాతీయ గూఢచర్యం చుట్టూ తిరుగుతుంది. క్రిమి యుద్ధం (బయోలాజికల్ వార్‌ఫేర్) నుంచి తన దేశాన్ని కాపాడేందుకు శత్రుదేశంలోకి ప్రవేశించిన ఇన్‌ఫార్మర్ గురించిన సినిమా 'ఆజాన్.' బాలీవుడ్ సినిమా చేయాలని తాను ఎప్పుడూ ఊహల్లో కూడా అనుకోలేదని, కానీ ఇప్పుడు మాత్రం ఆ సినిమా ప్రీమియర్ ప్రదర్శన కోసం ఎదురు చూస్తున్నానని ఆమె చెప్పారు. 'మీ దేశంతో ప్రేమలో పడ్డాను. నాకు భారత్ అంతా చూడాలని ఉంది' అని కేండిస్ అంటోంది. తాను సినిమాకు స్క్రిప్ట్ రాసేటప్పుడే కేండిస్ ఆ పాత్రకు బాగా సూట్ అవుతుందని చద్దా భావించడంతో ఆమెను ఎంపిక చేశారు. కేండిస్‌లో ఆ నిగూఢత ఉండటమే కాక, ఆమె ప్లేబాయ్ కవర్ గర్ల్ కావడం మరింత ఆకర్షణీయ అంశంగా మారింది. హిమేష్ రేష్మియా చిత్రం ఆప్ కా సురూర్ డైరెక్టర్‌గా చద్దా బాలీవుడ్‌లో డైరెక్షన్‌కు శ్రీకారం చుట్టారు.

# ఇప్పుడు నర్మద వంతు...



బాలీవుడ్ ను వారసులు ముంచెత్తుతున్నారు. కుమారుల యుగం ప్రారంభమై చాలా కాలమే అయినా ఇప్పుడు ప్రముఖ నటీనటుల కుమార్తెలు ఎంట్రీ ఇస్తున్నారు. గత సంవత్సరం శత్రుఘ్న సిన్హా కుమార్తె సోనాక్షి దబాంగ్ చిత్రంతో వెండి తెర మీద సంచలనం రేకెత్తించారు. ఈ సంవత్సరం గోవింద కుమార్తె నర్మదా అహూజా వంతులా కనుపిస్తున్నది. ఆమె మూడు సినిమాలలో నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఒక లవ్ స్టోరీ, ఒక రొమాంటిక్ కామెడీ, మరొకటి పూర్తి హాస్య చిత్రంలో ఆమె నటించబోతున్నారుట. అయితే నర్మద మాత్రం తన డెబ్యూ ప్రాజెక్ట్ గురించి పెదవి విప్పడం లేదు. ఎవరైనా ఆమె తొలిసినిమా గురించి అడిగితే 'ఒక ప్రముఖ ప్రొడక్షన్ హౌజ్ నిర్మిస్తున్న రొమాంటిక్ కామెడీలో నటిస్తున్నందుకు సంతోషపడుతున్నాను అని మాత్రమే చెప్తోంది. మరి ఆ సినిమాలో హీరో ఎవరు అని తెలివిగా అడగబోతే అంత కన్నా తెలివిగా కొత్తవాడైతే కాదు. మిగిలిన వివరాలు నేను చెప్పలేను అని టకీమని సమాధానం చెప్పేస్తోంది. నర్మద లండన్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌లోను, ముంబైలోని కిశోర్ నమిత్ కపూర్ ఇనిస్టిట్యూట్‌లో ఆక్టింగ్ అధ్యయనం చేసింది. అంతా బానే ఉంది కానీ తండ్రిలో ఉన్న హాస్యరసం కూతురిలో ఉందా అన్నది మాత్రం వేచి చూడాల్సిందే.

# ఎడిటర్‌తో... ముఖాముఖి



ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించవలసిన ప్రభుత్వాలు తమ రాజ్యాంగ బాధ్యతలనుంచి తప్పుకుంటున్నాయి. ఇప్పుడు స్థానిక సంస్థలు సైతం కొన్ని సేవల నిర్వహణను ప్రైవేట్ రంగానికి అప్పగించబోతున్నట్టు తెలుస్తోంది. ఆస్తి పన్నులు పెంచడమే కాక సర్వేలు, వీధి దీపాల నిర్వహణ, మంచినీటి సరఫరా, ఉచిత మరుగుదొడ్ల ఏర్పాటులను కూడా ప్రైవేట్‌కు అప్పగిస్తే, ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వాలు ఎందుకు? ప్రజలు ఇన్నిన్ని పన్నులు చెల్లించడం ఎందుకు?

– దాట్ల జానకి, భీమవరం, ప.గో.జిల్లా

ప్రపంచంలో రెండు భిన్న వ్యవస్థల పనితీరు చూశాం. ఒకటి పెట్టుబడిదారీ వ్యవస్థ అయితే, ఇంకొకటి సోషలిజం అని పిల్చుకున్న కమ్యూనిస్టు ఆర్థిక వ్యవస్థ. రెండింటి సాఫల్య, వైఫల్యాలు తెలిసినవే. మన దేశంలో ఈ రెండింటికి భిన్నంగా మిశ్రమ ఆర్థిక వ్యవస్థ, సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే వ్యవస్థ చిరకాలం అమలులో ఉన్నది. దీని సాఫల్య, వైఫల్యాలనూ చూశాము. 1992లో మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టి అమలు చేయడం ప్రారంభించిన ప్రైవేటైజేషన్ ప్రక్రియ ఇప్పుడు పరాకాష్ఠకు చేరుకుంటున్నది. అమెరికాలో, పాశ్చాత్య దేశాలలో అమలులో గల పూర్తి పెట్టుబడిదారీ పెత్తనానికే ఇది దారి తీస్తుంది. ప్రభుత్వ అజమాయిషీ, నిర్వహణ కనుమరుగవుతుంది. అందుకే ఔట్ సోర్సింగ్ (బయటి సేవలు) పేరుతో ప్రారంభమై ప్రభుత్వ రంగంలోని అన్ని సేవలను ప్రైవేటు పరం చేయడం జరుగుతున్నది. అడ్డుకోజాలని దానిని అనుభవించడమే శరణ్యం కదా!

ఇంత కాలంగా ప్రతి విషయంలోనూ తుది నిర్ణయం తీసుకునే అధికారాన్ని కాంగ్రెస్ అధ్యక్షురాలికే అప్పగిస్తూ తీర్మానాలు చేసి పంపే రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నేడు ఎవరికి వారు సొంత నిర్ణయాలు తీసుకుంటూ అధినేత్రి ఆగ్రహానికి గురి కావడం చూస్తే ఆశ్చర్యంగా లేదూ? ఇదంతా దేన్ని సూచిస్తున్నది?

– ముడుంబై రామాచార్యులు, మంగళగిరి, గుంటూరు జిల్లా

రాజకీయ అవకాశవాదాన్ని సూచిస్తున్నది. ఓడలు బండ్లు కావడం, బండ్లు ఓడలు కావడం అంటే ఇదే.

ప్రపంచ రాజకీయ చిత్ర పటంలో సోషలిస్టు శిబిరం కనుమరుగైన నేపథ్యంలో ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో కూడా కమ్యూనిస్టుల పరిపాలనకు నూకలు చెల్లే సూచనలే కనుపిస్తున్నాయి. ఇందుకు కారణం మార్క్సిజం, లెనినిజంల వైఫల్యమేనా?

– కె. రంగయ్య, అనంతపురం

పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టులమని చెప్పుకుంటున్న వారు పరిపాలిస్తున్నారు కాని అది కమ్యూనిస్టు పాలన కాదు. ఒక రాష్ట్రంలో కమ్యూనిజాన్ని అమలులో పెట్టే అవకాశం లేనే లేదు. అందుచేత సోషలిస్టు శిబిరంతో దీనిని పోల్చడం తగదు.

రానున్న వేసవిలో కరెంటు కోత తీవ్రంగా విరుచుకుపడబోతున్నదనే సూచనలు అందుతున్నాయి. జిల్లా కేంద్రాల్లో 2 గంటలు, గ్రామాల్లో 6 గంటలు విద్యుత్ కోత విధించనున్నట్టు తెలుస్తోంది. ప్రతి ఏటా ఇదే పరిస్థితి. ఈ సమస్యను ఎదుర్కొనడానికి విద్యుత్, థర్మల్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నా వాటిని ఏర్పాటు చేయరాదంటూ స్థానిక ప్రజలనుంచి వ్యతిరేకత, ఆందోళనలు ఎదురవుతున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి మీ సూచన ఏమిటి?

– చెల్లుబోయిన గోపాలరావు, రాజమండ్రి, తూ.గో.జిల్లా

ప్రజలకు మేలు కలిగేలా కర్మాగారాల నిర్మాణాలు, విద్యుదుత్పత్తి జరగాలి. ఆ బాధ్యత ప్రభుత్వాలది.

ఎడిటర్‌తో... ముఖాముఖి

సూర్య ఆదివారం,
సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22,
రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com

## ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్‘ఫ్’ | 5 |
| హ్యూమరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| పల్లె.............. | 9 |
| సిని‘మాయా’లోకం......... | 10 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ....... | 16 |
| వాత్సాయనం...... | 22 |
| తెలుసుకోండి‘లా’... | 24 |
| జిహ్వ...వహ్వ ....... | 25 |
| ఈ వారం కథ.... | 26 |
| క్రైంస్టోరీ........... | 27 |
| సంఖ్యాలజీ.... | 28 |
| భవిత............... | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


## హాయ్...

### ఆమూలాగ్రం ఆకట్టుకుంది

మార్చి 6వ తేదీ ఆదివారం సంచిక ఆమూలాగ్రం మమ్మకట్టుకుంది. నవకవిత్వంలో వచ్చిన రెండు కవితలూ హృదయానికి హత్తుకునేలా ఉన్నాయి. ప్రఖ్యాత దర్శకుడు అదూర్ గోపాల కృష్ణన్ భావాలను తెలుసుకుని ముగ్ధులమయ్యాము. రంగులు కూడా భావాలను తెలుపగలవని, స్వస్థత చేకూర్చగలవని తెలుసుకున్నాం. చరిత్రలో ఈ వారం శీర్షిక పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంది. అలాగే సెంటర్ స్ప్రెడ్‌లో ఈసారి వచ్చిన పురాతన వైదిక కర్మకాండ అతిరాత్రం గురించి తెలుసుకుని ఆశ్చర్యపడ్డాం. ఈ వారం తారలులో బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌ను కూడా మిక్స్ చేస్తే బాగుంటుంది. జిహ్వ- వహ్వలో వంటకాలు చవులూరింపచేసేవిలా ఉన్నాయి. వాత్సాయనంలో- స్త్రీ, పురుషులిరువురూ తెలుసుకోదగ్గ అంశాలుంటున్నాయి.

– నేమాన సుభాష్ చంద్రబోస్, శ్రీకాకుళం

### ‘అతిరాత్రం’ ఆశ్చర్యకరం!

‘విశ్వశాంతి కోసం అతిరాత్రం’ శీర్షికతో వచ్చిన ఈ వారం కవర్ స్టోరీ చాలా బాగుంది. భారతీయులకు ఉన్న ప్రాచీన ఆచార వ్యవహారాలు, కర్మకాండల గురించి తెలుసుకున్నాం. దాదాపుగా మూడు వేల ఏళ్ళ నాటి సంప్రదాయాన్ని కేరళ నంబూద్రులు ఇంకా కొనసాగించడం అభినందనీయం. ఇటువంటి యజ్ఞంపై శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపేందుకు ముందుకు రావడం విశేషం. ప్రతి వారం ప్రచురిస్తున్న పల్లె శీర్షిక ఇతర పల్లెలకు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నది. అయ్యగారి పాలెంలో వలుసలు నిలిచిపోయాయని చదివి సంతోషించాము. సినీమాయాలోకంలో ఆదూరి గోపాలకృష్ణన్ గారి అనుభవాలను, అనుభూతులను తెలుసుకున్నాం. అంత సునిశిత దృష్టి ఉంది కనుకనే ఆయన అంతర్జాతీయ స్థాయిలో కీర్తినార్జించగలిగారు. భోషాణం పెట్టె కథ ముగింపు బాగుంది. దర్శనం వంటి ఇతర శీర్షికలు కూడా ఆకట్టుకుంటున్నాయి.

– సుధాకర రావు, తెనాలి




### ఇంటిల్లిపాదికీ నచ్చింది

ఈ వారం సంచిక మా కుటుంబాన్ని మొత్తం ఆకట్టుకుంది. ముఖ్యంగా కవర్ పేజీ కథనం చదివి కొత్త విషయాన్ని తెలుసుకున్నాం. ముఖ్యంగా అతి ప్రాచీన సంప్రదాయం ఇంకా కొనసాగుతున్నదని తెలుసుకొని ఆశ్చర్యపోయాం. ఇతరులకు భిన్నంగా కవర్ స్టోరీలు ప్రచురిస్తున్నందుకు అభినందనలు. దర్శనం, హెల్త్ గైడ్, దైవం వంటి శీర్షికలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ వారం కథ భోషాణం పెట్టె ముగింపు మాకు అందరికీ ఎంతో నచ్చింది. ఇటువంటి మంచి కథలు మరిన్నింటిని ప్రచురిస్తారని ఆశిస్తున్నాం. చిన్నారి, భళారే చిత్రం, భవిత, రాశి వాసి వంటి శీర్షికలను ప్రతివారం ఫాలో అవుతున్నాం.

– శ్రీకాళహస్తి వెంకటశేషగిరిరావు, నెల్లూరు.

## నవకవిత్వం

### కోరిక

కోరిక...
ఓ నయాగరా జలపాతం
ఎంత ఎత్తు నుంచైనా క్రిందికి దూకుతుంది
కోరిక...
శగ్రీష్మ నదీ ప్రవాహం
దాని ఛాయలు, జీవన సంధ్యలో
రేఖా మాత్రం కనిపిస్తాయి
కోరిక...
ఓ అనకొండ
దాని చుట్టలో చుట్టేసి
మనలను జీర్ణం చేసుకుంటుంది
కోరిక...
ఓ గాలి వాటం బట్టి మాట్లాడే
స్నేహితుడు గాలి వాటం
లేకపోతే వదిలేస్తుంది
కోరిక...
ఓ హృదయస్పందన
అది నిరంతరం
మరో హృదయ స్పందనను
వినాలనుకుంటుంది
కోరిక...
ఓ అనల జ్వాల
అది తనువును, మనస్సును
భస్మం చేసే శాంతిస్తుంది.
కోరిక... ఓ తను స్పర్శ
దాని శైత్యం ఆ తనువుకే
తెలుస్తుంది
కోరిక... ఓ అగాధ జీవితానుభవం
అది ఉంటేనే జీవితం
కోరిక... ఓ అశ్రు కణం
అది అగ్ని కణాలను
లేదా శ్రావణ మేఘాలను
సృష్టించగలదు
కోరిక...త
ఓ అణు కేంద్రం
అది బహు విచ్ఛిన్నం అయి
విలయాన్ని సృష్టించగలదు

– ఆర్.కాళిదాసు,
అమలాపురం, ఈస్ట్ గోదావరి జిల్లా

# ఫన్..ఛ్


వంద రోజుల పాలన
కిరణ్
తెలంగాణ
కరెంటు కోత
ఉద్యమాలు
జగన్


సీవీసీ ఎంపిక నిర్ణయంలో పొరపాటు జరిగింది
పొరపాటు జరిగితే ఆయన మీద మంచి జరిగితే మీమీద ఇది ఆయనకు అలవాటే మేడం


ఇంకెంత సార్, రెండు రాళ్లను దాటితే మనమే ముందుంటాం
చైనా
రష్యా
భారత్
అవినీతిలో చైనా, రష్యా తర్వాతే భారత్
నారు

# హ్యాపీమరథం

## స్మైల్ ప్లీజ్

## అగ్నిపరీక్ష(లు)

రాష్ట్రంలో పరీక్షల సీజన్ మొదలయ్యింది. ఇప్పటికే ఇంటర్ పరీక్షలు మొదలవగా...టెన్త్ క్లాస్ పరీక్షలు కూడా మొదలవబోతున్నాయి. పేరుకు పరీక్షలు రాసేది విద్యార్థులే అయినా అవి ఎందరికో అగ్నిపరీక్షలు కానున్నాయి. ముందుగా విద్యార్థుల తల్లి దండ్రులకు ఎప్పటిలాగానే తమ పిల్లలు పరీక్షలు ఎలా రాస్తారా...ఎలా ఇంటికి క్షేమంగా చేరుకుంటారో అని... ముఖ్యంగా జంటనగరాలలో తల్లిదండ్రులు అనుకుంటుండగా...ఆ తర్వాత పోలీసులకు ఈ పరీక్షలు పెద్ద సవాల్‌గా నిలిచాయి. ఒక పక్క ఉద్యమాలు మరో పక్క విద్యార్థులు...వాళ్లకు పరీక్షలు సవ్యంగా జరిగేదాకా పోలీసులకూ విషమ పరీక్షే...తర్వాత పరీక్షల టెన్షన్ బోర్డు నిర్వహించే అధికారులకు. ఇంత జరిగాక పరీక్ష పత్రాలను బ్యాలెట్ బాక్సుల మాదిరిగా జాగ్రత్తగా పరీక్ష కేంద్రాలనుంచి తెప్పించుకోవడం...ప్రశ్నపత్రాలు లీక్ కాకుండా జాగ్రత్తగా చూసుకోవడం లాంటి పరీక్షలకు వాళ్లంతా సిద్ధమైపోయారు. ఇదిలావుంటే ఇక ప్రభుత్వం సంగతి చెప్పనక్కర్లేదు. పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోతే తల్లిదండ్రులనుంచి ఒత్తిళ్లు...ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే కేంద్ర స్థాయినుంచి ఒత్తిళ్లు...మరో పక్క ప్రతిపక్షం నుండి ఘాటైన ఆరోపణలు ఇవన్నీ కూడ రాష్ట్ర ప్రభుత్వానికి అగ్నిపరీక్షలే...ఇక పోతే ప్రతిపక్ష పార్టీ కూడా ఈ సారి గడ్డు పరిస్థితిలో చిక్కుకుపోయింది. పరీక్షలు వాయిదా వేయమంటే తల్లిదండ్రులకు కోపం...అలాగని వాయిదా వేయకుండా జరిపించేస్తే ప్రజా ఉద్యమాలకు దూరంగా ఉంటున్నారని అపఖ్యాతి...ఇలా చూసుకుంటూ పోతే వాళ్లకు కూడా ఈ సారి పరీక్షలు అసలు సిసలైన అగ్నిపరీక్షలుగా మారనున్నాయి. ప్రతి సంవత్సరం సాదాసీదాగా ఎటువంటి ఆందోళనలు లేకుండా జరిగిపోయే పరీక్షలు ఈ సారి ఎందరికో అగ్నిపరీక్షలు కానున్నాయి. అయితే ఇంత జరుగుతుంటే రాష్ట్రంలో ప్రైవేటు వైద్యులు మాత్రం ఇలా టెన్షన్లతో బీపీలు, షుగర్లు తెచ్చుకునే పేషెంట్లకు ఆ టెస్టు...ఈ టెస్టు అంటూ రకరకాల పరీక్షలు నిర్వహిస్తూ హ్యాపీగా నాలుగు డబ్బులు సంపాదించేసుకుంటున్నారు... వాళ్ల విషయంలో మాత్రం ఈ అగ్ని పరీక్షలు ఆదాయం తెచ్చే పరీక్షలయ్యాయి...అదండీ మ్యాటరు!!!



– నందూరి రవిశంకర్

## పేరడి-గారడి

(ఆత్మబంధువు చిత్రంలో చదువురాని వాడివని దిగులు చెందకు పాటకు పేరడీ)

చదువుకున్నవాడివని దిగులుచెందకు..
సాఫ్టువేరులోన ఉద్యోగం రాదు ఎన్నడూ... ॥2॥

డిటిపి నేర్చినోడు ఫారినెళ్లును...
పేజిమేకరొచ్చినోడు కూడా
ఫ్రాన్సు వెళ్లును... ॥2॥

ఎంసిఏ చేసినోడు ఇంట్లో ఉండును...
ఏమీ చేయలేక చేతులెత్తి
చాపచుట్టును...

॥చదువుకున్నవాడివని॥

ఎంబిఏ చేసినోడు కూలిపనికి వెళ్లును...
పోస్టు గ్రాడ్యుయేటు కూడా
రాళ్లు ఎత్తును... ॥2॥

ఎంకాము చేసి స్కూలు గంట కొట్టును...
ఏమి చదవనోడు మాత్రం
ఎమ్మెల్యే అయ్యేను...

॥చదువుకున్నవాడివని॥

పనికిరాని చదువులు ఎన్ని చదివినా
పని వచ్చినోడే అన్నింటా
ఎంతో మిన్న... ॥2॥

పైచదువులు అన్నింటినీ చదివేకన్నా...
పాడి ఆవు తెచ్చుకునుటే ఎంతో మేలన్నా...

॥చదువుకున్నవాడివని॥

– నందూరి

## లాఫింగ్... థియేటర్...

బొమ్మలు-మధు

### ఎంత ప్రేమ?

**రాణి:** మీ అత్తగారంటే నీకెంత ప్రేమే. ఆవిడ పేరు నీ కూతురికి పెట్టుకున్నావు

**వాణి:** ప్రేమా! దోమా! ఆవిడను ఎదురుగా తిట్టడానికి వీలులేక ఆ పేరు పెట్టాను

**రాణి:**?!!!!



### అభిమానం..!

**రవి:** ఏరా గోపి! సిఎం మీటింగుకు ఇంతమంది జనం వచ్చారేమిటి? ఆయనంటే అంత అభిమానమా?

**గోపి:** అందరూ జనం కాదురా. సగం మంది మఫ్టీలో ఉన్న పోలీసులు...

**రవి:** ?!!!!



– శ్రీకాళహస్తి వెంకటశేషగిరిరావు, నెల్లూరు

## వందే విష్ణుం



# కృష్ణావతారం



(గతవారం తరువాయి)

అనంతరం వసుదేవుడికి దారి ఇచ్చింది. వసుదేవుడు యమునా నదిని దాటి వ్రేపల్లె చేరుకున్నాడు. అక్కడ నందుడి భార్య యశోద ఆడబిడ్డను ప్రసవించింది. వసుదేవుడు కృష్ణుణ్ణి యశోద పక్కన పడుకోబెట్టాడు. వెంటనే ఆమె పక్కన ఉన్న ఆడపిల్లలను తీసుకొని మళ్లీ యమునానదిని దాటి మధురా నగరం చేరుకుని చెరసాలలోకి ప్రవేశించాడు. ఆ సమయంలో మళ్ళీ చెరసాల తలుపులు మూసుకుని వున్నాయి. వసుదేవుడి కాళ్ళకూ, చేతులకు మళ్ళీ సంకెళ్లు తగులుకున్నాయి. ఈ సంగతి మధురా నగరంలో గాని వ్రేపల్లె లోగాని ఎవరికీ తెలియదు.

ఆ సమయంలో కారా గృహములో ఆడపిల్ల ఏడుపు విని కాపలా వున్నవాళ్లు నిద్రలేచారు. పరుగు పరుగున కంసుడు దగ్గరకు వెళ్లి 'మహారాజా దేవకి ఆడపిల్లను ప్రసవించింద'ని చెప్పారు. వెంటనే కంసుడు చెరసాలకు వచ్చాడు. ఆ సమయంలో కంసు డి సోదరి దేవకి అన్నా పుట్టింది ఆడపిల్ల నీకు ఏ అపాయము ఉండదు అని కంసుడిని ప్రాధేయపడింది. వెంటనే కంసుడు ఆ బిడ్డను చంపడానికి ప్రయత్నించాడు. అయితే భగవంతుడి మాయ అయిన ఆ శిశువు కంసుడికి అందకుండా ఆకాశంలో ఎగిరి 'ఓరీ కంసా..! నన్ను చంపడం నీ తరము కాదు. నిన్ను చంపేవాడు పుట్టి పెరుగుతున్నాడు. అని పలికి అంతర్థానమైంది.(అదృశ్యమయ్యింది) ఈపరిణామానికి కంసుడు కలవరపడ్డాడు. ఇందులో ఏదో మోసం జరిగింది అని వెంటనే 'పూతన' అనే రాక్షసిని పిలిచి ఈ మధ్య కాలంలో వ్రేపల్లెలో పుట్టి పెరుగుతున్న శిశువును జాగ్రత్తగా సంహరించి (చంపి రమ్మని) పంపించాడు. మూర్ఖుడైన కంసుడు నవ్వుకుంటు ఆకాశవాణి పలుకులు అబద్ధమనుకుని దేవకి వసుదేవులకు సంకెళ్ళు తీయించి వారిని విడిచి పెట్టాడు. వ్రేపల్లెలో యాదవుల నాయకుడైన నందుడు అతని భార్య యశోదకు చాలా కాలం తరువాత సంతానం కలిగింది. వారికి కొడుకు పుట్టినందుకు ఎంతో సంతోషించారు. ఆ శిశువుకు పురుడు పోసిన కాంతలు పుట్టినప్పుడు స్త్రీ శిశువు గదా మరిప్పుడుమగపిల్లవాడేమిటి అని ఆశ్చర్యచకితులయి పైకి ఏమీ మాట్లాడలేదు. నందుడు మహా ఆనంద ము చెంది జాతక కర్మాదులు చేయించా డు. వ్రేపల్లెలో పెద్ద ఉత్సవము జరిపించా డు. ఉత్సవానికి వచ్చిన యుత్తయిదువుల తో కలిసి కృష్ణుడిని ఉయ్యాలలో పడు కోపెట్టి ఉత్సవాలు జరిపించాడు. ఆ ఉత్స వాన్ని గోకులాష్టమిగా, ఉట్లపండుగగా లో కములో ప్రసిద్ధికెక్కింది.

రోహిణి కుమారుడికి బలరాముడని, యశోద కుమారుడికి కృష్ణుడని పేర్లు పెట్టాడు యాదవుల పురోహితుడు. బలరామకృష్ణులు శుక్లపక్ష చంద్రకళల్లాగా దినదిన ప్రవర్ధమానమవుతూ వచ్చారు.



వ్రేపల్లెలో కృష్ణుడి ఉయ్యా ల ఉత్సవంలో పూతన మారు రూపంలో సౌందర్యరాశియైన గోపకాంతగా మారింది. ఉత్సవానికి వచ్చిన ముత్తయిదువులతో కలిసి ఉయ్యాల వద్దకు వెళ్ళింది. సవ్వడి కానివ్వక ఉయ్యాలపై చేయి వేసింది. ఆ సమయంలో గోపాల కృష్ణుడు వెంటనే తన వద్దకు వ చ్చింది ఎవరో అన్నీ గమనించి ఏడవడం మొదలుపెట్టాడు. వెంటనే పూతన కృష్ణుని చేతిలోకి తీసుకుని పక్క గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకుని పాలు పట్టే నెపంతో ఆ శిశువును సంహరించాలని విషపూరితాలైన తన స్తనాలను కృష్ణునికి అందించింది. విషంతో ఉన్న స్తనముల నుంచే కృష్ణుడు పా లు తాగాడు. లీలా మానుష వేషధారి... పూతన జరగబోయేది ఊహించే లోపుగా కృష్ణుడు ఆమె రక్తాన్ని ప్రాణాలను పీల్చి వేశాడు. నిస్సత్తువ కలిగిన పూతన నేలపై వాలి తుదిశ్వాస విడిచింది. చనిపోయే ముందు తన నిజ స్వరూపం వచ్చింది. కొంతసేపటి తర్వాత బాలుడు తొట్టిలో (ఉయ్యాలలో) కనిపించకపోవడంతో అందరూ నలువైపులా వెదుకసాగారు. పక్కన గల గదిలో పర్వతంలా ఉన్న 'పూతన' రాక్షసి గుండెలపై బాలకృష్ణుడు కనిపించాడు. గబగబా పరుగెత్తుకెళ్ళి బాలుని తీసుకున్నారు.

వెంటనే కృష్ణుడికి యశోద దిష్టితీసింది. భూతవైద్యులను పిలిపించి విభూతి పెట్టింది. తాయెత్తులూ, రక్షరేకులూ కట్టించింది.

'కంసుడు' ఎవరికీ సందేహం కలుగకుండా కొంతకాలం ఆగి 'శకటాసురుడు' అనే రాక్షసుని కృష్ణ సంహారానికై ఎంపిక చేసి అనేక విధాల ఉపాయాలు బోధించి వ్రేపల్లెకు పంపా డు. శకటాసురుడు వ్రేపల్లెకు చేరి దూరం నుండి కృష్ణుడిని గమనించసాగాడు. ఒంటరిగా కృష్ణుడు ఎప్పుడు దొరుకుతాడా అని ఎదురు చూడసాగాడు. శకటాసురిని ఆయువు మూడినట్లుంది, కృష్ణుడు ఆరుబయట ఆడుకుంటున్న సమయంలో శకటాసురుడు కృష్ణునిపై నుండి బండిలా మారి వేగంగా వెళ్ళాలనే ఉపాయంతో వస్తున్న ఆ రాక్షసుడిని కృష్ణుడు ఒక్క తన్ను తన్నాడు. ఆ తన్నుకే బండి ముక్కలైంది. బండి రూపం విడిచి నిజస్వరూపం ధరించి ప్రాణా లు వదిలాడు శకటాసురుడు. అతడి మరణ వార్త కంసునికి తెలిసింది. దీనితో కంసునికి అనుమానం వచ్చింది. కం సుడు చేసిన ప్రయత్నాలు అన్నీ విఫలం కావడంతో ఏ విధంగానైనా కృష్ణుని బాల్యంలోనే సంహరించాలని ఆలోచించాడు.

వెంటనే మరోప్రయత్నంగా చక్రాసురుడు, తృణావర్తులను పిలిచి కంసుడు విషయాన్ని వివరించాడు. చక్రాసురు డు, తృణావర్తులు కలి సి వ్రేపల్లెకు చేరుకున్నారు. ముందుగా చక్రాసురుడు వంటరిగా ఉ న్న కృష్ణుని వద్దకు బండి చక్రంగా దొ ర్లుకుంటూ వచ్చాడు.

– సిద్ధాంతి డా॥ వి.జి.శర్మ

9440944132

# నేటి రామాయణం

## యుద్ధకాండ

# దైవం

# కుంభకర్ణ వధ

కనుకనే తన ముద్గరాన్ని (సమ్మెట)ను బలంగా తిప్పి తిప్పి విసిరేశాడు రాముడి మీదకి. అంత వాయవ్యాస్త్రాన్ని ప్రయోగించగా కుంభకర్ణుడి మీదికి పెనుగాలిని వీచుకుంటూ పోయి ఆ అస్త్రము అతడి శూలాన్ని ఎగరగొట్టగా ఆ అదురుపాటుకు చేయి కూడా విరిగిపోయింది. ఒక బలవంతుడు లేక శక్తిమంతుడు ఉండగా వానికేదైనా అపకారం జరిగితే దాని ప్రభావం కొంతైనా చూపుతుంది ప్రతినాయకుడి మీద. కనుకనే కొంతమంది వానరులను హతమార్చింది కుంభకర్ణుడి తెగిన హస్తం. ఈ స్థితిలో చేతులు విరిగి, కాళ్ళు, నడుములు విరిగి వానరులు హాహాకారాలు చేస్తుండగా ఒక్క చేతిలో ఉన్న ఆ కుంభకర్ణుడు ఓ మహా వృక్షం మొదలును పెకిలించి రాముడి మీదికి పరుగెత్తగా రాముడు విసిరిన బాణాలతో ముఖమంతా చీల్చబడగా స్పృహతప్పి పడిపోయాడు కుంభకర్ణుడు. ఆ తర్వాత బ్రహ్మదండం వలె, మృత్యుదేవత వలె భయంకరంగా ఉన్న వాయు వేగ సమానమైన బంగారు పొన్ను కల్గియున్న పిడుగుల శబ్దముతో పయనించగల, ఇంద్ర సంబంధమైన మహత్వము గల ఒక బాణాన్ని రాముడు కుంభకర్ణుడి మీదకి ప్రయోగించగా రంగులు జిమ్ముతూ ముళ్ళు కల్గి గుండ్రంగా తిరుగుతూ పొగల ఆ మహాబాణము పోయి పోయి వృత్రాసురుని శిరస్సును దేవేంద్రుడు ఖండించిన విధంగా, కర్ణ కుండలాలతో అలరారుతున్న కుంభకర్ణుడి శిరస్సు రామబాణ



ధాటికి ఎగిరిపడి ఆ మార్గంలోని గృహ గోపురాలను, ప్రాకారాలను కూడా పడగొట్టగా కుంభకర్ణుని మహాకాయం ఎగిరిపోయి సముద్రంలో పడింది. దీనితో సముద్ర జలం అల్లకల్లోలం కాగా మహాసముద్రంలో నివసించే సర్పాలు, మొసళ్ళు మొదలైనవన్నీ ఆ కళేబర ధాటికి తట్టుకోలేక చెల్లాచెదురైపోయాయి. సృష్టిలోనే మొదటి మహాకాయుడు అయిన కుంభకర్ణుని ప్రాణాలు పైకి ఎగిరిపోగా దేవతలు, మహర్షులు అందరూ కూడా ఆ నందంతో నిండిన మనస్సులు కలవారు అయ్యారు. ఊహించని ఈ ఆపదను చూసి, వి ని దుఃఖితులైన రాక్షసులు రాముడనే సింహా న్ని చూడగానే ఉలిక్కిపడి, పెద్ద ఘీంకరించే ఏనుగులాగా పెద్దగా అరచి తమ నిరసనను తెలిపారు. ఈ దుష్ట సంహారం జరగ్గా రాహుగ్రహ విముక్తుడైన సూర్యుని వలె రాముని ము ఖం ప్రకాశించింది. వానర సైన్యాన్ని పీడించిన వాడు, యుద్ధంలో భయాన్ని సృష్టించిన వాడు అయిన కుంభకర్ణుని అస్తమయంతో నాటి యుద్ధకార్యం ఆగింది.

(సశేషం)

– క్షేమేంద్ర

# శ్రీమదాంధ్ర మహాభారతం

## ఆదిపర్వం - పంచమాశ్వాసం

ఉగ్రశ్రవసుడు అనే ఆ కథకుడు శౌనకాది మహామునులను చూచి ఇలా చెప్పసాగాడు. ధృతరాష్ట్రుడు, పాండురాజు, విదురుడు భీష్ముడి సంరక్షణలో పెరుగుతున్నారు. భీష్ముడు వారందరికీ ఉపనయన సంస్కారం చేయించాడు. ముగ్గురు కుమారులు అన్ని విద్యల్లో ఆరితేరారు. తరువాత భీష్ముడు ధృతరాష్ట్రుడికి రాజ్యపట్టాభిషేకం చేశాడు. విదురిడి బుద్ధిబలంతోనూ, తన పరాక్రమంతోనూ కౌరవ రాజ్యాన్ని సుభిక్షంగా పాలిస్తున్నాడు. ధృతరాష్ట్రుడికి వివాహం చేయాలని సంకల్పించాడు భీష్ముడు. గాంధార దేశాధీశుని కుమార్తె గాంధారిని తగిన కన్యగా నిశ్చయించాడు ఇందుకు విదురునితో చర్చించాడు. 'విదురా, గాంధారి తనకు నూర్గురు పుత్రులు ఒక పుత్రిక కలిగేట్టు వరం పొందింది. అందువల్ల కురు వంశం అభివృద్ధి చెందుతుంది. కాబట్టి గాంధారిని మన ధృతరాష్ట్రుడికిచ్చి పెళ్ళి చేద్దాం' అని అన్నాడు భీష్ముడు. ఇందుకు విదురుడు 'సరే' అన్నాడు. వెంటనే పురోహితులను గాంధార రాజు వద్దకు పంపారు. గాంధార రాజు సుబలుడు ఈ వివాహానికి సంతోషంగా అంగీకరించాడు. గాంధారిని ధృతరాష్ట్రుడికిచ్చి వివాహం చేస్తానని వాగ్దానం చేశాడు. కానీ



బంధువులు ఒప్పుకోలేదు. పుట్టుగుడ్డికి పిల్లను ఇవ్వటం ఏమిటన్నారు. ధృతరాష్ట్రుని వివాహం చేసుకోవడానికి గాంధారి అంగీకరించింది. తండ్రి మాట ఇచ్చాడు కాబట్టి ధృతరాష్ట్రుడే తన భర్త అని నిశ్చయించుకుంది. భర్తకు కళ్ళు లేవు కాబట్టి తను కూడా కళ్ళకు గంతలు కట్టుకుంది. గాంధార రాజు సుబలుడు తన కుమారుడు శకునిని, కుమార్తె గాంధారిని సకల లాంఛనాలతో హస్తినాపురానికి పంపాడు. భీష్ముడు దగ్గర ఉండి ధృతరాష్ట్రునకు గాంధారికి వివాహం జరిపించాడు. ధృతరాష్ట్రుడు గాంధారి చెల్లెళ్ళు పదిమందిని అదే ముహూర్తానికి వివాహమాడాడు. భీష్ముడు మరొక నూరు మంది కన్యలను తీసుకుని వచ్చి ధృతరాష్ట్రునికి ఇచ్చి వివాహం జరిపించాడు. నూట పదకొండు మంది భార్యలతో ధృతరాష్ట్రుడు సకల భోగాలు అనుభవిస్తున్నాడు.

ధృతరాష్ట్రుని తమ్ముడు పాండురాజు కూడా సకల విద్యలలో ఆరితేరాడు. వేదాలు, శాస్త్రాలు, ఆయుధ విద్యలు నేర్చుకున్నాడు. పాండురాజుకు వివాహం చెయ్యాలని సంకల్పించాడు భీష్ముడు.

ఇది ఇలా ఉండగా– శూరుడు అనే యాదవ రాజు ఉండేవాడు. ఆయన పెద్ద కూతురు పృథ. శూరుడు తన కూతురు పృథను తన మేనత్త కుమారుడైన కుంతిభోజునకు సంతానం లేని కారణంగా, పెంచుకోవడానికి ఇచ్చాడు. పృథ కుంతి భోజుని ఇంటిలో పెరుగుతూ ఉంది.

ఒకరోజు మహాముని దుర్వాసుడు కుంతి భోజుని భవనానికి వచ్చాడు. పృథ చేసి సత్కారాలకు సంతుష్టుడు అయ్యాడు.

(ఇంకావుంది)

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిజిఎల్






ఫ్యాక్షన్ నుంచి అభివృద్ధి దిశగా అడుగులు వేయగలగడం సామాన్యమైన విషయం కాదు. నెత్తురు పారిన చోటే పచ్చదనాన్ని పండించగలగడం వారిలో వచ్చిన పరివర్తనను పట్టి చూపుతుంది. కక్షలను మరచి గ్రామాన్నంతా పచ్చగా మార్చిన వక్కలగడ్డ గ్రామస్థులు ఎందరికో ఆదర్శనీయులు. అభివృద్ధి పథంలో పయనిస్తున్న ఆ పల్లె నిర్మల్ పురస్కార్ గ్రహీత కూడా కావడం విశేషం.

# వృక్షో రక్షతి.. రక్షితః

## వ(మొ)క్కలగడ్డ

పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు... పల్లె సోయగాలను ప్రతిబింబించే పచ్చదనం పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుంది. వృక్షాలను రక్షిస్తే అవి ప్రజల ఆరోగ్యాన్ని రక్షిస్తూ గ్రామంలో ప్రశాంతత ను ఏర్పరుస్తాయి. గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో భవిష్యత్ కాలంలో పెనుప్రమాదాలు తప్పవనే శాస్త్రజ్ఞుల సంకేతాలతో పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఒకనాటి గ్రామాలు పచ్చని చెట్లతో కళకళలాడితే పట్టణ వ్యవస్థ, పారిశ్రామికీకరణ, అభివృద్ధి పేరుతో పచ్చదనాన్ని హరించి వేస్తూ పర్యావరణానికి విఘాతం కలిగించే చర్యలు ఎక్కువయ్యాయి. కానీ పచ్చని చెట్లతో వన సంరక్షణకు నిలువెత్తు నిదర్శనంగా వక్కలగడ్డ గ్రామం ప్రత్యేక గుర్తింపు పొందింది. పల్లె సోయగాన్ని ప్రతిబింబించేలా, వృక్షో రక్షతి... రక్షితః అంటూ మొక్కలను పెంచుతూ కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని వక్కలగడ్డను.... మొక్కలగడ్డగా చేశారని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రశాంత వాతావరణంతో ఎటుచూసినా ఆహ్లాదకరంగా ఉండే గ్రామం.... ఆ గ్రామాలలో అమలవుతున్న పర్యావరణ పరిరక్షణ ఇతరులకు ఆదర్శం. మాంచి పల్లెగా, వృక్షాలతో వర్ధిల్లుతున్న వక్కలగడ్డ గ్రామానికి సంబంధించి మరిన్ని వివరాలను పరిశీలిస్తే.......

వక్కలగడ్డ గ్రామ సర్పంచ్‌గా రమణవరపు వెంకటేశ్వరరావు 18 సంవత్సరాలపాటు పని చేసిన కాలంలోనే ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎన్నికైంది. అభివృద్ధికి చిరునామాగా, గ్రామస్థుల సమిష్టి కృషికి ఆదర్శంగా నిలిచింది. మారిన రాజకీయ పరిస్థితులు, నూతన నాయకత్వాలు రాజకీయాల్లో ప్రవేశించిన తరుణంలో సహజంగానే గ్రామంలో ఆధిపత్య పోరాటం మొదలైంది. సిపిఐ, టిడిపిల మధ్య జరిగిన ఆధి పత్య పోరాటంలో కార్యకర్తలు, ముఖ్య నాయకులు హత్యకు గురవటం జరిగింది. ఫ్యాక్షన్ సంస్కృతి నుండి ఇరు రాజకీయ పార్టీల నేతలు కొంతకాలానికి బయటపడ్డారు. రాజకీయ వైరుధ్యాలు ఉన్నప్పటికీ సీపీఐ, టీడీపీ నేతలు అభివృద్ధి విషయంలో ముందుండటం విశేషం. ఎవరికి వారు నిధులను సమీకరించి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు పరితపించటం వక్కలగడ్డ ప్రత్యేకతగా చెప్పవచ్చు.



వక్కలగడ్డ సర్పంచ్‌గా తాతినేని రామకృష్ణ(బలరాం) ఎన్నికైన నాటి నుండే గ్రామంలో వనసంరక్షణకు విశేష కృషి సల్పారు. రోటరీక్లబ్ సహకారంతో ప్రధాన రహదారుల వెంబడి మొక్కలు నాటి, ట్రీ గార్డులు ఏర్పాటు చేసి ప్రతి రోజూ నీరు పోస్తూ మొక్కలను పెంచారు. పెంపకానికి కూలీలను ఏర్పాటు చేసి వాటి సంరక్షణ చేపట్టారు. దళితవాడల్లో రోడ్డుకు ఇరువైపులా కొబ్బరిచెట్లను నాటి పంచాయితీకి ఆదాయ మార్గాలను కల్పించారు. గ్రామ పంచాయితీ ఎదురుగా పార్కును ఏర్పా టు చేసి వివిధ రకాల క్రోటన్స్, పూల మొక్కలను పెంచుతున్నారు. ఏళ్ళ తరబడి మొక్కల పెంపకానికి విశేష కృషి చేయడంతో నేడు ఆ గ్రామం పచ్చని చెట్లతో కళకళలాడుతుంది. ప్రధాన రహదారి వెంబడి ప్రయాణిస్తుంటే చల్లగాలి వీచి ప్రజలను మైమరిపిస్తుంది. మొక్కల పెంచడానికితోడు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ చూపారు. బహిరంగ మలవిసర్జన చేయకుండా కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవటంతో పాటు, ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు బలరాం కృషి చేసారు. 5 సంవత్సరాలు సర్పంచ్‌గా బలరాం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, మొక్కల



పెంపకంతో తనదైన రీతిలో కృషి సల్పారు.

### నిర్మల్ పురస్కార్ సాధించిన వక్కలగడ్డ

బలరాం చేసిన విశేష కృషికి తోడు, ఆ తర్వాత సర్పంచ్‌గా ఎన్నికైన మల్లుపెద్ది హైమావతి, పాలకవర్గ కృషితో వక్కలగడ్డ 'నిర్మల్ గ్రామ పురస్కారం'ను సాధించింది. నూరుశాతం పారిశుద్ధ్యం సాధించిన ఏకైక గ్రామంగా చల్లపల్లి మండలంలో గుర్తింపు సాధించింది. నాటి నుండి నేటి వరకు వక్కలగడ్డ పర్యావరణ పరిరక్షణకు చిరునామాగా మారింది. ప్రశాంత వాతావరణానికి ఆ గ్రామం నిలువెత్తు నిదర్శనంగా ఉంది. పాడి పంటలతో కళకళలాడుతూ పచ్చని పల్లె అందాలను ప్రతిబింబించేలా ఉన్న గ్రామం ఎందరికో ఆదర్శం కావాలి. పర్యావరణాన్ని పరి రక్షించుకొనేందుకు ప్రతి పాలకుడు, ప్రతి పౌరుడు కృషి సల్పితే, వృక్షో ర క్షితి... రక్షితః అన్న సూక్తిని పాటిస్తే గ్రామాలన్ని పచ్చగా కళకళలాడతాయి.

ఎం.జగదీష్,
స్టాఫ్ రిపోర్టర్, విజయవాడ

## సిని 'మాయా' లోకం

**సమాజాన్ని సరిగా అర్థం చేసుకున్నప్పుడే జనానికి కనెక్ట్ అయ్యే సినిమా తీయగలం. సినిమా గాల్లోంచి కాదు మట్టినుంచి పుట్టాలి. మంచి మార్గాన్నిచ్చే సినిమా చేయాలి..ఈ తపన నుంచి పుట్టుకొచ్చిన సినిమాలు విమర్శ కులను సైతం ఆకట్టుకున్నాయి. దానితో సంతృప్తి చెందక మరిన్ని మంచి చిత్రాలను నిర్మించాలనే తపనతో కృషి చేస్తున్న దర్శకుడు పి.సునీల్‌కుమార్‌రెడ్డితో చిట్‌చాట్...**



# సినిమా సమాజానికి ఉపయోగపడాలి...

నా పేరు పి.సునీల్‌కుమార్. వృత్తి సినిమా రచన, దర్శకత్వం. స్వస్థలం నెల్లూరు. అయినా.. విశాఖ, విజయనగరంలతో మంచి అనుబంధముంది. నాన్నగారి ఉద్యోగరీత్యా ఆ జిల్లాలతో సాంగత్యం ఏర్పడింది. 'సోంపేట'లో నా స్కూలు చదువులు కొనసాగాయి కాబట్టి అదే నా సొంత ఊరు అని చెప్పుకోవచ్చు. చెన్నై ఎఎమ్ఐలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశాను. అదే సమయంలో ఎక్కలి రవీంద్రబాబు మంచి స్నేహితుడయ్యాడు. తను రూమ్‌మేట్, క్లాస్‌మేట్ కూడా. నాటినుంచి మా ఇద్దరి ప్రయాణం కలిసే సాగుతోంది. నా ప్రయా ణంలో జర్నలిజం అనేది చాలా కీలకమైనది. ఉద్యోగ జీవనం ఆరంభంలో 'కోకిల' అనే మ్యాగజైన్ నడిపించాను. ఆ తర్వాత 'సిటీ రౌండప్' అనే ఈవెనింగ్ డైలీ కూడా నిర్వ హించాను. విశాఖపట్నం ద్వారకానగర్ కేంద్రంగా ఆ పత్రిక నడిచేది. పరిణామ క్రమంలో ఏ వ్యక్తి అయినా..తనను తాను ఆవిష్కరించుకునే క్రమాన్ని ప్రత్యేకం గా గుర్తిస్తారు. అలా కళలంటే ఉన్న మక్కువ, ఇష్టం కొద్దీ సినిమా రంగంపై దృష్టిపెట్టాను. నిజానికి 8వ తరగతి లోనే అందుకు బీజాలు పడ్డాయని చెప్పొచ్చు. స్కూలు రోజుల్లోనే నాట కాలు రాయడం, యానివర్సరీ వేడు కల్లో పాల్గొనడం..ఇలా ఎన్నో చేసేవా డిని. నాకున్న రచనాసక్తితో సినిమా రంగంలో చేరి కొత్తగా ఏదైనా చేయాలని అనుకున్నాను. ఆ క్రమంలోనే నా ఆసక్తిని మిత్రుడు రవీంద్రతో పంచుకున్నా. ఏదేమైనా ఈ పయనాన్ని ఇద్దరం కలిసి కొనసాగించాలనుకు న్నాం. తన సొంత ఊరు ఒంగోలు అయినా..

అమెరికా విద్య తర్వాత హైదరాబాద్‌లో గడిపారు. దాంతో నేను కూడా హైదరాబాద్ చేరుకుని టాలీవుడ్ ఆరంగేట్రం చేశాను. 2000లో శ్రావ్య ఫిలింస్ బేనర్ ప్రారంభించాం. తొలి ప్రయత్నంగా 'సైలెన్స్ ప్లీజ్' అనే చిత్రాన్ని రూపొందించాం. మూగ, చెవిటి..లాంటి బధిరులకు సంబంధించిన కథాంశంతో తీసిన చిత్రమది. విమర్శకుల ప్రసంశలు దక్కాయి. ఆ తర్వాత అంతా బాలలతో 'హీరో' అనే చిత్రం తీశాం. ఏకంగా 3 నందులు అందుకున్నాం ఆ సినిమాకి. ఆ తర్వాత వేరే బేనర్ ప్రేమ్ మూవీస్‌లో 'మేఘం' అనే చిత్రానికి దర్శకత్వం వహిం చాను. అలా.. ముందుకెళుతూ.. 'ప్రయత్నం', 'మిస్సింగ్' సినిమాలు చేశాను. నా స్నేహితుడు రవీంద్రకి నాకు అడ్వంచర్ అంటే చాలా ఇష్టం. దాంతో మలయాళ చిత్రసీమలోకి కూడా ప్రవేశించాం. రెయిని సమ్మర్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకం ప్రారం భించి 'బెస్ట్ ఫ్రెండ్స్' (2007లో) అనే సినిమా తీశాం. తర్వాత మా కాంబినేషన్‌లోనే 'ఛాన్స్' అనే డాక్యుమెంటరీ చేశాం. బాలకార్మికుల జీవ నవిధానంపై రూపొందించిన ఈ డాక్యు మెంటరీ రెండు నందులు అందుకోవడం విశేషం.

ఇదే క్రమంలో డిజిక్వెస్ట్ అధినేత, నిర్మాత బసిరెడ్డి పరిచయమై మంచి స్నేహితుడయ్యా రు. 'హీరో', 'ఛాన్స్'..నుంచి ఇలా మా ప్రయాణం కొనసాగుతోంది. సాంకేతికంగా అవసరమైన అన్ని సదుపాయాలను తన ల్యా బ్ ద్వారా ఆయన అందిస్తున్నారు. ఈ పయ నంలోనే బసిరెడ్డితో కలిసి 'సొంత ఊరు' సినిమా తీశాం. నాలుగు నందులు అందిం చిన ఉత్తమ చిత్రమది. అంతకు మించి ఓ తెలుగు సినిమా అంతర్జాతీయ వేదికపై విమర్శకుల ప్రశంసలందుకోవడం అనేది చాలా అరుదైన విషయం. ఇటీవలి కాలంలో ఆ ఖ్యాతిని అందించిన సినిమాగా 'సొంత ఊరు' గుర్తింపు తెచ్చుకోవడం విశేషం. రొటీ న్ సినిమాలు వస్తున్న కాలంలో సరికొత్త కంటెంట్‌తో మేమందించిన సినిమా అది. మూసతో మొహం మొత్తేసిన జనాలకు కొం చెం విభిన్నంగా తెరకెక్కి వినోదాన్ని పంచింది. ఈ రంగంలో ఏ గ్యాప్ అయితే ఫిల్ చేయాల నుకున్నామో అది ఆ సినిమా తీర్చింది. ఓ సీ రియస్ కథాంశాన్ని జనాలకు చేరువయ్యేలా సులభతరంగా చెబుతూ ఎంటర్‌టైన్ చేసిన సినిమాగానూ గుర్తింపు దక్కింది.

> *ఓ ఉన్నత విద్యావంతునిగా సమాజానికి ఉపయోగపడే కొన్ని చిత్రాలకు రూపకల్పన చేయాలన్నదే నా సంకల్పం. కేవలం డబ్బుసంపాదనే ధ్యేయంగా ఈ రంగానికి రాలేదు. ధనార్జనే ముఖ్యం అనకుంటే చాలా రంగాలున్నాయి. అదంతా వేరే కథ!*

మనం తీసిన సినిమా జనానికి నచ్చకపోవడం అనేది అటుంచితే..మనకే నచ్చకపోవడం అనేది అస్సలు కూడదు. చేసే పనిని ప్రేమిం చి చేయాలి. నిజాయితీగా ఓ ప్రయత్నం చేస్తే.. కనీసం అది మనకి సంతృప్తి నందించేలానయినా ఉండాలి. అలా ప్రేమించి చేస్తే..గుర్తింపు దానంతట అదే దక్కుతుందనేది నా నమ్మకం. నిజానికి ఈ రంగంలోకి రావాలనుకు న్నప్పుడు అత్యంత సులభమార్గం ఏదై నా ఉందంటే..అది డబ్బు పెట్టుబడికి సంబంధించిన అంశమే. నిర్మాత కావడమనేది నా తొలి స్టెప్. నాకు



అవకాశమిచ్చేవారు నన్ను నమ్మి రిస్క్ చేయలేరు కదా? అయితే ఆ క్రమంలో మంచి మిత్రులు కలువడం నా అదృష్టం. నా కమిట్‌మెంట్‌ను నమ్మి నా వెంట వచ్చారంతా.

నా తొలిసినిమాకి విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కినా..కొద్దిపాటి కష్టాలు మాత్రం ఎదురైన మాట వాస్తవం. ఆ అనుభవంతోనే తెలిసింది. ఓ సినిమాని నిర్మించడం, తెరకెక్కించడం కంటే..ఆ సినిమాని రిలీజ్ చేయడం అనేది ఎంత కష్టమో! అవన్నీ ఆరంభంలో ప్రాక్టికల్‌గా గమనించిన విషయాలు.

మనం ఏదైనా నిర్ణయం తీసుకుంటే తర్వాత అనేది నా ఆలోచన. సినిమా గాల్లోంచి కాదు మట్టినుంచి పుట్టాలి. మంచి మార్గాన్నిచ్చే సినిమా చేయాలి అనేది మేం ఎప్పుడూ ఆలోచిస్తాం.

సినిమా పరిశ్రమలోకి వచ్చే కొత్తవాళ్లు గుర్తించాల్సిందేమంటే..మనం ఎవరితో ఐతే మాట్లాడుతున్నామో ఆ వ్యక్తికంటే మనం వెయ్యి ఆకులు ఎక్కువ చదివి ఉండాలి. తెలివితేటలు సహా అర్హత చాలా ముఖ్యం ఇక్కడ. అదంతా చేసే కృషి, అనుభవాల నుంచి వస్తుంది. అర్హత లేకుండా అవకాశం వెతుక్కునేవాళ్లే ఇక్కడ ఎక్కువ! దానివల్ల పెద్దగా ఉపయోగం ఉండదు. మనల్ని నమ్మి రిస్క్ చేయాలంటే ఏ నిర్మాతకైనా సవాలే!

## గంగపుత్రులపై సినిమా తీస్తున్నాం



**'సొంత ఊరు'** తర్వాత నా దర్శకత్వంలో వస్తున్న సినిమా 'గంగపుత్రులు'. కె.బి.ఆర్ ప్రొడక్షన్స్ (బసిరెడ్డి సారథ్యంలో), శ్రావ్యా ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సుబ్బరాజు, గాయత్రిరావు, రామ్‌కి, తన్మయి, మహేష్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. కె.బసిరెడ్డి, ఎక్కలి రవీంద్రబాబు నిర్మాతలు. ఈ నెల మూడోవారంలో సినిమా విడుదల చేస్తున్నాం. ఇటీవలే ఆడియో విడుదలై పాటలు శ్రోతల్ని ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుత సమాజాన్ని ఆవిష్కరించే సినిమా ఇది. మత్స్యకారుల జీవనవిధానం, వారి వెతలపై రీసెర్చ్ చేసి ఈ సినిమా రూపొందించాం. ఓ ఆసక్తికరమైన ప్రేమకథకు సీరియస్ కథాంశాన్ని జోడించి ఉన్నత వాణిజ్య విలువలతో తెరకెక్కించాం. సున్నితమైన భావోద్వేగాలుంటాయి. పూణె ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ నిపుణులు ఈ చిత్రానికి సాంకేతికత అందించడం విశేషం. సినిమా పూర్తయింది. విజువల్ ఫీస్ట్‌గా తెరకెక్కిన సినిమా ఇది. ప్రేక్షకుల ఆదరణ ఇలాంటి సామాజిక కథాంశం ఉన్న చిత్రాలకు చాలా అవసరం. విజయం సాధిస్తామన్న ధీమాతో ఉన్నాం.

పశ్చాత్తప పడేలా ఉండకూడదు. అనుకున్న పనిని పూర్తి బాధ్యతతో నిర్వర్తించాలి. ఇది నా స్వీయాభిప్రాయం. నా పయనంలో నాతో కలిసే ప్రతిఒక్కరూ మంచి విద్యావంతులే. ఒకరినుంచి ఒకరు నేర్చుకోవడం అనేది మా పద్ధతి. ఓ టెక్నికల్ స్టూడెంట్‌గా మంచి సాంకేతికత నాకు ఎప్పుడూ అందుబాటులోనే ఉంది.

నేను సివిల్స్‌కి ప్రిపేరయినప్పుడు..నేను ఎంచుకున్న ఆప్షన్స్ హిస్టరీ, సోషియాలజీ. మన పూర్వీకుల గురించి, గతం గురించి, సమాజం గురించి తెలిస్తేనే మనమేదైనా చేయగలం. గతం పై పూర్తి అవగాహన ఉంటేనే నేటి పరిణామం గురించి అర్థమయ్యేది. అప్పుడే దేశంపై, మన సంస్కృతిపై ప్రేమ పుట్టేది. అందువల్ల ఆ రెండు సబ్జెక్టులను చాలా సీరియస్‌గా చదివాను.

సమాజాన్ని సరిగా అర్థం చేసుకున్నప్పుడే జనానికి కనెక్ట్ అయ్యే సినిమా తీయగలం మనపై నమ్మకమున్నప్పుడే అది జరుగుతుంది. అది జరగాలంటే..మనదగ్గర అందుకవసరమైన సామాగ్రి తప్పనిసరి. ప్రతిభావంతుడిని అవకాశం అదే వరిస్తుంది. అయితే అన్ని సందర్భాల్లో ప్రతిభకు ఛాన్స్ ఉండాలనే రూలేం లేదు. అర్హత విషయంలో క్షమాపణలుండవన్న సంగతి మరువకూడదు.

దర్శకుడంటే కమ్యూనికేట్ చేసేవాడని అర్థం. అతడికి ఓ సాంకేతిక నిపుణుడి నుంచి ఏం తీసుకోవాలనేది తెలియాలి. ఆ విషయంలో పూర్తి స్పష్టత తప్పనిసరి. తను ఏ విజువల్‌ని మనోనేత్రంతో చూశాడో..అందుకు అవసరమైన ఔట్‌పుట్‌ను తీసుకోగలగాలి. ఓ కెమెరామెన్‌కి లెన్స్ గురించి దర్శకుడేం చెప్పనవసరం లేదు. షాట్ జడ్జిమెంట్ మాత్రం చాలా ఇంపార్టెంట్. మనం చెప్పిన లెన్స్ వేస్తే..ఛాయాగ్రాహకుడు ఆపరేటర్ అయిపోయినట్టే. సాంకేతిక నిపుణులెప్పుడూ ఆపరేటర్లు కాకూడదు.

వారిపని వారిని చేయనివ్వాలి. అయితే ప్రతి దర్శకుడు తన సినిమాని ఎంతో ప్రేమించి తీస్తాడు. అన్ని సందర్భాల్లో అనుకున్నట్లు రాకపోవచ్చు. అనుకున్న ఎమోషన్ అనుకున్నట్లు చిత్రీకరించలేకపోవచ్చు. కొన్ని ఎర్రర్స్ వస్తుంటాయి. స్క్రిప్టు నుంచి విజువల్‌కి ట్రాన్స్‌లేట్ చేయడంలో అతడు ఏదో తప్పుచేసి విఫలమవ్వడం అనేది సాధారణ విషయం దర్శకత్వంలో.

అలాగే విజువల్ గ్రాండియర్ అనేది బడ్జెట్‌ను బట్టి కూడా ప్రభావితమౌతుంది. ఓ మంచి కథకు సరైన బడ్జెట్ లభిస్తే వచ్చే ఫలితం వేరుగా ఉంటుంది. అది ఓ సినిమా కాన్వాస్‌ను పూర్తిగా మార్చేస్తుంది.

స్క్రిప్టు విషయంలో పూర్తిగా బైండ్ స్క్రిప్టునే నమ్ముతా. స్క్రిప్టు మెరుగుపర్చుకోవడానికి ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడం నాకిష్టం. అంతకంటే మంచి ఆలోచన వస్తే..మొదట అనుకున్న దానికంటే అదే అమలు చేయడానికి ఇష్టపడతాను. అయితే ఏం చెయ్యాలో తెలిసి.. ఎలా చెప్పాలో అర్థమైతేనే ఇదంతా సాధ్యం. తెలియనప్పుడు కన్ఫ్యూజన్ వస్తుంది. ఏదైనా కొత్త ఎమోషన్ తట్టినప్పుడు అనుకున్న స్క్రిప్టును మార్చుకుని, డెవలప్ చేయడం తప్పు కాదనేది నా అభిప్రాయం. అయితే దర్శకుడికి ఫ్రేమింగ్ లేకపోతే ఖర్చు అదుపు తప్పుతుంది. అది చాలా ప్రమాదం. కాన్వాస్ ఎప్పుడూ పెర్ఫెక్టుగా ఉండాలి.

అలాగే నటీనటుల ఎంపికకి ఓ ప్రత్యేక పంథా అనుసరిస్తా. ఎవరైనా స్పాంటేనియస్‌గా చేసే ఆర్టిస్టు అంటేనే ఇష్టం. కొన్ని పాత్రలకు రిఫైన్డ్ ఆర్టిస్టునే తీసుకుంటా. సహాయనటుడిని అవసరమైన విధంగా



పనిచేయించుకోవడం కూడా చాలా అవసరం.

అలాగే సినిమాకి పాత్రల చిత్రణ అనేది చాలా ముఖ్య విషయం. పాత్రలనుంచే కథను విస్తరించడం అనేది ఆసక్తిని పెంచుతుంది.

– కొంతం శివాజీ

**భారత్‌లో తొలి టాకీ చిత్రం విడుదల:**
1931 మార్చి 14న విడుదలైన 'ఆలం ఆరా'తో భారతీయ టాకీ చలనచిత్రాలు ఆరంభమయ్యాయి. బొంబాయి మెజస్టిక్





సినిమాలో ఈ చిత్రం విడుదలైంది. తెలుగులో మొట్టమొదటి శబ్ద చిత్రం 'భక్త ప్రహ్లాద', తమిళంలో తొలి శబ్ద చిత్రం 'కాళిదాస' 1931లోనే విడుదలయ్యాయి. ఈ రెండు చిత్రాలకు హెచ్.ఎమ్.రెడ్డి దర్శకుడు. తొలి హిందీ, తెలుగు, తమిళ చిత్రాలలో నటించిన ఖ్యాతి ఎల్.వి.ప్రసాద్ గారికి దక్కింది. 'ఆలం ఆరా'ను ఇంపీరియల్ ఫిలిం కంపెనీ నిర్మించగా అర్దేషిర్ ఇరానీ అనే వ్యక్తి దర్శకత్వం వహించారు.



**ప్రపంచ వినియోగదారుల దినోత్సవం:**
అంతర్జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమం 1960 సంవత్సరంలో హాలెండ్‌లోని హేగ్ నగరంలో ఆరంభమైంది. దాని పేరు ఇంటర్నేషనల్ కన్స్యూమర్స్ యూనియన్. మొదట్లో దాని ఉద్దేశ్యం ఉత్పత్తుల్ని పరీక్షించడం, వివిధ దేశాల్లోని వినియోగదారుల ఉద్యమాల్ని సమన్వయం చేయడం. దాని కార్యక్షేత్రం ఎన్నోవిధాలుగా విస్తరించి... ఓజోన్ పొర దెబ్బతినడం, అపాయకరమైన వ్యర్థపదార్థాల విడుదల, నిషేధించిన మందులు, క్రిమి సంహారకాలను ఇతర దేశాలకు అమ్మడం వంటి అనేక సమస్యలను కూడా పరిష్కరించడానికి ప్రయత్నిస్తోంది. 1962లో నాటి అమెరికా అధ్యక్షుడు జాన్ కెన్నెడీ చేసిన చారిత్రాత్మక ప్రసంగానికి గౌరవ సూచకంగా ప్రపంచ వినియోగదారుల యూనియన్ మార్చి 15న ప్రపంచ వినియోగదారుల దినోత్సవం జరపాలని ప్రతిపాదించింది. 1982 నుండి ఈ దినం ప్రపంచమంతటా పాటించబడుతోంది. జాన్ కెన్నెడీ మొదట



నాలుగు వినియోగదారుల హక్కులను ప్రకటించాడు. అవి 1. భద్రత హక్కు, 2. సమాచార హక్కు, 3. ఎంచుకునే హక్కు, 4. తన ఫిర్యాదును వినేట్లు చేసే హక్కు.

**ప్రపంచ వికలాంగుల దినోత్సవం:**
సుమారు 9 లక్షల మంది వికలాంగులున్న మనదేశంలో ప్రతిరోజూ 36 మంది వికలాంగ శిశువులు జన్మిస్తున్నారని అంచనా. యు.ఎన్.ఓ 1981వ సంవత్సరాన్ని, సార్క్ 1993వ సంవత్సరాన్ని వికలాంగుల సంవత్సరాలుగా గుర్తించాయి. శారీరక, మానసిక వికలాంగులకు న్యాయం, సమానత్వం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రాజ్యాంగంలోని 15 (4), 16 (4) సమానత్వ అధికరణాలు వెల్లడిస్తున్నాయి. వికాలంగుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం 1976లో ఒక ఉత్తర్వు జారీ చేసింది. దాని ప్రకారం సి, డి క్యాటగిరీ ప్రభుత్వ ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్ సౌకర్యం వికలాంగులకు లభించింది. 8వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి 214 కోట్ల రూపాయలను కేటాయించింది. 1981లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికలాంగుల సహకారం సంస్థను నెలకొల్పింది.





**చరిత్రలో మరికొన్ని...**

**మార్చి 13:**

1733: ఆక్సీజన్ ను కనుగొన్న జోసెఫ్ ప్రీస్ట్లీ జన్మించాడు.

1889: హైదరాబాదు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జన్మించాడు.



1940: జలియన్ వాలా బాగ్ దురంతానికి కారకుడైన మైఖెల్ డయ్యర్ ను ఉద్దమ్ సింగ్ లండన్ లో కాల్చిచంపాడు.

1963: అర్జున అవార్డును ప్రారంభించారు.

1987: సునీల్ గవాస్కర్ చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు.

# చరిత్రలో ఈ వారం

మార్చి 14:

1879: ప్రఖ్యాత భౌతికశాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఉల్మ్, జర్మనీ లో జన్మించాడు.





1883: ప్రఖ్యాత తత్వవేత్త , రాజకీయ-ఆర్థికవేత్త మరియు విప్లవ కారుడు కారల్ మార్క్స్

1890: అత్యధిక సర్క్యులేషన్ కల మలయాళ వార్తాపత్రిక మలయాళ మనోరమ ను కందత్తిల్ వర్ఘీస్ మాప్పిళ్లై స్థాపించాడు.

మార్చి 15:

క్రీ।।పూ।। 44లో జూలియస్ సీజర్ హత్య

1564: మొఘల్ చక్రవర్తి అక్బర్ ముస్లిమేతర పౌరులపై విధించబడుతున్న జిజియా పన్నును రద్దుచేశాడు.



1918: తొలిసారిగా భారతీయ భాషలలో విద్యాబోధనకై హైదరాబాదు లో ఉస్మానియా విశ్వవిద్యాలయము స్థాపించబడినది.

1950: భారతదేశ ప్రణాళికా సంఘ దినము.

1997: లోక్‌సభ ఆదాయపు పన్ను (సవరణ) చట్టము, 1997 పై ఆమోద ముద్ర వేసినది.

1998: అటల్ బిహారీ వాజ్‌పాయి భారతదేశ ప్రధాన మంత్రిగా ఎన్నికైనాడు.

★ జాతీయ వ్యాధినిరోధక టీకా దినోత్సవం

మార్చి 16:

1901: పొట్టి శ్రీరాములు జన్మించాడు.

మార్చి 17:

★ ఇటలీ జాతీయ దినోత్సవం.

1892: ప్రముఖ కవి రాయప్రోలు సుబ్బారావు జన్మించాడు.

1982: కేరళలో రాష్ట్రపతి పాలన

# వయసుతో పని ఏముంది?

ఏ వయసుకా ముచ్చట అన్నారు పెద్దలు. అంటే ఏ వయసుకైనా ముచ్చట్లు ఉంటాయన్నది అందరూ ఒప్పుకుంటున్న విషయం అన్నమాట. మరి ఆ ముచ్చట్లు ఎలా ఉండాలి? చిన్న వయసువాళ్ళకైతే ఆటలు, పాటలు, అల్లరి. మధ్య వయస్కులకు ఆటలు, పాటలు, కబుర్లు. వృద్ధులకు కూడా ఆటలుంటాయి, పాటలుంటాయి, వాటితోపాటు వారు తలుచుకుంటే అనేక రకాలైన ముచ్చట్లుంటాయి. వయసుకు తగ్గ ముచ్చట్లు అనేది ఉద్యోగం-సద్యోగాలకీ, పెళ్ళి పేరంటాలకీ సంబంధించినవని మన పెద్దోళ్ళ భావన. ఖాళీగా తిరగకుండా త్వరగా సంపాదనపరుడవైతే జీవితంలో త్వరగా స్థిరపడతావు, తద్వారా సరైన వయసులో వివాహం అవుతుందనేది దీని వెనుక ఉన్న నిగూఢమైన అర్థం. ఆ రెంటి వరకైతే అది బాగానే ఉంది. ఐతే ముచ్చట్లకు వయసనేది ఉండనే ఉండదు. ముచ్చట్లు అంటే కేవలం కాలక్షేపం కబుర్లని అర్థం కాదు. రిటైరైపోయాం కాబట్టి మాకింక పనేమీ లేదు అనుకొకూడదనీ, ఏదో ఒక సరదా అయిన పని చేస్తూ ఉంటే టైం పాస్ అవుతుందనీ తెలుసుకోవాలి. అందుకు కొన్ని ఉదాహరణలు కూడా ఇప్పుడు చూద్దాం.





★ కాటో అనే వ్యక్తి 80 సంవత్సరాల వయసులో గ్రీకు భాషను నేర్చుకోవడం ప్రారంభించాడు. అంతే కాదు అందులో ప్రజ్ఞావంతుడు కూడా అయ్యాడు.

★ 81 సంవత్సరాల వయసులో బెంజమిన్ ఫ్రాంక్లిన్ కుదిర్చిన ఒప్పందం కారణంగానే అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం అమలులోకి వచ్చింది.

★ లియో టాల్‌స్టాయ్ తన 82వ ఏట ఐ కెనాట్ బీ సైలెంట్ అనే గ్రంథం రాశాడు.

★ ఒకనాటి ఇంగ్లాండ్ ప్రధాన మంత్రి చర్చిల్ తన 82వ ఏట ఏ హిస్టరీ ఆఫ్ ది ఇంగ్లీష్ స్పీకింగ్ పీపుల్ అనే పుస్తకాన్ని రాశాడు.

★ అలాగే సోమర్సెట్ మామ్ అనే రచయిత కూడా 84 ఏళ్ళ వయసులో పాయింట్స్ ఆఫ్ వ్యూ అనే గ్రంథం రచించాడు.

★ ఆఫ్రికాకు చెందిన 89 సంవత్సరాల వయసుగల ఆల్బర్ట్ స్కీవిట్జర్ ఒక ఆసుపత్రి సారథ్యాన్ని చేపట్టాడు.

★ మనందరికీ తెలిసిన జార్జ్ బెర్నార్డ్ షా 93వ ఏట ఫార్‌ఫెచ్డ్ ఫేబుల్స్ అనే నాటకాన్ని రచించాడు.

★ 94 సంవత్సరాల బెర్ట్రాండ్ రస్సెల్ అంతర్జాతీయ శాంతి ప్రయత్నాలలో చురుగ్గా పాల్గొనేవాడు.

★ 100 సంవత్సరాల వయసుగల మోజెస్ వర్ణ చిత్రాలు గీస్తూ ఉండేది.

★ 112 సంవత్సరాల ఫిజిసావా ఓపెన్ యూనివర్సిటీలో చేరి చదువు కొనసాగించింది.

ఇప్పుడు నమ్ముతారా ఏ వయసుకైనా ముచ్చట్లు ఉంటాయని. అందుకే వయసు మీద పడిపోయిందని దిగులుపడిపోకుండా ఏదో ఒక వ్యాపకం పెట్టుకుంటే మనసుకి ఉల్లాసంగా ఉంటుంది, ఆరోగ్యం కూడా బాగుంటుంది.

# వింతలు విశేషాలు

## దువ్వెన లేని రోజుల్లో...



పొద్దున లేచిన తరువాత మనం ఉపయోగించే అతి ముఖ్యమైన వస్తువుల్లో దువ్వెన ఒకటి. ఇది లేనిదే మనం కాలు బయటపెట్టలేం. చిందరవందరగా ఉండే జుత్తును ఒత్తుగా దువ్వుకోవాలంటే దువ్వెన తప్పనిసరి. కొందరికి బ్యాక్ ప్యాకెట్‌లో ఇది లేకపోతే నిద్రపట్టదు. ఇక ఆడవాళ్ళకైతే వారి హ్యాండ్ బ్యాగ్‌లలో ఉండే సామాగ్రిలో దువ్వెనే అతి ముఖ్యమైన వస్తువంటే అతిశయోక్తి కాదేమో. మరి అంతటి ప్రాముఖ్యత ఉన్న దువ్వెన లేని రోజుల్లో పరిస్థితి ఏంటో ఆలోచిస్తేనే ఏదోలా ఉంది కదూ! మరి దువ్వెన లేని రోజుల్లో మనుషులు ఎలా తలదువ్వుకునే వారే తెలుసుకోవాలని ఉందా? అయితే చదవండి...

పూర్వకాలంలో ఈజిప్టులోని మనుషులు తమ జుతుతకు మందు నీరు, వివిధ రకాల తైలాలు, సుగంధ వస్తువులను ఉపయోగించి జుత్తును అణిచివుంచే వారట. ఒక రకమైన ముళ్ళతో ఉన్న పుల్లలతోనూ, చేపల అస్థిపంజరాలతో దువ్వుకునేవారట. కొంతకాలం క్రిందట పురాతత్వ శాస్త్రవేత్తల పరిశోధనలలో ఈ విషయం బయటపడింది. మధ్య యుగాలలో ఇంగ్లాండ్, స్పెయిన్, రష్యాలలో స్త్రీలు ఇతరుల కంటపడకుండా తమ జుట్టును దాచుకునేవారు. కాని దువ్వెనలను మాత్రం వారు మరుగుపరుచుకోలేదు. ఒక కుటుంబం ఎంత ధనవంతులదో వారి దువ్వెన దానికి సంకేతంగా వెల్లడించేది.

# భక్తి పదబంధం-33

అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదునుతో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా ఓం-శి-వ-శం-క-రా-య-న-మః అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గీ3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెండు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి.



మా అడ్రస్:

**భక్తి పదబంధం**
సూర్య ఆదివారం, సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

**భక్తి పదబంధం - 32 సమాధానం**



సమాధానం: రమేశ్, అనంతపురం

# చిన్నారి

## బాల సాహితీ శిల్పులు-47

# కథ చదివించేలా ఉండాలి

'పిల్లలు కథలంటే చాలా ఇష్టపడతారు. కథ చెప్పేవాడు చక్కటి కథనాన్ని ప్రదర్శించాలి. అలాగే కథలు రాసేవాడు కూడా పిల్లలు చకచకా చదువుకొని పోయే రీతిలో రాయాలి. చిన్న చిన్న పదాలతో కథను రాయాలి. నా కథలన్నీ ఆ విధంగానే రాసాను. కథకు చదివించే గుణం ముఖ్యం. అది లేనిది అదెంత మంచి కథైనా వృథాయే' అంటారు ప్రముఖ బాలల రచయిత కల్లూరు రాఘవేంద్రరావు. అనంతపురం జిల్లా లేపాక్షి మండలం కల్లూరి గ్రామంలో శ్రీమతి సీతమ్మ, అహోబలరావు దంపతులకు 1946 జులై 1వ తేదీన జన్మించారు. హిందూపురంలో బి.ఎ. (తెలుగు సాహిత్యం) చదివి సెకెండరీ గ్రేడ్ టీచర్ ట్రయినింగ్ పూర్తి చేశారు. వృత్తి రీత్యా 1969 నుండి 2004 వరకు 35 సంవత్సరాల పాటు హిందూపురం పురపాలక సంఘ వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయ వృత్తి సాగించి, ప్రధానోపాధ్యాయుడిగా పదవీ విరమణ చేశారు.

కల్లూరు రాఘవేంద్రరావు రాసిన కథలు, గేయాలు చందమామ, బాలమిత్ర, బాలబంధు, బుజ్జాయి, కృష్ణాపత్రిక, ప్రజామత మొదలైన పత్రికల్లో ప్రచురితమయ్యాయి. అంతేకాదు, నవ్య, సాక్షి ఫన్‌డే పత్రికల్లో వీరి కథలు ఎక్కువగా ప్రచురితమయ్యాయి. కథల పోటీల్లో బహుమతులు కూడా వచ్చాయి.

ప్రతి రచయిత ముందు బాలసాహిత్యాన్నే రాయడానికి పూనుకుంటాడు. ఆ ప్రయత్నం క్రమేపీ వృద్ధి చెంది, కథలు, నవలలు, వ్యాసాలు రాయడానికి దోహదపడుతుంది. కల్లూరి రాఘవేంద్రరావు విషయంలోనూ అలాగే జరిగింది. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన తరువాత పిల్లల కోసం ప్రత్యేకంగా కొన్ని గేయాలు, కథలు రాయవలసిన అగత్యం ఏర్పడింది. దాంతో కొన్ని కథాగేయాలు కూడా రాయడం జరిగింది. వీరి కథా గేయాలు పిల్లల్ని బాగా ఆకట్టుకున్నాయి. వీరు వాటిని పంచతంత్ర కథల ఆధారంగా రాయడం జరిగింది. కోతి-మొసలి, కొంగ- తాబేలు, ఎండ్రి- కొంగ, మనిషి- కాకి, పాము-ముంగిస మొదలైనవి బాలలను విశేషంగా ఆకర్షించాయి.



కల్లూరి రాఘవేంద్రరావు

'ఏ భాష మాట్లాడే వాళ్ళయినా బాలలు- బాలలే. వారి మనోభావాలు ఒకటిగానే ఉంటాయి. అందుకోసం నేను కన్నడ, హిందీ, ఇంగ్లీషు భాషలలో వచ్చిన వివిధ బాల సాహిత్యాన్ని చదివాను. వాటిని అనువదించాను' అంటారు కల్లూరు రాఘవేంద్రరావు. కాన్వెంట్లలో చదివే పిల్లలు బడిలో 'రైమ్స్' నేర్చుకొని ఇళ్ళలో తల్లిదండ్రుల ముందు పాడి వాళ్ళను ఆనందపరచడం, దాంతో పిల్లల్ని ఆంగ్ల మాధ్యమానికే పంపటం గమనించి ఒక రచయితగా, ఉపాధ్యాయుడిగా తన వంతు కృషిగా ఆ ఆంగ్ల గేయాలను తెలుగులోకి అనువదించి, వాటిని పాడి వినిపించారు. పిల్లల్ని ఇవి చాలా బాగా ఆకర్షించాయి. 'మ్యావ్-మ్యావ్- పిల్లి', 'గుండడు- బండడు', చూచితిని పిట్టను తొలిసారి, ఒకటి రెండు మూడు, వింత వైద్యుడు, నా ఇల్లు, ఇంద్రధనుస్సు, వానల్లు కురిసేది మొదలైనవన్నీ ఆంగ్లం నుండి వీరు తెలుగులోకి అనువదించారు.

కల్లూరు వయసును బట్టి బాల సాహిత్యాన్ని విభజించారు. 3-6 సంవత్సరాల మధ్య వయసు పిల్లల మనోభావాలను గుర్తించి, వారు పరిసరాల్లో ఆసక్తిగా చూసే వస్తువులనే ఎన్నుకొని బస్సు, సైకిల్, బంతి, విమానం, ఏనుగు, కప్ప, చిలుక మొదలైన వాటిపై చిన్న చిన్న గేయాలు రాశారు. 6-8 సంవత్సరాల మధ్య వయసు వారికి సర్కస్ ఏనుగు, వాన, రంగులు, బొమ్మనాది, గింజలు, మొక్కలు, హరివిల్లు, జడ, పలక పదవలపై గేయాలు, 9-12 సంవత్సరాల పిల్లలకు గణితం, సైన్సు, సాంఘికం, నీరు గాలి, మొదలైన గేయాలు రాశారు. వీరిని అనేక సాహితీ సంస్థలు ఘనంగా సత్కరించాయి.



- పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

రచయిత చిరునామా...
కల్లూరి రాఘవేంద్రరావు
ఇ.నెం, 26-4-982, త్యాగరాజ నగర్,
హిందూపురం-515201
అనంతపురం జిల్లా
ఫోన్:08556-225254, సెల్: 9493271620

## దారి కనుక్కోండి



## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-33



## ఆధారాలు

### అడ్డం

2. 'హంతకుడు' స్త్రీలింగంలో వ్రాసుకొండి (3)
4. 'గ్రీన్‌ఫీల్డ్' లిమాత్రమ మిదే అటుగా వ్రాయండి (5)
7. పంచె వత్త లుప్తమై చెదిరినది (3)
9. మూడు భుజాలు కలిగినది (4)
11. రవాణాకి ప్రత్యేకంగా ఉద్దేశించి ఇటీవల ప్రతిపాదించిన ఈ రైలు మార్గం తూర్పు విభాగం ఈ పట్టణాలను కలుపుతుంది. '....?' (4) అటుగా
13. దక్షిణ కొరియా అధ్యక్షుని నివాసగృహం ఇది (3)
14. వ్యాధిని నిరోధించే మందు (3)
15. ఇటీవల గోవాలో జరిగిన 37వ 'ఇఫీ' చలన చిత్రోత్సవంలో ఈ చిత్రం గోల్డెన్ పికాక్ పురస్కారాన్ని గెలుచుకుంది (3) అటుగారండి.
16. 'జంజర్'ని హిందీలో మీకివ్వండని అటుగా చెప్పండి (4)
18. 11 అడ్డంలోనిదే రెండవ ఆన్సర్ (4)
19. 'కేంద్రకాలు' చివరలుప్తం (3)
22. స్మశానాన్ని కాచుకునేవాడు చెదిరాడు (5)
23. 'అలెక్స్‌బోర్న్' లో 3,4 అక్షరాలు పోయినవి (3)

### నిలువు

1. స్త్రీకి పైకొచ్చింది (3)
2. నిరంతరం ఎదురెక్కింది (4)
3. 'స్త్రీకి' మరోలా చెదిరింది (4)
5. 'ఇచ్చేయ్‌వా' ని హిందీలో (3)
6. ప్రధాన రేవు పట్టణాల నిర్వహణ బాధ్యతను నియమించేది (5) పైకి
8. 'పయాగుల్‌వనాగ్' లో మధ్య రెండక్షరాలు లుప్తం (5)
9. 'ముసిమి'ని ఇంగ్లీష్‌లో అయితే ఎలా పలుకుతారు (3)
10. 'రియోగ్రాండి' నది ఈ దేశాలకు సరిహద్దు 1 మాత్రమే వ్రాసుకోండి (3)
12. 'లునడ్' యధాలాపంగా వ్రాసుకోండి (3)
17. '...దగ్రా' వ్రాయండి (3)
20. 10 నిలువులోనిదే రెండో ఆన్సర్ వ్రాయండి (4) పైకి
21. భారతదేశంలో అతిపెద్ద ఎల్ఎన్‌జీ టర్మినల్ ఈ రేవు పట్టణంలో స్థాపించారు (4)
24. పాఠం (3)

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్, హైదరాబాద్, సెల్: 8143616342

## సై ఆట



గతవారం తారా 'పదం' సమాధానాలు

# ప్రాస-పదనిస : 32

పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్ల పదాలతో గడులని పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలని కలిపితే... బాసిల్లస్ ఆంత్రాసిస్ అనే బాక్టీరియా వల్ల గొర్రెల్లో ఆంత్రాక్స్ వ్యాధి వస్తుందని కనుగొన్న ప్రసిద్ధ జర్మనీ శాస్త్రవేత్త పేరు దర్శనమిస్తుంది.

రూపకర్త: బొడ్డు మహేందర్
చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా,
సెల్: 9963427242




ప్రాస-పదనిస-31 సమాధానాలు



# సర్కస్ జీవితాలు

జెమినీ... ర్యాంబో... రాయల్.... రాజ్‌కమల్... రేమన్... అమర్... ఆసియా... ఇవన్నీ సర్కస్ కంపెనీల పేర్లు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన కంపెనీలు... మాటలు నేర్వని పసిపిల్లల నుంచి వయోవృద్ధుల దాకా అందరికీ.. అన్ని వర్గాల వారికీ వినోదం పంచుతున్న ఓ కళాత్మకరూపం సర్కస్.
ఆధునిక ప్రసార మాధ్యమం బుల్లితెర వచ్చాక... సహజంగానే సర్కస్‌కు కొంత కళ తగ్గింది. లక్షల రూపాయల నిర్వహణ వ్యయంతో సర్కస్ కంపెనీల మనుగడ ఇప్పుడెలా వుంది? ఓ వంక సినిమాలు ...మరో వంక శాటిలైట్ టీవి ఛానెళ్ళు.. వీటి మధ్య సర్కస్ కళాకారులు వెల వెల పోతున్నారు. ప్రాచీన కళారూపంగా ప్రారంభమై వర్తమాన, ఆధునిక యుగాలకు ఆసక్తికరమైన కళాత్మక విన్యాసంగా వర్థిల్లుతున్నది. 30 అడుగులపైన గాల్లో ఎగురుతూ చేసే ట్రపెజె ఫీటుతో పాటు అబ్బురపరిచే జిమ్నాస్టిక్స్ విన్యాసాలను మనం సర్కస్‌లో మాత్రమే చూడగలం. ఏనుగులు, గుర్రాలు, ఒంటెలు చేసే అరుదైన విన్యాసాలు అందర్నీ ఊపిరి బిగపట్టేట్టు చేస్తాయి. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ముఖం నిండా నవ్వు పులుముకొని సర్కస్ కళాకారులు చేసి ఆశ్చర్యపరిచే విన్యాసాలు ఎవరినైనా అబ్బురపరుస్తాయి. కొందరు కళాకారులైతే ఈ వినోదం కోసం తమ జీవితాలనే త్యాగం చేస్తున్నారు.

సర్కస్ కళకు పుట్టిల్లు రోమ్‌నగరం. అప్పట్లో అక్కడ గుర్రాలతో చిత్ర, విచిత్ర విన్యాసాలను చేయిస్తుండేవారు. సింహాలు, పులులతో అరుదైన విన్యాసాలను చేయించి ప్రజలను అల రించేవారు. దీంతోపాటు కొందరు కళాకారులు ప్రత్యేకంగా జగ్లింగ్, ఆక్రోబాట్ విన్యాసాలను





ప్రదర్శిస్తూ అందర్నీ ఆకట్టుకునేవారు. గ్రీకులో సైతం ఈ సర్కస్ ప్రదర్శనలు కొనసాగేవి. రోమ్‌లో పాలటైన్, అవెంటైన్ హిల్స్ మధ్య ఏర్పాటైన సర్కస్ మ్యాగ్జిమస్‌లో ఈ ప్రదర్శనలు కొనసాగేవి. ఈ స్టేడియంలో ఆ కాలంలోనే రెండున్నర లక్షల మంది ప్రజలు సర్కస్‌ను తిలకించి ఆనంద పడేవారు.

## ఆధునిక యుగంలో...

సర్కస్‌కు మొదట పాపులారిటీ వచ్చింది మాత్రం ఇంగ్లాండ్‌లోనే. 18వ శతాబ్దంలో ఫిలిప్ ఆస్లే అనే వ్యక్తి లండన్లో మొదట సర్కస్ ప్రదర్శననిచ్చారు. ఆయన సర్కస్ కంపెనీ 1768 జనవరి 9న మొదటిసారిగా ప్రదర్శనిచ్చింది. ఆయన ఇచ్చిన ప్రదర్శనల్లో వేగంగా వచ్చే గుర్రం రింగ్ గుండా దూసుకుపోవడమనే ఫీట్‌కి మంచి ఆదరణ లభించింది. మొదట కొన్ని ప్రదర్శనలతో కొనసాగిన ఆయన సర్కస్ ఆ తర్వాత టంబ్లర్స్, టిగ్ట్రోప్-వాకర్స్, జగ్లర్స్, డాగ్‌తో విన్యాసాలు వంటివి చేర్చారు. ఫిలిప్ ఆస్లేతో పాటు ఆధునిక సర్కస్‌కు మరింత పాపులారిటీ తీసుకువచ్చిన వ్యక్తి ఆంటానియో ఫ్రాంకోని. ఫ్రెంచ్ సర్కస్ వ్యవస్థాపకులుగా చెప్పుకునే ఆయన ప్రదర్శనలు అందర్నీ అబ్బురపరిచేవి. ఇంగ్లాండ్‌కు చెందిన జాన్ బిల్ రికెట్స్ ఆధునిక సర్కస్‌ను అమెరికాకు తీసుకువచ్చారు. ఆయన ప్రారంభించిన హ్యాజెస్ రాయల్ సర్కస్ 1780 నుంచి ప్రదర్శనలివ్వడం మొదలెట్టింది. ఇక యుఎస్‌లో 1793 ఏప్రిల్ 3లో సర్కస్ బిల్డింగ్‌ను నిర్మించారు. అమెరికా అప్పటి అధ్యక్షుడు జార్జి వాషింగ్టన్ ఇక్కడే ఓ సర్కస్ ప్రదర్శనను తిలకించడం విశేషం. చైనాలో సైతం నాటి నుంచి నేటి వరకు సర్కస్ మంచి పాపులారిటీ సంపాదించుకుంది. చైనీయుల సంప్రదాయ యాక్రోబాటిక్ విన్యాసాలతో కొనసాగే ఈ సర్కస్ ప్రదర్శనలను ప్రపంచవ్యాప్తంగా అందరూ తిలకించేందుకు ఇష్టపడతారు. ఇక 1974లో మొదటిసారిగా మాంటె కార్లోలో ఇంటర్నేషనల్ సర్కస్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

## ఇండియన్ సర్కస్...

మన దేశంలో సర్కస్‌కు మంచి ఆదరణ ఉంది. ఇండియన్ సర్కస్‌గా ప్రపంచ వ్యాప్తంగా పేరు సంపాదించుకుంది. ఇండియన్ సర్కస్‌కు పితామహుడు ప్రొఫెసర్ విష్ణుపత్ చత్రే. ఆయన మహారాష్ట్రలోని అంకాల్కప్ ప్రాంతానికి చెందిన వారు. రెండు కళలకు ఆయన ఈక్వెస్ట్రియన్, సింగింగ్ ఆర్ట్‌లో ఆయన ఎంతో ఆరితేరారు. ఆయన మొదట రాజా కురుదువాడ్ వద్ద గుర్రపు శిక్షకునిగా పనిచేసేవారు. భారతీయులు సర్కస్‌ను ప్రారంభించాలంటే ఓ శతాబ్ద కాలం పడు తుందని విలియమ్ చిరిని అనే విదేశీయుడు అవహేళన చేయగా దీన్ని ఛాలెంజ్‌గా తీసుకొని ప్రొఫెసర్ విష్ణుపంత్ చత్రే దేశంలో మొదటి సర్కస్ కంపెనీని ప్రారంభించారు. దీంతో 1880 మార్చి 20న దేశంలో మొదటిసారిగా సర్కస్ ప్రదర్శన జరిగింది. చత్రేని పాటు ఆయన భార్య ట్రపెజె ఆర్టిస్ట్‌గా గాల్లో ఎగురుతూ చక్కటి ప్రదర్శనలిచ్చేవారు. ఈ సందర్భంగా క్రూరమృగాలతో సైతం ప్రదర్శనలిచ్చి అందర్నీ అలరించేవారు. చత్రె తన సర్కస్ ప్రదర్శనలను ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ఇచ్చారు. సర్కస్‌ను ప్రారంభించిన నాలుగవ సంవత్సరంలోనే ఆయన ఆసియాలోని వివిధ దేశాల్లో ప్రదర్శనలివ్వడం విశేషం. కీలేరి కున్హిక్కన్నన్ కేరళ సర్కస్ పితామహునిగా ప్రసిద్ధిగాంచారు. ఆయన మొదట ఓ జిమ్నాస్టిక్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేసేవారు. చత్రేని ఓసారి కీలేరి కలిశారు. దీంతో జిమ్నాస్టిక్స్‌లో కీలేరి శిక్షణ ఇచ్చిన యువతీయువకులకు చత్రే తన సర్కస్ కంపెనీలో ఉపాధి కల్పించేవారు. ఆయన వద్ద శిక్షణ పొందిన వారిలో పరియాలి కన్నన్, పూవదన్ కున్హంబు, పూవదన్ గోవిందన్ వంటి కళాకారులు తమ అద్భుత జిమ్నాస్టిక్ విన్యాసాలతో ఆ కాలంలో ఎంతో పేరుగాంచారు. 1910లో ఆయన శిక్షణనిచ్చిన కన్నన్ బంబోయో అని కళకారుడు ప్రపంచ ప్రఖ్యాతిగాంచారు. ఇక దేశంలో పేరుగాంచిన సర్కస్ కంపెనీలు కొన్ని ఉన్నాయి. కొన్ని దశాబ్దాల క్రితం ప్రారంభమైన జెమినీ సర్కస్, జంబో సర్కస్, గ్రేట్ రాయల్ సర్కస్, గ్రేట్ బాంబే సర్కస్, రాజ్‌కమల్ సర్కస్, గ్రేట్ రేమన్ సర్కస్, అమర్ సర్కస్‌లు పలు రకాల సర్కస్ విన్యాసాలతో ప్రజలను అలరించాయి. ఇక రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన ర్యాంబో సర్కస్ వంటి పేరొందిన కంపెనీలు వింత,వింత విన్యాసాలతో ప్రజలను అబ్బురపరుస్తున్నాయి.

## సర్కస్‌కే జీవితాలు అంకితం...

సర్కస్‌లో వివిధ రకాల విన్యాసాలతో అందర్నీ అబ్బురపరుస్తారు కళాకారులు. ఎప్పటికప్పుడు కొత్త రకాల విన్యాసాలతో ఈ కళాకారులు అందర్నీ మైమ రపిస్తారు. వీటిలో గాల్లో ఎగురుతూ చేసే ట్రపెజ్, ఏరియల్ సిల్క్, కార్డె లిస్సె వంటి విన్యాసాలు, యాక్రో బాటిక్స్‌ను ఆర్టిస్టులు ఎంతో అలవోకగా చేస్తారు. జిమ్నాస్టిక్స్‌లో టంబ్లింగ్, ట్రాంపో లైన్ వంటి ఫీట్లు సందర్శకులను చూపు తిప్పుకోకుండా చేస్తాయి. సర్కస్‌లో సాధా రణంగా కనిపించే జగ్లింగ్ విన్యాసాలు, జగ్లింగ్, జిమ్నాస్టిక్స్ కలయికతో చేసే ఈక్విలి బ్రిస్టిక్స్‌ను కళాకారులు ప్రదర్శిస్తారు. ప్లేట్ స్పిన్నింగ్, రోలింగ్ గ్లోబ్ ప్రదర్శనలను కళాకారులు నిర్వహి స్తారు. ఏనుగులు, గుర్రాలు, ఒంటెలు, కుక్కలతో చిత్ర,విచిత్ర విన్యాసాలు చేయిస్తూ ఆర్టిస్టులు సందర్శ కులను మురిపిస్తారు. ఇక సర్కస్‌లో పనిచేసే ఆర్టిస్టుల జీవిత గాథలు వర్ణనాతీతం. తమ జీవితాలను ఇక్కడే గడిపేస్తుంటారు. జీవితాంతం సర్కస్‌లోనే పనిచేస్తూ కుటుం బాలను వెంటే ఉంచుకొని పోషిస్తుం టారు. రెండు తరాలుగా అదే సర్కస్‌లో పనిచేస్తు న్నవారు న్నారు. చిన్నతనంలోనే సర్కస్‌లో చేరి ఇక్కడే పెళ్లిళ్లు చేసుకొని పిల్లల్ని కని వారిని పోషిం చుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న కళాకా రులు కూడా కొందరున్నారు. ఆడ కళాకారుల్లో కొందరైతే పిల్లలు చదువుకు నే వయసు వచ్చిన తర్వాత తాము తప్పుకొని స్వస్థలానికి వెళ్లి పిల్లలను చదివించుకుంటా రు. కొందరు మగ కళాకారులు తమ భార్యా పిల్ల లను తమ స్వస్థలంలో విడిచిపెట్టి నెల నెలా డబ్బుపంపు తుంటారు. వారిని సంవత్సరానికో లేదంటే రెండు సంవత్సరాలకు ఒకసారి వెళ్లి చూసి వస్తుంటారు.





> “ జీవితం ఓ సర్కస్‌లాంటిది. ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ మూటా ముల్లె సర్దుకోవడం..ముందుకు సాగిపోవడం.
> – బెన్ హెట్చ్. అమెరికన్ సినీ రచయిత, నాటక రచయిత ”

### ప్రేక్షకులను అలరించడమే మా ధ్యేయం...

*– దిలీప్, సుజిత్(తండ్రి, కొడుకు),ర్యాంబో సర్కస్ యజమానులు.*

పుణె కేంద్రంగా 20 సంవత్సరాల క్రితం ర్యాంబో సర్కస్‌ను ప్రారంభించాం. దేశంలోని ఢిల్లీ, ముంబయ్, బెంగళూర్, చెన్నై వంటి ప్రధాన నగరాలతో పాటు ఆయా రాష్ట్రాల్లోని చిన్న పట్టణాల్లో సైతం ప్రదర్శనలిచ్చాం. గల్ఫ్‌లోని దాదాపు అన్ని దేశాల్లో ప్రదర్శనలిచ్చాం. ప్రస్తుతం



హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి మెట్రో ప్రాంతంలో శివరాత్రి పండుగ రోజున సర్కస్‌ను ప్రారంభించాం. ప్రతిరోజు ఇక్కడ మధ్యాహ్నం ఒంటి గంట, నాలుగు, రాత్రి ఏడు గంటలకు షోలను నిర్వహిస్తున్నాం. ఇక ర్యాంబో సర్కస్‌ను ప్రారంభించిన కాలం నుంచి నేటి వరకు మాకు ప్రేక్షకుల ఆదరణ ఏనాడూ తగ్గలేదు. ఇటీవల కాలంలో బాగా పెరిగింది. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త రకాల విన్యాసాలను ప్రదర్శిస్తూ ప్రజల మన్ననలను చూరగొంటున్నాం. ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రత్యేకంగా అర్జెంటీనా, ఆఫ్రికా ఖండంలోని



ఇథియోపియా, నేపాల్ దేశం నుంచి ప్రత్యేకంగా విదేశీ కళాకారులను రప్పించి ప్రదర్శనలిస్తున్నాం. ప్రస్తుతం మా వద్ద దాదాపు వంద కళాకారులతో కలిసి మొత్తం 350మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వీరందరికి జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులు కలిపి ప్రతి రోజు లక్షన్నర వరకు ఖర్చు అవుతోంది. దేశంలో ఎసి సర్కస్‌గా ర్యాంబో సర్కస్ పేరుగాంచింది. ఎసి కోసం ప్రతిరోజు 40 వేల రూపాయల డీజిల్ ఖర్చు అవుతోంది. ఇక కళాకారులందరికీ భోజన వసతితో పాటు 10వేల రూపాయలకు తక్కువకాకుండా జీతభత్యాలు ఇస్తున్నాం. విదేశీ కళాకారులకైతే నెలకు లక్ష రూపాయలను ఇవ్వాల్సి వస్తోంది. రోజు,రోజుకు నిర్వహణ వ్యయం పెరుగుతున్నా ప్రజలను అలరించడమే మా ధ్యేయం.

" అమాయకంగా నటించే మానవ సమూహాన్ని చూసేందుకు ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు తదితర జంతువులు గుమిగూడే ఓ సరదా ఆట స్థలమే సర్కస్.

– ఆంబ్రోస్ బియర్స్. అమెరికన్ రచయిత, జర్నలిస్టు, ఎడిటర్ "



మరికొందరు కళాకారులు తమ పిల్లలను వివిధ అంశాలలో శిక్షణనిచ్చి వారినీ సర్కస్‌లోకి దింపుతున్నారు. ముఖం నిండా నవ్వుతో సందర్శకులకు రెండు, మూడు గంటల పాటు పూర్తి వినోదాన్ని, ఉల్లాసాన్ని పంచే ఈ కళాకారులు తమ జీవితాలను సర్కస్‌కే అంకితం చేస్తున్నారు. ప్రేక్షకుల ముందు గాల్లో వింత విన్యాసాలు చేసే కళాకారులు తమ ప్రాణాలను పణంగా పెట్టి విన్యాసాలు చేస్తూ అందర్నీ అలరిస్తారు. జీవం ఉట్టిపడేవిధంగా ప్రదర్శనలిస్తూ అందరి చేత చప్పట్లు కొట్టిస్తారు. సినిమాలు, టివి ఛానెల్స్‌లో వస్తున్న వినోద కార్యక్రమాల మూలంగా సర్కస్‌కు కొంతవరకు ఆదరణ తగ్గుతోంది. దీంతోపాటు కళాకారులు, సిబ్బందికి జీతభత్యాలు, నిర్వహణ వ్యయం పెరుగుతుండడంతో ఇటీవల కాలంలో పలు సర్కస్ కంపెనీలు మూతపడ గా కొన్ని మరికొన్నింట్లో విలీనమయ్యాయి. ఖర్చులు బాగా పెరుగుతుండడం, ఆదరణ తగ్గుతుండడం ఆ నిర్వాహకులకు సర్కస్‌ను కొనసాగించడం కష్టంగా మారింది.

**కళాకారుల వ్యక్తిగత జీవితాలు ఎలా ఉంటాయి?**

ఆడా మగా, చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ తెల్లవారు జామున నాలుగింటికల్లా నిద్ర లేస్తారు. లేవాలి. అదొక నియమం ఉదయాన్నే వ్యాయామం తప్పని సరి. రోజుకు మూడు షోలలో శరీరాన్ని వంపులు తిప్పుతూ, గగుర్పొడిచే విన్యాసాలు చేయాలంటే శరీరం, మనస్సు ఆధీనంలో ఉండటం తప్పనిసరి. అం దుకే ప్రతి సర్కస్ కంపెనీలో వ్యాయామాల కు పెద్ద పీట వేస్తారు. అవి కూడా ఏదో మొక్కుబడి వ్యాయామాలు కాకుండా శిక్షకుల నేతృ త్వంలో చేయిస్తారు. కళాకారుల శరీరాకృ తికి, వారి అభీష్టాని కి తగ్గట్టు ఫీట్స్ నేర్పిస్తారు. ప్రతిరోజూ వారు వివిధ రకాల విన్యాసా లను కూడా తర్ఫీదు చేయాల్సి



ఉంటుంది. ఆ శిక్షకులకూ కూడా రోజూ అగ్ని పరీక్షే. ఎప్పటికప్పుడు కొత్త ఫీట్స్‌కి రూపకల్పన చేసి, కళాకారులకు నేర్పించాల్సి ఉంటుంది. సర్కస్ కంపెనీ ఏవో కొద్ది ఫీట్స్‌ని నమ్ముకుని రం గంలోకి దిగదు. తప్పనిసరి ఫీట్స్ కొన్ని మాత్రం ప్రతి షోలో వుంటాయి. మిగతావన్నీ ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఆ మాటకొస్తే మధ్యాహ్నం షోలో ప్రదర్శించిన కొన్ని విన్యాసాలు ఫస్ట్ షోలో కనిపించవు. అలాగే సెకండ్ షోలో మరికొన్ని కొత్తవి వుంటాయి.

***సృజనాత్మకత ప్రధానం:***

కళాకారులకు సృజనాత్మకత ఎంతో అవస రం. శిక్షకులు చెప్పిందే చేయడం కాకుండా.. ఆ విన్యాసాలను అవలీలగా.. అలవోకగా చే యగల ఓర్పు నేర్పు వారికి ఉంటాయి. వివిధ, సర్కస్ కంపెనీలలో పోటీ ఈ సృజనాత్మకత మీదే ఆధారపడి ఉంటుంది. అందుకే శిక్షకు లకు విశేషమైన డిమాండ్ ఉంటుంది. ఆ శిక్షకులు సైతం కంపెనీ యాజమాన్యం సమకూర్చే గుడారా ల్లోనే ఇరవైనాలుగ్గంటలూ నివాసం ఉంటున్నా, సమకాలీన ఆధునిక సమాజంలో వస్తున్న మార్పులు, జరుగు తున్న సంఘటనలను తెలుసుకుంటూ ఉంటారు. వాటికి అనుగుణంగానే వారు వివిధ ఫీట్స్‌కు జీవం పోస్తుంటారు. అప్పుడు మాత్రం ప్రేక్ష కుల అభిమానాన్ని పొందగలుగుతారు. సహజంగానే సర్కస్ అనేది ఓ ప్రాచీనకళగా ముద్ర పడింది. టీవీలు, సినిమాలు ప్రధాన ప్రచార మాధ్యమాలుగా వెలుగొందుతూ, విశేష ప్రభావం చూపుతున్న ఈ రోజుల్లో ఆధునిక భావజాలంతో కూడిన విన్యాసాలకు రూప కల్పన చేయడం ద్వారా సర్కస్ కళకు ఆధుని కత జోడిస్తున్నామని సర్కస్ శిక్షకులు చెబుతు న్నారు.

**ఇండియా బాగా నచ్చింది...**



సర్కస్ అంటే మాకు ప్రాణం. ర్యాంబో సర్కస్‌లో ప్రదర్శనలిచ్చేందుకు ఆరు నెలల కాంట్రాక్ట్‌తో ఇండియాకు వచ్చాం. ఈ సర్కస్‌లో ప్రఫీస్, అంగూల్ వంటి జిమ్నాస్టిక్స్ విన్యాసాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నాం. చిన్నప్పటి నుంచి సర్కస్‌లో జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలివ్వాలని కోరికగా ఉండేది. ఇందుకోసం అర్జెంటీనాలోని జిమ్నాస్టిక్స్ సెంటర్‌లో ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నాం. ఇండియాలో సర్కస్ ప్రదర్శనలివ్వడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ దేశం మాకు బాగా నచ్చింది. ఆరు నెలల తర్వాత తిరిగి అర్జెంటీనాకు వెళ్తాము. సర్కస్ ప్రదర్శనలిస్తూ ప్రపంచమంతా తిరగాలని మా కోరిక.



**– అవలినీ, కమిలా, జిమ్నాస్టిక్స్ కళాకారులు, అర్జెంటీనా**

**ఫిట్‌నెస్‌పైన శ్రద్ధ...**

20 సంవత్సరాలుగా సర్కస్ రంగంలో పనిచేస్తున్నాను. మా స్వస్థలం బెంగాల్‌లోని వర్ధమాన్ ప్రాంతం. అక్కడే నా కుటుంబం అంతా నివసిస్తోంది. నేను మాత్రం గత రెండు దశాబ్దాలుగా సర్కస్‌లో జిమ్నాస్టిక్స్ విన్యాసాలు ప్రదర్శించడమే కాదు ట్రైనర్‌గా కూడా చేస్తున్నాను. ఫిట్‌గా ఉంటేనే జిమ్నాస్టిక్స్ విన్యాసాలు చేయగలుగుతాం. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు మూడు, నాలుగు గంటల పాటు కఠినమైన ఎక్సర్‌సైజులు చేస్తాం.



***–దేవికేసి(40), జిమ్నాస్టిక్స్ ట్రైనర్, ర్యాంబో సర్కస్.***

> “ గంతకి తగ్గ బొంతలా ప్రతి దేశానికీ దానికి తగ్గట్టు ఏదొక సర్కస్ ఉంటూనే ఉంటుంది. స్పెయిన్‌కి బుల్ ఫైట్..అమెరికాకి హాలీవుడ్ మాదిరిగా.
>
> – ఎరికాజాంగ్. అమెరికా రచయిత్రి, ఫెమినిస్ట్ ”

**కళాకారుల మధ్య సమన్వయం ముఖ్యం:**

ప్రతి సర్కస్ కంపెనీలో సగటున 200 నుంచి 300 మందిదాకా ఉంటారు. వారంతా కలిసి మెలిసి ఉంటారు. పక్క పక్క గుడారాలుంటాయి. ఎక్కడికి వెళ్ళినా ఇదే పద్ధతి. అంతా ఒకే దగ్గర ఉంటారు గాబట్టి అందరి మనసు లూ కలిసే ఉంటాయా అన్న సందేహం రావ డం సహజం. పదిమంది ఒక చోట కలిసి ఉంటే అపోహలు రావడం కద్దు. అలాగని ఎప్పుడూ మనస్పర్ధలు, విభేదాలతో కొట్టు కుంటూ, తిట్టుకుంటూ ఉంటారా? ప్రతిరోజూ సర్కస్ కళాకారుడికి జీవన్మరణ సమస్యే. జీవితంతో చెలగాటమే. అంతే కాదు. కొన్ని





విన్యాసాలను ఒకరి కాన్న ఎక్కువ మంది సభ్యులు సమిష్టిగా చేయాల్సింటుంది. అప్పుడు వారి మధ్య సమన్వయం ఎంతో అవసరం.... ఏ ఒక్కరి నుంచైనా ఒక్క క్షణం ఆలస్యం జరిగినా ఆ టీమ్ మొత్తం కుప్పకూలిపోయే ప్రమాదం వుంది. ఉదాహరణకు ఆకాశంలో ఉయ్యాలలు ఊగుతూ.. చేతులు మారుతూ ఒకరినొకరు పట్టుకు వేళాడుతూ చేసే విన్యాసం... కింద నెట్ ఉంటుంది. అది వేరే విషయం. కాని ఆ విన్యాసంలో రెప్ప పాటు కాలమే ఓ ప్రమాణం. ఒకే ఒక్క క్షణంలో ఇద్దరి మధ్య సమన్వయం కుదరాలి. ఒకరు చేయి అందించాలి. మరొకరు ఆచేయి అంది పట్టుకోవాలి. లేదంటే కింద పడటమే. ఈ ప్రత్యేక విన్యాసంలో ఆ వ్యక్తి కింద పడ్డా ప్రాణాపాయం ఉండకపోవచ్చు కాని క్రెడిబిలిటీ మాటేమిటి? అదే పనిగా నాలుగుసార్లు కిందపడితే ప్రేక్షకులు అభిమానంతో కాక అవహేళనతో చప్పట్లు కొడతారు..ఈలలు వేస్తారు. అది సర్కస్ బ్రాండ్ ఇమేజికి దెబ్బ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ముఖ్యంగా కళాకారులంతా ఒక కుటుంబం లో మాదిరి కలిసి మెలిసి ఉంటారు. వారి మధ్య వైషమ్యాలకు తావుండదు. కేవలం అభిప్రాయాలు మాత్రమే ఉంటాయి తప్ప పగలు, ప్రతీకారాలు వుండవని నిర్వాహకులు చెబుతా రు. కాని ఒకవేళ అలాంటివి ఉంటే మాత్రం వేదిక మీద విఫలం చెందడం ఖాయం. అందుకే అలాంటి వైషమ్యాలు ప్రదర్శన సమ యంలో మన సులోకి రాకుండా జాగ్రత్త పడుతుంటారు.

**జంతువులతో చెలగాటం:**

సర్కస్ అనగానే పులులు, సింహాలు, ఏనుగు లు, కుక్కలు, ఒంటెలు, గుర్రాలు గుర్తుకొస్తా యి. చిన్న పిల్లలను ఆకర్షించాలంటే ఇవి తప్ప ని సరిగా ఉండాలి. పులులు, సింహాలను ప్రద ర్శనల్లో నిషేధించడంతో ఇప్పుడు అవి కనిపిం చడం లేదు. మిగతా వాటిల్లో ఏనుగులతో జాగ్రత్తగా ఉంటుంటారు. వాటిని అదుపు చేసే రింగ్ మాస్టర్‌కి ప్రతి షో అగ్నిపరీక్ష గానే ఉంటుంది. ఒక్కసారి అవి ఎదురు తిరుగు తుంటాయి. ఏ కొంచెం తేడా వచ్చినా ప్రేక్షకుల భద్రత ప్రశ్నార్థక మవుతుంది.

**బఫూన్లు:**

చిన్నా, పెద్దా తేడా లేకుండా అందర్నీ అలరించే జీవి చిత్ర వేషధారి సర్కస్‌కే హైలైట్... ఎక్కువగా మరుగుజ్జు మనుషులను ఏరికోరి యాజమా న్యం ఎంపిక చేసుకుంటుం ది. వారి కోసం హాస్యాన్ని మేళవించి కొన్ని ఎపిసోడ్స్ తయారు చేస్తారు. సీరియస్ గా సాగే విన్యా సాలు... వీరి చేష్టలు ప్రేక్షకులకు కొంత ఆటవిడుపుగా ఉంటాయి. తమ జీవితాల్ని విషాదాన్ని అలానే అణచుకొని వీరు ఎదుటి వారికి వినోదాన్ని పంచుతారు.

**తల్లిదండ్రులకు దూరంగా ఉండడం బాధగా అనిపిస్తుంది.**



మరుగుజ్జునైన నేను సర్కస్‌లోకి నాలుగు సంవత్సరాల క్రితం ప్రవేశించాను. ఇందులోకి వచ్చేముందు కొంత శిక్షణ తీసుకున్నాను. మాది పూణె. అక్కడ నాకు తల్లిదండ్రులతో పాటు అన్న, చెల్లెలు ఉన్నారు. సర్కస్‌లో ప్రేక్షకులను నవ్వించ డమే నా జీవనోపాధి. అప్పుడప్పుడు తల్లిదండ్రులు గుర్తుకువస్తారు. దీంతో బాధ కలుగుతుంది.

*– సైఫ్ అలీ(28), బఫూన్.*

**ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాను...**



సర్కస్‌లో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించడంలో బఫూన్లదే కీలక పాత్ర. కళాకారులు వింత, వింత విన్యాసాలు చేస్తూ అందర్నీ ఆకట్టుకుంటారు. వారు చేసే విన్యాసాల విరామంలో మా బఫూన్ల బృందం ప్రేక్షకులను నవ్విస్తుంది. హాస్యపు చేష్టలతో వారిని కడుపుబ్బ నవ్విస్తాం. మా స్వస్థలం కేరళలోని త్రివేండ్రమ్ ప్రాంతం. సర్కస్ రంగంలో గత 28 సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. ర్యాంబో సర్కస్‌లో ఏడు సంవత్సరాల క్రితం చేరాను. అంతకుముందు గ్రేట్ బాంబే సర్కస్, నేషనల్ సర్కస్‌లో పనిచేశాను. నాకు భార్యతో పాటు ఇద్దరు కొడుకులు ఉన్నారు. వారంతా త్రివేండ్రంలోనే ఉంటారు. నా పిల్లలిద్దరిని అక్కడే చదివిస్తున్నాను. సంవత్సరానికి రెండు,మూడు సార్లు మాత్రమే కుటుంబాన్ని కలిసేందుకు వెళ్తాను. తరచుగా నా భార్య, పిల్లలు గుర్తుకువస్తారు. కానీ సంవత్సరం పొడవునా కొనసాగే సర్కస్‌లో పనిచేయడమే మా జీవనోపాధి.

*–బిజూ నాయర్, బఫూన్ల ఇంచార్జి, ర్యాంబో సర్కస్.*

అనేక ప్రతి కూల పరిస్థి తుల మధ్య సర్కస్‌లో పనిచేసే కళా కారుల జీవి తాలు ఆసక్తిక రంగా ఉంటాయి. వీరంతా

**“ ఎన్నికల ప్రచారం..సర్కస్..ఈ రెండింటిలో చాలా పోలికలున్నాయి. రెంటిలోనూ వినోదానికి కొదువ లేదు. నేతల మాటల్లో నిజాలుండవు. రిస్కులు తీసుకోరు. కాని సర్కస్‌లో చేసేవన్నీ నిజాలే. రిస్కులే ”**

హైదరాబాదులో ప్రస్తుతం నడుస్తున్న ఓ సర్కస్ కంపెనీని సూర్య ఆదివారం మ్యాగజైన్ ప్రతినిధి సందర్శించి... వారితో ముచ్చటించారు. వారి మనోభావాలను తెలుసుకున్నారు.

***జీవితం సంతృప్తిగా కొనసాగుతోంది...***

***– ఛాంగ్,ఫైర్ డ్యాన్సర్***



ర్యాంబో సర్కస్‌లో ఫైర్ డ్యాన్స్ చేస్తాను. మంటలతో వింత విన్యాసాలు చేస్తూ వారిని అబ్బురపరుస్తాను. ఈ విన్యాసాలు చేయడం అంత సులభం కాదు. కొన్ని సార్లు ఆదమరిస్తే ప్రమాదం కూడా. కానీ నా విన్యాసాలు చూసి ప్రేక్షకులు చప్పట్లు కొట్టడం ఎంతో ఆనందాన్నిస్తుంది. పది నెలల క్రితం ర్యాంబో సర్కస్‌లో చేరాను. నాకు నెలకు 15వేల రూపాయలు జీతంగా ఇస్తున్నారు. గతంలో రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రదర్శనలిచ్చేవాడిని. మా స్వస్థలం మణిపూర్. నా కుటుంబమంతా అక్కడే నివసిస్తోంది.

***సర్కసే మాకు జీవనోపాధి....***

***అరజ్, ఎవ్‌రా కిరోసి, ఫుటింగ్ ఎర్త్ కళాకారులు, ఇథియోపియా.***



వింత విన్యాసాలతో కూడిన ఫుటింగ్ ఎర్త్ ప్రదర్శనలిస్తున్నాం. ఇప్పటి వరకు వివిధ సర్కస్ కంపెనీలలో



పనిచేశాం. ర్యాంబో సర్కస్‌లో ఆరు నెలల కాంట్రాక్ట్‌తో వచ్చాం. ఈనెల 27తో మా కాంట్రాక్ట్ ముగుస్తుంది. ఆ తర్వాత మా స్వదేశం ఇథియోపియాకు వెళ్లిపోతాం. ఇండియాలో ప్రేక్షకుల స్పందన మాకు బాగా నచ్చింది.

***బాబు కోసం స్వస్థలానికి వెళ్లిపోతాను...***

***– శారదా కేసి, రింగ్ డ్యాన్స్ కళాకారిణి, నేపాల్.***



నేపాల్‌లోని ఎహుడా ప్రాంతం మాది. గత పది సంవత్సరాలుగా ర్యాంబో సర్కస్‌లో పనిచేస్తున్నాను. ఇక్కడ రింగ్ డ్యాన్స్, ఎయిర్‌గన్ షూటింగ్, జగ్లింగ్, కప్‌సాసర్ విన్యాసాలను నిర్వహిస్తున్నాను. నా భర్త దీపక్ కూడా ఇక్కడే జిమ్నాస్టిక్స్ చేస్తున్నాడు. మాకు ఎస్‌కేసి అనే రెండు సంవత్సరాల బాబు ఉన్నాడు. వాడికి నాలుగు సంవత్సరాలు రాగానే నేను ఎస్‌కేసిని తీసుకొని మా స్వస్థలానికి వెళ్లిపోతాను. అక్కడే మా బాబును చదివిస్తాను. అక్కడ తల్లి, సోదరులు, అత్త,మామలు ఉన్నారు.నా భర్త దీపక్ మాత్రం జీవితాంతం సర్కస్‌లోనే పనిచేస్తాడు. సర్కస్‌లో పనిచేస్తూనే ఆయన కుటుంబాన్ని పోషించాలని కోరుకుంటున్నాడు.

***చిన్నప్పటి నుంచి సర్కస్‌లోనే...***

***– రుక్సానా బేగం, రింగ్ డ్యాన్సర్.***

అయిదు సంవత్సరాల వయస్సులో సర్కస్‌లో చేరాను. నా తల్లిదండ్రులు ఇందులో చేర్పించారు. అప్పటి నుంచి 15





సంవత్సరాలుగా ర్యాంబో సర్కస్‌లోనే రింగ్ డ్యాన్సర్‌గా చేస్తున్నాను. ప్రతిరోజు తెల్లవారు జామునే లేచి ఆరు గంటల నుంచి పది గంటల వరకు వ్యాయామాలతో పాటు రింగ్ డ్యాన్సింగ్ ప్రాక్టీస్ చేస్తాను. నాతో పాటు ఆడ కళాకారు లందరూ ఈ ప్రాక్టీస్‌లో పాల్గొంటారు. కేరళకు చెందిన మాస్టర్ పవిత్రన్ మాతో ప్రాక్టీస్ చేయిస్తాడు. నా భర్త సర్వర్ ఇక్కడే లైటింగ్‌ను ఏర్పాటుచేస్తాడు. అతనితో నా వివాహాన్ని మా సర్కస్ కంపెనీ యజమాని దగ్గరుండి జరిపించారు. పూణెలో మా పెళ్లి జరిగింది. మాది బీహార్‌లోని కిషన్‌గంజ్. ప్రస్తుతం ఒకటి,రెండు సంవత్సరాలకొకసారి నా స్వస్థలానికి



వెళ్తుంటాను. మాకు రేహాన్ అనే రెండు సంవత్సరాల బాబు ఉన్నాడు. పిల్లవాడికి చదువుకునే వయసు రాగానే నేను తిరిగి బాబుతో కలిసి స్వస్థలానికి వెళ్తాను. అక్కడ అత్త,మామలు ఉన్నారు. బాబును బాగా చదివించి మంచి ఉద్యోగం చేయించాలని ఉంది.

***జీవితం మొత్తం ఇక్కడే గడిచిపోయింది...***

***– సుఖ్‌దేవ్ పాశ్వాన్(49), ఏనుగుల శిక్షకుడు.***

బీహార్‌లోని పర్బంగ్ మాది. 35 సంవత్సరాలు గా సర్కస్‌లోనే కొనసాగుతున్నాను. గతం లో ఇంద్ర సర్కస్, గ్రేట్ డైమండ్ సర్కస్, గ్రేట్ ఓరియంట్ సర్కస్, రాజ్‌కమల్ సర్కస్, విక్టోరి యా సర్కస్‌లో చేశాను. ర్యాంబో సర్కస్‌లో 17 సంవత్సరాల నుంచి చేస్తున్నా. మా తండ్రి సందేశి పాశ్వాన్

“ సర్కస్‌ని అందరూ ఇష్టపడతారు. ప్రమాదకరమైన ఫీట్స్ చేసి చూపుతారని. జీవితంలో తాము చేయలేనివన్నీ ఇతరులు చేస్తే మజాగానే ఉంటుంది మరి ”

రాజ్‌కమల్ సర్కస్‌లో రింగ్ మాస్టర్‌గా చేస్తుండేవారు. అతనే నన్ను సర్కస్ కంపెనీలో



చేర్పించారు. ఆయన 1995లో చనిపోయారు. మూడున్నర దశాబ్దాలుగా ఈ రంగంలో కొనసాగుతున్నాను. నాకు భార్యతో పాటు ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడ పిల్ల ఉన్నారు. నా పెద్ద కొడుకు ఉద్యోగం చేస్తుండగా మిగతా ఇద్దరు పర్భంగ్‌లోనే చదువుకుంటున్నారు. రెండు సంవత్సరాలకొకసారి మా ఇంటికి వెళ్తాను. వెళ్లి నెల రోజుల పాటు కుటుంబంతో కలిసి ఉంటాను. ఏనుగుల శిక్షకుడిగా పనిచేయడం కొంత కష్టమైన పనే. ఒకసారి రాజ్‌కమల్ సర్కస్‌లో పనిచేస్తున్నప్పుడు ప్రదర్శననిస్తున్న సమయంలో ఒక ఏనుగు ఎదురు తిరిగింది. దాన్ని అదుపు చేయడానికి నానా తంటాలు పడాల్సి వచ్చింది. దానికి అరటిపండ్లు తినిపించి చల్లబరచాల్సి వచ్చింది.

**సర్కస్‌ను ఎంజాయ్ చేస్తాము..**
**–మడీసా, లూకా, అర్జెంటీనా కళాకారులు.(భార్యభర్తలు)**

సర్కస్‌లో జగ్లింగ్, ఫ్లయింగ్



సాసర్ విన్యాసాలను ప్రదర్శిస్తాము. ఇండియాలో ప్రదర్శనలివ్వడం మరచిపోలేని అనుభూతి. ఇక్కడ సర్కస్‌కు మంచి ఆదరణ ఉంది. ముఖ్యంగా విదేశీ కళాకారులకు మంచి డిమాండ్ ఉంది. ఇండియన్ కళాకారులతో కలిసి ప్రదర్శనలివ్వడం మంచి అనుభవం. ఇక్కడివారు చాలా ఫ్రెండ్లీగా ఉంటారు.



**కళాకారులకు అన్ని సౌకర్యాలు...**

ప్రతి రోజు మూడు షోలలో అద్భుత విన్యాసాలను ప్రదర్శించే కళాకారులకు అవసరమైన పూర్తి సౌకర్యాలను కల్పిస్తున్నారు సర్కస్ నిర్వాహకులు. ఉదయం పూట మూడు, నాలుగు గంటల పాటు వ్యాయామాలు, ప్రాక్టీస్ చేసే వారికి మంచి భోజనాన్ని అందించడంతో అన్ని కుటుంబాలకు విడి,విడిగా టెంట్లను ఏర్పాటుచేసి వసతిని కల్పిస్తున్నారు. ఖాళీ సమయాల్లో కళాకారులు మ్యూజిక్ వింటూ, బంధువులతో సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ సేదతీరుతుంటారు. కళాకారులకు పూర్తి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు నిర్వాహకులు. వెజిటేరియన్, నాన్‌వెజిటేరియన్ తినే వారికి విడి,విడిగా భోజనా లను వండుతారు. ర్యాంబో సర్కస్‌లో ఇందుకోసం ప్రత్యేకంగా ఆరుగురు వంటవాళ్లు ఉన్నారు. విదేశీ కళాకారుల కోసం ప్రత్యేకంగా ఇద్దరు వంటవాళ్లు ఉంటే ఆడ కళాకారులకు ఒకరు, మగ కళాకారులకు ఒకరు, సర్కస్‌లో పనిచేసే సిబ్బందికి మరో ఇద్దరు వంటవాళ్లు ఉన్నారు. వీరికి ప్రతిరోజు చికెన్, మటన్, ఫిష్, ఎగ్ వంటకాలతో పాటు పాలు, పండ్లు అన్నింటినీ అందజేస్తారు. దీంతో పాటు ప్రత్యేకంగా శాఖాహార వంటకాలను సైతం వండి కళాకారులకు అందజేస్తున్నారు. కళాకారులు బలంగా ఉంటేనే చక్కగా ప్రదర్శనలిస్తారు కాబట్టి వారికి పూర్తి భోజన వసతిని కల్పిస్తున్నారు నిర్వాహకులు.

– ఎస్.అనిల్‌కుమార్
ఫొటోలు: కె.సర్వేశ్వర్ రెడ్డి.







**డా॥ హిప్నో కమలాకర్**
ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఏ, పి.హెచ్‌డి
సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్
మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.
సెల్: 9390044031, 9390044033




# కామసూత్ర యోగ

*నగం నిలబడి ఉండడం:* ఈ భంగిమ ఇంచుమించుగా అందరికీ సులభంగా సాధ్యమవుతుంది. ఇది దంపతులిరువురి మధ్య అనుబంధాన్ని ఒద్దికను పెంచుతుంది. వారిలో లైంగిక వాంఛలను మరింత మేల్కొలుపుతుంది. రతి చేసేటప్పుడు కూడా ఈ భంగిమలో దంపతులు ఉత్కంఠను, విభిన్నతను అనుభవిస్తూ పరవశులవుతారు.

1. దంపతులిరువురూ ఒకరికొకరు ఎదురెదురుగా నుంచోవాలి. తరువాత పురుషుడు తన కుడికాలిని, మోకాలి వద్ద పైకి మడచి పాదాన్ని నేలపై ఆన్చి, ఎడమ కాలిని నేల మీద మడిచి, ఎడమపాదాన్ని వెనక్కి వంచి ఈ విధంగా కిందకి దిగాలి. స్త్రీ అతని కుడి తొడ మొదటి భాగంలో తన పాదాన్ని ఆన్చి, కుడికాలిని తిన్నగా పెట్టి నుంచోవాలి. తన కుడిచేత్తో అతని మెడను పట్టుకోవాలి. పురుషుడు తన కుడిచేతిని ఆమె ఎడమ పిరుదువైపు ఆన్చి ఉంచాలి. ఆ చేతిని స్త్రీ ఎడమ చేత్తో పట్టుకోవాలి.



2. ఇప్పుడు స్త్రీ ముందుకు జరిగి అతని మోకాలిపై కూర్చుని తన తుంటిని అతని పొత్తికడుపు వద్ద అదిమి ఉంచాలి. ఈ భంగిమలో దంపతులిరువరూ తమ తమ శరీర బరువులను బ్యాలెన్స్ చేసుకోవడానికి వీలుగా, ఒకరినొకరు ఆసరా తీసుకోవాలి. ఆమె తన కుడి చే తిని అతని మెడ చుట్టూ వేసి పట్టుకోవాలి. ఎడమ చేతితో అతని మోకాలిని పట్టుకోవాలి. అదే విధంగా పురుషుడు ఆమె ఎడమ కాలి మోకాలిని, కుడిచేత్తో పట్టుకొని కుడిచేత్తో ఆమె నడుం చుట్టి, ఆమెను మరింత దగ్గరగా అదుముకోవాలి.



3. ఇప్పుడు దంపతులిరువురూ ఒకరివైపు మరొకరు తిరగాలి. ఆమె తన ఎడమకాలిని అతని వీపు మీదుగా వేయాలి. ఆ పాదాన్ని అతను తన ఎడమ చేతిని వెనక్కి విరిచి పట్టుకోవాలి. ఆమె తన కుడి మోకాలిని నేల మీద పూర్తిగా ఆన్చి అతని జననేంద్రియాలకు, తన జననేంద్రియాన్ని తగిలిస్తూ మరింత ముందుకు జరగాలి. ఇక్కడ కూడా దంపతులిరువురూ తమతమ శరీర బరువులను బ్యాలెన్స్ చేసుకోవడానికి, అతను ఆమె నడుముని అల్లుకుపోవాలి. అలాగే స్త్రీ కూడా తన చేత్తో అతని ఎడమ చేతి మీదుగా వీపును చుట్టి పట్టుకోవాలి. తన ఎడమ చేతిని, అతని కుడి మోకాలిపై ఉంచి బ్యాలెన్స్ మెయింటైన్ చేయాలి. ఒకరికొకరు తమ ముఖాలను దగ్గరకు చేర్చుకుని, ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకుంటూ దగ్గరవ్వాలి. పాదాలను నేల మీద దృఢంగా ఆన్చడం, అలా ఆన్చి ఉంచిన పాదం, కాలిని మోకాలి వద్ద సరిగ్గా 90 డిగ్రీలు చేసే విధంగా ఉంచుకోవడం, బ్యాలెన్సుకు చాలా అవసరం. ఈ భంగిమలో స్త్రీ పురుషులిరువురు తమ కాళ్ళలో ఒక దాన్ని నేలకు ఆలంబనగా పెట్టి ఉంచుతారు. మరొక కాలిని మోకాలి వరకు ఉపరితలంతో సమాంతరంగా పెట్టి తొడవద్ద 90 డిగ్రీలు ఉండే విధంగా మోకాలిని ఆన్చుతారు. పరస్పరాభిముఖంగా ఉంచే ఈ భంగిమ వల్ల, తమ తమ శరీర భావాల్ని సమానంగా పంపిణీ అయ్యే విధంగా చేసుకోవడమే కాక చాలా తేలికగా అంగప్రవేశం జరిగి రతిని ఎంజాయ్ చేయగలుగుతారు.



*బల్లపరుపు:*

అతని వీరోచితమైన ప్రేమ, అతని గుండెల్లోంచి వెల్లువలా పైకి ఎగసి, ఆమె హృదయాన్ని తడిపేస్తూ ఆమెలో ఐక్యమవుతుంది. దంపతులిరువురూ తమ తమ స్వయం ఆధిపత్యాన్ని నిలుపుకుంటూనే ఒకరికొకరు అర్పించుకుంటారు. ఇది ఒక ప్రేమైక సంగమం. ఈ సంగమంలో ఎవరూ తక్కువా కాదు. ఎక్కువా కాదు. సరిసమానంగా ఓడిపోతారు. సరిసమానంగా నెగ్గుతారు. అదే నిజమైన ప్రేమ.

**బల్లపరుపు భంగిమ:** ఈ భంగిమలో సమర్థవంతంగా రతి చేయటానికి కావలసింది నిరంతర అభ్యాసం మాత్రమే. ఈ భంగిమకు ఇరువురి శరీరాలలోను తగిన బలం ఉండాలి. అట్లాగే కండరాలు చాలా సులభంగా ఎటుపడితే అటు వంగే విధంగా తయారు కావాలి. అపుడే ఈ భంగిమలో రతి సాధ్యం కావటమే కాదు. ఆనందకరమవుతుంది. కాబట్టి అనంతమైన పారవశ్యాన్ని పొందటానికి వీలుగా చక్కని ప్రాక్టీసు చేసి తరువాత ఈ భంగిమను ఉపయోగించండి.

1. పురుషుడు తన వెన్నుముకను నిటారుగా ఉంచి, నేలమీద తన కాళ్ళను ఒకదానితో ఒకటి బాగా దగ్గరకు చేర్చి కూర్చోవాలి. అపుడు స్త్రీ తన కాళ్ళను విడదీసి, అతని జననాంగం వద్ద, అటో కాలు ఇటో కాలు వేసి కూచోవాలి. తన రెండు కాళ్ళను మోకాళ్ళ వద్ద వెనక్కి మడవాలి. తన రెండు చేతులను అతని మొండెం మీదుగా వెనక్కి జరిపి అతని నడుంపట్టుకోవాలి. పురుషుడు తన రెండు చేతులతో ఆమె వీపు పై భాగాన్ని చుట్టాలి. ఆమె తన ముఖాన్ని అతని నుదురు వద్ద వంచి ఈ ఆలింగనంలో కలిగే పరస్పర శరీరాల స్పర్శను కళ్ళు మూసుకుని, తదేకంగా ఆస్వాదిస్తూ గడపాలి. పురుషుడు కూడా కళ్ళు మూసుకుని తన ప్రియురాలి కౌగిలి ఆనందించాలి.



2. ఇప్పుడు స్త్రీ వెనక్కి వాలి, తన రెండు చేతులను నేల మీద (అతని మోకాళ్ళకు ఇరువైపులా, అవతలివైపుకు) ఆన్చాలి. (చిత్రంలో స్త్రీ అరచేతులను గమనించండి). తరువాత పురుషుడు ఆమె నడుంని రెండు చేతులతో పట్టుకుని బ్యాలెన్స్‌ను అందివ్వాలి. అపుడు ఆమె తన జననేంద్రియాన్ని అతడివైపుకు నెడుతూ తన తొడలను రెండింటినీ పైకి లేపి, మోకాళ్ళు అతని రెండు భుజాల మీదుగా వేసి, పాదాలను అతని వెనుకవైపు చాపి ఉంచాలి. ఈ దశలో ఇరువురి ముఖాలు, సరిగ్గా ఎదురెదురుగా సమాంతర దిశగా ఉండాలి.



3. ఇప్పుడు పురుషుడు, తన రెండు చేతు

లను, ఆమె నడుం మీద నుండి తీసి, వెనక్కి పెట్టి నేల మీద ఆన్చి (పురుషుని అరచేతులను గమనించండి) తన పిరుదులను పైకి ఎత్తాలి. జననాంగాల కలయిక విడిపోకుండా, స్త్రీ



తన కుడికాలిని మోకాలి వద్ద వెనక్కి మడిచి బరువును ముని వేళ్ళపై ఆన్చాలి. అరచేతుల మీద వెనక్కి వాలిన ఆమె, తన శరీరం పై భాగం నడుం వద్ద నుండి విల్లులా వంచి ఉదరభాగం, చాతీ, మెడలను విస్తరించి పెట్టాలి. వెనక్కి పెట్టిన తలను పూర్తిగా తలక్రిందులుగా ఉంచాలి. అలాగే వెనక్కి వాలిన పురుషుడు కూడా తన బరువునంతటినీ అరచేతుల మీద, తన మడమల మీద ఆన్చాలి. తన తలను వెనక్కి పెట్టడం ద్వారా బ్యాలెన్స్ చేసుకోవాలి. అతని శరీరం క్షితిజ సమాంతరానికి, మడమల వద్ద 30 డిగ్రీల కోణం చేస్తూ, గీచిన కర్ణ భుజం మాదిరిగా ఉంచాలి. వెన్నుముక, మడమలు ఒక సరళరేఖపై ఉంచాలి. ఈ భంగిమలో స్త్రీ పురుషుల పాదాల వేళ్ళను గమనించండి. అవి వెలుపలి వైపుకు, ముందుకు సాగి ఉంచాలి. ఇలా ఉండడం వల్లనే ఎక్కువ బ్యాలెన్స్ సాధ్యమవుతుంది. దంపతులిరువురూ ఈ భంగిమలో రతిని బాగా ఎంజాయ్ చేయవచ్చు.




విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ

ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీగ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

08051768266, 09708054912, 08986128295


**కాళ్ళతో కళ్ళెం:**

మనిషి జీవిత లక్ష్యం ఏమిటి...? అనంతమైన ప్రేమను సాధించడం. వికసించే అనుబంధాన్ని శాశ్వతం చేసుకోవడం. తన చుట్టూ ఉన్నవారిని పరిమళభరితం చేయడం, ప్రకృతితో మమేకం కాగల మానసిక ఉన్నతిని సాధించడం, జీవితంలో శాశ్వతమైన సుఖాన్ని పొందడం. జీవన పరమార్ధాన్ని కైవశం చేసుకోవడం ప్రేమ లోనే సాధ్యమవుతుంది. ఈ సత్యాన్ని అర్థం చేసుకుని దంపతులు ప్రేమైక జీవన మార్గాన్ని అవలంబించాలి.



## సమస్యలు సమాధానాలు

**పెళ్ళయి నాలుగేళ్ళయ్యింది. రాను రాను సెక్సుపై అనాసక్తి ఏర్పడుతుంది. ఇలా ఎందుకు జరుగుతుంది. తిరిగి సెక్సులో ఆసక్తిని ఏర్పరుచుకోవాలంటే ఏం చేయాలి?**

సెక్సు పట్ల అనాసక్తి ఏర్పడడం అనేది ఇపుడు చాలామంది దంపతులలో వస్తున్న సమస్య. ఇందుకు చాలా కారణాలు వుంటాయి. పనిలో ఒత్తిడి, ఏకాంత సమయం లభించక పోవడం, ఆరోగ్యం సహకరించక పోవడం, అలసట, ఒబెసిటి, నిస్సత్తువ, సామాజిక, ఆర్థిక సమస్యలు, లక్ష్యాలను సాధించలేక పోతున్నామనే దిగులు, జీవన చక్రంలో సవాళ్లు ఎదురవ్వడం... ఇలా చెప్పుకుపోతే చాలారకాల కారణాలు సెక్సు జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. మీ దంపతుల విషయంలో ప్రధానంగా ఎటువంటి పరిస్థితి వుందనేది మీరు తెలియచేయలేదు. సెక్సు సల్పటం, జంతువుల్లో కేవలం పునరుత్పత్తి కోసం మాత్రమే జరుగుతుంది. అంచేత అవి నియమిత కాలాల్లోనే సెక్సులో పాల్గొంటాయి. కాని మనిషి విషయంలో సెక్సులో పాల్గొనటం నిరంతర ప్రక్రియ. అనేక మానసిక అనుభూతులను అందించే చర్య. శారీరక సామర్థ్యంతో బాటూ మానసికంగా అనుకూలమైన 'మూడ్' వుంటేనే రతి ప్రక్రియ విజయవంతం అవుతుంది. సాధారణంగా దంపతుల్లో దాంపత్య జీవితం గడిపే కొలది మొనాటనీ చోటు చేసుకుంటుంది. చెప్పటానికి ప్రత్యేకమైన కారణం లేకుండానే సెక్సు పట్ల బోర్ ఫీలవ్వడం జరుగుతుంది. ఇటువంటి పరిస్థితే మీ నడుమ ఏర్పడి వుంటే బోర్‌డమ్‌ను పోగొట్టుకోవడానికి, మనసు పెట్టి ప్రయత్నించాలే తప్ప బోలెడు మార్గాలుంటాయి. ముందుగా రతి ప్రక్రియ ఉత్కంఠభరితమైన చర్యగా మలుచుకోవడం మీ చేతుల్లోనే వుంటుంది. ఒకరి అభిరుచులను మరొకరు పంచుకోవడం, కొత్త ప్రదేశాలను సందర్శించడం, రతిలో కొత్త భంగిమలకు సంసిద్ధం కావటం, పూర్వరతి ప్రక్రియను పొడిగించడం, మనోభావాలను పంచుకోవడం, అవసరాన్ని బట్టి సెక్సు టాయ్స్‌ను ఉపయోగించడం లాంటివి చేయవచ్చు. మీ ఇద్దరికి నచ్చినది, మెచ్చినది ఏదైన సరే, మీలో రతి పట్ల ఆసక్తిని పెంచి, మీ లైంగిక జీవితాన్ని సుఖమయం చేస్తుంది.

★★★

**నా భార్యకు ఓరల్ సెక్సు అంటే అనాసక్తి చూపుతుంది. ఆమెను ఒప్పించాలంటే ఏం చేయాలి?**

ఓరల్ సెక్సు పట్ల అనాసక్తిని కాని విముఖతను కాని చూపుతున్నట్లైతే అందుకు ఆమెలో నెలకొన్న లైంగిక అవరోధ భావాలే కారణం. లైంగిక చేష్టల పట్ల పలురకాలైన అపోహలు, చిన్నప్పట్నుంచి ఏర్పరుచుకున్న వైఖరుల కారణంగా ఓరల్ సెక్సుకు ఒప్పుకోక పోవడం జరుగుతుంది. మీ అభిప్రాయాన్ని ఒపెన్‌గా తెలియ చేయడం ముఖ్యం. అలాగే ఆమె వైఖరిని మీరు గౌరవించడం కూడా చాలా ముఖ్యం. కమ్యూనికేషన్ ద్వారా ఈ సమస్యకు కోరుకున్న పరిష్కారాన్ని పొందవచ్చు. ఆమెలో వున్న అవరోధ భావాలను తొలగించడంలో మీరు సక్సస్ అయితే మీ సమస్య తీరుతుంది.

★★★

**యోని శీర్షం, జి-స్పాట్‌లనేవి శృంగారంలో సౌఖ్యానికి ఎంత వరకు ఉపయోగపడతాయి?**

యోని రంధ్రానికి పై భాగంలో, యోని పై పెదవులు ప్రారంభమయ్యే చోట యోని శీర్షం వుంటుంది. పురుషాంగానికి, దీనికి చాలా పోలికలు వుంటాయి. ఇవి రెండు ఒకే మూలాధార అవయవంనుంచే ఆవిర్భవించాయని ఒక అభిప్రాయం. యోని శీర్షానికి సెన్సిటివిటి ఎక్కువ. ఉద్రిక్తతను పొందే వేగం కూడా, పురుషాంగంతో పోలిస్తే, ఎక్కువే, కామ భావనలకు ఇక్కడి కండరాల సముదాయం తీవ్రంగా స్పందించి, రతి కోరికను పెంచుతాయి. జి-స్పాట్‌ను కనుగొన్న జర్మని గైనాకాలజిస్ట్, ఎర్నెస్ట్ గ్రెగెన్ బెర్గ్ పేరుతోనే దీనిని వ్యవహరించడం జరుగుతోంది. యోని రంధ్రంలో ఒకటి, ఒకటిన్నర అంగుళాల లోతున పైభాగాన వున్న యోని కుడ్యంపై వుంటుంది. ఇది చాలా సున్నితమైన ప్రదేశం. ఇక్కడ పేరణ కల్గిస్తే, లైంగిక వాంఛ ఎక్కువవుతుంది. తత్ఫలితంగా ఇక్కడ వున్న సున్నితమైన కండరాలు ఉబ్బి అంగజానుభూతిని పొందటానికి సహకరిస్తాయి.




# చట్టం ముందు అందరూ సమానమే



నా కొడుక్కి పక్షవాతం వచ్చినప్పుడు వెంటనే నేను ఒక పెద్ద ఆసుపత్రికి తీసుకు వెళ్ళి నరాల డాక్టరుకు చూపించాను. అక్కడ లాబ్ వసతులు లేకపోవడంతో లాబ్ పరీక్షలు బయట ఒక్కొక్క చోట చేయించాము. అక్కడ లాబ్‌లో ఇది కుక్క కరవడం వల్ల వచ్చింది దాని ప్రభావం నరాలపై పడింది అని రిపోర్టు ఇవ్వగా దీని ఆధారంగా డాక్టర్లు మందులు ఇచ్చినా తగ్గలేదు. ఇంకా ఎక్కువ అయింది. నేను వెంటనే ఇంకో ఆసుపత్రికి తీసుకువెళ్ళాను. వాళ్ళు వాళ్ళ దగ్గర ఉన్న ల్యాబ్‌లో పరీక్ష చేయించి ఇది నరాల బల హీనతతో వచ్చింది అని మందులు ఇవ్వగా చాలా వరకు తగ్గిపోయింది. ఇప్పుడు నా సమస్య ఏమిటంటే ముందు చూపిన లాబ్ ఆధారంగా డాక్టర్ ఇచ్చిన మందులకు దాదాపు మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసాం. కానీ రోగం తగ్గలేదు. ఈ విషయం డాక్టర్‌ను అడగ్గా తప్పు నాది కాదు నేను రిపోర్టుల ఆధారంగా వైద్యం చేశాను. మీరు లాబ్‌లో అడగండి అన్నారు. దీనికి ఎవరు బాధ్యులు. నేను ఎవరిపై ఎలాంటి చర్య తీసుకోవాలి. పరిష్కారం చెప్పండి.

– రాంసింగ్, హైదరాబాద్

అయ్యా! నీవు ముందు ఒక డాక్టరును సంప్రదించావు. ఆ డాక్టరు చెప్పిన లాబ్‌లోనే పరీక్షలు చేయించావు. కనుక ఇందులో డాక్టరు బాధ్యత కూడా కొంత ఉంది. అదే విధంగా లాబ్ రిపోర్టుల ఆధారంగా వైద్యం చేసాడు కనుక లాబ్ పూర్తిగా బాధ్యత తీసుకోవాలి. నీవు రెండవ డాక్టర్ దగ్గర వైద్యం చేయించిన పేపర్లు, అక్కడ లాబ్ పరీక్షలు చేసిన పేపర్లు కలిపి ముందు వైద్యం చేసిన డాక్టరు, లాబ్ యాజమాన్యాలపై వినియోగ దారుల ఫోరం ద్వారా కేసు వేస్తే నీకు జరిగిన అన్యాయానికి, ఖర్చు చేసిన మూడు లక్ష రూపాయలతో పాటుగా నష్టపరిహారం, కోర్టు ఖర్చులతో సహా తిరిగి రాబట్టడానికి హక్కు ఉంది. కనుక వెంటనే దగ్గర ఉన్న న్యాయవాదులను కలిసి కేసు వేయగలరు.

★★★

నేను కడుపు నొప్పితో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడి డాక్టరు పరీక్షలు చేయించి నా కిడ్నీలో రాళ్ళు ఉన్నవని చెప్పి లక్ష రూపాయలు ఖర్చు పెట్టించి ఆపరేషన్ చేసి 15 రోజుల తరువాత ఇంటికి పంపి నిదానంగా తగ్గుతుంది, మీరు విశ్రాంతి తీసుకోవాలి అని చెప్పారు. దాదాపు మూడు నెలల వరకు నొప్పి తగ్గలేదు. ఒకరోజు రాత్రివేళలో బాగా నొప్పి రావడంతో ఇంకొక ఆసుపత్రికి తీసుకొని పోగా అక్కడ అన్ని పరీక్షలు చేసిన తర్వాత వాళ్ళు అపెండిక్స్ అని చెప్పి ఆపరేషన్ చేశారు. వెంటనే నొప్పి తగ్గిపోయింది. ముందు చూపించుకున్న వైద్యం గురించి అడగ్గా దానికి ఈ నొప్పికి సంబంధం లేదని చెప్పారు. వెంటనే నా భర్త ముందు చూపిన డాక్టరును ప్రశ్నించగా మేం కిడ్నీలో రాళ్ళు తీశాం తప్ప మిగిలినవి మాకు సంబంధం లేదు అని చెప్పారు. దీనిపై నేను కోర్టుకు వెళ్ళచ్చా?

– సావిత్రి, కర్నూలు

మీరు ముందు చూపించిన డాక్టరు రాసిన పరీక్షలు, రిపోర్టులు తీసుకొని ఇంకొక వైద్యుని సంప్రదించి వాటి వివరాలు తెలుసు కోండి. కిడ్నీ రాళ్ళు ఉన్నాయా లేవా అని నిర్ధారించుకోవాలి. ఒకవేళ ఉంటే రాళ్ళు తీశారా లేదా అని ఒక డాక్టరు ద్వారా రాతపూర్వకంగా లెటర్ తీసుకోగలరు. ముందు పరీక్షలు చేసిన లాబ్‌గాని, డాక్టరు గాని ఇచ్చిన నివేదికలు, సలహాలు తప్పు అయితే దీని ఆధారంతో మీకు సమీపంలో ఉన్న న్యాయవాదిని సంప్రదించి వినియోగదారుల ఫోరంలో ముందు చూపించిన డాక్టర్లుపై, లాబ్ యాజమాన్యంపై కేసు నమోదు చేయవచ్చు. అప్పుడు మీకు అయిన ఖర్చుతో సహా నష్టపరిహారం, కోర్టు ఖర్చు ఇప్పించడమే కాక వారికి శిక్ష వేసే అధికారం కూడా వినియోగదారుల ఫోరానికి ఉంది.

★★★

బావి నీళ్ళను తోడడం కోసం మీటర్ కొన్నాను. దీనికి గాను డీలర్ ఒక సంవత్సరం గ్యారంటీ కార్డు ఇచ్చాడు. ఇది తీసుకుని నేను బావికి పెట్టి నీళ్ళు తోడడం చేయగా అది ఒక నెల తర్వాత చెడిపోయింది. దీనిని నా దగ్గర లోని మెకానిక్‌కు చూపించగా ఇది స్టీల్‌ది కనుక తొందరగా చెడిపోయింది. ఇది పనికి రాదు అని చెప్పాడు. నేను వెంటనే దాన్ని కొన్న డీలరు షాపుకి వెళ్ళాను. అతడిని దాని గురించి ప్రశ్నించగా, నేనేం చేయలేను. దీనిని నేను తయారు చేయలేదు కనుక మీరు ఆ కంపెనీ అడ్రెసు తీసుకొని కంపెనీ యాజమాన్యాన్ని అడగండి అని చెప్పాడు. డీలరు పొలిటికల్‌గా బ్యాకింగ్ ఉన్నవాడు. కనుక అతడిని ఏమీ చేయలేక పోతున్నాను. కనుక నాకు సలహా ఇవ్వగలరు.



– శ్రీకృష్ణ, నల్గొండ

మీరు కొన్ని మోటర్ డీలర్ ఎంత పెద్ద పలుకుబడి కలిగిన వ్యక్తి అయినా న్యాయం ముందు అందరూ సమానమే కనుక ఆ విషయంలో భయపడవలసిన పనిలేదు. మీరు తీసుకున్న మోటర్‌లో ఏ లోపాలు ఉన్నాయి అని వేరొక మోటర్ మెకానిక్ దగ్గరకు వెళ్ళి వాటిని ఒక పేపరుపై రాయించి, వారి అడ్రసు కూడా తీసుకోండి. అప్పుడు దాని ఆధారంతో మీకు అమ్మిన డీలరు పేరు, కంపెనీ పేరు, అడ్రసు తీసుకొని వీరిపై మీకు దగ్గరలో గల న్యాయవాదిని సంప్రదించి కేసు వేయండి. మీకు తప్పక న్యాయం జరుగుతుంది. మీకు జరిగిన నష్టానికి పరిహారం కూడా వినియోగదారుల ఫోరం ఇప్పిస్తుంది.

జి. బాల బ్రహ్మచారి
బి. కామ్ ఎల్.ఎల్.బి
సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం
స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్
ఫోన్: 9553908959,
9391163502



# జిహ్వా వహ్వా

## బిస్కెట్స్



కావలసిన పదార్థాలు
మైదాపిండి - అరకేజి
పంచదార - అరకేజి
యాలుకులు- 5
డాల్డా లేక నెయ్యి -100 గ్రా
నూనె - వేయించడానికి సరిపడా
తినేసోడా - చిటికెడు
కోడిగుడ్లు-4
నూనె- వేయించడానికి సరిపడా.

**తయారు చేసే విధానం**

మైదాపిండిలో పంచదార కలిపి మిక్సీలో వేసి పౌడర్‌లా చేసుకొని, అందులో కోడిగుడ్లులో తెల్లసొన, తినేసోడా, యాలుకల పొడి, కోడిగుడ్లులో తెల్లసొన డాల్డా లేక నెయ్యి వేసి చపాతి పిండిలాడా బాగా గట్టిగా కలుపుకోవాలి. ఆ తర్వాత మనకు నచ్చిన ఆకారంలో కట్ చేసుకుని నూనెలో వేయించుకోవాలి.

## వడల పులుసు

కావలసిన పదార్థాలు
వడలు- 4
చింతపండు- పావుకిలో
ఉల్లిపాయలు- 4
పచ్చిమిర్చి - 3
మెంతులు- చిన్న టీ స్పూన్
వెల్లుల్లి రెబ్బలు - 4
కరివేపాకు - 2 రెబ్బలు
కొతితమీర - 1 కట్ట
నూనె - 3 స్పూన్లు
పోపుగింజలు - 2 టీ స్పూన్లు
పసుపు - చిటికెడు
కారం- 3 స్పూన్లు
ఉప్పు - సరిపడా
ధనియాల పొడి - 1 స్పూను

**తయారు చేసే విధానం**

చింత పండుని అరగంట ముందే నానబెట్టుకోవాలి. నూనె మరిగిన తర్వాత పోపు లాలింపు వేసి వెల్లుల్లి రెబ్బలు, మెంతి



గింజలు వేసి వేయించాలి. ఆతర్వాత ఉల్లిపాయలు పచ్చిమిర్చి వేసి దోరగా వేగిన తర్వాత వడలు వేసి కొద్ది సేపు నూనెలో మగ్గనివ్వాలి. పసుపు, కారం, ఉప్పు, చింతపండుపిసికి పలుసు పొయ్యాలి. బాగా మరిగిన తర్వాత ధనియాల పొడి, కొత్తిమీర వేసుకుని దించుకోవాలి.

## క్యాబేజి పకొడి

కావలసిన పదార్థాలు
క్యాబేజి - పావుకేజి
కారం- 2 స్పూన్లు
ఉప్పు- సరిపడా
నూనె- వేయించడానికి సరిపడా



తినేసోడా - చిటికెడు
శనగపిండి - పావుకేజి
కార్నపౌడర్- చిన్న గ్లాసు
వరిపిండి - ఒక చిన్న గ్లాసు

**తయారు చేసే విధానం**

క్యాబేజి సన్నగా తురుముకొని శుభ్రంగా కడిగి శనగపిండి, కార్నపౌడర్, కారం, ఉప్పు, వరిపిండి తినేసోడా వేసి కొద్దిగా నీరు పోసి పిండిని గట్టిగా కలుపుకోవాలి. బాగా మరిగిన నూనెలో దానిని సుద్దలుగా కాకుండా విడి విడిగా వేసుకుంటే మార్కెట్‌లో పకోడీలా వస్తుంది.

## బూందీ కూర

కావలసిన పదార్థాలు
బూందీ - పావుకేజి
కారం- రెండు స్పూన్లు
ఉప్పు- సరిపడా
నూనె- 2 టీ స్పూన్లు
ఉల్లిపాయలు - 3
పచ్చిమిర్చి - 4
పసుపు - చిటికెడు
కొత్తిమీర - ఒకకట్ట

**తయారు చేసే విధానం**

నూనె బాగా మరిగిన తర్వాత సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి బాగా ఎర్రగా వేయించాలి. ఆ తర్వాత బూందీ వేసి ఉప్పు, కారం, పసుపు వేసి నూనెలో మగ్గనివ్వాలి. ఆతర్వాత చిన్న గ్లాసు నీళ్ళుపోసి ఉడికించి కొత్తిమీర వేసి దించుకోవాలి.



గమనిక :ఉప్పు, కారం, పసుపు చూసి వేసుకోవాలి. బూందీలో ఉప్పు, కారం ఉంటాయి కాబట్టి. నీళ్ళు చాలా తక్కువ వేసుకోవాలి.

## ఈ వారం కథ

# పట్టు-విడుపు

సోఫాలో రిలాక్సింగ్‌గా జారగిలపడి కళ్ళు మూసుకుంది అన్నపూర్ణ. తల్లి ఏమైనా పలకరిస్తుందా అని తలెత్తి చూశాడు చేతిలో ఉన్న పుస్తకంలోపాఠాన్ని కంఠతా పడుతూనే సుబ్బు.

తను ముందు లేకుంటే చదవడని ఆమెకు తెలుసు. ఆమె ఎదురుగా లేకుంటే వీధిలోకి వెళ్ళి ఆడుకునేవాడే సుబ్బు.

'పరీక్షలు పట్టుమని పది రోజులు లేవు. పగలనక రాత్రనక చదివితేనే పాసయ్యేది. వెధవ! అర్థం చేసుకోడు...' అన్నది అన్నపూర్ణ ఆలోచన.

'రాత్రుళ్ళైటూ దీక్షగా చదువుకుంటానుగా! పగలు సావాసగాళ్ళతో ఆడుకోనూ వెళ్ళద్దంటుందే ఈ అమ్మ? స్కూల్ ఉండదు కాబట్టి ఆదివారం నాడూ జాలీగా గడపకుంటే బుర్రెలా చురుగ్గా ఉంటుంది?' – సుబ్బు ఆరాటం ఇది.

'ఇప్పట్నుంచే శ్రద్ధగా చదవడం అలవాటయితేనేగా పై క్లాసులో మంచి పర్సెంటేజి వచ్చేది? పిల్లాటగా చదువును నిర్లక్ష్యంగా సాగిస్తే ఇంక కోర్సులేం చేసేట్లు!'

బాధ్యత ఎరిగిన తల్లిగా కొడుకు భవిష్యత్తు గురించి అన్నపూర్ణ మథనపడుతోంది.

ఇక సుబ్బు స్నేహితుల సంగతి సరే సరి. 'మీ అమ్మది మరీ చాదస్తంరా సుబ్బూ! రేయింబవళ్ళూ చదివితే చదువు తలకెక్కద్దూ? చదివే టైం కాసేపైనా ఏకాగ్రత ఉంచితే వందకు వంద మార్కులు తెచ్చుకోమూ! నా మాట విని మీ అమ్మ కళ్ళు కప్పి వచ్చేసెయ్! మనం ఎంచక్కా ఆడుకుందాం...'

స్నేహితులు చెప్పిన ఈ మాటలే చెవుల్లో గింగురుమంటున్నాయి. తల్లికేసి చూశాడు సుబ్బు.

అన్నపూర్ణ నిద్రలోకి జారుకున్నట్టు కనపించింది. కళ్ళు మూసుకొని నిద్రిస్తోంది అనుకున్నాడు. బయటకి జారుకోవడానికి ఇదే అదనుగా భావించి పుస్తకం మూసేశాడు సుబ్బు.

అన్నపూర్ణ కళ్ళు మూసుకున్నట్టుగా నటిస్తోందే కానీ కొడుకు కదలికలను ఏమారక గమనిస్తూనే ఉంది. ఇక సుబ్బు లేచి వీధిలోకి జారుకోబోతుండగా...

'సుబ్బూ!' అన్న అరుపు.

ఆకాశం ఉరిమినట్లే అదిరిపడ్డాడు సుబ్బు.

'నువ్వింతకు తెగిస్తావని తెలిసేరా మీ నాన్న నన్ను నీపై నిఘా ఉంచింది. ఎందుకురా నీకీ చపలత్వం? ఆటలెక్కడికి పోతాయి చెప్పు? ఏ సమయాన ఏది చేస్తే మంచిదో తెలిసిన రోజేరా భవిష్యత్ బావుండేది... మొదటే నీకు జ్ఞాపక శక్తి తక్కువ! కనీసం బం డగా చదివితేనయినా సగానికి సగం గుర్తుండి



పరీక్షల్లో పాసు మార్కులొస్తాయన్న మా మథన. నీకు అది పట్టదేం. నిన్ను ఉజ్జ్వల బాటవైపు నడిపించాలనే మా తపన అర్థం చేసుకోరా...'

తల్లి క్లాస్ పీకుతూ ఉంటే సుబ్బు మారు మాట్లాడక చేతులు కట్టుకొని బుద్ధిగా తల వంచుకున్నాడు.

'ఆట ఊట అంటే ఈ అతివినయం ఒకటి!' అంత కోపంలోనూ నవ్వొచ్చింది అన్నపూర్ణకు.

'ఇటురా కన్నా! నేను నీ తల్లినిరా! నిన్ను కఠినంగా దండించాలని నాకెందుకుంటుంది? బిడ్డల్ని కనగానే సరిపోదు. వాళ్ల విద్యా బుద్ధులకు దోహదమయ్యే పరిస్థితులను కల్పించాలి! అదేరా మీ నాన్నా, నేనూ కోరుకునేది. నిన్నేదో రాచి రంపాన పెడుతున్నట్లుగా, నీ బాధలో మేం ఆనందం వెతుక్కుంటున్నట్లుగా అనుకోకు.. పరీక్షల తర్వాత మాస్టారు నీకిచ్చే ప్రోగ్రెస్ రిపోర్ట్ సంతృప్తికరంగా ఉండేలా చూసుకో!'

హితబోధ చేసింది అన్నపూర్ణ కొడుక్కి.

'సరేనమ్మా!'

కొడుకు రిలాక్సుడ్‌గా మారి తన మాటను మన్నిస్తున్నట్టుగా నవ్వు ముఖం పెట్టగానే సోఫాలోంచి లేచింది అన్నపూర్ణ.

'సర్లే! కాసేపు బయటికెళ్ళి నీ ఫ్రెండ్స్‌తో ఆడు కో! మీ నాన్న ఇంటికొచ్చే లోపలే వచ్చేయాలి సుమా! లేకుం టే ఆయనకు నేను సంజాయిషీ ఇచ్చుకోలేను. అమ్మమాట వినరా సుబ్బూ!'

తల్లి నోటి వెంట ఈ మాట రావడమే తడవు 'ఓ!' అంటూ ఒక్క ఉదుటున బయటపడ్డాడు సుబ్బు.

'పిల్లల విషయంలో పట్టు విడుపులు ఉండాలి! ఒకటే క్రమశిక్షణ అన్నా వాళ్ళను తీర్చిదిద్దడమూ కష్టమే! పసివారిలో భగవంతుడు ఉంటాడు అంటారు. ఆయన మాత్రం మనుషుల్లో ఎన్ని రకాల వారిని సృష్టించడం లేదూ.. వారి పెడ బుద్ధులను చోద్యంగా చూస్తుంటాడా.. మంచికి మంచి–చెడుకు చెడు ఫలితాలనెటూ నిర్ణయిస్తాడు కాబట్టి ఆయా వ్యక్తుల కర్మానుసారమే ఏదైనా..'

ఇలా తనకు తానే సర్ది చెప్పుకుంది అన్నపూర్ణ బయటికెళ్తున్న కొడుకుని రెప్పార్పకుండా చూస్తూ.

– వేలూరు మునుస్వామి


## శతమానం భవతి



మార్చి 17న 4వ పుట్టిన రోజు జరుపుకుంటున్న మా చిన్నారులు నాగశ్రీ (లక్కీ) - తనుశ్రీ (మిన్నీ) ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ... ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కలకాలం జీవించాలని దీవిస్తూ... తల్లిదండ్రులు: విలుమల్లు - కోమలత, నానమ్మ: మల్లమ్మ, తాత: వెలయ్య, అత్తమ్మలు: కొమురమ్మ, రాజేశ్వరి, స్వప్న, మామయ్య: గట్టయ్య మరియు బంధుమిత్రులు, గ్రామం: చిన్నకొమెర, మం: ఓదెల, జిల్లా: కరీంనగర్



మార్చి 15న పుట్టిన రోజు జరుపుకుంటున్న మా చిన్నారులు ప్రవీణ్‌రామ్ - ప్రవంత్ లక్ష్మీలు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ... ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కలకాలం జీవించాలని దీవిస్తూ...

తల్లిదండ్రులు శ్రీమతి & శ్రీ కొటాన వెంకట రమణ

నానమ్మ- తాతయ్య, జాహ్నవి, బాలాయి-పెన్ని, రాము, రాములక్ష్మి, చిట్టితమ్ముడు కేతన్ శ్రీ

సబ్బవరం, విశాఖ జిల్లా

నిజం
It's True
CRIME STORY

# రాంగ్ డయల్

తెల్లవారుజామున సెల్‌ఫోన్ రింగవుతూనే ఉంది. గాఢ నిద్ర కాస్తా ఆ రింగులతో తెల్లారి పోయింది. కళ్ళు విప్పి మెల్లగా చేతిని బద్ధకంగా చాచి సెల్ అందుకున్నాడు అజీజ్(32).

'రేయ్ బద్మాష్! లైన్‌లో లేవా? అనుకున్నది చేసేసాను. రైలు దిగిన దేశాయ్‌ను చంపేసాను. వాడు రైల్వే స్టేషన్ వద్ద కారు పెట్టుకున్నాడు. దాన్ని నడుపుతుండగానే రివాల్వర్‌తో కాల్చేసాను. నా ముఖానికి మాస్కుంది. ఎవరూ చూడలేదని అనుకుంటాను. ముందు నువ్వు నా దగ్గరకి వచ్చేయ్. మనం మరో గంటలో హౌరా మెయిలల్ ఎక్కేద్దాం. ఆలశ్యం చేయవద్దు' చెప్పి ఫోన్ డిస్‌కనెక్టు చేశాడు.

ఒక్కసారి అజీజ్‌కు నిద్రమత్తు వదిలిపోయింది. రాంగ్ డయల్‌లో వచ్చిన హంతకుడు ఏదో గాబరాలో ఉన్నాడు. చెప్పాల్సింది చేప్పేసాడు. ఏం చేద్దా? పోలీసులకు చెబుదామా వద్దా అని ఆలోచిస్తూ టివి ఆన్ చేసి లోకల్ చానెల్ పెట్టాడు. రైల్వే స్టేషన్ వద్ద కారులోంచి రోడ్డు మీదకు సగంజారిపోయిన రక్తసిక్త శవాన్ని చూశాడు. పోలీసులు, కుక్కలు హడావిడిగా ఉన్నాయి. ఎవరైనా ప్రత్యక్ష సాక్షులుంటే ఈ ఫోన్‌లకు తెలియచేయండి అని రెండు మూడు నెంబర్లు ఇచ్చారు పోలీసులు.

అజీజ్ ఆ నెంబర్లు నోట్ చేసి ఒకదానికి రింగ్ ఇచ్చాడు. 'సార్! నేనెవరైందీ ఇప్పుడు వద్దు. ఒకే ఒక గంట టైముంది. దేశాయ్ మర్డర్‌లో హంతకుడు హౌరా మెయిల్ ఎక్కేయడాని కి సిద్ధంగా ఉన్నాడు. మీరు వెంటనే అక్కడ కాపుకాసి వాడిని పట్టేయాలి' అని చెప్పాడు. 'హలో మీరెవ్వరు ఎ లా ఈ ఇన్‌ఫర్మేషన్ ఇస్తున్నారు?'

'సార్ నేను రాత్రి ఇంటికి వస్తుండగా సెల్ ఫోన్ దొరికింది. ఇంటికి తె చ్చాను. వేకువజామున రింగ్ అయింది. ఆ ఫోన్ క్రిమినల్స్‌దని తెలిసింది. దేశాయ్‌ని చంపేసిన హంతకుడు రింగ్‌చేసి హౌరా మె యిల్‌లో పారిపోదాం వచ్చేయ్ అని చెప్పాడు. ఇదే నేను విన్నది. మీరు హంతకుడిని పట్టుకోండి. ఇంతకు మించి నాకు వివరాలు తెలియవు.'

'దొరికిన సెల్‌ఫోన్ మీ వద్ద ఉందా?'

'నా వద్దనే ఉంది.' 'మీరెవరో చట్టాన్ని ఇంతగా గౌరవించి చెప్పాడు. వెంటనే మాకు సెల్ అందించండి. దాని ద్వారా పట్టుకోగలం.' 'సరే బయల్దేరుతున్నాను'.

'మేము ఎక్కడున్నామో మీకు తెలుసా?'

'మీరు రైల్వే స్టేషన్ వద్ద ఉన్నారు'.. 'సరే రండి. మీ కోసం ఎదురు చూస్తున్నా!'

అజీజ్ మోటర్‌బైక్ మీద వెళ్ళి ఇనస్పెక్టర్‌ను కలిసాడు. సెల్ ఆత్రంగా అందుకుని కాల్‌లో నెంబర్లు చూసాడు ఇనస్పెక్టర్. చాలా ఫోన్ నెంబర్లున్నాయి. వాన్‌లో కూర్చుని వాటిని పరిశీలించాడు. ఒకే ఒక్క నెంబర్ వద్ద ఆలోచిం చాడు. అది రిసీవ్డ్ కాల్స్‌లో ఉంది. ఆ నెంబర్ క్రిమినల్ కైజార్‌ది. అతడి పేరు వేరే ఉన్నా కై జార్ అనే పిలుస్తారు. అతడు హత్యలు చేసే రకం కాదు. దాడులు చేస్తాడు. తీవ్రంగా గా యపరుస్తాడు. ఇప్పుడు హత్య చేసాడు. అం దుకే పారిపోతున్నాడు. ఠాణాకు వెంటనే రింగ్ చేసి కైజార్ ఫోటోలు రెడీ చేయమన్నాడు. ఇం కా పావు గంటే టైమ్ ఉంది.

హౌరా మెయిల్ స్టేషన్‌కు పది నిమిషాలు ఆలస్యంగా వస్తున్నట్టు తెలుసుకున్నాడు. పోలీ సు స్పీడును అజీజ్ వాన్ పక్కనే నిలుచుని చూశాడు. లా అండ్ ఆర్డర్ ఇలా ఉంటుందా అనిపించింది.




కైజార్ రింగ్ చేసిన వాడి పేరు చోటా మున్నా. వాడూ క్రిమినలే. అయితే రాత్రి మోటార్‌బైక్ యాక్సిడెంటుతో ఆసుపత్రి పాలయ్యాడు. పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. అత డి సెల్ యాక్సిడెంటులో ఎగిరి రోడ్డు మీద ప డింది. అదే అజీజ్‌కు దొరికింది. ఆ సెల్‌ఫోన్ వలనే హంతకుడు కైజారే అని తెలసుకున్నా డు. ఆసుపత్రి వద్ద కూడా పోలీసులు మారువేషాల్లో సిద్ధమయ్యారు.

రైల్వే స్టేషన్‌లో మోహరించారు. హౌరా మెయిల్ రాకను రైల్వే ఎనౌన్సర్ చెబుతోంది. ఒక్కటే టెన్షన్. అప్పుడే ప్లాట్‌ఫామ్‌పై ఉన్న అన్ని టివిల్లో కైజార్ ఫోటో కనిపించింది. హత్యచేసి పారిపోతున్నాడు. ఎవరికి కనిపించినా వెంటనే ఆచూకి తెలుపండి అని సెల్ నెంబర్ ఇచ్చారు.

ప్లాట్‌ఫామ్ మీదకు హడావిడిగా వచ్చిన కైజార్ యస్-5 ముందాగినవాడు అనుమానంగా కొందరు తననే చూడడంతో భృకుటి ముడి విరిచాడు. ఏమిటి తన ఉనికి పోలీసులు పసిగట్టారా? అని చుట్టుపక్కల పరికించాడు. ఎదురుగా టివిలో తన ఫోటో చూడగానే ఒక్కసారి జలదరించిపోయాడు. యస్5లోకి ఎక్కి అవతలకి పారిపోవాలనుకున్నాడు.

అప్పటికే అతడిపై పోలీసుల కళ్ళు పడ్డాయి. మెరుపుల్లా వచ్చి చుట్టు ముట్టారు. కదిలి తే ఎన్‌కౌంటరే. చేతులు నిటారుగా ఎత్తాడు. రెండు చేతులు దించేసి వెనక్కి విరిచి బేడీలు వేసేసారు. నడిపించుకుని ముందుకు వెళ్ళారు.

ఠాణాకు తీసుకువచ్చారు. 'ఎందుకు హత్య చేశావు?' పోలీస్ అధికారి తొలి ప్రశ్న.

'నన్ను ఎలా పట్టుకోగలిగారు. చాలా ప్లాన్డుగా చేసానే 'నీ అనుచరుడు చోటామున్నాకు నీవు ఫోన్ చేసావు. అదే నిన్ను పట్టించింది. చోటా మున్నా రాత్రి యాక్సిడెంట్‌లో సెల్ పోగొట్టుకుని ఆసుపత్రి పాలయ్యాడు.'

'వాడొట్టి బద్మాష్! మాటలు పొదుపుగా వాడుతుంటాడు. అందుకే వా డు ఊ అన్నా అనకపోయినా చెప్పాల్సింది చెప్పేస్తుంటాను. దొరికిపో యి మీదకి తెచ్చుకున్నాను' నొసలు నొక్కుకున్నాడు.

'ఎందుకు చంపావు?' 'కిరాయికి చంపేసాను. హత్య చేయం ఇదే తొలిసారి. పోలీసులకు చిక్కాను కనుక హత్యలకు ప్రోత్సాహంగా లేకపోయింది.'

'ఎవరి వద్ద కిరాయి తీసుకున్నావు' ఇద్దరు స్నేహితుల మధ్య డబ్బు కారణంగా హత్య జరిగింది. చంపిం చింది మృణాల్ బెంగాలీ స్వీట్సు యజమాని. హత్యకు గురైన దేశాయ్, అతడు రియల్ ఎస్టేట్‌లో చంపుకున్నంతవరకు పోయారు. మూడు లక్షలకు ఒప్పుకుని పని చేశాను.'

'రివాల్వర్ కొత్తగా ఉంది. ఎక్కడ కొన్నావు?' 'పాతదే దాన్ని ఆయిలింగ్ చేశాను. కొన్ని గంటల క్రితం మూడు బుల్లెట్లు కక్కి ఒక ప్రాణం హరించింది. అందుకే ఎంతో మెరిసిపోతోంది. దానిలో మృత్యువానందం ఉంది.'

కైజార్‌ను విసురుగా సెల్‌లోకి నెట్టాడా అధికారి.

– యర్నాగుల సుధాకరరావు
సెల్: 9985265313

# సంఖ్యాలజీ

**సక్సెస్ స్టోరీ**

గతంలో శ్రీనివాస్ అనే BTech (cec) వారి correction ఇవ్వడం జరిగింది. నిరుద్యోగిగా ఉన్న వ్యక్తి correction తీసుకున్న 9 రోజులలోనే 'బాలాజీ ఇంజనీరింగ్ కాలేజి, నర్సంపేట్, వరంగల్ జిల్లా'లో లెక్చరర్‌గా నియమితులయ్యారు. ప్రత్యేకత ఏమిటంటే అతను ఆ కాలేజీ నుండే BTech పాసయ్యారు. సెల్: 9618339330.

నా పేరు గట్టా అప్పారావు. పుట్టిన తేదీ 20-12-1982. ఎమ్ టెక్ చదువుతున్నాను. ఫాదర్ లేరు. లెక్చరర్‌గా చేస్తున్నాను. ఏదో సాధించాలని ప్లాన్ చేస్తాను. కానీ అమలుచేయలేకపోతున్నాను. ఏ పనీ కూడా కాన్‌సన్ట్రేషన్‌గా చేయలేకపోతున్నాను. సమస్యలు తొలగి నేను విజయపథంలో పయనించాలంటే ఏం చేయాలి.

– అప్పారావు, రామచంద్రాపురం

మీ పేరులో కొన్ని సమస్యాత్మక నెంబర్లు ఉన్నాయి. అందుకని సంఖ్యాశాస్త్రం ప్రకారం మీ పేరులో కొన్ని మార్పులు సూచిస్తున్నాను. అందుకు అనుగుణంగా రాసుకోగలరు. ఇంగ్లీష్‌లో మీ పేరును GANTAA VEMKATA APPARRAO గా వాడుకోగలరు. దీనివలన అత్యంత ప్రభావవంతమైన 68వ నంబర్ వస్తుంది. ఇకపై మీకు అన్నీ విజయపరంపరలే. మీ లక్కీ నంబర్లు 3,5.

★★★

నా పేరు ఎ. రవికుమార్. రవిశర్మ అని కూడా అప్పుడప్పుడు రాస్తుంటాను. బ్రాహ్మణ పౌరోహిత్యం కూడా చేస్తుంటాను. పుట్టిన తేదీ తెలియదు. ఒకసారి యాక్సిడెంట్‌లో కాలు, మరోసారి చెయ్యి విరిగాయి. ఏ పని చేసినా కలిసి రావడంలేదు. అంతా నన్ను రవి అని పిలుస్తుంటారు. విజయానికి మార్గం చూపించగలరు.

– రవికుమార్, బోధన్

రవి అనే ఆంగ్ల అక్షరాలతో కూడిన పేరులో డెత్ మరియు రీజనరేషన్ నంబర్ 13 ఉంది. దాని ప్రభావం వలన అంతా వ్యతిరేకంగానే ఉంటుంది. ఎక్కువగా యాక్సిడెంట్స్‌కు కూడా అదే కారణం. అంతేగాక రవికుమార్ అనేపేరులో కూడా బ్లాస్టింగ్ నంబర్ 16 ఉంది. అందుకని మీ పేరును RAVVE గా గానీ RAVVE SARMMA గా గానీ రాసుకోండి. ఆ పేరులోని ప్రభావవంతమైన నంబర్ వలన ఎన్నో ఘనవిజయాలను చవి చూస్తారు.

★★★

పుట్టిన తేదీ తెలియదు. అన్నీ సమస్యలే. నా చదువు సక్రమంగా సాగడంలేదు. వికలాంగుడిని. ఉద్యోగం దొరికి హ్యాపీగా జీవించే దారి చూపించండి.

– కె. కోటేశ్వరరావు, నర్సంపేట

కోటి అని పిలిపించుకునే పేరులో 4 అక్షరాలు ఉండటం వలన చికాకులు, మానసిక ఒత్తిడులు, అనేక వివాదాలకు కారణం అవుతోంది. ఏ పని చేసినా ఆలస్యం, అనారోగ్యం లాంటి సమస్యలన్నీ ఆ ప్రభావం వలనే జరుగుతున్నాయి. అయితే కోటేశ్వరరావు అనే పేరులో 12వ నంబర్ ఉన్నది. అది సమస్యాత్మకమైన నంబర్. అందుకని మీ పేరును KOTESWWAR RAVగా రాసుకోండి. ఎట్టి పరిస్థితిలోనూ కోటి అని పిలిపించుకోకండి. మీ పేరులోని స్పెల్లింగ్‌ను జీవితకాలం ఉపయోగించుకోండి.

★★★

నా పేరు జలజాక్షి. సుమారు 38 సంవత్సరాలు ఉంటాయి. రోజూ రక్తాన్ని డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. ఈ స్థితిలో నా భర్త నన్ను విడిచి వేరొక స్త్రీతో వివాహేతర సంబంధాన్ని ఏర్పరుచుకుని ఆమె ఇంట్లోనే ఉంటున్నారు. నా సమస్యకు పరిష్కార మార్గం లేదా?

– జలజాక్షి, రెంటచింతల

మీ పేరులో 12 మరియు16 నంబర్లు ఉన్నాయి. అందువలనే మీ ఆరోగ్యం దెబ్బతిన్నది. మీవారు వక్రమార్గంలో ఉండటానికి కూడా ఈ నంబరే కారణం. మీరు వెంటనే JALAJAAKSHE అని మీ పేరును మార్చుకుంటే మీకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది. అంతేకాదు ఇదే పేరులోని నెంబరు మీ భర్తను మీ దరికి చేరుస్తుంది. మీ జీవితం ఆనందదాయకంగా ఉంటుంది. మీ లక్కీ నెంబర్లు 2,6,5, లక్కీ స్టోన్ చంద్రకాంత మణితో కూడిన బంగారు ఉంగరాన్ని మీ చూపుడు వేలుకు ధరించండి. వెండిదయినా పరవాలేదు. 3 మీకు అనుకూలించని నంబరు. మీకు సరిపడని రంగు ఊదా. 3,12,21,30, తేదీలు అనుకూలించవు.

## ఈ 'దీదీ' మహాశక్తివంతురాలు...



మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఓ సామాన్య కార్యకర్తగా జీవితాన్నారంభించిన మమతా బెనర్జీ అనతికాలంలోనే మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎదిగారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ వీడి 'తృణమూల్ కాంగ్రెస్' పేరుతో సొంత పార్టీ స్థాపించిన ఈ బెంగాల్ దీదీ అక్కడ బలమైన కమ్యూనిస్ట్ కోటకు ఏకైక ప్రతిపక్ష నేతగా చక్రం తిప్పుతున్నారు. రెండోసారి కేంద్ర రైల్వే శాఖామంత్రిగా పదవినలంకరించిన మమతా... తను బెంగాల్ సీ.ఎం కావాలన్న కోరిక మాత్రం నెరవేర్చులేకపోయింది. ఈ నేపథ్యంలో మమతా సంఖ్యాబలాన్ని ఓసారి పరిశీలిద్దాం...

MAMATA BANERJEE పుట్టినతేదీ 5 జనవరి 1955. ఈ తేదీ ప్రకారం మమతా బర్త్ నెంబర్ 5. ఈ తేదిన పుట్టినవారు శారీరకంగా, మానసికంగా ఎంతో సృజనాత్మకత కలిగివుంటారు. ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. మమత డెస్టినీ నెంబర్ 8. ఈ నెంబర్ కలిగినవారు కూడా చాలా శక్తివంతమైన వ్యక్తులుగా ఎదుగుతారు. MAMATA BANERJEE పేరులో 14 అక్షరాలు ఉన్నాయి. అనగా మొత్తం కూడితే 5వ నెంబర్ వస్తుంది. ఈ నెంబర్ బర్త్ నెంబర్‌తో సరిపోవడం మమతకు మరింత అనుకూలమైన అంశం. M.G.RAMACHANDRAN, YEDDYURAPPA, DHEERUBHAI AMBANI లాంటి ప్రముఖులతో మమత సంఖ్యాలజీ సరిపోలి ఉన్నది. అయితే MAMATA అని పిలిపించుకోకూడదు. పూర్తిపేరు MAMATA BANERJEE అని పిలిపించుకోవాలి ఎందుకంటే MAMATA అనే పేరులో 13వ నెంబర్ వస్తున్నది. ఇది ప్రమాదకరమైన నెంబర్. అలాగే మమతా బెనర్జీ స్థాపించిన TRINAMOOL CONGRESS లో 33వ నెంబర్ ఉన్నది. దీనిని బలిపశువు నెంబర్ అంటారు. అందుకే ఆ పార్టీ బెంగాల్‌లో అధికారంలోకి రాలేకపోతోంది. పైగా ఈ పేరులో 16 అచ్చులు ఉన్నాయి. ఇది మరింత ప్రమాదకరం. పార్టీని ఇదే స్పెల్లింగ్‌తో కొనసాగిస్తే... ఎన్నటికీ అధికారంలోకి రాదు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పేరులో మార్పు చేసుకున్నట్లయితే మమతా బెనర్జీ తప్పకుండా సి.ఎం. అయ్యే అవకాశం ఉన్నది.


*Flat No.G3, Tulip Gardens, Plot No. 32C, Near: M.B.Corp (Image Hospitals), 3rd Right, Image Hospital Lane, MADHAPUR.*

*Cell: 9392426726*
*9703335056*



పి.ఎస్.నెహ్రూ
న్యూమరాలజిస్ట్,

# భవిత

# గ్రహాలు-పదార్థాలు


డా॥ ఈదుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




గ్రహకాంతుల ప్రభావం మనుష్యులపై ఉండడం గమనిస్తున్నాం. జాతకాలు, గోచారాలు మొదలైన వాటి ద్వారా తమ భవిష్యత్తును తెలుసుకునే ప్రయత్నం మనుష్యులు చేస్తున్నారు. ఈ గ్రహాల ప్రభావం పశుపక్ష్యాదులపైన, నిర్జీవ పదార్థాలపైన ఉంటుందా? అనేది ఒక ప్రశ్న. పశువులకీ పక్షులకీ చైతన్యంతో పాటు కదలికలు కూడా ఉంటాయి. కోపతాపాలు ఉన్నాయి. కాబట్టి వాటిపై కూడా ఈ ప్రభావాలు ఉంటాయనడం సమంజసమే. వాటికి సుఖదుఃఖాలు యజమానుల ప్రేమానురాగాలు గొడ్డొచ్చిన వేళ మొదలైన అదృష్టాలు ఉన్నట్టు అనుభవం తెలుపుతోంది.

రెండవ వర్గం చైతన్యమున్నా కదలికలు లేని వృక్షాలు . వాటిపై కూ డా గ్రహాల ప్రభావం ఉండనక తప్పదు. సూర్యకాంతి లో ఉన్న ఏడు రంగులు ఏడు గ్రహాలకు ప్రతీకలు. ఆ కాంతి కిరణజన్య సంయోగ క్రియ ద్వారా వృక్ష జాతులలో హరితకణాల ఉత్పత్తికి, ఎదుగుదలకు కారణమవుతోంది. విశేషించి ఆయా వృక్ష జాతుల్లో కొన్ని కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయి. గ్రహాల ప్రభావం ఆయా ప్రత్యేక లక్షణాలను అందిస్తోందనవచ్చు లేదా గ్రహ ప్రభావాల్లోని ప్ర త్యేక లక్షణాల ద్వారా వృక్ష జాతుల వర్గీకరణ సామాన్య లక్షణాల పోలిక ఆ గ్రహ ప్ర భావాలను గుర్తించటానికి కారణమవుతున్నాయి. విశేషించి కాంతి వృక్షంగా, వృక్షం ఆహారంగా, ఆహారం శరీరంగా, మనసుగా రూపొందుతున్నందువలన గ్రహ ప్రభావాలు వ్యక్తులలో త్వరత్వరగా మార్పులను కలిగిస్తున్నాయి. ఈ కోణంలో ఆలోచించినప్పుడు గ్రహకాంతులకు వృక్ష జాతులు వాహకాలు అనక తప్పదు.

గ్రహాల దుష్టకిరణాల ద్వారా వ్యక్తిలో ఏర్పడే శారీరక, మానసిక రుగ్మతలకు గ్రహాల మంచి కిరణాల ద్వా రా వృద్ధి చెందిన వృక్ష జాతులు ఔషధాలవుతాయి అనేది జ్యోతిర్వైద్య సిద్ధాంతం. వ్యక్తి తగిన ఆహారాన్ని తీసుకోవాలి అని భగవద్గీత వచనం. ఆయుర్వేద సిద్ధాంతం జ్యోతిశ్శాస్త్ర సంప్రదాయం ఉపనిషోద్ఘోష. ఈ తగిన అనే పదం చాలా విలువ కలిగి ఉం ది. వేదాంతపరంగా మితమైన సాత్వికాహారం ఆయుర్వేదపరంగా వ్యక్తి శరీరానికి తగిన పౌష్టికాహారం అనే అర్థాలు చెప్పినా జ్యోతిర్వైద్యపరంగా వ్యక్తి దశకు గ్రహమిచ్చిన లోపాన్ని



పూరించే ఆహారమని చెప్పాల్సి ఉంది. ఈ కోణంలో ఆలోచన చేసినప్పుడు జ్యోతిర్వైద్యం ఆయుర్వేదం కంటే భిన్నమైన సమగ్రతను, ప్రత్యేకతను నిలుపుకుంటోంది.

'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అనే సంప్రదాయం ప్రసిద్ధమైనది. వాస్తు శాస్త్ర విద్య ఈశాన్యాన ఉన్న నుయ్యి, తూర్పున ఉన్న స్నానగృహం, ఇంట్లో ఈశాన్యాన ఉన్న పూజా గృహం, ఆగ్నేయాన ఉన్న వంటిల్లు బాలభానుని లేతకిరణాల వల్ల ఆరోగ్యాన్ని పెంచుతాయి. సౌర స్నానాల పేరిట ఆరోగ్యం సాధిస్తున్నారు. ఉదయకాంతి శరీర ఆరోగ్యానికి చాలా మంచిదని కొత్త వైద్య ప్రక్రియ కూడా రూపొందుతున్నది. ఉదయాన సంధ్యావందనం, సూర్య నమస్కారాలు, ఉదయకాలపు నడక ఆరోగ్యవంతుల మంచి అలవాట్లు. సూర్యుని కాంతిని ప్రత్యేక అద్దం ద్వారా అనారోగ్య ప్రదేశంలో ప్రసరింపజేసి ఆనారోగ్యాన్ని నివారించే పద్ధతిని రష్యన్ శాస్త్రవేత్తలు నిరూపించారు. వేర్వేరు రోగాలకు వేర్వేరు రంగుటద్దాల ద్వా రా సూర్యకాంతిని ప్రసరింపజేసి అనారోగ్యాలను నివారింపచేసే కలర్ థెరపీ ప్రసిద్ధి చెందుతోంది.

రవికి సంబంధించిన ధాన్యం, గో ధుమలు, గోధుమ పాలు, గోధుమ గడ్డి రసం పలువిధాలైన అనారోగ్యాలను నివారిస్తున్నట్టుగా శాస్త్రవేత్తలు వక్కాణించారు. ఎముకలకు అధిపతి రవి. ఆ ఎముకలలోని లోపాలను పగడం ద్వారా పూరించడం ఫ్రాన్స్ శాస్త్రజ్ఞుల కృషి ఫలితం. జ్యో తిశ్శాస్త్ర రీత్యా పగడం రవికి చెందిన అల్పమూల్య రత్నం. ఇలా రవి లక్షణాలు గల పదార్థా లు రవి ప్రభావం వలన జనించిన రోగాలన్నీ నయం చేస్తున్నాయి. కాల్షియంకు ము త్యపు చిప్పలకు, ముత్యాలకు, మంచి గంధానికి, లవణానికి అధిపతి చంద్రుడు. మనస్సు కు చంద్రుడధి దేవత. రక్తంలోని తెల్ల రక్తకణాలకు చంద్రుడే అధిపతి. శరీరంలోని కాల్షియం లోపించినపుడు ముత్యపు భస్మం ముం దుగా తీసుకోవాలంటుంది ఆయుర్వేదం. పూర్వపు రాజులు ముత్యపు సున్నం తాంబూలంలో వాడుకున్నారు. శరీరంలోని రక్తవేగం పెంచడానికి లవణం ఉపయోగపడుతుంది. ప్రేమ, కోపం, ఉద్వేగం బొమ్మా బొరుసులు. ఆ ఉద్వేగాన్ని పెంచే లక్షణం లవణంలో ఉం ది. ఆ ప్రేమకు కూడా చంద్రుడే అధిపతి. అదే లవణాన్ని సూక్ష్మీకరించి (నేత్రంమూర్) ముందుగా వాడితే ఉద్వేగాన్ని రక్తపోటును తగ్గిస్తోంది. మంచి గంధం రాసుకుంటే చల్లదనం ఇస్తుంది. వెన్నెల ఆ లక్షణం కలదే. ముత్యం ధరిస్తే మనసు ప్రశాంతిని పొందుతుందని జ్యోతిశ్శాస్త్ర సాంప్రదాయం. ఎర్ర రక్త కణాలకు, రక్త చందనానికి, ఎముకలలోని మజ్జకు, తుప్పుగల ఇనుముకు, వ్రణాలకు, దెబ్బ సెప్టిక్ అవ్వడానికి, బెల్లంలోని ఐరన్‌కు అధిపతి కుజుడే.

(ఇంకా ఉంది)

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : .............................. పుట్టిన తేదీ : ..............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన ఊరు (మండలం) : .............

ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com



# రాశి-వాసి

**13-03-2011 నుండి 19-03-2011**

డా॥ ఈదుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com




## మేషం
**అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఈ వారం స్థిరాస్తుల విషయంలో ఒక పరిష్కారానికి వస్తారు. గృహంలో కొన్ని అనుకోని సంఘటనలు జరుగుతాయి. తండ్రిగారి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవడం మంచిది. రావలసిన ధనం సమాయానికి అందుతుంది. తండ్రి సహకారం లభిస్తుంది. వృత్తిలో అభివృద్ధి మీకు సంతృప్తి కలిగిస్తుంది. అదనపు ఆదాయం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.




## వృషభం
**కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా**

ఈ వారం భార్యాభర్తల మధ్య విభేదాలు వస్తాయి. మీరు తీసుకున్న తొందరపాటు నిర్ణయాలు మీ కుటుంబ సభ్యులకు బాధను కలిగిస్తాయి. మీ పేరు ప్రతిష్టలకు భంగం కలుగుతుంది. రహస్యంగా ఉంచాలనుకున్న విషయం అందరికీ తెలిసి అల్లరిపాలవుతారు. వృత్తిలో అభివృద్ధి కలగుటం ద్వారా ఆదాయం పెరుగుతుంది. ఋణాలు వసూలు అవుతాయి. నూతన వస్త్రలాభాలు కలుగుతాయి.




## మిథునం
**మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.**

ఈ వారం రావలసిన ధనం వస్తుంది. వృత్తిరీత్యా అధికారం, హోదా ఉన్నవారిని కలుసుకుంటారు. జీవితంలో అభివృద్ధి కొరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. తల్లి తరుపు బంధువులతో తీవ్రమైన విభేదాలు వస్తాయి. వృత్తిరీత్యా భార్యపిల్లలతో ఎడబాటు కలుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్య కొరకు చేసే విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహంలో కలతలు మానసిక అశాంతికి గురి చేస్తాయి.




## కర్కాటకం
**పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష**

ఈ వారం ప్రారంభంలో అనవసర ఆందోళనకు గురి అవుతారు. రక్తపోటు, లివరు సంబంధించిన వ్యాధులు కలుగుతాయి. ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా పడతాయి. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రహస్యంగా చెడ్డ పనులను చేస్తారు. అక్రమ ఆర్జన కలుగుతుంది. పిల్లలకు అనారోగ్యం కలుగును. వృత్తిలో అభివృద్ధి నెమ్మదిగా ఉంటుంది.




## సింహం
**మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.**

ఈ వారం స్థిరాస్తులపై పెట్టుబడులు పెడతారు. ఆరోగ్యం కొరకు వైద్యుని సంప్రదిస్తారు. గృహంలో ఉన్న విలువైన వస్తువులను రిపేరు చేయిస్తారు. స్పెక్యులేషన్, జూదంలో నష్టం వస్తుంది. అజీర్ణ సంబంధ వ్యాధులు కలుగుతాయి. కుటుంబ చికాకులు ఎక్కువగా ఉంటాయి. వ్యసనాలపై ఆసక్తి కలుగుతుంది. వృత్తిలో రావలసిన అభివృద్ధి ఆగిపోతుంది. స్త్రీల వలన అవమానాలు కష్టాలు కలుగుతాయి.




## కన్య
**ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.**

ఈ వారం రహస్యమార్గాల ద్వార ఋణాలు వసూలు అవటం వలన లేదా ఇన్సూరెన్స్ వంటి వాటి వలన ఆర్థి క లాభం కలుగును. వారసత్వంగా వచ్చే ఆస్తులు వస్తాయి. కుటుంబంలో ఒకరికి అనారోగ్యం కలుగుతుంది. దగ్గరి బంధువుల నుండి నిందలు విమర్శలు వస్తాయి. నూతన వస్తువులు సమకూరుతాయి. అందమైన స్త్రీలతో పరిచయం కలుగుతుంది.




## తుల
**(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)**

ఈ వారం ఆర్థిక పరిస్థితిలో అభివృద్ధి వస్తుంది. వృత్తిరీత్యా పై అధికారుల నుండి సమస్యలు ఎదుర్కొంటారు. స్త్రీలకు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వస్త్రలాభం వంటివి కలుగుతాయి. వస్త్ర, బంగారు వర్తకులకు అనుకూలమైన కాలం ప్రారంభం అవుతుంది. వ్యాపార అభివృద్ధికి అదనపు పెట్టుబడి పెడతారు. క్షణం తీరిక లేకుండా కాలం గడుపుతారు. ఖర్చులు అదుపు తప్పుతాయి.




## వృశ్చికం
**(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)**

ఈ వారం నూతన వ్యాపార ప్రారంభ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రభుత్వ సంస్థల ద్వార చేస్తున్న ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. వృత్తిరీత్యా కుటుంబానికి దూరంగా ఉండవలసి ఉంటుంది. స్త్రీల సలహా పాటించడం వలన లాభం పొందుతారు. నూతన వస్తువులు సమకూరుతాయి. స్త్రీలకు వివాహ సంబంధాలు నిశ్చయం అవుతాయి. చెడు వార్తలు వినవలసి వస్తుంది.




## ధనుస్సు
**(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)**

ఈ వారం కష్టపడి ఫలితం సాధిస్తారు. కుటుంబ పరిస్థితులలో అభివృద్ధి వస్తుంది. గృహంలో నూతన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధుమిత్రుల రాక వల్ల ఆకస్మిక ఖర్చులు ఉంటాయి. విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారు. స్త్రీలకు ఉద్యోగంలో అభివృద్ధి. నూతన వస్త్ర ఆభరణములు సమకూర్చుకుంటారు. చెడ్డ స్నేహితులకు దూరంగా ఉండటానికి ప్రయత్నం చేస్తారు.




## మకరం
**(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)**

ఈ వారం వృత్తి, వ్యాపారాలలో సంతృప్తి అయిన ఫలితాలు ఉంటాయి. పెద్దవారి సహాయంతో ప్రభుత్వ కార్యాలయాలలో పనులు పూర్తి చెస్తారు. నూతనంగా చేపట్టిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తారు. విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారు. చాలా కాలంగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కారమవుతాయి. ఉద్యోగంలో ఉన్న స్త్రీలకు అభివృద్ధి ఉంటుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.




## కుంభం
**(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)**

ఈ వారం ధనలాభం కలుగుతుంది. శుభకార్య ప్రయత్నాలతో బిజీగా ఉంటారు. సొంత వ్యాపారంలో అభివృద్ధి ఉంటుంది. విదేశంలో మిత్రులతో ఉన్నటు వంటి కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆధ్యాత్మిక మరియు పుణ్య కార్యములలో పాల్గొంటారు. కుటుంబ సభ్యుల కొరకు నూతన వస్త్ర, బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. స్త్రీలకు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.




## మీనం
**(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)**

ఈ వారం చాలా ఆనందంగా సంతోషంగా గడుపుతారు. కుటుంబ సభ్యులతో ఉన్న వివాదాలు పరిష్కారమవుతాయి. భార్యకు విలువైన వస్త్రాలు బంగారు ఆభరణాలు వంటివి సమకూర్చుకుంటారు. స్త్రీలకు అన్ని విధాలుగా కలిసి వచ్చేవారం. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారు.

# అందమైన కుటుంబం...

పెళ్ళి చేసుకున్న ఏ జంట అయినా తాము కలకాలం కలిసి ఉండాలని, సంతోషంగా కలిసి ఉండాలనే కోరుకుంటారు. అయితే ఒక జంట సంతోషంగా, అన్యోన్యంగా ఉండటానికి అనేక కారణాలు కలసి రావాలి. భార్యభర్తల మధ్య సమన్వయం, అత్తగారింట్లో వ్యక్తులతో స్నేహపూరిత సంబంధాలు వగైరా వగైరా. ఇవన్నీ తెలిసినవే కానీ సరైన వాస్తు కూడా అన్యోన్య దాంపత్యానికి దోహదం చేస్తుంది అంటే విచిత్రంగా అనిపించడం సహజమే.



**ఆహ్లాదమైన అనుబంధానికి:** భార్యభర్తల మధ్య చక్కటి సాన్నిహిత్యానికి వారి పడకగది ఏ దిక్కున ఉన్నదీ కీలకమని వాస్తు చెపుతుంది. ఆగ్నేయంలో కనుక పడకగది ఉంటే ఆ జంట మధ్య చిటపటలు, అసహనాలు ఎక్కువగా ఉంటాయిట. వాస్తు ప్రకారం ఆగ్నేయం అగ్ని స్థానం. కనుక ఆ స్థానంలో అగ్నికి దానికి సంబంధించిన పరికరాలనూ ఉంచడమే సరైనది. దీనికి శాస్త్రీయ కారణం కూడా ఒకటి ఉన్నది. సూర్యకిరణాలు భూమిని తాకినప్పుడు ఆగ్నేయంలో పరారుణ కిరణాలు (ఇన్‌ఫ్రా రెడ్ రేస్) పడతాయి. ఇవి చర్మానికి కూడా చాలా హానికరం. కనుక అటువంటి కిరణాలు పడే స్థానంలో బెడ్‌రూం ఉంటే అసౌకర్యమే. అలాగే జంతువులు కొట్లాడుకుంటున్న, సింహాన్ని వేటాడుతున్న, అగ్నికి సంబంధించిన చిత్రాలను బెడ్‌రూంలో పెట్టు




కోకపోవడం మంచిదని కూడా వాస్తు చెప్తుంది.

**కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు:** పెళ్ళి అయిన తరువాత అత్తగారింట్లో సభ్యులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం చాలా అవసరం. వంటగదిలో గ్యాస్ స్టౌ, సింక్ ఎక్కడ ఉన్నాయో ఒకసారి గమనించండి. గ్యాస్ స్టౌ అగ్నికి సంబంధించింది కాగా సింక్ జలానికి సంబంధించింది. ఈ రెండింటిని వాటికి తగిన స్థానాల్లో ఉంచకపోతే కుటుంబంలో సంబంధాలు దెబ్బతింటాయి.

**కత్తి, కత్తెర:** వంటింట్లో కానీ, డైనింగ్ హాల్లో కానీ కత్తి, కత్తెర వంటి పరికరాలను ఎప్పుడూ కప్పి ఉంచాలి. వాటిని అలా బయటకి కనిపించేలా ప్రదర్శిస్తే మంచి సంబంధాలు ఉండవు. అలాగే పచ్చళ్ళను కూడా బయటకు కనిపించేలా పెట్టకూడదు. బహుశ అందుకే మన వాళ్ళు నిల్వ పచ్చళ్ళను ఒక మూల ఉంచేవారు కాబోలు.

**పిల్లలు:** కొత్తగా పెళ్ళైన జంట, పిల్లలను కనాలనుకునే వారు ఈశాన్యంలో ఉన్న గదిలో నిద్రించరాదు. ఈ దిక్కున ఉండే బలమైన అయస్కాంత శక్తులు గర్భధారణపై ప్రభావం చూపడమే కాక పుట్టబోయే బిడ్డ జీవితానికి హాని చేస్తాయి.



బెడ్‌రూంలో ఎరుపు తదితర ముదురు రంగులు లేదా సూదిగా ఉండే వస్తువులు మీ దిశగా ఉండకుండా చూసుకోవాలి. అలాగే నీటి ట్యాంక్ ఎక్కడ ఉంది అనే విషయాన్ని గమనించాలి. ఒకవేళ అది ఇంటికి ఆగ్నేయంలో ఉంటే గర్భం రావడమే సమస్యగా మారవచ్చు. ఈశాన్యం దిక్కు లభించని ఇళ్ళలో కూడా జంటలు ఈ సమస్యను ఎదుర్కోవడం సహజంగా కనుపిస్తుంది. వికర్ణ దిక్కులలో (డయాగ్నల్ డైరెక్షన్స్) ఉండే ప్లాట్లకు ఉప దిక్కులు ఉండవు. అటువంటి సందర్భాల్లో మనమే సున్నితమైన దిక్కులకు అస్తిత్వాన్ని సృష్టించాలి. అలాగే ఇంట్లో పూలు పూయని చెట్లను ఉంచుకోవడం వల్ల కూడా గర్భధారణకు సంబంధించి సమస్యలు తెస్తాయి. సాధారణంగా అశోక వంటి వృక్షాలు మంచివి కావని భావిస్తారు.

**ఆరోగ్యకరమైన లైంగిక సంబంధాలు:** ఇంట్లో రంగులు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి పరిశీలించండి. ఇంట్లో, ముఖ్యంగా పడక గదిలో వేసే రంగులు స్తబ్దుగా ఉండకూడదు. పూర్తి తెలుపు లేదా పూర్తి వయొలెట్ రంగులు ఆధ్యాత్మికానికి సంబంధించినవి. వీటిని భార్యభర్తలు ఉండే గదిలో వేయకూడదు. అలాగే జంటలు ఈశాన్యంలో ఉన్న గదులలో ఉండరాదు. ముఖ్యంగా వైవాహిక జీవితంలో ప్రేమ స్థిరంగా కొనసాగాలంటే పడకగదిలో ఒంటరిగా ఉండే ఏ జీవి బొమ్మను ఉంచకూడదు. ఎప్పుడూ జంటగా ఉండే పక్షులు, జంతువులు వగైరాల బొమ్మలను ఉంచుకోవచ్చు. ఒత్తిడి అనేది వైవాహిక జీవితంలో లైంగిక సంబంధాలకు పెద్ద శత్రువు కనుక ఒత్తిడిని కలిగించే కార్యకలాపాలను బెడ్‌రూంలో చేయరాదు. ఆఫీసు వాతావరణాన్ని బెడ్‌రూంలో సృష్టించకూడదు.

**తగినన్ని ఆర్థిక వనరులు:** అవసరాలకు తగినంత ఆర్థిక వనరును కలిగి ఉండడం ఆనందకరమైన వైవాహిక జీవితంలో ఒక అంశం. జంటలు నిద్రించే గది ఇంటికి ఏ దిక్కున ఉన్నదో గమనించాలి. సున్నితమైన, అధికారం ఇచ్చే దిక్కులైన ఉత్తర, తూర్పు దిక్కుల పట్ల శ్రద్ధ తీసుకోవాలి. ఉత్తరం వైపు ఎక్కువ కిటికీలు లేదా ద్వారాలు వంటివి ఉండాలి. మానవ సంబంధాలు మన శరీరంలో నరాలంతటి సంక్లిష్టమైనవి. ప్రతి వ్యక్తి తమ సంబంధంలో ఎదుటి వ్యక్తి నుంచి అతిగా ఆశిస్తాడు. ప్రకృతితో వాస్తు ఏకీభవిస్తుంది. మనకు ఎదుటివారి నుంచి ఏదైతే ఆశిస్తున్నామో దానిని మనం ముందు ఎదుటి వారికి ఇవ్వాలి. అప్పుడే ఏ సంబంధమైనా పటిష్ఠంగా ఉంటుంది.

ఇల్లు అంటే నాలుగు గోడలు, పైన కప్పే కదా దానికి జీవమేముంటుంది అని చాలా మంది భావిస్తుంటారు. కానీ వాస్తు ప్రకారం ఏ దిక్కున ఉండవలసిన వాటిని ఆ దిక్కున ఉంచితే ఆ ఇంటికి జీవకళ వస్తుంది. అది ఎలా అంటే అటువంటి ఇంట్లో ఉన్న వ్యక్తులు ఆనందంగా ఉంటారు. అదే ఆ ఇంట్లో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక ప్రత్యేకమైన కళ వచ్చినట్టుగా అనిపిస్తుంది.

# భళారే చిత్రం



## కుసుమానవహారం





మనుషుల మనసుల కుసుమం...
మధురస్మృతులకు చిహ్నం
కళాకారుని అద్భుత కౌశలం...కనిపిస్తోంది అంతటా ఆతని హృదయం...
ప్రణవనాదంతో ప్రతిధ్వనించేను పుష్పవనం...
అందుకోవోయి మా తరపున ఈ సుమనోహారం...
జాతికే నివాళి ఈ మహోన్నత మానవ హారం...
భళిరా మెచ్చేము...నీ ప్రతిభకు ఇదే మా సలాం...











# ఫొటో కామెంట్



## గతవారం ఫొటోకు కామెంట్



### మీసాల రాయుడు

పాలసీసాల వయసులో
బొర్రమీసాల రాయుడు
పసివాడు కాదు వీడు...
పరమ కంత్రీగాడు
తొడగొట్టి ఒక్కసారి
తిప్పాడంటే మీసం...
తోకముడిచి పారిపోవ
డమే మార్గం...

– ఫిరోజ్,
శ్రీకృష్ణనగర్,
హైదరాబాద్

మా చిరునామా:
**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com
(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

# సూర్య

# ఆదివారం

sunday@suryaa.com 20 మార్చి 2011



# ఈ వారం తారలు



## మల్లిక నటనకు కితాబు

మల్లికా షెరావత్‌కు ఫాన్ ఫాలోయింగ్ తోటి నటులలో కూడా పెరిగిపోతున్నది. మర్డర్-2లో నటిస్తున్న శ్రీలంక అందాల నటి జాక్విలిన్ ఫెర్నాండెజ్ మల్లికను తెగ పొగిడేస్తున్నది. మర్డర్ సినిమాలో మల్లిక నటన సాహసోపేతంగా ఉందని, ఆమె నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అంటోంది. ఎంతో సాహసం, ధైర్యం కలిగిన వారు చాలా అరుదని, మల్లిక అందుకు సంకేతంగా ఉందని, అది చాలా గొప్ప విషయమని అంటోంది జాక్విలిన్. కాగా, మర్డర్-2లో జాక్విలిన్ కూడా సహ నటుడు ఇమ్రాన్‌తో సన్నిహితంగా ఉండే ఘట్టాలలో నటించనుందని తెలుస్తోంది. ఆ సినిమా గురించి మాట్లాడుతూ, నటనా రంగంలోకి ప్రవేశించిన తరువాత అనేక అంశాలు అనవసరం, అసందర్భం అవుతాయని అంటోంది జాక్విలిన్. ఒకవేళ స్క్రిప్టు, పాత్ర డిమాండ్ చేస్తే ఏమైనా చేయాల్సి వస్తుందని అంటోంది. ఇప్పటికే అలాడిన్, జానే కహా సె ఆయీ హై వంటి చిత్రాల్లో నటించిన జాక్విలిన్, సాజిద్ ఖాన్ దర్శకత్వంలో వస్తున్న హౌస్‌ఫుల్ సీక్వెల్‌లో కూడా నటిస్తోంది. తాను సీక్వెళ్ళలో నటిస్తున్నా అవి ముందు చిత్రానికి భిన్నంగా ఉంటాయని చెప్తోంది ఆమె. 2006లో మిస్ శ్రీలంక యూనివర్స్‌గా ఎంపికైన జాక్విలిన్ 2009లో అలాడిన్ చిత్రంతో బాలీవుడ్ రంగ ప్రవేశం చేసింది. తనకు వస్తున్న పాత్రలను, సినిమాలను బట్టి తనకు బాలీవుడ్‌లో స్థానం లభించినట్టేనని సంబర పడిపోతున్నది.

## సోనమ్ ఎక్కడ?



త్వరలో విడుదల కానున్న థాంక్యూ చిత్రం ప్రోమోల సందడి పెరిగినప్పటికీ అందులో నటించిన సోనమ్ మాత్రం వాటిలో కనుపించడం లేదు. అటు సోనమ్‌కు, తండ్రి అనిల్‌కూ కూడా సన్నిహితుడైన అనీస్ బజ్మీ చిత్రానికి ఇలా జరగడం విచిత్రమేనంటున్నారు జనాలు. కానీ అందుకు కారణం వారు ఊహించిందేం కాదు లెండి. అసలేం జరుగున్నదంటే, ఈ సినిమాలో తొలిసారి తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకుంటోందిట ఆమె. అలవాటు లేని అవపాశన కావడంతో డబ్బింగ్ స్టూడియోలో నానా తిప్పలూ పడుతున్నదిట. ఆమె నటించిన సావరియా, ఢిల్లీ 6, అయిషా, ఐ హేట్ లవ్ స్టోరీస్ చిత్రాలన్నింటికీ వేరే వారే సోనంకు డబ్బింగ్ చెప్పారు. ఇప్పుడు తన పాత్రకు తనే డబ్బింగ్ చెప్పుకోవడం అనుకున్నంత తేలిక కాదని తెలుస్తోందిట. చిత్రానికి సంబంధించి మిగిలిన వారి డబ్బింగ్ అంతా పూర్తి అయినా ఆమెది మాత్రం కాలేదు. ఆమె డబ్బింగ్ పూర్తి కాగానే ఆమె ఉన్న సీన్ల ప్రోమోలను విడుదల చేస్తామని చెప్తున్నాడు దర్శకుడు అనీస్.



## సల్మాన్ కొరియోగ్రఫీ

కండల వీరుడు సల్మాన్ ఖాన్ కొత్తగా కొరియోగ్రఫీలోకి అడుగుపెడుతున్నాడుట! ఇంతవరకూ సిక్స్ పాక్ బాడీతో కండలను ప్రదర్శించిన సల్మాన్ ఆ రంగంలోకి ప్రవేశించేందుకు ప్రేరణ 'రెడీ' చిత్రంలోని ఒక పాటేనట. ఆ పాట తన జీవితానికి అతికినట్టుగా సరిపోయిందని భావించిన సల్మాన్ దానికి కొరియోగ్రఫీ చేయాలని నిర్ణయించుకున్నాడు. 'మై కరూన్ తో కారెక్టర్ సాలా ఢీలా హై' అనే పాట లిరిక్స్ విని సల్మాన్ ఫ్లాటైపోయాడుట. సరదాగా సాగే ఆ పాట సల్మాన్‌ను ఇంతగా ఆకట్టుకుంటుందని తామెవరూ భావించలేదని ఆ చిత్ర యూనిట్ సభ్యులు కొందరు అభిప్రాయపడ్డారు. ఆ పాటకు కోరియోగ్రాఫర్ ఉన్నా అది జీవితం పట్ల తన దృక్పధానికి, దానికి ప్రజల ప్రతిస్పందనను వెల్లడిస్తోందని సల్మాన్ దర్శకుడు అనీస్ దగ్గర హఠం చేయడంతో అతడు అంగీకరించాడు. అమితాబ్ భట్టాచార్య ఈ పాట రాసినప్పుడు, ఇది సల్మాన్ వ్యక్తిత్వానికి సరిపోయే సరదా అయిన పాటని భావించామని, అయితే సల్మాన్ అంతగా దానితో మమేకమైపోతాడని తాము భావించలేదని ఆయన అంటున్నాడు.



# ఎడిటర్‌తో... ముఖాముఖి

ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం ప్రైవేట్ కాలేజీలలో చదివేవారికే ఉపయోగపడుతుంది. అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ కాలేజీలలో కొంత ఆర్థిక స్థోమత ఉన్నవారే చేరతారు. నిరుపేదలే ప్రభుత్వ కళాశాలకు వెళ్ళవలసి వస్తోంది. కనుక ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరిన పేద కులాలవారిని కూడా ఆదుకునేందుకు కొన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే వారికి ఉన్నత చదువులకోసం అవకాశం కల్పించినవారవుతారు కదా?

– ఎస్. రాజేష్, శ్రీకాకుళం

ప్రభుత్వ విద్యా సంస్థలలో ఉన్నత విద్య అభ్యసించేవారికి కూడా బోధన ఫీజుల చెల్లింపు వర్తిస్తుంది. అయితే ఇంజినీరింగ్ మెడిసిన్, ఎంబిఎ, బిఫార్మా వంటి చదువులను అందిస్తున్న ప్రైవేటు కళాశాలలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగినందున ఆ చదువులు ఎక్కువమందికి అందుబాటులోకి వచ్చాయి. అందులో చేరుతున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల బోధన ఫీజుల కింద ప్రభుత్వం చెల్లిస్తున్న వేలాది కోట్ల రూపాయలే ఆ సంస్థల మనుగడకు ఆధారం అవుతున్నాయి. అయితే ఆ స్థాయిలో ఆ విద్యార్థులకు ప్రైవేటు కళాశాలలు నాణ్యమైన విద్య అందించడం లేదు. బోధన ఫీజుల చెల్లింపు పొందుతున్న ప్రైవేటు ఇంజినీరింగ్ తదితర కళాశాలల్లో ఉన్నత ప్రమాణాల విద్య లభించేలా చేయకపోతే ఆ సొమ్ము అంతా బూడిదలో పోసిన పన్నీరే కాగలదు.

'సూర్య' పత్రిక బడుగులకు చాలా ప్రాముఖ్యతనిస్తున్నది. అయితే బీసీలలో 96 కులాలవారు ఉంటే, వారిలో గౌడ్‌లు, ముదిరాజ్‌లు, యాదవులు, మున్నూరు కాపు వారు మాత్రమే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ ఛైర్మన్‌లు, మండలాధ్యక్షులు కాగలుగుతున్నారు. ఎన్నో కొన్ని నామినేటెడ్ పదవులు కూడా దక్కించుకుంటున్నారు. మిగలా బీసీ కులాల వారు, ముఖ్యంగా నాయీ బ్రాహ్మణులు రాజకీయాలకు, పదవులకు పనికిరారా?

– యం.అశోక్ నాయీ, తాండూర్, రంగారెడ్డి జిల్లా

బాగా వెనుకబడిన వారికి చేయూత ఇచ్చి ముందుకు తీసుకురావాలన్నదే మన రాజ్యాంగ ఆశయం. ఉత్తరాదిలో మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ బ్యానర్ కింద అవకాశాలకు బహు దూరంగా ఉన్న అత్యంత వెనుకబడిన కులాలు సంఘటితమయ్యాయి. కడ పంక్తిన కూర్చున్నవారికి కూడా మొదటి పంక్తిలో ఉన్నవారితో సమానంగా వడ్డన జరగాలి.

జపాన్‌లో హిరోషిమా, నాగసాకి ప్రాంతాలు రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జరిగిన అణు విధ్వంసం నుంచి నేటికీ కోలుకోలేదు. ఇప్పుడు భూకంపం, సునామీల దాడిలో ఉక్కిరిబిక్కిరవుతున్న జపాన్‌కు ఇప్పుడు అణు రియాక్టర్ల వైఫల్యం కూడా తోడై మరో అణు సంక్షోభాన్ని ఎదుర్కోవడం విచారకరం. ఈ అనుభవాన్నించైనా జపాన్‌తో పాటు ప్రపంచ దేశాలు అణువ్యాప్తి నిషేధానికి పూనుకుంటాయా?

– కె.ఎస్. జగన్, హైదరాబాద్

అణు విజ్ఞానం అత్యంత శక్తివంతమైన, విధ్వంసకరమైన అణుబాంబు తయారీకి దోహదపడింది. అటువంటి అణు శక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడం ద్వారా మానవుడు ఎంతో అభివృద్ధిని సాధించాడు. జపాన్‌లో ఈనాడు 30 శాతం విద్యుదవసరాలకు అణు విద్యుత్తునే వాడుతున్నారు. కాలుష్య రహితమైన అణు విద్యుత్తు వైపు ఇండియా సహా పెక్కు దేశాలు మొగ్గు చూపుతున్నాయి. జపాన్‌లో తాజాగా సంభవించిన సునామీ ఫుకుషిమాలోని తీర ప్రాంత అణు విద్యుత్ కేంద్రంలో రియాక్టర్ల విస్ఫోటనానికి దారి తీసి నాటి నాగసాకి నాటి విలయాన్ని సృష్టించిందంటున్నారు. దీనినుంచి గుణపాఠం తీసుకుని అణువిద్యుత్తు ఉత్పాదనను మరింత సురక్షితం చేసుకోవాలి. అంతే గాని అసలు అణువిద్యుత్తే వద్దనడం చావు తప్పనిసరి కదా అని పుట్టకే వద్దనడంలా ఉంటుంది.

ఎడిటర్‌తో... ముఖాముఖి

సూర్య ఆదివారం,
సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22,
రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్'ఛ్' | 5 |
| హ్యామరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| పల్లె.............. | 9 |
| సిని'మాయా'లోకం......... | 10 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ....... | 16 |
| క్రైంస్టోరీ........... | 20 |
| దర్శనం........... | 21 |
| వాత్సాయనం...... | 22 |
| తెలుసుకోండి'లా'... | 24 |
| జిహ్వా...వహ్వా ....... | 25 |
| ఈ వారం కథ.... | 26 |
| సంఖ్యాలజీ.... | 28 |
| భవిత............... | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


## హాయ్...

### కవర్ స్టోరీ సూపర్బ్

మార్చి 13 ఆదివారం సంచిక కవర్ స్టోరీ సర్కస్ జీవితాలు ద్వారా సర్కస్ పుట్టుపూర్వోత్తరాలు తెలియజేయటమే కాకుండా అందులో పని చేసే కళాకారుల గురించి తెలియజేసినందుకు కృతజ్ఞతలు. ప్రతిరోజూ ప్రదర్శనలలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రేక్షకులను అలరిస్తున్న సర్కస్ కళాకారులను ఏమని పొగడాలో తెలియడం లేదు. సర్కస్ కళాకారులను, నిర్వాహకులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయం అందజేస్తే బావుంటుందని భావిస్తున్నాము. సర్కస్ కళాకారుల విన్యాసాలు పెద్దలకు ఒళ్ళు గగుర్పాటు కలిగించటమే కాకుండా జంతువుల విన్యాసాలు పిల్లల మనసులను ఆనందపరుస్తూ ఉంటాయి. నానాటికీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న క్రమంలో వక్కలగడ్డ గ్రామస్థులు ఆదర్శనీయంగా వ్యవహరించడం అభినందనీయం

– ముక్కెర రమేశ్ చంద్ర, గుర్రంపేట, వరంగల్

-కె.వి.రావు, కె.ఆర్. దేవి, కాకినాడ

### ఆదివారం సంచిక కలర్‌ఫుల్

మార్చి 13 ఆదివారం సంచిక కలర్‌ఫుల్‌గా ఉంది. నవకవిత్వం శీర్షికన ప్రచురితమైన 'కోరిక' కవిత ఆకట్టుకుంది. యోగా, ఈవారం కథ, దర్శనం, భళారే చిత్రం శీర్షికలు కూడా ఎంతో ఆకర్షణీయంగా ఉంటున్నాయి. కవర్ స్టోరీ కథనం సర్కస్ జీవితాలు చదివి షాక్ అయ్యాం. ఎంతో ఉల్లాసంగా, హుషారుగా కనుపించే వారి వెనుక ఉండే విషాదాలను తెలుసుకుని షాకయ్యాం. వారు పడే శ్రమ, నిరంతర జీవిత యుద్ధం, తాము చేసే పని పట్ల నిబద్ధత, అంకిత భావం నిజంగా మెచ్చదగినవి. సిని'మాయా'లోకంలో దర్శకుడు పి.సునీల్ కుమార్‌రెడ్డి గురించి తెలుసుకున్నాం. సినీ ప్రపంచంలో అటువంటి భావాలు కలిగిన వ్యక్తులు పదిమంది ఉంటే చాలు సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. అటువంటి చిత్రాలను ఆయన మరిన్ని నిర్మించాలని కోరుకుంటున్నాం.

–చిల్లర మహేశ్వరరావు, నెల్లూరు




### బాగుంది

గత ఆదివారం సంచిక కవర్ స్టోరీ విశ్వశాంతి కోసం కేరళలలో నిర్వహించనున్న మహాయజ్ఞం అతిరాత్రం ద్వారా ప్రపంచంలో శాంతి నెలకొని సర్వజనులు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాం. దాదాపు 35 ఏళ్ళ తర్వాత దీనిని నిర్వహిస్తూ, విశ్వశాంతి కోసం కృషి చేస్తున్న నిర్వాహక బృందానికి మా కృతజ్ఞతలు. యజ్ఞాల ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గుతుందనేది జగమెరిగిన సత్యం. ఇక బాలసాహిత్య రచనలో ఎంతో కృషి చేసి బాలలకు విజ్ఞానాన్ని, ఆనందాన్ని ఇస్తున్న రచయితలు అభినందనీయులు. పల్లె శీర్షిక ద్వారా ప్రగతి పథంలో పయనిస్తున్న పల్లెల గురించి తెలియజేసి మిగిలిన పల్లెలకు స్ఫూర్తిని కలుగజేస్తున్నందుకు అభినందనలు. రంగులు, ప్రభావాలూ ఎలా ఉంటాయో తెలిపినందుకు సంతోషం.

–కటకం వీరభద్రరావు, రమాదేవి, కాకినాడ

## నవకవిత్వం

### ఊటబావి



అద్దంలో మనిషిగా
నన్ను నేను
చూసుకోవడం కంటే
తెల్లకాగితంపై అక్షరంగా
చూసుకోడానికే
అమితంగా యిష్టపడతాను
కవిత్వం కలం నుంచి
జాలువారడానికి
ప్రసవవేదన అనుభవించినా
అనంతమైన ఆత్మానందం పొందుతాను
తల్లిలా లాలించినా
తండ్రిలా దండించినా
స్నేహితుడిలా కలుపుకున్నా
ప్రేయసై పెనవేసుకున్నా
ఆ అనుభూతి పరిమళమంతా
అందంగా అలుకున్న
కవిత్వానిదే!
దానికి వున్న తత్వానిదే!!
కవిత్వం నన్ను చుట్టుకుందో
నేనే కవిత్వాన్ని
చుట్టుకున్నానో తెలియని
ఒక అలౌకికానంద భావపరవశం
ఆకాశంలోని హరివిల్లు
దిగివచ్చి
నా హృదయానికి
రంగులద్దింది
కవిత్వం నా ఉచ్ఛ్వాసనిశ్వాసల
శ్వాసక్రియ
ఆకుపచ్చని జ్ఞాపకాల
కిరణజన్య సంయోగక్రియ
కవిత్వమంటే
నా ఎదలోతుల్లోంచి
అక్షరాలుగా ప్రవహించే ప్రేమవాహిని
అపురూపమైన అమృతభావాల ఊటబావి


– సాహిత్యప్రకాశ్,
16-7-813/6, వినాయకవీధి,
న్యూమలక్‌పేట, హైదరాబాదు- 24
సెల్: 9492530542

# ఫన్ : ఛ్


మీరు ఆమాట అన్నప్పట్నించీ మనింటి చుట్టూ అన్ని కాకులూ వాలుతున్నాయండీ
అసెంబ్లీకి పిండప్రదానం — కోదండరాం
నారు


ఏ పార్టీ అయినా అధికారం కోసమే కదా సార్ పనిచేసేది!
అధికారం కోసమే జగన్ పార్టీ — బాబు


సునామీ వస్తే దాని అసలు రంగు బయట పడుతుంది సార్!
మన అణువిద్యుత్ కేంద్రాలు పటిష్టమైనవి — ప్రధాని

# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

## దెబ్బకు రా... ముల్లె,మూట

ఆంధ్రా ప్రేక్షకులంతా ఎప్పుడెప్పుడా అంటూ చెవిలో పెద్ద పెద్ద క్యాలీఫ్లవర్లు పెట్టుకుని కేవలం ఐదురోజుల్లోనే ఐదారు లక్షల ఖర్చుతో తీసేసిన ఓ సంచలన దర్శకుడి చిత్రం కోసం ఎదురుచూసే రోజు రానే వచ్చేసింది. మరో పక్క టీవీలలో ఇంచుమించు అదే రోజు చంద్రుడు భూమికి అత్యంత సమీపంలో వచ్చేస్తున్నాడంటూ ఏదో విలయమో లేక ప్రళయమో జరగొచ్చని చెప్పి సంకేతాలిస్తున్నారు అడపాదడపా. దీంతో కొద్దిగా వీక్ గుండె కలిగిన వాళ్లు గుండె దిటవు చేసుకుని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. అయితే మార్చిలో సంచలనం కలిగించే ఈ రెండు సంఘటనలపై యావత్ ప్రజానీకం దృష్టిని కేటాయించేశారని తెలిసి మన అత్యుత్సాహ టీవీ ఛానళ్లు అదేపనిగా ఈ రెండింటిమీదా దృష్టిని కేంద్రీకరించిపారేశారు. అయి తే కాలం తన డ్యూటీ అది కామ్‌గా చేసేసుకుంటూనే ఉంది. ఎప్పటిలానే చంద్రుడు భూమికి దగ్గరగా జరిగే రోజు కూడా రానే వచ్చింది. అంతకు ముందే ఫలానా దర్శకుడు అత్యంత చౌకగా...అతి తక్కువ కాలంలో విడుదలచేసిన సినిమాకూడా రానే వచ్చింది. ఈ రెండు సంఘటనలు జరిగి రెండుమూడు రోజులయ్యాక ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులన్నీ పేషెంట్లతో నిండిపోయాయి. విషయం ఏమి టంటే జనం అత్యుత్సాహంతో ఐదురోజుల సినిమాను ఆనందపారవశ్యంతో చూసేసి మానసికంగా ఎంతో ఉద్వేగానికి గురయ్యారు. ఆ తర్వాత రకరకాల, చిత్రవిచిత్రమైన రోగాలతో ఆయా ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య ఎక్కువకావొచ్చింది. కాకపోతే సామాన్య జనాలు మాత్రం చంద్రుడు భూమికి అతి దగ్గరగా వచ్చినందువల్లే ఇలాంటి విచిత్ర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని సరి పెట్టుకుంటున్నారు. ఇక ఆ చిత్రం అతి తక్కువ ఖర్చుతో చూపెడుతున్నాం... బ్రహ్మాండంగా తీసేశాం అని ఢంకా బజాయించి చెప్పిన దర్శక నిర్మాతలు మాత్రం మూట ముల్లె సర్దుకుని ముంబాయికి ప్రయాణమైపోయారు. అక్కడ కూడా ఇలాంటి ప్రయోగాత్మక చిత్రం తీసేద్దామని...

– ఎన్.ఆర్.ఎస్.

## పేరడి-గారడి

(మనసంతా నువ్వే చిత్రంలో తూనీగా... తూనీగా పాటకు పేరడీ)

తేనెటీగ...తేనెటీగ...ఎందాకా కుట్టేస్తావు నా
చెంప వాయంగ...
నా మూతి వాచింది...నువ్వు కుట్టే కుట్టుడుతోటి
నోరంతా మూయంగా...
ఆ చెట్టు కొమ్మన... తేనెపట్టును చూశాక..
నా నోరే ఊరింది...నా చెయ్యే లేచింది...
రాయట్టుకు కొట్టంగానే...రయ్‌రయ్‌మంటూ
వచ్చాయి...

॥ తేనెటీగ...తేనెటీగ... ఎందాకా కుట్టేస్తావు ॥

వామ్మో స్కూలు ఎగ్గొట్టాను..
పార్కులోన కూర్చున్నాను
ఎవరైనా వస్తారంటూ చెట్టుకింద దూరాను...
ఈలోగా చెట్టుపైన తేనెతుట్టెను చూశాను...
నా కొంపె ముంచేసింది ఓరి దేవుడా...
బతికుంటే బలుసాకు...ఏదైనా తినవచ్చు... (2)
ఇంతకన్నా స్కూలే నయమేలే... ఓఓఓ

॥ తేనెటీగ...తేనెటీగ... ఎందాకా కుట్టేస్తావు ॥

హోమ్‌వర్కు చేసేస్తాను...
అల్లరిఅంతా మానేస్తాను..
నన్నొదిలిపెట్టవే తేనెటీగా...నా ఫ్రెండు రాముగాడిని
నువ్వు కాస్త కుట్టిపెడితే...నీకు నేను లంచం
ఇచ్చుకుంటా...
బుద్ది లేక ఇక్కడికొచ్చా... (2)
బుద్దుడిలా మారిపోతాను.... ఓఓఓ

॥ తేనెటీగ...తేనెటీగ... ఎందాకా కుట్టేస్తావు ॥

– నండూరి

## లాఫింగ్... థియేటర్...

బొమ్మలు-మధు

### సహకారం

**సంతోష్:** ఏరా మోహన్! ప్రస్తుతం ఏం చేస్తున్నావ్..?

**మోహన్:** గ్రీటింగ్ కార్నర్ పెట్టుకున్నారా




**సంతోష్:** ఎవరి సహకారంతో పెట్టావ్..?

**మోహన్:** ఇంకె వరు? పోస్ట్‌మాన్ గా పని చేస్తున్న మా నాన్న సహ కారంతోరా...

### నిదానమే ప్రధానము

**మాస్టారు:** ఏరా రాముా రోజూ ఆలస్యంగా ఎందుకు వస్తున్నావురా?

**రాము:** రోజూ తొందరగానే బయలుదేరుతానండీ మధ్యలో రోడ్డు మలుపులో ఓ బోర్డు కనుపిస్తుంది. దాంతో ఆలస్యం అవుతుంది.

**మాస్టారు:** ఏం బోర్డది?

**రాము:** స్కూల్ ఉంది. నెమ్మదిగా పోవలెను అని రాసి ఉన్న బోర్డు సార్

(నరసింహారెడ్డి జోక్ బ్యాంక్ నుంచి)






# కృష్ణావతారం

(గతవారం తరువాయి)

మీదకు వస్తున్న చక్రాన్ని కృష్ణుడు ఒక్క తన్ను తన్నాడు. శకటాసురుని వలె చక్రాసురుడు కూడా విరిగి ముక్కలై మరణించాడు. దూరం నుండే దీనిని గమనిస్తున్న తృణావర్తుడు త్వరగా ముందుకు వచ్చి కృష్ణుని సమీపించబోయాడు. ఆ సమయంలో యశోద వచ్చి కృష్ణునికి పాలు ఇచ్చుటకు ఎత్తుకొనెను. ఆ సమయంలో కృష్ణుని బరువు అధికంగా ఉన్నట్లనిపించి దృష్టి దోష నివారణకై 'ఉప్పు' కోసం గృహంలోకి వెళ్ళింది. అదే సమయమని భావించిన తృణాసురుడు గరిక రూపంలో కృష్ణుని సమీపించి గాల్లోకి ఎగరేసుకుంటూ చాలా దూరం తీసుకెళ్లాడు. కృష్ణుడు అంతా చూస్తూనే ఉన్నాడు.

నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్ళగా గరిక రూపం గల ఆ రాక్షసుని చేత్తో పట్టుకొని నలిపి వేసెను. ఆ దైత్యుడు ఊపిరి సలపక నేలపై పడి నిజరూపం పొంది మరణించాడు. ఆ సమయంలో కృష్ణుడు ఏమీ తెలియనట్లు ఏడుస్తున్నాడు. వెతుక్కుంటూ వచ్చిన యశోదకు చనిపోయి ఉన్న రాక్షసుని చెంత ఉన్న కృష్ణుని చూసి బాధపడుతూ ఈ గండాలకు గల కారణమేమిటా అని ఆలోచించసాగెను.

కృష్ణుడు చేసిన అల్లరి పనులూ కొంటె తనాలూ అన్నీ ఇన్నీ కావు. దొంగలా ఇళ్ళలోకి దూరి ఉట్టిపైకి వెళ్ళి పాలు తాగేవాడు. వెన్న ముద్దలు తినేవాడు. తనతో ఆడుకునే గోపబాలకులకు



కూడా అవి పంచి పెట్టేవాడు. గోపికలు వచ్చి పట్టుకోబోతే చిక్కకుండా పారిపోయేవాడు. ఎన్ని కొంటెపనులు చేసినా ఎన్నివిధాల తిప్పలు పెట్టినా గోప స్త్రీలు కృష్ణుడిని కొట్టేవారు కాదు. కష్టమైనా, నష్టమైనా అతని చేష్టలు వారికి సంతోషం కలిగించేవి. ముద్దుగా ఉండే వయస్సులో చిన్నవాడైనా కృష్ణుని జగన్మోహనావతారం చూడగానే గోపికలు మైమరచిపోయేవారు.

ఒకనాడు కృష్ణుడు గొప్ప అద్భుతాన్ని ప్రదర్శించాడు. పిల్లలతో ఆడుకుంటూ మన్ను తిన్నాడు. ఆ విషయం తెలిసి యశోద కృష్ణుడిని మందలించింది. మన్ను తిన్నావా? ఎన్నిసార్లు చెప్పాను మన్ను తినకూడదని? నిన్నేం చేస్తానో చూడు అని బెదిరించింది. అప్పుడు కృష్ణుడు లేదమ్మా నేను మన్ను తినలేదు. కావాలంటే నా నోరు చూడు అంటూ నోరు తెరిచి చూపించాడు. ఆ సమయంలో కృష్ణుడి నోటిలో ఓ అద్భుతం... సమస్త లోకాలూ కనిపించాయి. యశోద ఆశ్చర్యపోయింది. ఇది కలా? నిజమా? లేక మాయా అనుకున్నది. భగవత్తత్వం ఎవరో తనకు బోధించినట్లు అని పించింది. ఆ విధంగా కృష్ణుడు యశోదకు తన విశ్వరూపం చూపించి మళ్ళీ ఎప్పటిలా ఉండిపోయాడు. భగవంతుడే తనకు కుమారుడిగా జన్మించాడని గ్రహించింది యశోద.

కృష్ణుడి అల్లరితో వేగలేక ఒకనాడు యశోద పెద్దతాడుతో కృష్ణుడిని రోటికి కట్టివేసి తను పని మీద వెళ్ళింది. యశోద ఇంటి ముందు రెండు 'మద్ది' చెట్లున్నాయి. కవల పిల్లల్లా జంటగా పుట్టిన మానులవి. కృష్ణుడు ఆ మానుల మధ్య నుంచి రోలు ఈడ్చుకుంటూ వెళ్ళాడు. అప్పుడు ఆ రోలు చెట్ల మధ్య తగుల్కొని. కృష్ణుడు గట్టిగా ఈడ్చుకుంటూ వెళ్ళినందున చెట్లు రెండూ వేళ్ళతో సహా లేచివచ్చి నేల మీద కూలిపోయాయి. ఆ సమయంలో ఆ చెట్లలో నుంచి ఇద్దరు దివ్య పురుషులు బయటకు వచ్చారు. వారు నలకుబరుడు, మణిగ్రీవుడు అనేవారు. యక్షరాజు కుబేరుని కుమారులు. శాపము చేతవారు మద్దిచెట్లుగా జన్మించారు. ఇప్పుడు కృష్ణుడి వల్ల వారికి శాప విముక్తి కలిగింది. వారు కృష్ణుడికి నమస్కరించి తమ లోకానికి వెళ్ళిపోయారు.

కృష్ణుడి బాల్యక్రీడలూ, అతను చేస్తున్న అద్భుతాలూ ప్రదర్శిస్తున్న లీలలూ కళ్ళారా చూసే భాగ్యం కలిగింది వ్రేపల్లె ప్రజలకు. అందరి జీవితాలకూ అతనే ఆధారమైనాడు. కృష్ణుడు భగవంతుని అవతారమన్న భావం అందరిలోనూ ఏర్పడడం వల్ల అతనంటే ప్రేమ భక్తి, గౌరవం అందరి హృదయాల్లో పెనవేసుకున్నాయి. గోకులానికి దగ్గరలో ఉన్నది బృందావనం. అక్కడ అందమైన వనాలు అనేకం



ఉన్నాయి. యమునా నది కూడా సమీపంలో ఉండడం వల్ల గోపాలకులు ఆలమందలను బృందావనంలోని పచ్చిక మైదానాలలో మేపుతూ ఉండేవారు.

కృష్ణుడి బాల్యం గోకులం, బృందావనం వీటితో ముడిపడి ఉంది. గోపాలకులతో కలిసి ఆడుతూ, పాడుతూ జగన్మోహనంగా మురళి వాయిస్తూ బృందావనంలో విహరించేవాడు కృష్ణుడు.

బలరామకృష్ణులు గోపాలకులతో యమునా తీరాన ఆలమందలను మేపుతూ ఉంటారనే విషయం కంసునికి తెలిసింది. వెంటనే కృష్ణుని సంహరించాలని తిరిగి ప్రయత్నించాడు. వృతాసుర, బకాసురలనే రాక్షసులను పిలిపించి బృందావనంలో గల కృష్ణుని సంహరించేందుకు పంపారు. అనంతరం ఒకరోజు వృతాసురుడు పోట్లగిత్తగా కామరూపము ధరించి రంకెలు వేస్తూ చిన్ని కృష్ణుడు ఆటలాడే ప్రదేశానికి వచ్చాడు. కృష్ణుడు దూరం నుండే చూశాడు.

– సిద్ధాంతి డా॥ వి.జి.శర్మ
9440944132

# దైవం

## నేటి రామాయణం

### యుద్ధకాండ

# కుంభకర్ణ వధ

(గతవారం తరువాయి)

అంతట శత్రుసేనకు యమదండం వంటి వాడయిన కుంభకర్ణుని మృతిని వివరించగా, ఆపుకోలేని దుఃఖంతో కృంగిపోయి విలవిల లాడి ఒక దశలో స్పృహ తప్పిపడిపోయాడు రావణుడు. పినతండ్రి అయిన కుంభకర్ణుని మరణవార్త విని దేవాంతక నరాంతకులు త్రిశిరస్సు, అతికాయుడు అలానే మహోదర మహాపార్శ్వకులు కూడా దుఃఖ సముద్రంలో మునిగారు. వీరుడా వీరులలో చెప్పుకోదగిన శూరుడా! మమ్మల్ని విడిచిపోయావా? అని. సాహసంతో బలవంతుడైన శత్రువుతో యుద్ధం చేసి శత్రుసేనను అనేక మందిని తుదముట్టించి శత్రుసేనలో మంటలు పెట్టావు. ఆ వానర సేనను కాల్చుకు తిన్నావు. ఇంత చేసినా నీవు నన్ను వదిలి ఎలా వెళ్ళగలిగితివి అని బాధపడ్డారు. అయ్యో తమ్ముడా! నా కుడి చేయి విరిగిపోయింది. తమ్ముడూ దేవతలను, దేవేంద్రునీ భయకంపితులను చేసినవాడవు. దేవేంద్రుని వజ్రాయుధము దెబ్బకూడా నిన్ను కదిలించలేకపోయాయే! అన్నాడు రావణుడు. అటువంటి నీవు మానవుడైన రాముని బాణాల దెబ్బకు నేలకు ఒరిగితివి గదా! ఔరా! ఈ వార్త విని దేవ గంధర్వులు సంతోషాన్ని ప్రకటించి ఉందురేమో! ఇక వానరసేన ఆనందానికి అంతే ఉండదు కదా! రేపటి నుండి నిజంగానే లంక మీదికి దండెత్తి ద్వారముల వద్ద వారే పహారాకాయుదురేమో! అయ్యో! ఎటువంటి హీనమైన, దీనమైన స్థితిలో పడిపోయినాను నేను. ఇక ఈ రాజ్యమెందుకు నాకు? ఇక నాకెందుకయ్యా ఆ సీత? జీవితం మీదే నాకు ఆశపోయింది. అని విలపించాడు రావణుడు. నా తమ్ముని చంపిన వానిని నేను చంపలేకపోతే నా జన్మ వ్యర్థమే. సరే నా తమ్ముడి దగ్గరికే వెళ్ళిపోతాను అంటూ దుఃఖభారంతో ప్రతిజ్ఞ చేశాడు రావణుడు.



దేవతలు నాకు శత్రువులు. దేవేంద్రుడు నాకు పరమ శత్రువు. నీవు యమలోకంలో ఉంటావేమో! అక్కడికి నేను వచ్చినచో యముడికీ నాకూ ఉప్పూ నిప్పూ గదా! మా మధ్య ఉన్న సహజ శత్రుత్వం అలాంటిది. వీళ్ళందరినీ ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగించిన వాడను గదా నేను! అయ్యో! కాలమా! ఏమి చేయను, ఎక్కడికి పోను? ఏమి చెప్పుకోను? ఎవరికి చెప్పుకోను? అంటూ విచారించి విలపించాడు రావణుడు. రామునితో వైరం వద్దు అన్న విభీషణుని మాట, అప్పుడది విషపు పలుకు, ఇప్పుడది అమృతపు చినుకు.

(సశేషం)

– క్షేమేంద్ర

# శ్రీమదాంధ్ర మహాభారతం

## ఆదిపర్వం - పంచమాశ్వాసం

(గతవారం తరువాయి)

ఆమెను చూచి, 'కుమారీ, నీకు ఒక మంత్రం ఉపదేశిస్తాను. ఈ మంత్రంతో నువ్వు ఏ దేవతను ఆరాధిస్తావో, ఆ దేవతలు నీకు నీవు కోరిన కొడుకులను ప్రసాదిస్తారు' అని చెప్పాడు.

ఒకరోజు పృథ ఒంటరిగా గంగానది ఒడ్డుకు వెళ్ళింది. స్నానం చేసింది. సూర్యుడికి అర్ఘ్యం విడిచింది. అప్పుడు ఒక ఆలోచన వచ్చింది. బాల్యచాపల్యంతో దుర్వాసుడు ఇచ్చిన మంత్రాన్ని పరీక్షించాలని అనుకుంది. వెంటనే మంత్రాన్ని జపించి, 'దేవా నాకు నీ వంటి కొడుకును ఇమ్ము' అని సూర్య దేవుడిని ప్రార్థించింది.

వెంటనే సూర్యుడు ప్రత్యక్షం అయ్యాడు. సూర్యభగవానుని చూసి పృథ వణికిపోయింది. సూర్యుడు ఆమెను చూసి, 'బాలా భయపడకు. నువ్వు కోరిన వరం ఇవ్వడానికి వచ్చాను' అని చెప్పాడు.

'దేవా, నేను కన్యను. బాల్య చాపల్యంతో అడిగాను. నన్ను క్షమించు' అని వేడుకొంది. 'బాలా, నా దర్శనం వృథాపోదు. నీకు కొడుకు పుడతాడు' అన్నాడు సూర్య భగవానుడు.

'దేవా, నాకు ఇంకా పెళ్ళి కాలేదు. ఇప్పుడు నాకు గర్భం వస్తే నా తల్లిదండ్రుల ముఖం ఎలా చూడను' అని అడిగింది. 'నీ కన్యాత్వం చెడకుండా నీకు పుత్రుని ప్రసాదిస్తాను' అని చెప్పాడు. వెంటనే ఆమెకు సహజ కవచ కుండలాలతో కర్ణుడు పుట్టాడు. సూర్యుడు



వెళ్ళిపోయాడు. చేతిలో బిడ్డతో పృథ నిలబడిపోయింది. ఏమి చెయ్యాలో తోచలేదు. 'ఆ మునివలె ఏల రావలె. వచ్చినా మంత్రము ఏల ఉపదేశించవలె. ఉపదేశించినా నేను ఏల వరము కోరవలె. నేను బుద్ధిలేక కోరినా సూర్యుడు ఏల పుత్రుని ప్రసాదించవలె. అంతా విధిలీల. ఇప్పుడు ఈ లోకాపవాదము ఎలా తప్పుతుంది. ఈ బాలుని ఇంటికి తీసుకొని వెళ్ళితే నన్ను అందరూ తిడతారు. అలా అని ఈ బిడ్డను వదలబుద్ధి కావడం లేదు. ఏమి చెయ్యాలో తోచడం లేదు' అని చింతిస్తూ ఉంది.

ఇంతలో అమూల్యమైన బంగారం, రత్నాలు, మణులు గల ఒక పెట్టె నదిలో తేలుతూ వచ్చింది. కుంతికి ఒక ఆలోచన వచ్చింది. వెంటనే ఆ బిడ్డను ఆ పెట్టెలో పెట్టి నదిలో విడిచిపెట్టింది. ఆ పెట్టె అలా నదిలో తేలుతూ పోతూ ఉంటే, ఒక సూతుడు దానిని చూశాడు. పెట్టెను ఒడ్డుకు తీసుకొని వచ్చి తెరిచాడు. పెట్టెలో బంగారం, రత్నాలు, మణులతో సహా బిడ్డ కనిపించాడు. వెంటనే ఆ బిడ్డను తీసుకొని వెళ్ళి తన భార్య రాధకు ఇచ్చాడు. రాధ ఎంతో సంతోషించింది. బంగారం, మణులతో దొరకడం వల్ల ఆ బిడ్డకు 'వసుషేణుడు' అని పేరు పెట్టుకుని అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు.

(ఇంకావుంది)

తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఏ, బిఇఎల్

# అభివృద్ధికి ఆదర్శం... జేగురుపాడు...



'పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ... పల్లెల ప్రగతిపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది'...పల్లెసీమలు సమస్యల రహితంగా విరాజిల్లుతుంటే అంతకంటే కావలసిందేముంది? గ్రామ పంచాయతీలకు ఎన్నికైన సర్పంచ్‌ల చొరవ, పట్టుదల, కృషి, సమస్యలపై అవగాహన ఉంటే ఆయా గ్రామాలు సర్వతోము ఖాభివృద్ధి సాధిస్తాయనడానికి తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం జేగురుపాడు పంచాయతీ నిదర్శనంగా నిలిచింది.....

నేటికీ వేలాది గ్రామాలు సమస్యలతో కొట్టు మిట్టాడు తున్నాయి. ప్రజలకు మంచినీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేక చేతులెత్తేశాయి. ఇక గ్రామాలకు రహదారి సౌకర్యం అంతంత మాత్రంగానే ఉంది. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండి అంటు వ్యాధులకు నిలయాలుగా మారాయి. మొత్తం మీద గ్రామీణ జీవితం దుర్భరంగా మారడంతో పల్లెల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయి. గ్రామాభివృద్ధిలో అక్కడి స్థానిక ప్రజాప్రతినిధులే కీలకం. వారికి సమస్యలపై అవగాహన, అభివృద్ధి చేయాలన్న పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏం లేదు. పూజ్య బాపూజీ కలల్ని నిజం చేస్తూ పదవులు అలంకారప్రాయం కాదు... అభివృద్ధి పనులే



శాశ్వతమని నిరూపించారు ఆ గ్రామ సర్పంచ్ యాదల దేవ దీవెన కుమారి స్టాలిన్ ప్రజా ప్రతినిధులకు రోల్ మోడల్‌గా నిలిచిన దేవదీవెన కుమారి అంటే అందరికీ అభి మానమే. రాజమండ్రి కి సమీపంలో పూలవనాలకు పుట్టినిల్లైన కడియం మండలంలో ని ఓ మారుమూల గ్రామం జేగురుపాడు. ఐదేళ్ల క్రితం ఆ గ్రామా నికి వెళ్ళా లంటే ఎన్నో అవస్థలు పడవలసి వ చ్చేది. అధ్వానంగా ఉండే గతుకుల రహదారు లు... గ్రామంలోకి అడుగుపెట్టగానే దుర్గంధం వెదజల్లు తూ రోడ్లపైనే చెత్త, మురుగునీటి ప్రవాహం దర్శనమిచ్చేవి. ఆ సమయంలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన దేవదీవెన కుమారి ఏదో ఎన్నికయ్యాం... ఐదేళ్ళు కాలక్షేపం చేద్దాం అని అనుకోకుండా పల్లెకి చికిత్స చేసి ప్రజలు కలకాలం మన పేరు చెప్పుకునేలా చేద్దాం అని నడుం బిగించారు ఆ బడుగు మహిళ... ఆమె సంకల్పానికి గ్రామ ప్రజలతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సం పూర్ణ సహకారం అందించడంతో అనతి కాలం లోనే ఆ గ్రామం స్వరూపాన్ని మార్చివేసి ఆదర్శప్రాయంగా నిలిచారు. గ్రామ స్వరూపాన్ని సమూలంగా మార్చివేసి ఐదేళ్ళ కాలంలో యాభై ఏళ్ళ ప్రగతిని సాధించి శభాష్ అనిపించుకున్నారు. గ్రామంలో పది కోట్ల రూపాయల అభివృద్ధి



"యువత, గ్రామస్తుల సహకారంతో సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని సాధించ గలిగాం. అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల, జిల్లా అధికారులు, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు, ప్రస్తుత శాసనసభ్యులు చందన రమేష్ సహకారం వల్ల గ్రామాన్ని పార్టీలకతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాం. గ్రామంలో చిన్న చిన్న పనులు జరుగుతున్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి నా వంతు కృషి చేస్తా. ప్రజలు ఎంతో నమ్మకం ఉంచి తనను ఎన్నుకున్నందుకు అభివృద్ధి పనులు చేపట్టి వారిని తృప్తి పరచగలిగానన్న ఆనందాన్ని నా జీవితాంతం పదిలపర్చుకుంటా"

– యాదల దేవదీవెన కుమారి స్టాలిన్
సర్పంచ్, జేగురుపాడు




పనులు చేసి గ్రామస్తులనే గాక యావత్ జిల్లా వాసుల్ని సంభ్రమా శ్చర్యాలకు గురి చేశారు. ఫలితంగా సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని సాధించి 'నిర్మ ల్ పురస్కార్' అవార్డు అందుకుని గ్రామ పం చాయితీలకే తలమానికంగా నిలిచింది. ఎటు చూసినా పచ్చని పొలాలు, సిమెంట్ రోడ్లతో పాటు వ్యక్తిగత మరుగు దొడ్లు, రక్షిత మంచినీటి పథకం, ఇందిరమ్మ ఇళ్ళు, వీధి వీధినా దీపాలు, రహదారులకిరు వైపులా ఫలసాయాన్ని



అందించే పచ్చటి మొక్కలతో తీర్చిదిద్దారు. ప్రజలు గత ఐదేళ్ళలో నూటికి నూరు శాతం పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నారు. దాదాపు ఏడువేల మంది జనాభా కలిగిన ఈ గ్రామంలో ప్రజల చిరకాల వాంఛ అయిన ధవళేశ్వరం– సామర్ల కోట ప్రధాన కాలువపై వారధిని రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించి మరో ప్రధాన కాలువపై రెండు కోట్ల రూపాయలతో అదనంగా వంతెన నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. దాదాపు పది లక్షల రూపాయలతో షాపింగ్ కాంప్లెక్స్‌లు, అంగన్‌వాడీ భవనాలు, సులభ్ కాంప్లెక్స్‌లు, కమ్యూనిటీ భవనాలు, పంచాయితీ కార్యాలయం ఆధునికీకరణ, ప్రాథమిక పాఠశాలకు అదనపు గదులు, విద్యుత్‌లో ఓల్టేజికి శాశ్వత పరిష్కారం, శ్మశానవాటిక అభివృద్ధి వంటి పనులు కూడా నిర్వహించారు. గ్రామాభివృద్ధికి గాను అంతర్జాతీయంగా ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ సంస్థ వారి అవార్డు తో పాటు ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని ఈ పంచాయతీ దక్కించుకుంది.

– వాడ్రేవు దివాకర్, స్టాఫ్ రిపోర్టర్, రాజమండ్రి
– చిక్కాల సూరిబాబు, కడియం

గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిన సమయంలో నేను ఎం.పి.టి.సి.గా కొనసాగడం నా అదృష్టంగా భావిస్తున్నా... సమస్యలు లేకుంటే గ్రామంలో ప్రజాప్రతినిధులకు ఎంత గౌరవం, ఆదరణ ఉంటాయో ఆ ఆనందాన్ని మేం చవిచూశాం.

– వేల్పూరి వీర వెంకట సత్యనారాయణ (చిన్న)
ఎం.పి.టి.సి., జేగురుపాడు

జేగురుపాడు ప్రధాన కాలువపై వంతెన నిర్మించడంతో గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గతంలో వంతెన లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారం. చిన్న గ్రామంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో వంతెన నిర్మించడం మా గ్రామాభివృద్ధి కి నిదర్శనం.

– నాగిరెడ్డి శ్రీనివాసరావు, గ్రామస్తుడు

## సిని 'మాయా' లోకం

# మామా... చందమామా...

## - సినీ గేయరచయిత, అనువాదకుడు రాజశ్రీ

*శ్రీశ్రీ, ఆరుద్ర..తర్వాత ఆ స్థాయిలో ఖ్యాతిగడించిన సినీరచయిత రాజశ్రీ. అనువాద చిత్రాలకు పాటలు రాయడం, సంభాషణలు సమకూర్చడంలో దశాబ్దం పాటు రాజ్యమేలిన వ్యక్తి ఆయన. రచయితగా 1970-1980 కాలాన్ని రాజశ్రీ శకంగా అభివర్ణిస్తే.. ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. అప్పట్లో 100 స్ట్రెయిట్ తెలుగు సినిమాలు, 900పైగా అనువాద చిత్రాలకు పనిచేసిన ఏకైక రచయిత ఆయన. అనువాద బ్రహ్మగా కీర్తిగడించిన ఆ మహానుభావుని తలంపుగా...ఆయన నోట పలికిన జీవిత విశేషాలివి..*

**రాజశ్రీ కలం పేరు:**

రాజశ్రీ అనేది కలం పేరు. అసలు పేరు ఇందుకూరి రామకృష్ణం రాజు. 31ఆగస్టు, 1934 లో జన్మించాను. నాన్న పేరు అప్ప ల్రాజు, అమ్మ నారాయణమ్మ. విజయనగరం స్వస్థలం. నేను పుట్టిన స్థలం కూడా అదే. నా చిన్నప్పుడే కథలు, కవితలు రాసే అలవాటుం డేది. ఓ వైపు రచనలు కొనసాగిస్తూనే బి.ఎస్సీ (ఎంపిసి) పూర్తిచేశాను. విజయనగరం మహ రాజా కాలేజిలో చదు వులు కొనసాగాయి. అకడమిక్ విద్యతో పాటు టైప్‌రైటింగులోనూ ప్రావీణ్యం సాధించి పి.ఎ కమ్ టైపిస్టుగా శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ బోర్డ్‌లో ఉద్యోగంలో చేరా ను. అలా ఉద్యో గంలో కొనసాగుతుండగా నే.. రచనలను కూడా కొనసాగించాను. అ ప్పట్లో నా కలానికి పెట్టుకున్న పేరు రాజశ్రీ.

నేనో ఖండ కావ్యం రాశాను. పేరు 'అభ్యు దయం'. సగం పద్యరూపం, మిగతా సగం గేయ రూపంలో ఉంటుందది. నా కెరీర్‌లో ఎంతో గుర్తింపు, పేరు తెచ్చిన రచన అది. ఆ క్రమం లోనే డ్రామాలు, నాటకాలు రాయడం ప్రారంభించాను. నా తొలి నాటకం 'ఆంధ్రశ్రీ' విశాఖ పట్నంలో ప్రదర్శనకు నోచుకుంది. బి.వి.ప్రసాద్ అనే కళాకారుడు, నటుడు ఆ ప్లే చూసి నన్నెంతగానో ప్రోత్సహించారు ఆ రోజుల్లో. బావ, వదిన ఆ తర్వాత రాసిన నాటకాల పేర్లు. ఈ రెండూ కూడా అతడిని ఎంతగానో మెప్పించాయి. ఆయనే స్వయంగా హీరోగా నటించ డమే గాక..దర్శకత్వం కూడా వహించారు. ఆ తర్వాత ఆ రెండు ప్లేలు మంచి పేరు తెచ్చు కున్నాయి.

ఆ క్రమంలోనే ఉద్యోగానికి రాజీనామా చేసి మద్రాసు బయల్దేరాను. సినిమాలకు రాయాలనే ఆలోచన రావడమే అందుకు కారణం. దాంతో మద్రాసులో పినిశెట్టి శ్రీరామ్మూర్తి దగ్గర అసి స్టెంట్ రచయితగా చేరాను. నేనో రకంగా సినిమా రంగంలోకి రావడానికి గురువుగారే కారణ మని చెప్పవచ్చు. 1954లో 'ఆడ పెత్తనం' చిత్రానికి గీతరచయితగా పనిచేశాను. అదే నా తొలిసినిమా. కదారు నాగభూషణం, కన్నాంబ ఆ చిత్రానికి నిర్మాతలు. ఆ సినిమా తో రచయితగా గుర్తింపు వచ్చి నా.. అవకాశాలు మాత్రం వెల్లువెత్తలేదు. ఆ క్రమంలో పుడ్డుకోసం టికానా కొట్టాల్సిన పరిస్థితి కూడా వచ్చింది. దాంతో కదారు నాగభూషణం దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా జాయినయ్యాను. నిజానికి తొలిసినిమా 'ఆడపెత్తనం'కి పాటలు రాయడమే కాదు అసిస్టెంటుగా కూడా పనిచేశాను. దాంతో పాటు అన్న-తమ్ముడు, పరువు-ప్రతిష్ట, శాంత, నిత్య కల్యాణం పచ్చ తోరణం, వీరభాస్కరుడు, శ్రీకృష్ణమాయ లాంటి చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాను. 'నిత్య కళ్యాణం పచ్చతోరణం'కి నా తొలిగురువు పినిశెట్టిగారే దర్శకుడు.



| | | |
|---|---|---|
| **బయోడేటా** | | |
| బర్త్ నేమ్ | : | ఇందుకూరి రామకృష్ణంరాజు |
| కలం పేరు | : | రాజశ్రీ |
| స్వస్థలం | : | విజయనగరం (ఆంధ్రప్రదేశ్) |
| పుట్టిన తేది | : | 31 ఆగస్టు,1934 |
| మరణం | : | 14 ఆగస్టు 1994 |
| విద్య | : | బి.ఎస్సీ (ఎంపిసి), మహారాజ కాలేజ్ |
| బిరుదు | : | అనువాద బ్రహ్మ |
| వృత్తి | : | సినిమా రచన (లిరిక్స్, డైలాగ్స్, స్టోరీ, స్క్రీన్‌ప్లే) |
| తొలిసినిమా | : | ఆడపెత్తనం |
| చివరి సినిమా | : | ప్రేమికుడు (ప్రభుదేవా-శంకర్) |

ఆయన స్టోరీ డిపార్ట్‌మెంటులో చోటిచ్చి మళ్లీ మరోసారి ఆదుకున్నారు. కథ, కథనం సిద్ధం చేసే పనిలో నేను కుదిరాను. ఆ సినిమాకి పనిచేస్తున్నప్పుడే సెట్స్‌లో పినిశెట్టి క్లోజ్ ఫ్రెండ్ ఎల్వీ ప్రసాద్‌గారు కలిశారు. దాంతో ఆయన నా పనితీరును ఎంతో మెచ్చుకుని స్వీ యనిర్మాణ సంస్థ ప్రసాద్ ప్రొడక్షన్స్‌లోకి నన్ను వచ్చేయమన్నారు. అలా 'ససురాల్, ఖిలోనా, తాయిల్ల పిల్లై..లాంటి పరభాషా చిత్రాలకు స్టోరీడిపార్ట్‌మెంటులో పనిచేశాను. ఆ సినిమాలకి పనిచేస్తున్నప్పుడు 'రామ సుందరి' అనే చిత్రానికి పాటలు కూడా రాశాను. అదే సమయంలో కొలంబియా రికార్డ్స్ వారి ఆల్బంలకు పాటలు రాసేవాడిని. పి.సుశీల, జానకి, పి.బి.శ్రీనివాస్ తమ మధుర గళాలతో ఆ గీతాలను ఆలపించేవారు.

మిత్రుడు బి.వి.ప్రసాద్ 'సింహాచల క్షేత్ర మహిమ' (1965) అనే చిత్రంతో దర్శకుడిగా మారారు. ఆ సినిమాకి నేనే డైలాగ్ రైటర్‌ని. పాటలు కూడా నేనే రాశాను. మంచి పేరు తె చ్చింది ఆ సినిమా. ఆ తర్వాత సంగీత దర్శకుడు ఎం.బి.శ్రీరామ్ (పెళ్లిరోజు -సినిమా చేశా రు) ఓ తమిళ చిత్రం నిర్మించారు. దాన్ని తెలుగులోకి అనువదించే అవకాశం నాకే వచ్చింది. 'మూడ నమ్మకాలు' పేరుతో ఆ సినిమా ఇక్కడ రిలీజైంది. అదే అనువాదకు డిగా నా తొలి చిత్రం. అక్కడినుంచి అనువాద చిత్రాల రచయితగా నా పేరు మార్మోగింది.

దర్శకుడు బి.వి.ప్రసాద్ ఆ క్రమంలో నన్ను చలంకి పరిచయం చేశారు. ఆ పరిచయం 'సం బరాల రాంబాబు, బుల్లెమ్మ- బుల్లోడు, దేవుడమ్మ, తులాభారం, రాముడే దేవుడు, ఊరికి ఉపకారి..లాంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాల సృష్టికి ఆద్యమైంది. అన్ని సినిమాలకి కనీసం రెండేసి పాటలు చొప్పున నేను రాసేవాడిని. కురిసింది



వానా..(బుల్లెమ్మ-బుల్లోడు), మామా చందమామ..(సంబరాల రాంబాబు), ఎక్కడో దూరాన...కూర్చున్నావు..(దేవుడమ్మ) రాధకు నీవేరా ప్రాణమ్...(తులాభారం)..అప్పట్లో ఎంతో ఫేమస్ అయిన పాటలు. అవన్నీ నేను రాసినవే. చలం కాంబినేషన్‌లో సాధించిన గొప్ప విజయాలవన్నీ.

అనువాదం అంటే రాజశ్రీనే చేయాలి అనేంతగా పేరొచ్చింది. రాసే పదాలు పలికేవారి పెదాలతో లిప్ సింక్ అవ్వడం అనేది చాలా ముఖ్యం. లేకపోతే సీన్ ఒరిజినాలిటీ పోతుంది. అలాగే అక్కడి సినిమాని ఇక్కడికి తెచ్చేటప్పుడు నేటివిటీని గుర్తుంచుకుని రాయాలి.

అంజలి (1990), దళపతి (1991), రోజా (1992), దొంగ దొంగ (1993)..ఇలా ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్ సినిమాలకు పనిచేశాను. అప్పట్లో వచ్చిన స్ట్రెయిట్ తెలుగు చిత్రం 'గీతాంజలి'ని ఎవరైనా మర్చిపోగలరా? ఆ సినిమాకి కూడా పనిచేశాను. తమిళంలో

ఇండియన్ మైకేల్ జాక్సన్ ప్రభుదేవా హీరోగా శంకర్ దర్శకత్వంలో వచ్చిన సంచలన చిత్రం 'ప్రేమికుడు'కి కూడా రాజశ్రీ రచయితగా పని చేశారు. ఆగస్టు14, 1994లో ఆ సినిమా కోసం పనిచేస్తున్న సమయంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. శ్రీ సూర్య మూవీస్ ఆఫీసులో లంచ్ ముగించాక.. కూర్చున్నచోటే అలా స్థాణువై ఉండిపోయి.. ఈ లోకాన్ని వీడి వెళ్లారు.



కేవలం రచన మాత్రమే కాదు. కొన్ని సినిమాలకు సంగీతం, దర్శకత్వం కూడా చేశాను. దాసరి దర్శకత్వంలో 'ఎంకన్నబాబు', 'మామ-కోడలు' చిత్రాలకు సంగీతదర్శకుడిగా పని చేశాను. రామకృష్ణ రాజా అని టైటిల్స్ వేశారు ఆ చిత్రాల్లో. అప్పట్లో సంగీతదర్శకుడిగా నా మ్యూజిక్ సెన్స్ అమోఘమని గుర్తించింది డా॥దాసరి నారాయణరావు గారే. చలం సొంత బేనర్‌లో చంద్రమోహన్, విజయశాంతి జంటగా నటించిన 'పెళ్లి చేసి చూపిస్తాం' అనే చిత్రా నికి కూడా సంగీతం అందించాను. పుదియ సంగమం-అనే తమిళ చిత్రానికి కూడా సంగీ తం అందించాను. 'తాత మనవడు'తో దాసరికి దర్శకుడిగా బ్రేక్ రావడానికి

*ముఖ్యమైన సినిమాల జాబితా:*

1) ఆడపెత్తనం (1954) (లిరిక్స్)
2) శ్రీ సింహాచల క్షేత్ర మహిమ (1965) (డైలాగ్స్, లిరిక్స్)
3) బంగారు గాజులు (1968) (స్టోరీ)
4) మూఢ నమ్మకాలు (1968) (స్టోరీ)
5) సత్తెకాలపు సత్తెయ్య (1969) (లిరిక్స్, 'నన్ను ఎవరో తాకిరి కన్ను ఎవరో కలిపిరి..)
6) సంబరాల రాంబాబు (1970) (లిరిక్స్, 'మామ చందమామ వినరావ మా కథ..)
7) తేడి వాంధ మాప్పిళ్లై (1970) (తమిళ్-స్టోరీ)
8) మట్టిలో మాణిక్యం (1971) (లిరిక్స్, 'కురిసింది వాన నా గుండెలోన..)
9) బుల్లెమ్మ బుల్లోడు (1972) (లిరిక్స్, 'నీ పాపం పండెను నేడు..)
10) దేవుడమ్మ (1972) (లిరిక్స్, 'ఎక్కడో దూరాన కూర్చున్నావు, 'పాపలు మంచికి రూపాలు...)
11) మాతృమూర్తి (1972) (లిరిక్స్, 'నీ నీడల నన్ను కదలాడనీ..)
12) చదువు సంస్కారం (1974) (డైరెక్టర్, లిరిక్స్, 'లవ్ ఈజ్ బ్లైండ్ ప్రేమ గుడ్డిది...)
13) కన్నవారి కలలు (1974) (లిరిక్స్, 'మధువొలకబోసే ఏ చిలిపి కళ్లు..)
14) తులాభారం (1974) (లిరిక్స్, 'రాధకు నీవేరా ప్రాణము..')
15) మా దైవం (1976) (లిరిక్స్, 'ఒకే కులం ఒకే మతం అందరు ఒక్కటే...)
16) పట్నవాసం (1978) (రచయిత)
17) మావూరి దేవత (1979) (డైలాగ్స్)
18) ఏడంతస్తుల మేడ (1980) (లిరిక్స్, 'ఇది మేఘ సందేశమో..)
19) పిల్ల జమీందార్ (1980) (లిరిక్స్, 'అందాలొలికే నంద కిశోరుడు..)
20) స్వప్న (1980) (లిరిక్స్, 'ఇదే నా మొదటి ప్రేమలేఖ...)
21) స్వయంవరం (1982) (లిరిక్స్, ఆకాశం ఎందుకో పచ్చబడింది...)
22) పెళ్లి చేసి చూడు (1983) (సంగీతదర్శకుడు)
23) ప్రేమ సాగరం (1983) (లిరిక్స్, 'చక్కనైన ఓ చిరుగాలి..)
24) శ్రీరంగనీతులు (1983) (లిరిక్స్, 'పంచమి పూట మంచిదని...)
25) సంగీత సమ్రాట్ (1984) (లిరిక్స్, 'ఇది కన్నులు పలికే రాగము..)
26) మౌనరాగం (1986) (తెలుగు డైలాగ్స్ టు తమిళ్ వెర్షన్, లిరిక్స్)
27) నాయకుడు ఫ్రం నాయకన్ (1987) (తెలుగు డైలాగ్స్)
28) తలంబ్రాలు (1987) (లిరిక్స్, 'ఇది పాట కానె కాదు...)
29) ఘర్షణ (1988) (లిరిక్స్, నిన్ను కోరి వర్ణమ్..., 'ఒక బృందావనం సోయగం..)
30) వైశాలి ఫ్రం వైశాలి (1988)
31) గీతాంజలి (1989) (డైలాగ్స్)
32) విచిత్ర సోదరులు ఫ్రం అపూర్వ సహోదరగల్ (1989) (తెలుగు డైలాగ్స్)
33) ప్రేమ పావురాలు ఫ్రం మైనే ప్యార్ కియా (1989) (లిరిక్స్)
34) అంజలి ఫ్రం అంజలి (1990)
35) దళపతి ఫ్రం థళపతి (1991)
36) మైకేల్ మదన కామరాజు ఫ్రం మైకేల్ మదన కామరాజన్ (1991) (డైలాగ్స్)
37) వెంకన్నబాబు (1992) (సంగీతం)
38) జెంటిల్‌మేన్ ఫ్రం జెంటిల్‌మేన్ (1993) (తెలుగు లిరిక్స్)
39) మామ కోడలు (1993) (సంగీతం)
40) ప్రేమికుడు ఫ్రం కాదలన్ (1994) (తెలుగు డైలాగ్స్)

ఇక్కడిక వసరమైన విధంగా పదాల్లో మార్పు చేర్పులు చేస్తుండాలి. ఇవన్నీ పర్ఫెక్టు గా చేస్తానని నాకు అందరిలో పేరొచ్చింది. అలా లెజెండరీ దర్శకుడు మణిరత్నం దృష్టిలో కూడా పడ్డాను. 1988లో ఆయన దర్శకత్వంలో వచ్చిన 'మౌనరాగం', నాయకుడు (1987), ఘర్షణ (19 88),

60పైగా స్ట్రెయిట్ సినిమాలకు స్టోరీడిపార్ట్‌మెంటులో పనిచేసిన అనుభవం నా సొంతం. సూపర్‌స్టార్ ఎంజీఆర్ నటించిన 'తేడివాండ మాప్పిళ్లై' చిత్రానికి కూడా పనిచేశాను. తెలుగు చిత్రాలు 'మట్టిలో మాణిక్యం', 'బంగారు గాజులు' చిత్రాలకు రెండు నందులు కూడా అందుకున్నా.

కారకుడైన కె.రాఘవ..'చదువు సంస్కారం' సినిమాతో నాక్కూడా దర్శకుడిగా బ్రేకిచ్చారు. ఆ సినిమా తర్వాత 'నిజం నిద్రపోదు', 'ఓ ప్రేమ కథ' (సర్వదామన్ బెనర్జీ-రాధిక జంటగా నటించారు) చిత్రాలకు దర్శకత్వం వహించాను.

*– శివాజీ కొంతం (అనువాదం)*

# చరిత్రలో ఈ వారం

## ప్రపంచ అటవీ దినోత్సవం

ప్రకృతిలో సరైన సమతూకం ఉండాలంటే ఒక దేశ వైశాల్యంలో 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలి. ప్రస్తుతం మొత్తం భారత వైశాల్యంలో అటవీ విస్తీర్ణం సుమారు 21 శాతం



మాత్రమే ఉన్నట్టు సెంట్రల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఇటీవల ప్రకటించారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ (ఎన్.ఆర్.ఎస్.ఏ) ఉపగ్రహం ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం భారతదేశం ఏటా 13,101 చ.కి .మీ. అటవీ భూమిని కోల్పోతున్నది. నేడు మనదేశంలో సుమారు ఆరు కోట్ల 49 లక్షల హెక్టార్ల భూమి అటవీ ప్రాంతం కింద ఉన్నట్టు అంచనా. ప్రపంచ జనాభాలో 17 శాతం భారతదేశంలో ఉండగా ప్రపంచ అడవుల్లో కేవలం ఒక్క శాతం మాత్రమే కలిగి ఉంది.

ప్రపంచవ్యాప్తంగా నెలకు సుమారు 20 లక్షల హెక్టార్లలో అడవులు నాశనమవుతున్నాయని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ముున్ముందు పర్యావరణం పూర్తిగా నాశనమై ఘోర విపత్తులు సంభవించే అవకాశముందని వారు హెచ్చరిస్తున్నారు.

**ప్రపంచ జల దినోత్సవం:** ప్రపంచంలో 80 దేశాలు తాగునీటి సమస్య నెదుర్కుంటున్నారు. భూమండలం మీద లభించే నీటిలో ఉప్పు సముద్రాల వాటా 97 శాతం. మిగిలిన దానిలో 69 శాతం హిమపాతం, మంచు



గడ్డలే. భూమిమీద లభించే నీటిలో 0.008 శాతం మాత్రమే స్వచ్ఛమైన నీరు క్రీ.శ. 2025 నాటికి 48 దేశాల్లో (ఇందులో ఇండియా కూడా ఉన్నది) తీవ్రమైన నీటి కొరత ఏర్పడుతుందని చికాగోలోని జాన్ హాప్కిన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ హెచ్చరించింది. నీటి వనరుల పరిరక్షణ, నిల్వలపట్ల నిర్లక్ష్యం, వినియోగంలో దుబారా, కాలుష్యం విపరీత పరిణామానికి దారితీస్తున్నాయి.

**భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ను ఉరితీసిన రోజు:** పంజాబ్‌లోని 'బంగ్లా' (ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది) లో 2-9-1907న భగత్‌సింగ్ జన్మించాడు.



లాహోర్‌లోని నేషనల్ స్కూల్‌లో చదువుతున్న ప్పుడే స్వాతంత్ర్యోద్యమం పట్ల ఆకర్షితుడైనాడు. హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీని స్థాపించి పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీల్లో తోటి వీరులతో కలిసి విప్లవ కార్యకలాపాలు సాగించాడు.




1928లో బ్రిటిష్ సైనికుల దౌర్జన్యాలకు తాళలేక లజపతిరాయ్ మరణించినప్పుడు భగత్ సింగ్‌లో ఆవేశం పెల్లుబికింది. ఆ సంవత్సరం డిసెంబర్ 17న బ్రిటిష్ కానిస్టేబుల్ శాండర్స్‌ను కాల్చి చంపాడు. 8-4-1929న సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ భవనంమీద బాంబు వేశాడు. దీన్ని తీవ్రవాదచర్యగా పరిగణించి 23-3-1931 ప్రభుత్వం రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో పాటు భగత్‌సింగ్‌ను కూడా ఉరితీసింది.

## చరిత్రలో మరికొన్ని...

**మార్చి 20:**

1602: డచ్‌వారు ఈస్టిండియా కంపెనీని స్థాపించారు.

1739: నాదిర్ షా ఢిల్లీని వశపరుచుకొని విలువైన నగిషీలతో చెక్కిన 'పీకాక్ థ్రోన్' అనే సింహాసనాన్ని కొల్లగొట్టాడు.

**మార్చి 21:**

★ ప్రపంచ జాతి వివక్ష నిర్మూలనా దినం.

★ భూమిపై పగలు రాత్రిసమయాలు సరిసమానంగా ఉండే రోజు.

★ ప్రముఖ బెంగాల్ కమ్యూనిస్ట్ యోధుడు ఎం.ఎన్.రాయ్ జన్మించాడు.

**మార్చి 22:**

1957: భారత ప్రభుత్వం శకసంవత్సరాన్ని జాతీయ సంవత్సరంగా స్వీకరించింది.

**మార్చి 23:**

★ ప్రపంచ వాతావరణ దినోత్సవం.

1910: రామ్ మనోహర్ లోహియా జన్మించాడు.

1994: కపిల్ దేవ్ చివరి టెస్ట్ మ్యాచ్ ఆడిన రోజు.

**మార్చి 24:**

1603: 44 సంవత్సరాలు పాలించిన బ్రిటీషు మహారాణి ఎలిజబెత్ మరణించారు.

1977: భారత ప్రధానిగా మొరార్జీ దేశాయి ప్రమాణ స్వీకారం

★ ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం



**మార్చి 25:**

1983: ప్రముఖ పాత్రికేయుడు మణికొండ చలపతిరావు మరణించాడు. ఈయన ఎం.సిగా ప్రసిద్ధుడు.

**మార్చి 26:**

1971: బంగ్లాదేశ్ ఏర్పడింది.

# వింతలు విశేషాలు

## నావే కదా... గృహసీమ





ఈ ఫోటోలో మీరు చూస్తున్నది ఓడ కానే కాదు. కానీ, ఓడలాంటి ఇళ్లు. ఈ ప్రపంచంలో వింతలకు, వింత కళకారులకు, వింత కళారూపాలకు కొదువే లేదు. తరిచిచూడాలే గానీ... విశ్వమే ఓ వింత కళారూపం. ఆ కోవకు చెందినదే ఈ వింత కళా రూపం. రష్యాకు చెందిన కళాకారుడు నికలోయ్ ఈ వింత బోట్ హౌజ్‌ను నిర్మించాడు. బోట్ హౌజ్ అంటే... ఇంటి బాహ్య నిర్మాణానికే పరిమితం అనుకుంటే



పొరపాటే. ఇంట్లో ఉండే అత్యాధిన సౌకర్యాలన్నీ ఈ బోట్ హౌజ్‌లో నిక్షిప్తం చేశాడు నికలోయ్. ఇక్కడ స్థానికులు ఈ బోట్ హౌజ్‌ను ముద్దుగా 'నికలోయ్ ఆర్క్' అని పిలుచుకుంటారు. 9 మీటర్ల ఎత్తు, 14 మీటర్ల పొడవు కలిగిన ఓడ నివాసం నిర్మాణానికి నికలోయ్ ఎలాంటి ముందస్తు ప్రణాళిక రూ పొందించుకోకుండా నిర్మించాడట మరి. అ న్ని అత్యాధునిక సౌకర్యాలతో పాటు ఈ ఇం ట్లోని మొదటి అంతస్తులో స్విమ్మింగ్ పూల్ కూడా ఉండడం విశేషం. మరో విషయం ఏమిటంటే నికలోయ్ ప్రస్తుతం ఇలాంటి మరో హౌజ్ బోట్ నిర్మాణ పనుల్లో తలమునకలై ఉన్నాడట!

## మర్కట మహోత్సవం...



అవును, మీరు చదివింది నిజమే... అది కోతుల పండుగే. ప్రతిసంవత్సరం థాయ్‌లాండ్‌లోని లోప్‌బూరి పట్టణంలో కోతుల కోసం వింత ఉత్సవం నిర్వహిస్తారు. ఖ్మేర్ (ప్రాంగ్ సమ్ యోట్) దేవాలయం పరిసరప్రాంతాల్లో తిరుగాడే మర్కటాలకు ఈ ఉత్సవం ప్రత్యేకం. వీటికోసం అక్కడ ప్రజలు ప్రత్యేక పర్వదినాన్ని జరుపుతారు. దానిని 'మంకీ బఫే ఫెస్టివల్' అంటారు. అచ్చ తెలుగులో చెప్పాలంటే కోతుల భోజనోత్సవం అన్నమాట. ఈ రోజున కోతులకు నిజంగా పండుగే. ఎందుకంటే... రకరకాల ఆహారపదార్థాలతో మృష్టాన్న భోజనం వాటికి లభిస్తుంది. నవంబర్ చివరి వారంలో జరిగే ఈ పండుగ థాయ్‌లాండ్‌లో పెద్ద టూరిస్ట్ ఎట్రాక్షన్. ఈ ఉత్సవం జరిగే లోప్‌బూరి పట్టణం... రాజధాని బ్యాంక్‌కాక్‌కు 150 కిలోమీటర్ల దూరంలో ఉంది. గతసంవత్సరం ఈ ఉత్సవంలో స్థానికులు కోతులకోసం ఏకంగా 2 క్వింటాళ్ళ



ఆహారపదార్థాలను సమకూర్చారట! ఈసారి ఆ రికార్డు తిరగరాయాలని కృతనిశ్చయంతో ఉన్నారట మరి! కోతులా మజాకా.

## భక్తి పదబంధం-34

అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదునుతో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గి3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెండు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధన. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమెయిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. మా అడ్రస్:



**భక్తి పదబంధం**
**సూర్య ఆదివారం, సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,**
**జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com

రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

**భక్తి పదబంధం - 33 సమాధానం**



**సమాధానం: చింతం సుకన్య, వాజేడు**

# చిన్నారి

## బాల సాహితీ శిల్పులు-48

# విలువలకు మూలం బాలసాహిత్యం

‘బాల సాహిత్యం అన్ని సాహిత్య ప్రక్రియలకు మూలం. పిల్లల మనసులో నాటుకున్న విషయం ఎన్నటికీ చెరిగిపోదు. దేశ భక్తి, మానవ విలువలు, అన్ని విలువలకూ మూలం... బాలసాహిత్యం. సమాజం ప్రగతి పథంలో నడవాలంటే బాలసాహిత్యం ఎంతైనా అవసరం’ అంటారు ప్రముఖ బాలల రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి.

నల్లొండ జిల్లా తిప్పర్తి మండలం గడ్డి కొండారం గ్రామంలో శ్రీమతి వెంకమ్మ, లక్ష్మీనరసింహరెడ్డి దంపతులకు 1947, జులై 9న జన్మించారు. తిప్పర్తిలోనే బి.ఎ. (తెలుగు), బి.యిడి. చదివారు. వృత్తి రీత్యా 1971లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నియమితులై 33 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి 2005 జులైలో పదవీ విరమణ చేశారు. బాలసాహిత్య రచయితగా సాహితీరంగంలో ప్రవేశించారు. ఆయన మొదటి కథ 1966లో బెంగుళూరు నుండి వెలువడే ‘ప్రజామత’ వారపత్రిక గుజ్జనగూళ్ళు శీర్షికలో ‘కుక్క విశ్వాసం’ పేరుతో ప్రచురితమైంది. అదే పత్రికలో 1966 నుంచి 70 వరకు దాదాపు ముప్పై పిల్లల కథలు ప్రచురితమయ్యాయి. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ పిల్లలకు కథలు, గేయరూపకాలు తయారు చేసి పాఠాలు చెప్పడం అంటే ఆయనకి ఎంతో ఇష్టం. ఇంకా 40 దాకా పిల్లల గేయాలు వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. ఆయన రాసిన కథలు, గేయాలు, బాలమిత్ర, మామయ్య, వార్త, చినుకు, ప్రజామత, ప్రజా సాహితీ పత్రికలలో ఎక్కువగా ప్రచురణకు నోచుకున్నాయి.



పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

ప్రస్తుతం నల్లగొండ జిల్లా సర్వ శిక్షా అభియాన్ నుండి పిల్లల కొరకు వెలువరించే ‘జాబిలి’ మాసపత్రిక సంపాదకవర్గంలో పనిచేస్తున్నారు. సంపూర్ణ అక్షరాస్యతా కార్యక్రమాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఆంధ్ర మహిళా సభ, హైదరాబాదులో ప్రముఖ బాలల రచయిత బుడ్డిగ సుబ్బరామన్‌తో కలిసి బాలసాహిత్య వర్క్‌షాపులో పాల్గొన్నారు.



మేరెడ్డి యాదగిరి రెడ్డి

మేరెడ్డి యాదగిరిరెడ్డి 1967లో ప్రముఖ సంఘ సేవకురాలు దుర్గాబాయి దేశ్‌ముఖ్‌తో కలిసి ‘రైతు వాచకం’ వయోజన విద్యా వాచక రచన చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు యస్.ఆర్.సి. హైదరాబాదు, ఆంధ్ర మహిళా సభ ఆయనవి పది పుస్తకాలు ప్రచురించారు.

యాదగిరి రెడ్డి బాలల కోసం రాసిన కథలు, గేయాలు పుస్తకరూపంలో తీసుకొస్తున్నారు. ‘శాపవిమోచనం’ కథల సంపుటి, ‘మన నగరాలు–మన నాయకులు’, పిల్లల గేయాలు ప్రస్తుతం ప్రచురణలో ఉన్నాయి. ‘పిల్లలం–మేం పిల్లలం’ అనే గేయంలో... **పిల్లలం మేం పిల్లలం/ సాహసాలనే చేసేస్తాం/ ఖండాలన్నీ చుట్టేస్తాం/ సముద్రాలనూ ఈదేస్తాం/ ఎవరెస్టును మేమెక్కేస్తాం/ కులం మతం మాకొద్దంటాం/ మానవులంతా ఒక్కటే అంటాం...** అంటూ చక్కటి సందేశాన్ని సరళంగా, సులభ శైలిలో కొనసాగించారు.

బాల సాహిత్యమే కాక వివిధ సాహిత్య ప్రక్రియల్లో తనవంతు కృషి చేశారు. దాదాపు 60 కథలు, 100 కవితలు, వంద నానీలు, వ్యాసాలు, విమర్శలు రాశారు. 22 కథలతో 2004లో ‘మట్టి కథలు’ కథల సంపుటి ప్రచురించారు. ఇది పలు ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం ‘కొలిమి’ కథా సంపుటి ప్రచురణలో ఉంది. వీరి సాహితీసేవలను గుర్తించి అనేక సంస్థలు ఘనంగా సత్కరించాయి. 1970లో చావు కోసం కథకు అక్కినేని నాగేశ్వరరావు లిటరరీ అవార్డు, 2009లో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు ‘కొలిమి’ కథకు గొల్లపూడి మారుతీరావు పురస్కారం ఇవ్వగా, 1999లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, అబ్దుల్ కలాం చేత 2004లో, చంద్రబాబు చేత 2003లో ఘనంగా సత్కరించబడ్డారు.

రచయిత చిరునామా...
మేరెడ్డి యాదగిరి రెడ్డి
ఫ్లాట్ నెం. 51, అలకాపురి కాలనీ,
మిర్యాలగూడ రోడ్, నల్లగొండ - 508001
ఫోన్: 9949415796

## దారి కనుక్కోండి




## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-34

## ఆధారాలు



### అడ్డం

2. బహుమతి హిందీలో అటుగా వ్రాసుకోండి (3)
4. గాంధీజయంతి సందర్భంగా ఇటీవల ప్రజా పంపిణీ వ్య వస్థ ద్వారా రూ॥ 50 కు నిత్యావసర సరుకుల పంపిణీ పథకం ఈ రాష్ట్రంలో ప్రారంభించారు (5)
7. అరబ్ దేశంలోని ఓ రాష్ట్రం లోని కరెన్సీ ఇది (3)
9. వ్యవహారిక సత్తావాదానికి మూలపురు షుడీయన చెదిరాడు (4)
11. మక్షికము ద్వంద్వంగా (4)
13. ఐక్యరాజ్యసమితి హైపవర్ టాస్క్‌ఫోర్స్‌కి ఎంపికైన ఏకైక ఆసియా దేశస్థుడీయన (3) '... పట్నాయక్?'
14. సమట్టుకుపోవడం (3)
15. బుద్ధుడిని 'ఆసియా ఖండపు వెలుగు'గా అభివర్ణించింది ఈయనే'.....ఆర్నాల్డ్?(3)
16. మోటారు వాహనాల్లో డ్రైవరు వెనకాల వచ్చే వాహనాలను గుర్తించడానికి ఉపయోగించే అద్దం ఆకారం దీర్ఘలుప్తం అటుగా (4)
18. 'సిటిరైట్' యధాలాపంగా అస్తవ్యస్తమైనది (4)
19. 'నాట్‌పవరు' 1,3 అక్షరాలు పోయినవి (3)
22. అమెరికాలోని చికాగో సర్వ మత సమ్మేళనంలో ప్రసంగించిన హిందూమత ప్రముఖుడీయన (5) స్వామి......?
23. 'తాకు' మరోలా (3)

### నిలువు

1. బిగ్ బ్యాంగ్ ప్రయోగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న భారతీయ మహిళా శాస్త్రవేత్త ఈమె (3) .........శర్మ?
2. చీకటి పైకెగిసింది (4)
3. 'అదినీది' వ్యతిరేక పదం (4)
5. ఓ ప్రముఖ దినపత్రిక అలాగే నేడు నేపంటాం! పైకి (3)
6. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడీయన(5)
8. 'భారతీయ ఇతివృత్తం ఆధారంగా వ్రాసిన ఈ గ్రంథం 2008 సంవత్సరానికి బుకర్ ప్రైజుని గెలుచుకుంది 'ది....... ? (5) క్రిందుగా
9. 'ప్రలోభకారము'లో 3,4,6 అక్షరాలు పోయినవి (3)
10. అవయవాలకి రక్తాన్ని తీసుకు పోయే నాళం (3)
12. సముద్రకెరటాలు... పద్దుం టాయి కదా (3) చెదిరింది
17. 'కుంచెవిరవగ'లో 2,4,6 అక్షరాలు పోయి చెదిరింది (3)
20. చెట్టుకి ప్రధానం క్రిందుగా (4)
21. సాదృశ్యము (4)
24. జీవావరణ వ్యవస్థకి అవసరమైన శక్తి మూలం ఈయన (3)

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్, హైదరాబాద్, సెల్: 8143616342

# సై ఆట

## గతవారం తారా 'పదం' సమాధానాలు



# ప్రాస-పదనిస : 33

పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్ల పదాలతో గడులని పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలని కలిపితే... $E=mc^2$ అనే సూత్రాన్ని ప్రతిపాదించడం ద్వారా ప్రసిద్ధి పొందన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త పేరు దర్శనమిస్తుంది.

రూపకర్త: బొడ్డు మహేందర్ చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా, సెల్: 9963427242




## ప్రాస-పదనిస-32 సమాధానాలు

| | |
|---|---|
| సుత్తి | HAMMER |
| పత్తి | COTTON |
| తిత్తి | BAG |
| కత్తి | KNIFE |
| నిష్పత్తి | RATIO |
| నత్తి | STAMMER |
| వత్తి | WICK |
| వృత్తి | OCCUPATION |
| గుత్తి | BUNCH |
| నెత్తి | HEAD |

Answer: ROBERT KOCH




# 'సుప్రీం' హీరో

'ఏదైనా ఒక కథకు సహేతుకమైన ముగింపు తేలనపుడు, ఆ కథని సుఖాంతం చేయడమే మంచిది'...సాహిర్ లుథియాన్వి కవిత్వంలోని పద బంధం ఇది. ఢిల్లీ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ వినోద్ యాదవ్ నోటి వెంట నిండు కోర్టులో ఈ మాటలు రావడమే విచిత్రం. ' 25 ఏళ్లు గడిచాయి. 250 కోట్లు ఖర్చు చేశాం. అంతర్జాతీయ కోర్టుల్లో రెండుసార్లు భంగపడ్డాం. చట్టపరంగా, న్యాయపరంగా నిలబడగల సాక్ష్యాధారాలు చేతిలో లేవు. కాబట్టి నిందితుణ్ణి వదిలేస్తున్నాం.' ఇవి కూడా ఆయన మాటలే. ఇటలీ ఆయుధ వ్యాపారవేత్త ఒట్టావియో ఖత్రోచీని నిర్దోషిగా విడుదల చేయాలని..అతని ప్రాసిక్యూషన్‌ని ఉపసంహరించాలని కోరుతూ సీబీఐ స్వయంగా పిటిషన్ దాఖలు చేయగా కోర్టు దాన్ని ఆమోదించింది. 80-90 దశకాల్లో భారత రాజకీయ వ్యవస్థని ఒక ఊపు ఊపిన బోఫోర్స్ కుంభకోణం కేసు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. భారత న్యాయ వ్యవస్థ అశక్తతతో కళ్లు మూసుకుని ఖత్రోచీ కేసుని మూసేసిన చేదు అనుభవం మనందరికీ తెలుసు. భారత న్యాయ వ్యవస్థ ఇలాంటి సంధిగ్ధావస్థలో కొట్టుమిట్టాడుతున్న ప్రస్తుత తరుణంలో..సుప్రీం కోర్టు సరికొత్త కొరడా ఝుళిపించడం అందరిలోనూ ఆశలు చిగురింపచేస్తున్నది. అందుక్కారణం ఎవరని ఎవరైనా అడిగితే..అందుకు సమాధానం టక్కున చెప్పేవాళ్లు ఇవ్వాల్టి రోజున కోకొల్లలు ఉన్నారు. ఇంతకీ ఆ అపురూప కారకుడు ఎవరంటే..జస్టిస్ కపాడియా. అవును. విలక్షణ తీర్పులతో..సంచలనాత్మక అభిప్రాయాలతో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు.

అది హైకోర్టు న్యాయవాదులు ఉండే అపార్ట్‌మెంట్. ఇద్దరు అన్నదమ్ములు. ఆ ప్రాంతంలో నడుచుకుంటూ వెళుతున్నారు. అందులో ఉండేవారందరూ హైకోర్టు న్యాయవాదులేనని ఇద్దరిలో పెద్దవారైన సరోష్ తమ్ముడికి చెప్పారు. అవునా అని తలాడించారు సోదరుడు. ఇద్దరికీ అపార్ట్‌మెంట్ గోడ మీద ఓ నేమ్‌ప్లేట్ కనపడింది. సరోష్ దాన్ని చూస్తు సోదరుడితో అన్నాడు. 'అక్కడ ఎప్పటికైనా ఓ రోజు నా పేరుతో బోర్డు ఉంటుంది' అని. దాన్ని తమ్ముడు పెద్దగా అప్పట్లో పట్టించుకోని ఉండడు. అయితే సరోష్ అనుకున్నది సాధించారు. తన పేరు మీద ఓ నేమ్ ప్లేట్‌ని రాయించుకున్నారు. అక్టోబర్ 8, 1991న తన కలను సాకారం చేసుకున్నారు. ఇష్టపడి కష్టపడితే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని నిరూపించారు ప్రస్తుత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సరోష్ హోమీ కపాడియా.

## నా వ్యక్తిత్వమే నా ఆస్తి

ఆయన జీవితం ఓ పాఠం. ఓ చరిత్ర. మరెందరికో ప్రేరణ. ఆయన నడచిన దారి ఎంతోమందికి ఆసరా కల్పించింది. అతి సామాన్యమైన కుటుంబంలో పుట్టి అనితరసాధ్యమైన లక్ష్యాలను అధిరోహించి అత్యున్నత న్యాయస్థానానికి ఆయన అధిపతి అయ్యారు. చిన్ననాటి ఎన్నో సంఘటనలు ఆయన జీవితాన్ని అద్భుతంగా మలిచాయి. సమాజాన్ని పూర్తిగా అర్థం చేసుకునేలా కుటుంబ పరిస్థితులు మలిచాయి. తన ఆలోచనను అమలు చేయగలిగే సామర్థ్యం ఆయనది.

సంపూర్ణ వ్యక్తిత్వమే కపాడియా ఆస్తి. ఆయన్ని చూస్తే ప్రముఖుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయి.జస్టిస్ కపాడియా రాకతో అన్ని విభాగాల్లోనూ అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. న్యాయవ్యవస్థను ఆయన క్రియాశీలం చేశారు. సర్కారు యంత్రాంగానికి ముచ్చెమటలు పట్టించారు. అంతిమలక్ష్యం ప్రజాశ్రేయస్సేనని చాటారు. భారత ప్రధాన న్యాయమూర్తి పేద కుటుంబంలో పుట్టారు. నిజాయితీ, నమ్మకం, పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని ఆస్తులుగా చేసుకున్నారు. న్యాయమేవ జయతే ఆయన నమ్మిన సిద్ధాంతం. సుప్రీంలో ఆయన గర్జించారంటే ప్రభుత్వానికి, యంత్రాంగానికి చెమటలు పట్టేస్తాయి. అనేక సంచలన తీర్పులకి, వ్యాఖ్యలకి జస్టిస్ కపాడియా ప్రసిద్ధుడు.సత్యం చెప్పటానికి పరిశోధనా, పరిశీలనా అవసరం. అవి కపాడియాలో అమోఘం. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నత స్థానంలో ఉన్నా...ఆయన వ్యక్తిత్వం, నడవడిక అందరిని మంత్రముగ్ధుల్ని చేస్తాయి. ఎవరినైనా ప్రశ్నించే అధికారం, ఎంతటి వారినైనా నిలదీసే తత్వం భారత చీఫ్ జస్టిస్ సొంతం. న్యాయమూర్తిగానే కాదు ఓ చక్కని మనస్తత్వం గల వ్యక్తిగా ఆయన అందరికి తెలుసు.

## ఆల్‌హ్యాపీస్...

✓ జస్టిస్ బాలకృష్ణన్ హయాంలో అత్యున్నత న్యాయస్థానానికి పట్టిన మరకలను ఆయన కడిగేసారు. ఆయన హయాంలో మూడేళ్లపాటు నడిచిన పద్ధతులకు పూర్తిగా స్వస్తి చెప్పారు. సంబంధిత విభాగం ద్వారానే కేసుల విచారణ జరగాలని జస్టిస్ కపాడియా చెప్పారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో సహా సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయపు పన్ను శాఖ వంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలపై పడిన అక్షింతలకు లేక్కేలేదు. అవి ఇపుడు చురుకుగా, పారదర్శకంగా పనిచేస్తున్నాయి. అందుకే అవి సరైన సమయంలో స్పందించటం మూలంగా దేశంలో ఉన్న ఎన్నో గుంటనక్కల పేర్లు బయటకు వచ్చాయి. కీలక కేసుల్లో సుప్రీం చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. జస్టిస్ సరోష్‌ది వేలెత్తి చూపలేని వ్యక్తిత్వం. 'నాకున్న ఏకైక ఆస్తి నా వ్యక్తిత్వం ' అని కపాడియా అనేకసార్లు చెబుతుంటారు. అందుకే ఆయన్ని చూసి అవినీతిపరులు జడుస్తారు. బెదురుతారు. ఆయన కళ్లలో కళ్లు పెట్టి చూసి మాట్లాడేందుకు జంకుతారు. ఆయన అత్యున్నతమైన వ్యక్తిత్వమే సర్వోన్నతమైన న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తి అయ్యేందుకు దోహదం చేసింది. ఆయన పట్టుదల, అకుంఠిత దీక్షకు సంపూర్ణమైన వ్యక్తిత్వం నీడలా తోడైంది. ' ఆయన వచ్చారు. పరిస్థితి మారిపోయింది. పనులు జరుగుతున్నాయి. ఆల్ హ్యాపీస్' అని స్వయానా సీనియర్ న్యాయవాదులే సగర్వంగా చెబుతున్నారు.

## ప్రస్థానం...

అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి సరోష్ హోమీ కపాడియా గుజరాత్‌కు చెందిన పార్సీ కుటుంబంలో 1947 సెప్టెంబర్ 29న ( 63 ) జన్మించారు. ఆయన తండ్రి న్యాయవాద కార్యాలయంలో గుమాస్తా. తల్లి గృహిణి. కుటుంబానికి ఆర్థికంగా సహకరించేందుకు, తమ్ముడి చదువుల కోసం కపాడియా ఉన్నత విద్యను త్యాగం చేశారు. బిఎ. ఎల్‌ఎల్‌బి అతి కష్టం మీద పూర్తి చేయగలిగారు. బెహ్‌రామ్‌జీ జీజీభాయ్ న్యాయవాద కార్యాలయంలో బాయ్‌గా చేరారు. లాయర్ల ఫైళ్లు మోయడం, వాళ్లు చెప్పిన పనులు పూర్తి చేయడం నిర్వహించేవారు. దాని తరవాత ఫైర్‌బ్రాండ్ లాయర్ ఫిరోజ్ దామానియా దగ్గర చేరారు. అక్కడే ఆయన వృత్తికి సంబంధించిన ఎన్నో విషయాలను నేర్చుకున్నారు. కపాడియా కుటుంబం ఆ తరవాత ఆంధేరీకి మారింది. అక్కడే ఎదురింటిలో ఉంటున్న షానాజ్‌ని ప్రేమించారు. ఇద్దరు కొద్ది కాలం ప్రేమించుకున్నారు. ఆపై ఒకటయ్యారు. షానాజ్ కపాడియాకి ఇద్దరు కుమారులు. జస్టిస్ కపాడియా యుక్త వయసులో ఉన్నప్పుడు న్యాయవాది అవ్వటం గురించే ఎక్కువగా ఆలోచించేవారు. ఆయనకు 27 సంవత్సరాలున్నప్పుడు 1974వ సంవత్సరంలో ఆదాయపు పన్ను శాఖలో సలహాదారుగా పనిచేశారు. ముంబై మున్సిపల్ కార్పొరేషన్ , రవాణా పన్ను వ్యవహారాలను అక్కడ పర్యవేక్షించేవారు. 1974లో ఇన్‌కమ్‌ట్యాక్స్ తంపు న్యాయవాది అయ్యారు. ఆ తరవాత అంచెలంచెలుగా ఎదిగారు. 1991లో బాంబే హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులయ్యారు. హైకోర్టు న్యాయవాదిగా చేరకముందు ఆయన మహారాష్ట్ర ప్రభుత్వంలోని పలు పబ్లిక్ సెక్టార్‌లో పనిచేశారు. 2ఏళ్లలోనే పర్మినెంట్ న్యాయవాది అయ్యారు. పర్యావరణం, బ్యాంకింగ్, పరిశ్రమలు, పన్నులకు సంబంధించిన కేసులను చేపట్టారు. 1999 లో కేతన్ ఫరేఖ్ (స్టాక్‌స్కామ్) కుంభకోణం విచారణతో నేటి భారత ప్రధాన న్యాయమూర్తి ఒక్కసారిగా

మిగతా 18వ పేజీలో....

### శక్తిమంతుడు

జస్టిస్ కపాడియా 2010 మే 12న 38వ ప్రధాన న్యాయమూర్తిగా పదవిని చేపట్టారు. సెప్టెంబర్ 29, 2012 వరకు ఆయన ఈ పదవీ బాధ్యతలను నిర్వహిస్తారు. ఆర్థికశాస్త్రం, హిందు, బౌద్ధ తత్వం అంటే అమితమైన ఆసక్తి. వాటిని ఆరాధిస్తారు. ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎన్నో క్రియాశీలక మార్పులు చేస్తూనే ఉన్నారు. ఆయన వచ్చిన దగ్గర నుంచి అన్ని వ్యవస్థల్లోనూ అనూహ్యమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అన్ని వ్యవస్థలకూ చురుకు పుట్టిస్తున్నారు. న్యాయవ్యవస్థ క్రియాశీలకంగా పనిచేయాలన్నదే ఆయన ప్రధానోద్దేశం. ఇప్పటివరకు అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తులుగా ఉన్న వారెవరూ చేయలేని పనులను సమర్థవంతంగా చేసి చూపించారు. మరెవరూ ప్రశ్నించలేనంత ధైర్యంగా సమాజం కోసం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు నభూతో నభవిష్యతి. అవినీతి కేసులో చిక్కుకున్న కేంద్ర విజిలెన్స్ కమిషనర్ పిజె థామస్‌ను ఆ పదవిలో నియమించడం తప్పేనని, అందుకు తాను పూర్తి బాధ్యత వహిస్తానని ప్రధాని మన్మోహన్ సింగ్ ఎట్టకేలకు పార్లమెంట్ ఉభయ సభల్లో అంగీకరించేలా చేయటంలో కపాడియా పాత్ర అనూహ్యమైంది. మొదట్లో ప్రధానమంత్రి థామస్ కేసు గురించి తనకేమీ తెలియదని అసలు ఆయన మీద చార్జీషీటు కూడా నమోదైందన్న విషయం తెలియదని మాట దాటవేశారు. సీవీసీ థామస్ విషయంలో విపక్షాలు, మీడియా ప్రధాని పాత్రను తప్పుపట్టినప్పుడు...మన్మోహన్ 'నాకు ఏమీ తెలియదు. నాకు థామస్ విషయంతో సంబంధం లేదు' అని తప్పించుకున్నారు. అయితే కపాడియా రాకతో ఒక్కసారి ఆయనలో మార్పు వచ్చింది. తప్పు చేశానని అంగీకరించారు.

### సాహసి

భారత ప్రధాన న్యాయమూర్తి కపాడియా వచ్చిన తరవాత ప్రభుత్వ విభాగాల్లో చురుకు పుట్టింది. అసంభవం అనుకున్నవి జరిపి చూపించారు. ఆయన దెబ్బకు ఎంతోమంది ప్రముఖులు రాజీనామాలు చేశారు. అప్రజాస్వామిక చర్యలను ఆయన ఖండించారు. నేను తప్పు చేయలేదు. నాకు ఏ పాపం తెలియదు అన్న నక్కలే చివరికి తల వంచుకుని న్యాయస్థానం ముందు నిలబడేలా చేశారు. స్పెక్ట్రమ్ కుంభకోణంలో మొదట్లో అమాయకత్వం నటించిన ఎ.రాజా చివరికి పదవిని పోగుట్టుకుని ఇపుడు కటకటాలు లెక్కపెడుతున్నాడు. కోట్ల నల్లధనాన్ని పెంచి పోషిస్తున్న హసన్ అలీ దేశంలో దర్జాగా తిరిగేస్తుంటే మీరేం చేస్తున్నారని సిబిఐని, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులని దులిపి చివరికి అలీని అరెస్టు చేయించిన సాహసి, భారత సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి సరోష్ హోమీ కపాడియా.

> " మంచి తీర్పులు అనుభవం నుంచి వస్తాయి. అనుభవం చెడ్డ తీర్పుల నుంచి వస్తుంది. "

**" మన ఆదర్శాలను బట్టి మనల్ని మనం జడ్జి చేసుకుంటాం. ఎదుటి వారిని మాత్రం వారి చర్యల ద్వారా జడ్జి చేసే ప్రయత్నం చేస్తాం "**

*17వ పేజీ తరువాయి...*

వెలుగులోకి వచ్చారు. 2003లో ఆగష్టు5న ఉత్తరాంచల్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు. అదే సంవత్సరం ఆఖరి మాసంలో భారత సర్వోన్నత న్యాయస్థానం న్యాయవాదిగా నియామకం. 2010 మే 12వ తేదీన భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా పదవీబాధ్యతలు చేపట్టారు.



## పారదర్శకత చూపించాలి

అన్ని వ్యవస్థలపై వ్యాఖ్యలు చేస్తూ తీర్పులు ఇచ్చే న్యాయవ్యవస్థ స్వచ్ఛంగా ఉండాలన్నది భారత న్యాయమూర్తి కపాడియా ఉద్దేశం. నిజాన్ని నిర్భయంగా చెప్పటంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. అందుకే ఈ వ్యవస్థలోనూ లోపాలు ఉన్నాయని అంగీకరించారు. తాను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే వ్యవస్థను ఓ క్రమంలో పెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఒక్క ఆలోచన సమాజాన్ని మారుస్తుంది. చరిత్ర గతిని తిప్పుతుంది, మరెందరికో ప్రేరణనిస్తుందని ఆయన నమ్ముతారు. దేశంలో ప్రధాన సమస్య ఏమైనా ఉందంటే అది ఆర్థికసమస్యే. సమాజంలో పేదరికం ఉంటే మానవహక్కులను కాలరాస్తున్నట్లే లెక్క. మతం అనేది వ్యక్తిగతానికి సంబంధించినది. అది ఇంట్లో పరిశుద్ధంగా నిర్వహించాల్సినది. దాన్ని సమాజ వినాశనానికి వాడకూడదు అన్నది ఆయన అభిప్రాయం. అత్యున్నత న్యాయస్థానం డైలమాలో ఉంది. ఆర్థికాభివృద్ధి, అసమానతలు, పర్యావరణ పరిరక్షణ వీటన్నిటిని ఒకేసారి కాపాడటంలో న్యాయస్థానాలు చాలా సందర్భాల్లో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని సుప్రీంకోర్టులో జస్టిస్ కపాడియా ...జడ్జిగా ఉన్నప్పుడు తెలిపారు. ఎన్‌జిఓలు పర్యావరణం గురించి పోరాడతారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చేందుకు పాటుపడుతుంది. వీరిద్దరికీ కావాల్సిన తీర్పును ఇవ్వటంలో కోర్టులు ఎటూ తేల్చుకోలేక పోతున్నాయని నిర్వేదాన్ని వ్యక్తం చేశారు. ఇరుపక్షాలు చేస్తున్నది ఉన్నతమైనదే. కానీ రెంటినీ సమర్థించినంత తేలిగ్గా న్యాయాన్ని సమకూర్చటం వీలు కాదంటారు. దేశంలో ఉన్న వనరులను సరైన రీతిలో వినియోగించటం ఓ సమస్యగా మారిందన్నారు. ఆ ఫలాలు కేవలం కొందరు ధనికులకు చేరుతున్నాయే కాని 70 కోట్ల పేద ప్రజలకు కాదని కుండబద్దలు కొట్టారు. ప్రజాస్వామిక విధానాల వల్ల ఎక్కువగా లబ్ధిపొందుతున్నది ఉన్నత స్థానాల్లో ఉన్న వారేనన్నారు. అలాంటి పరిస్థితుల్లో కోర్టులు పారదర్శకంగా వ్యవహరించటంలో ఎంతో కృషి చేయాల్సి ఉంటుందన్నారు. 'దేశంలో ఎంతోమంది ప్రజలకు ఆహారం దొరకదు. సరైన మౌలికవసతులు అందవు. ఉద్యోగం ఉండదు. కనీస అవసరాలు తీరవు. వారి పుట్టుక, మరణం పేదరికంతోనే అంతమవుతున్నది. ఇలాంటి వారిని ఆదుకునేందుకు కోర్టులు పని చేయాలి' అని చెప్పారు. 'పేద ప్రజలను ఆదుకోని ఎలాంటి పబ్లిక్ ప్రాజెక్టులనూ ప్రోత్సహించకూడదు. వాటిని కోర్టులు ఖచ్చితంగా నిలిపివేయాల్సిన బాధ్యత ఉంది. దేశ అవసరాలను తీర్చటంలో మానవవనరులే ప్రముఖ పాత్రను వహిస్తాయి. అందుకే వాటిని ఉపయోగించుకోవటంలో ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరించాలి' అని తెలిపారు.

### జస్టిస్ కృష్ణయ్యర్‌గారికి ....

ప్రముఖ న్యాయవాది, సుప్రీంకోర్టు మాజీ న్యాయవాది జస్టిస్ కృష్ణయ్యర్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ఎన్నికైనప్పుడు కపాడియాకు అభినందన సందేశం పంపించారు. దానికి సమాధానంగా జస్టిస్ కపాడియా 'నేను సాధారణ కుటుంబం నుంచి వచ్చాను. నాల్గో తరగతి ఉద్యోగిగా జీవితం ప్రారంభించాను. నా మూలాలను నేను మరవను. నా ఆస్తి నా వ్యక్తిత్వం. అత్యున్నత న్యాయస్థానానికి నేను న్యాయమూర్తిగా ఉన్నప్పటికీ తీర్పులు చెప్పే సమయంలో పీడితులు, గిరిజనులు, కార్మికుల సంక్షేమానికి దోహదపడే పరిజ్ఞానాన్ని మాత్రమే ఉపయోగిస్తాను. ప్రధాన న్యాయమూర్తిగా రాజ్యాంగం నాకు అందించిన బాధ్యతలను సమర్థమంతంగా, పారదర్శకంగా నిర్వహించగలనన్న నమ్మకం ఉంది' అని లేఖ ద్వారా తెలిపారు.

### గుర్రంలా పనిచేస్తా



'నేను అతి సామాన్యమైన జీవితాన్ని (సన్యాసిలా) గడుపుతున్నాను. కానీ గుర్రంలా పనిచేస్తున్నాను. దేశంలో ఉన్న ప్రతివ్యక్తి తన బాధ్యతలని సక్రమంగా నిర్వర్తించాలి. దేశ సంక్షేమం అనేది ఒక్కరి మీదే ఆధారపడి లేదు. అది ప్రతిఒక్కరికి సంబంధించిన విష యం. అనుభవం, పరిశీలన, పరిశోధనాత్మకమైన ఆలోచన న్యాయవాదులకి అవసరం' అని గత సంవత్సరం జరిగిన జాతీయ సమాలోచన కార్యక్రమంలో యువ న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగిం చారు. 'వాణిజ్య న్యాయశాస్త్రాన్ని చాలామంది న్యాయవాదులు భ్రష్టు పట్టిస్తున్నారని, దీని వల్ల దేశావసరాలు మరుగునపడుతున్నాయి' అని భారత ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. కొంతమంది అవసరాల కోసం కొన్ని కోట్లమంది ప్రజలు పేదరికంలో జీవించటానికి సరైన నియమావళి లేకపోవటమే కారణమన్నారు.

## ఆయన వచ్చారు.. భరతం పట్టారు..

భారత చీఫ్ జస్టిస్ కపాడియా వచ్చిన తరువాత ప్రభుత్వంలో విపరీతమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఎన్నో కుంభకోణాల దర్యాప్తులు వేగవంతమయ్యాయి. పెండింగ్‌లో ఉన్న కేసులు పూర్తవుతున్నాయి. భారత న్యాయమూర్తి హయంలో జరిగిన కొన్ని కీలక ఘట్టాలు...

★ బ్లాక్‌మనీ వ్యవహారంలో ప్రభుత్వానికి సుప్రీంకోర్టు మొట్టికాయలు.

★ 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణంలో సుప్రీం చేసిన వ్యాఖ్యలు, ఆదేశాల వల్లే ఇందులోని విషయాలన్నీ ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. సీబీఐ దర్యాప్తు గాడిన పడింది. రాజా తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ప్రధానిని సైతం విడిచిపెట్టలేదు. ఏమిటీ మౌనం? సమాధానం చెప్పండి అని ప్రశ్నించింది.

" నిందితుడి ఉద్దేశాలను తెలుసుకోకుండా అతని చర్యలను జడ్జి చేయొద్దు. "

★ సీవీసీగా థామస్ నియామకం చెల్లదని జస్టిస్ కపాడియా తేల్చిచెప్పారు. దీంతో థామస్ రాజీనామా చేశారు.
★ హసన్ అలీ కేసులో అవసరమైన సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ ఎందుకు అదుపులోకి తీసుకుని, ప్రశ్నించడం లేదని గద్దించింది. సీబీఐ, ఈడీ, ఐటీ విభాగాలను పరుగులు పెట్టించింది.
★ అత్యాచారానికి గురైన మానసిక వికలాంగులు కూడా పిల్లల్ని కనొచ్చని సుప్రీం కోర్టు చెప్పింది.
★ నార్కో అనాలిసిస్, బ్రెయిన్ మ్యాపింగ్, పాలిగ్రాఫ్ వంటి సత్యశోధన పరీక్షలను నిందితుడు అంగీకరిస్తేనే చేయాలని ఆదేశించి.
★ కేంద్ర ప్రభుత్వ విధానాలు, సిద్ధాంతాలతో విభేదించారనే నెపంతో గవర్నర్లను తొలగించడం కుదరదని స్పష్టం చేసింది.
★ కొన్ని నిర్దిష్ట మార్గదర్శకాలకు లోబడి ప్రాణాధార వ్యవస్థలను స్తంభింప చేయడం ద్వారా బాధితులకు విముక్తి కల్పించవచ్చని తెలిపింది.
★ ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వారిపై కేసుల పెట్టడం తగదని పేర్కొంది. వారికి సాయం చేయాలి, శిక్షించొద్దు అని తెలిపింది.
★ నల్లధనవంతులపై చర్యల విషయంలో ప్రభుత్వ ఉదాసీనతను సుప్రీంకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది.

| సంఖ్య | పేరు | ఎన్నిక | విరమణ | ప్రాంతం |
|---|---|---|---|---|
| 1. | హెచ్.జె. కనియా | 1947 | 1951 | ముంబై |
| 2. | ఎం.పి. శాస్త్రి | 1951 | 1954 | చెన్నై |
| 3. | మెహర్‌చంద్ మహాజన్ | 1954 | 1954 | హిమాచల్/లాహోర్/ కాశ్మీర్ |
| 4. | బి.కె. ముఖర్జీ | 1954 | 1956 | పశ్చిమబెంగాల్ |
| 5. | సుధీష్ రంజన్ దాస్ | 1956 | 1959 | పశ్చిమబెంగాల్ |
| 6. | భువనేశ్వర్ ప్రసాద్ సిన్హా | 1959 | 1964 | బీహార్ |
| 7. | పి.బి. గజేంద్ర గడ్కర్ | 1964 | 1966 | ముంబై |
| 8. | ఎ.కె. సర్కార్ | 1966 మార్చి– | జూన్ | పశ్చిమబెంగాల్ |
| 9. | కె. సుబ్బారావు | 1966 | 1967 | ఆంధ్రప్రదేశ్ |
| 10. | కైలాస్‌నాథ్ వాన్‌చూ | 1967 | 1968 | ఉత్తరప్రదేశ్ |
| 11. | ఎం. హిదాయతుల్లా | 1968 | 1970 | ప్రస్తుత ఛత్తీస్‌ఘడ్ |
| 12. | జయంతిలాల్ చోటాలాల్ షా | 1970 | 1971 | గుజరాత్ |
| 13. | ఎస్.ఎమ్. సిక్రి | 1971 | 1973 | పంజాబ్ |
| 14. | ఎ.ఎన్. రే | 1973 | 1977 | పశ్చిమబెంగాల్ |
| 15. | మీర్జా హమీదుల్లా బేగ్ | 1977 | 1978 | ఉత్తరప్రదేశ్ |
| 16. | వై.వి.చంద్రచూడ్ | 1978 | 1985 | ముంబై |
| 17. | పి.ఎన్.భగవతి | 1985 | 1986 | ముంబై |
| 18. | ఆర్.ఎస్.పాఠక్ | 1986 | 1989 | ఉత్తరప్రదేశ్ |
| 19. | ఈ.ఎస్.వెంకట్రామయ్య | 1989 జూన్– | డిసెంబర్ | మైసూర్ |
| 20. | ఎస్.ముఖర్జీ | 1989 | 1990 | పశ్చిమ బెంగాల్ |
| 21. | రంగనాథ్ మిశ్రా | 1990 | 1991 | ఒరిస్సా |
| 22. | కమల్ నరేన్ సింగ్ | 1991 నవంబర్– | డిసెంబర్ | ఉత్తరప్రదేశ్ |
| 23. | ఎమ్ హెచ్ కనియా | 1991 | 1992 | మహారాష్ట్ర |
| 24. | లలిత్ మోహన్ శర్మ | 1992 | 1993 | బీహార్ |
| 25. | ఎమ్.ఎన్.వెంకటాచలయ్య | 1993 | 1994 | కర్ణాటక |
| 26. | ఎ.ఎమ్.అహ్మదీ | 1994 | 1997 | గుజరాత్ |
| 27. | జె.ఎస్.వర్మ | 1997 | 1998 | మధ్యప్రదేశ్ |
| 28. | ఎమ్.ఎమ్.పునీచి | 1998 జనవరి– | అక్టోబర్ | పంజాబ్ |
| 29. | ఎ.ఎస్.ఆనంద్ | 1998 | 2001 | జమ్ము కాశ్మీర్ |
| 30. | ఎస్.పి.బరూచా | 2001 | 2002 | మహారాష్ట్ర |
| 31. | బి.ఎన్.కృపాల్ | 2002 మే – | నవంబర్ | ఢిల్లీ |
| 32. | జి.బి.పట్నాయక్ | 2002 నవంబర్– | డిసెంబర్ | ఒరిస్సా |
| 33. | వి.ఎన్. ఖేర్ | 2002 | 2004 | ఉత్తరప్రదేశ్ |
| 34. | ఎస్.రాజేంద్ర బాబు | 2004 మే– | జూన్ | కర్ణాటక |
| 35. | ఆర్.సి.లహోటి | 2004 | 2005 | ఉత్తరప్రదేశ్ |
| 36. | వై.కె.సభర్వాల్ | 2005 | 2007 | ఢిల్లీ |
| 37. | కె.జి.బాలకృష్ణన్ | 2007 | 2010 | కేరళ |
| 38. | ఎస్ హెచ్ కపాడియా | 2010 మే – | ప్రస్తుతం | మహారాష్ట్ర |

### ఒకే ఒక్కడు

ఆంధ్రప్రదేశ్ నుండి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎన్నికైంది ఇప్పటివరకు ఒక్కరే. అతనే రాజమండ్రికి చెందిన కోకా సుబ్బారావు. అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా 1966– 67 మధ్య కాలంలో ఆయన పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా 1956 – 58 మధ్య కాలంలో ఉన్నారు. జులై 1902 లో రాజమండ్రిలో పుట్టారు. 1958 నుంచి 1967 మధ్య కాలంలో సుప్రీంకోర్టులో పని చేశారు. సుబ్బారావు తండ్రి న్యాయవాది. రాజమండ్రిలోని ప్రభుత్వ కళాశాల నుంచి ఆర్ట్స్‌లో పట్టభద్రులైయారు. ఆ తరవాత మద్రాస్ న్యాయవాద కళాశాల నుంచి లా పూర్తిచేశారు. ఆయనకు ఆటలంటే చాలా ఇష్టం. న్యాయవాద విద్య పూర్తైన తరవాత అతని మేనమామ వెంకట రమణరావు దగ్గర చేరారు. రమణరావు ప్రకాశం పంతులు దగ్గర ప్లీడర్‌గా పనిచేశారు. మద్రాసు కోర్టులో న్యాయవాదిగా చేశారు. మద్రాస్ నుంచి విడిపోయి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరవాత రాజాజీ ఆయనకు అనుకూలుడైన సీనియర్ న్యాయవాది గోవింద్ మీనన్‌ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలనుకున్నారు. (అప్పట్లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గుంటూరులో ఉండేది) అయితే ప్రకాశం పంతులు చొరవతో సుబ్బారావు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1954లో తిరుపతి విశ్వవిద్యాలయం ఏర్పడినప్పుడు తొలి ఛాన్సలర్‌గా పనిచేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో జడ్జిగా జనవరి 31, 1958న ఎన్నికయ్యారు. అయితే భారత చీఫ్ జస్టిస్‌గా జున్ 30, 1966న ఎన్నికయ్యారు. 1967 లో ఆయన రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీలో నిలబడ్డారు. 1976, మే6న ఆయన మరణించారు.

– పాముల గణేష్ కుమార్

" ఒక మనిషిని అతను చెప్పే సమాధానాలను బట్టి కాక, అతను వేసే ప్రశ్నలను బట్టి ఇంకా బాగా జడ్జి చేయొచ్చు. "

నిజం
It's True
CRIME STORY

# తలుపు తెరిచి చూడు

'సార్ నన్ను ఎవడో అదేపనిగా ఫోన్ చేసి వేధిస్తున్నాడు. ఇన్నాళ్ళు ఎక్కడో టెలిఫోన్ బూత్‌లలోంచి నన్ను వేధించాడు. ఇప్పుడు వాడు పట్టులో పిట్టలా దొరికిపోయాడు. పోస్టు కార్డు మీద రాసాడు. వాడి చేతిరాతతో వాడిని మనం పట్టుకోవచ్చు' అని ఒక పోస్టు కార్డు ఇచ్చాడు యాభై ఏళ్ళ గోపాలం.

పోలీస్ ఠాణాలో కూర్చున్న ఇనస్పెక్టర్ కార్డును ఎగాదిగా చూసి, 'ఇందులో ఏముంది? ప్రతి రాత్రి పన్నెండు గంటలకు నీ ఇంటి తలుపు తెరిచి చూడు. అప్పుడు నీవు ఎన్నాళ్ళ నుంచో ఎదురు చూస్తున్న దృశ్యం నీకు కనిపించి తీరుతుంది అని రాశాడు. నాకైతే ఏమీ అర్థం కాలేదు. నీకు ఏమి అర్థం అయి ఏడ్చిందో'

'సార్ ముందు ఫింగర్ ప్రింట్స్‌కు పంపేయండి. అలాగే ఈ అక్షరాలు మీద మీ వంతు పరిశోధిస్తే వాడెవడో తెలిసిపోతుంది' అని ఉత్సాహంగా చెప్పాడు.

'అనుమానం పిశాచం ఒకటి నిన్ను ఆక్రమించింది. నీవు మానసికంగా చాలా బలహీనంగా, సన్నగా పీలగా ఉన్నావు. ముందు ఏ మానసిక డాక్టరునో కలుసుకుని ఆ తర్వాత ఇంకా నీకు పిచ్చి తగ్గకపోతే అప్పుడు వచ్చి తగలడు. నేరాలు రికార్డుల్లో పేరుకుపోయి మేం జుట్లు పీక్కుంటుంటే ఎవడో కౌన్ కిస్కా గాడి కోసం మేం పనులు మానుకుని దర్యాప్తు చెయ్యాలా? పోవయ్యా ఫో!'

అక్కడే ఉన్న రైటర్, 'సార్ ఇతడు లోగడ చాలాసార్లు వచ్చాడు. ఇతడు మీరూహించినట్టుగానే గొప్ప అనుమానం రోగి. ఇంట్లో భార్యను, కూతురుని అనుమానించి వారిని మానసికంగా హింసిస్తుంటాడు. ఇంటివైపు ఎవరు చూసినా ఆరాలు తీస్తాడు. ఇక కూతురు కాలేజీకి వెళ్ళి ఒక్క నిమిషం లేటయినా కారణాలు చెప్తే కానీ ఇంట్లోకి రానీయడు' అని చెప్పి గోపాలం వైపు హీనంగా చూసాడు.

గోపాలం వారివైపు గుర్రుగా చూసాడు. 'సార్, నా కంప్లయింట్ దర్యాప్తు చేస్తారా లేకుంటే పై అధికారుల వద్దకు వెళ్ళి వారిచే చెప్పించనా?' సూటిగా అడిగాడు.

రైటర్ తెల్లకాగితం ఒకటి అందించి, 'నీవు రాయాల్సింది రాసివ్వు. నీతో ఎందుకు లేనిపోని వాగ్వివాదం. నువ్వ పై అధికారులతో మాతో మాట్లాడినట్టుగా కాకుండా జాలిపడేలా మాట్లాడి మాపై ఒత్తిడి తెస్తాడు. నీవు కోరినట్టే నిన్ను వేధించేవాడిని పట్టుకుని నీకు అప్పగించేస్తాం' అని చెప్పి పెద్దగా ఆవులించాడు. క్షణాల్లో రాయాల్సింది రాసేసి అందించేసాడు.

'సార్ అందులో నా అడ్రస్ ఉంది. నా సెల్ నెంబర్ ఉంది. ప్రతిరోజు సాయంత్రమే నిద్రపోయి అలారం పెట్టుకుని పన్నెండు గంటలకు లేచిపోయి తలుపు తెరిచి వీధిలోకి అదేపనిగా తెల్లవార్లూ చూస్తున్నాను. ఏమీ కనుపించదు. వాడెవ్వడో ఆకాశరామన్నగాడు నన్ను ఎందుకు అలా చూడమన్నాడో తెలియదు. ఒకవేళ కాదని ధిక్కరిస్తే ఏదైనా జరగచ్చు. నా ఇంటిల్లిపాదీ హాయిగా నిద్రపోతుంటే నేను నిశాచరుడిలా అర్థరాత్రి నుంచి తలుపు వద్దనే ఉంటున్నాను. ఆ టెన్షన్ నుంచి విముక్తికై నన్ను వేధించేవాడిని పట్టుకుంటే వాడే మీ లాఠీ దెబ్బలకు చెబుతాడు. ఈ జాగరణలుండవు' అని ఏకరువు పెట్టాడు.

ఆ మాటలకు ఇనస్పెక్టర్ నొసలు నొక్కుకున్నాడు.. గోపాలం వెళ్ళిపోయాక రైటర్ నిట్టూర్చి 'సార్ వీడికి ఎవడో ఆ వీధిలో కుర్ర వెధవ ఆటపట్టిస్తున్నాడు. నైట్ బీట్‌లో ఉన్న కానిస్టేబుల్స్‌కు చెబుతాను. ఏదో విధంగా సాల్వ్ చేయాలి. లేకుంటే చాలా ప్రమాదం. వీడికి పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ బాగానే ఉంది. ఇకపై నుంచి ఒత్తిడి భరించలేం. వీడు ఈ రోజు నుంచి ఉదయం, సాయంత్రం అదేపనిగా నా కేసు ఏమయ్యింది అని ఫోన్‌లో చంపుతాడు. వీడిని అసలు భరించలేం. ఏం ఉద్యోగాలో ఏమిటో?'

ఇనస్పెక్టర్ నవ్వేసాడు. 'చాలా చిత్రంగా ఉంది ఈ మానసిక రోగి కథ'

నాలుగురోజులు గడిచిపోయాయి. అప్పటికి పదిపదిహేనుసార్లు పోలీసు ఠాణాకు గోపాలం ఫోన్లు చేసేసాడు. పోస్టు కార్డు రాసిన వెధవ దొరికాడా లేదా? ఎప్పుడు పట్టుకుంటారు? ఇలా అయితే ఎలా? అని నిలదీస్తూనే ఉన్నాడు. ఠాణా రైటర్ ఓపిగ్గా అన్ని కోణాల్లో వెతికాం అని చెబుతున్నాడు.

గోపాలం అలారం సరిగ్గా పన్నెండు గంటలకు మోగింది. నిద్రలోంచి లేచాడు. మెల్లగా వీధి తలుపు తీసాడు. వీధంతా నిర్మానుష్యంగా ఉంది. ఎవడో అగంతకుడు ఊరకనే రాయడు ఏదో జరుగుతోంది. కొంపదీసి భార్యగాని, కూతురుగాని కాని పనులు ఏమైనా చేస్తున్నారా? ఒకసారి చూస్తే పోలా? మెల్లగా పిల్లిలా మెట్లు ఎక్కాడు. మేడమీద గదుల్లో భార్య, కూతురు గాఢ నిద్రలో ఉన్నారు. ఈ ఛాదస్తం వారు భరించలేక అసలు పట్టించుకోకుండా వారి జీవనం వారు సాగిస్తున్నారు.

గోపాలం అర్థరాత్రి నుంచి తెల్లవారే వరకు కనీసం పదిసార్లయినా వీధి తలుపు తెరిచి బయటికి చూస్తేనే ఉంటాడు. ఏ రోజు ఏమీ కనిపించలేదు. అయినా పట్టువదలకుండా



ప్రతిరాత్రి ఆ పనిలో ఉంటూనే ఉన్నాడు. ఫ్లాస్కులోంచి వేడి టీ కప్పులో పోసుకొని తాగుతూ టైం చూశాడు. రెండున్నర అవుతోంది. తలుపు తీసి చూద్దామని చూసాడు. అంతే ఎదురింటిలో ఒకామెను నోరు మూసేసి కత్తితో పొడుస్తున్నవాడిని చూసాడు. ఎవడా వాడు అని తన తలుపు సందులోంచి గుచ్చి గుచ్చి చూసాడు. ఎవరో కాదు. గోల్డు మర్చంటు రాజ్. చంపేసి శవాన్ని ఇంటి ముందున్న మొక్కల్లోకి పడేసి చీకటిలోకి పారిపోయాడు. అది చూసాక తారెత్తిపోయాడు.

మరుసటి రోజు పోలీసులు వచ్చారు. అక్కడ పెడబొబ్బలు పెడుతూ తన భార్యను ఎవడో చంపేసాడు అని హంతకుడు రాజ్ చెబుతుంటే గోపాలం అవాక్కయ్యాడు. పోలీసులు అతడి మాటలు నమ్మినట్టు అతడిని ఓదార్చారు.

ఆ సాయంత్రం గోపాలం పోలీసులకు

మిగతా 27వ పేజీలో




**కాకతీయులు, రెడ్డిరాజులు, సాళువ వంశీయులు, బహమనీ సుల్తానులు, అసఫ్ జాహి వంశస్థులు దశలవారీగా యేలిన ఖమ్మం ఖిల్లా చారిత్రక సాక్ష్యంగా, వెయ్యేళ్ల చరిత్రకు నిలువుటద్దంగా నిలుస్తోంది. ఆనాటి రాజులు, చక్రవర్తుల గుర్రపు డెక్కల చప్పుళ్లు.... అశ్వ, గజ, దళాధిపతుల కవాతు... కత్తులు, డాలు, బరిసెల ఆయుధాల సాము విన్యాసాలు.... ఒకప్పుడు ఆ ఖిల్లాపై కదం తొక్కాయి. ఖిల్లాపై లభించిన శాసనాలు, రాతి గోడలు, బురుజులు, ఫిరంగులు, అన్ని కాలాలలో నిండుగా నీరుండే కోనేరు ఆనాటి చరిత్రను నెమరువేస్తూ, ఆ రాజుల విజయగాథలను ప్రతిబింబిస్తున్నాయి.**



# చరిత్రకు సాక్ష్యం ఖమ్మం ఖిల్లా

ఎందరో రాజులేలిన ఈ ప్రాంతం ఖిల్లా సాక్షిగా చరిత్ర పుటలను తిరగేస్తుంది. ఒక్కసారి ఖిల్లా పుస్తకాన్ని తిరగేస్తే... కాకతీయులు యేలిన రాజ్యానికి సాక్ష్యంగా, చారిత్రక ప్రతిబింబంగా జిల్లా కేంద్ర నడిబొడ్డన జిల్లాకే బావుటాగా తలెత్తుకు నేలా చేస్తోంది. క్రీ.శ 950లో కాకతీయుల కాలంలో రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, వెలమారెడ్డి తదితరులు ఓరుగల్లు నుంచి ఖమ్మం మెట్టుగా పేరొందిన ఈ ప్రాంతానికి వచ్చి ఈ దుర్గాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. రెడ్డి రాజులు నిర్మించిన ఈ కోట విశాలమైన బురుజులతో అనేక ప్రాకారాలతో ఉండి ఆనాటి రాజుల వైభవానికి ప్రతీకగా ఉంది. ఆనాటి రాతి కట్టడాలు, విశాలమైన కోనేరు, ఎత్తైన బురుజులు కాకతీయుల నిర్మాణ కళా నైపుణ్యానికి అద్దం పడుతున్నాయి. సుమారు మూడు వందల అడుగుల ఎత్తులో నిర్మితమైన ఈ ఖిల్లా ఖమ్మంకే తలమానికంగా ఓ ల్యాండ్ మార్క్‌గా నిలుస్తోంది. క్రీ.శ 950వ సంవత్సరంలో ఓరుగల్లుకు మహాదేవరాజు ఏలికగా ఉన్నప్పుడు రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, వెలమారెడ్డి అనే సోదరులు తమకు లభించిన గుప్త ధనంతో ఖమ్మం వచ్చి ఈదుర్గాన్ని నిర్మించా రు. క్రీ.శ 1005లో రెడ్డి రాజులు దీనిని వశపర్చుకుని సుమారు 300 సంవత్స రాలు యేలినట్లు ఇక్కడ లభించిన శాసనాలు చెబుతున్నాయి. దీని నిర్మాణానికి పదేళ్లు పట్టింది. దీని వైశాల్యం 1/18 చదరపు మైళ్లు. దీని చుట్టూ నిర్మించిన రాతి గోడ ఎత్తు 40 నుండి 80 అడుగులు, వెడల్పు 15 నుంచి 20 అడుగులు ఉంటుంది. ఖిల్లా లోపలికి ప్రవేశించేందుకు రెండు ముఖ ద్వారాలున్నాయి. లోపలి సింహ ద్వారం నలువైపులా చదరంగా ఉండి 30 అడుగుల ఎత్తులో పెద్ద పెద్ద రాళ్లతో నిర్మితమైంది. ప్రతి బురుజుపై రెండు ఫిరంగులు, ఒక నీటి కుండ ఉన్నాయి. సింహ ద్వారం సమీపంలో ఆరడుగుల ఫిరంగి ఉంది. కోట గోడలపై చిన్న చిన్న గోడలను ఆనాటి సామంత రాజు జఫరుద్దౌలా నిర్మించారు. ఆనాడు ఖమ్మం ప్రాంత వాసులు ఈ కోనేరు నీటినే పైపుల ద్వారా మళ్లించుకుని తాగు నీటిని పొందేవారు.

- ★ గత స్మృతులకు నిలువుటద్దం
- ★ పర్యాటక కేంద్రంగా ఖిల్లా
- ★ శత్రుదుర్భేద్యంగా నిర్మాణం
- ★ చెక్కు చెదరని బురుజులు.. కోనేరు

ఈ కోటను శత్రువుల దుర్భేద్యంగా ఉండేటట్లు, కోటపై భాగం 3చదరపు మైళ్ల వైశాల్యం ఉంటుంది. కోటకు రక్షణ కవచం లాంటి రాతి నిర్మాణం ఫిరంగి గుండ్లకు సైతం చెక్కు చెదరకుండా ఉంటుంది. ఖిల్లాలోని పది దర్వాజాలలో పత్తర్ దర్వాజాగా పిలువబడే సింహద్వారం అతి పెద్దది. ఆనాటి రాజులు వాడిన ఫిరంగులు అక్కడక్కడ కోటపై కనిపిస్తాయి. ఓఢ్ర గజపతిరాజు ఈ దుర్గాన్ని జయించి 1424లో కాకతీయ సామ్రాజ్య పతనానంతరం మహేంద్ర వీరులైన కాపా నాయుడు, పోలా నాయుడు దీనిని పాలించారు. షితాబ్ ఖాన్ అనే బిరుదు గల సీతాపతిరాజు క్రీ.శ 15 వశతాబ్దంలో ఈ కోటకు అధిపతిగా ఉన్నా డు. షితాబ్‌ఖాన్ తర్వాత, సాళువ వంశీయులు, గోల్కొండ సుల్తానులు దీనిని పాలించారు. అసఫ్‌జాహి వంశీయులు 1512లో ఈప్రాంతాన్ని పాలించారు. క్రీ.శ 16 వశతాబ్దంలో ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు తన దిగ్విజయ యా త్రలో భాగంగా దీనిని కూడా జయించినట్లు చరిత్ర చెబుతోంది. గజపతుల నుం చి 1615లో దీనిని వశపర్చుకున్నాడు. 'గంబము మెట్టు గ్రక్కున గదల్చె .. రాజ పుత్రుడె శ్రీకృష్ణరాయ విభుడు' అంటూ ముక్కు తిమ్మన తన పారిజాతాప హరణం ప్రబంధంలో వర్ణించాడు. ఎంతో చరిత్ర కలిగిన ఈ దుర్గాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఖిల్లాను ఎక్క డానికి రైలింగ్‌ను ఏర్పాటు చేశారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా ఖిల్లా పై రాక్ క్లైబింగ్ విన్యాసాలు నిర్వహిస్తారు. జాతీయ పండుగల నాడు ఖిల్లాపై అనేక ఉత్సవాలు నిర్వహిస్తారు. జిల్లా నలుమూలల నుంచి పర్యాటకులు ఖమ్మంకు వచ్చి ఖిల్లాను సందర్శిస్తారు. నిత్యం సందర్శకులతో బిజీగా ఉండే ఖిల్లాపై ఇటీవల టివి, సినిమా షూటింగ్‌లు కూడా జరుగుతున్నాయి.. చరిత్ర, కళా నైపుణ్యం, వినోదం, విజ్ఞానం కలగలుపుగా ఉన్న ఈ ఖిల్లాను ప్రతి ఒక్కరు ఒక్క సారైనా సందర్శించండి..



– చింతపల్లి వెంకటనర్సింహారెడ్డి,
ఖమ్మం, మేజర్‌న్యూస్ ప్రతినిధి


డా॥ హిప్నో కమలాకర్
ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి
సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్
మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.
సెల్: 9390044031, 9390044033




# కామసూత్ర యోగ

**కాళ్ళతో కళ్ళెం భంగిమ:** కామాతురతను మరింత ఇనుమడింప చేసే ఈ రతి భంగిమ దంపతులిరువురినీ పరవశింపచేస్తుందనడంలో సందేహం లేదు. ఈ భంగిమను ప్రాక్టీసు చేయడం కూడా సులువే! దంపతులిరువురికీ కూడా కాళ్ళల్లోనూ, చేతుల్లోనూ తగిన బలం, శక్తి ఉండాలి. తుంటి కండరాలు, పొత్తికడుపు కండరాలు తగిన విధంగా సాగే స్వభావం అలవరచుకొని ఉండాలి. 'పస్థిక సాగు', శునక భంగిమ వ్యాయామాలు కూడా ఈ భంగిమకు బాగా ఉపయోగపడతాయి.

1. పురుషుడు తన వెన్నుముకను నిటారుగా ఉంచి నేల మీద కూర్చోవాలి. తన మోకాళ్ళను పక్కలకు వంచి, తన పాదాలను వెలుపలివైపుకి తెరిచి ఉంచి, ఒకదానితో ఒకటి అభిముఖంగా పెట్టాలి. అప్పుడు స్త్రీ తన రెండు కాళ్ళను పురుషుడు పెట్టినట్లుగానే ఉంచి, తన రెండు కాళ్ళను అతని నడుముకి ఇరువైపులా వేసి, తొడలను విడతీసి అతని జననాంగం వైపు జరిగి కూర్చోవాలి. అపుడు పురుషుడు తన రెండు చేతులతో స్త్రీ నడుముని రెండు వైపులా పట్టుకోవాలి. అలాగే స్త్రీ కూడా తన రెండు చేతులతో అతని బాహువులను చుట్టివేయాలి.



2. ఇపుడు స్త్రీ తన రెండు చేతులను వెనక్కి పెట్టి (అరచేతులను గమనించండి) తన నడుంను, పిరుదులను ఎత్తి ఉంచాలి. అపుడు పురుషుడు ఆమె వీపు పై భాగాన్ని పట్టుకొని సపోర్టు ఇవ్వాలి. అతని చేతుల పట్టును ఆసరాగా తీసుకుని, ఆమె తన రెండు తొడలను పైకి ఎత్తి తన మోకాళ్ళను అతని మెడకు ఇరువైపులా పెట్టి, పాదాలను అతని వెనుక వైపుగా చాపి ఉంచాలి.



3. ఈ దశలో పురుషుడు కూడా స్త్రీ మాదిరిగానే తన రెండు చేతులను వెనక్కి పెట్టి, ఆమె తొడలను వెలుపలి వైపుగా, తన కాళ్ళను పైకి లేపి, తన మడమలను ఆమె మెడకు ఇరువైపులా చాపి ఉంచుతాడు. స్త్రీ పురుషుల తలల రెండూ సమాంతర దిశగా, ఎదురెదురుగా ఉండాలి. అరచేతుల మీద నేలపై బరువు ఆన్చి, జననాంగాల కలయికను కొనసాగిస్తూ రతిని సాగించవచ్చును.



*విల్లు:*

ఈ ప్రపంచంలో ప్రతి పురుషుడూ తన చుట్టూ ఉన్నవారిలో తన వ్యక్తిత్వానికి గుర్తింపును కోరుకుంటాడు. తాను చూపించే ప్రేమ ద్వారా ఈ విశిష్టతను పొందాలనుకుంటాడు. కొంత మందిలో స్పష్టంగా బయటకు కనపడే విధంగా ఇది ఉంటుంది. మరి కొందరిలో ఈ కోరిక అంతర్లీనంగా ఉంటుంది. ఏదైతేనేం, ఈ తపన మాత్రం అందరికీ ఉంటుంది. ఇది ప్రకృతి సహజమైన కాంక్ష. తోసిపుచ్చలేని కోరిక. ఈ కోరికను సంతృప్తి పరచడం, అతనిపై ప్రేమ వర్షం కురిపించే స్త్రీ అతనికి చాలా ముఖ్యం. తన భర్తకు ఎక్కడా లభించని మానసిక ఆనందాన్ని తనతో సమాగమం జరిపేటప్పుడు అందించాల్సిన బాధ్యత భార్యదే.



***విల్లు భంగిమ:*** కాళ్ళు సాగదీయడం, వెనక్కి వంగడం, ఒంటె, నిలబడి వంగడం ఇవన్నీ బాగా ప్రాక్టీసు చేస్తే ఇప్పుడు వివరించబోయే రతిభంగిమ సులభమవుతుంది. ముఖ్యంగా స్త్రీకి బలమైన నడుము కావాలి. అలాగే వెన్నుముక వెనుకవైపు కూడా రబ్బరులా సాగే స్వభావం అలవాటు కావాలి. అపుడే ఈ భంగిమలో చివరి దశ సాధ్యమవుతుంది.

1. స్త్రీ ముందుగా బోర్లా పడుకోవాలి. పురుషుడు తన రెండు కాళ్ళను ఆమె శరీరానికి ఇరువైపులా, ఎడం పెట్టి నుంచోవాలి. తర్వాత స్త్రీ తన కాళ్ళను విడదీసి, మోకాళ్ళ వద్ద పైకి మడచి, పాదాలను పైకప్పుకు తిన్నగా ఉంచాలి. పురుషుడు ఆమె పిరుదుల మీద కూర్చోవాలి. అప్పుడు స్త్రీ తన తుంటిని వెనక్కి నెట్టి ఉంచి వీపును పైకి ఎత్తాలి. పురుషుడు తన రెండు చేతులను ఆమె స్తనాల మీద వేసి ఆమెను పైకి ఎత్తుతున్నట్టుగా పట్టుకోవాలి. స్త్రీ నేల మీద తన మోచేతులను సమాంతరంగా ఆన్చి తన బరువును బ్యాలెన్స్ చేసుకోవాలి.



2. విల్లు భంగిమలో మాదిరిగా తన వెన్నుముకను వెనక్కి హరివిల్లులా వంచాలి. ఈ వంపు సరిసమానంగా ఉండటానికి తన చేతులు రెండింటినీ వెనక్కి జరిపి, పురుషుని వీపువైపు, పైకి లేవనెత్తిన తన పాదాలను పట్టుకోవాలి. పురుషుడు ఆమె భుజాలను పట్టుకుని ఆమె భంగిమకు సహకరించాలి. స్త్రీ విల్లులా వెనక్కి తిరిగి, తన ఛాతీని, మెడను వెలుపల వైపుకు తెరిచి ఉంచాలి. అందుకు వీలుగా తన తలను, పురుషుని ముఖాన్ని చూసే విధంగా పైకి పెట్టి ఉంచాలి.



3. ఇప్పుడు స్త్రీ తన పాదాలను వదిలేస్తుంది. అవి పురుషుని నడుం వద్ద ఆన్చి ఉంచుతుంది. తన రెండు చేతులను అతని తలను చుట్టి ఉంచి అతనిని తనకు దగ్గరగా లాక్కుంటుంది.



*ఒంటి:*

అంకిత భావం, ప్రేమ లేకుంటే మనిషి ఒక ఖాళీ డొల్లవంటివాడు. త్వరలోనే చితికిపోయి, నుసిగా మారి మట్టిలో కలిసిపోతాడు. ప్రేమ అతని స్వార్థ తత్వాన్ని, స్వలాభాపేక్షని ఆత్మ త్యాగంగా మారుస్తుంది. ప్రేమ విలువ తెలియనివాడు, ప్రేమ ఉనికిని గుర్తించనివాడు శూన్యం వంటివాడవు



తాడు. ఇతని హృదయం ఒక ఖాళీ ఇల్లు లాంటిది. ఈ ఇంటికి వచ్చిన అతిథికి నిరాశ ఎదురవుతుంది. అతనికి ఆనందాన్ని పంచి ఇచ్చేదేమీ కనపడకపోగా నిస్పృహతో వెనుతిరిగి వెళ్ళిపోతాడు.

## సమస్యలు సమాధానాలు

**సంభోగ సమయంలో, అంగ ప్రవేశం అయిన కొద్ది సేపటికి వీర్యం స్ఖలించడం జరుగుతోంది. దీనివల్ల రతిలో సంతృప్తి చెందడం లేదు. దీనికి పరిష్కారం ఏమిటి?**

– కె.ఎస్.రావు, అనంతపురం

పురుషుల్లో శీఘ్ర స్ఖలనం ఒక సామాన్యమైన సమస్య. సరిగ్గా ప్రాక్టీసు చేస్తే ఈ సమస్య లేకుండా చేసుకోవడం చాలా సులభం. ఇందుకు ప్రధానంగా పార్టనర్ సహకారం చాలా అవసరం. అర్థం చేసుకునే పార్టనర్ తోడ్పాటుతో దీనిని అధిగమించవచ్చు. బాల్య దశలో మూత్ర విసర్జన నియంత్రణను ఎలా అభ్యసించడం జరుగుతుందో ఇదీ అంతే. స్ఖలన నియంత్రణకు సాధించడానికి ఉపకరించే పద్ధతిని మొదట డా॥జేమ్స్ సిమాన్స్ కనుగొన్నాడు. రతి సలిపేటప్పుడు, తొలి స్ఖలన సంకేతం వెలువడగానే లైంగిక స్పందనలను నిలిపి వుంచాలి. యోనిలో అంగం రాపిడిని తగ్గించాలి. కొన్ని సెకన్ల వ్యవధిని ఇవ్వాలి. తిరిగి మైథునాన్ని కొనసాగించాలి. మళ్లా స్ఖలన ఫీల్ అవగానే స్పందనలను మరి కొన్ని సెకన్ల పాటు నిలిపివుంచాలి. కొన్నాళ్ళ పాటూ ఇలా చేయడం వల్ల స్ఖలనం కాకుండా ఎక్కువసేపు మైథునాన్ని సాగించడం అలవడ్తుంది. పార్టనర్ ప్రమేయం లేకుండా, ఏకాంతంగా హస్త ప్రయోగం చేసుకునే సమయంలో కూడా స్ఖలన నియంత్రణను ప్రాక్టీసు చేయవచ్చు. దీనిని స్టెప్ బై స్టెప్ ప్రోసెస్ అంటారు. డా॥ జెర్ని జిల్ బెర్గిల్ట్ అనే ఆయన దీనిని రూపొందించాడు. మూత్ర విసర్జనను ఆపి ఆపి చేయడం ద్వారా దీనిని సాధించవచ్చు. హస్త ప్రయోగం సమయంలో స్ఖలించే సమయానికి స్ఖలనం కాకుండా వుండేలా, మైథున కదలికలను పోలిన, హస్త మైథునాన్ని నిలిపి, స్ఖలనం ఆగిపోయిందనుకున్న తర్వాత మరికాస్సేపు, హస్త ప్రయోగాన్ని కొనసాగించడం చేయాలి. తొలి దశలో, స్ఖలనానికి ముందు ఇలా నియంత్రించడం, రెండు మూడు సార్లు చేయాలి. క్రమంగా ఇది అలవాటై శీఘ్ర స్ఖలనం కావల్సినంత వ్యవధి మేరకు సాధించడం సాధ్యపడుతుంది.

★★★

**నా వయసు 26 సు॥లు. పెళ్లయి నాలుగేళ్లయ్యింది. నా భర్త నన్ను బాగానే చూసుకుంటున్నాడు. మైథున సమయంలో అతనిలో ఏ లోపమూలేదు కాని, రతిక్రియ అంటే అరగంట లోపునే పూర్తిఅవుతుంది. నాకేమో మరికాస్సేపు రతి కొనసాగితే బాగుంటుందన్పిస్తుంది. ఆయనకు నా భావన తెలియటం లేదు. రతిని ఇలా తొందరగా ముగించడం, రతి ప్రక్రియలో కొత్తదనాన్ని చూపలేక పోవడం నాకు అసంతృప్తిని కల్గిస్తుందని ఆయనకు చెప్పడం ఎలాగో నాకు అర్థం కావడం లేదు. దీనికి పరిష్కారం వుందా..? లేక భరించడమేనా ?**

– ఎ.నాగమణి, గుడివాడ

పెరిగిన వాతావరణం, కుటుంబం, వైఖరులు అనేక అంశాలు ఒక వ్యక్తి లైంగికతను నిర్ధారిస్తాయి. ఇవి ఏ ఇద్దరిలోనూ ఒకే విధంగా వుండే అవకాశం లేదు. ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు. మీ విషయంలో మరికొంత కాలం పాటూ భరించక తప్పదు. ముందుగా మీకు కల్గుతున్న అసౌకర్యాన్ని మానసికంగా జయించేందుకు ప్రయత్నించండి. తర్వాత మీ వారితో మీ ఫీలింగ్స్ ను చెప్పడానికి యత్నించండి. అయితే చెప్పేటప్పుడు మీరు కొన్ని జాగ్రత్తలు పాటించాలి.మీ భర్తకు విషయం అర్థం కావల్సిన కోణంలో అర్థమైతే, మీ ఇద్దరి మధ్య సఖ్యత పెరుగుతుంది. ఆయనకు మీ ఫీలింగ్స్‌ను చెప్పడంలో మీకు సమస్యలు ఎదురైనట్లయితే సెక్సు కౌన్సిలర్‌ను సంప్రదించండి.

★★★

**నాకు పెళ్లయింది. రెండేళ్ల బాబు కూడా వున్నాడు. పెళ్లికి ముందు నాకు ఇతరులతో సంబంధాలు వుండేవి. ఐతే నా భార్యతో నేను మామూలుగానే సెక్సులో పాల్గొనడం జరిగింది. ఇపుడు నా సమస్య ఏమిటంటే, చాలా రోజుల తర్వాత నాకు ఇపుడు నా సహోద్యోగిని చూసినపుడల్లా ఆకర్షణకు లోనవుతున్నాను. నేను సహజంగానే ఆకట్టుకునే గుణం వున్న వ్యక్తిని కావడం వల్ల, చాలామంది నాతో స్నేహం చేయడానికి ఇష్ట పడుతుంటారు. నా సహోద్యోగి, నాతో లైంగిక సంబంధానికి సహకరిస్తే, నేను కొనసాగించవచ్చా?**

– ఎం.పవన్, కరీంనగర్

మీ లైంగిక ప్రవృత్తిని ద్విలింగ కాముకత అంటారు. అంటే బై సెక్సువల్ అన్నమాట. ఇది హానికరం కాక పోయినప్పటికి, దీని వల్ల మీరు కొన్ని సమస్యల్లో పడతారు. మీరు వివాహితులు కాబట్టి, మీ బిడ్డ భవిష్యత్తు చాలా ముఖ్యం. మీ భార్యతో మీకున్న అనుబంధం కూడా బాగా ఆలోచించాల్సిన విషయం. మీ ప్రవృత్తి ఆమెను షాక్‌కు గురిచేయవచ్చు. మన సమాజంలో స్వలింగ కాముకతను స్వాగతించే పరిస్థితులు ఎక్కువ. ఛీత్కరించుకునే వాళ్లే ఎక్కువ. ఫలితంగా మీరు మీ భార్యకు లైంగికంగానే కాదు, మానసికంగా కూడా దూరమయ్యే పరిస్థితిని మీరు కోరి తెచ్చుకున్న వారవుతారు. మీ ప్రవృత్తిని అవకాశంగా తీసుకుని మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేయడానికి కొందరు ప్రయత్నించే ప్రమాదం కూడా వుంది. మీరు సంబంధం ఏర్పరచుకునే వ్యక్తి కూడా దీనిని అసరాగా తీసుకుని మిమ్మల్ని ఇతర రకాలుగా ఇబ్బందులకు గురిచేయవచ్చు. అందు చేత మీరు ఆలోచనలను నియంత్రించుకోవడం మంచిది. మీ విషయంలో ద్విలింగకాముకత వుంది కాబట్టి, మీ భార్యతోనే సౌఖ్యాన్ని పొందటమే కాకుండా, మీ భార్యను కూడా ఆనందపర్చ వచ్చు. ఈ దిశగా ప్రయత్నించండి. అప్పటికీ ఆ ఆకర్షణ నుండి బయట పడలేకపోతే సెక్సాలజిస్టును లేదా సైకోథెరపిస్టును సంప్రదించండి.




**విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ**

ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీఘ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

**08051768266, 09708054912, 08986128295**

## తెలుసుకోండి'లా'

# తల్లి బాధ్యత కొడుకులదే...



నాకు నలుగురు కుమారులు. నలుగురు కుమార్తెలు. నా వయస్సు 65 సం॥లు. నా భర్త మరణించాడు. కొడుకులు, కూతుళ్ళు అందరి పెళ్ళిళ్ళూ అయిపోయాయి. అందరూ నా భర్త సంపాదన మొత్తం పంచుకోవాలని వేరు పడిపోయారు. ఇప్పుడు నా బాధ్యత ఎవరూ తీసుకోవడం లేదు. ఊళ్ళో పెద్దలు ఏమీ చెప్పడం లేదు. ఇప్పుడు నేను ఎలా బతకాలో తెలియడం లేదు. దీనికి పరిష్కారం చెప్పండి?

– జయమ్మ, వనపర్తి

అమ్మా! నీకు నీ కొడుకుల సంపాదనలో కొంత మనోవర్తి అడిగే అధికారం ఉంది. కనుక దగ్గరలోని ఒక న్యాయవాదిని కలిసి నీ కొడుకుల (నలుగురు) మీద మనోవర్తి కింద ఐపిసి 125 ప్రకారం గాని లేదా గృహ హింస మహిళల రక్షణ చట్టం 2005 కింద గాని కేసు పెట్టవచ్చు. ఇది నలుగురి మీద గాని లేక ఏ ఒక్కరి పైన గాని పెట్టవచ్చు. నీకు తిండి, బట్ట, నివాస గృహం, వైద్య సౌకర్యాలు తప్పని సరిగా కోర్టు ద్వారా రాబట్టుకొనే అధికారం చట్ట ప్రకారం ఉంది.

★★★

నాకు 1989లో వివాహం అయింది. నాకు ముగ్గురు కొడుకులు కలిగారు. 2008లో నా భార్య పక్కింటివానితో పరిచయమేర్పరచు కుంది. నాటి నుండి నన్ను, నా పిల్లలను మాన సికంగా, ఆర్థికంగా, అన్ని విధాలా ఇబ్బందులు పెడుతోంది. తర్వాత నా భార్య గర్భవతి అయింది. తాను పక్కింటి అబ్బాయిని ప్రేమించానని, అతన్ని వివాహం చేసుకున్నా నని బంధువులకు చెప్పింది. ఒక గుళ్ళో పూజారి సమక్షంలో పెళ్ళి జరిగిందని చెప్తోంది. తర్వాత చెప్పకుండా పక్కింటి అత నితో వెళ్ళిపోయింది. పిల్లలను నా దగ్గరే వది లిపోయారు. తర్వాత ఆయనకు ఇద్దరు పిల్లలు పుట్టారు. ఇప్పుడు నా పై వరకట్న కేసు, గృహ హింస కేసు, మనోవర్తి కోసం కేసులు పెట్టింది. దీనికి పరిష్కారం చెప్పండి.

– కృష్ణారావు, హైదరాబాద్

నీ భార్యకు పక్కింటి అబ్బాయితో వివాహేతర సంబంధం ఉన్నట్టు చెప్తున్నారు. కానీ మీ దగ్గర ఆధారాలు ఉన్నాయా? వివాహేతర సంబంధం ఉన్నట్టు చట్టానికి ఆధారాలు తప్ప నిసరిగా ఉండాలి. ఇవి లేకపోతే నీవు ఏమీ చేయలేవు. కనుక వెంటనే ఒక పోలీసు కేసు పెట్టండి. అప్పుడు పోలీసు వారు విచారణ జరిపి సాక్షాలతో విచారణ రిపోర్టు తయారు చేస్తారు. దీని ఆధారంతో నీ భార్యపై చర్య తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. లేక పోతే నీ భార్య పక్కింటి అబ్బాయిని గుళ్ళో వివాహం చేసుకుంది అన్నందున ఆ ఆలయ కమిటీ నుంచి లేఖ తీసుకోండి. అంతేకాక పక్కింటి అబ్బాయితో వివాహేతర సంబంధం కారణంగా కన్న పిల్లల పుట్టిన సర్టిఫికెట్ తీసు కోగలరు. అదే విధంగా మీ భార్య పక్కింటి అతనితో దిగిన ఫోటోల ఆధారంగా పోలీసు లకు ఫిర్యాదు చేస్తూ మీ దగ్గరలోని న్యాయ వాది ద్వారా కేసు పెట్టగలరు. వీటి ఆధారా లతో నీపై పెట్టిన కేసులు నిర్వీర్యం అయ్యి నీకు న్యాయం జరుగుతుంది.

★★★

నేను 1998వ సం॥లో ఒక అబ్బాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. నాది ఎస్సీ కులం, నా భర్త బ్రాహ్మణుడు. నాతో వివాహా న్ని నా భర్త తల్లిదండ్రులు వ్యతిరేకించారు. ఇందువల్ల మేమిద్దరం ఇంతకాలం పక్కనే కల దిండిలో నివాసం ఉంటూ ప్రైవేటు పనులు చేసుకొని బతుకుతున్నాము. మాకు ముగ్గురు పిల్లలు కలిగారు. ఇప్పుడు మా అత్తమామలు తమకు గల ఎనిమిది ఎకరాల పొలాన్ని అమ్ముతున్నారు. ఆ విషయంలో తన వాటా గురించి నా భర్త ప్రశ్నించగా, నీ భార్య ను, పిల్లలను వదిలి వస్తేనే భాగం ఇస్తాము లేక పోతే ఒక్క పైసా కూడా ఇవ్వం అని భయపెడు తున్నారు. దీనికి పరిష్కారం చెప్పండి.

– శ్రీదేవి, కృష్ణాజిల్లా

నీకు కులాంతర వివాహం చేసుకున్నంత మా త్రాన ఆస్తి మీకు రాకుండా పోదు. మీరిద్దరూ రిజిస్టర్డ్ వివాహం చేసుకున్నారా లేక గుళ్ళోనా అనే విషయం చెప్పలేదు. ఏది ఏమైనా నీవు నీ భర్త కలిసి దిగిన ఫోటోలు, పెళ్ళి కార్డు జాగ్ర త్తగా ఉంచుకోవాలి. ఇవి మీకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయి. అవి మాత్రమే ఆధారాలు కాగలవు. లేకపోతే సమస్యలు వస్తాయి. వాటి ఆధారంతో నీ భర్త ద్వారా నీకు దగ్గరలో గల న్యాయవాదిని కలిసి పార్టీ షన్ కోసం కోర్టులో కేసు వేయగలరు. తప్పక మీకు న్యాయం జరుగుతుంది. ■


జి. బాల బ్రహ్మాచారి

బి. కామ్ ఎల్.ఎల్.బి

సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్

ఫోన్: 9553908959, 9391163502




## శతమానం భవతి



మా చిన్నారి **డి. స్పందన** ఈ రోజు తన పుట్టిన రోజును జరుపుకుంటున్న శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని దీవిస్తూ...

**తల్లిదండ్రులు:** డి.స్వప్న– డి.బ్రహ్మాచారి,
అనూష (చెల్లి), హర్షిత్ కుమార్ (తమ్ముడు)
ఉప్పుగూడ, శివాజీనగర్, హైదరాబాదు.

మార్చి 24న తన పుట్టిన రోజును జరుపుకోబోతున్న మా బాబు చి॥ **హర్షిత్ కుమార్** కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవా లని ఆశీర్వదిస్తూ...

**అమ్మానాన్నలు:** డి. స్వప్న– డి.బ్రహ్మాచారి, **అక్కయ్యలు:** స్పందన, అనూష
ఉప్పుగూడ, శివాజీనగర్, హైదరాబాదు.



# జిహ్వా వహ్వా



కావలసిన పదార్థాలు

లివర్ - పావుకేజి
ఉప్పు- తగినంత
నూనె- 1 టేబుల్ స్పూన్
కారం- 3 చెంచాలు
అల్లంవెల్లుల్లి పేస్టు- 3 చెంచాలు
పసుపు - చిటికెడు
కొత్తిమీర - 1 కట్ట

## చికెన్ లివర్ ఫ్రై

తయారు చేసే విధానం

లివర్‌ను శుభ్రంగా కడుక్కుని. ఒక గిన్నెలో వేసి కొద్దిగా ఉప్పు, పసుపు వేసి బాగా మగ్గనివ్వాలి. మగ్గుతుండగా నీళ్ళు వస్తాయి అవన్నీ ఆవిరి అయిపోయాక అల్లంవెల్లుల్లి పేస్టు, నూనె వేసి బాగా ఎర్రగా వేయించి, దించుకునే ముందు కొత్తిమీర వేసుకొని దించుకోవాలి.

## కొబ్బరి పచ్చిశనగపప్పు కూర

కావలసిన పదార్థాలు

కొబ్బరికాయ -1
పచ్చిశనగపప్పు - పావుకిలో
కారం - 3 చెంచాలు
ఉప్పు - సరిపడా
నూనె - 2 చెంచాలు
జీలకర్ర - 1టీస్పూన్
ఆవాలు - 1 టీ స్పూన్
మినపపప్పు - 1 టీ స్పూన్
ఎండుమిర్చి- 4
వెల్లుల్లి రెబ్బలు - 4
కరివేపాకు - 2 రెబ్బలు



తయారు చేసే విధానం

కొబ్బరిని మిక్సీలో వేసుకొని మెత్తగా చేసుకోవాలి. ఆ తర్వాత శనగపప్పును ముందుగా కుక్కర్‌లో కొద్దిగా ఉడక బెట్టుకోవాలి. నూనె బాగా మరిగిన తర్వాత పోపు తాలింపు వేసి ఉడికిన శనగపప్పు వేసి వేయించి తర్వాత కొబ్బరి పొడి వేసి నూనెలో వేగుతుండగా ఉప్పు, పసుపు, కారం వేసి బాగా వేగిన తర్వాత దించుకోవాలి.



## చికెన్ లివర్ టిక్కా

కావలసిన పదార్థాలు

లివర్ - పావుకేజి
ఉప్పు- తగినంత
నూనె- 1 టేబుల్ స్పూన్
అల్లంవెల్లుల్లి పేస్టు - 3 చెంచాలు
పసుపు - చిటికెడు
కారం- 3 చెంచాలు
ధనియాలపొడి- 2 చెంచాలు
ఉల్లిపాయలు - 2
పచ్చిమిర్చి - 3
కొత్తిమీర - 1కట్ట
గరంమసాలా- 2 టీస్పూన్లు (దాల్చిన చెక్క, యాలుకులు, లవంగాలు ముందుగా పొడి చేసుకొని పెట్టుకోవాలి.)

తయారు చేసే విధానం

లివర్‌ను శుభ్రపరుచుకొని సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్టు, ఉప్పు, పసుపు, కారం, ధనియాలపొడి ఒక చిన్న గ్లాసు నీళ్ళు పోసి నీళ్ళు అన్నీ ఇంకి పోయే వరకు బాగా ఉడకనివ్వాలి. ఒక బాండీలో నూనె పోసి బాగా మరిగిన తర్వాత ఈ ఉడికిన లివర్‌ను అందులో వేసి ఎర్రగా వేగిన తర్వాత, గరంమసాలా వేసి ఐదు నిముషాలు ఉడికించి దించుకునే ముందు కొత్తిమీర వేసుకొని దించుకోవాలి. వేడి వేడి లివర్ టిక్కా రెడీ.

## గోల్డెన్ మంచూరియా

కావలసిన పదార్థాలు

క్యాలీఫ్లవర్ - 1
ఉప్పు - తగినంత
పసుపు - చిటికెడు
ఉల్లిపాయలు- 3
పచ్చిమిర్చి- 8
కారం- 5 చెంచాలు
నూనె- 2 టేబుల్ స్పూన్లు
ధనియాల పొడి - 1 చెంచా
మిఠాయి రంగు - 1 టీ స్పూన్

తయారు చేసే విధానం

క్యాలీఫ్లవర్‌ను సన్నగా తరిగి కొద్దిగా ఉప్పు, పసుపు ఒక చిన్న గ్లాసు నీళ్ళు పోసి బాగా మెత్తగా మగ్గనివ్వాలి. నీళ్ళలో కొద్దిగా మిఠాయిరంగు వేసుకోవాలి (ఆరంజ్ కలర్). చల్లారిన తర్వాత దాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసుకొని నూనెలో ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేసి వేగుతుండగా ఈ ఉండలు కూడా వేసుకొని కారం ధనియాల పొడి వేసి బాగా నూనెలో వేగనివ్వాలి. ఉప్పు చూసుకొని వేసుకోవాలి. కొత్తిమీర వేసుకొని దించుకుని తినేముందు పైన ఉల్లిపాయ ముక్కలు చల్లుకుని తింటే బావుంటుంది.






# కళాఖండం

సాషస్మ్రిరోన్ తల్లికి ఒక్కడే కొడుకు. 'స్టాక్ ఎక్స్ఛేంజ్ న్యూస్' పత్రిక 223వ సంచికలో పాకెట్ చుట్టేడు. దాన్ని చంకలో పెట్టుకుని, వంకర ముఖంతో డాక్టర్ కోష్లెకోవ్ సర్జరీకి వెళ్ళాడు.

'హేయ్! నువ్వా! ఎలా ఉంది మనకి? బాగానే ఉందనుకుంటా' అని సాషని పలకరించాడు డాక్టర్గారు.

సాష కళ్ళు సగం మూసుకున్నాడు. గుండె మీద చెయ్యి పెట్టుకుని ఆవేశంగా మొదలుపెట్టాడు.





'డాక్టర్గారూ, అమ్మ మిమ్మల్ని మరీ మరీ అడిగినట్టు చెప్పమంది. మీ రు ణం ఎలా తీర్చుకోవాలో తెలియదంది.. నేనొఖ్ఖణ్ణే కదా ఆవిడకి కొడుకుని... నాకొచ్చిన అంత గడ్డ జబ్బుని మీరు నయం చేశారు... మీ రుణం ఎలా తీర్చుకోవాలో నాగ్గాని, అమ్మకి గాని తెలియడం లేదు' అన్నాడు.

'దాన్దేముందోయ్, నా బదులు ఎవరున్నా అలానే చేస్తారు. నేనూ అంతే చేశాను' అన్నాడు డాక్టరుగారు పొంగిపోతూ.

'మా అమ్మకి నేనొఖ్ఖణ్ణే కొడుకునండి... మేము పేదవాళ్ళం, మీరు పడ్డ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇచ్చుకోలేని వాళ్ళం.. అందుకు సిగ్గేస్తోంది కూడానూ.. నేనేమో ఆవిడకి ఒక్క గానొక్క కొడుకుని.. అమ్మా.. నేనూ ఏదో ఉడతాభక్తిగా సమర్పించుకుంటున్న దీన్ని మీరు స్వీకరించాలి... చిన్న వస్తువేననుకోండి... కాని చాలా సులువైంది, కంచుతో చేసింది, పురాతనమైంది.. మామూలుగా దొరకని కళాఖండం.'

'అబ్బెబ్బె, ఎందుకయ్యా?' అని డాక్టరుగారు మొహమాటంగా అన్నాడు.

'అమ్మమ్మ! మీరలా అనకూడదు. వద్దనకండి' అని పాకెట్ విప్పుతూ సాష నోటికి కళ్ళెం వేశాడు. 'మీరు వద్దంటే నాకు కష్టం కలుగుతుంది. అమ్మ కూడా నొచ్చుకుంటుంది.. ఇది చాలా బాగుంటుందండి.. పాతకాలపు కంచుది.. మా నాన్నగారు పోతూ పోతూ దీన్ని మిగిల్చిపోయారు. ఆయన మధుర స్మృతిగా దీన్ని దాచుకున్నాం.. మా నాన్న పాతకాలపు కంచు వస్తువుల వ్యాపారం చేసేవారు. కొంటూ ఉండేవారు. అమ్ముతూ ఉండేవారు. పాతకాలపు వస్తువుల్ని సేకరించే వాళ్ళు కొనుక్కునేవాళ్ళు.. ఇప్పుడు అమ్మా నేనూ ఆ వ్యాపారమే చూసుకుంటున్నాం...'

అలా వాగుతూనే సాష పాకెట్ విప్పేడు. ఓ వస్తువుని తీసి ఎంతో వినయంగా బల్లమీద పెట్టేడు. అది పాతకాలపు కంచు కొవ్వొత్తుల సెమ్మె. చక్కగా కళాత్మకంగా ఉంది. దానిమీద దేవతా వస్త్రాలతో చెక్కిన రెండు ఆడబొమ్మలున్నాయి. అవి యే భంగిమల్లో ఉన్నాయో వర్ణించేందుకు తగ్గ ధైర్యమూ నాకు లేదు. అలా వర్ణించేందుకు తగ్గ అభిరుచి లేదు. ఆ బొమ్మలు వగలు పొలకబోస్తు న్నట్లు మందహాసం చేస్తున్నాయి. దిమ్మ మీద నుంచి దూకేసి గదిలో అల్లరి, తాగుడు, మజా ప్రేరేపించడానికి సిద్ధంగా ఉన్నట్టు కనుపిస్తున్నాయి. ఆ మజాలెలాంటివో ఊహింకోవడం కూడా పాఠకునికి అసభ్యంగా ఉంటుంది. కొవ్వొత్తి సెమ్మెని పట్టు విడవకుండా నిలబెట్టి ఉంచాలన్న నిర్బంధం వల్ల మాత్రమే అవి తమ చోటుల్లో స్థిరంగా ఉన్నట్టు కనిపించాయి.

డాక్టరుగారు ఆ కానుకని చూసి చెవి గీరుకున్నాడు. హుస్సురన్నాడు. యేమీ తోచనట్టు ముక్కు చీదుకున్నాడు.

'ఊ నిజానికి ఇది చాలా బాగా ఉంది. కాని.. ఎలా దీన్ని.... ఇది.. అంత బాగా ఉండదు.. అంటే కాస్తయినా గుడ్డముక్కలేదు. ఎలా చెప్పాలో ఏమిటో...' అని గొణిగేడు.

'అంటేనండి?'

'ఊం ఏం చెప్పను. అరిషడ్వర్గం పట్టి పీడించినా ఇంత దిగజారుడు ఉండదు. ఇంతటి అటవికమైన దాన్ని ఈ బల్లమీద పెట్టుకుం టే ఇంటి కంతా పాపం చుట్టకుంటుంది.'

'కళని మీరు ఎంత విచిత్రంగా చూస్తారు డాక్టరుగారూ!' అన్నాడు సాష నొచ్చుకుంటున్నట్టు. 'ఇదో కళాఖండం. మీరే చూడండి. ఎంత అందం, ఏం సొగసు! మీ మనసు ఆరాధనతో పొర్లి పులకరిస్తుంది. ఆర్ద్రతతో మీ కంఠం రుద్ధమైపోతుంది. ఇలాంటి సౌందర్యం చూసి మీరు ఐహికమైన వాటన్నిటినీ మరచిపోతారు. ఇదుగో చూడండి, ఏం హొ యలు, ఏం శోభ, ఏం భంగిమ!'

'అదంతా నాకు తెలుసులేవోయ్. కాని నాకు సంసారం ఉంది. మా ఇంట్లో చిన్న పిల్లలున్నారు. మా ఇంటికి ఆడవాళ్ళు వస్తుంటారు' అన్నాడు డాక్టరుగారు.

'సరే, మీరా బాపతు మూక దృష్టి నుంచి చూస్తే వేరే కనిపించవచ్చు లెండి.. కాని డాక్టరుగారూ, మీరూ ఆ బాపతు వాళ్లతో ఉంటే ఎలా? మీరలా ఉండకూడదు. మీరు దీన్ని వద్దంటే నేనూ, మా అమ్మా కష్టపెట్టుకుం టాం. ఆవిడకి నేనొఖ్ఖణ్ణే కొడుకుని...మీరు నాకు ప్రాణదానం చేశారు... మా దగ్గరున్న అతివిలువైన దాన్ని మీకిస్తున్నాం... దీనికి జత ఇంకొకటుండేది, అది లేకుండా పోయిందే మీకివ్వడానికని నాకు బాధగా ఉంది..'

'సర్లే, అమ్మగార్ని అడిగానని చెప్పు. కాని నువ్వే ఆలోచిం చు, మా యిం ట్లో చిన్న పిల్లలున్నారు, ఆడాళ్ళు మా యింటికి వస్తూ ఉంటారు. హుమ్, సరే ఉండనీ! నేనెంత చెప్పినా నీకర్థం కాదు.'

'ఇందులో అర్థంకావడానికేముందండీ! ఈ సెమ్మెని ఇక్కడ ఉంచండి. ఈ పూలకుండీ పక్కన. ఖర్మ, దీని జత లేకుండా పోయింది! ఏం చెయ్యం? సరే డాక్టరుగారూ! మరి ఉంటా' అన్నాడు సాష పొంగిపోతూ.

సాష వెళ్ళిపోయేక డాక్టరుగారు చాలాసేపు ఏం తోచక చెవి గీరుకుంటూ ఆ సెమ్మెని చూస్తూ ఉండిపోయాడు.

'అది అద్భుతంగానే ఉంది, కాదనలేం. దీన్ని విసిరిపారెయ్యడం బాగోదు.. అలా అని ఉంచుకోవడమూ కుదరదు... అబ్బ.. ఏం చిక్కొచ్చిందీ! కాని దీన్ని ఎవరికి కానుకగా ఇవ్వాలబ్బా?' అని ఆలోచించాడు.

చాలాసేపు తర్కించుకున్నాక ఆయనకి ఉఖోవ్ గుర్తుకొచ్చాడు. ఉఖోవ్ ఆయనకి

మంచి మిత్రుడు, వకీలు. తన వ్యవహారాలు కొన్ని చూసిపెట్టేందుకు ఉఖోవ్‌కు ఏదైనా ముట్టచెప్పాల్సి ఉంది కూడాను.

'మంచి ఊహ తట్టింది. స్నేహితుడు కాబట్టి డబ్బు ఇస్తే అతను తీసుకోడు. ఏదో ఇలా వస్తు రూపేణా ముట్టచెపితే బాగుంటుంది. ఈ దరిద్రపు గొట్టు సెమ్మెను తీసుకెళ్ళి ఇచ్చేస్తాను. అతనికా పెళ్ళీ పెటాకులూ లేవు. మనిషి కూడా రంగేళీ రకమే' అనుకున్నాడు డాక్టరుగారు. దాన్ని తీసికెళ్ళి ఉఖోవ్‌కు ఇచ్చెయ్యాలని నిర్ణయించుకున్నాడు.

ఇక మీన మేషాలు లెక్క పెట్టకుండా కోటు తొడుక్కొని సెమ్మె తీసుకుని ఉఖోవ్ దగ్గరకి బయలుదేరాడు.

ఉఖోవ్ ఇంట్లోనే ఉన్నాడు.

'ఏమయ్యా! బాగున్నావా?' అంటూ డాక్టరుగారు అతన్ని పలకరించాడు. 'నిన్ను చూద్దామని వచ్చేను.. నా వ్యవహారాలు చూసి పెట్టావు. నీ పుణ్యమా అని.. డబ్బిస్తే తీసుకోవని తెలుసు, అంచేత కనీసం దీన్నైనా తీసుకో... యేదో స్వల్పమైందేననుకో. అయితేనేం, అద్భుతమైన కళాఖండం' అన్నాడు డాక్టర్.

ఆ సెమ్మెను చూడగానే వకీలుకి వెర్రెత్తిపోయింది.

'బ్రహ్మాండం! అసలు ఎలాంటి ఊహ ఎవళ్ళకి తట్టిందయ్యా! అద్భుతం! దివ్యంగా ఉంది! ఎక్కడ సంపాదించావయ్యా ఇంత అద్భుతమైనదాన్ని?' అంటూ వకీలు నవ్వేడు.

ఆ వెర్రి సంతోషం తగ్గేక వకీలు, ఎవళ్ళన్నా వస్తున్నారేమోనని జంకుతూ గుమ్మం కేసి చూశాడు.

'కాని డాక్టరూ, దీన్ని నువ్వే ఉంచేసుకో. ఇది నాకొద్దు..' అన్నాడు.

'ఏం? ఎందుకొద్దు?' అని డాక్టరు కంగారుగా అడిగేడు.

'అహఁ యేం లేదు.. మా అమ్మ అస్తమానమూ ఇక్కడికి వస్తూ ఉంటుంది. అదీగాక నా క్లయింట్లు వస్తుంటారు.. ఇలాంటిది నా దగ్గర ఉండగా మా పనివాళ్ళు చూస్తే బాగుండదు.'

'అహహఁ! ఆ మాట అనకు! వద్దు అనే మాటే రానివ్వకు. వద్దనడం నీకు భావ్యం కాదు. ఇది కళాఖండం! ఏం విన్యాసం, ఏం భంగిమ! చూడు! ఇక మరోమాట వినను! నన్ను చిన్నబుచ్చాలనుకుంటే సరే' అని డాక్టరు మొత్తుకున్నాడు.

'ఆ బొమ్మల ఒంటిమీద ఓ పిసరు గుడ్డ ముక్కైనా ఏడిస్తే బాగుణ్ను! ఏదీ, ఒక్క పిసరున్నా బాగుణ్ను! కనీసం ఆ కాస్త మేరాకప్పి నా...'

కాని డాక్టరుగారు వినిపించుకోకుండా, సెమ్మెని అక్కడ పెట్టి గుమ్మంలోంచి దూకేశాడు. 'హమ్మయ్య! దీని పీడా వదిలిందిరా' అనుకుంటూ ఇంటికి వెళ్ళాడు. వకీలు సెమ్మెని పరీక్షగా చూస్తూ కూచున్నాడు. వేళ్ళతో దాన్ని తడిమేడు. 'ఏం చెయ్యాలిరా దీన్ని' అనుకుంటూ డాక్టరుగారిలాగా చాలా సేపు బుర్రగోక్కున్నాడు.

'చూడ్డానికి అందంగానే ఉంది. దీన్ని అవతల పారెయ్యడం తప్పే, కాని ఇంట్లో ఉంచుకోవడం ఇంకా తప్పు. ఎవళ్ళకైనా ఇచ్చి పారెయ్యడమంత ఉత్తమం లేదు... ఆఁ ఇవాళ సాయంత్రమే కామెడియన్ సాష్‌కిన్‌కు ఇచ్చేస్తాను. వాడూ తుంటరే, ఇలాంటి బొమ్మలంటే మోజు పడతాడు. అదీగాక, ఇవాళ ఏదో బెనిఫిట్ షో కూడా ఇస్తున్నాడు..' అనుకున్నాడు.

అనుకున్నట్టే చేశాడు వకీలు. ఆ సెమ్మెను జాగ్రత్తగా పేక్ చేసి సాయంత్రం కామెడియన్ సాష్‌కిన్‌కి ఇచ్చేడు. ఇక ఆ సాయంత్రమంతా ఆ బొమ్మని చూసి కళ్ళు తరింపచేసుకోవాలనుకున్న జనంతో కామెడియన్ డ్రస్సింగ్ రూం కిక్కిరిసిపోయింది. ఆహా, ఓహో అనే మెచ్చికోళ్ళకి విరామం లేకపోయింది. గుర్రపు సకిలింపుల్లాంటి నవ్వులతో గది మార్మోగింది. ఏ నటీమణి అయినా గుమ్మం దగ్గరకొచ్చి 'లోపలికి రావచ్చా' అని అడిగితే, ఆ కామెడియన్ బొంగురు గొంతుతతో 'అహహఁ వద్దు, నేను బట్టలు మార్చుకుంటున్నాన'ని చెప్పేడు.

ప్రదర్శన అయిన తర్వాత 'ఏం ఖర్మొచ్చి పడిందిరా' అని కామెడియన్ మొత్తుకున్నాడు.

'ఈ కుళ్ళును ఏం చేసుకోను? నేనేమో మర్యాదస్తుల కొంపలో ఉంటున్నాను. నన్ను చూడ్డానికి నటీమణులు వస్తూ ఉంటారు. ఏ సొరుగులోనన్నా దాద్దామన్నా ఇది ఫోటోగ్రాఫ్ లాంటిది కాదాయిరి!' అని ఆలోచనలో పడ్డాడు.

'అంత బెంగెట్టుకుపోతారేమిటండీ, అమ్మిపారేస్తే పోయేదానికి!' అని మేకప్‌మన్ సలహా ఇచ్చాడు. 'ఇక్కడికి దగ్గర్లోనే ఓ ముసలావిడ ఉంది. ఇలాంటి పాతకాలం వస్తువుల వ్యాపారం చేస్తూ ఉంటుంది. వాటిని కొంటూ ఉంటుంది. అమ్ముతూ ఉంటుంది. అక్కడికి వెళ్ళి స్మిర్నోవా అని అడిగితే ఎవళ్ళన్నా చెప్తారు' అని చెప్పాడు.

కామెడియన్ ఆ సలహా పాటించాడు.

కొన్ని రోజుల తర్వాత డాక్టర్‌గారు నుదుటి మీద వేలుపెట్టుకుని ఆలోచించుకుంటూ సర్జరీ గదిలో కూర్చున్నాడు. ఆయన పైత్యరసం గురించి ఆలోచిస్తున్నాడు. అంతట్లోకి గుమ్మం తలుపు తెరుచుకుంది. సాషస్మిరోవ్ దూసుకుంటూ లోపలికి వచ్చాడు. అతడు సంతోషంగా ఉన్నాడు. నిజానికి వెలిగిపోతున్నాడు. ఆపాదమస్తకం ఉల్లాసం వెల్లివిరుస్తోంది... న్యూస్ పేపర్‌లో చుట్టిన పొట్లం ఏదో చేత్తో పట్టుకున్నాడు.

'డాక్టర్‌గారూ! అన్నాడు ఆయాసంతో వగరుస్తూ. నా సంతోషం ఏం చెప్పమంటారు? ఎంత అదృష్టవంతులు మీరు! మీకిచ్చిన సెమ్మె జతది లేదని బాధపడ్డాం. అది దొరికింది. మా అదృష్టం. అమ్మ ఎంత సంబరపడిందో... నేను ఆవిడకి ఒక్కణ్ణే కొడుకుని కదండీ.. మీరు నాకు ప్రాణదానం చేశారు...'

అంటూ సాష కృతజ్ఞతాభావంతో నిలువెల్లా వణికిపోతూ ఆ సెమ్మెని బల్లమీద డాక్టరుగారి ముందు పెట్టాడు. డాక్టరు 'ఆఁ' అని నోరు తెరిచి ఏదో చెప్పబోయేడు, కాని ఏ ధ్వనీ పెగల్లేదు. ఆయనకి మాట పడిపోయింది.

(1886)

*20 పేజీ తరువాయి*

ఫోన్ చేసి నన్ను వేధించేవాడి సంగతేం చేశారని అడిగాడు. రాణా రైటర్‌కు కోపంతో బదులిచ్చాడు. మీ ఎదురింటిలో ఒకామెను చంపిందెవరో తెలియక మేమంతా ఛస్తుంటే నువ్వేంటయ్యా పనికిమాలిన కేసు కోసం ఆరాలు తీస్తావు. ఒక వారం పదిరోజుల వరకు ఫోన్ చేయకు అని విసురుగా ఫోన్ పెట్టేసాడు.

హత్యకు సంబంధించిన రిపోర్టు ఇనస్పెక్టర్ ముందుకు వచ్చింది. హంతకుడు సంబంధించిన వేలిముద్రలు, హత్యాయుధం దొరకలేదు. తలపట్టుకొని ఆలోచిస్తుండగా గోపాలం గుర్తు వచ్చాడు. వెంటనే అతడిని పిలిపించాడు. వస్తూనే నన్ను వేధించినవాడిని పట్టుకొని చెమ్డాలు ఒలిచారా? ఆత్రంగా అడిగాడు.

'వాడిని పట్టుకున్నాం. నీ ముందు పెడతాం. నువ్వు రాత్రి 12 తర్వాత మేల్కొని ఉంటావు. నీ ఇంటి ముందు ఒక హత్య జరిగింది. నువ్వు కళ్ళారా చూసావు. ఎవరు ఎందుకు చంపారో నువ్వు చెబితే నిన్ను వేధించినవాడిని నేను చూపిస్తాను' అని చెప్పి కళ్ళల్లోకి తీక్షణంగా చూశాడు ఇనస్పెక్టర్.

గోపాలం తటపటాయించినా వేధించిన వాడి గురించి తెలుసుకోవాలని తను చూసింది చెప్పాడు. 'ఆ చంపింది ఎవరో కాదు. చంపబడిన మంజరి భర్త రాజ్. వారిద్దరి మధ్య ఎప్పటి నుంచో డైవర్స్ కేసు నడుస్తోంది. ఆవిడకు ఆస్తులు ఇవ్వకుండా ఎగేసేందుకు ఆమెను చంపాడు.'

'నీకు ఉత్తరం రాసింది ఎవరో కాదు మంజరే. నీకు ఫోన్ చేసింది ఆమె కాదు. నువ్వు అసలే మానసిక రోగివి. చీటికిమాటికి తలుపు తెరిచి చూస్తూ ఆమెకు కాపలాకుక్కలా ఎంతో రక్షణ ఇచ్చావు. అయినా రాజ్ అనుకున్నట్టే ఒంటరిగా ఉంటున్న ఆమెను చంపేసి నీ కళ్ళల్లో పడ్డాడు' అని ఇనస్పెక్టర్ నవ్వాడు.

– యర్నాగుల సుధాకరరావు
*సెల్: 9985265313*

# సంఖ్యాలజీ

మా అమ్మాయి పేరు ఓ. SINDHOORI పుట్టిన దేది 10-4-1987. ఆరోగ్యం సరిగా లేదు. అందువల్ల చదువు సరిగా సాగడం లేదు. ఇంటి పట్టునే ఉంటున్నది. దయచేసి మార్పు సూచించగలరు.

– వనజ, ఖమ్మం

మీ అమ్మాయి పేరులో దురదృష్ట సంఖ్య ఉన్నందున అలాంటి అవాంతరాలు ఎదురవుతున్నాయి. ఆ పేరును స్వల్ప మార్పుతో అని వాడుకున్నట్లయితే... అంతా శుభమే జరుగుతుంది. మార్చుకున్న పేరును రోజుకు 53 పర్యాయాల చొప్పున 53 రోజులపాటు రాయడం మరిచిపోవద్దు. అలా 5 కోర్సులు రాయాలి.

**అదృష్ట సంఖ్యలు:** 3, 8, 9
**అదృష్ట తేదీలు:** 3, 8, 9, 12, 17, 18, 21, 26, 27, 30
**అదృష్ట రంగులు:** నీలం, నలుపు, ఎరుపు, పసుపు
**అదృష్ట రత్నం:** నీలం (రెండు క్యారెట్లు, బంగారంతో కుడిచేతి మధ్యవేలికి ధరించాలి)

★★★

నా పేరు K.N.NAYUDU / NAIDU. అందరూ నాయుడూ అని పిలుస్తారు. చిన్నప్పటి నుండి నా ఆరోగ్యం బాగుండడం లేదు. ఎంతోమంది డాక్టర్లను కలిశాను. మందులు వాడాను. అయినా ప్రయోజనం కనిపించ లేదు. నా ఆరోగ్యం బాగుపడుతుందా... నేను మామూలు మనిషినవుతానా?

– కె.కె.నాయుడు, నెల్లూరు

నాయుడ అనే పేరులో దురదృష్ట సంఖ్య ఉన్నది. అది మీ ఆరోగ్యం పై చెడు ప్రభావాన్ని చూపుతోంది. మీ పేరును K.N.NAYYADU అని మార్చుకొని ప్రతిరోజు 23 సార్లు, 23 రోజులపాటు రాయండి. 5 కోర్సులు పూర్తి చేయండి. పరిపూర్ణ ఆరోగ్యవంతులవుతారు.

**అదృష్ట సంఖ్యలు:** 1, 5, 7, 9
**అదృష్ట రత్నం:** 3 క్యారెట్ల వైఢూర్యం (క్యాట్స్ ఐ)ని బంగారం లేదా వెండి ఉంగరంలో పొదిగి, కుడిచేతి ఉంగరం వేలికి ధరించండి.

★★★

JAPAN ఎప్పుడూ ప్రకృతి వైపరీత్యాలతో సతమతమవుతోంది కదా. న్యూమరాలజీ ప్రకారం ఏదైనా కారణం ఉందా?

– ఎం. నారాయణమూర్తి, విజయవాడ

JAPANలో 16వ నెంబర్ ఉన్నది. సంఖ్యాశాస్త్ర ప్రకారం దీనిని బ్లాస్టింగ్ నెంబర్ (విధ్వంసకర సంఖ్య) అంటారు. ఇలా 16వ నెంబర్ వచ్చిన ఏ వ్యక్తులు గాని, సంస్థలు గాని, పార్టీలు గాని మనుగడ సాధించ లేవు. ఈ నెంబర్‌ను 'రిలేషన్‌షిప్ ఫెయిల్యూర్ నెంబర్' అని, 'డెత్ నెంబర్' అని కూడా అంటారు. స్వల్ప మార్పుతో JHAPAN అని మార్చుకున్నట్లయితే ఆ దేశం ప్రకృతి వైపరీత్యాలనుండి బయటపడడమే కాకుండా మరింత అభివృద్ధి చెందుతుంది. లేదంటే... ఎంత అభివృద్ధి సాధించినా ఇలాంటి ప్రమాదాల వల్ల సతమతమవుతూనే ఉంటుంది.

★★★

నా పూర్తిపేరు KAVALI SADANANDAM పుట్టినతేది 20-8-1974. SADI అని కూడా పిలుస్తారు. ఎంత సంపాదించినా ఖర్చయిపోతోంది. ఎప్పుడు ఆర్థిక ఇబ్బందులే.

– సదానందం, హైదారాబాద్

SADI అని పిలిపించుకోవద్దు. నాలుగక్షరాలు గల పేర్లు దురదృష్టాన్ని సూచిస్తాయి. ఇక మీ పూర్తి పేరు విషయానికి వస్తే... పేరు ముందు ఒక Sను అదనంగా చేర్చుకొని SSADANANDAMగా వాడుకోండి. అంతా మంచే జరుగుతుంది. ఈ పేరును రోజుకు 32 సార్లు, 32 రోజుల పాటు రాయండి. అలా 5 కోర్సులు పూర్తి చేయండి.

**అదృష్ట సంఖ్యలు:** 1, 2, 5
**అదృష్ట తేదీలు:** 1, 2, 5, 10, 11, 14, 19, 20, 23, 28, 29, 23
**అదృష్ట రంగులు:** పసుపు, గోధుమ, సిమెంట్
**అదృష్ట రత్నం:** మూన్‌స్టోన్ (3 క్యారెట్లు, బంగారం లేదా వెండిలో కుడిచేతి చూపుడు వేలికి ధరించాలి)

★★★

చదువు సరిగా సాగడంలేదు. మధ్యలో పడుతూ మళ్లీ నడుస్తూ... ఇలా చాలా పాట్లు పడుతున్నాను. ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంటున్నాను.

– పులిగోరు సంపత్

మీ పేరులో 'ఎవరిమాటా వినదు' నెంబర్ ఉన్నది. ఆ బ్యాడ్ లక్ నెంబర్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చదువులో కూడా గ్యాప్ వస్తోంది. మీ పేరును SAMMPATH అని మార్చుకొని ప్రతిరోజు 30 సార్లు, 30 రోజులు రాసి పది కోర్సులు పూర్తి చేయండి.

**అదృష్ట సంఖ్యలు:** 1, 3, 8
**అదృష్ట తేదీలు:** 1, 3, 8, 10, 12, 17, 19, 21, 26, 28, 30
**అదృష్ట రంగులు:** సిమెంట్, పసుపు, నీలం
**అదృష్ట రత్నం:** అమెథిస్ట్ (3 క్యారెట్లు, బంగారం లేదా వెండిలో... కుడిచేతి ఉంగరం వేలికి ధరించాలి.



## పురుచ్చితలైవికి పునర్వైభవం...

తమిళనాడు రాష్ట్ర రాజకీయాల్లో గత పాతికేళ్ళుగా కీలక పాత్ర పోషిస్తున్న జయలలిత..చరిష్మా తమిళనాట అంతా ఇంతా కాదు. సినీనటిగా అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆమె రాజకీయ రంగంలో కూడా ఎదురులేకుండా దూసుకుపోతున్నారు. 1991లో తొలిసారి ముఖ్య మంత్రి పీఠం అధిష్టించిన నాటినుండి ఆమె రాజకీయ తెర పై మరింత రాటుదేలారు. పదవిలో ఉన్నా.. లేకపోయినా.. జయలలితకు తమిళనాట ప్రజాదరణలో మాత్రం లోటు ఉండదు. 1991 ఇప్పటివరకు 3 సార్లు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన ఏకైక మహిళా నేతగా జయలలిత చరిత్ర సృష్టించింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈసారి పురుచ్చితలైవి 'సంఖ్యాబలాన్ని' ఓసారి పరిశీలిస్తే...

జయలలిత అసలు పేరు JAYALALITHA JAYARAM అయితే J.JAYALALITHA గానే ఎక్కువగా ప్రచారంలో ఉంది. తమిళనాడు తొలిసారి ముఖ్యమంత్రి అయిన సందర్భంలో జయలలిత పేరది. అయితే నాలుగేళ్ళ తరువాత ఉన్నట్లుండి ఒక అక్షరాన్ని తొలిగించి JAYALALITHA గా వాడడం ప్రారంభించారు. దీంతో ఆ తరువాతి ఎన్నికల్లో కరుణానిధి చేతిలో పరాజయం పాలయ్యారు. అయితే 2001లో వారి పేరులో అదనంగా ఆ అక్షరాన్ని వాడమని సూచించిన మేరకు ఆవిడ అలాగే వాడడం మూలంగా మళ్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. స్పెల్లింగ్ మార్చిన పిదప JAYALALITHAA అనే పేరులో 23 వ నెంబర్ వస్తోంది. దీనిని స్టార్ నెంబర్ అంటారు. ఈ స్టార్ నెంబర్ ప్రభావం వల్ల 2006 ఎన్నికల్లో ఆవిడ ఓడిపోయినప్పటికీ... ప్రజల్లో ఆదరణ తగ్గలేదు. ముఖ్యమంత్రి హోదాకు సమాన ప్రజాదరణను అనుభవించారు. ఇప్పుడు వాడుతున్న పేరుతోనే జయలలిత మరోసారి విజయం సాధించే అవకాశం ఉంది.

Flat No.G3, Tulip Gardens, Plot No. 32C, Near: M.B.Corp (Image Hospitals), 3rd Right, Image Hospital Lane, MADHAPUR.
Cell: 9392426726
9703335056



పి.ఎస్.నెహ్రూ
న్యూమరాలజిస్ట్,

భవిత

**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com



# గ్రహాలు-పదార్థాలు

కుజగోళం ఆకాశంలో ఎర్రగా కనుపిస్తుంది. ఆ ఎరుపుకు కారణం ఆ గోళం మీద తుపపుపై సూర్యకాంతి పడటమే. శరీరంలో ఐరన్ అధికంగా ఉంటే దెబ్బలు తొందరగా తగ్గుతాయి. అవి లోపించిన దెబ్బపై తుప్పు ఇనుము తగిలినా సెప్టిక్ అవుతుంది. బెల్లాన్ని శరీరంలో ఇముడ్చుకునే శక్తి లోపించినపుడు ఆ బెల్లమే ప్రాణాలను తగ్గకుండా చేస్తుంది. ఎముకలలోని మజ్జలో పగడం కలిసిపోతుందని ఫ్రాన్స్ వైజ్ఞానికుల అభిప్రాయం. పగడం కుజగ్రహానికి చెందిన రత్నం. కుజుడు శరీర పుష్టికి ప్రాధాన్యం ఇచ్చే గ్రహం. అతనికి ధాన్యమైన కందిపప్పు శరీర పుష్టినిస్తోంది. కందుల రంగు ఎరుపే.




బుధుడు నరాలకు సంబంధించిన గ్రహం. అతని రాశులు మిథున, కన్యలు. ధాన్యం పెసలు. కన్యారాశి ఉత్పత్తికి, అమ్మకానికి సంకేతం. బుధుడు వ్యాపారస్థుడు. అతని రంగు ఆకుపచ్చ. ఆ రంగు ఉత్పత్తికి సంకేతమని ఆధునిక వైజ్ఞానికుల అభిప్రాయం. పెసల రంగూ ఆకుపచ్చేనని, అవి నరాల నిస్సత్తువను తొలగిస్తాయని ఆహార వైద్యుల అభిభాషణం. బుధుడు సమయస్ఫూర్తికి అధిపతి. అది లోపించడం బుద్ధి మాంద్యం. పెసలలోనూ బుధునికి చెందిన వసలోను ఆ బుద్ధి మాంద్యాన్ని తగ్గించే లక్షణం ఉంది.

గురుడు పసుపుకు, పంచదారకు, షుగర్ వ్యాధికి, శనగలకు సంబంధించిన గ్రహం. పంచదారను జీర్ణించుకుంటే షుగర్ వ్యాధి రాదు. అది జీర్ణించుకోలేనప్పుడు ఏర్పడే పుళ్ళకు వేప, పసుపు మందులైతే పంచదార, శనగలు పుళ్ళు తగ్గకుండా చేస్తాయి. గురుడు మేధావి. మేధావులు ఆలోచనలు చేస్తారు. వ్యాయామం చేయరు. ఆ రెండు లక్షణాలే షుగర్ వ్యాధిని పుట్టిస్తాయి. పసుపు షుగర్ వ్యాధి తగ్గిస్తుందని, వ్యాయామం షుగర్ రాకుండా చేస్తుందని వైద్యుల అభిప్రాయం. విశేషించి గురునికి చంద్ర, కుజ, శనులను దోషరహితులుగా చేసే ప్రత్యేక లక్షణం ఉంది.

చంద్రుడిచ్చే జబ్బులకు శనిచ్చే వాతానికి పసుపు మంచి మందు. టి.బి.కి కూడా చంద్రుడే అధిపతి. దాన్ని నివారించే శక్తి వెన్న కలిపిన పసుపుకున్నది. శుక్రుడు సౌందర్యానికీ, నిమ్మపండుకు, తేనెకు, చింతపండుకు, చర్మానికి అధిపతి. సౌందర్యాన్ని చింతపండు, నిమ్మపండు పెంపొందించడం లోకప్రసిద్ధమే. తేనె కూడా ఈ విషయంలో సహకరిస్తుంది. అది పుష్పాల నుండే వస్తుంది. పుష్పజాతులు సౌందర్యానికి, సౌకుమార్యానికీ ప్రతీకలు. శని-వాత లక్షణం కలవాడు. చర్మంలోని మాలిన్యాలను వెలువరించే శక్తికి ఇతడు అధిపతి. నువ్వులకు, ఊపిరితిత్తులకు కూడా అధిపతే. ఊపిరితిత్తులు చేసే పని వాయువును క్రమబద్ధం చేయడమే. వాతం అంటే వాయు దోషమే కదా! మాలిన్యాలను వెలువరించే లక్షణం, ఊపిరితిత్తుల పనిని క్రమబద్ధం చేసే లక్షణం నువ్వులకు ఉందని ఆయుర్వేద విజ్ఞానం చెపుతోంది. నువ్వుల నూనె శరీరానికి పట్టించి అభ్యంగనం చేస్తే రోమకూపాలు శక్తివంతమై చర్మంలోని మాలిన్యాలను తొలగిస్తాయి.

ఇలా గ్రహాలకు చెందిన లేదా పొంత ఉన్న వస్తువులు గ్రహాల వల్ల కలిగే అనారోగ్యాలను తొలగిస్తున్నాయి. విశేషించి ఆయా గ్రహాలు ఉచ్ఛ స్వక్షేత్రాదులలో బలంగా ఉన్నప్పుడు ఆయా పంటలు ఎక్కువగా పండి దేశ ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నాయి. ఇలా మూలకాల వరకు వెళ్లినా ఏడు రకాల పదార్థాలే మిగులుతున్నాయి. స్వరాలు ఏడు. రంగులు ఏడు. మానవ మనస్తత్వాలు ఏడు. శరీరంలోని ధాతువులు ఏడు. పంచభూతాలు, మనస్సు, ఆత్మ కలిపితే ఏడు. నోటికి రుచి తెలిసేది ఏడు నిమిషాలు. ముక్కుకు వాసన తెలిసేది ఏడు నిమిషాలు. వంశపారంపర్యంగా రోగాలుండేవి ఏడు తరాలు. శరీరంలోని కణాలన్నీ మారడానికి పట్టే కాలం ఏడు సంవత్సరాలే. సప్త గ్రహాల సామ్రాజ్యాన్ని అర్థం చేసుకుంటే ఆనంద సామ్రాజ్యాన్ని, ఆరోగ్య సా మ్రాజ్యాన్ని మనమేలుకోవచ్చు. మనవారి మేలు కోరవచ్చు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : ............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com



20-03-2011 నుండి 26-03-2011

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com

# రాశి-వాసి




## మేషం
అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఈ రాశివారు వారం ప్రారంభంలో మానసిక అశాంతికి గురవు తారు. ముఖ్యమైన స్నేహితులతో గాని అన్నద మ్ములతో గాని అభిప్రాయ భేధాలు వస్తాయి. మీ వద్ద పని చేసే వారి నుండి ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇత రులతో వ్యాపార వ్యవహారాలు మాట్లాడేటప్పుడు జాగ్రత్త వహించండి. అనుకోకుండా వ్యాపార రహస్యాలు బయటకు చెప్పే అవకాశాలు ఉన్నాయి. జ్యోతిష్కుల లేక గురువుల సలహాలు స్వీకరిస్తారు.




## వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

ఈ రాశివారికి ఈ వారం ధనవ్యయం ఎక్కువగా ఉం టుంది. కుటుంబంలో ఒకరు దూర ప్రాంతానికి వెడతా రు. తొందరపడి మాట జారడం వల్ల బంధుమిత్రుల నుండి విమర్శలు ఎదుర్కొంటారు. భార్యకు అనారోగ్యం వల్ల వైద్యుని సంప్రదిస్తారు. మాతృవర్గం వారి సహకారం పెరుగుతుం ది. స్థిరాస్థులపై ఆదాయం లభిస్తుంది. వృత్తిలో అభివృద్ధికి ప్రయత్నం చేస్తారు. గతంలో చేసుకున్న వ్యాపార ఒప్పందాలు రద్దు చేసుకుంటారు.




## మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈ రాశివారికి ఈ వారం వృత్తిరీత్యా పెక్కు ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యమైన మిత్రులు మీకు దూరం అవుతారు. మీ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు మీ పై చెడు ప్రచారం చేస్తారు. కుటుంబంలో ఒకరికి అనా రోగ్యం కలగటం వల్ల అధికం గా వైద్య ఖర్చులు చెల్లించవలసి వస్తుం ది. భార్య నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటారు. వివాహం కాని వారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.




## కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

ఈ రాశివారు ఈ వారం అధిక శ్రమవలన అనారోగ్యా నికి గురి అవుతారు. మీ అంచనాలు తారుమారు అవు తాయి. ప్రయత్నాలు మధ్యలో ఆగిపోతాయి. అధికారుల ఆగ్రహానికి గురి అవుతారు. స్థాన చలనం కలుగు తుంది. విశ్రాంతి కోసం దగ్గరలో ఉన్న పుణ్య క్షేత్రాన్ని గాని ఆశ్రమాన్ని గాని సందర్శిస్తారు. వారం చివరలో ముఖ్యమైన పనులు వాయిదా వేయటం మంచిది. రుణ ప్రయత్నాలు వాయిదా పడతాయి.




## సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈ రాశి వారికి ఈ వారం గృహంలో సమస్యలు ఎక్కు వగా ఉంటాయి. రెండు మూడు రోజులు ఇతరుల గృ హంలో ఆతిథ్యం స్వీకరిస్తారు. మీ కుటుంబంలో ఒకరి ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. ఉన్నత వ్యక్తు ల నుండి సలహాలు స్వీకరిస్తారు. భగవంతుని అనుగ్రహం కొరకు ప్రయత్నం చేస్తారు. స్పెక్యులేషన్‌లో నష్టపోయే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. ఎవరికీ సలహాలు ఇవ్వకండి.




## కన్య
ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

ఈ రాశి వారికి ఈ వారం వృత్తిరీత్యా అధికారుల నుండి వత్తిడి ఉంటుంది. రావలసిన అభివృద్ధి ఆగిపోతుంది. దగ్గ ర బంధువుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. కొత్త వ్య క్తులతో పరిచయం కలుగుతుంది. రావలసిన ధనం సకా లంలో రాకపోవటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. విద్యార్థుల ఉన్న త విద్యా ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.




## తుల
(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఈ రాశి వారికి ఈ వారం కుటుంబ ఆర్థిక సమస్యలు అధి కంగా ఉంటాయి. వచ్చిన అవకాశాలు వెనక్కి వెళ్తాయి. వి దేశీ అవకాశముల కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తా యి. ఏ పని చేద్దామన్నా ఆర్థిక పరిస్థితి సహకరించదు. మీలో ఉన్న ప్రతిభకు తగిన గుర్తింపు వస్తుంది గాని దానికి తగిన అవ కాశాలు రావు. కొంతమంది స్వార్థపరులు మీ ప్రతిభను తమ సొంతా నికి ఉపయోగించుకోవాలని ప్రయత్నం చేస్తారు.




## వృశ్చికం
(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

ఈ రాశి వారు వారం ప్రారంభంలో అనేక చికాకులు ఎదు ర్కొంటారు. స్థిరాస్థులకు సంబంధించిన వ్యవహారాలలో రక్త సంబంధీకులతో తీవ్రమైన విభేదాలు వస్తాయి. మీరు అనుకున్న ఏ ప్రయత్నమూ జరుగకుండా బంధువులు అడ్డుకుంటారు. రుణదాతల నుండి సమస్యలు ఎదుర్కొంటారు. అవమా నాలు కలుగుతాయి. మీకు సంబంధం లేని కొంతమంది వ్యక్తులు మీ సమస్యలను పరిష్కరించి మనశ్శాంతిని కలుగజేస్తారు.




## ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ రాశి వారికి ఈ వారం అనవసర ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. అనవసర ప్రయాణాల వల్ల అనారోగ్యానికి గు రి అవుతారు. ధర్మ కార్యాలకు ఆర్థిక సహాయం చేస్తారు. విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్ళే ప్రయత్నా లు ఫలిస్తాయి. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లల విషయంలో శుభవార్తలు వింటారు. ప్రేమికులు వివాహ విషయంలో ఒక నిర్ణయా నికి వస్తారు. తండ్రి తరపు నుండి మీకు రావలసిన గృహం వస్తుంది.




## మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ రాశి వారికి ఈ వారం భార్య తరుపు నుండి రావలసిన ధనం వస్తుంది. భార్య పేరున చేస్తున్న వ్యాపారాలు కలిసి వస్తాయి. దగ్గర బంధువుల నుండి విమర్శలు ఎదుర్కొం టారు. మీకు సంబంధం లేని వ్యవహారాలలో చిక్కుకొని అవమానాలు పొందుతారు. స్థిరాస్థులకు సంబంధించిన వ్యవహారాలలో పరిష్కారం కోసం న్యాయవాదులను సంప్రదిస్తారు. నమ్మిన వారే శత్రు వులుగా మారతారు. వాహన ప్రయాణాలలో జాగ్రత్త.




## కుంభం
(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఈ రాశివారు ఈ వారం వృత్తిలో ఎక్కువ చికాకులు ఎదు ర్కొంటారు. మీరు చేస్తున్న పనులు మధ్యలో నిలిపివేసే పరిస్థితులు వస్తాయి. చేస్తున్న ఉద్యోగాన్ని వదిలివేసే పరిస్థి తులు వస్తాయి. తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దు. కొ ద్ది రోజులు వాయిదా వేయడం వల్ల సమస్యలు పరిష్కారమవుతాయి. గతంలో మీరు రుణంగా ఇచ్చిన ధనం తిరిగి రాదని తెలుసుకుంటారు. ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టవద్దు.




## మీనం
(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

ఈ రాశివారు ఈ వారం చాలా హడావిడిగా ఉంటారు. ఎక్కువమంది బంధువులు గృహాన్ని సందర్శిస్తాయి. శుభ కార్యాలు జరుగుతాయి. బంధువులతో కలిసి ఒక పుణ్యక్షే త్రంలో జరిగే వివాహానికి హాజరవుతారు. మంచి పను లకు సహాయం అందిస్తారు. సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. మీ గ్రామంలో ఉన్న దేవాలయాభివృద్ధికి కృషి చేస్తారు.

## తూర్పు-పడమర

# ఇంటికి వాస్తు అవసరం...

**వాస్తులో ఉన్న శాస్త్రీయత ఎంత? వాస్తు మనపై ప్రభావం చూపుతుందన్న మాట నిజమేనా? కేవలం ఇంట్లో కిటికీలు, తలుపులు మార్చుకోగానే జీవితంలో మార్పు వచ్చేస్తుందా? అద్దె ఇంట్లో ఉంటున్నప్పుడు ఆ ఇంటి వాస్తు అద్దెకున్న వారికి వర్తిస్తుందా? వంటి సవాలక్ష సందేహాలు ప్రజల మనసుల్లో మెదులుతుంటాయి. వాస్తు దోషం ఎంతవరకూ ప్రభావితం చేస్తుంది అని అనేక మందికి సందేహం ఉంటుంది. వాస్తుకు సంబంధించిన కొన్ని అపోహలు, వాస్తవాలు తెలుసుకుందాం.**



**అద్దె ఇల్లు:** ఇంటికి ఉన్న వాస్తు దోషం అద్దెకి ఉంటున్న వారిని ప్రభావితం చేస్తుందా లేక వేరే చోట ఉంటున్న ఇంటి యజమానిని ప్రభావితం చేస్తుందా అనే అనుమానం పలువురిని పీడిస్తుంటుంది. వాస్తవం ఏమిటంటే వాస్తు మంచి, చెడులు ఆ ఇంట్లో ఉంటున్న వ్యక్తులను మాత్రమే ప్రభావితం చేస్తాయి. ఆ ఇల్లు అద్దెదా, సొంతదా లేక వేరే వారి పేరు మీద ఉన్నదా అనేది వాస్తుకు అనవసరం. ఒక ఇంటి వాస్తులో ఉన్న మంచి కానీ చెడు కానీ ఆ ఇంట్లో ఉంటున్న వారినే ప్రభావితం చేస్తాయి. ఒకవేళ ఆ ఇంటి యజమాని వేరే ఇంటికి మారిపోతే ఈ ఇంటి వాస్తు అతడిని ప్రభావితం చేయదు. మనం నివసిస్తున్న ఇంటి తాలూకా వాస్తు మన ఆలోచనలను, సంబంధాలను, వ్యాపారాన్ని ప్రభావితం చేస్తుంది.

**వాస్తుదోష పరిహారం:** పూజలు, యజ్ఞాలు, మంత్ర పఠనాల ద్వారా వాస్తు దోషాన్ని అధిగమించడం సాధ్యమేనా అన్నది మరొక అనుమానం. మనం ఉండే ఇంట్లో పూజలు, యజ్ఞాలు, యాగాలూ చేయడమనేది ఆ ఇంటి వాతావరణాన్ని సానుకూలంగా మారుస్తుంది. ఆ ప్రభావం వల్ల కొంత కాలం సానుకూల శక్తి ఉంటుంది. వాస్తు దోషం వల్ల ఉండే ప్రతికూల శక్తి ఈ సానుకూల శక్తికి ఆటంకాలు ఏర్పడతాయి. కనుక ఈ సానుకూల వాతావరణం ఎక్కువ కాలం కొనసాగదు. వాస్తు పరంగా కాక యజ్ఞయాగాదుల ద్వారా సృష్టించబడే సానుకూల శక్తి వాస్తుదోష దుష్ఫలితాల నుంచి శాశ్వతంగా విముక్తి కలిగించలేదు. అందువల్ల వాస్తుదోషం నుంచి శాశ్వతంగా విముక్తి పొందాలంటే వాస్తును సరి చేసుకోవడమే సరైన పద్ధతి.

**హెచ్చుతగ్గులు:** వివిధ దిక్కులను బట్టి ఈ హెచ్చుతగ్గులకు వాస్తులో చాలా ప్రాముఖ్యత ఉం టుంది. ఇంటి నైరుతి దిక్కుకన్నా ఈశాన్యంలో నేల మట్టం తక్కువగా ఉంటే, ఈశాన్యం నుంచి సానుకూల శక్తి నిరంతరం ప్రవహిస్తూ ఉంటుంది. దీనికి విరుద్ధంగా నైరుతి కన్నా ఈశాన్యం ఎత్తుగా ఉంటే అది సానుకూల శక్తి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తుంది. ఒకవేళ ఈ శాన్యం దిక్కుతో పాటు నైరుతి కూడా ఎత్తుగా ఉంటే సానుకూల శక్తి మంచి ఫలితాలను ఇ స్తుంది. అలాకాకుండా నైరుతి తక్కువగా ఉంటే సానుకూల శక్తి దిశమారి, ప్రతికూల శక్తి ఇంట్లోకి ప్రవేశిస్తుంది. దీన్నే వాస్తు దోషమంటారు. ఇంటికప్పు సమాన స్థాయిలో ఉంటే అది మంచిది. తూర్పు లేదా ఉ త్తరం వైపుకు వాలి ఉన్నప్పు డు మంచి ఫ లితాలే ఉంటా యి. కానీ దక్షి ణం లేదా పడమర దిక్కుగా ఆ వాలు ఉంటే దుష్ఫలితాలను ఇస్తుంది.

**గ్రహ శాంతులు:** వాస్తు దోషం నుంచి బయటపడేందుకు గ్రహ శాంతి, వాస్తు శాంతిని చేయించుకోవడం ఉపయుక్తమేనా? గ్రహ శాంతి వేరు, వాస్తు శాంతి వేరు అనేది ముందుగా గ్రహించాలి. వాస్తు శాంతి అంటే వాస్తుకు సంబంధించిన పంచభూతాలను సమతులం చేయడం. వాస్తు దోషం నుంచి శాశ్వతంగా బయటపడేందుకు అవసరమైనది వాస్తుపరమైన మార్పులు చేసుకోవడమే తప్ప మరొకటి కాదని వాస్తు పండితులు చెప్పే మాట.

**నమ్మకాలు:** ఇంటిని నిర్మించడానికి పునాది వేసేందుకు తవ్వేటప్పుడు ఇటుకలు, రాగి వంటివి బయటపడితే అది సంతోషానికి, సౌభాగ్యానికి చిహ్నమని చాలా మంది భావిస్తుంటారు. అదే ఎముక లు, జుత్తు, ఇనుము వంటి వాటిని అపశకునాలుగా భావిస్తుంటారు. ఇటువంటివి వచ్చినప్పుడు ఆ స్థలంలో మట్టిని తొలగించి, యజమాని ఎత్తు ఉన్న మట్టిని అక్కడ పోసి, వాస్తు శాంతి ని జరిపించాలని చాలా మంది నమ్ముతుంటారు. అయితే నేటి రోజుల్లో ఇల్లు కట్టుకోవడానికి స్థ లం దొరకడమే చాలా కష్టమైపోతున్నందున ఎంపిక అన్నది తగ్గిపోతోంది. స్థలం దొరికిన చోటు, కట్టేందుకు గల ఆర్థిక వనరులను బట్టి వాస్తు సూత్రాల ఆధారంగా ఇల్లు కట్టుకుంటే ఆ ఇంట్లోని వారు ఆనందంగా ఉండవచ్చు. చాలా కాలం ఖాళీగా పడి ఉండే స్థలంలో తవ్వేటప్పుడు ఏదో ఒకటి బయటపడక మానదు. వాటిని చూసి భయపడి అనవసరంగా డబ్బును వదిలించుకునే బదులు ఇంటిని వాస్తు ప్రకారం కట్టుకుంటే సరిపోతుంది.




**పడకగది:** వాస్తు ప్రకారం ఆగ్నేయంలో పడకగది ఉండకూడదంటారు. ఫ్లాట్లలో ఉండేవారికి అనేకసార్లు సరైన దిక్కులో పడక గది ఉండటం సాధ్యం కాకపోవచ్చు. అటువంటప్పుడు దీనివల్ల వచ్చే దుష్ఫలితాలను ఎలా నివారించుకోవాలని అనేకమంది మధన పడుతుంటారు. దక్షిణం, తూర్పు దిక్కులు కలిసే మూలను ఆగ్నేయమంటారు. ఈ దిక్కుకు పెట్టిన పేరులోనే అగ్ని ఉండడం గమనించదగినది. అందువల్ల ఈ దిక్కున పడక గది ఉంటే ఆ పురుషుని ఆరోగ్యానికి, సంపదకు కూడా సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. ఆగ్నేయంలో గల పడక గదిలో ఉండే వారికి అగ్ని సంబంధమైన హై బిపి, డయాబెటిస్, ఆవేశం వంటి సమస్యలు రావడమే కాక భార్య, భర్తల మధ్య కూడా సత్సంబంధాలు దెబ్బ తింటాయి. ఈ సమస్యను అధిగమించడానికి ఉత్తమ పరిష్కారం ఆగ్నేయంలో ఉన్న గదిని వంటగదిగా ఉపయోగించడమే. అయితే ప్రత్యామ్నాయం లేని సందర్భాలలో ఆగ్నేయంలో ఉన్న గదిలో తూర్పు ప్రాంతాన్ని ఒక పావు వంతు వదిలి మిగిలిన ముప్పావు ప్రాంతాన్ని పడకగదిగా ఉపయోగించుకోవడం మంచిది. ముత్యపు ఉంగరం ధరించడం లేదా సహజమైన క్రిస్టల్ గొలుసును (వెండిలో వేసి) ధరించడం అగ్నికి సంబంధించిన దుష్ఫలితాలను తగ్గిస్తాయి.

# భలారే చిత్రం



## పింగాణీ వన్నెలు



సిరామిక్ శిల్పాలు...సిరులొలికే సోయగాలు
కళాజగతి స్వరూపాలు...కళాఖండాంతరాలు
కృష్ణుడు ఎక్కని రథాలు...కుంచె మలచని చిత్రాలు
కళ్లుచెదిరే ఆకృతులు...రెప్పలార్పనీయని ప్రకృతులు
బంగారు మేని ఛాయలు...బార్బీబొమ్మలు
వన్నెవన్నెల గొడుగులు...పోతపోసిన తొడుగులు
పదికాలాలు దాచుకునే పింగాణీ బొమ్మలు...





## ఫొటో కామెంట్



### గతవారం ఫొటోకు కామెంట్



**శునక...**
**సుఖాసనం**

జపం...తపం...నీకెం
దుకు శునకం?
ఎంతచేసినా నీ బుద్ధి
మాత్రం వక్రం...!
మారేనా ఈసారైనా...
నీ జాతకచక్రం!
యోగాతో ఒత్తిడి
జయించి వేసెయ్...
సుఖాసనం...

– ఎన్.పవన్‌కుమార్,
నేలకొండపల్లి

మా చిరునామా:
**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com
(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)

# సూర్య
# ఆదివారం

sunday@suryaa.com 27 మార్చి 2011




# వయసుకు తగ్గ పాత్రలు చేస్తా...



'వయసుకు తగ్గ ఆసక్తికర మైన పాత్రలు వస్తే చేయాల నుంది కానీ అంతమంచి పాత్రలు కనుచూపు మేరలో లేవు' అంటోంది నిన్నటి అందాల తార జుహీ చావ్లా. మాజీ మిస్ ఇండియా కూడా అయిన జుహీ 90వ దశ కంలో బాలీవుడ్‌లో నెంబర్ వన్ స్థానానికి పోటీ పడింది. వివాహం చేసుకున్న తర్వాత కొంత కాలం వెండి తెరకు దూరంగా ఉన్న జుహీ 'ఐ యామ్', 'లక్ బై ఛాన్స్', 'భూత్‌నాథ్' వంటి చిత్రాల్లో నటించింది. అయినా కూడా నలభైలు దాటిన నటీమణులకు ఈ రంగంలో అవకాశాలు తక్కువ ఉంటాయని బాధపడిపోతోంది. నేడు పరిశ్రమలో ఉన్న పోటీ గురించి మాట్లాడుతూ ఈ తరం హీరోయిన్లు తమ శరీరాలను కాపాడుకోవడానికి పడుతున్న తిప్పల గురించి జాలిపడిపోయింది. తన గత వైభవాన్ని గుర్తు చేసుకుంటూ, అప్పట్లో తన అహాన్ని సంతృప్తిపరచుకోవడం కోసం కొన్ని తప్పుడు నిర్ణయాలు కూడా తీసుకున్నానని చెప్తోంది. 'దిల్‌తో పాగల్ హై', 'రాజా హిందుస్థానీ' వంటి చిత్రాలను తిరస్కరించినందుకు ఇప్పుడు పశ్చాత్తాపడుతోంది. ఇప్పుడు మాత్రం స్క్రిప్టును ప్రేక్షకుల కోణం నుంచి చూసే పాత్రను అంగీకరిస్తున్నానని చెప్తోంది. తన సహ నటుడైన అమీర్‌ఖాన్ గురించి మాట్లాడుతూ తామిద్దరూ కలిసి ఎన్నో హిట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకుంది. అతను ఎంతో తెలివైన వాడని, తనకు నచ్చని సినిమాలు చేయనన్న మాటకు కట్టుబడి ఉన్నా విజయవంతం అయ్యాడని వ్యాఖ్యానించింది.

# వార్తల్లో నానడం అయిష్టం



## ఈ వారం తారలు

మీడియాకు చిక్కకుండా తిరగడం తనకు చాలా ఇష్టమని అక్షయ్ ఖన్నా చెబుతున్నాడు. ఎప్పుడూ మీడియా నోట్లో నానుతూ ఉండడం తనకు ఇష్టం ఉండదని చెప్పున్నాడు. తాను సినిమాలు చేయనపుడు ఇతర సినిమాలు చూస్తానని, బాగా చదువుతానని, మిత్రులతో, కుటుంబంతో హాపీగా గడిపేస్తానని వివరించాడు. నిద్ర కూడా బాగా పోతానని, నిద్రపోవడమంటే తనకెంతో ఇష్టమని చెప్పున్నాడు.

ప్రముఖ నటుడు వినోద్ ఖన్నా కుమారుడైన అక్షయ్ 1997లో హిమాలయ పుత్రతో రంగ ప్రవేశం చేశారు. ఒక చిత్త సినిమాలో నటించే బదులు ఇంట్లో కూర్చోవడం తనకు ఇష్టమని చెప్పున్న అక్షయ్ ఇంత పోటీలో నటుడిగా మనగలగడం కష్టమని, తా ను నిలబడినందుకు తనకెంతో సం తోషంగా ఉందని చెప్పాడు. ఇటువంటి అవకాశం చాలా తక్కువ మందికి మాత్రమే వస్తుందన్నాడు. సహ నటుల్లా దర్శక, నిర్మాణ రంగంలోకి ప్రవేశించడం ఇష్టం లేదంటున్నాడు. చాలా మంది ఏదో ఒక రోజు దర్శకత్వం చేయాలనే కోరిక ఉంటుందని, తనకు మాత్రం అటువంటి కోరికలేం లేవని. నటుడిగా కొనసాగడమే తనకు సంతోషమని చెప్పున్నాడు.

# బరువు తగ్గా....



సొట్టబుగ్గల సుందరి ప్రీతీ జింటా గత కొంతకాలంగా వెండితెర మీదకన్నా క్రికెట్ మైదానాలలో కనుపిస్తుంటే అందరూ ఆమె ఇక బాలీవుడ్‌కు బై చెప్పిందనుకున్నారు. మధ్యలో ఆమె వివాహం చేసుకోనుందని కూడా ప్రచారాలు జరిగాయి. ఏది ఏమైనా రెండేళ్ళ తర్వాత తిరిగి ముఖానికి రంగు పూసుకోవాలని ప్రీతీ నిర్ణయించుకుంది. అయితే అంతకు ముందు శరీరాన్ని అదుపులోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించానంటోంది ప్రీతి. 'ఈ సంవత్సరం తిరిగి నేను రంగ ప్రవేశం చేయాలనుకుంటున్నాను. యాక్టింగ్ నుంచి కొంత విశ్రాంతి తీసుకుందామనే ఏమీ పట్టించుకోలేదు. తత్ఫలితంగా ఏడున్నర కిలోల బరువు పెరిగాను. కానీ సినిమాలో నటించాలని నిర్ణయం తీసుకున్న తరువాత తగ్గాను' అని చెప్తోంది. తాను పని చేస్తున్న ప్రాజెక్టుల పేర్లు చెప్పడానికి మాత్రం నిరాకరించింది. ఈ సంవత్సరం తాను తప్పక సినిమాలలో నటిస్తానని, అయితే వాటి వివరాలపై మాత్రం పెదవి విప్పనని అంటోంది. ఆ చిత్రాలకు సంబంధించి నిర్మాతలు ప్రకటనలు చేస్తారని అంటోంది. తాను మాత్రం నిజంగానే కొన్ని మంచి సినిమాలో చేయబోతున్నట్టు చెప్పింది.

# ఎడిటర్‌తో... ముఖాముఖి



స్థానిక సంస్థలనుంచి శాసన మండలికి జరిగిన ఎన్నికలలో, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ఓట్లకోసం అభ్యర్థులు, వారి పార్టీలు దాదాపు 88 కోట్లు ఖర్చు చేసినట్టు తెలుస్తోంది. ఓటర్లను శిబిరాలలో ఉంచి వారిని విందులు, వినోదాలతో సంతృప్తి పరుస్తున్నట్టు వార్తలు వెల్లడించాయి. నోటుకు ఓటు అంటున్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులనుంచి గాని, అందుకు సిద్ధమై శాసన మండలి సభ్యులుగా గెలిచిన వారినుంచి గానీ మనం ఎటువంటి ప్రజాసేవను ఆశించగలం? మన ప్రజాస్వామ్యం ఎటు పయనిస్తోంది?

– మునుగలి రాంప్రసాద్ , వికారాబాద్

పదవి లేకుండా ప్రజాసేవ చేయలేని వారి నుంచి ప్రజలకు ఏమీ లభించదు. ప్రజలే వారికి ఎదురు ఇచ్చుకోవాలి– ప్రజాధనం నుంచి వారి జీత భత్యాలు, వసతులు, ఇతర ప్రత్యేక సదుపాయాలు భరించాలి.

అంతర్ రాష్ట్ర జల వివాదాలను పరిష్కరించవలసిన వ్యవస్థలన్నీ రాజకీయ ప్రయోజనాల కోసమే పని చేస్తున్నట్టు బోధపడుతోంది. ఆలమట్టి ఎత్తు పెంచడానికి అనుమతిస్తున్న ట్రిబ్యునళ్లు అందువల్ల నష్టపోతున్న రాష్ట్రాల గురించి ఎందుకు పట్టించుకోవడం లేదు?

– ముదిగంటి సుజాత, మహబూబ్ నగర్

చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటున్నాం. సకాలంలో చక్రం తిప్పి కర్ణాటక తన పబ్బం గడుపుకున్నది. ట్రిబ్యునళ్లను అని ఏం లాభం?

ప్రభుత్వ భూములకు, ఆస్తులకు ధర్మకర్తలుగా మాత్రమే వ్యవహరించవలసిన పాలకులు తామే యజమానులుగా భావించుకుంటూ వాటిని అయినకాడికి తెగనమ్మడమో, లేదా పరిశ్రమలకో, సెజ్‌లకో కేటాయించడమో చేస్తున్నారు. ఈ విధానం ఇంత యథేచ్ఛగా ఎలా సాగిపోతోంది? ఇటువంటి కేటాయింపులకు ఎటువంటి చట్ట (న్యాయ) బద్ధత ఉంటుంది?

– ఆలపాటి రాధాకృష్ణ, తెనాలి, గుంటూరు జిల్లా

చట్టాలనేవి ఎక్కడినుంచో ఊడి పడవు. చట్ట సభలకు మనం ఎన్నుకునే వారే వాటిని చేస్తారు. వారి లో ప్రజా హిత దృష్టి లోపించినందువల్లనే ప్రజల కు మేలు చేసే పేరుతో ఇటువంటి విధానాలకు అనుగుణంగా చట్టాలను చేసి వాటిని అమలు పరుస్తున్నారు.

జపాన్ స్వీయానుభవంతో తమ న్యూక్లియర్ ప్లాంట్లను మూసివేసుకుంటున్నట్టు తెలుస్తోంది. న్యూక్లియర్ ప్లాంట్ల ఏర్పాట్లకు ఉవ్విళ్ళూరుతున్న మన ప్రభుత్వం దీనినుంచి ఎటువంటి గుణపాఠం నేర్చుకోవాలి?

– అడబాల రవి, హైదరాబాద్

1945 ఆగస్టులో అమెరికా అణు బాంబు వేసింది జపాన్ పైనే. జపాన్‌లోని హిరోషిమా నగరంపై ఆగస్టు 6న 'లిటిల్ బాయ్' అనే బాంబును ప్రయోగించింది. ఆగస్టు 10న 'ఫ్యాట్ మాన్' అనే బాంబును నాగసాకిపై వేసింది. వాటి అత్యుష్ణ తాపానికి, రేడియేషన్‌కు లక్షలాది మంది కాలి బూడిదై పోయారు. మాడి మసి అయిపోయారు. అటువంటి జపాన్ తదనంతర కాలంలో అణువిద్యుత్తునే ఆశ్రయించి అమిత అభివృద్ధిని సాధించింది. జపాన్ విద్యుదవసరాలలో 30 శాతాన్ని అణు విద్యుత్తే తీరుస్తున్నది. ఇప్పుడు భూకంప సునామీ దెబ్బకు రియాక్టర్లు పేలిపోయిన ఫుకుషిమా అణువిద్యుత్ కేంద్రాన్ని మాత్రమే మూసివేస్తున్నారు. ఇంకా 53 అణు రియాక్టర్లు జపాన్‌లో పని చేస్తున్నాయి. ఫ్రాన్స్‌లో 75 శాతం విద్యుత్తు అణు కర్మాగారాల నుంచే ఉత్పత్తి అవుతున్నది. అక్కడ ఇప్పటికీ ఒక్క ప్రమాదమూ సంభవించకపోవడం గమనార్హం. ఒక ఉపద్రవం నుంచి గుణపాఠాలు నేర్చుకుని మరిన్ని రక్షణలు కల్పించుకోవాలే తప్ప అణువిద్యుత్తు వద్దనుకోవడం సబబుగా తోచడం లేదు.

ఎడిటర్‌తో... ముఖాముఖి

సూర్య ఆదివారం,
సూర్యసౌధ,
ప్లాట్ నెం. 22,
రోడ్ నెంబర్ 5, జూబ్లీహిల్స్,
హైదరాబాద్-33,
ఫ్యాక్స్ - 040 2360 0024
sunday@suryaa.com

# ఇన్‌సైడ్


ఈవారం తారలు....... 2
ఎడిటర్‌తో ముఖాముఖి.... 3
హాయ్........... 4
ఫన్‘ఛ్’ 5
హ్యూమరథం........ 6
వందే విష్ణుం...... 7
దైవం.............. 8
పల్లె.............. 9
సిని‘మాయా’లోకం......... 10
చరిత్రలో ఈవారం....... 12
వింతలు-విశేషాలు....... 13
చిన్నారి......... 14
సై-ఆట....... 15
కవర్‌స్టోరీ....... 16
క్రైంస్టోరీ........... 20
దర్శనం.......... 21
వాత్సాయనం...... 22
తెలుసుకోండి‘లా’... 24
ఈ వారం కథ.... 25
సంఖ్యాలజీ.... 27
భవిత.............. 28
రాశి-వాసి......... 30
తూర్పు-పడమర.... 31


## హాయ్...

### అలరించిన ‘సర్కస్’

‘సూర్య’ ఆదివారం అనుబంధంలో ఆధ్యాత్మిక శీర్షికలు పాఠకులను ఎంతో అలరిస్తున్నాయి.. జిహ్వ-వహ్వ శీర్షికలో మీరందించే సరికొత్త వంటకాలు ఎంతో బాగుంటున్నాయి. క్యాబేజి పకోడి, వడల పులుసు చేసి మరీ చూశాము. మా ఇంటిల్లిపాది ఎంతో రుచిగా వుందన్నారు.

సెంటర్ స్ప్రెడ్ ‘సర్కస్ జీవితాలు’ చదువుతుంటూ సర్కస్ చూసిన అనుభూతి కలి గింది. సర్కస్ కళాకారులు చేసే విన్యాసాల ఫొటోలు మమ్మల్ని అబ్బు ర పరచా యి. ఇలాంటి మంచి శీర్షికలు అందిస్తున్న సూర్య అనుబంధానికి కృతజ్ఞతలు.

– నాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా.

---

### మాకు నచ్చిన అనుబంధం..

ఈవారం కథ పట్టువిడుపు, క్రైం స్టోరీ రాంగ్ డయల్ రెండూ బాగున్నాయి. బ్యాక్ పేజీలో ఇచ్చిన కుసుమానవ హారం ఫొటోలు ఎంతో బాగున్నాయి. మనుషులు పువ్వులుగా ఏర్పడి విన్యాసాలు చేయడం.. అనేది ఎంతో తరవుగా చూస్తూ కానీ అర్థం కాలేదు. అచ్చంగా పూల తోటను తలపించింది. ఫొటో కామెంట్‌లో ఇచ్చిన ఫొటో కూడా ఎంతో బాగుంది. ఎడిటర్ తో ముఖాముఖిలో ఇస్తున్న సమాధా నాలు ఎం తో సందేశాత్మకంగా వుంటున్నాయి. పేరడీ, గారడీ, స్మైల్ ప్లీజ్ నవ్వులు పూయిస్తున్నాయి. కవర్ స్టోరీ కూడా యా ఇంటిల్లి పాదికి ఎంతో నచ్చింది. జీవనం కోసం వారు చేస్తున్న విన్యాసా లు కంట తడి పెట్టించాయి. జిహ్వ- వహ్వ కూ డా ఎంతో బాగుంటోంది. మిగిలిన అంశాలు కూడా ఎంతో బాగుంటున్నాయి. వందే విష్ణుం లో కృష్ణావ తారం కోసం ఎంతో కాలంగా




ఎదురుచూస్తు న్నాం. ఇప్పటికి ఆ కోరక తీరిం ది. మంచి శీర్షికలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు.

-ఎస్.ఈశ్వరమ్మ, కర్నూలు.

---

### నచ్చిన తారల కబుర్లు

ప్రతి ఆదివారం సూర్య అనుబంధంగా మా ముందుకొస్తున్నందుకు ఎంతో సంతోషంగా వుంది. బాలివుడ్ తారల విశేషాలు మాకు ఎం తో నచ్చుతున్నాయి. అలాగే మిగిలిన అంశా లు కూడా మంచి వాటిని ఇస్తున్నారు. ముఖ్యంగా కవర్ స్టోరీ ఎంతో బాగుంది. మధ్యలో ఇస్తున్న పిల్లల అంశాలు కూడా బాగుంటున్నాయి. కొత్త పజిల్స్ వుంటే బాగుంటుంది. క్రైం స్టోరీకి సం బంధించి వాస్తవ సంఘటనల ఆధారితంగా ఇస్తే బాగుంటుంది. ఇక ఈ వారం కథ చాలా బా గుంది. కొత్త కొత్త వంటకాలు మాకెంతో నచ్చు తున్నాయి. భవితలో ఇచ్చిన గ్రహాలు- పదార్థా లు అంశం బాగుంది. ఎటువంటి ప్రభావాలు చూపుతాయి. వాటి వివరాలు ఇవ్వడం నచ్చింది.

– చిన్ని, హైదరాబాద్

## నవకవిత్వం

### వసంతం ఎదుటే ఉంది!

అస్పష్టత నుండి తేరుకుని
స్పష్టంగా, ఈ ప్రకృతిని
ఆస్వాదించే తరుణంలో
కనుచూపు, తన సేవలను
పరిమితం చేసేసింది!
నది అంచున నడుస్తూ
గులకరాళ్ళ పలుకరింపును
నత్తగుల్లల ఆటోబయోగ్రఫీ చెప్తున్నా
వినిపించుకోకుండా సాగుతూ...
చెట్టు నీడన నిలబడి
కొమ్మల వంక జూచి,
పిట్టల్ని పూలుగా భ్రమించి
కొమ్మపైనే పక్షిలా గూడు కట్టుకుని
శూన్యంలో రెక్క విప్పానంతే!
గగన పలుకరింపుల్ని వినిపించుకోలా
పక్షుల సంగీతాన్ని ఆలకించలా
ఏ పూట కాపూట
గుప్పెడు మెతుకుల కోసం కాలాన్ని
శ్రమను ధారబోసి
నేడు, ఎగరలేని స్థితిలో
కొమ్మ దిగలేని పరిస్థితిలో
శిశిరంలో రాలే
ఆకుల్ని జూచి జాలిగా
ఏ ఆకూ ఆసరాలేని మోడుపై
వసంతం కోసం
ఆశల చిగుర్లవైపు చూస్తూ ఉన్నా!
కళ్ళెదుట ప్రకృతి ఆరబోసిన అందాల్ని
తనివితీరా ఆస్వాదించలేకపోయా
చెట్టుపై నివాసముంటూనే పిట్ట
సాన్నిహిత్యం పొందలేకపోయా
శూన్యంలో రెక్కలిప్పి కూడా మనసు
విప్పలేక మూర్ఖంగా ప్రవర్తించా!
నాకు వయసయి పోయింది,
వసంతం కనిపించలా!?

– మహమ్మద్ ఖాన్
ఇ.ఓ. రిటైర్డ్,
విఘ్నేశ్వర రైస్ మిల్ వీధి,
సనత్‌నగర్, విజయవాడ-7
సెల్: 9440137475

# ఫన్..ఛ్









# హ్యూమరథం

## స్మైల్ ప్లీజ్

## పొలిటికల్ స్లిమ్ సెంటర్

రాజారామ్ ఓ రాటుదేలిన రాజకీయనాయకుడు. ఆయనకు ఆస్తి, హోదా, పరపతి అ న్నీ ఉన్నాయి కాకపోతే ఊబకాయం. ఈ ఊబకాయంతో ఎక్కడికెళ్లినా తన భారీ శరీరాన్ని ఈడ్చుకుపోవాల్సివస్తోంది. ఆయనకు ఎవరైనా సన్నగా స్లిమ్‌గా, నాజూగ్గా కనిపిస్తే ఒళ్లు మండిపోయేది. ఎంతోమంది వైద్యులను సంప్రదించాడు. ఎన్నో మందులు...ఆఖరుకు విదేశీ మందులు కూడా వాడిచూశాడు. ఫలితం సున్నా. ఆయనకు అనుకోకుండా ఒక రాజగురువు కలిశాడు. పాపం ఏం డబ్బులు తీసుకోకుండానే ఆ యనకు ఓ ఉచిత సలహా ఇచ్చిపారేశాడు. ఇంకేముంది ఒక ఆరునెలలు ఆయన చె ప్పిన మంత్రం పఠించేసరికి రాజారావు కాస్తా...చక్కగా స్లిమ్‌గా తయారయ్యాడు. ఇ ప్పుడు ఎక్కడికెళ్లినా తన శరీరాన్ని ఎవరి ఆసరా లేకుండానే మోసుకుపోతున్నాడు. ఒ కప్పుడు ట్రైన్‌కు వెళ్లినా, బస్సుకెళ్లినా సీటు సరిపడక రెండు సీట్లు కొనుక్కుని ఒక్క దే కూర్చునేవాడు. అలాంటిది ఇప్పుడు ఒక్క సీటు సరిపోతోంది. అతనిలోని ఈ మా ర్పుకు సన్నిహితులంతా సంతోషించారు. తనకు అంత మంచి సలహా ఇచ్చిన రాజగురువుకు మనసులోనే ధన్యవాదాలు తెలుకున్నాడు రాజారామ్. ఇప్పుడు కొత్తగా తనలానే ఊబకాయంతో బాధపడే తోటి రాజకీయనాయకు లకు అదే మంత్రం చెప్పి సా యపడుతున్నాడు. ఒక్కసారిగా రాజకీయ నాయకులు అంతా కలిసి ఇలా సన్నబడటాన్ని కొందరు హర్షిస్తున్నారు. మరికొందరు ఆశ్చర్యంతో ముక్కున వేలేసుకుంటున్నారు. ఇక టీవీ ఛానల్స్ విలేకరులైతే రాజారామ్‌ను ఎక్కడ కని పిస్తే అక్కడ అడిగేస్తున్నారు. ఇలా సన్నబడటానికి కారణం ఏమిటని...దానికి రాజారామ్ చిరునవ్వుతో ఏముంది నాయనా టెన్షన్‌లు తగ్గించుకుని తగినన్ని ఆరోగ్య నియమాలు పాటిస్తున్నా అంతే అంటూ తప్పించుకుంటున్నాడు. ఆయన సమాధానాలు ఏ ఒక్కరికీ నమ్మబుద్ధి కావడంలేదు. ఒకవేళ ఏదైనా గుళికలో, లేక కేరళ ప్రకృతి వైద్యం ట్రీట్‌మెంటో తీసుకుని ఉండాలి లేకపోతే హఠాత్తుగా ఇలా ఎందుకు స్లిమ్ అయిపోతారు అని ఎవరికి వారు వారిష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించేసుకుంటున్నారు. రాజారావ్ మాత్రం తన సన్ని హిత పొలిటీషియన్లకు తాను చెప్పిన మంత్రం ఎవరికీ చెప్పొద్దని మాట తీసుకున్నాడు. ఇంతకీ ఆ స్లిమ్‌నెస్‌కు రహస్యం ఏమిటంటే ఈ మధ్య అయినదానికీ...కానిదానికీ మీదే సుకుని దీక్షలు చేసేయడమే. ఇలా దీక్షలు చేయడం వలన చక్కగా ఆరోగ్యం కుదుటపడట మేగాక...ఊబకాయానికి దివ్యమైన టానిక్‌లా పనిచేస్తోంది. పైగా జనం కోసం చేసే దీక్షల వలన జనంలో పలుకుబడి కూడా బాగా పెరిగిపోయింది ఒక్కసారిగా ఇప్పుడంతా దీక్షల రాజారామ్ అని ముద్దుగా పిలుచుకుంటున్నారు. ఇలా ఒక్కదెబ్బకే రెండు పిట్టల మాది రిగా ఆరోగ్యం, పలుకుబడి రెండూ ఒక కొలిక్కి వచ్చేసరికి రాజారామ్ ఆనందానికి హద్దులే లేకుండా పోయాయి.

– నండూరి రవిశంకర్

## పేరడి-గారడి

('ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు' చిత్రంలో 'వెన్నెల్లో హాయ్...హాయ్..మల్లెల్లో హాయ్..హాయ్' పాటకు పేరడీ)

చదువంటే వెలుగోయ్...వెలుగంటే గురువోయ్...
గురువంటే హరిహరబ్రహ్మోయ్...
అ అంటే అక్షరం..ఆ అంటే ఆదర్శం
నేర్పేది మనకు అతడోయ్... బంగారు తీగలా...
ముత్యాల హారమై మలిచేది గురువోయ్...
॥చదువంటే వెలుగోయ్॥

చదువుసంధ్యలు..ఆటపాటలు అన్నిటా నేస్తాలు...
మన నేస్తాలు...
పేదగొప్పలు..తారతమ్యము లేదు మనకంటారు..
మనసిస్తారు..
ప్రతిభకు పేదరికమూ లేనేలేదని చెబుతారు...
పేదవిద్యార్థి గుండెల్లోన వెలుగవుతారు... ॥ 2 ॥
ఆత్మబలము పెంచుతారు..ఆశయాలే పంచుతారు...
అన్నిటా అండదండగుంటారు..అమృతాన్ని పంచు
తారు...
దేవతలే మీరు....
హాయ్...హాయ్...హాయ్...హాయ్.....
॥చదువంటే వెలుగోయ్॥

కులముమతము.. జాతిబేధము తగదుతగదన్నారు..
వలదన్నారు...మనిషిమనసులు..
మంచిభావము కలుషితంకాదన్నారు...
ఆ దేవుళ్లై... కనిపించే దైవాలే మీలో ఉన్నారు...
కనువిప్పు మాలో కలిగించారు... ॥ 2 ॥
శిలలు మలిచే ఉలులు మీరు...శిల్పులల్లే మారినారు...
ఉన్నత ఆశయాలే శ్వాసగా..
విద్యనేర్పేదాతగా నిలిచారు మదిలో...
హాయ్...హాయ్...హాయ్...హాయ్.....
॥చదువంటే వెలుగోయ్॥

## లాఫింగ్... థియేటర్...

బొమ్మలు-మధు



భార్య: ఏమండీ! మన పెళ్లి చేసిన పేరయ్య శాస్త్రి చనిపోయాట్ట..
భర్త: చేసిన పాపం ఊరికే పోతుందా.

బిక్కునూరి
రాజేశ్వర్, పొన్కల్-504310
సెల్: 9959951994



భార్య: నిమ్మకాయ చారు ఎలా ఉందండీ?
భర్త: చాలా బాగుంది. కాయను రెండు ముక్కలైనా కోసి ఉంటే ఇంకా బావుండేది

# వందే విష్ణుం

# కృష్ణావతారం

*(గతవారం తరువాయి)*

వచ్చింది పోట్లగిత్త కాదని రాక్షసుడెవరో అని తెలుసుకున్నాడు. పోట్లగిత్త రూపంలో వృతాసురుడు ఇదే మంచి సమయ మని అతన్ని కుమ్మి చంపుదామని సమీపానికి రాగానే అరక్షణము వ్యవధిలో చిన్ని కృష్ణుడు ముందుకు ఉరికి పోట్ల గిత్తను ఒక్కసారిగా నేలపైకి కూలద్రోసి దాని నాలుగు కాళ్ళు పట్టి గాలిలో గిరగిరా తిప్పి బలంగా నేలపై మోదాడు. నేలపైపడిన వెంటనే పెద్దగా ఆర్తనాదం చేస్తూ రాక్షస రూపంలోకి మారి చనిపోయాడు. వృతాసురుడు అలాగే మరొకనాడు కొంగ రూపంలో వచ్చిన బకాసురుడు తనను మింగి వేయడానికి ప్రయత్నించగా కృష్ణుడు అతడిని సునాయాసంగా చంపేశాడు. ఒకనాడు మరొక వింత జరిగింది. విష్ణుమూర్తి మాయను కళ్ళారా చూడాలని బ్రహ్మదేవుడికి ఆలోచన వచ్చింది. ఆలమందలను కొంత సేపు పచ్చిక బయళ్ళలో మేపి ఆ తర్వాత చద్ది అన్నాలు తింటున్నారు. ఆ సమయంలో బ్రహ్మదేవుడు ఆలమందలను మాయం చేశాడు. తరువాత ఆలమందలు కనపడకపోయేసరికి గోపాలకులు భయపడ్డారు. ఈ విషయం గోపాలకుల కృష్ణుడితో చెప్పారు. వెంటనే కృష్ణుడు వెళ్ళి వనమంతా వెతికినా ఆలమందలు కనపడలేదు. తిరిగి వచ్చి చూసేసరికి గోపాలకులు కూడా అక్కడ లేరు. వారిని కూడా బ్రహ్మదేవుడు మాయం చేశాడు. అప్పుడు కృష్ణుడు ఇది అంతా బ్రహ్మమాయ అని తెలుసుకొని తన మాయతో ఆలమందలనూ గోపబాలురనూ సృష్టించాడు. ఆ మాయా మోహనాన్ని చూసి తన అజ్ఞానానికి సిగ్గు పడ్డాడు బ్రహ్మ. ఈ జగత్తంతా శ్రీహరి మాయ అని తెలుసుకుని కృష్ణున్ని స్తుతించాడు. తను మాయ చేసి దాచి ఉంచిన ఆలమందలనూ, గోపాలురనూ కృష్ణుడికి సమర్పించి అనుగ్రహించమని ప్రార్థించాడు. ఆ సమయంలో కృష్ణుడు బ్రహ్మదేవుడిని కరుణించి తన మాయ ఉపసంహరించాడు.



ఒకరోజు బలరామ కృష్ణులు గోపబాలురతో కలిసి తాటిపండ్లు భుజించుటకై తాటి తోపుకు వెళ్ళారు. ఆ తోటలో ధేనుకాసురడనే రాక్షసుడు గాడిద రూపంలో నివసించేవాడు. ఆ తోట సమీపానికి వచ్చే వారిని నిర్దాక్షణ్యంగా చంపి తినడం అతని దినచర్య, బలరామకృష్ణులు తోటలో తాటి చెట్లను కదిపి అవి రాలగానే ఆ తాటి పళ్ళను కృష్ణుడు గోపబాలురు ఏరుకుంటూ వున్నారు. వారిని చూసిన ధేనుకాసురుడు భూమి కంపించే విధంగా అడుగులు వేస్తూ, చెవులు చిల్లులు పడేటట్లు ఓండ్రు పెడుతూ వచ్చాడు. రాగానే వెంటనే బలరాముని రొమ్ముపై తన వెనుక కాళ్ళతో బలంగా తన్నాడు. బలరాముడు రుద్రమూర్తియై ముందుకు వెళ్ళి దేనుకాసురుని ఎదుర్కొని సమయస్ఫూర్తితో నాలుగు కాళ్ళు పట్టి గాలిలో గిరగిర తిప్పి పడవేసెను. ధేనుకాసురుడు విగతజీవుడు కాగా, గోపబాలురు తాటి పళ్ళను తీసుకొని బృందావనానికి క్షేమంగా చేరకున్నారు. అనంతరం గోపబాలురు గోవులతో కలిసి అడవి అంతా తిరిగి అలసిపోగా వారందరికీ దాహం వేసింది. వెంటనే గోపబాలురు గోవులను, ఆలమందలను తోలుకుంటూ సమీపంలో ప్రవహిస్తున్న యమునా నదికి సమీపంలో గల 'కాళింది' అనే ఒక మడుగుకు వెళ్ళారు. ఆ మడుగులో 'కాళీయు'డనే సర్పరాజు తన కుటుంబంతో ఎంతో కాలంగా నివసిస్తున్నాడు. అందువల్ల ఆ మడుగులో నీరు విషపూరితమైంది. ఆ నీరు తాగిన వారెవరూ బతకరు. గోపాలకులు, గోవులు ఆ నీరు తాగిన వెంటనే స్పృహ తప్పిపడిపోయారు. ఆ సమయంలో కృష్ణుడు తన మహిమతో ఆలమందలను, గోవులు, గోపాలకులకు మళ్ళీ స్పృహ వచ్చేలా చేశాడు. కృష్ణుడు నీళ్ళన్నీ అల్లకల్లోలం చేస్తూ మడుగులో వీర విహారం చేశాడు. వెంటనే కాళీయుడు పడగలు విప్పి విషాగ్నులు విరజిమ్ముతూ నీళ్ళలో నుంచి పైకి వచ్చాడు. వచ్చి కృష్ణుడిని చుట్టేశాడు. ఆ దృశ్యం చూసి గోపాలకులు భయ కంపితులై హాహాకారాలు చేశారు. కొందరు రేపల్లెకు పరుగెత్తుకుంటూ వెళ్ళి ఈ విషయం చెప్పడంతో పల్లె ప్రజలంతా మడుగు దగ్గరికి



వచ్చి, కృష్ణుడు మహావిపత్తులో చిక్కి ఉండడం చూసి దుఃఖించారు. అయితే చిన్ని కృష్ణుడు సర్పరాజు పట్టు నుంచి విడిపించుకొని గభాలున దాని పడగల మీదకి ఎక్కి పాదాలతో చిందులు తొక్కుతూ చిత్ర విచిత్రంగా నాట్యం చేశాడు. అలా మర్దిస్తూ కాళీయుడి మదం అణచివేశాడు. వెంటనే సర్పరాజు శిరస్సులు వాలిపోయాయి. నోటి నుండి నెత్తురు కక్కుతూ ప్రాణవశిష్టుడై రక్షించ మని శ్రీహరిని ప్రార్థించాడు. ఆ సమయం లో కాళీయుడి భార్యలు, బిడ్డలు మడుగులోంచి లేచి వచ్చారు. కాళీయుడిని కాపాడమని కృష్ణుడిని ప్రార్థించారు.

– సిద్ధాంతి డా॥ వి.జి.శర్మ

*9440944132*

# దైవం

# శ్రీమదాంధ్ర మహాభారతం

## ఆదిపర్వం - పంచమాశ్వాసం

(గతవారం తరువాయి)

కుంతిభోజుడు పృథకు స్వయంవరం ప్రకటించాడు. అందులో పృథ పాండు రాజును వరించింది. వారి ఇద్దరికీ వివాహం అయింది. తరువాత భీష్ముని అనుమతితో పాండు రాజు, మద్రరాజు కూతురైన మాద్రిని కూడా వివాహం చేసుకున్నాడు.

వివాహం అయిన తరువాత, పాండు రాజు దిగ్విజయ యాత్రకు వెళ్లాడు. నాలుగు దిక్కులలో ఉన్న రాజులనందరినీ జయించా



డు. రాజ్యాన్ని విస్తరించాడు. రాజులందరూ కురు సామ్రాజ్యానికి సామంతులయ్యారు. పాండు రాజు నూరు అశ్వమేథ యాగాలు చేసాడు.

ఒకరోజు పాండు రాజు వేట నిమిత్తం అడవికి వెళ్ళాడు. అతని భార్యలైన కుంతి, మాద్రి కూడా అతని వెంట వెళ్ళారు. ఒక రోజు ఎంత వెదికినా ఒక్క జంతువు కూడా కనపడ లేదు. పాండు రాజు విసుగుతో వెదుకుతున్నాడు.

అప్పుడు ఆ అడవిలో ఒక చోట ఒక మగ జింక, ఒక ఆడజింక ప్రణయ కలాపాలలో మునిగి తేలుతున్నాయి. గురి చూచి ఆ రెండు జింకలను కొట్టాడు. అందులో ఆడ జింక వెంటనే చచ్చిపోయింది. మగ జింక కొన ఊపిరితో ఉంది. పాండు రాజు ఆ జింక దగ్గరగా వెళ్ళాడు. పాండు రాజును చూసి ఆ మగ జింక, 'రాజా, వేటాడుట రాజ ధర్మం. అందువలన మమ్ముల్ని చంపటంలో మీకు దోషం లేదు. కాని పరుగెత్తలేనివి, ప్రణయ కలాపములలో ఉన్నవి, వ్యాధితో బాధపడుతున్నవి అయిన మృగాలను కిరాతకులు కూడా కొట్టరు. నువ్వు ఆ ధర్మం తెలిసి కూడా మమ్ములను కొట్టావు. ఎందుకు అలా చేసావు?' అని అడిగింది.

దానికి పాండు రాజు, 'ఓ మృగమా, నేను నిన్ను మోసం చేసి కాని, నమ్మించి కాని చంపలేదు. వేటాడి చంపాను. అది నా ధర్మం. ఇందులో దోషం లేదు' అన్నాడు. దానికి ఆ జింక, ' ఓ రాజా, ప్రణయ కలాపంలో తేలియాడుతున్న మమ్ముల్ని కొట్టావు కాబట్టి నువ్వు నీ భార్యలతో సంగమిస్తే మరణాన్ని పొందుతావు' అని శపించి ప్రాణాలు విడిచింది.

ఆ శాపంతో పాండు రాజు ఎంతో దుఃఖించాడు. సంసార సుఖం లేనపుడు తపస్సు చెయ్యడమే శరణ్యం అనుకున్నాడు. తన భార్యలను చూసి, 'మీరు హస్తినాపురానికి తిరిగి వెళ్ళండి. నా శాప విషయం భీష్మునికి, సత్యవతీదేవికి చెప్పండి. మీరు అక్కడే ఉండండి' అని అన్నాడు. దానికి వారు దుఃఖించి, 'మేము మిమ్మల్ని విడిచిపెట్టి వెళ్ళం. మీ వెంటనే ఉంటాం' అని అన్నారు.

పాండురాజు తన వెంట వచ్చిన వారికి తన వద్ద ఉన్న అన్ని వస్తువులను దానం చేశాడు. వేట నిమిత్తం వచ్చిన వారినందరినీ తిరిగి రాజధానికి పంపించాడు. మునివృత్తి అవలంబించి, భార్యలతో వానప్రస్థానికి బయలుదేరాడు. ఉత్తర దిక్కుగా ప్రయాణం చేసి, శతశృంగ పర్వతం మీద తపస్సు చేసుకుంటున్నాడు. కుంతి, మాద్రి అతడిని సేవిస్తూ అతని వెంటనే ఉన్నారు.

ఒక అమావాశ్య రోజు, మహారుషులందరూ బ్రహ్మలోకానికి పోతున్నారు. పాండు రాజు కూడా తన భార్యలతో బ్రహ్మలోకానికి వెళ్ళడానికి ప్రయాణం అయ్యాడు.

పాండురాజుని చూసి ఆ మహారుషులు 'రాజా ఇవి దేవ మార్గాలు. మీలాంటి వారు రాలేరు' అని అన్నారు.

పాండురాజుకు విషయం అర్థం అయింది. 'మహాత్మా నాకు సంతానం లేదు. నేను అనపత్యులం. అందువల్ల మాకు దేవమార్గంలో ప్రవేశించుటకు అర్హత లేదు కదా' అని అన్నాడు. ఆ రుషులు దివ్యదృష్టితో చూసి, 'రాజా, నీకు సంతాన యోగమున్నది. సంతానం కోసం ప్రయత్నించు' అని చెప్పారు.

తరువాత పాండురాజు తన మనసులో ఇలా అనుకున్నాడు.. 'పురుషుడికి నాలుగు రుణాలు ఉంటాయి. దేవ రుణం, రుషి రుణం, పిత్రు రుణం, మనుష్య రుణం. పురుషుడు ఈ నాలుగు రుణాలు తీర్చాలి. లేకపోతే వాడికి పుణ్య లోకాలు లేవు. యజ్ఞముల వల్ల దేవతల రుణాన్ని, వేదాధ్యయనం వల్ల రుషుల రుణాన్ని, శ్రాద్ధ కర్మలు నిర్వర్తించడం ద్వారా పుత్రులను కని వారి ద్వారా పితురులకు ఉత్తమ గతులను కలిగించి, పిత్రు రుణాన్ని, దయా గుణాల వల్ల మానుష రుణాన్ని తీర్చుకుంటాడు. నేను పిత్రు రుణం తప్ప మిగిలిన అన్ని రుణాలు తీర్చుకున్నాను. సంతాన యోగం లేనిది పిత్రురుణం తీరదు. కాని ఈ మృగ శాపం వలన ఆ యోగం లేదు. ఏం చెయ్యాలి' అని ఆలోచిస్తూ ఆశ్రమానికి చేరుకున్నాడు.

కుంతీదేవిని పిలిచాడు. జరిగినది అంతా ఆమెకు చెప్పాడు. 'కుంతీ, సంతానం లేకుండా జీవించి ఒకటే మరణించీ ఒకటే. కనుక ధర్మమార్గం ద్వారా మనకు సంతానం కలిగేట్లు చెయ్యావా. కుంతీ నీకు ఇంకొక విషయం చెప్తాను. విను. పుత్రులు ఆరు రకాలు.. 1. ఔరసుడు 2. దత్తకుడు 3.కృత్రిముడు 4. గూఢోత్పన్నుడు 5. అపసిద్ధుడు 6. క్షేత్రజుడు. వీరికి రాజ్యంలో కాని ఆస్తిలో కాని భాగం ఉంటుంది.

ఇంకొక రకమైన పుత్రులు ఆరుగురు ఉన్నారు. వారు 1. కనీనుడు 2. సహోఢుడు 3. క్రీతుడు 4. పౌనర్భవుడు 5. స్వయం దత్తుడు. 6. జ్ఞాతుడు. వీరు కూడా పుత్ర సమానులే. కాని, వీరికి రాజ్యాధికారం కాని, ఆస్తిలో భాగం కాని లేదు.

మొదట నేను చెప్పిన వారిలో ఔరసుడు, క్షేత్రజుడు ముఖ్యులు.

(ఇంకావుంది)



తెలుగు అనుసరణ: మొదాలి వెంకట సుబ్రహ్మణ్యం, బిఎ, బిజిఎల్

ఆ గ్రామం అక్షరాస్యతలో వెనుకబడింది. ప్రభుత్వాలు దానిపై శ్రద్ధ పెట్టలేదు. అయితేనేం అక్కడి ప్రజలంతా సమష్టిగా తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నారు. తమ శ్రమదానంతో రహదారుల నుంచి నీటి వసతుల వరకూ అన్నింటినీ నిర్మించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు. వారే ఎక్లాస్‌పూర్ గ్రామవాసులు..




# అక్షరాస్యతకు దూరమైనా అభివృద్ధికి చేరువ

# 'ఎ'క్లాస్‌పూర్


నారాయణ పేట మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామం

అది ఒక కుగ్రామం... కర్నాటక సరిహద్దులో విసిరేసిన గ్రామం సంస్థానాదీశుల కాలం నుంచి ఇప్పటికీ ప్రతి గ్రామానికీ ఆదర్శంగా నిలుస్తున్నది. అసలే వెనుకబడిన జిల్లా. అందులో నారాయణపేట డివిజన్ మరింత వెనుకబడి ఉంది. ఆ డివిజన్‌లో ఉన్న ఎక్లాస్‌పూర్ కర్నాటక రాష్ట్రానికి కేవలం కిలోమీటర్ దూరంలోనే ఉంది. ఈగ్రామం పూర్వం లోకపల్లిగా ప్రసిద్ధి. ప్రస్తుతం ఉన్న ఎక్లాస్‌పూర్ గ్రామానికి లోకపల్లి సుమారు కిలోమీటర్ దూరంలో ఉండేది. అప్పట్లో లోకపల్లి సంస్థానం రాణి లక్ష్మీదేవి రాజ్యంలో ప్రాంత ప్రజలు ఎంతో సుఖశాంతులతో జీవనం గడిపారని చరిత్ర చెబుతున్నది. అయితే లక్ష్మమ్మ సంస్థాన పతనానంతరం లోకపల్లిలో ప్రజలకు సరైన పాలన లేక ఇబ్బందులు తలెత్తాయి. అదే సమయంలో వివిధ అంటురోగాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోతుండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కిలోమీటర్ దూరంలో ఉన్న బాలాజి వెంకటేశ్వరుని దేవాలయం ముందు గుడిసెలు వేసుకుని జీవించారని పాతతరం వారు చెబుతున్నారు. అక్కడే కాలక్రమేణా స్థిరపడి ఆగ్రామాన్ని ఎక్లాస్‌పూర్ గ్రామంగా నామకరణం చేసుకున్నారు. అయితే రెవిన్యూ డివిజన్ కేంద్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నాటక రాష్ట్రానికి కిలోమీటర్ దూరంలో ఉండడంతో ఈగ్రామాన్ని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. అందుకే అభివృద్ధిలో వెనుకబడిపోయింది. అందుకు నిరక్ష్యరాస్యత ఎక్కువ ఉండడం తోడైంది. అడిగే వారులేక.. ఎవరూ పట్టించుకోక ఈ గ్రామాన్ని సరిహద్దుకే నెట్టేశారు. గ్రామంలో అక్షరాస్యత లేకున్నా గ్రామప్రజలు మాత్రం ఎవరికీ తీసిపోకుండా తమ కాయ కష్టాన్నే నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. డివిజన్ లోనే కాదు జిల్లాలోనే అన్ని గ్రామాల నుంచి వలసలు పోయారు. కాని వలస పోని వారు ఉన్నారంటే అది కేవలం ఎక్లాస్‌పూర్ గ్రామస్తులనే చెప్పవచ్చు. ప్రస్తుతం గ్రామ ప్రజల జీవన స్థితిగతులను పరిశీలిస్తే సమాజమే ఆశ్చర్యపోతుంది. తమ గ్రామాలకు ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చినా అంత అభివృద్ధి సాధించలేకపోయాం.చివరకు వలసలు పోక తప్పడం లేదని అందరు అనుకుంటుంటారు. కానీ ఎక్లాస్‌పూర్ గ్రామస్థులు మాత్రం ఇందుకు భిన్నం.

**జీవనాధారం వ్యవసాయం..హమాలి..**

ఎక్లాస్‌పూర్‌లో ఉన్న ఇళ్ళు 275, మొత్తం జనాభా రెండువేల 4వందలు. అందులో సగం కుటుంబాలు వ్యవసాయం పై సగం కుటుంబాలు హమాలి పనిపై జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో వ్యవసాయ భూమి తరి 250ఎకరాలు, ఖుస్కి 470 ఎకరాలు మాత్రమే ఉంది. ఒక్క భూస్వామికి ఉన్నంత భూమి కూడా ఊరి మొత్తానికి లేదు. ఉన్న భూములనే సాగు చేసుకుంటూ హమాలి పనులు చేసుకుంటూ కుటుంబాలను ఏ చింతా లేకుండా సజావుగా నడుపుకుంటున్నారు. పాతతరం నుంచి కూడా ఈ ఆన వాయితిని కొనసాగిస్తు వస్తున్నారు. కేవలం జీవనం గడవడానికే ప్రాధాన్యత ఇవ్వడం.. మారుతున్న కాలానికి అనుగుణంగా పాతతరం ఆలోచన మారకపోవడంతో అక్షరాస్యత పెరగలేదు. ఇరవై ఏళ్ళ క్రితం కేవలం 'యశ్వాల్‌యాదవ్ 'అనే వ్యక్తి మాత్రమే అప్పట్లో ఎంఎ డిగ్రి సాధించారు. ఆ తరువాత ఎవరుకూడా చదువు పట్ల ఆసక్తి చూపక పోవడంతో అక్షరాస్యత తగ్గిపోయింది. కాలక్రమేణా కొంత మార్పు వచ్చి నాలుగేళ్ళ క్రితం ఇద్దరు బ్యాచిలర్ డిగ్రి పొందారు.అందులో ఒక విద్యార్థి,ఒక విద్యార్థిని ఉన్నారు. డిగ్రి పొందిన విద్యార్థిని పెళ్ళి చేసుకుని వెళ్ళి పోవడంతో గ్రామానికి మొత్తం కేవలం ఒకేఒక్క పట్టభద్రుడు ఉన్నాడు. అయితే ప్రస్తుతం 8మంది విద్యార్థులు మాత్రం డిగ్రీ చదువుకుంటుండడం విశేషం.

గ్రామానికి మొత్తం ముగ్గురే ఉద్యోగులు ఎక్లాస్‌పూర్ గ్రామానికి మొత్తం ప్రభుత్వ ఉద్యోగులు కేవలం ముగ్గురే ముగ్గురు ఉండడం గమనార్హం. అందులో ఉన్న ముగ్గురు కూడా ఆర్టీసిలో ఉండడం విశేషం. ఒకరు కండక్టర్‌గా ఇద్దరు డ్రైవర్లుగా ఉన్నారు. మిగతా ఉద్యోగాలు పొందే ప్రయత్నం చేయకపోగా ఆ స్థాయి చదువులకు సైతం ఆసక్తి చూపకపోవడం చూస్తే అక్షరాశ్యతను అవగతం చేసుకోవచ్చు. ఇప్పుడిప్పుడు గ్రామస్థులు చదువుపట్ల ఆసక్తి పెంచుకుని తమ పిల్లలను చదివిస్తున్నారు.

**గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దిన యువత**

ప్రభుత్వ ఉద్యోగాలు లేకున్నా,సంపూర్ణ అక్షరాశ్యత లేకున్నా ఎవరికీ తలవంచక, ఎక్కడా రాజీపడక గ్రామ భారతి సంఘాన్ని గ్రామ యువత ఏర్పరుచుకుని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. శ్రమదానం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంతర్గత రోడ్లు, నీటి వసతి తదితర ప్రజావసరాలను సమకూర్చారు.



గ్రామ పంచాయితీ కార్యాలయం

అయితే గ్రామంలోని యువకులు వృద్ధులు, మధ్య వయస్కులు గ్రామాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. అయిన్పటికీ ఈ గ్రామం తమకు పుణ్య భూమి జన్మ భూమి ఎప్పుడూ తన బిడ్డలను దూరం చేసుకోదని అంటూ తమ గ్రామం అదేవిధంగా తమను ఆదుకుంటున్నదని అన్నారు. దూర ప్రాంతాలకు వలసపోయి సొంతవారికి దూరంగా ఉండడం కన్నా ఎక్కడైనా చేసేది కష్టమే అది ఇక్కడే చేసు కుంటే ఇంటిపట్టున అందరితో కలిసి ఉంటామని పేర్కొంటున్నారు. అందుకే గ్రామంలోనే వ్యవసాయం చేసుకుంటూ, పక్కనే ఉన్న నారాయణపేటలో హమాలి పనులు చేస్తూ,పాలు విక్రయిస్తూ హాయిగా జీవ నం సాగిస్తున్నామని వలస వెళ్ళాల్సిన పని లేదని హుందాగా చెబుతున్నారు. అక్షరా స్యత లేకున్నా, ప్రభుత్వం, అధికారుల సహకారం లేకున్నా వలస పోకుండా జీవ నం సాగిస్తూ అందరికీ ఆదర్శంగా జీవి స్తుండడాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.


నారాయణపేటలో హమాలీ పనిలో నిమగ్నమైన గ్రామస్థులు.

## సిని 'మాయా' లోకం

**గ్లిజరిన్ అక్కర్లేకుండా..కన్నీళ్లు రాలాలి. పొదుపైన మాటతో కంటతడి పెట్టించాలి. ఓ అమ్మ, ఓ అక్క, ఓ వదిన.. ఎలాంటి పాత్రలోనయినా.. సహజంగా ఒదిగిపోవాలి. ఎవరుంటారు అలా?.. ఎవర్నడిగినా కచ్చితంగా చెప్పే పేరు ఒక్కటే. సహజనటి జయసుధ! నేడు సికింద్రాబాద్ ఎమ్మెల్యే గా సేవలందిస్తున్నా..అడపాదడపా చిత్రాల్లో నటిస్తూ..తన సహజ సిద్ధమైన అభిరుచి ని విడనాడనని చెప్పుకనే చెబు తున్నారు ఆమె. ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణంరాజు..ఇలా అగ్ర హీరోలందరి సరసన కథానా యికగా నటించిన జయ సుధ ప్రస్తుతం యువహీరోల తల్లి పాత్రల్లో మెరుస్తూ... సహజ శైలిలోని నటనను నేటికీ తెరపై కొనసాగిస్తున్నారు. ఇప్పుడు- అప్పుడు అనే కోణంలో రాజకీయం, హీరోయిన్, సినిమా.. తదితర సంగతులు సహజనటి మాటల్లోనే...**

# శ్రీదేవిలా చేయాలనుకొంటే సహజనటి ఉండేది కాదు



**రాజకీయం, సినిమా..ఈ బండి ఎలా సాగు తోంది?**

క్రియాశీల రాజకీయాల్లోకి వెళ్లాక సినిమాల్లో నటించనని చెప్పాను. అయితే..కొన్ని కార ణాల వల్ల అడపాదడపా చిత్రాలు చేయా ల్సొవస్తోంది. ప్రస్తుతం ఓ రెండు సినిమాల్లో మంచి పాత్రల్లో నటిస్తున్నా. నెలలో పది రోజులు సినిమాలకి, మిగతా కాలాన్ని రాజకీయ జీవితానికి కేటాయించాను.

**రాజకీయం, సేవ..కొంచెం విడమర్చండి?**

రాజకీయంలో ఈ కొద్దిపాటి జీవనంలో చాలా నేర్చుకున్నా. అయితే సంతృప్తి అంతగా లేదు. స్వతహాగా..రాజకీయాల్లో నేనూ మారాల్సి ఉంది. లేకపోతే..అయ్యే పని కాదిక్కడ. రాజకీ యాలూ సేవే. అన్నిటికంటే ఉత్తమమైనది 'సామాజిక సేవ' అనేది నా భావన.

**అప్పటి హీరోయిన్, ఇప్పటి హీరో యిన్.. పోలికలు?**

ఇప్పటి కథానాయికల స్థితి- ఆరు సీ న్లు, నాలుగు పాటలు అన్నట్లుంది. న టనకు ఆస్కారమే లేదు. అప్పట్లో ఉన్న నాయికా ప్రాధాన్యత ఇప్పుడు లేదు.

**నేటి నాయికల్లో ..అంత లేదంటారా?**

నేటి కథానాయికలు బాగానే నటిస్తున్నారు. కాకపోతే వారికి దక్కే పాత్రలకే అంత వెయిట్ లేదు. వాటితో ముడిపెట్టి వారి నటనను పరిగణించడం తప్పు. 'శివరంజని', 'మేఘసందేశం', 'ప్రేమా భిషేకం' 'ఆమెకథ' పాత్రలు ఇప్పటి నాయికల కు ఉన్నాయా? ఒకవేళ అలాంటి పాత్రలు వచ్చి చేసినా..అయ్యో! అన్నీ అలాంటివే చేస్తు న్నారే.. అని ఎవరైనా అంటే.. వెంటనే మినీ స్కర్టులకు దిగిపోక తప్పదు. కెరీర్ విషయంలో అంతే మరి! శ్రీదేవిలా చేయాలని అప్ప ట్లో నేను అనుకొని ఉంటే సహజనటి ఉండేది కాదు.

**తెలుగమ్మాయి ఎందుకు హీరోయిన్ కాదు?**

తెలుగమ్మాయిల్లో హీరోయిన్ మెటీరియల్ తక్కువ. ఉత్తరాది వారి ఛాయతో పోల్చుకుని కొంత ఆత్మన్యూనతకి గురవుతారో..ఏమో? నాకైతే తెలీదు. అయితే..ఓ విషయాన్ని కూడా గమనించాలి. కోట్లు ఖర్చుపెట్టే నిర్మాత దర్శకు డితో కలిసి బోలెడు లెక్కలేసుకుని పాత్రల ఎం పిక చేసుకుంటాడు. సుహాసిని, బింధుమాధవి, శ్రేయా ధన్వంతరి ..అచ్చ తెలుగమ్మా యిలు.. అయినంత మాత్రాన వారిని ఏ జెనీలియా పా త్రకో..అనుష్క పాత్రకో తీసుకోలేరు. అలా కొ న్ని లెక్కలుంటాయి. పాత్రని బట్టి అవకాశం.

**సినిమా...అప్పటి సెట్స్, ఇప్పటి సెట్స్?**

సెట్స్‌లో..క్రమశిక్షణ విషయంలో ఆ రోజులు నేడు లేవు. అప్పటి దర్శకులతో పని చేస్తే.. షూటింగ్ అనే భావనే ఉండేది కాదు. ఆహ్లాదంగా అంతా సాగిపోయేది. ఇప్పటి వారిలో ప్రతిభావంతులున్నా సమయపాలన.. అప్పుడంతగా లేదు.

**సహజనటి బిరుదు ఎలా?**

సహజనటి అనే బిరుదు మీడియానే ఇచ్చింది. దానికోసం ప్రత్యేకించి సభా కార్యక్రమాలేం జరగలేదు. ఎప్పుడు, ఎలా..ఆ బిరుదు స్థిరప డిందో నాకే తెలీదు. అందాల తార అనో.. గ్లామర్ డాల్ అనో రాసే వాళ్లే సహజనటి జయ సుధ అని రాశారు. అదలా స్థిరపడిపోయింది అంతే. నాకు అందుకు తగ్గ పాత్రలే వచ్చాయి కూడా. అంతా దేవుని దయ!

**నేటి హీరోల గురించి?**

వరుణ్ సందేశ్ పక్కింటి కుర్రాడిలా చలాకీ అయిన కుర్రాడు. అల్లు అర్జున్ ప్రతిభగల నటుడు. శర్వానంద్, నాని చక్కని నటులు. రవితేజ సహజనటుడు. ఇంట్లో కనిపించే సాదాసీదా కుర్రాడిలా..రవితేజ మాటలు సింపుల్‌గా ఉంటాయి మరి! బాలకృష్ణ చూడచక్కని హీరో.

**బుల్లితెరపై ఆగిపోయారు...కారణం?**

బుల్లితెరపై 'మీ జయసుధ' కార్యక్రమం అప్పట్లో నాకెంతో పేరు తెచ్చింది. రాజకీయా ల్లోకి రావడానికి దోహదపడిన కార్యక్రమం అది. 40ఎపిసోడ్లు ప్రసారం అయ్యాయి. 30 కుటుం బాలకు ఆ షో ద్వారా లబ్ది చేకూరడం ఓ విశేషం. ప్రస్తుతం సీరియల్స్, టాక్ షోలు చేయాలనే ఆసక్తి ఉంది.

**నిర్మాతగా మీ కెరీర్‌ని ఓసారి గుర్తు చేయాల్సొస్తే..?**

అక్కినేని హీరోగా డా॥దాసరి దర్శకత్వంలో 'ఆదిదంపతులు' చిత్రాన్ని నిర్మించాను. పెద్ద హిట్. తర్వాత 'కాంచన సీత' ద్వారా రఘువర న్ని పరిచయం చేశాం. 'కలికాలం' తర్వాతి సినిమా. రెండూ పెద్ద విజయాలు ఇచ్చిన సినిమాలు. అటుపై మూడు వరుస ఫ్లాపులు. దాంతో నిర్మాతగా తగ్గాను. ఓసారి కులుమనాలి షూటింగ్ టైం లో షారూఖ్‌ని కలిశాం. 'అదృష్టం' చిత్రాన్ని షారూఖ్‌తో హిందీలో చే యాలని తలిచినా.. కుదరలేదు. అక్ష య్‌కుమార్‌తోనూ ప్రణాళిక వేసినా అదీ అటకెక్కింది. తర్వాత 'వింతకో డలు', 'మేరా పతి సిర్ఫ్ మేరా హై' చిత్రాలు నిర్మించాను 'హ్యాండ్సప్'తో నిర్మాతగా నాకౌట్ అయ్యాను.



**నటిగా అసంతృప్తి?**

ఉంది. హాలీవుడ్‌లో మెరిల్ స్ట్రీప్ చేసిన పాత్రలు చేయాలనున్నా.. ఇక్కడ కుదరదు. నాలుగు డైలాగులతో మెరిసే పాత్రలు తప్ప కొత్తగా ఇక్కడ పుట్టవు. 'అమ్మా నాన్న తమిళమ్మాయి', 'కొత్త బంగారులోకం', 'బొమ్మరిల్లు'..అమ్మ పాత్రలు రావడం అరుదు.

**సహజనటి చెప్పిన ఎన్నో సంగతులు.. ఎన్నెన్నో విశేషాలు!**

★ ఇప్పటికి 250పైగా సినిమాల్లో నటించాను. నా కెరీర్‌లో నేను నటించిన 24 సినిమాలు ఒకే ఏడాదిలోనే రిలీజైన అరుదైన సందర్భముంది.

★ మా ఆంటీ విజయనిర్మల అప్పట్లో తెలుగు సినిమాల్లో హీరోయిన్‌గా చాలా ఫేమస్. ఆమె భర్త, సూపర్‌స్టార్ కృష్ణగారు బిజీ హీరో. చిన్న వయసులోనే..షూటింగులు చూడడానికి తరచుగా వారితో వెళుతుండే దాన్ని. ఆ క్రమంలోనే సినిమాపై ప్యాషన్ పెరిగింది. హీరోయిన్లు వేసుకునే కొత్త కొత్త డ్రస్సులు, బంగారు ఆభరణాలు నన్ను ఎ క్కువగా ఆకర్షించేవి. నేనూ న టినయితే రోజూ వాటిని ధరించేయొచ్చు కదా అనుకునే దా న్ని. అదేగాక సినిమావాళ్లు ఎప్పు దూ కొత్త ప్రదేశాలకు వెళుతుం టారు. నాక్కూడా ప్రయాణాలు, కొత్త ప్లేసులు చూడడమంటే ఆసక్తి. బహుశా ఈ కారణాల వల్లే నటినయ్యానేమో!

★ నిజానికి నా సినీరంగ ప్రవేశం అంత సులువుగా ఏం జరగలేదు. విజయనిర్మల ఆంటీ సినిమాల్లో కొనసాగుతున్నప్పుడు నా వయసు 12. నాన్న నేను షూటింగులకెళ్లడాన్ని అస్సలు సహించేవారు కాదు. పైగా సినిమాల్లో ఆడవాళ్ల ప్రవేశానికి పూర్తి వ్యతిరేకం. దాంతో నాన్నకు తెలియకుండానే షూటింగులు చూడ్డానికెళ్లొచ్చేది. మా అమ్మమ్మ, నాన్నమ్మలు మాత్రం సినిమా విషయంలో ప్రోత్సహించే వారు.

★ నాన్న అనుమతి లేకుండా షూటింగులకు వెళితే..అది తెలిశాక స్టడీ గురించి క్లాసుపీకే వారు. చదువుపై దృష్టి పెట్టమని షంటేవారు. కానీ నేను చాలా బ్యాడ్ స్టూడెంట్. ఆటలు, డాన్సులు, సినిమాలపైనే ఆసక్తి. క్రికెట్ అంటే పిచ్చి ఇష్టం. నేనో ఫేమస్ క్రికెట్ గ్రౌండ్ పక్కనే ఉన్న హాస్పిటల్‌లో పుట్టానట తెలుసా?

★ ఎలాగోలా ఆంటీ నాన్నను ఒప్పించి తన సినిమాలో బాలనటిగా నటించే అవకాశం ఇప్పించింది. నేను చాలా హ్యాపీ. ప్రతి నిమిషాన్ని ఆస్వాధించాను ఆ క్షణాల్లో!

★ బాలనటిగా తొలిసినిమా పూర్తయ్యాక.. నాన్న మళ్లీ స్కూలుకెళ్లమని గొడవచేశారు. కానీ నేను అందులో జీరో. చదువునుంచి ఎస్కేప్ అవ్వడానికి సినిమాల్లోకెళ్లాలని పట్టుబట్టాను. ఏడ్చి ఫైట్ చేశాను నాన్నతో.

★ తర్వాత సినిమా కె.బాలచందర్ 'అ పూర్వ రాగంగల్'. అప్పుడు నా వయసు 14. ఓ యుక్త వయసు అమ్మాయి తన కంటే చాలా పెద్ద వాడిని ప్రేమించడం, ఓ యువకుడు వృద్ధురాలి ప్రేమలో పడ దం..ఇలా రెండు డైమన్షన్లు ఉన్న సినిమా అది. కమల్ హాసన్ తనకంటే చాలా పెద్దదైన శ్రీవిద్యని ప్రేమించే పాత్ర చేశారు. ముసలా డిని ప్రేమించే యువతిగా నేను నటించాను. ఆ సినిమా పెద్ద హిట్. తొలిసారి చీరకట్టింది కూడా ఆ సినిమాలోనే. ఇప్పటికీ అది మర్చి పోలేను. ఓ యువతి ఓ వృద్ధుడితో లవ్‌లో పడడం అనేది చాలా టఫ్ పాయింట్. బాల చందర్ చాలా టఫ్ టాస్క్‌మాస్టర్. సరిగ్గా నటించకపోతే..వదిలేవారు కాదు. మళ్లీ మళ్లీ చేయించేవారు. అతడి చీవాట్లకు..నేనైతే సెట్స్‌లోనే ఏడ్చేసేదాన్ని.

★ నన్నెవరైనా తిడితే అస్సలు నచ్చదు. సెట్స్‌లో ఎన్నో దండకాలు పడేవి. అన్నీ మౌనంగా భరించాల్సి వచ్చేది. ఎందుకు ఇవన్నీ భరించడం అని అమ్మ కూడా నన్ను ప్రశ్నించేది.. కొందరు సీనియర్లు తర్వాత సర్ది చెప్పేవారు.

★ ఏదేమైనా..అలా నాలుగైదు సినిమాలు తమిళ్‌లో చేశాక..తెలుగులో ఓ మంచి అవకాశం వచ్చింది. టైటిల్ 'లక్ష్మణ రేఖ'. ఆ తర్వాత 1975లో కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో 'జ్యోతి' చిత్రంతో బ్రేక్ అందుకున్నా. ఆ సినిమా నా కెరీర్‌నే మార్చింది. 17ఏళ్ల బాలిక ఓ



పెద్ద డ్రామాలో గడిపే కథ అది. హిందీ సినిమా-మిల్లీ ఆ చిత్రానికి ఇన్స్పిరేషన్. జయబాధురి కథానాయిక. ఆ సినిమా హిట్ తర్వాత వెనుతిరిగి చూసిందే లేదు. అప్పట్లో సావి త్రికి మారు పేరు అని పత్రికలవాళ్లు రాశారు కూడా. దాన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు నా క్రేజ్.

★ నాకు భాషతో ఎప్పుడూ సమస్య అనేదే లేదు. స్వతహాగా మద్రాసువాసిని. తెలుగులో సినిమాలు చేయాల్సొచ్చేది. మీకు తెలుసా? 225 సినిమాలు తెలుగు నేర్చుకోకుండానే నటించేశా. అయితే నాకు జ్ఞాపకశక్తి ఎక్కువ. రాసి చ్చిన డైలాగులను బాగానే చెప్పేయగలిగేదాన్ని. అవసరమైతే ఆంగ్లం, తమిళ్‌లోకి సంభాషణలు మార్చుకుని చెప్పేదాన్ని. దర్శకుడు ఏం చెబితే అది చేసేయడమే. నటించడానికి ఎప్పుడూ అస్సలు కష్టించిందే లేదు.

★ సినిమా అంటేనే చిరాకు పుట్టేదాకా



నటించాను. ఒకే ఏడాదిలో నా సినిమాలు 24 రిలీజయ్యాయి. ఎక్కడ చూసినా నా ఫేస్‌తోనే వాల్‌పోస్టర్లు. అప్పట్లోనే ఎందుకీ రంగంలోకి వచ్చానా అనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఓ టైంలో వెగటు పుట్టింది కూడా. కూర్చో దాని కి, తినడానికే టైముండేది కాదు. సక్సెస్‌గురించయితే ఆలోచించేదాన్నే కాదు. ఆ క్రమంలో అసహ్యం కూడా పెరిగింది. ఎందుకీ రంగాన్ని ఎంచుకున్నవని నన్ను నేను ప్రశ్నించుకు నేదాన్ని.

★ 10ఏళ్ల పాటు షూటింగుల్లో ఎంత బిజీగా గడిపానో నాకే తెలీదు. అది చాలా క్లిష్టమైన సమయం. ప్రతి నిమిషాన్ని ఎంతో ద్వేషించాను. ఆ క్రమంలోనే 1985లో జితేంద్ర కజిన్ నితిన్ కపూర్ (పంజాబీ)ని వివాహమాడాను.

★ అప్పట్లోనే ఎన్నో తెలుగు సినిమాలు హిందీలోకి రీమేకయ్యేవి. వాటిలో రాఘవేంద్రరావు, దాసరి నారాయణరావు సినిమాలు ఎక్కువ ఉండేవి. డా॥దాసరి దర్శకత్వంలో 25వరకూ సినిమాల్లో నటించాను. అవే సినిమాలు హిందీకెళ్లేవి. అక్కడ రేఖ నా పాత్రలు చేసే వారు. జితేంద్ర రీమేక్ చేసేవారవన్నీ.

★ 80ల్లో సినిమాలన్నీ మద్రాసులోనే షూటింగ్ చేసేవారు. మేం హైదరాబాద్‌కి వచ్చి మహా అయితే ఆరేళ్లు అయ్యుంటుంది.

★ నా సినిమాలు హిందీలోకి రీమేకయ్యే క్రమంలోనే జితేంద్ర కజిన్‌తో పరిచయం మొదలైం ది. ఆయనకి క్రికెట్ అంటే నాలానే మహాపిచ్చి. ఇద్దరం పుస్తకాలు ఇచ్చి పుచ్చుకోవడం, క్రికెట్ గురించి మాట్లాడుకోవడం చేసేవాళ్లం. ఆ క్రమంలోనే నెమ్మదిగా ప్రేమ చిగురించింది మామధ్య. తర్వాత ఒకటయ్యాం.

★ 1986లో తొలి బిడ్డకు జన్మనిచ్చాను. డెలివరీ తర్వాత రెండేళ్లు సినిమాకి గ్యాపొచ్చింది. 1988లో మళ్లీ నటనలోకి వచ్చాను. మళ్లీ 1990లో రెండోసారి అమ్మనయ్యాను. రెండేళ్ల గ్యాప్. ఖాళీగా ఉంటే బోర్. అందుకే నటనలోకి రీఎంట్రీలు.

★ ఒకసారి అమ్మ అయ్యాక అన్నీ అమ్మ పాత్రలే. తప్పితే అక్క పాత్రలు. ప్రస్తుతం పరిశ్రమ లో కొనసాగుతున్న ట్రెండ్ అదే. సో ఇలా కంటిన్యూ అయిపోతున్నా.

– *శివాజీ కొంతం*

# చరిత్రలో ఈ వారం

**పుట్టపర్తి నారాయణాచార్య జయంతి:** 28-3-1915న పుట్టపర్తి నారాయణాచార్య అనంతపురం జిల్లా చియ్యేరు గ్రామంలో జన్మించారు. దక్షిణభారతదేశపు భాషలతో పాటు బెంగాలీ, మరాఠీ, ఫ్రెంచి, పార్సీ భాషను నేర్చుకుని 14 భాషలలో ప్రవీణులయ్యారు. పద్నాలుగు సంవత్సరాల వయసులోనే 'పెనుగొండ లక్ష్మి' అనే పద్యకావ్యాన్ని రచించారు. ఈ కావ్యం విద్వాన్ పరీక్షకు సైతం ప్రభుత్వం వారిచే పాఠ్యగ్రంథంగా ఎన్నికకాబడటం విశేషం. మరో విశేషమేమిటంటే అప్పటికి నారాయణాచార్య విద్వాన్ పరీక్ష రాసే వయసు కూడా లేదు. ఆ తర్వాత నారాయణాచార్య విద్వాన్ పరీక్ష రాయవలసి వచ్చినప్పుడు తాను రచించిన ఈ పెనుగొండ లక్ష్మి అనే పద్యకావ్యాన్నే పాఠ్యగ్రంథంగా చదువుకోవాల్సివచ్చింది. బహుశా ఏ కవికీ, ఏ రచయితకూ కూడా ఇటువంటి అనుభవం ఎదురైవుండదు. ఇరవై వేల ద్విపదులతో పుట్టపర్తివారు పండరి భాగవతాన్ని రచించారు. ప్రఖ్యాత కవి విశ్వనాధ సత్యన్నారాయణ రచించిన ఏకవీర నవలను పుట్టపర్తి నారాయణాచార్య మళయాళంలోకి అనువదించారు. ఇంకా అగ్నివీణ, షాజీ, గాంధీజీ ప్రస్థానం, సాక్షాత్కారం మొదలైన ఇతర కృతులు రచించారు పుట్టపర్తివారు. సెప్టెంబర్ 1, 1990 సంవత్సరం పుట్టపర్తి నారాయణాచార్యులు దైవసాన్నిధ్యాన్ని పొందారు.






**చిత్తూరు నాగయ్య జయంతి:** తెలుగు సినీ పరిశ్రమకే పితామహులు, పూజ్యులు, స్వాతంత్ర్య సమరయోధుడు, అజాతశత్రువు అయిన చిత్తూరు నాగయ్య మార్చి 28, 1904 న గుంటూరు జిల్లా రేపల్లెలో జన్మించారు. వృత్తిరీత్యా ఆయన చిత్తూరు జిల్లాలో స్థిరపడి అక్కడే అనేక నాటకాల ప్రదర్శనలు ఇవ్వడంతో ఆయన రంగస్థల నటుడు చిత్తూరు నాగయ్యగా చిరపరిచితులు. నాగయ్య స్వతహాగా గాయకుడు కూడా. ఆయన ఇంటిపేరు ఉప్పల ధడియం. కొంతకాలం హెచ్ఎంవి గ్రామఫోన్ రికార్డు కంపెనీలో మ్యూజిక్ డైరక్టర్‌గా కూడా పనిచేసేవారు. ఆయన నటించిన దేవత, సుమంగళి, వందేమాతరం, స్వర్గసీమ, పోతన, వేమన, త్యాగయ్య, రామదాసు మొద లైన సినిమాలు కళాఖండాలుగా చెప్పదగినవి.







## చరిత్రలో మరికొన్ని...

**మార్చి 27:**

★ ప్రపంచ రంగస్థల దినోత్సవం.

1998: మెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వారు వయాగ్రా మందును మగవారి నరాలబలహీనతకు ఔషధంగా ధ్రువీకరించారు.

**మార్చి 28:**

★ జాతీయ షిప్పింగ్ దినోత్సవం.

1868: ప్రసిద్ధ రష్యను రచయిత మాగ్జిమ్ గోర్కీ జన్మించాడు.






1955: బెజవాడ గోపాల రెడ్డి ఆంధ్ర రాష్ట్ర (ఆంధ్రప్రదేశ్ కాదు) రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడు.

**మార్చి 29:**

★ అంతర్జాతీయ రైల్వే కార్మిక దినోత్సవం.

1857: ఆవు కొవ్వుతో తయారుచేసిన తూటాను వాడేందుకు నిరాకరించి మంగళ్ పాండే అనే సైనికుడు ఒక బ్రిటిష అధికారిని కాల్చి చంపాడు. మొదటి భారత స్వాతంత్ర్య పోరాటానికి నాంది ఇది.

1974: అమెరికాకు చెందిన 'మేరినర్-10' అనే ఉపగ్రహం బుధగ్రహాన్ని సమీపించి 700 ఫొటోలను పంపించింది. బుధగ్రహ పరిశోధనకు ఈ ఫొటోలు ఎంతో ఉపక రించాయని చెబుతారు.

**మార్చి 30:**

1929: భారత ఇంగ్లాండు ల మధ్య విమాన సేవలు మొదలయ్యాయి.

1992: బెంగాల్‌కు చెందిన ప్రఖ్యాత సినీ దర్శకుడు సత్యజిత్‌రేకు అస్కార్ గౌరవ అవార్డు ప్రధానం జరిగింది.

**మార్చి 31:**

1504: సిక్ గురు అంగద్ జన్మించాడు.

1919: హైదరాబాదు లో హైకోర్టు భవన నిర్మాణం పూర్తయింది.

**ఏప్రిల్ 1:**

1889: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపకుడు డా॥ హెడ్గెవార్ (కేశవ బలిరాం హెడ్గెవార్) జన్మించాడు.

1935: భారతీయ రిజర్వు బ్యాంకు స్థాపించబడింది.

★ ఫూల్స్ డే

**ఏప్రిల్ 2:**

1933: ప్రముఖ క్రికెట్ ఆటగాడు మహారాజా రంజిత్‌సిన్హ్‌జీ మరణించాడు. ఈయన పేరిటే భారత్‌లో రంజీ ట్రోఫీ పోటీని మొదలుపెట్టారు.

1972: చార్లీ చాప్లిన్ అమెరికాకు తిరిగి వచ్చాడు.

## వింతలు విశేషాలు

# ఇదీ... ఫూల్స్ డే చరిత్ర..!




ఒకప్పుడు ఫ్రాన్స్‌లో ఏప్రిల్ ఫస్ట్‌న కొత్త సంవత్సర వేడుకలు జరుపుకునేవారు. 1582లో రాజైన చార్లెస్-9 కేలెండర్‌ని మార్చేసి జనవరి 1న కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవా లని ఆదేశాలు జారీ చేశాడు. అయితే సమాచర వ్యవస్థ అంతగా వృద్ధి చెందని ఆ కాలంలో ఆ వార్త దేశంలోని ప్రజలందరికీ త్వరగా చేరలేదు. రాజధానికి దగ్గర్లోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే చేరింది. ఈలోగా మళ్ళీ కొత్త ఏడాది వచ్చేసింది. రాజాజ్ఞ తెలిసిన కొందరు జనవరి ఫస్టున కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కొందరు మాత్రం మొదటి నుంచీ వస్తున్న ఆచారాన్ని మార్చడానికి ఇష్టప డక జరుపుకోలేదు. వాళ్ళు మాత్రం యధా విధిగా ఏప్రిల్ 1 వరకు ఆగి ఆ రోజు మాత్రమే కొత్త సంవత్సర వేడుకల్ని జరుపు కున్నారు. జనవరి ఫస్ట్‌న జరుపుకున్న వారు ఇది చూసి, ఏప్రిల్ ఫస్ట్‌న జరుపుకున్న వారిని ఫూల్స్ అని పేర్కొంటూ గేలి చేసేవారు. వాళ్ళకి తెలీకుండా పేపర్ చేపల్ని వాళ్ళ వెనక భాగాన కట్టి ఆటప ట్టించేవారు. అంతే కాకుండా వాళ్ళని గేలానికి చాలా తేలిగ్గా తెలివితక్కువతనంతో దొరికిపోయే చేపలక్రింద జమకట్టి, వాళ్ళని ఏప్రిల్ ఫిష్ అంటూ అల్లరి పెట్టేవారు.

ఈ ఆటపట్టించే విధానం ఏప్రిల్ ఫూల్స్ డేగా మరో రెండు వందల ఏళ్ళకల్లా అమె రికా, బ్రిటన్, స్కాట్లండ్ తదితర దేశాలకు తెలిసిపోయింది. అలా ప్రపంచ మంతా పాకిపోయింది. ఒకరిపై మరొకరు ఎన్నో రకాల జోక్స్ వేసుకోవడం ఆనవాయితీ అయ్యింది. అది రానురాను ప్రాక్టికల్ జోక్స్ చేసుకునే స్థాయికివెళ్ళింది. ఈ ప్రాక్టికల్ జోక్స్ మొదట్లో సున్నితంగా ఉన్నా, అప్పుడప్పుడు కాస్త శ్రుతి మించడం జరుగుతూ ఉంది. ఏదేమైనా సరదాగా, సంతోషంగా జరుపుకునే ఈ వేడుక మన దేశంలోనూ మారుమూల గ్రామాల్లోకి సైతం పాకిపోయింది.

# లిటిల్ మాస్టర్



ఆ టైటిల్ చూడగానే ఇదేదో సచిన్ గురించి స్టోరీ అనుకునేరు. ఇది సచిన్‌కు సంబంధించింది కాకపోయినా... అతని అడుగుజాడల్లో రికార్డులు సృష్టించిన మరో ఆటగాడి స్టోరీ. కాకపోతే ఇది క్రికెట్‌లో కాదు, చెస్‌లో. నిజానికి 14 ఏళ్ళ వయసులో పిల్లలు ఏం చేస్తారు? వారేం చేస్తారు ఆ వయసులో... స్కూలు చదువు కూడా పూర్తికాదు కదా! అంటారా? అవును నిజమే! కానీ, ఆ వయసులో ఓ కుర్రాడు ఏకంగా చెస్ గ్రాండ్ మాస్టర్ అయ్యాడంటే నమ్ముతారా! ఏం నమ్మకం కుదరడం లేదా? అయితే చదవండి...

ఆ చిచ్చరపిడుగు పేరు ఫాబియానో ల్యూగీ కారునా. పుట్టింది ఇటలీలో. ఇటలీతో పాటు అమెరికా పౌరసత్వం కూడా కలిగివున్న ఈ లిటిల్ మాస్టర్... చెస్‌లో గ్రాండ్ మాస్టర్ అయ్యేనాటికి అతని వయస్సు 14 ఏళ్ళ 11 నెలల 20 రోజులు మాత్రమే. 2007లో ఈ హోదా దక్కించుకున్న కారునా ప్రస్తుత వయస్సు 19 సంవత్సరాలు. ఇటలీ, అమెరికా చరిత్రలో ఇంత చిన్న వయసులోనే గ్రాండ్ మాస్టర్‌గా అవతరించిన కారునా ప్రపంచరికార్డు సృష్టించాడు. 2009 ఏప్రిల్ ఫైడ్ (వరల్డ్ చెస్ ఫెడరేషన్) లిస్ట్ ప్రకారం... 2649 ఎలో రేటింగ్ ఉన్న కారునా... 18 ఏళ్ళ లోపు వయసులో ప్రపంచంలోనే అత్యధిక ఎలో రేటింగ్ ఉన్న ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.

# భక్తి పదబంధం-35

అచ్చు సుడొకు మాదిరిగా ఉన్న ఈ భక్తి పదబంధము మీ మెదడుకు పదు నుతో పాటు భక్తిసారాన్ని కూడా అందజేస్తుంది. మీరు చేయాల్సిందల్లా *ఓం-శి-వ-శం-క-రా-య-న-మః* అను భక్తి పద అక్షరమాలను ఖాళీగా ఉన్న గళ్ళలో పూరించాలి. నిలువు, అడ్డము 3గీ3 గళ్ళు గల తొమ్మిది బాక్స్‌ల్లోనే గాక రెం డు క్రాస్ వరుసల్లో కూడా ఒక అక్షరాన్ని ఒకేసారి మాత్రమే ఉపయోగించాలన్నది నిబంధ న. కరెక్టు సమాధానాలు రాసిన వారి పేర్లను వారం వారం ప్రచురిస్తాం. మీ సమాధానాలు మాకు బుధవారం లోపు ఈమె యిల్, ఫ్యాక్స్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. మా అడ్రస్:



**భక్తి పదబంధం**
**సూర్య ఆదివారం, సూర్యసౌధ,**
**ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,**
**జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,**
**ఫ్యాక్స్ - 040 2360 0024**
sunday@suryaa.com
రూపకర్త: పి.రాఘవరెడ్డి,
సెల్: 9440336489

**భక్తి పదబంధం - 34 సమాధానం**



**సమాధానం:** శీలా కిరణ్మయి, చెల్వూర్

# చిన్నారి

## బాల సాహితీ శిల్పులు-49

# పిల్లలకు మార్గదర్శకంగా ఉండాలి...

"బాల సాహిత్యం రాసే రచయితలకు గుర్తింపు కాని, డబ్బు కాని రాదు. కానీ సమాజాన్ని ప్రేమించే రచయిత తప్పకుండా పిల్లల్ని ప్రేమిస్తాడు. వారిని ప్రేమించడమంటే కలం పట్టుకొని వారి కోసం శ్రమించడం, తన వెంట వేలు పట్టుకుని మంచి సమాజానికి నడపించడం.. రచయితగా ఇది నా బాధ్యత అని భావిస్తాను" అంటారు ప్రముఖ బాలల రచయిత పుప్పాల కృష్ణమూర్తి.



పుప్పాల కృష్ణమూర్తి

నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ మండలం, లింగగిరి గ్రామంలో శ్రీమతి పుల్లమ్మ, సుబ్బయ్య దంపతులకు 1961, ఆగస్టు 10వ తేదీన జన్మించారు. ఎం.ఎ. (తెలుగు) చదివి బి.యిడి. చేశారు. ప్రస్తుతం ఉద్యోగరీత్యా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూర్యపేటలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. పుప్పా ల కృష్ణమూర్తి తన 16వ ఏట నుండే రచనలు చేయడం ప్రారంభించారు. 1981లో వీరు రాసిన 'మొదలు కాని కథ' కాలేజీ మేగజైన్‌లో ప్రచురించబడింది. ఇప్పటి వరకు 300 బాల ల కథలు, 50 సాంఘిక కథలు, 50 గల్పికలు, 50 వ్యాసాలు, 25 కవితలు రాశారు. పిల్లల కోసం వీరు రాసిన కథలు 3 పుస్తకాలుగా ప్రచురించారు. 'బుడి బుడి కథలు' 2004లో, 'మోసం', 'పాలపిట్ట' 2009లో కథల సంపుటాలుగా ప్రచురించి బాలల ముందుంచారు. ఇవేకాక 'జీవిత చక్రం', 'స్వేచ్ఛ- సౌందర్యం' సాంఘిక కథల సంపుటా లు, 'విష వలయం' అనే గల్పికలు కూడా పుస్తకాలుగా ముద్రించారు.

"నేడు సమాజంలో దేశభక్తి, నిర్భయత్వం, నిజాయితీ, హేతువాద దృక్పథం, మంచితనం, త్యాగం, కరుణ కరిగిపోతున్నాయి. ఈ సద్గుణాలని పిల్లలకు చిన్నతనంలోనే కథల ద్వారా నింపాలన్నదే నా ప్రయత్నం" అని చెప్పుకునే పుప్పాల కృష్ణమూర్తి రాసిన కథలు చదివితే ఆ విషయం మనకు స్పష్టంగా తెలిసిపోతుంది. ప్రతి కథలో నీతిని, మంచిని చెబుతూ రాస్తారు.

పుప్పాల కృష్ణమూర్తి రాసిన 'బుడి బుడి కథలు' పై పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 'కలిగి శివ' అనే విద్యార్థి పరిశోధన చేసి ఎం.ఫిల్. పొందారు. అదే విశ్వవిద్యాలయానికి చెందిన సైదులు అనే మరో విద్యార్థి ఆయన రాసిన 'జీవిత చిత్రం' కథల సంపుటిపై పరిశోధన చేసి ఎం.ఫిల్. కొరకు సిద్ధాంత గ్రంథం సమర్పించటం విశేషం.

"పిల్లలు తమ సంస్కృతిలో భాగమైన అనేక ఆటలు మరిచిపోతున్నారు. గతంలో నాయనమ్మ, తాతయ్యల పక్కన పడుకుని పండు వెన్నెల్లో, నిండుగా కథలు వినేవారు. నేటి మైక్రో ఫ్యామిలీస్‌లో, పట్టణ జీవనంలో వృద్ధులాక అదనపు లగేజీగా భావిస్తూ వారిని ఒంటరిగా వదిలేసి పోతున్నారు. తల్లిదండ్రులకు బతుకు పోరాటంలో తమ పిల్లలతో గడిపే తీరిక ఉండడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేస్తారు కృష్ణమూర్తి.

రాజీవ్ విద్యా మిషన్ నల్గొండ వారు ప్రచురించే 'జాబిలి' అనే బాలల మాసపత్రిక ఎడిటోరియల్ బోర్డు మెంబర్‌గా బాధ్యతలు వహిస్తున్న కృష్ణమూర్తి 2006 సం॥లో నల్గొండ జిల్లా స్థాయి బాలల వర్కుషాప్‌లో, 2007వ సంవత్సరంలో 'మామయ్య' పత్రిక నిర్వహించిన బాలల కథా రచయితల సదస్సులో చురుకుగా పాల్గొన్నారు. వీరు రాసిన అనేక కథలకు బహుమతులు కూడా పొందారు. 1991లో సాక్షి (పక్ష పత్రిక) నిర్వహించిన కథల పోటీలో 'జీవిత చిత్రం' కథకు ప్రథమ బహుమతి, 2006లో జాగృతి పత్రిక నిర్వహించిన కథల పోటీలో 'అంధేరి మే అన్వర్' కథకు ప్రోత్సాహక బహుమతి పొందారు. వీరి సాహితీ కృషి వెనుక భార్య రమాదేవి, పిల్లలు కోమల్ సుందర్, సృజన వార్ధిల సహకారం ఎంతో ఉందంటారు.



పైడిమర్రి రామకృష్ణ,
సెల్: 9247564699

రచయిత చిరునామా...
పుప్పాల కృష్ణమూర్తి
భవాని నగర్, కోదాడ - 508206,
నల్లగొండ జిల్లా. ఫోన్: 9912359345

## దారి కనుక్కోండి



## తేడాలను కనుక్కోండి



# తారా 'పదం'-35



## ఆధారాలు

### అడ్డం

2. ఓ మొక్కజాతి అటుగా (3)
4. 'సర్వసాధారణమే' మరోలా వ్రాసుకోండి (5)
7. బట్ట చీలిక అటుగా (3)
9. 'సోమాలియా' యధాతథంగా చెదిరినది (4)
11. 'చెలి' మరోలా దీర్ఘంగా వచ్చినది (4)
13. 'స్త్రీ' అటుగా (3)
14. 'చిలుకకి సరిజోడి (3)
15. ఆకాశం (3)
16. 'లూసియాన' అలాగే చెదిరినది (4)
18. మంచి పుస్తకం అటుగా (4)
19. 'సంత' సాగి చెదిరింది (3)
22. కాంతి సంవత్సరం దీనికి ప్రమాణం (5)
23. 'అస్తిక' చెదిరింది (3)

### నిలువు

1. ఘాటుగా వుండే పోపు వస్తువుపైకి పాకింది (3)
2. అవటు గ్రంథి స్రవించే హార్మోన్ (4) పైకి
3. 'కపిగుంపు' మరోలా (4)
5. 'ప్రియురాలు పిలిచే'లో 1,4,6 మాత్రమే పైకి రాసుకోండి (3)
6. విసర్జించే మూత్ర పరిమాణాన్ని తగ్గించుట, రక్తపీడనాన్ని పెంచుటకు ఉపయోగించే హార్మోన్ ఇది (5)
8. శరీరంలోని అన్నీ అంతస్రావి గ్రంథులు దీని నియంత్రణలో వుంటాయి (5)
9. 'పల్ల..... అభిమానం' అంటాం కదా అదే అదీ చెదిరింది (3)
10. మొక్కలలోని కెరోటిన్ ఈ రంగులో వుంటుంది (3)
12. 'అలు... ?' (3) క్రిందుగా
17. 'హత్య' హిందీలో క్రిందుగా వచ్చి చివర కొమ్ము తగిలించుకుంది (3)
20. 'మూగబాధని' ....... యాసలో అదీ చెదిరింది (4)
21. తిలకం (4)
24. అక్షరాలు దిద్దే సాధనం (3) క్రిందినుండి

## సై ఆట..........

నిర్వహణ: కలియుగం హుమాయూన్ సంఘీర్,
హైదరాబాద్, సెల్: 8143616342

## గతవారం తారా 'పదం' సమాధానాలు



# ప్రాస-పదనిస : 34

పక్కన ఇచ్చిన తెలుగు పదాలకు సమాన ఆంగ్ల పదాలతో గడులని పూరించండి. రంగువేసిన గళ్ళలోని అక్షరాలని కలిపితే... ప్లవన సూత్రాలు (Hydro Statics) ని కనుగొని 'యురేకా' అంటూ నినదించిన ప్రసిద్ధ గ్రీకు శాస్త్రవేత్త పేరు దర్శనమిస్తుంది.

రూపకర్త:
బొడ్డు మహేందర్
చెన్నూరు, ఆదిలాబాద్ జిల్లా,
సెల్: 9963427242

మంత్రం
మూత్రం
గాత్రం
యంత్రం
సత్రం
ఛత్రం
నేత్రం
క్షేత్రం
ఆంత్రం
ఆత్రం



## ప్రాస-పదనిస-33 సమాధానాలు

| | |
|---|---|
| దెప్పు | TAUNT |
| చెప్పు | TELL |
| అప్పు | DEBIT |
| నిప్పు | FIRE |
| పైకప్పు | ROOF |
| తుప్పు | RUST |
| ముప్పు | DANGER |
| ఒప్పు | RIGHT |
| తప్పు | WRONG |
| ఉప్పు | SALT |
| తిప్పు | TURN |
| విప్పు | UNTIE |
| కప్పు | COVERING |
| మెప్పు | APPRECIATION |

Answer: ALBERT EINSTEIN

# సమ్మర్‌లో సింగరేణి



ఎండలు మండి పోతున్నాయ్..వేసవిరాక ముందే మార్చి నెలలోనే రాష్ట్రం భగ్గుమంటోంది. రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ విపత్కర స్థితికి కారణం భూగర్భ పొరల్లోని అసాధారణ మార్పులేనంటున్నారు వాతావరణ నిపుణులు. భూమిమీద ప్రాణికోటికి ఎండ సెగ ఎక్కువవుతూనే ఉంది. ఏటికేడాది ఎండలు ప్రచండమవుతూనే ఉన్నాయి. ఉష్ణోగ్రతల నమోదు అలా పైపైకి పోతూనే ఉంది. ప్రస్తుతం వేసవి సమీపించక మునుపే పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత సాధారణ స్థాయి డిగ్రీల వరకు పెరుగుతుండడం వాతావరణ నిపుణుల్లో చర్చనీయాంశంగా మారింది. దక్షిణ చైనా సముద్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలతో ఓ ఉష్ణమండల కేంద్రం ఏర్పడడమే దీనికి ప్రధాన కారణంగా గుర్తించారు. 'వార్మ్‌టంగ్' గా పేర్కొనే ఈ ఉష్ణమండల కేంద్రాలు అరుదుగా ఏర్పడుతాయి. ఇటీవలి సంవత్సరాల్లో అలాంటిది ఏర్పడడం జరగకపోవడంతో వాతావరణ నిపుణులు దానిపై విశ్లేషిస్తున్నారు. కొరియా వాతావరణ శాస్త్రవేత్తలు వార్మ్‌టంగ్‌ను గుర్తించి దాని ప్రభావాలపై ఎంఎంఈ మోడల్‌ను రూపొందించారు. ఉష్ణ మండల కేంద్రంలో అత్యధికంగా ఉష్ణోగ్రత ఉన్నట్లు వారు అభిప్రాయపడుతున్నారు. ఫలితంగా ఆ ప్రాంతం నుంచి వీస్తున్న గాలులు బంగాళాఖాతం మీదుగా కోస్తా నుంచి తమిళనాడు తీరాలను కూడా తాకుతున్నాయని నిర్ధారిస్తున్నారు. ఇప్పటికే ఆదిలాబాద్ వంటి జిల్లాలో 40డిగ్రీల సెల్సియస్ నమోదు కావడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. 2008లో అత్యధికంగా హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా 2009లో అది 39 డిగ్రీలకు పెరిగింది. అలాగే 2010 మార్చి 23న అత్యధికంగా హైదరాబాద్‌లో 41.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు ఇండియా మెట్రోలాజికల్ డిపార్ట్‌మెంట్ (ఐఎండి) అసిస్టెంట్ మెటీరాలజిస్ట్ ఆర్ వి సుబ్బారావు తెలిపారు. ఎండాకాలం రోడ్డుపై నడుస్తుంటేనే తట్టుకోలేని పరిస్థితి. నల్లని దుస్తులు వేసుకుంటేనే భగభగమండిపోతాయని తెల్లని దుస్తులు వేసుకుంటాం... మరి నల్లబంగారం గనుల్లో పనిచేసేవారి పరిస్థితి ఎలా ఉంటుంది... ఆలోచిస్తేనే అయ్య బాబోయ్ అనిపిస్తోంది కదూ... రూంలో ఫ్యాన్ తిరుగుతుంటేనే చెమటలు పడతాయ్... మరి సొరంగంలాంటి గని లోపల పనిచేసేవారు ఎలా ఉండగలుగుతున్నారో... ఓ పక్క గాలిరాని సొరంగం మరోపక్క నల్లబొగ్గు తవ్వకం... ఇదీ సింగరేణి కార్మికుల జీవితం. ఎండాకాలం వచ్చిందంటే చాలు గని అడుగు సెగలు వెదజల్లుతుంది. దాని తట్టుకుని పనిచేయాలి. వేసవిలో సింగరేణి కార్మికుల కష్టాలపై 'మేజర్‌న్యూస్' ప్రత్యేక కథనం...

## రాష్ట్రంలో వేడి పెరుగుతోంది...

తరాలు మారాయి.. నగరాలు విస్తరించాయి. కాంక్రీటు కీకారణ్యాల్లో వేసవి టైమ్‌పాస్ వేరేవిధంగా ఉండడంలో ఆశ్చర్యంలేదు. పర్యావ రణ నిపుణుల అంచనాలు, హెచ్చరికలు, అభూతకల్పనలు కావన్న సంగతి వేసవి ఆరంభం లోనే విశదమవుతోంది. మార్చి నెలలోనే మంటలు చి మ్ముతున్న వాతావర ణం రానున్న నెలల్ని మరింత జఠిలం చేసే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రకృతి గతి తప్పడం, భూగోళం వేడెక్కడం వంటి ప్రతికూలతను అధిగమించేందుకు మాన వాళి ముందుగా కాలుష్య నివారణకు నడుం బిగించాలి.

వేసవి వచ్చిందంటే చాలు.... కొత్తగూడెం పరిసరాలు నిప్పుకందికలే అవు తుంటాయి. ఖమ్మం, వరంగల్, కరీంన గర్, ఆదిలాబాద్ సింగ రేణి బొగ్గుగని ప్రాంతాలు అగ్నిగుండాలే అవుతుంటాయి.





ఎండలకు భగ్గుమంటాయి. క్రమేణా అత్యధిక ఉష్ణోగ్రత నమోదవుతోంది. మొత్తం 14 ఓపెన్ కాస్టుల్లో వివిధ రకాల హోదాల్లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తు న్నారు. ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం, గౌతం ఖని ఓపెన్‌కాస్టు, సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు, ఇల్లందు కోయగూడెం ఓపెన్‌కాస్టు, మణుగూరు ఓపెన్‌కాస్టులు ఉన్నాయి. ఒక్క ఓపెన్‌కాస్టులో సుమారు 1500 నుండి 2 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతూ విరాజిల్లుతోంది. వేసవి ఫిబ్రవరి మొదలు మే నెల వరకు సూర్యప్రతాపం తాండవిస్తోంది. సింగరేణి ప్రాంతంలోని, ముఖ్యంగా ఓపెన్‌కాస్టు గనుల్లోనే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. 40 డిగ్రీలు మొదలుకొని 55 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత స్థాయి పెరిగి జాతీయ స్థాయిలోనే రికార్డును సృష్టించిన ఘనత ఖమ్మం జిల్లా కొత్తగూడెంకే దక్కింది.

## డ్యూటీలకు గైర్హాజరు-బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం

సింగరేణి సంస్థలోని 14 ఓపెన్‌కాస్టు గనులు, 36 భూగర్భగనులు విస్తరించి ఉన్నాయి. సుమారు 70 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇందులో ఓపెన్‌కాస్టు గనుల్లో పనిచేసే కార్మికులు ఉష్ణోగ్రత దృష్ట్యా డ్యూటీలకు హాజరయ్యే శాతం తగ్గే అవకాశాలున్నాయి. షావల్, డంపర్ ఆపరేటర్లు విధులకు రాకపోవడంతో బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. సామర్థ్యాన్ని బట్టి ఓపెన్‌కాస్టు గనుల్లో సుమారు రోజుకు 10 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంది. కానీ ముదురుతున్న ఈ ఎం డలకు కార్మికుల హాజరుశాతం తగ్గడంతో ఉత్పత్తి శాతం తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కోల్‌హ్యాండ్లింగ్ ప్లాంట్ల ద్వారా రోడ్లు, రైలు



మార్గాల ద్వారా తరలించే బొగ్గు డంప్‌లు ఎండవేడికి అవి రాజుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## తాపాన్ని తగ్గించే యత్నాలు

అండర్‌గ్రౌండ్ మైన్స్‌లో పనిచేసే కార్మికులకు ఎండ తక్కువగా ఉంటుందని అధికారులు చెపుతున్నారు. అయితే వేసవి కాలంలో

మిగతా 18వ పేజీలో....

### సెగలు..పొగలు...

1990 పడిని గత సహస్రాబ్దిలోనే ఎక్కువ వేడిని అనుభవించిన కాలంగా పరిశోధకులు పరిగణించారు. ఏటా సగటున 0.6 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరగడం వల్ల కరవు కాటకాలు, తుఫానులు, వరదలు స్వైరవిహారం చేశాయి. పారిశ్రామిక విప్లవం ఆరంభమైనప్పటినుంచి భూగోళంలో వేడి హెచ్చిందనీ, వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ 31 శాతానికి పెరగడమే దీనికి కారణమని పరిశోధకులు తేల్చారు. గ్లోబల్ వార్మింగ్, గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్‌లు వేసవి రోజులను మరింత దుర్భరం చేస్తున్నాయి. 2004 సంవత్సరాన్ని అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన సంవత్సరంగా నాసా శాస్త్రవేత్తలు ప్రకటించారు. నాసా శాస్త్రవేత్త జేమ్స్ హాన్‌సెన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరిశోధన తేల్చిన సారాంశం పదేళ్లలో భూగోళం విపరీతంగా వేడెక్కిపోతుందని, 1951లో 0.48 డిగ్రీల సెల్సియస్ ఉండగా 1980ల నాటికి 0.86 ఫారన్‌హీట్‌లకు పెరిగిందని, మరో పదేళ్లలో ఈ 30 సంవత్సరాల్లో పెరిగినంత పెరిగే అవకాశముందన్న హెచ్చరిక కూడా అందులో ఉంది. మనిషి అవసరాలకు తగిన వాతావరణాన్ని సృష్టించుకోవడం కోసం ఏకంగా ప్రకృతినే కాలుష్య కోరల్లోకి నెడుతున్నారు. 2003లో వేసవిలో పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా దేశంలో 1700మంది చనిపోతే యూరప్‌లో 35వేలమంది ప్రాణాలు వదిలారు. 1999 జులైలో పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా అమెరికా తూర్పు ప్రాంతంలో 250మంది చనిపోయారు. ఆ ఏడాది చికాగోలో అత్యధికంగా 119 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం. 2100 నాటికి ప్రపంచ ఉష్ణోగ్రతలు మరింత ప్రమాదకరంగా పెరుగుతాయని ఐక్యరాజ్య సమితి నివేదికలు చెబుతున్నాయి. గ్లోబల్ వార్మింగ్ వృక్ష, జంతు జలాలపై చూపించే తీవ్ర ప్రభావాన్ని ఊహిస్తేనే వణుకుపుడుతోంది.

### గతి తప్పుతోన్న గ్రీష్మం...

భూగోళం నిప్పులా మండిపోవడానికి గ్లోబల్ వార్మింగ్ కారణమని అంతిమంగా శాస్త్రవేత్తలు తేల్చారు. దీనికంతటికీ మానవులు సృష్టించుకుంటూ వెళుతున్న అడ్డుగోడలే కారణమనేది వీరి వాదన. పత్రహరితం తగ్గిపోయే కొద్దీ గ్రీన్‌హౌజ్ ఎఫెక్ట్ ఏర్పడుతోంది. కార్బన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్, సిఎఫ్‌సిలుగా చెప్పుకునే క్లోరో ఫ్లోరో కార్బన్లను ఆకర్షించే హరితం మాయమయ్యే కొద్దీ పర్యావరణంలో గొప్ప మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా భూ ఉపరితలం వేడెక్కుతోంది. రుతువులు క్రమం తప్పడానికి కూడా ఇదే కారణమని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

17వ పేజీ తరువాయి...

ఎండలకు భయపడుతూ కార్మికులు సెలవుల కోసం, లేదంటే నైట్‌షిఫ్టుల కోసం ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి కీలక ప్రదేశాల్లో భారీ యంత్రాలకు ఎయిర్ కండిషనర్స్ ఏర్పాటు చేయడంలో అధికారులు నిమగ్నమయ్యారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో పెట్టుకొని అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కార్మికుల భద్రత యాజమాన్యం బాధ్యతగా నిర్వహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మజ్జిగ, అత్యవసర మెడికల్



కార్మికులకు యాజమాన్యం సేఫ్టీ మెటీరియల్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామని చెప్పినప్పటికీ, కొంత వైఫల్యం స్పష్టంగా కనబడుతోందని, సేఫ్టీ కంటే ఎక్కువ ప్రొడక్షన్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారని, వెంటిలేషన్స్ లేక కార్మికులు మృతిచెందిన సంఘటనలు కూడా ఉన్నాయని, 5, 6 నెలల్లో వెంకటేష్‌ఖని 7-షాఫ్టులో ఏసి మిషన్ పెడుతున్నారని అన్నారు.

**- వాసిరెడ్డి సీతారామయ్య, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

టీమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా భూగర్భగనులు, ఓపెన్‌కాస్టు గనుల్లో ముఖ్యంగా ఎండతీవ్రతను బట్టి ట్యాంకర్లు, పైపులైన్ల ద్వారా బొగ్గుకుప్పలు దగ్ధం కాకుండా నీటిని పిచికారీ చేస్తుంటారు.

## కార్మికుల బాధలెన్నెన్నో...

ఉపరితలగనుల్లో పనిచేసే కార్మికుల బాధలు వర్ణనాతీతం. ఓపెన్‌కాస్టు గనులు అగ్ని గుండాలను తలపిస్తున్నాయి. గనులు, క్వారీల్లో పనిచేసే కార్మికులు భానుడి ప్రతాపానికి బెంబే లెత్తుతున్నారు. గనుల్లో యం త్రశక్తి వినియోగం ఎక్కువగా ఉన్నప్పటికీ ఆయా యంత్రాల ను నడిపే కార్మికుల శక్తి కూడా ఎక్కువే. ఓపెన్‌కాస్టు గనుల్లో జరిగే బొగ్గు ఉత్పత్తిలో ఈ యంత్రాలు ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. అయితే



ముదురుతున్న ఎండలకు యంత్రా లను నడపాలంటే వాటి ఆపరేటర్లకు తగిన చల్లదనం అవసరం. దీనికి యాజమాన్యం వాటి క్యాబిన్లలో అద్దాలు, ఏసిలను అమర్చాలి. కానీ ఇంతవరకు ఏసిలు లేక కార్మికులు ప్రమాదకర పరిస్థితుల్లో తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా కార్మికులు పనిచేస్తున్నారు. యంత్రా ల నుండి వచ్చే వేడి సుమారు 50 డిగ్రీల పైమాటేనని కార్మికులు వాపోతున్నారు. మండుతున్న ఎండలు, వడగాలు ల మధ్య పనిచేస్తూ కార్మికులు తల్లడిల్లుతు న్నారు. అంతేగా కుండా వయసు మీదపడిన కార్మికులు అధిక ఉష్ణోగ్రతల మధ్య పని చేయలేకపోతున్నారు. అయితే రానురాను ఈ ఎండలకు షిఫ్టు వేళలు మార్చకపోతే పనిచేయడం సాధ్యం కాదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం కూడా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నా కార్మికుల సమస్యల్లో మాత్రం మార్పు రాలేదని యూనియన్ సంఘాల నాయకులు భావిస్తున్నారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు సింగరేణి వ్యాప్తంగా ఉపరితల గనుల్లో మధ్య మధ్యలో రెస్ట్ సెంటర్లను ఏర్పాటు చేయలేదని, చేస్తే తద్వారా సేదతీర్చుకునే అవకాశం ఉంటుందని కార్మికులు అంటున్నారు. అంతేకాకుండా కార్మికులకు భూగర్భగనుల్లో వెంటిలేషన్స్ లేక, ఆక్సిజన్ అందక ఇటీవల కాలంలో కార్మికులు మృతిచెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. యాజమాన్యం ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులకు సేఫ్టీతో కూడిన ప్రొడక్షన్‌ను కల్పిస్తున్నామని అంటు న్నప్పటికీ, కార్మికులకు సేఫ్టీ కనబడకపోగా ప్రొడక్షన్ మీదే దృష్టి సారిస్తున్నట్లు స్పష్టంగా కనబడుతోంది. రాబోయే రోజుల్లో కార్మికుల భద్రతకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రాణాలు పణంగా పెట్టి...

రాష్ట్రంలో నల్లబంగారం 64 వేల హెక్టార్లలో విస్తరించి ఉంది. ఇదే ప్రాంతంలో 12 వేల హెక్టార్లలో అటవీ భాగం కూడా ఉంది. అడవులకు నష్టం వాటిల్లకుండా బొగ్గును



ఉష్ణోగ్రతను బట్టి సకాలంలో బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికులకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, ఉష్ణోగ్రత 50 డిగ్రీలు దాటితే కార్మికులకు సెలవులు ప్రకటించేవిధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, గనుల్లో వెంటిలేషన్స్ ఏర్పాటుచేయాలని అన్నారు.

**- డాక్టర్ శంకర్‌నాయక్, సింగరేణి**

సొరంగ మార్గాల గుండా తవ్వుతూ వెలికి తీయడం ఎంతో కష్టంతో కూడు కున్నపని. ఇలా వెలికి తీసే సందర్భాల్లో కార్బన్ మోనాక్సై డ్ లాంటి విషవాయువులూ వెలువడే అవకాశం ఉంది. సింగరేణిలో కార్మికులు ప్రాణాలు పణంగా పెట్టి మరీ బొగ్గును వెలికితీస్తుంటారు. 24 గంటలూ గనుల్లో పనులు జరుగుతూనే ఉంటాయి. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదన చేసే థర్మల్ ప్లాంట్లకు ఇక్కడి నుంచే బొగ్గును



సరఫరా చేస్తుంటారు. బొగ్గును వెలికితీసేందుకు కార్మికుల బృందం ఓ గంట పాటు సొరంగ మార్గం గుండా పయనించాల్సి ఉంటుంది. అలా వారు గనుల్లోని బొగ్గు



సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఎప్పటికప్పుడు రోడ్లు తడపడం లాంటి పనులపై మరికొద్ది రోజుల్లో చర్యలు తీసుకుంటున్నాం. అంతేకాకుండా డంపర్, మిషన్ ఆపరేటర్లకు త్వరలోనే ఏసిలు ఏర్పాటు చేస్తాం.

*– విజయారావు*
*సింగరేణి ఏరియా జియం*

నిల్వల వద్దకు చేరుకుంటారు. బయటకు తిరిగిరావడానికి ఓ గంట ముందు వరకూ అలా బొగ్గును వెలికితీస్తుంటారు. ఒక్క



క్షణం కూడా కాళ్ళకు విశ్రాంతి లభించదంటే అతిశయోక్తి కాదు. అలా వారు చిందించే చెమటే చుక్కలే మనకు ఇళ్ళలో వెలుగునిస్తు న్నాయి. పరిశ్రమలో ఉత్పత్తులకు ఆధార మవుతు న్నాయి. బొగ్గు నుంచి వెలువడే ధూళి కార్మికులకు హాని చేయకుండా యాజమాన్యం తగు చర్యలు తీసుకుంటున్నది.



## బయటకు రావాలంటేనే భయం

పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం సుమారు 2 లక్షల జనాభాను కలిగిఉంది.

అత్యధిక ఉష్ణోగ్రత నమోదవుతున్న సింగరేణి ప్రాంతాల్లో కార్మికులకు మెరుగైన సదుపాయాలను యాజమాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

– కనుకంట్ల కుమారస్వామి
(జనరల్ మజ్దూర్, సెంట్రల్‌స్టోర్స్)

ఉదయం 9 గంటల మొదలు సాయంత్రం 6 గంటల వరకు ఎండ తీవ్రతకు బయటికి రావాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఎండ తీవ్రతకు లోనై చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా వడదెబ్బకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయితే ఒక పక్క ప్రకృతి కన్నెర్ర చేస్తుంటే, మరోపక్క ప్రభుత్వానికి సెగ పుడుతోందని చెప్పకనే చెపుతున్నారు రాజకీయ విశ్లేషకులు. దీంతో స్పందిస్తున్న ప్రభుత్వం పట్టణాల్లోని రోడ్లను నీటితో తడపడం, ముఖ్య కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటుచేయడం లాంటివి చేస్తున్నారు.



వీరికితోడు మేమున్నామంటూ సింగరేణి యాజమాన్యం, ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రజల కోసం చలివేంద్రాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ తదితర సదుపాయాలు కల్పిస్తుంటారు.

## సేదతీర్చే పుచ్చకాయలు, జ్యూస్‌లు

అత్యవసర సమయాల్లో ప్రజలు బయటికి

ఓపెన్‌కాస్టులో పనిచేసే కార్మికులకు ఉష్ణోగ్రత దృ ష్ట్యా యాజమాన్యం వాటం స్ప్రే యింగ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ, అత్యవసర మెడికల్‌టీమ్స్‌ను అందుబాటులో ఉంచి కార్మికులకు రక్షణచర్యలు తీసుకోవాలి.

– కొదురుపాక రాజేంద్రప్రసాద్
(సివిల్‌ఫిట్టర్)

రావాలంటే రక్షణ సౌకర్యాలైన గొడుగులు, టోపీలు మొదలైన వాటితో రోడ్లపైకి వస్తున్నారు. ఇదిలా ఉండగా ఒకపక్క పిల్లలు పరీక్షల మాసం, మరోపక్క అధికారులకు ఫైనాన్షియల్ బడ్జెట్ కావడంతో ముదిరిన ఎండలకు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇకపోతే ఒకపక్క ఉక్కపోత, మరోపక్క కరెంటు కోత, ఇక ఎండిపోతున్న చెరువులు, అడుగంటుతున్న బావులు, కళతప్పుతున్న వేసవికాలంలో ప్రజలు విరివిగా లభించే పుచ్చకాయలు, కొబ్బరిబోండాలు, జ్యూస్‌లు తదితర వాటిని ఉపయోగిస్తూ సేదతీర్చుకుంటున్నారు. ముదురుతున్న ఎండలనుండి సింగరేణి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను కాపాడేందుకు అటు ప్రభుత్వం, ఇటు సింగరేణి యాజమాన్యం మరిన్ని చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

– బుర్ర కోటేశ్వరరావు,
ఆర్‌సి ఇన్‌ఛార్జి, కొత్తగూడెం
– ఇస్కా రాజేష్‌బాబు,
మేజర్‌న్యూస్, హైదరాబాదు.

నిజం It's True CRIME STORY

# అసలు కథ

ఎండ నడి నెత్తికి వచ్చినా నరేష్ ఇంటి తలుపు తెరవనందుకు పక్కింట్లో ఆశ్చర్యపోయారు. రాత్రి నరేష్ భార్యను చావగొట్టాడు. కొంపదీసి ఆమెను చంపేసి తాను పొడుచుకున్నాడా? అని అనుమానించారు. అప్పటికే ఇంటి ముందు గుమిగూడారు. పోలీసులకు ఎవరో ఎదురు బూత్ నుంచి వేగు అందచేసారు. బిలబిలమని జీపులోంచి దిగారు. వెంటనే అక్కడ దర్యాప్తు ఆరంభించేసారు. పొరుగింట్లో ఆవిడ అడక్కుండానే వాగడం మొదలుపెట్టింది.

"ఈ నరేష్ ఒక కాంట్రాక్టర్. రాత్రి అయ్యేసరికి పూటుగా తాగేసి భార్య ఇందుమతిని చావగొడుతుంటాడు. ఆమె ఎంతో మంచిది. ఎవరు చెప్పినా వినడు. అర్థరాత్రి చావగొట్టాడు. వాడికి ఏదో జబ్బు వచ్చి చస్తాడనుకున్నాం. వాడు ఇందుమతిని చంపేసి వాడు పీక కోసుకొని చచ్చి ఉంటాడు" అని వివరించింది.

తలుపులు విరిచి లోపలకి వెళ్ళారు పోలీసులు. లోపల దృశ్యం ఊహించుకుని అంతా భయంగానే పోలీసులు వెంట నడిచారు అక్కడ గుమిగూడిన జనాలు. లోపల కొనూపిరితో పడున్నాడు నరేష్. పక్కనే పొడుగాటి గునపం రక్తసిక్తమై ఉంది. ఇంట్లో బీరువా తెరిచి ఉంది. పెరటి తలుపులు చేరవేసి ఉన్నాయి. అంటే ఇందుమతి భర్తను చావగొట్టి ఇలా పారిపోయి ఉంటుంది అని అనుకున్నారు. ఆ ఆలోచనలను బలపరిచింది పొరుగింటావిడే. "ఏదో మంచిది అనుకున్నాం. అమ్మో కట్టుకున్నోడ్ని కుళ్ళబిడిచి పారిపోయింది. అది ఆడది కాదు. అదో మృగం వెతికి వెతికి పట్టుకుని జైల్లో కుక్కండి. ఒకవేళ పాపం నరేష్ ఛస్తే ఆ ఇందును ఉరితీసేయండి" అని రెచ్చిపోయింది.

పోలీసులు వెంటనే నరేష్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. విషయం తెలిసిన మరో కాంట్రాక్టర్ వచ్చి అయ్యా రాత్రి నరేష్‌కు ఇంటికి తీసుకు వెళ్ళి ఆరులక్షలు ఇచ్చాను. నేనుండే లాడ్జిలో రక్షణ ఉండదు అని ఇందుమతి చూస్తుండగానే ఇచ్చాను. ఉదయాన్నే తీసుకుంటానన్నాను. ఆ ఇందుమతి తీసుకుని పారిపోయింది. ఏం చేయను" అని నెత్తినోరు బాదుకున్నాడు.

మరుసటి రోజు భర్తను గునపంతో పొడిచి ఆరులక్షలు నగదు, నగలతో పారిపోయి భార్య ఇందుమతి అని మీడియాలో పెద్ద కథనాలు వెలువడ్డాయి. ఎక్కడ చసినా ఆ పట్టణంలో ఇదే టాపిక్.

పోలీసులు నరేష్ బంధువులను పిలిపించారు. రెండువైపు వారు ఇందుమతి గురించి చెడుగా చెప్పలేకపోయారు. నిత్యం అనుమానంతో చావగొట్టే వాడిని ఎన్నాళ్ళని భరిస్తుంది. అందుకే గునపంతో పొడిచి పారిపోయి ఉంటుంది. బతకనేర్చిన రకం కాదు" అని ఆమె తండ్రి ఏడుస్తూ చెప్పాడు.




పోలీసుల వెదుకులాట మొదలయ్యింది. ఇందుమతి ఏమయిందో తెలియలేదు. మూడు రోజులు గడిచాయి. ఇప్పటికే మీడియాలో కథనాలు వెల్లువెత్తాయి. ఇందుమతిపై అనేక రకాల కథలతో నింపేసాయి. ఆమె మొదట్నించి తప్పుడు మనిషేనని అందుకే నరేష్ చావగొట్టి ఎలాగైనా దారికి తేవాలనుకున్నాడని నరేష్‌ని హీరోను చేసింది మీడియా.

మరోవైపు నరేష్‌కి ఇంకా తెలివిరాలేదు. అతడు ప్రమాదంలోంచి బయటపడలేదు. గునపం డొక్కలో గుచ్చినందున తీవ్ర రక్తస్రావం అయి అతడు ఇంకా మృత్యువు ఒడిలోనే సేదతీరుతున్నాడు. వారం తర్వాత పొరుగూళ్ళో అనుమానాస్పదంగా ఒకడు నగలు అమ్ముతుంటే పోలీసులు పట్టుకుని జైల్లోకి నెట్టారు. వాడిని నాలుగు తన్ని ఇంటరాగేట్ చేస్తే తాను ఎక్కడి నుంచి దోచుకుని తెచ్చింది చెప్పాడు. దాంతో ఆ పోలీసులు ఇక్కడ పోలీసులకు వేగు అందించి ఆ దొంగను అప్పగించేసారు.

ఇంతకీ ఆ దొంగ చెప్పిన కథనం విని అటు పోలీసులు ఇటు మీడియా అవాక్కయింది. ఇంతకీ ఆ కథ...

రజ్జూ (34) అనే దొంగ ఉదయమే నరేష్ ఇంటిని చూసి రాత్రి పదింటికి ఆ ఇంటి డాబా మీదకు చేరుకుని ఒక మూలనక్కాడు. నరేష్ వచ్చాక ఏదో తిని, భార్యను అకారణంగా తిట్టడం మొదలు పెట్టాడు. ఆమె భయంతో నోరు మెదపలేదు. చావగొట్టాడు. ఆమె నుదురు చిట్లింది. రక్తం కారడం వలన ఆమె తెలివి తప్పిపోయింది. ఇదంతా డాబా మీద నుంచి చూసిన రజ్జూకి మనస్సు విలవిలలాడింది. ఆమెను అలానే వదిలేసి నరేష్ బెడ్‌రూమ్‌లో పడుకున్నాడు. కొంతసేపటికి ఆమెకు తెలివి వచ్చి మెల్లగా లేచి గాయానికి టించర్ పెట్టుకుని తన సూట్‌కేసులో బట్టలు సర్దుకుని నాలుగైదు వందలు మాత్రమే తీసుకుని పిల్లిలా మెల్లగా పెరటి ద్వారా తెరుచుకుని పారిపోయింది. ఇదంతా వెంటిలేటర్‌లోంచి రజ్జూ చూసాడు.

ఇప్పుడు రజ్జూకి తన దొంగతనం మరింత తేలికయినందుకు సంతోషం వేసింది. మెల్లగా బీరువా ఉన్న గదిలోకి వెళ్ళాడు. "ఏయ్ నంగి వేషాలు వేయకే నిద్రపట్టి చావడం లేదు. వచ్చి పక్కలో తగలడు" అని నరేష్ అరిచాడు. అప్పుడు రజ్జూ నేల మీద రక్తపు చుక్కలు చూసాక పక్కన ఉన్న గునపం అందుకుని సిద్ధంగా ఉన్నాడు. 'ఏ

మిగతా 26వ పేజీలో



# ప్రకృతి రమణీయం... అనంతాద్రి ఆలయం

ప్రకృతి అందాల నడుమ కొండలపై నెలకొన్న అనంతారం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నిత్యం భక్తులతో అలరారుతోంది. పట్టణానికి సరిగ్గా నాలుగు కిలో మీటర్ల దూరం లోని కొండలు, గుట్టలు మధ్య వెలసిన స్వామి వారికి 11వ శతాబ్దంలో శాలి వాహనులు ఇక్కడ జగన్నాయక స్వామి దేవాలయాన్ని అత్యంత కళా నైపుణ్యతతో నిర్మించారు. 1964 లో జెన్నారెడ్డి వంశీయులైన వెంక



వెంకటేశ్వరస్వామి విగ్రహం

టనర్సింహరెడ్డి, పుత్రుడు లక్ష్మి నరిసింహరెడ్డి, వెంకట నర్సమ్మ దంపతులు ఈ ఆలయాన్ని పునరుద్దరణగావించారు. మండలంలోని అనంతారం గ్రామ శివారులో ఎత్తైన గుట్టపై ఈ ఆలయాన్ని నిర్మించగా చుట్టూ దట్టమైన అడవి పక్కనే పెద్ద చెరువు చూడ డానికి సుందరమైన ఆహ్లాదం కలిగించే వాతావరణం సాక్షాత్కరిస్తోంది. గర్భగుడి ప్రాంతంలో కొండను తొలచి అదే రాయిపై శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతి, అలివేలు మంగ రూపాలను మలచిన తీరు ముచ్చట గోలుపుతోంది. ఈ ఆలయంలోనే రామస్థూపం నిర్మించారు. 1968లో అదే గ్రామానికి చెందిన గార్ల పాటి వీరారెడ్డి భార్య సత్తెమ్మ కళ్యాణ మంటపాన్ని నిర్మించారు. ఆ తరువాత ఈ ఆలయాన్ని ఎవరూ పట్టించుకోక పోవడమే కాక దీప ధూప నైవేద్యాలు కూడా కరవై శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఈ ఆలయ పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. 2006 లో తిరిగి ఈ ఆలయాన్ని పునర్నిర్మించి అంచెలంచెలుగా కొత్త అందాలతో తీర్చి దిద్దడం ఆరంభించారు. మాజీ మంత్రి రెడ్యానాయక్ చొరవతో దేవాదాయ శాఖ నిధులు కేటాయించడమే కాక అనేకమంది భక్తులు ఈ ఆలయ అభివృద్ధికి తమవంతు ఆర్థిక సాయం అందించడంతో ఇక్కడ కోట్లాది నిధులతో భారీ కట్టడాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇంకా ఈ ప్రాంతంలో వివిధ కట్టడాలతో పాటు చుట్టూ పచ్చని చెట్లు, గుట్టలు, చెరువు నీటితో, పచ్చని పంట పొలాలతో పర్యాటక కేంద్రంగా కూడా విలసిల్లుతోంది. ప్రస్తుతం మొగిలిచర్ల గ్రామానికి చెందిన నూకల రాం చంద్రారెడ్డి చైర్మన్‌గా వ్యవహరిస్తూ ఆలయ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా రు. స్వయంగా కాంట్రాక్టర్ అయిన ఆయన పలుకుబడి కూడా ఉపయోగించి వివిధ శాఖల ద్వారా ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడంలో సఫలీకృతులవుతున్నారు. పర్యాటక శాఖ దృష్టి కూడా ఈఆలయంపై పడడంతో ప్రత్యేక నిధులు కేటాయిస్తూ తోడ్పాటునందిస్తోంది. దీనివల్ల కొండపై ఆలయం నలు దిశల అభివృద్ధి జరుగుతూ భక్తులకు అన్ని విధాలుగా ఆ నిర్మాణాలు ఎంతో సౌకర్యంగా విలసిల్లుతున్నాయి. పిల్లలు ఆడుకోవడానికి అన్ని రకాల ఆటవస్తువులను పర్యాటక శాఖ ఏర్పాటు చేసింది. పార్కులు, పూలమొక్కలు, కోనేరు, ఫౌంటెన్లతో పాటు చుట్టూ పచ్చని చెట్లు, పక్కనే ముత్యాలమ్మ చెరువు, ఆ పక్కనే పచ్చని పంటపోలాలతో కమనీయ దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. గత ఐదేళ్లుగా అనునిత్యం ఆలయ అభివృద్ధి కోసం నిర్మాణ పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. అభివృద్ధి కమిటీ సభ్యులుగా నాయిని ప్రభాకర్‌రెడ్డి, తక్కెళ్లపల్లి సోమేశ్వర్‌రావు, గంగుల సంజీవరెడ్డి, నూకల నరసింహరెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ ఆలయానికి వెళ్లేందుకు మహబూబాబాద్‌లోని కురవి గేటు నుంచి ఆలయం వరకు బీటి రోడ్డును నిర్మించారు. ఓవర్‌బ్రిడ్జి ప్రారంభానికి ఇరువైపులా ఆలయానికి వెళ్లే దారిని సూచిస్తూ సింహ ద్వారాలను నిర్మించారు. అలాగే ఇల్లందు రోడ్డులోని జ్యోతిరావ్‌పూలే విగ్రహం పక్క నుంచి కూడా ఈ ఆలయానికి వెళ్లేందుకు రోడ్డు నిర్మించారు. అనంతారం వెళ్లే దారిలో సింహద్వారం నిర్మించి అక్కడ నుంచి కూడా ఈ ఆలయానికి వెళ్లేందుకు రోడ్డు నిర్మించారు. ప్రత్యేకంగా ఈ ఆలయానికి వెళ్లేందుకు మొగిలిచర్ల గ్రామం నుంచి కూడా రోడ్డు ఏర్పాటు చేశారు. నలు వైపుల నుంచి ఈ ఆలయానికి వెళ్లేందుకు ఆర్‌అండ్‌బి శాఖ కోట్లాది నిధులతో రోడ్లు నిర్మించింది. అలాగే ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నారు. గుట్టను తొలచి భక్తుల రద్దీకి తగ్గట్లుగా ప్రత్యేక నిర్మాణాలు చేపట్టారు. చుట్టూ చెట్లు పెంచి ఆహ్లాదపరుస్తున్నారు. భక్తుల కోసం వంటశాలలు, మంటపాలు నిర్మించారు. చెరువు కట్టను వెడల్పు చేసి షాపింగ్ కాంప్లెక్స్ కూడా ఏర్పాటు చేశారు. ఆలయంపై కళ్యాణ మండపాన్ని, కోనేరును కూడా ఏర్పాటు చేశారు. రూ. 26 లక్షలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగా శ్రీ త్రిదండి చిన్న జియర్ స్వామి చేతుల మీదుగా 'ధ్వజ స్తంభం ఆవిష్కరించారు. ఆలయానికి వెళ్లే దారిలో గరుత్మంతుడు భారీ విగ్రహం అందర్నీ ఆకట్టుకుంటోంది. పక్కనే ఉన్న పెద్ద చెరువులో బోటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. శని, ఆదివారాల్లో భక్తజనంతో ఆలయం కిక్కిరిసిపోతోంది. పట్టణంలో ఎక్కడా ఆహ్లాదపర్చే పార్కులేని కారణంగా సెలవు దినాల్లో అందరూ ఆలయం సేదతీరుతున్నారు. భక్తులేకాకుండా పర్యాటకులు ఇక్కడికి వచ్చి శుభకార్యాలు చేసుకోవడానికి ఎంతో అనుకూలంగా ఉండడంతో నిత్యం హడావుడి కనిపిస్తోంది. ప్రతీ శనివారం మానుకోట నుండి ఆలయం వరకు భక్తులను చేరవేసేందుకు ఉచిత వాహనాన్ని కూడా ఏర్పాటు చేశారు.

ఆలయానికి చేరుకోవడానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దారి





హన్మంతుని భారీ విగ్రహం



గరుత్మంతుని భారీ విగ్రహం

– డి.వై.గిరి,
మేజర్‌న్యూస్, మహబూబాబాద్




డా॥ హిప్నో కమలాకర్

ఎం.ఎస్ (సెక్స్), ఎమ్మెస్సీ (సైకో), ఎం.ఏ (సోషియో), బి.ఎల్, పిజిడిజిసి, ఎన్ఎల్‌పి, ఎంబిఎ, పి.హెచ్‌డి

సెక్స్ థెరపిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్

మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నిశ్చింత్ టవర్స్, 3వ అంతస్తు, అశోక్‌నగర్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

సెల్: 9390044031, 9390044033





# కామసూత్ర యోగ

*ఒంటి భంగిమ:*

ఈ భంగిమ దంపతులిరువురికీ తమ తమ శరీరాలలో తగిన బలం, శక్తి, వ్యాయామం ద్వారా అలవడే పౌష్టికత చాలా అవసరం. ఈ భంగిమలో ఒకరిపై మరొకరు ఆధారపడడం ఉండదు. అంచేత ఈ భంగిమను అనుసరించడానికి దంపతులిరువురూ ఎవరికి వారే ప్రయత్నించాలి. మరొకరిపై బరువు ఆన్చే ప్రయత్నం చేయకూడదు. వస్తిక సాగు, ఒంటె, కాళ్ళను సాగదీయడం వంటి వ్యాయామాలు బాగా ఉపయోగపడతాయి.



1. పురుషుడు మోకాళ్ళను వెనక్కి వంచి, పాదాలపై తన పిరుదులను ఆన్చి కూర్చోవాలి. అతని జననేంద్రియం వద్ద తొడలను విడదీసి పిరుదులను మోపి స్త్రీ కూర్చోవాలి. తన మోకాళ్ళను స్వల్పంగా పక్కలకు వంచి, అతని నడుం వైపుగా అతని వెనుక వైపుకు పాదాలను పెట్టి, ఆ పాదాలు ఒకదానికెదురుగా మరొకటి పెట్టాలి. ఈ భంగిమలో ఒకరినొకరు అల్లుకుపోతూ, ఆలింగనం చేసుకోవాలి.



2. ఇప్పుడు స్త్రీ వెనక్కి వాలాలి. నెమ్మదిగా నేలమీదకి భుజాలను ఆన్చి, తరువాత తలను ఆన్చాలి. ఆమె చుబుకం, తన ఛాతీని అంటుకుంటున్నట్లుగా ఉండాలి. తరువాత స్త్రీ తన పాదాలను నేల మీద ఆన్చి తన మోకాళ్ళను మడిచి ఉంచాలి. క్రమంగా తన రెండు చేతులను తుంటి వద్దకు ఆ న్చి, తన పిరుదులను ఎత్తి పట్టుకోవాలి.

3. ఈ దశ లో పురుషుడు తన మోకాళ్ళపై లేచి, తన రెండు చేతులను వెనక్కి, కిందకి తిన్నగా చాపి, తన కాలి మడమలను పట్టుకోవాలి. అప్పుడు స్త్రీ తన రెండు చేతులతో తుంటిని పట్టుకుని జననాంగాల కలయిక దెబ్బతినకుండా పిరుదలను ఎత్తుతూ, తన కుడికాలిని ఎత్తి అతని ఛాతీ మీద ఉంచాలి.



*పార్శ్వము:*

ప్రేమ, అంకితభావం, మనిషి జీవితానికొక పరమార్థాన్ని, జీవితాన్ని గడపడానికి ప్రయోజనాన్ని అందిస్తాయి. ప్రేమ మనిషిని మరణాన్నుంచి తప్పించలేదు కాని జీవితాన్ని పరిపూర్ణం చేస్తుంది. మరణం మనిషి జీవితానికి ఫుల్‌స్టాప్ పెట్టగలదుగాని, జీవితానికి ఒక పరిపూర్ణతను ఇవ్వదు. ఈ ఆత్మ సత్యాన్ని గ్రహించి, ప్రతి ఒక్కరూ చీకటి లోంచి వెలుతురు వైపుకు పయనించాలి.

*పార్శ్వము భంగిమ:*

ఈ భంగిమ చాలా సరళమైనది. సులభమైనది. శారీరకంగా తక్కువ కదలికలు మాత్రమే అవసరమయ్యే ఈ భంగిమలో దంపతులిరువురూ రతి కదలికలను సజావుగా చేస్తూ, తమతమ శక్తి ప్రవాహాలను అనుసంధింప చేసుకోగలుగుతారు. ఈ భంగిమలో సెక్సు చేస్తూ, పరస్పరం విలీనమవుతూ విశ్వవ్యాప్తమైన అనంతశక్తిలో కలిసిపోతున్న భావనను పెంపొందించుకోవచ్చు.

1. పురుషుడు తన రెండు కాళ్ళను అతి దగ్గరగా ఉంచి ముందుకు చాపాలి. వెన్నుముకను నిటారుగా ఉంచి కూర్చోవాలి. స్త్రీ చిత్రంలో చూపిన విధంగా ఒక పక్కకు తిరిగి అతని ఒడిలో కూర్చోవాలి. ఆమె పిరుదులను అతని ఎడమ తొడపై ఆన్చి, తన రెండు కాళ్ళను మోకాలి వద్ద లోపలి వైపుకు మడిచి, అతని కుడితొడ వైపుగా బయటకు పెట్టి పాదాలను నేల మీద ఆన్చాలి. పురుషుడు లాలనతో ఆమె తొడల మీద చేతులు వేసి దగ్గరకు హత్తుకోవాలి. అదే విధంగా స్త్రీ అతని మెడ చుట్టూ చేతులు వేసి అతడిని ఆలింగనం చేసుకోవాలి. ఒకరి కళ్ళల్లోకి మరొకరు చూస్తూ ప్రేమగా మనసులు పరచుకోవాలి.



2. ఈ దశలో స్త్రీ వెనక్కి వాలి, తన ఎడమ చేతిని నేల మీద ఆన్చాలి. ఎడమకాలిని అతని నడుం చుట్టూ వేసి, మునివేళ్ళతో అతని వెనుక, నేలకు ఆన్చాలి. తన కుడికాలిని పైకి ఎత్తి అతని ఎడమ భుజం మీదుగా పెట్టి, కాలు మొత్తం ఒక సరళరేఖలా ఉండే విధంగా ఎత్తిన కాలి పాదాన్ని తన కుడి చేత్తో పట్టుకోవాలి. జననాంగాల వద్ద అనుసంధానం విచ్ఛిన్నమవకుండా, పురుషుడు ఆమె నడుంని తన ఎడమ చేత్తో పట్టుకొని ఆమెను దగ్గరకు తీసుకోవాలి.




**Leo Institute of Sexual Medicine**

# 202, Vishnu Habitat, Raj Bhavan Road, Above More, Beside Yashoda Hospitals, Somajiguda. Hyd. Ph : 23301007/1008.

**Dr. A.Satyanarayana Reddy** MD DGO PGD (Sex Med.)

Consultant in Sexual Medicine

- కోరికలు లేకపోవడం (Frigidity)
- నపుంసకత్వము (Impotency)
- శీఘ్ర స్ఖలనం (Premature ejaculation)
- రతిలో నొప్పి (Dyspareunia)
- స్వలింగ సంపర్కం(Homosexuality)
- నీలి చిత్రాలు అతిగా చూడడం వల్ల చెడులు
- వయస్సు పైబడిన వారి సెక్స్ సమస్యలు
- పెళ్లైన తరువాత రతి జరగకపోవడం (Nonconsummation of Marriage)
- స్వప్న స్ఖలనం, హస్త ప్రయోగం వల్ల భయాలు(Fear of Nightfall, masturbation)
- బిపి, షుగర్, గుండె జబ్బులు, హిస్టరెక్టమి వల్ల వచ్చే సెక్స్ సమస్యలు

మరియు పెళ్లి కాబోయే యువతీ యువకుల, నూతన దంపతుల సెక్స్ అనుమానాలకు

LEO Institute of SEXual Medicine
Dr. Alla Satyanarayana Reddy

డా॥ ఆళ్ళ సత్యనారాయణరెడ్డి ఎండి,డిజిఒ పిజిడి ( సెక్స్ మెడ్ ).
మోర్ పైన, యశోద హాస్పిటల్స్ ప్రక్కన, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజిగూడ.
ఫోన్‌నెం. 040-23301007, 23301008.

3. బ్యాలెన్స్ కుదిరిన పిమ్మట స్త్రీ తన కుడి కాలిని, అతని ఎడమ ఛాతీ మీదుగా ఆన్చి ఉంచి, కుడి చేత్తో అతని మెడను చుట్టి తన ఎడమ పాదాన్ని నేల మీద ముందుకు జరిపి, చదునుగా పెట్టి అతని ఒళ్ళో ముందుకు జరగాలి. పురుషుడు తన కుడిచేత్తో ఆమె నడుం చుట్టూ పట్టుకొని తనకు మరింత దగ్గరగా హత్తుకోవాలి. ఈ భంగిమలో



దంపతులిరువురికీ శారీరక శ్రమ అంతగా ఉండదు. అందుచేత ఒకరి స్పర్శను మరొకరు మరింత బాగా ఆస్వాదించగలుగుతారు. యోగాసనాల ప్రాక్టీసు, ప్రారంభ దశలో కూడా ఈ భంగిమ ఉపయోగించవచ్చు.

## సమస్యలు సమాధానాలు

**రతిలో పాల్గొనేటప్పుడు, ఇతర అమ్మాయిలను గురించి లేదా అంతకు ముందు పరిచయం లేని అమ్మాయిలను గురించి ఆలోచించవచ్చా? నాకు ఈ మధ్యన రతి సలిపే సమయంలో ఇలా చేయాలన్పిస్తోంది. మైథునానికి ముందు కాని, మైథునం సమయంలో కాని నా ఆలోచనల్లో మరొకరు ప్రవేశించడం వల్ల నాకు హాయిగా వున్నట్లన్పిస్తుంది. ఐతే రతి ముగిసాక ఇలా చేయడం తప్పేమోనన్పిస్తోంది. నేనేం చేయాలి?**

– శ్రీకాంత్, కాకినాడ

లైంగికాలోచనలు పలురకాలు. నీకు ఏర్పడ్తున్న వాటిని స్వైర కల్పనలు అంటారు. లైంగిక ఫాంటసీలు చాలా సామాన్యమైన లైంగిక ప్రవర్తనగానే భావించాలి. ఇది ప్రపంచ వ్యాప్తంగా అందరిలోను కన్పించేదే. రతిలో మీకు కలిగే అలోచనలు, యాక్టివ్‌గా రతిని చేసే వ్యక్తుల్లో మెజారిటి వ్యక్తులు చేసే పనే. సృజనాత్మకమైన లక్షణాలు వున్నటువంటి ఫాంటసీ ఎప్పుడూ మీ లైంగిక జీవితాన్ని మరింత ఆనందకరంగా మలుస్తుంది. రతిలో మీ పార్టనర్ మిమ్మల్ని రసవంతంగా ప్రేరిపించిన తర్వాత, మీకు కలిగే ఈ ఫాంటసీలు, మిమ్మల్ని ఉద్రిక్త పరుస్తాయి స్వైర కల్పనల వల్ల స్త్రీలల్లో యోని స్రావాలు ఎక్కువవుతాయని, పురుషుల్లో అంగ స్తంభన మరింత పటిష్టమవుతుందని తద్వార అంగజానుభూతి మరింత ఆనందకరంగా వుంటుందని, పలు లైంగిక ప్రయోగాలు తేల్చాయి. అందుచేత ఫాంటసీ అలోచనల కారణంగా మీరు అపరాధ భావనకు గురికానక్కర్లేదు. స్వైర కల్పనలు, క్రియారూపం దాల్చనంతకాలం వాటి వల్ల ఏ ప్రమాదం లేదు. ఇవి మీ స్వంత ఆలోచనలు, వీటిని మీ ప్రైవసీ పరిధిని దాటి వెళ్లనీయకుండా, ఎంజాయ్ చేసినంతకాలం ఇవి మీ లైంగిక జీవితానికి చాలా ఉపయోగపడతాయి. మీ ఫాంటసీలను మీ భార్యతో పంచుకున్నట్లయితే, రతి ప్రక్రియను మరింత సుఖవంతం చేసుకోవచ్చు. ఐతే మీ ఫాంటసీ భార్య అంగీకరించే అర్హతను కల్గి వుండాలి.

★★★

**రతిలో పాల్గొనే వ్యక్తులు ఇద్దరూ ఏక కాలంలో అంగజానుభూతి పొందే అవకాశం వుందా? అలా జరగాలంటే ఏం చేయాలి ?**

– వివేక్, సంగారెడ్డి

పాల్గొనే వ్యక్తులిద్దరికీ ఒకేసారి అంగజం ఏర్పడడం చాలా ఆనందకరమైన అనుభవం. ప్రతి దంపతులూ కోరుకునే విషయం. ఐతే ఇదే రతిక్రియకు ప్రధానాశయం కాకూడదు. దీనినే మూలంగా భావించి రతిక్రియను సల్పడం అలవర్చుకుంటే, రతిక్రియ బోరింగ్‌గా మారే అవకాశం వుంగి. లైంగికోద్రేకం పొందడం, మైథున కార్యక్రమాన్ని కొనసాగించడం, అంగాజానుభూతిని చేరుకోవడం... ఈ మూడు దశల కాల వ్యవధుల్లో స్త్రీ, పురుషుల నడుమ సహజంగా వుండే వ్యత్యాసమే అందుకు ప్రధాన కారణం. రతిలో పాల్గొనే వ్యక్తి అంగజానుభూతి మీదనే దృష్టిని పెట్టడం వల్ల, భావప్రాప్తిని ఎంజాయ్ చేయలేని పరిస్థితి ఏర్పడే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా రతి క్రియ యాంత్రికమైన ప్రక్రియగానే మిగిలిపోతుంది. సహజంగా ఏర్పడే మానసిక ఉల్లాసానికి ఇది అవరోధమవుతుంది. అంచేత దంపతులు, ఏక కాలంలో అంగజం పొందాలని ఎక్కువగా తపించడం కన్నా, రతి ప్రక్రియలో ఉభయులు ఆనందానుభూతులను పొందగల్గుతున్నారా లేదా అన్నది ముఖ్యంగా ఆలోచించాల్సి వుంటుంది. పలుమార్లు రతిలో పాల్గొన్న తర్వాత దంపతులకు అంగాజానుభూతి పొందడంలో తమకు గల స్వాభావిక లక్షణాలను గుర్తించడం జరుగుతుంది. దీనిని ఆధారంగా తీసుకొని, పరస్పర అవగాహన ద్వారా అంగజాన్ని సాధించడం. అవతలి వ్యక్తి సాధించేలా చేయడం వీలవుతుంది. ఇద్దరూ ఉన్నత ప్రమాణాల మేరకు సెక్సు సలపాలనే కాంక్షను ఆశ్రయిస్తే, లైంగికానందాన్ని కోల్పోతారు.

★★★

**నాకు 23 సంవత్సరాలు. పెళ్ళయి ఏడాది అయ్యింది. నా సమస్య ఏమిటంటే, మేం రతిలో పాల్గొన్నప్పుడు, అంగజాన్ని పొందలేకున్నాను. శీఘ్రస్కలన సమస్య లేదు. అంగజం పొందడానికి ఏం చేయాలి ?**

– అమర్‌నాథ్‌రెడ్డి, అశ్వరావుపేట

అంగజానుభూతి పొందలేకపోవడానికి శారీరక, మానసిక, సాంకేతిక కారణాలు వుంటాయి. సాధారణంగా హార్మోనుల సమతౌల్యం లేకపోవడం, న్యూరాలజికల్ సమస్యలు, మధుమేహం, డ్రగ్స్‌కు అలవాటు పడడం వంటివి శారీరక కారణాలుగా పేర్కోనవచ్చు. భావ వ్యక్తీకరణ లోపాలు, సాంస్కృతిక నిబంధనలు మూర్తిమత్వలోపాలు, ఇతరులతో సత్సంబంధాలను పెంపొందించుకోవడంలో విఫలత వంటివి మానసిక కారణాలు. ఇక సాంకేతిక కారణాల విషయానికి వస్తే, పూర్వరతి ప్రక్రియ సరిగ్గా లేకపోవడం, అసౌకర్యమైన భంగిమలో సెక్సు సలపటం, ఏకాంతం కొరవడడం, శీఘ్రస్కలనం వంటివి అంగాజానుభూతిని నిరోధిస్తాయి. నీ విషయంలో కారణమేమిటో తెలుసుకోవాలంటే ముఖాముఖి సంప్రదిస్తేనే తప్ప వీలుకాదు. శారీరక, మానసిక కారణాల విషయం ఎలా వున్నా, సాంకేతిక కారణాల మూలంగానే ఎక్కువ మంది అంగజానుభూతికి చేరుకోక పోవడం జరుగుతుంది. కాబట్టి, ముందుగా వాటిని మీ నడుమ లేకుండా వ్యక్తీకరించడం. మీ ఇద్దరికి అనుకూలమైన భంగిమను ఎంచుకోండి. రతికి ముందుగా మీరు తగిన మోతాదులో ప్రతిస్పందించండి. మీ వారికి శీఘ్రస్కలన సమస్య లేదంటున్నారు కాబట్టి, ఎక్కువ సేపు రతిని కొనసాగించండి. ప్రేమ, స్నేహభావాలు, అప్యాయతానురాగాలు మీ లైంగిక జీవితాన్ని మధురంగా మారుస్తాయన్న సంగతిని గుర్తుంచుకోవాలి.



విశ్వము యొక్క నెం.1 జపాని లింగవర్ధక యంత్రం ఫ్రీ
ఉపయోగించిన వెంటనే లాభం మొదలు

అంగమును 7 నుండి 8 ఇంచులు వరకు లావు, పొడవు మరియు ధృడంగా చేసుకోండి. శీఘ్రపతనము, స్వప్న దోషము, సంతాన హీనము, నాళి శుక్రానులు రోగాలను దూరం చేసి సెక్స్ టైమింగ్ 25 నుండి 30 ని॥ల వరకు పెంచుకోండి! 45 రోజుల మందులతో పాటు కామసూత్ర పుస్తకము, డివిడి, మస్తీ ఆయిల్, స్త్రీ టోనర్ క్రీమ్ ఉచితముగా పొందండి. స్త్రీ యొక్క గుప్తాంగం కుమారాలు తీరు మరియు స్తనము గట్టిగా ఆకర్షణీయముగా చేసుకోండి. లాభం కొరకు గ్యారెంటీ. సంప్రదించండి.

08051768266, 09708054912, 08986128295




# స్టే తీసుకోవడం అవసరం

నా భూమి సర్వే నెంబర్ 61/సిలో రెండు ఎకరాలల వ్యవసాయ భూమి పట్టా కలదు. సద్యేం కోసం బావి తవ్వకం చేపట్టేందుకు తహసిల్‌దారుకు దరఖాస్తు చేయగా వాల్టా చట్టం పరకారం 5-07-2010లో అనుమతి ఇచ్చారు. దీంతో పట్టా భూమిలో వ్యవసాయ బావి తవ్వుకున్నాం. గతంలో మాకున్న పాత బావి రైల్వే భూమిలో కోల్పోయాం. ఆర్థిక ఇబ్బందులలో బావి తవ్వకం చేపట్టలేక పోయాం. రెవెన్యూ అధికారులు విచారణ జరిపి బావి తవ్వకానికి అనుమతి జారీ చేశారు. మా భూమి పక్కనే ఉన్న వ్యక్తి వాల్టా చట్టం ప్రకారం 100 మీటర్లు లేదని అధికారులకు ఫిర్యాదు చేశాడు. ద్వామా పి.డి. బావి సీజ్ చేయమని తహసిల్‌దారుకు నోటీసు జారీ చేశాడు. దీంతో తహసిల్దారు ఆర్.వి.లు ఫిర్యాదుదారునితో కలిసి ప్రొక్లైనర్లతో బావి పూడ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. బావి చేయకుండా నిలిపివేయాలని, పంట ఎండిపోతుందని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. అయినా సమస్య పరిష్కారం కాలేదు. దీనికి పరిష్కారం తెలుపగలరు.



– బి. ప్రభాకర్, కమలాపూర్ గ్రామం, కరీంనగర్ జిల్లా

మీరు బావి తవ్వడానికి ముందు తహసిల్‌దారును అనుమతి కోరినప్పుడు ఆయన విచారణ జరిపి చుట్టుపక్కల అభ్యంతరం లేదని తేలిన తర్వాతే మీకు అనుమతి ఇవ్వాలి. విచారణ జరిపి దీనికి అనుమతి ఇవ్వవచ్చు అని రుజువైనప్పుడు మాత్రమే అనుమతి ఇవ్వాలి. అలాకాక చాలా మంది అధికారులు లంచాలకు అలవాటుపడి విచారణ జరుపకుండా అనుమతి ఇవ్వడం తిరిగి దానిని రద్దు చేయడం చేస్తుంటారు. కనుక మీకు లభించిన అనుమతి ఎటువంటిదో చెప్పలేదు. మీకు అనుమతి ఇచ్చేముందు గాని తర్వాత తహసిల్‌దారు మీ పొలంపైకి వచ్చి విచారణ జరిపారా లేదా చెప్పలేదు. ఇప్పుడు పక్క పొలం వారు అభ్యంతరం ద్వారా సీజ్ చేయడానికి ముందు గ్రామ పంచాయతీ అనుమతి, పట్వారీ అనుమతితో తహసిల్ అధికారి అనుమతి ఇచ్చాడు కదా. మీరు మీ గ్రామ పంచాయితీలో పిటిషన్ పెట్టండి. అప్పుడు గ్రామ పంచాయితీ వారు కూడా పక్కభూమి వారిని పిలిపించి ఒప్పందం చేయడానికి అధికారం కలదు. లేకపోతే మీరు ఒక న్యాయవాదిని సంప్రదించి అనుమతి కాగితం, బావి సీజ్ చేయడానికి ముందు ఇచ్చిన నోటీసు కాపీ చూపించి దీనిపై ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో గాని ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల అధికారికి గాని పిటిషన్ పెట్టి సీజ్ చేయకుండా స్టే తీసుకొనగలరు. దీనిలో కలెక్టర్, తహసిల్‌దారు, మీ పక్క భూమి యాజమానిని పార్టీని చేస్తూ కేసు వేయగలరు. తప్పక న్యాయం జరుగుతుంది.

★★★

నాకు 1982 నుండి నా భర్త నెలకు మనోవర్తి కింద రూ.1000/- ఇస్తున్నారు. కింది కోర్టు ఆదేశాలమేరకు ఈ విధంగా ఇస్తున్నారు. అయితే అది నాకు సరిపోవడం లేదు. నా భర్త ఆదాయం కూడా పెరిగింది. కానీ నాకు ఎక్కువ ఇవ్వడం లేదు. దీనికి సంబంధించిన న్యాయ సలహా ఇవ్వగలరు.

– ఉష, తెనాలి

నీవు వేసిన కేసులో నెలకు రూ.1000/- రూపాయలు కోర్టు అనుమతితో నీకు ఇస్తున్నాడు అన్నావు కదా? ఇప్పుడు అని విధాలుగా ధరలు పెరిగినవి కనుక వెంటనే న్యాయవాది ద్వారా 1973 క్రిమినల్ సెక్షన్ 127 కింద మనోవర్తి పెంచమని కేసు వేయగలవు. కోర్టు వారు తప్పనిసరిగా నీ పిటిషన్ పరిగణలోకి తీసుకొని తగిన న్యాయం చేస్తారు.

★★★

నాకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు. నా భర్త పిల్లల చిన్నతనంలోనే చనిపోయాడు. అప్పటి నుండి నేను రోజు కూలీ చేసుకుంటూ వారిని చదివించి ఉద్యోగస్తులను చేశాను. పెళ్ళిళ్ళు చేశాను. నా బాధ్యత ప్రకారం అన్నీ చేసిన తర్వాత ఇప్పుడు నన్ను ఎవరూ పట్టించుకోకుండా ఎవరికి వారు వేరు కాపురాలు పెట్టుకుని హాయిగా ఉంటున్నారు. ఇప్పుడు నా వయస్సు 78 సంవత్సరాలు. నా ఆలనా, పాలనా చూసేవారు లేక నానా కష్టాలు పడుతున్నాను. నాకు తిండి, బట్ట, వసతి కూడా లేక ఇబ్బంది పడుతున్నాను. దీనికి ఏమైనా న్యాయ పరిష్కారం చెప్పగలరు.

– అనసూయమ్మ, వనపర్తి



నీ కుమారులపై నీకు గల అధికారం ప్రకారం, తల్లిదండ్రులు, వయోజన పౌరుల మనోవర్తి, సంక్షేమ చట్టం 2007 కింద రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ట్రిబ్యూనల్‌కి ఒక పిటిషన్ పెట్టుకోండి. ఆ ట్రిబ్యూనల్ వివరాలు మీ జిల్లా కలెక్టరు కార్యాలయంలో అడిగి తెలుసుకోండి. లేదా మీ దగ్గరలోని మండల రెవెన్యూ అధికారిని అడిగినా చెప్పగలరు. అక్కడ అంతా సానుకూలంగా లేకపోతే ఒక న్యాయవాదిని సంప్రదించి జిల్లా కోర్టులో గాని, ఫ్యామిలీ కోర్టులో గాని క్రిమినల్ ప్రొసీజర్ 1973 లోని సెక్షన్ 125 ప్రకారం నీకు తిండి, బట్ట, వసతి, ఆరోగ్యం, ఇతర అవసరాల నిమిత్తమై కొంత ఇద్దరి దగ్గరగాని లేక ఒకని పై వేసి తీసుకొను అధికారం కలదు. కాని కూతుళ్ళపై వేయటానికి అధికారం లేదు.

జి. బాల బ్రహ్మచారి
బి. కామ్ ఎల్.ఎల్.బి
సివిల్ కేసెస్, వినియోగదారుల ఫోరం స్పెషలిస్టు కూకట్‌పల్లి, హైదరాబాద్
ఫోన్: 9553908959, 9391163502






# పగ

లెన్ సావిఛ్ తుర్మానోవ్ ఓ బస్తీ వాసి. ఓ మాదిరి ఉన్నవాడే. అతని భార్య పడుచుది. అతనిది బట్టతల. అతను ఓ మిత్రుడు పుట్టిన రోజు పార్టీకి వెళ్ళాడు. పేకాటలో కూర్చున్నాడు. వరసగా ఓడిపోయాడు. దాంతో చెమటలు పట్టేశాయి. మందుకొట్టి చాలా సేపైందని అప్పుడు గుర్తుకొచ్చింది. పేకాట వల్ల దగ్గర్నుంచి లేచాడు. దర్పంగా ఊగుతూ పక్కనున్న బల్లల మధ్య నుంచి మునిగాళ్ళ మీద లేచాడు. డ్రాయింగ్ రూమ్‌లో పడుచువాళ్ళు డాన్స్ చేస్తున్నారు. (వాళ్ళ కేసి చూసి కటాక్షం చూపిస్తున్నట్టు నవ్వాడు. ఓ మెడికల్ షాప్ నీరసాలరావు భుజం మీద మేనల్లుణ్ణి చరిచినట్టు లాలనగా చరిచాడు). డ్రాయింగ్ రూమ్ దాటి చిన్న గుమ్మంలో నుంచి తిండి సరుకులు సర్దిన గదిలోకి వెళ్ళాడు. అక్కడ గుండ్రటి బల్లల మీద వైన్ బాటిల్స్ ఉన్నాయి. చిన్న గాజు కూజాలలో వోడ్కా ఉంది.... నంజుడు తిండి ఉంది. ఒక ప్లేట్లో సగం సగం తిన్న ఉప్పు చేప కనిపించింది. కొత్తవంట ఉల్లిపాయలూ, కొత్తిమీర ఆకులూ అద్దిన ఉప్పుడు చేప. లెవ్ గ్లాసులో వోడ్కా పోసుకున్నాడు. ఏదో ఉపన్యాసం చేసేవాడి మాదిరి గాలిలో వేళ్ళు తిప్పి వోడ్కా తాగాడు. ఆత్మబలిదానం చేసినట్టు పోర్కులో చేపముక్కను గుచ్చాడు. అప్పుడు... అప్పుడు అతనికి గోడ వెనుక నుంచి మాటలు వినిపించాయి.

“అవునవును, ఇంతకీ ఎప్పుడు?” అని ఓ ఆడగొంతు ఆతురగా అడుగుతోంది.

“ఆ! మా ఆవిడే” అని గొంతుక గుర్తుపట్టి లెవ్ అనుకున్నాడు. ‘తోడు ఎవరున్నారో’ అనుకున్నాడు.

“నీ ఇష్టం ఎప్పుడైనా సరే, మై లవ్! ఇవాళ కుదరదు, రేపు రోజంతా తీరిక ఉండదు నాకు...” అంటూ ఓ మగకంఠం ఖంగుమని వినిపించింది.

“దెగ్‌త్యారెవ్!” అని లెవ్ గుర్తుపట్టాడు. “ హారి! నువ్వు కూడానా! ఈవిడగారు వీణ్ణి వల్లో వేసుకుందన్నమాట! మదపిచ్చి ముండ! కులుకుల్లేకుండా ఒక్కపూట గడవదు దీనికి” అని రుసరుసలాడేడు.

“రేపంతా తీరిక ఉండదు” అంటున్నాడు దెగ్‌త్యారెవ్. “ఓ పని చెయ్యి. రేపు చీటి రాసి పంపు... నాకు ఎంతో సంతోషంగా ఉంటుంది... మన ఉత్తరాలని జాగ్రత్తగా నడిపించుకోవాలంటే, ఏదో చిట్కా చూడాలి. పోస్టులో వేస్తే లాభం లేదు. నువ్వు పోస్టు చేస్తే మీ ముసలి టర్కీ కోడి పోస్ట్‌మేన్‌ని అడ్డంకొట్టి లాగేసుకోవచ్చు. నువ్వు నాకు రాస్తే నేను లేనపుడు మా అర్ధాంగి దాన్ని ఖాయంగా చించి చూస్తుంది” అన్నాడు.

“అయితే ఏం చేద్దాం?”

“ఏదో చిట్కా చూడాలి. పనివాళ్ళ చేతికిచ్చినా లాభం లేదు. మీ సోనాకేవిచ్ పనివాళ్ళని ఓ కనిపెట్టే ఉంటాడు. ఆఁ ఇంతకీ ఏం చేస్తున్నాడిపుడు? పేకాడుతున్నాడా?”

“ఆఁ ఎప్పుడూ ఓడిపోతూనే ఉంటాడు, చవట పెయ్యమ్మ.”

“పేకలో విఫలం, ప్రేమలో సఫలం” అంటూ దెగ్‌త్యారెన్ నవ్వేడు. “సరేగాని, డార్లింగ్, నాకో మంచి ఊహ తట్టింది. విను..రేపు సరిగ్గా ఆరు గంటలకి సనయేక పార్కుకి వెడతాను. అక్కడ సూపర్వైజర్‌ని కలవాలి. నువ్వేం చేస్తావంటే ద్రాక్ష తీగ పక్కన చలవ రాతి పూలకుండీ తెలుసుకదా, దాంట్లో చీటీ పెట్టు. మర్చిపోకుస్మా, ఆరు గంటలకి ముందే పెట్టాలి. ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యొద్దు” అన్నాడు.

“అలాగే... అలాగే”

“ఇది కొత్త పద్ధతి. సరదాగా, రొమాంటిక్‌గా ఉంటుంది. మీ పప్పు సుద్దగ్గాని, మా ఆవిడగ్గాని చచ్చినా తెలీదు. యేం, మర్చిపోవు కదా?” అని హెచ్చరించాడు.

లెవ్ ఇంకో గ్లాసు వోడ్కా తాగేడు. మళ్ళీ పేకాట గదిలోకి వెళ్ళాడు. తను విన్న విషయం వల్ల అతను షాక్ తినలేదు. అతనికి ఆశ్చర్యం కలగలేదు. కోపం కూడా రాలేదు. అతను రెచ్చిపోయి, అరిచి బొబ్బలు పెట్టి, తిట్టి తిట్టి, ఆఖరికి భార్యని కొట్టిన రోజులు కూడా ఉన్నాయి. ఇప్పుడవన్నీ పాతబడిపోయాయి. అతను పెళ్ళాం ప్రవర్తన గురించి పట్టించుకోవడం మానేశాడు. ఆవిడ కులుకుల్ని చూసీచూడనట్టుగా వదిలేశాడు. అయినా కూడా ఇది దారుణంగా ఉంది. ముసలి ‘టర్కీ కోడి’, ‘సోనాకేవిచ్’, ‘పప్పు సుద్ద’ అని తనని గురించి అనడం తన అహం మీద దెబ్బకొట్టినట్టు ఉంది.

“దెగ్‌త్యారెన్ వెధవ, పరమ లుచ్ఛాగాడు” అని పేకాటలో ఎంత ఆముదం వదిలిందీ రాసుకుంటూ అనుకున్నాడు లెవ్.




“దారిలో ఎంత నక్కవినయాలు పోతాడు. యిహిహి అని ఇకిలిస్తూ ఎంత గోముగా తడతాడు! ఇదిగో ఇక్కడ కత్తి నూరుతున్నాడు! కనిపించినప్పుడు ముఖస్తుతిగా ‘హే మిత్రమా’ అంటాడు. వెనకాల పప్పు సుద్ద, టర్కీ కోడి.. అంటాడు” అని మండిపోయేడు.

పేకాటలో పోయేకొద్దీ గాయపడ్డ అహం సులుపుతుంది.

“పంది వెధవ! నడమంత్రం సిరిగాడు.. సోచాకెసిచ్‌నా? అదేమిటో చూపిద్దును! వెధవది, గొడవ ఎందుకనిగాని...” కోపంగా రాసుకుంటూ ఉన్న సుద్దముక్కని విరుస్తూ అనుకున్నాడు.

భోజనాలప్పుడు దెగ్‌త్యారెన్ తగిలేడు. అతన్ని చూస్తే లెవ్‌కి మంటెక్కిపోయింది. అది చాలనట్టు దెగ్‌త్యారెన్ ఏవేవో అడుగుతూ విసిగించేశాడు. “ఆటలో నెగ్గేనోయ్, ముఖం అలా ఉంది?” వగైరా, వగైరా. ఇంట్లో మనిషి లాగా తిరిగే చనువుతో ఉండడంతో ‘మొగుడి

ఆరోగ్యం సరిగా చూసుకోవాలని తెలీదా' అంటూ లెవ్ పెళ్ళాన్ని మందలించాడు కూడానూ! ఇక ఆ పెళ్ళాం అయినా పిసరు కూడా నొచ్చుకున్నట్టు కనిపించలేదు ఆ చనువుకి! కనిపించకపోవడం సరికదా, అతిబిడియం పోతూ మొగుడికేసి చూసింది. కిలకిలా నవ్వింది. ఏం ఎరగనట్టు. ఎంత నంగనాచిలా కబుర్లు చెప్పిందంటే తను చేస్తున్న తప్పుడు పనిని ఆ బ్రహ్మ కూడా పట్టలేడనిపిస్తుంది!

పార్టీ అయేక ఇంటికి తిరిగి వెళ్ళారు. లెవ్‌కి చెడ్డ కోపం వచ్చింది. చాలా చిరాకు పడిపోయాడు. భోజనంలో లేత లేడి మాంసం కాకుండా నలిగిపోయిన రబ్బరు బూటు తిన్నట్టు వికారపడ్డాడు. కోపం తగ్గించుకుని నిద్రపోయేవాడేమోగాని పెళ్ళాం వాగుడు, ముసిముసి నవ్వులు, "టర్కీ కోడి, పప్పు సుద్ద, సోచాకేవిచ్" అనే మాటల్ని క్షణం మర్చిపోనివ్వలేదు.

"దొంగ వెధవాని! పూచి పుచ్చుకుని లెంపకాయ కొట్టాల్సింది. పదిమందిలో రచ్చ చెయ్యాల్సింది" అనుకున్నాడు.

అతన్ని తన్నాలనీ, ద్వంద్వ యుద్ధంలో పిట్టను కాల్చినట్టు కాల్చి పారెయ్యాలనీ, ఉద్యోగం పీకించేయాలనీ అనిపించింది. లేకపోతే ఇంకో పని చెయ్యొచ్చు. ఆ పాలరాతి కుండీలో ఏదన్నా పాడు వస్తువుని పడేస్తే? గబ్బుకొట్టి, చచ్చిన ఎలుకలాంటిదాన్ని దేన్నైనా పడేస్తే? అనిపించింది. పెళ్ళాం రాసే చీటి కొట్టేసి దాని బదులు 'నీ ప్రియమైన ...' అనే సంతకంతో ఓ రోత పద్యాన్నో, బూతుము క్కల్నో రాసి పెట్టెయ్యొచ్చు, పరవాలేదు అనిపించింది.

లెవ్ పడగ్గదిలో చాలా సేపు పచార్లు చేస్తూ ఉండిపోయేడు. రకరకాల ఊహలు తట్టేయి. హఠాత్తుగా ఆగిపోయి నుదిటి మీద తాటించుకున్నాడు.

"అద్గదీ! తట్టింది! అద్భుతమైన ఊహ! అద్భుతం!" అని సంతోషంతో ఉబ్బిపోయేడు.

పెళ్ళాం హాయిగా నిద్రపోయాక బల్ల దగ్గరికి వెళ్ళేడు. చాలాసేపు ఆలోచించి ఓ చీటీ రాసేడు. దస్తూరి మార్చేసి, కావలసిన వర్ణ క్రమం తప్పులు చేస్తూ రాశేడు.

"వర్తకుడు దులీనోవ్‌కి– అయ్యా!

ఇవాళ అంటే సెప్టెంబర్ 12న సాయంత్రం ఆరుగంటల లోపున పార్కులో ద్రాక్షతీగల గుబురు పక్కన ఉన్న పాలరాతి కుండీలో రెండు వందల రూబళ్ళు పెట్టండి. లేకపోతే మిమ్మల్ని హత్య చేస్తాం. మీ కొట్టుని ధ్వంసం చేస్తాం" అని రాసి సంతోషంతో ఎగిరి గంతేశాడు.

ఈ ఊహ బాగుంది! అద్భుతం! ఇంత మంచి ఊహ దేవతక్కూడా తట్టదు. పోలీసులు ఆరుగంటలకి పొదల వెనకాల మాటు వేస్తారు. తుంటరి వెధవ దెగ్‌త్యారెవ్ ఉత్తరం కోసమని చెయ్యి పెడతాడు. పోలీసులు పట్టేసుకుంటారు! వెధవకి తల తిరిగిపోతుంది. ఆఁ విషయం తేలేలోపున జైల్లో కుళ్ళుతాడు, ఏడుస్తాడు.. కుక్క వెధవ... మంచి ఊహ తట్టింది అనుకున్నాడు.

ఆ చీటిని కవర్లో పెట్టి, దానికి స్టాంపు అతికించి స్వయంగా తనే వెళ్ళి పోస్టు చేశాడు. హాయిగా కులాసాగా నిద్రపోయాడు. కమ్మని కలలు కన్నాడు. పొద్దున్నే లేచి తన తెలివికి మురిసిపోతూ కూనిరాగం తీశాడు. ఆ సంతోషంలో, దొంగ వేషాలేసే పెళ్ళాం బుగ్గని లాలనగా గిల్లాడు కూడా. ఆఫీసుకి వెళ్ళే దారిలో, ఆఫీసులో ఇదే ఆలోచన. దెగ్‌త్యారెన్ బోనులో ఇరుక్కుని గజగజలాడిపోవడం గురించే ఆ రోజంతా ఊహించుకుంటూ మురిసిపోయేడు.

ఆ ఉరవడిని ఇక నిభాయించుకోలేకపోయేడు. అయిదు గంటలు అవగానే ఆఫీసు నుంచి బయల్దేరి యెకాయెకీ పార్కుకి వెళ్ళేడు. తన శత్రువు దురవస్థ కళ్ళారా చూడాలని తొందరపడ్డాడు.

"ఆఁ వచ్చేడు" అనుకున్నాడు అక్కడున్న పోలీసుని చూసి తృప్తిగా.

ద్రాక్ష తీగ దగ్గరికి వెళ్ళి వెనకాల పొదలో కూర్చున్నాడు. పూలకుండీ కేసి రెప్పవేయకుండా చూస్తూ ఉండిపోయాడు. అతని ఆదుర్దా వర్ణనాతీతం.

ఠంచనుగా ఆరుగంటలకి దెగ్‌త్యారెన్ ప్రత్యక్షమయేడు. మంచి హుషారుగా ఉన్నాడు. సిల్కు టోపీని పోకిరీగా పెట్టుకున్నాడు. కోటుకి బొత్తాం పెట్టుకోలేదు. బొత్తాం పెట్టుకోని కోట్లో నుంచి వెయిస్టు కోటుతో బాటుగా పొంగిపొర్లేటట్టుంది అతని ఉత్సాహం. ఏదో కూనిరాగం తీస్తూ చుట్ట కాలుస్తున్నాడు...

"ఇప్పుడు మూడుతుందిరా నీకు, టర్కీ కోడి నుంచి, సాచాకెవిచ్ నుంచి ముట్టాల్సింది. ఉండు ఓ క్షణం!" అని సంబరపడ్డాడు లెవ్.

దెగ్‌తయారెన్ పూలకుండీ దగ్గరకు వెళ్ళాడు. ఏం తోచనట్టు, యథాలాపంగా ఉన్నట్టు లోపలికి చెయ్యి పెట్టేడు... లెవ్ కొంచెం లేచి కళ్ళార్పకుండా అతనికేసి చూసేడు. దెగ్‌త్యారెవ్‌కి చిన్న కవరు తగిలింది... ఇదేమిటి అన్నట్టు వింతగా దానికేసి చూసి భుజాలు ఎగరేశాడు. సంకోచిస్తూ దాన్ని చింపేడు. ఏం బోధపడక మరోసారి భుజాలు ఎగరేశాడు. కవర్లో రెండు వంద రూబళ్ళు ఉన్నాయి!

దెగ్‌త్యారెన్ కొన్ని క్షణాలు ఆ నోట్లని చూశాడు. ఏమిటో ఈ వింత అని భుజాలు ఎగరేసుకుంటూ వాటిని జేబులో కుక్కుకుని "థేంక్యూ" అన్నాడు.

పాపం, లెవ్‌కి ఆ మాట వినిపించింది. ఆ సాయంత్రం బాగా పొద్దుపోయే దాకా దులీనోవ్ షాప్ దగ్గర నుంచున్నాడు – పిడికిలి బిగించి షాపు బోర్డుకేసి ఊపాడు.

"పిరికి వెధవ! చిల్లర మనిషి! నీచుడు! దుండులా ఉంటాడు గాని గుండె లేదు వెధవకి!" అని కోపంగా గొణుక్కున్నాడు. ■

## 20 పేజీ తరువాయి

మేవ్ వచ్చి బతిమాలి లాలిస్తే గాని రావా! నీకు అంత సీన్ లేదు. వస్తావా రావా, నేను వస్తే ఎముకలు విరిచేస్తాను' అని అరిచి ఆ వెంటనే విసురుగా వచ్చాడు.

రజ్జూ కోపంతో బిగుసుకుని చేతిలో ఉన్న గునపాన్ని చురచురమని వస్తున్న నరేష్ పొట్టలోకి దించేసి కాలు దన్నుపట్టి ఒక్కలాగు లాగి అదే గునపంతో చాచి మెడ మీద వేసాడు. కిక్కురుమనకుండా కుప్ప కూలాడు. ఆ తర్వాత బీరువాలో నగలు, నగదు మొత్తం ఒక చిన్న బ్యాగ్‌లో వేసుకుని అదే పెరటి ద్వారం లోంచి పారిపోయాడు.

ఇంత వరకు ఇందుమతిలో ఉన్నది మృగం అనుకున్న జనాలు ఆమె స్థితికి జాలిపడ్డారు. నరేష్‌లాంటి మంచివాడు మరి పుట్టడు అనే వాళ్ళంతా అతడిని ప్రాసిక్యూట్ చేయాలి అని నినాదాలతో ఆసుపత్రిలో హడావిడి చేశారు.

నరేష్‌కు తెలివి వచ్చింది. పోలీసులు ఎవరు నిన్ను గాయపరిచారు అని అడిగారు. 'నా భార్య ఇందుమతి మొదట్నించి తప్పుడు మనిషి. ఆమెను అనుమానించాను. కానీ నా అనుమానం ఏనాడు రుజువు కాలేదు. అయితే నేను అర్ధరాత్రి లేచినపుడు ఆమె గదిలో ఒకడు నాపై గునపంతో దాడి చేసాడు. వాడు బలంగా ఉన్నాడు. వాడు పొడిచిన పోటుకు నేను తెలివి తప్పాను. వాడిని చూస్తే గుర్తు పట్టగలను. వాడే నా భార్యకు చాటు మొగుడు. నా అనుమానం నిజమైంది' అని అతినీరసంగా ఒక్కమాట ఒత్తి పలికి చెప్పాడు.

పోలీసులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. ఆ తర్వాత నరేష్ పూర్తిగా కోలుకున్నాక అసలు విషయం చెప్పారు. నరేష్ ఆశ్చర్యపోయాడు. ఇందుమతి తన స్నేహితురాలు విజయతో వెనక్కి వచ్చి నరేష్‌తో జీవించడం ఎవరికీ సాధ్యం కాదు అతడో అనుమానం మృగం అని పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేసింది.

– యర్నాగుల సుధాకరరావు

సెల్: 9985265313

# సంఖ్యాలజీ

నా పేరు Lavula Nishit పుట్టిన తేది 07-03-1986. ఆరోగ్యం సరిగా లేదు. ఇతరులతో గొడవలు. చదువు కూడా Brake అయి సాగి మరలా Brake అయి సాగింది.

– నిషిత్, హైదరాబాదు

పిలిచే పేరులో 18వ నంబరున్నది. దాని ప్రభావం వలన అలా జరిగింది. మీ పేరును Nishiith మార్చుకొని ప్రతిరోజు 25 సార్లు, 25 రోజుల పాటు రాయండి. 5 కోర్సులు పూర్తి చేయండి.

**అదృష్ట సంఖ్యలు:** 7,8,6

**అదృష్ట తేదీలు:** 7, 16, 25, 6, 15, 24, 8, 17, 26

**అదృష్ట రంగులు:** నలుపు, పసుపు, నీలం

**అదృష్ట రత్నం:** Cat's eye మూడు క్యారెట్లు, బంగారం/వెండి తో కుడిచేతి ring finger ధరించాలి)

★★★

నా పేరు K. Venkateswara Rao చిన్నప్పటినుండి ఏదో ఒక సమస్య. ఆరోగ్య సమస్య లేదా ఆర్థిక సమస్య లేదా ఇతరులతో గొడవలు. ఎలా బతకాలి. నా సమస్యలకు పరిష్కారం చూపండి.

– వెంకటేశ్వరరావు, నిజామాబాద్

మీ పేరులో 16 అక్షరాలుండటమే కారణం. మీ పేరును Venkateswar Rao అని మార్చుకొని ప్రతిరోజు 50 సార్లు, 50 రోజులపాటు రాయండి. 5 కోర్సులు పూర్తి చేయండి. పరిపూర్ణ ఆరోగ్యవంతులవుతారు.

**అదృష్ట సంఖ్యలు:** 2, 5

**అదృష్ట తేదీలు:** 2, 11, 20, 29, 5, 14, 23

**అదృష్ట రత్నం:** మూన్‌స్టోన్ (3 క్యారెట్లు, బంగారం లేదా వెండిలో కుడిచేతి చూపుడు వేలికి ధరించాలి)

ఇక నుండి జీవితమంతా హ్యాపీగా గడుపుతారు. సంతకం Graphology ప్రకారం చేయాలి.

★★★

నా పూర్తిపేరు E. Hemadri పుట్టినతేది 03-09-1965. ఎప్పుడూ టెన్షన్. కుటుంబ సమస్యలు. డబ్బు నిలబడటం లేదు. సమస్యకు పరిష్కారం తెలుపుగలరు.

– Hemadri, కర్నూలు

మీ పేరులో ఉన్న WRONG NUMBERS వలన అలాంటి ఫలితాలను చూస్తున్నారు. మీరు పేరును HHEMDHRIగా మార్చుకోండి. అంతా మంచే జరుగుతుంది. ఈ పేరును రోజుకు 32 సార్లు, 32 రోజుల పాటు రాయండి. అలా 5 కోర్సులు పూర్తి చేయండి.

**అదృష్ట సంఖ్యలు:** 9, 2, 5

**అదృష్ట తేదీలు:** 9, 18, 27, 2, 11, 20, 27, 5, 14, 23

**అదృష్ట రంగులు:** పసుపు, గోధుమ, నీలం, సిమెంట్

**అదృష్ట రత్నం:** Coral 3 క్యారెట్లు, బంగారంతో కుడిచేతి Little finger కి ధరించాలి)

మంచి ఫలితాలు చూసిన తర్వాత ప్రభుత్వం నుండి గెజిట్ ఆర్డర్ (ద్వారా పేరును మార్చుకోండి) చేయించండి. అప్పుడు ఫలితాలు శాశ్వతంగా అనుభవించవచ్చును.

★★★

నా పేరు నాగవల్లి రాజేష్. నా పుట్టిన తేది 01-12-1982. నాకు చాలా కోపం. అందరూ ఆ విషయాన్ని చెపుతుంటారు. ఏ పనైనా సరిగ్గా జరగదు. చదువులో కూడా ఒక కాలేజీ లో చేరడం కొద్ది రోజుల తర్వాత ఇంటి కొచ్చెయ్యడం అలా నాలుగు కాలేజీలు అయిపోయినవి. ఇప్పుడు ఏం చేయాలో తోచక ఇంటి వద్దే ఉన్నాను. నన్ను అందరూ Mintu అని కూడా పిలుస్తారు.

– రాజేష్, హైదరాబాదు

Mintu అనే పేరులో Reverse Number కలదు. అందువలననే అన్ని కాలేజీలకు వెళ్ళి తిరిగి వచ్చేశావు. కనుక Mintu అని పిలిపించుకోవద్దు. మీ పేరును Rajessh అని మార్చుకొని ప్రతిరోజు 20 సార్లు, 20 రోజులపాటు రాయండి. 5 కోర్సులు పూర్తి చేయండి.

**అదృష్ట సంఖ్యలు:** 7, 2

**అదృష్ట తేదీలు:** 2, 11, 20, 19, 7,16,25

**అదృష్ట రంగులు:** సిమెంట్, పసుపు,నీలం

**అదృష్ట రత్నం:** మూన్‌స్టోన్ (3 క్యారెట్లు, బంగారం లేదా వెండిలో కుడిచేతి చూపుడు వేలికి ధరించాలి).

★★★

నా పేరు BHAVANI పుట్టినతేది. 15-10-1986. అనేక రకాల సమస్యలతో బాధపడుతున్నాను. ఈ సమస్యల నుండి నన్ను విముక్తి చేసే మార్గం ఉందా? ఉన్నట్లయితే నా పేరులో తగిన మార్పు సూచించగలరు.

– భవాని, నెల్లూరు

BHAVANI లో 18వ నెంబర్ ఉన్నది. దీనిని FAMILY QUARREL NUMBER అని అంటారు. అందువల్లనే మీ వివాహానంతర జీవితం సమస్యలమయం అయ్యింది. మీ పేరును BBAVVANI అని మార్చుకొని రోజూ 24 పర్యాయాలు, 24 రోజులపాటు రాయండి.

**అదృష్ట సంఖ్యలు:** 1, 6, 8.

## అంకెల్లో అచ్యుతుడు



కేరళలరాష్ట్ర 20వ ముఖ్యమంత్రిగా 5 ఏళ్ళు పూర్తి చేసుకున్న మళయాళ కమ్యూనిస్ట్ పార్టీ యోధుడు.. వి.ఎస్.అచ్యుతానందన్ అసెంబ్లీ టిక్కెట్ చివరి నిమిషం దాకా ఊగిసలాడాల్సి వచ్చింది. ఎట్టకేలకు టిక్కెట్ దక్కించుకున్నా గెలుపొందే విషయంలో చాలా చి క్కులు ఎదుర్కోవాల్సి రావచ్చు. ఇంతకీ అచ్యుతా నందన్ సంఖ్యాలజీ ఏం చెబుతోందో ఓసారి చూద్దామా!

V. S. ACHUTHANANDAN పేరులో 16వ నెంబర్ ఉన్నది. ఇది అత్యంత ప్రమాదరకమైన నెంబర్. దీనిని బ్లాస్టింగ్ (విధ్వంసకర సంఖ్య) నెంబర్ అని కూడా అంటారు. వీరి జీవితంలో ఎంత ఉన్నతస్థాయికి ఎదిగినప్పటికీ... ఒకేసారి పతనం చెందుతారు. ప్రస్తుత ముఖ్యమంత్రి అయినప్పటికీ కూడా... సీపిఎం పార్టీ టికెట్ ఇవ్వడానికి మీనమేషాలు లెక్కించాల్సివచ్చింది. ఓ దశలో ఇక టిక్కెట్ రావడం కల్ల అనుకుంటున్న సమయంలో చివరి నిమిషాన అచ్యుతానందన్‌కు టికెట్ లభించింది. వీరి పేరులో ఏ అక్షరాన్ని తొలిగించి V. S. ACHUTANANDAN అని మార్చుకుంటే.. అప్పుడు 14 అక్షరాలతో... 44వ నెంబర్ వస్తుంది.

**అదృష్ట సంఖ్యలు:** 3, 5, 8

**అదృష్ట రత్నం:** 10 కేరెట్ల వజ్రాన్ని పొదిగిన బంగారు ఉంగరాన్ని కుడిచేతి మధ్యవేలికి ధరించాలి.




పి.ఎస్.నెహ్రూ
న్యూమరాలజిస్ట్,

*Flat No.G3, Tulip Gardens, Plot No. 32C, Near: M.B.Corp (Image Hospitals), 3rd Right, Image Hospital Lane, MADHAPUR.*

Cell: 9392426726
9703335056

భవిత

# వసంత లక్ష్మికి స్వాగత సత్కారమే

# ఉగాది

**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com





ఈ పండుగలు మన హైందవ సంస్కృతికి చిహ్నాలు. ఇందులో ముఖ్యమైనది ఉగాది. ప్రకృతితో ముడిపడిన ఈ పండుగ ప్రతి జీవికి చైతన్యంతో కూడిన ఆనందాన్నిస్తుంది.

కొత్త వెలుగు, కొత్త తేజం, కొత్త భారం.. న వ నవోన్మేష ఆలోచనల కోసం ప్రతివారు ఆరాటపడుతుంటారు. నిన్నటితో పాత భావన ముగిసింది. కొత్త మార్పుల్ని నూతన మోదాల్నీ తెస్తుంది ఉగాది. ప్రతి మానవుడు మార్పు కోసం ఎదురు చూస్తుంటారు. ఆ మార్పు కలిగిన సమయమే ఉగాది అవుతుంది.

ఉగ+ఆది = ఉగాది అనీ, ఉగస్య ఆది ఉగాది అని వ్యుత్పత్త్యార్థాలు చెబుతుంటారు పండిత లోకం. ఉగము అనగా జన్మ, ఆయుష్షు అని అర్థాలు కలవు. అంటే ప్రపంచం యొక్క జన్మ ఆయుష్షులకు మొదటి రోజు కనుక 'ఉగాది' అయింది. ఉగాది అను తెలుగు పదానికి సంస్కృత రూపమే 'యుగాది'. యుగ+ఆది = యుగాది. ప్రారంభమైన సమయము. నూతన వధూవరులు వివాహమైన క్షణం నుండి నూత న జీవితం ప్రారంభిస్తారు. దీనికి చిహ్నం బం డికాడిని పెండ్లి కూతురుపై నుంచి దానికున్న రంధ్రాల ద్వారా వరుసతో మంత్రజలాన్ని అభిషేకిస్తారు. యుగము అనగా బండికాడి అని, జంట అని అర్థాలు కూడా ఉన్నాయి.

ఉగాది రోజునే సృష్టి ప్రారంభమైందని వేదాలు - పురాణాలు చెబుతాయి. నాలుగు యు గాల్లో చివరిదైన కలియుగాన్ని సృష్టించేటపుడు పరమాత్మ తన సృష్టిలో ఈ యుగంలో అంద రూ వీలైనంత సుఖశాంతులతో ఉండాలని భావించి ఏ యుగాది సృష్టికీ తీసుకోనంతటి జాగ్రత్తలని ఈ యుగాది సృష్టి విషయంలో తీసుకున్నారు. అందుకే సంవత్సరాలు అరవై - మొదటిదైన ప్రభవ సంవత్సరం... ఆ సం వత్సరంలో కూడా మొదటిదైన ఉత్తరాయణం... ఆ ఉత్తరాయణంలో కూడా కన్పించే వసంత, గ్రీష్మ, వర్ష రుతువులవలె.. మొదటిదైన వసంతం. ఆ వసంతంలో కూడా చైత్ర, వైశాఖలనే 2 మాసాలలో మొదటిదైన చైత్ర మాసం. ఆ చైత్రంలో కూడా శుక్ల, కృష్ణ పక్షాలలో మొదటిదైన 'శుక్ల' పక్షం. ఆ శుక్ల పక్షంలో కూడా కనిపించే 15 తిథుల్లో మొదటిదైన 'పాడ్యమి'నాడు.. ఆ పాడ్యమి నాడు కూ డా పగలు, రాత్రి అనే విభజన. మొదటిదైన పగటిపూట.. ఆ పగల్లో కూడా ఉండే 15 ముహూర్తాలలో మొదటిదైన బ్రహ్మీ ముహూర్తంలో సృష్టి, స్థితి, లయ౨లనే మాటలోనూ మొదటిదైన 'సృష్టి' అనే కార్యాన్ని బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులనే ముగ్గురిలోనూ మొదటివాడైన బ్రహ్మ చేపట్టాడు. అంటే ఏమిటి? సంవత్సరం, ఆయనం, రుతువు, మాసం, పక్షం, తిథి, కాలం, ముహూర్తం.. ఇలా అన్నింటా మొదటితనమే గోచరించేలా శ్రద్ధ తీసుకుని ఆ రోజున కలియుగాన్ని సృష్టించాడు.

జ్యోతిశ్శాస్త్రం ప్రకారం ఆత్మశక్తికీ సంఘటనాత్మకతకు కారకుడు 'సూర్యుడు'. మనస్సు కారకుడు చంద్రుడు. చంద్రుని వృద్ధి, క్షయాదులు సముద్రపు ఆటుపోటులపై చూపించే ప్రభావంలాగే మానవ శరీరంలోని నీటిపై, తన ప్రభావం చూపడం వల్ల రక్తపీడనం, దాని ద్వా రా మనస్సులోని ఆలోచనల మీద తన ప్రభావాన్ని చూపిస్తాడు. అందుకే వెన్నెల ఆహ్లాదా న్ని, అమావాశ్య భయాన్ని కలుగచేస్తాయి. మనస్సును నిశ్చలంగా, ఏకాగ్రంగా ఉంచడం వల్ల సాధించే ఫలాలు ప్రతిపత్తిని మనం ఇవ్వడం వల్ల చంద్రుని వృద్ధి క్షీణాదులను జా గ్రత్తగా గమనించి చంద్రమానాన్ని అనుసరిస్తున్నారు. ఇలా చాంద్రమానంలోని ప్రతి మాసానికీ, ఆయా మాసాల్లోని పూర్ణిమి నాటి నక్ష త్రం ఆధారంగా పేర్లు పెట్టారు. పౌర్ణమి నాడు చిత్తా నక్షత్రంలో అయితే చైత్రం, విశాఖ నక్ష త్రం వైశాఖం.. జేష్ట నక్షత్రం ఆధారంగా జే ష్టం. ఈ క్రమంలో ఉంటాయి. చాంద్రమానాన్ని ఉపయోగించి మాసాలలో మొదటిదైన చైత్రం, మొదటి శుక్లమైన శుక్ల, మొదటి రోజైన పాడ్యమినాడు ఉగాది పండుగ మనం జరుపుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.



ప్రకృతికి మానవునికి గల అవినాభావ సంబంధం విడదీయరానిది. ప్రవాహ సదృశంగా సాగిపోయే కాలానికి అది ఏనాటిదో, అంతమెప్పుడో అంతుపట్టదు. అయితే అనంతమైన కా లపరిమితిని తెలుసుకోవడానికి సం వత్సరం ఉపయోగపడుతుంది. ఈ వి ధంగా పేర్చిన సంవత్సరం మొదటి రోజు 'యుగాది' శబ్దం కాలక్రమంలో 'ఉగాది'గా మార్పు చెందింది. రుతువులు ఇందులో నివసిస్తాయి కాబట్టి సంవత్సరం లేదా వత్సరం అని పేరు. అదే విధంగా రుతువులు విడుచునది అనే అర్థంలో పయనం, సమా అనే శబ్దాలు కనిపిస్తాయి. ఇటువంటి రుతువులతో కూడిన సంవత్సర తొలి దినమే యుగాది. ఈ సంవత్సరానికి ఉన్న ఆరు రుతువులలో 'వసంతం' మొదటిదానిగా విభజించడం జరిగింది. వేదకాలం లో మధు, మాధవ, శుక్ర, శని, నభ మొదలైన మాసనామాలున్నట్లు తెలుస్తున్నది. మధుశ్చ మాధవశ్చ వాసంతికావృత్ అనే యజుర్వేద

వాక్యానుసారం సంవత్సరం వసంతంతో ప్రారంభమవుతుందని, ఆ వసంత రుతువులో మధు, మాధవ మాసాలున్నాయని వివరణ.

ఉగాది- వసంతానికి గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల రుతువులకు ప్రాతఃస్సాయంకాలాది త్రికాలాలో ఉషా దేవత మా తృస్వరూపమని వివరిస్తున్న సూర్యరశ్మికున్న ప్రయోజనాన్ని అంగ పురాణం చెపుతోంది.

సూర్య కిరణాల ప్రభావంతో వివిధ రుతువులలో ప్రకృతి ఒక్కొక్క రకంగా స్పందిస్తుంది. గ్రీష్మ రుతువులో అధిక వేడి, వర్ష రుతువులో వర్షాల వల్ల కర్షకులు కృషీవలుర వుతారు. భూభాగం ఒత్తిడిగా మారి అంటురోగాలకు అవకాశం ఉంది. శరత్, హేమంతాల వెన్నెలను, చలిని కలిగిస్తాయి. ప్రేమికులకు విరహాన్ని కలుగ చేసి ఎండమావి వలె ఆశలు రేకెత్తించి వెళ్ళిపోతుంది. రాజులు ఈ కాలాన్ని యుద్ధానికి వాడుకునేవారు. శిశిరంలో ప్రకృతి బోసిపోయినట్లుగా ఆకులన్నీ రాలి మోడులు మిగులుతాయి.

ఇక సూర్యకిరణ ప్రభావితమైన వసంతం పసుపు, గోధుమ వర్ణంలో ఉంటుంది. ఈ కిరణాలు ఉత్తరాయణంలో వికాసం చెందుతాయి. దక్షిణాయణంలో క్షీణత చెందుతాయి. వసంతానికి ఇతిహాసపరంగా, వైద్య పరంగా, శోభ పరంగా ఎంతో ప్రాముఖ్యత ఉంది. వసంతాన్ని రుతురాణిగా అభివర్ణించారు. 'మామిడి పిందెలతో నిండిన చెట్లు, వేప పూతతో విరబూసిన వృక్షాలు, కోకిలమ్మల కూజితాలు ఈ పండుగ ప్రత్యేకం. చెట్లన్నీ ఆకులు రాల్చి, చిగుర్చి కళకళలాడుతూ ఉంటాయి. శిశిరంలో ఎండి మోడువారిన చెట్లన్నీ వసంత రుతువు ఆగమనంలో సన్న జాజుల, మల్లెల పరిమళాలతో ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. అంతటి ప్రకృతి శోభను సంతరించుకుంటుందన్న మాట. మానవులు అనేక రుగ్మతలతో బాధలతో కృశించే సమయంలో వినూత్న మార్పుల్ని, జాగృతినీ కలిగిస్తుంది వసంత ఆగమనం.

వసంతాగమనంతో పసిపిల్లవాని నవ్వు లాగా ప్రకృతిలో నూతనోత్తేజం కలుగుతుంది. వృక్షాలు నూతనమైన పల్లవాలతో కూడిని హాయిని, ఆనందాన్ని కలిగిస్తాయి. అందరికీ వసంతాగమనం శుభసూచకంగా, నూతన ఆశయాలకు స్ఫోరకంగా, ప్రకృతికి, మానసిక స్థితులకు హేతువుగా సంవత్సర ప్రారంభ రుతువుగా మలచడం జరిగింది. ఈ సమస్త సృష్టి అనే యజ్ఞాగ్నిని ప్రేరేపించే ఆజ్యం వసంతం. గ్రీష్మం సమిధ, శరత్తు హవిస్సు. ఈ విధమైన సృష్టి యజ్ఞ సుసంపన్నతకు కారణమైన వసంతం ప్రథమ రుతువై సంవత్సరానికి మొదలు అయ్యింది. వసంతానికి వసువులు అధి దేవతలు. ప్రకృతి చిగురించడానికి, మనస్సులో నూతనమైన ఆలోచనలు రేకెత్తించడానికి కారణమైనవే ఈ వసువులు. ఈ వసువులు అధిదేవతలుగా ఉన్న వసంతం సంవత్సరారంభ రుతువైనది. 'రుతూనాం కుసుమాకరం' అని గీతలో శ్రీకృష్ణుడు వసంత ప్రాధాన్యాన్ని వివరించాడు.

భాస్కరాచార్యుడు తన 'సిద్ధాంత శిరోమణి'



అనే జ్యోతిష గ్రంథంలో లంకా నగరంలో సూర్యుడు ఉదయించడం వల్ల మధుమాసం 'యుగాది' అయ్యింది. రావణాసుర వధ అనంతరం శ్రీరాముడు సీతతో కూడి అయోధ్యకు ఈ ఉగాది రోజునే బయలుదేరినట్టు వివరణ ఉంది. వసురాజు తీవ్రమైన తపస్సు చేసి రాజ్యాన్ని పొందినపుడు ఇంద్రుడు అతనికి నూతన వస్త్రాలు బహుకరించింది ఉగాది నాడే. వేదాలను దొంగలించిన సోమకుని



వధించిన మత్స్యావతార ధారియై వేదాలు బ్రహ్మకు అప్పగించింది ఉగాది నాడే.

వైద్యపరంగా వసంతం: వసంతంలో వేసవి తాపం ఎక్కువగా ఉంటుంది. ఏ మాలిన్యమూ లేని వేడినీటిలో రోజుకు ఐదుసార్లు స్నానం చేస్తే ఈ వేసవి రోగాలు దరిచేరవుట. వసంత నవరాత్రులు ఆరోగ్యరీత్యా కూడా శుభకరమైన రోజులు. 'ఆనంద సాగరమనే వైద్య శాస్త్ర గ్రంథం'లో వసంత రుతువులో కోకిల కంఠస్వరం వింటే కొన్ని రకాలైన రుగ్మతలు తొలిగి పోతాయని పేర్కొన్నారు. శుశ్రుత వైద్య గ్రంథంలో, వసంతరుతువులో వేప పువ్వు తగు మోతాదులో తీసుకుంటే క్షయరోగాన్ని అరికట్టవచ్చని చెప్పబడింది. ప్రపంచంలో ఎక్కువ పుష్పాలు వికసించేది వసంతంలోనే ఈ పుష్ప సుగంధాలు ప్రకృతికి ఉన్న అమృతత్వాన్ని ఎక్కువ చేసి ఎన్నో రోగాలు తగ్గేందుకు తోడ్పడుతుంది.

ప్రతి వసంతం మనకు ప్రకృతి సోయగాల్ని స్ఫురణకు తెస్తుంది. మానవ జాతే కాదు.. పక్షులు, కీటకాలు సంబరంగా జరుపుకునే పండుగ వసంతాన విరిసే ఉగాది. ఉగాది పండుగలోని సోయగాన్ని అనుభవించడంతో పాటు కొత్త ఉషస్సునూ స్వాగతించాలి. ప్రకృతి అంతా పాత ఆకులు రాల్చి కొత్త అందాల్ని నింపుకున్నట్లే మనలోని చెడుని విసర్జించి మంచికి స్వాగతం పలకాలి. ఈ వసంతరుతువలో పునఃసృష్టి ఆరంభమవుతుంది. వసంత ఆరంభాన్ని సృష్టికి ఆరంభంగా భావించాలి. జీవితంలో విలువల్ని పునఃప్రతిష్ఠ చేయడం కోసం అవతరించిన శ్రీరామచంద్రుడు తన అవతరణకు చైత్ర మాసాన్ని ఎంచుకున్నాడు. వసంతం మాధవ తత్వానికి ప్రతీక. సౌందర్యానికి చిహ్నం.

ఏ ప్రాంతీయులు ఏ పేరు పెట్టుకున్నా 'వసంతలక్ష్మి'కి స్వాగత సత్కారమే ఈ ఉగాది.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : ..............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com



27-03-2011 నుండి 02-04-2011

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి, జ్యోతిష్య వాస్తు పండితురాలు,
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్: 8143383814,
www.padmajaastro.com

# రాశి-వాసి




## మేషం
అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఈ రాశి వారికి ఈ వారం ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు చెల్లిస్తారు. పిల్లల విద్య కొరకు వైద్యం కొరకు ధనం ఖర్చుచేయవలసి వస్తుంది. మాతృవర్గం నుండి ఆర్థిక సహకారం అభిస్తుంది. మీ వ్యక్తిగత ప్రతిష్ఠ పెరుగుతుంది. స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారములు పరిష్క రించబడతాయి. భార్యకొరకు విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. విద్యార్థులు పరీక్షలలో మంచి ప్రతిభ చూపిస్తారు.




## వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా

ఈ రాశి వారికి ఈ వారం స్థిరాస్తులపైన ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వ అధికారులనుండి సహాయం సహకారం లభిస్తుంది. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు అన్నిరంగాలలో కలిసి వచ్చే కాలం, చాల కాలంగా ఎదురుచూస్తున్న పనులు పూర్తి అవుతాయి. గృహంలో విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. భార్య పేరున చేసే వ్యాపారాలు కలిసి వస్తాయి.




## మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈ రాశి వారు ఈ వారం వృత్తిలో ఎక్కువ పోటి ఎదుర్కొనవలసి వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు స్థాన చలనం కలుగవచ్చు. అక్క చెల్లెల్లకు ఆర్థికసహకారం అందిస్తారు. ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. భార్యతో విభేదములు వస్తాయి. కుటుంబ సభ్యుల సమస్యలు పరిష్కరిస్తారు. విద్యార్థులు పరీక్షలలో ప్రతిభ కనబరుస్తారు. భార్య లేదా భర్తకు ఉద్యోగంలో అభివృద్ధి వస్తుంది. స్త్రీల నుండి సహకారం లభిస్తుంది.




## కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

ఈ రాశి వారికి ఈ వారం ఆకస్మిక ధన లాభం కలుగుతుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మీ తండ్రి లేదా కుమారునికి సంఘంలో గుర్తింపు. హోదా పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. విద్యార్థులు పరీక్షలలో వెనుకబడే అవకాశం ఉన్నది. న్యాయస్థానంలో పరిష్కారం కాని సమస్యలు బయటవారి ప్రమేయంతో పరిష్కారం చేసుకుంటారు. వివాహ వేడుకలలో పాల్గొంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.




## సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈ రాశివారికి ఈ వారం సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. రాజకీయ నాయకులకు అభివృద్ధి, ఆశించిన పదవి లభిస్తుంది. విద్యార్థులు పరీక్షలలో ప్రతిభ కనబరుస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు స్థానచలనం, ఉన్నత పదవి లభిస్తాయి. అధికారంలో ఉన్న స్త్రీల నుండి సహకారం లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగం కొరకు ప్రయత్నం చేస్తున్న వారికి అవకాశాలు వస్తాయి. వృత్తిరీత్యా అదనపు ఆదాయం లభిస్తుంది.




## కన్య
ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.

ఈ రాశి వారికి ఈ వారం భార్యతో ఎడబాటు వస్తుంది. వృత్తిరీత్యా దూర ప్రాంతం వెళ్ళవలసి వస్తుంది. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధువులతో విబేధాలు వస్తాయి. విద్యార్థులు పరీక్షలలో ప్రతిభ కనబరుస్తారు. దగ్గరి బంధువుల వివాహ వేడుకలలో పాల్గొంటారు. స్నేహితుల నుండి సహకారం లభిస్తుంది.




## తుల
(చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఈ రాశివారికి ఈ వారం ఉపాధి అవకాశములు లభిస్తాయి. నూతన అవకాశాలు వస్తాయి. అధికారులతో విబేధాలు వస్తాయి. ప్రభుత్వ ఉద్యోగులకు స్థాన చలనం కలుగుతుంది. కుటుంబంలో ఒకరికి అనారోగ్యం కలుగుతుంది. సంగీతం, సినిమా రంగంలో వారికి కలిసివస్తుంది. కొత్త విషయాలు తెలుస్తాయి. వృత్తిరీత్యా కుటుంబానికి దూరంగా ఉండవలసి వస్తుంది. స్త్రీలకు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.




## వృశ్చికం
(విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)

ఈ రాశివారికి ఈ వారం ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభం అవుతాయి. శతృవులను ఎదిరించి విజయం పొందుతారు. తల్లికి అనారోగ్యం కలుగుతుంది. మంగళ, బుధ వారములలో అధిక శ్రమకు గురి అవుతాయి. చెడు వార్తలు వినవలసి వస్తుంది. పిల్లల వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనవసర విషయాలలో జోక్యం చేసుకొని నష్టపోతారు.




## ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈ రాశి వారికి ఈ వారం తండ్రి తరుపు నుండి రావలసిన ధనం, ఆస్తి లభిస్తుంది. కొత్త ఇంట్లోకి ప్రవేశిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు స్థాన చలనం కలుగుతుంది. వృత్తిరీత్యా అదనపు బాధ్యతలు చేపట్టవలసి వస్తుంది. గృహంలో నూతన వస్తువులు, చలువ యంత్రాలు సమకూర్చుకుంటారు. ఇతర స్త్రీలతో పరిచయం వలన వారి బంధువులనుండి ప్రమాదాలు, తగవులు వస్తాయి. వ్యసనములలో ఆసక్తి కలుగుతుంది.




## మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ రాశి వారికి ఈ వారం చేతినిండా పని ఉంటుంది. స్నేహితుని వివాహ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది. వాహనాల వలన ఇబ్బందులు కలుగుతాయి. విద్యార్థులు పరీక్షలలో మంచి ప్రతిభ కనబరుస్తారు. వారం చివరిలో అనారోగ్యాలకు గురి అవుతారు. చాలా కాలంగా మీకు దూరం అయిన స్నేహితుడిని కలుసుకుంటారు. అనవసర ఖర్చులు పెరుగుతాయి.




## కుంభం
(ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఈ రాశివారికి ఈ వారం భార్య తరుపు నుండి ధనలాభం ఉంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. పాత బాకీలు వసూలు అవుతాయి. ముఖ్యమైన బంధువుల వివాహ వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు లభిస్తాయి. ప్రభుత్వ ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు పరీక్షలలో మంచి ప్రతిభ కనబరుస్తారు. షేర్ మార్కెట్ చేసేవారు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి.




## మీనం
(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

ఈ రాశి వారు ఈ వారం వృత్తిరీత్యా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. అనారోగ్యం కలుగుతుంది. ఉద్యోగానికి సెలవు పెట్టి రెండు, మూడు రోజులు విశ్రాంతి తీసుకుంటారు. ముఖ్యమైన ప్రయాణాలు వాయిదా పడతాయి. నూతన వస్త్ర లాభం కలుగుతుంది. ఇష్టమైన వ్యక్తులను కలుసుకుంటారు. భార్యతో ఎడబాటు, విబేధములు వస్తాయి.

నగరాలలో జీవితం చాలా సంక్లిష్టమైపోతున్నది. ఉండడానికి ఇంత చోటు దొరికితే చాలనుకునే పరిస్థితి వచ్చింది. ఇక ఉండబోయే ఇంటిని వాస్తు ప్రకారం కట్టుకో వడమనేది అసాధ్యమయ్యే పనిగా తయారైంది. ముఖ్యంగా నగరాలలో, పెద్ద పెద్ద పట్టణా లలో పరిస్థితి కనుపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా నడు స్తుంటుంది. ముఖ్యంగా ఇటువంటి చోట్ల ఫ్లాట్లు కొనుగోలు చేసేవారు వాస్తు అంటూ పెట్టుకుంటే ఇల్లు దొరకడమే కష్టమయ్యే పరిస్థితి ఉన్నది. అందుకే అవేవీ పెట్టుకోకుండా నగర జీవులు దొరికిందే చాలు అని కొనేసుకుంటున్నారు. ఇటువంటి సందర్భంలో వాస్తు దోషాలను, ఇతరత్రా సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయం లేదేమోనని కంగారు పడనవసరం లేదు. ఇంటి మొత్తాన్నీ మార్చలేకపోయినా చిన్న చిన్న మార్పులు చేసుకోవచ్చు. తద్వారా ఆనందాన్ని జీవితంలోకి తెచ్చుకోవచ్చు.

# చిన్న మార్పులతో జీవితం సుఖమయం

ఇంట్లో ఇంటీరియర్స్‌లోనూ, కొన్ని వస్తువులను వాడటం ద్వారాను సమస్యలను అధిగమించి జీవితాన్ని సంతోషమయం చేసుకోవచ్చని వాస్తు నిపుణులు చెబుతున్నారు. జీవితంలో సానుకూల మార్పు తెచ్చే విధమైన వాస్తు పరిష్కారాలు తెలుసుకుందాం.

ఒకవేళ ఇంటికి ఈశాన్య దిక్కున కాకుండా ఇతర దిక్కులలో ఏదైనా కాలువ లేక నది వ్యతిరేక దిశలో పారుతుంటే ఇంటికి ఈశాన్య మూలన పశ్చిమానికేసి చూస్తున్న నృత్య గణేశుని బొమ్మ పెట్టుకోవడం ద్వారా దుష్ఫలితాలను అధిగమించవచ్చు.

అలాగే ఇంటి లేదా అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన



బోరింగ్ తప్పుడు దిశలో పెట్టి ఉంటే ఆ బోరింగ్‌కు నైరుతి దిశను చూస్తున్నట్టుగా పంచముఖ హనుమంతుడి ఫోటో వేళ్ళాడదీయడం మంచిది.

ఇంట్లోకి ప్రవేశించిన వెంటనే ఎదురుగుండా ఉన్న గోడను ఖాళీగా ఉంచకుండా గణేశుని ఫోటో తగిలించడం మంచి చేస్తుంది. అలా మొండిగోడలు ఒంటరితనానికి చిహ్నం. దానిని నివారించడానికి మంచి మార్గం గణేశుని బొమ్మ పెట్టుకోవడమే.

ఒకవేళ ఇంటిమీద నుంచి హైవోల్టేజీ వైర్లు పోతుంటే ఇంటి డాబాపైన ప్లాస్టిక్ పైపులలో నిమ్మకాయలను పెట్టి అది మూడు అడుగులు బయటకు ఉండేలా పెట్టండి. ఇది ఆ వైర్లు ఉత్పత్తి చేసే శక్తి దోషాలను పరిహరిస్తుంది.

స్వస్తిక్ యంత్రాన్ని ఉపయోగించడం ద్వారా ఇంట్లో శక్తి వలయాలను పెంచుకోవచ్చు. అయితే ఈ పద్ధతి అవలంబించేందుకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వాస్తు తెలిసిన వారి పర్యవేక్షణలో ఇది జరగాలి.

ఈశాన్య కోణంలో తూర్పు దిక్కున టాయిలెట్ నిర్మాణం ఆ ఇంట్లో ఉండేవారికి అనేక వ్యాధులకు కారణమవుతుంది. కనుక టాయిలెట్‌ను ఎప్పుడూ దక్షిణం లేదా పశ్చిమ దిక్కున నిర్మించాలి. లెట్రిన్‌ను కూడా మనం ఉత్తరం లేదా పశ్చిమ అభిముఖంగా కూచునేలా ఏర్పాటు చేసుకోవాలి.

వంటింట్లో గ్రైండర్, ఫ్రిజ్, షెల్ఫ్ వంటి భారీ వస్తువులను దక్షిణం లేదా పశ్చిమ గోడ వైపుగా పెట్టుకోవడం మంచిది.

ఒకవేళ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటుంటే మీ మంచం ఎలా వేసుకున్నారో చూసుకోండి. వాస్తుశాస్త్రం ప్రకారం మంచానికి ఎప్పుడూ నాలుగు కోళ్ళు ఉండాలి. బాక్స్ తరహా మంచాలు గాలి ప్రవాహాన్ని నిలిపివేస్తాయి. అనారోగ్యానికి ఇదే ప్రధాన కారణమవుతుంది.

మంచాన్ని దూలం కింద కాకుండా పక్కకు వేసుకొని పడుకోవాలి.

పిరమిడ్లను ఇంట్లో పెట్టుకోవడం కూడా వాస్తు దోషాలను పరిహరిస్తుంది. వీటిని ఇంట్లో కీలకమైన స్థానాలు అంటే మధ్య లేదా ఏదైనా ఒక నిర్దేశిత గదిలో లేదా శక్తికి కీలకమైన కేంద్రంలో పెట్టుకోవచ్చు. పిరమిడ్లు మానవ ఆరా తాలూకు విద్యుదైస్కాంత క్షేత్రాన్ని సమతులం చేస్తుంది తద్వారా శరీరం, మనస్సు, పరిసరాల మధ్య సామరస్యాన్ని పెంచుతుంది.

ఏడుస్తున్న యువతి, యుద్ధ సన్నివేశాలు, శృంగార సన్నివేశాలు, ఆగ్రహంతో ఉన్న వ్యక్తి, గుడ్లగూబ, డేగ వంటి పోస్టర్లు అపశకునం. కనుక అటువంటివి ఏవైనా ఇంట్లో ఉంటే వాటిని తక్షణమే తొలగించడం మంచిది.

## తూర్పు-పడమర

ఇక తలుపుల విషయానికి వస్తే, తలుపులు బయటకు తెరుచుకునేలా ఉంటే తక్షణమే వాటిని మార్చి ఇంట్లోకి తెరుచుకునేలా పెట్టించుకోవడం ఉత్తమం. ఎందుకంటే ఇంట్లో ఉండే శక్తి ఇంట్లోనే ఉండాలంటే తలుపులు లోపలికే తెరుచుకోవాలి.

ఇంట్లో ఎడారి మొక్కలను పెంచడం మంచిది కాదు.

అలాగే తలుపులు కిర్రుమంటూ తెరుచుకోకూడదు. కనుక గడియలు, గొళ్ళెం వంటి వాటిని నూనె వేసి వదులు చేస్తుండాలి.

తలుపులు ఎప్పుడూ కుడి



వైపుకి తెరుచుకోవడం మంచిది.

అలాగే హనుమంతుడి ఫోటోను లేక బొమ్మను ఆగ్నేయం వైపు చూస్తున్నట్టుగా పెట్టడం మంచిది కాదు. ఇది అశుభాన్ని చేకూరుస్తుంది.

గది సీలింగ్‌కు ఐదు మూలలు ఉండరాదు.

తలుపులు, కిటికీలు నైరుతి దిక్కున ఉండకూడదు.

ఆహారం తీసుకునేటప్పుడు కంచం ఆగ్నేయం దిక్కుగా ఉండాలి.

వంటగది ఆగ్నేయ మూల ఉండడం మంచిది. ఒకవేళ అలా సాధ్యం కాని సందర్భంలో ఇంటికి వాయువ్య మూలన ఉంచడం మంచిది.

వంటగట్టు తూర్పు లేదా ఉత్తర గోడను అంటుకోకుండా చూసుకోవాలి. అలాగే స్టౌ బయటకు కనుపించేలా పెట్టుకోవడం మంచిది కాదు.

అలాగే స్టౌకు దగ్గరలోనే పంపులు, సింకులు ఉండకుండా చూసుకోవాలి. అగ్ని, జలం రెండూ పరస్పర విరుద్ధ పదార్థాలు.

వంటగదిలో అల్మరాలు ఈశాన్య దిక్కున ఉంటే అందులో తేలికపాటి వస్తువులను మాత్రమే పెట్టుకోవాలి.

వంటగదిలో అటకలు ఎప్పుడూ వంటగట్టుపై ఉండరాదు.

వంటగదిలో పెద్ద కిటికీలు తూర్పు దిక్కున, చిన్నవి దక్షిణ దిక్కున ఉండేలా చూసుకోవాలి.

వంటగదికి అనువైన రంగులు ఆకుపచ్చ, లేత గులాబీ, ఆరెంజ్.

# భళారే చిత్రం







## 'సబ్బు' కా మాలిక్



నోటిలోన వేసుకుంటే కరిగిపోయే స్వీట్లు కాము...
నీ..నా బేధం లేకుండా మీ చేతుల్లో కరిగిపోతాము...
ఆకారాలు ఎలాగున్నా...ఆకర్షణీయంగా చేస్తాము..
సౌందర్యవతుల మేనుతాకే అదృష్టవంతులము మేము...
చక్కనైన చిన్నోడి చెక్కిలి రుద్దేస్తాము...రకరకాల
షేపుల్లో దొరుకుతాము...
సబ్బువరంనుండి వచ్చాము...సబ్బులోళ్లమండీ మేము...
సుబ్బరంగా మీ వీపు...తోమేసిపోతాము...
'సబ్'కా మాలిక్‌లం మేము...











# ఫొటో కామెంట్



### గతవారం ఫొటోకు కామెంట్



సుఖమా?
శునకమా?
సుఖం మరిగిన
శునకమా?
పంకానీకు
అవసరమా?
ఏసీలో పెరిగినా
ఏం సుఖం...
స్వేచ్ఛలో
వీధికుక్కే
నీకన్నా నయం?

– మద్దాలి అనీల్, జీడిమెట్ల

**మా చిరునామా:**


**సూర్య ఆదివారం, సూర్యసౌధ, ప్లాట్ నెం. 22, రోడ్ నెంబర్ 5,**
**జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,** sunday@suryaa.com


(మీ సమాధానాలు బుధవారంలోగా మాకు అందేలా పంపగలరు)